విశ్వ మిత్ర **శివకిషన్** సమర్పించు



# శివ సామ్రాజ్యము

## వేదశాస్త్ర రహస్య మహా గ్రంథము

# గ్రంథకర్త

విశ్వ మిత్ర శివ కిషన్ గారి వ్యవవహార నామం KKishen SSR. వారు రాజపుత్రుల కుటుంబములో 1946 విజయవాడ ఆంధ్రప్రదేశ్‌లో జన్మించారు. వారి పూర్వీక సంతతి శ్రీరామచంద్రకు చెందిన సూర్యవంశీయులు. వారి పూర్వీకులు ప్రపంచంలోని పురాతన పాలక మేవార్ సిసోడియా కుటుంబ రాజులు. వారు 1964లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి శాస్త్రరంగంలో పట్టభద్రులు అయ్యారు. వారు 45 సు॥ల వృత్తిపర అనుభవం గల పారిశ్రామికవేత్త. వారి ప్రత్యేకతలు - అంతర్జాతీయ వ్యాపారంగం, వస్త్రారంగ ప్రావీణ్యులు. అద్భుతమైన ఉపన్యాసకులు, వక్త, కథకులు, సభా నాయుకుడిగాపేరు ప్రత్యేకతలు ఘడించారు. వారు భారతీయ ఉద్యోగరత్న బిరుధు గ్రహిత. వారు ప్రపంచ వ్యాప్తంగా మానవ వికాసం, ఆరోగ్య రంగంల్లో చేసిన కృషికి ప్రత్యేకమైన గౌరవ బహుమతుల గ్రహించారు. రోటరీ అంతర్జాతీయ సంస్థచే 'పాల్‌హారిస్ ఫెల్లో' గా గౌరవ బిరుధు పొందారు. తెలుగు బాషలో ప్రావీణ్యత గ్రహించి ఒక సమర్థవంత రచయితగా పేరుపొందారు. వారి రచనలు Wisdom Beyond Boundaries, Amazing Vedic Epic Seriesలో వేద రహస్యం, ఆగమ శాస్త్రం, వాస్తు శాస్త్రం, క్రిమి శాస్త్రం, హోర శాస్త్రం మరియు వైమానిక శాస్త్రాల్లోని ఎన్నో రహస్యాలు పొందుపరిచారు. వారు రచించిన "శివ సామ్రాజ్యము ఒక అద్భుతమైన వేద పురాణ ప్రాకృతము. ఎన్నో గాధలతో, విశేషాలతో కూడిన మహోన్నత గ్రంథం. వారు వాడిన కళాత్మకమైన నిర్మాణ శైలి. భాషా, అత్యంత ఆసక్తికరమైన, మనోహరమైన కథా రూపంలో వేద విజ్ఞానముతో మిళితమైన తత్వ మరియు ఆధ్యాత్మిక పరమైనది. చాలా కష్టతరమైన వేద శ్లోకాల్లోని మంత్ర, యంత్ర, తంత్ర శాస్త్ర రహస్యాలతో కూడిన నిగూఢ విజ్ఞానం. వారి అత్యంత ప్రేరణాత్మకమైన ఈ కళా ప్రదర్శన నైపుణ్యాన్ని మనసారా అభినంధిస్తున్నాము" అని పూజ్యశ్రీ శివనంద సరస్వతి అత్యంత ఆనందంతో వారిని గౌరవంగా విశ్వ మిత్ర గా బిరుదునిచ్చారు. వారు దేశావిధేశాల్లోని మేదావులు, ప్రతిభావంతులు, ఆధ్యాత్మికవేత్తలు పలువిధాలుగా కొనియాడబడిన మహాగ్రంథ కర్త.

వారి వివరాలు

మీకు http://www.kingdomofshiva.com/author/ లో లభ్యమౌతాయి.




**Address:**

Hill Colony, Khairtabad
Hyderabad, Telangana-500004, India
Tel: +91 40 23321193.
Email:sivakishen@gmail.com




గ్రంథ ప్రచురణ
ఆంగ్లం లో Kingdom of Shiva
తొలి ముద్రణ 26.08.2014,
రెండవ ముద్రణ 26.03.2015
తెలుగులో శివ సామ్రాజ్యము

# విషయసూచిక


| శీర్షిక | పుటసంఖ్య |
|---|---|
| ● నమస్సుమాంజలి | 2-4 |
| ● అంకితము | 5 |
| ● గ్రంథావిష్కరణ | 6-7 |
| ● కృతజ్ఞతలు | 8-11 |
| ● తొలిమాట | 12-14 |
| ● పీఠిక | 15-20 |
| ● శివశబ్ద మాధుర్య ప్రేమామృతం | 21 |
| 1. అద్భుత పర్వము | 22-39 |
| 2. దాక్షాయణి పర్వము | 40-54 |
| 3. సతి పర్వము | 55-68 |
| 4. కరుణాసాగరుడు పర్వము | 69-106 |
| 5. కనకాచల పర్వము | 107-117 |
| 6. అఖండ విజయ పర్వము | 118-131 |
| 7. విముక్తి పర్వము | 132-142 |
| 8. శివాని పర్వము | 143-147 |
| 9. దివ్యాత్ముల పర్వము | 148-155 |
| 10. ఆగమశాస్త్ర పర్వము | 156-172 |
| 11. మారుత గణాల పర్వము | 173-208 |
| 12. శ్రీ చక్రం పర్వము | 209-221 |
| 13. పూజా ఆచారాల పర్వము | 222-256 |
| 14. కన్యాపూజా పర్వము | 257-268 |
| 15. దివ్య నృత్య పర్వము | 269-282 |
| 16. గర్భంలో సమర పర్వము | 283-305 |
| 17. కళ్యాణ వైభవ పర్వము | 306-327 |
| 18. భృంగీశ్వర పర్వము | 328-339 |
| 19. హిరణ్యగర్భ పర్వము | 340-352 |
| 20. గణేశ పర్వము | 353-376 |
| 21. కైలాస శిఖర పర్వము | 377-415 |
| అనులేఖనాలు | 416-421 |

# 1.నమస్సుమాంజలి




సద్గురువుల మంచి ప్రవచనాలను వినడం ద్వారా, పుణ్యక్షేత్రాలను దర్శించడం ద్వారా, సత్సాంగత్యం ద్వారా, సత్ గ్రంధ పఠన ద్వారా స్వీయ విధ్వంసం నుండి కాపాడతాయి. జీవితం సామరస్యంగా, ప్రలోభరహితంగా సన్మార్గంలో సుఖమయంగా సాగుతుంది. అట్టి మహోత్తములైన సద్గురువులు, గొప్ప సాహితీవేత్తలు నాకు అతి చిన్నతనంలోనే లభించడం నా పూర్వజన్మ సుకృతం. నా అదృష్టం.

స్వతహాగా నా మాతృభాష హిందీ. నేను రాజపుత్రుల కుటుంబములో జన్మించాను. నా ఐదవ ఏట శ్రీశిష్టులా లక్ష్మీకాంత శాస్త్రి గారు నాకు తెలుగుభాషా బోధన ప్రారంభించారు. తెలుగు భాషలో నా శ్రద్ధను, ఆసక్తిని గమనించి, నేను తెలుగు భాషలో ఒక గొప్ప సాహితీవేత్తను కావాలనే అభిలాషతో నా పదకొండవ సంవత్సరంలో నన్ను శ్రీవిశ్వనాథ సత్యనారాయణ గారి వద్ద శిష్యుడిగా చేర్పించారు. నేను పద్మభూషణ్ కవిసామ్రాట్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారి విద్యార్థిని అయినందుకు చాలా ఆనందిస్తున్నాను. వారి వద్ద యతి, ప్రాస, ఛందస్సు, గద్యం మరియు పద్యం వ్రాయు విధివిధానాలను అతిక్షుణ్ణంగా నేర్చుకున్నాను. అధ్యయనం చేశాను. వారు నన్ను తెలుగునాట శివకిషన్ అనే గ్రంథకర్తగా తీర్చిదిద్దారు. వారి రచన 'వేయిపడుగలు'లో నాకు చోటునిచ్చారు. ఇది ఒక అరుదైన అవకాశము. ఈ గ్రంథాన్ని హిందీలో "సహస్రఫణ్" నామంతో నా చిరకాల మిత్రులు, మాజీ ప్రధాని కీ॥శే॥ శ్రీ పీ. వీ. నరసింహారావుగారు అనువదించారు. వారి రచనలు, కవిత్వం, నవలలు, నాటకాలు, చరిత్ర విశ్లేషణ, తత్వశాస్త్రం, మతం, సామాజికశాస్త్రం, రాజకీయశాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, జ్ఞాన మీమాంస, సౌందర్యము మరియు ఆత్మ వంటి విషయాలను విస్తృత పరిధి గల చిన్న కథలు, ప్రసంగాలతో రచించారు. ఇవన్నీ నాకు ఎంతో స్ఫూర్తిని కలిగించాయి. వేదరహస్యం, ఆగమశాస్త్రం, వాస్తుశాస్త్రం, క్రిమినాశకశాస్త్రం, హోరాశాస్త్రం, హస్తశాస్త్రం మరియు విమానశాస్త్రాలలో నా పరిశోధన కొనసాగించడానికి నాకు దారితీసింది. శివ సామ్రాజ్యములో వీటిని పొందుపరచటం జరిగినది. వారు నా నిజమైన గురువులు. నేను వారిని ఆజన్మాంతం అతి వినయపూర్వకంగా అభిమానిస్తున్న ఒక విద్యార్థిని.

వారు నన్ను 1957లో శ్రీమతి తెనేటి హేమలతగారికి పరిచయం చేశారు. ఆమె ఒక చక్కని గాయకురాలు. ఆకాశవాణిలో ఆమె తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. నన్ను ఆకాశవాణి నాటకరంగానికి వారే పరిచయం చేసారు. వారు 'లత'గా పేరు గడించిన ఒక మహామహిళా రచయిత్రి. వారి రచనాశైలి అద్భుతమైనది. దాదాపు 105 నవలలు, 700 రేడియో నాటకాలు, 100 చిన్న కథలు, పది రంగస్థల నాటకాలు, సాహిత్య వ్యాసాలు-ఐదు సంపుటాలు, సాహిత్య విమర్శ- రెండు భాగాలు మరియు లతా వ్యాసాలు ఒక సంపుటి, అలాగే 25 చరిత్రకందని ప్రేమకథలు, పద్యాలు మరియు అనేక సినిమా సంభాషణలు వ్రాశారు. లతగారి 'గాలి పడగలు', 'నీటి బుడగలు' నన్ను ఎంతగానో ప్రభావితం చేసాయి. వారు "ఊహాగానం" అనే దీర్ఘ వ్యాసాల శీర్షిక 'ఆంధ్రప్రభ వారపత్రిక'లో 1958-63 మధ్య వ్రాశారు. అందులో నాకు అవకాశం కల్పించారు. వారు ఇరవై సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో సభ్యులు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని కళాప్రపూర్ణ డాక్టరేట్‌తో

సన్మానించింది. 1981లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లతగారిని ఒక "అపూర్వమైన మహా మహిళా రచయిత్రి" గా సత్కరించింది. వారి సాహిత్య సాంగత్యంతో నాకు అనంత అక్షర జ్ఞానము లభించింది. అతి గౌరవప్రదంగా, వారి శిష్యుడిగా, సగర్వంగా నా కృతజ్ఞతలు సమర్పిస్తున్నాను.

పూజ్య భగవాన్ శ్రీ సత్యసాయి బాబాగారి అనుజుడైన శ్రీ ఆర్. వి. జానకిరామయ్య నాకు అత్యంత సన్నిహిత బాల్యమిత్రుడు. జానకిరామయ్యతో నా స్నేహం నన్ను బాబా గారికి దగ్గర చేసింది. బాబాగారు వారి దివ్యాశీస్సులను ఎల్లప్పుడూ నాపై ప్రసరిస్తూ నన్ను అన్నిరకాలుగా, ముఖ్యంగా ఆధ్యాత్మిక పరంగా, ఉత్తేజితున్ని చేసేవారు. సత్యసాయిబాబా ట్రస్ట్‌లో ఎటువంటి కార్యక్రమం జరిగినా నన్ను ఓ ముఖ్య భాగస్వామిని చేసేవారు. వారి అమూల్యమైన, మహాద్భుతమైన ఆధ్యాత్మిక, వైదిక ప్రవచనాలు నన్ను ఎంతో ప్రభావితం చేసాయి. ఆ దిశగా నా మనస్సును ఆలోచింపజేసాయి. నాలో ఉత్సాహాన్ని గమనించిన బాబా నాకు వైదిక సాహిత్యాన్ని పఠించే దివ్య అవకాశం ఒసగారు.

నన్ను వైదికపరంగా, ఆధ్యాత్మికపరంగా ప్రేరేపించినవి శ్రీశివానంద సరస్వతిగారి మహత్తర రచనలు. వారు రచించిన వైదిక సాహిత్యం, కవితలు, కథలు, నాటికలు, నాటకాలు, వ్యాసాలు, ఉపన్యాస మాలికలు, మనస్తత్వశాస్త్రం, వైదిక భౌతికశాస్త్రం, యోగా, ఆరోగ్యపరిరక్షణ వంటి ఎన్నో రచనలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. నా మదిలో అప్పటికే నాటుకొని ఉన్న ఆధ్యాత్మిక బీజాలను మొలకెత్తించాయి. ఆయన రచనలు చదివిన ప్రతిసారీ నేను అవ్యక్త ఆధ్యాత్మికానందానుభూతికి లోనయ్యే వాడిని. శ్రీ శివానంద సరస్వతిని ప్రత్యక్షంగా చూసే భాగ్యం నాకు కలగలేదు గానీ వారి ఆశ్రమ నిర్వాహకుల ప్రోత్సాహంతో వారి సమస్త రచనలను చదివే దివ్యావకాశం లభించినది. రిషికేశ్‌లో గంగానదీ తీరాన శివానంద ఆశ్రమం ఉన్నది. ఆశ్రమ నిర్వాహకులకు త్రికరణశుద్ధిగా నా కృతజ్ఞతలు.

నేను మానసికంగా ఎంతో వేదనకు లోనవుతున్న సమయంలో, నాకు ఒక తల్లి మరియు తండ్రి లాగా తోడుండి, తన ప్రేమ. శ్రద్ధ దీవెనల జల్లు నాపై కురిపించిన సదగురువులు పూజ్య శ్రీశ్రీశ్రీ స్వామి పూర్ణానందజీ. జీవితాన్ని పదిమందీ మెచ్చుకునే విధంగా, తనకు నచ్చిన విధంగా మలచు కోవాటానికి మానసికంగా శక్తి వంతులు కావటానికి 'ప్రేమే జీవితానికి పునాది' అనే సందేశాన్నిపాటించితే మనం తలపెట్టిన కార్యాలను, చేయవలసిన పనులును, చేరవలసిన లక్ష్యాలను అవలీలగా సాధించవచ్చు" అని నాలో ఒక మార్పు తీసుకొచ్చిన మార్గదర్శకులు సాక్షాత్తూ భగవత్ స్వరూపులైన సున్నిపెంట పీఠం, శ్రీశైలం పీఠాధిపతి పూజ్య శ్రీశ్రీశ్రీ స్వామి పూర్ణానంద. శ్రీమహద్గురు లీలలు ఏమని చెప్పాలి, ఎన్నని చెప్పాలి. అనునిత్యం, అనుభవించడం తప్ప, ఆ అద్భుతాలకు సాక్షీభూతమై నిలవడం తప్ప, వారికీ నేను ఎంతోరుణపడి ఉన్నాను.

అమ్మ కరుణామయి శ్రీశ్రీ మాతృశ్రీ విజయే శ్వరిదేవి పెంచలకోన ఆశ్రమంలో విజయదశమి పర్వదినాలలో వారిలో, ఆదిశక్తి, మహామాయి, శ్రీ భువనేశ్వరిరుపాల దర్శనం చేసుకొనే భాగ్యం నాకు కలిగింది. సాహిత్య సేవలో వారితో నా అనుబంధం ఎంతో విలువైనది. "మాం పాహి భద్రే, నమస్తే నమస్తే నమస్తే భవానీ" అని అనుకొంటే చాలు తరించి పో టానికి. అమ్మా కరుణ జూపవమ్మా అని వేడుకొంటే చాలు, శుద్ధ చైతన్యముతో తాదాత్మ్యము కలుగుతుంది. గర్వ అహంకారాలు నిష్క్రమిస్తాయి...బలమైన ప్రేమభక్తి కెరటములు లేస్తాయి." అని తేనే కంటే తియ్యగా పలికి, వారి చల్లని చూపులు నాపై ప్రసరింపజేసి "సదా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగుతూ... బ్రహ్మేంద్రులకు కూడా దక్కనిది సాయుజ్య పదవి పొందు కుమారా!" అని ఆశీర్వదించారు. వారి తో గడపిన సమయం నా జీవితం లో ఓ సువర్ణాధ్యాయం! ఆ తల్లి పాదములకు నా నమస్సులు సమర్పించుకొంటున్నాను.

విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ మహరాజ్గారి తో నాకున్న అనుబంధం చాల విలువైనది. "విశ్వమానవ సమైక్యత కై భారతదేశ సంస్కృతి, సప్రధాయాలను కాపాడవలసిన అవసరము ఉన్నది అన్న విషయము ఈ మహా గ్రంథం దోహదం చేస్తుంది. శివ సామ్రాజ్యం ఎవరైతే చదువుతారో వారిలో గర్వ అహంకారాలు నిష్క్రమిస్తాయి. వింటున్నప్పుడు అమితానందం శాశ్వతమైన తృప్తి పొందుతారు" అని వారు ఆశీర్వదించారు.

ఈ సద్గురువులందరి వైదిక, ఆధ్యాత్మిక అమూల్య సాహితీ సంపద నన్ను ప్రేరేపించింది. ఆధ్యాతికపరంగా వారు సమాజానికి, మానవాళికి ఒసగిన అవిరళ కృషి నన్ను అడుగడుగునా వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ... నాలో ఆధ్యాత్మిక ఆలోచనా ప్రవాహాన్ని ఉరకలు వేయిస్తూ... ఈ అద్వితీయ జ్ఞాన భాండాగారాన్ని ముందు తరాల వారికి అందించాలని బోధిస్తూ... నాకు కర్తవ్యాన్ని తెలియజేసింది. వీరందరూ నాకు నిత్య ప్రాతఃస్మరణీయులు.ఈ సాహిత్య సద్గురులకు నా నమఃసుమాంజలిని సగర్వంగా సమర్పిస్తున్నాను.......... శివకిషన్ గ్రంథకర్త

## 2. అంకితము



**శ్రీమతి లలిత**

ఓ పరమేశ్వరా! నీ కృప, కరుణ, ఆశీస్సులు, సర్వదా నా ధర్మపత్ని రూపంలో లలితగా, నా యోచనలలో, స్ఫూర్తిలో, తలపులో, మదిలో, నడవడిలో, అనునిత్యం నాతోడుగా నన్ను ఆదరిస్తూ కనుపాపలా గత పన్నెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉన్న నన్ను అనేక కష్టాలు ఎదుర్కొంటూ చిరునవ్వుతో నా సేవ చేస్తూ... ఈ మహా గ్రంథ రచనకు నాతో నా సతిగా ఓపికతో సహకరిస్తూ...

నా కోసం పుట్టిన నీ శక్తి రూపమే ఆమె...

నా ఆత్మ పవిత్రతకు సహచరిణి ఆమె...

ఓ పరమేశ్వరి! నీ అనుగ్రహము అపారము!

నా కలమై, నా మేధస్సు నీవై, నన్ను ఆశీర్వదించి

అనుక్షణం నన్ను శివసామ్రాజ్యములో జ్ఞానామృతాన్నీ ఆస్వాదింపజేయించి

నీ పలుకులు నాతో పలికించిన ఓ నా దైవమా!

నీ కృప నా పైనే ఉండటానికి కారణమైన నా భార్య 'లలిత'కు ఈ సద్గ్రంథాన్ని సమర్పణ చేసే సద్భాగ్యం నాకు ప్రసాదించిన పార్వతీపరమేశ్వరులకు నా సాష్టాంగ వందనములు.

శివకిషన్

గ్రంథకర్త

# 3. గ్రంథావిష్కరణ



గ్రంథకర్తకు 'ఋషి' అనే బిరుదు 26-08-2014 నాడు ప్రగతి మైదానం న్యూఢిల్లీలో ప్రదానం చేయబడింది



గ్రంథకర్తకు 'అభినవ వ్యాస' అనే బిరుదు 28-03-2015 నాడు లలితకళాసుధ వారిచే హైదరాబాద్‌లో ప్రదానం చేయబడింది



21-03-2015 ఉగాది నాడు పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానందస్వామి గ్రంథకర్తను ఆశీర్వదిస్తున్నప్పటి దృశ్యం



21-03-2015 ఉగాది నాడు పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి గ్రంథకర్తను సత్కరిస్తున్నప్పటి దృశ్యం



26-03-2015 నాడు తమిళనాడు గవర్నర్ పూజ్యులు శ్రీ కె. రోశయ్య గారి దివ్యహస్తల మీదుగా ఈ ఆంగ్ల ద్వితీయ ముద్రణ గ్రంథ ఆవిష్కరణ శ్రీ కె.వి.పి రామచంద్రరావు (ఎంపి) గారి సమక్షంలో జరిగింది.

**Kingdom of Shiva** అంటే శివసామ్రాజ్యము! ఈ పురాణగాథల మహాగ్రంథం మన భారతదేశ విజ్ఞానభాండాగారం. ప్రత్యేక నైపుణ్యంతో రచించిన ఈ మహాగ్రంథం ఒక మహాద్భుతము! 'శివసామ్రాజ్యము'లో శివకిషన్‌జీ రచన ఒక అద్భుతమైన గొప్ప వేద విజ్ఞానశాస్త్ర పనితనాన్ని ఘనంగా విశదీకరిస్తోంది! ఈ శివసామ్రాజ్యము చదవటంతో నిజమైన జ్ఞానమార్గం పొంది జీవితాన్ని ధైర్యంగా, సునాయాసంగా ఆనందంగా గడపగల శక్తి పొందుతారు.

కిషన్ SSR తో నాకు బహుకాలముగా పరిచయం ఉన్నది. అందరి చేత అప్యాయంగా 'శివకిషన్' అని వారి జన్మనామంతో, కలం నామంతో పిలువబడుతుంటారు. వృత్తిపర వేదికలలో కిషన్ జీ (Lion) అన్న పేర సంబోధించబడుతున్నారు. వారి పూర్వీక సంతతి శ్రీరామచంద్రునికి చెందిన సూర్యవంశ రాజపుత్రులు. వీరి పూర్వీకులు ప్రపంచంలోని పురాతన పాలక మేవార్ సిసోడియా కుటుంబ రాజులు. అనేక తరాల క్రితం, వారి ముత్తాతలు **16**వ శతాబ్దంలో సుల్తాన్ కులీ కుతుబ్-ఉల్-ముల్క్ యొక్క ఆహ్వానం మేరకు దక్కన్ వలస వచ్చారు. కిషన్‌జీ **1964** లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్సెస్‌లో పట్టభద్రులయ్యారు. వారి ప్రత్యేకతలు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బిహేవియరల్ సైకోథెరపీ, మార్కెటింగ్ నైపుణ్యాలు మరియు టెక్స్‌టైల్స్. వారు ఒక పారిశ్రామికవేత్త. అంతర్జాతీయ సహకారంతో పరిశ్రమలు స్థాపించారు. పారిశ్రామిక ఉత్పత్తిలో **45** సంవత్సరాల దీర్ఘ వృత్తిపర అనుభవం ఉంది. విస్తృతంగా ప్రపంచవ్యాప్తంగా తిరిగినారు. అద్భుతమైన ఉపన్యాసకులు, వక్త, కథకులు,

సభానాయకుడిగా పేరు ప్రఖ్యాతులను గడించారు. భారతీయ ఉద్యోగ రత్న, హ్యూమన్ ఎక్సెలెన్స్, హెల్త్ కేర్ రంగాలలో ప్రతిష్టాత్మక అవార్డుల, గౌరవాల గ్రహీత. రోటరి ఇంటర్నేషనల్ వీరిని అత్యంత ఉన్నతమైన 'పాల్‌హారిస్ ఫెలో'గా గౌరవ బిరిదు ప్రదానం చేసింది.

వారు వైదిక పరిశోధకులు. **1958-1962** మధ్య కాలంలో క్రీ॥శే॥ పద్మభూషణ్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారి వద్ద హోరాశాస్త్రం, ఆగమశాస్త్రం మరియు వేదరహస్యం వంటి శాస్త్రాల్లో బాగా శిక్షణ పొంది పరిశోధనలు చేసారు. అంతేగాక విమానశాస్త్రం వంటి శాస్త్రాల్లో బాగా శిక్షణ పొంది పరిశోధనలు చేసారు. శ్రీమతి తెన్నేటి హేమలత గారి సహకారంతో ఒక సమర్థవంతమైన రచయితగా పేరు పొందారు. ఔఅంఎశీఎ ఎవఎశీఅఎ దీశీబలఅఝతీఉవం,"ాఝఓఉఅస్త్ర ఎవఎఉఅఎ జుజాఉఎ.ాపతీఉవం రచించారు. శివసామ్రాజ్యము ఒక అద్భుతమైన వేదపురాణ శాస్త్రభరిత ప్రాకృతము. ఎన్నో గాథలతో, విశేషాలతో కూడిన మహోన్నత గ్రంథము. వేదవిజ్ఞానమును ఆంగ్లభాషలో అనువర్తించడం సామాన్యమైన విషయం కాదు". ఈ విషయాలు మనకు **26**-ఆగస్టు **2014** ఢిల్లీలో ప్రగతి మైదాన్‌లో జరిగిన అత్యంత ప్రతిష్టాత్మకమైన పుస్తక ప్రదర్శన సందర్భంగా తూర్పు ఢిల్లీ పార్లమెంట్ సభ్యులు శ్రీమహేష్ గిరిగారు పుస్తక ప్రియులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారి ఆలకించితే చాలా సులువుగా అర్థమవుతుంది. ఒక్కసారి గమనించండి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "శ్రీశివకిషన్‌జీ! సంపూర్ణ భగవత్ అనుగ్రహంతో 'శివ సామ్రాజ్యము'ను ఈ ప్రపంచానికి అందజేసారు. ఈ మహాగ్రంథం రచించటానికి **12** సంవత్సరాలు పట్టింది. ఈ దైవిక కళాఖండంలో ప్రతీ పదం కళాత్మక శిల్పంగా పొందుపరచటం జరిగింది. ప్రతి అక్షరం వారి శ్వాస! వారు అనేక రోజులు మరియు నెలల పాటు  నిద్రపోలేదు! అనునిత్యం కైలాసంలో విహరించారు. ఇది ఉత్తమ తపస్సు. వారు ఒక ఆలోచనా ప్రవక్త! ఈ మహాగ్రంథం వేదవిజ్ఞానశాస్త్రం, వేదాంతం, ఆధ్యాత్మికజ్ఞానాన్ని పంచుకోవడానికి మరియు మిక్కిలి కఠినమైన వేద సూత్రాలను అతి సులభముగా తెలుసుకోవటానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇందులో ఒక పరిపూర్ణ సమ్మేళనంగా అనేక సిద్ధాంతాలు, విజ్ఞాన శాస్త్రం, గణితం, సాంకేతిక  విజ్ఞానం, సామాజిక శాస్త్రాలు, నీతులు, సాహిత్యం, పురాణాలు, ధర్మ, కర్మ, దైవత్వం, నమ్మకం, తత్వశాస్త్రం, మరి ఎన్నో రహస్యాలను ప్రత్యేక నైపుణ్యంతో పొదిగిన ఈ మహాగ్రంథం అందరికీ 'అమృత భాగస్వామ్యం' అందిస్తుంది. వారు ఒక "ఋషి". నేను నేడు గౌరవంతో శ్రీశివకిషన్‌జీ గారికి 'ఋషి' అను బిరుదు ప్రదానం చేస్తూ పాదాభివందనం  చేస్తున్నాను."

ఆ సభకు గౌరవ ముఖ్యఅతిథి, శ్రీ జోగిందర్ సింగ్ **(**IPS Rtd., Former Director of CBI**)**, రచయిత, శ్రీమహేష్ గిరిగారికి ధన్యవాదాలు తెలుపుతూ శివ సామ్రాజ్యములోని పలు అంశాలను ఆయన క్లుప్తంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ... "మనమంతా అదృష్టవంతులం. శ్రీశివకిషన్‌జీ మన మధ్యలో ఉన్నారు. వారు రసబ్రహ్మ. కళాబ్రహ్మ! శ్రీశివకిషన్ గారిని ఎంత కొనియాడినా తక్కువే! ప్రత్యేక లక్షణాలతో కూడిన అలాంటి వ్యక్తి అరుదుగా సమాజంలో కనిపిస్తారు. శ్రీశివకిషన్‌జీ గారిని సగర్వంగా 'ఋషి'  శ్రీశివకిషన్‌జీగా సంబోధిద్దాం! నేను ఈ మహాగ్రంథాన్ని అమూలగ్రంగా చదివాను. ధర్మం, వివక్ష, విశ్వాసం, ఆనందము, చిత్తశుద్ధి, నిర్లిప్తత, శక్తి, క్షమా, మరియు ప్రేమ అన్న ఎనిమిది అమూల్యమైన ఆనంద నిర్దేశిక మూలాలు అతిసులువుగా ఇందులో పురాణ కథల రూపంలో ప్రతిక్షణం మానవులను ఉత్తేజముతో ఉత్తమం చేయడానికి శివసామ్రాజ్యము దోహదం చేస్తుంది. ఈ గ్రంథాన్ని అందరు మళ్ళీ మళ్ళీ చదవాలని నేను గట్టిగా సూచన చేస్తున్నాను."

"ఈ మహాగ్రంథాన్ని రచించిన శ్రీ శివకిషన్‌గారు నాకు చిరకాల మిత్రులు. వారి వైదిక, ఆధ్యాత్మిక ఆలోచన సరళి ఎంతో వైవిధ్యంగా ఉంటుంది. వేదాలలో నిబిడీకృతమై ఉన్న అనంత శాస్త్రీయ రహస్యాలను ఆయన అధ్యయనం  చేసి ఒక క్రమంలో ఈ గ్రంథంలో పొందుపర్చిన తీరు అసామాన్యం, అద్వితీయం. దేవుడు, ఆత్మ, పదార్థం, సృష్టి, నైతిక విలువలు వంటి విషయాలను మరియు దేవాలయ వాస్తు, నృత్యము, సంగీతము, పండుగలు వంటి విషయాలను ఈ గ్రంథంలో బహు చక్కగా వర్ణించి కృతార్థులయ్యారు శ్రీ శివకిషన్ గారు.. **26-03-2015** న ఈ మహాగ్రంథ ఆంగ్ల ద్వితీయ ముద్రణ ఆవిష్కరణ నా చేతుల మీదగా జరగడం నాకు చాలా ఆనందదాయకంగా ఉన్నది. ఈ దివ్యగ్రంథ పఠనం మహా విజ్ఞాన సంపదను అందిస్తుంది. ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి.    శ్రీ శివకిషన్ గారికి ఆయుష్షును, ఆరోగ్యాన్ని ప్రసాదించమని ఆ భగవంతుడిని నేను వేడుకుంటున్నాను".- తమిళనాడు గవర్నర్ శ్రీ కె. రోశయ్య.

హైదరాబాద్‌లో స్థాపిత 'లలిత కళా సుధ' అనే సాంస్కృతిక సంస్థ **28-3-2015**న శ్రీ శివకిషన్ గారికి "అభినవ వ్యాస" అని బిరుదు ప్రధానం చేసి సత్కరించారు. "ఆధునిక విజ్ఞాన శాస్త్రాలపై దీర్ఘమైన, వివరణాత్మమైన సమచారాన్ని ఇస్తున్నాయి. కానీ ఏ ఒక్కటి కూడా కైలాసం పర్వతం యొక్క సంపూర్ణ ఆకారానికి సంబంధించిన వివరాలను తెలపడంలేదు. ఆ లోటును 'శివ సామ్రాజ్యం'లో పూడ్చడం జరిగింది. కైలాస పర్వత ఆకారానికి సంబంధించిన, ధరణీ మండలాన్ని పరిభ్రమింపజేస్తున్న రహస్య విశ్వశక్తి గురించిన  వివరాలను ఇందులో పొందుపరచడం జరిగింది. ఇది ఆధునిక శాస్త్రాలలో పునరావిష్కృతమైన వైదిక కోణం". -ఉప్పల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ N.V.V.S ప్రభాకర్ గారు

# 4. కృతజ్ఞతలు

జీవితాలను పురోగమనం వైపునకు నడిపించే, అర్థం చేసుకోవడానికి అతి కష్టదాయకమనిపించే వేదాలు, సంహితాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఐతిహాసిక సాహిత్యం వంటి జటిల విషయాలను వైదిక విజ్ఞానంతో సరళీకృతం చేసి ఆ సాహిత్యాలలోని శాస్త్రీయతను అమృతతుల్యంగా అందించడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేశాను.

ఈ గ్రంథం ఆమూలాగ్రం అద్భుతంగా రావడానికి అనేకానేక వైదిక, ఆధ్యాత్మిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక, ఐతిహాసిక, చారిత్రక, పురాణ గ్రంథములను లోతుగా అధ్యయనం చేయడం, పరిశీలించడం, పరిశోధించడం జరిగింది. వీటిలో హేతుబద్ధమైన, ఆధారభరితమైన, వాస్తవ సామీప్యత కలిగిన విషయాలను క్రోడీకరించి ఈ గ్రంథరచనలో ఉపయోగించుకోవడం జరిగింది. వీటి వివరణ గ్రంథాంతంలో ఇవ్వడం జరిగింది. ఇట్టి అద్భుతమైన గ్రంథాలు రచించిన మహనీయులందరికీ పేరుపేరున ధన్యావాదములు.

ఈ సాహితీ మహాయజ్ఞంలో తోడ్పాటునందించిన సాహితీవేత్తలకు, మేధావులకు వారు అందించిన అమూల్యమైన సూచనలు, సలహాలు మరియు జగద్గురువుల, స్వామిజీల, ఆచార్యల మహనీయుల ఆశీస్సందేసములు ఈ గ్రంథానికి మరింత శోభను తీసుకోచ్చాయి..వారికీ సదా ఋణపడి ఉంటాను.

" ఈ గ్రంథం రచన ఒక అద్బుతం, అనితర సాధ్యం, అధ్యాత్మిక జీవితపునాది, సనాతన ధర్మపునరుద్దరణకై కోన సాగిన రచన. శ్రీ శివకిషన్ జీ గారి ఆలోచనా క్రాంతి శివ సామ్రాజ్యము. కైలాస వర్ణన మకుటాయమానమైనది.ప్రత్యేకముగా కైలాస పర్వత అద్భుత రహస్యం, మహా రుద్రా శివ మరియు మాతా భగవతీ దేవీ దివ్య చరిత్ర ను వేద వాంగ్మయముల నుండి ఆంధ్రీకరించుట వీరు చేసిన మరపురానిమరొక అద్బుతమైన సృష్టి, ఇది ఆధ్యాత్మిక విద్యకే ఒక మైలురాయి. వీరు కలియుగ విశ్వామిత్రులు. వేదములను, పురాణములను, ఉపనిషత్తులను ఈ యుగములోని వారు అర్ధం చేసుకునేందుకు అనువైన రీతిలో రూపములో అందించారు...ఈ గ్రంధాన్ని వ్రాసిన పద్దతి మిక్కిలి హృద్యముగనున్నది. ఇది గ్రంథ కర్త ప్రతిభకు నిదర్శనము."- .శ్రీ కంచి కామకోటి పీఠం పరమాచార్య, మహాస్వామి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి,



स्वामी सत्यमित्रानन्द गिरि

Swami Satyamitranand Giri

(Former Shankaracharya, Mahamandleshwar; Honoured with Padmabhushan & Phd.)

Founder: Bharatmata Mandir, Sapt Sarovar, Haridwar-249410 (Uttarakhand)

Date: 10.08.2015

**Mount Kailash** has been the centre of deep religious devotion, strong spiritual attachment and the purest & noblest of all pilgrimage locations since the beginning of the human history. A religious, devout Hindu considers it as the most sacred seat of Lord Shiva. There are innumerable mythological references which describe Mt. Kailash to be the veritable Seat of the third Lord of the Great Divine Trinity i.e. Brahma, Vishnu & Shiva. Various religious scriptures describe Mt. Kailash as the 'Pillar of the world' & the vertex Seat of Mystic Spiritual Energy.

Shri Sivkishenji has spent 12 long years of sadhana (detailed research work) in order to produce such a voluminous and extensive **'Mahagranth' (Kingdom of Shiva)** which excels in detailing the terrain, the spiritual and psychological topography of the region.

Many mysterious aspects of our mythology have been discussed and dwelt upon in this wonderful book – such as the **birth of Ganesha** (to conceive a human embryo outside the female womb), the **first head transplant** (attaching the head of a goat to a human body), the scientific aspects of temple construction – **Vastu Shastra**, the mysterious power behind the **Sri Chakra**, etc. have been dealt with most profound knowledge in an interesting & informative manner.

The great Book shows that the author has dived down deep into the sea of Vedic literature in order to bring out the gems & pearls of sacred knowledge which would enlighten the readers and elevate them to the Himalayan heights of spiritual wisdom.

I wish him all the success in his future endeavours and pray Lord Shiva to bless him with increased inner sight and peace. May God bless all.

In the service of Divinity & Humanity,

(Swami Satyamitranad Giri)

Shri Sivkishen Ji,
H.No. 6-2-966/5/1,
Hill Colony, Khairatabad.
Hyderabad. 500004 India.

समन्वय कुटीर, सप्त सरोवर, हरिद्वार- 249410 (उत्तराखण्ड) भारत

Samanvaya Kutir, Sapta Sarovar, Haridwar-249410 (Uttarakhand) India
Ph.: 01334-260256, (Resi.) 260135




I have read the Kingdom of Shiva and found to be outstandingly useful super-book, which is rightly a Mahagranth. I am fascinated at the unique writing style of art by Sri Sivkishen Ji, in a story form from the legends of ancient India. The structure and techniques of its composition are full of Vedic Science, Philosophy and Spirituality that are hard to decode embedded in Veda that ever penned in comprehensive way.

Indeed this Mahagranth did provide right orientation and knowledge to face the challenges of life with the practical techniques that are well dealt in this work. This illustrates that only a clear mind and heart may spark bright ideas. It motivates the reader not to just dream but believe in the self and face every challenge of life with courage and unshaken faith in oneself. By aligning many Vedic scientific theories explained in this work do help to develop modern science and technology for the furtherance of human rights with a perfect blend of dharma, karma, divinity, belief, philosophy, morals, etc.

I found in him the same traits of Maharishi Vishwamitra. Both have same roots and perseverance. His continuous efforts to distribute Vedic Nectar through his works make me happy to address him as "Viswa Mitra". Wishing him all the best.....



Swami Dayananda Sarswati,
Arsha Vidya Gurukulam,
Rishikesh, India, 02.09.2015



Sri Sri Jagadguru Shankaracharya Mahasamstanam
Dakshinamnaya Sri Sharada Peetham, Sringeri - 577 139, Karnataka, INDIA.

V.R. Gowri Shankar

The book "Kingdom of Shiva" was placed at the Lotus feet of Jagadguru Shankaracharya Sri Sri Bharathi Tirtha Mahaswamiji of Sri Sringeri Sharada Peetham with Shashtang pranam.

The Hindu trinity is constituted of Brahma, Vishnu & Shiva, the three aspects of the same Godhead 'Brahman' of the supreme reality, presiding over creation, preservation and dissolution respectively. It has to be remembered that the Supreme Formless Reality has assigned such forms only for the convenience of the aspirants, whose limited intellect do not allow them to comprehend the Infinite Formless in its entirety. Archaelogical discoveries indicate that Lord Shiva was worshipped in India several thousands of years before. The worship of Lord Shiva is widely prevalent even today among Hindus.

Lord Shiva prefers solitude and resides on the mountain peaks of Kailas constantly in meditation. The metaphysical import of the teachings contained in Shiva Purana, apart from their story value act as vehicles for conveying profound philosophical truths, which lie deep and could be bought up for experience by the keen student who approaches with necessary faith and ardour. We all know that the extant of the infinite cannot be comprehended by anyone and therefore it can be indicated only by suggestive term.

The author of this book Sri Shivkishen gives traditional historical details and discusses the concepts of various darshans and similar other allied subjects. The book "Kingdom of Shiva" can become helpful to meditative absorption by way of presenting a glimpse of Reality and Majesty of Lord Shiva's abode "Kailas". Through the purification of mind under divine guidance, with in-depth analysis, one will die and in his place, a more brilliant one will be born. With this self-resurrection, one can get absorbed in Lord Shiva totally. Lord Shiva has himself highlighted in "Shiva Gita" about the process of purification viz. forbearance, mind control, truthfulness in thought, word & deed, calmness, inner peace, pursuit of knowledge of Reality, cleanliness (internal & external) etc. These are the foundations on which most of the later philosophies & religions rest. The divinity in the author (of the book under review) with its nobler aspirations wants to fulfill itself with all the higher impulses & subtler achievements. The present book is however complete in itself and can be studied independently by those who wish to be acquainted with Mount Kailas and other peripheral details. It may be noted that the spotless spatika Chandramouleeshwara Linga was brought from Kailas by Sri Shankara Bhagavatpada Himself. The very deep devotion which the Acharyas of Sri Sringeri Sharada Peethamshow to this Linga is indicative of its worth.

Science & Religion are always inter-related. Author Sri Shivkishen has recognized this reality and brought a harmonious blending of both by way of this book **"Kingdom of Shiva"**.

Jagadguru Sri Sri Bharati Tirtha Mahaswamiji appreciates the author's gargantuan effort to cater to the needs of the scientific bent of mind of the seekers, who wish to accept and adopt our ancient tradition with scientific blend and get benefitted suitably. His Holiness blesses the author with Mantrakshathas and Sri Sharada Chandramouleeshwara Prasadams for success in his endeavour.

(V.R. GOWRISHANKAR)

నేటి మానవునికి దేవాలయాలములు, ఆరాధన, షోడశ సంస్కారములు, ప్రదక్షిణ, దక్షిణ, తీర్థ ప్రసాదముల, యజ్ఞములు, ఉపాసనా ఉన్నత సాధనలు, వాటి వెనకాల దాగిఉన్న ఆంతర్యమును, వైజ్ఞానికతను ఏంతో శాస్త్రబద్ధముగా వివరిస్తూ వీనిని ఉపయోగించుకొని సుఖము, శాంతి, సమృద్ధులతో జీవించేందుకు వాస్తు, గ్రహ, నక్షత్ర అనుకూలత సాధించటము మరియు దైవ శక్తిని మనము ఎలా ఉపయోగించుకోవచ్చు అన్న నియమాలను అతి విస్తారముగా ఈ గ్రంథ కర్త తెలియచేసారు....శ్రీ కేసరి నాథ్ త్రిపాఠి, పశ్చిమ బెంగాల్, గవర్నర్ మరియు

ఈ మహాగ్రంథ విజయానికి తమవంతు పాత్రపోషించి, ప్రోత్సహించిన శ్రీమతి సుమిత్రా మహాజన్, లోక్సభ స్పీకర్, డాక్టర్ నజ్మా హెప్తుల్లా, మైనారిటీ సంక్షేమ మంత్రి, శ్రీ రామ్ నాయక్ ఉత్తర ప్రదేశ్ గవర్నర్, పద్మనాభ బాల కృష్ణ ఆచార్య ఆచార్య, నాగాలాండ్, త్రిపుర అస్సాం గవర్నర్, పద్మవిభూషణ శ్రీ అమితభ్ బచ్చన్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.



[illegible]



[illegible]



[illegible] | [illegible] | శ్రీ [illegible] MP | శ్రీ [illegible] (IPS Retd) Former Director of CBI, | N. V. S. S. [illegible] BJP, MLA, [illegible]

జయ గురుదత్త

శ్రీ అవధూతదత్త పీఠాధిపతి - జగద్గురు -

పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీవారి

**ఆశీస్సందేశము**

[illegible]

జయ గురుదత్త.

[illegible]

18-1-2016

Jnanpith Awardee
**Dr. C. Narayana Reddy** M.A., Ph.D., D.Litt.
PRESIDENT
Andhra Saraswatha Parishath
Tilak Road, Hyderabad - 500 001.
Phone : (OR) 24753724

No. ASP/president/2015/953 Date 14-07-2015

Dear Sri Shivakishanji,

I thank you for sending me your 'Kingdom of Shiva'. The book is indeed a rare product on the subject with utmost authenticity covering all aspects of the 'Abode of Lord Shiva'. You have given the true picture of the Divine Abode as depicted in the Vedas and epics.

I convey my hearty felicitations to you on your monumental works, which enlightens the entire spiritual domain.

with regards

Yours

(Dr. C. NARAYANA REDDY)

ఈ సద్గురువులందరి వైదిక, ఆధ్యాత్మిక అమూల్య సాహితీ సంపద నన్ను ప్రేరేపించింది. వీరందరూ నాకు నిత్య ప్రాతఃస్మరణీయులు. వారికి నా నమఃసుమాంజలిని సగర్వంగా సమర్పిస్తున్నాను.

ఈ గ్రంథం ఆంగ్లంలో ప్రతి ఒక్క అక్షరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కడా కూడా తర్కలోపం లేకుండా, అస్పష్టత గోచరించకుండా, కథాప్రవాహము దెబ్బతినకుండా మెరుగులు దిద్దిన ఈ దిగువ చిత్రంలో ఉన్న దేశ విదేశ విద్వానులకు, సాహితీ ప్రముఖులకు మరియు శాస్త్ర పరిశోధకులకు నా కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు.




ఈ గ్రంథరచనా కాలంలో శాస్త్రీయ విచారణ గావిస్తూ... ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ నాలోని ఆలోచనా ధారను పదును పరచడమే కాకుండా ఈ గ్రంథానికి "తొలిమాట"ను వ్రాసిచ్చిన ప్రఖ్యాత విద్యావేత్త, మేధావి, విద్యాదాయిని ఎడ్యుకేషన్ సొసైటి డైరెక్టర్ శ్రీ డి.వినోద్‌సింగ్ గారికి సదా ఋణపడి ఉంటాను.

ఈ మహాగ్రంథాన్ని సునాయసంగా అర్థం చేసుకోవడానికి అందమైన 50 వర్ణభరిత చిత్రాలతో ముద్రించడం జరిగింది. ఇవన్నీ కూడాను అదృశ్య దివ్యత్వ మరియు దివ్య ప్రకృతి యొక్క వాస్తవ చిత్రాలు. వీటిని వీక్షించి పాఠకులు పరమానందభరితులవుతారు.

ఈ గ్రంథం ఆమూలాగ్రం అద్భుతంగా రావడానికి అనేకానేక వైదిక, ఆధ్యాత్మిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక, ఐతిహాసిక, చారిత్రక, పురాణ గ్రంథములను లోతుగా అధ్యయనం చేయడం, పరిశీలించడం, పరిశోధించడం జరిగింది. వీటిలో హేతుబద్ధమైన, ఆధారభరితమైన, వాస్తవ సామీప్యత కలిగిన విషయాలను క్రోడీకరించి ఈ గ్రంథరచనలో ఉపయోగించుకోవడం జరిగింది. వీటి వివరణ గ్రంథాంతంలో ఇవ్వడం జరిగింది. ఇట్టి అద్భుతమైన గ్రంథాలు రచించిన మహనీయులందరికీ పేరుపేరున ధన్యావాదములు.

నేను వ్రాసిన వ్యాసాలను, వ్యాఖ్యానాలను, వేదమర్మాలను, కవితలను, చిత్రాలను మొదలైన వాటిని ప్రచారం చేస్తున్న వికియా.కామ్(వికీపీడియా) మరియు http://sivkishen.wikia.com/wiki/Sivkishen_Wiki సంస్థలకు ధన్యవాధములు.

ఈ గ్రంథంలో ఏమైనా పొరపాట్లు దొర్లినట్టు, లేదా ఏవిషమన్నైనా తొలగించాలని లేదా జతపర్చాలని పాఠకులకు తోచినట్లైతే గ్రంధకర్తకు సూచించగలరు. మరుసటి ముద్రణలో అలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తపడగలం..... **శివకిషన్, గ్రంథకర్త**

## 5. తొలిమాట

కైలాస పర్వతం 22,000 అడుగుల ఎత్తున ఉన్న ఒక మహామంచుకొండ అని మనందరికీ తెలిసిన విషయమే. ఇది చైనా, నేపాల్ మరియు భారత్‌కు మధ్య సరిహద్దుగా ఉన్నది. గాంగ్‌డైస్ పర్వత శ్రేణుల యొక్క ముఖ్య శిఖరమిది. 250కి పైగా మంచుసోనలు, సమృద్ధికర జలవనరులు కలిగి గంగా, బ్రహ్మపుత్ర, సట్లెజ్, ఇండస్, కార్నాలి, యార్గంగ్ త్సాంగ్పు వంటి అనేక మహానదులకు మూలంగా భాసిల్లుతోంది కైలాస పర్వత శిఖరం. చైనాలో విశ్వజనీనమైన దశసుందర మహాపర్వతాలలో ఇది ప్రముఖమైనదని ప్రపంచ ప్రజలు భావన. ఈజిప్టులో సమచతుర్ముఖ త్రిభజాకార పర్వతాలను పోలి ఉంటుంది కైలాస పర్వతం. మంచుతో కప్పబడిన దీని శిఖరము దేదీప్యమానంగా మెరుస్తూ కనువిందు చేస్తోంది. ఇది సర్వోత్కృష్టమైన బ్రహ్మోన్నత సూక్ష్మ ఆయస్కాంత శక్తులను కలిగి ఉంటుంది. ఈ ఘనమైన స్వర్ణపర్వతం అగ్నితేజస్సుతో ప్రకాశిస్తుంది. కైలాస పర్వతం యొక్క వివిధ దృక్కులు వేర్వేరు భావోద్వేగాలను ప్రతిబింబిస్తాయి. దక్షిణ ముఖం సంపూర్ణంగా మంచుతో కప్పబడి ఉంటుంది. ఇన్ని లక్షణాలతో ఇది ఘనంగా భాసిల్లుతోంది.

అత్యంత పవిత్రమైన, స్వయంరూప చిహ్నమైన, కాలచక్ర సూచికయైన "స్వస్తిక" చిహ్నం అష్టపాద పర్వత శిఖరం పశ్చిమ దిశగా మహోజ్జ్వలంగా కనిపిస్తుంది. కైలాస పర్వతం తూర్పు దిశగా "ఓం"కారం మహాతేజోవంతంగా పార్వతి పర్వత శిఖరం ఉత్తరఖండలంలోని ధార్చులలో విరాజిల్లుతోంది. ప్రపంచంలోనే అత్యంత పరిశుద్ధ నీటి సరస్సు అయిన మానససరోవరం మరియు పార్వతి సరస్సు "ఓం" కారానికి సమీపంగా ఉన్నాయి. మానస సరోవర యాత్రతో పాటు ఓంకార, స్వస్తిక దర్శన యాత్ర నిజంగానే జీవితంలో మరిచిపోలేని మధురానుభూతిని ఇస్తాయి. సమస్త భూమండలం మీద మహోన్నత ప్రకృతి శోభను తిలకించి ఆస్వాదించే దివ్య అవకాశం.

హిందూ, జైన, బౌద్ధ, అయ్యావాళి మతస్థులతో పాటు కోటానుకోట్ల మందికి ఇది బ్రహోన్నత పవిత్ర క్షేత్రం. అజ్ఞానమాయాతిమిర నాశకుడైన పరమశివుడు తన అర్ధాంగియైన పార్వతి సహా నిత్యం ధ్యానం చేస్తూ ఈ సుదివ్య పర్వతంపై కొలువు దీరి ఉన్నాడని హిందువుల ప్రగాఢ విశ్వాసం. ఇరవై నాలుగు మంది తీర్థాంకరులలో మొదటగా విముక్తిని పొందిన 'ఋషభుడు' ఈ ప్రదేశంలో భాసిలుతున్నాడని జైనుల నమ్మకం. భూమండలపై బౌద్ధ విశ్వోద్భవ శాస్త్రానికి సూచికగా ఈ అమూల్య హిమ పర్వతం. 'కాంగ్ రిన్పోచే' నామంతో సహాజ మండలంగా విలసిల్లుతోందని టిబెటన్ల నమ్మకం. కైలాసం బ్రహ్మానందానికి ప్రతిరూపమైన 'బుద్ధ డెంచోక్' సన్నిధి అని తాంత్రిక బౌద్ధుల నమ్మకం. ఈ పవిత్ర పర్వతం చుట్టూ ఐదు దివ్యాలయాలు ఉన్నాయి. ప్రతి ఒక ఆలయం ఏదో మర్మంతోనూ, పురాణ గాథతోను ముడిపడి ఉన్నది.

భూగోళశాస్త్రం మరియు పౌరాణికశాస్త్రం రెండూ కైలాస పర్వత వైశిష్ట్యాన్ని తెలపడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. కైలాస పర్వతంలో నిగూఢమై, రహస్యమయంగా ఉన్న తెలియని విజ్ఞానాన్ని వెలికి తీయాలని, తెలుసుకోవాలని ప్రపంచవాసులందరి మనస్సుల్లోనూ ఉన్నది. కైలాస పర్వతం అతి విశాలమైనదని, మానవ నిర్మిత చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉన్నదని, మొత్తం శతసూక్ష్మ త్రిభూజాకారాలతో మహాజటిలంగా నిర్మించబడి ఉన్నదని, ఇటీవల కాలంలో రష్యన్లు ఒనర్చిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ జటిల నిర్మిత ఆకారం సమస్త ప్రపంచానికి కేంద్రకంగా నిలిచి ఉన్నదని గూగుల్ మ్యాప్ మరియు చాలాలా చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. శివసామ్రాజము యొక్క ఈ అతి నిగూఢమైన శిఖరాలను ఉపగ్రహ చిత్రాలు సైతం బంధించలేకపోయాయి.

లంబసమాన ఆకారము మరియు మరణపూరిత వాతావరణం మూలాన కైలాస పర్వత శిఖరాలను అధిరోహించడం వాస్తవంగా సాధ్యం కాదు. దీని చతుర్ముఖ ఆకారం దిక్సూచి క్లిష్టతరమైన ప్రయాస. ప్రమాదకరం కూడాను. అయినా, అనేక మంది జిజ్ఞాసువులు కైలాస పర్వతంలోని రహస్యాలను, మర్మాలను, అప్రకటిత విజ్ఞాన భాండాగారాన్ని కనుగొనేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. పర్వతం యొక్క అడుగు భాగం మరియు మధ్యభాగం శూన్యములు కలిగి ఉందని పరిశోధకులు నమ్ముతుంటారు. మాంస భక్షపేటికలో కుహరములు ఉన్నట్లు పరిశోధకులు కనుగొన్నారు. గాఢ ధ్యానస్థితికి ఆశ్రయంగా నిలుస్తుంది ఈ పేటిక. ఇది అతిసాహసంతో కూడుకున్నది. పర్వత శిఖరమును అధిరోహించాలనుకున్నవారు అకస్మాత్తుగా వ్యతిరేక దిశలో పయనమవుతారు. పర్వతం పైకి వెళ్ళిన వారెవరూ తిరిగి రాలేదు. శిఖరం సూది వలె అత్యంత పదునుగా ఉండి ఆకాశాన్ని గ్రుచ్చుతున్నట్లు కనిపిస్తుంది. 2001 లో పర్వత శిఖరాధిరోహణ చేయుటకు స్పెయిన్ జట్టుకి అనుమతినిచ్చింది చైనా ప్రభుత్వం. అంతర్జాతీయంగా అసంతృప్తి వెల్లడికావడంతో పర్వతారోహణకు చేస్తున్న సకల ప్రయత్నాలను నిషేధించాలనే నిర్ణయానికి వచ్చింది చైనా.

"విశ్వస్తంభంగా భాసిల్లే రహస్యమయ పర్వతం పై ఏమున్నది?" అని ఎందరో మేధావులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. "ఈ జ్ఞానం ఎందుకు నిగూఢంగా ఉన్నది". "కైలాస పర్వత శిఖరాన ఏమున్నది?" హిమలయ పర్వతాల్లో ఓంకార శిఖరాలు ఎన్ని ౹ా ఉన్నాయి? అసలు కైలాసాలు ఎన్ని ఉన్నాయి?" అన్న ప్రశ్నలు జిజ్ఞాసువుల మనస్సులను తొలుస్తున్నాయి.

"ఈ భౌగోళిక ప్రదేశము భౌతిక, మానసిక స్థితులను ఉద్ధరించు శక్తి కేంద్రామా లేక అధిరోహకులను నిర్వీర్యం చేసే సమాధియా?" అన్న కోణంలోనూ పరిశోధనలు జరిగాయి.ఉన్నాయి? అసలు కైలాసాలు ఎన్ని ఉన్నాయి?" అన్న ప్రశ్నలు జిజ్ఞాసువుల మనస్సులను తొలుస్తున్నాయి.

ఋగ్వేద మంత్రముల యొక్క స్పష్టమైన వివరములతో ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది "శివ సామ్రాజ్యము". సమస్త ప్రశ్నలకు, సందేహాలకు, అపోహలకు, సమకాలీన శాస్త్రీయ అభిప్రాయాలకు సమగ్రమైన సమాధానమిస్తుంది ఈ మహాగ్రంథం. కామవాంఛారహితమైన, ఉద్దీపనం చెందిన మనస్సు మాత్రమే కైలాస పర్వత రహస్యాలను కనుగొనగలదు. ఈ రహస్య విచ్ఛేదన భౌతిక శరీరంతో సాధ్యం కాదు. అజ్ఞాన, మాయా తిమారాలను మట్టుబెట్టిన స్వచ్ఛమైన మనసే ఆత్మకు మూలమై చేతనగా మానససరోవరంలో మునక వేయగలదు. ప్రపంచంలోని పర్వతాలకు కైలాసాన్ని ఏ విధంగానైతే కేంద్రకం అని భావిస్తామో అదే విధంగా శివుడు ఆత్మకు కేంద్రంగా ఉంటాడు. శివుడి చరణ సన్నిధికి .

చేరాలంటే సమస్త మానసిక వాంఛలకు లొంగకుండా సమర్పణ భావాన్ని అలవర్చుకోవాలి. అటువంటి సర్వోన్నతమైన విషయాన్ని అవగతం చేసుకోడానికి వ్యక్తిత్వ పురోగతి జరగాలి.

"ఈ భౌగోళిక ప్రదేశము భౌతిక, మానసిక స్థితులను ఉద్ధరించు శక్తి కేంద్రమా లేదా అధిరోహకులను నిర్వీర్యం చేయు సమాధియా?" అన్న ప్రశ్నకు ఋగ్వేదంలోని **3.23.4, 9.63.5** మంత్రముల ఆధారంగా "శివసామ్రాజ్యం" సూటి సమాధానం చెబుతుంది. గర్భజనితులకు ప్రవేశం లేని ప్రదేశం దృశ్యమాన శివసామ్రాజ్యం. వైవిధ్యభరిత వేదాల ఆవిర్భావానికి మూలం ఈ దివ్యప్రదేశం.

పూర్వ వైదిక జ్ఞానానికి, ఆధునిక శాస్త్రానికి మధ్య విస్తృతమైన అగాధం ఉన్నది. మానవాళి శ్రేయస్సుకు, వృద్ధికి తోడ్పడే ఈ అద్భుత వైదిక జ్ఞాన భాండాగారాన్ని మళ్ళీ జనబహుళ్యంలోకి తీసుకురావల్సిన అవసరం ఉన్నది. ఆధునిక విజ్ఞాన శాస్త్ర పురోభివృద్ధికి కూడా వైదిక జ్ఞానం తోడ్పడుతుంది. సకల సంశయాలకు, ప్రశ్నలకు, అపోహలకు, సమకాలీన శాస్త్ర అభిప్రాయాలకు ఒకేఒక్క సమాధానం ఈ మహాగ్రంథం. పవిత్ర పూర్వ సాహిత్యం ఆధారంగా ఈ మహాగ్రంథం వాస్తవాలను బహిర్గత పరుస్తుంది.

ప్రదేశాల యొక్క లోతైన ప్రత్యేక దివ్య జ్ఞానాన్ని ఈ సద్గ్రంథంలోని వైదిక సాహిత్యం మనకు సూటిగా అందిస్తుంది. రామాయణంలో, మహాభారతంలో మేరుపర్వతం లేదా కైలాస పర్వత భౌగోళిక స్వరూపానుసారం భూమండలం నాలుగు భాగాలుగా విభాజితమయ్యింది. భారత ఉపఖండమైన జంబూద్వీపం తూర్పున ఆవిష్కృతమై ఉన్నది మేరు పర్వతం అన్నది భౌగోళిక వాస్తవము. మేరు పర్వతానికి తూర్పున శకద్వీపం, శ్వేతద్వీపం, క్షీరసాగరం  ఉన్నాయని మహాభారతం తెలుపుతున్నది. సకద్వీపం తూర్పు ముఖమున ఉన్నట్టు బృహత్ పరాశర హోరాశాస్త్రం విశదపరుస్తోంది. మేరు పర్వతం ఉత్తర ధృవానికి సమానంగా ఉన్నది. క్షీరసాగరం సకద్వీపం చుట్టూ ఉన్నట్టు సకల పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. భౌగోళిక మరియు జీవ భౌగోళిక పదార్థం ఈ ఇతిహాసాలను సమర్థిస్తోంది. కైలాస పర్వతాన్ని విశ్వపీఠిగా విశ్వ స్తంభంగా పేర్కొన్నాయి వేదాలు. మేరు పర్వతానికి మేరు, సుమేరు, సుషుమ్న, హేమాద్రి, దేవపర్వతం, గణపర్వతం, రజతాద్రి, రత్నసాను అను సమానార్థక నామాలు కూడా  ఉన్నాయి. కాంగ్ తిసే లేదా కాంగ్ రిన్పొచే ("అమూల్య హిమాభరణం" అని టిబెట్ భాషలో అర్థం), మేరు (లేదా సుమేరు), స్వస్తిక పర్వతం, అష్టపాద పర్వతం, కంగ్రింబోగే (చైనానామం) అను నామాలు కూడా పవిత్ర కైలాస పర్వతానివే. మతాలలోనూ, పురాణాలలోను కైలాస పర్వతం విశ్వ కేంద్రంగా, భూమ్యాకాశాలను కలిపే పవిత్ర పర్వతంగా విలసిల్లుతోంది. దిక్కులను కలిపే దిక్సూచిలా ఈ పర్వతం భూమ్యాకాశాల, అంతరిక్ష ధృవాన్ని, భౌగోళిక ధృవాన్ని కలుపుతుంది.

హేతుబద్ధమైన విషయ సేకరణ చేయడానికి గ్రంథకర్తకు **12** సుదీర్ఘ సంవత్సరములు పట్టింది. ఈ పరిశోధనా క్రమంలో ఆయన శాస్త్రం, వేదాంతం, ఆధ్యాత్మిక గ్రంథములను లెక్కకు మిక్కిలి అధ్యయనం చేసి వైదిక విజ్ఞానాన్ని సముపార్జించారు. ఆయన పరిశోధన తృష్ణ శివుని, రుద్రుని, మారుతుల గురించి అనేక విషయాలను స్మృతి పథానికి తీసుకువచ్చింది. ఋగ్వేదానికి సంబంధించిన ఇంచుమించు అన్ని గ్రంథాలను వారు అధ్యయనం చేశారు. వేదాలలో ఇమిడివున్న అనంత రహస్యాలను ముడివిప్పడం సాధారణ కార్యం కాదు. అటువంటిది శ్రీశివకిషన్‌జీ వాటిని అర్థం చేసుకోవడమే కాకుండా, సరళీకృతం చేయడమే కాకుండా వాటిల్లోని సారాన్ని ఆధునిక శాస్త్రాలతో పోల్చి చెప్పడం అసాధారణ విషయం. ఇంతటి అసామాన్య మహాయజ్ఞాన్ని అవిశ్రాతంగా కృషి చేసి విజయవంతంగా ముగించిన గ్రంథకర్త ప్రశంసాపాత్రులు.

ఈ 'శివసామ్రాజ్యం'లో ఏవరున్నారో  వారికి సంబంధించిన అనేక విషయాలుచక్కగా విశదీకరించబడింది.

దేవీ భాగవతం, దేవీ గీత, శివ పురాణం, పద్మ పురాణం, గణేశ పురాణం, లింగ పురాణం, బ్రహ్మాండ పురాణం, అగ్ని పురాణం, వాయు పురణం, శ్రీ మద్భాగవతం మరియు అనేక హైందవ గ్రంథాలకు ఏ మాత్రం తీసిపోని, మరపురాని మరో మహాగ్రంథం "శివసామ్రాజ్యం".

ఋగ్వేదంలోని మర్మములను అద్భుతంగా విశ్లేషించి, సరళీకృతం చేసి "శివసామ్రాజ్యం"లో పొందుపరిచిన విధానం అనన్య సామాన్యం. దేవతలతో, విశ్వకాంతితో ముడిపడి ఉన్నది విశ్వ(జనీన) సూత్రం. గురుత్వాకర్షణ శక్తి ఈ విశ్వాన్ని సమగ్రంగా, సక్రమంగా ఉంచినదని కోటానుకోట్ల సంవత్సరముల క్రితం ఋగ్వేదం ఉద్ఘోషించింది. భూమండలం వృత్తాకారంలో ఉండి సూర్యుని చుట్టూ తిరుగుతుందని కూడా తెలిపింది. ఈ విశ్వం యొక్క, సూర్యుడు, భూమి, ఇతర గ్రహాలతో కూడుకొన్న సౌర మండలం యొక్క పరిమాణానికి, ఆకారానికి సంబంధించిన అనేక విషయాలు నవగ్రహ సూక్తాల్లో నిక్షిప్తమై ఉన్నాయి. కాంతి యొక్క వేగాన్ని విశదపరిచింది ఋగ్వేదం. కాంతికి, వేడికి, జీవానికి, సృష్టికి సూర్యుడు 'మూలమని వేదాలు ఏనాడో బహిర్గతపరిచాయి. కేవలం అంతరిక్ష శాస్త్రమే కాకుండా మరెన్నో భౌతికపరమైన విషయాలను కలిగి ఉన్నది వైదిక సాహిత్యం. గణితశాస్త్రం, భౌతికశాస్త్రం, అణుశాస్త్రం, ఆరోగ్యశాస్త్రం, మానసికశాస్త్రం, కళలు, జీవితపు ఇతర దృక్కోణాలు వంటి ఎన్నో విషయాలను రహస్యమయంగా నిక్షప్తం చేసుకొని ఉన్నాయి వేదాలు. మానవునిలోకి అంతఃకరణ ప్రపంచం యొక్క ప్రతిబింబం బాహ్య ప్రపంచం అని స్ఫురణకు తెస్తాయి వేదాలు.

కావుననే, **108** అనే సంఖ్య భక్తుడి దేహానికి, ఆత్మోపస్థిత దైవానికి మధ్య దూరం. **107** బంధనాలతో కూర్చిన **108** రుద్రాక్షలుగల జపమాల శరీరంతోని మర్మాలకు లేదా బలహీన కేంద్రాలకు సూచకమని ఆయుర్వేదం తెలుపుతోంది. భూమ్యాకాశములకు మధ్య దూరం సూర్యుడి వ్యాసానికి **108** సార్లు ఎక్కువ. చంద్రుడికి, భూమికి మధ్య దూరం చంద్రుడికి **108** సార్లు అధికం. **108**  అనే సంఖ్య పరమ పవిత్రమైంది. జపమాల సైతం **108** అక్షలను కలిగి ఉంటుంది. అణుమయం ఈ విశ్వం. అణుశక్తి తొంభైతొమ్మిది పదార్థములను విచ్ఛేదిస్తుందని అధర్వణ వేద మంత్రం **20.41.1-3** తెల్పుతుంది. సూర్యకిరణాల యొక్క శక్తి కూడా చంద్రకక్ష్యలో ఈ విధంగానే ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ ్రఈ గ్రంథంలో చక్కగా విశదీకరించబడింది.

తల్లి పార్వతి యొక్క దైవిక ఆశీస్సులను పొందాడు గ్రంథకర్త. 21 అధ్యాయాలలో విషయాలను ఆయన విశదపర్చిన తీరు అద్భుతం, అసామాన్యం.

శివ సామ్రాజ్యము శాస్త్రానికి, వేదాంతానికి, ఆధ్యాత్మికతకు మధ్య సమన్వయం తీసుకొస్తుంది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, యువతకు, తల్లిదండ్రులకు సమస్త పాఠకులకు అర్థం అయ్యేరీతిలో ఐతిహాసిక కథనాలతో లిఖించబడింది ఈ గ్రంథం. ఏడు పదులు దాటినా చేతికి కర్ర రాకుండా చలాకీగా ఉండాలంటే వెంటనే ఓ మంచి పుస్తకంతో 'పఠనాయోగం' ప్రారంభించటం మంచిది కదూ!

ఇంతటి అద్భుతమైన గ్రంథాన్ని అందించిన గ్రంథకర్తకు ధన్యవాదములు. ప్రతి ఒక్కరు చదవాల్సిన గ్రంథమిది. అనంత విజ్ఞాన భాండాగారమిది.

శ్రీ శివకిషన్‌జీ గార్కి ఆదిశక్తి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలను నిండు మనసుతో కోరుకుంటూ...




డి. వినోద్ సింగ్ **M.A, M.E.d, LL.B,**

డైరెక్టర్ & సెక్రెటరీ,

విద్యాదాయిని ఎడ్యుకేషనల్ సొసైటి, హైద్రాబాద్.

http://www.vidyadayinigroup.com/

Email: gatesfinishingschool.hyd@gmail.com

Telephone: 040-24533274

# 6. పీఠిక

ఆంగ్లంలో ప్రథమ ముద్రిత ప్రతులు మొదటి మాసంలోనే అనూహ్యరీతిలో అమ్ముడుపోయాయి. ఇందుకు పాఠకలోకానికి సదా ఋణపడి ఉంటాను. శాస్త్రీయ హేతుబద్ధత కలిగిన గ్రంథములను పాఠకులు సర్వదా ఆదరిస్తారనడానికిదే ఓ గొప్ప తార్కాణం. పాఠకులు అందించిన ఈ అపూర్వ ప్రేరణతో, ఆదరణతో ఆంగ్లంలో ఖఅఅస్త్రఎశీఏ శీట ఫాష్ట్రఅజు గా రెండవ ముద్రణ కూడా జరుపుకుంటుంది "శివసామ్రాజ్యం". మేధావులు, శాస్త్రవేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు, వేదాంతులు, సాహితీ వేత్తలు- ఒక్కరేమిటి బహువర్గాల పాఠకులు "ఇది మహాగ్రంథరాజం" అని మన:పూర్వకంగా అభినందించారు. వేదసూక్తాలలో మర్మమయంగా ఇమిడివున్న అంశాలను బహిర్గతపరిచి సులభశైలిలో వేద విజ్ఞాన సముపార్జనకు ఆధారయోగ్యమైన, అమృత తుల్యమైన గ్రంథముని కీర్తించారు.

ఇంతటి అపూర్వ పాఠకాదరణ రెండవ ముద్రణను అవశ్యం చేసింది. మొదటి ముద్రణకి కావల్సిన సహాయసహకారాల్ని, తోడ్పాటుని అందించిన నా సహసాహితీవేత్తలకు, సహచరులకు సర్వదా కృతజ్ఞుడను.

నేటి ఆధునిక యుగంలో భారతీయులలో అనేకులు తమ మూలాన్ని మరచి సంస్కృతీ సంప్రదాయాలను మూఢ విశ్వాసాలుగా చిత్రిస్తున్న దౌర్భాగ్యవైనాన్ని మనం చూస్తున్నాం. అనుభవిస్తున్నాం. ఇటువంటి దురదృష్టకర ఒరవడి వస్తు మరియు ఆధ్యాత్మిక విలువల మధ్య చిచ్చుపెట్టింది. అయినా ఆధ్యాత్మికత ఎప్పటికప్పుడు కొంగ్రొత్తరూపం దాలుస్తూ మానవాళిని సన్మార్గంలో నడిపిస్తునే ఉన్నది. భారతదేశం పురోగమిస్తోంది. పాశ్చాత్య అర్థరహిత సాంస్కృతిక సంకెళ్ళను తెంచుకొని శాశ్వత జ్ఞానప్రకాశం వైపుగా నడుస్తున్నది. వేదాలకు జన్మనిచ్చిన పుణ్యభూమి భారతదేశం. అందుకే భారతదేశం వేద భూమిగా వర్ణించబడింది. అటువంటి పరమ ప్రశస్తమైన, పవిత్రమైన వేదాల్లోని నిగూఢార్థాన్ని విపులంగా వివరిస్తుంది "శివసామ్రాజ్యం". పూర్వ కాలపు మన భారతీయ ఋషులు వేదాల్లోని అంతరార్దాన్ని సులువుగా, అవలీలగా అర్థం చేసుకోగలిగే వారు. మానవకోటి కళ్యాణార్దం వాటిలోని సారాన్ని స్పష్టంగా వివరించారు. సత్యానికి జాతి, మత, కుల, భేదాలు అంతరాలు లేవు. సత్యాన్వేషణకు కావల్సిన ఒకేఒక్క అర్హత ఆధ్యాత్మిక చింతన. సామాన్యుల్లో ఇటువంటి చింతనను అంకురింపజేసేందుకు వారు వైదిక సిద్ధాంతాలను విస్తృతంగా వివరించారు.

అంతటి అసామాన్య జ్ఞాన సంపద ప్రసాదించిన ఋషులకు నేను కృతజ్ఞుడినై ఉన్నాను. కైలాసానికి సంబంధించి వివిధ వైదిక సాహిత్యాలలో ఇమిడివున్న అంతరార్దాలను తేటతెల్లం చేయాల్సిన అవసరం ఉందని నాకనిపించింది.

ఈ గ్రంధాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు కొన్ని అధ్యాయాలలో మార్పులూ-చేర్పులూ చేయడం జరిగింది.

ద్వితీయ ముద్రిత గ్రంథంలో పూర్వ ముద్రిత గ్రంథంలోని విషయాలతో పాటు అదనంగా మరికొన్ని వైదిక సత్యాలను చేర్చడం జరిగింది. ఇందులో **21** అధ్యాయాలు పొందుపర్చబడినాయి. మొదటి ముద్రిత గ్రంథం మరియు కైలాస వైశిష్ట్యాన్ని గురించి వేదాలు, సంహితలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, వేదాంగాలు, ఇతిహాసాలు, పూరాతన మత గ్రంధాలు. ఉమాశంకరుల సంతానంపై దీర్ఘ ఐతిహాసిక కవితలు చేసిన ఉద్బోధల మధ్య ఉన్న అగాధాన్ని ఈ ద్వితీయ ముద్రిత గ్రంథంలో పూడ్చబడింది. గాయత్రి మంత్రము, పురుషసూక్తము, దేవిసూక్తము, హిరణ్యగర్భసూక్తము, నమకచమకాలతో కూడుకున్న శ్రీరుద్రం, గణేశ గీతల వేదశాస్త్రాన్ని మదించి, విశ్లేషించి ఈ గ్రంథంలో అర్థమగు రీతిన కూర్చబడింది. ఈ ప్రస్తుత గ్రంథంలో అదనంగా మరింత స్పష్టంగా వివరణలు జోడించడం జరిగింది. పాఠకులు చదవడానికి వీలుగా ఈ సంపూర్ణ మహాగ్రంథాన్ని త్రికట సిద్ధాంతాన్ని అనుసరించి శాస్త్రీయ, ఆధ్యాత్మిక, తత్వ వివరణలు చేయబడ్డాయి. ఈ మహాగ్రంథ ప్రథమ భాగంలో అందమైన చిత్రాలతో, వివరణాత్మకమైన విషయాలతో **21** అధ్యాయాలు పొందపరచబడింది. ఇందులో ఉన్న ప్రతీ చిత్రాన్ని ప్రదర్శించే కాపీరైట్ హక్కులు మరియు అనుమతి http://sivkishen.wikia.com మరియు https://en.wikipedia.org ద్వారా పొందబడ్డాయి. ఈ మహాద్భుత గ్రంథాన్ని తనివితీరా పఠించి మీరందరూ ఆధ్యాత్మిక ప్రపంచంలో విహరించాలని, విహరిస్తారని మనస్పూర్తిగా ఆశిస్తున్నాను.

'అద్భుతము' అనే మొదటి పర్వంలో ఆధునిక నాగరికత, అత్యున్నత జ్ఞానం, శక్తి, బలము, సహజత్వముతో కూడిన శోభాయమానమై ప్రకాశిస్తున్న పరమపవిత్ర కైలాస పర్వతానికి సంబంధించిన విజ్ఞానాన్ని విశదపరుస్తుంది, ఋగ్వేదంలో **1,017** మంత్రాలు, **10,600** కథలు ఉన్నాయి. ఇవన్నీ ఇంద్రుడు, అగ్ని, విష్ణువు, రుద్రుడు, వరణుడు మొదలైన వైదిక దైవాల గురించిన వివరాలను కలిగి ఉన్నాయి. కొండకు సంస్కృత అర్థం "పర్వతం". పర్వతాధిపతి, పర్వతాల మూర్తీభవరూపుడు అయిన హిమవంతుని కుమార్తెగా జనించుట మూలాన ఆదిశక్తికి పార్వతి అన్న లోకప్రసిద్ధ నామము వచ్చినది. అద్రిజ, నగజ, శైలపుత్రి, శైలజ అను నామాలు పర్వత పుత్రిక అను అర్థాన్ని స్ఫుర్తింపజేస్తుంటాయి. హైమావతి అనగా హిమవంతుని పుత్రికయని, గిరజ లేదా గిరిజాపుత్రి అనగా పర్వతరాజు కుమార్తె అన్న అర్థాలను ప్రకటిస్తాయి. పార్వతికి 'పవిత్ర' అను నామధేయం కూడా ఉంది. పవిత్ర అనగా అకళంకిణి, పాపరహితురాలని సంస్కృతార్థాలు, సత్యము, ధర్మము, జ్ఞానము ఆత్మగ్రహణములు మూర్తీభవంచిన రూపం ఆమెది.

ఋగ్వేద మంత్రం **1-001-01** మరియు అగ్ని మంత్రం మర్మాన్ని ఛేదించగలిగాను. అగ్ని సూక్తంలో విద్యుత్‌ను పోలిన వర్ణన ఉంది. ఋగ్వేద మంత్రం **3.23.4** యొక్క మర్మాన్ని ఛేదించగలిగాను. ఈ భువన భువనాంతరాళలో విశ్వశక్తి యొక్క అస్థిత్వం ఉన్నది అని తెలిపే మంత్రమది. ఈ విశ్వశక్తి నక్షత్రాలు, నక్షత్రమండలాలు, గ్రహాలు సమస్త అణువుల మధ్య బంధనశక్తిగా నిలుస్తుంది. కైలాస పర్వతంలో మాదిరిగానే మానవశరీరంలో ప్రకటాప్రకటిత అజరామర శక్తులు రెండూ ఉన్నాయి. పృథ్వికి సూర్యచంద్రుల మాదిరిగా మనిషికి నేత్రాలు ఉన్నాయి. నాసికా

రంధ్రాలలో ఒకటి ప్రాణవాయువును స్వీకరిస్తుంది. మరొకటి అపానవాయువు వదిలిపెడుతుంది. ఈ చర్యలు అసంకల్పితంగా జరుగుతూ విశ్వశక్తికి తులనాత్మకంగా ఉన్నాయి.

ఋగ్వేదంలోని **7.59.12** మంత్రం యొక్క నిగూఢ భావార్థాన్ని కూడా ఛేదించ గలిగాను. ప్రిస్ని(కామధేనువు), శివుడి దంపతుల అసామాన్య శక్తివంత సంతతి అయిన మారుతులచే సూర్యుడు గంభీరంగా కక్ష్యలో తిరుగుతూ సకల చరాచరులను ఉష్ణకాంతులచే ఉత్తేజపరుస్తుంటాడు. మారుతులు అంటే సూక్ష్మజీవులు. అకాశంలో వివిధ పరిమాణాలలో వైవిధ్యభరిత కాంతులతో ప్రకాశించే తారల్లాగే ఈ సూక్ష్మజీవాలు మానవశరీరంలో జీవాత్మక క్రియలను నెరవేర్తాయి. సకల సృష్టిలో చిత్తవేగంతో సమానంగా పయనిస్తాయి మారుతాలు. వాస్తవానికి మారుతాలచే ఉత్తేజితమైన కాంతి కిరణాలు గరిష్ఠ విశ్వవేగంతో పయనిస్తాయి. ఇదీ కాంతివేగం. దీనికి సంబంధించిన గణిత ప్రకరణములు ఋగ్వేదంలోని **1.50.4** మంత్రాలో ఇమిడివున్నాయి. వాటి ముడిని విప్పి ఈ అధ్యాయంలో స్పష్టంగా తెలపడం జరిగింది. దివ్యశక్తికి ప్రతీకగా సూచింపబడే “ఓం”కార ధ్వని యొక్క ఉనికిని చాటుతుంది ఋగ్వేదంలోని ప్రథమ మండల మంత్రం. శివుడికి, రుద్రుడికి, ఆర్యాణికి, మారుతాలకు సంబంధించిన వివరాలను ఇంచుమించు ప్రతి ఋగ్వేద గ్రంథంలో నేను కనుగొన్నాను. మారుతాలు దైవిక కామధేనువైన ప్రిస్ని మరియు రుద్రుడి సంతతి. అతి శక్తివంతమైన జీవాలుగా ఇవి ఈ సృష్టిలో విలసిల్లుతున్నాయి. శివుడి సంతతియైన మారుతాలలో ఏకాదశ రుద్రరూపుల ద్వారా ప్రకటిత శక్తి యొక్క అవిర్భావానికి సంబంధించిన విషయాలను నేను “శివసామ్రాజ్యం”లో వివరించాను.

పరిస్థితుల ప్రాబల్యం మూలాన శివుడితో శారీరక సంగమం నెరపలేక గర్భబాహ్యాన పుత్రుడికి జన్మనివ్వాలని నిర్ణయించుకుంటుంది ఆదిశక్తి అవతారమైన పార్వతి. హిరణ్యాగర్భ సూక్తంలో ఋగ్వేద మంత్రం **7.33.13**లో వివరించిన స్వీయపునరుత్పత్తి విధానాన్ని అనుసరించింది పార్వతి. పందొమ్మిదవ అధ్యాయం అయిన “హిరణ్యాగర్భం” స్వయంపునరుత్పత్తికి సంబంధించిన ప్రక్రియను విపులీకరిస్తుంది. ఆమె జ్ఞాపకాలు స్మృతిపథంలో వెనకకి తిరుగుతుండగా కథ ముందుకు నడుస్తుంది.

రెండవ పర్వమైన “దాక్షాయణి” ఆదిశక్తి పూర్వావతారమైన దక్షప్రజాపతి ఇరవైనాల్గవ కుమార్తె అయిన దాక్షాయణి యొక్క గాథను చెబుతుంది. ఈ అధ్యాయంలో మేషరాజు అష్టపాదుడు మేషరాణి సురప్రియలకు సంబంధించిన విషయాలు సవివరంగా ఉన్నాయి. కైలాసంలో పరమపవిత్రమైన పరిమోత్కృష్టమైన స్వస్తిక పర్వతానికి మేషరాజు అష్టపాదుడి పేర అష్టపాద పర్వతం అన్న నామం స్థిరపడిపోయింది. పరమశివుడికి పరమ భక్తులు మేషదంపతులు. శివుడి ఇచ్ఛానుసారం, వారి శిరములను సైతం సమర్పించడానికి సిద్ధపడిన త్యాగధనులు, భక్తాగ్రేసరులు. మేషరాజు అష్టపాదుడి వద్ద చదరంగంలో సుశిక్షుతురాలైంది దాక్షాయణి.

చదరంగ క్రీడకు సంబంధించిన వ్యూహ ప్రతివ్యూహాలను, మెళకువలు అన్నీ అష్టపాదుడి వద్దే నేర్చుకుంది దాక్షాయణి. మస్కిష్కాన్ని పదును పరిచే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రీడ చదరంగం. రాశుల కదలికల ఆధారంగా శ్రీయంత్రాన్ని ఉపయోగిస్తూ దృశ్యమాన ఆకాశంలో నక్షత్రాల సంఖ్యను గణించగల దివ్యనైపుణ్యం చదరంగ క్రీడతో అలవడుతుంది.

మూడవ పర్వం “సతి”. పరమేశ్వరుడినే తన భర్తగా తలిచి దక్షుడి ఇష్టానికి వ్యతిరేకంగా మహాదేవుని పరిణయమాడుతుంది దాక్షాయణి. ఆమె ఈ చర్య దక్షిడి మనసును కలచివేస్తుంది. ఇకపై ఎన్నడూ ఆమెను ముఖం చడకూడదని నిర్ణయించుకుంటాడు. దక్షుడి తలపెట్టిన యాగానికి అనాహ్వానితురాలిగా విచ్చేసి భంగపడుతుంది సతి. దక్షుడి చేసే శివనిందలను సైతం భరించలేక వేదనాభరితమై మనసుతో యజ్ఞగుండంలోకి దూకి ఆత్మాహుతి గావించుకుంటుంది సతి. ఇది తెలిసిన పరమశివుడు ఓదార్చవశంకాని వ్యాకులతతో బాధపడుతాడు. ఆ దక్షుడిని వధించ వీరభద్రుడిని సృష్టించి అతనిపైకి ఉసిగొల్పుతాడు ఉగ్రశివుడు. సతి ఆత్మాహుతికి దారితీసిన పరిస్థితులను, దక్షుడిని వీరభద్రుడు సంహరించిన వైనాన్ని అత్యంత ఆసక్తిదాయకంగా ఈ అధ్యాయంలో తెలుపబడింది.

నాల్గవ పర్వమైన “కరుణాసాగరుడు”లో శివలింగాల విశిష్టత మరియు ప్రతిష్ట యొక్క విధివిధానాలను సవివరంగా వివరింపబడినవి. ఋగ్వేదం యొక్క 9.7.3 ‘ప్రవర్ణ మంత్రం’ యొక్క భావార్థాన్ని ఛేదించడం జరిగింది. అధర్వణ వేదం యొక్క “సోమయజ్ఞం”, శ్రౌతసూత్రాలు, తైత్తిరీయ ఆరణ్యకం, శతపథం మరియు ‘ఐతిరేయ’ బ్రాహ్మణ గ్రంథాలు మానవ శిరము స్థానంలో మేషశిర ప్రతిరోపణము యొక్క ప్రక్రియను ఉద్భోదిస్తున్నాయి. ఇది అతి రహస్యమైన జటిల ప్రక్రియ. ఈ సృజనాత్మక రహస్యాన్ని శాస్త్రీయ వివరణముతో “కరుణాసాగరుడు”లో సవివరంగా అందించాను.

ఐదవ పర్వమైన “కనకాచలం” అధర్వణ వేదం మరియు ఆయుర్వేదంలో పొందుపరచబడిన దానిమ్మ, కదిలి, హరిద్ర, హరిద్రమూలాల అత్యంత ఉపయోగకర ఔషధ గుణాల గురించి వివరిస్తుంది. సతి ఆత్మాహుతి చేసుకున్న సందర్భాన అందించిన ఈ వరాలను అగ్నిచేత జాగ్రత్త పరబద్ధాయని అగ్ని పురాణం చెబుతోంది. తన భర్త యొక్క అభిమానాన్ని. గౌరవాన్ని నిలుపుటకు సతి ఆత్మాహుతికి సైతం సిద్ధపడుతుంది. ఆమె రుధిరం దానిమ్మగింజలుగా, కండరాలు కదిలీ ఫలాలు, నాడులు, కురులు హరిద్ర మూలాలుగా మారాయని దేవి భాగవతంలోని శ్లోకాల్లో ఉన్నది. జ్ఞానం యొక్క దివ్య వరాన్ని ఇప్పుడు ఛేదించడం జరిగింది.

ఆరవ పర్వం “అఖండ విజయము”. బ్రహ్మపుత్రికయైన శ్యామలను చూసి మోహించి ఆమెను బలాత్కరించ దుష్ప్రయత్నం చేస్తాడు ఇంద్రుడు. ఇంద్రుడి కబంధ హస్తాల నుంచి రక్షించమని శ్యామల వేసిన కేకలకు ఆమె సహోదరుడు అగ్నిదేవుడు, ఆమెను మనసారా ప్రేమించిన రంభాసురుడు వస్తున్నది గమనించిన శ్యామలను ‘సంతానమును పొందు వరకు మహిష శిరము ధరింతువుగాక!” అని శపిస్తాడు. ఆగ్రహించిన శ్యామల అంతే ఉద్వేగంతో ఇంద్రుడిని కూడా ఘోరంగా శపిస్తుంది. ఇంద్రుడి ఈ దుష్క్రియ దేవాసురుల మధ్య సమరానికి దారి తీస్తుంది.

శ్యామల గర్భనితుడైన మహిషాసురుడు ఇంద్రాది దేవతలను, త్రిమూర్తులను ముప్పతిప్పలు పెట్టిన వైనాన్ని ఈ పర్వంలో చదవచ్చు. శ్యామల అంతే ఉద్వేగంతో ఇంద్రుడిని కూడా ఘోరంగా శపిస్తుంది. ఇంద్రుడి ఈ దుష్క్రియ దేవాసురుల మధ్య సమరానికి దారి తీస్తుంది. శ్యామల గర్భనితుడైన మహిషాసురుడు ఇంద్రాది దేవతలను, త్రిమూర్తులను ముప్పతిప్పలు పెట్టిన వైనాన్ని ఈ పర్వంలో చదవచ్చు.

ఏడవ పర్వం "విముక్తి" దుర్గాదేవి యొక్క దివ్యావతారాన్ని గురించి విశదీకరిస్తుంది. బహుముఖ ప్రజ్ఞావంతురాలైన దుర్గాదేవిని అనేక రూపాలతో, అనేక అవతారాలతో కొలుస్తారని దుర్గాసప్తశతిలో సూచించబడింది. దుర్గ, శక్తి, అంబిక, గౌరి, భైరవి, కాళి, లలిత, మాతా, సహన, మహేశ్వరి, భవాని, శివారాజ్ఞీ అనునవి మచ్చుకు కొన్ని నామాలు. పార్వతి యొక్క వెయ్యి నామాలను తెల్పుతాయి శ్రీలలితా సహస్రనామాలు. అష్ట హస్త్రాలలో శక్తివంతమైన ఆయుధాలను ధరించి దర్శనమిస్తుంది ఆమె. అత్యంత శక్తివంతమైన ఈ ఆయుధాలు సర్వోన్నత జీవికాకు అష్టసోపానాలని దేవీ భాగవతం, దేవీగీత, శ్రీ మద్భగవద్గీతలో పొందుపర్చబడ్డాయి. జీవిత లక్ష్యాన్ని సాధించన శ్యామల దివ్యగర్భంలో మహిషాసురుడి సోదరి మహిషిగా జనించిన సృష్టి రహస్య భావార్ధాన్ని ఈ పర్వంలో విడమరిచి చెప్పాను.

ఎనిమిదవ పర్వమైన "శివాని" అతి కీలకమైనది. బ్రహ్మాండ, పద్మపురాణాలలో తెలుపబడిన శ్యామల యొక్క సృష్టి రహస్యాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. విధిలిక, బ్రహ్మపుత్రిక శ్యామల తన విధిని తానే లిఖించుకున్నది. ప్రాణానికి ప్రాణమైన భర్తను పంచప్రాణాలైన ఏకైక కుమారుని కొల్పోయే స్త్రీ శోకార్తి ఆగ్రహం వర్ణనాతీతం. ఓదార్చ వశంకాని ఆమె హృదయావేదన ఇనోదయాన్ని సైతం స్తంభింపజేసి సృష్టిలో విపత్కర పరిస్థితులకు కారణమైంది. శివుడి ప్రేమలో మునిగి, తారకాసురడి మూలాన సంభోగజీవితానికి దూరమై పుత్రప్రాప్తి కోసం అమితంగా పరితపిస్తుందని పార్వతిని శపిస్తుంది శ్యామల. ఈ శాపపర్యవసానం కారణంగానే పార్వతి గర్భబాహ్యన సంతానానికి జన్మనివ్వాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. భర్త యొక్క సహజ అనురాగానికి దూరమవ్వాల్సి వచ్చింది. పార్వతి ప్రధమ కుమారుడు స్వేదజనితుడు అంధసురుడు. జన్మించాడు తన తల్లిని గుర్తించలేక ఆమెతోనే లైంగిక ఐక్యాన్ని వాంఛిస్తాడు. స్వయాన ఆమె భర్తయైన శివుడు మహిషాసురుడిని వధించిన త్రిశూలంతోనే అతనినీ గాయపర్చి పిదప కరుణిస్తాడు. శరీర ధూళి నుంచి జన్మిస్తాడు రెండవ పుత్రుడు. మహిషాసురుడిని వధించి ఉపయోగించిన ఖడ్గమునే ఇతనినీ వధిస్తాడు శివుడు. చిత్తాగ్ని నుంచి జన్మించాడు తృతీయ పుత్రుడైన షణ్ముఖుడు. ఇతడు గణాధిపత్యాన్ని కోల్పోతాడు. వాంఛ నుంచి ఏకైక కుమార్తె ప్రేమానురాగాలకు. ఆప్యాయతానుబంధాలకు ఎడం అయి అరణ్యాల పాలవుతుంది. ఇక్కడ విధాత యొక్క సృష్టి మర్మం బహిర్గమవుతుంది. తను శపించిన ఆదిశక్తి స్వయాన తన పేగు తెంచుకు పుట్టిన మహిషి అని తెలిసి తన శాపవచనాలకు కృంగి, కృశించి, లజ్జావతిమై విలపిస్తుంది శ్యామల కర్మకు ఎవరూ అతీతులు కారు, దాని నుండి ఎవరూ తప్పించుకోలేరు. ఇది విధి.

నవమ పర్వమైన "దివ్యాత్మలు" సంతానహీనుడైన పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతిలకు ఆదిశక్తి జనించిన వైనాన్ని వివరిస్తుంది. ఆమె దివ్యావతార సృష్టిని వామన, భాగవత పురాణాలు వెల్లడిస్తున్నాయి. లోకకళ్యాణార్థం గంగగా విష్ణువు, పార్వతిగా ఆదిశక్తి, ఏకపర్ణగా బ్రహ్మదేవుడు ఏకపాత్లళగా సదాశివుడు జనించిన రీతిని చెబుతుంది. దివ్యాత్మల ఆవిర్భావ వేడుకను ఏర్పాటు చేసి వారి అక్షరాభ్యాస సుముహూర్త సందర్భమున సర్వోన్నత జ్ఞానాన్ని కనకాచల మందిరం వద్ద నిర్వహించ హిమవంతుడు, మైనావతులు సిద్దపడుతారు.

దశమ పర్వంలో ఆలయ నిర్మాణ, ఆగమ శాస్త్రం, విగ్రహ రూపకల్పన, వైదిక సిద్దాంతాలు, ధ్యాన సాధన, వాంఛాసిద్ధి మరియు చతుర్యోగాలకు సంబంధిచిన ఆగమ సూత్రాల అనుసారం శాస్త్రీయ వివరణ ఇవ్వడం జరిగింది. వాస్తుశాస్త్రం ఆధారంగా మానవ శరీరం మరియు జీవక్రియల శాస్త్రాన్ని ఆగమ శాస్త్ర విస్తృత సూత్రాలతో ముడిపెట్టి వాస్తు పురుష మండలం గురించి సవివరంగా తెలిపాను "యధాపిండే తధా బ్రహ్మాండే" అను సూత్రము యజుర్వేదము యొక్క బృహదారణ్యక ఉపనిషత్తు **1.4.10**లో చెప్పబడింది. దేహామే దేవాలయం అని స్పష్టమైన వివరణ ఇవ్వడం జరిగింది.

ఏకాదశ పర్వం సంపూర్ణంగా సూక్ష్మజీవాల గురించి తెలుపుతుంది. శ్రీ రుద్రం నమక, చమకాల విశిష్టత ఋగ్వేద సుక్తాలు **8-096-08** నుండి **8-096-21** వరకు త్రిశక్తివంతమైన మారుతాల గురించి సవివరంగా సూక్ష్మాజీవుల విజ్ఞానాన్ని వివరించబడింది. తత్వఆధునిక సూక్ష్మజీవశాస్త్రం కన్నా ఎంతో అధిక సమాచారం వైదిక సూక్ష్మజీవశాస్త్రంలో ఉన్నది. మారుతాలను శాంత పరచడానికి మహామృత్యుంజయ మంత్రము తైత్తిరీయ సంహితలోని శ్రీరుద్రము యొక్క రెండు భాగాలైన నమకం, చమకం, ఋగ్వేదం యొక్క ఇంద్రసూక్తములు **1,3,8,10** మరియు మారుత సూక్తములు **1,2,5,8** పఠించవలెను. సూక్ష్మజీవాలకు సంబంధించిన సమస్త వివరాలు వీటిలో పొందపర్చబడి ఉన్నాయి. వేదాల్లోని అనేక సూక్తాలు సూక్ష్మజీవ జ్ఞానానికి సంబందించి హెచ్చు సమాచారాన్ని ఇస్తాయి. అగస్త్య ఋషి యొక్క కంకొటన సూక్తము (ఋగ్వేదం-**1/191**), కన్వఋషి యొక్క క్రిమిఘ్ను (అధర్వణ వేదము **5/23**), క్రిమీనాశన (అ.వే. **2/32**) క్రిమీజంభన (అ.వే **2/31**) సూక్తములు, చతన ఋషి యొక్క రక్షోఘ్ను సూక్తము (అ.వే **5/29**), బద్రాయణి ఋషి యొక్క క్రిమినాశన సూక్తము (అ.వే **4/37**) మరియు ఇతర సూక్తములు వేదాల్లోని సూక్ష్మజీవశాస్త్రాన్ని ఎంతో దీర్ఘంగా వివరించాయి. యజుర్వేదము **17.3** మారుతాల గురించి వివరిస్తుంది. వేదాలు మాత్రమే కాదు చరకసంహిత, శుశ్రుత సంహిత, అష్టాంగ హృదయం వంటి మహోన్నత ఆయుర్వేద గ్రంథాలు సైతం వైదిక సూక్ష్మజీవ శాస్త్రం యొక్క వివరాలను లోతుగా అందించాయి. కేవలం **20**క్షణాల జీవిత కాలం ఉన్న వివిధ సూక్ష్మజీవ జాతులు భూమండలంపై **10**లక్షలున్నాయి. అణుభౌతిక, అణురసాయనిక శాస్త్రాలకే కాకుండా సూక్ష్మజీవాల మరియు మానవుల జీవకణ విచ్చిత్తికి సంబంధించినది ధనుర్వేదము. నిర్దుష్టమైన మంత్రంతో శక్తి నింపబడ్డ శరమును ప్రయోగించే పద్దతిని ఆయుధశాస్త్రం తెలుపుతుంది. సరైన పౌనఃపున్య మరియు వ్యవధుల వద్ద సమస్త జనావళి అతి తక్కువ పౌనఃపున్యం కలిగిన సూక్ష్మజీవాలచే చంపబడుతారు. సామవేదంలోని ప్రధమ శ్లోకం దీనిని వివరిస్తుంది. వైశేషిక సూత్రాలు ప్రత్యేక సూక్ష్మజీవ రసాయనాల గురించి

చెప్పాయి.

ద్వాదశ పర్వం ఆదిశక్తి ప్రతిరూపమైన శ్రీచక్రం గురించి విశదీకరిస్తుంది. శిల్పశాస్త్రం యొక్క శాస్త్రీయతను గురించి శిల్పం యొక్క లక్షణాన్ని గురించి, ఖనిజాల గురించి, విగ్రహం యొక్క కొలతల గురించి, ఆలయ నిర్మాణం చేపట్టదలచిన ప్రాంతం గురించి వివరిస్తుంది ఈ అధ్యాయం. సాధారణంగా నీరు ఎక్కువగా ఉన్న ప్రదేశంలో భూమి యొక్క అయస్కాంత తరంగం దట్టంగా చొచ్చుకెళ్తుంది. అటువంటి ప్రదేశాలు ఆలయ నిర్మాణానికి అనువైనవి. అణు ఆకారాన్ని సూచిస్తుంది శివలింగము. దివ్యాంతరిక్ష స్తంభము ఈ విశ్వానికి మరియు పదార్థసృష్టికి ఆధారంగా ఉందని అధర్వణ వేదం ఘోషిస్తోంది. ఋగ్వేదం 10-125 లోని దేవీసూక్తం (అంభ్రాని సూక్తం అని కూడా పిలుస్తారు) యొక్క 8 శ్లోకాలు దేవతలందరూ ఏక రూపులై ఉన్నారు అని ఉద్బోధిస్తుంది.

త్రయోదశ పర్వం "పూజ ఆచారాలు". దైవారాధనలో సంప్రదాయాలను పాటించాల్సిన అవసరంపై దేవీభాగవత పురాణంలో వివరించబడిన విషయాలు ఈ అధ్యాయమునందు ప్రస్తావించబడినవి. విభ్రాంతికర రీతిన వైదిక శాస్త్రీయ వాస్తవాలు శరీరంపై ఆభరణాల యొక్క ప్రభావాన్ని తెలుపుతాయి. మానవ శరీరంలోని ప్రతీభాగము రెండు ఉపభాగాలుగా విభాజితమయ్యింది. - ఒకటి ఊర్ధ్వ భాగము, రెండవది అధో భాగము. అధో భాగమున అనగా నాభి దిగువ భాగాన రజితాభరణాలు వాడబడుతాయి. ఊర్ధ్వ భాగము స్వర్ణాభరణాలతో చేయబడి ఉంటుంది. స్వచ్ఛమైన లోహాలతో చేయబడిన ఆభరణాలు ప్రతికూల,వినాశకర శక్తులనుంచి రక్షణనిస్తాయి. రజతాభరణాలు ప్రమాదకర కీటకాల నుంచి రక్షణనిస్తాయి. ఈ అధ్యాయం లోహాలు, రత్నాలు, మానవ శరీర నిర్మాణము, శరీర ధర్మాల యొక్క దివ్య విషయాలను తెలుపుతుంది.

చతుర్దశ పర్వం "కన్యాపూజ" కృష్ణ యజుర్వేదం యొక్క తైత్తిరీయ సంహితలో విశదీకరించిన కన్యాపూజ యొక్క విశిష్టతను ఈ అధ్యాయంలో విపులీకరించబడింది. కన్యలో నిండిన ఉన్న స్త్రీశక్తి విశిష్టతను తెలుపుతూ సమాజంలో వారికివ్వాల్సిన ప్రాముఖ్యతను గురించి ఇందులో వివరించబడింది. కన్యాపూజతో పాటు సువాసిని పూజ విశిష్టత కూడా ఇక్కడ తెలుపబడింది. వివాహితలను పూజించడాన్ని సువాసిని పూజ అంటారు. లలిత సహస్రనామాల్లోని 177 మరియు 178 వరుసలు సువాసిని పూజ యొక్క ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. పరిసరాల శు ద్ధిలో అగ్నిహోత్రం యొక్క ప్రాధాన్యతను సైతం ఈ అధ్యాయంలో వివరంగా తెలుపబడింది. పరిశుద్ధమైన పరిసరాలు అకళంక వ్యక్తిత్వ రూపకల్పనకు తోడ్పడుతాయి. సువాసనా భరిత పుష్పాలు, మొక్కలు మరియు ఔషధ మూలికల వేర్ల ప్రాముఖ్యత ఇక్కడ తెలియజెప్పడం జరిగింది.

పంచదశ పర్వం అయిన "దివ్యనృత్యం" నృత్తం, నృత్యం మరియు నాట్యం వంటి విషయాల గురించి దీర్ఘంగా తెలుపుతుంది. లలిత సహస్రనామాలు, దేవీ భాగవత పురాణం మరియు దేవీ గీతలో వివరించబడినటువంటి విషయాలను ఆధారం చేసుకుని ఈ నాట్యప్రక్రియల గురించి ఇందులో వివరించబడింది. సంగీత స్తంభాల దివ్య శాస్త్రం గురించి, భరతనాట్యం, కథాకళి మరియు కూచిపూడి వంటి నాట్యశాస్త్ర రూపాల్లో మహిషాసురమర్దిని నాట్యప్రదర్శనా రీతుల దివ్యశాస్త్రం గురించి సైతం ఇందులో ప్రస్తావించబడింది. ముఖంలో హావభావాలు, కనుబొమ్మలు ఎగురవేయడం, కనుగుడ్డును త్రిప్పటం, చెక్కిళ్లు , నాసిక, చుబుకం మరియు వివిధ భావోద్వేగాల ప్రదర్శన యొక్క వివరాలు పాఠకులను రంజింపజేస్తాయి. హస్తం, కటిభాగం, పాదాల వంటి శరీర అవయవాల ద్వారా పురాణాలను వ్యక్తీకరించే దివ్యకళ ఇది.

షోడష పర్వం అయిన 'గర్భంలో సమరం' లైంగిక సచ్చర్యలపై వైదిక శాస్త్రీయ జ్ఞానాన్ని అత్యంత వివరంగా, అతి సులభంగా అర్థమయ్యే రీతిలో విశదీకరిస్తుంది. "ధర్మ విరుద్ధో భూతేషు కామోస్మి" ధర్మ, అర్థ, కామ, మోక్షం వంటి నాలుగు ముఖ్య విలువలను పాటించడమే మానవ జీవితం యొక్క ముఖ్య లక్షణం అని అర్థం. ఆ విధాత సృజించిన సృష్టి నిరంతరాయంగా ముందుకు సాగాలంటే అత్యంత పరిణతి గల జీవులైన మానవుల పుట్టుక జరగాలి. వివాహమనే ఓ దివ్య సంప్రదాయం ద్వారా స్త్రీ పురుషులు సంగమించినపుడు నూతన జీవి ఆవిర్భావం జరుగుతుంది. "విశ్వం వలెనే వ్యక్తి" అని "పిండ క్షుద్ర బ్రహ్మాండ సూక్తం" వివరిస్తుంది. గర్భంలో మహాద్భుత సమరం జరుగుతుంది. "శు క్రధాతువు" యొక్క సమరం గర్భంలో ఆరంభం అవుతుంది. జీవిక కోసం జరిగే అతి గొప్ప సంఘర్షణ ఇది. ఓ గజ ఈతగాడి మాదిరి శుక్ర ధాతువు సమరానికి సిద్ధమవుతుంది. ఈ శుక్రం తల, మధ్య భాగం, తోక కలిగి ఉంటుంది. కొన్ని కోట్ల శుక్ర కణాలతో పోటీ పడుతుంది. "యధా యోని: తధా బీజం" అనగా విత్తనం వంటిదే వృక్షం అని పుట్టుకపై సృష్టి సిద్ధాంతాన్ని తెలుపుతుంది. సంగమసమయంలో తల్లి తండ్రుల మానసిక స్థితి శిశువు యొక్క ఆవిర్భవాన్ని ప్రతిబింబిస్తుంది. ఏ వ్యక్తులయితే లైంగిక శాస్త్రం యొక్క నిజమైన సిద్ధాంతాలను అర్థం చేసుకుని , ఆకళింపు చేసుకుని ఉంటారో అటువంటి వారు ఉన్నతంగా ఉంటారని ఇది బోధిస్తుంది. అటువంటి వారు ఇంద్రియాలపై సైతం పట్టు సాధిస్తారు.

సప్తదశ పర్వం "కళ్యాణ వైభవం"లో ఆనందమైన, శాంతియుత వాతావరణంలో సాంస్కృతిక పరమైన వివాహ, ఆచారాలు, కార్యక్రమాల ప్రాముఖ్యత వివరించబడ్డాయి.

అష్టాదశ "భ్రుంగీశ్వర" పర్వంలో పాఠకులకు శివపార్వతుల పెద్ద కుమారుడు ఎవరు అన్న వాస్తవిక విషయంపై లోతైన పరిశోధన చేసి ఈ యధార్థాన్ని శాక్షీ భూతంగా తెలిపే శివపురాణం, ఎలిఫెంటా గుహలలో అర్థనారీశ్వర మందిరంలో, తమిళనాడు చెన్నైలో ఉన్న భ్రుంగిమలై కొండపై మరియు తంజావూర్‌లోని శివాలయంలో, తిరుపతి సమీపంలోని తొండవాడలో, మల్లికార్జునుడి పేరుతో పూజలందుకుంటున్న శ్రీశైలం మరియు ముఖ్యంగా ఉజ్జయినిలోని అష్టాదశ శక్తిపీఠంలో ఒకటయిన మహాకాళి దేవాలయం మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన అత్యంత విశిష్టమైన సాస్వడ్ క్షేత్రంలో సాక్షి భూతంగా కనిపించే విగ్రహాలు, అంతేగాక శివశంకరభగవత్పాదులు శివానందలహరిలో పార్వతీ పరమేశ్వరులను చూసి

పొంగిపోయిన బ్రుంగి నాట్యం చేస్తున్నారు అన్నారు. వీటి ప్రకారం బ్రుంగి పెద్ద కుమారుడని గణేశుడు కాదన్న వాస్తవాన్ని పాఠకులకు ఈ కథనంలో స్పష్టీకరణ చేయబడింది.

నవదశ పర్వం "హిరణ్యగర్భం". ఈ అధ్యాయానికి ఋగ్వేదం(10.21) యొక్క హిరణ్యగర్భ సూక్తమ్ ఆధారం. పిండోత్పత్తి, దాని ఎదుగుదలకు సంబంధించిన సృష్టి రహస్యాలను శాస్త్రీయ ఆధారాలతో తెలుపుతుంది ఈ అధ్యాయం. ఇంతే గాక పార్వతి గర్భబాహ్యాన గణేశుడు జన్మించిన విధానాన్ని సైతం చెబుతుంది. అండంలో నుంచి జనించడం సృష్టి సిద్ధాంతాలలో చాలా అరుదు.

వింశతి పర్వం "గణేశ" ఋగ్వేదం 111.62.10 లో వివరించబడిన గణేశగాయత్రి యొక్క ప్రాముఖ్యతను విశదీకరిస్తుంది. దుష్టశిక్షణ - శిష్ట రక్షణ చేయుటకు మనోవాంఛిత ఆయుధాన్ని ధరించగలిగే సామర్థ్యాన్ని దివ్య గణేశగాయత్రి మంత్రాన్ని గణేశునకు పార్వతి ఉపదేశించి చైతన్య పరిచిన వైనాన్ని ఈ అధ్యాయంలో పఠించవచ్చు. హస్తమున ధరించినంత సేపూ అన్యాయుధాలన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఈ ఆయుధం కాపాడుతుంది. కైలాసాధిపతిని అడ్డుకుంటాడు పార్వతి ఆజ్ఞకు బద్ధుడైన గణేశుడు. ఫలితంగా ఇరువురి మధ్య భీకర పోరు తలెత్తుతుంది. పరమశివుడి త్రిశూలం గణేశుని శిరస్సుని ఖండిస్తుంది. ఈ భీకర సమర వివరణ అత్యంత ఆసక్తి దాయకమై పోరులో వాడిన అనేకానేక ఆయుధాల గురించి సంపూర్ణ వివరణ ఈ పర్వంలో పాఠకులకు లభ్యమవుతుంది.

తనకు కుమార్తె కావలెనన్న కోరికను కల్పవృక్షానికి పార్వతి చెప్పుకున్న ఫలితంగా జనించిందే అరణ్యాయని అని ఈ అధ్యాయం బహిర్గత పరుస్తుంది. అరణ్యాయానికి సంబంధించిన వివరణ ఋగ్వేదం 10.146 నుండి గ్రహించడమైనది. అరణ్యాయని ప్రేమలో పడిన బ్రహ్మ దేవుని కుమారుడు సింధూరుడు కారణజన్ముడు. దాస యోగము గురించి గణేశగీత తెలిపిన తీరుని ఈ అధ్యాయం వివరిస్తుంది. ఈ యోగాలు కర్మ యోగము, హఠయోగము, జపయోగము, నాద యోగము, భక్తి యోగము, రాజ యోగము, జ్ఞాన యోగము, ఆధ్యాత్మిక యోగము, కుండలిని యోగము, మరియు మంత్ర యోగము. గణేశుడి శరీరాన్నంత స్పృషించిన సింధూరుడు ఆయనలో విలీనమైపోతాడు. వివాహ సమయమున భర్త తన భార్యకు మొదటగా సింధూరాన్ని పాపిటన అలంకరిస్తాడని సింధూరునకు వరమిస్తాడు గణేశుడు. ఈ ప్రక్రియను సింధూర దానం అంటారు. తదనంతరం భార్యే స్వయంగా భర్త జీవించియున్నంత కాలం పాపిటన సిందూరం ధరిస్తుందని సిందూరుడికి చెబుతాడు గణేశుడు.

ఏకవింశతి "కైలాస శిఖరం" పర్వంలో అద్భుతమైన సప్త కైలాస శిఖరాల వివరణ విశ్లేషించడం జరిగింది. కైలాస పర్వతంపైన నెలకొని ఉన్న శివసామ్రాజ్యాన్ని గురించి వాస్తవిక సమాచారన్ని పాఠకులకు అందించాలనే తలంపుతో లోతైన పరిశోధన చేశాను. మేరు పర్వతం సృష్టికి నడిబొడ్డు అని ఋగ్వేదం 3.234 చెబుతున్నది. దీని ఆకారం బంగారు చతుర్ముఖ త్రిభుజం. ఋగ్వేదంలోని 10.121 మంత్రము బ్రహ్మాండం గురించి వివరిస్తుంది. కైలాస పర్వతాన్ని విశ్వపిడి మరియు ప్రపంచ స్తంభంగా మరియు ప్రపంచ వృక్షంగా అభివర్ణించాయి వేదాలు. మేరు, సుమేరు, సుషుమ్న, హేమాద్రి, దేవ పర్వత, గాన పర్వత, రజతాద్రి మరియు రత్నసాను అనునవి కైలాస పర్వతానికి పర్యాయ పదాలు కాంగ్ తిసే లేదా కాంగ్ రిన్‌పోచే ("మంచు యొక్క విలువైన ఆభరణం" అని టిబెట్ లో అర్థం), మేరు (లేదా సుమేరు), స్వస్తిక పర్వతం, అష్టపాద పర్వతం, కాంగ్ గ్రిన్‌బోగే పర్వతం (చైనా నామం) ఇవన్నీ కూడా కైలాస పర్వతం యొక్క నామాలు. మతంలోనైనా, ఇతిహాసంలోనైనా ప్రపంచ కేంద్రం స్వర్గానికి పృథ్వికి మధ్య ఉన్నది. అంతరిక్ష ధృవంగా మరియు భూ ధృవంగా దిక్సూచి యొక్క నాలుగు దిక్కులు కలిసే స్వర్గం మరియు భూమి మధ్య అనుసంధానాన్ని తెలుపుతుంది ఈ అధ్యాయం.

దేవ, యక్ష, యోగ, సిద్ధ, పురుష, గణ మరియు గంధర్వులలో సహా శివ పార్వతుల సన్నిధానం కైలాస పర్వతం. రామాయణం, మహాభారతం, స్కంద పురాణం మొదలయిన వాటిల్లో కైలాస పర్వత యాత్రను గురించి వివరించటం జరిగినది. కాళిదాసు తన మేఘదూతలో ఈ పవిత్ర యాత్రను గురించి వర్ణించాడు. శ్రీ శృంగేరి శారదా పీఠం యొక్క 35వ శంకరాచార్యమైన జగద్గురు శ్రీ అభినవ విద్యా తీర్థమహా స్వామి ***Yoga enlightment & perfection*** అనే పుస్తకంలో అద్భుతమైన ఆధ్యాత్మికత అనుభవాలను ఈ విధంగా వివరించారు. "నన్ను నేను మంచుతో దట్టంగా కప్పబడిన పర్వతం పై చూసుకున్నాను. పర్వతం అంతా మంచుమయం అయినా నాకు చలి వేయలేదు. నా ఎదురుగా భారీ స్ఫటిక శివలింగాన్ని చూశాను.. అకస్మాత్తుగా ఓ మెరుపు మెరిసింది. లింగంలో నుంచి పరమశివుడు ఆవిర్భవించాడు. పరమేశ్వరునికి ఒక తల, రెండు చేతులున్నాయి.

ఇంతటి మానసిక ప్రవృత్తిని అర్థం చేసుకోవాలంటే వ్యక్తిత్వాలలో అనన్య సామాన్యమైన మార్పులు రావాలి. టిబెట్ ఓ మహిమాన్విత ప్రదేశం దేవతల యొక్క సన్నిధి. ప్రపంచం యొక్క మూడు ముఖ్యమైన నదులైన ఇండస్, గంగ మరియు బ్రహ్మపుత్ర హిమాలయాల్లో ఉద్భవిస్తాయి. భారత దేశం గుండా ప్రవహించే పవిత్ర గంగానది స్వర్గం నుంచి జాలువారి భూమిపై మొదట శివుడి శిరస్సు పై పడుతుంది. భాద్రపద శుక్ల చతుర్థి నాటి చవితి చంద్రుడి గురించి కూడా ప్రస్తావిస్తుంది ఈ అధ్యాయం. ఇది తూర్పు ప్రాంత నివాసితులకు అత్యంత ప్రమాదంగా పరిణమించవచ్చు. ఈ ప్రాంతం యొక్క సమస్త జల సామ్రాజ్యంపై అవాంఛిత భూ ఆకర్షణ శక్తి మూలాన సముద్రం అంతర్భాగాన పలకలు కదిలి భూకంపాలు, భారీ వర్షాలు, వరదలు, జలప్రళయాలు, విష పూరిత సౌర వాయువుల విడుదల మొదలయినవి సంభవించి దారుణమైన విపత్తులకు, రోగాలకు దారితీయవచ్చు. చంద్రుని యొక్క భూ ఆకర్షణ శక్తి బలహీనమైనదని దీనిని బట్టి తెలుస్తుంది. కావున చతుర్థి నుంచి భాద్రపద శుక్ల అనంత చతుర్దశి (దక్షిణాయనము) దాకా మరియు ఫాల్గున కృషచతుర్దశి నాడు (ఉత్తరాయణం) విడుదలయ్యే విషపూరిత చంద్ర కిరణాల నుండి మనుషులు జాగ్రత్తగా ఉండాలి. చతుర్థి మరియు చతుర్దశిని గణేశ చతుర్థి మరియు మహాశివరాత్రి పర్వదినాలుగా మార్చి పర్యావరణాన్ని కాపాడండి. జగన్మాత పార్వతి మీకు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తుంది. కాబట్టి గణేశ చతుర్థిని ఆమె 21 పత్రాలు, పుష్పాలు,

ఫలాలు అర్పిస్తూ... 108 నామాలు పఠిస్తూ చేయాలని నిర్ణయించింది.

ఈ గ్రంథం ఓ దివ్య మకరంద తటాకం. అన్ని పవిత్ర గ్రంథాల సారమంతము ఇందులో పొందుపరచబడి ఉన్నది. అనేక సాంప్రదాయక విషయాలు, స్వర్ణయుగపు నాటి ఆధ్యాత్మిక ఆలోచనలను కథల రూపంలో ఇందులో ఇవ్వబడ్డాయి. ఈ గ్రంథాన్ని చదివే పాఠకులు మహాద్భుత పఠనానందాన్ని పొందుతారని ఆశిస్తున్నాను. ఇంతటి మహత్తర గ్రంథాన్ని ఎవరైతే పొందుతారో, ఎవరైతే చదువుతారో, ఎవరైతే పారాయణం చేస్తారో, చివరకు ఎవరైనా చదువుతున్నా వింటారో అట్టివారికి శత శ్రీచక్రపూజలు, సహస్ర యజ్ఞయాగాలు చేస్తే లభించే పుణ్యం కన్నా అధిక పుణ్యం ప్రాప్తమై గతజన్మ కర్మల నుండి విముక్తులై ఆ దివ్య పరమాత్ముడి కృపకు పాత్రులై తరిస్తారు. ఇది వాస్తవం.

పాఠకులు చదవడానికి వెసులుబాటు కల్పిస్తూ ఈ గ్రంథాన్ని 21 పర్వాలలో విభజించడం జరిగింది. ప్రతీ ఒక్క పర్వం ఆధ్యాత్మిక, శాస్త్రీయ జ్ఞానాన్ని అందిస్తూ అందరి హృదయాలను చూరగొంటుందని మనసారా ఆశిస్తున్నాను.

చదవండి... చదివించండి...ఈ వేదవిజ్ఞానామృతాన్ని అందరికీ పంచి తరించండి..... శివకిషన్ గ్రంథకర్త

# శివశబ్ద మాధుర్య ప్రేమామృతం

ముందుగా ఈ దివ్యగ్రంథాన్ని పఠించే సదవకాశం కలిగిన మీకు, మీ ఆత్మీయులకు, మీ ఆంతరంగికులకు, మీ శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక శివచరణసాయుజ్య శుభాశ్శీస్సులు. అనంత కాలములో నిరంతర సంచార జీవులమైన మనకు సృష్టికి మూలమైన ఆ పరమాత్మను సేవించే సమయం చిక్కడం దుర్లభం. అందుకే మనం చేసే ప్రతీ పనిలోను ఆ పరమాత్మను సేవిస్తున్నట్టుగా భావిస్తూ చేస్తే అది నిజమైన పరమాత్మ సేవే అవుతుంది! అందుకే నా ప్రార్థనలో శివశబ్ద మాధుర్య ప్రేమామృతాన్ని తెలుపుతూ ఆ పరమాత్మను మీకై సమర్పిస్తున్నాను. స్వీకరించండి ఈ ప్రేమామృతాన్ని.

జటాజూటంలో గంగను ధరించి గంగాధారివైన ఓ పరమశివా!
చంద్రుని ధరించి చంద్రశేఖరుడివైన ఓ సాంబశివా!
గిరిబాలను పరిణయమాడి గిరీశుడివైన ఓ ఉమాశివా!
కాలకూట సర్పాలను మెడను ధరించి కాలాధీశుడివైన ఓ సదాశివా!
మింగలేక, కక్కలేక గరళాన్ని కంఠాన బంధించిన ఓనీలకంఠ దేవరా!
కురిపించుము నీ చల్లని కరుణా వృష్టిని మా అందరిపై.

నుదుటిన మూడవ నేత్రంతో అలరారే ఓ దయాశివా!
ఒళ్లంతా బూడిద ధరించిన ఓ భస్మశివా!
శ్మశానాలలో నివసించి వైరాగ్యాన్ని ప్రసాదించే ఓ దివ్యశివా!
మృగచర్మాన్ని ధరించిన ఓ కారుణ్యశివా!
ఇంద్రాది దేవత ప్రమథగణముల సేవలందుకున్న ఓ విశ్వదేవరా!
కురిపంచుము నీ చల్లని కరుణా వృష్టిని మా అందరిపై.

దక్షుడి అహంకారాన్ని భస్మీపటలం చేసిన ఓ ఉగ్రశివా!
గణపతిని గణాలకు అధిపతిని చేసిన ఓ ఘనఘన శివా!
ఢమరుక నాదాన్ని ఢమఢమయని మ్రోగించే ఓ ఢమరుక శివా!
సృష్టిని ప్రళయాల నుంచి రక్షించే ఓ తాండవ శివా!
సమస్త జీవరాశులకు సృష్టి స్థితి లయకారుకుడవైన ఓ జగదేకదేవరా!

కురిపంచుము నీ చల్లని కరుణా వృష్టిని మా అందరిపై.
అఘములను ఖండించి మా అహములను దహియించే ఓ ఆత్మశివా!
పాపాలు పండించి మా శాపాలు శమియించే ఓ అమృతశివా!
విశ్వాన్ని పాలించి మమ్మందరిని కరుణించి దీవించే ఓ విశ్వశివా!
సకల చరాచర జీవులలోను కొలువై సృష్టిని నడిపించే ఓ కైలాసశివా!
మమ్ములనందరినీ నిత్యమూ కంటికిరెప్పలా కాపాడే ఓ జంగమదేవరా!
కురిపంచుము నీ చల్లని కరుణా దృష్టిని మా అందరిపై.

శివకిషన్
గ్రంథకర్త

# 1. అద్భుత పర్వము

అది ప్రభాత సమయం. ఆకాశం మేఘావృతమై ఉన్నది. ఆహ్లాదాన్ని గొల్పే శీతలవాయువు మృదులంగా వీస్తున్నది. నింగిలోని చుక్కలు ఇంకా మిణుకుమిణుకుమంటున్నాయి. మనస్సు ఏదో అవ్యక్త గోచరమైన అనందానుభూతిని ఆస్వాదిస్తున్నది. నదిలో మంచుగడ్డలు దొర్లినట్టు ఆకాశంలో మేఘాలు దొర్లుతున్నాయి. ఆ మేఘాలకు తెలియదు వాటి పయనం ఒక నియమిత దిశలో ఎందుకుందనేది. కానీ ఆకాశానికి తెలుసు. ఆకాశానికి మబ్బు తెలుసు. మబ్బులు పయనిస్తున్న తీరు తెలుసు. వాటి వెనక ఉండి కదిలించే శక్తీ తెలుసు. పక్షులు ఆకాశాన ఒక క్రమంలో విహరిస్తున్నాయి. ఆకులు నేలరాలుతున్నాయి. ఉషోదయం మనోహరంగా, నయనానందకరంగా ఉన్నది. ఏదో స్తబ్ధ భావన, ఏదో తెలియని నిశ్శబ్ద, నిగూఢ భావన మబ్బుల చాటు నుండి నీలినింగిని ప్రభాతసమయాన ప్రభావితం చేస్తోంది. కొండల మధ్య ఉండే దీపాల దిన్నెపై మంచు బిందువులు పచ్చికబయలులా పరుచుకుంటున్నాయి.

మందమైన, మనోహరమైన, మహదానందానుభూతిని పంచే శీతలవాయువు జగన్మాత సున్నితమైన చెక్కిళ్లను మృదువుగా మీటుతున్నది. ఆ శీతలవాయువుది ఎంత అదృష్టము! జగజ్జననిని స్పృశించి అత్యంత పవిత్రమైనది. ఆమె ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసలు బహు శక్తివంతంగా ఉన్నాయి. పరిసరాలను కూడా మహాశక్తివంతం చేస్తున్నాయి. ధగద్ధగమానాయంగా ఆమెను ఆవరించి ఉన్న అసామాన్యమైన కాంతులు, కాంతుల యొక్క విద్యుత్ ఆయస్కాంత శక్తులు, ఆమెను చుట్టుముట్టిన బంగారు అండాకారానికి ప్రతిరూపంగా ఉన్నాయి. ఆమె దేహంలో నుంచి విడుదల అవుతున్న దివ్యకాంతి విశ్వవ్యాప్తమవుతున్నది. యావత్ జగత్తును కాంతిమయం చేస్తున్నది. ఈ కాంతి జగన్మాత దివ్య శరీరంలోని సప్తచక్రాలను సూచిస్తున్నది. ఆ అద్భుతమైన, నిరుపమానమైన, జాజ్జ్వల్యమానమైన, అనితరసాధ్యమైన, మహాతేజోవంతమైన కాంతి శిరస్సు నుండి ఎగువకు, పాదాల నుండి దిగువకు నిరంతరాయంగా ప్రవహిస్తున్నది.



F1 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=The_Mother_Goddess_F1.jpg

జగదీశ్వరి యొక్క పొడుగాటి, సుతిమెత్తని, నల్లని ఎగిరే ముంగురులు సర్వోన్నతమైన సౌందర్యంతో నిష్కళంకమైన ఆమె అద్భుత వైభవాన్ని తెలుపుతున్నాయి. వదులుగా ఉన్న కురులు ఆమె ముఖంపై సున్నితంగా వ్రాలుతున్నాయి. ఆ కురులు కృష్ణశక్తిని విడుదల చేస్తున్నాయి. ఈ కృష్ణ శక్తే అద్భుతమైన జ్ఞాన శక్తి, అనాహతమైన సృజన శక్తి, నూతన ఆలోచనలకు ఆధార శక్తి. మేధోమధనానికి ఇది సర్వోత్కృష్టమైన సమయం. గతాన్ని విశ్లేషిస్తూ కొత్త పరిష్కారాలను కనుగొనడం, భవిష్యత్తును ఊహిస్తూ కొత్త లక్ష్యాలను ఏర్పరుచుకోవడం, వీటిని నెరవేర్చుకోడానికి, అనేక రకాల ప్రణాళికలు రూపొందించుకోవడానికి సరైన సమయం. ఇలా ఆ మహేశ్వరి కృష్ణ కేశములు మరెన్నింటికో మహోన్నతమైన సంకేతంలా నిలుస్తున్నాయి.

మంచుతో పరుచుకున్న పర్వతాలను సుదీర్ఘంగా వీక్షిస్తున్నది ఆ మహాదేవి. చెదిరిపోయిన మేఘాలు పర్వతాల ఎదపై విశ్రమిస్తున్నట్టు ఉన్నాయి. ఏదో మహాశక్తి నిర్గుణశక్తి దివిని, భువిని ఏకం చేసినట్టు ఉన్నది ఆ సన్నివేశం. కైలాసంలోని ప్రకృతి సుమనోహరంగా, ఆశ్చర్యకరంగా శోభిల్లుతున్నది. సప్తవర్ణ శోభితమై, హృదయానందకరమైన ఇంద్రధనస్సులు, విష్ణుచక్రమును పోలిన కాంతిచక్రము, అరుణ పరివేషములు - ఇలా అసంఖ్యాకమైన వింతలకు, విశేషాలకు ఆలవాలమై భాసిల్లుతున్నది కైలాసం. ఓ అరుదైన, దివ్యమైన సౌందర్యం అక్కడ కానవస్తోంది. కాంతి కిరణాలు పరిసరాల్లోని నీటి బిందువులతో, దుమ్ముతో, ధూళితో, మంచు గడ్డలతో క్రీడిస్తున్నాయి.

చంచలమైన కృష్ణమేఘాలు పర్వత శిఖరాలపై వ్రేలాడుతుంటే గలగల ప్రవహించే నీటితో అక్కడి పర్వత గుహలు శ్వాసిస్తున్నట్టు, గుసగుసలాడుతున్నట్టు ఉన్నది. సాధారణ నేలమట్టానికి ఎత్తుగా, ప్రకృతిలో నీటి ఆవిరి ఘనీభవించి ఆకాశంలో మబ్బుల్లా మారినట్టు ఉన్నది.

గగనమంతా విస్తరించి ఉన్న అసంఖ్యాకమైన నక్షత్రాలను తీక్షణంగా వీక్షిస్తున్నది ఆ లోకమాత. ఆమె నిష్కామ చూపు సోకినంతనే ఆ నక్షత్రాలు బహుద్విగుణీకృత ప్రకాశంతో మిణుకుమిణుకుమంటున్నాయి. లయకారుడైన పరమ శివుని మర్మము యందు లీనమైంది ఆ జనని. భౌతిక శక్తికి నిలువెత్తు సుందర రూపం ఆ దేవదేవి. ఈ భౌతిక శక్తిలోనే భౌతికంగా నిర్వహింపబడే జీవరాశులు చిత్తంలో, కర్మలలో, అస్తిత్వంలో లీనమై ఉంటాయి. ఆకాశంలో కాంతులీనాలని ఆమె ఆకాంక్షించింది. ఆమె ఆలోచనలు శూన్యంలో కాంతివేగం కన్నా వేగంగా ప్రవహిస్తూ... మబ్బుల్లోకి ఎగిసి పొగలా కమ్ముకున్నాయి. కాంతి అర్థ రెప్పపాటులో 2,202 యోజనాలు పయనిస్తుంది.

విశ్వకాంతి వేగ పరిధిని సూచించే ఋగ్వేద మంత్రాన్ని ఆమె మననం చేసుకున్నది. (మొదటి పుస్తకంలో 15వ మంత్రంలో 4వ చరణం ఇది).

***"యోజనానాం సహస్రే ద్వే శతే ద్వేచ యోజనే ఏకేన నిమిషార్థేన క్రమమాన్"***

సకల వరప్రదాతయైన శివుడు ఇలా అన్నాడు... " ఓ ఆదిత్య! నీవు వైదిక మూర్తివి. ఇకముందు ఈ విశ్వసృష్టి నిర్మాణంలో, నిర్వహణలో నీవు ప్రత్యేక పాత్ర పోషిస్తావు! సమస్త జీవుల శ్రేయస్సును కాంక్షిస్తూ మారుతాలతో కలిసి కర్తవ్య నిర్వహణ గావిస్తావు! చేతనాచేతన పదార్థములకు వెలుగును, వేడిని, శక్తిని అందిస్తూ సహాయ పడతావు. నీవు నిరాటంకంగా, నిర్విరామంగా నీ శక్తివంతమైన కిరణాలతో జగత్తును కాంతిమయం చేస్తావు. నీ నుండి వెలువడే కాంతి కిరణాలు అర్థరెప్పపాటులో 2,202 యోజనాలు పయనించే కాంతితో సమానమవుతుంది. **(2,202 యోజనాలు క్షణానికి 186000 మైళ్లతో సమానం).**

కాంతి కన్నా వేగంగా పయనించేది మరేదీ లేదు. కానీ ఆలోచనలు ఈ విశ్వవేగ పరిమితిని కూడా దాటి జనిస్తాయి. "నిమిషం" అనే పదానికి సాహితీపరమైన అర్థం "రెప్పపాటు"."నిమిషార్థం" అనే నుడికారం అర్థరెప్పపాటునకు, సహస్రే అంటే "వెయ్యి" అని, ద్వే అంటే రెండు అని, శతే అంటే వంద అని, ద్వే చ యోజనే అంటే 2,202 యోజనాలని అర్థాలు.

అర్థరెప్పపాటులో 2,202 యోజనాలు పయనించగలదు కాంతి. గణిత శాస్త్రపరంగా విశ్లేషించినట్టు అయితే... ఒక్కయోజనమంటే 9.09 మైళ్ళు. " నిమిషం సమయానికి సూచిక. అర్థనిమిషం అంటే 0.1056 క్షణాలు. భౌతిక శాస్త్రం ప్రకారం కాంతి వేగము ఓ ప్రముఖమైన గుణకము. ఇందులో విద్యుచ్ఛక్తి ఓ విశ్వస్థిరాంక గుణకము. తరంగ వేగము తరచుగా సంభవించే తరంగ దైర్ఘ్యముతో సమానము. తరంగ దైర్ఘ్యమునకు, కాంతి పౌన్లపున్యమునకు సామీప్యం ఉన్నది. పౌన్లపున్యము ఎక్కువైతే తరంగ దైర్ఘ్యము తక్కువగా ఉంటుంది.

***పౌన్లపున్యము ఞ తరంగ దైర్ఘ్యము ౼ కాంతివేగము***

కాంతివేగము నిమిషానికి 186000 మైళ్ళు. పైన చెప్పిన సూక్తములో ఈ చిన్న సూత్రము గురించి వివరించబడింది. ఈ సూక్తము మరో నిగూఢతను కూడా విడమరిచి వివరిస్తుంది. అదేంటంటే రేడియో తరంగాల నుంచి ఎక్స్-తరంగాల దిశగా విద్యుదాయస్కాంత కిరణాలు పయనించే సమయం కూడా కాంతి వేగంతో సమానం. శూన్యంలో పయనించే విద్యుత్ ఆయస్కాంత కిరణాల కాంతి వేగం ఎప్పుడూ స్థిరమైన విలువ కలిగి ఉంటుంది. శబ్దానికి, పౌన్లపుణ్యానికి కూడా సామీప్యత ఉన్నది. శబ్దం ఎక్కువైతే పౌన్లపున్యం కుడా ఎక్కువవుతుంది. తక్కువైతే... పౌన్లపుణ్యం తక్కువవుతుంది. మనుషులందరూ స్థిరమైన విశ్వవేగ పరిమితిలో చూడగలరు, ఆలోచించగలరు. ఎందుకంటే శక్తివంతమైన వేగ ఆరోహకాలు సహజంగానే కంటిలో, మెదడులో అమర్చబడి ఉన్నాయి. మానవ నాడులు వేర్వేరు గతులతో పనిచేస్తుంటాయి.

ఈ నాడులన్నీ కుడా శరీరంలోని అన్ని వ్యవస్థలను అనుసంధానం చేసి అవి తగురీతిన పనిచేసేటట్టు ప్రేరేపిస్తాయి. విద్యుత్ తీగల వలె ఈ నాడుల పనితీరు ఉంటుంది. ఈ సృష్టి మానవ నేత్రాన్ని, మెదడుని మరింతా చురుగ్గా పనిచేసేటట్టు తీర్చిదిద్దింది. వీటి క్రియాశీలత్వం అనిర్వచనీయంగా ఉంటుంది. కానీ ఇవి విశ్వవేగ పరిమితిని మించలేవు.

భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు అధిదేవత అయిన జగదీశ్వరి పార్వతీదేవి భానుడిని ఆశ్వీర్వదిస్తూ ఇలా అన్నది...

" ఓ ఆదిత్య! సర్వదేవాత్మకోహ్యేష్య తేజస్విరష్మి-భావనః! నీవు హిరణ్యగర్భుడవు, స్థిరత్వానికి ఈశుడవు, స్వర్గపాలకుడవు! ఋగ్వేదము, సామవేదయు, యజుర్వేదము మరియు బ్రహ్మనాడి చర్యలకు అధిపతిగా ఖ్యాతిగాంచినావు. నీవు ఆనందప్రదాతవు, అభయప్రదాతవు, సర్వబాధా నివారకుడవు, ప్రాణికోటికి ఆధారభూతుడవు! వాయువు, అగ్ని నీ అనుజులు. వరుణుడు నీ స్నేహితుడు. పరమేశ్వరుడు ప్రసాదించిన స్వర్ణరథాన్ని నీవు నడుపుతావు. పరమ శివుడు ఓ అనన్యసామాన్యమైన తపస్వి. విషయవాంఛలపట్ల అనాసక్తుడు. అనిర్వచనీయమైన, కఠినతరమైన తపశ్శక్తి, ధ్యానశక్తి ఆయనలో నిబిడీకృతమై ఉన్నాయి. ఈ శక్తుల మూలంగానే ఆయన విశ్వాన్ని సృజించగలిగాడు. ఎన్నో వింతలు, విశేషాలు, అద్భుతాలను అందులో ఇమడ్చగలిగాడు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఆర్జించగలిగాడు, అంతిమంగా విశ్వచైతన్య శక్తిలో ఐక్యమవగలిగాడు.

ఇప్పుడు నీకు సప్తశ్వేతాశ్వాలను ప్రసాదించడం జరిగింది. నీవు వడివడిగా కదులుతూ ఈ జగత్తును అంతా కాంతిమయం చేయాలి. దేవాదిదేవుడైన పరమశివునిచే ప్రసాదించబడిన ఈ రథం అనంతమైన కాంతికిరణాలతో శోభాయమానంగా ప్రకాశిస్తుంది. ఈ శక్తివంతమైన ప్రకాశం తిమిరాలను తరుముతుంది. సంతోషాన్ని, సౌభాగ్యాన్ని కలుగజేస్తుంది, బాధలను నివారిస్తుంది, జీవాన్ని నింపుతుంది. నీ సప్తవర్ణాలు (ఎరుపు, నారంజ, పసుపు, ఆకుపచ్చ, నీలం, ఇంద్రనీలం, ఊదా) ఇంద్రధనస్సులా కనిపిస్తాయి. పట్టకం ద్వారా కాంతి పయనించినపుడు కూడా ఈ సప్తవర్ణాలను గమనించవచ్చు. కాలం నిర్విరామంగా చలనమైంది. ఎక్కడా నిలువదు. సప్తకిరణాలతో, సహస్రాక్షాలతో అవినాశంగా, ఫలవంతంగా ముందుకు సాగుతూనే ఉంటుంది. ఇక్కడ సూచించిన సంఖ్య ఓ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సంఖ్య శివపుత్రులైన మారుతాల కంటే తక్కువేమీ కాదు.

ఈ సప్త కిరణాలు సప్తగ్రహమండలాలతో సమానం. సప్తాశ్వాలు సూర్యుని రథాన్ని ముందుకు తీసుకెళ్తాయి. సూర్యరథానికి సర్పాలచేత బంధింపబడ్డ అశ్వాలు కాంతి యొక్క వక్రమార్గ పయనాన్ని సూచిస్తాయి (ఋగ్వేదం 5.45.9). ఈ సప్త అశ్వాలు కాంతిలో ఇమిడిన సప్తవర్ణాలకు సూచికగా నిలుస్తాయి. నీవు అద్భుతమైన, శక్తివంతమైన కిరణాలు కలిగి ఉన్నావు. తిమిరాన్ని తరిమే శక్తి కలిగియున్నావు. అశ్వాల పైభాగాన అమర్చబడిన ఆసనాలు మనుషుల అంతరాత్మలను చైతన్యవంతం చేస్తాయి. నీవు సప్తముఖ జీవాత్మగా మనుషుల్లో వసిస్తావు.

ప్రథమ ముఖం-రుధిరం (ఇది నిర్మాణాత్మకమైనది)
ద్వితీయ ముఖం-ఊపిరి (శ్వాస కారకమైనది)
తృతీయ ముఖం- అంతరాత్మ
చతుర్థ ముఖం- గ్రహణ శక్తి
పంచమ ముఖం- యవ్వనము (పునరుత్పత్తి కారకం)
షష్ఠమ ముఖం- జ్ఞాన శక్తి (విషయ సేకరణ కారిణి)
సప్తమ ముఖం- ఆధ్యాత్మిక శక్తి

కావున కిరణాల యొక్క ఈ సప్తవర్ణాలు నీ శరీరంలోని సప్తచక్రాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

మొదటిది శిరమున ఉండే సహస్రార చక్రము
రెండవది భృకుటి భాగాన ఉండే ఆజ్ఞా చక్రము
మూడవది కంఠభాగాన ఉండే విశుద్ధ చక్రము
నాల్గవది భౌతిక హృదయానికి కుడి భాగాన ఉండే అన్నహత చక్రము
ఐదవది నాభి భాగాన ఉండే మణిపుర చక్రము
ఆరవది జననాంగాల వద్ద ఉండే స్వాధిష్ఠాన చక్రము
ఏడవది గుద భాగాన ఉండే మూలాధార చక్రము

నీ సప్తకిరణాలు మానవ శరీరంలో ఉండే రెండు నేత్రాలు, రెండు నాసికా రంధ్రాలు, రెండు చక్షువులు మరియు ముఖంలో ఉ ంటాయి.

నీ రథానికి బంధించి ఉన్న దివ్యసౌందర్య శోభాలంకృత సప్త శ్వేతశ్వాలు జయ, అజయ, విజయ, జితప్రాణ, జితక్రమ, మనోజప, జితక్రోధల పేర్లతో ఖ్యాతిగాంచుతాయి. ప్రతీ అశ్వమూ దివ్యసత్ నిర్మాణాత్మక లక్షణాలు కలిగి ఉంటుంది.

మొదటి కిరణంగా "జయ"నామం గల అశ్వము దృఢసంకల్పశక్తిని, మానసిక, శారీరక శక్తిని, ఉదార స్వభావాన్ని, శ్రేయోకాంక్షను ప్రసాదిస్తుంది.

రెండవ కిరణంగా "అజయ" నామం గల అశ్వము కరుణను, ప్రశాంత చిత్తమును, మేధస్సును, అంతర్వీక్షణ వంటి గుణాలను ప్రసాదిస్తుంది.

మూడవ కిరణంగా "విజయ" నామం గల అశ్వము పఠనాసక్తిని, ఉన్నతమైన ఆలోచనాశక్తిని, ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తుంది.

నాల్గవ కిరణంగా "జితప్రాణ" నామం గల అశ్వము దీర్ఘవిశ్లేషణాత్మక శక్తిని, సంపూర్ణ దయాగుణాన్ని ప్రసాదిస్తుంది.

ఐదవ కిరణంగా "జితక్రమ" నామం గల అశ్వము అద్భుతమైన క్రమశిక్షణను, సర్వోత్కృష్టమైన జ్ఞాన, శాస్త్రీయ అవగాహనను ప్రసాదిస్తుంది.

ఆరవ కిరణంగా "మనోజప" నిష్కామ భక్తిని, అంకిత భావాన్ని విశ్వసనీయతను, సత్యమార్గాన్ని ప్రసాదిస్తుంది.

ఏడవ కిరణంగా "జితక్రోధ" నామం గల అశ్వము దీర్ఘ మూల్యాంకన సామర్థ్యాన్ని, కళాత్మక అభిరుచిని, సౌందర్యారాధనను, ప్రేమగుణాన్ని ప్రసాదిస్తుంది.

ఈ సప్త దివ్యాశ్వాలు గాయత్రి, బృహతి, ఉష్నిక్, జగతి, త్రిష్టుప్, అనుష్టుప్, పాంక్తి వంటి కవితాత్మక ఛందస్సులా లయ బద్ధంగా ముందుకు సాగుతాయి. ఈ సప్త దివ్యాశ్వాలు మహాతేజోవంతమైన సుషుమ్న, సురదాన, ఉదన్వసు, విశ్వకర్మ, ఉద్వసు, విశ్వవ్యాచ, హరికేతి వంటి సప్తకిరణాలను ప్రసరిస్తాయి.

"సుషుమ్న కిరణం" సహస్ర కిరణ ప్రభాభాసితమై సమస్త జీవరాశులకు సుఖసంతోషాలను ప్రసాదిస్తుంది.

"సురదాన కిరణం" చంద్రుడి నుంచి ఆవిర్భవించింది. కాబట్టి సమస్త విశ్వానికి చల్లని వెన్నెల వెలుగులు పంచుతుంది.

"ఉదన్వసు కిరణం" రథం యొక్క ఉత్తర కోణం నుంచి ఆవిష్కృతమై సమస్త జీవరాశులను రుధిర సంబంధ రుగ్మతల నుండి రక్షిస్తుంది. వారికి ఆయురారోగ్యఐశ్వర్యాలను ప్రసాదిస్తుంది.

బుధ గ్రహం నుంచి ఉద్భవించింది విశ్వకర్మకిరణం. ఈ కిరణం మనుషుల మానసిక రుగ్మతలను నివారించి వారికి శుభాన్ని, శాంతిని చేకూరుస్తుంది.

"విశ్వవ్యాచ కిరణం" అంగారకుని నుంచి జనించింది. ఇది జీవరాశులకు సౌభాగ్యాన్ని చేకూరుస్తూ వారికి ముక్తిని ప్రసాదిస్తుంది. ఈ కిరణాన్ని అనుష్ఠించడం వలన సమస్త విఘ్నాలు, వినాశకాలు తొలగిపోయి విజయం సిద్ధిస్తుంది.

సమస్త నక్షత్ర జన్మకారిణి "హరికేతి కిరణం". ఈ హరికేత్యావిష్కృత నక్షత్రాల నుంచి వెలవడే మహోతేజోవంతమైన కాంతి మానవ శరీరాన్ని అశక్తత, అవీర్యం, అసహనం నుంచి కాపాడుతుంది.

మహార్కుని యొక్క దృశ్యమాన కాంతి సప్తకిరణాలుగా చెదిరి మళ్ళీ ఏకకిరణంగా మారి శ్వేతవర్ణాన్ని సంతరించుకొని... ఆధ్యాత్మిక కాంతిగా వెలుగొందుతుంది. సూర్య మండల బాహ్యాన ప్రసరితమయ్యే విశ్వాంతరిక్ష కిరణాలు అత్యంత శక్తివంతమైనవి. ఈ కిరణాలు భూమండల ప్రకృతిలో ప్రసరితమయి ప్రాణవాయువు, నత్రజని లాంటి అణువలతో అభిఘతించడంతో తీవ్రమైన సంఘర్షణ మొదలవుతుంది. ఈ సంఘర్షణ ఫలితంగా పరమాణువులతో కేంద్రీకృతమైనటువంటి ఎక్స్-కిరణాలు, మ్యుయాన్‌లు, ప్రోటానులు, ఆల్ఫా పదార్థములు, పైయాన్‌లు, ఎలక్ట్రాన్‌లు, మరియు న్యూట్రానులు లాంటి అత్యంత తేలికపాటి పదార్థాలు ఉత్పన్నమవుతాయి.

ఆ జగదీశ్వరి ఆలోచనా వికిరణాలు క్రమక్రమంగా మేఘసమూహాలను చీలుస్తూ సుర్యుని కన్నా శక్తివంతంగా, తేజోవంతంగా కాంతిని వెదజల్లుతాయి. అలాంటి ఆ జగజ్జనని వైభవోపేతమైన సుందర సుమనోహర లలిత లావణ్యా మకరందభరిత దివ్యమంగళ రూపము అందరిలోనూ అంతులేని ఆశలను ప్రేరేపిస్తున్నది.

అనన్యసామాన్యమైన, అజేయమైన, అమితమైన శక్తి కలిగినటువంటి జగత్ స్వరూపిణికి సువిశాల నీలిగగనాన తేజోవంతమైన కిరణాలతో సమస్త విశ్వంలో వెలుగులు వెదజల్లుతున్న సూర్యభగవానుడు ప్రసన్న వదనంతో విధేయంగా అభివాదం గావిస్తున్నాడు. ఆ ప్రకృతిమాత దరహాసంగా చిరునవ్వులు చిందిస్తూ తన సౌందర్యాన్ని రకరకాల వర్ణాలతో ప్రదర్శిస్తూ జగన్మాతను కనువిందు చేస్తున్నది. ఆమె చూపు దిగంతానికి సమీపిస్తున్నా కొద్దీ సౌందర్యం బహుగుణీకృతమవుతోంది. ఆ జగత్ స్వరూపిణి ఆశీస్సులు పొందిన పిమ్మట సూర్య భగవానుడు ఆమె బహుకరించిన సప్తాశ్వరథంపై ఆరూఢుడై దిగంతానికి పైదిశగా పయనిస్తున్నాడు. ఆ సప్త తురంగాలు రథాన్ని గంభీరంగా లాగుతున్నాయి. అంగుష్ఠ పరిమాణంలో ఉన్న 60వేల వాలిఖిల్యులనే ఋషి సమానులు సూర్యుని ఎదుట నిలుచుని సర్వశక్తివంతమైన జగన్మాత యొక్క నిష్కళంక, నిర్మోహ, నిర్గుణ, నిరుపమాన, నిష్కామ, నిర్మల వైభవాన్ని ముక్తకంఠంతో గానం చేస్తుంటే... మహదానంద పరవశుడౌతున్న భానుడు తన ప్రచండ స్వర్ణకిరణాలతో కైలాసాకాశాన అంధకారాన్ని తరుముతున్నాడు. గాలిలో అణువుల పరిమాణం కాంతి యొక్క తరంగ దైర్ఘ్యము కన్నా తక్కువగా ఉండటం వలన కైలాసాకాశం నీలివర్ణంలో అసమాన శోభతో వెలుగిపోతోంది. అధిక తరంగ దైర్ఘ్యము గల కాంతితో పోలిస్తే నీలలోహిత కాంతి అత్యంత సులువుగా చెదిరి పోగలదు. పగటి సమయం గడుస్తున్నా కొద్దీ సూర్యకాంతిలో క్రమంగా మార్పులు చోటుచేసుకుంటాయి.


మారుతాలతో సహ అసమాన తేజస్సుతో ప్రకాశిస్తున్న సూర్యకిరణాలు సుందర, ముగ్ధ మనోహర, సమ్మోహాత్మకమైన కైలాసం దిశగా పయనిస్తున్నాయి. ఏకాదశావతారాలు గల రుద్రులు... మారుతాల నిష్కామ భక్తికి పరవశులై, మహాదానందభరితమైన హృదయంతో వాటిని దీవిస్తున్నారు. ఈ మారుతాలే ఆ దేవదేవుని నిజమైన భక్తులని, దూతలని ఋగ్వేదం ఉద్ఘోషిస్తున్నది.

ఏకాదశ సమూహాల శతమారుతాలు ఈ విధంగా పిలవబడతాయి.

1. అజయ కపద్ (శ్వేత వర్ణం)
2. అహిబుధ్న్యా (కృష్ణ వర్ణం)
3. పినాకిన (శ్వేత వర్ణం)
4. రిత (కృష్ణ వర్ణం)
5. పితృపా (శ్వేత వర్ణం)
6. త్ర్యంబక (కృష్ణ వర్ణం)
7. మహేశ్వర (శ్వేత వర్ణం)
8. వృషకపి (కృష్ణ వర్ణం)
9. శంభు (శ్వేత వర్ణం)
10. హవన (కృష్ణ వర్ణం)
11. ఈశ్వర (శ్వేత వర్ణం)

మారుత సూక్తులు (ఋగ్వేదం 1,2,5,8) మరియు ఇంద్రసూక్తులు (ఋగ్వేదం 1,3,8,10) మారుతాలను "సూక్ష్మ జీవులు"గా వర్ణించాయి.

ఈ సూక్ష్మజీవాలు మామూలు కంటికి కనబడవు. ఆకాశానికి, భూమికి మధ్య కాంతిని ప్రసరిస్తున్న మేఘాల్లా ఇవి స్వర్ణ కంఠహారాలతో అనంతమైన శక్తి కలిగి ఉంటాయి. (వాయువులాగే రుద్రులు కుడా జీవ నియంతృత్వ శ్వాసను సూచిస్తారు. ఈ రుద్రులు శరీరంలో పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు అనే ముఖ్యమైన దశ శక్తులతో కూడి ఉన్నారు. పదకొండవది జీవాత్మ) ఇందులో కొన్ని మారుతాలు శ్వేతవర్ణంలో ఉంటే, మరికొన్ని కృష్ణవర్ణంలో భీకరంగా ఉన్నాయి. సమస్త వైదిక సురులు మారుతాలను ఆరాధిస్తారు.



F2 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Ekadasa_Rudras_F2.jpg

కైలాసం యొక్క ఊర్ధ్వాకాశంలో మారుతాలు వాటి శక్తిని సూర్యకిరణాలలోకి విడుదల చేసిన వెంటనే, అవి పవిత్రమై "శివ-కిరణం"గా రూపు దాలుస్తాయి. ఇది ఒక రకమైన విద్యుత్ ఆయస్కాంత కిరణం. ఎరుపుతో కూడిన పసుపు వర్ణంలో ఈ కిరణం ప్రకాశిస్తుంది. మారుతాలు అమితానందోత్సాహభరితమై సూర్యకిరణాలలో నృత్యం చేస్తున్నాయి. అవి వాటి లక్ష్యాలను సాధ్యమైనంత శీఘ్రంగా ఏర్పరుచుకుంటాయి. వాటిలో నిబిడీకృతమై ఉన్న సర్వ శక్తులను కైలాస వాసుల శ్రేయస్సు కోసం వెచ్చిస్తాయి. ఏకాదశ సమూహాలుగా విభాజితమయిన శతమారుతాలు స్థిరంగా కిరణాల కన్నా  నలభై రెట్లు ఎక్కువగా వాయువులో సాంద్రీకరణమవుతుంటాయి. ఇలా సాంద్రీకరణమైన మారుతాలు త్రిశాఖలుగా విభజించబడ్డాయి.

మొదటిశాఖ : కైలాసం ఉపరితలంలో సంపూర్ణ కిరణాలలో దాదాపు అర్ధభాగం ఉన్న దృశ్యమాన కాంతిగా

రెండవశాఖ :  అతినీలలోహిత కిరణంగా. ఈ కిరణం సంపూర్ణ కిరణాలలో  అతి తక్కువ నిష్పత్తిలో ఉండి, కైలాసంలో ఎర్గోస్టిరాల్ వృక్షజాతి ఉత్ప్రేరణ ద్వారా విటమిన్ "డి" ని ఉత్పత్తి చేస్తుంది.

మూడవశాఖ : పరారుణ కిరణంగా. ఈ కిరణం కైలాసంలో ధూళి, నీటి బిందువులు, వడగళ్ళు, మంచు లాంటి చిన్న పదార్థాలు మరియు గాలి అణువుల ద్వారా చెదిరిపోయి ఉంటుంది.

మారుతాల యొక్క "అజయ కపడ్" సమూహము మంచు శిఖరములను స్వర్ణపీతవర్ణంలోకి మార్చి కనువిందు గొల్పుతున్నాయి. ఈ మంచుసోన లోతైన లోయల్లోకి, కొండల్లోకి, ఎత్తైన పర్వతాల్లోకి, ప్రవహిస్తున్న నదుల్లోకి, దట్టమైన అరణ్యాల్లోకి చలితమై శోభాయమానమైన హరితవర్ణమును సంతరించుకొని ఆహ్లాదకరమైన మంచు పర్వత శ్రేణుల్లోకి కూరుకుపోతుంటాయి. చిదాకాశ స్వర్గాన శివ-కిరణాలు " సదాశివలోకం" చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటాయి.

కైలాస పర్వత శ్రేణి అతి పవిత్రమైన మంచుప్రదేశమని "అహిబుధ్న్య" సమూహానికి చెందిన మారుతాలకు అవగతమే. కైలాస పర్వతానికి మంచు అమూల్యమైన ఆభరణం. ఇది ప్రకృతి యొక్క అమూల్య నిధి. స్వర్గం యొక్క బాణాకృతిలో ఉన్న పైకప్పుని పట్టి ఉంచుతుంది ఈ విశ్వ స్తంభం. ఇది వినాశం లేనిది, శాశ్వతమైనది, అజరామరమైనది, నిత్యము-నిఖిలమైనది, ఆద్యంతం లేనిది.

కైలాస పర్వతం సృష్టి యొక్క కేంద్రం అని "పినాకిని" సమూహానికి చెందిన మారుతాలకు సుస్పష్టంగా విదితం. కైలాస పర్వతం యొక్క పడమరముఖంతో ఉత్తర ముఖం అనుసంధానమై చతుర్ముఖ త్రిభుజంలా ఏర్పడింది. ఈ శిఖరాలు శ్వేత వర్ణంలో కనిపిస్తాయి. వాటిని స్పృశించినపుడు, అవి అకస్మాత్తుగా వాటి ఛాయ తెలుపు నుండి కమల వర్ణంలోకి మారడం మొదలవుతుంది. దిక్ వృత్తానికి మరో వైపు కూడా దాని ఛాయను మార్చుకుంటూ అరుణ వర్ణం దాలుస్తుంది.

స్ఫటికము, పద్మరాగమణి, బంగారము మరియు పచ్చలతో నిర్మించబడిన కైలాసంలో మారుతాల మరో సమూహము నలుదిశలకూ కదులుతుంది. కైలాస పర్వతం నుండి నాలుగునదులు ప్రవహిస్తాయి. ఈ నదులు విశ్వం నలుచెరుగులా ప్రవహించి ప్రపంచాన్ని నాలుగు భాగాలుగా విభజిస్తాయి. ప్రవిత్రమైన కైలాసం శుభానికి సూచకమైన 'స్వస్తిక' చిహ్నం యొక్క తొమ్మిది స్థాయులకు ఆరోహిస్తుంది. కాలమానాన్ని నిర్దేశిస్తుంది. ఈ స్వస్తికలో కూర్చొని ఆ పరమశివుడు నిరాటకంగా తపస్సు ఒనర్చుతుంటాడు. ఇది స్వచ్ఛతకు నిలయం.

"పితృపా" సమూహానికి చెందిన మారుతాలు మంచుపర్వతం యొక్క సంపూర్ణ శ్రేణి చుట్టూ సంచరిస్తుంటాయి. ఈ మంచుపర్వతం హిమవంతరాజు ప్రతిరూపం. ఈ మారుతాలు శిఖరాల యొక్క సేవలో ఉండి, తరించి చిదాకాశానికి ఆరోహిస్తూ అసలుసిసలైన స్వర్గంలో విలీనమై పోతుంటాయి. ఈ మారుతాలను అన్నపూర్ణగా అభివర్ణిస్తారు. ఎవరెస్టును ప్రపంచానికి తలమానికంగా కీర్తిస్తారు. కాంచనజంగా మంచు యొక్క పంచనిధులుగా భాసిల్లుతున్నది. "మనస్సులు" చైతన్య పర్వతంలా వెలుగొందుతున్నది. "నందాదేవి" ఆశీర్వదించే దేవతలా ఉన్నది. "మకలు" గొప్ప కృష్ణవర్ణంలా ఉన్నది. "గషేర్‌బ్రమ్" అందమైన పర్వతంలా ఉన్నది. "ఆమదబ్లం" జగన్మాతలా, ఆమె కంఠహారంలా ఉన్నది. "రకపోషి" కాంతులీనుతున్న కుడ్యంలా ఉన్నది. "మాచాపుచారే " చేపతోకలా ఉన్నది. "శిశపంగ్మ" పచ్చగడ్డి మైదానాలపై శిఖలా ఉన్నది. "నంగపర్బత్" కనిపించే పర్వతంలా, "ధవళగిరి" శ్వేత పర్వతంలా ఉన్నాయి. ఈ శిఖరాలన్నీ కూడా చిదాకాశంలోకి ఆరోహించి అసలైన స్వర్గంలోకి విలీనమవుతుంటాయి. ఈ శిఖరాలన్నీ కూడా మహారాణి మైనావతి యొక్క ప్రతిరూపాలు.

క్రియాశీలకమైన శక్తి రూపాలుగా ఎంపిక కాబడినందుకు నిర్వతి, శంభు, అపరాజిత, మృగవ్యాధ, కపర్థి, దహన, ఖర, అహిబ్రధ్న, కాపాలి, పింగళి మరియు సేనాని అను మారుత సమూహాలు జగన్మాత పార్వతీదేవికి సదా కృతజ్ఞులై ఉండిరి. సర్వశక్తుల దివ్యావతారమే జగదేకమాత. పర్వత రాజైన హిమవంతునికి, ఆయన పట్టపురాణి మైనావతికి మానుష రూపంలో జన్మించింది. పార్వతి దేవి అగ్రజ గంగాదేవి, అనుజలు ఏకపర్ణ, ఏకపత్ల, ఆ పర్వత శ్రేణుల మధ్య అనుపమాన సౌందర్యరాశిగా పెరిగింది దేవదేవి. ఆ పర్వతాల్లోని ప్రతీ చెట్టూ-చేమ, నీరు-నిప్పు, పక్షులు-జంతువులు, ఆకులు-అలములు, పూలు-పండ్లు, ప్రతీ ఒక్కటి ఆమెకు తెలుసు. ప్రతీ మూలా ఆమెకు తెలుసు. కొన్ని వర్షముల కఠోర నియమముతో కూడిన తపస్సు చేత, భక్తి చేత ఆమె పరమశివునికి అర్థాంగి అయినది.

పర్వతాలు, సముద్రాలు, మహాసముద్రాలు, నదులు, చెరువులు, సెలయేళ్ళు, సరస్సులు సమస్తం ఆ జగన్మాత దేహాంతర్భాగములే. ఇవన్నీ కూడా విశ్వాన్ని పోషిస్తుంటాయి. వీటితో పాటు మన్యు, మను, మహ్మస, మహాన్, శివ ఋతుధ్వజ, ఉగ్రరేతాలు, భవ, కామ, వామదేవ మరియు ధృతవ్రత సమూహాలకు చెందిన మారుతాలు కూడా విశ్వాన్ని పోషిస్తుంటాయి. మొత్తం 17 జ్ఞానాలకు ఆ జగదీశ్వరి మూలరూపం. ఇందులో పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు, పంచ వాయువులతో పాటు మనస్సు, బుద్ధి కూడా ఉన్నాయి.

పంచజ్ఞానేంద్రియాలు - ఘ్రాణ, నేత్ర, చక్షు, జిహ్వా, చర్మేంద్రియములు.

పంచ కర్మేంద్రియాలు - కాళ్లు, చేతులు, నోరు, గుదము, జననంగాలు.

పంచవాయువులు - ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన వాయువులు.

ప్రాణవాయువు కంఠం పర్యంతం నాభి వరకు సర్వాంగాలకు, సమస్త కణాలకు శక్తినిస్తుంది. అలాగే మిగిలిన వాయువులను కూడా శక్తివంతం చేస్తుంది. అపాన వాయువు నాభి పర్యంతం కంటిభాగం వరకు పయనిస్తుంది. సమాన వాయువు తులనాత్మకంగా వ్యవహరిస్తూ శరీరం యొక్క పరధీయ నుంచి అంతరాళలోకి వెళ్తుంది. ఉదాన వాయువు కంఠం పర్యంతం ఊర్ధ్వభాగాలకు పయనిస్తుంది. వ్యానవాయువు అంతరాళాల నుంచి పరధీయకు కదులుతుంది.

స్వర్గవాసులు మంచులో కప్పబడిన శిఖరాలను విశేషంగా ఆరాధిస్తుంటారు. ప్రకృతిశోభను దేవతలు కూడా మనసారా ఆస్వాదిస్తుంటారు. ఈ ప్రకృతి మంచుతో కప్పబడిన నదీ ప్రవాహంతో, పెద్ద మంచుసోనలతో ఎల్లప్పుడూ రసరమ్యంగా వెలిగిపోతుంటుంది. వర్ణభరితంగా పచ్చని ఫలాలు ఉన్న వృక్షాల వద్ద ఈ నదులు స్థిరంగా పర్వతలోయలలో మంచు ప్రవాహాల నుంచి విడిపోతుంటాయి. ఇక్కడే బహు సజాతీయ దివ్య సంస్కృతులు ఓంకారంతో వెలుగొందుతుంటాయి. ఋషులు, మునులు, జానపదులు సర్వవేళలా ఓంకారాన్ని జపిస్తుంటారు. అమర నదుల నుంచి ప్రవహిస్తున్న నీటిలో, వినాశం లేని ఎత్తైన పర్వతాలలో ఓంకారం ప్రతిధ్వనిస్తుంటుంది. వీరంతా పరమేశ్వరున్ని "ఓం, తత్,సత్" త్రిగుణ రూపంగా పూజిస్తుంటారు. ఓం అంటే సత్యం, తత్ అంటే స్పృహ, సత్ అంటే ఆనందం. "ఓం తత్సత్" నిష్కళంకంగా ఆధ్యాత్మికమైనది. అంతకు మించినది. ప్రతీ క్రతువుకు, ప్రతీ క్రియకు ముందు వీరందరూ ఓంకారాన్ని ప్రప్రథమంగా ఉచ్చరిస్తుంటారు. ఈ దివ్యమైన సృష్టి ఆవిర్భావానికి మూలకారణం ప్రణవనాదమైన "ఓంకారం". ఈ ప్రణవనాదం యొక్క మహిమ, విశిష్టత తెలిసిన వారి మనోవాంఛలు

సిద్ధిస్తాయి.బహుయుగాల క్రితం సుదీర్ఘ మేధోమధనానంతరం అసామాన్యమైన జ్ఞాన సంపన్నులకు అవగతమైనది ఏంటంటే... సృష్టి ఆవిర్భావానికి మూలకారణం శబ్దం. శబ్దం సృష్టి యొక్క అసలైన గుణకం. అస్తిత్వంలోకి రావాల్సిన ప్రతీ వస్తువుకు, జీవికి ఈ శబ్దం మూలాధారంగా నిలుస్తుంది. వారు తరంగశక్తి యొక్క ముక్త జీవన సంబంధాన్ని తెలుసుకున్నారు. ఈ సృష్టిలో ప్రతీదీ చలిస్తుంది, ప్రకంపనలు గొల్పుతుంది. ఏది కూడా స్తబ్దుగా ఉండదు. మనమందరం భ్రమణ జీవులం. భ్రమణవిశ్వంలో జీవిస్తున్నాము. మనం మాట్లాడుకుంటున్నప్పుడు, పాడుతున్నప్పుడు, సంగీత శ్రవణం చేస్తున్నప్పుడు శబ్ద తరంగాల యొక్క ప్రకంపనలను గ్రహిస్తున్నాము. మానవ శరీరం 60% జలంతో నిండి ఉన్నది. ద్రవం నిండిన కణాలు క్రమంగా వాటి సొంత ప్రతిధ్వని పౌన్ణపున్యంతో కంపితమవుతుంటాయి. ప్రత్యేక పౌన్ణపుణ్యాం వద్ద శబ్ద తరంగాలు కూడా గాలి ద్వారా కంపితమమై, మరింత వేగవంతమైన పౌన్ణపున్యంతో ద్రవాలు లేదా శరీరం ద్వారా ప్రసారం అవుతుంటాయి.

కర్ణముల ద్వారా మనం శబ్దాలను గ్రహించి, వాటిని విశ్లేషించి శారీరక సమతుల్యతను కాపాడుకోవచ్చు. శబ్ద తరంగాలు గాలిలో అణువుల కదలికతో కర్ణ బాహ్యామార్గం ద్వారా ముందుకు సాగి కర్ణభేరితో అభిఘాతించి ప్రకంపనలు పుట్టిస్తాయి. తత్ఫలితంగా చెవి ఈ ప్రకంపనలను నాడీ ప్రచోదనలుగా మారుస్తుంది. ఈ నాడీ ప్రచోదనలు మెదడుకు చేరి అక్కడ భావార్థాన్ని తెలుపుతాయి. స్వర రజ్జువుల యొక్క ప్రకంపనల వలన స్వరపేటిక ద్వారా మనం ధ్వనులను పుట్టిస్తుంటాయి.

ధ్వనిగా మంత్రం యొక్క ప్రకంపనలు చర్మం, చక్షువులు, కర్ణములు, అస్థి, ఉదర భాగం ద్వారా చొచ్చుకెళ్తాయి. భౌతిక శరీరాలు గొప్ప ప్రతిధ్వని యంత్రాలుగా పనిచేస్తాయి. మన చుట్టూ ఉన్న ధ్వని యొక్క కంపన రీతులకు శరీరం స్పందిస్తుంది. అతిసమీపంగా ఉన్న రెండు లోలకములను గమనించినప్పుడు అవి ఒకే పౌన్ణపున్యం వద్ద ఏకకాలంలో ప్రతిధ్వనిస్తుంటాయి. అలాగే మనం సంగీత శ్రవణం చేస్తున్నప్పుడు, శబ్దం చేస్తున్నప్పుడు మన శరీరంలో గుండెచప్పుడు, శ్వాస లోలకముల వలె ఏకకాలంలో స్పందిస్తుంటాయి.

ప్రకంపనల ద్వారా ఉత్పత్తి అయిన ధ్వని శరీరం యొక్క భౌతిక స్థితిలో తీవ్రమైన మార్పులు తీసుకొస్తుంది. భావోద్వేగ, ఆధ్యాత్మిక స్థితులు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ధ్వని తరంగాల ప్రయోగం కణాలను పునఃసవరించి శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని మరియు మానసిక పరిపుష్టిని కలుగజేస్తాయి.


అసంకల్పిత ప్రక్రియలు అయిన దేహోష్ణం, రక్తపోటు... అలాగే నొప్పి, వ్యధ మరియు ఆనందం వల్ల జనించే ఉద్వేగపూరిత ప్రతిస్పందనల్ని లింబిక్ వ్యవస్థ నిర్వహిస్తుంటుంది. ఎండార్ఫిన్ అనే అంతర్జనిత రసాయనాలు విడుదల అయ్యి నొప్పిని సంహరించి సహజసిద్ధమైన ప్రశాంతతను, ఉపశమనాన్ని కలుగజేస్తాయి.

హిప్పోకాంపస్ బహు రకాల సంగీతాన్ని విశ్లేషించగలదు, విభజించగలదు. మాధుర్యాన్ని విశ్లేషించే ప్రక్రియలో మెదడు యొక్క అనేక క్రియాశీలక భాగాలు (ఉదాహరణకు లలాటాశయాలు ) గొప్పగా పనిచేస్తాయి. ఆత్మావగాహన, ప్రశాంత చిత్తం, కేంద్రీకృతదృష్టి, వివేకం వంటి లక్షణాల వృద్ధిలో లలాటాశయాలు చురుగ్గా పనిచేస్తాయి.

చెవిలో కర్ణావర్తము నుంచి ప్రసారం అయిన సమాచారాన్ని ఏకీకృతం చేయడంలో కీలకమెదడు గొప్ప పాత్ర పోషిస్తుంది. ధ్వనిని ప్రాంతీకరించడంలో, శ్వాసకేంద్రం ద్వారా ఊపిరిని క్రమబద్ధీకరించడంలో కీలకమెదడు అద్భుతమైన పాత్ర పోషిస్తుంది. ధ్వనిని లేదా సంగీతాన్ని శ్రవణం చేయడం లేదా విశ్లేషించడం ద్వారా నాడీ మార్గాలు ఉత్తేజితమై నాడుల క్రియాశీలక సామర్థ్యాన్ని పెంచుతాయి. నాడుల యొక్క మెరుగైన పనితీరు మూలాన కొత్త నాడ్యంతరాలు ఆవిర్భవిస్తాయి. సాధారణంగా అచలన వ్యాధిగ్రస్తులకు సంగీతాన్ని వినిపించి నడవమని ప్రేరేపిస్తుంటారు. కొన్ని రకాల ప్రత్యేక ధ్వనులు మెదడు యొక్క క్రియాశీలత్వాన్ని ఉత్తేజితం చేస్తాయి. కొన్ని రకాల సంగీత ధ్వనులు మస్తిష్క తరంగాలను సమీకృతం చేయగలవు. మనం మన శరీరాన్ని కణాలు, రసాలు, శక్తుల యొక్క బహు ప్రకంపన వ్యవస్థగా గుర్తించినపుడు సూక్ష్మదర్శన స్థాయిలో మన శరీరం యొక్క స్పష్టమైన, అనితరసాధ్యమైన ఆకారాన్ని గమనించవచ్చు. కణ పునరుద్ధరణకు, స్వయం పునరుజ్జీవనానికి కావాల్సిన అంతరంగ సామర్థ్యాలకు మనం ముగ్ధులమవుతాం. శబ్ద ప్రకంపనలు మరియు స్వచ్ఛంద శ్వాసక్రియల వంటి పద్ధతులను అద్భుతమైన, అమోఘమైన జీవ చైతన్యంలో మిళితం చేసుకొని "యోగా ప్రక్రియ" ఆరోగ్యాన్ని, ఆహ్లాదకర జీవనానికి కావాల్సిన సఖ్యతను, తులనాత్మకతను, యధాపూర్వస్థితిని ప్రసాదిస్తుంది.

"ఓం" అనే ప్రణవనాదాన్ని ఉచ్చరించినపుడు అది 432ఎఓ పౌన్ణపున్యం వద్ద ప్రకంపనల్ని సృష్టిస్తుంది. యావత్ ప్రకృతిలో ఇదే ప్రకంపన పౌన్ణపున్యం ఉనికిలో ఉంటుంది. తత్ఫలితంగా ఉద్భవించినవే విశ్వశక్తి, శ్రీ చక్రం మరియు మేరు పర్వతం. "ఓం" అనే ప్రణవనాదాన్ని ఉచ్చరించినప్పుడు మనలో విశ్వజనీనమైన ప్రకంపనలు ఆవిష్కృతమై, మన మనస్సులను, చిత్తాలను శ్లేషీకరిస్తూ మన నిజమైన "ఆత్మ"తో సంబంధాన్ని అవగతపరుస్తాయి. ఇదీ వారు వారి వారసులకు బోధిస్తుంటారు. కైలాసంలో తూర్పు ముఖాన ఉన్న పార్వతీ పర్వతంపై ఉపస్థితమైన "ఓం"కారాన్ని విశదీకరిస్తుంటారు.

కైలాసంలో ఆవాసముంటున్న దేవ, యక్ష, గంధర్వ, విద్యాధర, కిన్నెర, కింపురుషులను ఆ కైలాసవాసుడు సర్వకాల సర్వావస్థల యందు రక్షిస్తూ ఉంటాడు. వారి నివాస సౌధాలు కైలాసంలో అందమైన ప్రదేశాలలో వర్ణనాతీతంగా నిర్మించబడ్డాయి. రత్న, వజ్రాభరణ భూషితులై శ్రీమంత శోభతో వెలిగిపోతుంటారు. వారి సౌధాల ముందు ఉన్న సుందర ఉద్యాన వనంలో ఆమ్రతక, అశోక,బకుల, చంపక, మాలతి, మల్లిక, మాధవి, కదంబ,కరవీర, మందార, తిల, సన్నజాజి పుష్పాలు, జపాకుసుమ, వెలగ, కుముద, శ్వేతకమలం వంటి నానావిధ పుష్పజాతులు కొలువుదీరి ఉన్నాయి.




F3 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Omkara_F-3.jpg

నానావిధ శ్వేత, పీత, నారింజ, కమల, అరుణ, ఇంద్రనీల వర్ణ కలువ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించబడ్డ కైలాస పర్వతాన్ని తనివితీరా వీక్షించగానే త్ర్యంబక సమూహానికి చెందిన మారుతాలు అమితానందభరితులైనారు. శ్వేతపద్మము మానసిక స్పష్టతకు, సంపూర్ణ మానసిక స్వచ్ఛతకు నిదర్శనం. అరుణవర్ణ పద్మము ప్రేమానురాగాలకు, కరుణకు, దృఢమైన సంకల్ప చిత్తానికి, హృదయ సంబంధిత భావోద్వేగాలన్నింటికీ సంకేతం. నీలిపద్మాలు ఇంద్రియ నిగ్రహ శక్తికి, జ్ఞానానికి, విజ్ఞానానికి సంకేతం. కమలవర్ణ పద్మము చరిత్రను సూచిస్తుంది. (ఆ పరమేశ్వరునికి అతి ప్రీతిపాత్రమైన వర్ణం- కమలం). ఇంద్రనీల పద్మము అతీంద్రియ శక్తులకు, ఆధ్యాత్మికతకు సూచిక. ఈ పుష్పాలకు ఒకటి లేదా మూడు కాండములు ఉండవచ్చు. వీటి పూరేకులు వికసించి లేదా కుచించుకొని ఉండొచ్చు. కొన్ని సార్లు ఇది మొగ్గ కావచ్చు, మరికొన్ని సార్లు సంపూర్ణంగా వికసించి ఉండొచ్చు. ఈ వ్యత్యాసాలన్నీ కూడా జ్ఞానోదయ మార్గ సాధనలో సాగే అతీంద్రియ, ఆధ్యాత్మిక ప్రయాణాలు.

స్వర్ణకమలం సంపూర్ణ చైతన్యానికి, జ్ఞానానికి చిహ్నం. ఈ పుష్పాలు వెదజల్లే ఆహ్లాదకరమైన పరిమళాలు వ్యక్తిగత చైతన్య సాధన మజిలీలో జ్ఞప్తికారులుగా పనిచేస్తాయి. ఉద్యానవనంలో **20** వేలకు పైగా పుష్పాలు, పుష్పజాతులు వివిధ ఆకారాలతో, రంగులతో, పరిమాణాలతో ముగ్ధ మనోహరంగా శోభాలంకృతమై ఉన్నాయి.

"మహేశ్వర" సమూహానికి చెందిన మారుతాలు ఆహ్లాదాన్ని గొల్పే పుష్పాలను, వాటి వర్ణాలను, పూలు ఉన్న కొమ్మలను, కొమ్మలు ఉన్న వృక్షాలను చూసి అనిర్వచనీయానందభరితమయ్యాయి. కైలాసం యొక్క శోభను వర్ణించడం అలవిగాకున్నది. కైలాసం ఓ ఉద్యానవనంలా పరిఢవిల్లుతున్నది. పచ్చని హాయి గొల్పే చెట్లు, చెవుల్లో మాధుర్యాన్ని నింపే కోకిల గానం, పుష్పాల నుంచి మకరందాన్ని సేకరిస్తున్న తుమ్మెద,

నెమళ్ల నాట్యం... ఆహా! హృదయం పులకించిపోతున్నది. అక్కడ ప్రకాశవంతమైన ప్రకృతి యొక్క వర్ణకాంతిని వర్ణించడానికి సాహితీ సంపద సరిపోవడం లేదు. మనస్సు పుష్పవనంలో జలకాలాడుతున్నట్టు ఉన్నది. భ్రమరం ఒక్కో పుష్పంపై వాలి వాటి స్వచ్ఛతను, సువాసనను, వికాసాన్ని పరిశీలించి, పరీక్షించి వాటిలో మిళితమైయున్న మకరందాన్ని సేకరించి చెట్టు కొమ్మలపైకి వస్తున్నది. మకరంద సేకరణ ప్రక్రియ ఇలాగే కొనసాగుతున్నది. విసుగనేది లేక తుమ్మెద మకరందాన్ని సేకరిస్తున్నది. ప్రకృతి అందాల్ని వర్ణింప ఎవరితరం.

"వృస్కపి" సమూహానికి చెందిన మారుతాలు ఆ సౌగంధికంలో సంచరిస్తూ మధురానుభూతికి లోనౌతున్నాయి. రంగురంగుల పక్షులకు, వృక్షాలకు,పొదలకు, లతలకు ఆ సౌగంధికం ఓ నెలవు. ఇంతటి సమ్మోహనాత్మకమైన, ఆహ్లాదకరమైన ప్రకృతిలో పిచ్చుకలు కూస్తున్నాయి, చకోర పక్షులు చంద్రుని ఆరాధిస్తూ ఆహారాన్ని స్వీకరిస్తున్నాయి. చక్రవాకము ఒక రకమైన బాతు. చటక పక్షులు మేఘం నుంచి రాలే చుక్కలను మాత్రమే తాగుతున్నాయి.

హంసలకు ఒక ప్రత్యేక లక్షణం ఉన్నది. అవి క్షీరాన్ని జలం నుంచి వేరు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఖంజన పక్షులు నిరంతరాయంగా సహృదయుల నేత్రాలను సూచిస్తుంటాయి. కూంజ ఓ జాతి కొంగ. కోకిల ప్రకృతి గాయని. క్రౌంచ మరోరకమైన కొంగ. కునాల్ అందమైన నేత్రాలు కలిగిన సుందర పక్షి. పాపిహ మరోరకం కోకిల జాతి. రామచిలుక ఓ పెంపుడు పక్షి. మయూరం మేఘారాధక పక్షి. సారపక్షి స్వచ్ఛమైన ప్రేమకు చిహ్నం. ఇవన్నీ కూడా మంచు పర్వత శ్రేణులపై సహజీవనం చేస్తున్నాయి. ఆ అందమైన పక్షులు వాటి మధురమైన కూతలతో, అమాయకమైన చూపులతో పరస్పరం ఆహ్వానించుకుంటున్నట్టు అనిపిస్తుంటుంది. మగపక్షులతో ఆడపక్షులు జంటగా ఉంటాయి. ఇంతేగాక, నెమళ్లు ఒక మారిచటా, ఒకమారచటా పురివిప్పి నాట్యం సల్పుతూ ప్రకృతిని మరింత శోభాయమానంగా చేస్తున్నాయి. ఆడనెమళు ్ళ మగనెమళ్ళను సమీపించి ప్రేమ కోసం తపిస్తున్నట్టు అమాయకంగా చూస్తున్నాయి. మగనెమళ్ళు కూడా స్వచ్ఛమైన ప్రేమకై ఆరాటపడుతున్నట్టు ఆడనెమళ్లకి పురివిప్పి వ్యక్తీకరిస్తున్నాయి. ఇక్కడ మృదువుగా వీస్తున్న శీతలవాయువు పుష్పాల యొక్క సుగంధాలను మోసుకెళ్తూ ప్రకృతిని మరింత రమణీయం, కమనీయం చేస్తున్నది.

పర్వత గుహలలో కోయిలల కుహుకుహు రావాలతో పాటు మృదువైన గాలి బయటకు చల్లగా వీస్తున్నది. పక్షుల మధురగాన తరంగాలను మోసుకెళ్తున్న వాయువు చెట్లను సైతం నాట్యమాడేలా చేస్తున్నది.

ఈ చల్లని గాలి సున్నితంగా స్పృశిస్తూ.. చల్లదనాన్ని మోస్తూ చందనం వంటి సువాసనలను వ్యాప్తి జేస్తూ.. తేలికగా వీస్తూ.. మైమరిపిస్తూ.. ఉత్సాహాన్ని గొల్పుతూ.. బడలిక నుంచి ఉపశమాన్నిస్తున్నది. ఈ పర్వతశ్రేణిపై ఆవాసముంటున్న పక్షులకు ఆమె జగజ్జనని అన్న విషయం విదితమే. ఆ పర్వత శ్రేణులు ఆమెను ఉమాదేవిగా ఆరాధిస్తుంటాయి. నానా జాతులకు చెందిన జంతువులకు, ఆ పర్వతం ఓ నెలవు. జంతువులు సైతం ఆ జగన్మాతను దుర్గాదేవిగా పూజిస్తున్నాయి. అనాస, సిందూరం, దేవదారు, టేకు, సాలతం, వెదురు, కలప, కలే లాంటి వృక్షాలు ఉన్న పర్వతారణ్యాలలో ఆ జంతువులు వైవిధ్యభరితంగా జీవిస్తున్నాయి. ఆ అరణ్యాలలో కృష్ణ భల్లూకాలు, క్రూర మహిషాలు, ఉష్ట్రాలు, బిడాలాలు, ఊసరవెల్లులు, మనుషులను పోలిన మర్కటాలు, కామధేనువులు, మకరాలు, కర్కాటకాలు, హిరణాలు, వర్ణమనోహర సీతాకోకచిలుకలు, శునకాలు, గార్దభాలు, గజాలు, నక్కలు,కప్పలు, మేషాలు, మూషికాలు, ఎద్దులు, ధృవ భల్లూకాలు, కుందేళ్లు, చుంచెలుకలు, సర్పాలు, సాలెపురుగులు, ఉడతలు, కచ్ఛపాలు మొదలైన జంతువులు జీవిస్తున్నాయి. వైవిధ్యానికి, సౌందర్యానికి శాశ్వత చిరునామాగా ఇవి నిలుస్తున్నాయి.

పిల్లగాలి ఆహ్లాద భరితంగా వీస్తున్నది. దాని సుతిమెత్తని తాకిడికి ఒళ్లు పరవశిస్తున్నది, పులకిస్తున్నది. గాలితో పాటు పసుపు, నీలి, బంతి వర్ణాల మెరుపులు మనస్సును హాయి గొల్పుతున్నాయి. దేవ,యక్ష, ముని కాంతలను శీతలవాయువు చిన్నగా తడుముతోంది. అద్భుతమైన, అలంకారయుతమైన, సువాసనాభరితమైన దుస్తులలో ప్రార్థనలు, తపస్సులు గావిస్తున్న ఈ కాంతల వైభవం ద్విగుణీకృతం అవుతున్నది. ఆ యువ సుందర కోమలాంగులు ఆ పరమశివుని అత్యంత భక్తిశ్రద్ధలతో, నిష్కళంక హృదయంతో సర్వకాల సర్వావస్థల యందు కొలుస్తుంటారు.

కైలాసంలో నిరంతరాయంగా ఉద్భవిస్తున్న రసాలు జంబు నది ఇరు తీరాలలో ఉన్న మట్టిని పచ్చికమయం చేస్తున్నదని ధీ, వృత్తి, ఉ సన, ఉర్న, నియుత, సర్పిస్, ఇల, అంబిక, ఐరావతి, సుధ మరియు దిక్ష సమూహాలకు చెందిన మారుతాలు ఉద్ఘోషిస్తున్నాయి. రసాలతో మిళితమైన మట్టి గాలిలో ఆరి, ఎండలో ఎండి అధిక మొత్తంలో బంగారాన్నిస్తుంది. కైలాసవాసులు ఆ బంగారాన్ని నానారకాల ఆభూషణాలు చేయించుకోడానికి ఉపయోగిస్తుంటారు. రమణీయమైన ప్రదేశంలో స్థిరపడిన వారు, వారి భార్యలను బంగారు కిరీటాలతో, మణివలయాలతో, కంఠహారాలతో, కటివలయాలతో అలంకరించి సంపన్న జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. సద్గుణ, సదాచార, సన్మార్గులు అత్యంత విలువైన ఆభరణాలు, ఆభూషణాలు, వజ్రాలు, బంగారంతో అలరారుతున్నారు. వీటన్నింటితో వారు మెరుస్తున్న మేఘాల మాదిరి ప్రకాశిస్తున్నారు.

పరిణయమాడిన జంటలు పరస్పరం విధేయతతో మసులుకొని పవిత్రతకు నిదర్శనంగా నిలుస్తున్నారు. వారు హుందాగా, నిష్కళంకంగా, ఆర్భాటరహితంగా జీవించడానికే ఆసక్తి చూపుతారు. వారు వారి వైవాహిక సంభోగాత్మక జీవితాలలో శ్రేష్ఠమైన ఆనందాన్ని ఆస్వాదిస్తూ తమకు ప్రేమానురాగాలను వరంగా ఇచ్చిన పార్వతీదేవికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. వారు నిజమైన ప్రేమ గురించి గర్వంగా మాట్లాడుతుంటారు. ప్రేమ అనేది పరస్పర విశ్వాసం, విధేయతతో కూడినదని సూత్రీకరిస్తుంటారు. వారు నందీశ్వర రచిత "కామసూత్ర" గ్రంథంలోని సూచనలకనుగుణంగా వ్యవహరిస్తుంటారు. వాంఛ, కామము, తృష్ణ వంటి భావాలు జంతువులు సైతం కలిగి ఉంటాయని, ఇటువంటి భావాలు విశ్వజనీనమైనవని వారికి తెలుసు. స్త్రీ పురుషులు భార్యాభర్తలుగా తమ జీవితాలలో ఉమ్మడిగా పాల్గొనే లైంగిక క్రియ-"సంభోగం". కామము యొక్క విశిష్టతను వారు అర్థం చేసుకున్నారు. దేవ, యక్ష, గంధర్వ, విద్యాధర, కిన్నెర, కింపురుషులను పరిణయమాడిన స్త్రీలు శీలవంతులు,పవిత్రులు. అక్రమ సంభోగ

చర్యకు వారు అతీతులు. వారి సంభోగం లైంగికానందం కోసమో, శారీరక తృప్తి కోసమో, ఉద్రేరణ కోసమో కాదు. పంచ జ్ఞానేంద్రియాల సాక్షిగా మనస్సు, ఆత్మ సహకరించగా కొత్త జీవికి జన్మనివ్వడానికి వారు ఈ సంభోగ యజ్ఞంలో నిమగ్నమవుతుంటారు. వారు తలపెట్టే ప్రతీ ఒక్క క్రియకు ముందు ఆ పరమశివుని జపిస్తారు. పార్వతీదేవిని భక్తి శ్రద్దలతో ఆరాధిస్తారు. ఆమెను అంకితభావంతో ప్రేమకు చిహ్నంగా కొలుస్తారు. వీరంతా మంచు పర్వత శ్రేణులలో ఆవాసముంటారు. కళలు, భూమి, బంగారం, పశుసంపద, ద్రవ్యసంపద, స్నేహితులను పొందడానికి వారు అర్థశాస్త్రాన్ని సాధన చేస్తుంటారు.

యక్షుల యొక్క ధర్మపరాయణ సహధర్మచారిణులు జగన్మాత వద్ద చెలికత్తెలుగా ఆమెను సేవించే భాగ్యం పొంది ఉన్నారు. అరుణోద నదీ జలాన్ని వారు పిబనం చేస్తుంటారు. ఓంకార నాదం చేత పవిత్రలవుతూ ఉంటారు. నదీజలం, ఓంకార నాదం వారి శరీరాల నుంచి సుగంధ పరిమళాలను మోసుకెళ్తుంది. ఈ రకంగా ఆ శీతలవాయువు సుంగధ పరిమాళాలను **2500** మైళ్ల మేర వ్యాప్తి చేస్తుంటుంది. అలాగే, జంబు వృక్షం యొక్క ఫలాలు ఏనుగు పరిమాణంలో ఉంటాయి. ఆ ఫలాలు చిన్న చిన్న గింజలు, పిప్పితో ఉంటాయి. ఆ ఫలాలు వృక్షం నుంచి రాలి క్రింద పడి, ముక్కలుగా పగిలి, అక్కడి నేల అంతా విస్తరిస్తుంటాయి. ఆ ఫలాల నుంచి విడుదల అయ్యే రసం జంబునది అయ్యింది. ఆ నది మేరు-మందర శిఖరాల నుంచి ఐరావత పర్వతం దక్షిణ దిశకు **40**వేల మైళ్లు ప్రవహిస్తుంటుంది.

కైలాస నిర్వహణలో "శంభు" సమూహానికి చెందిన మారుతాలు మహదానందంగా ఉన్నాయి. అద్భుతమైన రహదారులు, జలమార్గాలు, నిరంతరాయంగా పారే సెలయేళ్లు, గంధపు చెక్క వారధులతో కూడిన సరస్సులు.... ఓంకార నాదం ప్రతిధ్వనిస్తుండగా వర్ణభరిత శోభాలంకృతమైన పద్మాలతో నిండి ఉన్నాయి. కైలాస పర్వతశ్రేణి వైవిధ్యభరితమైన విలువైన ఆభరణాలతో, వృక్షాలతో, లతలతో, పొదలతో, జింక జాతులతో, గుహలతో నిండి ఉన్నది. పర్వత శిఖరాలపై ప్రవహించే స్వచ్ఛమైన జలపాతాలలో గుప్తజీవులు వారి ప్రియమైన సహధర్మచారిణులతో జలక్రీడలాడుతుంటారు.

నెమళ్ల నాట్యం, తుమ్మెదల ఝుంకారం, కోయిలల గానం, పక్షుల కూతలతో కైలాసం మార్మోగుతున్నది. అక్కడ సంచరించే గజాలను స్నానమాచరించడానికి రమ్మని జలపాతాలు, విస్తరించి ఉన్న వృక్షాలు సాదరంగా ఆహ్వానిస్తుంటాయి.

"హవన" సమూహానికి చెందిన మారుతాలు కైలాస పర్వతం వద్ద తీసుకునే జాగ్రత్తలు సృష్టిని సంభ్రమానికి గురి చేస్తుంటాయి. ఆ పరమాద్భుతమైన పర్వత శ్రేణి దక్షిణ సరిహద్దులు ఖడ్గం యొక్క వంపులా విస్తరించి ఉంటాయి. ఆ పర్వత పీఠభూమి అసమాన చతుర్భుజి ఆకారంలో మంచుతో కప్పబడి ఉంటుంది. ఈ ఐరావత పర్వత శ్రేణి వింటినారిలా ఉత్తరాన విస్తరించి ఉన్నది. ఐరావతంలో సుమేరు పర్వతం ఉన్నది. ఈ సుమేరు పర్వతం బంగారంతో నిర్మించబడి కమలం యొక్క బాహ్యాపొరలా ఉన్నది. దీని ఎత్తు **6** లక్షల **25** వేల మైళ్లు, వెడల్పు **20** వేల మైళ్లు, విస్తీర్ణం లక్ష మైళ్లు. కైలాసంలో పడమర దిక్కున మాల్యవన్, గంధమదన అనే రెండు పెద్ద పర్వతాలు, దక్షిణాన నీల, శ్వేత, శృంగవన్ అనే మూడు గొప్ప పర్వతాలు ఉన్నాయి. కైలాసం నుండి ఆవిర్భవించే నాలుగు నదులు నలుదిక్కులా ప్రవహించి ఈ ప్రపంచాన్ని నాలుగు భాగాలుగా విభజించాయి.

ఆ నదులు మూడు పర్వత శ్రేణుల యొక్క సరిహద్దులకు సూచికలుగా ఉన్నాయి. రమ్యక, హిరమక, కురు అనేవి మూడు శ్రేణులు. నాలుగు నదులు ఈ శ్రేణులను ఒకదాని నుంచి మరొక దానిని వేరు చేస్తాయి, ఇవి తూర్పు, పడమరన క్షీరసాగర తీరం వరకు విస్తరించి ఉన్నాయి. దక్షిణం నుంచి ఉత్తరం దిశకు వెళ్తుండగా ప్రతి ఒక్క పర్వతం ఒడ్డు-పొడవు సమానంగా ఉన్నాయి. అలాగే తూర్పు నుండి పడమరకు విస్తరించి ఉన్న ఐరావత పర్వతం దక్షిణాన మూడు గొప్ప పర్వతాలు ఉన్నాయి. ఉత్తరం నుండి దక్షిణం వైపుగా ఉండే ఈ పర్వతాలు నిషధ, హేమకూట, హిమవతం. ఈ మూడు పర్వతాలు భాగవన్ విష్ణువర్ష, కింపురుష, భరత వర్ష అనే మూడు శ్రేణుల సరిహద్దులను తెల్పుతున్నాయి.

అలాగే ఐరావతం పడమర, తూర్పు దిశలలో మాల్యావాణ, గంధమదన అనే రెండు పర్వతములు ఉన్నాయి. సమానమైన ఎత్తు కలిగిన ఈ పర్వతాలు ఉత్తరాన నిల పర్వతమంత, దక్షిణాన నిషద పర్వతమంత విస్తరించి ఉన్నాయి. ఇవి ఐరావత పర్వతం యొక్క సరిహద్దులకు సూచికగా ఉన్నాయి. సుమేరు పర్వతం తూర్పు దిశన జఠర, దేవచ్యుత అనే రెండు పర్వతాలున్నాయి. ఈ రెండు పర్వతాలు ఉత్తర దిశకు, దక్షిణ దిశకు **1,12,500** మైళ్ల వైశాల్యంలో విస్తరించి ఉన్నాయి. అలాగే సుమేరు పర్వతం పడమటి భాగాన పావన, పరియాత్ర అనే రెండు పర్వతాలు ఉన్నాయి. ఇవి కూడా ఉత్తర, దక్షిణ దిశలలో సమాన వైశాల్యంలో విస్తరించి ఉన్నాయి, సుమేరు పర్వతం యొక్క దక్షిణ భాగాన కైలాష్, కరవీర అనే రెండు పర్వతాలు ఉన్నాయి. ఈ రెండు పర్వతాలు కూడా తూర్పు, పడమర దిశలలో **1,12,500** మైళ్లు విస్తరించి ఉన్నాయి. ఉత్తర భాగాన తూర్పు పడమర దిశలలో సమాన విస్తీర్ణంలో త్రిశృంగ, మకర అనే రెండు పర్వతాలు ఉన్నాయి. ఈ పర్వతాల ఒడ్డూ- పొడవూ కూడా **1,12,500** మైళ్లు . ఈ అష్ట పర్వతాలు స్వర్ణ వర్ణంలో అగ్నిలా జాజ్జ్వల్యమానంగా ప్రకాశిస్తున్న సుమేరు పర్వతాన్ని చుట్టుముట్టి ఉన్నాయి. కైలాష్ యొక్క తూర్పు భాగాన మహాద్భుత క్షీరసాగరం ఉన్నది.

మేరు పర్వత శిఖరం నట్టనడుమ సృష్టికర్తయైన బ్రహ్మదేవుని లోకము ఉన్నది. ఈ లోకములో చతుర్దిశలు వందమైళ్లు వ్యాపించి ఉన్నాయి. ఈ లోకము యావత్తు బంగారంతో నిర్మితమై "శతకౌంభి"గా ఖ్యాతిగాంచినది. బ్రహ్మపురి చుట్టూ అష్టదిక్పాలకుల ఆవాసాలున్నాయి. ఈ ఆవాసాలు బ్రహ్మపురిని తలపిస్తాయి కానీ పరిమాణంలో **1/4** వంతు మాత్రమే ఉంటాయి. గాలి వీస్తున్న వేగం పుష్పాలను నేలరాలుస్తున్నది. కొన్ని పుష్పాలు ఇదివరకే రాలి ఉన్నాయి. మరికొన్ని రాలడానికి సిద్ధంగా ఉన్నాయి, ఇంకొన్ని చెట్ల కొమ్మలకు స్థిరంగా ఉన్నాయి. ఇలా పుష్పాలతో గాలి ఆ పరిసరాలంతటా క్రీడలాడుతున్నది. బలంగా గాలి వీయడంతో చెట్ల కొమ్మలు కదిలి అక్కడున్న తేనెటీగలను చెదరగొడుతున్నాయి. అవి

చెదిరిపోతూ ఝుంకార నాదం చేస్తున్నాయి.

పక్షుల కిలకిలలతో నిండిన పరిసరాలను "ఈశ్వర" సమూహానికి చెందిన మారుతాలు ఉత్తేజితం చేస్తున్నాయి. జంతువులు ఆడుతున్నాయి. పుష్పాలు వాటి నిండు మోములను సూర్యుని వైపు తిప్పుతున్నాయి. గాలి అనేక దిశలలో వీస్తున్నది. చందనపు ఉద్యానవనంలోని పూల పరిమాళాలు ఆ పరిసరాల్లో వ్యాపిస్తున్నాయి. ఊహాకందని దట్టమైన మంచుతో కప్పిన అరుదైన చిత్రంలా ఉన్నది ఆ ప్రదేశం.

కాపాలి, పింగళ, భీమ, విరూపాక్ష, విలోహిత, అజేష, శాసన, శస్త, శంభు, చండ మరియు ధృవ సమూహాలకు చెందిన మారుతాలు అపూర్వమైన భక్తి శ్రద్ధలతో జగన్మాత పార్వతీదేవిని మనసారా పూజిస్తాయి. అక్కడి పరిసరాలను అవి ఉత్తేజితం చేస్తున్నాయి. ఈ మారుతాలు సర్వోన్నతమైన ఆనందంతో, ఉల్లాసంతో, ఉత్సాహంతో అజ్ఞానము, కపటము, ద్వేషము, వ్యధ వంటి ప్రతికూల భావాలు లేకుండా జీవితాలను పరమోత్కృష్టంగా గడుపుతున్నాయి. ఆకలి, దాహం, అత్యుష్ణం, అతిశీతలం, బాధ, వ్యధ, అలసట, కష్టం, కన్నీరు, భయము, పిరికితనము, పశ్చాత్తాపము, వికారం, వెగటు, అశుభం వంటి అధమ భావాలు కైలాస పర్వతంలో మచ్చుకు కూడా కానరావు. దేవతా పాకశాల యొక్క అవసరాలను పరమ పవిత్రమైన కామధేనువుతో పాటు కల్పతరువు నెరవేరుస్తున్నది. అందమైన, ఆకర్షణీయమైన వృక్షాలు, ఫలాలు, పుష్పాలు, పత్రాలతో అలరారుతున్న సౌగంధిక అరణ్యా మార్గాన పయనిస్తూ ఇవన్నీ యక్షాధిపతి సన్నిధికి చేరుకున్నాయి. అవి పక్షుల యొక్క అందాలను వాటి మధురమైన కూతలను, తుమ్మెద ఝుంకార నాదాలను, హంసలతో, అమూల్యమైన కమలాలతో ఉన్న సరస్సుల సౌందర్యాలను అక్కడ పరమోత్సాహంగా వీక్షించాయి.

చందన వృక్షాలు పిల్లగాలి ద్వారా వెదజల్లే సుగంధ పరిమాళాలు అక్కడి క్రూర ఏనుగులను సైతం నిలువరించడమే కాకుండా సత్పురాయణుల సహధర్మచారిణుల మనస్సులను కవ్విస్తోంది. దేవతలచే స్నానమాచరించబడే ఘట్టాలలోని సోపానాలు వజ్రాల బోలు పద్మాలతో నిండి ఉన్నాయి. అక్కడికి కొంచెం దూరంలోనే పెద్ద మర్రివృక్షం ఉన్నది. వేల అడుగుల ఎత్తున ఆ వృక్షము పర్వతము యొక్క **1/4** భాగంలో కొమ్మలను విస్తరించి చల్లటి నీడనిస్తోంది.

కైలాస పర్వతము సాలత, మాల, తిలక, హింతాల, వకుళ, అశోక, చందన, దేవదారు, నారికేళ, ఆమ్ర, దాడిమ, అనాస, పూగ, పున్నాగ, చంపకాది వృక్షములను కలిగి ఉన్నది. జీవంతో కూడిన జలము మంచు నుండి కరిగి పర్వతాలు, నదులు, కొలనులు, సరస్సులకు ప్రవహిస్తున్నది. నదుల యొక్క చల్లటి నీరు, నీటితో నిండిన బావులు, ప్రవహిస్తున్న నీరు, నీటి కలువలతో, నీలికమలాలతో, హంసలతో, బాతులతో నిండి ఉన్న సరస్సులు - ఇవన్నీ జగదీశ్వరిని "హైమావతి"గా ప్రార్థించి వాటి శక్తి కొలదీ ప్రవహిస్తున్నాయి.

కైలాసంలోని అరణ్యం ఆద్యంతం ఇసుక తీరాలతో కూడి సువాసనలు వెదజల్లే కమలాలతో కప్పబడిన సరస్సులతో నిండి ఉన్నది. పక్షుల కుహుకుహు రాగాలతో, జింకలు, మేకలు, పిల్లులు, భల్లూకాలు, మంచు చిరుతలు, నీలి మేషాలు, అడవి దున్నలు, పులులు, ఎగిరే ఉడతలు, మహిషాలతో నవనవోన్మేషంగా ఉన్నది కైలాసం.

విలువైన వజ్రాలు పొదిగిన బంగారు ఆభరణాలు, ఆభూషణాలతో అలంకృతమైన సదాచార సత్పురాయణుల భార్యలు నివాసముంటున్న స్వర్గధామాల్లాంటి సౌధాలు వారిని మెరిసే మేఘాల్లా కనిపించేటట్టు చేస్తున్నాయి. అనేక రకాల పక్షులు, చెట్లు, పొదలు, లతలపై వాలి చెవికింపైన కూతలు వేస్తున్నాయి. ఆ పర్వత శ్రేణిలో ఉంటున్న పక్షులకు ఆమె జగదేకమాత అన్న విషయం అవగతమే. ఆ జగన్మాత పద్మం వంటి పాదాల ధూళి తాకి ప్రవహిస్తోన్న మరో రెండు నదులు- నంద, అలకనంద. సౌందర్యానికి నిదర్శనంగా ఈ నదులు పార్వతీదేవి సన్నిధికి ఆమె పాదాల వద్దకు ప్రవహిస్తున్నాయి.

కైలాస పర్వతం భూమిపై కూడా ఉన్నది. ఇది చీమ నుండి ఏనుగు పరిమాణంలో ఉంటుంది. అయినా ఈ రెండూ ఒకే లక్షణం కలిగి ఉంటాయి. భూమిపై సంచరించే ఏ జంతువుకూ లేని పెద్ద మెదడు ఏనుగుకు ఉన్నది. చీమ మెదడుతో పోలిస్తే ఏనుగు మెదడు వెయ్యి రెట్లు పెద్దది. కానీ ఈ భూమిపై ఏ ప్రాణికీ లేనంతగా... ఉన్న శరీర పరిమాణంలో అతి పెద్ద మెదడు కలిగింది చీమ మాత్రమే. ఇదే విధంగా సదాశివలోకంలో ఉన్న కైలాసం, పృథ్వీ మండలంలో ఉన్న కైలాసం ఇటువంటి సామీప్యతే కలిగి ఉన్నాయి.

మానవ శరీరంలో సహస్రార చక్రంలో కైలాస పర్వతం ఉన్నది. ఇది నిరాకార మైనది. రూపరహితమైనది. దీనిని కొలవడం సాధ్యం కాదు. అవ్యక్త గోచరమైన అంతరంగ చైతన్య స్వరూపుడు, దివ్యపురుషుడైన పరమ శివుడు మానవ మస్తిష్కంలో ఆలోచనలను, ఉద్వేగాలను, చిత్తభ్రమలను నియంత్రిస్తుంటాడు. మనిషి యొక్క దైనందిన చర్యలను, ప్రతిచర్యలను నిర్దేశిస్తుంటాడు. అంతరంగాన పరమశివుని గుప్త అస్థిత్వం సంపూర్ణంగా మనిషి యొక్క బాహ్య అస్థిత్వాన్ని కాపాడుతుంది. అంతరంగాన పరమశివుని అస్థిత్వం ప్రేమ, కరుణలకు చిహ్నం. కులాలకు, మతాలకు, జాతులకు అతీతంగా ఈ అస్తిత్వం మనుషులకు ఐకమత్యం, సుహృద్భావం, సోదర భావం, జాలి, దయ, ఆత్మోన్నతి వంటి సద్గుణాలు కలిగి ఉండాలని సందేశాన్నిస్తుంది.

సూర్యకిరణం భూమికి చేరడానికి 8.3 నిమషాలు పడుతుంది. అలాగే పర్వత శ్రేణుల ప్రతి అణువూ పరీక్షించి, పరిశీలించి, శక్తివంతం చేసి పార్వతీదేవిని చేరుకోడానికి మారుతాలకు కుడా ఇంతే సమయం పడుతుంది. జగన్మాత పార్వతీదేవి కఠోర తపస్సులో ఉండగా ఆమె శరీరం కాంతితో దేదీప్యమానంగా వెలిగిపోతున్నది మారుతాలు వీక్షించాయి. ఆ కాంతి యొక్క శోభ ఆమెను మరింత ప్రకాశవంతం, శక్తివంతం చేస్తూ ఉండగా విస్మయానికి గురిచేసే గొప్ప వింత ఆవిష్కృతమైనది. కాంతి శోభకు అడ్డుగా నీలలోహిత వర్ణం వచ్చి ఓ వలయంగా మారి, ఏకాదశ స్త్రీ

శక్తులలోకి ప్రవేశించి, రుద్రులతో పాటు ఆమె చుట్టూ ఉన్న కాంతి మండలంలో ప్రసరిస్తున్నది. ధీదేవి, ధృతిదేవి, రసలదేవి, ఉమాదేవి, నీయుత్‌దేవి, సర్పిదేవి, ఈలాదేవి, అంబికా దేవి, ఐరావతిదేవి, సుధాదేవి, దీక్షాదేవి అను అవతారాలు ఏకదశ స్త్రీ శక్తి రూపాలు. మాంత్రికుడు తన మనోశక్తితో సృష్టించినట్టు ఈ శక్తి రూపాలు తమ నుండి విడుదల అయ్యే కాంతిని, శక్తిని దిగువకు మళ్లిస్తుంటాయి.

మహాదేవ, శివ, మహారుద్ర, శంకర, నీలలోహిత, ఈశానరుద్ర, విజయరుద్ర, భీమరుద్ర, దేవదేవ, భవోద్భవ, ఆధ్యాత్మిక శ్రీ రుద్ర అను అవతరాలు రుద్రుని ఏకాదశ రుపాలు. ఇలా ఏకాదశ పురుష శక్తి రూపాలు ఉన్నాయి. నీటి ఊట నుండి ఊర్ధ్వముఖంగా (గురుత్వానికి విముఖంగా) ప్రవహించి తిరిగి నేలపై పడుతున్న నీటి మాదిరి ఈ ఏకాదశ శక్తి రూపాలు కూడా కాంతి వలయంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.మారుతాల ఉగ్ర శక్తికి శాంతిని చేకూరుస్తుంది కావున వాటికి కాంతివలయం ఓ ఉపశమనం. జగత్ స్వరూపిణి అయిన ఆదిశక్తి దైవిక రూపాలను అవి స్పష్టంగా తిలకిస్తున్నాయి. సూర్యచంద్రులు ఆమె నేత్రాల నుంచి ఉద్భవించారు, నక్షత్రాలు ఆమె చుట్టూ ఉన్న కాంతి వలయాల నుంచి కాంతిని స్వీకరించి బహుగుణీకృతమైన ప్రకాశంతో మిణుకుమిణుకుమంటున్నాయి. నిష్కల్మషమైన  ఆమె చిరునవ్వు పర్వతాలను సృష్టించింది. కన్నీటి ధారలు మహాసముద్రంలోకి ప్రవహిస్తున్నాయి. ఆమె ఆనందం "పగలు"అయ్యింది, కరుణ "రేయి" అయ్యింది. ఆమె భూమిపై సుందరమైన ప్రకృతిని నిర్మించింది. జీవమున్న ప్రతీదీ భూమ్యాకాశాలపై సంచరించేటట్టు సృష్టించింది. దైవం పట్ల, దైవారాధకుల పట్ల, కాంతి పట్ల, మనుషుల పట్ల, వృక్షాల పట్ల, పక్షుల పట్ల, చేపలు, నదులు, సెలయేళ్లు, సరస్సులు, కొలనుల పట్ల ప్రేమ ఇక్కడ అనంతమైనది. ఆమే జీవం పరిణామ క్రమమును, పూర్ణత్వమును తదనుగుణంగా "పుట్టుక"ను ఆమె తనలో జీవంగా ఉనికిలోకి తెచ్చింది. ఇది ఆమె తన స్వప్రకాశం ద్వారా చేయగలిగింది.



F4 http://en.wikipedia.org/wiki/Adi_Parashakti#mediaviewer/File:Adi_Shakti,_the_Supreme_Spirit_without_attributes.jpg

మారుతాల ఉగ్ర శక్తికి శాంతిని చేకూరుస్తుంది కావున వాటికి కాంతివలయం ఓ ఉపశమనం. జగత్ స్వరూపిణి అయిన ఆదిశక్తి దైవిక రూపాలను అవి స్పష్టంగా తిలకిస్తున్నాయి. సూర్యచంద్రులు ఆమె నేత్రాల నుంచి ఉద్భవించారు, నక్షత్రాలు ఆమె చుట్టూ ఉన్న కాంతి వలయాల నుంచి కాంతిని స్వీకరించి బహుగుణీకృతమైన ప్రకాశంతో మిణుకుమిణుకుమంటున్నాయి. నిష్కల్మషమైన ఆమె చిరునవ్వు పర్వతాలను సృష్టించింది. కన్నీటి ధారలు మహాసముద్రంలోకి ప్రవహిస్తున్నాయి. ఆమె ఆనందం "పగలు"అయ్యింది, కరుణ "రేయి" అయ్యింది. ఆమె భూమిపై సుందరమైన ప్రకృతిని నిర్మించింది. జీవమున్న ప్రతీదీ భూమ్యాకాశాలపై సంచరించేటట్టు సృష్టించింది. దైవం పట్ల, దైవారాధకుల పట్ల, కాంతి పట్ల, మనుషుల పట్ల, వృక్షాల పట్ల, పక్షుల పట్ల, చేపలు, నదులు, సెలయేళ్లు, సరస్సులు, కొలనుల పట్ల ప్రేమ ఇక్కడ అనంతమైనది. ఆమే జీవం పరిణామ క్రమమును, పూర్ణత్వమును తదనుగుణంగా "పుట్టుక"ను ఆమె తనలో జీవంగా ఉనికిలోకి తెచ్చింది. ఇది ఆమె తన స్వప్రకాశం ద్వారా చేయగలిగింది.

ఆ విశ్వమాతే ఈ జగత్తు. ఆమె జగత్స్వరూపిణి. ఆమెలోనే నక్షత్ర మండలాలు, గ్రహాలు ఇమిడి ఉన్నాయి. సత్యలోకము ఆమె నుదుటన, తపోలోకము భృకుటిన, జ్ఞానలోకము కంఠాన, మహర్లోకము హృదయాన, స్వర్గలోకము నాభియందు, భువర్లోకము జననాంగాల వద్ద, భూమండలము పాదాల వద్ద, అతల లోకము మడమల యందు, వితల లోకము నఖల యందు, సుతల లోకము మడమ దిగువ భాగాన, తలాతల లోకము కటి భాగాన, రసాతల లోకము మోకాళ్లయందు, మహాతల లోకము ఊరువుల యందు, పాతాళలోకము గుదమున ఉన్నాయి. ఈ సప్త ఊర్ధ్వలోకాలు, అధోలోకాలే కాకుండా బ్రహ్మాకాశం, చిదాకాశం, సత్యాకాశం, ఆత్మాకాశం, బ్రహ్మానందాకాశం, మహతాకాశం, ధృవతార మండలం, సప్తర్షి మండలం, ఘటికాశాలు కూడా ఉన్నాయి. అగ్ని భగవానుడు వాక్కు రూపములో నోటిలో, వాయు భగవానుడు నాసికా రంధ్రాల యందు ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసలుగా, సూర్యభగవానుడు వేడి మరియు వెలుతురుగా చూపు రూపంలో కంటిలో కొలువై ఉన్నారు.

ఆ జగన్మాత, ఆదిశక్తి అసామాన్యమైన సౌందర్యరాశి పార్వతిగా మానవ రూపంలో జన్మించింది. దేవదేవి లలితగా ప్రకృతి యొక్క సుందర రూపంగా భాసిల్లుతున్నది. ఆకర్షణీయమైన దివ్యత్వం ఆమెది. కౌటుంబిక ఐకమత్యానికి, నిస్వార్థ ప్రేమకు ఆదర్శమూర్తి ఆమె. ఈ యావత్ జగత్తు జనని దివ్య శక్తికి నిలువెత్తు రూపం. అగ్ని, వాయు, జలం యొక్క చలన శక్తి ఆమె. అనేక మహిమాన్విత శక్తి రూపాలలో ఆమె సర్వస్వం, సమస్తం. ఈ శక్తి అవ్యక్తం, అగోచరం. కానీ జనహృదయరంజకం, ఆసక్తిదాయకం, ముగ్ధ మనోహరం. ఆ శక్తే స్త్రీ శక్తి. విశ్వానికి మూలశక్తి. సమస్త జగానికి ఆధారశక్తి. ఆమె ఓ చలన శక్తి. నైపుణ్యము, బలము, జ్ఞానము, విజ్ఞానము, తెలివి, బుద్ధి మొదలైనవి ప్రసాదించడంతో పాటు ఆమె విశ్వాన్ని తన ఉనికితో నింపుతుంది. చంపక, అశోక, పున్నాగ పుష్పాలు వెదజల్లే పరిమళాలతో కూడిన నల్లని, మెత్తని, పొడగాటి ఉంగరముల వంటి కురులు గలది పార్వతి. ఆమె లలాటంపై కస్తూరీ తిలకం ఉన్నది. ఆమె కనురెప్పలు మన్మథుని గృహద్వారాల్లా ఉన్నాయి. ఆమె నేత్రాలు ఆమె ముఖమనే సరస్సులో మీనాలు ఆడుకుంటున్నట్లు ఉన్నాయి. నక్షత్రాల కన్నా ఎన్నో రెట్లు అధిక మెరుపులతో ప్రజ్వరిల్లే వజ్రాలు పొదిగిన ముక్కుపుడకను ధరించి ఉన్నది ఆ శాంకరీ. ఆమె చెక్కిళ్లు కమల వర్ణంతో కూడిన పద్మరాగమణి దర్పంలా ఉన్నాయి. ఆమె పళ్ల వరస దానిమ్మ విత్తుల్లా ఉన్నాయి. అందమైన వజ్రాలతో పొదిగిన ఆమె చెవిదిద్దులు సూర్య చంద్రుల కన్నా అప్రతిహతమైన ప్రభలు ఒలికిస్తున్నాయి. వీణానాదం కన్నా మధురంగా ఉన్నది మహాదేవి వాక్కు. ఆమె అందమైన చిరునవ్వుకు ఆ విశ్వజనకుడు పరమేశ్వరుడు సైతం సమ్మోహితుడై చూపు మరల్చుకోలేకపోయాడు. ఆమె ప్రకాశవంతమైన మంగళ సూత్రాన్ని మెడలో ధరించింది. పరమశివుని అమూల్యమైన ప్రేమానురాగాలను కౌగలిగిన వక్షోజాలు కలది. మూడు అందమైన మడతలతో విశాలమైన ఉదరం కలిగి ఉన్నది. ఎర్రని గంటలతో ఉన్న అరుణ వర్ణ పట్టు చీరను ధరించి ఉన్నది. విలువైన రత్నాలతో కిరీటం లాంటి మోకాళ్ళు కలిగి ఉన్నది. పొడుగాటి కాళ్ళు కలిగి ఉన్నది. ఆమె పాదాల ఊర్ధ్వ భాగం తాబేలు పైఅర్థగోళాన్ని పోలి ఉన్నది. ఇంకా భక్తుల మదిలో నుంచి బాధలను, వ్యధలను తొలగించే రత్నాలతో కూడిన జ్యోతులను పోలి ఉన్నాయి ఆమె పాదాలు. ఆమె శరీరం స్వర్ణారుణ వర్ణంలో ప్రకాశమానంగా ఉన్నది. వేడి సోకగానే మైనపు ముద్ద కరిగిపోయినట్టు ఆమెను చూడగానే పరమశివుని పాషాణ హృదయం ఆప్యాయతానురాగాలతో కరిగిపోయింది. మహాసముద్రం తన్మయత్వంలో పూర్ణచంద్రున్ని చూసినట్టు ఆమె ప్రేమానురాగాలు పరమేశ్వరునిలో ప్రవేశిస్తున్నాయి.

మానుష రూపాన ఆమె పుట్టుకలో ఓ మర్మం ఉన్నది. దైవిక జ్యోతులను వెలిగించడం వలన విజ్ఞానం యొక్క అంతర్ముఖ శక్తులు ప్రకటితమవుతాయి. ఈ శక్తులను నిష్కళంక కాంతిభరిత నేత్రాలతో మాత్రమే వీక్షించవచ్చు. నిజమైన వ్యక్తిత్వం యొక్క లక్షణాలను చాటి చెప్పేందుకే ఆమె మానవ రూపం ధరించింది. ఆమె జీవితం యావత్తు బోధనలతో కూడి ఉన్నది. మెరుస్తున్న వజ్రాలతో విశాలమైన ధర్మ మార్గాన్ని పరిచింది ఆమె. ఆమె ఏర్పరిచిన మార్గం నీతి, నిజాయితీ, ముక్కుసూటితనం, నిష్కల్మషత్వం, నిష్కపటం, మానసిక మరియు శారీరక స్వచ్ఛత, మనోవాక్కర్మల యందు స్పష్టత, సర్వస్థాయిల్లో స్వయం సంయమనకారిగా ఉన్నది.

కైలాసము ఆమె ఆవాసము. వైవిధ్య పూరిత విషయాలపై ప్రశ్నించి జగన్మాతయైన పార్వతి ఈ సృష్టి పట్ల పరమేశ్వరుని బాధ్యతను గుర్తుచేసింది. కొన్ని యుగాల తపోఫలితంగా ఆర్జించిన వేదాలను, తాంత్రిక రహస్యాలను పరమేశ్వరుడు బహిర్గతమొనర్చాడు. ఆమె సౌందర్యానికి పరవశుడై పరమశివుడు లలిత కళలు, నాట్యం, నాటక కళల యొక్క అధిపతి అయ్యాడు. జగన్మాతతో తన ఉపస్థితిని కళ్ళారా చూడగోర ముచ్చట పడిన దేవ, యక్ష, గంధర్వ, విద్యాధర, కిన్నెర, కింపురుషులను అలరించడానికి, ఆనంద పరవశులను గావించడానికి పరమేశ్వరుడు నటరాజు అయ్యాడు. నాట్యం ఒనర్చాడు.

ఓ పెద్ద పూర్ణాకార ఇసుక దిన్నె నుంచి ఆవిర్భవించి, కమలములు మరియు మంచుచే కప్పబడిన శిఖరాల యొక్క సువిశాల పర్వత శ్రేణులు అద్భుతంగా ఉన్నాయి.

అంత:శక్తి యొక్క సామార్థ్యాన్ని అనుభూతి చెందడానికి ఆకర్షణీయమైన కైలాస నమూనాను ఈ సువిశాల విశ్వంలో ప్రతీ భూమండలంపై మంచు పర్వతాల మీద అంతే అమూల్యమైన ప్రకృతి సంపదతో నిర్మింప సృష్టికర్తయైన బ్రహ్మ సంకల్పించాడు.

మంచు బిందువులు నేలమీద పడుతున్నట్టు పూరేకులు కూడా నేలరాలి చిన్న చిన్న శబ్దాలు చేస్తుండటం ఆమె తదేకంగా గమనిస్తోంది. అలా పడుతూ ఆ పూరేకులు ఆనందిస్తున్నాయి. నేలను కప్పుతున్నప్పుడు వాటిలో ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ కానవస్తోంది.

అందమైన వదనంతో, ఎర్రటి ముక్కుతో, జారుడు శరీరంతో అప్పుడే అండంలో నుంచి ఈ సువిశాల ప్రపంచంలోకి అడుగిడుతున్న తమ చిన్ని సంతతిని వీక్షిస్తూ చటక పక్షులు వాటిని ముక్కుతో ముద్దాడడం ఆ పార్వతీ దేవి ఆసక్తికరంగా తిలకిస్తున్నది. ఆ చటక పక్షులు తమ క్షుద్బాధను సైతం పరిగణించపక తమ సంతతికి ఆహారాన్ని సమకూరుస్తున్నాయి. ఆ జంట పక్షులు తమ సంతతి యొక్క మృదువైన శరీరాలను ముక్కుతో ముద్దుగా, లలిత మనోహరంగా నిమురుతూ ఉత్కృష్టమైన, సర్వోన్నతమైన అనుభూతిని తనివితీరా ఆస్వాదిస్తున్నాయి. ఆహా! ఏమి వింత ! తాము కన్న సంతతిపై పక్షులకే ఇంతటి కౌటుంబిక మమకారం, వాత్సల్యం ఉంటే, సంతానం నుంచి సేవలు అందుకోవాలనే తపన, కుతూహలం కలిగిన మనుషులకు ఎంతటి మమకారం, వాత్సల్యం ఉంటాయి? ఈ ప్రపంచంలో జననీ, జనకులు తాము జన్మనిచ్చిన బిడ్డల లేలేత సుకుమారమైన ముద్దుగొల్పే మోము తిలకించి వారిని తొలిసారి స్పర్శించినపుడు పొందే పులకింత, దివ్యానుభూతి వర్ణింప శక్యమా?.

పార్వతీదేవి గర్భబాహ్యాన పుత్రుని పొందగోర నిశ్చయించుకుని కైలాసంలో "దేవకూట" అను ప్రదేశం వద్ద అద్భుతంగా మెరుస్తున్న సరస్సు వైపునకు అడుగులు వేస్తున్నది. ఆమె నిర్ణయంపై సహేతుకతను ఆమె గుర్తించింది. తీసుకున్న నిర్ణయం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నది. ఇందులో మంచీ-చెడుల ప్రసక్తే ఉత్పన్నం కాదు. అన్ని సంబంధిత వాస్తవాలను ఆమె పరీక్షించింది, పరిశీలించింది, విశ్లేషించింది. వాస్తవానికి ఆమె ఇతర ప్రత్యామ్నాయాలను కూడా ఆలోచించింది. పరమేశ్వరుడు తన వైవాహిక జీవితాన్ని లేదా తన భక్తజన శ్రేయస్సులో ఏదో ఒక దానినే ఎంపిక చేసుకోవాల్సిన సంక్లిష్ట సందర్భం ఏర్పడినపుడు ఆ మహాదేవుడు తమ శారీరక సంగమం కన్నా భక్తజన శ్రేయస్సుకే ప్రాధాన్యతనిచ్చాడు. తల్లి కావాలనే కోరిక పార్వతీదేవికి బలీయంగా ఉన్నది. పరమశివునికి మనస్కరించక పోయినా ఓ పుత్రుని అవసరం తక్షణం అనివార్యంగా ఉన్నది. జగన్మాత లోకకళ్యాణ కారకమైన నిర్ణయంతో వనరులు వాటంతటవే సమీకృతమయ్యాయి. గర్భ బాహ్యాన పుత్రునికి జన్మనివ్వడం ప్రకృతి సిద్ధమైనది కాదు. సంకల్ప శక్తి ముందు పరిస్థితులు సైతం తలవంచాల్సిందే. అన్య విషయాలు ఏమీ పరిగణించపక పుత్ర జననానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకుంటున్నది. పరమ శివునితో ఆమె వైవాహిక జీవితం నిండా ఆటంకాలు, ఇబ్బందులతో కూడి ఉన్నది. ఈ ఆటంకాలను అధిగమించాల్సిన అవసరం అనివార్యంగా ఉన్నది. మున్ముందు గణేశుడిగా ఖ్యాతి గాంచే విఘ్ననాథునికి, విజ్ఞాననాథునికి రూపునివ్వడానికి ఆమె సిద్ధమయ్యింది. పూర్ణత్వాన్ని సాధించడం ఆమె దృఢ సంకల్పం. తన సుతుని జన్మస్థానం దేవఖట కావాలని ఆమె ఆకాంక్షిస్తోంది. నిజమైన కర్తవ్యపాలన యొక్క అసలుసిసలైన లక్షణం అయిన "సంపూర్ణ ఐక్యత" సద్గుణంగా కలిగినటువంటి పుత్రుని కనాలని నిశ్చయించుకుంది. అమితమైన విజ్ఞానం, అప్రతిహమైన చాతుర్యము కలగలసిన, దైవ ప్రసాదితమైన గణేశుడిని పుత్రునిగా పొందగోర దృఢంగా నిశ్చయించుకున్నది. ఆ కారణజన్ముడు ధీవంతుడు, ధీరుడు, శక్తిశాలి, బలశాలి, జ్ఞాని, మహిమాన్వితుడై ఉండాలన్నది ఆమె అభిలాష. వీటితో పాటు అతను ధర్మజ్ఞుడై, మేధావి అయి ఉండాలి. సంపూర్ణత్వానికి, విజయానికి ప్రతిరూపమై ఉండాలి. సద్గుణ సంపన్నుడై ఆత్మసంయమనం కలిగి ఉండాలి. ప్రథమ పూజార్హుడై ఉండాలి.

ప్రేమ, కరుణ, వాత్సల్యంతో నిండిన మనోహర మూర్తి అయి ఉండాలి. సచ్ఛీలత, సత్య సంధత, సత్‌వ్యక్తిత్వం, కలిగి ప్రకృతితో సహా శ్వేతవర్ణంలో కాంతులీనాలి. తలపెట్టిన ప్రతీ కార్యానికి ముందు ప్రథమ పూజ స్వీకరించ అర్హత కలిగి ఉండాలి.

ఆమె దేవకూట వైపునకు అడుగులు వేస్తున్నది. విశ్వ విధాత, సృష్టికర్తయైన బ్రహ్మ ఈ సరస్సునకు పార్వతీ కుండమని నామకరణం చేశాడు. అక్కడి పరిసరాలు ఆహ్లాదకరంగా, హృదయమనోహరంగా ఉన్నాయి. కైలాసంలో ఇది అమితమైన, అఖండమైన, ఆకర్షణీయమైన, ప్రేరణాత్మక ప్రదేశం. నీటి కలువలు, నీలి పద్మాలు, ఎర్ర మందారాల వంటి అసంఖ్యాక పుష్పాలు కలిగిన పరిమళ భరితమైన సౌగంధిక నందనవనం దేవకూట సరస్సు సమీపాన ఉన్నది.

పార్వతీ కుండము నీలిమరకత వర్ణంలా, స్వచ్ఛమైన వైఢూర్యంలా గంభీరమైన నిశ్శబ్దంతో ఉన్నది. ఆ కుండము వద్ద ఆకర్షణీయమైన బాదాము, పీచులు, సీమరేగు ఫల వృక్షాలు, పారుతున్న నదులు, తెల్లని మంచుతో స్వచ్ఛంగా మెరుస్తున్న పెద్ద పర్వతాల ఒడిలో ఉన్నాయి. నడిచే రహదారి ప్రభాభాసితమై అటుఇటుగా శిలలు, పొదలు, చెట్లు, నానావర్ణాల పుష్పాలతో, మంచుతో నిండి ఉన్నది. జగన్మాత పార్వతికి తోడుగా యోగినులు సోమప్రభ, జయ, విజయ, జయంతి కూడా ఉన్నారు. బిల్వపత్రాలు గుహాపై, పార్వతీదేవిపై కూడా రాలుతున్నాయి.

ఆమె పాదాలపై రాలిన మొదటి పత్రము బిల్వము. తన భర్తయైన మహాదేవునికి బిల్వము అతి ప్రీతికరమైన పత్రము. అమ్మ పార్వతి సుస్మితంగా, నెమ్మదిగా ఆ బిల్వపత్రాన్ని తీసుకొని పరమశివుడి త్రినేత్రాలకు సూచికయైన త్రిదళాలను గమనిస్తోంది. ఆ త్రిదళ బిల్వపత్రము ఆహ్లాదకరమైన తాజా పరిమళాలను వెదజల్లుతున్నది. లక్ష్మీదేవి హృదయ సీమ నుంచి జనించిన బిల్వాన్ని చూస్తూ జగదీశ్వరి చిరునవ్వులు చిందిస్తోంది. తన భర్తకు అత్యంత ప్రీతికరమైన బిల్వాన్ని స్పృశించినంతనే సకల దుష్కర్మలు, దుష్కర్మ ఫలితాలు, పాపాల నుండి విముక్తి లభిస్తుంది.

ౖలాసం తూర్పు భాగాన సూర్యోదయ సమయాన పరమశివుని కనులారా వీక్షించే భాగ్యం కలిగింది ఆమెకు. సూర్యకిరణాలు నెమ్మదిగా, స్థిరంగా ఫణిపడగను పోలి ఉన్న శిఖరాన్ని స్వర్ణకాంతిమయం చేస్తున్నాయి. అటునుంచి సూర్యుడు నిదానంగా ఊర్ధ్వముఖంగా పయనిస్తూ అక్కడి ప్రకృతినంతా స్వర్ణపీత వర్ణం నుంచి శ్వేతవర్ణానికి మారుస్తున్నాడు. ఉషోదయపు తేజోకిరణాలు ఆ ప్రదేశాన్ని సుందరంగా, సుమనోహరంగా వెండి వెలుగులతో నింపాయి. పరమశివుడు మహా సమ్మోహనకరంగా ఉన్నాడు. ఆయనది ఓ ప్రత్యేక ఆకర్షణ. దేవాసురుల మధ్య అభేదభావం కలవాడు ఉమారాధకుడు. అసామాన్య నటరాజు. అనుపమాన సంగీతజ్ఞుడు. వేదముల సృష్టికర్త. భక్తజన బాంధవుడు. "భంగ్"ను అమితంగా ఇష్టపడతాడు. పరమశివుడు పొడుగాటి జటాజూటములు కలిగి వాటిని శిరముపై ఒక శిఖలా అమర్చుకుంటాడు. ఇటువంటి శిఖ నుంచి పవిత్ర నదులలో అతి పవిత్రమైన గంగ ప్రవహిస్తుంది. భువిని స్వచ్ఛమైన, పవిత్రమైన జలముతో నింపడానికి పరమేశ్వరుడు గంగను విడుదల చేశాడు. సృష్టి మనుగడకు ఆధారమయిన పంచభూతాలలో జలం ఒకటి. విశ్వమంతా ప్రవహిస్తుంది. ఇక్కడి నుంచే అవని జనించింది. సారతను కూడా సూచిస్తుంది గంగ . ఇది పరమశివుడు సృష్టించిన వింతల్లో ఒకటి. సముద్ర మధనం చేస్తుండగా ఉద్భవించిన గరళాన్ని కంఠంలో దాచుకొని నీలకంఠుడయ్యాడు శివుడు. ఆయన లలాటాక్షం విజ్ఞానానికి సూచిక. ఆయన మూడోనేత్రం అఘాలను, రణరక్కసులను దహించి వేస్తుంది. పంచమి చంద్రున్ని శిఖన అలంకరించుకున్న శశిశేఖరుడు శివుడు. సోమశక్తిని విడుదల చేసే చంద్రున్ని భీకరమైన లలాటాక్షం వద్ద నిలిపి లయకారి మాత్రమే కాదు సృష్టికారి అని కూడా అనిపించుకొన్నాడు. కాలాన్ని కొలిచే ప్రాకృతిక సాధనం-చంద్రబింబం.

కైలాసం తూర్పు భాగాన సూర్యోదయ సమయాన పరమశివుని కనులారా వీక్షించే భాగ్యం కలిగింది ఆమెకు. సూర్యకిరణాలు నెమ్మదిగా, స్థిరంగా ఫణిపడగను పోలి ఉన్న శిఖరాన్ని స్వర్ణకాంతిమయం చేస్తున్నాయి. అటునుంచి సూర్యుడు నిదానంగా ఊర్ధ్వముఖంగా పయనిస్తూ అక్కడి ప్రకృతినంతా స్వర్ణపీత వర్ణం నుంచి శ్వేతవర్ణానికి మారుస్తున్నాడు. ఉషోదయపు తేజోకిరణాలు ఆ ప్రదేశాన్ని సుందరంగా, సుమనోహరంగా వెండి వెలుగులతో నింపాయి. పరమశివుడు మహా సమ్మోహనకరంగా ఉన్నాడు. ఆయనది ఓ ప్రత్యేక ఆకర్షణ. దేవాసురుల మధ్య అభేదభావం కలవాడు ఉమారాధకుడు. అసామాన్య నటరాజు. అనుపమాన సంగీతజ్ఞుడు. వేదముల సృష్టికర్త. భక్తజన బాంధవుడు. "భంగ్"ను అమితంగా ఇష్టపడతాడు. పరమశివుడు పొడుగాటి జటాజూటములు కలిగి వాటిని శిరముపై ఒక శిఖలా అమర్చుకుంటాడు. ఇటువంటి శిఖ నుంచి పవిత్ర నదులలో అతి పవిత్రమైన గంగ ప్రవహిస్తుంది. భువిని స్వచ్ఛమైన, పవిత్రమైన జలముతో నింపడానికి పరమేశ్వరుడు గంగను విడుదల చేశాడు. సృష్టి మనుగడకు ఆధారమయిన పంచభూతాలలో జలం ఒకటి. విశ్వమంతా ప్రవహిస్తుంది. ఇక్కడి నుంచే అవని జనించింది. సారతను కూడా సూచిస్తుంది గంగ . ఇది పరమశివుడు సృష్టించిన వింతల్లో ఒకటి. సముద్ర మధనం చేస్తుండగా ఉద్భవించిన గరళాన్ని కంఠంలో దాచుకొని నీలకంఠుడయ్యాడు శివుడు. ఆయన లలాటాక్షం విజ్ఞానానికి సూచిక. ఆయన మూడోనేత్రం అఘాలను, రణరక్కసులను దహించి వేస్తుంది. పంచమి చంద్రున్ని శిఖన అలంకరించుకున్న శశిశేఖరుడు శివుడు. సోమశక్తిని విడుదల చేసే చంద్రున్ని భీకరమైన లలాటాక్షం వద్ద నిలిపి లయకారి మాత్రమే కాదు సృష్టికారి అని కూడా అనిపించుకొన్నాడు. కాలాన్ని కొలిచే ప్రాకృతిక సాధనం-చంద్రబింబం.

ఢమరుకం కలిగిన త్రిశూలాన్ని ఎడమ చేత ధరించి శూలపాణి అయ్యాడు శివుడు. త్రిశూలంలోని మూడు శూలాలు సృష్టి, స్థితి, లయలకు నిదర్శనాలు. ఇవి కూడా ఆయన ఆధీనంలో ఉన్నవే. నుదుటిపై ధరించిన విభూది యొక్క త్రిరేఖలు అహము, అజ్ఞానము, కర్మలు, వాంఛ, శరీరం, ప్రపంచం, కీర్తి ప్రతిష్టలు, ప్రాపంచిక భోగాల వంటి పాశములు సమస్తం జ్ఞాన జ్యోతిలో బూడిదయిపోతాయనడానికి సంకేతం. కుడి భాగాన కమండలంతో విశ్వాధిపతి వ్యాఘ్ర చర్మాసనంపై ఆసీనుడై ఉండి, మెడలో రుద్రాక్షలు ధరించి, శరీరాన్నరంత విభూదిమయం చేసుకొని ఉన్నాడు. ఈ కారణంగా విభూదిని పరమశివుని ప్రతిరూపంగా కొలుస్తారు. ఈ విభూది ఆత్మ యొక్క అమరత్వాన్ని, పరమేశ్వరుని వైభవాన్ని సూచిస్తుంది. కొత్త ఆశల్ని చిగురింప చేస్తున్న తేజోవంతమైన సూర్యోదయాన్ని పరికిస్తూ పార్వతీదేవి ఈ రకంగా ప్రార్థించింది. "ఓం నమఃశివాయ! హరహర శంభో మహాదేవ! దీనజనపోషక! జగద్విఖ్యాత! జగదీశ్వరా! అందుకొనుము మా వినయ విధేయ పూరిత వందనములు. నీవు ఈ జగత్తునకు అధిపతివి. అహము, కామము, క్రోధములకు నెలవైన త్రిపుర సంహారకుడివి. మారుతులకు, యోగినులకు ప్రత్యక్ష దైవానివి. జ్ఞానానంద భరితుడవు నీ అపూర్వమైన వైభవాన్ని ఎల్లుగెత్తి చాటే దివ్య నామస్తుతిని అందుకొనుము. నీవు అర్థనారీశ్వరుడవు, భైరవుడవు, చంద్రశేఖరుడవు, దక్షిణామూర్తివి, దిగంబరుడవు, మహాదేవుడవు, నీలలోహితుడవు, నీలకంఠుడవు, పరమేశ్వరుడవు, రుద్రుడవు, సదాశివుడవు, శంకరుడవు, శంభుడవు, శివుడవు, సోమసుందరుడవు, శూలపాణివి, త్రిలోచనుడవు, త్ర్యంబకుడవు, ఉమామహేశ్వరుడవు, విశ్వనాధుడవు. బ్రహ్మాండము నందంతటను వ్యాపించిన దేహము కల ఓ శివా! భస్మము చేత మంచుకాంతివంటి దేహకాంతి కల ఓ శివా! సర్పములతో ప్రకాశించు ఓ శివా! కంఠములందు నీల వన్నె కల ఓ శివా! జటా ఝూటము నందు చంద్ర కళలు కల ఓ శివా! భయము గొలుపు ధనుస్సులు హస్తములందు కల ఓ శివా! మూడు కన్నులు కల ఓ శివా! రుద్రాక్షలు అలంకారములుగా కల ఓ శివా! విషయమునప్రణమిల్లిన వారి భయమును పోగొట్టువాడు, పూజ్యమగు రుద్రసూక్త మంత్రములచే ప్రకాశింపజేయబడిన వైభవము కల ఓ శివా! శుద్ద స్ఫటికమువలె ప్రకాశించు వానిగా, మూడు కన్నులు, ఐదుముఖములు, పది భుజములు కల ఓ శివా! సర్వాభరణములతో అలంకరించబడిన వానిగా, నీలకంఠముతో, చంద్రుని ఖండపు గుర్తుతో, సర్పపు యజ్ఞోపవీతము, నాగాభరణములు, పులిచర్మపుఉత్తరీయము, హస్తములందు కమండలము, జపమాల, అభయము, వరదానము తెలిపే హస్తముద్రలు, హస్తమునందు శూలము కలిగి ప్రజ్వలించుచు కపిల వర్ణము కళ జడలును, పైకి ఎత్తి కట్టబడిన శిఖ కలిగి, నంది వృషభపు మూపును అరోహించి దేహార్ధమున ఉమను కలిగి అమృతముతోతడిసిన వానిగా హర్షము, దివ్యభోగములు కలిగి దిగ్దేవతలతో కూడి సురాసురుల నమస్కారములనుఅందుకొనువానిగా, నిత్యునిగా, శాశ్వతునిగా, శుద్ధునిగా, సర్వవ్యాపియగు ఈశానునిగా సకలజగద్రూపునిగా యున్నశ్రీ రుద్రా!

ఓ తత్పురుషా! ఓ అఘో రా! ఓ సద్యోజాతా! ఓ వామదేవా! ఓ ఈశానా! ఓ పరమేశ్వరా! ? నీకు నా ఈ పంచానన స్తోత్రంతో దివ్య నమస్కారాలు!



F5 http://sivkishen.wikia.com/wiki/File:The_Cosmic_Lord.JPG

రజో గుణ ప్రధానమైన సృష్టి తత్వడైన ఓ శివా... నీకు నా ఈ స్తుతి

ప్రళయ కాలము నందలి అగ్ని తేజము తోనూ, మెరపుల తేజముతోను, బాగా కరిగినబంగారు కాంతితోను పోటీ పదే తేజములే నీరూపము... గంభీరధ్వనితో మిశ్రితము అగుతతో పాటుభయంకరమైన అగ్నివలె ప్రకాశించు ఎర్రని పెదవి కలనీకు... చంద్ర ఖండ కాంతితో చక చక మెరియు పింగళ వర్ణపు జడల గుంపు.. దాని చుట్టూ గట్టిగా చుట్టిన సర్పములు కల.... శూలికి సంబంధించినతూర్పున ఉన్న నీ ఈ ముఖమును సిద్ధులు, సురాసురుల చేత నమస్కరించబడుతున్న.... నీకు నా నమస్కారాలు!

తమో గుణ ప్రధాన లయ కర్త తత్వడైన ఓ పరమశివా... నీకు నా ఈ స్తుతి

నల్లని మేఘములు, తుమ్మెదల కాటుక - వీటి కాంతిని పోలిన కాంతితో ప్రకాశించుచున్న, మిక్కిలి మిట్టగా తిరుగుచుండు పింగా వర్ణపు కన్నులు కల, చెవుల యందు మిక్కిలి ప్రకాశించుచుండుసర్ప శిరోరత్నములతో బాగా కలిసిపోవుచున్న కోరల మొలకలు కల సర్పములతో పాటు, హారముగాకూర్చబడిన కపాలములతో, ముత్యపు చిప్పల ముక్కలతోను, ఎగుడు దిగుదగుచున్న నడకనుపొందిన, వంకరలుగా నున్న కను బొమ్మల ముడులతో భయంకరముగా నున్న ఈశ్వరుని దక్షిణముఖమును నమస్కరించు చున్నాను!

సత్వ గుణ ప్రధాన రక్షణ కర్త తత్వడైన ఓ సదాశివా... నీకు నా ఈ స్తుతి

హిమవత్పర్వతము, చంద్రుడు, మొల్ల పూవు - వీని వలె తెల్లనిదియు, ఆవుపాల మీదనురుగు వలె తెల్లని కాంతి కల విభూతి పూయబ డిన , మన్మథుని శరీరమును దహించు జ్వాలలపంక్తితో నిండిన కన్ను కల, స్తోత్రము చేయుచున్న బ్రహ్మేంద్రాది దేవ సమూహముల చేతను, యోగులచేతను శ్రద్ధతో అర్చించ బడుచున్న, నిర్మలమైన నిండు వాదనముతో కనబడుచున్న అగునీపశ్చిమముఖము నకు నమస్కరించు చున్నాను!

గుణ త్రయ మిశ్రమమగు ఈశ్వరతత్వడైన ఓ సదాశివా... నీకు నా ఈ స్తుతి

గౌర వర్ణము కల, కుంకుమ పూ పూతతో నిన్డినాదియు, అందమగు తిలకము కల, విశేషముగా తెల్లదనము కళ చెక్కిళ్ళు కల, కనుబొమ్మల కదలికలతో ఒప్పుచుండు కడగంటి చూపుతోప్రకాశించుటతో పాటు, చెవికి అలంకారముగా నున్న తెల్ల కలువ పూవు కల, నున్నని దొండపండుపోలు ఎర్రని క్రింద పెదవిపై స్పష్టమగు నవ్వు కల, నల్లని ముంగ్గుతులచే అలంకరించబడిన, నిండుచంద్రుని మండలమును పోలుచు ప్రకాశించునదియు అగు శివుని ఉత్తరాముఖమును నమస్కరించుచున్నాను!

పరిణమించు నదియు, సకల తత్వముల కంటెనుఉన్నతమైనదియు అగు అనుత్తరము అను అక్షర అకార తత్వమును ఎల్లప్పుడును

యోగులచేధ్యానించబడ దగిన, తమో గుణ రహితంను, మూడు కన్నులు కల, సూక్ష్మాతిసూక్ష్మమగు దాని కంటేగోప్పదియు, శాస్త్రమును, అకాశము నందంటను వ్యాపించు తేజమే తన రూపముగా కలదియు అగు ఈశ్వరుని ముఖమును నమస్కరించు చున్నాను!

శారీరక సంగమం లేకుండా గర్భబాహ్యాన పుత్రుని కనుటకు నీ అనుమతి కోసం వేచి ఉన్నాను. మాతృత్వానుభూతిని తనివితీరా ఆస్వాదించుటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. నేను జన్మనివ్వబోయే బాలుడు విఘ్నాలను హరిస్తాడు. ఆపత్కాలములో అండగా నిలుస్తాడు. జ్ఞాన, విజ్ఞాన, ఐశ్వర్య సంపదను ప్రసాదిస్తాడు. ప్రథమ పూజార్హుడవుతాడు. అహము, అజ్ఞానమనే పాపపంకిల మేఘాల నిర్మూలనకు, సత్యనిష్ఠాగోచరమైనట్టి ఆధ్యాత్మికోన్నతి కోసం కైలాసం పర్వతం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నది.

పరమశివుడు జగదంబిక ప్రార్థనను ఆలకించి ఆమె నిర్ణయాన్ని సమర్థించాడు. పరమేశ్వరుని అనుమతి బడిసిన వెంటనే పార్వతీదేవి బ్రహ్మానంద భరితురాలై తన నిర్ణయాన్ని దృఢ సంకల్పంతో ఆచరణలో పెట్టడానికి సంసిద్ధురాలైంది.

అన్ని జన్మలలోకి మానవ జన్మ సర్వోన్నతమైనది, సర్వోత్కృష్టమైనది, దుర్లభమైనది. మనిషి పంచ జ్ఞానేంద్రియాలతో, పంచకర్మేంద్రియాలతో సృజింపబడ్డాడు. జనన మరణాలు చక్రభ్రమణాలు. ఈ చక్రం అనంతమైనది. ముందుకు సాగుతూనే ఉంటుంది.

ఊహకు సైతం అందని మహాద్భుత జీవయంత్రం శరీరం. దీని శక్తి అనుపమానమైనది. శరీరం కేవలం పాంచభౌతికం కాదు. అనిర్వచణీయమైన దివ్య శక్తులకు తరగని నిధి. శరీరంలో ఎముకలు, మాంసం, చర్మము, రక్త నాళాలు, కేశములు, ఆకాశ లక్షణాలు కలిగినవి. లాలాజలము, స్వేదము, రక్తము, వీర్యము, మూత్రము జల లక్షణాలు కలిగినివి. ఆకలి, దాహము, స్వప్నము, ఆరాటము, ఒంటరితనం అగ్ని లక్షణాలు కలిగినవి. ధావనం, తరణం, విదిల్చడం, వంగడం, నిరాశా నిస్పృహలు వాయు లక్షణాలు కలిగినవి. రోగము, ద్వేషము, భయము, లజ్జ, భ్రమలు పృధివీ లక్షణములు కలిగినవి.

మెదడు నుంచి విద్యుత్ ప్రసరణ జరుగుతుంటుంది. ఆకలిగొన్న సంహారకాలు రక్తనాళాల్లో ప్రవహిస్తుంటాయి. నఖశిఖ పర్యంతం శరీరం రసాయనమయం. మానవ శరీరం 200 రకాలకు పైగా ముఖ్యమైన కణాలను వందల కోట్ల సంఖ్యలో కలిగి ఉంటుంది. శరీరంలో ప్రతీ కణం శక్తి జనన, శక్తి వినియోగ, రోగ నిరోధకాల ఉత్పత్తి, ప్రకృతి మార్పులకు స్పందిచడం వంటి చర్యలను నిత్యమూ కొనసాగిస్తుంటుంది.

ఒక్కో కణజాలం ప్రత్యేకమైన శారీరక క్రియా లక్షణాలు కలిగి ఉంటుంది. ఉదాహరణకు చర్మం, అస్థి నిర్మాణం, రసాలను విడుదల చేయడం, విదేహ సంహారకాల ఉత్పత్తి మొదలగునవి. భావోద్వేగాలతో కూడిన మానవ జీవన ప్రక్రియ నిజంగా మహాద్భుతాలలో ఒకటని ఆమె ఉద్ఘాటించింది.

ఆమె శరీరాకృతి విశ్వశక్తి భరితమై అసామాన్యంగా ఉన్నది. అంతులేని కోరికలు, కామాలతో మానవ మనస్సు నిత్యమూ కల్లోలితంగా ఉంటుందని ఆమెకు తెలుసు. ఎంత ఉన్నా తృప్తి కలుగదు. ఇంకా ఏదో కావాలని, పొందాలని మనస్సు ఉవ్విళ్లూరుతుంటుంది. సరిహద్దుల్ని దాటి పయనించాలనుకుంటుంది. అనంతంగా ఉండిపోవాలనుకుంటుంది. భోగ విలాసాలకై పరితపిస్తుంటుంది. ఉనికిలో ఉన్న మనసే సజీవంగా ఉంటుంది. జీవితం అశాశ్వతం. జీవించడం అనేది స్వీకరించ దగ్గ ప్రత్యామ్నాయం. ఉదాహరణకు విత్తనం వృక్షమవుతుంది. ఫలాలనిస్తుంది. చివరికి అసంఖ్యాకమైన విత్తనాలను ఉత్పత్తి చేసి తన ఉనికిని పునరుద్ధరించుకుంటుంది. ఆత్మ రహితంగా మనిషి మనిషిగా జీవించజాలడు. ఆత్మైక తత్వము మనిషిలోని అంతర్ముఖము. మనిషితో కలగలసిన జీవనం శరీరం, ఆత్మ యొక్క మేలి సంగమం అని గ్రహించడం చాలా ముఖ్యం. మానసిక(చిత్) జీవనానికి ఆత్మే మూలాధారం. ఇదే నిజమైన ప్రకృతి లక్షణం. మనస్సు స్పృహ ఉన్న జీవి. ఇది శక్తివంతమైనది. స్థిరంగా మారుతుంది. కదులుతుంది. ప్రవహిస్తుంది. భేదిస్తుంది. భిన్న రూపాన్ని దాలుస్తుంటుంది. ఆత్మ అహాన్ని పెంచుతుంది. శాంతి, ప్రశాంతచిత్తము, ప్రేమ, కరుణ, సత్యము, ఆనందము, సంతోషము, శక్తి, స్పష్టత, విశ్వాసము, ఐచ్ఛికము, తెలివి, ఔదార్యము వంటి గుర్తించదగిన లక్షణాలతో మానసికంగా వికసించడానికి నిజజీవన అనుభవాలను ఉపయోగించుకుంటుంది ఆత్మ . ఒకరి ఆత్మావగాహనకు అతీతంగా ఓ శక్తి నిబిడీకృతమై ఉంటుంది. అది మనసు యొక్క సరిహద్దులను దాటుతుంది. కారణానికి అతీతంగా ఆత్మ యొక్క అస్థిత్వంలో ఉంటుంది ఆ శక్తి.

ఫలపుష్పాల జీవన చక్రం తిరిగి మూలానికి దారి తీస్తుంది. ఈ మూలం తిరిగి శ్రేష్టమైన జీవిగా ఆవిర్భవిస్తుంది. ఏదో ఒక రోజు ఇది అంతమవ్వాల్సిందే. ఇది నిరంతర ప్రక్రియ. చక్రభ్రమణం. ఒకే శృతిలో ఈ ప్రక్రియ కొనసాగుతుంటుంది. బ్రహ్మాండమంతా ప్రతిధ్వనిస్తూ వీక్షణం, శ్రవణం, స్పర్శ, అనుభవం, అనుభూతి మరియు నేటి జీవన విధానంలో మనిషికి సహాయ పడుతుంది. ఈ భౌతిక శరీరం ప్రేమించాలని, ప్రేమించబడాలని పరితపిస్తుంటుంది. సహజీవనం సాగిస్తూ సంభోగ క్రియలో తృప్తిని ఆస్వాదించాలని మనస్సు తీవ్రంగా ఉవ్విళ్లూరుతుంది. ఇట్టి పరితాపమే దివ్య సంగమ సంసిద్ధతకు నిదర్శనం. ఇది మనం సులువుగా, స్పష్టంగా భూమాత నుండి చూడొచ్చు. భూమాత తన దివ్యత్వాన్ని కేవలం పరమేశ్వర సాంగత్యంతోనే కాక ఈ గ్రహంపై సమస్త జీవులతో సత్సంబంధం కలిగి ఉంటుంది. అవిశ్వాసం, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు కపట ప్రేమ, నిరాశ, నిస్పృహ, అనారోగ్యము, సంతాన మరణం, సంతాన లేమి, అసమర్థత, మనస్పర్థలు, విపరీతమైన కామము వంటివి మానవ జీవితంలో సర్వసాధారణ ప్రతికూలతలు. అన్నింటిలోకీ ముఖ్యమైనది విశ్వసనీయత. ఇది ప్రేమ యొక్క సర్వోన్నత సూచిక. అలాగే ఒకరిని నమ్మడం అనేది విశ్వసనీయత యొక్క సర్వోన్నత సూచిక. తనను తాను నమ్మడమంటే దివ్యాంతరంగ అన్వేషణమే. ఆత్మ యందు విశ్వాసం గలవారు తమను తాము ఎంత ప్రేమిస్తారో సహజీవులను కుడా అంతే ఆరాధిస్తారు. దివ్యమైన ప్రేమను అందుకోడానికి ఆత్మ తన హృదయ కవాటములు తెరవాలని వేదాలు బోధిస్తున్నాయి. నిస్సంకోచంగా స్వచ్ఛమైన మనస్సు ప్రేమించమని చెబుతుంది. మేలుకొలుపునకు ప్రేమే నిజమైన మార్గం. ఆత్మచైతన్య శక్తిని గ్రహించిన వారికి ఎటువంటి సమస్య అయినా అతి సులభంగా పరిష్కృతమవుతుంది. వేదాలు సమస్త

జ్ఞానాన్ని అందిస్తున్నాయి. వాటిల్లో సత్యాన్ని కనుగొనాలి. కానీ అహంభావానికి సత్యస్వీకరణ భీకరంగా తోస్తుంది.

ధర్మ పరిరక్షణార్థం ప్రతీ అవతారంలోనూ ఒనర్చిన భీకర యుద్ధాలను నెమరు వేసుకుంటున్నది పార్వతీదేవి. మెదడును మరింత పదునెక్కించాలంటే, శక్తివంతం చేయాలంటే తాను ఒనర్చిన యుద్ధాలలోని మర్మాన్ని అర్థం చేసుకోవాలనుకుంది.

ప్రతికూల స్వభావాలతో మస్తిష్కంలోని పాపపంకిల భావోద్వేగాలను అధిగమించాలంటే ఆమె జీవితంలో ఒనర్చిన యుద్ధాలే ఉత్తమమైన ఉపాధ్యాయులు. పార్వతీదేవి తాను జనించిన దగ్గర నుంచి విషయమననం చేసుకుంటున్నది.

అన్నింటికీ మనసే మూలకారణం. అంతులేని ప్రశ్నలతో మనసు కలగాపులగంగా ఉన్నది."నేను ఎవర్ని? ఎక్కడి నుంచి వచ్చాను? పుట్టుకకు ముందు నా ఉనికి ఏంటి? మరణం తర్వాత నా ఉనికేంటి? ప్రస్తుతం ఈ భౌతిక శరీరం ఏంటి? ఈ భౌతిక శరీరాన్ని ఎలా నిలుపుకోవాలి? రక్తమాంసాలమయమైన ఈ శరీరంలో అంతర్జీవి ఎవరు? అసలు ఏం జరుగుతోంది? ఈ సృష్టిలో నా స్థానమేంటి? వంటి ప్రశ్నలు మనస్సును కకావికలం చేస్తాయి, అయోమయానికి గురి చేస్తాయి.

వాస్తవానికి... జీవితమనే యుద్ధరంగానికి స్థలం - మనస్సు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాల నుంచి విముక్తి పొందాలని మెదడులోని చైతన్యం సర్వవేళలా తపిస్తుంటుంది. ప్రేమ, ద్వేషం, తీవ్రాలోచన, ఆగ్రహము, లోభము, మోహము, మదము, మాత్సర్యం, శతృత్వము, అహము, కరకుదనము, అసూయ, ఆడంబరము వంటి 13 దుర్గుణాలతో కలుషితమైంది మనస్సు. ఇంతే కాకుండా సంపదలను, ఆస్తులను, గౌరవం,హోదా, కీర్తి ప్రతిష్టలు, సంతానం వంటి తీవ్ర వాంఛలు మనస్సును కల్లోలితం చేస్తాయి.

విడదీయలేని పాశానికి మనసే కారణం. అత్యాశ, దురాశలకు మనసే కారణం. కామము, కోరికలకు మనసే కారణం. రాగద్వేషాలకు మనసే కారణం. అత్యాశ, లోభిత్వానికి కారణం కూడా మనసే. సంభ్రమాత్మక ఉద్వేగానికి, పాశానికి కేవలం మనసే కారణం. దంభము, దర్పములకు కారణం మనస్సు. అసూయ, ద్వేషము, ఆడంబరాలకు కారణం మనస్సు. అంతర్జనితమైన ఇటువంటి ప్రతికూల భావాలపై యుద్ధం ఒసగే క్రమంలో "అన్వేషణ" శ్రీకారం చుట్టుకుంటుంది. శృంగారము, హాస్యము, కరుణ, భయానకము, బీభత్సము, విషాదము, రౌద్రము, వీరము, శాంతము వంటి నవరసాలతో తన ప్రయాణాన్ని సాగిస్తుంది మనస్సు. మనసు యొక్క తీవ్ర వాంఛలను అణగార్చడమే యుద్ధం యొక్క ముఖ్యోద్దేశం. మనసు యొక్క చంచల, ప్రతికూల స్వభావాలపై యుద్ధం చేయలేని అశక్తులు తుచ్ఛమైన కోరికలు, ప్రాపంచిక భోగాలకు తలొగ్గుతారు.

యుద్ధము చేయడమే అంతిమ నిర్ణయం. జీవితంలో సవాళ్ళను స్వీకరించే, ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ప్రతీ సవాలును కదనరంగాన యోధుడిలా ఎదుర్కోవాలి. గొప్ప గొప్ప యుద్ధాలు జరిగేవి కదనరంగంలో కాదు, మనస్సులో. మనస్సనే కదన రంగాన ఈ యుద్ధం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. జీవితంలో స్థిరంగా కనిపించేది "మార్పు". ప్రతికూల పరిస్థితులను అధిగమించడానికి అప్రతిహతమైన ధైర్యాన్ని , పట్టుదలను కోరుకుంటుంది "మార్పు". ఏదేమైన సమయం ఆసన్నమైనప్పుడు జీవితాన్ని సైతం ఫణంగా పెట్టి కర్తవ్య నిర్వహణ చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. వైఫల్య పూరిత ఆలోచనలున్న వారు ఇప్పటికైనా అనన్యసామాన్యమైన, మహాశక్తివంతమైన నిజమైన "ఆత్మ"ను గ్రహించి మేల్కోనాల్సిన అవసరం ఉన్నది. గతాన్ని తలచుకుంటూ దిగులు చెందక, భవిష్యత్తును ఊహించుకుంటూ భయపడక, వర్తమానంలో తమ ఉనికిని గ్రహించి క్రియాశీలకంగా ఉండాలి. సర్వోత్కృష్టమైన, పరమ దుర్లభమైన ఈ జీవితం వెలకట్టలేని ఓ బహుమతి. ప్రతి నిమిషాన్ని ఆస్వాదించండి. ఆనందంగా గడపండి. సుఖసంతోషాలతో వర్ధిల్లండి. జీవితం ఎప్పుడూ పరిపూర్ణత్వాన్ని సంతరించుకోదు. ఆ పరిపూర్ణత్వాన్ని శోధించి సాధించాలి. ఆనందం మన చుట్టూనే ఉన్నది. కేవలం అనుభూతి చెందడమే మిగిలింది.

ఆధ్యాత్మిక పూరిత మనస్సు మాత్రమే విశ్వ శక్తిని, దైవిక విజ్ఞానాన్ని స్వీకరించగలదు. " కేంద్రీకృతమైన మనస్సు నిజానిజాలను గ్రహించగలదు, చూడగలదు. ఇటువంటి మనస్సే ఆలోచనా ప్రవాహానికి అడ్డుకట్ట వేసి ఊహించని ఆధ్యాత్మిక తీరాలకు తీసుకు వెళ్తుంది. మానసికంగా, శారీరకంగా, ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా కృంగదీస్తున్న వినాశకర శక్తుల నుంచి ఇంతటి దృఢ చిత్తమైన మనస్సే మనల్ని రక్షిస్తుంది. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను అధిగమించడంలో ఆధ్యాత్మిక స్వేచ్ఛనిస్తుంది.

అంతలోనే మరో బిల్వప్రతం పార్వతీదేవి పాదాల వద్ద రాలింది.దృఢ చిత్తమైన మనస్సులో. "శివా! శంభో శంకరా! మహాదేవా! జగద్విధాతా! సృష్టికర్తా!" అని ప్రార్థించింది జగదంబిక. దక్ష ప్రజాపతి ప్రసూతి దంపతులకు 24వ తనయ అయిన దాక్షాయణిగా జన్మించిన నాటినుండి అనుభూతులు ఆమె మదిలో రివ్వున తిరుగుతున్నాయి.

# 2. దాక్షాయణి పర్వము

మేరు పర్వతం యొక్క విలక్షణ రూపం కైలాస పర్వతం. కైలాసం యొక్క వైభవాన్ని కనులారా వీక్షించాలని నందీశ్వరుడు కొన్ని రోజుల పాటు రేయింబవళ్లు అక్కడే బస చేశాడు. సృష్టి యొక్క కేంద్రకం మేరు పర్వతం. ఈ కేంద్రకం రుబ్బురోలు యొక్క పిడిలా ఆకాశంలో ఎగ బాకుతుంది. దీని పనితీరును తెలుసుకోడానికి దాని కదలికలను గమనిస్తున్నాడు నందీశ్వరుడు. ఉదయమనక, ప్రదోషమనక, ఎండనక, వాననక, మంచనక, ప్రళయమనక సర్వకాల సర్వావస్థల యందు కైలాస ప్రాభవాన్ని మనోహ్లాదయనయనానందకరంగా దర్శిస్తున్నాడు అదృష్టవంతుడైన నందీశ్వరుడు. పర్వతం యొక్క జీవితం కూడా మానవాళి వలెనే వైవిధ్యము, సాంద్రతతో కూడినదని నందీశ్వరునికి తెలుసు.

మనిషి తన జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా, ఆహ్లాదంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి లౌకిక, ఆర్థిక, శాస్త్రీయ జ్ఞానాలే కాకుండా ఆధ్యాత్మిక జ్ఞానం సైతం కావాలి. ఇట్టి అద్భుత, మహోన్నత, పరమానంద భరిత స్థిర జ్ఞానవిజ్ఞానాలను పెంపొందించుకోవడం సాధ్యమా? ఈ కోణంలో కైలాస పర్వతం విశదపరిచే మహమహిమాన్విత రసఝర భరిత రహస్యాలేమిటి?

కైలాస పర్వతం చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉంటుంది. దీనినే “త్రికటము” అని కూడా అంటారు. త్రికటము త్రిశక్తిమయం. పరమ శివుని చేతిలో ఉన్న పినాకములోని మూడు శూలాలు అగ్ని, వాయు, జలానికి ప్రతిరూపాలు. ఈ మూడు శూలాలు త్రికోణాకార మండలంగా ద్యోతకమవుతాయి. జీవ పునరుత్పత్తికి ఈ మండలం మూలాధారం.

చతుర్ముఖ త్రిభుజాకార కైలాస పర్వతం తూర్పున “ఓంకారం”, పడమటన “స్వస్తిక” అనంత విశ్వవిశ్వాంతరాళ, ఖగోళ, భూగోళ, పాతాళ, శారీరక, మానసిక, జననమరణ, కర్మాదుల నిగూఢ వివరాలను ఆమూలాగ్రం ఇముడ్చుకొని ఉంటాయి.

ఓంకారం ప్రణవనాదం. అనిర్వచనీయ అమితానంద శక్తి సంశోభిత విశ్వోన్నత శబ్ద స్వరూపం. సమస్త సృష్టి చలనానికి మూలాధారం. ఓంకార శబ్దశ్రవణము, ఉచ్చారణ అసంఖ్యాక మానసిక రుగ్మతలకు అసామాన్య దివ్యౌషధమై మనసును అహర్నిశలు ఉత్తేజంగా ఉంచుతూ వాత, పిత్త, కఫ సంబంధిత శారీరక వ్యాధి వ్యధల నుండి విముక్తి ప్రసాదించగల ఆరోగ్య ప్రదాయిని. ఓంకార చిహ్నంలో ఎగువన ఉన్న అర్ధచంద్రాకారం సప్తోర్ధ్వలోకాలైన భూ, భువ:, పిత్ర, స్వర్గ, తపో, సత్య, సదాశివలోకాలను దిగువన ఉన్న అర్ధచంద్రాకారం సప్తాధోలోకాలైన అతల, వితల, సుతల, తలాతల, రసాతల, మహాతల, పాతాళలోకాలతో పాటు నరక, నాగలోకాల యొక్క దివ్య అస్తిత్వాన్ని ప్రస్ఫుట పరుస్తున్నాయి. ఈ రెండు అర్ధచంద్రాకారాల చివర్లు ఐక్యమయ్యే చోటుని “ఘటాస్థలం” అని అంటారు. ఈ ఘటాస్థలం ఆత్మల యొక్క గమ్యస్థానం. పూర్వజన్మలో మానుష దేహధారకులై ఒనర్చిన క్రియావాన్, సంచలిత, ప్రారబ్ద అను త్రికర్మలు మూల్యాంకనానికిలోనై మరుజన్మకు ధరించాల్సిన దేహం యొక్క సమగ్ర విశ్లేషణ ఇక్కడే జరుగుతుంది. **84**లక్షల జీవయోనులలో ఏ జన్మకు అర్హులౌతారో ఇక్కడే నిర్ణయించబడుతుంది.

ఘటాస్థలం నుంచి ఉద్భవించిన క్రావిడి అనంత కోటి నక్షత్ర గర్భాన్వితమై అసంఖ్యాక క్షీరసాగరోపస్థితమై మహోజ్జ్వలితంగా అలరారుతోంది. ఊర్ధ్వార్ధ చంద్రాకార మండలం త్రిలోకవాసుల మహోన్నత ఉనికిని తెలుపుతుంది. ఈ అర్ధచంద్రాకారాన్నే “చిదాకాశం” అంటారు. ఈ చిదాకాశ మండలం సరిగ్గా మధ్యలో తూర్పున విష్ణులోకము, దీనికి నైరుతిలో సదాశివలోకం, వాయువ్యంలో బ్రహ్మలోకాలున్నాయి. సదాశివలోకంలోని మేరుపర్వతం సమస్త సృష్టిని నడిపే పిడిలా వ్యక్తమవుతుంది.

అర్ధచంద్రాకార మండలం దిగువన అష్టదిక్కులకు అధిపతులైన అష్టదిక్పాలకులు కొలువై ఉన్నారు. అష్టదిక్పాలక మండలం దిగువన అత్యంత అద్భుతమైన కిక్కిరిసిన వైమానిక కేంద్రాలతో సప్తర్షి మండలం ఉన్నది. ఈ మండలం చుట్టూ సమస్త లోకాలు పడమర నుంచి తూర్పు దిశగా తిరుగుతుంటాయి. ఈ లోకాలపై తళుకులీనే కాంతిని ప్రసరిస్తూ మార్గదర్శిగా వెలుగొందుతోంది ధ్రువతార. సంపూర్ణంగా ఎగువన అలరారే బిందుమండలము పరాశక్తి, ఆదిశక్తులమయం. త్రిమూర్తులకే కాక సుర, సిద్ధ, దేవ, యక్ష, కిన్నెర, కింపురుషాది సకల చరాచర జీవరాశు లకు మాతృమూర్తులు వీరు.

కైలాస పర్వతం పడమట ముఖాన “స్వస్తిక” చిహ్నం మహిమాన్వితంగా అలరారుతోంది. ఈ “స్వస్తిక”యే కాలచక్రము, యాగచక్రము, చతుష్పాద ధర్మచక్రము. సత్యధర్మార్థకామములు అనునవి చతుర్ధర్మాలు. ఈ చతుర్ధర్మాలు నాలుగు యుగాలలో క్రింద సూచించిన విధంగా ధర్మపాదాలతో సంచరిస్తాయి.

సత్య యుగంలో ధర్మము నాలుగు పాదాలతో, కృతయుగంలో మూడు పాదాలతో, ద్వాపర యుగంలో రెండు పాదాలతో కలియుగంలో ఏకపాదంతో సంచరిస్తుంది.

ఈ యుగధర్మం **4:3:2:1** అనే దివ్య నిష్పత్తిలో యుగసంధులమయమై ఉన్నది. యుగాంతరానంతరం పూర్వ యుగం యొక్క అస్తిత్వం యుగసంధులలో విలీనమైపోతుంది. పైన పేర్కొన్న చతుర్ధర్మాలను మనసా, వాచా, కర్మణా పాటించిన జీవి మాత్రమే కైలాసంలో నిక్షిప్తమై ఉన్న కాలచక్రంలో ప్రయాణించే సర్వోన్నత అర్హతను పొందుతాడు.

పైన చెప్పబడిన మర్మములన్నీ వేదాలలో సుస్పష్టంగా పొందబరచబడి ఉన్నాయి.

ఈ విషయాలను సమస్తం నందీశ్వరుడు “నందిగ్రంథామృతం”లో సవివరంగా పొందుపరిచాడు. ఈ మహోన్నత గ్రంథాన్ని శివరాత్రి పర్వదినాన మహేశ్వరునిచే ఉద్ఘాటింప చేసి సమస్త గణాలకు వితరణ చేశాడు నంది.

మానవమాత్రురాలైన ఓ పడతి ఆదిశక్తిగా అవతరించిన దివ్యవైనాన్ని నందీశ్వరుడు మనస్సులో విశ్లేషించుకుంటుండంగా ఒక గానం సుశ్రావ్యంగా వినిపించింది.

వసంత ఋతువు ఆగమనాన్ని సూచించే మాఘ పంచమి పర్వదినాన్ని బ్రహ్మలోకవాసులు సరస్వతీదేవి, ఆమె సుపుత్రుడు నారదుడు మరియు ఏకైక సుపుత్రిక శ్యామలల జన్మదినంగా కొలుస్తారు. అందుకే ఆ పర్వదినం "వసంత పంచమి"గా ఖ్యాతి గాంచినది. నందీశ్వరుడు కైలాస పర్వత శిఖరాన ఓ మహాద్భుతాన్ని తిలకించాడు. పర్వత శ్రేణులను దాటుకుంటూ దట్టమైన మేఘసమూహాలు నెమ్మదిగా కనికట్టు గొల్పినట్టు గాలిలో కలిసిపోయాయి. బ్రహ్మదేవుని ఆవాసమైన బ్రహ్మపురి ద్వారాలు తెరుచుకున్నాయి. ధవళ వస్త్ర కాంతులతో మెరుస్తూ సరస్వతీ దేవి పద్మాసీనురాలై ఉన్నది.

కైలాస పర్వతం యొక్క అనిర్వచనీయ ప్రకృతిశోభను ఆస్వాదిస్తున్న నందీశ్వరుని ముందు మిరుమిట్లు గొలిపే కాంతివర్ణాలు సువిశాల నీలి గగనాన విస్తృతంగా పరుచుకుంటున్నాయి. ప్రచండ భానుడు మరో దిక్కున మంచులోయలను కరిగిస్తున్నాడు. వసంతరాగాన్ని స్ఫూర్తి మధురంగా ఆలపిస్తున్న గంధర్వుల గానాన్ని ఆలకిస్తున్నపుడు మాటలకందని ఆ దివ్య సన్నివేశం పునరావృతమై నందీశ్వరుని అబ్బుర పరిచినది.

యక్షులు తమ భార్యలతో రాగిణి రాగాన్ని కడు వినుసొంపుగా, మృదుమధురంగా వివిధ శృతులలో మనోహరంగా ఆలపిస్తున్నారు. వీరు హృదయరంజకంగా ఆలపిస్తున్న గానానికి సెలయేళ్ళు సైతం ముగ్ధమై హొయలొలికిస్తూ, పరవళ్ళు త్రొక్కుతూ కైలాస పర్వత లోయల నుంచి మానస సరోవరంలోకి ప్రవహిస్తున్నాయి. ఈ దివ్యసరోవరం నుండి గంగ, యమున, సరస్వతి, బ్రహ్మపుత్ర అను నాలుగు ఐతిహాసిక నదులు నలుదిశలకూ ప్రవహిస్తున్నాయి. ఈ నదులన్నీ సరస్వతీదేవిని దివ్యమైన జ్ఞానానికి, సంగీతానికి, కళలకు మరియు భిన్న సంస్కృతులకు సంకేతంగా నిష్కళంక హృదయంతో పూజిస్తున్నాయి.

"మాతా మరకత శ్యామ
మాతంగీ మధుశాలినీ
కుర్యాత్ కటాక్షం
కదంబ వనవాసిని"

అని స్తుతిస్తూ ఆమె చరణారవింద దర్శన సౌభాగ్యం కలగాలని ఆశిస్తూ ఆశీస్సులను అర్థిస్తున్నాయి. "మమ్ములను నీ చల్లని చూపులతో కరుణించు. నీవే మా జననివి. అంతా శుభం కలిగేలా దీవించుము" అని వేడుకొంటున్నాయి.

ఆ సమయాన మరో గొప్ప వింత దానంతటఅదే పునరావృతమై నందీశ్వరుని విస్మయపరిచింది. సువిశాల నీలి గగనాన, అనంత పర్వత శ్రేణుల మధ్య ఆనందంగా తేలియాడుతున్న గ్రీష్మశ్వేత మేఘాలు ద్విగుణీకృత తేజస్సుతో ప్రకాశిస్తున్నాయి.

ఈ అపూర్వ సమయాన, ఇరవై నాలుగవ తనయను పొందాలనే తీవ్ర తలంపుతో దక్ష ప్రజాపతి నిర్వహిస్తున్న యజ్ఞానికి ప్రసన్నుడై బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై పరమశివుని అనుమతి బడయక ఆదిశక్తి దాక్షాయణిగా తనకు జన్మిస్తుందని వరము ఒసగాడు. కానీ ఆ కన్యకను పరమశివునికే ఇచ్చి వివాహమొనర్చాలని నియమం విధించాడు. ఈ నియమానికి దక్షుడు అంగీకరించాడు.

జరిగిన వృత్తాంతమును వివరించడానికి నందీశ్వరుడు కైలాసానికి పరుగెత్తుకు వచ్చాడు. పరమశివుని పక్కన దివ్య తేజస్సుతో ఆసీనురాలై ఉన్నది ఆదిశక్తి. విషయం తెలుసుకొని దీనవదనంతో ఆలోచనా సాగరంలో మునిగింది. ఈ ప్రతిపాదనకు మనసు కకావికలమై ఆదిశక్తి ఇలా వచించింది... "బ్రహ్మదేవుడు అహంభావంతో కళ్ళు మూసుకుపోయి ప్రవర్తించాడు. తప్పు చేశాడు. తన అనుమతి గాని, తన భర్తయైన శివుని అనుమతి గాని బడయక, మా ప్రమేయం లేశమాత్రమైననూ లేక దక్షునికి ఇటువంటి అర్థరహిత వరమొసగడం ముమ్మాటికీ అహంభావమే. క్షమించరాని నేరం. ఇటువంటి అహంభావం వినాశకర శక్తిగా పరిణమిస్తుంది.

తన సంతాన శ్రేయస్సును, స్వజన శ్రేయస్సును కాంక్షిస్తూ బ్రహ్మదేవుడు "వసంత పంచమి" పర్వదినాన సరస్వతీ సమేతుడై యజ్ఞాన్ని నిర్వహించ తలపెట్టాడు. ఈ యజ్ఞానికి పరమ సంతుష్టుడై ఆదిశక్తి సమేతంగా ప్రత్యక్షమైనాడు పరమశివుడు.

"పరమ శివా! శంభోశంకరా! మహాదేవా! నమోనమః! జగజ్జననీ నమోనమః! ఈ సృష్టి కొన్ని కోట్ల భూమండలాలుగా నిర్మితమవడానికి సిద్ధంగా ఉన్నది. దీనికి సంపూర్ణమైన ప్రకృతిని రూపొందించాల్సిన అవసరం ఉన్నది. ఆ సమయం కూడా ఆసన్నమైనది. ఆదిశక్తి "దాక్షాయణి"గా అవతరిస్తేనే ఇది సాధ్యపడుతుంది. తదనంతరం పరమశివుడినే పరిణయమాడి ఆయన సతిగానే కొనసాగుతుంది" అని ఆదిదంపతులకు వివరించాడు బ్రహ్మదేవుడు. మానవ సామ్రాజ్య నిర్మాణార్థం దక్షప్రజాపతి ఇరవై నాలుగవ కూతురుగా "దాక్షయణి"గా అవతరించాల్సిన ఆవశ్యకతను వివరించాడు బ్రహ్మదేవుడు. ఋషులను, గంధర్వులను, అసురులను, నాగులను ఇదివరకే సృష్టించాడు బ్రహ్మ. అసిక్నీ తన మొదటి భార్య ద్వారా పంచసహస్ర కుమారులకు జన్మనిచ్చాడు. తదనంతరం "వైరుణి"ని పరిణయమాడి సహస్ర కుమారులకు, 60మంది కుమార్తెలకు జన్మనిచ్చాడు. ఇందులో మరువతి, వసు, జామి, లంబ, భాను, అరుంధతి, సంకల్ప, మహోరథ, సంధ్య, విశ్వ అను దశ కుమార్తెలు ధర్మపరాయణులను వివాహమాడారు. అదితి, దితి, దను, అరిష్ఠ, సుర్స, సురభి, వినత, తామ్ర, క్రోధవశ,ఐర, కద్రు,విశ్వ, ముని అను త్రయోదశ కుమార్తెలు కశ్యప మహామునిని వివాహమాడిరి. నలుగురు కుమార్తెలు అరిష్టనేమిని, ఇద్దరు కుమార్తెలు భృగుమహర్షి కుమారులను, ఇద్దరు అంగీరస మహామునిని, మరో ఇద్దరు కృశశ్వను వివాహమాడిరి. అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనురాధ, జ్యేష్ఠ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి అను ఇరవై

ఏడు మంది భార్యలే చంద్రకక్ష్యలో ఉండే ఇరవై ఏడు నక్షత్రాలు.

మనుచక్రవర్తి గారాలపట్టి ప్రసూతిని వివాహమాడాడు యవ్వనుడు, సమ్మోహస్వరూపుడు, ధీరుడు అయిన దక్షప్రజాపతి. వీరి దాంపత్యం అన్యోన్యంగా, ఆప్యాయంగా, ప్రేమానురాగాలతో శృంగార భరితంగా సాగింది. వీరి అన్యోన్యతకు ప్రతిరూపంగా ఇరవై ముగ్గురు కుమార్తెలు జన్మించారు. ఈ ఇరవై ముగ్గురు కుమార్తెలు శ్రద్ధ, లక్ష్మీ, ధృతి, తుష్టి, పుష్టి, మేధ, క్రియ, బుద్ధి, లజ్జ, వాపు, శాంతి, సంపూర్ణ, కీర్తి, ఖ్యాతి, సంభూతి, స్మృతి, ప్రీతి,క్షమ, సన్నతి, అనసూయ, ఊర్జ, స్వాహా, స్వాధా స్వరూపులుగా వెలుగొందుతున్నారు.

ఆయువునకు, వైవాహిక ఆప్యాయతకు నిదర్శనంగా దాక్షాయణిని ఇరవై నాలుగవ కుమార్తెగా పొందవలెనని దక్షుడు బలంగా సంకల్పించాడు. కావున అతనికి ఆ వరమొసగడం అనివార్యంమైందని, సృష్టి నిర్మాణ అవసరాలను తీర్చడానికి ఆదిశక్తిని ఎంపిక చేసుకోవడం జరిగిందని బ్రహ్మదేవుడు సవివరంగా తెలిపాడు.

"బ్రహ్మదేవా! నీ సదాశయం సర్వోన్నతంగా ఉన్నది. లోక నిర్మాణార్థం, లోక కళ్యాణార్థం మా వంతు పాత్ర పోషించడానికి మాకు ఎటువంటి అభ్యంతరము, సంకోచమూ లేదు. కానీ దక్ష ప్రజాపతి స్వార్థపూరితుడు, కర్కశుడు, లోకకంటకుడు. ఎప్పుడూ తనదే పై చేయి ఉండాలని ఎంతకైనా తెగించే అహంభావి. దాక్షాయణిగా ఆదిశక్తి జన్మించడానికి ఇది సముచిత స్థానం కాదు. పునరాలోచన చేయుము. పైగా మేము అర్థనారీశ్వర స్వరూపులం, ఏకస్వరూపలం. మేమిద్దరం ఏకంగా ఉంటేనే సంపూర్ణత్వం సిద్దిస్తుంది. అలాంటి మమ్మలను విడదీయడం నీకు భావ్యం కాదు. మానవ అవతారం దాల్చడానికి ఆదిశక్తిని నా నుండి వేరు చేయడం సరికాదు. ఈ ఎడబాటును నేను భరించలేను" అని బ్రహ్మకు తెలిపాడు శివుడు.

అయినప్పటికీ బ్రహ్మదేవుడు శివుని పరిపరి విధముల ప్రార్థించాడు. బ్రహ్మదేవుని వింత ప్రవర్తనకు సహనం కోల్పోయి ఆగ్రహోదగ్రుడైనాడు శివుడు. తన త్రిశూలంతో బ్రహ్మ పంచమశిరమును నిర్దాక్షిణ్యంగా నరికేశాడు.

సత్వరమే బ్రహ్మ తన పొరపాటును ఎరింగి మన్నించమని వేడుకొన్నాడు. చివరకు విష్ణువు యొక్క దివ్య ప్రమేయంతో లోక కళ్యాణార్థమై ఆదిశక్తి ఎడదను భరించడానికి నిరాసక్తంగానే అంగీకరించాడు శివుడు.

తన తండ్రియైన బ్రహ్మదేవుని పట్ల శివుడు ప్రవర్తించిన తీరును దుయ్యబడుతూ, ఎండగడుతూ నిప్పులు కక్కాడు దక్షుడు. శివోపాసనలు ఇకపై చేయరాదని నిర్ణయించుకున్నాడు. తన ఆజ్ఞను ధిక్కరించిన వారు శిక్షార్హులవుతారని ప్రకటించాడు. బ్రహ్మ, విష్ణువులు ఇరువురే భగవంతులని, వారిని మాత్రమే పూజించాలని ఆదేశించాడు. దక్షుడి అసముచిత నిర్ణయానికి ఏకీభవించని, ఆదేశాన్ని పాటించని శివారాధకులు రాజ్యము నుండి వెళ్ళిపోయారు.

శరీరంలో భయంకర కంపనలను పుట్టించగల అతి శీతల మంచుతో కప్పబడిన మహా విస్తృత లోయలలో ఆదిశక్తి కృప కోసం దక్ష ప్రజాపతి ఏకవస్త్రధారియై, అఖండ సంకల్ప దురంధరుడై కఠోర తపమొనర్చాడు. ఆదిశక్తిని సైతం కదిలించింది దక్షుడి అసామాన్య సంకల్ప శక్తి. భక్తుడు సంకల్పిస్తే భగవతి సైతం దిగి వస్తుందనడానికిది తార్కాణం. కోటి సూర్యసమప్రభలతో, అనిర్వచనీయ వెలుగులు విరజిమ్ముతున్న కిరీట, కంఠహార, లలంతిక, కర్ణనాసికాభరణ, మణికటి వలయాది దివ్యాభూషణ శోభితురాలై ప్రత్యక్షమైంది ఆదిశక్తి.

'ఓ దక్షా:! నీ నిశ్చల సంకల్పం, అఖండిత మనోనిబ్బరం, కఠినాతికఠినమైన కఠోర తపము నన్ను కదిలించాయి. కోరుకొనుము నీ మనోవాంఛ సిద్దిస్తుంది" అని దక్షుని అభిమతం తెలసి కూడా ఆదిశక్తి వరమొసగ సంసిద్దురాలైంది.

"ఓ జగన్మాతా! జగదీశ్వరీ! జగజ్జననీ ! సర్వలోకైకమాతా! సమస్త శక్తి స్వరూపిణీ! మాంగళ్యదాయినీ! నమోనమః! నీ రూపం మంగళకరం, నీ చల్లని చూపు ఆహ్లాదకరం, నీ ముఖారవిందం నయనానందకరం, నీ పలుకు హృదయానందకరం, నీ కరుణ జగదానందకరం. అటువంటి నీవు నా కడుపున ఇరవై నాలుగవ కుమార్తెగా జనించాలని, నీవు బుడి బుడి అడుగులు వేస్తుంటే, వడి వడి పలుకులు పలుకుతుంటే, సుడి సుడి పరుగులు తీస్తుంటే, నీవు చతుష్షష్టి కళాప్రావీణ్యురాలి అవుతుంటే చూడాలని, చూసి తరించాలని, తరించి జన్మ ధన్యం చేసుకోవాలని నా మనసు నిలువరించడానికి వీలు కానంతగా ఉవ్విళ్ళూరుతున్నది. ఈ అపూర్వ సౌభాగ్యాన్ని నాకు కలిగించు మాతా!" అని ఆదిశక్తిని పరిపరి విధముల ప్రార్థిస్తూ, స్తుతిస్తూ, సాష్టాంగ ప్రణామాలు చేస్తూ దక్షుడు తన మనోగతాన్ని బహిర్గత పరిచాడు.

" దక్షా:!నీ అభిమాతం తప్పక సిద్దిస్తుంది. నీ అర్థాంగియైన ప్రసూతి గర్భాన నేను ఇరవై నాలుగవ కుమార్తెగా జనిస్తాను. కానీ ఈ వరాన్ని గ్రహించే పూర్వం నీవు ఓ ప్రమాణం చేయాలి. ఈ కన్యక పరిణయ మాడే వరునితో నీవు సఖ్యతగా ఉంటావని మాట ఇవ్వాలి. ఈమె భర్తతో సఖ్యత వికటించితే అది భయంకర, భీకర మహాప్రళయానికి దారి తీస్తుంది. అటువంటి విభేద ప్రతిఫలం నీవు అనుభవింపక తప్పదు" అని ముందు జాగ్రత్తగా వివరించింది ఆదిశక్తి.

దక్షప్రజాపతి జగన్మాత దివ్యచరణాలను ఆశ్రయిస్తూ... "అమ్మా! నేను ఈ కన్యక సర్వవిషయాలలోను ధర్మబద్దంగా నడుచుకుంటాను. నా కడుపున జనించే సౌభాగ్యాన్ని ప్రసాదించు తల్లి ! నేను ఏ విధంగానైనా ధర్మనియతి తప్పినట్లైతే పర్యవసానాలు అనుభవించడానికి సంపూర్ణంగా సిద్దంగా ఉన్నాను" అని ఆదిశక్తికి ప్రమాణం చేశాడు.

కర్దమ మహాముని, దేవహుతి పుణ్య దంపతులకు పౌత్రిగా, దక్షప్రజాపతి, ప్రసూతి దివ్య దంపతులకు పుత్రిగా ఆదిశక్తి అవతరించింది. ఈ దివ్య సుందర సద్గుణ సౌశీల్య సుమనోహర సౌమ్య కుసుమసమానమృదు తను లలామకు " దాక్షాయణి" అని నామకరణం చేశారు. ఆ కన్యక దక్షుడి ప్రియపుత్రిగా, దక్షుని కంటి వెలుగుగా, దక్షుని హృదయ లయగా, దక్షుని బహిఃప్రాణంగా అమితమైన ప్రేమానురాగాలు, గారాల

మధ్య శుక్లపక్ష చంద్రరేఖ వలె దినదిన ప్రవర్ధమానమవసాగింది. తన కడుపున పుట్టిన ఆదిశక్తిని తన ఆరోప్రాణంగా పెంచుతున్నాడు దక్షుడు. చిన్నారి దాక్షాయణి కుడా తన తండ్రి పట్ల అంతే ప్రేమానురాగాలు, గౌరవమర్యాదలను కనబరుస్తున్నది.



F6 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20141105183849&file=Feminie_Energy.JPG

"ప్రజాపతి విరణి" కుమార్తెయైన "పాంచజన"ను తన మొదటి భార్యగా గైకొని "దితి"కి జన్మనిచ్చాడు దక్షుడు. ఈ కుమార్తె కశ్యప మహామునిని వివాహమాడి "వజ్రాంగుడు" అను అలుపెరుగని గొప్ప యోధునికి  జన్మనిచ్చింది. ఈ మహాయోధుడు అమిత బలశాలి, నిశ్శేష శత్రు సంహారి, అసామాన్య తేజో పరాక్రమశాలి. ఇట్టి వజ్రాంగుడిని పిలిచి గతంలో అనేక మంది అసురులను నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా, నిష్కర్షగా అంతమొందించిన స్వరలోకాధిపతి ఇంద్రుడిని జయించి, బంధించి తన వద్దకు తీసుకురావల్సిందిగా "దితి" ఆదేశించింది. ఈ విధంగా చేయడం ద్వారా ఇంద్రుడి అహం పటాపంచలవుతుంది. సిగ్గుతో, అవమానంతో, మానసికక్షోభతో ఇంద్రుడు కుమిలిపోతుంటే అది మరణం కన్నా దారుణం అవుతుంది.

ఈ లోగా "వజ్రాంగిణి"ని భార్యగా పొందగోరి "వజ్రాంగుడు" తీవ్ర తపమొనర్చాడు. వజ్రాంగుడి తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు వజ్రాంగిణిని వరముగా ప్రసాదించాడు. ఈ దంపతులకు జనించిన వాడు తారకాసురుడు. మున్ముందు భయంకర రాక్షసుడిగా రూపొందాడు. కుజంభా, మహిషా అనే అసురులతో సాంగత్య మేర్పరుచుకున్నాడు.

మధు ఉద్యానవనంలో "పరిపర్తీ" పర్వతాలలో తారకాసురుడు అకుంఠిత దీక్షతో, ఎటువంటి అవాంతరాలను సైతం గణింపక, ప్రచండ భానుడి తీవ్ర ప్రతాప కిరణాలను సైతం లెక్కింపక, కాలాలు, ఋతువులు ఎన్ని మారుతున్నా మొక్కవోని సంకల్పంతో బ్రహ్మదేవుడిని ప్రసన్నం చేసుకోడానికి కాలి బొటన వ్రేలిపై నిల్చుని, కరములను ఊర్ధ్వముఖంగా నమస్కార ముద్రలో జోడించి తపస్సు చేస్తున్నాడు. శత సంవత్సరాలు గడిచాయి. ఇన్ని సంవత్సరాలు కేవలం నీటిని మాత్రమే గ్రహించాడు తారకాసురుడు. తదనంతర శత సంవత్సరములు జలాన్ని సైతం త్యజించి కేవలం గాలిని మాత్రమే పీలుస్తూ తపమును కొనసాగించాడు.  మరో శత వర్షములు నీటిలో, మరో శత వర్షములు నిప్పులో, మరో శత వర్షములు తలక్రిందులుగా, మరో శత వర్షములు చెట్టు కొమ్మలకు వ్రేలాడుతూ తలక్రిందులుగా తపమును అప్రతిహతంగా కొనసాగించాడు. అనంతరం తన శరీరంలోని ఒక్కో భాగాన్ని నరికి అగ్ని దేవుడికి అర్పిస్తూ తపమును నిరుపమానముగా కొనసాగించాడు. ఇంతటి ఘోర కాఠిన్య తపమునకు చలించి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరమును కోరుకొమ్మనెను.

"బ్రహ్మదేవా! జగద్విధాతా! సృష్టికర్తా! నమోనమః! అందుకొనుము ఈ తారకాసురుని అభివాదములు. నాకు ఒకటి కాదు, రెండు వరములు ఒసగండి. ఒకటి, ఈ సృష్టిలో నాతో సమ బలశాలులు కాని, నన్ను మించిన బలశాలులు కానీ ఉండకూడదు. రెండు, నా మరణం కేవలం శివపుత్రుని చేతిలోనే జరగాలి" అని కోరుకున్నాడు తారకాసురుడు.

తారకాసురుడు కోరినట్టే బ్రహ్మదేవుడు ఈ రెండు వరాలను ఒసగాడు. ఈ రెండు వరములను పొందానన్న మదగర్వంతో,కండకావరంతో స్వర్గానికి పయనమయ్యాడు తారకాసురుడు. మహిష శిరముతో, వికార కేశజాలంతో, భీకర దంత వరుసతో, దట్టమైన కనుబొమ్మలతో,

కంపించే కనుమెరుపులతో భయంకర ఆకారం కలిగి ఉన్నాడు తారకాసురుడు. యుద్ధరీతులలో ఆరితేరిన దశకోటి స్వసైన్యంతో పాటు మహిష, కుంజర, మేఘ, కాలనేమి, నిమి, మంథన, జంభక, శుంభ వంటి రాక్షస రాజుల సైన్యాన్ని కుడా సమీకరించాడు.

ఇంద్రునికి, దేవతలకు వ్యతిరేకంగా తారకాసురుడు యుద్ధం ప్రకటించాడు. దేవగురువు బృహస్పతి సూచన మేరకు వాయుదేవున్ని రాయబారిగా నియమించాడు ఇంద్రుడు. ప్రయత్నాలన్నీ విఫలమవడంతో యుద్ధం అనివార్యమైంది. అగ్ని, వాయువు, వరుణుడు, కుబేరుడు, ఆదిత్యుడు, అశ్వినీ కుమారులు, యక్షులు, గంధర్వులు, ఇతర దేవతలతో పాటు మరుద్గణ, సంధ్యాగణ సైన్యాలకు యముడిని అధ్యక్షుడిగా నియమించాడు ఇంద్రుడు. ఈ భీకర పోరులో తారకాసురుని జయించ దేవతల శక్తి సరిపోకున్నది. తారకసురుని ధాటికి దేవతలందరూ ఏం చేయాలో పాలుపోక పలుదిక్కుల చెల్లాచెదురు అయిపోయారు. చేయునది లేక ఇంద్రుడు భయవిహ్వలుడై బ్రహ్మను శరణు పొందాడు.

తారకాసురుని బారినుండి తప్పించుకున్న ఇంద్రుడు జరిగిన వృత్తాంతమంతా బ్రహ్మకు విశదీకరంచి రక్షించుమని వేడుకున్నాడు. “తారకాసురుడు అమిత శక్తిశాలి. అతన్ని సంహరింప ఎవరితరమూ కాదు. నా నుండి పొందిన వరముల వలన అత్యంత శక్తి సంపన్నుడు కాగలిగాడు. ఆదిదంపతులైన శివపార్వతులకు జనించే సంతానం చేతిలోనే అతని మరణం లిఖించి ఉన్నది. కావున నీవు శివుని  శరణు వేడుము” అని ఇంద్రునకు సూచించాడు బ్రహ్మదేవుడు.



F7 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Tarakasura.jpg

ఇది తెలుసుకున్న తారకాసురుడు శివుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ పుత్రప్రాప్తి కలుగకూడదని నిశ్చయించుకున్నాడు. శివుడు ఇప్పుడు వివాహితుడు. దక్షుడి అభిమతానికి వ్యతిరేకంగా శివుడిని పరిణయమాడింది దాక్షాయణి. తన మరణానికి దారితీసే ఎటువంటి ప్రయత్నానికి లవలేశమైననూ అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించుకొన్నాడు. అందుకే వారి సంగమాన్ని అడ్డుకోవడానికి సర్వ విధాలా ప్రయత్నాలు చేస్తున్నాడు తారకాసురుడు.

దాక్షాయణికి ఈ విషయమై అవగాహన లేదు. ఆమె తన తండ్రి వద్దకు పయనమైంది. తన భర్తను దక్షుడు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాడో ఆమెకు అర్థం కావడం లేదు. ధర్మబద్దంగా నడుచుకుంటానని శపథం చేశాడు. కానీ చేసిన శపథానికి వ్యతిరేకంగా దక్షుడి దుష్ప్రవర్తన దాక్షాయణికి మింగుడు పడకున్నది.

పరమశివుడిని దాక్షాయణి తన బాల్యం నుంచి ఆరాధిస్తూ ఉన్నది. తన నిష్కళంక నిష్కామ భక్తితో శివుడిని జీవిత భాగస్వామిగా పొందినది. ఆది నుంచీ శివుడిని అమితంగా ద్వేషిస్తున్న దక్షుడి మనసును దాక్షయణి కకావికలం చేసింది. ఆమె చేతిని శివుడికి ఇవ్వడానికి ఎంతమాత్రమూ ఇష్టపడలేదు. క్రమంగా ఆమెకు దూరమవ్వసాగాడు. శివుడితో దక్షుడి వైరం ఓ మహా యజ్ఞానికి దారి తీసింది. ఈ మహాయజ్ఞానికి దక్షుడు తన బంధువులను, స్వజనులను, మిత్రులను, దేవతలను, ఋషులను, శ్రేయోభిలాషులను, సామంతులను, సేవకులను, పరిచారకులను, ప్రజానీకాన్ని అందరినీ సహృదయముతో ఆహ్వానించాడు. దాక్షాయణి-శివులను మాత్రం ఉద్దేశపూర్వకంగా బహిష్కరించాడు.

దాక్షాయణి-పరమశివుల వైవాహిక జీవితం అమితమైన ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా, మధురానుభూతులతో సాగుతోంది. దాక్షాయణి సేవలకు, పరిచర్యలకు, భక్తికి కడు ఉప్పొంగిపోయాడు శివుడు. శివుడితో గడిపిన మధుర క్షణాలు జ్ఞప్తికి వచ్చి తనలో తానే సిగ్గుతో నవ్వుకుంటున్నది దాక్షాయణి. ఆ ముసిముసి నవ్వులకు ఆమె ముఖం వికసిస్తున్నది. అప్పుడే విచ్చుకుంటున్న మొగ్గలా, నీటిలో ఈదుతున్న చేపలా చంచలమయ్యింది ఆమె మనసు. ఏవో మధుర జ్ఞాపకాలు ఆమె మనసుకు హాయి గొల్పుతున్నాయి.

"ఇరువురి హృదయముల సమభావ స్పందన ప్రేమ...<br>ఇరువురి మనస్సుల సంగమ చిత్తం ప్రేమ...<br>ఇరువురి చూపుల ఆప్యాయతానురాగాల మేలికలయిక ప్రేమ..."

అంటూ ఒంటరిగా ఉన్న సమయాన ప్రేమగీతాలను ఆలపిస్తున్నది దాక్షాయణి. ఆమెలో ఆలోచనాధార జలపాత ప్రవాహంలా జలజలమంటూ ముందుకు సాగుతోంది. ఆ భావప్రవాహానికి అడ్డుకట్ట వేయొద్దని మనస్సును వేడుకుంటోంది దాక్షాయణి.

పరమ శివుని శయన మందిరంలోకి అడుగుపెట్టింది దాక్షాయణి. మందహాస వదనంతో దర్శనమిస్తున్న శివుడిని చూడగానే ఆ అపరంజి బొమ్మలో సిగ్గులు మొగ్గలు తొడిగాయి. వారిరువురి దివ్య సంగమ సుముహూర్త సందర్భాన కైలాసాన్ని అత్యంత ఆకర్షణీయంగా అలంకరించమని రతీదేవి, కామదేవులను ఆజ్ఞాపించాడు శృంగార శోభన శివుడు. పుష్ప పరిమళాలు గుప్పున గుబాళిస్తున్నాయి. ఆమె మనసు ఆనందంతో పరవశిస్తోంది. శృంగార రస సంశోభితురాలై తనలో ఉప్పెనగా తన్నుకొస్తున్న అంతరంగ ప్రేమ భావాలను శివుడితో పంచుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నది దాక్షాయణి.

పరమశివుడికి అర్థాంగిని కాబోతున్నానని తెలిసిన మరుక్షణాన తన మనస్సు పొందిన ఆనందాన్ని పునరావలోకనం చేసుకుంది దాక్షాయణి. ఎంతో కాలం నుంచి ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న సుముహూర్తం రానేవచ్చింది. పద్మాలతో మహాదేవుని శయన మందిరం అలంకరించనారంభించింది దాక్షాయణి. పద్మపుష్ప వర్ణం మానసిక స్వచ్ఛతకు, ప్రశాంతతకు నిదర్శనం. ఈ పుష్పాలను మధురమైన ఆలోచనలకు, సున్నిత భావాలకు ప్రతిరూపంగా చూస్తారు. ఈ పుష్పం నిష్కళంక ఆప్యాయతను అంతులేని ప్రేమగా మలుస్తుంది. శివుడికి పద్మగుచ్ఛాన్ని అందజేస్తూ తన నిష్కామ ప్రేమను ప్రకటించాలనుకుంది దాక్షాయణి.

శయన మందిరంలో అడుగుపెట్టి పద్మపుష్పాలంకృత తల్పంపై ఆసీనుడై ఉన్న శివుడిని ఓరకంట చూసింది. ఆ పరమశివుడు కపాలమాలాధారియై, భస్మోద్ధూళితుడై, మృగచర్మాంబర ధారియై, సర్పాలంకృతుడై, వికటాట్టహాస రూపముతో దర్శనమిస్తాడని ఊహించింది. కానీ ఇందుకు భిన్నంగా శృంగార పురుషుడై, సుగంధ పరిమళభరిత పుష్పాలంకృతుడై, జాజీ చంపక కస్తూరీ మల్లికాది పుష్ప లేపనోద్ధూళితుడై దర్శనమిచ్చాడు శివుడు. అమితమైన గౌరవంతో దేవదేవునికి పాదాభివందనం గావించింది దాక్షాయణి.

శివుడు ఆమెను చిరునవ్వుతో స్వీకరించాడు. ఆమె ఇచ్చిన పద్మగుచ్ఛాన్ని అందుకొన్నాడు. ధవళవస్త్రధారిణియై తన అనిర్వచనీయ సౌందర్యంతో శివుడిని సమ్మోహితున్ని చేస్తున్నది దాక్షాయణి. ఆమె ఆకర్షణీయ శరీర వర్ణం స్వర్ణకాంతులీనుతూ నీలి పద్మాల సువాసనలు వెదజల్లుతున్నది. ఆమె నల్లని, విశాల నేత్రాలు పద్మపుష్పరేకులను పోలి ఉన్నాయి. అందుకే ఆమె విశాలాక్షి, పద్మాక్షి అను పేర్లతో ఖ్యాతి గాంచినది. ఆమె కనుబొమ్మలు అందంగా ఖడ్గపు వంపులా ఉన్నాయి. ఆమె అధరములు కమల వర్ణంలో తేనెలొలికిస్తున్నాయి. ఆమె మెత్తని, నల్లని ముంగురులను చక్కగా అల్లుకుని మల్లెపూలను అలంకరించుకున్నది. శివుడు ఆమె సన్నని నడుమును తడిమి, ఆకర్షణీయమైన వక్షోజాలను ఓరగా చూస్తున్నాడు.

"ప్రియా దాక్షాయణీ! నీవు నన్ను ఆరాధించినంతగా నేను నిన్ను మనసారా ప్రేమిస్తాను. ఇకపై నీవు "సతి"గా ఖ్యాతిగాంచుతావు" అని పరమశివుడు దాక్షాయణికి చెప్పెను.

శివుడి మధుర చుంబనానికి సతి చెక్కిళ్లు సిగ్గుతో ఎరుపెక్కాయి. ఆమె తన తలను శివుడి ఒడిలో వాల్చినది. శివుడు ఆమెను పుష్పాలంకృత తల్పంపై శయనింపజేసి చుంబన వృష్టి కురిపించాడు. శివుని సుమధుర చుంబనాలు వెచ్చగా, హాయి గొల్పేలా ఉన్నాయి ఆమెకు. సతిని తన హృదయానికి హత్తుకున్నాడు శివుడు. ఆ దివ్యసంగమ సుముహూర్తాన ఇరువురూ దివ్యానుభూతిని పొందుతున్నారు.

ఇటువంటి శృంగారభరిత సమాయన ఎవరో శయన మందిర ద్వారాలు తడుతున్నారు. శివుడు దీర్ఘశ్వాస వదులుతూ నిరాసక్తంగానే ద్వారాల వద్దకు వచ్చి తెరిచి చూడగా నందీశ్వరుడు కలవరపడుతూ... ఆటంకపరిచినందుకు మన్నించమని వేడుకొంటూ ఈ విధంగా అన్నాడు...

"పరమశివా! మిమ్మల్ని ఈ సమయాన ఆటంక పరిచినందుకు నన్ను క్షమించండి. కానీ విపత్కర పరిస్థితుల కారణంగా మీ వద్దకు రాక తప్పలేదు. తారకాసురుని చేతిలో ఇంద్రుడు ఘోరంగా ఓటమి పాలయ్యాడు. దేవతలందరూ భయకంపితులైనారు. యుద్ధమున దేవతలకు అండగా నిలవమని కోరిన బ్రహ్మదేవుని విజ్ఞాపనను దక్షుడు నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. ఇటువంటి దీన పరిస్థితిలో ఏం చేయాలో తోచక మీ దివ్య ప్రమేయాన్ని కోరుతూ బ్రహ్మదేవుడు మీకై బయట వేచియున్నాడు. ఈ కారణం చేతనే మిమ్మల్ని నేను ఆటంక పరచాల్సి వచ్చినది." పరమశివుడు సతి వంక చూశాడు. ఆమె అంగీకారం బడిసి బ్రహ్మదేవుని వద్దకు వెళ్ళాడు. యుద్ధ రంగాన తన ప్రతాపానికి ఎదురు నిలువలేక అందరూ భయకంపితులై ఎక్కడి వారక్కడ పారిపోయారన్న నిర్హేతుక విజయ గర్వంతో విర్రవీగుతున్నాడు తారకాసురుడు. సతీశివుల సంగమాన్ని ఆపడంలో కూడా సఫలీకృతుడయ్యాడు.



F8http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20150218082348&file=Incornation_of_Pravati_as_Sati.JPG

ఈ విషయం తెలుసుకున్న సతి "తారకాసురునికి గుణపాఠం నేర్పాల్సిందే" అనుకొంటూ తల పైకెత్తి చూడగా పెద్ద విమానాలు దక్షిణ దిశగా వెళ్తున్నాయి. విచారణ గావించినపిమ్మట తన తండ్రియైన దక్షుడు మహాయజ్ఞం చేయ తలపెట్టినట్టు తెలిసింది.

" మహాదేవా! మనం వెళ్ళి యజ్ఞక్రియలో పాల్గొందాం" అని శివుని అభ్యర్థించింది సతి.

"సతీ! మనకు ఎటువంటి ఆహ్వానం కానీ, కనీసం వర్తమానం కానీ అందలేదు" అన్నాడు శివుడు.

సతి బిగ్గరగా శ్వాసిస్తూ..."ఇది నా తండ్రి నా పుట్టింట్లో నిర్వహిస్తున్న యజ్ఞం. మనకు ఆహ్వానం అవసరం లేదు" అని అన్నది. "ఎందుకు ?" అంది సతి. ఆమె కన్నీటి ప్రవాహం ఎడతెరిపి లేకుండా సాగుతోంది.

" సతి! ఊరడిల్లుము. నేను చెప్పింది విను. నన్ను అర్థం చేసుకోడానికి ప్రయత్నించుము " అని మరీ మరీ శాంతింపచేయసాగాడు శివుడు.

" ఏమి అర్థం చేసుకోవాలి మహాదేవ! ఆయనతో సంధి కుదుర్చుకోవడం మీకు ససేమిరా ఇష్టం లేదని అర్థం చేసుకోవాలా? నా పుట్టింటికి వెళ్ళే స్వేచ్ఛను మీరు కాలరాస్తున్నారని అర్థం చేసుకోవాలా? ఏమి అర్థం చేసుకోవాలి?" అని ఉచ్ఛస్వరంలో శివుడితో వాగ్వాదం కొనసాగించింది సతి.

"నీవు నీ తండ్రికి మళ్ళీ దగ్గరవ్వాలని నేను మనసారా ఆకాంక్షిస్తున్నాను. నీ తండ్రిని శాంత పర్చడానికి మరో సందర్భాన్ని ఉపయోగించుకుందాం. ఇప్పటికైతే ఈ యజ్ఞాన్ని ఇలా సాగిపోనిమ్ము" అని శివుడు సతిని సమాధాన పరిచి నిశ్శబ్దంగా ఉన్నాడు.

శివుడి నిశ్శబ్దాన్ని భరించలేకున్నది సతి. ఇరువురి మధ్య కొంత సమయం ఒళ్ళు జలదరించే నిశ్శబ్దం చోటుచేసుకున్నది.

శివుడి వదనం అనంగీకారసూచకంగానే ఉన్నది. ఈ విషయంలో రాజీ పడడానికి ఏ మాత్రం సుముఖంగా లేడు శివుడు. ఇది గమనించిన సతి " మంచిది మీ దారి మీది, నా దారి నాది" అని వేరుపోవడానికి సిద్ధపడింది.

సతి తీసుకున్న ఈ నిర్ణయానికి నిశ్చేష్టుడై "లేదు, నీవు నా నుండి దూరమవడానికి వీలులేదు. ఈ ఎడబాటు నేను భరించలేను" అని ఆపబోయాడు శివుడు.

" దయచేసి నా మాట విను. నీవు ఈ యజ్ఞానికి వెళ్ళడం వలన ఒరిగే సత్ఫలితం ఏమియునూ లేదు. నీకు అక్కడ సాదర స్వాగతం లభించదు. నీ మనసు మరింత గాయపడుతుంది. నీ మానసిక్షోభను నేను చూడలేను. దయచేసి నీ పట్టుదలను సడలింపుము. నా మాట పెడచెవిన పెట్టక ఈ ఒక్కసారి నేను చెప్పినట్టు నడుచుకొనుము" అని ఆమెను ఆపడానికి శత విధాలా ప్రయత్నించాడు శివుడు.

" నేనేమీ యుద్ధానికి వెళ్ళడం లేదు. నేను వెళ్ళేది నా పుట్టింటికి. నా తండ్రి నన్ను మానసిక్షోభకు గురిచేస్తాడని భ్రమపడకండి" అంటూ ఆవేశంగా బదులిచ్చింది సతి.

ఆయన ఇలా చేయడనుకుంటున్నావా?" ప్రశ్నించాడు శివుడు.

" అది నా ఇష్టం మహాదేవ! నా పట్ల మీ హృదయంలో లవలేశమైనను ప్రేమాభిమానాలు ఉన్నా నన్ను అడ్డకోరు. నా అభీష్టాన్ని తిరస్కరించరు" అని శివుడిని ఒప్పించడానికి ఆఖరి ప్రయత్నం చేసింది సతి

ఆమె అభ్యర్ధనను నిస్సంకోచంగా, నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు శివుడు. సతి కూడా శివుడిని వదిలి వెళ్ళిపోయింది. యజ్ఞానికి హాజరు కాబోయే ముందు జరిగిన వృత్తాంతమును పునరావలోకనం చేసుకుంటూ... ఆలోచనాముద్రలోకి జారుకుంది. సతి ఎడదను భరించలేక ఎన్నాళ్ళు ఒంటరిగా, జీవచ్ఛవంగా తనకే తెలియనంతగా కృంగి, కృశించి, కుమిలిపోయాడో శివుడు. శ్వాసించడం మానేశాడు, ధ్యానించడం మానేశాడు, వీక్షంచడం మానేశాడు, శ్రవణించడం మానేశాడు. సతీ విరాగాన్ని తలచుకుంటూ, కలతకంటూ, దిగులు పడుతూ, దీనుడౌతూ, ఆమెను మరవలేక, కలవలేక మహాజడపదార్థంగా నిస్తేజితుడయ్యాడు పరమశివుడు.

శివుని వద్దకు నందీశ్వరుడు వినుతెంచాడు. సతీ ఎడదతో కుమిలిపోతున్న శివుని చూసి... "మహాదేవ! జగన్మాత ఎక్కడికి వెళుతున్నది? మీ కరుణామృత వదనంలో కలవరం గోచరమవుతున్నది. ఏం జరిగింది పరమేశ్వరా?" అని విచారిస్తున్నాడు నందీశ్వరుడు.

" వెళ్ళు నంది! సతి తన గమ్యస్థానానికి భద్రంగా చేరిందో? లేదో? ఆమెకు తోడుగా వెళ్ళు" అని నందీశ్వరుని ఆజ్ఞాపించాడు పరమేశ్వరుడు.

జగదంబిక కైలాసంలోకి అడుగిడినపుడు కుసుమాలు విచ్చుకున్న తీరును, పర్వత శ్రేణులు, శిఖరాలు కాంతులీనిన తీరును, ప్రమథ గణాలు సారూప్యమునొంది ఆనందించిన తీరును, పూర్వ వైభవాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నాడు నంది. ఆమె దక్షసామ్రాజ్యం వైపునకు వడివడిగా వెళు తుండగా గమనించాడు.

దాక్షాయణి బాల్య స్మృతులను స్పష్టంగా జ్ఞాపకముంచుకుంది. ఆనాటి మధురానుభూతులు ఆమె మదిలో నిండా మెదులుతూనే ఉన్నాయి.

గగనతలంలో అసంఖ్యాక నక్షత్రాలతో పాటు దాక్షాయణిని చూసి బహు ముచ్చట పడేవాడు దక్షుడు. ఆ చిన్నారి పుత్తడి బొమ్మ తన పక్కన ఆసీనురాలై ఉండగా అంతరిక్ష రహస్యాలెన్నింటినో ఆమెకు బోధించేవాడు. దట్టమైన మేఘ సమూహాలు సైతం దక్షుని దృష్టిని అడ్డుకోలేక పోయేవి. మేషరాశి మొదలు నక్షత్రాలన్నింటినీ గణించ ప్రయత్నించేవాడు దక్షుడు. కానీ ప్రతీపర్యాయం లెక్క తప్పేది. తన పక్కనే కూర్చున్న దాక్షాయణికి నక్షత్రాలను చూపించుకుంటూ ఇలా అనేవాడు... "సూర్యచంద్రనక్షత్రాలు తూర్పున ఉదయిస్తాయి, పడమట అస్తమిస్తాయి. మీ తాతగారైన బ్రహ్మదేవుడు అంతరిక్ష వలయంలో అర్థసమయం ఉత్తరాన, మరో అర్థ సమయం దక్షిణాన సూర్యచంద్రులు ఎలా ఉదయిస్తారో కూడా చూపించాడు".

" అంతరిక్ష వలయం అంటే ఏమిటి?" అని దక్షుడిని ప్రశ్నించింది చిన్నారి దాక్షాయణి.

" నా చిట్టీ తల్లీ! నా బంగారు కూన! అంతరిక్ష వలయం అంటే భూమండల ధృవాలు మరియు భూ మధ్యరేఖ నుంచి ఆకాశంలో కొన్ని గుర్తులను ఏర్పాటుచేసి పదార్థాల యొక్క కోణస్థానాలను ఆవిష్కృతం చేయడమన్నమాట" అని బదులిచ్చాడు దక్షుడు.

"నక్షత్ర మండలం అంటే ఏమిటి?" మరో ప్రశ్న అడిగింది దాక్షాయణి.

"అసంఖ్యాక నక్షత్రాల సమూహాన్ని నక్షత్ర మండలం అంటారు" అని సమాధానమిచ్చాడు దక్షుడు.

దాక్షాయణిలో ఆసక్తి పెరిగింది. "రాశి అంటే ఏమిటి?" అని మరో సందేహాన్ని వెలిబుచ్చింది.

"రాశి అంటే ఆకాశం చుట్టూ ఉండే ఓ ఆకారం. ఇందులో సూర్యచంద్రగ్రహాదులు గోచరమవుతాయి" అని సావకాశంగా దాక్షాయణి ప్రశ్నలకు బదులిచ్చాడు దక్షుడు.

దాక్షాయణి తనలోని అంతర్నిహిత కుతూహలానికి అడ్డుకట్ట వేయకుండా, జ్ఞాన సముపార్జనాసక్తురాలై... "ఆకాశం ద్వాదశ రాశులుగా ఎలా విభాజితమయ్యింది?" అని మరో ప్రశ్న సంధించింది.

ఆమె జిజ్ఞాసను గ్రహించిన దక్షుడు ఓపికగా ఇలా బదులిచ్చాడు. "ఒక వర్షపు కాలమానమున భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుంది. భూమి నుండి వీక్షిస్తే సూర్యుడే, నక్షత్రాల నేపథ్యంలో, ఎంతో దూరం కదిలినట్టు కనిపిస్తాడు. సూర్యుడు ఈ రకంగా అండాకార మార్గంలో పయనిస్తాడు. సూర్యుడు పయనించినట్టు అనిపించే ఈ నక్షత్ర మండల మార్గాన్ని "రాశి" అంటారు. మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనస్సు, మకరం, కుంభం, మీనం అనునవి ద్వాదశ రాశులు. చంద్రుని యొక్క దశలకు అనుగుణంగా సంవత్సర కాలాన్ని ద్వాదశ మాసాలుగా విభజించడం జరిగింది. ప్రతి మాసంలోనూ అండాకార మార్గంలో సమఖండిత పయనాన్ని "రాశి"గా పిలుస్తారు.

"నక్షత్రాలను మేషరాశి నుండే ఎందుకు లెక్కిస్తారు?" ప్రశ్నించింది దాక్షాయణి.

"సూర్యుని గమనం ప్రతి సంవత్సరము మేషరాశి నుండి ప్రారంభమై ఉత్తర దిశగా కొనసాగుతుంది. రాశులలో "మేషం" ప్రథమమైంది. ఈ రాశి అంతరిక్ష రేఖాంశంలో ముప్పై ఖండములు ఉంటుంది." అని బదులిచ్చాడు దక్షుడు.

అరుణ వర్ణంలో ప్రకాశిస్తున్న ఆర్ద్ర నక్షత్రాన్ని చూపిస్తూ ఇలా అంది దాక్షాయణి, "తండ్రీ! అంతరిక్ష కక్ష్యలో ఇది నా అభిమాన నక్షత్రం. వృషభాకారంలో ఉన్న ఈ నక్షత్రంపై నా శివుడు విరాజమానమై సంచరిస్తాడు."

సంశయవదనంతో దక్షుడు తన శిరమును ప్రసూతి వైపునకు త్రిప్పి... "ఏమిటీ మాటలు.! 'నా శివుడు' అన్న మాట ఏమిటి? ఎక్కడి నుంచి వచ్చింది దాక్షాయణికి ఈ మాట?" అని ఉచ్ఛస్వరంలో అడిగాడు.

"దాక్షాయణి చిన్నపిల్ల, దానిని మీరు అర్ధరాత్రుల వరకు పడుకోనీయకుండా నక్షత్రాలు, వాటి సంఖ్య గురించి చర్చిస్తుంటే అది శివారాధనలో పడింది" అని బదులిచ్చింది ప్రసూతి.

దాక్షాయణి తన హృదయంలో శివుడిని నిలుపుకున్న విషయం అవగతం కాగానే దక్షుడు నిశ్చేష్టుడయ్యాడు. త్రినేత్రుడు, స్మశానవాసి, సర్పధారి, మృగచర్మధారి, భస్మోద్ధూళితుడు అయిన శివుడు దాక్షాయణికి సరైన భాగస్వామి కాజాలడు. అతను మనలో ఒకడు కాదు, మనలాంటి వాడూ కాదు. మోక్ష కాముకురాలైన స్త్రీ మాత్రమే  శివసాంగత్యాన్ని అభిలషిస్తుంది. దాక్షాయణి సాధారణ పడతి కాదు. ఆమె తన మనస్సును శివుడిపై నిలపడం అణుమాత్రమూ భావ్యం కాదనుకున్నాడు దక్షుడు.

మహారాణి ప్రసూతి తన కుమార్తె మనసును అర్థం చేసుకున్నది. ఆమె దాక్షాయణిని పరమశివ భక్తాగ్రగణ్యురాలిగా సాకింది. శివమహిమలను, శివగాథలను ప్రబోధిస్తూ దాక్షాయణి ఎదలో శివుడి పట్ల అపార భక్తిప్రపత్తులను నింపింది. దాక్షాయణి యవ్వనవతియై శివుని వివాహమాడ కలలుగంటోన్నది.

విష్ణు భగవానుని ఆలయాన్ని నిర్మించాడు దక్షుడు. ఆ ఆలయంలో శివుడికి ఇసుక రేణువంత స్థలం కూడా కేటాయించలేదు. "లింగోద్భవాకారరహితంగా శ్రీమహావిష్ణువు ఈ ఆలయంలో ఎన్నటికీ కొలువుండజాలడు" అని దాక్షాయణికి వివరించాడు మహర్షి దధీచి. దక్షుని ఆగ్రహం ఆ నియమాన్ని ఉల్లంఘించింది. శివుని అస్థిత్వాన్నే ప్రశ్నించాడు దక్షుడు. విష్ణుమూర్తి విగ్రహం ముందు శివలింగాన్ని ప్రతిష్ఠించింది దాక్షాయణి. ఇది తెలిసిన దక్షుని హృదయాన అగ్నిపర్వతం బద్దలై నిప్పులు కక్కింది. తన తండ్రి అభీష్టానికి వ్యతిరేకంగా లింగప్రతిష్ఠాపన గావించినందుకు తనను మన్నించమని మరీమరీ వేడుకో ప్రయత్నించింది దాక్షాయణి.

కానీ దక్షుడు ఆమెకు అంత అవకాశం ఒసగలేదు. ఆమె చేతికి బిల్వ పత్రాలు ఇచ్చి శివుడి ఉనికిని నిరూపించమన్నాడు దక్షుడు. మనసా, వాచా, కర్మణా పరిశుద్ధ, పరిపూర్ణ హృదయంతో శివుడిని ప్రార్థించింది దాక్షాయణి. కళ్ళెదుట శివ స్వరూపం సాక్షాత్కారమయ్యింది. ఆ దివ్య మంగళ స్వరూపుని, దేవదేవుడిని తొలిసారి వీక్షించిన దాక్షాయణి తన్మయత్వంతో మైమరచిపోయింది. తన కళ్ళను తానే నమ్మలేకపోయింది.

పరమశివుడి ప్రాముఖ్యతను, అస్థిత్వాన్ని సంపూర్ణంగా నిరాకరించిన దక్షుడు ఆ అభయంకరుడిని, ఆప్తజనబంధువుని, దివ్య తేజోవంతుడిని చూసి నిశ్చలితుడయ్యాడు.

శివుడు చిరునవ్వులు చిందించాడు. ఆయన నిష్కళంక, నిరుపమాన నవ్వులు పర్వతాలలో, లోయలలో మార్మోగినవి. సూర్యుడు మరింత తేజస్సుతో కిరణాలను ప్రసరిస్తున్నాడు. వాయువు మరింత వేగంతో వీస్తూ ఆహ్లాదాన్ని గొల్పుతోంది. ఒక్కసారిగా నిశ్చేష్టుడైన దక్షుడు తన హృదయాంతరాళంలో శివుడే దాక్షాయణికి సరైన భాగస్వామి అని తలచాడు. శివుడు సామాన్యుడు కాదు. పరమశివుడంతటి వాడిని తన అస్థిత్వాన్ని గురించి, అర్హత గురించి, పుట్టుక గురించి నిలదీయడం ఘోరాపరాధమే అవుతుందని గ్రహించాడు దక్షుడు.

అసామాన్య సంజీవశక్తిని సముపార్జించుటకు శుక్రాచార్యుడు చేస్తున్న శివధ్యానం ఇంద్రుడిని అమితంగా కలవర పెట్టసాగింది. ఇంద్రునికి అభయమిచ్చాడు దక్షుడు. శ్రీమహావిష్ణువుపై అపార విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ.. అసురుల బారి నుండి దేవతలను రక్షించ అండగా ఉంటానని ప్రమాణం చేశాడు. ఈ విషయమై ఇంద్రుడు ఓ పెద్ద సభను నిర్వహించ నిర్ణయించాడు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పరమశివుడిని ఆహ్వానించమని దక్షుడి సూచన అందరినీ నిర్ఘాంతపరిచింది.

తన తండ్రియైన బ్రహ్మదేవుని శపించిన ఉదంతాన్ని మనసులో నిక్షిప్తం చేసుకొని అప్రతిహత ప్రతీకార జ్వాలతో రగులుతున్న దక్షుడి ఉపస్థితిలో  పరమశివుడు సభకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. పరబ్రహ్మస్వరూపుడైన లయకారుడు భౌతిక ప్రపంచం యొక్క అహంభావ పూరిత వాంఛలకు గానీ, దక్షుడి దురుసుతనానికి గానీ చలించడు.

శివుడి ప్రేమలో మునిగిన దాక్షాయణికి "సర్వం శివమయం"గా తోస్తున్నది. తన తండ్రి యొక్క దుస్వాభావిక ప్రవర్తన పట్ల శివుడి ఆగ్రహాన్ని ఎదుర్కొనడానికి భయపడింది దాక్షాయణి. తన హృదయంలో ప్రేమగా ప్రతిష్ఠించుకున్న ప్రాణేశ్వరుడా? లేదా తనను ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించే తండ్రి దక్షుడా? ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేసుకోవాలో పాలుపోక సందిగ్ధంలో ఉన్నది దాక్షాయణి.

పరమశివుడిని యశోఘ్నుడని, నిరపత్రపుడని అభివ్యక్తీకరించాడు దక్షుడు. "యశోఘ్నుడు" అంటే మనస్సును (కీర్తి ప్రతిష్టలను) దహించేవాడని, "నిరపత్రపుడు" అంటే "వికార ఆకారుడు" అని అర్థాలు కానీ దాక్షాయణి ఈ నామార్థాలను మరో విధంగా విశ్లేషించింది.

"యశోఘ్న" అంటే "శివుడి మనస్సు అందరి యశస్సులను దహించి వేసేది" అని, "నిరపత్రపుడు" అంటే "దీనజన బంధువు" అని శ్లాఘించింది. విష్ణు భగవానుని దరి చేరలేని నిమ్నస్థాయి జీవాలకు శివుడు ఆశ్రయం కల్పిస్తాడు. కాబట్టి "నిరపత్రపుడు" అన్న నామ శివుడికి చక్కగా సరిపోతుందని భావించింది దాక్షాయణి.

శపించగల శక్తి ఉన్నా శివుడు దక్షుడిని శపించ లేదని గుర్తుంచుకున్నది దాక్షాయణి. శివుడు ఓరిమి వహించాడు. నిశ్చబ్దంగా, తుల్యమానంగా ఉన్నాడు. ఇది పరమశివుడి ఔన్నత్యాన్ని , దివ్యత్వాన్ని సూచిస్తుంది. శివుడు పరమసహనశీలి, ప్రశాంత చిత్తుడు, ఆధ్యాత్మిక జీవితం పట్ల దక్షుడి అనాసక్తత శివుని కోపోద్రిక్తున్ని చేసింది. "శివుడు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి. అంతటి సమున్నత ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నుడు సర్వజీవుల పట్ల అభేదభావంతో ఉంటాడు" అని తన దృష్టికోణం నుంచి విశ్లేషించుకుంది దాక్షాయణి.

దక్షుడు తను మెచ్చిన వ్యక్తినే దాక్షాయణి వివాహమాడాలని కోరుకుంటున్న విషయం తెలియగానే ఆమె నిర్ఘాంతపోయింది. తన నిష్కళంక, నిర్వికల్ప, నిష్కామ ప్రేమను స్వీకరించమని శివుని వేడుకొంది దాక్షాయణి. జీవితము, భౌతిక శరీరములు అశాశ్వతమైనవని, తాను వాటికి అతీతుడనగుట చేత ఆమెను పరిణయమాడ యోచన తనకు ఎంత మాత్రమూ లేదని చెప్పాడు శివుడు. శివుడి వివరణను విన్న దాక్షాయణి ఒక్కసారిగా హృదయం బరువెక్కింది. ఆమె స్పృహ కోల్పోయింది. ఆ సమయాన పరమశివుడు "తాండవ నృత్యం" చేసి ఆమె జననీజనకులు అంగీకరిస్తేనే ఆమెను వివాహమాడతానని స్పష్టం చేశాడు. శివుడి నిర్ణయాన్ని గౌరవించింది దాక్షాయణి. ముక్కంటి కోసం ఎన్ని వర్షములైనను వేచి ఉండటానికి సిద్ధపడింది. వీరి సంభాషణను చాటుగా ఆలకించిన ప్రసూతి... "శివుడు మంచితనానికి ఓ మచ్చుతునక" అని తన మనసులో శ్లాఘించుకుంది. దాక్షాయణికి అండగా నిలిచేందుకు నిర్ణయించుకొన్నది.

దక్షప్రజాపతి మనస్సు మహారాణి ప్రసూతికి తెలుసు. దాక్షాయణి వివాహం శివుడితో గాక ఎవరైనా మహావీరుడైన చక్రవర్తికి ఇచ్చి వివాహం చేయనెంచాడు. దాక్షాయణి ఈ విషయంలో పట్టుదలతో ఉన్నది. అన్ని గొప్ప సంబంధాలను సైతం తిరస్కరించింది. తన కాలమంతా శివారాధనకై కేటాయించింది. చివరికి ఆమె నోములు ఫలించాయి. శివుడు ఆమె చేతిని స్వీకరించ నిర్ణయించుకున్నాడు. సంవత్సర కాల ఉ పాసనానంతరం శివుడు ప్రత్యక్షమై ఆమెను ఆశీర్వదించాడు. ఆమెను తనతో రమ్మన్నాడు. తన తండ్రి అనుమతి బడిసి తీసుకెళ్ళమంది దాక్షాయణి.

మూర్ఖత్వానికి నెలువెత్తు నిదర్శనమైన దక్షుడు తమ వివాహానికి అంగీకరించడని ఎరిగిన శివుడు ఇలా అన్నాడు... "దాక్షాయణీ! నీ తండ్రి అంగీకారంతోనే మన వివాహం జరుగుతుంది. అంత వరకు నీవు చదరంగం ఆడటం నేర్చుకొనుము. ఆ ఆటలోని రహస్యాలను, మెళు కువలను క్షుణ్ణంగా అధ్యయనం చేయుము. ఈ లోపు నీ తండ్రి స్వయంవరం ఏర్పాటు చేస్తాడు. చదరంగంలో నీపై గెలుపొందిన వానినే వివాహమాడుము".

మహారాణి ప్రసూతి వారి సంభాషణను విన్నది. నందీశ్వరుని సహాయం కోర నిర్ణయించుకున్నది. ఈ చదరంగం క్రీడలో దాక్షాయణికి శిక్షణనిమ్మని, ఆటరీతులను, మెళుకువలను స్పష్టంగా బోధించమని నందీశ్వరుని అభ్యర్థించింది ప్రసూతి. ప్రసూతి అభ్యర్థనను తన నైతిక బాధ్యతగా స్వీకరించిన నందీశ్వరుడు ఇలా అన్నాడు. "దివ్యమాత! చదరంగం అనే ఈ ఆటను మొదట ఫలకంపై ఆడాలి. దీనికి సరైన గురువు మేష చక్రవర్తియైన అష్టపాదుడు. ఆయన నామానికి తగ్గట్టుగానే చదరంగ ఫలకం చతుష్షష్టిచతురస్రాలను కలిగి ఉంటుంది. ఈ ఆటలో అపార ప్రావీణ్యం కలవాడు, ధీశాలి, మేధావి, వ్యూహరచనా నిపుణుడు, యుక్తిమంతుడు అష్టపాదుడు. హేమకూట పర్వతలోయలలో నివాసముంటున్నాడు. దాక్షాయణి అక్కడకు వెళ్ళాలి. దయచేసి నన్ను అనుసరించండి."

దాక్షాయణి నందీశ్వరుని అనుసరిస్తూ ఎగుడుదిగుడుగా ఉన్న హేమకూట పర్వతం అధిరోహిస్తుండగా ఆమెకు "ఓం నమ: శివాయ" అను పంచాక్షరీ మంత్రోచ్ఛారణ వినిపించింది. ఈ పంచాక్షరీ మంత్ర ధ్వని మార్గాన్ని అనుసరించసాగింది దాక్షాయణి.

తన అర్థాంగియైన మేషరాణి సురప్రియతో కలిసి పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తున్నాడు మేషాధిపతి అష్టపాదుడు. వారి చుట్టూ నానారకాల మేషాలు కూర్చుని ఉన్నాయి. మేష శిరముతో మానవ శరీరాన్ని కలిగిన మేష దంపతులను తిలకించింది. అష్టపాదుడు స్థూల శరీరంతో విశాలమైన శిరము, విశాలమైన నేత్రములు, ఖడ్గపు అంచులాంటి పదునైన చెవులు, చెక్కిళ్ళపై అరుణవర్ణ వలయాలు కలిగి ఉన్నాడు. అతని గిట్టలు పర్వతారోహణకు అనువుగా ఉన్నాయి. ఓ ఘాటు సుగంధ ద్రవ పదార్థం ఆయన శరీరం నుంచి స్రవిస్తున్నది.

మేషరాణి సురప్రియను కూడా గమనించింది దాక్షాయణి. స్త్రీ శరీరంపై మేషముఖాన్ని అమర్చినట్టున్నది. మేషాధిపతి అష్టపాదుని పక్కనే ఆసీనురాలై ఉన్నది సురప్రియ. ఆకర్షణీయమైన నేత్ర గోళాలు, పెద్ద మెడ, రెండు కొమ్ములు, కృష్ణశ్వేత వర్ణములో విచిత్రంగా ఉన్నది.

"మేషములు అమిత మేధస్సు కలిగినవి. అవి నూతన విషయాలను అన్వేషిస్తుంటాయి. తోపుడు రథాలను లాగడంలో, మందకు నాయకత్వం వహించడంలో ఆరితేరి ఉంటాయి. మేషాలు వాటి మధ్య అసామాన్య సమన్వయం కలిగి ప్రమాదకార ప్రదేశాలను సైతం అవలీలగా, తులనాత్మకంగా దాటగల నేర్పు కలిగి ఉంటాయి. తమపై దాడికి దిగేవారిని సమర్థవంతంగా ఎదుర్కొంటాయి. మనుషులను వాటి తలలతో గట్టిగా కుమ్ముతాయి. మేషముల ఆయుప్రయాణం 15-18 సంవత్సరముల మధ్య ఉంటుంది. మానవ సహాయం లేకుండా మేషాలు జన్మనివ్వగలవు జన్మనిచ్చు సమయాన అజ్ఞాతంలో ఉండడానికే ఇష్టపడతాయి. తాము జన్మనిచ్చిన చిన్న మేషకూనలకు పర్వత జీవనాన్ని అలవాటు చేయడానికి కావలసిన శిక్షణనిస్తాయి తల్లి మేషాలు. మేషకూనలు పరస్పరం కూడా ఎంతో నేర్చుకుంటాయి.

మేషక్షీరము నోరూరించే మధురమైన రుచి కలిగి అమోఘంగా, ఆరోగ్యదాయకంగా ఉంటుంది. మేషాలను బలిసమర్పణకు కూడా ఉ పయోగిస్తారు. మందసంఖ్యను పెంచడం కొరకు ఆడ మేషాలను సాధారణంగా బలిసమర్పణ నుండి మినహాయిస్తారు. మేషకేశములను గొంగళ్ళ ఉత్పత్తికి ఉపయోగిస్తారు. నీటిని, ఇతర ద్రవాలను నిల్వ ఉంచడానికి మేష చర్మాన్ని ముంతలు, పాత్రల ఉత్పత్తికి ఉపయోగిస్తారు" అని నందీశ్వరుడు దాక్షాయణికి వివరించాడు.

మేషదంపతులు అష్టపాదుడు, సురప్రియులు నందీశ్వరునితో పాటు దాక్షాయణిని వీక్షించి, అపార భక్తితో ఆమెకు పాదాభివందనం చేసి... "అమ్మా! దివ్యమాతా! జగదంబికా! నీ దర్శన సౌభాగ్యం కలిగినందుకు మేము నిజంగా అదృష్టవంతులము. ఎన్నో వర్షములు కఠోర తపస్సు చేస్తేనే గాని లభ్యంకాని నీ దర్శనభాగ్యం మాకు కలిగినది. మేము ధన్యులమయ్యాము. మేషప్రపంచానికి సాదర స్వాగతం" అని దాక్షాయణి అమిత గౌరవంతో ఆహ్వానించాడు అష్టపాదుడు.

వారు దాక్షాయణిని బిల్వవృక్షము వద్దకు తోడ్కొని పోయి, ఆ వృక్ష ఛాయలో ఆమెను ఆసీనురాలవమని... "తల్లీ! దాక్షాయణి మాతా! మీ రాకకు కారణమేమి? ఈ దాసదాసీలు మీకు చేయగల సేవ ఏమి? ఆనతీయుము తల్లి నీకు సేవ చేసే అపూర్వ సౌభాగ్యాన్ని మాకు ప్రసాదించుము" అని వినయ విధేయతలతో పలికిరి.

దాక్షాయణి అచ్చెరువొంది, తెలుసుకోవాలనే కుతూహలంతో ఇలా అన్నది... "ఓ మేషరాజా! నేను ఇక్కడికి వచ్చినప్పటి నుంచి నా మనస్సును ఓ సందేహం తొలుస్తున్నది. మీ ఈ విచిత్ర శరీరాకృతి ఏమిటి? మేషములు ఇంతటి వాక్ప్రతిభను కనబరచడమేమిటి? ఎక్కడి నుంచి వచ్చింది మీకు ఈ అసాధారణ లక్షణం? ఇదెలా సాధ్యపడింది? ఇదంతా తెలుసుకోవాలని నా మనస్సు ఉవ్విళ్ళూరుతున్నది."

మేషరాజు ఈ విధంగా సెలవిచ్చాడు... "మాకు ఇంతటి వాక్ నైపుణ్యం పరమశివుని దివ్యాశీస్సులతో లభించినది. మేము పరమశివుని మహాభక్తులము. మేము ఒకనాడు దివ్య కైలాస పర్వతమునకేగినాము. మహనీయులగు యోగుల చేతను, సురసిద్దగంధర్వ కింపురుషాదుల చేతను సేవింపబడుతూ, మనోహరమైన ఆ పర్వత శిఖరమునందు జగత్కర్తయైన పరమేశ్వరుడు ప్రమథ గణములచే పరివేష్టింపబడి, ప్రసన్నుడై, జగన్మాత ఆదిశక్తి సమేతుడై కూర్చొని ఉన్నాడు. వైభవోపేతంగా అందరిచేత సేవలదుకుంటున్న ఆదిశక్తి సమేత శివసాక్షాత్కార భాగ్యం మాకు లభించినది. "మహావ్రత ధీర" (అనగా బ్రహ్మచర్యం పాటించేవాడని అర్థం) అన్న మా సంబోధనకు ఆదిశక్తి ఆగ్రహించి... "మేషశిరులౌదురుగాక!" అని శపించింది. ఆ జగన్మాత శాపవచన ఫలితమే మా ఈ రూపములు. పరమశివుడు మౌనముగా జరుగుతున్నదంతా వీక్షిస్తున్నాడు. శివుడి స్పందనారాహిత్యానికి కారణమేంటని జగన్మాత సంశయిస్తూ ఇలా అడిగింది "మహాదేవా! నిండు సభలో అష్టపాదుని సంబోధనపై మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు?"

పరమశివుడు ఇలా వివరణిచ్చాడు.

"మహాదేవి! నా మౌనానికి కారణం ఉన్నది. అందుకే నేను స్పందించలేదు. వారి నిష్కామ భక్తిపూర్వక సేవను అర్థం చేసుకొనుము. వారి సేవ అపూర్వం, అద్భుతం, అనిర్వచనీయం. భగవత్సేవ ఒక్కటే శ్వాసగా, ధ్యాసగా జీవిస్తున్నారు. వారికి ఏ గ్రహం కూడా కీడు చేయలేదు. నిజానికి అష్టపాదుడి సంబోధనలో పొరపాటు ఏమున్నది. తను అన్నది ఒక్కసారి విశ్లేషించుము...

స్వర్గాపవర్గ-నరకేష్వ అపి తుల్యార్థ-దర్శిన మహావ్రతధీర!"

"ద్వంద్వార్థమైనది పదార్థపూరిత ప్రపంచం. భక్తులు ఈ ద్వంద్వానికి అతీతులై తమని తాము సమున్నతంగా మార్చుకుంటారు. భగవంతునికి అనునిత్యం పారమార్థిక సేవ చేయడంలో మునిగిన భక్తులు సహజంగానే సంపూర్ణ జ్ఞానవంతులై, పదార్థ ప్రపంచం నుండి దూరంగా ఉంటారు. అటువంటి భక్తులను ప్రాపంచికానుభూతులైన మానావమానాలు, నిరాశానిస్పృహలు, క్షణికమైన భోగకామములు ప్రభావితం చేయలేవు. "మేషశిరము కలిగి ఉందువు గాక" అని అష్టపాదుని పట్ల నీ శాపవచనము దీనికి సంకేతము. నీవు దక్షప్రజాపతి, ప్రసూతి దంపతులకు దాక్షాయణిగా జన్మిస్తావు. దక్షుడు మన వివాహానికి అడ్డు తగలడమే గాక అనునిత్యం అవమానిస్తుండడంతో నిన్ను నీవు యజ్ఞగుండంలో దుమికి నివేదనగా సమర్పించుకుంటావు. తత్ఫలితంగా దక్షుడి శిరోచ్ఛేదన జరుగుతుంది. దక్షుడి తండ్రి బ్రహ్మదేవుడు, అర్ధాంగి ప్రసూతి, సకల దేవతల వేడుకోలుకు స్పందించి మేషాధిపతి అష్టపాదుని శిరమును దక్షుడి శరీరానికి జోడించి పునర్జీవుని గావిస్తాను".

ఈ వృత్తాంతమంతా విని మేషాధిపతి ఇలా అన్నాడు... "ఓ జగత్పాలకా! జగన్మాత ఆదిశక్తి శాపాన్ని మేము మనసారా స్వీకరిస్తున్నాము. మాకు ఎటువంటి భౌతిక రూపం లభించినా చింత లేదు. ఈ శరీరము నీవు పెట్టిన భిక్ష మేము సదా నీ భక్తులము. నీ సేవ యందు తరించుటయే మా జీవిత లక్ష్యము".

"మరుక్షణమే మా శరీరంపై మానవ శిరములు మేషశిరములుగా మారినవి. మేము ఇక్కడకు చేరుకుని శివుని దివ్య పిలుపునకు వేచి ఉన్నాము. ఇప్పుడు మీకు అర్థమై ఉంటుంది. మా శిరములు మేషశిరములుగా మారడం వెనక ఉన్న అంతరార్థం. ఇప్పుడు మీరు సెలవీయండి. మీ రాకకు కారణమేమిటి?" అని అష్టపాదుడు అడిగాడు.

అష్టపాదుడు చెబుతున్న వృత్తాంతమును అఖండిత మనస్సుతో ఆలకించింది దాక్షాయణి. అతని వివరణా చాతుర్యం ఆమె కళ్ళలోని సంశయ భావాన్ని తుడిచేసింది.

తమ ఆగమన కారణాన్ని నందీశ్వరుడు వివరిస్తూ... "ఓ మేషరాజా! చదరంగ క్రీడలో దాక్షాయణిని సుశిక్షితురాలిని చేయాలని ప్రార్థన'

"అయ్యో! ఎంతమాట. ఇది మా సౌభాగ్యం. మా జన్మ నేటికి చరితార్థమైనది. సాక్షాత్తు జగత్ స్వరూపిణికి శిక్షణనిచ్చే సదవకాశం లభించడం మేము ఏనాడో చేసుకున్న పుణ్యం" అని చదరంగ క్రీడ గురించి ఇలా వివరించనారంభించాడు అష్టపాదుడు. "చదరంగం ఓ యుద్ధతంత్రం వంటిది. ఆడుతున్నా కొద్దీ ఆసక్తి గొల్పుతుంది. ఇది మేధాశక్తిని పెంచుతుంది. ఈ క్రీడలో ఇరుపక్షాలకు సంబంధించిన మహారాజులు, మహారాణులు, ఉష్ట్రాలు, అశ్వాలు, గజాలు, సైనిక ప్రతిమలుంటాయి. చదరంగ ఫలకానికి ఒక దిక్కున శ్వేతవర్ణ ప్రతిమలు, సరిగ్గా ఎదురుగా కృష్ణవర్ణ ప్రతిమలు కొలువుదీరి ఉంటాయి. ఈ ఫలకం చతుష్షష్టి గడులు కలిగి ఉంటుంది. ఒక్కో ప్రతిమ ఓ నిర్దుష్ట మార్గంలో కదులుతుంది."

గజ ప్రతిమలు ముందుకి, వెనకకి, కుడివైపునకు, ఎడమవైపునకు అనాక్రమిత గడులలో మాత్రమే ముక్కుసూటిగా కదులుతాయి. తమకు అడ్డువచ్చిన ప్రతిమలను తొలగించుకుంటూ కదులుతాయి. "పరస్పర మార్పిడి" అనే ప్రత్యేక కదలికలో కూడా పాల్గొంటాయి.  ఉష్ట్ర ప్రతిమలు వికర్ణ మార్గంలో ముందుకూ, వెనకకూ అనాక్రమిత గడులలో మాత్రమే సంచరిస్తాయి.

మహారాణి ప్రతిమ అనాక్రమిత గడులలో ముందుకి, వెనకకి, కుడివైపునకు, ఎడమవైపునకు, వికర్ణంగా కదులుతుంది. మహారాజా ప్రతిమ కదలికలు కూడా మహారాణి ప్రతిమ కదలికలను పోలి ఉంటుంది. కానీ ఒక్కో అడుగు కుడివైపునకు లేదా ఎడమవైపునకు వేస్తాయి. గడులు ఆక్రమితమై ఉన్ననూ, అనాక్రమితమై ఉన్ననూ అశ్వప్రతిమలు కదలగలవు. సైనిక ప్రతిమలు మొదటిసారి రెండడుగులు, మరుసటి పర్యాయం నుంచి ఒక్కో అడుగు ముందుకు మాత్రమే కదులుతాయి.

వైరి పక్ష ప్రతిమ ఏదైననూ ఎదురుగా వచ్చినప్పుడు సైనిక ప్రతిమ వికర్ణ మార్గాన్ని అనుసరించి దానిని తొలగించవచ్చును. ఈ సైనిక ప్రతిమ వైరి పక్షములోని ప్రతిమలను ఛేదించుకుంటూ, తప్పించుకుంటూ చివరి వరకూ వెళ్ళిన పక్షాన ఆ గడిలోని తత్సమాన ప్రతిమగా పదోన్నతి పొందుతుంది. అశ్వప్రతిమలు మరియు "పరస్పర మార్పు" చెందే ప్రతిమలు మాత్రమే గడులు ఆక్రమితంగాఉన్ననూ కదులుతాయి.

అష్టపాదుని వివరణ దాక్షాయణిలో కుతూహలాన్ని రేకెత్తించింది. "ఓ చదరంగ ప్రవీణ! వైరి పక్షములోని మహారాజ ప్రతిమను నలుదిక్కుల నుండి బంధించడమే చదరంగ క్రీడ లక్ష్యమా?" అని దాక్షాయణి తన సంశయాన్ని వ్యక్తం చేసింది.

"అవును. ముమ్మాటికీ చదరంగ లక్ష్యం ఇదే. వైరి పక్షంలోని మహారాజ ప్రతిమను  ఉక్కిరిబిక్కిరి చేసి ముప్పేట బంధించి కదలకుండా చేయడమే ఈ ఆట లక్ష్యం. ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు, వ్యూహరచనలు వాటి అమలు వంటి మేథోవిశ్లేషణలతో కూడినది ఈ ఆట.

మహారాణి ప్రతిమ అనాక్రమిత గడులలో ముందుకి, వెనకకి, కుడివైపునకు, ఎడమవైపునకు, వికర్ణంగా కదులుతుంది. మహారాజా ప్రతిమ కదలికలు కూడా మహారాణి ప్రతిమ కదలికలను పోలి ఉంటుంది. కానీ ఒక్కో అడుగు కుడివైపునకు లేదా ఎడమవైపునకు వేస్తాయి. గడులు ఆక్రమితమై ఉన్ననూ, అనాక్రమితమై ఉన్ననూ అశ్వప్రతిమలు కదలగలవు. సైనిక ప్రతిమలు మొదటిసారి రెండడుగులు, మరుసటి పర్యాయం నుంచి ఒక్కో అడుగు ముందుకు మాత్రమే కదులుతాయి.

వైరి పక్ష ప్రతిమ ఏదైననూ ఎదురుగా వచ్చినప్పుడు సైనిక ప్రతిమ వికర్ణ మార్గాన్ని అనుసరించి దానిని తొలగించవచ్చును. ఈ సైనిక ప్రతిమ వైరి పక్షములోని ప్రతిమలను ఛేదించుకుంటూ, తప్పించుకుంటూ చివరి వరకూ వెళ్ళిన పక్షాన ఆ గడిలోని తత్సమాన ప్రతిమగా పదోన్నతి పొందుతుంది. అశ్వప్రతిమలు మరియు "పరస్పర మార్పు" చెందే ప్రతిమలు మాత్రమే గడులు ఆక్రమితంగాఉన్ననూ కదులుతాయి.

అష్టపాదుని వివరణ దాక్షాయణిలో కుతూహలాన్ని రేకెత్తించింది. "ఓ చదరంగ ప్రవీణ! వైరి పక్షములోని మహారాజ ప్రతిమను నలుదిక్కుల నుండి బంధించడమే చదరంగ క్రీడ లక్ష్యమా?" అని దాక్షాయణి తన సంశయాన్ని వ్యక్తం చేసింది.

"అవును. ముమ్మాటికీ చదరంగ లక్ష్యం ఇదే. వైరి పక్షంలోని మహారాజ ప్రతిమను  ఉక్కిరిబిక్కిరి చేసి ముప్పేట బంధించి కదలకుండా చేయడమే ఈ ఆట లక్ష్యం. ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు, వ్యూహరచనలు వాటి అమలు వంటి మేథోవిశ్లేషణలతో కూడినది ఈ ఆట.

వైరిపక్ష క్రీడాకారుడు ప్రతిమలన్నింటినీ పోగొట్టుకున్నట్లైతే ఆట తుల్యమానమవుతుంది. ఈ రకంగా ఆటకు సంబంధించిన నియమాలను, మెళకువలను దాక్షాయణికి బోధిస్తున్నాడు అష్టపాదుడు.

అష్టపాదుడు బోధించిన విషయాలననుసరించి దాక్షాయణి చదరంగ సాధన ఆరంభించింది. ప్రతీ పర్యాయం విశేషనైపుణ్యం కనబరుస్తున్నది ఆమె. దాక్షాయణి  ఆటతీరునకు అష్టపాదుడే నిర్భ్రాంతపోతున్నాడు. ఆటరీతులను, మెళకువలను ఓరిమితో బోధించినందుకు అష్టపాదునికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపింది దాక్షాయణి. ఆమె చతుషష్టి చతురస్ర వాస్తు పురుష మండల ఫలకంపై చదరంగాన్ని నేర్చుకున్నది.

దాక్షాయణి, నందీశ్వరుడు ఇరువురూ దక్ష సౌధానికి తిరుగు పయనమయ్యారు. నందీశ్వరునితో చదరంగ సాధన చేస్తున్న దాక్షాయణిని గమనించాడు  దక్షుడు.

చదరంగ క్రీడలో దాక్షాయణి  నైపుణ్యానికి సంతృప్తి చెందిన దక్షుడు స్వయంవరానికి ఏర్పాటు చేశాడు. తన కుమార్తెను చదరంగంలో ఓడించిన వారికి ఆమెనిచ్చి వివాహం గావించెదనని ప్రకటించాడు.

ఈ స్వయంవరానికి శివుడు మినహా సమస్త మహారాజులను ఆహ్వానించాడు దక్షుడు. అవమాన సూచకంగా శివుడి విగ్రహాన్ని ముఖద్వారం వద్ద ప్రతిష్ఠించాడు. ఆట మొదలైంది. స్వయంవరానికి విచ్చేసిన ఏ ఒక్క మహారాజు కూడా దాక్షాయణిని చదరంగంలో ఓడించలేకపోయాడు. ఏ ఒక్క మహారాజు గెలవకపోవడంతో దక్షుడిలో ఆందోళన మొదలయ్యింది. హృత్పిండంలా సింహాసనంలో కూలబడ్డాడు. స్వయంవరానికి విచ్చేసి తననోడించి తన చేతినందుకొమ్మని చేతులెత్తి శివుడిని మనసారా ప్రార్థించింది దాక్షాయణి. దక్షుడి సభకు విచ్చేసిన సప్తర్షులు దాక్షాయణి శివుడి సొత్తు మాత్రమే అన్న నిర్ణయానికి వచ్చారు. తత్ప్రకారం మహర్షులందరూ దక్షుడిని సమీపించి తమ ఉద్దేశమును తెలిపారు. శివుడిని స్వయంవరానికి ఆహ్వానించవలసిందిగా సూచించారు. అయిష్టంగానే శివుడిని ఆహ్వానించాడు దక్షుడు.

నందివర్ధనుడైన శివుడు దరహాసంగా దక్షసౌధానికి వస్తున్నాడు. వ్యాఘ్రచర్మాంబరధారి, సర్పధారి, స్మశానం నుంచి అప్పుడే భస్మోద్ధూళితుడై వస్తున్న శివుడిని చూసిన దక్షుడు... "నా అపరంజి బొమ్మను అతనికిచ్చి వివాహమొనర్చ మనస్సు అంగీకరించకున్నది. "అటువంటి వాడికి నా

గారాల తనయను ఎలా ఇవ్వగలను? చూడటానికే భయంకరంగా కనబడుతున్నాడు. మానవమాంస భక్షకుడిగా, పిశాచంలా వికారంగా దర్శనమిస్తున్నాడు" అని తన మదిలో అనుకున్నాడు.

ఏదేమైనా చదరంగ క్రీడలో దాక్షాయణి ప్రతిభపై దక్షుడికి పూర్తి విశ్వాసము ఉన్నది. ఈ విశ్వాసం వలనే మనస్కరించకపోయినా శివుడిని స్వయంవరానికి వచ్చి చదరంగ క్రీడలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించాడు దక్షుడు.

"ఓ సౌందర్యవతీ! చదరంగ క్రీడలో బహు ప్రావీణ్యం సంపాదించావని అనుకుంటున్నాను" అని మందహాసంతో అన్నాడు శివుడు.

"ఓ దేవాదిదేవా! పరమశివా! నేను చదరంగ క్రీడను అభ్యసించిన ఫలకాన్ని "వాస్తు పురుష మండలం" అని అంటారు. ఈ వాస్తు పురుష మండలం విశ్వాన్ని చతుషష్టి చతురస్రాలలో సూచిస్తుంది. ఈ ఫలకాన్ని "అష్టపాద" అంటారు. ఇది పర, సూక్ష్మ, స్థూల అను ఆకారం యొక్క మూడు విషయాలను ప్రతిమాత్మకంగా సూచిస్తుంది. వాస్తు పురుష మండలంలో అష్టపాదుని శిరము ఆజ్ఞాచక్రాన్ని సూచిస్తూ ఈశాన్యన, అధోభాగం మూలధార చక్రాన్ని సూచిస్తూ నైరుతిన ఉన్నాయి. మధ్యభాగాన నాభి, కరములు మణిపూర చక్రాన్ని సూచిస్తూ వాయువ్యమున మరియు కాళ్ళు ఆగ్నేయమున ఉన్నాయి. ఇది కేంద్రకం చుట్టూ అమర్చబడిన విశ్వం యొక్క సూక్ష్మ భౌగోళిక దర్శన చిత్రంలా ఉన్నది.

పరమశివుడు ఎంతో ప్రసన్నుడయ్యాడు. "ఓదాక్షాయణీ ! ఈ దివ్య చతషష్టి చతురస్ర వాస్తు పురుష మండలం ద్వారా దృశ్యమాన ఆకాశంలో నక్షత్రాల సంఖ్యను గణింపగలిగితే నేను అమితంగా సంతోషిస్తాను" అన్నాడు శివుడు.

ఇప్పుడీ ఆట దివ్యాంతరిక్ష రహస్యాన్ని ఛేదించడానికే ఈ విషయం అందరి దృష్టిని దాక్షాయణి వైపునకు మరల్చినది. అందరూ దాక్షాయణిని కన్నార్పకుండా చూస్తున్నారు. ఆమె ప్రశాంతంగా ఇలా బదులిచ్చింది. "అవును నిజమే ! ఈ చతుషష్టి చతురస్ర వాస్తు పురుష మండలం నుంచి నక్షత్రాల సంఖ్యను గణింపవచ్చును".

ఇది విని దక్షప్రజాపతి కుతూహలం రెట్టింపయ్యింది. తన జీవితకాలమంతా దృశ్యమాన ఆకాశాన నక్షత్రాల నిర్దుష్ట సంఖ్యను తెలుసుకోలేక పోయాడు. అనేక రాత్రులు వృధాగా పోయిన సందర్భాలూ ఉన్నాయి. అనునిత్యం నక్షత్ర మండలాల స్థానాలలో మార్పులు చోటు చేసుకోవడం వలన ప్రతిసారీ దక్షుడు విఫలమయ్యేవాడు. ప్రశ్నించ శక్యము కాని సూత్రమును దాక్షాయణి ఏ విధంగా రూపొందిస్తుందోనని దక్షుడు విస్మయ మొందుతున్నాడు. అంతరిక్షశాస్త్రంలో అత్యంత ప్రావీణ్యం సాధించిన జన్మనక్షత్రాలు, సమయము, స్థలమును బట్టి కొన్ని వేల కోట్ల జాతకాలను పరిశీలించిన తన జ్యేష్ఠ జామాత భృగుమహర్షిని తేరిపార చూశాడు దక్షుడు. భృగుమహర్షి సైతం ఆకాశంలో నక్షత్ర సంఖ్యాగణనాన్ని తెలిపే దివ్యసూత్రమును తెలుసుకోగోర ఆసక్తిగా వేచి ఉన్నాడు.

దాక్షాయణి ఇలా కొనసాగించింది... "వాస్తు పురుష మండలం మరియు శ్రీచక్రము విశ్వాన్ని సూచిస్తాయన్న విషయం మీకు విదితమే. ఇవి దివ్య నిష్పత్తిపై ఆధారపడి ఉంటాయి. ఈ నిష్పత్తి మాత్రమే ఖంఎఖు అనే సూత్రాన్ని ఖు:ఎ గా సంతృప్తి పరుస్తుంది. అతి సరళంగా చెప్పాలంటే ఖంఎ/ఖొఖు/ఎ అని దీని అర్థం.


చతుషష్టి చతురస్ర వాస్తు పురుష మండలం వలెనే శ్రీ యంత్రము కూడా ఓ పవిత్ర భూకొలమాన యంత్రము. ఇది త్రిభుజాలను, చతురస్రాలను, వృత్తాలను, ద్వారాలను మరియు బిందువును బంగారు నిష్పత్తిలో కలిగి ఉంటుంది.

శ్రీ యంత్రము పరమశివుని నివాసమైన మహామేరు పర్వతానికి సూచకం. బిందువు సృష్టి యొక్క దివ్యమూలానికి సూచకం. ఇప్పుడు చివరి వృత్తం చుట్టూ సరైన కొలతలతో చతుర్భుజాకారాన్ని దించండి. ఈ చతుర్భుజాకారం సృష్టి యొక్క సమూల పదార్థానికి సూచకం. ఈ సరిహద్దును మరింత విస్తృత పర్చడానికి, యంత్రం యొక్క అంచు అంతర్ముఖాన మరో రెండు రేఖలు దించండి. తదనంతరం రెండు బాహ్య వృత్తాలను 22.5 ఖండితముల చొప్పున భాగాలుగా విభజించండి. అంతఃవృత్తం మరియు మధ్యంతర వృత్తం కోసం పూరేకులు ఉత్పత్తి అయ్యి ఆకారం సమస్తం ఊర్ధ్వాధో దిశలలో త్రిభుజాలతో ప్రకటితమవుతుంది. ఈ యంత్రము తొమ్మిది పరస్పర బంధన త్రిభుజాలతో రూపుదిద్దుకుంటుంది. భౌతిక విశ్వం యొక్క కూడలికి సూచిక అయిన కేంద్రకం చుట్టూ ఈ త్రిభుజాలు ఆవిష్కృతమవుతాయి. ఇది జగన్మాత యొక్క త్రిపుర సుందరి అవతారానికి నిదర్శనం. నాలుగు సమద్విబాహు త్రిభుజాల శిఖలు ఊర్ధ్వదిశగా పరమశివుని లేదా పురుష శక్తిని, పంచత్రిభుజాల శిఖలు అధోదిశగా స్త్రీ శక్తిని సూచిస్తాయి. కావున, శ్రీయంత్రము స్త్రీపురుష దివ్య సంగమానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఇది తొమ్మిది త్రిభుజాలతో రూపుదిద్దుకున్నది కాబట్టి దీనిని "నవయోని చక్రము" అని అంటారు.

వివిధ పరిమాణాలలో ఉన్న ఈ తొమ్మిది త్రిభుజాలు పరస్పరం ఛేదితమవుతాయి. మధ్యలో శక్తి బిందువు ఉంటుంది. ఈ బిందువు నుంచి సమస్త ఆకారం మరియు విశ్వం విస్తృతమవుతాయి. విశ్వకమలాన్ని మరియు ఉత్పాదక శక్తిని సూచిస్తూ ఈ త్రిభుజాల రెండు వరుసలు **8** లేదా **16** పూరేకులతో కప్పబడి ఉంటాయి. బాహ్య చట్రంలో ముక్కలై ఉన్న రేఖలు విశ్వద్వారాలకు సూచకం. **43** చిన్న త్రిభుజాలను బంధీకృతం చేస్తూ పరస్పరం సమీకృతమై ఉన్న తొమ్మిది త్రిభుజాలు విశ్వగర్భానికి సూచకం. త్రిభుజాలన్నీ ఐక్యమై నిర్ద్వంద్వాన్ని ప్రకటిస్తాయి. ఇది **8** లేదా **16** కమల పూరేకులతో చుట్టుముట్టడి ఉంటుంది. భూచతుర్భుజం నాలుగు ద్వారాలతో కూడుకున్న ఆలయానికి సూచిక."

దాక్షాయణి తన వివరణ ఇలా కొనసాగిస్తూ ఉన్నది... "ఇప్పుడు మనం విశ్వం యొక్క భూకొలమానాలను వాస్తు పురుష మండలంపై అర్థం చేసుకుందాం. విశ్వం సరైన నిష్పత్తిలో చతుర్భుజాకారాలతో నిర్మించబడింది. ఈ నిష్పత్తి విశ్వం యొక్క చీలికలను మరియు సమైక్యతను సూచిస్తుంది. వాస్తు పురుష మండలంలో చతుర్భుజాకారాలు ఉంటాయి. ఈ చతుర్భుజాకారాల సహాయంతో దృశ్యమాన ఆకాశంలో నక్షత్రాల సంఖ్యను గణించవచ్చును.

మీ గణనను మొదటి చతుర్భుజికి ఒకటిని, రెండవ చతుర్భుజికి రెండని,మూడవ చతుర్భుకి నాలుగని, నాలుగవ చతుర్భుజికి ఎనిమిదని, ఇలా ప్రతీ చతుర్భుజికి గణనను ద్విగుణీకృతం చేస్తూ వెళ్ళాలి. వచ్చిన సంఖ్యను మునుపటి సంఖ్యతో కలపాలి.




F9http://sivkishen.wikia.com/wiki/File:Gagana_Mandalam.JPG

ఈ రకంగా ***1+2+4+8+16+32+64+128....64*** వ చతుర్భుజి వరకు ఈ సంఖ్యను మొత్తం కలిపితే దృశ్యమాన ఆకాశంలో నక్షత్రాల సంఖ్య **18,445,744,073,709,551,515** గా ఉంటుంది. ఇది గణింప దగిన అనంత సంఖ్య. దృశ్యమాన ఆకాశంలో దాదాపు **4.29485088** శతకోటి నక్షత్ర మండలాలు ఉన్నాయి. ఇవి ధృవ నక్షత్రం చుట్టూ ప్రదక్షిణలు చేస్తాయి. ప్రతి నక్షత్ర మండలంలో నక్షత్రాల సంఖ్య సమంగా ఉంటుంది.

**(18,445,744,073,709,551,515 యొక్క వర్గమూలం 4.29485088109)"**

ఈ సమాధానం దక్షప్రజాపతిని, భృగుమహర్షిని, వీక్షకులను నిర్భాంతపరిచింది. దాక్షాయణి గణిత శాస్త్ర నైపుణ్యానికి అబ్బురపడి అందరూ నిలుచుని కరతాళ ధ్వనులతో ఆమెను ప్రశంసించారు.

"ఓ దాక్షాయణి! నీ వివరణతో అమితంగా ప్రసన్నమయ్యాను. ఇక చదరంగం ఆడటం మొదలు పెడదాం"అన్నాడు శివుడు. చదరంగంలో మొదటి ఎత్తు దాక్షాయణి వేసింది. పరమశివుడు వేగంగా ఆడి మొదటి ఎత్తులోనే ఆమెను చిత్తు చేశాడు. దాక్షాయణి ఆడిన ప్రతి ఆటలోనూ శివుడే విజేతగా నిలిచాడు.

దక్షుడికి మనస్కరించక పోయినా దాక్షాయణిని శివుడికిచ్చి వివాహం చేయవలసిన అనివార్య సందర్భం ఏర్పడినది. దక్షుడు శివుని వంక ఆగ్రహంతో చూస్తూ... "ఓరి దుష్టుడా! ఏం చేశావు నీవు? నా గారాల కుమార్తెను నా నుంచి అపహరించుటకు ప్రయత్నిస్తున్నావా? నీ కుటిల పన్నాగాలను సాగనివ్వను. ఈ వివాహాన్ని ఎన్నటికీ జరుగనివ్వను" అని గర్జించాడు.

"తండ్రీ! నేను వివాహమాడదలచిన వారిని ఎంపిక చేసుకున్నాను. మహాదేవుని తప్ప మరెవరినీ పరిణయమాడను" అని నిస్సంకోచంగా చెప్పింది దాక్షాయణి.

"అటువంటి పక్షంలో నా అంగీకారం లేకుండా, నా ఆశీర్వాదం లేకుండా ఆ శ్మశాన సంచారిని వివాహమాడితే నిన్ను శాశ్వతంగా బహిష్కరించడం జరుగుతుంది" అని దక్షుడు నిర్ద్వంద్వంగా తన నిర్ణయాన్ని ప్రకటించాడు.

దాక్షాయణి మారుమాట్లాడ లేదు. వెంటనే శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమై... "దాక్షాయణీ శివుల పరిణయానికి అడ్డు తగిలితే, వారిని

విడదీయాలని ప్రయత్నిస్తే నా భక్తుడిగా కొనసాగే అర్హత కోల్పోతావు” అని దక్షుడిని హెచ్చరించాడు. విష్ణుకృపను వదులుకోలేక దక్షుడు ఈ వివాహానికి మనస్కరించక పోయినా అంగీకరించాడు. “ఓ దాక్షాయణీ! వివాహం ఇప్పుడు అనివార్యం. ఒక్క పర్యాయం నీ చేతిని శివుడికిచ్చాక, మా సౌధం యొక్క సమస్త భోగాలకు దూరమవుతావు. అరణ్యాలకేగుతావు. వివాహ విషయమై పునరాలోచించుము” అని దాక్షాయణికి సూచించాడు దక్షుడు.

“అవును! శివసాన్నిధ్యమే నాకు అసామాన్య సౌధం. శివప్రేమే నాకు అనితరసాధ్య భోగం. శివనామోచ్చారణే నాకు జిహ్వాసంతృప్త ఆహారం. శివనామస్మరణమే నా మనసుకు ఆహ్లాదం. శివోపస్థితే నా అస్తిత్వానికి మూలం” అని కడు వినయంగా బదులిచ్చింది దాక్షాయణి. శివుడు దాక్షాయణి వంక చూసి ఇలా అన్నాడు... “నీ పట్ల నీ తండ్రి సరైన నిర్ణయమే తీసుకొంటాడు. ఆయనకు కావల్సింది నీ యోగ క్షేమాలే. మరొక్కసారి ఆలోచించు. నిర్ణయమిప్పుడు నీ చేతుల్లో ఉన్నది. నీ ఇష్టానికి వ్యతిరేకంగా ఇక్కడ ఎవరూ ప్రవర్తించరు”.

“మహాదేవా! వాళ్ళంతా ఆకారాన్ని మాత్రమే చూస్తున్నారు. దివ్య చైతన్యాన్ని కాదు. నేను రెండింటిని వీక్షిస్తున్నాను” అని సమాధానమిచ్చింది దాక్షాయణి. “నన్ను మీ అర్ధాంగిగా  స్వీకరిస్తారా”? అని అభ్యర్థించింది.

శివుడు మళ్ళీ చిరునవ్వులు చిందిస్తూ “అవశ్యం! శ్మశానాలలో, మానవ, జంతు, మృత కళేబరాల మధ్య, భస్మోద్ధూళితుల మధ్య, యోగ ధ్యానంలో నిమగ్నమై ఉండే పర్వతవాసుల మధ్య గడపాలనుకునే స్త్రీని నేనింతవరకూ కలవలేదు” అన్నాడు. శివుడిని వివాహమాడి కైలాసానికేగి “సతి”గా మారింది దాక్షాయణి.

సతీ-శివులను తన నుండి దూరం చేసుకున్నాడు దక్షుడు. ఈ వైరము దక్షుడు నిర్వహించే యజ్ఞానికి దారి తీసింది. ఈ గొప్ప యజ్ఞానికి దక్షుడు బంధువులను, స్వజనులను, దేవతలను, ఋషులను, సభాసదులను, సమస్త మహాజనులను ఆహ్వానించాడు. కానీ ఉద్దేశపూర్వకంగా సతీశివులను మినహాయించాడు. అవమాన సూచకంగా ముఖద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశాడు దక్షుడు.

“ఈ మహా యజ్ఞానికి సతీశివులను ఎందుకు ఆహ్వానించలేదు?” అని దక్షుడిని ప్రశ్నించింది ప్రసూతి.

ప్రసూతిని పట్టించు కోలేదు దక్షుడు. యజ్ఞశాల ఏర్పాట్లను నిశితంగా పరిశీలిస్తున్నాడు. విశాలమైన యజ్ఞగుండాన్ని నిర్మించారు. కావల్సిన యజ్ఞసామాగ్రిని సమకూర్చడం జరుగుతోంది. దేవతలు, ఋషులు, విశ్వ విఖ్యాత అతిరథ మహారథుల సమక్షంబున, పండిత పరిషత్ మధ్యంబున తన సమస్త శక్తిని అగ్నిదేవునికి సమర్పిస్తాడు దక్షుడు. తన వద్దనున్న సర్వాన్ని  అగ్నికి ఆహుతిస్తాడు. కుటుంబీకులను, స్వజనులను, ప్రజలను అందరినీ మరిచి యజ్ఞాన్ని పరిసమాప్తం చేస్తాడు.

“ఈ యజ్ఞాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారు?” అని దక్షుడిని మళ్ళీ ప్రశ్నించింది ప్రసూతి.

దక్షుడు ఆమె వంక చూడటం లేదు. ఆమెను పట్టించుకోవడమూ లేదు.

# 3. సతి పర్వము

ప్రసూతి పదే పదే ప్రశ్నిస్తున్నా ఆమె మాటను పెడచెవిన పెట్టి తన కార్యంలో తాను తలమునకలయ్యాడు దక్షుడు. మౌనమే ఆయన సమాధానమయ్యింది. ప్రసూతికి బదులివ్వడం అనవసరం అనుకొని అక్కడి నుంచి నిష్క్రమించాడు. దక్షుడి కళ్లల్లో భయంకరమైన ఆగ్రహాన్ని గమనించింది ప్రసూతి. పైగా అతని మౌనం ఆమెను మరింత భయపెట్టింది.

ఫాలేక్షునికి ప్రార్థనలు ఒసంగినది ప్రసూతి. ఓ భగవంతుడా! నీకు సాధ్యం కానిది ఏమీ లేదు. నీవు, జగన్మాత ఆదిశక్తి విశ్వపాలకులు. ఈ విశ్వం యొక్క సమస్త శక్తులు మీరే. మీకు సాధ్యం కానిది ఏమీ లేదు. సతికి ఏమైనా ఉపద్రవం సంభవిస్తే ఈ ప్రపంచం స్తంభించిపోతుంది.

"మహారాణీ" అని భటులు ప్రసూతికి వినయపూర్వక అభివాదం గావించారు. వారి అభివాదం స్వీకరించి... "మహారాజు మీకు ఏమి ఆదేశాలు ఇచ్చారు" అని అడిగింది.

భటులు ఒకరి ముఖాన్ని ఒకరు సంశయాత్మకంగా చూసుకొని... "అనాహ్వానితులను ఎవరినీ యజ్ఞస్థలానికి అనుమతించ కూడదని ఆజ్ఞాపించారు" అన్నారు.

"సతి-శివులను ఈ ద్వారాలు దాటి లోనికి అనుమతించరాదు. అర్థమైందా? అనివార్యమైతే మరింత సైనిక శక్తిని వినియోగించండి. వారిరువురూ ఈ యజ్ఞక్రియ సమయాన అడుగు లోనికి పెట్టరాదు" అని ప్రసూతి నిర్దయగా ఆజ్ఞాపించింది.

మహారాణి కళ్ళల్లో అగ్నిజ్వాలలు గమనించిన భటులు నివ్వెరపోయారు. దక్షుడు తన కుమార్తెను, ఆమె భర్తను యజ్ఞానికి ఆహ్వానించలేదన్న వార్త రాజ్యమంతా దావానలంలా వ్యాపించింది. ఎవరికి తోచినట్టు వారు అన్వయించుకుంటున్నారు. ఇది తెలిసిన రాజభటులు ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏదో భయంకర పరిణామం సంభవించబోతుందని వారు ఊహిస్తున్నారు. మహారాణి ప్రసూతికి అభివాదములు గావించి తిరిగి యథాస్థానాలకు చేరుకుని కర్తవ్య నిర్వహణ చేయానారంభించారు భటులు.

అతిథుల ఆగమనం మొదలయ్యింది. లక్ష్మీనారాయణులు ఇరువురూ సావకాశంగా చివరన విచ్చేశారు. దక్షుడు చిరుమందహాసంతో వారి పట్ల తనకున్న అంతులేని అభిమానాన్ని చాటుకుంటున్నట్లు వారికి ఎదురెళ్ళి చేతులెత్తి నమస్కరిస్తూ... "శ్రీమహాలక్ష్మీ సమేతంగా విచ్చేసిన భగవంతునకు దక్షుని స్వాగతం. మీ రాక మాకు అమితానందాన్ని కలిగించింది. మీ అడుగు సోకగానే యజ్ఞశాల పావనమైంది" అని వారిని మనసారా ఆహ్వానించాడు.

"దక్షా! ఇది మా అభిమతం కాదు" అని శ్రీమహాలక్ష్మి తన విచారాన్ని ప్రకటించింది.

దక్షుడు వినయంతో తన గుండెపై చేయి వేసుకుని... "అమ్మ! దయచేసి నన్ను నిందించకండి. నా పట్ల ఏమైనా కించిత్ పొరపాటు జరిగి ఉంటే నన్ను మన్నించమని అర్థిస్తున్నాను".

త్రిమూర్తులలో ఒకరైన పరమశివుని మరియు ఆయన అర్ధాంగి సతిని మినహాయించడం నువ్వు చేసిన క్షమించరాని అపరాధం. త్రిమూర్తులకు ఇది ఘోరావమానం. ఇటువంటి ఆహ్వానానికి మేము ముమ్మాటికి అంగీకరించబోమని నీకు తెలుసు. అందుకే శ్రీమహావిష్ణువు ప్రమాణాన్ని నీవు దుర్వినాయోగపరచి మేము నీ పక్షాన ఇక్కడ ఉండేటట్టు చేశావు. మేము ఇక్కడ ఆనందంగాలేమని తెలుసుకో దక్షా" అని దక్షునితో తన ఉద్దేశ్యమును నిస్సంకోచంగా వచించి, ముఖం త్రిప్పుకుని సరస్వతీ దేవి పక్కన ఉన్న సింహాసనంలో ఆసీనురాలైంది. మరేమి మాట్లాడకుండా విష్ణువు కూడా ఆసీనుడైనాడు.

దక్షుడు బిగ్గరగా ఓ నిట్టూర్పు విడిచి యజ్ఞగుండం వద్ద కూర్చున్నాడు. తన నిర్ణయం పట్ల తన తండ్రి బ్రహ్మదేవుడు మరియు శ్రీమహావిష్ణువు ఇరువురూ అసంతృప్తిగా ఉన్నట్టు దక్షుడికి అవగతమే. ఈ యజ్ఞ క్రతువును తలపెట్టడం వెనక ఉన్న అసలు ఉద్దేశ్యం తెలిసినట్టు అయితే వారు మరింత నిరాశ చెందుతారని దక్షుడు ఊహించాడు. కాని ప్రస్తుతం అవి బహిర్గత పరచడం అనవసరమనుకున్నాడు. తాను కేంద్రీకృత మరియు దృఢమైన చిత్తంతో ఉండాలని దక్షుడు నిర్ణయించుకున్నాడు. ఈ రకంగానే ప్రపంచాన్ని సరిదిద్దవచ్చు. యజ్ఞగుండం ముందు ఉన్న వెండి ఉత్తిష్ఠాసనంపై విరాజమానమై దక్షుడు త్రయోదశ యాజ్ఞీకులను చూసి " యాగాన్ని ఆరంభించండి" అంటూ సూచికగా తలూపాడు.

యాజ్ఞీకుల వేదమంత్రోచ్చారణలతో యాగశాల అంతా మహాశక్తివంతమైన శబ్ద తరంగాలతో నిండిపోయింది. అగ్నికి ఆజ్యసమర్పణతో సెగమంటలు లోకప్పును అంటుతున్నాయి. ఎగిసిపడుతున్న నిప్పుకు దక్షుడి కళ్ళు ఎరుపెక్కుతున్నాయి. అయినా తన మనసు నుండి అన్నీ తొలగించి అగ్నివంకే చూస్తున్నాడు. తన చుట్టూ ఉన్న సమస్తాన్ని, తనలో ఉన్న సమస్తాన్ని, చివరికి తనను తాను కూడా మరచి అనర్థాన్ని తన స్థానం నుంచి తప్పించాలనే ఒకేఒక్క సంకల్పంతో దక్షుడు యజ్ఞాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ సంకల్పసాధనకు తాను గతంలో బ్రహ్మ నుండి పొందిన వరము సరిపోతుందని మూర్ఖంగా ఆలోచించాడు దక్షుడు. "మరే దైవము కానంతగా పరమశివుడు తన శక్తులను భక్తుల నుంచి గ్రహించాడు. భక్తులు శివారాధనను త్యజిస్తే శివుడు తన దివ్యత్వాన్ని కోల్పోతాడు. ఈ రకంగా శివుని నామరూపాలు శాశ్వతంగా చెరిగిపోతాయి" అని అజ్ఞానంగా ఆలోచించాడు దక్షుడు.

నందీశ్వరుడు అమితమైన గౌరవంతో దాక్షాయణి వంక చూశాడు. ఆమె కళ్ళల్లో సూర్యచంద్రులు గోచరమయ్యారు. తారలు నాటి తళుకులను ఆమె స్వర్ణమయకాంతి నుండే గ్రహించాయి. ఆమె నవ్వు పర్వతాలను సృష్టించింది. ఆమె నేత్రధారలు సముద్రంలోకి ప్రవహించాయి.

ఆమె ఆనందం "పగలు" అయ్యింది. ఆమె కరుణ "రేయి" అయినది. ఆమె తన హృదయస్పందన నుంచి సకల చరాచర జీవరాశులను సృష్టించింది. ఆమె ప్రేమ అనంతం. విశ్వంలో ప్రతి మూలా, ప్రతి దిక్కునా ఆమె ఉపస్థితిని నందీశ్వరుడు అనుభూతి చెందుతున్నాడు.

ఆమె సంపూర్ణంగా ఆలోచనా సాగరంలో మునిగినట్టు నందీశ్వరురుడు గమనించాడు. దక్షుడు తలపెట్టిన మహత్కార్య తలంపునకు ఉల్లాసభరితురాలై తన తండ్రి ఎదురొచ్చి ఆహ్వానం పలుకక పోయినా యజ్ఞంలో పాల్గొనాలని అమితోత్సాహం కనబరుస్తున్నది. తండ్రి చేత తృణీకరించబడినా, నిరాదరించబడినా, తన అర్ధభాగమైన శివుడికి పరాభవం జరిగినా సతి తన విజ్ఞతను చాటుకొన్నది.

"తల్లీ! మనము దక్షపురం ప్రవేశ ద్వారాల వద్దకు చేరుకున్నాం" అని నందీశ్వరుడు చెప్పాడు. సతి ఆరాటాన్ని ఆపుకోలేక, తనను తాను మరొక్క క్షణం కూడా నిలువరించుకోలేక రాజ్యం వైపునకు వడివడిగా నడవసాగింది. మహాయజ్ఞార్థం దక్షసౌధం యొక్క ప్రతి అంగుళము బహు రకాల పుష్పాలతో, ఆమ్రపత్రాలతో, వెలుగులు విరజిమ్మే అద్భుతమైన కాంతులతో శోభాయమానంగా అలంకరించబడి, ఎటుచూసినా అతిధులతో, బంధుగణాలతో, భటసమూహాలతో, పరిచారికలతో, దక్షపుర వాసులతో, పండితులతో, పామరులతో యమసందడిగా ఉన్నది. అతిధులకు మర్యాదభరిత ఆహ్వానం పలకడానికి, అనాహ్వానితులను వెనుదిరిగి పంపడానికి అడుగడుగునా భటులు నియమింపబడ్డారు. దక్షపుర వైభవం గాంచడానికి రెండు కనులూ సరిపోకున్నవి.

సతి యొక్క ఆగమనాన్ని గమనించిన భటులు ఆమెను ముఖద్వారం వద్దే అడ్డగించారు. వారి రాజదండాలను అడ్డుగా పెట్టి ఆమె మార్గాన్ని మూసివేశారు.

" మీరు లోనికి వెళ్ళడానికి వీలు లేదు" అని మొదటి భటుడు వినయపూర్వకంగా నిమ్నస్వరంలో చెప్పాడు.

"నీ స్థానాన్ని మరిచి మాట్లాడుకు నీవు ప్రజాపతి కుమార్తె, నీ మహారాణి సతితో మాట్లాడుతున్నావని ఎరుంగుము. పక్కకు తొలగుమని ఆజ్ఞాపిస్తున్నాను" అని అధికార దర్పంతో చెప్పింది.

"క్షమించండి మహారాణీ! మిమ్మల్ని, మీ పతిదేవులైన మహాదేవుడిని లోనికి అనుమంతించరాదని మాకు ఆజ్ఞ. మేము ఆజ్ఞాబద్దులం, కర్తవ్య నిర్వాహకులం" అని భటుడు బదులిచ్చాడు.

నందీశ్వరుని అసహనాన్ని గుర్తించి తృణీకరించింది సతి. "మీకు ఆ ఆదేశాలు ఎవరిచ్చారు? తల్లిదండ్రులను చూడ ఇచ్ఛతో కుమార్తె తన పుట్టింటికి రావాలనుకుంటుంది. వారి ప్రేమను చూరగొనాలనుకుంటుంది. కాదనడానికి మీరెవరు?" అని సతి భటులతో వారించింది.

భటులు కొంత అచలితులైనారు. సతి కేవలం తన తండ్రికి మాత్రమే కాదు దక్షపుర ప్రజానీకానికి కూడా సుప్రీతివంతురాలు. రాజ్యంలో ఏ ఒక్కరు కూడా ఆమె నిర్వేదాన్ని అభిలషించారు.

"తండ్రి వాత్సల్యాన్ని , తల్లి ప్రేమ పునర్లభ్యమవుతుందన్న ఒకేఒక్క ఆశతో, ఆ అనుభూతిని తనివితీరా ఆస్వాదించాలన్న కాంక్షతో బహుదూరం నుంచి ప్రయాణం చేసి వచ్చాను. దయచేసి నన్ను లోపలికి వదలండి" అని వేడుకొంది సతి.

"దయచేసి ఇలా చేయకండి. మమ్మల్ని మా కర్తవ్యాన్ని నిర్వహించనివ్వండి. మీ జననీజనకుల ఆజ్ఞను పాటించండి. ఆహ్వానపత్రికారహితంగా ఎవరు వచ్చినా అనుమతించడానికూడదని మహారాజు ఆజ్ఞ" అని దుఃఖిత హృదయంతో వివరించాడు భటుడు. "మీరు పొరబడుతున్నట్టున్నారు. నేను ఆయన కుమార్తెను. నా పుట్టింటికి రమ్మనడానికి నాకు ఆయన ఆహ్వానం పంపించాల్సిన అవసరం ఏమున్నది?" అని భటుడిని ఒప్పించ ప్రయత్నం చేసింది సతి.

"తల్లీ ! బహుశ ఇది సంకేతం కావొచ్చు. దయచేసి మనం కైలాసానికి తిరిగి వెళ్దాం పదండి" అని నందీశ్వరుడు మృదువుగా చెప్పాడు. "ఒక్క క్షణం క్రితం వరకు నేను రాజ్యానికి అతిప్రీతికరమైన మహారాణినన్న భ్రమలో ఉంటిని. వీరందరూ నన్ను ఇంత త్వరగా మరిచిపోతారని నేను ఊహించలేదు. నా తల్లిదండ్రులే ఇలా నన్ను వంచిస్తారని కలలో కూడా అనుకోలేదు. నా పట్ల ఇంతటి ద్వేషభావం పెంచుకుటారని నేను అస్సలు ఊహించలేదు" అని సతి తన మనోవేదనను ప్రకటించింది.

"మహారాణి! మీరు ఇలా కఠినంగా మాట్లాడకండి మీరు ఇంకా మాకు ప్రీతిపాత్రులే" అని భటుడు ఆమెను ఊరడించ ప్రయత్నించాడు.

"ఆమెను వెళ్ళనీయండి! మనం మహారాణిని ఈ రకంగా పరాభవించడం సహేతుకం కాదు! ఆమెను లోనికి అనుమతించండి" అని మరో భటుడు పలికాడు. భటులిరువురూ పరస్పరం చూసుకుని, సంఘర్షణాభరితులై , అంతిమంగా పక్కకు తప్పుకున్నారు. మహారాణిని దుఃఖితురాలిగా చూడడం అమితంగా నొప్పించింది. పరిణామాలేమైననూ అనుభవించడానికి సిద్ధపడ్డారు. నందీశ్వరుని, సతిని సాదరంగా లోనికి అనుమతించారు భటులు. బరువెక్కిన వారి హృదయాలు తేలికపడ్డాయి. కానీ ఏదో అవ్యక్త ఆందోళన వారిలో మొదలయ్యింది. సతిని అనుమతించి మహత్కార్యం చేసామన్న భావనలో ఉండిరి భటులు. ఆమె తన తల్లిదండ్రులను చూసి ఆనందిస్తుందని, తన సోదరీమణులతో, స్నేహితురాండ్రతో సంభాషిస్తుందని, మళ్లీ సుందరమైన ఆమె మోముపై చిరునవ్వు వికసిస్తుందని వారనుకున్నారు.

ఈ లోపు దక్షుడు తలపెట్టింది నిరీశ్వర యాగం అని అవగతమైన మరుక్షణమే అక్కడకు విచ్చేసిన మునులలో ఒకరైన దధీచి అమితంగా నిరాశ చెందాడు.

"మొదట జీవానికి దైవమైన పరమేశ్వరునికి అభివాదం ఎందుకు గావించడంలేదు" అని దక్షుడిని ప్రశ్నించాడు దధీచి. జగత్కర్తయైన, లయకారుడైన పరమశివునకు అంజలి ఘటించకుండా, ఆ మహాదేవుని పూజించకుండా తలపెట్టిన కార్యం ఘోరాతిఘోరమైన పాపం" అని ఉద్బోధించాడు.

"జటాత్రిశూలధారులై ఏకాదశ రూపాలలో నా వద్ద ఇప్పటికే అనేక మంది రుద్రులు ఉన్నారు. నేను ఏ మహాదేవుడిని ఎరుగను" అని దక్షుడు వికటంగా నవ్వుతూ బదులిచ్చాడు.

దక్షుడిచే పరాభవించబడిన దధీచి యజ్ఞశాల నుంచి నిష్క్రమిస్తూ... ఈ యజ్ఞం అసంపూర్ణంగా ముగుస్తుందని తన ఆగ్రహాన్ని వెలిబుచ్చాడు.

కంటి కొలనులలోనుంచి ఉప్పొంగుతున్న ఆనంద బాష్పాల ప్రవాహాన్ని నిలువరించలేక, అడ్డుకట్ట వేయలేక యజ్ఞశాల వద్దకు గబగబా వెళ్ళింది సతి. అగ్నిగుండం చుట్టూ ఆమె తల్లిదండ్రులు, సోదరీమణులు,స్వజనులు, బంధుగణాలు కార్యోన్ముఖులై ఆసీనులై యజ్ఞక్రతువును నిర్వహించసాగారు. వారందరి ఆప్యాయతానురాగాలను తిరిగి చూరగొనాలని ఒక్కొక్కరి వద్దకు వెళ్ళి పలుకరించింది. ఏ ఒక్కరు కూడా ఆమెను పరిగణనలోకి తీసుకోలేదు. ఆమెను ఏ మాత్రం పట్టించుకోలేదు. అయినా సతి ఆశ చావక, విశ్వాసం సడలక ప్రతి ఒక్కరి వద్దకు వెళ్ళి పలుకరించసాగెను. ఖ్యాతి ఆమెను కన్న కూతురిలా చూసుకొన్నది. అదితి అమితమైన ఆప్యాయతను పంచినది. అందరిలోకి రోహిణి సదా చిరునవ్వులు చిందిస్తూ సతి హృదయానికి అతి దగ్గరగా ఉండేది. ప్రతీ ఒక్క సహోదరి వద్దకు వెళ్ళి వారిని ఆలింగనం చేసుకుని వారి వాత్సల్యాన్ని పొంద సకల ప్రయత్నాలు చేసింది. కానీ ఆమె ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి. అధమపక్షం తన తండ్రియైనను తనను మనసారా చేరదీస్తాడని, మనసు కరిగి దగ్గరకు తీసుకుంటాడని ఆశ పడిన సతికి భంగపాటు ఎదురైనది. ఆమె మనోవేదనం హృదయవిదారకంగా ఉన్నది. ఆమె దైన్యం చెప్పనలవిగాకున్నది. ఆమె వద్దకు భృగు మహర్షి చేరుకొని... "నీవు ఇక్కడ ఏం చేస్తున్నావు?" అని ప్రశ్నించాడు.

"నేను నా తల్లిదండ్రులను, నా సోదరిమణులను, నా వాళ్ళందరినీ చూడటానికి వచ్చాను మహర్షి" అని చిగురించిన ఆశతో బదులిచ్చింది.

"నీవు ఇక్కడికి వచ్చి ఉండాల్సింది కాదు. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియదు" అని విషణ్ణ వదనంతో సతికి చెప్పాడు భృగు మహర్షి.

గుండెల్లో అణుచుకున్న ప్రేమ, గొంతులో బిగపెట్టిన మాట ఒక్కసారి పెల్లుబికి "సతీ" అంటూ తన గారాలపట్టిని మనసారా ఆలింగనం చేసుకొంది ప్రసూతి. దక్షుడి ఆజ్ఞకు బద్ధులై సతిని పలుకరించలేక, లోలోతున సతిపై ఉన్న ప్రగాఢ ప్రేమను నిలువరించుకోలేక ప్రసూతి నరకయాతన అనుభవించింది. కడుపులో దాచుకున్న ప్రేమను కన్నీటి రూపాన బయటపెట్టింది. సతిని అక్కున చేర్చుకున్నది. ఏమాత్రం చలించకుండా, హృదయాన్ని పాషాణం చేసుకొని తన మానాన తాను యజ్ఞాన్ని కొనసాగిస్తున్నాడు దక్షుడు.

ప్రసూతి ఆలింగన బంధనంలో ఉన్న సతి తన దుఃఖానికి అడ్డుకట్ట వేయలేక పగలబడి ఏడవసాగింది. "మీ అందరి ఆప్యాయతానురాగాలకు, తండ్రి వాత్సల్యానికి, ప్రేమకు దూరమయ్యాను. నేను దురదృష్టవంతురాలిని" అని కన్నీటి పర్యంతమయ్యింది సతి.

"నా చిట్టి తల్లి దాక్షాయణీ ! నువ్వు ఇక్కడికి వచ్చి ఉండాల్సింది కాదు. ఎందుకొచ్చావు తల్లీ?" అని సతి చెక్కిళ్లను సున్నితంగా మునివేళ్ళతో తడుముతూ అన్నది ప్రసూతి.

ప్రసూతి మాటలను పట్టించుకోక తండ్రిని సమీపించి ఆశగా క్షమాభిక్షను కంటి చూపుతో అర్థిస్తున్నది సతి. "తండ్రీ" అంటూ బెరుకు స్వరంతో పలుకరించింది.

"ఎందుకాపారు? వేదమంత్రాలు వల్లించండి! అంటూ యాజ్ఞీకులపై గర్జించాడు దక్షుడు. అగ్నిదేవుడికి ఆజ్యం పోస్తూ సతి హృదయాన్ని దహించివేస్తున్నాడు దక్షుడు. ఆమె చూస్తూ శిల్పంలా స్తంభించిపోయింది. ఆమె సోదరీమణులు ఆమెను బలవంతంగా పక్కకు జరుప ప్రయత్నించారు. కాని ఆమె కదలకుండా శిల్పంలా నిలుచున్నది.

ఆమె వారి కరబంధనాల నుంచి బయటపడి తన తండ్రి వద్దకు చేరుకున్నది. "నాకు తెలుసు నా వల్ల మీ మనసు కకావికలమయ్యింది. నాపై మీరు ఆగ్రహంగా ఉన్నారు. ఈ కారణంగా మీరు నన్ను యజ్ఞానికి ఆహ్వానించలేదు. అయినా నేను మీ కోసం వచ్చాను. ఈ యజ్ఞంలో మీ అదృష్ట హేతువు పక్కన ఉండాలని మీరు కోరుకొంటున్నారు. తండ్రీ ! దయచేసి నన్ను మన్నించండి. మీ మనసు గాయపరిచిన మాట వాస్తవమే. మీ దాక్షాయణిని కరుణించి చేరదీయండి. ఒక్క పర్యాయం నన్ను చూడండి" అని దక్షుడిని శాంతింపజేయ ప్రయత్నించినది సతి.

యజ్ఞగుండం వైపే తీక్షణంగా చూస్తూ... "ఎవరా వాచాలడు! దుష్టుడు! నా ఆజ్ఞను ధిక్కరించినది. అనాహ్వానితురాలైన ఈ యువతిని లోనికి అనుమతించింది ఎవరు?" అని దిక్కులు పెక్కటిల్లే విధంగా గర్జించాడు.

ఈ 'యువతి' అని సతి పునర్వచించింది. "ఇంతలోనే మీ కుమార్తె మీకు పరాయిదైపోయిందా తండ్రీ?" అని ప్రశ్నించింది.

"ఛీ! నన్ను అలా సంబోధించకు. నీవు ఎవరో మాకు తెలియదు. ఇప్పుడు నీవు యాగశాలను వదలి వెళ్ళవచ్చు, లేని పక్షంలో బలాత్కారంగా బయటకి గెంటి వేయవలసి వస్తుంది" అని దక్షుడు తన అసహనాన్ని ప్రకటించాడు.

"ప్రభు! మీరేమంటున్నారు. అది మన కుమార్తె?" అని ప్రసూతి అరిచింది.

"నాకు ఏ కుమార్తెయును లేదు" అని గర్జిస్తూ ముందుకు వచ్చాడు దక్షుడు. దక్షుని కోపాగ్నికి నిలువెల్లా ఆవిరైపోయింది సతి. ఎవరో తన భుజాన్ని పట్టుకున్నట్లు అనిపించింది ఆమెకు.

"మీరు ఆగ్రహించడంలో అర్థం ఉన్నది. తన ఇష్టానికి వ్యతిరేకంగా పరిణయమాడిన కూతురి పట్ల ప్రతీ తండ్రీ ఈ విధంగానే ప్రవర్తిస్తాడు. నేను మీ మనసును అమితంగా గాయపర్చాను. తిరిగి మీ వాత్సల్యాన్ని పొందే తరుణోపాయం వివరించండి. మీ ప్రేమను తిరిగి పొందాలని మనసు తహతహలాడుతోంది" అని అభ్యర్థించింది సతి.

"నీవు నా రాజ్యం నుండి వెళ్ళి ప్రయత్నాలు ప్రారంభించవచ్చు. ఇక మీదట ఎప్పుడూ ఇటు రాకూడదు" అని దక్షుడు చెప్పాడు. "ఇది నా పుట్టినిల్లు మీరు నన్ను నా ఇంటి నుంచి వేరు చేస్తున్నారు" అని వణుకుతున్న స్వరంతో అంది సతి.

అసహనంతో ఆమెను పక్కకు ఈడ్చాడు దక్షుడు. "నాకు నీ బోటి వాళ్లతో సంభాషించే వ్యవధి లేదు. అతి ముఖ్యమైన యజ్ఞకార్యం పూర్తి చేయవలసి ఉన్నది. నీ లాంటి మూర్ఖ నిమ్నస్థాయి పడతులతో మాట్లాడలేను. మకర బాష్పాలకు చలించలేను. ఇక్కడి నుంచి వెళ్ళు లేదా బలప్రయోగంతో మెడబట్టి గెంటించాల్సి ఉంటుంది" అని తన అసహనాన్ని ప్రకటించాడు.

తన కన్నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది సతి. తనపై లవలేశమైననూ కరుణ చూపిస్తాడని ఆశగా తండ్రి కళ్ళను గమనించింది సతి. కానీ ఆమెకు నిరాశే ఎదురయ్యింది. మునుపెన్నడూ ఎరుగని విధంగా దుఃఖంతో ఆమె హృదయం బరువెక్కింది. ఇంతకంటే ఇంకేమీ చేయలేకున్నది. ఆమె దీర్ఘశ్వాస తీసుకొని ఇలా అన్నది... "నాకు నా భర్త ఓపికగా ఉద్బోధించాడు. పిలవని పేరంటానికి వెళ్తే అవమానం తప్పదని సూచించాడు. సరిదిద్దలేని విధంగా పరిస్థితులు దిగజారతాయని కూడా వివరించాడు. అయినా పిచ్చిదాన్ని నేను కనిపిస్తే నా వాళ్లు అన్ని మరిచిపోయి నన్ను అక్కున చేర్చుకుంటారని ఆశ పడ్డాను. స్వార్థపూరితంగా ఆలోచించాను. ఇప్పటికైతే నేను మీ నుండి సెలవు తీసుకుంటాను తండ్రి. కానీ ఏదో ఒక రోజు మీ కుమార్తె పట్ల ఆగ్రహం చల్లారినపుడు ఆమెను వెతుక్కుంటూ మీరే వస్తారని ఆశగా ఎదురుచూస్తుంటాను. ఆ శుభముహూర్తం తప్పక ఆగమిస్తుంది.

ఆమె కన్నీటిని తుడుచుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయింది. దక్షుడిపై ఆగ్రహపూరిత కంటిచూపు శరములను వదులుతూ సతిని గబగబా అనుసరించాడు నందీశ్వరుడు. అక్కడి నుంచి పుట్టెడు దుఃఖంతో వెళ్ళిపోతున్న సతిని ఉద్దేశిస్తూ... "నా యజ్ఞాన్ని భంగపరచడానికి నిన్ను పంపించాడా ఆ శివుడు!" అన్న దక్షుడి మాటలు ఆమెను ఆపాయి. "ప్రభు! మీరు అభిలషించినట్టే సతి వెళ్ళిపోతుంది. దయచేసి వెళ్లనీయండి" అని దక్షుడిని వేడుకొంది ప్రసూతి. ఆమె మాటలు పెడచెవిన పెట్టి దక్షుడు సతిని సమీపించి ఇలా అన్నాడు... "ఈ యజ్ఞం ద్వారా నేను అతని దివ్యత్వాన్ని అంతమొందిస్తానని బాగానే గ్రహించాడు. అందుకే నిన్ను అస్త్రంగా నా మీదకు సంధించాడు. నా ప్రయత్నాలను భగ్నపరచడానికి ఇంతకు దిగజారుతాడనడంలో ఆశ్చర్యంలేదు.

సావకాశంగా దక్షుడి వైపు తిరిగింది సతి. దక్షుడి మాటలు ఆమె చెవుల్లో గింగురుమంటున్నాయి.

"ఆ శివుడు నీకు మంచి శిక్షణనిచ్చి పంపించాడు . ఇందులో సందేహం లేదు. గాయపడిన ఓ అమాయక కూతురు తండ్రి ప్రేమ కోసం వెంపర్లాడుతున్నట్లు చాలా చక్కగా అభినయించావు. నువ్వు ఇక్కడికి వచ్చావు మొసలి కన్నీరు కార్చావు. అందురూ సానుభూతి ప్రదర్శించాలి. అదేగా మీ ప్రణాళిక. కేవలం ఒక్కడు మాత్రమే మీ అంతరంగ భావాలను, దురుద్దేశాలను గమనించగలడు. భళా! కేవలం కొంత సాధనతో నీవు, నీ పిరికి భర్త నన్ను వీధుల్లోకి ఈడ్చగలమనుకుంటున్నారా? ఇది ఎన్నటికీ సాధ్యం కాదు".

నందీశ్వరుడి కోపం కట్టలు తెంచుకుంది. "దక్షా!" అంటూ గంభీరంగా గర్జించాడు. ఉగ్రరూపుడైన నందీశ్వరుడు తన శరీరాన్ని భయంకరంగా పెంచి కండకావరంతో రంకెలు వేస్తున్న దక్షుడి పీచమణచదలచి దక్షుడిపై లంఘించబోగా సతి అతనిని నిలువరించింది.

"నేను పిలువని పేరంటానికి వచ్చి పెద్ద పొరపాటు చేశానని ఈ రోజు నాకు అర్థమైంది. నా రాక మిమ్మల్ని అగౌరవ పర్చడానికో లేదా మీరు నిర్వహిస్తున్న యజ్ఞాన్ని భంగపర్చడానికో కాదు. తండ్రి! నేను ఇక్కడి నుండి వెళ్లిపోతున్నాను. ఇక నుంచి ఇక్కడ ఎప్పుడూ అడుగుపెట్టబోనని ప్రమాణం చేస్తున్నాను" అని బదులిచ్చింది సతి.

"మిమ్మల్ని అగౌరవపర్చడం మా ఆంతర్యం కాదు. హు... ఎన్ని నాటకాలు నేర్చావు నీవు. నా ఇష్టానికి వ్యతిరేకంగా ఒక అసమర్థుడిని వివాహమాడి నీవు చేసిన ఘనకార్యం ఏంటి? అది మమ్మల్ని అవమానించినట్టు కాదా? ఆ రోజు ఏమైంది మా పట్ల నీ అభిమానం, గౌరవం? ఏమైయ్యాయి ఈ పశ్చాత్తాపతప్త అశ్రువులు ఆనాడు. ఏమైంది నీ తండ్రి యందు నీ అపార మర్యాద? అప్పుడు మేము నీకు గుర్తుకురాలేదా? అప్పుడు మా గౌరవమర్యాదలు నీకు పట్టలేదా? ఇప్పుడు కూడా ముమ్మాటికి మమ్మల్ని నలుగురిలో కించపరచడానికే వచ్చావు. నిన్ను నేను ఆహ్వానించానా? అనాహ్వానిత వేడుకకు రావడం సముచితమేనా? అయినా క్షమాపణ అనేది తప్పులు దొర్లి కుమిలిపోతున్న వారికే కానీ పదే పదే ఉద్దేశపూర్వకంగా తప్పులను చేస్తున్నవారి కోసం కాదు. నీ అమాయక నేత్రాలు, దయార్ద్ర అశ్రువులతో మమ్ములను నాశనం చేయడానికి వచ్చిన పిశాచివి. నీ పట్ల, నీ భర్త పట్ల నీవు సిగ్గుపడాలి. ఏ మొహం పెట్టుకుని వచ్చావు ఇక్కడికి. వెళ్లు! వెళ్ళి నీ దైవానికి పూజలు సలుపు. వెళ్ళు! తన ఆగర్భ శత్రువులను ఎదుర్కొనే ధైర్యం లేక తన శక్తులను అమాయకమైన పడుతులను తన వైపునకు తిప్పుకోవడానికి ప్రయోగిస్తున్న పిరికి సన్నాసి, దద్దమ్మ నీ భర్త. తక్షణమే నా కళ్ల ముందు నుంచి వెళ్లిపో!" అని తన కోపాన్ని వెళ్లగక్కాడు దక్షుడు.

సతి భోరున విలపించింది. "ఇక చాలు తండ్రీ! ఇక చాలు. నేను ఎల్లప్పుడూ మీ పట్ల ప్రేమానురాగాలు, గౌరవమర్యాదాలు కలగి ఉంటిని. కలిగి ఉన్నాను. కలిగి ఉంటాను. నాలో మీ పట్ల అభిమానము ఇసుమంతైననూ క్షీణించలేదు. కానీ ఇప్పుడు నేను ఓ కూతురిని మాత్రమే కాదు. ఇల్లాలిని కూడా. నా ముందు నా దైవాన్ని పరుష వాక్కులతో నిర్దాక్షిణ్యంగా దూషిస్తుంటే, తూలనాడుతుంటే నేను భరించలేను.

"దూషణ? ఆ కపట నాటక సూత్రధారియైన శివుడిని నేను ఇంకా దూషించడం మొదలు పెట్టనేలేదు. ఆ శివుడిని నేను గ్రహించినట్టే ఈ సమస్త విశ్వం గ్రహించినపుడు అది అతనికి నిజమైన దూషణ. ఆ రోజు ఎంతో దూరంలో లేదు. అతని కపట మాయాలీలా విన్యాసాలు ప్రపంచానికి తెలియకపోవు" అని శివుడిపై తన ద్వేషాన్ని సముద్రపు భీకర కెరటంలా వెళ్ళగక్కాడు దక్షుడు.

"దాక్షాయణీ ! ఇక చాలించు నీ వాచలం. నా దైవానికి ప్రతికూలంగా మరొక్క మాట మాట్లాడినా నేను సహించను. పైగా నీవు..." అని

దక్షుడిపై అరిచింది సహనం కోల్పోయిన సతి. ఆ నిండు సభలో ఆసీనులై, ఉపస్థితులై ఉన్న సభాపతులను వీక్షించి... "మీరంతా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ మనిషి మహాదేవుడిని తూలనాడుతుంటే ఎందుకు మిన్నకుండిపోయారు. ఈ విశ్వానికి పరమశివుడే దేవాదిదేవుడు. మహాపురుషుడు. అంతటి ఉత్కృష్టుడైన మహాదేవుని నిందిస్తుంటే ఒక్కరు కూడా మాట్లాడరేం? ఒక్కరు కూడా స్పందించరేం? ఒక్కరు కూడా నోరుమెదపరేం? మీ దేహంలో ప్రవహించే రక్తం మీ హృదయంలో కాలి బూడిదయ్యిందా?"

మరోసారి విశాలమైన సభా మందిరాన్ని కలియజూచి యజ్ఞానికి ఓ ప్రముఖ అతిథిగా విచ్చేసిన బ్రహ్మదేవుని వద్దకు వెళ్ళి... "ఓ పితామహా! నీవు ఈ సృష్టికి అధిపతివి. విశ్వ నిర్మాణంలో మహాదేవుడి పాత్ర మీకు తెలియంది కాదు. మీరు ప్రియంగా కొలిచే ఈ సృష్టి కోసం దేవదేవుడి నిర్విరామకృషి మీకు తెలుసు. అటువంటి మీరు మహాదేవుని నిందాలాపనను ఎలా భరిస్తున్నారు? ఇటువంటి నిరీశ్వర యజ్ఞం వద్ద మీరెందుకున్నారు!" అని ప్రశ్నించింది సతి.

"నేను అశక్తుడను తల్లీ! నా దుష్టనికృష్ట కుమారుని, అతివాచాల మూర్ఖశిఖుడిని, ఆపలేని అసమర్థుడిని, దక్షుడిని నిలువరించ నాకు అసాధ్యం" అని బ్రహ్మదేవుడు తన అసహాయతను విషాదభరిత హృదయంతో ప్రకటించాడు.

"పరమ దివ్య తేజస్సుగల త్రిమూర్తులలో మీరూ ఒకరు. మీకేదైనా ఎలా అసాధ్యమవుతుంది? " సంశయంతో అడిగింది సతి. "నేను అమితంగా ప్రయత్నించాను. నా శక్తి మీర ప్రయత్నించాను, కానీ నా ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయి. నీ తండ్రి దుర్హంకారం దహించుకుపోలేదు. తాను విజ్ఞతను పూర్తిగా కోల్పోయాడు" అని స్పందించాడు బ్రహ్మ.

దక్షుడి ఆగ్రహాన్ని పరిగణింపక సరస్వతి దేవి వైపునకు తిరిగింది సతి. "మాతామహా! నీవు విజ్ఞాన దేవతవు. సహన స్వరూపిణివి దయామూర్తివి. నీ కుమారుని దుర్హంకారాన్ని నీవు ఎలా ఓరుస్తున్నావు?" అని ప్రశ్నించింది.

"సతీ ! మేము పాలకులం, దేవతలం మాత్రమే కాదు. ఈ విశ్వానికి జననీజనకులం. మేము మా సంతానానికి సరైన మార్గం మాత్రమే చూపించగలం. ఆ దారిలో ముందుకు వేళ్లేదిలేనిది వారి విజ్ఞతకే వదిలేస్తాము. సత్యాన్ని, ప్రకాశాన్ని తెలుసుకో వాంఛలేని దుర్హంకారిని, దుష్టుడిని సన్మార్గంలో పెట్ట నా సమస్త శక్తులు సరిపోకున్నవి" అని సరస్వతి విచారం వ్యక్తం చేసింది.

"అయితే మీరు చేయగలిగింది ఏమీ లేదంటారు? మీలో ఒకరిని నిరంకుశంగా తూలనాడుతుంటే , దారుణంగా దూషిస్తుంటే, అజ్ఞానంతో అవమానిస్తుంటే ప్రేక్షకపాత్ర వహిస్తూ మౌనంగా ఉంటారన్నమాట!" అని సతి వారి నిస్సహాయతను విమర్శించింది.

"ప్రియ పౌత్రి దాక్షాయణీ ! మేము నిస్సహాయులము. నీ తండ్రికి జననీజనకులమవడం మూలాన యజ్ఞంలో పాల్గొనే కర్తవ్యానికి బద్ధులమై ఉన్నాము. దయచేసి నీ తండ్రిని మన్నించి తిరిగి వెళ్లు. ఇక్కడ జరిగినదంతా మరిచిపో" అని హితవు పలికారు సరస్వతీబ్రహ్మలు.

"ఎలా? ఇదంతా వింటూ, కంటూ మహాదేవుని ముందుకు మీరు ఎలా రాగలరు? ఈ దుష్కృత్యాన్ని నివారించకుండా నేను కైలాసానికి ఎలా పోగలను?" అని విచారించింది సతి.

"దయచేసి అలా వచించకండి తల్లీ! మనం వెళదాం పదండి. మనకిక్కడ స్థానం లేదు" అని నందీశ్వరుడు విచారస్వరంతో పలికాడు.

"నాకు కైలాసంలో సైతం స్థానం లేదు నందీశ్వరా! పరమశివుడు దేవుడు. నేను నా తండ్రినే ఒప్పించజాలని అసమర్థురాలను. నేను ఎప్పుడూ ఎవరికీ అవకాశం ఇవ్వలేదు". సతి కళ్లల్లో పశ్చాత్తాపం కనిపించింది. శ్రీమహావిష్ణువు వైపునకు తిరిగింది సతి. వైకుంఠవాసుడు ఆమెను సూటిగా చూడలేక నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

"ఇంత సేపు నేను పొరపాటు చేశానన్న భావనలో ఉన్నాను. ఇలాంటి జటిల పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నం చేశాను. మరికాస్త గట్టిగా ప్రయత్నించి ఉంటే నా తండ్రిని ఒప్పించగలిగేదాన్ని కావచ్చు. కానీ అది ఫలించదు. నేను కేవలం మహాదేవుడి సంబంధీకురాలను మాత్రమే కాదు!" అన్నది సతి.

"నీవు ఆదిశక్తివి" అని సతికి చెప్పింది లక్ష్మీదేవి.

"కాదు. నేను ముమ్మాటికి ఆదిశక్తిని కాదు" అని అపహాస్యంగా నవ్వుతూ అన్నది సతి. "నేను కేవలం స్వార్థం నిండుకున్న నిస్సహాయ శాపగ్రస్తురాలైన మానవ మాత్రురాలిని. నాలో అంతర్నిబిడమై ఉన్న శక్తులను అవగత పరచడానికి మహాదేవుడు ఎంతో ప్రయత్నించాడు. కానీ నేను వినలేదు నన్ను ఏదో వెనకకు లాగింది. ఎందుకు?" శ్రీమహావిష్ణువు వంక చూస్తూ... "దయచేసి చెప్పండి ఎందుకు?" అని అడిగింది.

"ఇక చాలించు నీ వాచాలత్వం! మేము నిన్ను ఈ మహత్కార్యానికి ఆహ్వానించలేదు. పిలవని పేరంటానికి వచ్చి అతిథులను విమర్శిస్తావా? లక్ష్మీపతిని ప్రశ్నించడానికి నీకెంత ధైర్యం! ఆ శ్మశాన సంచారితో సహచర్యం చేసి నీవు నీ అస్తిత్వాన్ని మర్చినట్టున్నావు. నీకు ఏమీ గుర్తులేదు. యజ్ఞక్రతువును సృష్టించిదెవరో నీకు తెలుసు. దివ్య వేదమంత్రాలను కనుగొన్నది ఎవరో నీకు తెలుసు. మానవ ఆత్మనిర్వాణం పొందడానికి భక్తి సోపానాలను నిర్మించిందేవరో నీకు తెలుసు. అటువంటి దేవతలు, ఋషులు, యోగులు, పురుషపుంగవులు ఇక్కడ ఉపస్థితులై ఉన్నారు. అపార భక్తి, అనంతమైన అంకిత భావాలే బ్రహ్మవిష్ణువులను ఈ యాగానికి వచ్చేలా చేశాయి. ఇంకా ఇక్కడ ఉండి మరో తప్పు చేయవద్దు. నీ పట్లగాని, నీ మహాదేవుడి పట్లగానీ ఇక్కడ ఎవరికీ రేణువంత సానుభూతిలేదు. ఒకవేళ ఎవరైనా సానుభూతి ప్రదర్శించినట్లైతే అది వారి అజ్ఞానానికి నిదర్శనం" అని దక్షుడు ఉరుముతున్న కోపంతో సతిపై అరిచాడు.

సతి ఓ నిట్టూర్పు విడిచి కళ్లు మూసుకుంది. "నాకు ఇప్పుడు అర్థమవుతుంది. నేను ఆదిశక్తిని ఎందుకు కాలేకపోయానో? ఇప్పుడు

స్పష్టంగా అర్థమవుతోంది." ఆమె తన తండ్రిని చూస్తూ దీర్ఘ శ్వాస తీసుకుంది... " తండ్రీ నీవు చెప్పింది యదార్థం. ఈ వ్యవస్థలో (సమాజంలో) నీవు ప్రతిదీ మంచిదే సృష్టించావు. సమస్త మానవళి జీవించ యోగ్యమైన నియమాలను కూర్చావు. నీవు నీ ప్రజలకు చెడు నుంచి మంచి చూపించావు. నిర్వాణం చెందడానికి కావల్సిన నిర్దుష్ట మార్గాన్ని ఏర్పరిచావు. ఇది నీ విజ్ఞానం కాకపోయి ఉంటే, నీ శ్రమ ఫలితం కాకపోయి ఉంటే సమస్త మానవాళి అంధకారంలో మిగిలిపోయేది. వారికి వెలుగు వైపు ఎలా పయనించాలో తెలిసేది కాదు. ఏదేమైనా సకలచరాచరులను సృష్టించింది పరమశివుడు. నీవు కేవలం వారిని ఉద్ధరించావు. నీవు వారికి నిర్దేశిస్తున్న ప్రకాశం పరమశివుడు. అంతటి పరమశివుడిని గ్రహించడానికి నీకు చాలా సమయం లభించింది. కానీ దుర్హంకారంతో నీవు గ్రహించలేకపోయావు?" అయినా నిన్నని ఏమి ప్రయోజనం! నీవు కేవలం మానవమాత్రుడివి. పంచభూతాలతో, కలుష భావాలతో కూడిన ఓ సూక్ష్మజీవివి. నిజమైన దివ్యత్వాన్ని నీవు చూడలేవు, అనుభవింపజాలవు. సొంత అజ్ఞానములో, స్వార్థంలో కూరుకుపోయి పరమశివుడి ఔన్నత్యాన్ని గ్రహించలేకపోయాను. ఇది ఓ పాంచభౌతిక శరీరము. శాపగ్రస్తమైన శరీరం నన్ను నా దైవం నుండి దూరంగా ఉంచుతోంది. ఈ మానవ బలహీనతలు నన్ను దివ్య పురుషుడి సతిని కాకుండా చేస్తున్నవి. అనేక పర్యాయాలు శివుడు నా ప్రేమను తిరస్కరించాడు. ఇంతటి స్వశంకపూరితమైన నేను ఆదిశక్తిని ఎలా అవగలను. ఆదిశక్తి సమస్త విశ్వానికే జనని. ఆమె ప్రేమ స్వచ్ఛమైనది, అనంతమైనది, అజేయమైనది. అటువంటి ఆమె స్వయం ప్రేమానురాగాలు స్వార్థంతో కలుషితమైనాయి. పరమశివుని తన సంతోషం కోసం ప్రేమించిందే కాని ఆయన కోసం కాదు. దేవాదిదేవుని పరమోత్కృష్టమైన ఔన్నత్యాన్ని ఈ శరీరంతో గ్రహించలేకపోయాను" అని తననుతాను విమర్శించుకున్నది సతి.

"సతీ! ఆగుము"... జరగబోయే అనర్థాన్ని ఊహించి శ్రీ మహావిష్ణువు ఆదర బాదరాగా ముందుకు వచ్చాడు. సతి తన ముఖంపై చిరునవ్వు ఒలకిస్తూ " నేను చేస్తున్నది తప్పా?" అని ప్రశ్నించింది. విష్ణువు బదులివ్వలేకపోయాడు. మౌనమే సమాధానమయ్యింది. "మహాదేవుడు లేకుండా నేను జీవించలేను ! కానీ ఆ పరమపురుషుని ప్రేమను పొంద నేను అర్హురాలను కాదు. ఈ ఆవేదనను ఎవరైనా భరిస్తే బాగుండు. ఆ మహాదేవుడిని తన నిజమైన ప్రేమనుంచి దూరంగా ఉంచడం ఎంత స్వార్థమనిపించుకుంటుంది. ఆదిశక్తిని ఈ శరీరపంజరంలో బంధించడం ఎంత అవివేకం. కళంకిత మానవతితో వివాహమాడినందుకు పరమశివుని నిత్యమూ ఆవేదనకు గురి చేయడం ఎంత స్వార్థం" అని తన ఉద్దేశ్యాన్ని ప్రకటించింది సతి.

"వద్దు! నన్నాపకండి. మహాదేవుని ఆవేదనను నేను ఇక ఏ మాత్రం చూడలేను. ఆదిశక్తి మాత్రమే నిటలాక్షునికి సరైన భాగస్వామిని నేను కాదు" అన్నది సతి.

అగ్నిదేవుడి వైపు తిరిగి దీర్ఘశ్వాస తీసుకుంది సతి. "ఈ అశాశ్వత శరీరంలో బంధీకృతమై ఉన్న ఆత్మ విముక్తి కోసం ఈ దేహాన్ని అగ్నికి సమర్పిస్తున్నాను. బహుశా మహాదేవుని చేరుకోడానికి ఇదే సరియైన మార్గం కాబోలు."

సభాప్రాంగణమంతా గగ్గోలు వాతావరణం అలుముకొంది. సతి మాటలకు ఆందోళన చెందిన ప్రసూతి ఆమెను భౌతికంగా నిలువరించ ప్రయత్నించింది. "ఏమిటి నువ్వంటున్నది సతీ. నీకేమైన మతిభ్రమించిందా?" అని విలపించసాగింది.

"సతీ ! నీ అంతఃపురానికి వెళ్దాం. కాస్త ఊరడిల్లి ప్రశాంత చిత్తంతో ఆలోచిద్దువు గాని " అని రేవతి సూచించింది.

"కల్లోలిత మనసుతో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దు తల్లీ"! కశ్యపుడు హితవు పలికాడు.

"నా మనసు సంపూర్ణ స్పష్టతతో ఉంది కశ్యప మహాముని. నేను సముచిత నిర్ణయమే తీసుకున్నాను" అగ్నిజ్వాలను చూస్తూ నిశ్చలంగా సమాధానమిచ్చింది సతి. అందరినీ వెనక్కి నెట్టి అగ్నిగుండం దిశగా అడుగువేసింది. కానీ ఆమె సోదరీమణులు ఆమె చేతులను ఒడిసిపట్టి వెనక్కి లాగారు.

"నా మాట వినుము. "ఆత్మ సమర్పణతో నీవు సాధించేది ఏమీ లేదు" అని సతిని చూస్తూ ఖ్యాతి బిగ్గరగా అరిచింది.

"నేను ఆత్మ సమర్పణ గావించడం లేదు. ఆదిశక్తిని విముక్తురాలిని చేస్తున్నాను" ఖ్యాతికి చెప్పింది సతి.

దక్షుడి వద్దకు వెళ్లి తన బిడ్డను నిలువరించమని భోరున విలపించసాగింది ప్రస్తూతి. నా బిడ్డకు ఏమైనా జరిగితే నేను తట్టుకోలేను. ఆత్మహత్య చేసుకుంటాను" అని తన ఆవేదనను ప్రకటించింది ప్రసూతి.

"అమ్మా! ఇలాంటి అపశకున వాక్కులు వచించవద్దు" రేవతి కంటతడి పెట్టింది.

" సతీ ప్రయత్నాన్ని మనం అడ్డుకోవాలి" అదితి సూచించింది.

" సతీ! పద. మనం వెళ్దాం. నేను నిన్ను కైలాసానికి తీసుకెళ్తాను" దక్షుని వైపు ఆవగింజంత ఆశతో వీక్షించింది ప్రసూతి.

"మేమందరమూ నీతో వస్తాము! నీకు ఎటువంటి హాని జరగకుండా మేము తోడుంటాము" రోహిణి అండగా నిలిచింది.

సతి ఎవరి మాటలను సైతం లెక్క చేయడం లేదు. మరణమే శరణ్యమని తలుస్తోంది. పరమశివుడి గురించే చింతిస్తున్నది. తన కుటుంబీకుల కన్నీటిని గాని, ప్రార్థనలు కానీ ఏవీ తనకు పట్టడం లేదు. తన ఆలోచనంతా శివుడి పైనే ఉంది. ఈ చిరు ప్రయత్నం తనను శాపగ్రస్థమైన జీవితం నుండి విముక్తి కలిగించగలిగితే... ఈ చిరు ప్రయత్నం ఆదిశక్తిని పరమశివుడితో ఏకం చేయగలిగితే... ఆత్మార్పణ చేసుకోవడానికి సిద్ధమే అని దృఢంగా నిర్ణయించుకుంది.

"వద్దు ! సతీ ఆగుము!"

తన సోదరీమణుల హస్తబంధనం తొలగించుకుని అగ్ని వైపు అడుగులు వేసింది. ఆమె ప్రయత్నాన్ని భగ్నం చేసేందుకు శ్రీమహావిష్ణువు ఆమె దారిని అడ్డగించి "ఆగుము! నీవు ఆదిశక్తి యొక్క నిస్వార్థ ప్రేమ గురించి మాట్లాడావు. నీవు  నీ స్వార్థపూరిత ప్రేమ గురించి మాట్లాడావు. పునరాలోచించమని అర్థిస్తున్నాను. నీ ఆత్మాహుతి శివుడిని ఎంత మనో వేదనకు గురి చేస్తుందో ఆలోచించుము" అని సతికి హితవు చెప్పాడు విష్ణుభగవానుడు.

"నేను జీవించడం మూలానా ఒనగూరే వేదన మాటేమిటి? బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దివ్య త్రిమూర్తులు. ఆదిశక్తి మిమ్ములను సృష్టించినప్పుడు త్రిదేవిని కూడా సృష్టించింది. కావున మీకు సరిజోడుగా ప్రేమ, కరుణ, శక్తి, విజ్ఞానం కలగలిసిన లక్ష్మీ దేవి, బ్రహ్మదేవునికి సరిజోడుగా దయ, జ్ఞానం మిళితమైన సరస్వతి దేవి ఉన్నారు. మరి మహేశ్వరుడి సంగతేమిటి? అధమపక్షాన జ్ఞానవిజ్ఞాన శక్తిరహిత మానవ మాత్రురాలా? ఈ మానవ స్త్రీ కలుష భావాల భారమే కాక తండ్రి యొక్క దురహంకరాన్ని, అజ్ఞానాన్ని కూడా భుజస్కంధాలపై మోయాలా? దక్షుడి కుమార్తెగా జన్మించడం ఓ అరుదైన వరమనుకుంది దాక్షాయణి. కాని అది నీచాతినీచమైన, హీనాతిహీనమైన, హేయమైన శాపాలలో ఒకటని ఇప్పుడు గుర్తించినది. ఇటువంటి దాక్షాయణి సర్వేశ్వరుడికి సరిజోడని ఇప్పటికీ మీరు భావించి వ్యక్తీకరిస్తే నేను కైలాసానికి తిరిగి వెళ్ళడానికి సంసిద్ధంగా ఉన్నాను" అని విష్ణువుకు బదులిచ్చింది సతి.

"తాను ప్రేమించిన వారిని పొంద యోగ్యుడు కాడా మహేశ్వరుడు ?" అని ప్రశ్నించాడు విష్ణుమూర్తి.

"అవును" అన్న అర్థప్రబోధకంగా తలూపి చిరునవ్వు చిందిస్తూ... "శేషశయనా! దయచేసి నాదారికి అడ్డుతొలగండి. మీరు నన్ను మహాశివుడితో పునరైక్యం చేయాలనుకోవడం వ్యర్థ ప్రయాస. నేను నిర్ణయం తీసుకున్నాను. ఇందులో ఎటువంటి మార్పూ లేదు. నా పాపపంకిల తనువు నుంచి ఆదిశక్తిని విముక్తురాలు కానివ్వండి" అని వేడుకొన్నది సతి.

ఒక్క క్షణం శ్రీమహావిష్ణువు తన కళ్ళను మూసుకున్నాడు. విధి లిఖితానుసారమే దాక్షాయణి ఆత్మాహుతి నిర్ణయం తీసుకున్నదని గ్రహించాడు విష్ణువు. తన కళ్ళను తెరిచి "దక్షా ! మరొక్క క్షణం కూడా నేనిక్కడ ఉండలేను" అంటూ నిష్క్రమించాడు శ్రీమహావిష్ణువు.

విష్ణువు మాటకు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు దక్షుడు. "లక్ష్మీనారాయణ! నీవు నాకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటావని ప్రమాణం చేశావు" అని జ్ఞప్తికి తీసుకొచ్చాడు దక్షుడు.

"నీవు ఏదైనా ఉపద్రవంలో కానీ, ఆపదలో కానీ ఉన్నప్పుడు నిన్ను రక్షించడానికి అయిష్టంగానే వస్తాను దక్ష. నీ మూర్ఖత్వానికి నా సోదరి బలి అవుతుంటే మౌనంగా ప్రేక్షక పాత్ర వహిస్తూ నేను ఇక్కడ ఉండలేను" అని విష్ణువు ఇచ్చిన సమాధానం సభాప్రాంగణం అంతా ప్రతిధ్వనించింది.

"దక్షా! నీ దుశ్చర్యలను ఇప్పటికైనా విడనాడు. నీ విపరీత చర్యలు పృథ్వీ మండలంపై ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నాయి" అని విష్ణువుతో గొంతు కలిపింది లక్ష్మీదేవి.

వారి మధ్య నుంచి లక్ష్మీనారాయణులు అంతర్థానమయ్యారు. సభా ప్రాంగణంలో భయంకరమైన నిశ్శబ్దం అలుముకొంది. తమ రక్షకుడు, ఆపద్బాంధవుడైన శ్రీమహావిష్ణువు అంతర్థానంతో సభాసదుల ప్రతి ఒక్కరి హృదయంలోనూ తీవ్రమైన ఆందోళన వికట నాట్యం చేస్తోంది. ప్రతి ఒక్కరిలోనూ ఉన్న కొద్దిపాటి ఆశ కూడా నశించిపోతోంది.

"మహాదేవా !"అంటూ నందీశ్వరుడు దిక్కులు పిక్కటిల్లేలా, అందరి హృదయ లయల గతులు  తప్పేలా సభా ప్రాంగణం నుంచి నిష్క్రమిస్తూ గర్జించాడు. శ్రీమహావిష్ణువు క్షణం క్రితం వరకు ఉపస్థితుడై ఉన్న స్థానాన్ని తీక్షణంగా వీక్షిస్తోంది సతి. "కనీసం శ్రీహరి వద్దనైనా సమాధానం ఉందని ఆశ పడ్డాను" అనుకుంటూ నిట్టూర్పు విడిచింది. తన దైవమైన మహాదేవుని వద్దకు చేరే మార్గం తెలిసిన ఒకేఒక్కడు శ్రీమహావిష్ణువు. తనను ఆ సమయాన ఒంటరిగా విడిచి వెళ్లి తన ఓటమిని, నిస్సహాతను అంగీకరించాడు. సతి మనస్సులో భయం, ఆందోళన, సంశయం, బాధ వంటి ప్రతికూల భావాలు ఇసుమంత కూడా గోచరం కావడం లేదు. పైగా ఆమె నిశ్శబ్దంగా ప్రశాంత చిత్తంతో ఉన్నది. కొన్ని మాసాల క్రితం వరకు తనెవరో తనకే తెలియదు. తనకే ఇలా ఎందుకు జరుగుతుందో అవగతమయ్యేది కాదు. కానీ ఇప్పుడు అంతా స్పష్టంగా ఉన్నది. ఆమెకు పరిపూర్ణంగా, క్షుణ్ణంగా తెలుసు ఏం చేయాలో?.

"అయితే నా ఆరాధ్యదైవానికి, నాకు మధ్య విరోధం సృష్టించడంలో సఫలీకృతురాలివయ్యామన్నమాట. నీకు ఇంకేం కావాలి అధమురాలా? నీవు ఇంకేం క్షుద్రమాయలు ప్రదర్శించాలనుకుంటున్నావు ఈ రోజు ఇక్కడ? నీపట్ల, నీ భర్త పట్ల మేము మహావిసుగు చెంది ఉన్నాము. దుష్టురాలా! గుర్తు పెట్టుకొనుము. ఈ యాగం పరిసమాప్తమైన పిదప నీ గొప్ప పతిదేవుడిని కరవాలంతో ఖండఖండాలుగా వధిస్తాను. ఆ సమయంలో రేణువంత కనికరం కూడా కురిపించబోను. ఆ నీచనికృష్టుడు, దాష్టీకుడు శివుడు భక్తులను కోల్పోయి అర్ధనగ్నంగా వీధుల వెంట ఉన్మాదిలా సంచరిస్తూ ఇంటింటికి తిరిగి భిక్షమెత్తుకుంటాడు" అని తన అధమాతిఅధమ మనోభావనను సతికి వ్యక్తీకరించాడు దక్షుడు.

"ఇక చాలు! నీ దుర్హంకారం నిన్ను తప్పక దహించివేస్తుంది. నువ్వో శాపగ్రస్తుడివి. నీ కడుపున పుట్టిన పాపానికి నేనో శాపగ్రస్తురాలిని. దీనికి నిష్కృతి లేదు. కేవలం నా శరీరం కాలి బూడిదవడం తప్ప!" సతి ఆగ్రహోదాగ్రురాలై ఉద్వేగ భరితమై దక్షుడి వాచాలాన్ని నియంత్రించడానికి అన్న  మాటలు ఇవి. సతి అగ్నిదేవుడి వంక చూస్తున్నది.

"తల్లీ! దయచేసి ఆత్మార్పణ నిర్ణయాన్ని విరమించుకోండి. నేను మీ దేహాన్ని దహించలేను. దహించమని కూడా నన్ను ఆజ్ఞాపించకండి" అని అగ్ని దేవుడు తన తలను వంచి విధేయంగా సతిని వేడుకున్నాడు.

"నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. నీ కర్తవ్యాన్ని నీవు నిర్వహించు" అని అగ్నిని ఆజ్ఞాపించింది

సతి.

"లేదు తల్లీ! నేను అలా చేయలేను. నిన్ను పరాభవించిన ఈ ప్రపంచం పట్ల నీలో ఏ కొద్దిపాటి కరుణ మిగిలినను క్షమించి నన్ను ఈ దుష్క్రియ నిర్వహణ నుంచి విముక్తిడిని చేయుము" అని తీవ్రంగా వేడుకొన్నాడు అగ్నిదేవుడు.

"మీరంతా భ్రమలో ఉన్నారు. ఈ యువతి మాయలో పడకండి. తన ఆధిపత్యానికి, తన అధికారానికి ప్రమాదం వాటిల్లబోతోందని గ్రహించిన ఆ కుటిల కాలకూట విషసర్పధారి మనల్ని నిస్తేజితుల్ని చేసి తన ఉనికిని కాపాడుకోవడానికి తన భార్యను పంపించి నీచ సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు. బ్రహ్మవిష్ణు లక్ష్మీసరస్వతుల, సకల దేవతల, మహామునుల, ఋషిపుంగవుల, యోగీశ్వరుల అండదండలు మనకుండడం చూసి ఓర్వలేక మనందరి మధ్య చిచ్చు రగిలించడానికి ఆ మాయలమారి ఈ యువతిని పంపించాడు. ఆ మహాదేవుడు రచించిన, రూపొందించిన వికట కుటిల నాటకాన్ని రసవత్తరంగా పండించింది ఈ దుర్నీతిమంతురాలు" అని దక్షుడు సభాప్రాంగణమంతా దద్దరిల్లేలా గర్జించాడు.

సభా ప్రాంగణమంతా భీతిగొల్పే విధంగా నిశ్శబ్దం అలుముకుంది. కానీ ఈ నిశ్శబ్దం ఇంతకుముందులా లేదు. సభికులు గుండెచప్పుడు రెట్టింపు అయ్యింది. మనస్సులో ఏదో ఆందోళన వారిని విపరీతంగా బయకంపితులను చేస్తుంది. ప్రపంచమంతా ఒక్కసారిగా నీట మునిగినట్టు తోస్తుంది వారికంతా. అంతా నిశ్శబ్దం, భయంకర, భీతావహ నిశ్శబ్దం. కళ్ళుబైర్లు కమ్ముతున్నాయి. కండరాలు బిగుసుకుపోతున్నాయి. నాలుక తడి ఆరిపోతున్నది. అర చేతులు చల్లబడుతున్నాయి. అంతా నిశ్శబ్దం. యుద్ధభేరులు మ్రోగుతున్నాయి. పాతాళపు లోతులలో నుంచి విచ్చిన్నకర యుద్ధభేరీ శబ్దాలు కర్ణరంధ్రాలను బద్దలు చేస్తున్నాయి. గాలి భయంకర రూపు దాల్చింది. కొండలను సైతం పెకిలించి వేయగల తీవ్రతతో వీస్తోంది. జరుగుతున్న పరిణామాలను అంచనా వేసిన దక్షుడు ఆకాశం వైపు చూస్తూ "ఓరీ శ్మశాన సంచారి! నువ్వు సృష్టించే విలయతాండవానికి, దమనకాండకు భయపడుతాననుకున్నావా? ఎన్నటికీ కాదు. నీ టక్కుటమారగజకర్ణగోకర్ణనీచ విన్యాసాలు నా దగ్గర సాగవు" అంటూ భూకంపం పుట్టేలా అరిచాడు దక్షుడు.

"మహారాజా ! ఇదంతా ముక్కంటి చేస్తున్నది కాదని నాకు అనిపిస్తుంది." తన చూపును సతిపై కేంద్రీకరిస్తూ దక్షుడికి చెప్పాడు భృగువు.

భృగువు చూపును అనుసరిస్తూ సతిని సమీపించాడు దక్షుడు. ఆమె శిలలా స్తంభించిపోయి దక్షుడిని కన్నార్పకుండా వీక్షిస్తున్నది. ఆమె కళ్ళు ఎఱ్ఱబడి నిప్పులు కక్కుతున్నాయి. ఆమె పొడుగాటి కురులు గాలికి ఎగురుతూ ముఖంపై విలయతాండవం చేస్తున్నట్లు వ్రాలుతున్నాయి. ఆమె దృఢంగా పిడికిలి బిగించి ఆగ్రహజ్వాలలతో రగిలిపోతోంది.

"ఏమిటి ఆ వికృత చూపు! నువ్వు చెప్పడానికి ఇంకా ఏమీ మిగలలేదు, నీచురాలా!"దక్షుడు అరిచాడు.

సతి శరీరంలో నుంచి శక్తి విస్ఫోటనం చెంది దక్షుడి ఒంట్లో వణుకును పుట్టించింది. రెప్పపాటులో ఆమె చేతిలో త్రిశూల ఆవిర్భావం జరిగింది. దక్షుడి కంఠంపై పదునైన త్రిశూలపు అంచును ఉంచగా అతను కళ్ళు బైర్లు కమ్మి గజగజా వణికిపోసాగాడు.

గాలివాన సృష్టించే బీభత్సానికి ముందు ఉరుములు ఉరిమే కంఠస్వరంతో సతి ఇలా వచించింది... "దక్షా! నేను ఆదిశక్తి అవతారాన్ని, సృష్టి సమస్తం వ్యాపించే అమృతశక్తి ఆదిశక్తి అన్న విషయం తెలుసుకో! మానవ భవిష్యత్తును నిర్దేశించే నక్షత్రాలు, గ్రహాలు కూడా ఆదిశక్తే! వాటి మనస్సుల్లో నిక్షిప్తమయ్యే విజ్ఞాన భాండాగారం కూడా ఆదిశక్తే. పరమశివుడి మాదిరిగానే ఆమెకునూ ఆద్యంతాలు లేవు. ఆమె నారాయణి! శ్రీమహావిష్ణువు యొక్క సుదర్శన చక్రం ఆమె. మహేశ్వరుడి చేతులో త్రిశూలం కూడా ఆమెనే".

"నీ అభ్యర్ధనార్థం, లోక కళ్యాణార్థం పరమశివుడిని చేరడానికే ఆమె మానవ అవతారం దాల్చింది. నీ దుర్హంకారంతో ఆదిశక్తిని గుర్తించలేక పోయావు. నువ్వు చేసిన ప్రతిజ్ఞను ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొనుము. భవిష్యత్తులో నీవు నా భర్తపట్ల అమర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తే నేను ఈ దేహాన్ని త్యాగం చేసి మరో అవతారం దాలుస్తాను. నేను తలుచుకుంటే నిన్ను ఈ క్షణమే తుదముట్టించగలను" అన్నది సతి.

"వద్దు! వద్దు!" దక్షుడు కంపితస్వరంతో వేడుకున్నాడు. "ఏదేమైనా నీవు సతికి తండ్రివి. ఈ శరీరంతో నిన్ను చంపినట్టైతే నేను ఎల్లప్పుడూ కర్మబంధీకృతురాలిని కావల్సి వస్తుంది. అది నాకు ఎంత మాత్రమూ ఇష్టం లేదు" అని దక్షుడితో అంది సతి. "సతి" అంటూ ప్రసూతి తన భర్త ప్రక్కన మోకాళ్ళపై కూర్చుని... చేతులు జోడించి... "సతీ! దయచేసి మా వద్దకు తిరిగి రా తల్లీ. నీ కుటుంబం గురించి ఆలోచించు" అంటూ ఎడతెరిపి లేని కన్నీటి ప్రవాహంతో అభ్యర్థించింది.

ప్రసూతి ప్రార్థనతో సతి దక్షుడి కంఠంపై ఉంచిన త్రిశూలాన్ని విరమించింది సతి. "నేను ఇప్పుడు ఎవ్వరికీ కూతురిని కాదు, మరెవ్వరికీ సోదరిని కాదు, నేను ఏ మాత్రం ఈ ప్రాపంచిక బంధాలతో ముడిపడి లేను" అని శాంతచిత్తురాలై ప్రసూతికి వివరించింది సతి.

"లేదు. అంత కఠినంగా మాట్లాడకు తల్లీ. అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డవు దయచేసి తిరిగి వచ్చేయి" పెంచిన మమకారాన్ని మరిచిపోలేక, చంపుకోలేక ప్రసూతి పదే పదే అభ్యర్థిస్తున్నది.

"దక్షా! నీ మూర్ఖత్వంతో, దుర్హంకారంతో నన్ను మరోసారి మహాదేవుడి నుంచి దూరం చేస్తున్నావు. గుర్తుంచుకో! మా ఎడబాటుకి కారణభూతుడివి అవుతున్నావు. ఈ సమస్త విశ్వాన్ని ప్రేమించేవాడి, రక్షించేవాడి సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. నీవు నీ హద్దును మీరావు. పర్యవసానాలు భరించడానికి సంసిద్దుడివి కమ్ము!" అంటూ దక్షుడిని హెచ్చరించింది సతి.

మహాశక్తి నెమ్మదిగా కళ్ళు మూసుకుంది. సతిని సమీపించ ప్రయత్నించింది ప్రసూతి. కానీ ఆమెలో నుంచి వెలువడుతున్న శక్తి ప్రసూతిని దూరంగా నెట్టి వేసింది. ఆదిశక్తి స్వరూపమైన సతి నుంచి వెలువడుతున్న అనంత అగ్ని ఆమె శరీర ఉష్ణాన్ని అమితంగా పెంచుతుంది. ప్రార్థించ కరములు జోడించినప్పుడు ఆమె చేతిలోని త్రిశూలం మాయమైంది. అకస్మాత్తుగా ఆమె వక్షస్థలం నుంచి అగ్ని ఉద్భవించి ఆమె

తనువంతా భయంకరంగా వ్యాపించింది. అగ్ని దేవుడు ఆమె కురులను పసుపు యొక్క వేర్లలా, రక్తాన్ని దానిమ్మగింజల్లా, నాడులు, కండరాలను కదలీ ఫలాలుగా స్వీకరించాడు.



F10 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20140909230824&file=Sati.JPG

సభాప్రాంగణమంతా భీకర ఆక్రందనలతో మార్మోగిపోతోంది. "ఎవరైనా ఈ ఘోరాన్ని ఆపండి. సతీ! ఇలా చేయకు" అని గుండెలు బద్దలయ్యేలా రోదిస్తోంది ప్రసూతి.

ఏదేమైనా ఇప్పటికే చాలా ఆలస్యమైపోయింది. మంటలు ఆమె ఒంటి నిండా వ్యాపిస్తుంటే ఆమె నేల కూలింది. చివరి శ్వాస వదిలే వరకు ఆమె చిరునవ్వుతో మహాదేవుడి గురించే ఆలోచించింది. మంటలు కైలాసానికి ఎగబాకాయి. పర్యవసానంగా శివుడి హృదయవేదన భూమిని నిలువునా చీల్చింది. ఆయన కంటి నుంచి ఒలికిన కన్నీరు ఆకాశంలో మబ్బులను నల్లబరిచి రక్తవర్షం కురుపించింది. సతిని గురించి ఆయన పడుతున్న బాధ అగ్నిపర్వతాన్ని బద్దలు చేసింది. క్షణాలలో, కైలాసం కాలి బూడిదైపోయింది. మిగిలిన ప్రపంచమంతా కాలి బూడిదవ్వడానికి సిద్ధంగా ఉంది.

"ఇక మనం ఏమాత్రం ఇక్కడ ఉండరాదు" అని సభా ప్రాంగణం నుంచి నిష్క్రమించాడు ఇంద్రుడు. ఆయన బాటే పట్టారు అందరూ. కళ్ల ముంగిట సతీదహన దృశ్యాన్ని తిలకించలేక భయాకంపితులై ఎక్కడికక్కడ చెల్లాచెదురయ్యారు అతిథులుగా వచ్చిన మహారాజులు. నిలువెల్లా అగ్నిలో దహించుకుపోతున్న సతిని చూసే ధైర్యం ఎవరూ చేయలేకపోయారు. ఈ మహాపాతకాన్ని తిలకించ వారి తరం కాలేదు. సభా ప్రాంగణంలో

చెలరేగిన దుమారాన్ని నిరోధించ విశ్వ ప్రయత్నాలు చేశాడు దక్షుడు. ఆక్రందనలు మిన్నంటాయి. మంటలు ప్రాంగణమంతా దావానలంలా వ్యాపిస్తున్నాయి.

"పారిపోండి! పరుగెత్తండి!" "మిమ్మల్ని మీరు కాపాడుకోండి".

"నా బిడ్డను కాపాడండి" కాలుతున్న తన కుమార్తె శరీరాన్ని చూస్తూ సహాయం కోసం అర్థిస్తోంది ప్రసూతి.

"మూర్ఖుడా! ఎంత పని చేశావు. చేసింది ఒక్కసారి విశ్లేషించుకొనుము. ఎంత ఘోర పాతకం జరిగిపోయిందో చూడు నీ మూలాన" అని కశ్యప మహాముని దక్షుడిపై అరిచాడు. దక్షుడు వెంటనే స్పందిస్తూ... " ఆ! ఏం చేశాను. నేను చేసిన ఘోరాపరాధేమిటి మహాముని కశ్యపా?" అని ఎదురు ప్రశ్నించాడు దక్షుడు.

"కన్నకూతురు కంటి ముందు కాలి బూడిదవుతున్నా చలించడం లేదు. నీలో పశ్చాత్తాపం ఏ మాత్రం గోచరించడం లేదు. నీ కళ్ళలో లవలేశమైననూ బాధ కనబడుట లేదు" అన్నాడు కశ్యపుడు.

"నా ఇష్టానికి వ్యతిరేకంగా పరమ శివుడిని వివాహమాడిన రోజే నా కుమార్తె నాకు చనిపోయింది. ఈ రకంగా వైపరీత్యం జరుగుతుందని నేను ఊహించలేదు" ఘాటుగా బదులిచ్చాడు దక్షుడు.

"దక్షా! నీ మూర్ఖత్వానికి పర్యవసానాలు చూస్తున్నావా! నీకు అనేక పర్యాయాలు హితబోధ చేసినా నీవు నీ దుర్హంకారాన్ని మాత్రం వీడలేదు. చూస్తూన్నావు కదా నీ దుర్హాంకారం యొక్క ఫలితం. ఈ పృథ్వీమండలంపై నీవు తీసుకువచ్చిన ఉపద్రవాన్ని గుర్తించావా? మహాదేవుని ప్రేమను ఆమె నుండి దూరం చేశావు. నీ దుర్హంకారం ఫలితంగా ఇప్పుడు విశ్వం సమస్తం విలవిల్లాడుతోంది" అని దక్షుడిపై కోపోద్రిక్తుడయ్యాడు బ్రహ్మదేవుడు.

"మీరు వచించింది ముమ్మాటికీ నిజమే" దక్షుడు హెచ్చు స్వరంతో బ్రహ్మదేవుడికి బదులిచ్చాడు. "ఆ పరమ నీచ నికృష్ట శివుడు నాకుమార్తెను నా నుంచి దూరం చేశాడు" సతి కాలుతున్న శరీరాన్ని చూపిస్తూ అన్నాడు దక్షుడు. " నేను అతన్ని తన భార్య నుండి వేరు చేసాను."

నందీశ్వరుడు కళ్ళు పెద్దవి చేసుకుని సంయమనం తప్పి దక్షసౌధం అంతా దద్దరిల్లేలా "తల్లీ!" అంటూ తన శరీరాన్నీ ఒక్కసారిగా విదిలించాడు. తన విదిలింపుతో సభా సదనాన్ని ఒక కుదుపుకుదిపాడు.

పట్టలేని ఆగ్రహంతో ఊగిపోతోంది శివసైన్యం. అసలు ఏం జరిగిందో ఎవరికీ అర్థం కాకుండా ఉన్నది. కానీ ఏదో ఉపద్రవం మాత్రం సంభవించిందని ఊహించగలుగుతున్నారు. శివసైన్యం నందీశ్వరుడి వెంట దక్ష సౌధంలోకి నడిచింది. వాళ్ళ దారికి అడ్డువచ్చిన ప్రతీ వస్తువును నాశనం చేసుకుంటూ ప్రతి సైనికుడిని అంతమొందించుకుంటూ ముందుకు వెళ్ళుతున్నారు. వాళ్ళంతా సంయమనం కోల్పోయారు. వినాశకులై విద్రోహం సృష్టించడానికి ఉవ్విళ్లూరుతూ ఉన్నారు. వారంతా శివుడి నిర్వేదాన్ని చూసి భరించలేక పోయారు. వారంతా వారి జననిని కోల్పోయారు. వారివద్ద కోల్పోవడానికి మరేమీ లేదు. శివుడు అనుభవిస్తున్న మానసిక క్షోభ వర్ణనాతీతంగా ఉంది. తన ఎద లోతులలో నిండుకున్న విషాద భారాన్ని మోయలేక పోతున్నాడు శివుడు, ఇంద్రియ క్రియలు స్తంభించిపోయాయి. కళ్ళు మసకబారాయి. చెవులు పూడుకుపోయాయి, ఆలోచనంతరించింది. మాట పడిపోయింది. భరింప శక్యం కాని మనోవ్యాకులతను అనుభవిస్తున్నాడు. ఆగ్రహజ్వాలతో తీవ్రంగా రగిలిపోతున్నాడు. దహించుకుపోతున్న సతి శరీరం మాత్రమే కానవస్తుంది త్రినేత్రుడికి. మనస్సులో నుంచి మటుమాయం చేయాలనుకుంటున్న సతి మధుర జ్ఞాపకాలు మహాదేవుడి మదిని మళ్లీ మళ్లీ తట్టి ఆయన భావోద్వేగాలతో ఆడుకుంటున్నాయి. తన అంతరంగ ప్రళయాన్ని నివారించుకోలేక, నిలువరించుకోలేక ఆగ్రహోదగ్రుడై లేచి భయంకరమైన తన జటాజూటముల ముడిని విప్పి భీకర వదనంతో వికృతంగా నవ్వుతూ విలయతాండవమొనరుస్తూ కొన్ని కేశములను వ్రేళ్ళతో సహా పెకిలించి నేలపై విసిరాడు.

ఆ కేశములు నేలరాలిన స్థానం నుంచి నలుపు, నీలి శరీర వర్ణంతో లలాటము, కరములపై రక్తవర్ణముతో మూడు వరుసల అడ్డనామాలతో వికృత, కాక, ఘూకర, భయంకర, భీకరారావాలు చేస్తూ ఓ రాక్షసుడు ఉద్భవించాడు. ఆ రాక్షసుడి కళ్ళు ఎర్రటి వర్ణంలో శతృసంహారక సదృశ్యంగా ఉన్నాయి. కండలు కొండల్లా ఉన్నాయి. ఒక చేతిలో పదునైన ఆయుధం. మరో చేతులో అగ్గిసెగలు కక్కుతున్న గదను ధరించి రణోత్సహంతో భీకరంగా నవ్వుతూ... "మహాదేవా ! నాలో ఉన్న శక్తి సమస్తం నీ వరప్రసాదం. నా కర్తవ్యాన్ని ఉపదేశించండి. త్రికరణశుద్ధిగా నిర్వహిస్తాను" అని శివుడి ముందు మోకరిల్లాడు వీరభద్రుడు.

" వీరభద్రా! వెళ్ళు! రణోత్సహంతో వెళ్ళు! నా సతిని పొట్టనబెట్టుకున్న ఆ దక్షుడిని సంహరించి నీ రక్త దాహాన్ని తీర్చుకొనుము. దక్షపురాన్ని నీ బాహువులలో బంధించి ఉక్కిరిబిక్కిరి చేయుము. మంటలలో కాలుతూ నా సతి అనుభవంచిన బాధ రుచిని ఆ మూర్ఖ దక్షునికి చూపించుము. దక్ష పురం నేలమట్టం కావాలి. ఎవ్వరినీ కనికరించకు కఠినంగా వ్యవహరించు, ఆ దక్షుడి ఆక్రందనలు నా చెవికింపైన సంగీత ప్రకంపనలు. నీకు ఆదేశించిన, అప్పగించిన కర్తవ్యాన్ని దయారహితంగా నిర్వహించుము. నా మనస్సుకు శాంతి కలిగించుము. వెళ్ళు! వీరభద్ర వెళ్ళు !" అని వీరభద్రుని రణోత్సహాన్ని రెట్టింపు చేసి పంపించాడు శివుడు.

వీరభద్రుడు అమితమైన ఆకలి మీద ఉన్నాడు. తన గదాఘాతంతో దక్షుడి తలను వెయ్యి ముక్కలు చేయ కదం తొక్కుతున్నాడు. శివుని ఆదేశానుసారం కైలాసం నుంచి పయనమయ్యాడు వీరభద్రుడు.

"నీవు నిర్దయగా సతిని పొట్టన పెట్టుకున్నావు ! దీని వల్ల నువ్వు సాధించిందేమిటి సుపుత్ర! నీ కుటుంబీకులు నిన్ను అసహ్యించుకుంటున్నారు. నీ ప్రజలు నిన్ను ఛీత్కరించుకుంటున్నారు. నీ తండ్రి నిన్ను ఈసడించుకుంటున్నాడు. ఈ ప్రపంచంలో నువ్వు, నీ దుర్హంకారం మాత్రమే

మిగిలాయి" అని దక్షుడు చేసిన అపరాధములను, వాటి పర్యవసానాలను తెలియజేశాడు బ్రహ్మ.

"నేను ఈ ప్రపంచానికి మంచి చేసాను. వాస్తవంగా నేనే ఈ ప్రపంచాన్ని ఉద్ధరించాను. అది తెలిసిన సమయాన మీరంతా నా వద్దకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతారు" అని తన అహంభావాన్ని మళ్ళీ బ్రహ్మ ముందు ప్రదర్శించాడు దక్షుడు.

"అప్పటికీ నీవింకా సజీవంగా ఉంటే క్షేమంగా ఉండు దక్షా! నిన్ను ఖండఖండాలుగా నరకడానికి, నిన్ను నిర్దాక్షిణ్యంగా అంతమొందించడానికి పరమశివుడు తన అనుయాయుడైన, మహాప్రళయ సమాన భీకర యోధుడైన వీరభద్రుడిని నీ మీదకు ఉసిగొల్పాడు. ఆ వీరభద్రుని కర్కశ రణప్రతాపోత్సాహానికి, అతని శత్రుసంహార దాహార్తికి నీవు బలికాక తప్పదు. నీ మరణం తథ్యం" అని హెచ్చరించి సరస్వతీబ్రహ్మలు సభాస్థలి నుంచి అంతర్ధానమయ్యారు.

ఆత్మాహుతి గావించుకున్న సతి మృతకళేబరం ముందు మోకరిల్లి, గుండెల్లో నుంచి తన్నుకొస్తున్న ఉద్రేకాన్ని దిగమింగుతూ... "భృగు! ఉత్తమోత్తమ బలశాలులైన మన మహాయోధులను వీరభద్రుడిని ఎదుర్కోవడానికి సత్వరమే పంపించండి" అని ఆదేశించాడు.

"నీకేమైనా మతి భ్రమించిందా? వీరభద్రుడు సామాన్యుడు కాదు. సాక్షాత్తు ఉగ్ర రుద్ర స్వరూపుడు. రక్తపానం చేయమని, మాంసాన్ని తనివితీరా భుజించమని వీరభద్రుడిని సృష్టించాడు శివుడు. వీరభద్రుడి భుజబలం ముందు మన సైన్యం ఎందుకూ సరిపోదు. వీరభద్రుడు మన సైన్యాన్ని గడ్డిపోచలా పెకిలించి వేయగల బాహుబలి. పరమశివుడి ఆదేశాన్ని సంపూర్ణంగా నిర్వహించే వరకు శాంతించని మహాసేనాని. అతనిని ఎదురించే యోధులు మన సైన్యంలో ఎవరూ లేరు. కనీసం ఒక్కడు కూడా లేడు" అని కళ్ళల్లో భయాన్ని నింపుకుని వణుకుతున్న స్వరంతో దక్షుడికి వివరించాడు భృగు.

"అలా అయితే నీ మాయా నైపుణ్యంతో మహాయోధుడిని సృష్టించు" అని భృగునకు సూచించాడు దక్షుడు.

"నేను అద్భుతమైన ఇంద్రజాలకుడినే కావచ్చు కానీ ఎన్నటికీ, ఎప్పటికీ ఆ పరమశివుడికి సరితూగలేను. వీరభద్రుడి బారి నుంచి మిమ్మల్ని రక్షించేవారు ఎవ్వరూ లేరు. మీకు కొన్ని ఘడియలు మాత్రమే మిగిలి ఉంది. మిమ్మల్ని మీరు రక్షించుకోండి, మహారాజా!" అని తన అసహాయతను దక్షుడికి తెలిపాడు భృగు మహర్షి.

"శ్రీహరీ! నీవే నా చివరి ఆశాకిరణం. నన్ను రక్షించుము. నీ దివ్యమైన ప్రమేయంతో నన్ను కాపాడుము. నాకిప్పుడు నీ రక్షణ కావాలి" ఆకాశం వైపు వీక్షిస్తూ అసహనంతో శ్రీమహావిష్ణువును వేడుకుంటున్నాడు దక్షుడు.

దక్షుడి దీనభరిత వేడుకోలు ఆలకించి శ్రీహరి శంఖ, చక్ర, గదా, పద్మ వణమాల విభూషితుడై ప్రత్యక్షమయ్యాడు. ప్రాణకాముకుడై శ్రీహరి వద్దకు గబగబా పరిగెత్తుకు వెళ్ళాడు దక్షుడు. "వైకుంఠ వాసా! లక్ష్మీనారాయణ! నీవు నన్ను రక్షిస్తావని ప్రమాణం చేశావు. వీరభద్రుని బారి నుంచి నన్ను ఇప్పుడు కాపాడుము" అని అతిదీనంగా శ్రీహరిని వేడుకున్నాడు దక్షుడు.

"నిస్సందేహంగా దక్షా! నిన్ను రక్షంచడమంటే విశ్వవినాశనానికి శ్రీకారం చుట్టడమే. నీవు శివుడి చరణాలపై పడి శరణు కోరితేనే తప్ప నీ మరణాన్ని ఎవరూ అడ్డుకోలేరు" అని దక్షుడికి సూచించాడు శ్రీమన్నారాయణుడు.

"శివుడి చరణాలను ఆశ్రయించాలా? ఇది ముమ్మాటికి సాధ్యం కాదు లక్ష్మీపతి!" తన దుర్హంకారాన్ని విష్ణువు ముందు ప్రదర్శించాడు దక్షుడు.

"నీ దుర్హంకారం మూలాన ఈ సమస్త విశ్వ విధ్వంసాన్ని నువ్వు చూడక తప్పదు దక్షా! " అని ప్రకటించాడు శేషశయనుడు. "నువ్వు స్థితికారుడివి భగవంతుడా! కేవలం ఒక్కడి దుర్హంకారానికి, దార్ష్టికానికి నీవు విశ్వవినాశనాన్ని చూస్తూ భరిస్తావా? ఇది అసత్యం" అని మరీమరీ వేడుకున్నాడు దక్షుడు.

"నీవు వచించింది ముమ్మాటికీ సత్యమే దక్షా! కేవలం ఒక్క వ్యక్తి కోసం విశ్వవినాశనాన్ని చూస్తూ ఉండలేను. దానికి ప్రత్యామ్నాయంగా ఆ వ్యక్తినే అంతమొందిస్తాను" అని విష్ణువు అంగీకరించాడు. "భళా! అయితే ఈ విశ్వాన్ని శివుడి చెర నుండి విముక్తి చేయండి" దక్షుడు కోరాడు.

"నేను చంపుతానంటోంది నిన్ను దక్షా!" అని జాలిగా నవ్వుతూ బదులిచ్చాడు విష్ణుమూర్తి. "నేను నిన్ను రక్షిస్తానన్న ప్రమాణానికి కట్టుబడి ఉన్నందుకు నీవు నాకు కృతజ్ఞుతుడవై ఉండాలి. లేకపోతే దుష్టశిక్షణ ఏనాడో జరిగి ఉండేది".

"అనంతకరుణాసాగరా ! నా సతిని కాపాడు. దయచేసి నా సతిని కాపాడు" అంటూ తన కన్నీటినీ తుడుచుకుంటూ గద్గగ స్వరంతో విష్ణుమూర్తిని అర్థించింది ప్రసూతి.

"అనవసరంగా ఆయన కాలం వృధా చేయకు" అని ప్రసూతి పై అరిచాడు దక్షుడు.

"ఇది మీకు అనవసరం కావచ్చు. సతి నా పేగు తెంచుకుపుట్టిన బిడ్డ. నా రక్తం పంచుకు జనించిన తనయ. అటువంటి నా కన్నబిడ్డ కళ్ల ముందే కాలి బుడిద అవుతుంటే తల్లి మనసు ఎంత క్షోభిస్తుందో మీకేం తెలుసు" అంటూ దక్షుడు వాచాలాన్ని తిప్పికొట్టింది ప్రసూతి. "శ్రీహరి! అనంతదయామూర్తివి! ఆశ్రితజన పక్షపాతివి! ఆర్తత్రాణ పరాయణుడివి! ఇప్పుడు నీవే నాకు దిక్కు. నీవు మాత్రమే సతిని రక్షించగలవు. ఆమెను పునర్జీవిని చేయుము. ఇప్పుడే" అని దీనంగా వేడుకొంది ప్రసూతి.

"నీ కడుపు ఘోష నేను అర్థం చేసుకున్నాను ప్రసూతి. కానీ ఇందులో నేను చేయదగింది ఏమీ లేదు. ఆదిశక్తి తన స్వశక్తులతో ఆత్మార్పణ గావించుకొంది. అటువంటి ఆమెను పునర్జీవిని చేయడం నావల్ల కాదుగదా ఆ పరమశివుడికి సైతం సాధ్యపడదు" అని సున్నితంగా

బదులిచ్చాడు విష్ణుమూర్తి.

చేయునది ఏమీలేక. చేయగలిగినది కూడా ఏమీ లేక విష్ణుమూర్తి అంతర్థానమయ్యాడు.

వీరభద్రుడు దక్షపుర వీధుల్లో వీరవిహారం చేస్తున్నాడు. అతని భయంకర రూపానికి, అతని రాక్షస ఆహార్యానికి, ఆంగికానికి బెదిరి పురవాసులు ప్రాణభయంతో పారిపోతున్నారు. దక్షుడి రక్తాన్ని త్రాగవలెనన్న కుతూహలం పెరుగుతోంది. ఆ ఒకేఒక్క తలంపు వీరభద్రుడి రక్తాన్ని ఉడికిస్తున్నది. అతడిని ఉరికిస్తున్నది. తన చేతుల్లో దక్షుడి మరణం ఎప్పుడా అని అవురావురమంటున్నాడు వీరభద్రుడు. అతని రణోత్సాహాన్ని ఆపడం ఎవరి తరమూ కావట్లేదు. దక్షుడిని రణభూమిలో అవనిపై పడవేసి ప్రవహించే అతని చిక్కటి, చిక్కటి, ఎర్రటి రుధిరధారలను ప్రతీకారాంత వికట హాసంతో పానం చేయడానికి ఉవిళ్ళూరుతున్నాడు. తన ప్రతీకార దాహం తీర్చుకునే క్రమంలో అతనికి అడ్డు కేవలం శ్రీమహావిష్ణువు. కంటికి కనిపించని సంకెళ్ళు తనని బంధించినట్టు అనుభూతి చెందాడు వీరభద్రుడు. "ఏమిటిది? నా లక్ష్యానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు?" అంటూ విస్మయంగా విష్ణువును చూస్తూ అరిచాడు వీరభద్రుడు.

"వీరభద్రా! నేను తనను కాపాడతానని ప్రమాణం దక్షుడికి చేశాను. దానికి కట్టుబడి ఉన్నాను. కనీసం రక్షించే ప్రయత్నం చేయాలి కదా" అంటూ సమాధానమిచ్చాడు శ్రీమహావిష్ణువు.

"నేను నీతో యుద్ధం చేయాలని ఆకాంక్షిస్తున్నానా? నీవు విశ్వపాలకుడవు పైగా నా స్నేహితుడవు. నేను నీతో యుద్ధమొనర్చలేను" అని చెప్పాడు వీరభద్రుడు.

"నీ ధర్మమార్గానికి అడ్డురావడం ఏమాత్రం నా అభిమతం కాదు. వీరభద్రా! ఈ విశ్వరక్షణార్థం నీవు నీ కర్తవ్యానికి బంధీవైనట్టే నేను దక్షుడికి ఒసగిన వరానికి బందీనై ఉన్నాను. నిన్ను వేడుకునేది ఒక్కటే! మన మధ్య ఉన్న సాన్నిహిత్యం, స్నేహం గురించి చింతించకు. శత్రుసైనికుడితో యుద్ధం చేస్తున్న భావనతో నీ శక్తినంతా ఒడ్డి నాతో యుద్ధం చేయుము. దక్షుడికి ఇచ్చిన మాటను నిలుపుకునే అవకాశాన్ని నాకు కలిగించుము. నీవు తప్పక విజయం సాధిస్తావు. నేను పక్కకు తప్పుకుంటాను. శిష్టరక్షణ-దుష్టశిక్షణ జరిగి తీరుతుంది" అని వీరభద్రుడికి వివరించాడు విష్ణువు.

కైలాసంలో పరమశివుడు స్తంభించిపోయాడు. శ్రీమహావిష్ణువుతో యుద్ధమంటే భరించలేకున్నాడు.

తన కళ్లు మూసుకుని తలవంచాడు వీరభద్రుడు "మీరెందుకిలా చేస్తున్నారు? త్రిమూర్తులు భ్రాతృసమానులు. మీరు ముగ్గురు పరస్పరం మీ శక్తిని గౌరవించుకుంటారు. అంటువంటి విష్ణుమూర్తితో ఉన్న పటిష్ట బంధాన్ని శివుడు ఎలా ఖండిస్తాడు. తన ఒక్కడి ప్రతీకారం నెరవేర్చుకోవాలనే స్వార్థపూరిత వాంఛతో ఆ దక్షుడు కారణాన్ని, గౌరవాన్ని, బాధ్యతను విస్మరించాడు. ఈ రోజు తన శత్రువును చేరుకోడానికి తన కుటుంబాన్ని, ప్రజాశేయస్సును ప్రమాదపుటంచున పెట్టాడు. తన అర్థరహిత అహంభావంతో సహస్రవర్షముల శ్రమను వృధా చేశాడు. త్రిమూర్తుల విశ్వకళ్యాణాభ్యుదయ వాంఛను ఒక్క చేతితో నాశనం చేశాడు . సతి మరణానికి కారణభూతడయ్యాడు" అని విష్ణువుకు వివరించాడు వీరభద్రుడు. దౌష్ట్యాన్ని ఎదుర్కోలేక శక్తిహీనంగా శ్రీహరి తన ముందు నిలబడ్డట్టు వీరభద్రుడికి కళ్ళతో పరికించాడు శివుడు. వైకుంఠవాసుడు, కైలాసవాసుడు ముఖాముఖిగా నిలబడ్డారు. విష్ణువుతో ప్రత్యక్షంగా తలపడడం మనస్కరించక శివుడు భయానికే భయం పుట్టించే భయానక స్వరూపిణి భద్రకాళిని సృష్టించాడు. ఆమె కంటిచూపు తీవ్రత కొండలను సైతం చీల్చివేయగలదు. ధూసరకృష్ణ వర్ణంలో ఉంది ఆమె శరీరం. రక్తవర్ణంలో లలాటాన తిలకం ఉంది. అప్రతిహత ప్రతీకార జ్వాలతో ఆమె ఒంట్లో రక్తం సలసల క్రాగుతోంది.

"భద్రకాళీ! అంతా సర్వనాశనం చేయుము" అన్న శివుడి ఆజ్ఞను పాటింప అక్కడి నుంచి మాయమైంది భద్రకాళి.

ఒక్కసారిగా కంపించిన భూమి దక్షుడిని మోకాళ్లపై పడేసింది. కంపనానికి దిగ్భ్రాంతి చెందుతూ... గజగజ వణుకుతూ... "కశ్యపా! ఏం జరుగుతుందో ఒక్కసారి వీక్షించిరమ్ము. వీరభద్రుడిని శ్రీమహావిష్ణువు వధించాడో లేదో చూసి రమ్ము" అని ఆజ్ఞాపించాడు.

దక్షుడి ఆజ్ఞను పాటింప ఎంతమాత్రమూ సుముఖంగా లేడు కశ్యపుడు. కాలిన సతి శరీరాన్ని చుట్టడానికి వస్త్రాలను సేకరించ వెళ్లారు భృగుచంద్రులు. వారు వచ్చిన వెంటనే సతి శరీరాన్ని దహనం చేయ నిర్ణయించాడు దక్షుడు. సతి మృతకళేబరం ముందు భోరున విలపిస్తున్నది ప్రసూతి. సతి సోదరీమణులు ఆమెను ఓదారుస్తున్నారు. దక్షుడు ఏమీ పట్టనట్టు అసహనంతో తన సింహాసనంలో కూర్చున్నాడు. చక్రధారి యజ్ఞశాలలో పునఃప్రత్యక్షమయ్యాడు. విష్ణువును చూసిన దక్షుడు ఏవో కొత్త ఆశలు చిగురించినట్టుగా గబగబా ఆయన వైపునకు పరుగెత్తుకెళ్లి... "వీరభద్రుడు మరణించాడా?" అని ఆత్రుతగా అడిగాడు.

"లేదు. వీరభద్రుడు మరణించలేదు. నేను అతడిని ఆపడానికి శతవిధాలా ప్రయత్నించాను. కానీ వీరభద్రుడికి భద్రకాళి శక్తులు కూడా తోడవడంతో అతన్ని చంపడం సాధ్యం కాలేదు. నీవు మరికొన్ని ఘడియల్లో అంతమైపోతావు దక్షా! ఇది తథ్యం" అంటూ హెచ్చరించాడు శ్రీహరి. "అదెలా సాధ్యం?" దక్షుడు విస్మయం చెందాడు. "మీరు సర్వశక్తి సంపన్నులు, ఒక సామాన్య యోధుడిని, ఒక సామాన్య మానవుడిని మీరు సంహరించలేకపోయారా? చక్ర ప్రయోగం చేయలేకపోయారా?" సూచించాడు దక్షుడు.

"నీవు నన్ను అత్యంత భక్తితో కొలుస్తావు కాబట్టి సమస్త శక్తుల గురించి నీకు తెలియదు దక్షా! నా ఇచ్ఛానుసారం వదలడానికి ఈ చక్రం ఏమైనా ఆయుధమనుకుంటున్నావా? మూర్ఖా! ఈ చక్రం ఆదిశక్తిలో ఓ భాగం. పరమశివుడికి వీరభద్రడిలా, ఆదిశక్తికి భద్రకాళిలా ఈ చక్రం అప్రతిహత శక్తులు కలబోసిన భౌతిక రూపం. ఇద్దరిలో ఏ ఒక్కరి వద్దకు వెళ్లి ఈ చక్రం స్పృశించినా రెప్పపాటులో సమస్త విశ్వం సర్వనాశనమవుతుంది. పృథ్వీమండలం, నక్షత్రమండలం, ఆకాశంలో ప్రతీఅణువూ ఆవిరై కేవలం పొగ మాత్రమే మిగులుతుంది. నిన్ను రక్షించడానికి నా సర్వశక్తినీ ఒడ్డి విశ్వప్రయత్నం చేశాను. కానీ ధర్మ మార్గాన్ని ఎవరూ నశింపజేయలేరు. నిన్ను నువ్వు కాపాడుకోడానికి నీ ముందు ఒకేఒక్క

మార్గం ఉన్నది. దక్షా! వెళ్ళు ! త్వరితగతిన వెళ్ళి శివుడి చరణాల ముందు నీ శిరమును వంచి మన్నించమని వేడుకొనుము. ఇంతకంటే తరుణోపాయం వేరే లేదు. శివుడి హృదయం కరిగి నిన్ను క్షమించవచ్చును. లేదంటే... భయంకర కృష్ణ వర్ణంతో, ఆకాశమంత శరీర పరిమాణంతో, ముగ్గురు సూర్యులు వెదజల్లే సమాన కాంతితో, అగ్నిలా ఎగుస్తున్న కేశములతో, సహస్ర కరములతో, మెడలో మానవ కపాలహారంతో, అప్రతిహిత ప్రతీకార జ్వాలతో రగులుతున్న శివదండుకు నాయకత్వం వహిస్తూ, త్రిశూలధారియై"శివశివా!" అని నామగర్జన చేస్తూ నిన్ను వధించ మహోత్సాహంగా తరలి వస్తున్నాడు వీరభద్రుడు" అని చెప్పాడు విష్ణుమూర్తి.

సరిగ్గా ఆ క్షణాన చిమ్మని చీకటి కమ్ముకుంటోంది. అతిథులుగా వచ్చిన ఋషులు, యోగులు, పురుష పుంగవులు యాజ్ఞికులు, వారి భార్యలు అందరునూ అమిత విస్మయానికి లోనయ్యారు. ఏం జరుగుతుందో అవగతం కాకున్నది. దుమ్ముధూళి భీతావహంగా ఎగిసిపడుతున్నాయి. ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన స్పష్టంగా గోచరిస్తోంది. "గాలి వీయడం లేదు? గోవుల మంద అటునుంచి వెళ్లడమూ లేదు. మరి ఈ ప్రళయం ఎలా సంభవిస్తుంది. పృథ్వీ మండల వినాశనం జరుగుతోందా ?" అని వారనుకున్నారు.

"ఈ మహాప్రళయానికి మూలకారణం సతి ఆత్మాహుతి. సతి ఆత్మాహుతికి మూలకారణం ఈ దక్షుడు. ఏ పాపం ఎరుగని సతి శరీరాన్ని త్యజించింది. దీనికి బాధ్యుడు దక్షుడు" అని భరించలేని హృదయవేదనతో దక్షుడిని దుయ్యబట్టింది ప్రసూతి.

బ్రహ్మతేజులు, శివతేజుల మధ్య భయంకర యుద్ధం చోటుచేసుకున్నది. బ్రహ్మతేజమనగా బ్రాహ్మణైక శక్తి. భృగుముని "ర్భు" అను దేవానుయాయులను సృష్టించాడు. వీరంతా శివదండును తరిమి తరమికొట్టారు. ఇది మంచితానికి, మదాంధకారానికి మధ్య జరుగుతున్న భయంకర పోరు. మంచితనంతో అనిర్వచనీయంగా వెలుగొందేవారు కొన్ని సమయాల్లో మందాధపూరితులై కాంతి విహీనులు కాక తప్పదు. ఇది పదార్థప్రపంచం యొక్క లక్షణం. ఆధ్యాత్మిక ప్రపంచంలో మంచితనము లేదా శుద్ధసత్త్వము మౌళిక సూత్రమైనా, పదార్థ ప్రపంచంలో ఇది సాధ్యం కాదు. కావున వేర్వేరు పదార్థ జీవాలు లేదా లక్షణాల మధ్య ఉనికి కోసం నిత్యసంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. దక్షుడు కేంద్రంగా భృగుముని, పరమశివుల మధ్య జరుగుతున్న ఈ సంఘర్షణ పదార్థ జీవాలు, లక్షణాల మధ్య జరిగే సంఘర్షణకు ప్రత్యక్ష ఉదాహరణ.

రగులుతున్న అగ్నిలా మండిపోతున్నాడు వీరభద్రుడు. అజ్ఞానానికి, అహంకారానికి నిలువెత్తు నిదర్శనమైన దక్షుడిని మట్టుబెట్టడానికి అమితోత్సాహంగా అడుగులు వేస్తున్నాడు, మహాభీకరంగా వడివడిగా కదులుతున్న వీరభద్రుడు తన స్వేదం నుంచి శత,సహస్ర సంఖ్యలో ఉగ్రరుద్రులను సృష్టిస్తున్నాడు. రుద్రసైన్యాన్ని విస్తరిస్తున్నాడు. "హరహర మహాదేవ శంభోశంకర!" నినాదాలతో పరిసరాలు మార్మోగుతున్నాయి. భయంకరమైన వారి నినాదాలు ఆకాశన్నంటుతున్నాయి. చెట్లను సైతం పెకిలించి వేయగల తీవ్రతతో హోరుగాలి వీస్తోంది. మహాసముద్రాల అడుగున అలజడి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తోంది. కొండలు బీటలు వారుతున్నాయి. భూమి భయంకరంగా కంపిస్తోంది. వర్షుకాభ్రములు ప్రళయ ఘోష కుంభ వృష్టిని కురిపిస్తోంది. సూర్యచంద్ర నక్షత్రాలు కాంతిని కోల్పోతున్నాయి. ఋషి పుంగవుల మంత్రోచ్చారణలు స్తంభించిపోయాయి. దేవాసురులు మూగబోయారు. ఆకాశంలో అంధకారం అలుముకుంటోంది. దశ సహస్ర సింహాల చేత లాగబడుతున్న రథాలపై ఊరేగింపుగా వస్తున్నాడు వీరభద్రుడు. తన సైన్యంలో భూత, ప్రేత, పిశాచి, శాకిని, ఢాకిని, భైరవ, యోగిని, క్షేత్రపాలక వంటి చతుష్షష్టి సమూహాలకు చెందిన యోధులున్నారు. దక్ష సౌధంలో అడుగిడి వారంతా అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. వీరభద్రుడి సైన్యమంతా పలు రకాల, వికృత, కాక, ఘూకర, ఘూర్ఘర, భయంకర, భయానక, భీకరారావాలచే కర్ణద్వయాలు బద్దలయ్యేల విలయ తాండవం ఒనరుస్తున్నారు. వారంతా వడివడిగా, జడిజడిగా, చరచరగా, కొరకొరగా, బిరబిరగా అడ్డొచ్చిన వారిని గిరగిరా పడేస్తూ జరజరా ఈడ్చేస్తూ ఫెళఫెళా విరిచేస్తూ దక్షుడికి చరమగీతం వినిపించడానికి తుకతుక ఊడుకుతూ యముని మహిషపులోహ ఘంటల వలే ఖణేల్ ఖణేల్మంటూ రంకెలు వేస్తూ అనల వేదిక వద్దకు ఆవేశంగా దూసుకొచ్చారు. యజ్ఞ పాత్రలను, సామాగ్రిని గాలిలోకి ఎగరేశారు. దధిక్షీర మధుశర్కరఘృతాది హోమ ద్రవ్యములను, మలయ జాగరు చందన కర్పూర కస్తూరీ కుంకుమాది సుగంధ ద్రవ్యములను నేలపాల్జేసి, యజ్ఞాన్ని భగ్నం చేసి యజ్ఞశాలను నేలమట్టం గావించారు.

యజ్ఞశాల శకలాలను చూసి అమిత కోపోద్రిక్తుడైనాడు దక్షుడు. వీరభద్రుడి వీర విజృంభణను వీక్షించి విస్మయమొందిన దివిజభువిజులు ఒడలు వణుకుతూ చేయునది ఏమీ లేక అసహాయులై... "రుద్రులారా! శరణు శరణు! పాహిమాం పాహిమాం! రక్షమాం రక్షమాం!" అంటూ ప్రాణభీతి కలవారై, భయ విహ్వలులై అతని పాదాల వద్ద మోకరిల్లి శరణు వేడారు.

"నేను దేవుడిని కాదు, భానుడిని కాదు. నేనో నరరూప రాక్షసుడిని. దక్షుడిని సంహరించి అతని రుధిరాన్ని పానం చేయడానికి వచ్చిన వీరభద్రుడిని. నిర్దయుడను. నాకు ఎవరి మీదా ఇసుమంత కనికరం లేదు. దేవతలందరిని ఒకే దగ్గర చూసిన ఆనందమూ లేదు. యజ్ఞాన్ని మంటకరిపించడానికి, దక్షుడిని మట్టికరిపించడానికి వచ్చిన యమకింకరుడను. ఎక్కడ దక్షుడు? ఈ రోజు నేను చేసే మరణమృదంగ ధ్వనులకు దక్షుడి గుండె గతితప్పాల్సిందే. అతడి నేత్రముల వెంట నెత్తుటిధార ప్రవహించాల్సిందే. వందిమాగధ స్తోత్రశవణముచే పూడిపోయిన అతని కర్ణద్వయము మృత్యుఘోషలతో బద్దలవ్వాల్సిందే. శివదూషణ నిరాటంకంగా, నిర్భీతితో చేసిన అతని జిహ్వ నేడు తెగిపడాల్సిందే . అనునిత్యము శివ పరాభవము గావించిన ఆ దక్షుడు, మా తల్లి సతి ఆత్మాహుతికి కారణభూతుడైన ఆ దక్షుడు, ఈ రోజు పంచభూతాలలో ఐక్యం అవ్వాల్సిందే. నాకు ఎవరియందు జాలి, దయ, కరుణ లేవు. దక్షుడిని చంపితే కాని నా ఆవేశం చల్లారదు" అంటూ ఆవేశంగా దేవతలపై శరవృష్టి కురిపించాడు వీరభద్రుడు. బెంబేలెత్తిన దేవతలు చెల్లాచెదురై పోయారు.

భృగు మహర్షిని ఒక్క ఉదుటన నేలకూల్చాడు. ఆయన గడ్డాన్ని పెకిలించాడు వీరభద్రుడు. వీరభద్రుడిని నిలువరించడానికి అనేక అస్త్రశస్త్రాలను సంధించారు దేవతలు. ఇరువైపులా భీకర యుద్ధం చోటుచేసుకున్నది. వీరభద్రుడి ప్రతాపానికి నిలువలేక, అతన్ని ఎదురించలేక

దేవతలు అస్త్రశస్త్రాలను ఉపసంహరించుకొని ప్రాణభయంతో వీరభద్రుని శరణువేడి అక్కడి నుంచి పలాయనం చిత్తగించారు.

దక్షుడి శిరమును ఒక్క వేటుకు ఖండించి యజ్ఞగుండంలోకి విసిరేశాడు. సమస్త దక్షపురం శోకసంద్రంలో మునిగింది. ఏం చేయాలో తోచక అందరూ ప్రాణకాముకులై పరుగెత్తసాగారు. దక్షసౌధం అంతా రక్తకాసారాన్ని తలపిస్తోంది. తెగిపడిన శరీర భాగాలు, మృతకళేబరాలతో మహాభయానకంగా ఉంది ప్రదేశం. అక్కడున్న వారు శివుని ధ్యానించి, వీరభద్రుని శరణుజొచ్చారు.

# 4. కరుణాసాగరుని పర్వము



F11 http://sivkishen.wikia.com/wiki/File:Prasuti_in_tears.jpg

ప్రసూతి చిన్న కూతురు సతీదేవి యోగాగ్నిలో తనువును త్యజించి దగ్ధమైపోతుంది. మరో వైపు శివుడు వీరభద్రుని పంపి యజ్ఞాన్ని ధ్వంసం చేసి ప్రసూతి ఐదోతనాన్ని హతమార్చి తన పంచప్రాణమైన ప్రజాపతి దక్షుని శిరస్సు ఖండించి హోమగుండంలో నిర్దాక్షిణ్యంగా విసిరివేస్తే దగ్ధమైపోయింది. ఆ క్షణాన ప్రసూతి తన శోకం తట్టుకోలేక చేసిన రోదన, ఆక్రందన, ఆవేదన భూన భోంత రాళాలలొ దద్దరిల్లి భూకంపన పునాదులతో కూలిపోయేలా ప్రకంపనలు సృష్టించింది. ఆ నిర్భర నిశీధి అంధకార బంధురమై విక్రుతమై వికటాట్టహాస విశృంఖల నృత్య హేల అతి క్రూర భయంకర మృత్యు క్రీడ తాండవం చేస్తోంది. ప్రసూతి సుమంగళిగా తనువుచాలించి, పేరంటాలుగా వెలసి ప్రజల్ని రక్షించాలని అనుకొంది. కాని వీరభద్రుని ఆ ఒక్క క్షణం తత్తర పాటుతో జరిగిన దుర్భర ఘటనాక్రమం ఘోర భయంకర ప్రళయంలా అతి భీకర కంపనం సృష్టించింది.

ఈ ఘటనలో లక్షల సంఖ్యలో మృతి చెందారు. లక్షల సంఖ్యకి పైగా గాయపడ్డారు. లక్షల సంఖ్యలో ప్రజలు ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. దీంతో యజ్ఞశాల మైదానంలో తీవ్ర తొక్కిసలాట జరిగింది. రెప్పపాటు కాలంలో అంతా తలకిందులైంది. తొక్కిసలాట సమయంలో మైదానానికి ఒక్క ద్వారమే తెరిచివుంది. లక్షల సంఖ్యలో జనం బయటకు వెళ్లేందుకు ఒకేదారి వుండడంతో ప్రమాద తీవ్రత పెరిగింది.

మృతుల్లో ఎక్కువమంది మునులు, పసిపిల్లలు, మహిళలేవున్నారు. ఈ ఘటన అనేకమంది తల్లులకు తీరని శోకం మిగిల్చింది. ఎందరో చిన్నారులు అమ్మానాన్నలకు దూరమయ్యారు. బిడ్డలను పోగొట్టుకున్న తల్లులు, గుండెలు పగిలేలా రోదిస్తున్నారు.

ప్రజలు మరణించారు అన్న శోకంతో అలసిసొలసిన ప్రసూతి రోదన కొండ అంచుల నుండి జాలువారే జలపాతాలను మరపింపజేస్తుంది. ఏం జరిగిందో తెలియదు. అచేతనావస్థలో అంతు తెలియని అయోమయం.

ధైర్యాన్ని పుంజుకొని ప్రసూతి పలికే.., "ఓ వీరభద్రా! ఇక చాలించు నీ దహన కాండ. కోపాగ్నిలో నీ చిత్తంబులో లేశముంబు కరుణాసంగము లేక నా పతి శిరము ఖండించి హతమర్చితివి. మహిళలు, ఋషులు, మునులు, పండితులు, విప్రులు, బాలలను సహితం

మృత్యుపాలు చేసితివి. ఇది బాడియే? బ్రాహ్మణ శిష్యసుతులను ఖండింప తగునా? శిశుమారణం, మాసురకృత్యంబు ధర్మ మగునే? బ్రాహ్మణహింస అతిపాపమనరే! ఇది ధర్మమా? భిన్నపాపలు ప్రౌఢక్రియాహీనులన్ నిద్రాసక్తుల సంహరింప నకటా... నీ చేతులెట్లాడెనో? అకటా! పుత్ర్ర శోక జనితా దైన్యము నొందుచు నెంత విలపించేనో? ప్రాణవియుక్తుడైన నా పతి శరీరము ఖండించ వలదు. అతిపాపమగును. ఆపు ఈ విధ్వంసము ఇంతటితో... నేను దక్షప్రజాపతి సామ్రాజ్ఞిని, ఆది శక్తి సతి దేవి తల్లిని, దేవహూతి మరియు కర్దమ మునిల పుత్రికను. నా పతి ఒక సాధారణ వ్యక్తి కాదు. అతను జనాభా అబివృద్ది చేసిన ఒక మహనీయుడు. అతని కుమార్తెలను అత్యంత జ్ఞానులుగా తీర్చిదిద్దిన ఒక గొప్ప వ్యక్తి! మహా సాధ్వి కోపించిన భూకంపమగును. అందు నీ దగ్ధం తథ్యం! ధర్మ దృష్టి యథాస్థితి జూడుము వీరభద్రా!" అని ధర్మ్యంబును, సకరుణంబును, నిర్వ్యాళీకంబును, సమంజసమును, శ్లాఘ్యంబునుంగా ప్రసూతి పలకిన పలుకులకు సంతసిల్లిన వీరభద్రుడు యజ్ఞశాల నుండి నిష్క్రమించెను.

పాపం ఆమెకు ఒక వైపు గర్భ శోక భారం, మరో వైపు దక్షప్రజాపతి మృతు కళేభరము బాధా భరిత శోకంతో అలసిసొలసి ఆ ఒక్క క్షణంతత్తర పాటున జరిగిన దుర్భర ఘటనాక్రమంఘోర భయంకర ప్రళయంలా అతి భీకర కంపనంతో భర్త మృతకళేబర మొండెము పై ప్రసూతి తన తలపెట్టి రోదిస్తోంది. ఇంకొక వైపు లక్షల సంఖ్యలో ప్రజలు మరణించారు అన్న బాధ. వీటన్నిటినీ తట్టుకోలేకపోతోంది.

వీరభద్రుని వీర తాండవం బీభత్సం సృష్టించింది. భూ అడుగు భాగం నుంచి వస్తున్న పొగతో కూడిన విస్ఫోటన అగ్ని జ్వాలా సదృశమైన ప్రవాహాలు బయటకు వెదజల్లటంతో అకస్మాత్తుగా విడుదలైన శక్తి వలన ఉద్భవించిన భూకంప ప్రభావానికి ఎన్నో మంచుచరియలు విరిగిపడ్డాయి. కనురెప్పపాటులో మహాజలప్రళయం విధ్వంసం సృష్టించింది. ప్రకృతి కన్నెర్ర చేసింది. ప్రకృతి ప్రకోపించింది. ప్రకృతి వాతావరణంలోని సమతుల్యత దెబ్బతిని విలయతాండవం చేస్తోంది. దక్ష ప్రజాపతి రాజభవనము మరియు కోటతోపాటు పలు ఆలయాలు, చారిత్రక కట్టడాలు, ఎన్నోభవనాలు, ఇళ్ళు కూలిపోయాయి. చెట్లు కూలిపోయాయి, రాజ మార్గాలు బీటిల్లాయి. రాజధాని కకావికలమైంది వేలాది మృత కళేబరాలను నింపుకుంది. రాజ్యమంతా శ్మశాన వాటికగా మారింది. కూలిన భవన శిథిలాల కింద నలిగి వేలాది మంది మరణించారు. తీసినా కొద్ది శిథిలాల నుంచి పెద్ద సంఖ్యలో శవాలు బయటపడుతున్నాయి. ఇంకా వందలాది మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం హాహాకారాలు చేస్తున్నారు. రాజ్యప్రాంతంలోని వైద్యశాలలన్నీ క్షతగాత్రులతో నిండిపోయాయి. బీభత్సంతో భీతిల్లిపోయిన ప్రజలు చెట్టుకొకరు పుట్టకొకరుగా అయ్యారు. హతులయిన వారిని వెతుక్కుంటూ వారి వారి బంధుగణాలు అంతులేని ఆక్రోశంతో అక్కడకు చేరుకున్నాయి.

సుమారు ఎనభై ఎనిమిది వేలమంది మునిగణమంతా ఒకర్నొకరు ఓదార్చుకున్నారు. కానీ, వారందరూ ప్రసూతి దుఃఖానికి తట్టుకోలేక ఏకమై బ్రహ్మ చెంతచేరి ఆమెకేదైనా దారి చూపించమన్నారు. విధాత ఋషిగణంతో విష్ణువు కు స్తోత్రావళులర్పించి ప్రసూతి దుఃఖానికి దారి చూపించమన్నారు. వైకుంఠుడు బాగా యోచించిన మీదట చిరునవ్వుతో, "మునివరేణ్యులారా! ఇదంతా శివ సంకల్పానుసారం జరుగుతున్నదే! రుద్రుని దయకోసం ప్రార్థించండి. శివుడు కరుణామయుడు. శివుడు వైద్యులకే వైద్యుడు. శివుడు కేవలము రుద్రస్వరూపుడే కాడు, సకల శుభస్వరూపుడైన పరమశివుడు అవసరమైనప్పుడు సాకారరూపంలో ప్రత్యక్షమై భక్తులను కరుణిస్తూంటాడు. "శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే! శివస్య హృదయం విష్ణుర్ విష్ణోశ్చ హృదయం శివ !" పరమేశ్వరునికి మహన్యాసంతో కూడిన అభిషేకమంటే చాలా ప్రీతి. "జలాభిషేకం" అంటేనే శివునకు ప్రీతికరం. అందులోనూ "గంగాజలాభిషేకం" అంటే మహా యిష్టం. ఎందుకంటే నా పాదజలమైన గంగ అంటే శివునకు ఆనందకరం. అందుకే శివుడు, గంగను తన శిరసున ధరించి గౌరవించాడు. నిర్మలమైన నీటితో అభిషేకమంటే మహా యిష్టం. ఎందుకంటే "జలధార శివ: ప్రియ: లింగం సాక్షాత్తుగా మహేశ్వరుడు. దానిపట్ల జగత్తంతయు లయ మగుటచే 'లింగ' మని పేరు వచ్చింది. సకల చరాచర సృష్టి ఈ 'శివ' లింగాకారంలోనే దాగుంది. భక్తిని, ముక్తిని ఇచ్చే శంభుడు "పిప్లాద" లింగంలో ప్రతిష్ఠితుడై ఉన్నాడు. "శివా"అని ఆర్తిగా పిలిస్తే, చెంతనుండే ఆశ్రిత వత్సలుడాయన. దేహం నుండి జీవం పోయి, పరలోకానికి పయనమయ్యేవేళ, ఆ పార్థివదేహం వెంట కన్నీళ్ళతో భార్య గుమ్మం వరకే వస్తుంది. బిడ్డలు, బంధువులు మరుభూమి వరకూ వస్తారు. ఆ తర్వాత, వెంట ఎవరూ రారు. కపాలమోక్షం కాగానే, అందరూ ఋణం తీరిపోయిందని వెళ్ళిపోతారు. దిక్కులేక అనాథకాష్టంలా కాలుతున్న ఆ కాష్టం దగ్గర "నీకు నేనున్నారురా దిక్కు" అంటూ త్రిశూలపాణియై తోడుగా నిలబడే దేవదేవుడు "శివుడు" ఒక్కడే. పంచభూతాత్మకమైన పార్థివదేహం చితాభస్మంగా మారేవరకూ సాక్షిభూతుడుగా నిలబడే భూతగణాధిపతి ఆ పరమేశ్వరుడు ఒక్కడే.. దధీచి మహర్షి అధ్వర్యములో పిప్లాద లింగ ప్రతిష్ట చేసి ఇంద్రియనిగ్రహంతో శక్తివంచన లేకుండా "ఓం నమశ్శివాయ" అను ఓంకార సహిత పంచాక్షరీ మంత్రముతో "శివాభిషేకం" చేస్తే ఫలితం కలుగుతుంది. దధీచి మహర్షి పరమ శివభక్తుడు. అతడు బ్రహ్మచర్య నిష్టతో సకల వేదశాస్త్రములను, యోగవిద్యను చదివి జ్ఞానియై ప్రసిద్ధిగాంచిన ఋషి. అతనికి శివకటాక్షము ఉన్నది. మహేశ్వరుడు సనాతనుడు, నిరంజనుడు, అరూపుడు, ఆది మధ్యాంత రహితుడు. సర్వ భూత స్వరూపుడు. సంకల్పించినదే తడవుగా, తేజో పుంజ మనదగిన ఓ గొప్ప కాంతితో నీల లోహిత వర్ణుడై, కరుణతో ప్రసూతి దుఃఖానికి దారి చూపించుతాడు." అని అత్యంత ఉత్తమైన సులభమార్గము చూపించాడు.

అక్కడ నుండే ఋషిగణంతో మునిగణమంతా దధీచి మహర్షి ఆశ్రమము చేరి జరిగినదంతా వివరించారు. దధీచి మహర్షి శివనామాష్టకంతో శివుని ప్రార్థించి "పిప్లాద" లింగ ప్రతిష్ట మరియు శివాభిషేకానికి నందిస్వరుడు, నంది గణాన్ని, విశ్వకర్మ, మయాసురుడు, సరస్వతి దేవితో బ్రహ్మ, మహాలక్ష్మి దేవితో శ్రీమహావిష్ణు, అత్యంత ప్రముఖ ముని కర్దమ. మహాపతివ్రత దేవహూతి అతని అర్ధాంగి దేవహూతి మరియు వారి తొమ్మిది పుత్రికలు వారి భర్తలను మరియు అష్ట దిక్పాలకులు ఇంద్రుడు, అగ్ని, యముడు, నిర్పతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశానుడుని బహు ఆప్యాయముతో ఆహ్వానించాడు.

దేవహూతి ప్రసూతి అక్క.. ప్రసూతిని ఓదార్చటానికి ముందుగా కర్దమ ముని తన సతీమణి దేవహూతి విచ్చేసారు. సహోదరి ప్రసూతిని ఒడిలోకి చంటి బిడ్డను ఎత్తుకున్నట్లుగా తీసుకొని కౌగిలించుకొని ఆప్యాయతతో గుండెకు హత్తుకొంది.

"బ్రహ్మావర్త" చక్రవర్తి స్వయంభువ మను బ్రహ్మ కుమారుడు ఏడు సముద్రాలు భూమి పై న్యాయానికి, నియమాలకు మారుపేరు . అతని రాజధాని బర్హిష్మతి, అతని పట్టమహిషి మహారాణి సతరూప. వారికి అకుటి, దేవహూతి మరియు ప్రసూతి అను ముగ్గురు కుమార్తెలు మరియు ఇద్దరు పుత్రులు. వారు ప్రియవ్రత మరియు ఉత్థానపదా. వీరు ఏడు దీవులతో కూడి భూమండలం ధర్మబద్దముగా పాలించిన చాలా శక్తివంతమైన గొప్ప చక్రవర్తులు. వారి కుమారులు మరియు మనవళ్లు ఆ కాలంలో మూడు ప్రపంచాల్కి విస్తరించారు.

చక్రవర్తి స్వయంభువ మను ఒక పావన రాజు. తన జీవన కాలంలో శారీరక అత్యల్ప భోగభాగ్యాలకు లోనుకాకుండా భగవంతుని సేవలోనే అమిత ఆనందము చెందేవాడు. సంగీతకారులు మరియు వారి భార్యలు చక్రవర్తి యొక్క స్వచ్ఛమైన పరపతి గురించి బృందగానం పాడడముతో ప్రతి రోజు ఉదయం ప్రారంభము జరిగేది.

మను చక్రవర్తి మరియు మహారాణి సతరూప యొక్క ప్రధమ కుమార్తె అకుటి ప్రజాపతి రుచి భార్య. వారికి పుట్టిన ఇద్దరు పిల్లలలో కుమారుడు యజ్ఞ ఇంద్ర, నేరుగా భగవంతుని అవతారం. కుమార్తె అదృష్ట దేవత, సాక్షాత్ లక్ష్మి దేవి అవతారం.

వారి రెండవ కుమార్తె దేవహూతి కర్దమ ముని భార్య. వారి మొదటి కుమార్తె కళా. ఆమె భర్త అత్యంత ప్రముఖ సప్త ఋషి మరియు బ్రహ్మ దేవుని మానస కుమారుడు ఐన మహర్షి మరీచి. వారి కుమార్తె పూర్ణిమ. ఆమెకు ముగ్గురు పిల్లలు, వారు విరాజ, విశ్వగా, మరియు దేవకుల్య. ఈ దేవకుల్య స్వర్గపు గ్రహాల యొక్క గంగా రూపాంతరం పొందినది. కశ్యపుడు, 'మరీచ' మహర్షి పుత్రుడు. కశ్యప వంశ మూలపురుషుడు. అతనికి ఇరవైఒక్క మంది భార్యలు దక్షుని కుమార్తెలు దితి, అదితి, వినత, కద్రువ, సురస, అరిష్ట, ఇల, ధనువు, సురభి, చేల, తామ్ర,వశ, ముని మరియు ఆదిత్యులు మరియు ముని వలన కశ్యపునికి 32 అప్సరసలు జన్మించారు. వారు రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘృతాచి, సహజన్య, నిమ్లోచ, వామన, మండోదరి, సుభోగ, విశ్వాచి, విపులానన, భద్రాంగి, చిత్రసేన, ప్రమోచన, ప్రమ్లోద, మనోహరి, మనోమోహిని, రామ, చిత్రమధ్య, శుభానన, సుకేశి, నీలకుంతల, మన్మదోద్దీపిని, అలంబుష, మిశ్రకేశి, ముంజికస్థల, క్రతుస్థల, వలాంగి, పరావతి, మహారూప,మరియు శశిరేఖ. వీరు స్వర్గంలో దేవతలను నాట్యగానాలతో అలరించేందుకు నియనించబడినవారు. ద్వాదశ ఆదిత్యులను, హిరణ్యాక్ష, హిరణ్యకశ్యపులను, నాగులను, గరుత్మంతుని, గంధర్వులను, దేవతలను, దైత్యులను, రాక్షసులను, అప్సరసలకు తండ్రిగా జన్మనిచ్చి సృష్టి ధర్మాలను నిర్వర్తించాడు కశ్యపుడు. కశ్యప మునికి పుత్రునిగా, మహావిష్ణువు 'వామన మూర్తిగా' జన్మించాడు . కశ్యపుని పేరు మీద 'వాస్తు శిల్ప శాస్త్ర' రీతులు ఉన్నాయి.

దేవహూతి కర్దమ ముని రెండవ కుమార్తె అనసూయ. ఆమె భర్త అత్రి మహర్షి బ్రహ్మ మానస పుత్రుడు సృష్టి నిర్మాణంలో బ్రహ్మకు సహాయ పడినవాడు అత్రి మహర్షి. త్రిమూర్తులను పసిపాపలుగా చేసిన మహాపతివ్రత సతి అనసూయ. వారు మూడు చాలా ప్రసిద్ధ కుమారులకు జన్మనిచ్చారు. వీరు సోమ, బ్రహ్మ స్వరూపుడు, దత్తాత్రేయ విష్ణు స్వరూపుడు, దూర్వాసుడు శివ స్వరూపుడు.

దేవహూతి మరియు కర్దమ మునిల మూడవ కుమార్తె శ్రద్ధ ఆమె భర్త మహర్షి అంగీరసు. అంగీరసుడు బ్రహ్మ మానస పుత్రుడు. అగ్నికి బదులుగా అతని కార్యం నిర్వహించినవాడు అంగీరసుడు. తన తపఃశక్తితో బ్రహ్మకు సృష్టి నిర్మాణంలో సహాయం చేసినవాడు అంగీరస మహర్షి. వారికి సినివాలి, కుహూ, రక మరియు అనుమతి అనే నలుగురు కుమార్తెలు. వారికి ఇద్దరు కుమారులు. వారిలో ఒకరు ఊతథ్య పండితుడు మరియు దేవగురు బృహస్పతి. అంగీరస స్మృతి ధర్మశాస్త్ర గ్రంథంగా లోక ప్రసిద్ధం . ఈయన ప్రస్తావన వేదాలలోను, ఉపనిషత్తులలోను కనిపిస్తుంది.

దేవహూతి మరియు కర్దమ మునిల నాలుగో కుమార్తె హవిర్భువు ఆమె భర్త మహర్షి పులస్త్యుడు. అతను కాలము. సమయం, అగ్ని, సూర్యుడు, మొదలైనవి గుణాలతో, విష్ణు, శివ అనేక సూక్తములు రచించిన బ్రహ్మర్షి. వారికి ఇద్దరు కుమారులు. ప్రధమ కుమారుడు అగస్త్యుడు, లోకహితం కోసం సముద్ర జలాన్ని 'ఔపోసన' పట్టి, వింధ్య పర్వత గర్వమనచిన వాడు అగస్త్యుడు. ప్రసిద్దిగాంచిన 'ఆదిత్య హృదయం' ఉపదేశించినవాడు అగస్త్యుడు. ప్రసిద్ద 'సిద్దవైద్యానికి' మూలపురుషుడు ఈయనే. అదేకాక శక్తి తంత్రాన్ని, శక్తి సంహిత, అగస్త్య సంహిత గ్రంథాలలో విద్యుత్ శక్తి తయారు చేసేవిధానం గురించి అగస్త్యుడు వివరించాడు. రెండోవ కుమారుడు విశ్రవ చాలా గొప్ప మరియు పావన కుమారుడు. విశ్రవకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య ఇదావిడ. వారికి యక్షుల అధిపతి కువేర జన్మించాడు. రెండో భార్య కేశినికి ముగ్గురు కుమారులు జన్మించారు వారు రావణుడు, కుంభకర్ణుడు మరియు విభీషణ.

దేవహూతి మరియు కర్దమ మునిల ఐదవ కుమార్తె గతి పులహ భార్య. వారికి కర్మశ్రేష్ట, వరియ్ మరియు సాహిష్ను' అనే ముగ్గురు కుమారులు, వారు గొప్ప ఋషులు. బ్రహ్మర్షి పులహ ఋగ్వేదం పదవ మండల లో నసదియ సూక్త రూపకర్త. అతను సమయం, అగ్ని, సూర్యుడు, మొదలైనవి గుణాలతో విష్ణు, శివ తీర్చి దిద్దిన బ్రహ్మర్షి.

ఆరవ కుమార్తె క్రియ. తన భర్త క్రతువు, వీరికి అరవై వేల ఋషుల సంతానము. ఏడో కుమార్తె ఖ్యాతి ఆమె భర్త మహర్షి భృగువు, బ్రహ్మ హృదయం నుండి జన్మించినవాడు భృగువు. నవబ్రహ్మలలో ఒకడు, భృగువంశ మూలపురుషుడు భృగువు. యాగఫల హర్హత కోసం త్రిమూర్తులనే పరీక్షించిన తపస్సంపన్నుడు. భృగు మహర్షి 'జ్యోతిష్య శాస్త్ర సారాన్ని' రచించాడు. వారి కుమారుడు గురు శుక్రాచార్య. ప్రియవ్రత మహారాజు కుమార్తె ఉర్జస్వతి భర్త. కవి 'ఉసన' గా పిలవబడతాడు. నవగ్రహాలలో "స్పష్టమైన, స్వచ్ఛమైన" లేదా "ప్రకాశంచే" శుక్ర గ్రహధిపతి. పరమ శివ అనుగ్రహంతో "మృత సంజీవనిమంత్రం" అంటే చనిపోయిన మరియు గాయపడిన వారిని తిరిగి పునరుద్ధరించబడే శక్తి పొందిన

గొప్ప శివతపస్వి. దైత్య, అసురులు గురువు.

దేవహూతి మరియు కర్దమ మునిల ఎనిమిదవ కుమార్తె శాంతి మహర్షి అధర్వణముని భార్య. దధీచి మహర్షి వీరి పుత్రుడు. దధీచి బ్రహ్మజ్ఞాని, మహాతపస్వి, శక్తి సంపన్నుడు. ఆయన ఆశ్రమం శత్రువులను కూడా సఖ్యపరచు శాంతి వనము.

దేవహూతి మరియు కర్దమ మునిల తొమ్మిదవ కుమార్తె మహా సాధ్వి అరుంధతి తన భర్త మహర్షి వశిష్ఠుడు, ఇతడు బ్రహ్మ మానస పుత్రుడు. ఇక్ష్వాకుల కుల గురువు. ఇతను రామునికి 'యోగ వాశిష్టము' బోధించాడు. ఇది చాలా ప్రసిద్ధి గాంచింది. వశిష్ఠ స్మృతి, మనుస్మృతి అంతగొప్పది. క్షత్రియుడైన విశ్వామిత్రుడు బ్రహ్మర్షిగా మారటానికి కారణమైనవాడు వశిష్టుడు. నవ బ్రహ్మలలో ఒకడు, బ్రహ్మ తేజో సంపన్నుడు ఆరధ్యనీయుడు వశిష్టుడు.

విశ్వామిత్రుడు తొలిగా క్షత్రియుడు. వశిష్టునితో తలపడి మహా తపస్సుతో బ్రహ్మర్షిగా ఎదిగాడు. ఎన్ని ఓటములు ఎదురైనా వాటినే విజయాలుగా మార్చుకొని సప్తర్షులలో ఒకనిగా నిలిచాడు విశ్వామిత్రుడు . హరిశ్చంద్రుని సత్యసంధునిగా లోకానికి చాటిన వాడు, శ్రీరామునికి శస్త్ర విద్యలను నేర్పించి దుష్ట శిక్షణకు సహాయపడిన వాడు విశ్వామిత్రుడు. ధర్మానికి 'గాయత్రి' మంత్రమును ప్రసాదించిన వాడు, సృష్టికి ప్రతిసృష్టిని చేసినవాడు.

మను చక్రవర్తి మరియు మహారాణి సతరుప యొక్క మూడవ కుమార్తె ప్రసూతి బ్రహ్మ కుమారుడు దక్షప్రజాపతి భార్య. వారి కుమార్తెలు శ్రద్ధ, లక్ష్మి, ధృతి, తుష్టి, పుష్టి, మేధ, క్రియ, బుద్ధి, లజ్జ, వపువు, శాంతి, సిద్ధి, కీర్తి ధర్ముడి భార్యలు. వారి 27 కుమార్తెలు అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి చంద్రుని భార్యలు "బ్రహ్మావర్త" లోని భూభాగమైన భారతదేశం జ్ఞానంతో వెలుగొంది. సకల శాస్త్రాలు, విజ్ఞాన సర్వస్వం ఇక్కడే ఉద్భవించింది. అంటే దానికి ఈ చక్రవర్తుల నిరంతర ఋషి పరంపర కృషి. జ్ఞానాన్ని అందించే పరంపర ఋషి పరంపర. ఋషి అనగా 'ఋతము' వైపు పయనించేవాడు అని అర్థం. ఋతము అంటే పరమ సత్యమైన దానిని తెలియజేయు విజ్ఞానం. తపస్సు చేత అట్టి విజ్ఞానాన్ని పొంది, ఆ విజ్ఞానాన్ని వేదం మొదలు కాగల శాస్త్రాలలో నిక్షిప్తం చేసి ఆందించిన వారు ఋషులు. ఈ ఋషి పరంపరలో ముఖ్యులు అగ్రగణ్యులు సప్తర్షులు, వీరు నక్షత్ర మండలంలో దర్శనమిస్తారు. వీరందరూ ధర్మానికి రక్షణగా నిలిచి, సకల మానవాళికి ఆదర్శనీయులు.

వీరభద్రుడుని ఆగ్రహించి మానవాళిపై యుద్ధం ప్రకటిస్తే, ఆ విధ్వంసదెబ్బకు తట్టుకోలేక వివిధరీతులుగా విలపించుచున్న ప్రసూతిని ఓదార్చటానికి శత విధాలుగా ప్రయతిస్తున్న వారిని దధీచి మహర్షి చూచి, దక్షప్రజాపతి మృత కళేబరము దర్శించి, విషాదాన్ని తట్టుకోలేక అవాక్కై, అక్కడే నిలిచిపోయి ఒక క్షణం ఆలోచించి సతీ దేవి పూజా మందిరంలో అడుగు పెట్టాడు. ద్వారం వద్ద శివుడు నంది అవతారంలో పశువులకు రక్షకుడుగా నాలుగు చేతులలో. రెండు చేతులు కలిపి ఉన్నా మరో రెండు చేతుల్లో గొడ్డలి మరియు జింక పట్టుకొని ఉన్నాడు. ఆ మందిరం సుగంధభరితంగా ఉన్నది. దధీచి మహర్షి పై పారిజాత పుష్ప వర్షం కురిసింది. ఎటుచూచిన సతీ దేవి చిరునవ్వుతో కనిపిస్తోంది. అప్పుడు నంది అవతారంలో శివుడు ఇలాగన్నాడు," దధీచి! ఈ విశ్వంలో పదకొండు మంది ఏకాదశ రుద్రులు ఉన్నారు. వారు: మహాదేవ, శివ, మహారుద్ర, శంకర, నీలలోహిత, ఈశానరుద్ర, విజయరుద్ర, భీమరుద్ర, దేవదేవ, భావోద్భవ, ఆదిత్యాత్మక శ్రీరుద్ర. ఈ ఏకాదశ రుద్రుల యొక్క పదకొండు మంది భార్యలు ఏకాదశ రుద్రాణులు వీరు, ధీ దేవి, ధ్రిత్తి దేవి, ఊర్ధ్వ దేవి, ఉమా దేవి, శశి దేవి, సర్పి దేవి, ఐలా దేవి, అంబికా దేవి, ఐరావతి దేవి, సుధా దేవి మరియు దీక్షా దేవి వరుసగా. మరీచి, భరద్వాజుడు, అంగీరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, వామదేవుడు మరి నీవు అతి భక్తి తో నా పూజలు చేస్తున్నారు. నీ భక్తికి సంతోషించి నీ ఇంట నేను పిప్లాదుడుగా జన్మించాను. అయితే నా జన్మకి ముందే నీవు ఇంటిని వదిలి వెళ్ళిపోయితివి. పిప్లాదుడుగా నేను పెరిగిన తర్వాత నీవు ఇల్లు వదిలి వెళ్ళటానికి కారణం శనీశ్వరుడి చెడు చూపు ప్రభావం అని తెలుసుకొన్నాను. కోపం వల్ల వివేకాన్ని కోల్పోతారు. అవివేకం వల్ల మతిభ్రమ కలుగుతుంది. అవివేకం వల్ల బుద్ధి పనిచేయదు. బుద్ధి నశిస్తే సంసారకూపంలో పడిపోతారు. కోపమనేది తనకు లొంగిన వ్యక్తితో ఎంత పాపకర్మనైనా చేయిస్తుంది. కోపము వల్లే ఎంతోమంది నశించినారు. కాబట్టి కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. అందువలన శనీశ్వరుడుని నవగ్రహాలలో ఒక గ్రహంగా శనిగ్రహ ఖగోళ నివాసం నుండే చూడాలని శపించాను. ఆ తర్వాత అతని పరిస్థితిపై జాలిపడి క్షమించాను. అయితే 16 సంవత్సరాల లోపు వారి మీద ఎప్పటికీ ప్రభావం చూపకుడదని చెప్పాను. అందువల్ల నన్ను పిప్లాదుడు రూపంలో పూజిస్తూ శనీశ్వర దోషాన్ని వదిలించుకుంటారు. నీవు కూడా ఈ శిలా లింగానికి ప్రధమంగా పిప్లాద రూపంలో పూజించి ప్రసూతి శనీశ్వర దోషాన్ని వదిలించు" అని అంతర్ధానమయ్యాడు ఆ పరమ శివుడు.

"పిప్లాద" లింగ ప్రతిష్ట మరియు శివాభిషేకానికై వచ్చిన నందిస్వరుడుని విశ్వకర్మ, మాయాసురుడు, నంది గణాన్ని బహు ఆప్యాయముతో దధీచి మహర్షి ఆహ్వానించాడు, నంది గణము మరి వేల మంది ఋషిగణం, కిన్నరులు, కింపురుషులు, గంధర్వులు, యక్షులు, విద్యాధరులు, విశ్వకర్మ, మాయాసురుల సూచనలమేర శ్రద్ధతో దక్షప్రజాపతి విధ్వంసం యజ్ఞశాల పునరిద్దాన్ని చిణి, చిణిచిణీ, శంఖమువేణు, వీణ, తాళము, ఘంట భేరి, మృదంగము, మేఘనాదము, మంగళ వాద్యములతో "జై హరిహర మహాదేవ శంభో శంకర... ఓం నమశ్శివాయ" అనే మంత్రాన్ని పఠిస్తూ విధ్వంసం యజ్ఞశాల పునరుద్దరణ ప్రారంభించారు. విచ్ఛిన్నం అయిన అవశేషాలు, రాగి, కంచు, ఇనుప శిధిలాల, రాళ్లు, చింపిపేలికలు. మృత కళేభరాలు ఎముకలు. బూడిద, పెంకులను తొలిగిస్తున్నారు. యజ్ఞస్థలం మొత్తం పరిసశుభ్రం చేసి గోమూత్రము, (ఆవు పంచితము) చల్లి, గోమయము (ఆవు పేడ) తో అలికి ముగ్గులు వేసి, మామిడి తోరణాల అలంకరణలతో శివాభిషేకానికి అనుగుణంగా తయారు

చేస్తున్నారు ఇదే విధంగా మొత్తం సామ్రాజ్యంలో పరిశుభ్రమఘ  చేసి శివాభిషేకానికి అనుగుణంగా తయారు చేస్తున్నారు.

యాగానికి కావలసిన బిల్వార్చనకై బిల్వ పత్రములు, యాగానికి కావలసిన అష్టద్రవ్యములు రావి, మేడి, జువ్వి, మర్రి సమిదలు, నువ్వులు, ఆవాలు, పాయసము, నెయ్యి మరియు పంచామృతములకై  ద్వాదశ పుష్కర తీర్థ పవిత్ర నదులైన సరస్వతి, గంగా, యమునా, బ్రహ్మపుత్రా, గోదావరి, కృష్ణ, కావేరి నర్మదా, గౌతమీ,. తామరపర్ణీ. సింధూ, తుంగభద్ర తపతీ, సరయూ నదీ జలములు మరియు ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి,  తేనె మరియు దశదూపాంగములకై వట్టివేళ్ళు, మంచి గంధము. గుగ్గిలము, మహిసాక్షి, కర్పూరము, అగరు, కచ్చూరము, తుంగముస్తెలు, సాంబ్రాణి, ఆవునెయ్యి మరియు త్రయోదశ మనో దోషములు అయిన  కామము. క్రోదము. లోభము. మోహము,మధము. మాత్సర్యము. రోగము, ద్వేషము,ఈర్ష్య. అసూయ, దర్పము, దంబము, అహంకార దోషముల నిర్మూలనకై దశదానములు అయిన గోదానము, భూదానము, తిలదానము సువర్ణదానము. వస్త్రదానము. ధాన్యదానము. నేతిదానము. బెల్లందానము... వెండి మరియు ఉ ప్పుదానాలకై సిద్ధము చేయబడింది.

విశ్వకర్మ, మాయాసురులు, వీరభద్రుని వీర తాండవంతో బీభత్సమయంగా తయారైన యజ్ఞశాలను ఎంతో కళాత్మాకంగా తీర్చిదిద్దారు. తెలుపు వర్ణంలో మెరిసిపోయే ఆ యజ్ఞశాల ఇలపై స్వర్గాన్ని తలపించేలా ఉంది. సతి దేవి శివుని విగ్రహాలు రకరకాల భంగిమల్లో బంగారంతో తీర్చిదిద్దారు. చిరు నవ్వుల మల్లెలను వాకిలిలో పరిచి నడిచే దారులలో గులాబి రేకులు పరచి రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘృతాచి, సహజన్య, నిమ్లోచ, వామన, మండోదరి, సుభోగ, విశ్వాచి, విపులానన, భద్రాంగి, చిత్రసేన, ప్రమోచన, ప్రమ్లోద, మనోహరి,  మనోమోహిని, రామ, చిత్రమధ్య, శుభానన,  సుకేశి, నీలకుంతల, మన్మదోద్దపిని, అలంబుష,  మిశ్రకేశి, ముంజికస్థల, క్రతుస్థల, వలాంగి, పరావతి, మహారూప,మరియు శశిరేఖ 32 అప్సరసలు నాట్య భంగిమలతో  చేతులను జోడించి"పిప్లాద" లింగ ప్రతిష్టకై వస్తున్న ప్రముఖులకు స్వాగతం పలికే తీరు మరపు రానిది, మధురమైనది,

దధీచి మహర్షి "భగవంతుడైన రుద్రునకు నమస్కారం'చేసి,  అతి శ్రావ్యంగా 'శివేచ్ఛ!' అంటే శిశ్చ-వశ్చఅని, "శిశ్చ" అంటే శివుడు; "వశ్చ" అంటే సతి దేవి తత్త్వం. ఈ సృష్టి చైతన్యమంతా సంజనితమే! సూర్యుని నుంచి వెలుగును, చంద్రుని నుంచి వెన్నెలను, అగ్నినుంచి వేడిని ఎలా విడదీయలేమో, అలాగే శివ సతి దేవిని విడదీయలేని అవినాభావ సంబంధము.

దధీచి మహర్షి ఓం నమశ్శివాయ అనే మంత్రాన్ని పఠిస్తూ శివుని నమస్కరించి "ఓ సకల శుభస్వరూపుడైన పరమ శివా! నేను చేయు "పిప్లాద" లింగ ప్రతిష్టకు ఎట్టి ఆటంకములు రానియక నన్ను కాపాడుము" అని ధ్యానించి, శివ ఆరాధనలలో నిమగ్నమై అత్యంత క్లిష్టమైన, ప్రత్యక్ష ఫలదాయకమైన పాశుపత మంత్రము రుద్ర సంపుటి ప్రస్ఫుటంగా రుద్రమునందలి 169 మంత్రములను సంపుటీకరిస్తూ ఒక పాశుపతం చేసి దీని వలన రాజ్యాధికారము ఎట్టి కార్యమైననూ శీఘ్రముగా పూర్తి అగును అను సంకల్పము తో మంత్రములు పఠిస్తూ "పిప్లాద" లింగ ప్రతిష్ఠి (రంభము చేస్తూ "నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ నమశ్శివాయచ శివతరాయచ?" అన్న మహా పాశుపతము మంత్రమును ఋషిగణం శ్రద్ధతో 169 రుద్రమంత్రములతో సంపుటీకరించి పంచామృతములు మరియు ఇతర అభిషేక ద్రవ్యముల తో పిప్లాద లింగాభిషేకము ప్రారంభించారు. ఈ మహా పాశుపత మంత్ర రాజముతో సమానమగు మంత్రము ముల్లోకములలో ఎక్కడను లేదు.

దధీచి మహర్షి మొదట నమకమును, తరువాత పురుషసూక్తమును తదనంతరము చమకమును పఠించి సర్వ కార్య సిద్ధి, వాంఛితార్థ ఫలదాయిని అన్న సంకల్పముతో అపమృత్యుహరమైన త్రిశూల పాశుపత మంత్రములను సంపుటీకరిస్తూ, "క్రాం క్రీం క్రోం ఘ్రుం క ఏ ఇ ల హ్రీం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ నమశ్శివాయచ శివతరాయచ??" ఋషిగణం శ్రద్ధతో 169 రుద్రమంత్రములతో సంపుటీకరించి పంచామృతములు మరియు ఇతర అభిషేక ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేస్తూ, దధీచి మహర్షితో పాటు నవగ్రహ పీడా పరిహారము, జాతకంలోని గ్రహదోష నివృత్తికి, గోచార గ్రహదోష నివృత్తికి అఘోర పాశుపత మంత్రమును రుద్రముతో సంపుటము చేసి ప్రస్ఫుటమైన శైలిలో అఘోర పాశుపత మంత్రమును పఠిస్తూ, "ఓం అఘోరేభ్యోధఘోరేభ్యో ఘోరఘోరతరేభ్య:? సర్వేభ్య స్సర్వ శర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్య:! "నిష్కల మనస్సుతో పంచామృతములు మరియు ఇతర అభిషేక ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేస్తూ, దధీచి మహర్షి తో పాటు "ఓం క్లీం శ్రీం ఐం హ్రీం గ్లౌం రం హుం ఫట్!" మంత్రముతో రుద్ర సంపుటి గావించి పంచామృతములు మరియు ఇతర అభిషేక ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేసి, రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే!  నమో వయం వై శ్రవణాయ కుర్మహే! సమే కామాన్కామ కామాయ మహ్య!! కామేశ్వరో వైశ్రవణో దదాతు! కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమ:!" ఐశ్వర్యాభివృద్ధి. ఆర్థిక లాభమైన కౌబేర పాశు పతము మంత్రముతో 169 రుద్రమంత్రములను సంపుటము చేసి ఆవునెయ్యి తో అభిషేకము, బిల్వపత్ర పూజ ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేసి, శత్రుబాధానివారణమైన మన్యుపాశుపత మంత్రముతో 169 రుద్రమంత్రములను సంపుటము చేసి, "సంపృష్టం ధనముభయం సమాకృతమస్మభ్యం దత్తాం వరుణశ్చమన్యు:! భియం దధానా హృదయేషు శత్రవ: పరాజితాసో అపనిలయం! "ఖర్జూర ఫల రసాభిషేకము, జమ్మి పత్రి పూజ ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేసి, అపమృత్యు హరము. సకల ఐశ్వర్య ప్రదమైన అమృత పాశుపత మంత్రముతో 169 రుద్ర మంత్రములను సంపుటితము చేసి, "ఓం హౌం ఓం జూం ఓం స: ఓం భూ: ఓం భువ: ఓం స్వ: ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం! ఉర్వారుక మివ బంధనాన్మృత్యోర్ముక్షీయమామృతాత్ ! ఓం స్వ: ఓం భువ: ఓం భూ: ఓం స: ఓం జూం ఓం హౌం ఓం స్వాహా!" "ఏకబిల్వం శివార్పణం" అని, మారేడుదళాలతో, తుమ్మిపూలతో నమకంలోని "నమశ్శివాయ" అను పంచాక్షరీ మంత్రంలో  పంచామృత ద్రవ్యములతో పిప్లాద లింగాభిషేకము చేసి, శ్రీ శివ మంగళాష్టకముతో  దధీచి మహర్షి పిప్లాద శిలా లింగాన్ని ప్రతిష్టించాడు. దాని చుట్టూ శివ

అష్ట మూర్తు లైన, భవ మూర్తి ,సర్వ మూర్తి, ఈశాన మూర్తి ,పశు పతి మూర్తి ,రుద్ర మూర్తి ,ఉగ్ర మూర్తి ,భీమ మూర్తి, మహాదేవ మూర్తుల జల లింగ, భూలింగ, సూర్య లింగ, యాజమాన లింగ, అగ్ని లింగ, వాయు లింగ, ఆకాశ లింగ, చంద్ర లింగాలు ప్రతిష్టించాడు.

పరమేశ్వరుని అనంత కళ్యాణ గుణగుణాలను వర్ణించి, చక్కెర పొంగలి క్షీరాన్నము నైవేద్యము చేసి, నిర్మల హృదయముతో, చేతులను జోడించి ప్రసూతి శనీశ్వర దోషా విమోచన చేకూర్చు నివేదించాడు.

దధీచి మహర్షి ఋషిగణానికి ఇలా విసదేకరించాడు, 'ఓం' కారం ప్రణవం. ఆ ఉ మ్ 'ఓమ్' మంగళప్రదమైంది. ఇది ఈశ్వరబీజం. ఓంకారంలో భూత భవిష్యత్వర్తన కాలాలు, త్రిగుణాత్మకాలు ఇమిడి ఉన్నాయి. సృష్టికి మూలం 'ఓం' కారం, సర్వ శక్తిమయం. పరమ పవిత్రమైన ఓంకారానికి మించిన మంత్రం మరొకటి లేదు. 'ఓం నమశ్శివాయ' అనునది ఓంకార సహిత పంచాక్షరీ మంత్రమని యజుర్వేదం విశదీకరించింది. 'ఓం' కారం పరబ్రహ్మ స్వరూపం. 'న' పృథ్వీ, బ్రహ్మ, 'మ' జలము, విష్ణువు, 'శి' అగ్ని, మహేశ్వరుడు 'వా' వాయువు, ఆత్మ, 'య' ఆకాశం, పరమాత్మ, 'నమశ్శివాయ' అనగా పంచాక్షరీ మంత్రంలో ఇమిడియున్న జీవాత్మ పరమాత్మలు. 'నమ' జీవాత్మ, 'శివ' పరమాత్మ, 'ఆయ' ఐక్యం అనగా జీవాత్మ పరమాత్మయందు ఐక్యము పొందుట అనియర్థం.

పూర్ణమద: పూర్ణమిదం పూర్ణత్పూర్ణముదచ్యతే। పూర్ణస్య పూర్ణమాదాయ పూరనమేవావశిష్యతే ॥ అని: ఈశావాస్యోపనిషత్తు" శివతత్వాన్ని కీర్తిస్తుంది. అదే ఆద్యంతాలు లేని ఈశ్వరతత్త్వం. ఓం నమోభగవతేరుద్రాయ:

ఇది దశాక్షరి మహామంత్రం. ఈ మహామంత్రం కృష్ణయజుర్వేదంలో "శ్రీరుద్రప్రశ్న:" అధ్యాయంలో వుంది. "భగవంతుడైన రుద్రునకు నమస్కారం" అని అర్థం. వేదం, శివుని.. "రుద్రుడు" అని కీర్తిస్తుంది. "రుతౌ ద్రవతి ద్రావయతీతివా, రుద్ర:" "రుతి" అనగా నాదము. నాదమునందు ద్రవింపచేయువాడు.

యోరుద్రో అగ్నౌ యో అప్సుయ ఒషధీషు యో రుద్రో విశ్వాభువనా అవివేశ తస్మై రుద్రాయ నమో అస్తు !!

తేజోస్తత్త్వముగల అగ్నియందును, రసస్తత్త్వముగల జలములందును, వాయు తత్త్వముగల వాయులందును, అన్న మునకుమూల భూతమగు ఓషధుల యందును, సమస్త భువనముల యందును, చరాచర వస్తు రూపముల యందును ఏ రుద్రుడు చైతన్యతత్త్వముతో ప్రకాశించుచున్నాడో అట్టి "రుద్రునకు" నమస్కారములు!

శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. శివ పూజా విధానమూ తేలికే. మనసంతా శివుడిపై లగ్నం చేసి, చేసే అభిషేకం చాలు శివుని ప్రసన్నం చేసుకోవడానికి, తన మీద భక్తే ప్రధానం కానీ ఎటువంటి ఆడంబరాలు అవసరం లేదని చాటిచెప్పిన భక్త సులభుడు ఈశ్వరుడు. ఆ ఈశ్వరుడి అనుగ్రహం పొందడం ఎంత తేలికో, ఆయన ఆగ్రహిస్తే రక్షణ పొందడం కుడా అంత కష్టం. తెలిసీ తెలియక భక్తుడు చేసే తప్పుల్ని పెద్ద మనసుతో క్షమిస్తాడు శంకరుడు. బోళా శంకరుడు భక్తులపై వెనకా ముందు చూడకుండా కరుణ కురిపించే లక్షణమున్నదని తెలుసుకున్న ఎందరో రాక్షసులు, ఆయనను ప్రసన్నం చేసుకుని. ప్రపంచానికి చేటు తెచ్చే వరాలు పొందారు. వరాలు ప్రసాదించడంలో, భక్తులను కటాక్షించడంలో ఈశ్వరుడి గుణమే అంత. ఆయన కరుణామయుడు. భస్మాసురుడు వంటి రాక్షసులపై ఆయన కురిపించిన ఆ కరుణ అపారం. పరమేశ్వరుడు ఆపద్బాంధవుడు. భక్తజన సంరక్షకుడు. సాగర మధన సమయాన అవిర్భించిన హాలాహలాన్ని సేవించి, గంగను శిరస్సున ధరించడం వంటి ఉ దాహరణలు శివేన్నత్యానికి మచ్చుతునకలు. భక్తుల మొరను ఆలకించి వారిని ఆదుకోవడంలో నిత్యమూముందుండే పరమేశ్వరుని మనసారా పూజిద్దాం. ఆయన కృపకు పాత్రులమవుదాం."

దధీచి మహర్షి కిన్నరులు, కింపురుషులు, గంధర్యులు, యక్షులు, విద్యాధరులకు ఇలా విసదీకరించాడు, "శివుడు నిర్మల హృదయుడు. శుద్ధ స్ఫటిక మనస్కుడు. అందుకు నిదర్శనగా స్ఫటిక మాలలు, రుద్రాక్షమాలలూ ధరిస్తాడు. మహాదేవుడు ఎంతటి నిరాడంబరుడే ఆయనాకృతే చెబుతుంది. శరీర వ్యామోహం లేని వాడు కనుకే, తైలసంస్కారంలేని జటాజూటంతో, విభూతి పూసుకుని, గజచర్మాన్ని ధరించి, పాములను మాలలుగా వేసుకుని నిగర్విగా తిరుగుతాడు. ఇక్కడ విభూతి అంటే చితాభస్మము అంటే జ్ఞాన సంపద. వెంటవచ్చేది ఏదియు లేదు. జ్ఞాన సందప (విభూతి) ఒక్కటే వెంట వస్తుంది.. ఆయన జీవనవృత్తి భిక్షాటనం. అందుకనే ఆయనను "ఆదిభిక్షువు" అన్నారు. ఆయన భుజించే భోజనపాత్ర కపాలము. ఆయన నివాసస్థానము శ్మశానం. పదిచేతులతో ప్రకాశించే నీలకంఠుడు. నాగుబాములనే ఆభరణాలుగా ధరించిన సర్వాంగ సుందరుడు. దిగంబరుడు నిర్వికారుడు. నిరంజనుడు నిరాడంబరుడు. భస్మత్రి పుండ్రమంచే అలంకరింపబడిన లలాటం కలవాడు. దయామయుడు. బోళాశంకరుడని లోకోక్తి కలదు. ఇంతటి నిరాడంబర దేవుడు మనకు ఎక్కడాకనిపించడు, లోకపాలన చేసే పరమేశ్వరుని అనంత కళ్యాణ గుణగణాలను వర్ణించి, విశ్లేషించి, వివరించడానకి వేదాలకే సాధ్యంకాదు. ఇక మనమెంత? ఈశ్వరుడు ఐశ్వర్యప్రదాత. శివుడు అభిషేకప్రియుడు. శివునకు అభిషేకం చేసే ప్రక్రియలో క్షీరాభిషేకమనీ, గంధాభిషేకమనీ, తేనెతో అభిషేకమనీ... చాలా రకాల అభిషేకాలు చోటు చేసుకున్నాయి. కానీ ఈ అభిషేకాలన్నింటికన్న "జలాభిషేకం" అంటేనే శివునకు ప్రీతికరం. శివునికి ఒక్కో పదార్థంతో అభిషేకం చేస్తే ఒక్కో ఫలితం కలుగుతుంది. ఆవు పాలతో- సర్వసౌఖ్యాలు, ఆవు పెరుగుతో- ఆరోగ్యం మరియు బలం, ఆవు నెయ్యితో- ఐశ్వర్యం, మెత్తని పంచదారతో - దు:ఖ నాశనం, తేనెతో- తేజోవృద్ధి, భస్మజలంతో మహా పాపహరం. గంధోదకంతో- పుత్రలాభం, పుష్పోదకంతో- భూలాభం, బిల్వజలంతో- భోగభాగ్యాలు, నువ్వుల నూనెతో- అపమృత్యుహరం, రుద్రాక్షోదకంతో - మహా ఐశ్వర్యం, సువర్ణ జలంతో-దరిద్రనాశనం, అన్నంతో- రాజ్యప్రాప్తి మరియు ఆయుర్వృద్ధి, ద్రాక్షరసంతో- సకల కార్యసిద్ధి, ఖర్జూర ఫలరసంతో- శత్రువులకు హాని. నేరేడు పండ్లరసంతో- వైరాగ్యం, కస్తూరీ జలంతో- చక్రవర్తిత్వం, నవరత్న జలంతో -ధాన్యం, గృహప్రాప్తి మామిడి రసంతో- దీర్ఘవ్యాధి నాశనం, విభూది తో -

పుణ్యం, అష్టైశ్వర్యాలు కలుగుతాయి., పూజా పుష్పఫల తో -శివుణ్ణి పూజిస్తే దీర్ఘాయుష్షు కలుగుతుంది. ఉమ్మెత్తలతో- సంతానం, జిల్లేడు పువ్వులతో -శౌర్యం, కలువపూలతో -విక్రమవృద్ధి, గన్నేరు పూలతో -శత్రు నాశనం, బంధూక సుమములతో- పూజిస్తే భూషణ ప్రాప్తి, జాజిపూలతో -వాహన ప్రాప్తి, మల్లెపూలతో -భోగప్రాప్తి, అవిసెపూలతో- పరమేశ్వరునితో స్నేహం, కొండగోగు పూలతో వస్త్రలాభం, శిరీష పుష్పాలతో సంతోష ప్రాప్తి, నువ్వు పువ్వులతో మౌవన ప్రాప్తి, తుమ్మ పువ్వులతో మోక్షలాభం, నందివర్ధన పుష్పాలతో అర్చిస్తే సౌందర్యం కలుగుతుంది.

పూజా విధి విధానాలు తెలుసుకుని శాస్త్రబద్ధంగా పూజలు చేయడం ద్వారా దేవుని అనుగ్రహం మీకు, మీ కుటుంబ సభ్యులకు లభిస్తుంది. ముఖ్యంగా బ్రహ్మముహూర్త సమయాన చేసే పుష్ప పూజ సకల వాంచలను నెరవేరుస్తుంది. అలాగే మధ్యాహ్న పూజా కాలంలో పుష్పార్చన చేస్తే జీవితంలో ఒడిదుడుకులు లేని సమతులన జీవితాన్ని గడపవచ్చు. సాయంకాల పూజతో దేవుని భక్తి మరియు సమస్త కష్టాల పరిహారంతో పాటు సమస్త దుఃఖాలు రోగాల నుంచి విముక్తి పొందువచ్చు. కానీ నిషాముఖన చేసే పుష్పార్చన ఆనారోగ్యదాయకం. పాడు కాక తప్పదు. అర్ధరాత్రి చేసే పూజతో అల్పాయుషు కారణం.



F12 http://sivkishen.wikia.com/wiki/File:Shivs_Lingas.JPG

శివలింగంలో శివశక్తుల సమ్మేళనం జరగడం వలన ప్రచండమైన ఊర్ధస్సు ఉద్భవిస్తుంది. దాని ప్రతికూల ఫలితాలు మనపై ప్రభావం చూపకుండా ఉండేందుకు శివలింగంపై జలాన్ని ధారగా పోస్తుండాలి. ఆ దారనుంచి సూక్ష్మమైన 'ఓం'కారం ఉద్భవిస్తుంది. అదే నిర్గుణబ్రహ్మ. ఇలా మంత్రపూర్వక జలాభిషేకం ద్వారానిర్గుణ బ్రహ్మను తెలుసుకుంటాడు జీవుడు.

శివుడు అనుగ్రహిస్తే ఎంతటి కరుణా సముద్రుడో ఆగ్రహిస్తే అంతటి మహాప్రళయం సృష్టిస్తాడు. కోరిన వరాలు ప్రసాదించే ఆ బోళా శంకరుని అనుగ్రహం పొందడానికి శివరాత్రిని మించిన రోజు లేదు. శివరాత్రినాడు నియమనిష్ఠలతో శివుని పూజించి, ప్రార్థించి తరిస్తారు భక్తులు.

దేవాగ్రణులు, ప్రజాపతులు దధీచి మహర్షి ప్రతిష్టించిన "పిప్లాద శిలా లింగము" చుట్టూ ఉన్న జల, భూ, సూర్య, యాజమాన, అగ్ని, వాయు, ఆకాశ, చంద్ర లింగాలు అత్యంత మహిమకలగినవి, అపురూపమైనలోకకల్యాణ దయకమైన ఈ 30 రకాల శివలింగాలను ఒకొక్కరుగా ప్రతిష్ఠించటం మొదలుపెట్టారు.

రెండు భాగాలు కస్తూరి. మూడు భాగాలు కుంకుమ, నాలుగు భాగాలు గంధంతో రూపొదించిన 'గంధలింగం'ను బ్రహ్మ ప్రతిష్టించి "ఈలింగార్చన ద్వార శివ సాయుజ్యం లభిస్తుంది" అని అశీర్వదించాడు,

నానావిధ సుగంధ భరిత పుష్పాలతో 'పుష్పలింగం' శ్రీమహావిష్ణువు ప్రతిష్టించి, "ఈలింగార్చన రాజ్యాధిపత్యం ప్రసాదిస్తుంది" అని అశీర్వదించాడు.

'నవనీతలింగం'ను వెన్నతో తయారు చేసి కర్దమ ముని ప్రతిష్టించి. "ఈలింగార్చన ద్వార కీర్తి సౌభాగ్యాలు చెకూరుతాయి" అని అశీర్వదించాడు.

పుప్పొడితో 'రజోమయలింగం'ను రూపొదించి మహర్షి మరీచి ప్రతిష్టించి "ఈలింగార్చన ద్వార విద్య సిద్ధిస్తుంది" అని అశీర్వదించాడు.

యవలు, గోధుములు, వరిబియ్యపు పిండితో 'ధాన్యలింగం' రూపొదించి మహర్షి అత్రి ప్రతిష్టించి. "ఈలింగార్చన ద్వారా సంపదల వృద్ధి, సంతాన భాగ్యం కలుగుతుంది" అని అశీర్వదించాడు.

నూగుపిండితో 'తిలిపిష్టోత్థలింగం' ను రూపొదించి మహర్షి అంగీరసుడు ప్రతిష్టించాడు. "ఈలింగార్చన ద్వార సకల వాంచాసిద్ధి కలుగుతుంది" అని అశీర్వదించాడు.

హరిదళం, త్రికటుకం, ఉప్పు కలిపి 'లవణలింగం' ను రూపొదించి మహర్షి పులస్త్యుడు ప్రతిష్టించి "ఈలింగార్చన ద్వారా వశీకరణ శక్తి కలుగుతుంది" అని అశీర్వదించాడు.

కర్పూరముతో 'కర్పూరరాజ లింగం' ను రూపొదించి మహర్షి పులహుడు ప్రతిష్టించి "ఈలింగార్చన ముక్తిప్రదమైనది" అని అశీర్వదించాడు.

విబూదిభస్మముతో 'భస్మమయలింగం' ను రూపొదించి మహర్షి క్రతువు ప్రతిష్టించి "ఈలింగార్చన సర్వ సిద్ధులను కలుగచేస్తుంది" అని అశీర్వదించాడు.

'శర్కరామయలింగం' ను రూపొదించి మహర్షి వశిష్ఠుడు ప్రతిష్టించి "ఈలింగార్చన సుఖ సంతోషము కలుగచేస్తుంది" అని అశీర్వదించాడు.

శ్రీమహావిష్ణు ప్రతిష్టించిన 'పుష్పలింగం' చుట్టూ ప్రదక్షణ చేసి 'సద్భోత్థలింగం' ను ప్రతిష్టించాడు మహర్షి భృగువు. "ఈలింగార్చన శివునకు ప్రీతికరము. శివపూజలో ప్రధానమైన 'అభిషేకం'. శివుడు అభిషేక ప్రియుడు. హాలాహలాన్ని కంఠమందు ధరించినవాడుచాడు. ప్రళయాగ్ని సమాన మూడవ కన్ను కలగ్నివాడు. నిరంతర అభిషేక జలంతో నేత్రాగ్నిచల్లకూర్చుకొనే వాడు. అందుచేతనే గంగను, చంద్రవంకను తలపై ధరించాడు 'శివుడు'."

పిప్లాద శిలా లింగము చుట్టూ ప్రదక్షణ చేసి 'పాలరాతి లింగం' ను ప్రతిష్టించి. "ఈలింగాలభిషేకం'తో ఆరోగ్యము సిద్ధిస్తుంది" అని ప్రీతితో నమస్కరించాడు మహర్షి కశ్యపుడు.

వెదురు కర్రలతో 'వంశాకురమయ లింగం" ను రూపొదించి ప్రతిష్టించి. "ఈలింగార్చన ద్వార వంశవృద్ధి కలుగుతోంది" అని అందరినీ నమస్కరించాడు, మహర్షి అధర్వణుడు.

"పిష్టమయలింగం" ను పిండితో నేర్పుతో రూపొదించి ప్రతిష్టించి "ఈలింగార్చన ద్వార సకల విద్యలు ప్రాప్తిస్తాయి" అని మహదానందముతో నమస్కరించాడు విశ్వకర్మ.

"కేశాస్థిలింగం"ను వెంట్రుకలు, ఎముకలతో అతి చాతుర్యము తో రూపొదించి ప్రతిష్టించి "ఈలింగార్చన శత్రు సంహరణ గానిస్తుంది" అని ప్రేమతో నమస్కరించాడు, మాయాసురుడు

దధీచి మహర్షి ప్రతిష్టించిన 'పిప్లాద శిలా లింగము' చుట్టూ ఉన్న జల, భూ, సూర్య, యాజమాన, అగ్ని, వాయు, ఆకాశ, చంద్ర లింగాలకు ప్రదక్షణ గావించి "దధిదుగ్ధలింగం" ప్రతిష్టించి "ఈలింగార్చన కీర్తి ప్రతిష్టలను కలిగిస్తుంది"అని శ్రద్ధాభక్తితో శివునకు నమస్కరించాడు నందీశ్వరుడు.

శ్రీమహావిష్ణునకు నమస్కరించి 'ఫలోత్థలింగం' ప్రతిష్టించి, "ఈలింగార్చన బల, అతిబల అనే తేజోవంతమైన విద్యలను ప్రసాదిస్తుంది" అని చెప్పాడు మహర్షి విశ్వామిత్రుడు.

శర్ధాభక్తితో శ్రదాభక్తి తో శివునకు శివునకు నమస్కరించి 'ధాత్రిఫలజాతలింగం' రూపొదించి ప్రతిష్టించి "ఈలింగార్చన అలసట, అకలిదప్పులు నివారిస్తుంది" అని గురు శుక్రాచార్య ఉద్భోదించాడు.

కపిలగోమయముతో 'గోమయలింగం' రూపొదించి ప్రతిష్టించి "ఈలింగార్చన ఐశ్వర్యప్రాప్తి కలుగుతుంది. అయితే మట్టితో మిళితమైన పేడ పనికిరాదు" అని ప్రకటించాడు దేవ గురువు బృహస్పతి.

'వైడూర్యలింగం' ప్రతిష్టించి "ఈలింగార్చన శత్రునాశనం, దృష్టిదోష హరణం కావిస్తుంది" అని అందరికీ నమస్కరించి చాటాడు దేవ ఋషి నారదుడు.

గరికతో రూపొదించిన 'దూర్వాకాండజలింగం' ప్రతిష్టించి "ఈలింగార్చన అపమృత్యుభయాన్ని తొలగిస్తుంది" అని తెలిపాడు దేవేంద్రుడు.

ముత్యంతో రూపొదించిన' ముక్తాలింగం' ప్రతిష్టించి "ఈలింగార్చన ఇష్టసిద్దిని కలిగిస్తుంది" అని చెప్పాడు అగ్ని దేవుడు.

బంగారంతో రూపొదించిన 'సువర్ణనిర్మితలింగం' ను ప్రతిష్టించి. "ఈలింగార్చన ద్వార ముక్తిని కలిగిస్తుంది" అని తెలిపాడు యముడు.

నిర్ఋతి 'రజతలింగం'ను ప్రతిష్టించాడు. ఈ లింగాన్ని పూజిస్తే సంపదలను కలిగిస్తుంది.

వరుణుడు ఇత్తడి తో చేసిన 'కంచులింగం' ను ప్రతిష్టించాడు. "ఈ లింగాన్ని పూజిస్తే మోక్షాన్ని ప్రసాదిస్తుంది".

వాయువు ఇనుము తో చేసిన 'సీసపులింగం' ను ప్రతిష్టించాడు. "ఈ లింగాన్ని పూజిస్తే శత్రునాశనం జరుగుతుంది.

కుబేరుడు 'అష్టధాతులింగం' ను ప్రతిష్టించాడు "ఈ లింగాన్ని పూజిస్తే చర్మరోగాలు నివారణమౌతాయి".

ఈశానుడు 'తుసషోత్థలింగం' ను ప్రతిష్టించాడు "కోరికలు నిప్పులాంటివి. అల్ప జనులు ఇంద్రియ సుఖాలను ముఖ్యంగా కామ వాంఛను వదిలి పెట్టలేరు. ఎందుకంటే స్త్రీసౌందర్యనికి మోహంతో ఎంతో మంది గొప్ప వ్యక్తులుసైతము 'దాసోహం' అంటారు. అగ్ని ఆజ్యమేసి ఆర్పలేము. రగులుతున్న మంటను చల్లార్చడానికి వేరే పద్దతిని ఉపయోగించాలి. అదే ఈ లింగాన్ని పూజిస్తే భక్తుడు తన పొరపాటును గ్రహించి భక్తి పథంలో కొనసాగడానికి విజ్ఞతను ప్రసాదిస్తుంది."

ధర్ముడు 'స్ఫటిక లింగం' ను ప్రతిష్టించాడు. "ఈ లింగాన్ని పూజిస్తే సర్వకార్యాలు సిద్దిస్థాయి. చంద్రుడు పటికబెల్లంతో తయారు చేసిన 'సీతాఖండలింగం' ను ప్రతిష్టించాడు. "ఈ లింగాన్ని పూజిస్తే ఆరోగ్యసిద్ధి కలుగుతుంది".

సప్త ఋషులు లకు మహవినయంగా నమస్కరించి ఇలా పలికాడు దధీచి మహర్షి

మరీచిరంగిరాస్చాత్రి: పులస్త్య: పులహ: క్రతు:
వశిష్ఠ ఇతి సప్తైతే మానసా నిర్మితాహి తేవితే
వేదవిదో ముఖ్యా వేదాచార్యాశ్చ కల్పితా:
ప్రవృత్తి ధర్మిణశ్చైవ ప్రాజాపత్యే చ కల్పితా:

మరీచి, అత్రి, అంగిరసు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు వశిష్ఠుడు ఈ సప్త ఋషులు ఏడు నక్షత్రాలుగా ఆకాశంలో వెలుగుతున్నారు. "వశిష్ఠ" నక్షత్రానికి ప్రక్కన తక్కువ కాంతితోకనిపించే జంటనక్షత్రం "అరుంధతి" వీరు దీర్ఘాయువులు, వేద మంత్రకర్తలు, దివ్యశక్తి సంపన్నులు, దివ్యదృష్టి గలవారు, సద్గుణ సముపేతులు, వేదశాస్త్రాది వివిధ విద్యా సమంచితులు, వయోవృద్ధులు, సర్వ ధర్మ మర్మజ్ఞులు, ధర్మ స్వరూపులు, గోత్ర ప్రవర్తకులు ఈ ఏడు గుణములు గల మహర్షులు "సప్తర్షులు"గా ప్రసిద్ధి వహించిరి.అధ్యయనము, అధ్యాపనము, యజ్ఞములు చేయుట, యజ్ఞములు చేయించుట, దానములను ఇచ్చుట, దానములు తీసికొనుట అనే ఈ ఆరు కర్మలను నిత్యము ఆచరించేవారు, విద్యాబోధనకు గురుకులములు నడిపేవారు, సంతాన ప్రాప్తికే గృహస్థాశ్రమమును స్వీకరించిన వారు, అగ్నికార్యములు నిర్వహించేవారు, వర్ణాశ్రమ ధర్మాలననుసరించి వ్యవహారములను నడిపేవారు, స్వయముగా సంపాదించుకొనిన అనింద్య భోగ్య వస్తువులనే అనుభవించేవారు. వీరినుండియే వంశములు వృద్ధి చెందినవి, ధర్మ వ్యవస్థ సుప్రతిష్ఠమై సాగుచున్నది. వారి ఆశీర్వాదములు దక్షప్రజాపతి సామ్రాజ్ఞిని ప్రసూతికి మరియు ఈ సామ్రాజ్య ప్రజలకు లబించుగాక" సప్త ఋషులు ఏక కంటముతో "దధీచి మహర్షి మార్గదర్శిగా పరమశివుని ఏకాదశ రుద్రాభిషేకంతో రుద్రుని ఆశీర్వచనం లబించుగాక! సర్వేజన సుఖినో భవంతు .... ఓం శాంతి:శాంతి:శాంతి!"

మహర్షి మరీచి ఇలా పలికాడు, "రుద్రుడు. ఋగ్వేద కాలపు దేవుడు. రుద్ర అన్న పేరు శివ భగవానుడికి పర్యాయపదంగా తీసుకోబడి రుద్ర గురించిన తొలిమాటలు ఋగ్వేదంలో లభిస్తాయి, ఇందులో పూర్తిగా మూడు శ్లోకాలు ఇతనికి అంకితమివ్వబడ్డాయి. ఋగ్వేదంలో మొత్తం రుద్రకి సంబంధించి డెబ్బయ్-ఐదు సూచనలు కనిపిస్తాయి శివ మారుపేరు "దయ" అని ఋగ్వేద సూక్తము 10.92.9 లోఅనువర్తించబడింది.

స్తోమం వో అద్య రుద్రాయ శిక్వసే క్షయద్వీరాయ నమసా దిదిష్టన ।
యేభి: శివ: స్వవాఏవయావభిర్ దివ: సిషక్తి స్వయశా నికామభి: ॥

మహర్షి అత్రి, ఇలా పలికాడు, "ఋగ్వేద సూక్తము 1.114.01లో రుద్రున్ని దయకోసం ప్రార్థించడం, ఇక్కడ ఇతను "సర్వశక్తి రుద్ర, జడతో ఉన్న దేవుడు"గా సూచించబడ్డాడు.

ఇమా రుద్రాయ తవసే కపర్దినే క్షయద్వీరాయ ప్ర భరామహే మతీ: ।
యథా శమ్ అసద్ ద్విపదే చతుష్పదే విశ్వమ్ పుష్టం గ్రామే అస్మిన్న్ అనాతురమ్ ॥"

మహర్షి అంగిరసుఇలా పలికెను, "ఋగ్వేద సూక్తము 7.46.01 లో

ఇమా రుద్రాయ స్థిరధన్వనే గిర: క్షిప్రేషవే దేవాయ స్వధావ్నే ।

అషాళ్హాయ సహమానాయ వేధసే తిగ్మాయుధాయ భరతా శృణోతు న:॥

రుద్ర విల్లుతోను, వేగంగా వెళ్ళే బాణాలతోనూ విశదికరించబడ్డాడు. ఈ శ్లోకం రుద్ర "స్వర్గానికి, భూమికి మధ్య తిరిగే తెలివైన బాణాలను" వదులుతాడు శక్తిని సూచిస్తుంది"

మహర్షి పులస్త్యుడు ఇలా పలికెను, "ఋగ్వేద సూక్తము **7.46.03** లో

యా తే దిద్యుద్ అవసృష్టా దివస్ పరి క్ష్మయా చరతి పరి సా వృణక్తు న: ।

సహస్రం తే స్వపివాత భేషజా మా నస్ తోకేషు తనయేషు రీరిష: ॥

ఇది మెరుపుయొక్క నాశనపు శక్తిని సూచిస్తుంది. శివుడు కేవలం రుద్రస్వరూపమే కాక ప్రేమస్వరూపుడు కూడా. శివుని పేర్లు అనేకం. శివుని అవతారాలు ఆదిదేవుడు, రుద్రుడు, పరమశివుడు, గంగాధరుడు, గౌరీపతి , నటరాజు కైలాసాధిపతి, పశుపతి, గరళకంఠుడు, హరుడు, చంద్రమౌళి, ముక్కంటి, పాలాక్షుడు, చంద్రశేఖరుడు, నీలకంఠుడు మరియు దక్షిణామూర్తి. ఆగమశాస్త్రాములో శివుని లింగరూపములోను, మానవ ప్రతిరూపంలోనూ పూజించవచ్చని చెప్పబడింది. శివలింగాలు నాలుగు రకాలు. అవి జ్యోతిర్లింగాలు (ద్రైవికాలు), ఆర్షకాలు, బాణలింగాలు, మరియు మానుషాలు".

మహర్షి పులహుడు ఇలా పలికాడు, "శివుని వద్ద నివారణోపాయాలు కలవని ఋగ్వేద సూక్తము **1.43.4** లో

యథా నో మిత్రో వరుణో యథా రుద్రశ్ చికేతతి । యథా విశ్వే సజోషస: ॥

వైద్యులకే వైద్యుడని మహర్షి క్రతువు ఇలా పలికాడు, "ఋగ్వేద సూక్తము **2.33.4** లో

మా త్వా రుద్ర చుక్రుధామా నమోభిర్ మా దుష్టుతీ వృషభ మా సహూతీ ।

ఉన్ నో వీరాఅర్పయ భేషజేభిర్ భిషక్తమం త్వా భిషజాం శృణోమి ॥

వేలకొద్దీ ఔషధాలనీ కలిగిఉన్నాడని శివుని ప్రత్యామ్నాయ పేరు వైద్యనాథ ని విశదీకరిస్తుంది.

ఋగ్వేద సూక్తము **6.49.10** పాదం లో

భువనస్య పితరం గీర్భిర్ ఆభీ రుద్రం దివా వర్ధయా రుద్రమ్ అక్తౌ ।

బృహన్తమ్ ఋష్వమ్ అజరం సుషుమ్నమ్ ఋధగ్ ఘువేమ కవినేషితాస: ॥"

మహర్షి వశిష్ఠుడు ఇలా పలికాడు "రుద్రని "విశ్వ పితగా" పిలుస్తుంది (భువనాస్య పితరం) ఋగ్వేద సూక్తము **2.33.9** పాదంలో

స్థిరేభిర్ అఙ్గై: పురురూప ఉగ్రో బభ్రు: శుక్రేభి: పిపిశే హిరణ్యై: ।

ఈశానాద్ అస్య భువనస్య భూరేర్ న వా ఉ యోషద్ రుద్రాద్ అసుర్యమ్ ॥

రుద్రని "విశ్వపు యజమాని లేదా సార్వభౌమునిగా" పిలుస్తుంది (ఈశానదాశ్య భువనాశ్య) ఋగ్వేద సూక్తము **2.33.1**లో

ఆతే పితర్ మరుతాం సుమ్నమ్ ఏతు మా న: సూర్యస్య సందృశో యుయోథా: ।

అభి నో వీరో అర్వతి క్షమేత ప్ర జాయేమహి రుద్ర ప్రజాభి: ॥ రుద్ర "మరుత్ల తండ్రి"గా సూచించబడతారు."

గురు శుక్రాచార్య శర్ధాభక్తి తో శివునకు నమస్కరించి ఇలా పలికాడు, "శివుడే అగ్ని!" నిరాకారమయిన బ్రహ్మ జ్యోతి (అగ్ని) స్వరూపం. అందుకే జ్యోతి స్వరూపుడు, స్వయం ప్రకాశితుడు, అనంతుడు, ధనపతి, చైతన్యమయుడు అయిన అగ్ని ఈ సకల విశ్వానికి అరాధ్యుడయ్యాడు. ఈయన లేనిదే నాగరికతే లేదని చెప్పవచ్చు. అగ్ని పవిత్రతకి, శక్తికి మారు పేరు. వేదాలలో అగ్ని దేవుడు దేవతల పురోహితుడు అని చెప్పబడింది. ఈయన ఆగ్నేయానికి దిక్పాలకుడు. శంకరుని అవతారమే అగ్ని అని శ్రీ శివ పురాణంలో చెప్పబడింది. అగ్నికి స్పర్శ, శబ్ద, రూప అనెడి త్రిగుణాలున్నాయి. అగ్ని- భూమి, ఆకాశం, అగ్ని, వాయువు, పాతాళము, జలము, సూర్య, ఔషధి, వనస్పతి, శరీరం ఇలా ఎక్కడయినా పరిభ్రమిస్తుంది. అగ్ని భక్తులకు విద్యుత్తు, అగ్ని, అజీర్తి, అకాల మరణముల భయము, మొ. ఏ కాలంలోనూ ఉండవు. అగ్ని భక్షించిన ధూపదీప నైవేద్యాలు, పాలు, పెరుగు, నెయ్యి, చెఱుకు రసం, మొ. వానిని మాత్రమే స్వర్గములోని దేవతలందరూ కూడా స్వీకరిస్తున్నారని శ్రీ శివ పురాణములో చెప్పబడింది. "గుహా హిత: గుహాయాం నిహిత:" అని శ్రీమహావిష్ణు వివరించాడు.

ఋగ్వేదం ॥ అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవ మృత్విజం । హోతారం రత్న ధాతమం ॥

సామ వేదం ॥ అగ్ని ఆయాహి వీతయే గృణానో హవ్యదాతయే। నిహోతా సత్సి బర్హిషి ॥

అథర్వణ వేదం ॥ శం నో దేవీరభిష్టయ ఆపో భవంతి పీతయే । శం యో రభిస్రవంతున: ॥

మహా మృత్యుంజయ మంత్రం:

ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం

ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్

ఓం- ఓంకారము, శ్లోకమునకు గాని, మంత్రము నాకు గాని ముందు పలికే ప్రణవ నాదము; త్రయంబకం - మూడు కన్నులు గలవాడు; యజామహే - పూజించు చున్నాము; సుగంధిం - సుగంధ భరితుడు; పుష్టి - పోషణ నిచ్చి పెరుగుదలకు తోడ్పడు శక్తి ; వర్ధనం- అధికము/పెరుగునట్లు చేయువాడు/పెంపొందించు వాడు; ఉర్వారుకం-దోస పండు; ఇవ-వలె; బంధనాత్ - బంధమును తొలగించు; మృత్యోర్

- మృత్యువు నుండి; అమృతాత్ - అమృతత్వము కొరకు/అమరత్వము కొరకు; మాం-నన్ను; ముక్షీయ-విడిపించు.

అందరికి శక్తి నొసగే ముక్కంటి దేవుడు, సుగంధ భరితుడు అయిన పరమ శివుని నేను పూజించు చున్నాము. ఆయన దోస పండును తొడిమ నుండి వేరు చేసినటుల (అంత సునాయాసముగా) నన్ను అమరత్వము కొరకు మృత్యు బంధనము నుండి విడిపించు గాక! మనకు ఉన్న, తెలిసిన మంత్రాలలో గాయత్రి మంత్రం వలె ఈ "మహా మృత్యుంజయ మంత్రం" పరమ పవిత్రమైనది, అతి ప్రాచుర్యమైనది. క్షీర సాగర మథనంలో జనించిన హాలాహలాన్ని రుద్రుడు లేదా పరమ శివుడు దిగమింగి మృత్యుంజయుడు అయ్యాడు. ఈ మంత్రం జపించిన వారు కూడా ఆ రుద్రుని ఆశీస్సులు పొంది మృత్యుంజయులగుదురు అని పలువురి నమ్మకం. ఇది ఒక విధమైన మృత-సంజీవని మంత్రం అని చెప్ప వచ్చు. అంతేకాక ఆపదలు కలిగినపుడు కూడా దీనిని చదువుకో వచ్చును. సాధారణంగా ముమ్మారు గాని, తొమ్మిది మార్లు గాని, లేదా త్రిగుణమైన సంఖ్య లెక్కన దీనిని పారాయణం చేస్తారు.

ఈ మంత్రాన్ని త్ర్యంబక మంత్రమనడంలో కూడా ఎంతో గూఢార్థం ఉంది. సంస్కృత శ్లోకాలు సంక్లిష్టమైనవి.

భగవంతుడు ప్రప్రథమంగా సూక్ష్మ జ్యోతిగా వెలుగొంది, అనంతరం చెవులకు వినబడేట్లుగా ఓ నాదం వినబడిందనీ, ఆ నాదమే ప్రణవ నాదమని, అదే ఓంకారమని చెప్పబడింది. ఇదొక శక్తి స్వరూప ధ్వని. అ-ఉ-మల సం॥=మమమే ఓంకారం. ఋగ్వేదం నుండి 'అ' కారం. యజుర్వేదం నుండి 'ఉ' కారం, సామవేదం నుండి 'మ' కారాలు పుట్టి, ఆమూడింటి సంగమంతో 'ఓంకారం' ఉద్భవించింది. ఓంకారానికి మూలం నాదం. ఆ నాదం భగవద్రూపం. ఓంకారం ప్రార్థనగా మనకు ఉపకరిస్తుటుంది. అందుకే ప్రతి మంత్రం ఓంకారంతో ప్రారంభమై ఓంకారంతోనే ముగుస్తుంటుంది. నామం శబ్ద ప్రతీక. సర్వ శబ్దాలను తనలో నిమగ్నం చేసుకునే శబ్దాక్షరం ఓంకారం. కాబట్టి ప్రతి మంత్రానికి ఓంకారం ముందుండి, ఆ మంత్రానికి శుభాన్ని, మంగళాన్ని చేకూర్చుతుంది. అందుకే దేహద్వారాలైన ఇంద్రియాలన్నిటినీ నిగ్రహించి, మనస్సును స్థిరపరచుకుని, యోగధారణ బలంతో ప్రాణశక్తిని సహస్రారంలో నిలిపి, పరబ్రహ్మ స్వరూపమైన ప్రణవాన్ని ఉచ్ఛరిస్తూ పరమాత్మను స్మరించాలి.

శివతత్వంలో "మూడు" కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆ స్వామి త్రినేత్రుడు, త్రిగుణాకారుడు, త్రి ఆయుధుడు, త్రిదళాలతో కూడిన బిల్వాలను ఇష్టపడేవాడు, మూడు అడ్డరేఖలను నామంగా కలిగినవాడు, త్రిజన్మ పాప సంహారుడు, త్రిశూలధారుడు, త్రికాలధిపతి, త్రిలోకరక్షకుడు.

త్ర్యంబకం: భూత, భవిష్యత్, వర్తమానాలకు శివుని మూడవ నేత్రం ప్రతిరూపం. ఇంద్ర, అగ్ని, సామతత్వాలను కలిగి ఉన్నందున శివుడు త్రినేత్రుడనబడుతున్నాడు. త్ర్యంబక మంటే మూడు నేత్రాలని అర్థం. శివుని భ్రూమధ్యంలో నున్న సూక్ష్మరూప నేత్రం మూడవ నేత్రం. ఇది అతీంద్రియ శక్తికి మహాపీఠం. దీనినే జ్యోతిర్మఠం అని అంటారు. శివుని మూడవ నేత్రానికి దాహకశక్తి, సంజీవన శక్తి రెండూ ఉన్నాయి. ఆ స్వామి తన ప్రసన్నవదనంతో, చల్లని చూపులతో మనలను సదా రక్షిస్తున్నాడు. అందుకే ఆ స్వామిని త్యంబకం అని కీర్తిస్తున్నాం.

యజామహే: అంటే ద్యానిస్తున్నానని అర్థం. అంతేగా మరి. సర్వవేళలా మనకు రక్షగా ఉన్న స్వామిని మనస్ఫూర్తిగా ధ్యానించాలి. ఒకప్పుడు సముద్ర మథనం జరిగింది. అకస్మాత్తుగా సెగలు కక్కుతూ హాలాహలం పైకి వచ్చింది. ఆ విష్ను ప్రచండ జ్వాలలకు సమస్తలోకాలు తల్లడిల్లిపోయాయి. సర్వత్రా ఆర్తనాదాలు హాహాకారాలు. సమస్తలోకజనం ఆ స్వామిని ధ్యానించగా, ఆ దృశ్యాన్ని చూసి క్రిగిపోయిన స్వాఇ, హాలాహలన్ని తన కంఠంలో నిలుపుకుని నీలకంఠుడై సమస్తలోకాలను కాపాడాడు. ఆ స్వామిని ప్రార్థిద్దాం.

సుగంధిం: సు-మంచిదైన, గంధ? సువాసన ద్రవ్యం. ఆ స్వామి మనపై మంచి సువాసనలతో కూడుకున్న గంధం నలుదిశలా పరిమళాలను వెదజల్లినట్లు మనలను తన భక్త జన వాత్సల్యమనే సుగంధాన్ని ఇచ్చి పెంచుతున్నాడు. ఆయనకు తన పిల్లలమైన మన పట్ల అలవికానంత ప్రేమ, వాత్సల్యం, ఆయన ఎంత భక్తజన ప్రియుడంటే, ఆ స్వామిని పూజించడానికి మందిరం కావాలని అడగడు. చెట్టుకింద, గట్టుమీద ఎక్కడైనా ఆయన లింగరూపాన్ని పెట్టుకుని పూజించవచ్చు. ఆయనకు నైవేద్యం కూడా అవసరం లేదు. ఒక బిల్వపత్రం, ఒక కొబ్బరికాయ, జలాభిషేకం చేసినా స్వామి సంతోషించి మన కోరికలను నెరవెరుస్తాడు.

పుష్టివర్థనం: మనం పుష్టిగా ఉండేట్లు సాకుతున్న ఆ స్వామి సర్వత్రా నెలకొని ఉన్నాడు. సృష్టియావత్తు ఆయన ఆధీనంలో ఉంది. ఆయన మనలను తప్పక కాపాడుతాడు. ఇందుకు గుహుని కథే ఒక ఉదాహరణ.

గుహుడనే వేటగాడు ఒకరోజున ఏదైనా జంతువును వేటాడాలని వెదికి వెదికి విసిగి పోయాడు. చీకటి పడుతున్నా అతని కంట ఒక జంతువు కూడ కనబడలేదు. ఈలోపు ఎక్కడి నుంచో ఒక పులి వచ్చి అతడిని వెంబడించసాగింది. దాని బారి నుంచి తప్పుకోవడానికై వేటగాడు పరుగులు పెడుతూ ఒక చెట్టుపైకి ఎక్కాడు. అయినా ఆ పులి అతడిని వదల్లేదు. చెట్టుకిందే ఉన్న పులి గుహుడు ఎప్పుడు దిగి వస్తాడా అని కాపుకాయసాగింది. గుహుడు ఎక్కిన చెట్టు ఒక మారేడు చెట్టు. ఏమీ తోచక ఒక్కొక్క మారేడు దళాన్ని కిందికి తుంపి విసిరేయసాగాడు. ఆ దళాలు చెట్టు మొదట్లో నున్న శివలింగంపై పడసాగాయి. ఆరోజు శివరాత్రి కూడా. పులిభయంతో వేటగాడు, వేటగానిని తినాలన్న కాంక్షతో పులి, జాగరణ చేయడంతో, శంకరుడు రెండు జీవాలకు మోక్షాన్ని ప్రసాదించాడు. అందుకే సర్వ వ్యాపకుడైన ఆ స్వామి మనలను కంటికి రెప్పలా కాపాడుతుంటాడు.

ఉర్వారుకం... ఇవ... బంధనం: దోసకాయ పక్వానికి వచ్చినపుడు, దానికి తొడిమ నుంచి విముక్తి లభించినట్లుగానే ( స్వామి మనలను అన్ని సమస్యల నుంచి గట్టెక్కించుతాడు.

మృతోర్ముక్షీయ: అలా సమస్యల నుంచి గట్టెక్కించే స్వామిని, మనలను మృత్యువు నుంచి కూడ రక్షణ కల్పించమని కోరుకుంటున్నాం. మృత్యువు అంటే భౌతికపరమైన మరణం మాత్రమేకాదు. ఆధ్యాత్మికపరంగా చేతనం లేకుండా ఉండటం కూడా మృత్యు సమానమే. భక్తి

ప్రవత్తులు లేని జీవనం కూడా నిర్జీవమే. ప్రకృతిలో అందాన్ని ఆస్వాదించలేక అంతా వికారంగా ఉందనుకునేవారికి, అంతా వికారంగానే కనబడుతుంది. ప్రతి విషయానికి సందేహపడే సదేహప్రాణికి అంతా అనుమానమయంగానే ఉంటుంది. ఇటువంటి వన్నీ చావువంటివే. ఇలా మనలను అన్నిరకాల మరణాల నుంచి విముక్తులను చేసి, మన జీవితాలను సంతోషమయం చేయమని స్వామిని ప్రార్థిస్తున్నాం మనం.

అమృతాత్: స్వామి అల్ప సంతోషి, సులభప్రసన్నుడు. అందరికి శక్తి నొసగే ముక్కంటి దేవుడు, సుగంధ భరితుడు అయిన పరమ శివుని నేను పూజించు చున్నాము. ఆయన దోస పండును తొడిమ నుండి వేరు చేసినటుల (అంత సునాయాసముగా) నన్ను అమరత్వము కొరకు మృత్యు బంధనము నుండి విడిపించు గాక! మనకు ఉన్న, తెలిసిన మంత్రాలలో గాయత్రి మంత్రం వలె ఈ "మహా మృత్యుంజయ మంత్రం" పరమ పవిత్రమైనది, అతి ప్రాచుర్యమైనది. క్షీర సాగర మథనం లో జనించిన హాలాహలాన్ని రుద్రుడు లేదా పరమ శివుడు దిగమింగి మృత్యుంజయుడు అయ్యాడు. ఈ మంత్రం జపించిన వారు కూడా ఆ రుద్రుని ఆశీస్సులు పొంది మృత్యుంజయులగుదురు అని పలువురి నమ్మకం. ఇది ఒక విధమైన మృత-సంజీవని మంత్రం అని చెప్ప వచ్చు. అంతేకాక ఆపదలు కలిగినపుడు కూడా దీనిని చదువుకో వచ్చును. సాధారణంగా ముమ్మారు గాని, తొమ్మిది మార్లు గాని, లేదా త్రిగుణమైన సంఖ్య లెక్కన దీనిని పారాయణం చేస్తారు. ఈ మంత్రాన్ని త్ర్యంబక మంత్రమనడంలో కూడా ఎంతో గూఢార్థం ఉంది. సంస్కృత శ్లోకాలు సంక్లిష్టమైనవి.

వృక్షరాజ్యం ఎంతో వైవిధ్యమైంది. ఆవాసం, ఆకారం, నిర్మాణం, జీవన విధానం, పోషణ, ప్రత్యుత్పత్తి, క్రోమోసోమ్‌ల సంఖ్య, రసాయన సంఘటనం ఇలా ఏ లక్షణం తీసుకున్నా వైవిధ్యమే కనిపిస్తుంది.

ఔషధశాస్త్రం అనేది వృక్షశాస్త్రం, మానవ, వృక్షశాస్త్రం, మెడికల్ ఆంత్రొపాలజీ, సముద్ర జీవశాస్త్రం, సూక్ష్మజీవశాస్త్రం, మూలికా వైద్యశాస్త్రం, రసాయనశాస్త్రం, బయోటెక్నాలజీ, మొక్కల రసాయనికశాస్త్రం, ఔషధశాస్త్రం, చాలావరకు ఔషధాల అధ్యయనాలు మొక్కలు, మొక్కలనుంచి వ్యుత్పన్నమైన ఔషధాలపై కేంద్రీకరిస్తాయి, జీవుల ఇతర రకాలను కూడా ఔషధశాస్త్రపరంగా ఆసక్తికరమైనవిగా గుర్తించబడ్డాయి, నిర్దిష్టంగా చెప్పాలంటే ఔషధ తయారీ శాస్త్రం, వైద్యపరమైన ఫార్మసీ మరియు ఫార్మసీ ఆచరణతోపాటుగా, జీవపరమైన మరియు సామాజిక-శాస్త్రీయ అంశాలతో కూడిన విస్తృత వర్ణపటంపై గీయబడుతున్న వివిధ అధ్యయనాంశాల కలయిక. సొలనేసి కుటుంబంలో సుమారు **85** ప్రజాతులు, **2200** జాతులు ఉన్నాయి. వాటి పేర్లు మరియు గుర్తింపుల విషయంలోనూ కావల్సినంత తికమక చోటు చేసుకుంది. బెల్లడోన్న సొలనేసి కుటుంబంలో పుష్పించే సతతహరిత వృక్షం, 'అట్రోపిన్' అనే పదార్థం ఉంటుంది దీనికి వైద్యంలో వివిధరకాలైన ఉపయోగాలున్నాయి. అశ్వగంధ, ఉమ్మెత్త, దతూర ఈ కోవకు చెందినవే .దీని తాజా ఫలం "సుగంధ పరిమళ" సువాసన ఉన్న ఒక "సున్నితమైన, తెల్లటి కండ కలిగిన ఫలం.

భగవంతుడు ప్రప్రథమంగా సూక్ష్మ జ్యోతిగా వెలుగొంది, అనంతరం చెవులకు వినబడేట్లుగా ఓంనాదం వినబడిందనీ, ఆ నాదమే ప్రణవ నాదమని, అదే ఓంకారమని చెప్పబడింది. ఇదొక శక్తి స్వరూప ధ్వని. అ-ఉ-మల సంగమమమే ఓంకారం. ఋగ్వేదం నుండి 'అ' కారం. యజుర్వేదం నుండి 'ఉ' కారం, సామవేదం నుండి 'మ' కారాలు పుట్టి, ఆ మూడింటి సంగమంతో 'ఓంకారం' ఉద్భవించింది. ఓంకారానికి మూలం నాదం. ఆ నాదం భగవద్రూపం. ఓంకారం ప్రార్థనగా మనకు ఉపకరిస్తుంటుంది. అందుకే ప్రతి మంత్రం ఓంకారంతో ప్రారంభమై ఓంకారంతోనే ముగుస్తుంటుంది. నామం శబ్ద ప్రతీక. సర్వ శబ్దాలను తనలో నిమగ్నం చేసుకునే శబ్దాక్షరం ఓంకారం. కాబట్టి ప్రతి మంత్రానికి ఓంకారం ముందుండి, ఆ మంత్రానికి శుభాన్ని, మంగళాన్ని చేకూర్చుతుంది. అందుకే దేహద్వారాలైన ఇంద్రియాలన్నిటినీ నిగ్రహించి, మనస్సును స్థిరపరచుకుని, యోగధారణ బలంతో ప్రాణశక్తిని సహస్రారంలో నిలిపి, పరబ్రహ్మ స్వరూపమైన ప్రణవాన్ని ఉచ్ఛరిస్తూ పరమాత్మను స్మరించాలి. శివతత్వంలో "మూడు"కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆ స్వామి త్రినేత్రుడు, త్రిగుణాకారుడు, త్రి ఆయుధుడు, త్రిదళాలతో కూడిన బిల్వాలను ఇష్టపడేవాడు, మూడు అడ్డరేఖలను నామంగా కలిగినవాడు, త్రిజన్మ పాప సంహారుడు, త్రిశూలధారుడు, త్రికాలధిపతి, త్రిలోకరక్షకుడు.

త్ర్యంబకం: భూత, భవిష్యత్, వర్తమానాలకు శివుని మూడవ నేత్రం ప్రతిరూపం. ఇంద్ర, అగ్ని, సామతత్వాలను కలిగి ఉన్నందున శివుడు త్రినేత్రుడనబడుతున్నాడు. త్ర్యంబక మంటే మూడు నేత్రాలని అర్థం. శివుని భ్రూమధ్యంలో నున్న సూక్ష్మరూప నేత్రం మూడవ నేత్రం. ఇది అతీంద్రియ శక్తికి మహాపీఠం. దీనినే జ్యోతిర్మఠం అని అంటారు. శివుని మూడవ నేత్రానికి దాహకశక్తి, సంజీవన శక్తి రెండూ ఉన్నాయి. ఆ స్వామి తన ప్రసన్నవదనంతో, చల్లని చూపులతో మనలను సదా రక్షిస్తున్నాడు. అందుకే ఆ స్వామిని త్ర్యంబకం అని కీర్తిస్తున్నాం.

యజామహే: అంటే ధ్యానిస్తున్నానని అర్థం. అంతేగా మరి. సర్వవేళలా మనకు రక్షగా ఉన్న స్వామిని మనస్ఫూర్తిగా ధ్యానించాలి. ఒకప్పుడు సముద్ర మథనం జరిగింది. అకస్మాత్తుగా సెగలు కక్కుతూ హాలాహలం పైకి వచ్చింది. ఆ విష్పు ప్రచండ జ్వాలలకు సమస్తలోకాలు తల్లడిల్లిపోయాయి. సర్వత్రా ఆర్తనాదాలు? హాహాకారాలు. సమస్తలోకజనం ఆ స్వామిని ధ్యానించగా, ఆ దృశ్యాన్ని చూసిన స్వామి, ఆ హాలాహలన్ని తన కంఠంలో నిలుపుకుని నీలకంఠుడై సమస్తలోకాలను కాపాడాడు".

గురు శుక్రాచార్య ని సవినయంగా నమస్కరించి ఇలా పలికాడు దధీచి మహర్షి. ఇతర గ్రహాలలో విన వచ్చేది అదే. నిశ్శబ్దం లో నుంచి వచ్చేది అదే. చంద్ర మండలములో "మ్". అనే ధ్వని వినిపిస్తుందని చెప్పారు శాస్త్రజ్ఞులు. విద్యుచ్ఛక్తి లో అదే ధ్వని. శక్తి ఎక్కడ వుందో అక్కడ అదే ధ్వని... "మ్". లం, హం, యం, రం, వం, సం, గం... లో నుంచి వచ్చేది అదే శబ్దం... "మ్". విష్ణుం, శివం, కేశవం, దామోదరం..... లో నుంచి అదే శబ్దం.... "మ్".విష్ణు సహస్ర నామం లోని "విష్ణుం" అదే. హ్రీం లోని "ఈం" కారము అదే... "మ్". అదే శ్రీమాత. హిరణ్యా వర్ణాం హరిణీం,... హిరణ్మయీం... అదే శబ్దం ..."మ్'. ఏ మంత్ర మైనా అదే "ఈమ్" అనే శబ్దం రావాలి. అదే ప్రాణ శక్తి, అదే జీవ శక్తి. అదే చలనము. మంత్రానికి మూల శక్తి అదే. అదే ఆదిశక్తి. "ఈం" అనేది మూల ప్రకృతి, అదే నాదం. ఓం కారములోని జీవ శక్తి అదే. "మ్ దానిని మీద ధ్యాస వుంచండి,

ఆ స్వామిని శ్రీ శివ మంగళాష్టకముతో ప్రార్థిద్దాం.

భ వాయు చంద్రచూడాయ నిర్గుణాయ గుణాత్మనే !
కాలకాలాయ రుద్రాయ నీలగ్రీ వాయ మంగళమ్!! 1
వృషారుడాయభి మాయ వ్యాఘ్రచర్మాంబరాయ !
పశూనాం పత యే తుభయం గౌరీ కాంతాయ మంగళమ్ !! 2
భ స్మోద్దూళిత దేహాయ వ్యాళ యజ్ఞోప వీతినే।
రుద్రాక్ష మాలా భూషాయ వ్యోమ కేశాయ మంగళమ్ ॥ 3
సూర్య చంద్రాగ్ని నేత్రాయ నమ: కైలాస వాసినే।
సచ్చి దానం రూపాయ ప్రమధేశాయ మంగళమ్ ॥ 4
మృత్యుం జయాయ సాంబాయ సృష్టి స్థిత్యంత కారిణే ।
త్రియంబకాయ శాంతాయ త్రిలోకేశాయ మంగళమ్ ॥ 5
గంగాధరాయ సోమాయ నమో హరి హరాత్మనే।
ఉగ్రాయ త్రిపుర ఘ్నాయ వామదేవాయ మంగళమ్ ॥ 6
సద్యో జాతాయ శర్వాయ భవ్య జ్ఞాన ప్రదాయినే ।
ఈశానాయ నమస్తుభ్యం పంచ వక్త్రాయ మంగళమ్ ॥ 7
సదాశివ స్వరూపాయ నమస్తత్ప రుషాయచ ।
అఘోరాయచ ఘోరాయ మహాదేవాయ మంగళమ్ ॥ 8
శ్రీ చాముండా ప్రేరిత న రచితం మంగళా స్పదం ।
తస్యా భీష్ట ప్రదం శంభో: య: పటేన్మంగళాష్టకమ్ ॥ 9

శక్తి సూక్త రహస్యార్థము

విద్య అంటే జ్ఞానము. జ్ఞానము అంటే గంగ లాంటిది. అది ఎప్పుడూ ప్రవహిస్తూనే వుండాలి గాని, అది నిలిచి పోకూడదు. నిలిస్తే నీరు పాడౌవుతుంది. ఈ జ్ఞాన గంగ ఏ ఒక్కరి సొత్తో కాదు, ఇది అందరిది మన అందరిది. దీనిని గోప్యముగా ఉంచకుండా అందరికీ అందు బాటలోకి తీసుకొని రావాలనే మన మహర్షులు ఎంతో తాపత్రయ పడినారు. జ్ఞాతులెవ్వరుం గొనలేని, కలుష మతులం జోరులెవ్వరు గొనలేని, సుజన తతికి దానమెంతగ చేసినన్ దరుగంబోని, విద్య మహనీయ రత్నమౌన్, విబుధులకును.

భావము: జ్ఞానముపెన్నిధి వంటిది. అది జ్ఞాతులువంచించి తీసుకోడానికి వీలులేనిది; దొంగలు అపహరించ లేనిది; దానము చేసినా తరగలేనిది పైగా వృద్ధినొందునది; ఇది ఒక అనర్ఘరత్నము.

శ్లో. ధనే నష్టే పున: ప్రాప్తుం శక్తిస్స్యాద్య స్య కస్యచిత్
గత కాలస్తు నాయాతి ఏవ మీశ్వర శాసనమ్

ధనము పోయిన నెటులైన దాని మరల
పొంద వచ్చును. కలిగిన ముందు చూపు.
కనగ గత కాల మును మరి కాన లేము.
దైవ శాసనమిది మీరు తలచ వలయు.

భావము: ధనమును మనము నష్టపోయినచో ఏదో విధముగ మరల దానిని సంపాదించ వచ్చును. కాని గడచిపోయిన కాలమును మాత్రము ఏ విధముగనూ కాడా వెనుకకు తిరిగి రాబట్టలేము. ఇది దైవ శాసనము. కావున మనం సకాలంలో విధ్యుక్త కర్మలనాచరించి ధర్మము వలన సుఖమును అంత్యమున పరమును పొందెదముగాక.

పలుకు చతురత, పదముల పరుగు తెఱంగు
విషయ వివరణ నిపుణత విదుషులకిల
తినంగ నమరుచు నభవముం గొనగ నిడవు.
పరమ పథమును గొన గురు పదమె శరణు.

భావము. పండితుల వాక్చాతుర్యము, అనర్గల పదప్రయోగ కౌశలము, శాస్త్రవ్యాఖ్యాన నైపుణ్యము మున్నగునవి భుక్తినిచ్చునే కాని ముక్తినివ్వజాలవు. ముక్తిని కేవలము సద్గురు పదములే ప్రసాదించం గలవు.

మంచి పనులకు కాలముం బంచి నడవ జన్మసార్థక్యమగు నిది సజ్జనోక్తి.

భావము: కాలము అమూల్యమైనదని తెలుసుకొని, దానిని వ్యర్థము చేయడం మహా దోషమను నిశ్చయబుద్ధితో కాలమును సదుపయోగము కావించవలె.

గడచిన క్షణమును వెనుకకు నడుపంగ మన వశమగునొకొ? నడువంగ వలయున్ వడివడి సమయము వెనుకనె. నడువకునికి హితమొదవదు. నడువుడు వడిగా.

భావము: ఆయుర్దాయము ఒక్క క్షణము (వ్యర్థముగా) గడిచిపోయినను ఎన్ని ప్రయత్నములు చేసిఅయినను దానిని తిరిగి వెనుకకు తీసుకొని రాలేము. (ఎంతటి మహానుభావులకయినను) సమయము వ్యర్థము అయినచో గొప్ప ప్రమాదము కలుగ చేయును కదా! అహో ఎంతటి ఆశ్చర్యకరమయిన విషయమిది!

కావున కాలము వ్యర్థము చేయక కాలముతో పాటుగా మనము కూడా మెలకువతో అప్రమత్తముగా నడువవలెను.

వేదముల యందు మహా శక్తి వంతమయిన మంత్రములలో పురుష సూక్తము, శ్రీ సూక్తము, నారాయణ సూక్తము, దుర్గా సూక్తము మొదలగునవి వేదమునకు శిరస్సు వంటివి. వేదము అంటే జ్ఞానము, జ్ఞానమంటే వెలుగు, వెలుగు అంటే ఆనందము,ఆనందమే శ్రీమహాలక్ష్మి. వేద స్వరూపిణి, వేద మాత అయిన శ్రీమహాలక్ష్మి యొక్క మంత్రం, వేదాన్తర్గతమైన శ్రీసూక్తము, సమస్త దారిద్ర్యములను పోగట్టగలిగే ఏకైక మహా మంత్రము.

జీవితాన్ని నీటితో నిండిన కుండతో పోలుస్తారు. అంటే అది ప్రాణానికి ప్రతీక. అందువలన ప్రార్థనలలో, పుణ్యకార్యాలలో, పట్టాభిషేకాలలో, నూతన గృహ ప్రవేశాలలో, తీర్థయాత్ర ప్రారంభ సమయాలలో కలశాన్ని త్రిమూర్త్యాత్మకంగా భావించి పూజించడం, విజయం కోసం ఆశీస్సులు కై కలశ ఆరాధన లేదా కలశ పూజ చేయడం సాంప్రదాయం.

ఒక రాగి, ఇత్తడి, వెండి, బంగారు లేక మట్టి పాత్రను తీసుకుని నిండా నీరుపోసి దానికి పసుపు కుంకుమ రాసి మూడు చోట్ల కుంకుమ బొట్లు పెట్టాలి. కలశ జలంలోగంధం, అక్షతలు, పుష్పాలు ఉంచాలి. అందులో నాలుగు మావిడి ఆకులు ఒక కొబ్బరికాయ ఉంచి దాని చుట్టూ పసుపు దారం చుట్టి మంత్రపూర్వకముగా భగవదారాధన చేసి నిలిపిన దేవతా మూర్తి కలశము. దానిలో నవరత్నములు వేయు సాంప్రదాయము.

ఈ కలశ స్థాపన ప్రారంభ సూచకముగా దోషములూ అవాంతరములూ కలుగకుండా నిరోధించు దైవశక్తి గా భావింతురు. ఈ పూర్ణ కుంభమును ఋషి, మహర్షి, రాజర్షి, బ్రహ్మర్షి, మరియు దేవర్షులకు, పెద్దలకు, పీఠాధిపతులకు, పూజనీయులకు స్వాగతము పలుకుటకునూ ప్రధానముగా శాస్త్రమున చెప్పబడినది.

సమస్త జీవులకు అధారమయినది ఈ జగత్తు మనుగడకు ప్రధానమైనదీ, నీరని మనకందరకూ తెలుసు. అంత పూజనీయమయినదీ ముఖ్యమయినదీ ప్రదానమయినదీ అను సంకేతము నిచ్చునటుల కలశములో ఉదకము పోయుట సాంప్రదాయమయినది. దానిపై ఉంచిన కొబ్బరికాయ, మరియూ ఆకులు పరిపూర్ణత్వమునకు సంకేతము. దానిచుట్టు చుట్టిన దారము ప్రేమానురాగాల బంధమునకు సంకేతము. కలశమునకు పూసిన పసుపు కుంకుమలు సౌభాగ్యమునకు సంకేతము ఇంత అంతరార్ధమున్న కలశము అన్ని శుభములకూ ఆదియూ, మంగళకరము అను భావమున కలశస్థాపన పూజ ముందు చెయ్యవలెను.

ఈకలశములోని నీరు సమస్థ పుణ్య నదులనుండి వచ్చినదనీ, సమస్త వేద వేదాంగ ముల,మంత్రముల సారమని సకల దేవతలూ అందులో చేరివున్నారను భావముతో మంత్రపూర్వకముగా వారిని ఆహ్వానించుట జరుగును. ఈ కలశమును పూజించుట విశ్వమునందలి సకల దేవతామూర్తులను పూజించుటయే అను భావము కలుగును. ఇంత పవిత్రమయిన జలము సకల అభిషేకములకూ దైవకార్యములకూ వాడదగినదని భావము. ఈ మహాభిషేకమూ కుంభాభిషకమూ సలక దేవతలకూ ప్రీతిపాత్రమయినదని విశ్వాసము.

క్షీరసాగర మధనము జరిగినపుడు పరమాత్మ ఒక కలశముతో ఉద్భవించి అందులోని అమృతమును దేవతలకు పంచెను. దానివలన వారు మరణమూ వార్ధక్యమూ నాశనములేనివారని నమ్మకము. ఈ జలము అనంతమయినది అని విస్వాసము.ఇట్టి పుణ్యజలముతోను,పూర్ణత్వమునకు సంకేతము కొబ్బరికాయ, పవిత్రతకు సంకేతమయిన మామిడాకులు శౌభాగ్య చిహ్నములు. పసుపు కుంకుమ వేదమంత్ర మిళితమయిన ఈ కలశము పూజనీయము పవిత్రము.

కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర స్సమాశ్రిత:। మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా: స్మృతా: ॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా । ఋగ్వేదో థ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణ: ॥
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితా:। ఆయాంతు దేవ పూజార్థం సకల దురిత క్షయ కారకా: ॥

కలశ ముఖంలో విష్ణుమూర్తి, కంఠ భాగంలో శివుడు, మూల భాగంలో బ్రహ్మదేవుడు, మధ్య భాగంలో మాతృగణాలు ఆశ్రయించి ఉన్నారు. కలశంలోని జలాల్లో సాగరాలన్నీ, సప్తద్వీపాలతో కూడిన భూమి, ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేదాలు, వేదాంగాలతో సహా సమస్త దేవతా గణాలాశ్రయించి ఉన్నారు. సమస్త పాపాలను తొలగించడానికి వారంతా వచ్చెదరు గాక!

జీవుల పుట్టుకకు కారణమైన ప్రకృతి పురుషులలో ప్రకృతి స్వరూపిణి యైన జగన్మాతయగు ఆది శక్తి ఉపాసించు మంత్రమే శక్తి సూక్తము. ముగ్గురమ్మలలో ఒకరైన ఆది శక్తి ఈ సూక్తమునకు అధిష్టాన దేవత. పదిహేను ఋక్కులతో, పదిహేను వేదమంత్రములతో ఆది శక్తి కీర్తింప బడినది. పాడ్యమి మొదలుకొని పౌర్ణమి వరకు గల 15 రోజులలో, 15 కళలతో, రోజుకు ఒక్కో కళ చొప్పున వృద్ధి చెందుతూ పౌర్ణమి నాటి చంద్ర బింబములో షోడశిగా వెలుగొందే జగన్మాత యొక్క చంద్ర కళకు రహస్య సంకేతమిది. గురుముఖత: నేర్చుకొని, స్వరయుక్తముగా సామాన్యుడు సహితము ఈ సూక్తమును ఉపాసించ వచ్చును.వారు మరణమూ వార్ధక్యమూ నాశనములేనివారని నమ్మకము. ఈ జలము అనంతమయినది అని విస్వాసము.ఇట్టి పుణ్యజలముతోను,పూర్ణత్వమునకు సంకేతము కొబ్బరికాయ, పవిత్రతకు సంకేతమయిన మామిడాకులు

సౌభాగ్య చిహ్నములు. పసుపు కుంకుమ వేదమంత్ర మిళితమయిన ఈ కలశము పూజనీయము పవిత్రము.

దారిద్ర్య నాశనము కొఱకు, దుఖ నాశనము కొఱకు, కష్టములు తొలుగుట కొరకు, అన్న వస్త్రములు సమృద్ధిగా ఉండుట కొఱకు, సౌఖ్యము, సౌభాగ్యము, సౌందర్యము కొఱకు ఈ ఉపాసన చేయవచ్చును. అష్టైశ్వర్య సిద్ధి, అధికార ప్రాప్తి, మహా భాగ్యము, భోగము, ఆనందము, సుఖ సంతోషముల కొఱకు, శాంతి కొఱకు, సత్సంతానము, వంశాభి వృద్ధి, మోక్ష ప్రాప్తి కొఱకు ఈ శక్తి సూక్త పఠనము చేయుట చాలా చాలా ఉత్తమము.

ఉదయమే తలారా స్నానం చేసిన మహర్షి మరీచి కుమార్తె పూర్ణిమ పొడుగాటి, ఒత్తైన జుట్టు ఆరడానికి అలాగే వదిలేసింది. గంగా తరంగాల్లా ఆమె వీపు మీద పరుచుకొన్న జుట్టు, అతి కోమలమైన ముఖారవిందం, తెల్లటి చీరతో పోటీపడుతున్న ఆమె శరీర ఛాయ, పొడుగాటి తెల్లటి వ్రేళ్ళు తమలపాకుల్ని పిప్లాద శిలా లింగము చుట్టూ అలంకరిస్తున్నాయి.

దక్షప్రజాపతికి కొమార్తెలు ఇరువదినలువురు. వారిలో శ్రద్ధ, లక్ష్మి, ధృతి, తుష్టి, పుష్టి, మేధ, క్రియ, బుద్ధి, లజ్జ, వపువు, శాంతి, సిద్ధి, కీర్తి ఈపదిమువ్వురు ధర్ముని భార్యలు. చంద్రుని భార్యలు. అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషక్కు, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి అనువారు. మహర్షి కశ్యప భార్యలు అయిన దక్షుని కుమార్తెలు దితి, అదితి, వినత, కద్రువ, సురస, అరిష్ట, ఇల, ధనువు, సురభి, చేల, తామ్ర,వశ, ముని కూడా పిప్లాద శిలా లింగము దాని చుట్టూ శివ అష్ట మూర్తు లైన, భవ మూర్తి ,సర్వ మూర్తి, ఈశాన మూర్తి ,పశు పతి మూర్తి ,రుద్ర మూర్తి ,ఉగ్ర మూర్తి ,భీమ మూర్తి, మహాదేవ మూర్తుల జల లింగ, భూలింగ, సూర్య లింగ, యాజమాన లింగ, అగ్ని లింగ, వాయు లింగ, ఆకాశ లింగ, చంద్ర లింగాలు అపురూపమైనలోకకల్యాణ దయకమైన ఈ 30 రకాల శివలింగాలను ఒకోక్కోరుగా బిల్వ పత్రాలతోఅలంకరిస్తున్నారు.



F13 http://sivkishen.wikia.com/wiki/File:Dance_of_Apsaras.JPG

మహర్షి మరీచి కుమార్తె పూర్ణిమ ధవళ వస్త్రధారిణి అయ్యి మనస్సంతా లగ్నం చేసి లయ బద్ధంగా అతి శ్రావ్యంగా ఆదిశక్తి సూక్తం తో అమ్మ వారికి అభిషేకముప్రారంభించినది.

దానికి అనుగుణంగా రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘృతాచి, సహజన్య, నిమ్లోచ, వామన, మండోదరి, సుభోగ, విశ్వాచి, విపులానన, భద్రాంగి, చిత్రసేన, ప్రమోచన, ప్రమ్లోద, మనోహరి, మనోమోహిని, రామ, చిత్రమధ్య, శుభానన, సుకేశి, నీలకుంతల, మన్మదోద్దపిని, అలంబుష,

మిశ్రకేశి, ముంజికస్థల, క్రతుస్థల, వలాంగి, పరావతి, మహారూప,మరియు శశిరేఖ 32 అప్సరసలు నాట్యం చేయసాగారు,

నాట్యనికి అనుగుణంగా సరస్వతి దేవి వీణవాయిస్తూ ఉంటే బ్రహ్మ తాళం వేస్తున్నాడు. శ్రీ మహాలక్ష్మీ పూర్ణిమ తో జతకలిపి గానం చేస్తూ ఉంటే, శ్రీహరి మృదంగం వాయిస్తున్నాడు. ఇంద్రుడు వేణునాదంతో పులకింపచేస్తున్నాడు! అట్టి మహిమాన్వితమైన సమయమందు దధీచి మహర్షి తో పాటు బ్రహ్మాది అష్టదిక్పాలకులు, దేవగంధర్వ, ఋషి పుంగవులు, మంత్ర ద్రష్ట ఋషులు, మునులు, అజాలు, పృష్ణులు సిద్ధులందరూ పరమాత్మ స్వరూపాన్ని కొలుస్తూ ఉన్నారు. మహారూప,మరియు శశిరేఖ 32 అప్సరసలు నాట్యం చేయసాగారు.

నాట్యనికి అనుగుణంగా సరస్వతి దేవి వీణవాయిస్తూ ఉంటే బ్రహ్మ తాళం వేస్తున్నాడు. శ్రీ మహాలక్ష్మీ పూర్ణిమ తో జతకలిపి గానం చేస్తూ ఉంటే, శ్రీహరి మృదంగం వాయిస్తున్నాడు. ఇంద్రుడు వేణునాదంతో పులకింపచేస్తున్నాడు! అట్టి మహిమాన్వితమైన సమయమందు దధీచి మహర్షి తో పాటు బ్రహ్మాది అష్టదిక్పాలకులు, దేవగంధర్వ, ఋషి పుంగవులు, మంత్ర ద్రష్ట ఋషులు, మునులు, అజాలు, పృష్ణులు సిద్ధులందరూ పరమాత్మ స్వరూపాన్ని కొలుస్తూ ఉన్నారు.

వారు అందరూ శివలింగాల పై ఉదకము చల్లుచూ ఏక కంఠముతో ఆదిశక్తిని ఈ విధముగా స్తుతిస్తున్నారు.



F14 **http://sivkishen.wikia.com/wiki/File:Sri_Rudram.jpg**

1)సర్వస్య బుద్ధిరూపేణ జనస్య హృది సంస్థితే !
స్వర్గాపవర్గదే దేవి నారాయణీ నమోస్తుతే !!
2)కలా కాష్టాధిరూపేణ పరిణామ ప్రదాయిని !
విశ్వస్యో పరథౌ శక్తే నారాయణీ నమోస్తుతే !!
3)సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాదికే !
శరణ్యే త్రియంబకే గౌరి నారాయణీ నమోస్తుతే !!
4)సృష్టి స్థితి వినాశానాం శక్తి భూతే సనాతని !
గుణాశ్రయే గుణమద్యే నారాయణీ నమోస్తుతే !!
5)శరణాగత దీనార్థ పరిత్రాణ పరాయణే !
సర్వస్యార్తి హరే దేవీ నారాయనీ నమోస్తుతే !!

6)హంస యుక్త విమానస్తే బ్రహ్మణీ రూప ధారిణీ !
కౌసాంభక్షరికే దేవీ నారాయణీ నమోస్తుతే !!
7)త్రిశూల చంద్రాహిధరే మహా వృషభ వాహినీ !
మాహేశ్వరీ స్వరూపేణ నారాయణీ నమోస్తుతే !!
8)మయూర కుక్కుట వృతే మహాశక్తి ధరే నఘే !
కౌమారీ రూప సంస్థానే నారాయణీ నమోస్తుతే !!
9)శంకచక్ర గధా షాంగ గ్రిహీత పరమాయుధే !
ప్రసీద వైష్ణవీ రూపే నారాయణీ నమోస్తుతే !!
10)గ్రిహీతో గ్రమహ చక్రే దంస్ట్రో ధ్రిత వసుంధరే !
వరాహ రూపిణీ శివే నారాయణీ నమోస్తుథే !!
11)నృసింహ రుపేనోగ్రేణ హంతు దైత్యాన్ క్రితోధ్యమే !
త్రైలోక్యత్రాణ సహితే నారాయణీ నమోస్తుతే !!
12)కిరీటిణి మహావజ్రే సహస్రణ నయనోజ్వలే !
వృధప్రాణ హరే చైంద్రి నారాయణీ నమోస్తుతే !!
13)శివ ధూతే స్వరూపేణ హతదైత్య మహాబలే !
ఘోరరూపే మహారావే నారాయణీ నమోస్తుతే !!
14)దంస్ట్రా కరాల వదనే శిరోమాలా విభూషణే !
చాముండే ముండ మదనే నారాయణీ నమోస్తుతే !!
15)లక్ష్మీ లజ్జే మహా విధ్యే శ్రధే పుష్టి స్వధే ధ్రువే !
మహా రాత్రి మహావిధ్యే నారాయణీ నమోస్తుతే !!
16)మేదే సరస్వతీ వరే భూతి బాబ్రవి తామసి !
నియతే త్వం ప్రసీదేసే నారాయణీ నమోస్తుతే !!
17)సర్వ స్వరూపే సర్వేశే సర్వ శక్తి సమన్వితే !
భయేభ్య స్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోస్తుతే !!
18)ఏతత్యే వదనం సౌమ్యం లోచనత్రయ భూషితం !
పాతు న సర్వభీతిభ్య కాత్యాయణీ నమోస్తు తే !!
19)జ్వాలా కరాళ మత్యుగ్రం అశేషా సుర సూదనం !
త్రిశూలం పాతు నో భీతే భద్ర కాళీ నమోస్తుతే !!
జ్వాలా కరాళ మత్యుగ్రం అశేషా సుర సూదనం !
త్రిశూలం పాతు నో భీతే భద్ర కాళీ నమోస్తుతే !!
ఓం శూల పాణీయే నమః శివో: హం ప్రతిష్ఠితోభవ.
**ధ్యానం:** పుష్పములు చేతపట్టుకొని
శ్లో ॥ శుద్ధస్పటిక సంకాశం త్రినేత్రం పంచవక్త్రం।
గంగాధరం దశభుజం సర్వాభరణ భూషితం॥
నీలగ్రీవం శశాంకాంకం! నాగ యజ్ఞోపవీతినం॥
వ్యాఘ్రు చర్మోత్తరీయంచ వరణ్యే మభయప్రదం॥
కమండల్వక్ష సూత్రభ్యామాన్వితం శూలపాణినం ।
జ్వలంతం పింగళజటా శిఖాముద్యోత ధారిణం॥
అతృతేనాప్లుతం హృష్టముమాదేహార్ధ ధారిణం।
దివ్యసింహాసనాసీనం! దివ్య భోగ సమన్వితం॥
దిగ్దేవతా సమాయుక్తం ! సురా సుర నమస్కృతం।
నిత్యం చ శాశ్వతం శుద్ధం ధ్రువమక్షరమవ్యయం
సర్వవ్యాపిన మీశానమేవం వై విశ్వరూపిణం॥

**ఆవాహనం:**

మానోమహాన్తముతమానో అర్భకం మాన ఉక్షన్తముత మాన ఉక్షితమ్।
మానోవధీః పితరం మోతం మాతరం ప్రియమాస్తనస్త నువో:॥ రుద్రదీరిషు॥
ఓం శివాయనమ: ఆవాహయామి ।
(పుష్పములతో నమకము నందలి యాతే రుద్రయను ప్రథము మంత్రముచే పుష్పాసనము సమర్పిస్తున్నారు.)

**ఆసనం:**

(మం) యాతేరుద్ర శివాతనూరఘోరా పాపకాశినీ ॥
తయానస్తనువాశంతమయా గిరీశన్తాభిచాకశీహి ॥
ఓం మహేశ్వరాయ నమ: పుష్పం సమర్పయామి
(అక్షతలు సమర్పిస్తున్నారు.)

**పాద్యం:**

(మం) యామిషుం గిరిశన్త హస్తే భిభర్ష్యస్తవే
శివాం గిరిత్రతాంకురు మహిగం సీ: పురుషంజగత్
ఓం శంభవే నమః పాద్యం సమర్పయామి.
(ఉదకము సమర్పిస్తున్నారు.)

**అర్ఘ్యం:**

(మం) శివేన వచసా త్వా గిరిశాచ్ఛా వదామసి ।
యదానస్సర్వమిజ్జగదయక్ష్మగం సుమనాఅసత్ ॥
ఓం భర్గాయ నమ: అర్ఘ్యం సమర్పయామి.
(నీరు చల్లు తున్నారు.)

**ఆచమనం:**

(మం) అధ్య వోచద ధివక్త్రా ప్రథమో దైవ్యోభిషక్
అహాంగ్ హీశ్చ సర్వానమ్భజస్సర్వాశ్చ యాతుధాయన్య
ఓం శంకరాయ నమ: ఆచమనీయం సమర్పయామి.
(ఉదకమును విడుస్తున్నారు.)

**స్నానం :**

(మం) అసౌ యస్తామ్రౌ అరుణ ఉతబభ్రుసుమంగళ:
యే చేమాగం రుద్రా అభితోదిక్షు ॥
శ్రితాస్సహస్ర శోవై షాగం హేడ ఈమహే ॥
ఓం శాశ్వతాయ నమ: శుద్ధోదకస్నానం సమర్పయామి.
(నీరు చల్లు తున్నారు.)
పంచామృతస్నానం
ఆప్యాయస్వమేతుతే విశ్వతస్సోమవృష్టియం।
భవా వాజస్య సంగధే: ॥
ఓం పశుపతయే నమ: క్షీరేణ స్నాపయామి .
(స్వామికి పాలతో స్నానము చేయు స్తున్నారు)
ధధిక్రావుణ్ణో అకారిషం జిష్ణోరస్వశ్యవాజిన: ।
సురభినో ముఖాకరత్ప్రమణ అయుగంషితారిషత్ ॥
ఓం ఉమాపతయే నమ: దధ్యాస్నాపయామి .
(స్వామికి పెరుగుతో స్నానము చేయు స్తున్నారు)
శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవేవస్సవితోత్పునా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరస్మిభిః॥
ఓం పరబ్రహ్మణే నమ: అజ్యేన్న స్నాపయామి.
(స్వామికి నెయ్యితో స్నానము చేయుస్తున్నారు)

మధువాకా యతాయుతే మధుక్షరంతి సింధవ:
మాధ్వీన్నస్సంత్వోషమాధీః మధునక్తముతోషినీ ॥
మధువత్పార్థిగం రజ: మధుదౌరస్తున: స్థితా: ।
మధుమాన్నో వనస్పతిర్మధురాగం (అస్తు) సూర్య: మాధ్వీర్గావో భవంతున:॥
ఓం బ్రహ్మాధిపాయనమ: । మధునా పపయామి
(స్వామికి తేనెతో స్నానము చేయు స్తున్నారు)

**స్వాధు:**

సవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ
సహనేతునామ్నే ! స్వాదుర్మిత్రాయ వరుణాయ
వాయవే బృహస్పతయే మధుమాగం అదాభ్య:
ఓం పరమేశ్వరాయ నమ:! శర్కరాన్ స్నపయామి.
(స్వామికి పంచదారతో స్నానము చేయు స్తున్నారు)
యా: ఫలవీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీ:
బృహస్పతి ప్రమాతోస్తానో ముస్వగ్ హంస: ॥
ఓం ఫాలలోచనాయ నమ: ఫలోదకేన స్నాపయామి
(స్వామికి కొబ్బరినీళ్ళతో స్నానము చేయు స్తున్నారు)
(తతః నమకచమకపురుషసూక్తేన శుద్ధోదకస్నానం కుర్యాత్)
అపోహిష్టామయోభువ: తాన ఊర్జేదధాతన।
మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరస: ।
తస్మా అరంగ మామవ: యస్యక్షయాయ జిన్వధ॥
అపోజన యధాచన:
ఓం అష్టమూర్తయే నమ: శుద్ధోదకస్నానం సమర్పయామి.
(స్వామికి నీళ్ళతో స్నానము చేయు స్తున్నారు)

**అభిషేకము:**

(క్రింది మంత్రములను చదువుచు జలధార విడు స్తున్నారు)
ఓం నమస్తే రుద్రమన్యవ ఉతోత ఇషవే నమ:
నమస్తే అస్తుధన్వనే బాహుభ్యాముత తే నమ: ॥
తయాన స్తనువాశం తమయా గిరిశన్తాభి చాకశీహి ।
యామిషుం గిరిశన్త హస్తే భిభిర్వస్తవే
శివాం గిరిత్రతాంకురు మహిగం సీ: పురుషంజగత్ ॥
శివేన వచసా త్వా గిరిశాచ్చా వదామసి।
యదానస్సర్వమిజ్జగదయక్ష్మగం సుమనా అసత్ ॥
అధ్య వోచద ధివక్తా ప్రథమో దైవ్యోభిషక్ ।
అహంగ్ హీశ్చ సర్వానమ్భజస్సర్వాశ్చ యాతుధాయన్య: ॥
అసౌ యస్తామ్రో అరుణ ఉతబభ్రుసుమంగళ:
యే చేమాగం రుద్రా అభితోదిక్షు:॥
శ్రితాస్సహస్ర శోవై షాగం హేడ ఈమహే
అసౌయో పరస్పతి: నీలగ్రివో విలోహిత:
ఉతైనం గోపా అదృశన్నదృశన్నుదహార్య:
ఉత్తైనం విశ్వాభూతాని సదృష్టో మృడయాతిన:॥
నమోఅస్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయ మీఢుషే ।
అథోయే అస్య సత్వానో హం తేభ్యో కరం నమ:
ప్రముంచ ధన్వన స్వముభయోరార్త్ని యోర్జ్యామ్
యశ్చతే హస్త ఇషవ: పరాతా భగవోవ ప

అవతత్యదనుష్ట్వగం సహస్రాక్ష శతషుధే ॥
నిశీర శల్యానాం ముఖాశివో నస్సుమానాభవ ॥
విజ్యం ధను: కపర్దినో విశల్యో బాణవాగం ఉత ॥
అనేశన్న స్యేషవ అభురస్య నిషంగధి:॥
యాతే హేతిర్మీఢుష్టమ హస్తేబభూవతే ధను:
తయా స్మానిశ్వత స్త్వమయక్ష్మ యా పరిభుజ ॥
నమస్తే అస్త్వాయుధాయాతా నాత య ధృష్ణవే
ఉభాభ్యాముత నమో బాహుభ్యా తవ ధన్వనే:
పరితే ధన్వనోహేతిరస్మాన్వృణక్తు విశ్వత:
అథోధియ ఇషు స్తవా రే అస్మిన్న దేహితమ్ ॥
మానో మహాన్త ముతమానో అర్భకం మాన ఉక్షన్త
ముతమాన ఉక్షితమ్ ।
మానో వధీ: పితరం మోతమాతరం
ప్రియామానస్తనువో: రుద్రరీరిష: ॥
మానస్తోకే తనయే మాన ఆయుషిమానో గోషుమానో
అశ్వేషిరీరిష: వీరాజన్మానో రుద్రభామితో వధు: ఇర్హవిష్మన్తో నసుసావిధేమ తే ॥
అణోరణీయా మహామేవకత్వం మహానహం విశ్వ మదం వచైత్రం
పురాతనోహం పురుషోహమీశో హిరణ్యయోహం శిరూప మస్తి ॥
ఓం మృత్యుంజయాయ నమ: అభిషేకం సమర్పయామి.

**వస్త్రం:**

(మం) అసౌ యో వసర్పతి నీలగ్రీవో విలోహిత:
ఉతైనం గోపా అదృశన్నదృశన్ను దహార్య:
ఉతైనం విశ్వభూతానిస: దృష్టో మృడయాతిన:
ఓం మృడాయ నమ: ? వస్త్రయుగ్మం సమర్పయామి.

**కటిబంధనము:**

(మం) దీర్ఘాయుత్వాయజదృష్టిరస్మితం జీవామివరద:
పురూచరాయ సోషమభిసంవ్య యిష్యే ।
ఓం భూతేశాయ నమ: కటిబంధేనవస్త్రం సమర్పయామి.

**భస్మదారణం:**

(మం) అగ్నిరితభస్మ వాయురిత భస్మజమితి
భస్మస్థలమితి భస్మ వ్యోమేతిభస్మ సర్వగం హవాయ ఇదగం సర్వంభస్మ।
(మం) త్ర్యంబకం యజామహే ఉగంధిం పుష్టివర్ధనమ్
ఉర్వారుకమివబంధనాన్మృత్యోరుక్షీయమా మృతాత్ ।
ఓం శర్వాయ నమ: ఇతి భస్మధారణం.

**యజ్ఞోపవీతం:**

(మం) యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్ ।
<యుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజ: ॥
ఓం సర్వేశ్వరాయ నమ: యజ్ఞోపవీతం సమర్పయామి.

**గంధం:**

(మం) యోవైరుద్రవ: యశ్చసోమో భూర్భువ
సువస్తస్మై నమోనమశ్శీర్ షంజనదోం విశ్వరూపోసి
గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీశిణీం
ఈశ్వరీగం సర్వభూతానాంత్వామిహోపహ్వయేశ్రియం
ఓం సర్వజ్ఞాయ నమ: గంధం విలేపయామి.

(గంధం చల్లుతున్నారు.)

**అక్షతలు:**

(మం) (యనే తే పరాయణే దూర్వారోహస్తు పుష్పిణః
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహాణిమే ॥
ఓం సదాశివాయ నమః అక్షతాన్ సమర్పయామి.
(అక్షతలు సమర్పిస్తున్నారు)

**బిల్వపత్రం:**

(మం) యావై రుద్రస్య భగవాన్యశ్చ సూర్యోభూర్భువ
సువస్తస్మైవై జనమోనమశ్శీర్ షంజనదో విశ్వరూపోసి॥
శ్లో ॥ అమృతోద్భవ శ్రీవృక్షం శంకరస్య సదాప్రియా।
తత్తేశంభో ప్రయచ్ఛామి బిల్వపత్రం సురేశ్వర ॥
త్రిశాఖై ర్బిల్వపత్రైశ్చ అచ్ఛిద్రైః కోమలై శుభైః ।
తవపూజాం కరిష్యామి అర్పయేత్పరమేశ్వరః ॥
గృహాణ బిల్వపత్రాణి సుపుష్పాణి మహేశ్వరః ।
సుగంధేన భవానీశ హివత్త్వం కుసుమప్రియః ॥
ఓం అభయాయ నమః బిల్వపత్రాణి సమర్పయామి.
(బిల్వపత్రములు వేస్తున్నారు. అనంతరం అష్టోత్తరశతనామైర్వాత్రిశతనామైర్వా సహస్ర నామైర్వాప్రపూజయేత్

**అథాంగపూజ:**

ఓం శంకరాయ నమః పాదౌ పూజయామి.
ఓం శివాయ నమః జంఘే పూజయామి.
ఓం మహేశ్వరాయ నమః జానునీ పూజయామి.
ఓం త్రిలోకేశాయ నమః ఊరుం పూజయామి.
ఓం వృషాభారూఢాయ నమః గుహ్యం పూజయామి.
ఓం భస్మోద్ధోళిత విగ్రయా నమః కటిం పూజయామి.
ఓం మృత్యుంజయాయ నమః నాభిం పూజయామి.
ఓం రుద్రాయ నమః ఉదరం పూజయామి.
ఓం సాంబాయ నమః హృదయం పూజయామి.
ఓం భుజంగభూషణాయ నమః హస్తౌ పూజయామి.
ఓం సదాశివాయ నమః భుజౌ పూజయామి.
ఓం విశ్వేశ్వరాయ నమః కంఠం పూజయామి.
ఓం గిరీశాయ నమః ముఖం పూజయామి.
ఓం త్రిపురాంతకాయ నమః నేత్రాణి పూజయామి.
ఓం విరూపాక్షాయ నమః లలాటం పూజయామి.
ఓం గంగాధరాయ నమః శిరః పూజయామి.
ఓం జటాధరాయ నమః మౌళీం పూజయామి.
ఓం పశుపతయే నమః సర్వాణ్యంగాని పూజయామి.
ఓం పరమేశ్వరాయ నమః పూజయామి.

**లింగపూజ:**

ఓం నిధనపతయే నమః
ఓం నిధనపతాంతికాయై నమః
ఓం ఊర్ధ్వాయ నమః
ఓం హిరణ్యాయ నమః
ఓం సువర్ణాయ నమః
ఓందివ్యాయ నమః

ఓం భవాయ నమ:

ఓం శర్వాయ నమ:

ఓం శివాయ నమ:

ఓం జ్వలాయ నమ:

ఓం అత్మాయ నమ:

ఓం పరమాయ నమ:

ఓం ఊర్థ్వలింగాయ నమ:

ఓం హిరణ్యలింగాయ నమ:

ఓం సువర్ణలింగాయ నమః

ఓం దివ్యలింగాయ నమః

ఓం భవలింగాయ నమః

ఓం శర్వలింగాయ నమః

ఓం శివలింగాయ నమః

ఓం జ్వలలింగాయ నమః

ఓం ఆత్మలింగాయ నమః

ఓం పరమలింగాయ నమ:

**ధూపం:**

నవవస్త్వా ధూపయంతు । గాయత్రే ఛందసాంగి
రస్వద్రుద్రాస్త్వా భూపయంతు । త్రైష్టుభేన ఛందసాంగి
రస్వదాదితాస్త్వా ధూపయంతు । జగతేన ఛందసాంగి
రస్వదిం బ్రస్త్వా ధూపయత్వం । గిరిస్వదివ్వష్ణుస్త్వా ధూపయర్వంగిరస్వ ।
వ్వరుణత్వా ధూపయత్వం గిరిస్వదదలిప్తా దేవీర్విశ్వ దేవ్యాపతీ ।
పృథీవ్యాస్పభస్థేంగిదసర్దనత్యనట దేవానాం త్వాపత్నీ ।
ఓం భీమాయ నమ: ధూపమాఘ్రాపయామి.
(ఎడమచేతితో గంటను వాయిస్తూన్నారు)

**దీపం:**

ఆపాణి పాదోహ మంచిత్తపశ్శ్యం, పశ్వామ్య చక్షుస్స
శృణోన్యకర్ణ: సవేత్తివేద్యం నదతపాప్తి, వేత్తాత మహురగ్ర్యం పురుషం మహంతం
సర్వవ్యాపిన మాత్మానం క్షీరే సర్పి శివార్పితంసా
ఆత్మవిద్యా తపోమూలం త్ర్వహోమ్మపవిషదమ్॥
నతత్ర సూర్యోభాతిన: చంద్రతారకం
నేమావిద్యుతో భాంతికురో యమగ్ని తస్యభాసా సర్వమిదమ్ విభాతి ॥
ఓం మహాదేవాయ నమ: దీపం దర్శయామి.
(ఎడమచేతితో గంటను వాయిస్తూన్నారు)

**నైవేద్యం:**

(మం) దేవసవితః ప్రసువసత్యంత్వర్తేన పరిషంచామి
అమృతమస్తు అమృతోప స్తరణమసి స్వాహా ॥
(మహా నైవేద్యం కొరకు ఉంచిన పదార్థముల చుట్టూ నీరు చిలకరిస్తూన్నారు.)

ఓం భూర్భువ స్సువ:, ఓం త తసవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యోన: ప్రచోదయాత్, సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణ మసి,

(మహా నైవేద్య పదార్థముల పై కొంచెం నీరు చిలకరించి కుడిచేతితో సమర్పిస్తూన్నారు.)
(ఎడమచేతితో గంటను వాయిస్తూన్నారు)
ఓం ప్రాణాయస్వాహా ఓం అపానాయ స్వాహా,

ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదనాయ స్వాహా
ఓం సమనాయ స్వాహా ఓం బ్రహ్మణే స్వాహా.
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రఃప్రచోదయాత్
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.
అమృతాభిధానమపి ఉత్తరాపోశనం సమర్పయామి
హస్తౌ పక్షాళయామి? పాదౌ ప్రక్షాళయామి శుద్ధాచమనీయం సమర్పిస్తున్నారు

**తాంబూలం:**

(మం) ఉమారుద్రాయ తవసే కపర్థినేక్షయద్వీరాయ
ప్రభరామహామతిం । యథావశ్శమ అద్విపదే
చతుష్పదే విశ్వం పుష్టంగ్రామే అస్మిన్న నాతురమ్॥
ఓం త్రిపురాంతకాయ నమః తాంబూలం సమర్పయామి.
తాంబూలం చర్వణానంతరం శుద్ధాచమనీయం సమర్పిస్తున్నారు

**నీరాజనం:**

శ్లో ॥ పరానంద చిదాకాశ పరబ్రహ్మ స్వరూపికా ।
నీరాజనం గృహాణేశ నందాఖ్యం సదాశివ ॥
(మం) అర్యప్రజామే గోపాయ సర్వప్రజామే గోపాయ అమృతత్వాయ జీవసే జనిష్యమాణాంచ ।
అమృతేసత్యే ప్రతిష్టితామ్ అధర్వపితుంమే గోపాయ రసమన్న మిహాయుషే అదబ్ధాయో శీతతనో అవిషన్న పితుంకృణుః
స్వపశూన్మే గోపాయః ద్విపాదో యే చతుష్పదః అష్టాశ పాశ్చాయ ఇహాగ్నే ।
యేచైక్ శపా అనుగాః సప్రధస్సభాంమే గోపాయ యేచక్యాస్సభాసదః
తానింద్రియావతః కురుసర్వమయూరు పానతామ్ హేర్బుధ్ని య మంత్రం మే గోపాయ యమృషయస్త్రై విదావిదుః॥
ఋచుస్సామాని యజూగంషిపాహి శ్రీరమృతానతామ్। మానో వాగంసీ జాతవేదోగామశ్వం పురుషం జగత్ అభిభ్రదగ్న గహేశ్రియా మా పరిపాలయా
సామ్రాజ్యం చ విరాజం చాభి శ్రీర్యాచనో గృహలక్ష్మీ రాష్ట్రస్యయ ముఖేతయా మానగం
సృజామసినం తత శ్రీరస్తు: నిత్యమంగళాని భవంతు.
ఓం సదాశివాయ నమః కర్పూరనీరాజనం సమర్పయామి.
(ఎడమచేతితో గంటను వాయించుచూ కుడిచేతితో హారతిస్తున్నారు అనంతరం ఆచమనీయం సమర్పిస్తున్నారు.)

**మంత్రపుష్పమ్:**

ఓం సహస్ర శీర్ షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం,
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదం.
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగం హరిం.
విశ్వమేవేదం పురుషస్త ద్విశ్వముపజీవతి,
పతిం విశ్వస్యాత్మేశ్వరగం శాశ్వతగం శివమచ్యుతం
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం,
నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః,
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః
నారాయణపరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః
యచ్చకించిజ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతే పివా,
అంతర్బహిశ్చ త త్సర్వం వ్యాప్య నారాయణ స్థితః
అనంతమవ్యయం కవిగం సముద్రేంతం విశ్వశంభువం
పద్మకోశ ప్రతీకాశగం హృదయం చాప్యధోముఖం,
అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరి తిష్ఠతి,
జ్వాలామాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్,
సన్తతగం శిలాభిస్తు లంబత్యాకోశ సన్నిభం.
తస్యాన్తే సుషిరగం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠతం,
తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః

సోஉగ్రభు గ్స్విభజ న్తిష్ఠ న్నాహార మజర: కవి:
తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా,
సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తగ:,
తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థిత:,
నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా,
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వత్యణూపమా,
తస్య శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థిత:,
స బ్రహ్మ స శివ స్స హరిస్సేంద్ర స్సోక్షర: పరమ: స్వరాట్.
రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే,
నమో వయం వై శ్రవణాయ కుర్మహే
స మే కామా న్కామకామాయ మహ్యం
కామేశ్వరోవైశ్రవణో దదాతు.
కుబేరాయవైశ్రవణాయ, మహారాజాయ నమ:
ఓం తద్బ్రహ్మ ఓం తద్వాయు: ఓం తదాత్మా
ఓం తత్సత్యం ఓం తత్సర్వం ఓం తత్పురోర్నమ:.
అన్తశరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వ మింద్రస్త్వగం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మస్త్వం ప్రజాపతి: ।
త్వం తదాప అపోజ్యోతి రసో మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥
~~ఈశాన్యస్సర్వవిద్యానామీశ్వరస్సర్వభూతానాం బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోధిపతిర్బ్రశివోమే అస్తుదా శివోం~~
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నోరుద్రః ప్రచోదయాత్ ॥
(అని మంత్ర పుష్పం సమర్పించి లేచి నిలబడి ముకళితహస్తులై యున్నారు)

**ఆత్మప్రదక్షిణ** (కుడివైపుగా 3 సార్లు ఆత్మప్రదక్షిణం చేయుచున్నారు)

యానికానిచ పాపాని జన్మాంతరకృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే.
పాపోహం పాపకర్మాహం పాపాత్మ పాపసంభవః,
త్రాహి మాం కృపయా దేవ శరణా గతవత్సల.
శ్రీ సదాశివాయ నమశ ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

**అర్పణం:**

శ్లో ॥ యస్యస్మృత్యాచనామోక్త్యా తప: పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందేతమీశ్వరం॥
మంత్రహీనం క్రియాహీనమ్ భక్తిహీనం మహేశ్వర
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥
సుప్రీత స్సుప్రసన్నో వరదోభవతు
శ్రీ సదాశివ ప్రసాదం శిరసా గృహ్ణామి ॥
(పుష్పాదులు శిరస్సున ధరించున్నారు.)

**తీర్థస్వీకరణం:**

శ్లో ॥ అకాలమృత్యుహరణం సర్వవ్యాధి నివారణం
సమస్త పాపక్షయకరం శివపాదోదకం పావనం శుభం ॥

ప్రసూతి తన భర్త దక్షప్రజాపతి మృతు కళేబర మొండెము దగ్గరే అక్క. దేవహూతి కౌగాలిలో హత్తుకొనే ఉంది. అయినా బ్రహ్మాది దేవతలు, అష్టదిక్పాలకులు, ఋషి పుంగవులు, మంత్ర ద్రష్ట ఋషులు, మునులు, అజులు, ప్రుష్ణులు చేస్తున్న సాంప్రదాయక "పిప్లాద" లింగ ప్రతిష్ఠి మరియు శివాభిషేకమును అతి శ్రద్ధగా తిలకిస్తూనే ఉంది. సమస్తమైన అంధకారానికి అతీతమైన సూర్య దీప్తితో ప్రకాసించే ఆ సకల శు భస్వరూపుడైన దేవదేవుడగు శివునికి భక్తిగా,నిచ్చల చిత్తముతో, నిర్మల మనస్సుతో ప్రార్ధన చేసింది.

కైలాసవాస శివ శంభో కైవల్యదాత భవశంభో!
ఫాలనేత్రా మమ్ము పాలింపవా! శూలహస్తా మా మొరాలింపవా!
పాహిమాం పాహి హే పరమేశ్వరా! త్రాహిమాం త్రాహి హే జగదీశ్వరా !

సుగుణాలవాలా జాలమిక ఏలా! దీనార్త జనుల మము కృపనేల

పాహిమాం పాహి హే పరమేశ్వరా! త్రాహిమాం త్రాహి హే జగదీశ్వరా !
శ్రీ శంకరా! దేవ! శ్రీ కంధరా! శ్రీ శివా! శ్రీ భవా! శ్రీ త్రికూటేశ్వరా!
పాహిమాం! పాహిమాం! పాహి సర్వేశ్వరా!

అని భక్తిగా, నిచ్చల చిత్తముతో, నిర్మల మనస్సుతో ప్రార్ధన చేసింది.

నీలిగగనాన అరుణకిరణాలు ప్రభవిస్తుండగా జగదీశ్వరుడు యజ్ఞశాలలో ప్రత్యక్షమయ్యాడు. తనను మురిపించి, మైమరపింపజేసిన ప్రేమ సామ్రాజ్యం అస్తమించింది. సగం కాలిన సతి మృత కళేబరము ముక్కలుముక్కలుగా పడి ఉన్నది. యజ్ఞశాలలో శివుడు వేస్తున్న ప్రతీ అడుగు దిగువన భూమి చలిస్తున్నది. సతి కళేబరాన్ని వీక్షంచి ఒక్కసారిగా నిశ్చేష్టుడయ్యాడు శివుడు. సతి కోసం హృదయ విదారకంగా రోదిస్తున్నాడు. ఆమె కోసం గుండెలు బాదుకుంటున్నాడు. బరువెక్కిన హృదయంతో పరివేదనను అనుభవిస్తూ దిగులుపడుతూ, దీనుడౌతూ సతి మరణంతో మతిభ్రమించిన వాడిలా తయారయ్యాడు. శివుడి వేదన, సతి కోసం రోదన వర్ణనాతీతంగా ఉన్నాయి. సమస్త లోకాలకు లయకారుడైన ముక్కంటి కంటి నుంచి కన్నీరు ఎడతెరపి లేకుండా జలజలా ప్రవహిస్తున్నది. గుండెల్లో గూడుకట్టుకున్న అనంత విషాదం కన్నీటి రూపేణ కళ్ళ వెంట స్రవిస్తున్నది. ఒడలులో శక్తి సడలుతున్నది. శ్మశానవేశ్ముడిలో అనావేశిత లక్షణం కానవస్తోంది. జటాజూటుడి శట చెదిరిపోతోంది. అనర్గళ ప్రణవనాదాలు ఉచ్చరించే శ్యామకంఠుడి గళం విగళనమైపోయింది. అనంత కోటి సూర్యప్రభా సమాన కాంతులు వెదజల్లే నేత్రాలు నిస్తేజితమవుతున్నాయి. మహామహారాక్షసులను సైతం తన పినాకముతో మట్టికరిపించిన పినాకపాణి పిరికివాడిలా ఆక్రందనలు చేస్తున్నాడు. తన అమృతమయమైన చేతిని సున్నితంగా సతి లలాటముపై ఉంచగా అగ్నికారణంగా ఆవిర్భవించిన భయంకర బొబ్బలు మటుమాయమయ్యాయి. కాలిన గాయాలతో విచ్ఛిన్నమైన తనువు క్షీరవర్ణాన్ని సంతరించుకొంది. ఆమె ఇప్పుడు కేవలం శయనిస్తున్నట్టు మాత్రమే గోచరమవుతున్నది.

శివుడు దీర్ఘోచ్ఛ్వాస తీసుకున్నాడు. ఆమె చెక్కిలిపై ఉన్న కురులను పక్కకు జరిపాడు. ఆమె నుండి వెలవడే కుసుమ సుగంధాలను, ఆమె నిష్కళంక హాసనమును తనివితీరా మళ్లీ ఆస్వాదించాలనుకుంటున్నాడు.

కానీ మరుక్షణమే తన హస్తములలో ఉన్నది ప్రాణం లేని ఓ జడ అని తలచి నిర్వేదంలోకి కూరుకుపోయాడు. "నేను నిన్ను వైఫల్యమొందించాను సతి! నన్ను మన్నించు. ఇంతటి అసహాయతను శివుడు ఎన్నడూ అనుభూతి చెందలేదు. నీవు కారణజన్మురాలివి. నీవు ఒక మహత్కార్య సాధనకై సతి అవతారమెత్తిన ఆదిశక్తివి. నిన్ను నీ దైవంతో పునరైక్యం చేయమని దక్షుడి వద్ద శతసహస్ర విధాలా అవిశ్రాంతంగా ప్రయత్నం చేశావు. పడరాని పాట్లు పడ్డావు. అవమానాలు భరించావు. ఛీత్కారాలు సహించావు. దక్షుడి దుర్హంకారాన్ని చెరిపివేసేందుకే నీవు జనించావు. సమస్త మానవాళికి చిరస్థాయిగా ఆదర్శమూర్తిగా నిలిచే మహారాజుగా చూడాలనుకున్నావు దక్షుడిని నీవు. నీ ఆశ అడియాసే అయ్యింది. నీ పతిదేవుని అభిమానం నిలపడానికి ప్రాణత్యాగానికి సైతం ఒడిగట్టావు. ఈ దుష్పరిణామాలన్నింటికి దక్షుడే ఏకైక కారణం. ఇంత ఘోర విపత్తు జరిగినా దక్షుడిలో ఇసుక రేణువంత పశ్చాత్తాపం కుడా కానరాలేదు. అందుకే దక్షుడిని నిర్దాక్షిణ్యంగా సంహరించాను" అంటూ సతి చెక్కిలిని తీవ్ర మనోవేదనతో ముద్దాడుతూ... ఆమె ఘనకీర్తిని కొనియాడుతూ... జరిగిన వృత్తాంతమును, దాని పర్యవసానాలను సతి మృతదేహంతో పునర్వచిస్తున్నాడు కైలాసనాథుడు.

అంతులేని నిర్వేదాన్ని అనుభవిస్తున్న శివుడు సతి మృతకళేబరాన్ని అవనిపై వాల్చాడు. అక్కడి నుంచి కొన్ని అడుగుల దూరంలోనే దక్షుడి శిరరహిత మృతశరీరం పడి ఉన్నది. ఆ మృతదేహం వద్ద ప్రసూతి కంట నీరు ఆవిరైపోయి నిశ్చబ్దంగా సర్వం శూన్యమైనట్టు ఆవేదన చెందుతోంది. ప్రసూతిని ఆమె కుటుంబీకులు ఈ విషాద పరిస్థితుల్లో ఓదారుస్తున్నారు.

పరమశివుడిని చూస్తున్నాడు భృగువు. కంటి నుండి నీరు అవిశ్రాంత జలపాతంలా ఒలుకుతుంటే సతి మృతశరీరాన్ని వక్షస్థలానికి హత్తుకున్నాడు మృగచర్మధారి. దక్షసంహారంతో పినాకపాణి పరితప్త హృదయం పరమానంద భరితమైంది. కానీ ప్రసూతి మనోవేదన ఆయనను అమితంగా పీడిస్తోంది, కలచివేస్తోంది. తమ మహారాజుని, పరిపాలకుడిని వధించి దక్షపుర ప్రజానీకాన్ని విషాదంలో ముంచడం సరికాదనిపించిది శివుడికి.

బ్రహ్మదేవుడు సైతం శివుడిని ఆశ్రయించి వీరభద్రుడి వీరస్వైర విహారాన్ని ఆపమని వేడుకొన్నాడు. వీరభద్రుడిని నిలువరించకపోతే మరిన్ని మరణాలు, వైపరీత్యాలు చూడవలసి వస్తోందని ప్రాధేయపడ్డాడు. "దక్షుడి మరణానికి స్వయంకృతాపరాధమే కారణం" అని బ్రహ్మకు చెప్పాడు శివుడు.

"శూలపాణి! సతి మరణంతో ఒకడు మాత్రం అమితానందంగా ఉన్నాడు" అని అక్కడి నుండి నిష్క్రమిస్తున్న పరమశివుడితో గుసగుసమన్నాడు బ్రహ్మదేవుడు.

"ఇంకెవరు! తారకాసురుడు. తన అంతం అసాధ్యమనుకొని సంతృప్తి చెందనివ్వండి తారకాసురుడిని. తన కనిష్ఠ పుత్రిక మరణానికి కారణమయ్యాడని దక్షప్రజాపతికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఒకేఒక్కడు తారకసురుడు కాబోలు. దక్షప్రజాపతి దుర్హంకారం, భయంకరమైన అహంభావం, ఎవరినీ లెక్కచేయని మదాంధకారం, పరిపూర్ణ దయాశూన్యత దాక్షాయణి మరణానికి దారితీసాయి. తారకాసురుడే గనక మా అపూర్వ సంగమాన్ని అడ్డుకొని ఉండకపోతే ఈ రోజు దక్షుడికి పట్టిన గతి అతనికి పట్టేది. రాక్షస వాంఛలు గల వారికి నీవు అనాలోచితంగా

వరములు ఒసిగే ఫలితం కంటున్నావా చతుర్ముఖ! సతి మరణంతో సతీశుడి మనస్సు మరణశయ్యపై మృతకళేబరంలా, మహాజడ పదార్ధంలా మారింది. తారకాసురుడికి ప్రతిబంధకం తొలగిపోయింది. అతని దుష్కృత్యాలు దేవతలు భరించి తీరక తప్పదు" అని విషణ్ణ స్వరంతో

"అవును నిటలాక్ష! నీవన్నది అక్షరాలా సత్యం. దక్షుడు తన దుర్మాంధకారంతో కళ్ళుమూసుకోపోయి ఒడలు తెలియక ప్రవర్తించి నీ చేతిలో దుర్మరణం చెందాడు. అయినా కుమారుని పట్ల ఓ తండ్రి ఆవేదన అర్ధం చేసుకుంటావని ఆశిస్తూ... ఓ దయాసాగరా! కరుణామూర్తి! భూతనాథా! దయచేసి దక్షుడిని పునర్జీవుని గావించుము" అని నీలకంఠున్ని అభ్యర్థించాడు బ్రహ్మ."ఓ పద్మజాత! ఒక తండ్రికి తనయుడిపై ఉండే ప్రేమ కనా న్న ఒక భర్తకు భార్యపై ఉండే ప్రేమ తక్కువేమీ కాదు. ఒకసారి ప్రసూతిని వీక్షించుము! పాపం, ఆమెకు ఇప్పుడు జీవించడానికి కారణం లేదు. పరిపూర్ణమైన ప్రేమను ఈ మహేశ్వరుని కంటే ఎవరు ఎక్కువ అర్ధం చేసుకోగలరు? అగ్నికి దహించుకుపోయిన దక్షుడి అహంభావపూరిత శిరమును వీక్షింపుము. ఇప్పుడు దీనికి ఒక్కటే పరిష్కారం దక్షుడి శిరరహిత శరీరంపై మేషాధిపతి అష్టపాదుడి శిరమును ప్రతిష్టించడం. మహారాణి ప్రసూతికిది సమ్మతమైతే దక్షుడిని పునర్జీని గావించడానికి నేను సిద్దమే" అని శివుడు తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.

"ఓ అనంత కరుణాసాగరా! అఖండ దయాంతరంగా! ఆపద్బాంధవా! ఆనాడు అల్లుడని కూడా చూడకుండా శుష్కించి మరణించమన్న దక్షశాపం నుంచి చంద్రుడిని ఆదుకున్నావు. నీ శిఖపై చంద్రుడిని ధరించి శశిశేఖరుడివై శుక్లపక్షంలో ప్రవర్ధమానమయ్యేట్లు, కృష్ణపక్షంలో క్షీణించేటట్లు చేశావు. మానవ సామ్రాజ్యాన్ని నిర్మించింది మహారాజు దక్షుడేనని నీకు అవగతమే. తన భార్య పట్ల అమిత ప్రేమానురాగాలు కలవాడై ఇరవైనాలుగు మంది కుమార్తెలకు తండ్రియైనాడు. కష్టసుఖాలలో ఆమె భాగస్వామురాలైంది. నైతిక సిద్దాంతానికి కట్టుబడి ఉండడం చేత ఆమె కూడా దక్షుడిని అమితంగా ఆరాధించింది. మంచిచెడుల మధ్య తారతమ్యం ఎరిగిన వ్యక్తి దక్షుడు. అటువంటి మహారాజునకు కుటుంబం, కుటుంబ విలువల గురించి పరిపూర్ణంగా తెలుసు. దక్షుడు ఓ గొప్ప భర్త, ఓ గొప్ప తండ్రి, ఓ గొప్ప ప్రజాపాలకుడు, ఓ గొప్ప మహారాజు. స్త్రీలపట్ల అమితమైన గౌరవమర్యాదులు కలవాడు. అహర్నిశలు తన కుటుంబ శ్రేయస్సు కోసం, ప్రజాశేయస్సు కోసం పాటుపడ్డ ఉత్తమోత్తమ గృహాధిపతి, రాజ్యాధిపతి. తన ఆలోచనల్ని, ఆశయాల్ని భార్యాబిడ్డలతో పంచుకున్న మహోన్నతుడు. అంతటి మహోత్కృష్టున్ని వదిలి ఏ భార్య అయినా ఎలా జీవించగలదు. పునర్జీవుని చేస్తానంటే ఎలా కాదనగలదు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలతో, అహంభావంతో, అసూయతో, ద్వేషంతో రగిలిన దక్షప్రజాపతి శిరస్సు అగ్నికి ఆహుతైపోయింది. తన భర్త ఎలా ఉన్నా భార్యకు అంగీకారమే. మహాదేవ! జగదీశ్వరా! నా భర్తను పునర్జీవుని గావించుము. ఇందుకోసం భక్తివైరాగ్యభరితమైన మేషశిరమైనను నా భర్త శరీరంపై ప్రతిరోపించుటకు నాకు సంపూర్ణ సమ్మతమే" అని తన సమ్మతిని ఆ మృత్యుంజయుడికి వెల్లడించింది ప్రసూతి.

దయాసాగరుడైన కపాలధారి ప్రసూతిపై కరుణావర్షం కురిపించాడు. దక్షుడిని పునర్జీవుని గావించడానికి సంసిద్ధుడుయ్యాడు. శివుడు సంకల్పించిన తక్షణమే మేషరాజు అష్టపాదుడు, మేషరాణి సురప్రియలు మహాదేవుని ముంగిట ప్రత్యక్షమై... "ఇందుశేఖారా! నమో నమః! మీ సేవలో ఈ దాసదాసీలు ఉపస్థితులై ఉన్నారు. మా శిరములను ఖండించండి" అని శివుడి ముందు మోకరిల్లారు.

వారి నిష్కళంక, నిష్కామ భక్తి అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. వారి భక్తికి చలించిన భూతనాథుడి కంట కన్నీరు సుడులు తిరిగింది. అక్కడున్న వారందరు కూడా ఇదే ఆశ్చర్యాన్ని, విస్మయాన్ని పొందారు. వారి త్యాగనిరతికి కడుసుప్పొంగి, వారిపట్ల అమిత వాత్సల్యభరితుడై అమితానంద భరతుడై కరుణాసాగరుడు ఇలా శీర్వదించాడు......

"యత్ర మేష రాజా వైవస్వతో ధర్మే స్తోమం వో అద్య రుద్రాయ ధారణా చ ధరణే:,!
శిక్వసే ధ్యానం శూలిని వైవస్వతో స్వస్తి కం తధా దక్షణిం కైలాశే!!
అష్టపది చాసనం తన్నిర్విణ్ణహ్రాద: ప్రాప్తే స్థిరం మేరుదండం జయేషు!
త్వద్బాణేషు యమ:, త్రయవైదేవాః వసవో, రుద్రా, ఆదిత్యాః ద్యావా పృద్వి:గుణగణే !!"

నందీశ్వరుడు సదాశివుని అపార కృపకు గొప్ప ఆనందం తో ముగ్దుడై మేష రాజు అష్టపాద మరియు మేష రాణి సుర ప్రియను తిలకిస్తున్నాడు. వారు చాలా ఉల్లాసం గా, ఉత్సాహంగా, చిరు నవ్వుతో పరమేశ్వరుని ఆశీర్వాదం, అనుగ్రహం అందుకుంటున్నారు. వారికి తెలుసు మరి కొన్నిక్షణాల్లోనే వారి శిరస్సులు అ పరమశివుని త్రిశూలం ఖండించ బొతోంది. ఇది సామాన్యులకు సాధ్యమయ్యే పని కాదు. అత్యంత కరుణామయుడైన శివుని అపార కృప వారిపై ఉంది. అందుకే వారిమోక్ష సాధనమైన నిస్వార్ధ సేవ ఎప్పటికీ జ్ఞాపకం ఉండే లాగ రుద్రాక్షలు గా వారి రూపాలతో తన శరీరాన్ని నేటి నుండి అలంకరించబడతాయి. దానికి తను కట్టుబడి నాడు. రుద్రాక్ష అనేది రెండు పదాల రుద్ర-అక్ష కలయిక. రుద్ర అంటే శివుడు . అక్ష అంటే కళ్ళు.

రుద్రాక్ష పరమశ్వుడి ప్రతిరూపం. రుద్రాక్ష దర్శనం పుణ్యః స్పర్శనం పాపనాశం: ధారణం తఘోరపాప సంహారం.

మేష రాజు ఏకముఖి ఓం కార రూపం. ఓం క్లీం నమః ఈ రుద్రాక్ష ధారణతోనే అజేయులవుతారు. ఓం హ్రీం నమః ఈ రుద్రాక్ష ధారణ రాజయోగం కలిగిస్తుంది.

మేష రాణి పంచముఖి పంచభూత స్వరూపం. ఓం నమ: శివాయ, ఓం హ్రీం ఈ రుద్రాక్ష ధారణ సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని.

ఆధ్యాత్మికతతో, ప్రేమపూర్వకమైన భక్తితో, భక్తి వైరాగ్యంతో నిండిపోయుండే హృదయానికీ, రుద్రాక్షకూ అవినాభావ సంబంధం ఉంది. ఈ సంబంధం భక్తుడికీ, భగవంతునికీ ఉన్న సంబంధంవంటిది. రుద్రాక్ష ధారణ లేకుండా శివార్చన ఆయోదయోగ్యము కాదు. పూజా ఫలితములుండవుమం త్రోచ్ఛారణ ఫలించదు. శివభక్తులు, శక్తి భక్తులు రుద్రాక్షలను ధరిం చుట తవశ్యము. నిష్టా గరిష్టులు, యంత్ర మంత్ర

తంత్ర ప్రతిష్టలంద.కూడా రుద్రాక్షలు ధరించుట ముఖ్యము.

రుద్రాక్షకు మరియొక రుద్రాక్ష పోలదు. మనుషుల వేలి ముద్రలు ఒక దానికి ఒకటి సరిపోలవో అదే క్రమమున ఒక రుద్రాక్ష ఇంకొక రుద్రాక్ష ఒకే రకంగా వుండవు. జీవితాన్ని శుద్ధి పరచదలుచుకుంటే రుద్రాక్ష అనేది ఒక సాదనం మరియు సహాయం. సాంప్రదాయకంగా ఒక రుద్రాక్ష మాలలో 108 పూసలు కంటే ఒకటి ఎక్కువ గా ఉండాలని భావిస్తారు. ఆ ఒకటి ఎక్కువ ఉన్న రుద్రాక్షయే బిందువు. ప్రతి రుద్రాక్ష మాలకి కచ్చితంగా బిందువు ఉండాలి లేని పక్షం లో ఆ శక్తీ చక్రంలా తయారు అవుతుంది. దీనివలన సున్నితమైన మానసిక స్థిరత్వం తగ్గే అస్కారం ఉంది. ఈ మాలను ఎల్లప్పుడ్డు ధరించే ఉండవచ్చు. ఇది ప్రతికూల శక్తుల పై ఒక రకమైన కవచం లాగా ఉంటుంది. రుద్రాక్షలు స్త్రీ పురుష లింగ బేధము లేకుండా ప్రతి ఒక్కరు ధారణ చేయవచ్చును. సర్వకాల సర్వావస్థలయందు కుల, మత, జాతి లింగబేధము లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ ధారణ చేయుటకు ఉత్తమమైనవి. రుద్రాక్ష ధారణతో మహర్దశలను పొందవచ్చును. రుద్రాక్షతో అనేక మహత్తర కార్యక్రమం చేసిన ఫలితము రెట్టింపు అవ్వచ్చును. పూజాది, యజ్ఞ, హోమ,జప అభిషేక,వ్రత, ప్రతిష్టలందు రుద్రాక్ష ధారణ తప్పనిసరి.

ఓం నమః శివాయ, ఓం హ్రీం నమః,ఓం శివ ప్రియాయ విద్మహే, నేత్ర త్రయాయ ధీమహీ,తన్నో రుద్రాక్ష ప్రచోదయాత్!!

ఎవరైతే రుద్రాక్షలను పవిత్రంగా భావించి శాస్త్రనుసారంగా ధరించుట, స్మరించుట, పూజించుట, దర్శించుట, స్పృశించుట చేస్తారో అటువంటి వారి సర్వపాపములు నశించును. అటువంటి వారు సంపూర్ణమైన ఆరోగ్యమును పొందుతారు.

కైలాస పర్వతము యొక్క దక్షిణ ముఖం అష్టపాద శిఖరం పై "స్వస్తిక్" చిహ్నం తో పాటు అష్టపదిగా, మేరుదండగా శాశ్వతంగా నివసించెదరు అని వచించాడు అ పరమశివుడు. "స్వస్తిక్" చిహ్నం సర్వ సౌఖ్య ప్రదాయిని మాయను తొలగించి జ్ఞాన మొసగే బ్రహ్మ విద్య అని, మోక్ష విద్యతంత్రముస్పష్టత గా చెప్తుతోంది. ఇది సూర్యభగవానుని గతినిసూచిస్తుంది.ఇది ఆరు ఋతువుల కాల చక్రం. ఇది కృతయుగం లేదా సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం మరియు కలియుగం అనే నాలుగు యుగాల కాలచక్రం, ఇది ధర్మానికి మూల స్థంభాలైన "ఓం మాతృదేవో భవః ఓం పితృదేవో భవః ఓం ఆచార్యదేవో భవః ఓం అతిధిదేవో భవః" అనే నాలుగు ధర్మాల్ని విసదికరిస్తుంది. ధర్మ, అర్థ , కామా మోక్ష ఫల ప్రదమని, సంతతిని, సౌభాగ్యములిస్తుంది. ఈ నాలుగుంటిలో ఏ ఒక్కటి అదుపుతప్పినా సృష్టి నాశనమైపోతుంది. అల్లకల్లోలమై అరాచకం ఏర్పడుతుంది. ఈ నాలుగు సవ్యంగా జరగాలి అంటే మనిషి మనిషిగా బ్రతకాలి. తన ధర్మం తాను పాటిస్తూ, ఎదుటివారిచేత అవలంబింపజేయిస్తూ ముందుకుసాగాలి. జీవితంలో విధానం అనేది ఒకటి లేకపోతె ఆ జీవితమే వ్యర్థం అవుతుంది. విధానం లేకుండా లక్ష్యం ఏర్పరిస్తే ఆ లక్ష్యం నెరవేరదు సరికదా అనేక సమస్యలలో చిక్కుకొని జీవితాన్నే అంధకారం చేసుకునే ప్రమాదం ఉంది. అందుకే జీవితంలో విధానం అనేది సరిగ్గా ఉండాలి. ధర్మ బద్దంగా ఉండాలి. పైన చెప్పిన 4 ధర్మాలలో ఏ ఒక్కధర్మాన్ని కూడా ఎలాంటి పరిస్థితులలో నిందించడం కాని, అవమానపరచడం గాని చేయకూడదు. అలాచేస్తే అది మీ ఒక్కరితో ఆగిపోదు. తరతరాలకు పాకి వంశాన్ని భ్రష్టుపట్టిస్తుంది. మొత్తం వంశాన్ని నిర్మూలిస్తుంది. అంతేగాక, "సూర్యుడు పృథ్వీ లోని రసాలను గ్రహించి లోకాలను తేజోవంతం చేస్తాడు. స్త్రీ బయట ఉన్న తేజస్సును తనలోనికి తీసుకుని జాగ్రత్తగా కాపాడుతుంది.అగ్ని. సర్వాన్ని భక్షిస్తుంది. సర్వాన్ని తనలో లీనం చేసేస్తుంది. ఇక మృత్యువు. దీనిని మనం చూడలేము. ఇదొస్తే మనం అనేవాళ్ళం ఉండం. ఈ నాలుగు ధర్మాలు సృష్టిలో నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. సర్వ పాపములను హరించునని,.

ఈ అష్టపాద శిఖరం మధ్య గుండా చాలా అందమైన మీ మేరుదండ (వెన్నెముక) దర్శనం అత్యద్భుతంగా కోనియాడబడుతుంది! మీ మేరుదండలో 33 దేవతల నివాసం కాగా అందులో త్రయస్త్రింశద్దేవాః వసవో, రుద్రా, ఆదిత్యాః" అంటే 8మంది వసువులు - 11 మంది రుద్రులు - 12 మంది అదిత్యులు - 1ద్యావా -1 పృద్వి ఎల్లప్పుడూ మీతో విహరిస్తుంటారు. ఈ అలంకరణకు తోడుగా ఈ అష్టపాద శిఖరానికి ఉత్తరంలో కర్ణికార వనంలో నేను గౌరీసమేతుడై విహరిస్తుంటాను. ఈ దర్శనం కోటి జన్మల పుణ్యఫలం ఇస్తుంది. సాధారణంగా మానవులలో ఈ మేరుదండ ఉండే వెన్నెముక వెన్నుపాములో 33 వెన్నుపూసలుంటాయి. అవి మానవ శరీరం వెనకభాగంలో మెడనుండి పిరుదుల వరకు ఒకదానిపై ఒకటి అమర్చబడి ఉంటాయి. వెన్నుపూసలను 'కశేరుకాలు' అని కూడా అంటారు. త్రికము లేదా త్రికాస్థి వెన్నెముకలోని భాగము. అనుత్రికము లేదా గుదాస్థి వెన్నెముకలోని చిట్టచివరి భాగము. వెన్నుపూస పనేమిటంటే మొండెంకు స్థిరత్వాన్ని కదిలే గుణాన్ని కల్గించడమేకాకుండా వెన్నుపాములో ఉండే సున్నితమైన నరాలను కాపాడడం. మెదడు నుండి వెన్నుపూసల ద్వారా చేతులు, కాళ్ల దేహంలోని వివిధ ఇతర భాగాలకు సైగలు ఆమోదించబడతాయి. ఎవరైతే ఈ సృష్టి లో మీ పాత్ర ను అర్థం చేసుకుంటారో వారికి వెన్నెముక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందుతారు! అష్టపది అంటే ఎనిమిది మెట్లు. అవి కామ, క్రోధ, లోభ, మోహ, మధ, మత్సర్య, అసూయ, దూషణలకు సంబంధించినవి. అకలి, దప్పికతో పాటు, ఇంద్రియాల సంతోషానికై అనేక కోరికలు ఉంటాయి. మనస్సు వీటి వెంబడి పరిగెడుతూ ఉంటుంది. ఈ కోరికలు తీరనప్పుడు మనస్సు తీవ్రంగా కలత చెందుతుంది. దాని ప్రభావం శరీరంపై ఉంటుంది. శరీరాన్ని నిగ్రహించుకోవడం మొదటి మెట్టు. మంచి, చెడులు విచారించి, మనస్సును కోరికలవైపు వెళ్ళకుండా చేయడం రెండవ మెట్టు. మూడవమెట్టు అసనాలు. ఇవి శరీరానికి కష్టం కలిగించేటట్టుగా లేకుండా ఆలోచించడానికి అనువైన పద్ధతిలో ఉండాలి. ఆ తర్వాత గాలిపై నియంత్రణ. ఇవి విజయానికి ఎనిమిది యోగ సూత్రాలయిన అహింస. (శారీరకంగాగాని మానసికంగా గాని దేన్నీ హింసించకుండా ఉండడం), సత్యం (సత్యం మాట్లాడడం), అస్తేయం (దొంగతనం చేయకుండుట), బ్రహ్మచర్యం (బ్రహ్మచర్యదీక్ష), అపరిగ్రహం (ఉచితంగా ఏ వస్తువును ఇతరులనుండి తీసుకొనకుండుట) అనే ఐదిటిని యమాలు అంటారు. శౌచం ( బాహ్యంగా, (భ్యంతరంగా శుచిగా ఉండడం), సంతోషం (ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడం), తపస్సు

స్వాధ్యాయం (వేదాలు చదవడం), ఈశ్వరప్రణిధానం (అంతా భగవంతునికి సమర్పించడం) ఇవి నియమాలు . ఇక ఆసనం అంటే యోగి

**భావము:** ఆయుర్దాయము ఒక్క క్షణము (వ్యర్థముగా) గడిచిపోయినను ఎన్ని ప్రయత్నములు చేసి అయినను దానిని తిరిగి వెనుకకు తీసుకొని రాలేము. (ఎంతటి మహానుభావులకయినను) సమయము వ్యర్థము అయినచో గొప్ప ప్రమాదము కలుగ చేయును కదా! అహో ఎంతటి ఆశ్చర్యకరమయిన విషయమిది!

కావున కాలము వ్యర్థము చేయక కాలముతో పాటుగా మనము కూడా మెలకువతో అప్రమత్తముగా నడువవలెను.

వేదముల యందు మహా శక్తి వంతమయిన మంత్రములలో పురుష సూక్తము, శ్రీ సూక్తము, నారాయణ సూక్తము, దుర్గా సూక్తము మొదలగునవి వేదమునకు శిరస్సు వంటివి. వేదము అంటే జ్ఞానము, జ్ఞానమంటే వెలుగు, వెలుగు అంటే ఆనందము,ఆనందమే శ్రీమహాలక్ష్మి. వేద స్వరూపిణి, వేద మాత అయిన శ్రీమహాలక్ష్మి యొక్క మంత్రం, వేదాన్తర్గతమైన శ్రీసూక్తము, సమస్త దారిద్ర్యములను పోగట్టగలిగే ఏకైక మహా మంత్రము.

జీవితాన్ని నీటితో నిండిన కుండతో పోలుస్తారు. అంటే అది ప్రాణానికి ప్రతీక. అందువలన ప్రార్థనలలో, పుణ్యాకార్యాలలో, పట్టాభిషేకాలలో, నూతన గృహ ప్రవేశాలలో, తీర్థయాత్ర ప్రారంభ సమయాలలో కలశాన్ని త్రిమూర్త్యాత్మకంగా భావించి పూజించడం, విజయం కోసం ఆశీస్సులు కై కలశ ఆరాధన లేదా కలశ పూజ చేయడం సాంప్రదాయం.

ఒక రాగి, ఇత్తడి, వెండి, బంగారు లేక మట్టి పాత్రను తీసుకుని నిండా నీరుపోసి దానికి పసుపు కుంకుమ రాసి మూడు చోట్ల కుంకుమ బొట్లు పెట్టాలి. కలశ జలంలోగంధం, అక్షతలు, పుష్పాలు ఉంచాలి. అందులో నాలుగు మావిడి ఆకులు ఒక కొబ్బరికాయ ఉంచి దాని చుట్టూ పసుపు దారం చుట్టి మంత్రపూర్వకముగా భగవదారాధన చేసి నిలిపిన దేవతా మూర్తి కలశము. దానిలో నవరత్నములు వేయు సాంప్రదాయము.

ఈ కలశ స్థాపన ప్రారంభ సూచకముగా దోషములూ అవాంతరములూ కలుగకుండా నిరోధించు దైవశక్తి గా భావింతురు. ఈ పూర్ణ కుంభమును ఋషి, మహర్షి, రాజర్షి, బ్రహ్మర్షి, మరియు దేవర్షులకు, పెద్దలకు, పీఠాధిపతులకు, పూజనీయులకు స్వాగతము పలుకుటకునూ ప్రధానముగా శాస్త్రమున చెప్పబడినది.

సమస్త జీవులకు అధారమయినది ఈ జగత్తు మనుగడకు ప్రధానమైనదీ, నీరని మనకందరకూ తెలుసు. అంత పూజనీయమయినదీ ముఖ్యమయినదీ ప్రదానమయినదీ అను సంకేతము నిచ్చునటుల కలశములో ఉదకము పోయుట సాంప్రదాయమయినది. దానిపై ఉంచిన కొబ్బరికాయ, మరియూ ఽకులు పరిపూర్ణత్వమునకు సంకేతము. దానిచుట్టు చుట్టిన దారము ప్రేమానురాగాల బంధమునకు సంకేతము. కలశమునకు పూసిన పసుపు కుంకుమలు సౌభాగ్యమునకు సంకేతము ఇంత అంతరార్థమున్న కలశము అన్ని శుభములకూ ఆదియూ, మంగళకరము అను భావమున కలశస్థాపన పూజ ముందు చెయ్యవలెను.

ఈకలశములోని నీరు సమస్థ పుణ్య నదులనుండి వచ్చినదనీ, సమస్త వేద వేదాంగ ముల,మంత్రముల సారమని సకల దేవతలూ అందులో చేరివున్నారను భావముతో మంత్రపూర్వకముగా వారిని ఆహ్వానించుట జరుగును. ఈ కలశమును పూజించుట విశ్వమునందలి సకల దేవతామూర్తులను పూజించుటయే అను భావము కలుగును. ఇంత పవిత్రమయిన జలము సకల అభిషేకములకూ దైవకార్యములకూ వాడదగినదని భావము. ఈ మహాభిషేకమూ కుంభాభిషకమూ సలక దేవతలకూ ప్రీతిపాత్రమయినదని విశ్వాసము. క్షీరసాగర మథనము జరిగినపుడు పరమాత్మ ఒక కలశముతో ఉద్భవించి అందులోని అమృతమును దేవతలకు పంచెను. దానివలన వారు మరణమూ వార్ధక్యమూ నాశనములేనివారని నమ్మకము. ఈ జలము అనంతమయినది అని విస్వాసము.ఇట్టి పుణ్యజలముతోను,పూర్ణత్వమునకు సంకేతము కొబ్బరికాయ, పవిత్రతకు సంకేతమయిన మామిడాకులు శౌభాగ్య చిహ్నములు. పసుపు కుంకుమ వేదమంత్ర మిళితమయిన ఈ కలశము పూజనీయము పవిత్రము.

కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర స్సమాశ్రిత:। మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా: స్మృతా: ॥

కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా । ఋుగ్వేదో థ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణ: ॥

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితా:। ఆయాంతు దేవ పూజార్థం సకల దురిత క్షయ కారకా: ॥

కలశ ముఖంలో విష్ణుమూర్తి, కంఠ భాగంలో శివుడు, మూల భాగంలో బ్రహ్మదేవుడు, మధ్య భాగంలో మాతృగణాలు ఆశ్రయించి ఉన్నారు. కలశంలోని జలాల్లో సాగరాలన్నీ, సప్తద్వీపాలతో కూడిన భూమి, ఋుగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ, వేదాలు, వేదాంగాలతో సహా సమస్త దేవతా గణాలాశ్రయించి ఉన్నారు. సమస్త పాపాలను తొలగించడానికి వారంతా వచ్చెదరు గాక!

పరంగా స్థిరసుఖం ఆసనం అంటారు "స్థిరసుఖమాసనం" అని పతంజలి. అంటే స్థిరంగా కూర్చుని ధ్యానం చేసుకోవడానికి సుఖంగా ఉండే భంగిమ. ఇది కూడ బహిరంగ సాధనమే. ఆసనం లభించిన తరువాత ఉచ్ఛ్వానిశ్వాసల నడకని నిలుపుచెయ్యడమే ప్రాణాయామం. ఇది పూరకం, కుంభకం, రేచకం అని మూడు విధాలు. పూరకం అంటే గాలిని పీల్చడం, కుంభకం అంటే పీల్చిన గాలిని కొంతసేపు బంధించడం, రేచకం అంటే అ గాలిని బయటకు విడిచిపెట్టడం. ఇక ఐదవది ప్రత్యాహారం. అంటే ఇంద్రియాలను వాటియొక్క ప్రవృత్తి నుంచి మళ్లింప జేయడం. అందమైన వస్తువును చూసే కన్నును అది చూడకుండా అరికట్టడం. మంచిసంగీతాన్ని వినే చెవిని అది వినకుండ అరికట్టడం. రుచికరమైన పదార్థాలను అస్వాదించే నాలుకను తినకుండా నిలిపివేయడం. సౌరభంకోసం పరితపించే ముక్కును అటు నుంచి మళ్ళించడం . అలాగే చల్లని వాతావరణాన్ని కోరుకునే చర్మాన్ని అటువంటి వాతావరణం నుంచి మళ్ళించడం. ఇక ఆరవది ధారణ. ధారణ అంటే అయా విషయాలనుంచి మళ్లించిన ఇంద్రియాలను ఒక స్థానంలో నిల్పు చెయ్యడం. ఏడవది అంగము. ఏ విషయము మనకు ధ్యేయమో ఆ విషయము అవిచ్ఛిన్నప్రవాహరూప0గా చిత్తమందుంచుట ధ్యానం .ఎనిమిదవది సమాధి ధ్యానమే ధ్యేయ వస్తువుతోనేకమైనచో అది సమాధి. అక్కడ ధ్యానం , ధ్యేయం అనే భేదం కనిపించదు." అష్టపాద శిఖరం లో కనిపించే అష్టపది ప్రాముఖ్యత గురించి మనసులో అలా పరిగణించసాగాడు నందీశ్వరుడు

"ఓ మేషరాజా అష్టపాద! ఇకపై నీవు 'రుద్రుడి'గా, మేషరాణి సురప్రియ 'అక్ష'గా ఖ్యాతి గాంచుతారు. మీరిద్దరూ ఏకమై 'రుద్రాక్ష'గా నా శరీరాన్ని ఎల్లపుడు అంటిపెట్టుకొని ఉంటారు. మీ ఇరువురికి అమరత్వాన్ని ప్రసాదిస్తున్నాను. మిమ్మల్ని భక్తి పూర్వకంగా ధరించిన వారు సమస్త పాపములు నుండి, రోగపీడనల నుండి విముక్తులై ఆయురారోగ్య సంపత్కీర్తులతో అలరారుతారు. మీ అపార త్యాగానికి గుర్తుగా భూలోకంలో అష్టాపాద పర్వతంపై మీ వెన్నుపూసను శాశ్వత చిహ్నంగా ఏకదశ రుద్రులతో పాటు శివలింగంగా ప్రకటితమై మీ కీర్తి ప్రతిష్టలు సృష్టి అంతం వరకు చిరస్థాయిగా ఉంటాయి" అని వరమొసగాడు సర్వేశ్వరుడు.

నందీశ్వరుడు అమితానందభరితుడై రుద్రాక్ష గురించి మరిన్ని వివరాలు ఈ విధంగా చెప్పదొడంగెను.

"రుద్రాక్ష అతి పవిత్రమైనది. దాని పత్రము హరిత వర్ణంలో, ఫలములు గోధుమ వర్ణంలో ఉంటాయి. రుద్రాక్షధారణ ముఖంలో కాంతిని నింపుతుంది. జీవఆయస్కాంత లక్షణాలు కలిగి ఉంటుంది. సత్సాఫల్య శక్తులను, మానవ మేధాసంపత్తిని పెంచుతుంది. కేంద్ర నాడీమండలం పనితీరును తీర్చిదిద్దుతుంది. రక్తంలోని విషపూరిత పదార్థాలను తొలగించి రోగనిరోధకశక్తిని పెంచుతుంది. శిరోవేదన, రక్తపోటు, పక్షపాతం, కఫము, హృదయసంబంధిత రుగ్మతలు, గర్భసంబంధిత సమస్యలన్నింటిని పరిష్కరిస్తుంది. శారీరక, మానసిక సమతుల్యతను కాపాడుతుంది. నాడీమండలం పనితీరును మహాద్భుతంగా తీర్చిదిద్ది ప్రచోదనల పుట్టుకను, పయనాన్ని క్రమబద్దీకరించి నాడ్యంత రసాయనాల విడుదలకు తోడ్పడి గ్రాహ్యశక్తిని, విశ్లేషణాసామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ప్రశాంతతను, వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. జీవితంలో సమస్యల పరిష్కారానికి, బాంధవ్యాల బలోపేతానికి, ఆరోగ్యానికి, అధ్యాత్మికతకు, విజయానికి దోహదపడుతుంది. ఈ విధంగా రుద్రాక్ష యొక్క గొప్పదనాన్ని వివరించాడు నందీశ్వరుడు.

ఇంతటి మహోపకారం చేసే రుద్రాక్షలు చతుర్దశ రకాలు ఉన్నాయి. వీటిని 'ముఖి' రుద్రాక్షలు అంటారు. 'ముఖి' అనగా రుద్రాక్షను నిలువుగా చీల్చే రేఖ, రుద్రాక్ష మీద ఉండే ఈ రేఖలను బట్టి ఏ రకానికి చెందిందో చెప్పవచ్చును. అద్భుత ఫలితాలకోసం శరీర భాగాలపై ధరించాల్సిన రుద్రాక్షల సంఖ్య దిగువ సూచించబడింది.

నాడీ శస్త్రచికిత్సా నిపుణుడైన నందీశ్వరునితో దక్షపురానికి వెళ్లాడు పరమేశ్వరుడు. మనిషి శరీరంపై జంతు శిరమును ప్రతిరోపణము చేసే అవగాహన నందీశ్వరునికి ఉన్నది. నందీశ్వరుడు స్వయంగా తన దేహంపై వృషభశిరము కలవాడు. మనిషి దేహంపై తురంగ శిరముతో తుంబురుడిని, గద్దశిరముతో గరుడుని, పంది శిరముతో వరాహుని, సింహశిరముతో నరసింహుని, అశ్వశిరముతో హయగ్రీవుడిని, మీనశిరముతో మత్స్యుని, తాబేలుశిరముతో కూర్ముడిని సృష్టించిన ఘనత నందీశ్వరునికే చెందుతుంది. అలాగే సర్పశిరములతో ఎన్నో అవతారాలను సృష్టించాడు.

దీర్ఘాయుష్షు కోసం నందీశ్వరుని అన్వేషణా ఫలితం జంతుశిర ప్రతిరోపణము. ఈ ప్రక్రియలో నైపుణ్యం సాధించడం కోసం ఎన్నో వింత ప్రయోగాలకు శ్రీకారంచుట్టాడు నందీశ్వరుడు. గజమర్కట శిరములను వాటి నుండి వేరు చేసి మరో జంతువుకి అమర్చే ప్రయోగాలు అసంఖ్యాకంగా నిర్వహించాడు.

శిరోప్రతిరోపణము అతి వివాదాస్పదమైన శస్త్ర చికిత్సా విధానం అని నందీశ్వరునికి తెలుసు. ఇటువంటి ప్రయోగం ఉష్ణోగ్రతలు అతి తక్కువ ఉన్న ప్రదేశంలోనే విజయవంతమవుతాయి. అందుకే నందీశ్వరుడు ఈ ప్రయోగాల ప్రణాళికలను అమలు చేయడం కోసం ధరణీమండలాన్ని ఎంచుకున్నాడు.

ఇటువంటి ఆశ్చర్యకర అంగప్రతిరోపణ ప్రయోగాలను అసంఖ్యాకంగా విజయవంతంగా నిర్వహించాడు నందీశ్వరుడు. అంగుష్ఠ ప్రతిరోపణము, కాలేయ ప్రతిరోపణము, హృదయ ప్రతిరోపణము, మూత్రపిండ ప్రతిరోపణము, కర ప్రతిరోపణము, చరణ ప్రతిరోపణము, శ్వాసకోశ ప్రతిరోపణము వంటి ఎన్నో శస్త్ర చికిత్సలను అజేయంగా పరిపూర్ణం చేశాడు నందీశ్వరుడు.

మానవ నాడీవ్యవస్థకు సంబంధించిన అతి ముఖ్యమైన భాగాలు కలిగి ఉంటాయి శిరము, కంధరము. ఈ కేంద్ర నాడీవ్యవస్థ యొక్క భాగాన మస్తిష్కము మరియు వెన్నుపాము అమర్చబడి ఉంటాయి. ఈ నాడీవ్యవస్థ సమస్త శరీరభాగాల నుంచి సందేశాలను స్వీకరించి తదునుగుణంగా విశ్లేషించి స్పందిస్తుంది.

మానవ శరీరంలో అతి జటిలమైన, అద్భుతమైన భాగం మస్తిష్కం. ఈ మస్తిష్కం స్వయం అవగాహనను, బాహ్య అవగహనను పెంపొదిస్తుంది. శరీరంలో చోటు చేసుకునే అసమతుల్యతలను, అలాగే బాహ్య ప్రపంచలో జరిగే మార్పులను విధిగా గ్రహించి తదనుగుణంగా విశ్లేషించగలిగే అపూర్వ లక్షణం గలిగినది మస్తిష్కం. కండరాల కదలికలను, గ్రంధి స్రావాలను, శ్వాసచక్రాన్ని, శరీర అంతర్గత ఉష్ణాన్ని నియంత్రిస్తుంది. సృజనాత్మక ఆలోచనను , అనుభూతిని, ప్రణాళికను రూపొందిస్తుంది మస్తిష్కం. మస్తిష్క నాడులు సంఘటనలను, విషయాలను పొందుపరుచుకుంటాయి.

కీలక మెదడులోని చివరి భాగం సుషుమ్న శీర్షికము. ఇది మస్తిష్కానికి, వెన్నుపాముకి మధ్య కూడలిలా వ్యవహరిస్తుంది. సుషుమ్న శీర్షిక ఇరువైపులా అండరూప ఆకారాలు ఉంటాయి. ఈ ఆకారాల నుంచి నాడీతంత్రుల గుచ్ఛము ఉద్భవించి అనుమస్తిష్కంలోకి విస్తరిస్తాయి. సుషుమ్మ శీర్షికము ఒక కూడలిలా వ్యవహరిస్తుంది. కావున మస్తిష్కాన్ని, వెన్నుపామును కలిపి ఉంచే జ్ఞాన, చాలక నాడీతంత్రులు ఇక్కడి నుంచి విస్తరించి తీరాలి.

కశేరుదండము యొక్క ఉపరితల భాగంలో కనిపించే అష్టనాడులలో గ్రీవా నాడి ఒకటి. అందుకే ఈ భాగాన్ని గ్రీవా వెన్నుపూస అంటారు. పూర్వ నాసికానాడి పూర్వ నాసికా ముఖద్వారం గుండా కపాల కుహరములోని ఎముక యొక్క జల్లెడవంటి స్థాలిక ఉపరిభాగానికి చేరుకుంటుంది. పూర్వ నాసికా నాడి నాసికా శైలిక నాడి యొక్క బాహ్య శాఖ. చిబుకాస్థిశాఖ యొక్క త్రిధారానాడీ యొక్క శాఖ కర్ణికాకణతినాడి. ఈ నాడి మస్తిష్క గోళార్ధము యొక్క లలాటలంబికలో శారీరక జ్ఞానవల్కలము మరియు కర్ణికతో పాటు ముఖ అర్ధభాగాన్ని నాడీ తంత్రులతో నింపుతుంది. ఈ నాడులన్నింటినీ సరైనా రీతిలో అమర్చవలసి ఉంటుంది.

మానవ శిర మరియు మస్తిష్క ప్రతిరోపణములు ఊహకు సైతం అందవు. శిరోప్రతిరోపణము అతి ముఖ్యమైన, జటిలమైన శస్త్ర ప్రక్రియ అన్న విషయము నందీశ్వరునికి విదితమే. ఒకరి శరీరముపై మరోకరి శిరమును అమర్చడం సామాన్య విషయం కాదు. దానికెంతో ఓర్పు, నేర్పు అవసరం. మున్ముందుగా రక్తహీనత జరుగకుండా జాగ్రత్తపడాలి. మూలకణాలు శరీరకణాల పనితీరుకు సరితూగాలి. శిరము యొక్క సిరధమనులు వెన్నుపూస యొక్క సిరధమనులతో జతకూడాలి. ఇలా శిరము యొక్క నాడీవ్యవస్థ శరీరము యొక్క నాడీవ్యవస్థ మధ్య సామీప్యత కుదరాలి. అప్పుడే పూర్ణశరీరము ఏర్పడాటానికి అవకాశం ఉంటుంది.

మేషశిర ప్రతిరోపణము కన్నా మావనశిర ప్రతిరోపణములో కేవలం స్వల్ప మార్పులు చేయవలసిన అవసరం ఉంటుంది. మేషశిరపరిమాణం, మానవశరీర పరిమాణంలో అధిక వ్యత్యాసం ఉన్నందున ప్రతిరోపణము కష్టతరమవుతుంది. మానవశరీర సిరధమనులు మేష సిరధమనుల కంటే చాలా పెద్దవిగా ఉంటాయి. మస్తిష్కం నిత్యము క్రియాశీలకంగా ఉండాలంటే అనునిత్యం రక్తప్రసరణ జరగాలి. అలా జరుగని పక్షాన దానిలోని నాడీ కణాల పనితీరు తగ్గి నిర్జీవంగా మారుతుంది. అందుకే ప్రతిరోపణము గావించే అన్ని దశల్లోనూ నిరంతర రక్తప్రసరణ జరిగేలా జాగ్రత్తపడాలి.

మానవ శిరప్రతిరోపణము గావించే సమయంలో మస్తిష్కాన్ని చల్లబరుస్తూ నాడీ క్రియాశీలత్వాన్ని తాత్కాలికంగా ఆపాలి. నాడీకణాలు నిర్జీవమైపోకుండా ముందు జాగ్రత్తగా అలా చేయాలి. నాడీకణజాలం ఒక్కపర్యాయం చెక్కుచెదిరితే దానిని పూర్వస్థితికి తీసుకురావడం అసంభవం. క్షీణించిన నాడీకణజాలం సంకేతాలను ప్రసారం చేయలేదు.

అందుకే ప్రతిరోపణ సమయంలో మస్తిష్క పనితీరును, దానికి రక్తప్రసరణను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలి. మొదట శిరములను వృత్తాకార స్థాలికములో పెట్టి స్థిరీకరించాలి. సంకేత, సందేశ ప్రసారంలో నాడులు కీలక పాత్ర పోషిస్తాయి. మానవ శరీరంలో ఉన్న నాడులను ప్రతిరోపణము చెయబడు శిరమున ఉన్న నాడులను క్షుణ్ణంగా గ్రహించి అమర్చవలసి ఉంటుంది. ఇక్కడ ఏ మాత్రం పొరపాటు జరిగినా సంకేత, సందేశ ప్రసారం వికటిస్తుంది. ఫలితంగా మానవ నాడీవ్యవస్థ పునరుద్దరణకు కొన్ని వర్షములు పడుతుంది.

ప్రవర్ణ" ఋగ్వేద "ప్రవర్ణ" సూక్త మంత్రం 9.7.3 అతి రహస్య ప్రయోగ విధి పొంద పర్చ బడడిఉన్నది

ప్ర యుజో వాచో అగ్రియో వృషావ చక్రదద్ వనే। సద్మాభి సత్యో అధ్వర:॥

అశ్వినీ దేవతలు కవలలు. వీరు సూర్యుని ఛాయాదేవి కుమారులు. ఈ దేవతలు దయార్ధ హృదయులు, ధర్మపరులు మరియు సత్యసంధులు. వీరి ఆయుధాలలో అత్యంత ప్రభావితమైన మహా ఔషధాలు ఉంటాయి. వైద్యశాస్త్రానికి అధిపతులైన ఈ దేతలు కుడిచేతిలో అభయముద్ర ఎడమచేతిలోయుర్వేద గ్రంథం కుడిపక్కన మృతసంజీవిని విశల్యకరణి లాంటి ఔషధీ లతలు ఎడమవైపు అమృతకలశాన్ని పట్టుకున్న ధన్వంతరీ కలిగి ఉంటారు. ఈ దేవతలు విరాట్పురుషుని నాశికాభాగంలో ఉంటారు. పరమ శివునిచే ఉపదేశింపబడిన మంత్రాలతో పరిపూర్ణ ఆరోగ్యాన్ని యివ్వడం, విపత్కర పరిస్థితుల్లో తెగిన శరీరావయవాలను శస్త్రచికిత్స ద్వారా అతికించటంలో అందెవేసినవారు ఈ అశ్వినీ దేవతలు. 'ప్రవర్ణ సూక్త మంత్రం ప్రయోగముతో మానవవుని తల బదులుగా జంతువు తలను అమ ర్చే శస్త్రచికిత్సను వర్ణించబడే అతి నిఘూడ శస్త్ర చికిత్సల మంత్రాలు ఏకాదశరుద్రులు హరుడు, బహురూపుడు, త్ర్యంబకుడు, అపరాజితుడు, వృషాకపి, శంభుడు, కపర్ది, రైవతుడు, మృగవ్యాధుడు. ఈశర్వుడు మరియు కపాలిల స్తుతి మంత్రంతో ప్రారంభము చేసి

హరశ్చ బహురూపశ్చ, త్ర్యంబకశ్చాపరాజితః
వృషాకపిశ్చ శంభుశ్చ, కపర్దీ రైవతస్తథా
మృగవ్యాధశ్చ శర్వశ్చ, కపాలీ చ విశాంపతే
ఏకాదశైతే కథితా, రుద్రాస్త్రిభువనేశ్వరాః

వారి అనుగ్రహం పొందిన పిదప ప్రవర్ణ మంత్రోచ్చారణ తో శస్త్రచికిత్స అతి నైపుణ్యముగా ప్రయోగము చేయబడుతుంది నందీశ్వరనకు తెలుసు

విశ్వమ్ ఇత్ సవనం సుతమ్ ఇన్ద్రో మదాయ గచ్ఛతి ।
వృత్రహా సోమపీతయే ॥ ఋగ్వేద 1-016-08
సేమం న: కామమ్ ఆ పృణ గోభిర్ అశ్వై: శతక్రతో ।
స్తవామ త్వా స్వాధ్య: ॥ ఋగ్వేద 1-016-09
త్రి: షష్టిస్ త్వా మరుతో వావృధానా ఉస్రా ఇవ రాశయో యజ్ఞియాస: ।
ఉప త్వేమ: కృధి నో భాగధేయం శుష్మం త ఏనా హవిషా విధేమ ॥ ఋగ్వేద 8-096-08
తిగ్మమ్ ఆయుధమ్ మరుతామ్ అనీకం కస్ త ఇన్ద్ర ప్రతి వజ్రం దధర్ష ।
అనాయుధాసో అసురా అదేవాశ్ చక్రేణ తాఅప వప ఋజీషిన్- ॥ ఋగ్వేద 8-096-09
మహ ఉగ్రాయ తవసే సువృక్తిమ్ ప్రేరయ శివతమాయ పశ్వ: ।
గిర్వాహసే గిర ఇన్ద్రాయ పూర్వీర్ ధేహి తన్వే కువిద్ అఙ్గ వేదత్ ॥ ఋగ్వేద 8-096-10
ఉక్థవాహసే విభ్వే మనీషాం ద్రుణా న పారమ్ ఈరయా నదీనామ్ ।
ని స్పృశ ధియా తన్వి శ్రుతస్య జుష్టతరస్య కువిద్ అఙ్గ వేదత్ ॥ఋగ్వేద 8-096-11
త్వం హ త్యద్ అప్రతిమానమ్ ఓజో వజ్రేణ వజ్రిన్ ధృషితో జఘన్థ ।
త్వం శుష్ణస్యావాతిరో వధత్రైస్ త్వం గా ఇన్ద్ర శచ్యేద్ అవిన్ద: ॥ఋగ్వేద 8-096-17

**క్షార సూత్రం**

ముందుగా దారమును తీసుకొని దానికి తులసి, ఆముదం, సీతాఫలం, నేరేడు, మారేడు మొదలైన మూలికలను, సుగంధ ద్రవ్యాలు మరియు 21 సార్లు క్షారయుక్తమైన ఔషధాలతో సమ్మిళితం చేసి ఉపయోగించి సున్నితమైన అవయవాలను అతికించే ముందు రక్తస్రావం లేకుండా, క్రిమికీటకాలదాడి తో చీము చేరకుండా వ్యాధిని నయం చేయవచ్చు. ఇలాంటి అతిసూక్ష్మాతి సూక్ష్మమైన శస్త్ర చికిత్సలు ఋగ్వేదంలోని ప్రధమ మండలంలోని 16వ అనువాకము 112 మొదలు 117 వరకు గల సూక్తములలో వర్ణించబడ్డాయి.

శస్త్రచికిత్స, కణజాలాలపై భౌతికంగా జోక్యం చేసుకునే ఒక వైద్య సాంకేతికతతో కూడుకున్నది. సాధారణంగా శస్త్రచికిత్సా విధానాలు అత్యవసరస్థితి, విధాన రీతి, ప్రమేయమున్న శరీరస్థితి, కోతపడే స్థాయి మరియు ప్రత్యేక పరికరాలని బట్టి వర్గీకరించబడతాయి. శస్త్రచికిత్స ప్రాణాన్ని కాపాడేందుకు అవయవాల లేదా పనిచేసే సామర్ధ్యాన్ని రక్షించేందుకు త్వరితంగా చేసేది. విచ్ఛేదనలో సాధారణంగా ఒక అవయవాన్ని లేదా అవయవ భాగాన్ని శరీరం నుండి తొలిగించటం లేదా తీవ్రంగా దెబ్బతిన్న శరీర భాగాన్ని తిరిగి జతపర్చటము మరియు శస్త్రచికిత్సలో గాయపడిన, ఖండితమైన లేదా ఆకృతి మారిన శరీర భాగాన్ని పునర్నిర్మాణము చేయటం, శరీరంలోకి వేరే మానవ లేదా జంతువు అవయవాన్ని లేదా శరీర భాగాన్ని చొప్పించి స్థానభ్రంశం చెందించటం. అందుకు విస్తారమైన కోత అవసరమై ఉంటుంది .

ఒక అవయవ వ్యవస్థ లేదా నిర్మాణం మీద శస్త్రచికిత్స నిర్వహించబడినపుడు, అందులో ప్రమేయమున్న అవయవం, అవయవ వ్యవస్థ లేదా కణజాలాన్ని బట్టి శస్త్రచికిత్సా పద్దతులని, క్లిష్టమైన శస్త్రచికిత్స పరికరాలు మరియు చర్మాన్ని కలిపికుట్టడం లేదా కలిపి గుచ్చడంల వాడకం వంటి విధానాలు లేదా అమరికల ప్రమేయం, విధాన రీతి, ప్రమేయమున్న శరీరస్థితి, కోతపడే స్థాయి మరియు ప్రత్యేక పరికరాలని బట్టి వర్గీకరించబడతాయి.

శస్త్రచికిత్స జరిగే పరిసరాలు మరియు విధానాలు మలినరహిత సాంకేతికత యొక్క నియమాల చేత రక్షింపబడతాయి; "క్రిమిసహిత" లేదా "కాలుష్య" వస్తువుల నుండి "క్రిమిరహిత" సూక్ష్మక్రిములను తొలగించిన వస్తువులను నిష్కర్షగా వేరు చేస్తారు. అన్ని శస్త్ర చికిత్స పరికరాలని తప్పనిసరిగా క్రిమిరహితం చేయాలి, మరియు ఏదైనా పరికరం కాలుష్యపూరితం అయినట్లయితే దాన్ని తప్పకుండా మళ్ళీ క్రిమిరహితం చేయాలి లేదా మార్చి వేయాలి. శస్త్రచికిత్స గది సిబ్బంది తప్పనిసరిగా క్రిమిరహిత ప్రత్యేక దుస్తుల్ని ధరించాలి. దీనికొరకై ఏకాదశరుద్రులు హరుడు, బహురూపుడు, త్ర్యంబకుడు, అపరాజితుడు, వృషాకపి, శంభుడు, కపర్ది, రైవతుడు, మృగవ్యాధుడు. శర్వుడుమరియు కపాలిల స్తుతి మంత్రోచ్చారణ తో మంత్రంతో ప్రారంభము చేసి,

హరశ్చ బహురూపశ్చ, త్ర్యంబకశ్చాపరాజిత:
వృషాకపిశ్చ శంభుశ్చ, కపర్దీ రైవతస్తథా
మృగవ్యాధశ్చ శర్వశ్చ, కపాలీ చ విశాంపతే
ఏకాదశైతే కథితా, రుద్రాస్త్రిభువనేశ్వరా:

వారి అనుగ్రహం పొంది న పిదప ప్రవర్ణ మంత్రోచ్చారణ

ప్ర యుజో వాచో అగ్రియో వృషావ చక్రదద్ వనే ।

సద్మాభి సత్యో అధ్వర: ॥

ఇది ఋగ్వేద "ప్రవర్ణ" సూక్త మంత్రం 9.7.3 అతి రహస్య ప్రయోగ విధి ఏకాదశరుద్రుల శాస్త్రీయ పరిభాష తో ఇమిడి ఉన్న మంత్రము. ఏకాదశరుద్రుల అనుగ్రహం పొంది న పిదప ప్రవర్ణ మంత్రోచ్చారణతో

ప్ర యుజో వాచో అగ్రియో వృషావ చక్రదద్ వనే । సద్మాభి సత్యో అధ్వర: ॥

శస్త్రచికిత్స అతి నైపుణ్యముగా ప్రయోగము చేయబడుతుంది అన్న విషయం నందీశ్వరునకు తెలుసు.

'ప్రయుజో' అంటే ఏదైనా శస్త్ర చికిత్స చేయడానికి ముందు మత్తుమందు ఇచ్చి నొప్పి నివారణ చేయడం వైద్యుల కనీస ధర్మం, బాధ్యత. ఏదైనా ఎముక విరిగితే దాన్ని సరి చేయడానికి వెన్నెముకలో మత్తుమందు ఇవ్వటముఅవసరం. వాచో అంటే వెన్నుపూసలను 'కశేరుకాలు' అని కూడా అంటారు, ఇందులో33 దేవతలు కలరు. 8 వసువులు, 11 రుద్రులు, 12 ఆదిత్యులు, ఇంద్రుడు ప్రజాపతి కలిసి 33 గా దేవతలు భగవంతుని సృష్టి.

**1. అష్టమవసువులు:** అగ్ని, భూమి, వాయువు, ఆకాశము, ప్రకాశమయుద్యువాకం, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు అనేవి 8 ఉన్నాయి.

**2. ఏకాదశరుద్రులు:** ప్రాణ, అపాన, ఉదాన, సమాన, వ్యాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయ అని దశప్రాణములు, మనస్సు కలిసి పదకొండు. **3. ద్వాదశాదిత్యులు:** చైత్రము మొదలు ఫాల్గుణం వరకు 12 నెలలు. ఊహ విద్యుత్తు (మెరుపు) **4. ప్రజాపతి:** యజ్ఞము పదార్థములు అన్నియు వీనియందు వుండుట వలన వస్తువులు అన్నారు. ఇవి శరీరము నుండి వెడలి పోవునపుడు మరణములన్నారు. బంధువులు రోదింతురు కావున రుద్రులు అన్నారు. పండ్రెడు మాసాలు ఆయువును గ్రహించును గతించును కావున ఆదిత్యులన్నారు. జీవితో శరీరం విద్యుత్తు (మెరుపు) కల్గి వుండటం ఇంద్రుడు, వాయువు, వర్షజలము శుద్ధి చేయబడుటచే యజ్ఞముగా ప్రజాపతిగా పిలవబడుచున్నారు. మానవులు తమ జ్ఞాననేత్రంతో సర్వం గ్రహించవచ్చు. ఆచరించనూ వచ్చు. తమ నమ్మకమే నిజం మాత్రం కాదు. మతం అనేది మేలుకొలుపు కావాలి. దైవత్వం సృష్టి అనేదే దేవుడు అని భావించాలి.

కైలాసాధినేత అయిన ఆ మహాశివుడు త్రికూటేశ్వరుడు. సర్వసంపదలను, మనశ్శాంతిని, సంతానాన్ని అనుగ్రహించే ఆదిదేవుడు, సర్వదేవతలు ఒక్క శివుడిలోనే ఉన్నారు. కోట్లాది నక్షత్రములు ఆకాశములో ఉన్నట్లు, సకల దేవతలు శివుడిలోనే ఉన్నారు. ఆకాశానికి నమస్కారం చేస్తే, సర్వ నక్షత్రాలకూ నమస్కారం చేసినట్లే. అదేవిధంగా శివుడిని ఆరాధిస్తే, సర్వ దేవతలను ఆరాధించినట్లే. శివుడిని ఆరాదించని ఏ దైవ ఆరాధనైనా అసంపూర్ణమే. కాబట్టి ఇష్టదైవంతో పాటు శివుడిని ఆరాదిన్చాలు. శివారాధనే సర్వదేవతారాధనయని, పరిపూర్ణ ఆరాధనయనే మర్మం గ్రహించిన శ్రీకృష్ణుడు, విష్ణువు, శ్రీరాముడు శివుని చక్కగా ఆరాధించారు.

మానవుని తల బదులుగా జంతువు తలను అమర్చే శస్త్రచికిత్సను 'ప్రవర్ణ' సూక్తం ఋగ్వేదంలో వర్ణించబడింది. ఋగ్వేదంలో 01.01.01 అగ్నిసూక్తంలో విద్యుత్‌ను పోలిన వర్ణన ఉంది. శుద్ధ్ర లో శబ్ద ప్రయోగం ద్వారా ధ్వని తరంగాల ప్రసారం గురించి వర్ణించబడింది. ఋగ్వేదంలో శ్రుధి శ్రుత్కర్ణ వహ్నిభి: లో సంకేత పదరూపంలో నేటి టెలిఫోను ఆధారిత వర్ణన ఉంది.

స్థూల ఆకాశమునకు శబ్దము, స్థూల వాయువునకు శబ్దము మరియు స్పర్శ, స్థూల అగ్నికి శబ్దము,స్పర్శ మరియు రూపము, స్థూల జలమునకు శబ్దము, స్పర్శ రూపము మరియు రస, స్థూల పృథ్వికి శబ్దము, స్పర్శ రూపము రస మరియుగంధ తత్వములు ఐదునూ వ్యక్తీకరించినవి.

ఈ వ్యక్తీకరించిన స్థూలపంచభూతములనుండి జరాయువులు అనగా నాలుగు పాదముల జంతువులు, అండజములు అనగా పక్షులు,సరీకృపములు అనగా ప్రాకే జంతువులు, స్వేదజములు అనగా నల్లులు, దోమలు మొదలగునవి, ఉద్భిజములు అనగా చెట్లు,చేమలు వ్యక్తీకరించినవి.

జీవులు నాలుగు రకాలు. ఆ జీవాలు 1) బద్ధజీవులు: విషయాసక్తులై పొరబాటున కూడా భగవంతుని స్మరించరు. 2) ముముక్షజీవులు: ముక్తికై ప్రయత్నము చేయువారు. 3) ముక్తజీవులు: సాధువులు, మహాత్ములు 4) నిత్యజీవులు: లోకోపకారార్థముకై ఉందురు.

అట్టి నిత్యజీవులే మేష చక్రవర్తి అష్టపాదుడు, మేష రాణి సురప్రియ. వారు తమ శిరార్పాలను ఆ పరమేశ్వరునకు సంతోషంగా సమర్పించటానికి సిద్ధమైఉన్నరు.

శివుడు మెడచుట్టూ సర్పములు ధరించెను. అనగా సర్పముల లాంటి ఇంద్రియములను వశపరచుకొనుము. గంగ అనగా నీరు. నీరు అనగా ప్రకృతి. ప్రకృతిని అధిగమించుము. బూడిద అనగా ఈ సంసారం అనిత్యమైనది. త్రిశూలము అనగా త్రిగుణములను దాటుము. రెండుకన్నులను ఒక కన్నుగా మలచుకొనుము. అనగా కూటస్థములో మూడవ కన్నుగా ఏకదృష్టిని అలవర్చుకొనుము. ఓంకారము జపించి పరమాత్మలో లయమగుము. శివుడు అనగా మంగళస్వరూపుడు. మూలప్రకృతి నుండి పుట్టిన మొదటి శబ్దమునే ఓంకారము ఈ సృష్టి అంతయు ఆ ఓంకారము నుండే పుట్టినది. నమకప్రశ్న' యందలి వివిధ నామములు ఉమామహేశ్వరునివే, శివుని గుణగణ అభివర్ణనలే సాంబశివుడు, సోమ (మూడవ నేత్రము) శివుడు మెడచుట్టూ సర్పములు ధరించెను. అనగా సర్పముల లాంటి ఇంద్రియములను వశపరచుకొనుము.

త్రిగుణములను దాటుము.

మస్తిష్కము ఇంద్రియ సంకేతాలను స్వీకరించి, వాటిని విశ్లేషించి తదనుగుణంగా స్పందిస్తుంది. ఇంద్రియాలకు, మస్తిష్కానికి మధ్య వెన్నుపూస మధ్యవర్తిగా పనిచేస్తుంది. వీక్షణము, ఘ్రాణము, కదలిక, క్షుద్బాధ వంటి అనుభూతులను తెలిపే జ్ఞాన నాడులను, చాలకనాడులను స్వయంచోదిత నాడులను నియంత్రించాలి. ఇందుకు చాలా ఓర్పు కావాలి. ఈ భాగాలను ప్రతిరోపణము చేయడం చాలా శ్రమతో కూడుకున్న జటిలమైన ప్రక్రియ.

ప్రతిరోపణము అమితాసక్తితో కూడిన ఉత్కంఠభరిత జటిల శస్త్ర చికిత్సా విధానం. "శిరప్రతిరోపణము కోసం దక్షుడినే ఎందుకెంచుకున్నాడు పరమశివుడు?" అన్న ప్రశ్న నందీశ్వరుని మదిని తొలుస్తోంది. బ్రహ్మకిచ్చిన మాట కోసం దక్షప్రజాపతిని పునర్జీవుని గావించడానికి సిద్ధపడ్డాడు కరుణామూర్తియైన పరమశివుడు అని నందీశ్వరుడు తనలోతానే సంఘర్షణ పడి సమాధాన పర్చుకున్నాడు. అతి కఠినమైన, జటిలమైన ప్రతిరోపణ ప్రక్రియను విజయవంతంగా పరిపూర్ణం చేసి వైద్య విధానంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి ఇటువంటి ప్రక్రియ సాధ్యమేనని ప్రపంచానికి తెలుప ఉవ్విళ్ళూరుతున్నాడు నందీశ్వరుడు.

దక్షప్రజాపతి శరీరమును తెచ్చి మంచుగడ్డలపై శయనింపజేయమని నందీశ్వరుడిని ఆజ్ఞాపించాడు మహేశ్వరుడు. రక్తప్రసరణ కొనసాగడానికి 'ప్రవర్గ్య' ను గ్రీవాభాగానికి అమర్చాడు.

ప్రతిరోపణ ప్రక్రియను ప్రత్యేకమైన శస్త్ర చికిత్సా విభాగంలో మంచుగడ్డలపైనే చేయాలని 'ప్రవర్గ్య' విధి చాటుతున్నది. 'ప్రవర్గ్య' అనగా 'ఘర్మ' మరియు 'మహావీర' ఈ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన, వివాదరహితమైన వివరాలు ఋగ్వేదం 9.7.3 లో పొందపర్చబడ్డాయి. ప్రక్రియ గురించి అథర్వణ వేదంలో సైతం వివరాలు కనిపిస్తాయి. ఈ ప్రక్రియ కొనసగిస్తున్నంత సమయమంతా పఠించాల్సిన మంత్రాలు "శ్రౌతసూత్రాలు" మరియు "తైత్తిరీయ ఆరణ్యక"లో ఉన్నాయి. మరిన్ని విషయాలు "శతపథ" మరియు "ఐతిరేయ బ్రాహ్మణ" గ్రంథాలలో విశదీకరించబడ్డాయి. శిరమును శరీరమునకు అమర్చడం అతి ముఖ్యమైన సాంకేతిక శస్త్ర చికిత్సా విధానం. ఈ విధానం సోమ మరియు శక్తి యొక్క త్రిసవనాల మధ్య సామీప్యతను క్షుణ్ణంగా తెలియజేస్తుంది. 'ప్రవర్గ్య' ప్రక్రియను అతిరహస్యంగా నిర్వహించాలని సమస్త గ్రంథాల ముఖ్య ఉద్బోధ.

ఈ 'ప్రవర్గ్య' ప్రక్రియ అను సాంకేతిక శస్త్ర చికిత్సా విధానాన్ని నిర్వహించుటకు కావలసిన ఘర్మ, రౌహిణ, పిన్వన అను ఉపకరణాలు అధ్వర్యు మరియు ప్రతిప్రస్థాత్రలచే మట్టితో రూపొందించబడతాయి.

ఈ సాంకేతిక శస్త్ర చికిత్సా విధానాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. మొదట "ఘర్మ" అను ప్రత్యేక మట్టికుంభాన్ని తయారుచేసి అందులో క్షీరమును, ఘృతమును ఉడికించాలి. తదనంతరం మట్టిని మసలిన నీటితో మరియు మేషక్షీరంతో బాగా కలిపి పొడుగాటి ఆకారంగా "మహావీర" అను శస్త్రోపకరణాన్ని రూపొందించాలి. దీని పొడుపు కరమంత, వృత్తము పిడికిలంత ఉంటుంది. సరిగ్గా మధ్యభాగంలో ఈ ఉపకరణం యొక్క వృత్తాన్ని సంకుచితం చేయాలి. ఇది ముఖం యొక్క మెడ భాగం అవుతుంది. ఇదే ఉపకరణం యొక్క ఒక చివరను సంకుచితం చేసి నాసికను రూపొందించాలి. మరో చివర ఉన్న మట్టిముద్దను తొలగించి దాన్ని పాత్ర ఆకారంగా మలచాలి.

ప్రవర్గ్య ప్రక్రియలో ఈ పాత్ర ఆకారం అతి ముఖ్యమైనది. 'మహావీర'తో పాటు రెండు భాగాల రౌహిణ మరియు రెండు భాగాల పిన్వన కూడా రూపొందించాలి. రౌహిణ వృత్తాకారంలో ఉన్న మట్టిస్థాలిక, పిన్వన విశాలమైన మట్టికుంభం. ఇవి ముఖ్యమైన ఉపకరణాలు. "ఉఖా" అనునది అగ్నిని జ్వలింపచేయడానికి ఉపయోగించే పాత్ర. "స్రుచా", "బహు" అనునవి యజ్ఞంలో ఆజ్యం వేయడానికి ఉపయోగించే స్రుక్కుస్రువలు మరియు చెక్కతో చేయబడ్డ నవాణాలు అనేవి శస్త్రప్రక్రియలో ఉపయోగించే ఇతర ఉపకరణాలు. ఈ ఉపకరణాలను "గవేధుక్" అను దర్భతో శుభ్రం చేయాలి.

ఈ సమస్త ప్రక్రియను రహస్యంగా నిర్వహించాలి. ఋగ్వేద మంత్రము 1.36.9 ని పఠిస్తూ శస్త్ర ప్రక్రియను కొనసాగించాలి.

"సంసిదస్వ మహానాసి సోచస్వ దేవవితామహ!

విధూమాగ్నేఅరుసం మియేధ్యస్రజ ప్రశస్త దర్శతమ్"!!

కుంభంలో జలౌక (జలగ) ఉపరితలానికి వస్తుంది. తత్ఫలితంగా శరీరంలోని సమస్త కణజాలాలు మరియు నాడులు సజీవంగా ఉంటాయి. పునర్నిర్మాణాత్మక శస్త్ర క్రియ సాఫల్యార్థం జలౌక రక్తప్రసరణను నియంత్రిస్తుంది. ఇది

దక్షుడి సంపూర్ణ శరీరాన్ని తన కరములతో స్పృశించాడు శివుడు. కరముల దిగువన స్వర్ణకాంతి ఉద్భవించింది. దక్షప్రజాపతిని పునర్జీవుని గావించాడు. విశ్వేశ్వరుడిగా తన బాధ్యతను సక్రమంగా, హేతుబద్ధంగా నిర్వర్తించాడు. ఉష్ణఘృతముతో క్షీరము కలిసిన వెంటనే ఆవిరిగా మారుతుంది. ఈ అధిక ఉష్ణ ఆవిరి అగ్నిగోళంలా ఆకాశానికి ఎగుస్తుంది. పాత్రలో ఉడుకుతున్న ఘృతం మసలుతున్న శబ్దాన్ని చేస్తుంది. దీనికి క్షీరాన్ని కలిపినప్పుడు మసలుతున్న ఘృతం ఒక్కసారిగా విస్ఫోటిస్తుంది. ఫలితంగా జీవాధార శక్తి ప్రవహించడం ఆరంభమవుతుంది. రక్తంలో కలిసే విషతుల్యాలను నివారించడానికి ఘృత పృథ్వి యొక్క అసలు స్వరూపం. శరీరం యొక్క భౌతిక రూపానికి పునాది ఈ ధరణి. అస్థికలు, చర్మము, మాంసము, దంతాలు, మజ్జ మొదలైనవి ఈ ధరణి యొక్క భౌతిక రూపం నుంచే వెలువడుతాయి.

దక్షప్రజాపతి శరీరమును తీసుకొచ్చి సోమయజ్ఞ నిర్వహణ క్షేత్రంలో ఉంచగా బ్రహ్మదేవుడు అతని శరీరంపై స్వర్గవాయువును చిలకరించాడు. ఈ స్వర్గవాయువు అహంభావాన్ని, గర్వాన్ని అణిచివేస్తుంది.

శస్త్ర చికిత్స యొక్క ముఖ్యకేంద్రం "కంఠము". ఈ భాగము ముఖ్యమైన గ్రంధులను కలిగి ఉంటుంది. ఈ గ్రంధుల నుంచి ఉద్భవించే స్రావకాలు మనస్సును నిర్మలం చేసి ఎల్లప్పుడూ ప్రశాంత చిత్తంతో ఉంచుతాయి. మంచుగడ్డలు అనగా ఘనీభవించిన నీటి రూపాలు. సంకల్ప శక్తిని, చలనశక్తిని కలిగించడమేకాక మూత్రపిండాలలో మరియు శోషరస వ్యవస్థలో గ్రంధి స్రావకాలను ప్రేరిపిస్తాయి. అలాగే దక్షప్రజాపతి శిరోప్రతిరోపణార్థం పరిసరాలు అతిశీతలంగా ఉండాలి. పరమశివుడి సున్నిత స్పర్శతో జ్వలించిన అగ్ని దక్షప్రజాపతి శరీరంలోని కణాలను ప్రేరేపిస్తోంది. ప్లీహము, క్లోమము, కాలేయము, అధివృక్క గ్రంధులు సైతం ఉత్తేజితమవుతున్నాయి. సూర్యకాంతి ధరణీమండలంపై శరీరాన్ని ఎలా ప్రేరేపిస్తోందో అలాగే అగ్ని యొక్క సెగ శరీరంలో జీవాన్ని అలా ప్రేరేపిస్తుంది.

వక్షస్థలం ముఖ్య కేంద్రంగా పంచభూతాలలో ఒకటైన వాయువును ప్రాణాధార శక్తిగా ఉపయోగించడం జరుగుతోంది. శ్వాసకోశ, హృదయము, బాలగ్రంధి, కణోత్పత్తి గ్రంధులు మరియు వాటి సంబంధిత గ్రంధులు వక్షస్థలంలోని ముఖ్యభాగాలు. ఇక్కడి నుంచి ఉత్పత్తి అయ్యే వాయువులను "తాత్త్విక వాయువులు" అంటారు.

స్వర్గవాయువు యొక్క అణువులు భూపరిసరాల యొక్క అణువులలో కదలిక తీసుకొచ్చి శరీరం గ్రహించేలా చేస్తాయి. ప్రతీ ఒక్క తాత్త్వికవాయువు పంచ జ్ఞానేంద్రియాలలో ఏదో ఒకదానికి సంబంధించినదై ఉంటుంది. ప్రకృతి యొక్క సూక్ష్మశక్తుల్లో అతిముఖ్యమైంది ప్రచోదనశక్తి. ఈ ప్రచోదనశక్తి సమస్త కణాలలో, సర్వాంగాలలో విడిగా లేదా సంయుక్తంగా భౌతిక రూపంలో చలనాన్ని ప్రేరేపిస్తుంది. దీని మారు రూపమే జీవం. శరీరంలో స్వీయోద్భవకారిమైన ప్రచోదన శక్తి వలనే భూ, జలచరాలు సంచరించగలుగుతున్నాయి.

మేషరాజు అష్టపాదుడు, మేషరాణి సురప్రియలు మంచు గడ్డలపై శయనించారు. వారి సమక్షంలో సోమయజ్ఞం నిర్వహించబడింది. బ్రహ్మదేవుడు వారిరువురి శరీరాలపై స్వర్గవాయువును చిలకరించి వారిని స్పృహరహితులను గావించాడు. క్షర సంప్రదాయం ప్రకారం శిరో ప్రతిరోపణమునకు వినియోగించే ఉపకరణాలపై క్షరను చిలకరించి శుద్ధిచేశాడు బ్రహ్మదేవుడు. క్షర అనునది క్షారపూరిత ద్రవం. దీనిని ఔషధ వృక్షాల యొక్క భస్మం నుంచి తయారుచేస్తారు. శస్త్ర, అగ్ని చికిత్సలతో పోలిస్తే క్షరకర్మ సరళమైన ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారా శరీరంలోని అతి సూక్ష్మభాగాలను సైతం గుర్తించవచ్చును. మిగిలిన చికిత్సా విధానాలతో పోలిస్తే చాలా ప్రభావపూరితమైన విధానం క్షరకర్మ. ఈ కర్మ ద్వారా ఔషధాన్ని శరీరం లోపల, ఆవల కూడా ప్రయోగించవచ్చును.

మేషరాజు అష్టపాదుని శిరమును, దక్షప్రజాపతి శిరోరహిత శరీరమును క్షుణ్ణంగా పరీక్షించాడు మహాదేవుడు. గ్రీవా వెన్నుపూస నుంచి వచ్చే గ్రీవానాడీ మినహా నాడి వ్యవస్థ సమస్తం జతకుదిరింది.

దక్షప్రజాపతి యొక్క కశేరుదండము ఉపరితల భాగం నుండి వచ్చే గ్రీవానాడి పునరుద్ధరించడానికి అవకాశం లేనంతగా క్షీణించినది నందీశ్వరుడు గమనించాడు. దీనిని మార్చాల్సిన అవసరం ఉన్నది.

మేషరాజు అష్టపాదుడు, మేషరాణి సురప్రియల శిరములపై ఉన్న కేశములను అతి సూక్ష్మంగా ఖండించి శిరములు కుళ్లిపోకుండా శుద్ధి చేశాడు నందీశ్వరుడు. ప్రత్యేకమైన ఉపకరణాలను ఉపయోగించి ఎముక ద్వారం యొక్క ఒక భాగాన్ని తొలంగించాడు. మస్తిష్కం అంతరాళాలలో ప్రక్రియను కొనసాగిస్తున్నపుడు రక్తస్రావం జరగకుండా ఉండేందుకు ఎముక ద్వారాన్ని అమర్చాడు నందీశ్వరుడు.

మేషరాణి సురప్రియ కశేరుదండము యొక్క ఉపరితల భాగాన ఉన్న నాడీగుచ్ఛం చెక్కుచెదరకుండా యధాతథంగా ఉన్నది గమనించాడు శివుడు. ఇది దక్షప్రజాపతి యొక్క గ్రీవానాడిని పోలి ఉన్నది. ఈ నాడీగుచ్ఛాన్ని దక్షప్రజాపతి యొక్క వెన్నుపూసకు అమర్చితే వాక్ స్థానం మరియు అధోభాగాల పునరుద్ధరణ జరుగుతుంది. త్రిశూలం యొక్క అతి పదునైనా భాగంతో అష్టపాద, సురప్రియల శిరములను అత్యంత నైపుణ్యంగా తొలగించాడు మహాదేవుడు. ఘుర్మ, రౌహిణ, పిన్వన అను మూడు ఉపకరణాలను ఇక్కడ వినియోగించాడు శివుడు.

మేషరాజు అష్టపాదుడి మెడపై 'ఘుర్మ'తో లోతైన కోతలు విధించి నెమ్మదిగా కండరాలను, కణజాలాలను జాగ్రత్తగా వేరు చేయడం మొదలు పెట్టాడు. "రౌహిణ"తో గ్రీవా ధమనులను, గళసిరలను, వెన్నుపూసను బహిర్గతపరిచాడు. అష్టపాదుడి మెడ యొక్క వెన్నుపూస నుంచి ఎముకను పిన్వనతో తొలగించాడు. శివుడు వెన్నుపూస చుట్టూ ఉన్న రక్షణ కవచాలను తొలగించి వెన్నుపూసను బహిర్గతమొనర్చాడు. అష్టపాదుడి శరీరము నుండి శిరము వేరుకాగానే నందీశ్వరుడు దానిని ప్రవర్గ్యలో పెట్టాడు.

ప్రవర్గ్య వినియోగం ఓ దివ్య రహస్యం. జలౌక, ఘృతము కలిగిన కుంభాన్ని "ప్రవర్గ్య" అంటారు. ఈ కుంభంలో ఘృతంపై తెలియాడుతున్న జలౌక రక్తంలో విషతుల్య పదార్థాలను తొలంగించి నిరంతరాయంగా రక్తశుద్ధి గావిస్తుంది. ఇంతేగాక రక్తం గడ్డకట్టకుండా నివారిస్తుంది. తత్ఫలితంగా రక్తప్రసరణ మెరుగుపడి కణాలు, కణజాలాలు, కండరాలు, నరాలు, నాడులు, సజీవంగా, క్రియాశీలకంగా ఉంటాయి. అష్టపాదుని శరీరం నుంచి రక్తస్రావం జరుగుతున్నది గమనించిన నందీశ్వరుడు గ్రీవా భాగానికి ప్రవర్గ్యను అమర్చాడు. ఫలితంగా రక్తప్రసరణ మెరుగుపడి మస్తిష్కానికి కావలసినంత రక్తం, ప్రాణవాయువు అందసాగాయి. దక్ష ప్రజాపతి యొక్క కరమున ఉన్న ఓ సిరకి సూక్ష్మరంధ్రం చేసి మూత్ర విసర్జనకు అంతరాయం కలగకుండా మూత్ర కుహర ప్రవేశినిని అమర్చాడు నందీశ్వరుడు. మస్తిష్క కణజాలం, మస్తిష్కమేరుద్రవం, రక్త ప్రసరణ వలన కలిగే ఒత్తిడిని పర్యవేక్షించేందుకు మస్తిష్కంలో నిరంతర స్వయంగణన పరికారాన్ని అష్టపాదుడు, సురప్రియ శిరములలో అమర్చాడు. శస్త్రచికిత్స సమయంలో హృదయ స్పందనను, రక్తపోటును, శ్వాసక్రియను, ప్రాణవాయువు స్థాయిని కూడా గమనిస్తున్నాడు నందీశ్వరుడు. స్రవిస్తున్న రక్తనాళాల నుంచి రక్తగడ్డలను తొలగిస్తున్నాడు. మస్తిష్కం యొక్క చిరిగిన కవచాలను పునరుద్ధరిస్తున్నాడు. జ్ఞాపక శక్తి, వాక్కు, పక్షపాతం, స్పృహరాహిత్యం

సంబంధిత సమస్యలను పరిశీలిస్తున్నాడు నందీశ్వరుడు.

శివుడు ఇరువురి గ్రీవా భాగాలలో శస్త్ర చికిత్స చేశాడు. గ్రీవా భాగంలో సూక్ష్మరంధ్రము చేసి ఆ ప్రదేశంలోని కణజాలాలను, చర్మాన్ని, కండరాలన్నింటినీ వేరు చేశాడు. తదనంతరం కశేరు దండము యొక్క పూర్వోత్తర ఎముక భాగములను జోడించాడు. ఎముకలు లేని భాగాలలో దర్భను అమర్చాడు. ఒకదాని తరువాత ఒకటిగా సిరధమనులను వేరుచేసి ప్రతిరోపణ చేయాల్సిన శిరమును దక్షుడి గ్రీవంపై ప్రతిష్టించి సిరధమనులను పునరైక్యం చేశాడు. లోహస్థాలికాలతో కశేరుదండాన్ని బలోపేతం చేసి ఒకదాని తర్వాత మరొక కండర చర్మ కవచాలను అమర్చాడు.




**F15** . http://sivkishen.wikia.com/wiki/File:Astapad.JPG

దక్షప్రజాపతి గ్రీవా భాగంలో రక్తప్రసరణను మెరుగుపరచడానికి ప్రతి రక్తనాళంలోనూ "గనేధుక్ శిలను" అమర్చాడు. "గనేధుక్" అను దర్భపోచ మస్తిష్కాన్ని త్వరితగతిన చల్లబరచడంతో రక్తం అష్టపాదుని శిరము నుండి దక్షుడి శరీరమునకు ప్రసరించడం జరుగుతుంది. వెన్నుపూస విభాజితమయ్యింది. శిరోప్రతిరోపణ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. గ్రీవా భాగానికి చెందిన చర్మము, కణజాలాలన్నింటిని హేతుబద్ధంగా సవరించడం జరిగింది. ఏమీ పలుకలేక శిలలా ఉండిపోయాడు.

దక్షుడి హృదయం ప్రేమ, వాత్సల్యాలతో నిండిపోయింది. తన అసలుసిసలైన జ్ఞానేంద్రియాలను గ్రహించగలిగాడు. విశ్వప్రయత్నంతో తన మనస్సును ఊరడించుకొని, భావాలను పరిశీలించుకొని, నిష్కళంక హృదయంతో శివుడి పాదాల చెంత మోకరిల్లి... "ఓ అపార కరుణాసాగరా! కమలాసినీకమలాసన దివ్యదంపతులకు పుత్రుడిగా జన్మించి దక్షపురానికి మహరాజునై చేయకూడని కృత్యములు చేసినందుకు, అనకూడని మాటలు అన్నందుకు, చూడకూడని సతి దుర్మరణాన్ని చూసినందుకు సిగ్గు పడుతున్నాను. పరమశివా! అపూర్వమైన నీ వైభవన్ని ద్వేషంతో కళ్ళు మూసుకుపోయి గాంచలేకపోయాను. నీ కీర్తిని నోరారా గానం చేయాలేకపోయాను. నీ ఖ్యాతిని చెవులారా వినలేకపోయాను. ఇవి చేయకపోగా సమస్త విశ్వానికే ఈశ్వరుడవైన నీ మీదే నిండు సభలో పదునైన వాక్శరములు సంధించాను. అటువంటి దుర్మదాంధ దుర్హంకార పూరితుడిని, పాపపంకిలితుడిని, అధర్ముడిని, అజ్ఞానిని, అవివేకిని నరకమునకు పంపించకుండా... నీవైననూ శిక్షించకుండా పునర్జీవుని చేశావు. నీ అనంతకరుణకు పాత్రుడనయ్యాను. సముద్రపు అలలవలె నాలో ఎగిసిపడుతున్న భావాలను వ్యక్తపరచుదామంటే మాటలు రాకున్నవి. ఇంతటి నీ ఉదార దివ్యత్వాన్ని ఏమని వర్ణించను. ఇంతటి నీ విశాల దృక్పధాన్ని ఏమని కీర్తించను. పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చితం లేదు. జగదీశ్వరా! నా మనసులోని పాత జీవితపు పాపపంకిల జ్ఞాపకాలన్నింటిని తుడిచేసి నన్ను సరికొత్త మార్గాన నడిపించు తనను నమ్మిన వారిని భగవంతుడు సదా కరుణిస్తాడని తెలుసుకున్నాను. నీ కరుణ అనంతం, అఖండం. ఈ కొత్తజీవితం నాకు ఓ అందమైన బహుమానం చేసిన పాపాలను తుడిచేసుకోవడానికి లభించిన అపూర్వ అవకాశం. ఇక ముందు నన్ను వైదిక ధర్మమార్గన నడిపించు. నన్ను క్షమించు. అహర్నిశలు నీ పాదసేవ చేసుకునే అమృత భాగ్యాన్ని కల్పించు. నా నోటి నుంచి జాలువారే ప్రతీమాట శివవైభవాన్ని చాటాలి. నీవు పవిత్రుడవు! నీవు కరుణామూర్తివి! నీవు శ్రేయోకాంక్షుడవు! నీవు దయాసాగరుడివి! నీవు ఆపద్బాంధవుడవు! నీవు ఉదార స్వభావుడవు! నీవు అమిత సహనశీలివి! నీవు సహృదయుడవు! అపూర్వ భక్తిశ్రద్ధలతో 'దాక్షాయణ యజ్ఞం' నిర్వహించడానికి అనుమతించు ఆశీర్వదించు.

మేషశిరదక్షుడిని నిండు మనస్సుతో ఆశీర్వదించాడు పరమశివుడు. దక్షుడిప్పుడు మారిన వ్యక్తి. మనసంతా యోగిపుంగవ లక్షణాలతో నిండి ఉన్నది. చరాచర జీవరాశులన్నింటి పట్ల జాలి, దయ, కరుణగల వాడయ్యాడు. శత్రురహితుడయ్యాడు. ప్రశాంత చిత్తంతో జీవనం సాగిస్తున్నాడు. సర్వేశ్వరుడి మహాభక్తులలో దక్షుడు కూడా ఒకడయ్యాడు.

దక్ష ప్రజాపతి ఇప్పుడు 'దాక్షాయణ' నిర్వహిస్తున్నాడు. దేవాసుర యక్ష గంధర్వ విద్యాధర కిన్నెర కింపురుషాదులను మరియు మహర్షులను ఆహ్వానించాడు. ఓంకార నాదాన్ని ఉచ్చరిస్తున్నాడు. శిరము మేషానిదైనా శరీరము తన సొంతమే. పూర్తిస్థాయిలో ఉచ్వాసించి ఊపరితిత్తులలో గాలిని బంధించి నెమ్మదిగా ఓంకారనాదంతో నిచ్వాసిస్తున్నాడు దక్షుడు. ప్రతి ఒక్క అచ్చును, హల్లును దోషరహితంగా ఉచ్ఛరిస్తున్నాడు. అతని కంఠం కంచులా ఖంగుమని మ్రోగుతోంది.

నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ!
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై నకారయ నమఃశివాయ!

"కాలకూట విషనాగులను హారంగా ధరించినవాడా!" మూడు కన్నుల కలవాడా!శరీరమంతా బూడిదమయమైన వాడా! మహేశ్వరా! ఆద్యంతరహితుడా! నిష్కళంకుడా! దిగంబరుడా! పంచాక్షరిలో "న"కార స్వరుపుడా! పరమశివా! అందుకొనుము నా వందనములు".

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమధ నాథ మహేశ్వరాయ!
మందార పుష్ప బహుపుష్ప సుపూజితాయ
తస్మై మకారాయ నమఃశివాయ:

మందాకినీ నది జలముతో పూజలందుకొను వాడా! చందనాలంకృతుడా! నందీశ్వరునికి భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినులకు అధిపతి అయినవాడా! మహేశ్వరా! మందార పుష్పాలతో, ఇతరనేక పుష్పాలతో అర్చించబడువాడా! పంచాక్షరిలో "మ" కార స్వరూపుడా! ఓ పరమశివుడా! అందుకొనుము నా వందనములు.

శివాయగౌరీ వదనాబ్జ బృంద
సూర్యాయ దక్షాధ్వర నాశకాయ!
శ్రీ నీలకంఠయ వృషధ్వజాయ
తస్మై శికారాయ నమఃశివాయ:

శివుడా! కమలమువంటి ముఖముగల గౌరిని వికసింపజేయువాడా! విశ్వానికి వెలుగు నిచ్చు సూర్యుడా! దక్షయజ్ఞ వినాశకుడా, నీలి వర్ణకంఠము గలవాడా! వృషభమును ధ్వజముద్రగా గలవాడా! పంచాక్షరిలో 'శి'కార స్వరూపుడా! ఓ పరమశివుడా! అందుకొనుమును నా వందనములు.

వసిష్టకుంభోద్భవ గౌతమాది!
మునీంద్ర దేవార్చిత శేఖరాయ!
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై వకారాయ నమఃశివాయ॥

వసిష్ఠుడు, కుంభోద్భవుడు (అగస్త్యుడు), గౌతముడు వంటి మహర్షుల చేత, మునులు, ఇంద్రుడు, దేవతల చేత అర్చింపబడేవాడా! చంద్రుడు, సూర్యుడు, అగ్ని మూడు నేత్రాలుగా కలవాడా! పంచాక్షరిలో వకార స్వరూపుడా! ఓ పరమశివుడా! అందుకొనుము నా వందనములు.

యక్షస్వరూపాయ జటాధరాయ!
పినాకహస్తాయ సనాతనాయ।
సుదివ్య దేహాయ దిగంబరాయ!
తస్మై యకారాయ నమఃశివాయ॥

యజ్ఞ స్వరూపుడా! జటాజూటములు కలవాడా! త్రిశూలమును చేత పట్టినవాడా! ఆద్యంతంలేనివాడా! దివ్యమైన దేహము కలవాడా! దిక్కులను వస్త్రాలుగా ధరించిన వాడా! ఓ పంచాక్షరిలో "య"కార స్వరూపుడా! ఓ పరమశివుడా! అందుకొనుము నా వందనములు.

పంచాక్షర మిదం పుణ్యం యఃపఠేచ్ఛివ సన్నిధౌ।
శివలోక మవాప్నోతి శివేన సహమోదతే॥

ఎవరైతే ఈ పంచాక్షరీ మంత్రాన్ని నిత్యమూ జపిస్తారో వారు శివసాయుజ్యాన్ని పొందుతారు. భగవంతుడి సృష్టిలో ఎల్లప్పుడూ ఓ కారణం ఉంటుంది. మీ మహారాజైన దక్షుడి ఉదాహరణే తీసుకోండి. అతడికి ఏం తక్కువ. సరిహద్దులు కొలవలేనంత రాజ్యము ఉన్నది. అందమైన శీలవతులైన భార్యలున్నారు. గౌరవాభిమానాలు చూపే కుమారులు, కుమార్తెలున్నారు. అయినా భయంకరమైన అహంభావంతో, దుర్హంకారంతో, దుర్మదాంధకారంతో, ఈర్ష్యాద్వేషాలతో మనసును విషతుల్యం చేసుకున్నాడు.

దక్షప్రజాపతి తన గారాల కూతురు 'దితి'ని కశ్యపమహామునికిచ్చి వివాహమొనర్చాడు. ఈ దంపతులు వజ్రాంగుడనే మహాయోధుడికి జన్మనిచ్చారు. తారకాసురునికి జన్మనిచ్చాడు వజ్రాంగుడు. దక్షుడికి మనవడు తారకాసురుడు. తారకాసురుడే గనక దాక్షాయణీ పరమశివుల సంగమాన్ని ఆటంకపరిచి ఉండకపోతే దక్షుడు దుర్హంకార మహారాజుగానే కొనసాగేవాడు. సృష్టికర్త లీలలు వర్ణనాతీతం. "శిష్టరక్షణ-దుష్టశిక్షణ" గావించడానికి రచించే వ్యూహాలు ఊహాతీతం. సృష్టినిర్మాణ రహస్యం అద్భుతం. ఔన్నత్యాన్ని ఒకరు ఎంపిక చేసుకోలేరు. ఔన్నత్యమే ఒకరిని ఎంపిక చేసుకుంటుంది.

సీతాకోకచిలుకల సౌందర్యాన్ని చూసి సమ్మోహితులమవుతాం. కానీ అవి అంతటి సౌందర్యాన్ని సంతరించుకోడానికి చెందిన మార్పులను విస్మరిస్తాం. మూర్ఖుడు, అహంభావి అయిన దక్షుడి తల దహించుకుపోయి విజ్ఞత గల మేషశిరము పొంది భక్తి సౌందర్యంలో తన్మయత్వం చెందడం కూడా ఈ కోవలోకే వస్తుంది.

మీరు కూడా మీ జీవితాలను ఒక్కసారి పునరావలోకనం చేసుకుంటే... ప్రతీసారి ఎక్కడో తృణీకరింపబడ్డామనే భావన కలుగుతుంది. దీని పర్యవసానం నిస్సందేహంగా ఇంకేదో మంచికే దారితీస్తుంది. అనుభవించిన ప్రతి సంఘర్షణ వల్లే ఈ రోజు మీరు ఇటువంటి వ్యక్తిత్వంతో ఇటువంటి స్థితిలో ఉన్నారు. కష్టకాలానికి కృతజ్ఞులై ఉండండి. అది మాత్రమే మనల్ని శక్తివంతులను చేస్తుంది. జీవితమనేది ఏదో కనుగొనే ప్రక్రియ కాదు. సృష్టించే ప్రక్రియ. ఇదే అనంతమైన రహస్యం. మీరు మిమ్మల్ని గ్రహించడం లేదు. మీరు మిమ్మల్ని సరికొత్తగా రూపొందించుకుంటున్నారు. కావున మీరేమిటో గ్రహించడం కాదు. మీ లక్ష్యం, గమ్యం ఏమిటో నిర్దేశించుకోండి.

మీ పైన మీరు నమ్మకం కలిగి ఉండడం అనేది విజయం యొక్క ప్రథమ రహస్యం. విజయం అంటే ఎంత ధనాన్ని కూడబెట్టామో కాదు, మనుషుల జీవితాల్లో ఎంత వెలుగును నింపామనేది. కఠోరశ్రమ, పట్టుదల ఇవి రెండూ విజయానికి సోపానాలు. ప్రతి ఉషోదయాన మీ ముందు రెండు అవకాశాలుంటాయి. ఒకటి- కలలు కంటూ నిద్రను కొనసాగించడం, రెండు- లేచి మీ కలల్ని సాకారం చేసుకోవడానికి కావల్సిన శ్రమను చేయడం. ఉదయాన్నే లేచి ఈ రోజు ఏదో అద్భుతం జరగబోతుంది అన్న తలంపుతో కార్యోన్ముఖులవ్వండి. ప్రతీ ఉదయం "నాలా లేవండి" అని సూర్యుడు పలకరిస్తాడు. "నాలా ఆహ్లాదంగా ఉండండి" అని వాయుదేవుడు సూచిస్తాడు.

మీరు ఎలాంటి జీవితం గడుపుతున్నా ఉదయాన్నే మేల్కొని మీ జీవితానికి కృతజ్ఞతలు తెలపండి. ఇంకెవరో ఎక్కడో బ్రతకడానికి సంఘర్షిస్తున్నారు. ఆశను వీడకండి. "రేపు" అనేది ఏం తెస్తుందో మనకెవరికీ తెలియదు.

నీ కలలను సాకారం చేసుకోవడానికి నీ ఆలోచనలే గొప్ప ఆస్తి. కాబట్టి స్వప్నించడానికి సాహసించండి.

ఇవ్వడమే గానీ తిరిగి ఆశించడం తెలియనిది ప్రేమ ఇచ్చి తిరిగి ఆశిస్తున్నట్లైతే అది పెట్టుబడి. బేషరతుగా ప్రేమించడానికి సాహసించండి.

ఆకాశం వైపు చూడు. మనం ఒంటరి వాళ్లం కాదు. ఈ సమస్త విశ్వం మన పట్ల స్నేహశీలిగా ఉన్నది. జీవితం ఓ ప్రతిధ్వని నీవు వదిలింది మళ్ళీ నీ వద్దకే వస్తుంది. నీవు అందరిలో ఏమి వీక్షిస్తున్నావో అది నీలో సైతం ఉంది. జీవితం ఓ అపూర్వ బహుమానం. దానిని ఎప్పుడూ తూష్ణీకరించకూడదు. దేవుడు నీ జీవితాన్ని సృష్టించాడు. దానిని వర్ణభరితంగా, సుందరంగా మలచుకోవడం నీ చేతుల్లోనే ఉంది.

పరిపూర్ణ జీవితం అంటూ ఏమీ లేదు. కానీ జీవితాన్ని పరిపూర్ణ జ్ఞాపకాలతో, అనుభవాలతో నింపగలం. మనకు కావలసినట్టు జీవితం ఉండదు, కానీ మనకున్నదానిలో ఉత్తమంగా జీవించగలం. సంతోషం నీ వద్దకు వస్తుంది. ఎందుకంటే సంతోషం ఉన్నచోటికే సంతోషం రావాలనుకుంటుంది. కానీ దీనిని లక్ష్యసాధనకు ముడిపెట్టండి. మనుషులకు లేదా వస్తువులకు కాదు. లక్ష్యం చక్కటి పాన్పును తయారు చేస్తుంది. మీ జీవిత ప్రయాణాల్లో ప్రతీ దశలోనూ దివ్యమైన అనుభూతిని పొందండి.

కొన్నిసార్లు ప్రకృతి ప్రళయం సృష్టిస్తుంది. కొన్నిసార్లు ప్రళయ భీకరంగా ఉన్న సంద్రాన్ని శాంతపరుస్తుంది. నీ హృదయాంతరాళలో గూడు కట్టుకున్న పెను తుఫానును అనేక పర్యాయాలు ప్రకృతి శాంతపరిచింది.

ప్రాపంచిక భోగాలు పాపపంకిల సర్పాలతో చుట్టుబడ్డాయి. అంతులేని ఆశలతో మనిషి ఈ భోగాలకు దాసుడై పాపానికి జన్మనిస్తాడు. క్షణిక సుఖభోగాలను ఎందుకు సంతృప్తి పరచడం!

ఏదో పొందాలనే తలంపుతో ప్రార్థించకండి. అందరి శ్రేయస్సును ఆశిస్తూ ప్రార్థించండి. నీలో ఏదో నిక్షిప్తమై ఉన్నదని తెలుసుకో.

మనం జీవితంలో మూడింటికోసం అమితంగా తాపత్రయ పడుతాం. ఒకటి-ఆనందం, రెండు-స్వేచ్ఛ, మూడు-మనశ్శాంతి. ఇవి ఇతరులకు ఇవ్వడం ద్వారానే మనము పొందవచ్చును.

నిన్నటి కన్నా ఈ రోజు బాగుందని విశ్వసించండి. ఈ రోజు కన్నా 'రేపు' అద్భుతంగా ఉంటుంది. జీవితం మూడు విధాలుగా సమాధానం ఇస్తుంది. అది "అవును" అంటే మీరు కోరుకున్నది ఇస్తుంది. "లేదు" అంటే ఇంత కన్నా మెరుగైందేదో ఇస్తుంది. "వేచి ఉండుము" అంటే అద్భుతమైనది ఏదో ఇస్తుంది.

నీవు ఎంత ఆనందంగా ఉన్నావనేది నీవు అనుభూతి చెందే, అనుభవించే స్వేచ్ఛపై ఆధారపడి ఉంటుంది.

సంవత్సరంలో రెండు రోజులను నీవు ఏమీ చేయలేవు. అవి "నిన్న" మరియు"రేపు". ఈ రోజు మాత్రమే నీ చేతుల్లో ఉన్నది. ప్రేమించు-ప్రేమించబడు, ఆరాధించు-ఆరాధింపబడు, కలలుగను, అనుభూతి చెందు, సదా కృతజ్ఞుడవై ఉండు.

నీవు కోరుకున్నట్లు నీ జీవితం ముందుకెళ్తుంది. తల్లిదండ్రులను గానీ, బంధువులను గానీ, ఉద్యోగము, ఆర్థిక పరిస్థితులను నిందించడం తగదు. నీవు తీసుకున్న నిర్ణయానికి నీవే బాధ్యుడవు. నీ మనసును ద్వేషరహితంగా మార్చుకొనుము. అన్ని ఆవేదనల నుంచి విముక్తి కలుగుతుంది. సాధారణ జీవితాన్ని గడుపుము. ఎక్కువ ఇవ్వు, తక్కువ ఆశించు.

పంచాక్షరీ మంత్రంలో ప్రతీ ఒక్క అక్షరం ఎంత ముఖ్యమో ఈ సమాజానికి నీవు కూడా అంతే ముఖ్యం. ప్రతీ అక్షరానికి బహుళార్థాలున్నాయి. ఒక్క అగ్గిపుల్లతో తిమిరాన్ని తరిమేయవచ్చును. అలాగే పంచాక్షరిలో ఒక్కో అక్షరంతో విజ్ఞానజ్యోతులను వెలిగించి అజ్ఞానాంధకారాన్ని తొలగించవచ్చును.

దక్షప్రజాపతి యొక్క అనన్యసామాన్య నిర్వహణను కొనియాడుతూ అతిథులు, సభికులు, 'దాక్షాయణ యజ్ఞం' వద్ద లేచి నిలబడి కరతాళ ధ్వనులతో వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ దాక్షాయణకు ఒక్కడు మినహా అందరూ వచ్చారు. అతడే తారకాసురుడు.

# 5. కనకాచల పర్వము



**F15**http://sivkishen.wikia.com/wiki/File:Shiva_carrying_Sati%27s_body.JPG

పరమశివుడి పట్ల ద్వేషంతో ఉన్నాడు తారకాసురుడు. సమస్త విశ్వం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్గవైషమ్యరహితంగా, సుభిక్షంగా, ప్రశాంతంగా, నిత్యకళ్యాణం పచ్చతోరణంగా వర్థిల్లుతుండడం తారకాసురుడికి మింగుడు పడడంలేదు. మనుషుల మధ్య ఇంతటి సౌభ్రాతృత్వం, సాహోర్ధృత్వం, సచ్ఛీలత, సత్యసంధత, మైత్రి, నిర్మలత్వంతో కూడిన మంగళకర జీవనశైలి తారకాసురుడి మనస్సును కకావికలం చేస్తున్నది.

తన జీవితం అర్థరహితంగా, అగమ్యగోచరంగా గడుస్తున్నట్టు అనిపిస్తున్నది తారకాసురుడికి. ఈర్ష్యాద్వేషాలతో, అసూయతో, కుటిల పన్నాగాలతో, వినాశకర, విచ్ఛిన్నకర భావాలు అవిశ్రాంతంగా వికటనాట్యం చేసే వాడి మనస్సులో ప్రేమ, స్నేహం, సౌభ్రాతృత్వం వంటి సున్నిత భావాలకు చోటెక్కడుంటుంది. పైగా తనతో యుద్ధం చేయగల సమశక్తి సంపన్న యోధులు లేరనే భావన అతని దుర్హంకారాన్ని, కండకావరాన్ని, మరింత తీవ్రతరం చేస్తోంది. దాక్షాయణి మందిరం నుంచి నిష్క్రమించాడు తారాకాసురుడు. దక్షుడి పునర్జీవనం తదనంతరం శివుడి అస్థిత్వం పట్ల తనకు సమాచారం లేదు. ఇప్పటికైతే శివుడి నుంచి ఎటువంటి హాని లేదు. కానీ శివుడి ఉనికి మాత్రం తారకాసురుడికి అవసరం. శివభక్తులను వేధించడం ద్వారా, వాళ్ళను కర్కోటకంగా హింసించడం ద్వారా మహేశ్వరుడిని కనుగొనవచ్చనే ఆలోచన తట్టిందే తడవు ధరణీమండలంపై భయంకరమైన దాడికి పూనుకున్నాడు. పిన్న-పెద్ద, ముసలి-ముతక, ఆడ-మగ, యోగి-భోగి, సన్యాసి-సంసారి అనే వ్యత్యాసం లేకుండా శివభక్తులైన వారందరినీ సహించలేని, భరించలేని వేదనకు, రోదనకు గురిచేస్తున్నాడు. వారి చేతుల్లో ఉన్న పరశులను, ఖడ్గాలను, గదలను నిష్కర్షగా గాల్లోకి విసురుతున్నారు. శివభక్తుల హాహాకారాలు, వారు పెడుతున్న గగ్గోలు విశ్వమంతా వ్యాపిస్తోంది. యజ్ఞయాగాదులకు ఆటంకం కలిగిస్తున్నారు. మానవతుల శీలాలను కాలరాస్తున్నారు. ఆశ్రమాలను, గృహాలను తగలబెడుతున్నారు. "శివ" అన్నవారి నాలుక తెగ్గోస్తున్నారు. ముకుళిత హస్తాలతో "శివుడి"కి దండం పెడుతున్న చేతులను నరికేస్తున్నారు. శివధ్యానం చేసుకుంటున్న వారి శిరోచ్ఛేధనం గావిస్తున్నారు. వారి దుశ్చర్యలకు అంతులేకుండా పోయింది. ధరణిపై రక్తపుటేరులు ప్రవహింపజేస్తున్నారు. శివభక్తుల రక్తపు మడుగులలో తారకాసురుడు అతని సైన్యం స్నానం చేస్తున్నారు. వారి నిర్లక్ష్యపూరిత వైఖరి విశ్వజీవులకు నరకయాతన చూపిస్తున్నది.

ఇంతటి ఘోర దుస్సంఘటలు నిర్దయగా చోటుచేసుకుంటుంటే శివుడు తన సతి మృతిదేహాన్ని కైలాసానికి తీసుకువెళ్ళే పనిలో తలమునకలై ఉన్నాడు. జరుగుతున్నదేదీ తనకు తెలియనట్టు అజ్ఞాతంలో ఉన్నాడు పరమశివుడు.

విశ్వవినాశనం జరుగుబోతుందని తలచిన ఇంద్రాది దేవతలు తారకసురుడి ఘోరభీకరదాడులకు జడిసి తరణోపాయం చూపించమని శ్రీమన్నారాయణుని ఆశ్రయించారు. వీరితో పాటు తారకాసురుడి కుతంత్రాలకు కుత్సితాలకు బలి అవుతున్న సకల జీవకోటి ఆక్రందనలను, అరుపులను, దుర్మరణాలను, తట్టుకోలేక కన్నీరుమున్నీరై భూదేవి కూడా క్షీరసాగరాధీశుడిని ఆశ్రయించింది. "వైకుంఠవాసా! శేషశయనా! లక్ష్మీ హృదయ పాలక! పాహిమాం పాహిమాం! రక్షమాం! రక్షమాం! శ్రీనివాస ! తారకాసురుడి ఆగడాలు అవిచ్ఛినంగా కొనసాగుతున్నాయి. సకల ప్రాణికోటిని నిర్దాక్షిణ్యంగా వేధిస్తున్నాడు, సంహరిస్తున్నాడు. గత కొంత కాలంగా ఏ ఒక్క ప్రాణి సైతం స్వేచ్ఛగా జీవించడం లేదు. ఆ దానవుడి దమనకాండను దహించివేయండి. ఆ దుష్కరుడిని ఎదురించే వారే లేకుండా పోయారు. ఇంత జరుగుతుంటే దక్షుడు ఏం చేస్తున్నట్టు! ధరణీమండలంపై శాంతిని తిరిగి నెలకొల్పాలనే కనీస బాధ్యత తనకు లేదా? అని శ్రీమహావిష్ణువు ముందు తన ఆవేదనను ప్రకటించింది భూదేవి.

" ధరణీ! సకల లోకముల యెడల, సమస్త ప్రాణికోటి యెడల నీ ఆర్ధత బహుముచ్చటగానున్నది. కేవలం శివపుత్రుడు మాత్రమే తారకాసురుడిని హతమార్చగలడు. అంతవరకు నిరీక్షణ తప్పదు. దక్షుడు తాను చేసిన దుష్కర్మలకు, ఒనర్చిన దుశ్చర్యలకు కలత చెందుతూ తన సౌధంలోనే కుమిలిపోతున్నాడు. తన భార్య తప్ప మిగిలిన వారందరూ తనను వదలి వెళ్ళిపోయారు" అని బదులిచ్చాడు విష్ణుమూర్తి.

"ఆపద్బాంధవా! తారాకాసురుడి ఆగడాలకు అడ్డుకట్ట వేయండి. ఆ కర్కోటకుడికి తగిన గుణపాఠం నేర్పండి. సద్బుద్ధితో నడుచుకునే అవకాశం ఒసగండి. అప్పటికీ ఆ రాక్షసుడి ప్రవర్తనలో మార్పు రాకపోతే తీవ్ర పరిణామాలు అనుభవించనీయండి" అని మళ్లీ వేడుకుంది భూదేవి.

విష్ణువు తన శరీరాన్ని అనంతంగా విస్తరించాడు. జననమరణాలకు బహుదూరంగా విశ్వం యొక్క అంచున సతి మృతదేహాన్ని మోస్తూ అమితంగా విలపిస్తున్నాడు పరమశివుడు. ధరణీ మండల ప్రాణికోటి వేదనాభరిత రోదనలు శివుడి చెవిని సోకడం లేదు. సతి మరణంతో శివుడి హృదయం భస్మీపటలం అయ్యింది. గుండెలోతులో నుంచి తన్నుకొస్తున్న బాధను భరించలేకపోతున్నాడు. జీవచ్ఛవంలా మారాడు.

శివుడి దైన్యానికి ధరణి మనసు దహించుకుపోయింది. సర్వేశ్వరుడి హృదయవేదన ఫలితమే ప్రాణికోటి రోదన అనుకుంటూ... "ఓ భగవంతుడా! నీకేమైనా ఆశ కానవస్తుందా? "అని విష్ణుమూర్తిని అడిగింది భూదేవి.

"ధరణీ! ఆశలేనిది సృష్టి లేదు. సృష్టి పయనమూ లేదు. సమస్త జీవకోటి మనుగడ ఆశతోనే నడుస్తుంది. వసంతం కోసం కోకిలా ఆశ పడుతుంది. వర్షం కోసం నెమలి ఆశపడుతుంది. సూర్యచంద్రుల కోసం ప్రాణికోటి ఆశపడుతారు. భుక్తికోసం జీవాలు ఆశపడుతాయి, ముక్తికోసం మునులు ఆశపడుతారు, సుఖమయ జీవనం కోసం మానవులు ఆశపడుతారు. రేపు అన్నది సంతోషంగా గడవాలని ప్రతిఒక్కరూ ఆశపడతారు. ఆశ శ్వాసించడం వంటిది. ఆశించడం మానేస్తే శ్వాసించడం మానేసినట్టే. చిన్నదో, పెద్దదో, దగ్గరో, దూరమో నిస్సంకోచంగా ఆశ ఉంటుంది. శివుడు సతీ వియోగం నుంచి కోలుకోలేదు. కాబట్టి ఇప్పటికైతే తారకాసురుడి ఉపద్రవాన్ని అడ్డుకోవడం అసంభవం. కానీ ఉపశమనం మాత్రం కలిగించవచ్చు" అని ధరణిలో ఆశ పుట్టించాడు విష్ణుభగవానుడు.

"అదెలా సాధ్యం?" అని ప్రశ్నించింది ధరణీ. "శివుడి నిర్వేదాన్ని దూరం చేయడం ఎలా? అమితమైన వియోగ వేదనను అనుభవిస్తున్న మహేశ్వరుడికి జరుగుతున్న దుష్కృత్యాలను వివరించడం ఎలా? ఆ సర్వేశ్వరుడిని భూమండలానికి తోడ్కొని వెళ్ళడం ఎలా?" అని ప్రశ్న మీద ప్రశ్న సంధిస్తోంది భూదేవి.

"పరమశివుడిని నిర్వేదదూరుడిని చేసే శక్తి ఒక్క ఆదిశక్తికి మాత్రమే ఉన్నది" అన్నాడు విష్ణుమూర్తి. వారి మధ్య ఉపస్థితుడై ఉన్న బ్రహ్మను గమనించారు విష్ణుమూర్తి, భూదేవి.

"అదెలా సాధ్యపడుతుంది? ఆదిశక్తిని ఎక్కడి నుంచి తీసుకువస్తారు. సతి ఇప్పటికే మరణించినది కదా?" అని తన సందేహాన్ని వెలిబుచ్చింది భూదేవి.

"ఆదిశక్తి తప్పక తిరిగివస్తుంది. శివుడి వలెనే ఆమె కూడా అనంతమైన ఎడబాటు వేదనను అనుభవిస్తున్నది. ఆమె అతి త్వరలోనే మళ్లీ జన్మిస్తుంది. ఆదిశక్తి మళ్లీ జన్మించాలంటే సతి మృతకళేబరాన్ని దహనం చేసి భూస్థాపితం చేయాలి" అన్నాడు బ్రహ్మదేవుడు.

"కానీ ఎలా? సతి మృతశరీరం శివుడి వద్దే ఉన్నది. ఆమె మృతశరీరాన్ని సైతం విడనాడటం శివుడికి ససేమిరా ఇష్టం లేదు" అని విచారించింది భూదేవి.

బ్రహ్మదేవుడి నేత్ర వ్యక్తీకరణను అవగతం చేసుకున్నాడు విష్ణువు. కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకుంటూ ఇలా అన్నాడు... "మీరు కోరేది అతి ప్రమాదకరమైనది. కానీ మరో మార్గం లేదు. శివుడు తనతో నిక్షిప్తం చేసుకున్నది. ప్రాణంలేని కళేబరాన్ని. ఆ శరీరం ఓ జడం. సతి మృతశరీరం ఉన్నంత వరకు పరమశివుడు ఆమె జ్ఞాపకాలతోనే కాలం గడుపుతుంటాడు. ఏ విధంగానైనా సతి మృతశరీరాన్ని దహనం చేయాలి. ఆదిశక్తి పునరాగమానానికి ఇది ఒక్కటే మార్గం.

మహాదేవుడిని సతీవియోగ వేదన నుంచి విముక్తుని గావించుటకు పదునైన తన సుదర్శన చక్రమును విడుదల చేశాడు శ్రీమన్నారాయణుడు. త్రినేత్రుడికి త్రిశూలం వలె శ్రీనివాసుడికి సుదర్శన చక్రం మహాశక్తివంతమైనది. అనివార్య సమయాల్లోనే సుదర్శన చక్రం ప్రత్యక్షమవుతుంది. త్రిమూర్తులు సంయుక్తంగా నిక్షిప్తమైన శక్తి ఒక్క సుదర్శన చక్రంలోనే ఉంది. ఇంతకు మించిన శక్తి సమస్త విశ్వంలో లేదు. సుదర్శన చక్రం పూర్తి చేయలేని కార్యమంటూ ఏదీ లేదు. ఒక్క పర్యాయం దీనిని విడుదల చేసిన పిదప కార్యసమాప్తి చేయనిదే తిరిగి రాదు. సతీదేవి మృతదేహాన్ని 108 భాగాలుగా ఖండించింది సుదర్శన చక్రం. మిగిలిన శరీరాన్ని భస్మం చేసి, ఆ భస్మాన్ని విశ్వం నలువైపులా చల్లింది ఆ సుదర్శన చక్రం. ఆ 108 శరీర భాగాలు విశ్వంలో పడినప్రాంతాలు దివ్యక్షేత్రాలుగా భాసించాయి. ఈ క్షేత్రాలు శక్తిపీఠాలు అని దేవతలు ప్రకటించారు. ఇలాప్రకటితమైనవే 108 శక్తిపీఠాలు. వీటిలో పద్దెనిమిది చోట్ల భూలోకంలో సతీదేవి శరీర భాగాలుపడతాయి. అవే అష్టాదశ శక్తిపీఠాలుగా వెలిశాయయి.

ఈఅష్టాదశ పీఠాల్లో ప్రథమ పీఠంశ్రీ శాంకరీ దేవి పీఠం .ఇక్కడ అమ్మవారి కాలి గజ్జెలు శ్రీలంకలోని ట్రింకోమలిపుర పట్టణము లో పడ్డాయి . రావణుని స్తోత్రాలకు ప్రసన్నమైన సతీదేవి శ్రీలంకలో అవతరించింది. రావణుని సీతాపహరణ దోషం వల్ల ఆ తల్లి అంతర్ధానమైంది. రావణ సంహారానంతరం తిరిగి లంకలో మహర్షులు చేత ప్రతిష్ఠించబడింది. ఇదీ ఈ శక్తి పీఠం యొక్క పురాణగాథ.

అష్టాదశ పీఠాల్లో రెండవది శ్రీ పురుహూతికా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి ఎడమ హస్తం ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంలో పడింది. పూర్వం ఏలుడు అనే ఋషి గంగ కోసం శివుని గురించి తపస్సు చేసి శివుని అనుగ్రహం పొందాడు. తన జటాజూటంలోని గంగలోని ఒక పాయను వదిలిన శివుడు... వెనక్కి తిరిగి చూడకుండా పోయినంతసేపూ, గంగ వస్తుందని ఏలునితో చెప్పాడు. శివుని అనుగ్రహానికి ఆనకట్టగా నిలవాలని ఇంద్రుడు కోడి పుంజులా మారి కూశాడు. ఏలుడు వెనక్కి చూశాడు. గంగ ఆగి అక్కడ ఏలానదిగా మారింది. శివుడు కుక్కుటేశ్వరుడుగా మారాడు. ఈ క్షేత్రం అపరకర్మలకు ప్రసిద్ధి.

మూడవది శ్రీ శృంఖలా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి ఉదర భాగం పశ్చిమ బెంగాల్‌లో పడింది. పూర్వం ఋష్యశృంగ మహర్షి దేవీ ఉపాసన చేసి అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నాడు. ఆయన తపస్సు శృంగగిరిపై సాగింది. సతీదేవి అక్కడ సర్వదేవతల తేజస్సులతో ఆవిర్భవించిన శక్తి స్వరూపం శృంఖలా దేవిగా ప్రత్యక్షమైనది. ఈ చరాచర ప్రపంచానికంతటకు తల్లి అయిన ఆ జగన్మాత నిత్యం బాలింతరాలుగా నడికట్టుతో కొలువుదీరి, తన బిడ్డలను రక్షించే తల్లిగా పేరుపొందిన దేవి. 'శృంఖలా దేవి' కొలువు దీరిన దివ్యక్షేత్రం? ప్రద్యుమ్నం

నాలుగోది శ్రీ కామాక్షీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి వీపు భాగం తమిళనాడు కంచిలో పడింది. కాంచి అంటే వడ్డాణం. భూమికి వడ్డాణం స్థానంలో కంచి ఉంది. పూర్వం కాత్యాయనమహర్షి తపస్సు చేసి గౌరీదేవిని కూతురుగా పొందాలని వరం కోరుకున్నాడు. ఇక్కడ కామాక్షి అమ్మగా యోగముద్రలో పద్మాసనముపై ఆసీనురాలై శాంతిని, సౌభ్రాతృత్వాన్ని వెల్లివిరిస్తూ ఉంటుంది. అమ్మవారు క్రింది హస్తాలతో చెఱకుగడ, తామర పుష్పాన్ని, చిలుకను... పై చేతులతో పాశాన్ని, అంకుశాన్ని ధరించి ఉంటుంది. ఓం శ్రీ కామాక్షీ దేవతాయై నమః అంటూ కొలిచిన భక్తులను కాపాడి కోరికలు తీర్చే బంగరు తల్లి శక్తిస్వరూపిణి కామాక్షీదేవి.

ఐదవదిశ్రీ మహాలక్ష్మీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి కళ్ళు మహారాష్ట్రలోని కొల్హాపుర్‌లో పడ్డాయి. 18 భుజాలతో రజోగణంతో భాసిల్లుతున్న మహాశక్తి. ఇక్కడ అమ్మవారి పాదాలపై ఏడాదికి మూడుసార్లు సూర్యకిరణాలు పడతాయి. అలా సూర్యకిరణాలు పడే రోజులలో కిరణోత్సవాలు వైభవంగా జరుగుతాయి. పద్మావతి పురంవంటి కొలాహాపురంలో కొలువైనది, కరుణ మాత్రమున వీరత్వము నొసగే కరవీర పురవాసిని, విభూతి అనగా ఐశ్వర్యప్రదమైన శివలింగమును కిరీటంపై ధరించి, వాత్సల్యంతో కోరిన వారికి సంపదనొసగే సచ్చిదానంద స్వరూపిణి.

ఆరవది శ్రీ జోగులాంబా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి పై దంతపంక్తి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా అలంపురంలో పడింది. దీని పూర్వనామం హలంపురం. ఇది హరిక్షేత్రం. ఇక్కడ బ్రహ్మదేవుని ఆలయం ఉంది. ఇది శ్రీశైలానికి పశ్చిమద్వారం. కాశీలో గంగ, యమున, సరస్వతి, త్రివేణి సంగమం ఉన్న విధంగా అలంపురంలో వేదవతి, నాగావళీ నదులున్నాయి. కాశీ అధిదేవతలు విశాలాక్షీ, విశ్వేశ్వరుడు. అలంపురానికి అధిదేవతలు జోగులాంబా, బాలబ్రహ్మేశ్వరుడు. ఈ అలంపురం శక్తిక్షేత్రం శ్రీశైలానికి పశ్చిమ ద్వారమై వెలసింది. కావున ఈ అలంపురాన్ని "దక్షిణ కాశి" అంటారు. అలంపురం శక్తి జోగులాంబా, బాలబ్రహ్మేశ్వరాలయాలకు అటూ ఇటూ కుమార బ్రహ్మ, అర్కబ్రహ్మ,

ఆ నీళ్లు ఎటు పోతాయో తెలియదు. ఇసుకతో రూపుదిద్దిన "రససిద్ది వినాయకుడు" అనే పేరుతో గుడిలోని ఒక వినాయకుని తాకితే గరుకుగా ఉంటాడు. గట్టిగా అరగదీస్తే ఇసుక రాలుతుంది.

ఏడవది శ్రీ భ్రమరాంబికా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి మెడ భాగం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలంలో పడింది. చంద్రమతి అనే రాజకుమార్తె, శివుని ధ్యానించి ప్రసన్నం చేసుకుని, తాను మల్లికగా మారి శివుని జటాజూటంలో ఉండే వరాన్ని పొందింది. ఇక్కడి పాతాళగంగ భక్తుల పాపాలు కడిగే పావనగంగ. నల్లమలై అడవిలోపల గల "ఇష్టకామేశ్వరి" ఆలయం కాకుండా ఆరుబయటే ఆ దేవి ఉంటుంది. ఇష్టకామేశ్వరీ దేవి నొసట కుంకుమ దిద్దినపుడు మనిషి నుదురువలె మెత్తగా ఉంటుంది. ఇంకా చంద్రావతి నిర్మించిన "వృద్ధ మల్లికార్జునాలయము" అలా అడుగడుగునా అలరారే వన సౌందర్యాలు, ఔషధీ విలువలు, ఆరోగ్య ప్రశాంతతో అలరారే శ్రీశైలం నిజంగా భూతల కైలాసం.

ఎనిమిదవది శ్రీ గిరిజా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి నాభి భాగం ఒరిస్సాలో వైతరణీనదీతీరంలో జాజ్‌పూర్ వద్ద పడింది. ఇక్కడి గిరిజాదేవి సింహవాహనగా కనిపిస్తుంది. అమ్మ వారు ఒక చేతిలో ఖడ్గం, ఒక చేతిలో మహిషాసురుని తోక పట్టుకుని దర్శనమిస్తుంది. ఈమె శక్తి త్రయరూపిణి.

తొమ్మిదవది శ్రీ ఏకవీరా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి కుడి హస్తం మహారాష్ట్రలోని నాందేడ్- జిల్లా మహోర్‌లో పడింది. ఇక్కడ అమ్మవారి శిరస్సు మాత్రమే దర్శన మవుతుంది. ఈ ప్రదేశంలోని 3 పర్వతాలున్నాయి. ఒక శిఖరం మీద దత్తాత్రేయ స్వామి, రేండవ పర్వతంపైన అత్రి, అనసూయల ఆలయాలు ఉన్నాయి. మూడవ శిఖరం సతీదేవి శ్రీక్షేత్రం.. దీనినే మయూర పురమని కూడా అంటారు.ఈ శిఖరంపైన గల ఆలయంలో గల ఏకవీరాదేవి విగ్రహం భయంకర రూపంలో ఉంటుంది. ఇక్కడ అమ్మవారి పెద్ద తల మాత్రమే ఉంటుంది. ఆ అమ్మను బుద్ధి అనే అక్షింతల అర్చన చేస్తూ హృదయమనే కమలంలో సుస్థిరంగా నిలుపుకోవాలి. అమ్మ కోసం మనం తపిస్తే అమ్మ మనకోసం పరితపిస్తుంది.

పదవది శ్రీ మాధవేశ్వరీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి హస్తాంగుళి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌లో పడింది. బ్రహ్మదేవుడు ఇక్కడవరుసగా ఎన్నో గాయాలు చేసినందున ప్రయాగగా మారింది. ఈమెను కృతియుగంలో బృహస్పతి అమృతంతో అభిషేకించాడు.

పదకొండవది శ్రీ సరస్వతీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి దక్షిణ హస్తం కాశ్మీర్‌లో శ్రీనగర్‌కు సమీపంలో తుళుముల ప్రదేశంలో పడింది. సరస్వతీ దేవీని కీరవాణి అని పిలు స్తారు. ఈ శక్తి పీఠం ఆలయం చెరువులో ఉంది.

పన్నెండవది శ్రీ కామరూపా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి "యోని" భాగం అస్సాం గౌహతి సమీపంలోని నీలాచలపర్వతశిఖరం పై పడింది. కాముడికి ఖ్యాతి వచ్చిన క్షేత్రం కనుక ఆ క్షేత్రాన్ని "కామాఖ్యా క్షేత్రమని" కాముడికి మళ్ళీ జీవం వచ్చింది కనుక కామరూప క్షేత్రమని చాలా ప్రసిద్ధమైనది.

పదమూడవది శ్రీ మాంగల్య గౌరీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి వక్షోజాలు బీహార్‌లోని గయాలో పడ్డాయి. తనను తాకిన ప్రతి జీవికీ మోక్షం వచ్చేలా విష్ణుమూర్తి వరం పొందిన గయాసురుడు పర్వతాకారంలో ఉన్న ప్రాంతమిది. విష్ణుమూర్తి సహోదరియైన మాంగల్యగౌరి ఈ క్షేత్రరూపిణి. శ్రాద్ధకర్మలు ఇక్కడ ఎక్కువగా జరుగుతాయి.

పద్నాలుగోది శ్రీ మాణిక్యాంబా దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి ఎడమ చెక్కిలి ఆంధ్రప్రదేశ్‌లోని ద్రాక్షారామంలో పడింది. ఆంధ్రప్రదేశ్ త్రిలింగం అనడానికి మూలమైనా త్రిలింగాలలో ద్రాక్షారామలింగం ఒకటి. ఆలయం లోపల గోడలకు రత్న దీపాలుండేవని ప్రతీతి. గర్భాలయంలోని చీకటి కోణాన్ని అవి వెలుతురుతో నింపేవని చేబుతారు. ఈ శివాలయం పంచారామాలలో ఒకటి.

పదిహేనవది శ్రీ విశాలాక్షీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి మణికర్ణిక ఉత్తరప్రదేశ్‌లోని కాశీలో పడింది. శివుని కన్నులు మూసి లోకాన్ని చీకటి చేసిన పాపానికి నల్లగా మారిన గౌరి, అన్నదానపుణ్యంతో తిరిగి బంగారు వర్ణంలోకి మారిన క్షేత్రం కాశి. వ్యాసునికి కడుపార భోజనం పెట్టిన తల్లి అన్నపూర్ణ తిరుగాడిన క్షేత్రం కాశి. హిమాలయాలపై ఉండడం ఇష్టం లేక తన కోసం నిర్మించుకున్న పట్టణం కాశి. శివుని వైభవాన్ని విశాల నేత్రాలతో చూసిన తల్లి శక్తిపీఠంగా వెలసిన పీఠం విశాలాక్షి పీఠం.

పదహారవది శ్రీ వైష్ణవీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి శిరస్సు హిమాచలప్రదేశ్‌లో పఠాన-కోటలో జ్వాలా ముఖి సమీపంలో పడింది. భైరవనాథుడు అనే తాంత్రికుని బారి నుండి విష్ణుభక్తురాలైన ఒక బాలిక తప్పిం చుకుని, అతని తంత్రాలను తిప్పికొట్టిన కథ ప్రచారంలో ఉంది. ఈమెను వైష్ణవ దేవి అనీ పిలుస్తారు.

పదిహేడవది శ్రీమహాకాళీ దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి మోచేయి మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు సమీపంలో 55 క్షిప్రానదీ తీరంలోని ఉజ్జయినీలో పడింది. ఈ ప్రాంతానికి అష్టాదశ శక్తి పీఠాలలో ఒక విశిష్ఠ స్థానం ఉంది. అదేమిటంటే ఈ క్షేత్రాన్ని భూమికి నాభిగా పేర్కొంటారు. ఎక్కడైతే స్త్రీమూర్తి గౌరవింపబడుతుందో, అదే దేవతల స్థానం. ఎప్పుడైతే స్త్రీకి అవమానం జరుగుతుందో ఆ అజ్ఞానాన్ని ద్రుంచే విజ్ఞాన స్థానమే కాళీ నిలయం. ధర్మగ్లాని జరిగే వేళ దేవతల ప్రార్థనతో అంబిక నవదుర్గ రూపాలలో దుష్ట శిక్షణకై బయలుదేరింది. ఆ నవదుర్గ రూపాలలో అతి భీకరమైనదీ కాళీ స్వరూపం. ప్రతి 12 సం॥లకు ఒకసారి ఇక్కడ "కుంభమేళా" ఉత్సవం జరుగుతుంది. ఇక్కడి స్వామివారైన మహాకాళేశ్వరునకు కన్నులుండటం అనగా శివలింగానికి కన్నులుండటం విశేషం. ఈ ఉజ్జయిని కుశస్థలి, కనకశృంగి, పద్మావతి, కుముద్వతి, అమరావతి, విశాల అనే పేర్లతో కాల పరిస్థితులను బట్టి మారింది. సప్తమోక్ష పురలలో ఒకటి ఈ ఉజ్జయిని.

పద్దెనిమిదవది శ్రీ చాముండేశ్వరి దేవి పీఠం. ఇక్కడ అమ్మవారి శిరోజాలు కర్నాటకలోని మైసూర్‌లో పడ్డాయి. అష్టాదశ శక్తి పీఠాలలో

పసిద్ధికెక్కిన చాముండేశ్వరి ఆలయ ప్రాంగణంలోనే గణపతి, శివలింగం, ఆంజనేయస్వామి ఉపమందిరాలు భక్తులను ఆకట్టుకుంటాయి. దేవాలయ ప్రాంగణంలోని రావిచెట్టుకు భక్తులు కుంకుమ పూజలు చేస్తుంటారు. కాళిక, దుర్గ, చాముండి స్త్రీమాతల కలయికగా భక్తులకు దర్శనమిచ్చే చాముండేశ్వరి అనుకున్న కార్యాలను విజయవంతం చేస్తుందని భక్తుల విశ్వాసం. మైసూరు రాజుల ఇష్టదైవమైన ఈ ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా చేస్తుంటారు. ఈ ఉత్సవాలను చూసేందుకు దేశ విదేశాల నుంచి యాత్రికులు వస్తుంటారు. ఈ అష్టాదశ శక్తిపీఠాలను దర్శించుకునే భక్తులకు పుణ్యఫలం సిద్ధిస్తుంది. శక్తిస్వరూపిణిగా భక్తుల కోరికలను నెరవేర్చే అమ్మవారిని అష్టాదశ శక్తిపీఠాల్లో దర్శించుకునే వారికి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

తన నిర్వేదానికి కారణమైన సతి మృతశరీరం భస్మమైన తదనతరం భూమండలానికి వచ్చి భూమి కంపించే రీతిలో ఒక గొయ్యి త్రవ్వి అందులో శిలలా పడుకున్నాడు శివుడు.

"మహదేవ! మన్నించండి! ఆ కార్యం నిర్వహించక తప్పలేదు... దయచేసి మన్నించండి". శ్రీమహావిష్ణువు దీనవేడుకోలు పరమశివుని చెవిని సోకింది

"ఓ జగన్మాత! ఆదిశక్తి! అందుకోనుము నావినయ పూర్వక అభివాదములు. నీవు పరిణామ లక్షణాల గనివి. నీవే సమస్త పదార్థశక్తివి. అనంత జ్ఞాననిధివి. సమస్త శక్తులకు, స్త్రీ శక్తికి నీవే మహాశక్తివి. నీవు దివ్యమాతవు! పదార్ధ ఉనికి యొక్క కబంధహస్తాల నుంచి నీ భక్తులను రక్షించు" అంటూ ఆదిశక్తిని ప్రార్థిస్తూ సతీ అస్థికలను భద్రానదిలో నిమజ్జనం గావించాడు శివుడు. నిమజ్జన స్థలం అత్యంత పవిత్రమైన అపూర్వ శక్తిని సంతరించుకొన్నది.

"ఓ నందీశ్వరా! ఈ కనకాచలం అద్భుతమైన ఆధ్యాత్మిక సామ్రాజ్యంగా వెలుగొందుతుంది. ఇంతటి మహిమాన్వితమైన ఆలయం ఆగమ శాస్త్ర నియమాలను బట్టి రూపొందాలి. దేవకూట తీరాన నిరుపమానమైన ఆదిశక్తి మందిరాన్ని నిర్మించు. ఆగమశాస్త్ర సూత్రాల నియమనింబంధనల ప్రకారం ఆలయ నిర్మాణంలో విశ్వకర్మ మరియు మయాసురుడు నీకు సహకారం అందిస్తారు. ఇక ముందు నీవు దివ్యశక్తిని ఉత్తేజితం చేసే శ్రీచక్రానికి రక్షకుడిగా ఉండాలి. అష్టయక్షిణులు శ్రీచక్రం యొక్క ముఖ్య రక్షకులు. నిజమైన భక్తులకు మాయ నుంచి విముక్తి లభిస్తుంది. సతి యొక్క మరో దివ్యావతార దర్శనం లభించేవరకు ఇక్కడే ఉండు" అని నందీశ్వరుడిని ఆదేశించాడు మహేశ్వరుడు .మహాదేవుడు కైలాసానికి చేరుకొని గాఢ ధ్యానంలోకి (సమాధి అవస్థలోకి) జారుకున్నాడు. మేరుపర్వతం యొక్క తూర్పుభాగాన స్థాపితమై ఉన్నది కనకాచలం. అద్భుత, అమోఘ, అద్వితీయ,అపూర్వ, అనంత, అనుపమాన, అజరామర వైభవంతో వెలిగిపోతున్న సువిశాల ప్రదేశం అది.

మేరుపర్వత శిఖరం నుంచి చిన్న, పెద్ద నదులు ప్రవహిస్తున్నాయి. మేరుపర్వతం యొక్క ఉత్తరముఖం నుంచి పవిత్ర భద్రానది ప్రవహిస్తున్నది. ఈ జలం వరుసగా కుముద, నేల, శ్వేత మరియు శృంగవన పర్వత శిఖరాలపై ప్రవహిస్తున్నది. తదనంతరం మేరు పర్వతంతో సమానమైన కనకాచలం యొక్క సమీప శిఖరాలపై ప్రవహిస్తున్నది.

జగన్మాత స్వరూపాలు మూడు రకాలు. ఒకటి- బ్రహ్మ స్వరూపం, రెండు- సూక్ష్మ స్వరూపం, మూడు- స్థూలస్వరూపం. ఆ జగన్మాత అమిత కరుణామయి, యవ్వనవతి, సూర్యకాంతి సమప్రభా భాసిని, నిరుపమాన సౌందర్యవతి, ప్రేమమూర్తి, ఆనందదాయిని, అమృతహాసిని, నిష్కల్మష హృదయశాలిని, మనోల్లాసిని, దీనజనబాంధవి.

"ఓ జగన్మాత! ఓ సర్వచైతన్య రూపిణి! నమోనమః! నమోనమః! నిన్ను ఏమని ప్రార్థించను. ఈ చరాచర విశ్వం నీ సృష్టి. ఇది నీ మాయాశక్తి. నీ గానాన్ని మించిన జ్ఞానం లేదు. నీవే విజ్ఞాన దాయినివి. విద్యాదాయినివి. సర్వ సంపద ప్రదాత్రివి. కరుణామయివి. నీవే గాయత్రివి., నీవే వ్యాహృతివి. నీవే కాంతి స్వరూపిణివి. సమస్త జీవ రాశులలో నీవే శక్తి. జయ, విజయ, ధృతి, లజ్జ, కీర్తి, ఇచ్ఛ, దయవు" అంటూ కంటనీరు ఒలికిస్తూ గద్గద స్వరంతో నందీశ్వరుడు జగన్మాతకు భక్తిపూర్వక ప్రార్థనలు ఒసగాడు.

అమితమైన కరుణాకటాక్షవీక్షిణాలను ప్రసరించింది ఆదిశక్తి. మోముపై హృదయానందకర నగవుతో భాసిల్లుతున్నది. "ఓ నందీశ్వరా! నాపట్ల నీ భక్తశ్రద్ధలు మహాప్రసన్నకరంగా ఉన్నాయి. నీకేం వరం కావాలో కోరుకొనుము. నీ కోరికను తప్పక నెరువేర్చెదను" అని స్పందించింది ఆదిశక్తి.

"తల్లీ! శ్రీచక్రం నుంచి కురిపించే నీ దివ్యాశీసులతో ఈ కనాకాచల ఆలయం సత్, చిత్ ఆనందానికి సర్వోన్నత నెలవై వెలగాలి" అని నందీశ్వరుడు వినయపూర్వకంగా కోరాడు.

"తథాస్తు! నీవు కోరినట్టే జరుగుతుంది. సత్యసంధులైన భక్తులకు శ్రీచక్రం ఆయురారోగ్య సంపత్కీర్తులు ఒసగుతుంది. ఈ కనకాచల మందిరం ఆనంద ఆధ్యాత్మిక సామ్రాజ్యంగా భాసిల్లుతుంది" అని నగుమోముతో వచించింది ఆదిశక్తి.

విశ్వకర్మ రచించిన "విశ్వకర్మ వాస్తు శాస్త్రం" అను వాస్తు గ్రంథాన్ని అధ్యయనం చేశాడు నందీశ్వరుడు వాస్తుశాస్త్రం యొక్క మూలాలు సిద్ధాంత, గణిత, భూగోళశాస్త్రాల్లో ఉన్నాయి. ఒక ప్రదేశానికి రహదారులు, దాని చుట్టూ ఉండే ఆకారాలు, సూర్యుడి ఆయస్కాంత క్షేత్రం, దిక్కులు, శక్తిక్షేత్రాలు, పంచభూతాల వంటి వాటిని పరిగణనలోకి తీసుకుంటుంది. మానవుడి జీవితం పంచభూతాలతో ముడిపడి ఉంది. ఈ పంచభూతాల సమ్మిళితమే ప్రకృతి, శరీరం. మానవ జీవితం నిరాటంకంగా సాగాలన్నా, ఆయురారోగ్యాలతో అలరారాలన్నా, సిరిసంపదలతో వెలుగొందాలన్నా, బాంధవ్యాలలో మైత్రి నిండాలన్నా పంచభూతాలు కరుణించాలి. కావున ఎంచుకున్న ప్రదేశం ఈ పంచభూతాలకు అనుగుణంగా

ఉండాలి. పంచభూతాలతో పాటు అష్టదిక్కులు మానవ జీవన పరిణామాలను సానుకూలంగా లేదా ప్రతికూలంగా నిర్దేశిస్తాయి. విశ్వకర్మ ప్రతిభావంతుడైన వాస్తుశిల్పి కళాకారులకు, వాస్తుశిల్పులకు ఇలవేల్పు. స్వర్గధామాల వంటి భవనాల రూపకర్త, రథరూపకర్త. దేవతలకు అనేక సౌధాలను, పురాలను నిర్మించాడు.

మయాసురుడు కాంతి వాస్తు ప్రవీణుడు. మహామాయ స్వర్గధామము వంటి సౌధాలు మరియు భౌతిక ఆకారాల రూపకర్త అని నందీశ్వరుడికి అవగతమే. ప్రకృతి వాస్తు రూపకల్పనలో విశేష ప్రతిభా నైపుణ్యాలు కలవాడు. శాస్త్రీయతతో కూడిన వాస్తు చిత్రాలను రూపొందించడంలో దిట్ట. ప్రకృతిని అతి సుందరంగా రూపొందించడంలోను, అందులో శాస్త్రీయతను నింపడంలోను అందెవేసిన చెయ్యి మయాసురుడు. అంతటి హేమాహేమీలు అయిన విశ్వకర్మ, మాయాసురుల అనియత సహకారం కోరుతూ వారిని ప్రార్థించాడు నందీశ్వరుడు.

నందీశ్వరుని ప్రార్థనను ఆలకించి వాస్తు కళా ప్రపూర్ణులిరువురూ ప్రత్యక్షమయ్యారు. "ఈ అనంతమైన సృష్టిని అద్భుతంగా, మనోహరంగా, రమణీయంగా రుపొందించిన దివ్యవాస్తు విశారదులిరువురికీ ప్రణామములు. మీ దర్శనం లభించిన నేను ఎంతో అదృష్టవంతుడను. జగన్మాత ఆదిశక్తి అభిలాష మేరకు ఆగమశాస్త్ర నియమాలకనుగుణంగా కనకాచలమందిర నిర్మాణ కార్యంలో మీ సంపూర్ణ సహకారాన్ని, ప్రమేయాన్ని వాంఛిస్తున్నాను" అని నందీశ్వరుడు వినయంగా అభ్యర్థించాడు.

నందీశ్వరుని ప్రార్థనను ఇరువురు వాస్తు ప్రవీణులు మన్నించి ఆదిశక్తి ఆదేశానుసారంగా ఆగమశాస్త్ర నియమాలనుసారంగా వాస్తు ప్రణాళికను రూపొందించి తదనుగుణంగా కనకాచల మందిర నిర్మాణాన్ని పరిపూర్ణం చేశారు. ఈ మందిరం నాలుగు ముఖద్వారాలు కలిగి ఉన్నది. తూర్పున సింహద్వారం, పడమటన అశ్వద్వారం, ఉత్తరాన గజద్వారం, దక్షిణాన మహిషద్వారం ఉన్నాయి. నాలుగు ద్వారాలు సరిగ్గా మధ్యనున్న విశాల సభా మండపానికి దారితీస్తాయి. ఇక్కడ భక్తులు సేద తీరవచ్చు. సభామండపాన్ని ఆనుకుంటూ కుడి వైపున సంగీతనృత్య మండపం, ఎడమ వైపున గ్రంథాలయం ఉన్నాయి. గ్రంథాలయాన్ని ఆనుకుంటూ భోజనాశాల ఉన్నది.

కనాకాచలంలో అసంఖ్యాక రమణీయ సరస్సులు ఉన్నాయి. తూర్పున ఉన్న "దేవకుట" అను సరస్సులోని నీరు క్షీరమువలె రుచిస్తున్నది.డమటన నెలకొల్పిన "అరుణోద" అను సరస్సులోని నీరు మధువును బోలి ఉన్నది, ఉత్తరాన ఏర్పాటు చేసిన "నందన" సరస్సులోని నీరు చెరుకు తీపిని నింపుకొని ఉన్నది. దక్షిణాన ఉన్న "వైభ్రాజక" సరస్సులోని నీరు మకరంద రుచిని కలిగి ఉన్నది. కనకాచల మందిరం చుట్టూ ఆహ్లాదకరమైన పరిమళాలను వెదజల్లుతూ దేవకూట, నందన, చైత్రరథ, వైభ్రాజక, మరియు సర్వతోభద్ర వంటి దివ్య ఉద్యానవనాలు ఉన్నాయి. సేవిత శివాని అను ప్రతిభావంతురాలైన ప్రకృతి వాస్తు ప్రవీణురాలి ఆధ్వర్యంలో సేవిత వినత సహకారంతో ఈ ఉద్యానవనాలు నిర్మించబడ్డాయి. రకరకాల వృక్షాలతో, వర్ణభరిత పుష్పాలతో మనోహరంగా కనువిందు చేసేలా ఉన్నాయి ఉద్యానవనాలు. ఫలోద్యాన వనాలు సేవిత సురభి రూపొందించింది. వృక్షాలను, పొదలను క్రమ పద్ధతిలో అమర్చడంలో వీరు మహాప్రపుర్ణులు, సిద్ధహస్తులు.

ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింపజేసే విధంగా వివిధ జాతులకు సంబంధించిన దాదాపు నాలుగు లక్షలకు పైగా పూల మొక్కలను నాటింది పుష్పశాస్త్ర విద్వన్మణి సేవిత తామ్ర.

ఆదిశక్తికి భక్తిపూర్వక ప్రార్థనలు గావించాడు నందీశ్వరుడు. నందీశ్వరుని ప్రార్థనలకు సంతసించి, కడు ఉప్పొంగి కనకాచల మందిరంలోని గర్భాలయములో స్వర్ణ సింహాసనముపై ఆసీనురాలైంది ఆదిశక్తి ధగధగమనికాంతులీనే అమూల్యమైన వజ్రవైఢూర్యాలతో రాజసం ఉట్టిపడేలా రూపొందించాడు ఆదిశక్తి సిహాసనాన్ని విశ్వకర్మ. అరుణవస్త్రధారిణియై, చందనాలంకృతురాలై, పద్మపుష్పమాలా భూషితురాలై, సువర్ణ ఖచిత మణిమయమండిత సింహాసనంపై విరాజమానమైంది విశ్వజనని నేత్రములు అరుణవర్ణంలో, ఆమె నగుమోము కోటి సూర్యప్రభాభాసితమై వర్ణనాతీతంగా ప్రకాశిస్తున్నాయి. ఒక చేతిలో కొరడా, మరో చేతిలో అంకుశం ధరించి శోభిల్లుతున్నది. మరో రెండు హస్తాలు వరప్రదాయిని, అభయ ప్రదాయిని ముద్రలను సూచిస్తున్నాయి. ఆమె అనంత కరుణామయి, విరబూసిన అపూర్వ యవ్వనవతి. ప్రకృతిలోని సమస్త సౌందర్యాన్ని తన చిరునవ్వులో ఇముడ్చుకున్నది ఆ జగజ్జనని. పద్మములను సైతం తలదన్నేలా ఉన్నది ఆమె వక్షస్థలం. మాయాసురుడు రూపొందించిన నాసాభరణం, కర్ణలోలకములు, కంఠహారం, మణీవలయాలు, కటివలయం, గ్రైవేయకాలు, కిరీటం వంటి సుందర స్వర్ణాభరణ భూషితురాలై శోభిల్లుతున్నది. సమస్త విశ్వం ఆ జగన్మాతే. సమస్త ప్రకృతి ఆ జగన్మాతే. అంతరాత్మ సంకల్పశక్తి ఆ జగన్మాతే. సమస్త అవతారాల మాయారూపిణీ ఆ జగన్మాతే.!

నందీశ్వరుడు జాగ్రుతమయ్యాడు. తన ఆత్మస్వరూపాన్ని, విశ్వస్వరూపాన్ని అవగతం చేసుకొని సంపూర్ణ జ్ఞానవంతుడైనాడు. మరింత సచ్ఛీలుడిగా, సన్మార్గుడిగా, మనోనిష్కళంకుడిగా, మనసా, వాచా, కర్మణా నిష్కాముడిగా, నిశ్చలుడిగా, అచంచలుడిగా, ఆత్మజ్ఞాన విశారదుడిగా, సహృదయుడిగా, సుగుణశీలుడిగా ప్రవృద్ధుడైయ్యాడు.

కనకాచల ఉద్యానవనాలు ప్రకృతికే తిలకాయమానంగా నిలుస్తున్నాయి. అమితమైన వృక్షసౌందర్యం మనోహృదయాలను ప్రశాంతమయం చేస్తూ ఆహ్లాదాన్ని గొల్పుతున్నాయి. ఈ ఉద్యానవనాలు నానా రకాల ఔషధ వృక్షాలతో, మొక్కలతో, మూలాలతో, విత్తులతో పరిఢవిల్లుతోంది. జీవితానికి, ప్రకృతికి సమతుల్యతను తీసుకొస్తున్నాయి. ప్రతీ పొద, ప్రతీ చెట్టు ఏదోఒక ప్రత్యేక ఔషధ గుణాన్ని ఇముడ్చుకొని ఉన్నది. పశు పక్ష్యాదులతో అత్యంత మనోహరంగా భాసిల్లుతున్నాయి ఉద్యానవనాలు. అసంఖ్యాక పక్షిజాతులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. పక్షులకు స్వర్గధామంగా విలసిలుతున్నాయి.



**F16.** http://sivkishen.wikia.com/wiki/File:Kanakachala_Temple.jpg

గోవు ఆయురారోగ్య ప్రదాయిని. సమస్త దేవతామూర్తులను తనలో ప్రతిష్టించుకున్న అదృష్టజీవి. అమృతమయ క్షీరాన్ని వితరణ చేసే ధన్యజీవి. మానవళికి మనుగడను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే అమృతానందమయి. ఇంతటి విశిష్టత గల గోవుల శ్రేయస్సుకు గోశాల నిర్మించమని నందీశ్వరుని ఆదేశించింది ఆదిశక్తి. సమస్త మానవ జాతికి ఆయురారోగ్య సంపదలను ఒసగే మాతృమూర్తి గోమాత.

మెదడు, కండరాల విశేష పనితీరుని మెరుగుపరుస్తుంది గోక్షీరం. క్షీరం నుంచి స్వచ్ఛమైన ఘృతము, దధి ఉత్పత్తి అవుతాయి. కుష్ఠు వంటి అసంఖ్యాక చర్మ సంబంధిత వ్యాధులను, రుగ్మతలను నయం చేయడానికి పంచగవ్యలో ఒకటైన గోపంచకాన్ని వాడుతారు. విభూది మరియు హోమసామాగ్రి తయారీకి గోమయాన్ని విరివిగా వాడుతారు. గోపంచకం, గోమయం అనేక ఔషధ గుణాలను కలబోసుకునుంటాయి. వీటిని ఎరువుగా కూడా వాడుతారు. గోమయాన్ని ఇంధనంగా వాడుతారు. గోమయాన్ని గృహాల ముంగిళ్లలో కీటక నాశినిగా అలుకుతారు అలాగే ఇటుకల తయారీకి వాడతారు. అనేక జంతువులకు, కీటకాలకు అన్నదాత గోవు.

సమాజం యొక్క సామాజిక, మత సంబంధ ఆశలకు, ఆశయాలకు సమగ్ర రూపప్రతినిధిగా ఆవిర్భావించింది కనకాచల మందిరం. సమాజ శ్రేయస్సునకు తిలకాయమానంగా రూపొందింది. ఆధ్యాత్మికతకు, సేవకు, విద్యకు, విజ్ఞానానికి , నెలవుగా తీర్చిదిద్దబడింది. ఆగమశాస్త్ర మరియు వాస్తు పురుష మండల నియమాలనుగుణంగా విశ్వంలో రూపొందించబడిన ప్రప్రథమ ఆలయం కనకాచలం. కళలకు శిల్పసౌందర్యానికి, ప్రకృతి శోభకు కాణాచి. మంచు పర్వతాలలో అపూర్వమైన దర్శన క్షేత్రంగా మారింది. స్వచ్ఛమైన మనసుతో ఆదిశక్తిని నిత్యం కొలిచే దేవాసుర, నాగ, యక్ష, కరణ, గంధర్వ, కిన్నెర, కింపురుష ఋషి సిద్దులు అహర్నిశలూ ఈ ఆలయాన్ని దర్శిస్తుంటారు.

కనకాచల మందిరంలో ప్రకృతి మాతగా కొలువై ఉన్నది ఆదిశక్తి. విశ్వశక్తి స్వరూపం ఆ జగన్మాత. స్త్రీ శక్తిపై పురుషశక్తి ఆధారపడి ఉండాలని ఆమె ముద్రలు సూచిస్తున్నాయి. ఆమె అమృతమయ దివ్యప్రేమమూర్తి. యుద్దము, మరణము, వినాశాలను శాసించే జగత్పాలకురాలు. సంతాన సౌభాగ్యదాయిని.

పార్వతిగా అవతరించుటకు ఆదిశక్తి సంసిద్దంగా ఉన్నది. దను కశ్యప పుణ్యదంపతులు సంతాన సౌభాగ్యం కోసం యజ్ఞాదికాలను నిర్వహిస్తుండటం తన మనోనేత్రంతో తిలకించింది ఆదిశక్తి. “నా ప్రియ అనుజ సతి దారుణ మరణం నన్ను అమితంగా దిగ్భ్రాంతి పరిచినది” అని విషణ్ణగళంతో అన్నది దను.

దానికంతటికి కారణం మీ పితృదేవుడు దక్షుడు. పరమశివుడిని సన్యాసం నుంచి సంసార జీవనానికి తీసుకురావడానికి సర్వ ప్రయత్నాలు చేసింది. కనీసం శివుడి జాడకూడా మనకు ఇప్పుడు తెలియదు” అని విచారంగా స్పందించాడు కశ్యపుడు.

“భగవంతుడా! ఆమెను కోల్పోయాం కానీ మా హృదయసీమలో ఎప్పుడు సజీవంగానే ఉంటుంది సతి” అనుకుంటూ హోమసామాగ్రిని యజ్ఞదేవుడికి అర్పిస్తున్నది దను.

తాను దాక్షాయణిగా ఉన్నప్పుడు జరిగిన ఉదంతాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటున్నది ఆదిశక్తి. తండ్రి చేసే పూజ కోసం పుష్పాలను సేకరించడానికి తన సోదరీమణులైన అదితి, దితి, కద్రు, దను, అరిష్ట, సురస, సురభి, వినిత, తామర, క్రోధవశ, ఇడలతో పుష్పవనానికి వెళ్ళింది ఓ ఉదయాన ప్రకృతి అత్యంత సుందరంగా విరబూసి వెచ్చదనాన్ని గొల్పుతున్నది. ఉత్సాహంతో నదిని దాటుతుండగా లేత బిల్వపత్రం ఆమె పుష్ప సేకరణ పాత్రలో పడింది.

"నీవు బిల్వ పత్రాన్ని కనుగొన్నావని తెలిస్తే నాన్నగారు బాధ పడుతారు" అని ఆవేదనతో చెప్పింది దను.

"ఇది కేవలం ఓ పత్రం! దీన్ని ముట్టుకున్నంత మాత్రాన నేను వేరే రూపాన్ని దాలుస్తానా? ఇది నా దగ్గర ఉంచుకో కుతూహలంగా ఉన్నది" అని సమాధానమిచ్చింది దాక్షాయణి.

" నీకేమైనా మతి భ్రమించినదా! శ్రీమహావిష్ణువు హస్తాలలో బిల్వ పత్రమా! ఎంతవిడ్డూరము. బిల్వ పత్రాన్ని ముట్టుకున్నదేగాక నీ దగ్గర ఉంచుకుంటావని సమాధానమిస్తావా? ఎంత ధైర్యం!" అని అరిచింది దను.

"ఏం! ఎందుకుంచుకోకూడదు? నేను ఇష్టపడ్డాను. నా దగ్గరే నిక్షిప్తం చేసుకుంటే తప్పేంటి?" అని దాక్షాయణి ఎదురు ప్రశ్న వేస్తూ నీటి నుండి అడుగు బయట పెట్టింది.

తన సోదరీమణులను నిర్లక్ష్యం చేస్తూ మళ్లీ అరణ్యంలోకి అడుగు పెట్టింది దాక్షాయణి. తండ్రిని బాధపెట్టడం ఇష్టంలేక, బిల్వ పత్రాన్ని విసర్జించడం మనస్కరించక సతమతమవుతూ ఉన్నది దాక్షాయణి. మరో తీరాన ఉన్న అరణ్యంలో పుష్పాలను సేకరించేందుకు వెళ్లారు మిగిలిన సోదరీమణులు. దాక్షాయణి నదీ తీరాన ఏకాంతంగా ఉండి పోయినది. తన పాత్రలో ఉన్న బిల్వాన్ని విచారంతో చేబూని నీటిలోకి వదిలింది. నీటి ప్రవాహంలో కనుమరుగైనది బిల్వం. ఆలోచనా ముద్రలో నుంచి తేరుకున్న దాక్షాయణి పాదాలను మరో బిల్వపత్రం సున్నితంగా స్పృశించింది. ఆమె ఆశ్చర్యానుభూతికి లోనైంది. తన సోదరీమణులు గమనిస్తున్నారో లేదో అని అటు ఇటు సందేహాస్పదంగా చూసింది. ఆ లేత బిల్వ పత్రాన్ని అక్కడే వదిలి అరణ్యంలోకి పరుగులు తీసింది. అరణ్యంలోని ప్రతీ పొద, ప్రతీ చెట్టు, ప్రతీ శిల, గలగలమనే సెలయేళ్ల చిరునామా ఆమెకు ఇప్పుడు సంపూర్ణంగా అవగతం. ప్రకృతి శోభని ఆస్వాదిస్తున్న ఆమె మనసు నది వద్దే ఉన్నది. "బిల్వపత్రం ఎక్కడి నుంచి వచ్చినది?" అని విస్మయపడుతూ తనను తాను ప్రశ్నించుకుంది. తన చిలిపి ఆలోచనలకు లోలోన ముసిముసి నవ్వులు నవ్వుకున్నది దాక్షాయణి. అదెక్కడి నుంచి వస్తే తనకేంటని మళ్లీ అనుకున్నది.

ఆమె దూరంగా ఒక వింత అపరిచిత శబ్దం విన్నది. అది ఢమరుక నాదంలా గోచరిస్తున్నది. కానీ మునుపెన్నడూ ఆమె ఆ శబ్దం వినలేదు. ఢమరుకనాదం ప్రతిధ్వనిస్తున్న మార్గాన్ని అనుసరించింది దాక్షాయణి. దక్షపురం సరిహద్దులో ఉన్నది ఆ ప్రదేశం. కొందరు శివభక్తులు జీర్ణమైన వస్త్రాలు ధరించి "ఓ నమః శివాయ" అను పంచాక్షరీ మంత్రాన్ని ఉచ్చరిస్తున్నారు. ఆమె తనకు తెలియకుండానే వారి వైపు అడుగులు వేస్తోంది. జీర్ణవస్త్రాలంకృతుడైనా ఓ మహర్షి ఆమె ఎదుట నిలుచున్నాడు. గోధుమ వర్ణ గడ్డం, తలపై శిఖతో ఉన్నాడు. ఆ మహర్షి చిరునవ్వులు చిందిస్తూ ఆమెను వీక్షిస్తూ తనను తాను పరిచయం చేసుకో ప్రయాత్నించేలోపు ఆమె తన చుట్టూ ఉన్న పరిసరాలను గమనించి అక్కడికి ఎలా చేరుకుందోనని విస్మయపడింది.

"నీవు శివలింగాన్ని కానీ, మాలాంటి వేషభూషితులను కానీ మునుప్పెన్నడూ చూడలేదు. అవునా?" అని దాక్షాయణిని ప్రశ్నించాడు మహర్షి.

అవునన్నట్లుగా తలాడించింది దాక్షాయణి. " దక్షదుహితకు పరమశివుడి గురించి కానీ, మాలాంటి శివభక్తుల గురించి కానీ తెలుసునని నేను ఆశించను" అన్నాడు మహర్షి .

శివలింగాన్ని చూడ కుతూహలాన్ని ప్రదర్శించింది దాక్షాయణి. "నన్ను మన్నించండి మహర్షి. మీ ఆశ్రమంలోకి చొచ్చుకురావడం నా అభిమతం కాదు. దారి తప్పి ఇటు వచ్చాను. సరైన దారి కనుగొనడంలో మీరు సహాయం చేస్తారని ఆశిస్తున్నాను" అని బదులిచ్చింది దాక్షాయణి.

"నీవు దక్షపురం నుంచి చాలా దూరం వచ్చావు" అన్నాడు మహర్షి. "నీవు అసలు ఇటువైపు ఎందుకు వచ్చావు?" అని ప్రశ్నించాడు.

"అది... నేను..." ఏదో చెప్పబోతు మాటను మింగేసింది దాక్షాయణి. "మా తండ్రి గారు చేసే పూజ కోసం పుష్పాలను సేకరించ అరణ్యంలోకి వచ్చాను. ఇక్కడి నుంచి ఏవో వింతనాదాల వినిపించడంతో ఈ దారి పట్టాను" అని వివరించింది దాక్షాయణి. "కానీ ఇప్పుడు అశబ్దాలేమీ వినిపించడం లేదు?" అని ప్రశ్నించింది. మహర్షి చిన్నగా నవ్వుతూ... "నేను ఎప్పటికీ ఆ శబ్దాలను వింటూనే ఉంటాను" అని చెప్పాడు.

"నేనెవరో మీకెలా తెలుసు?" అని ప్రశ్నించింది దాక్షాయణి. "నాకు నీ తండ్రి తెలుసు" అని బదులిచ్చాడు మహర్షి. ఆమె దీర్ఘ ఉచ్ఛ్వాస తీసుకుంటూ "అలాగా" అన్నట్టు తలూపింది.

శివతత్త్వం గురించి అమితంగా అవగాహన ఉన్నవాడిలా కనిపిస్తున్నాడు మహర్షి. తన తండ్రి శివద్వేషి అని, శివారాధాకుల పట్ల ఉన్మాదిగా ప్రవర్తిస్తాడని తెలిస్తే ఏమనుకుంటాడోనని బెంబేలెత్తిపోయింది. ఈ వాస్తవం మహర్షికి తెలిసే లోపే అక్కడి నుంచి నిష్క్రమించాలనుకొంది దాక్షాయణి. తనకు సరైన త్రోవ నిర్దేశించమని అభ్యర్థించింది.

"నా పేరు దధీచి" అంటూ నెమ్మదిగా చెప్పాడు మహర్షి.

దక్షపుర మార్గాన్ని పట్టింది దాక్షాయణి. మార్గమధ్యంలో కూడా ఆమె మనసంతా శివలింగంపై కేంద్రీకృతమై ఉన్నది. ఇదే పరధ్యానంతో

దక్షసౌధానికి చేరుకుంది.

ముఖద్వారం వద్ద భటులు వందనాలు సమర్పించినా ఆమె పరధ్యానంతో లోనికి వెళ్లిపోయింది. మహారాజు దక్షుడిని కలవడానికి వచ్చే అతిథుల ప్రధమ ద్వారం దాటి... విశాల సభా మండపాన్ని దాటి... అంతఃపురానికి చేరుకున్నది దాక్షాయణి.

"దాక్షాయణీ! నీవెక్కడికి వెళ్ళావు? నీ కోసం ఎంత వెతికామో తెలుసా! నీవు కనబడకపోయేసరికి ఎంత కంగారు పడ్డామో! అమ్మా, నాన్న ఇదివరకే ఆలయానికి వెళ్ళారు. ఇంతకీ నీవెక్కడిక్కెళ్ళావు?" అని దాక్షాయణి వద్దకు వెళ్ళి దమ్మాపుకుంటూ ప్రశ్నించింది దను.

"ఎక్కడికీ లేదు. దారి తప్పానంతే!" అని ముక్తసరిగా బదులిచ్చింది దాక్షాయణి. " చెట్లు చేమల్లో తప్పిపోయావు కదూ!" అంటూ పకపక నవ్వింది దను.

"అరణ్యంలో నిన్ను నిద్రా దేవి ఆవహించింది కాబోలు! కంగారు పడకు ఏదేమైనా మనం ఆలయానికి వెళ్ళితీరాలి. తండ్రిగారు పుష్పాల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. వారు ఏ క్షణాన్నైనా విగ్రహావిష్కరణ గావించవచ్చు" అన్నది దను.

దాక్షాయణి పరధ్యానంలో నుంచి తేరుకొని వాస్తవ ప్రపంచంలోకి వచ్చింది. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. ఏ క్షణాన్నైనా నూతనాలయంలో శ్రీమహావిష్ణువు విగ్రహావిష్కరణ గావించవచ్చు దక్షుడు. మునుపెన్నడూ చూడనంత పెద్ద విగ్రహం. దక్షపుర ప్రజలు, పండితులు, పామరులు, సమస్త ప్రజానీకం ఈ మహోత్సవాన్ని కనులారా వీక్షించి తరించేందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దను, దాక్షాయణి ఆలయం వైపునకు పరుగులు తీశారు. అర్ధ చంద్రాకారంలో ఉన్న ఆలయం పైకప్పు గగనాన్ని ముద్దాడుతున్నట్టు ఉన్నది. ఆలయంలో కుటుంబ సభ్యులున్న చోటికి చేరుకున్నారు. దను, దాక్షాయణి రాకను గమనించిన దక్షుడు కడునుప్పొంగి చిరుహాస వదనంతో ఆమెను చూశాడు.

"అమ్మా దాక్షాయణీ! సరిగ్గా సమయానికి వచ్చావు" అన్నాడు దక్షుడు.

"నీవెక్కడికెళ్ళావు? నీ కోసం వేచి చూస్తున్నాం" అని దాక్షాయణిని ప్రశ్నించింది ప్రసూతి.

"సరే! మొత్తానికి సమయానికి వచ్చింది కదా, దాక్షయణి కోసం సమస్త ప్రపంచం వేచి ఉండాల్సిందే. అది నా కుమార్తె" అని ప్రసూతి మాటను మధ్యలోనే ఖండించాడు దక్షుడు.

"మన్నించండి నాన్నగారు. అరణ్యంలో నిద్రలోకి జారుకున్నాను" అని దక్షుడికి సంజాయిషి ఇచ్చింది దాక్షాయణి. "సరే పోనిమ్ము! విగ్రహావిష్కరణకు సమయం ఆసన్నమయ్యింది" అంది ప్రసూతి.

సతి అగ్నిభోజ్య మృతకళేబరము గురించి ఆలోచిస్తున్న ఆదిశక్తి జ్ఞాపకాలు మసకబారాయి. ఆమెలో కొవ్వు కరిగిపోయింది. అగ్నిజ్వలితమైన ఆమె వస్త్రాలు కణజాలాలను నశింపజేయడమే కాక, ఆమె దళసరి మృదుచర్మాన్ని దహించి వేసాయి. ఒక క్షణంలో రక్తము ఆమె శరీరం సమస్తం ప్రవహించింది. ఆమె శరీర కణజాలాలు కాలుతున్నప్పుడు రక్తనాళాల్లో నుంచి ద్రవములు స్రవిస్తున్నాయి. ఎర్రరక్త కణాల్లోని ప్రాణవాయువు ఆమె శరీరాన్ని శీఘ్రంగా దహించివేస్తోంది, సతి ప్రోద్బలంతో ఆమె కణాలను భుజించాడు అగ్నిదేవుడు. ఆ క్షణాన అగ్నిదేవుడు వినయమనస్కుడై ముకుళిత హస్తాలతో ఆమె ఎదురుగా నిలబడి... "ఓ అనంత కరుణామయ జగజ్జననీ! సతి యొక్క రక్తాన్ని పానం చేయడం, కణజాలాలను భుజించడం కూడా జరిగింది. ఆమె రక్తాన్ని దానిమ్మవిత్తుల్లో, కణజాలాలను కదిలీ ఫలంలో, కురులను హరిద్రలో పొందుపరిచాను. ఇప్పుడు నీ ఆదేశాలు ఏంటి తల్లీ?" అని అగ్నిదేవుడు అడిగాడు.

జగన్మాత ఆదిశక్తి ఆ ఫలములను స్పృశించి ఇలా వచించింది... "అగ్నిదేవా! ఇప్పటి నుంచి దానిమ్మ ఫలం సర్వరోగ నివారణిగా ఉపయోగపడుతుంది. ఈ ఫలము నానారకాల సూక్ష్మపోషకాలను, ఖనిజాలను కలిగి ఉంటుంది. దీని రసం ఆకలిని పెంచుతుంది, ఉదరసంబంధిత వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. ఈ ఫలం నొప్పులను హరిస్తుంది. గోరింతదగ్గు, మూత్రపిండ సంబంధిత రుగ్మతలు, గాయాల నుంచి ఉపశమనానికి దీని రసం శ్రేష్ఠంగా ఉపయోగపడుతుంది. రక్త హీనతను నివారిస్తుంది. నాడీ మండలాన్ని ఉత్తేజపరుస్తుంది. దానిమ్మ రసము గుండె, కాలేయము, మూత్రపిండములను ఉత్తేజపరుచు శక్తి కలిగి ఉన్నది.

జ్వరములో దానిమ్మరసము సేవించిన దాహము అంతరిస్తుంది. ఇందులో ఉన్న కొన్ని ఖనిజ లవణాలు ఆహారంలోని పోషకాలను కాలేయములో నిల్వజేయుటకు సహకరిస్తాయి. సాధారణ అనారోగ్యముల నుండి, క్షయ నుండి తట్టుకొనుటకు శక్తినిస్తుంది. తలనొప్పి, రక్తపోటు, పచ్చకామెర్లు, కాలేయవ్యాధులు, గుండెజబ్బులు ఉన్నవారు ప్రతి రోజూ పరిగడుపున దానిమ్మ రసము సేవించిన శారీరక శక్తి పెరిగి త్వరగా వ్యాధుల నుండి బయటపడతారు. తీపి దానిమ్మకన్నా పుల్లదానిమ్మ మందుగా బాగా పనిచేస్తుంది.

ఒక చమసము పుల్ల దానిమ్మ రసములో సమపాళ్ళలో తేనె కలిపి ఎక్కిళ్ళు, ఉదర శోధము, నొప్పి, కామెర్లు, విరేచనాలు ఉన్నవారు సేవించిన చక్కగా పనిచేస్తుంది.

గజ్జి, దురద వంటి చర్మ వ్యాధులలో ఆయా ఔషధాలతో పాటుగా ఈ మిశ్రమాన్ని సేవించిన త్వరగా నివారిస్తుంది.

నేత్ర ప్రక్షాళన సమయంలో రెండు, మూడు బొట్లు కంట్లోవేస్తే కంటినొప్పి తగ్గిపోతుంది.

ప్రతి రోజూ దానిమ్మ రస సేవనం జీర్ణాశయములో క్రిములను హరిస్తుంది. దానిమ్మ గింజలను మెత్తగానూరి కొంచెము నీటిలో కలిపి త్రాగితే అజీర్తి, విరేచనాలు అంతరిస్తాయి.

కదలీ ఫలం అధిక ఖనిజాలను, సూక్ష్మ లవణ గుణాలను కలిగి ఉంటుంది. ఎముకల నిర్మాణానికి ఉపకరిస్తుంది, రక్తపోటును నివారిస్తుంది. గుండెపోటు నుంచి రక్షణనిస్తుంది. నిరాశానిస్పృహలను ఉపశమింపజేస్తుంది. వాపును తగ్గిస్తుంది. మధుమేహాన్ని నుంచి రక్షణనిస్తుంది, అధికబరువును తగ్గిస్తుంది, నాడీమండలాన్ని దృఢపరుస్తుంది, తెల్ల రక్త కణాలను ఉత్పత్తిచేస్తుంది, రక్తహీనతను నివారిస్తుంది. జీర్ణశక్తిని, ఉదర చలనాన్ని పెంచుతుంది, విషతుల్య పదార్థాలను బలహీన పరుస్తుంది, స్నేహశీలి సూక్ష్మక్రిముల ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది. పోషకాల శోషణని ఉత్తేజపరుస్తుంది, విరేచనానంతరం తగ్గిన లవణాలను పెంచుతుంది. సహజ ఆమ్లవ్యతిరేకిగా పని చేస్తూ ఆమ్ల తిరుగుబాటు నుంచి మరియు గుండె మంట నుంచి ఉపశమనాన్నిస్తుంది. గాఢ ఆమ్లముల వలన ఉదరంలో ఏర్పడిన గాయాలకు రక్షణ కవచంలా నిలుస్తుంది, జీవక్రియ రక్షకాలను కలిగి ఉంటుంది, స్వేచ్ఛా ఉగ్రకాలను అణిచేస్తుంది, దీర్ఘకాల వ్యాధుల నుంచి రక్షణనిస్తుంది, మూత్రపిండ కణతిని నివారిస్తుంది. శుక్లపటల మచ్చ నుంచి నేత్రాలను కాపాడుతుంది, సున్నం శోషణాన్ని ఉత్తేజితం చేస్తూ ఎముకలను దృఢ పరుస్తుంది. శరీర ఉష్ణాన్ని తగ్గిస్తుంది. కదలీ ఫలం యొక్క లోపలి పొర మొటిమలను, పులిపిర్లను నిర్మూలించడానికి ఉపయోగపడుతుంది, పంటిగారను తగ్గిస్తుంది నల్లుల, తేనెటీగల కాటు వలను జనించిన దద్దుర్ల నుంచి ఉపశమనాన్నిస్తుంది.

అగ్నిదేవుడు అమిత ప్రసన్నుడై... "ఓ జగజ్జనని! నా ప్రార్థనలు అందుకొనుము" అంటూ ఇలా స్తుతించాడు...

"శరణాగత దీనార్థి పరిత్రాణ పరాయణే!
సర్వస్యార్తి హరే దేవి నారాయణి నమోస్తుతే!"

"హరిద్ర గురించి మరింత వివరించండి" అని కోరాడు అగ్నిదేవుడు. సంపూర్ణ జ్ఞానం ప్రసాదించు తల్లీ.




**F17** http://sivkishen.wikia.com/wiki/File:Wondrous_Fruits.JPG

హరిద్రామూలాలను పట్టుకుని ఇలా వచించింది, "ఓ అగ్నిదేవా! నేను ఈ సృష్టిలో హరిద్రా రూపంలో కనిపిస్తాను. నా శక్తి పీత, గౌర, స్వర్ణ, వర్ణాలలో కానవస్తుంది. దీనిని ఓ అద్భుత ఔషధ మూలికగా ప్రకటిస్తున్నాను. హరిద్ర సౌభాగ్యాన్ని కలగజేస్తుంది. శరీరంలోని శక్తి కేంద్రాలను ప్రక్షాళన చేస్తుంది. సూక్ష్మశరీరం యొక్క మార్గాలను పవిత్రం చేస్తుంది. దీని పిష్టాన్ని శుభకార్యాలు, పూజాకార్యాల సందర్భాలలో లలాటంపై ఆజ్ఞాచక్రము వద్ద రాస్తే పవిత్ర లక్షణాలు ఒనగూరుతాయి. ఇది నిత్యోపయోగకారి. శాకములలో, ఇతర వంటకాలలో ముఖ్య పదార్థంగా దీన్ని

ఉపయోగించవచ్చు. కాలేయాన్ని విషపూరిత పదార్థాల నుంచి, హానికారక సూక్ష్మక్రిముల నుంచి కాపాడుతుంది. పిత్తం యొక్క స్రావకాన్ని, కదలికను ఉద్దృతం చేసి బహు రకాల కాలేయ వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఉదర క్రియాశీలత్వాన్ని మెరుగు పరిచి ఆరోగ్యకర జీర్ణానికి తోడ్పడుతుంది. స్వేచ్ఛోగ్రక వ్యతిరేకిగా పనిచేస్తూ ఊపిరితిత్తులను కాలుష్యము, విషకాల నుంచి కాపాడుతుంది. దీర్ఘకాల వ్యాధులకు, నొప్పులు, కాలిన గాయాలు, చర్మసంబంధిత రుగ్మతలకు దివ్యౌషధంగా పని చేస్తుంది.

కీళ్ళనొప్పులను, కంతులను. మతిమరుపును నివారిస్తుంది హరిద్ర. మధుమేహం, కేంద్రనాడీ కాఠిన్యం, ధమని కాఠిన్యం, లైంగిక సంపర్క వ్యాధులు, మచ్చలు, మూత్రనాళ వ్యాధులు, మూత్రపిండవ్యాధులు, రక్తహీనత, అర్శమొలలు, కాలేయ వ్యాధులు, కుష్ఠు, బహిష్టుహీనత, వాపు, రొమ్ముపడిశము, జలుబు, తలనొప్పి, కంటిపొరశోధము, భస్త్రిక శోధము ఆహారాన్ని విషతుల్యం చేసే పరాన్న జీవులు, జ్వరం, అతిసారము, రక్తచలన మాంద్యము, ఉదరకుడ్యనొప్పి, స్త్రీలలో పునరుత్పత్తి మరియు క్షీర వ్యవస్థ సమతుల్యతకు ఉపకరిస్తుంది. పురుషుల్లో వీర్యకణవృద్ధి గావిస్తుంది. శోధరాహిత్యకాలు (శోధ వ్యతిరేకాలు) నిరోధికారిగా, వేదనారాహిత్యకారిగా, సూక్ష్మక్రిమినాశికిగా, కణతి వ్యతిరేకిగా, అసహనీయ నిరోధికారిగా, కషాయముగా, ఉత్తమ వాయు ఉపశమనిగా, పిత్త రేచకిగా, జీర్ణోద్దీపికగా, మూత్ర విసర్జకారి ఉద్దీపకంగా అమిత శక్తివంతంగా పని చేస్తుంది.

ఒక చషకం ఉష్ణ క్షీరంలో చిటికెడు హరిద్ర, కొద్దిగా మిరియాల పొడి కలిపి ప్రతి రోజూ నిశాముఖమున నిద్రించే ముందుగా సేవిస్తే జలుబు, పడిశం, దగ్గు, తుమ్ములు వంటివి నివారించబడుతాయి.

చిన్న హరిద్రములాన్ని మెత్తగా చూర్ణం చేసి, పల్చటి దధిలో మిళితం చేసి ప్రతిరోజూ ఒక పర్యాయం సేవిస్తూ ఉంటే కీళ్ళనొప్పులకు, విరేచనాలకు, దీర్ఘకాలిక చర్మ వ్యాధులకు దివ్యౌషధములా పనిచేస్తుంది.

జలములో హరిద్రా చూర్ణము, తేయాకు, సెనగపిండి, మినప్పిండి వేసి, బాగా కలిపి, మరగ కాచినప్పుడు వచ్చే ఆ "ఆవిరి" బాగా పీల్చితే ఆయాసము, జలుబు, తలనొప్పి అనునవి సమసిపోతాయి.

హరిద్ర ములాన్ని మెత్తగా నూరి తామర, గజ్జిలాంటి చర్మ వ్యాధులకు పైపూత మందుగా ఉపయోగించవచ్చును. హరిద్రా పిష్టము, అండములోని తెల్లసొన, వాముపొడి బాగా కలిపిన మిశ్రమాన్ని బెణుకులు, కండరాల నొప్పులు, కీళ్ళు తొలగిన సందర్భాలలోనూ పైపూతగా రాచుకొంటే నొప్పులు నివారితమవుతాయి.

ఒక చమసము మెత్తని హరిద్రా చూర్ణములో పాలమీది మీగడ, గంధముపొడి, సెనగపిండి కలిపిన మిశ్రమాన్ని ప్రతిరోజూ ముఖానికి రాసుకుంటూ ఉంటే ముఖచర్మము నునుపుదేలి కళకళలాడుతూ ఉంటుంది. స్త్రీలు సౌందర్య సాధనంగా దీనిని వినియోగించవచ్చును.

వేపనూనెతో పసుపు కలిపి, వేడిచేసి, కురుపులకు, గాయాలకు, గజ్జి, దురద లాంటి చర్మవ్యాధులకు పైపూతగా రాసుకుంటే దివ్యౌషధంగా ఉపయోగపడుతుంది.

మెత్తటి పసుపు, ఉల్లిరసము, వాముకలిపి, మెత్తగా నూరిన మిశ్రమాన్ని దీర్ఘకాలిక చర్మ వ్యాధులకు పైపూత మందుగా మిశ్రమాన్ని రాచిన మంచి ఉపయోగకరంగా ఉంటుంది.

మెత్తటి పసుపులో మెత్తటి ఉప్పు కలిపి దంతధావన చూర్ణంగా వాడుతూ ఉంటే దంతాలనొప్పి, నోటిదుర్వాసన, దంతాలపుచ్చు అనునవి నివారించబడుతాయి.

బత్తాయి రసములో పసుపు, మిరియాలపొడి, రాతి ఉప్పు సమపాళ్ళలో కలిపిన మిశ్రమాన్ని ప్రతిరోజూ రాత్రి నిద్రించే ముందుగా సేవిస్తే మానసిక, శారీరక అలసటలు తగ్గిపోతాయి.

పరిశుభ్రమైన వస్త్రాన్ని పసుపు కలిపిన నీటిలో ముంచి, బాగా తడిపి, ఆరబెట్టి, ఆ వస్త్రముతో కళ్ళు తుడుచుకుంటూ ఉంటే మాములు కంటి జబ్బులకు దూరముగా ఉండవచ్చును. అగ్నిదేవుడు దివ్యహరిద్ర మూలాలను స్వీకరించి కళ్ళకు అద్దుకుని అసంకల్పితంగానే ఈ శ్లోకాన్ని స్తుతించాడు.

"సర్వ మంగళ మాంగళ్యే, శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే గౌరీ, నారాయణి నమోస్తుతే"

"ఓ బ్రహ్మపుత్ర! దను కశ్యప పుణ్యదంపతులకు నీవు ప్రత్యక్షమైన సమయాన ఈ పదార్థాలను ప్రసాదంగా ఇవ్వుము. రంభ, కరంభ అను ఇద్దరు సుపుత్రులకు జన్మనిస్తారని తెలియజేయుము. రంభ పాతాళ లోకాధిపతిగా వెలుగొందుతాడు. నీ కనిష్ఠ సోదరి శ్యామలను పరిణయం ఆడతాడు. నేను వారికి పుత్రికగా జనిస్తాను. తదనంతరం రంభ నా రక్తంలో విలీనమవుతాడు".

# 6. అఖండ విజయం

ఆదిశక్తి సూచించినట్లే రంభ మరియు కరంభ అను పుత్రులకు జన్మనిచ్చింది దను. పాతాళ లోకాధిపతిగా పట్టాభిషిక్తుడయ్యాడు రంభాసురుడు. అరణ్యాలతో, వనాలతో, నదులతో, సాగరాలతో, కొండలతో, లోయలతో అనేక రకాల తిర్యగ్జాతులతో, అద్భుతమైన కళాత్మక కట్టడాలతో అలరారుతున్నది రంభాసురరాజ్యం. బ్రహ్మదేవుని పుత్రిక, అగ్నిదేవుని కనిష్ట సోదరి అయిన మహారాణి శ్యామలను చూసి సమ్మోహితుడై ప్రేమలో పడ్డాడు రంభాసురుడు.

ఉద్యానవనంలో సరస్సు వద్దకు వెళ్తున్న మహారాణి శ్యామలను గాంచాడు స్వర్గలోకాధిపతి ఇంద్రుడు. తొలిచూపులోనే ఆమెపై మనసు పారేసుకున్నాడు. ఆమె అద్భుత సౌందర్యం ఇంద్రుని మతిని పోగొట్టింది. ఆమె అందచందాలు ఇంద్రుని మాటను సైతం మింగేసాయి. ఆమె అందాన్ని వర్ణించ నోరు పెగలడం లేదు. ఆమెను చూస్తూ మౌనంగా ఉన్నాడు. పొదల మాటున దాగి ఆమెను దగ్గరగా గమనిస్తున్నాడు. ముఖంపై వ్రాలుతున్న నల్లని కురులను మాటిమాటికి సవరించుకుంటున్నది శ్యామల. జలక్రీడలాడ వివస్త్ర అవుతున్న శ్యామల వస్త్రరహిత దేహం ఇంద్రుడిని మరింత మురిపించింది. ఆమె సౌందర్యం, లావణ్యం, మిరుమిట్లు గొలిపే కంటిచూపు, మృదువైన అధరం, రిమ్మతెగులు పుట్టించే దేహాకారం, మల్లెతీగవంటి ఆమె ముఖారవిందం ఇంద్రుడిని మత్తెక్కించాయి. తనలో ఎగదన్నుకొస్తున్న కామవాంఛలను నిరోధించుకోలేకపోతున్నాడు. ఆమెను తనివితీరా అనుభవించాలనే కోరిక బలీయమవుతున్నది. ఆమెను పొంద మనసు ఉవ్విళ్ళూరుతున్నది. తన మునివ్రేళ్లతో ఆమె నడుమును స్పృశించాలని, తేనె అధరముల రుచిని ఆస్వాదించాలని... ఆమెను కౌగిట్లో బంధీకృతురాలిని చేసుకుని తన కామతాపాన్ని సంతృప్తి పరిచే దాసిగా చేసుకోవాలని... తన మదిని అమితంగా దోచుకున్న సౌందర్యవతిని చేజిక్కించుకోవాలని ఆశపడుతున్నాడు. తన నిగ్రహాన్ని కోల్పోయాడు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయక వెళ్లి ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు. మల్లెతీగవంటి ఆమె నడుమును తన కరబంధనంలో బిగించాడు. ఆమె అందమైన వక్షోజాలను స్పృశించాడు. ఇంద్రుడి కౌగిలిబంధనం నుంచి తప్పించుకొనుటకు విశ్వప్రయత్నం చేస్తున్నది శ్యామల. ఇంద్రుడి అసందర్భ, అర్థరహిత కామవాంఛకు కోపోద్రిక్తురాలైంది. తనను కాపాడమంటూ దిక్కులు పిక్కటిల్లేలా ఆక్రోషించింది. శ్యామల ఆక్రందనకు ఆమె సోదరుడు అగ్నిదేవుడు, ప్రియుడు రంభాసుర చక్రవర్తి వచ్చారు. వారి ఆగమానాన్ని గమనించిన ఇంద్రుడు ఆగ్రహించి, మతి తప్పి "నీవు సంతానం పొందువరకు మహిష రూపాన్ని ధరింతువుగాక" అని శ్యామలను శపించాడు. మహారాణి శ్యామల కూడా తన ఆగ్రహాన్ని నిలువరించుకోలేక తిరిగి ఇలా శపించింది... "ఓరీ అధముడా! వినాశకాలే విపరీత బుద్ధి. నన్ను శపించి నీవు నీ వినాశనాన్ని కోరి తెచ్చుకున్నావు. నీ కామవాంఛ అనైతికం, అర్థరహితం. నీవు మూర్ఖుడవు. నీ బాధ్యతారాహిత్యం వలన నీ రాజ్యాన్ని, సింహాసనాన్ని, సర్వాన్నీ కోల్పోతావు. నేను జన్మనిచ్చిన సంతానం మూలాన నీవు కనీసం నీ భార్యతో కూడా సుఖపడలేవు".

మరుక్షణమే మహిషిగా రూపుదాల్చింది మహారాణి శ్యామల. అగ్నిదేవుడు నివ్వెరపోయాడు. నిర్ఘాంతపోయాడు. మనసంతా గందరగోళం, చిందరవందర అయ్యింది. ఏం చేయాలో తోచని అయోమయంలో పడ్డాడు. "ఓ అగ్నిదేవా! ఆమెను వివాహమాడడానికి అనుమతివ్వండి. మేమిరువురం పరస్పరం ప్రేమించుకున్నాం. నేను ఆమె శరీరాన్ని కాదు, ఆమె దివ్యాత్మను ఆరాధించాను. ఆమెను సంతోషంగా ఉంచడానికి నేను ఏం చేయడానికైనా సిద్ధమే" అని తన ప్రతిపాదనను అగ్నిదేవుని ముందు పెట్టాడు రంభాసురుడు .

శ్యామల వైపు వీక్షించాడు అగ్నిదేవుడు. ఆమె అంగీకార సూచకంగా తలూపింది. రంభాసురుడిని పరిణయమాడింది శ్యామల .శ్యామల ద్వారా పుత్రుని పొందగోరి బ్రహ్మను ప్రసన్నం చేసుకోడానికి కఠిన తపమును ఒనర్చాడు రంభాసురుడు. అమిత ప్రసన్నుడైన బ్రహ్మదేవుడు... "స్వర్గపాతాళ లోకములను కుదుప శక్తిసామర్థ్యాలు గలవాడిని పుత్రుడిగా పొందుతావు" అని వరమొసగాడు. ఇంతేగాక "ఆదిశక్తి అవతారమైన మహిషిని కూడా పుత్రికగా పొందెదవు గాక!" అని మరో వరాన్ని కురిపించాడు బ్రహ్మ. మహిష శిరముతో జనించిన తన పుత్రునకు "మహిషాసుర" అని నామకరణం గావించాడు రంభాసురుడు. మహిషాసురుని జననంతో శాపవిముక్తురాలైంది శ్యామల. తన పూర్వ దేహాన్ని సంతరించుకొన్నది. సాక్షాత్తు ఆదిశక్తి అవతారమైన మహిషి తమకు జనించడంతో మహదానంద పరవశులయ్యారు శ్యామల, రంభాసురులు.

తల్లి పర్యవేక్షణలో అగ్నిగోళంలా పెరుగుతున్నాడు మహిషాసురుడు. మహా బలశాలిగా రూపొందాడు. తన తల్లిని అనైతికంగా, అర్థరహితంగా శపించిన ఇంద్రాదిదేవతల మీద పగతీర్చుకోవాలని అమితంగా రగిలిపోతున్నాడు. దీనికి బ్రహ్మ సహకారం కావాలని మహిషాసురుడికి తెలుసు. బ్రహ్మదేవుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం జలాహారాలు త్యజించి, నిశ్చల మనస్కుడై సహస్ర వర్షములు తపస్సు చేశాడు. తన తపస్సుకు ప్రసన్నుడై బ్రహ్మ... "చతుర్దశ భువనాలలో నిన్ను ఎవరూ ఓడించలేరు. అంతమొందించలేరు. నిన్ను ఎదురించి నిలబడే దుస్సాహసం ఎవరూ చేయలేరు. కానీ నీ మరణం ఒక స్త్రీ చేతిలో తథ్యం" అని వరమొసగాడు. దుర్హంకారపూరితుడైన మహిషాసురుడు కేవలం ఒక స్త్రీ తనను హతమార్చజాలదనుకున్నాడు. బ్రహ్మ ఒసగిన వరములతో, మదగర్వంతో ఊగిపోయాడు. తనకు లభించిన వరంతో సమస్త విశ్వానికి ఏకచ్ఛత్రాధిపతి కావాలనుకున్నాడు మహిషాసురుడు.



F18 http://sivkishen.wikia.com/wiki/File:Mahisasura.jpg

స్వర్గంపై యుద్ధభేరీ నినాదాలు చేయుటకు మహిషాసురునితో చేతులు కలిపారు తుర్వస, భృగు, యక్షుస, మత్స్య, దృహ్య, పక్త, భలన, అలిన, సిగ్రు, సుద అనే అసురులు. చిక్షుశాసురుడిని సైన్యాధ్యక్షుడిగా నియమించాడు మహిషాసురుడు. సమస్త విశ్వాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోడానికి వ్యూహం పన్నమని చిక్షుశను ఆదేశించాడు.

యుద్ధతంత్ర ప్రణాళిక రూపకల్పన సమావేశానికి అసుర రాజులందరిని ఆహ్వానించాడు సైన్యాధ్యక్షుడు చిక్షుశ. అపరిచితులకు ఈ సమావేశ మందింలోకి అనుమతి లేదు. కేవలం ఆహ్వానితులు మాత్రమే అనుమతించబడతారు. యుద్ధతంత్రాన్ని రూపొందించుకునే అతి రహస్యమందిరం అది.

"ధైర్యస్థైర్యభరిత ఓ అసురమహారాజులారా! సురాసురులు పరస్పరం తరచూ తలపడుతారన్న విషయం మీకు తెలుసు. అసురులు విరోధులని సురులు, సురులు విరోధులని అసరులు ఎప్పటికి యుద్ధాలు చేసుకుంటుంటారు. ఈ సమస్త విశ్వం జీవరాశులతో నిండి ఉన్నది. సహజ వనరుల అన్వేషణార్థం స్థానికులు ఇతర ప్రదేశాలకు వెళ్ళడం పరిపాటి. సురాసురుల మధ్య సంఘర్షణ తీవ్రతరమవుతున్నందున ఎవరికివారు పై చేయి సాధించాలనే దృఢ సంకల్పముతో ఉన్నారు. మహాధీరుడైన మహిషాసురుని అధ్యక్షతన అసురులు... కుత్సితుడు, కుటిలుడు , కుయుక్తుడైన ఇంద్రుడి అధ్యక్షతన సురులు... తలపడడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ స్వర్గంలో దేవతలందరూ ఇంద్రునికి వ్యతిరేకంగా ఉన్నారు. అధిక ఒత్తిడి మీద ఉన్న ఇంద్రుడు కొందరు ప్రముఖ యోధులను, ఆయుధాలను సేకరించి ఉత్తరదక్షిణదిశలకు పంపించాడు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో అసురులతో యుద్ధం దేవతలకు కత్తిమీద సాము లాంటింది" అని చిక్షుశ వివరించాడు.

"అసురమహారాజులారా! స్వర్గంపై విజయఢంకా మ్రోగించడం మన ప్రధమ ప్రాధాన్యత. స్త్రీలోలుడైన స్వర్గాధిపతి ఇంద్రుడి దుర్హంకారాన్ని తునాతునకులు చేయడానికిది అవసరం, అనివార్యం. ఈ సమస్త విశ్వం సచ్ఛీలత, పవిత్రత యొక్క విజయాన్ని చూడాల్సిందే. తమ కామదాహం తీర్చుకోవడానికి ఇతరులను బలాత్కరించే వారికి ఇది గుణపాఠం కావాలి. నిజమైన ప్రేమకు నిర్వచనం చెప్పాలి. అనైతిక కామ వాంఛ కలిగిన ఇంద్రుడు స్వర్గలోకాధిపతిగా కొనసాగడం తగదు. అతడిని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలి. స్వర్గలోకంపై విజయం అసురులందరికీ సంతోషదాయకం, గర్వదాయకం కావాలి" అని చిక్షుశ ఉద్వేగభరితంగా ప్రసంగించాడు.

స్వర్గలోకంపై విజయాన్ని సాధించుటకు కావల్సిన సైన్య వ్యూహ్యాన్ని మనమిప్పుడు రూపొందించుకోవాలి. మనకు చతురంగ బలాలున్నాయి- రధగజతురగపదాతి దళాలు. ప్రతీ ఒక్క విభాగం ఒకరి పర్యవేక్షణలో ఉంటుంది" అంటూ కొనసాగించాడు చిక్షుశ. "మనం రూపొందించుకున్న యుద్ధ సూత్రాలు అసురాభిమానదాయకమైనవి, మానవీయత కలిగినవి. ఆయుధరహితులను, స్త్రీలను, శిశువులను, వృద్ధులను హతమార్చడం నిషిద్ధం. వైరిపక్షము వారి ప్రదేశంలో మంటలు రగల్చరాదు, వృక్షాలను కూల్చరాదు.

అతి చిన్న సైన్యాన్ని "పత్తి" అంటారు.

మూడు "పత్తి"లు ఏకమైతే ఒక "సేనాముఖి" లేదా "గుల్మ" అవుతుంది.

మూడు "గుల్మలు"ఏకమైతే ఒక "సేన" అవుతుంది.

మూడు "సేనలు" ఏకమైతే ఒక "వాహిన" అవుతుంది.

మూడు "వాహినలు" ఏకమైతే ఒక "ప్రితన" అవుతుంది.

మూడు "ప్రితనలు" ఏకమైతే ఒక "చాము" అవుతుంది.

మూడు "చాములు" ఏకమైతే ఒక "అనికిని" అవుతుంది.

పది "అనికినిలు" ఏకమైతే ఒక "అక్షౌహిణి" అవుతుంది.

"పత్తి" అతిచిన్న సైన్యం-ఒక రథాన్ని, ఒక గజాన్ని, మూడు అశ్వాలను ఐదుగురు సైనికులను కలిగి ఉంటుంది.

"అక్షౌహిణి" అతి పెద్ద సైన్యం. గజాలు, రథాలు సరిగ్గా మధ్యలో ఉంటాయి. వీటి చుట్టూ సైనికులుంటారు. ఒక అక్షౌహిణిలో **21,870** గజాలు **65,610** తురగాలు **,190,350** సైనికులు ఉంటారు.

"మన గజబలం గజయుద్ధం యొక్క విభాగం. వాటి పర్వతంలాంటి ఆకారం మూలాన, బరువు మూలాన గజాలు బలానికి, శక్తికి సంకేతమని అందరికీ తెలిసిందే. ఈ గజాలు తల నుంచి పాదాల దాకా ఇనుప తొడుగులు, విషపూరిత ఖడ్గాలుకలిగి ఉంటాయి. అవి ఇనుప బంతులను అవలీలగా విసరగలవు. వాటి తొండాలతో, శత్రుసైనికులను గిరగిరా త్రిప్పి, నేలకు పడగొట్టి, పాదాలతో చిత్తుచిత్తు చేయగల నేర్పు కలిగి ఉంటాయి. శత్రు సైన్యాన్ని నిర్దాక్షిణ్యంగా తుదముట్టించడంలో ఆరితేరి ఉంటాయి.

చతురంగ బలాలలో రథబలం మరొకటి. యుద్ధాలలో ఉపయోగించే అతిముఖ్య వాహనం. చిన్నరథాలను లాగడానికి ఒక అశ్వం సరిపోతుంది. కానీ పెద్ద రథాలను లాగాలంటే కనీసం నాలుగు నుండి ఆరు అశ్వాలు అవసరమవుతాయి. ప్రతీ రథంలోనూ ఓ సారథి, ఓ యోధుడు ఉంటారు. ఆయుధాలను, శరములను, బాణాలను, ఇతర యుద్ధ సామాగ్రిని నిలువ ఉంచుకోవడానికి తగిన వైశాల్యం కలిగి ఉంటుంది రథం. వీటితో పాటు ఓ ఛత్రం, ధ్వజం ఉంటాయి. సారథి రథాన్ని నైపుణ్యంగా నడుపుతుంటే యోధుడు శస్త్రాలను శరవేగంగా సంధిస్తుంటాడు.

చతురంగ బలాలలో ఇది మూడవది- తురగ బలం. అతి చురుకైన విభాగం ఇది. తురగాలు రణభూమి అంతా వేగంగా దౌడు తీయగలవు అవి అమిత శక్తివంతమైనవి. తురగాలపై ఆసీనుడైన యోధుడు అత్యంత నేర్పుగలవాడై ఉండాలి. శత్రుసైనికులను రణరంగంపై పడేసి గిట్టలతో తుక్కుతుక్కుగా సంహరించగలవు తురగాలు. వీటి శక్తి అనిర్వచనీయమైనది. రక్షణ కవచాలను కలిగి ఉంటాయి.

ఇక నాలుగో బలం- పదాతి దళం. ఇది సైనిక విభాగం . వీరు భారీ ఆయుధాలను కలిగి ఉంటారు. అందరి చేతిలో ఉండే అతిసామాన్య ఆయుధం ఖడ్గం. వివిధ ఆకృతులలో, వివిధ పరిమాణాలలో ఉంటాయి. చతురంగ బలాల అతిపెద్ద విభాగం ఇది. బల్లాలు, గదలు, బాణాలు, శూలాలు మొదలైన ఆయుధాలతో యుద్ధం చేస్తారు. ఒక చేతిలో ఖడ్గం మరో చేతిలో కవచంతో కదనరంగాన కదం తొక్కుతారు. వీరు కదులుతుంటే సముద్రంపై కెరటం ఉప్పొంగుతున్నట్లు కనిపిస్తుంది.

"మహారాజు మహిషాసురుడు ద్వాదశ వ్యూహాలను సూచించాడు. ఈ వ్యూహాలను గనక మనం పాటించగలిగితే స్వర్గం మన హస్తగతమవుతుంది. ఓ అసుర వీరులారా ఆ ద్వాదశ వ్యూహాలు ఈ విధంగా విభజించబడ్డాయి.

1. విరోధి కవచరాహిత్యుడవడానికి మనం సామన్యుల్లా నిత్యక్రియలు చేస్తున్నట్లు నటించాలి.

2. శత్రువును మానసికంగా దెబ్బతేసేందుకు వారి కుటుంబీకులను , బంధువులను , స్వజనులను హతమార్చాలి.

3. శత్రువు బలాన్ని అతని మీదకే పురిగొల్పాలి.

4. శత్రువును అయోమయంలో పడేయాలి, అలసిపోయేలా చేయాలి.

5. శత్రువులను దోచుకోవడానికి అగ్నిని రగల్చాలి.

6. వైరి పక్షంలో ఉండి యుద్ధం చేయాలి.

7. చేతిలో ఉన్న డాలును క్రిందకి దించినప్పుడు శత్రువులపై దాడి చేయాలి.

8. శత్రువు కవచాన్ని చూసుకొని గర్వాంధకారుడై ఆదమరిచి ఉన్నప్పుడు దాడి చేయాలి.

9. విషసర్పాలను ఉసిగొల్పాలి.

10. పులులను వదలాలి.

11. శత్రువును ఒంటరిగా చేజిక్కుంచుకొని తుదముట్టించాలి.

12. భారీ రాళ్ళను రువ్వాలి.

13. గొడ్డళ్ళను విసరాలి.

14. శత్రువును గందరగోళానికి గురిచేయాలి.

15. శత్రువును ముప్పేట బంధించాలి.

16. రాజ్యాన్ని హస్తగతం చేసుకునేందుకు భద్రమైన  మార్గాన్ని ఏర్పరుచుకోవాలి.

17. పులిని వేటాడటానికి మేకలా నటించాలి.

18. నదిని దాటాక వారధిని తొలగించాలి.

19. ఉచ్చులు బిగించాలి.

20. మరో రోజు యుద్ధం చేయుటకు పారిపోవాలి.

"తుర్వసాసుర! నేను వివరించిన వ్యూహాలపై నీ అభిప్రాయమేమిటి?" అని ప్రశ్నించాడు చిక్షుశుడు.

"చాలా అద్భుతంగా ఉన్నది నీవు వివరించిన వ్యూహం చిక్షుశ ! సాయుధ పోరాటంలో ఈ పాటి వ్యూహరచన ఉండాలి. మనకున్న చతురంగ బలాలు మహాశక్తివంతమైనవి. కానీ ఈ వనరులు సరిపోతాయా?" అని తన అభిప్రాయాన్ని తెలిపి సందేహాన్ని వెలిబుచ్చాడు తర్వసాసురుడు.

"ఓ తుర్వస! మనకున్న వనరులతో ఇంద్రుడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి వజ్రాయుధాన్ని సైతం శక్తిహీనం చేయవచ్చు" అని సందేహ నివృత్తి చేశాడు చిక్షుశుడు.

"కానీ ఇంద్రుడికి హరిహరుల అండదండలు నిండుగా ఉన్నాయి. ఇరువురు భగవానులు యుద్ధతంత్రానికి సంబంధించిన నైతిక సూత్రాలను పాటిస్తారు. వీరిరువురూ అమిత శక్తివంతులు. మరి ఆ మూర్ఖ ఇంద్రుడి సంగతేమిటి?" అని ప్రశ్నించాడు. యక్షుసాసురుడు.

"మరి బ్రహ్మాస్త్రం సంగతేమిటి? అది మహాభయంకర ఆయుధం" అని ప్రశ్నించాడు మత్స్యాసురుడు.

మత్స్యుడితో ఏకీభవిస్తూ భృగు ఇలా అన్నాడు... "బ్రహ్మాస్త్రాన్ని అడ్డుకోగల లేదా నివారించగల ఆయుధం ఇప్పటికీ పుట్టలేదు. ఒక్కసారి దాన్ని సంధిస్తే వైరిపక్షం సర్వనాశమవుతుంది".

"మరి శ్రీమహావిష్ణువు ధరించే "సారంగ" అను ధనస్సు మాటేమిటి?" అని ప్రశ్నను సంధించాడు ద్రుహ్యాసురుడు.

"నారాయణాస్త్రం కొన్ని కోట్ల శక్తివంతమైన అస్త్రాలతో సమానం. వైష్ణవాస్త్రం ఒక్కసారి సంధిస్తే విరోధి పక్షాన్ని తుదముట్టించే వరకు శాంతించదు. విష్ణువు ధరించే 'కౌమోదకీ' అను గదకు ఎదురే లేదు" అని వివరించాడు పాక్తాసురుడు.

"విష్ణువు ఆజ్ఞానుసారం విడుదలయ్యే సుదర్శన చక్రం ప్రత్యర్థుల తల తెగనరికే వరకు ఉపశమించదు" అని తన అభిప్రాయాన్ని చెప్పాడు అలినాసురుడు.

'

‘ “విష్ణువు యొక్క పాంచజన్యం చేసే శబ్దానికి దిక్కులు పిక్కటిల్లుతాయి. భూమి కంపిస్తుంది. గుండె గతి తప్పుతుంది, అచేతనుల్ని చేస్తుంది” అని తన భయాన్ని బహిర్గతపరిచాడు సిగ్రువాసురుడు.

“మరి పరమశివుడి పాశుపతాస్త్రం మాటేమిటి? రణరక్కసుల కోరలు ఊడబీకే దాకా ఊరుకోదు. ఈ అస్త్రాలన్నీ కూడా రసాయనక, జీవత్మాక, కిరణాత్మక అణ్వాయుధాలు. ఒక్క ప్రయోగంలో భారీ విధ్వంసం సృష్టించగల సామర్థ్యం గలవి. ఇంతటి దివ్య శక్తులు కలిగిన ఆయుధాలను మనం నిర్వీర్యం చేయగలమా?” తన సందేహాన్ని వ్యక్తపరిచాడు సుదాసురుడు.

“మీ సందేహాలను, భయాలను స్వాగతిస్తున్నాను” అని వారి ప్రశ్నలన్నింటినీ స్వీకరించి ఈ విధంగా బదులిచ్చాడు చిక్షుశుడు... “మన వద్ద ఉన్న గొప్ప శాస్త్రీయ ప్రయోగకర్తలు ఈ ఆయుధాలకు విరుగుడు కనిపెట్టారు. విరుగుడులు వృక్షశాస్త్ర జ్ఞానంపై ఆధారపడి ఉన్నాయి. శక్తివంతమైన అస్త్రాలను ఎదుర్కొనడానికి, నిర్వీర్యం చేయడానికి వారు ఏకవింశతి ఔషధ వృక్షాలను సూచించారు. అవి...

■మాచీపత్రి(మాచీపత్రం)

■ బృహతీ (వాకుడు)

■బిల్వం(మారేడు)

■ దూర్వా(గరికలు)

■దత్తూర (ఉమ్మెత్త)

■బదరీ(రేగు)

■ అపామార్గ (ఉత్తరేణి)

■తులసీ (తులసీ)

■చూత(మామిడి)

■ కరవీ (గన్నేరు)

■ విష్ణుక్రాంత (విష్ణుకాంత)

■దాడిమీ(దానిమ్మ)

■దేవదారు (దేవదారు)

■మరువక (మరువం)

■సింధువార (వావిలి)

■జాజీ(జాజి)

■గండకి (ఏనుగుచెవి)

■శమీ(జమ్మి)

■అశ్వత్థ(రావి)

■అర్జున (మద్ది)

■అర్క(జిల్లేడు)

ఈ వృక్షాల యొక్క పత్రాలలో అమిత శక్తి నిండి ఉంది. వీటి పిష్టాన్ని శరీరానికి రాసుకొని కదన రంగాన అడుగిడితే జీవాయుధాలుగా దేవతాస్త్రాల కన్నా అద్వితీయంగా పని చేస్తాయి.”

“ఈ జీవాయుధాలు నిజానికి నాలుగు భాగాలుగా విభజించబడ్డాయి.

1.ముక్తం (సంధించేవి)

2. అముక్తం (సంధించనివి)

3. మంత్రముక్తం (మంత్రములతో సంధించేవి)

4. యంత్రముక్తం (యంత్రములు లేదా పరికరములతో సంధించేవి)

ముక్త భాగానికి సంబంధించిన ముఖ్య ఆయుధాలు శరబాణములు. ఇవి సర్వోన్నతమైన అస్త్రాలు. వీటిని ఆగ్నేయ, వరుణం, వాయువం, నాగం, సూర్యం, మోహినీ త్వష్టర, ప్రమోహన, పర్వతాస్త్రాలు అని అంటారు. వీటితో పాటు జృంభణాస్త్రాన్ని కూడా రూపొందించాము. వీటిని సంధించడంతో దేవతలు నిద్రలోకి జారుకుంటారు. అస్త్రాలతో పాటు మన వద్ద నిస్త్రింశ, విశమన, ఖడ్గ, దురసద,అసి అను శక్తివంతమైన ఖడ్గాలు కూడా ఉన్నాయి. ఇవి భారీ విధ్వంసం సృషించగలవు.

యుద్ధానికి మనం వినియోగించే ఆయుధాలు అత్యంత వినాశకర సామర్థ్యం కలిగినవి. అణు, జీవాత్మక ఆయుధాలను సమర్థంగా ఎదుర్కొనగల శక్తి కలిగినవి. రసాయన ఆయుధాలు శత్రువులను తీవ్రంగా గాయపరచడమే కాకుండా వారిని శక్తిహీనుల్ని చేస్తాయి. శరీరంలో జరిగే సమతుల రసాయనక మార్పులను నిరోధించి మనిషి కుళ్ళికుళ్ళి చనిపోయేలా చేస్తాయి. ఈ రసాయనిక

ఆయుధాలను వ్యవసాయక్షేత్రాల్లో చిలకరిస్తే పంటను నాశనం చేస్తాయి. పశువుల్లో ప్రయోగిస్తే ఆకలిని చంపి అవి మలమల మాడి చనిపోయేలా చేస్తాయి.ఒక్కసారి ఈ రసాయన ఆయుధాల్లోని ద్రవం శరీరంలోకి ప్రవేశిస్తే నరనరమూ నిర్వీర్యమై శరీరము చెమటలు కక్కుతుంది. నాలుక తడి ఆరిపోతుంది. మాటపడిపోతుంది. విసర్జకాలు స్తంభించిపోతాయి. కనులుమూతపడుతాయి. హృదయస్పందన తగ్గిపోతుంది. కండరాలు పటుత్వాన్ని కోల్పోతాయి. శ్వాసక్రియ నెమ్మదిగా పడిపోతుంది. శరీరంలో ఆరోగ్యకర రసాయనక చర్యలు స్తబ్దుగా నిలిచిపోతాయి. మనిషి ప్రాణాన్ని క్రమక్రమంగా హరిస్తాయి రసాయనక ఆయుధాలు. మన వద్దనున్న అణ్వాయుధాలు దేవతల అణువిస్ఫోటకాల కన్ననూ అత్యంత శక్తివంతమైనవి. ఒక్కో అణ్వాయుధం ఇంద్రుని వజ్రాయుధం కన్నా అమిత శక్తివంతమై మహా వినాశకర శక్తులను విడుదల చేస్తుంది. మన జీవాత్మక ఆయుధాలు జీవ విషకాలను విడుదల చేసి శతృశక్తులను, జంతువులను, వృక్షాలను నిర్వీర్యం చేస్తాయి.



F19 http://sivkishen.wikia.com/wiki/File:Biological_Weapons.JPG

మన అసుర చక్రవర్తులైన అసిలోమ, విదల, ఉదారక, వస్కల మరియు త్రినేత్రలు ఒక్కోటి పంచశత బాణాలతో కూడిన సహస్ర అస్త్రాలను ప్రయోగించి, ఎడతెరిపిలేని శరవృష్టిని కురిపించి శత్రువు యొక్క చతురంగ బలాలను తునాతునకలు చేయగల సమర్థ వీరులు మన ఉపసైన్యాధ్యక్షులు కదన రంగంలో సైన్యాన్ని సరైన రీతిలో అమర్చడంలో మహదిట్టలు. చక్రవ్యూహం, సూచి వ్యూహం, చయన వ్యూహం, గరుడ వ్యూహం, పద్మవ్యూహం వీరి యుద్ధతంత్రాలలో కొన్ని అమరికలు శత్రువును చిక్కించి, ముప్పేట బంధించి నిర్దాక్షిణ్యాంగా హతమార్చడం ఈ వ్యూహాల లక్ష్యం.

ఈ ఆయుధాలు ప్రత్యేక తీరులో రూపొందించబడ్డాయి. కావున మనం భిన్నంగా పోరాడుదాం. మనం అసురుల మరియు సభ్యసైనికుల యుద్ధ నైపుణ్యం మీద ఆధారపడదాం. వారంతా అత్యుత్తమ శిక్షణ పొందిన వారు. మన సైనికులే మన వీరులు. వారంతా భయంకర కుంభవృష్టి లాంటి వారు భయానక విషశరముల వంటి వారు. భయంకర, భయానక జంతువులు మరియు విషపూరిత సర్పాలు, కీటకాల వంటి వారు. వారి అమ్ములపొదిలో సర్పవిషం పూసిన ఆయుధాలు ఉన్నాయి. వారి శక్తులను ఉపయోగించి మంటలు రాజేయగల నేర్పరులు. వారు కేవలం శరములకే గాక తినే తిండిలో, త్రాగే నీటిలో సైతం విషం కలుపుతారు. సర్పాలతో నిండిన కుంభాలను శత్రువర్గంపై విసురుతారు. మనవాళ్లు ఉపయోగించే కొలిమితిత్తుల నుంచి విడుదలయ్యే పొగ వైరివర్గాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. సున్నపురాయిని బాష్పవాయువుతో కలిపి ప్రయోగిస్తే శత్రువు గిలగిలా కొట్టుకొని చనిపోతాడు. మన వారు ప్రయోగించే కొలిమి నిప్పులు గక్కే ఆయుధం సూర్యుని మించిన వేడిని పుట్టిస్తుంది. దీని మొదటి విస్ఫోటనం తదనంతరం పొగమేఘాలు ఛత్రంలా విస్తరిస్తాయి. గుర్తుపట్టలేని విధంగా శరీరాలు కాలిపోతాయి. కురులు, నఖలు ఊడిపోతాయి. పక్షులు తెలుపు వర్ణంలోకి మారుతాయి. కొన్ని గంటల అనంతరం తినుభండారాలు కలుషితమౌతాయి. దీని ప్రభావం నుండి తప్పించుకోడానికి సరస్సుల్లోకి, కాసారల్లోకి దూకుతారు శత్రువులు. యుద్ధంలో విషపూరిత పొగను రాజేయుటకు వందల సూత్రాలు మన దగ్గర ఉన్నాయి" అని చిక్షుశుడు చెప్పుకొచ్చాడు.

"మన యుద్ధవిమానాలు ప్రత్యేకమైనవి. మునుపెన్నడు చూడనివి. ఇవి సంపూర్ణంగా రసాయనిక, జీవాత్మక, అణ్వాయుధాలతో నింపబడి ఉంటాయి. ఇంతే కాకుండా భారీ సేనాగణాన్ని, ఆహారాన్ని, నీటిని, ఔషధాలను కూడా మోసుకెళ్ళగలవు. మహిషాసురుని యుద్ధవిమానాలు అత్యాధునిక ఆయుధాలను కలిగి ఎనలేని వేగంతో ఆకాశమార్గాన సంచరిస్తూ దేవతల దివ్య వాహనాలను కూల్చేయగలవు" అంటూ తమ వద్దనున్న యుద్ధవిమానాల గురించి వివరించాడు.

"మనం అమిత శక్తివంతులము! పాలించే నైతికతను దేవతలు కోల్పోయారు. మన భార్యాబిడ్డలపై, మన వనరులపై, మన పశుసంపదపై వారి అమానుషత్వాన్ని అణచాలి. వారిని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలి" అంటూ అసురుల్లో ఉద్రేకాన్ని నింపాడు చిక్షుశు డు. అసుర చక్రవర్తులందరూ దేవతలను ఎదుర్కొనడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.

"ఓ అతిరథమహారథ అసుర చక్రవర్తులారా! స్వచ్ఛందగా లొంగిపొమ్మని లేదా యుద్ధానికి సిద్ధం కండి అని తెలపడానికి మనం ఇంద్రుని వద్దకు రాయబారిని పంపించాము. ఇంద్రుడు యుద్ధానికే సంసిద్ధతను వ్యక్తం చేసి గ్రహాధిపతులైన ఆదిత్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్ర, శని, యమ, కుబేరులను సమావేశపర్చి తమతమ వాహనాలను, ఆయుధాలను, అనూయాయులను సిద్ధం చేసుకోండని ఆదేశించాడు. సమస్త యోధులను ఉత్తేజపరిచాడు. తనకు బ్రహ్మ ఒసిగిన వరాలున్నందున తనను ఏ పురుషశక్తి కానీ, జంతుశక్తి కానీ ఏమీ చేయలేవని... పురుష శక్తి రహితంగా స్త్రీ శక్తి నిరుపయోగమని తన సైన్యగణంలో ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపాడు ఇంద్రుడు" అని అసురులకు వివరించాడు చిక్షుశుడు.

సరిగ్గా అదే క్షణాన మహిషాసుర చక్రవర్తి అక్కడికి ఎగుదెంచాడు. "మహిషాసుర చక్రవర్తి! జయహో! జయహో!" అంటూ జయజయ ధ్వానాలు చేశారు అసురులు.

' 'ఓ దానవ వీరులారా! ఇంద్రుడు యుద్ధానికే మొగ్గు చూపాడు. కావున మీరు మీమీ శక్తులను సమీకరించుకోండి. మనం ఆ నీచ, నికృష్ట, కామోన్మాది అయిన స్వర్గాధిపతిపై దాడికి దిగబోతున్నాం. శత, సహస్ర ఇంద్రులు ఒకేసారి వచ్చినా, బ్రహ్మాదిదేవతలు అడ్డుకున్నా మనం మన విశ్వాసాన్ని కోల్పోవద్దు. దేనికీ భయపడవద్దు. ఇంద్రుడికి చరమ గీతం పాడుదాం. ఆ దుష్టుడి వీరోచిత ప్రదర్శన కేవలం బలహీనులు, స్త్రీలు, బక్కపలచని వారిపైనే. పరాయి వారి భార్యలను కామదాహంతో వేధించడం, వారిని తూలనాడడం ఇంద్రుడికి పరిపాటి అయిపోయింది. ఆ ఇంద్రుడొక దుర్మంకారి, కపటోన్మాది, పిరికి పంద కాకపోతే అప్సరసల అందాలను ఎరవేసి ఇతరులకు ఆటంకాలు ఎందుకు సృష్టిస్తాడు? ఇంద్రుడు పరమ మోసగాడు, ద్రోహి కాకపోతే " నాముచి" అను అసురునితో కల్లబొల్లి మాటలు చెప్పి ఒప్పందం ఒనర్చుకొని తన కార్యం ముగిసిన మరుక్షణమే నిర్దాక్షిణ్యాంగా ఎందుకు హతమార్చుతాడు?" అని అసురులకు ఉద్బోధించాడు మహిషాసురుడు.

"అసుర చక్రవర్తులారా! మరో అనంత విద్రోహ స్వరూపుడు ఆ విష్ణుమూర్తి. తన మాయాశక్తితో అనేక రూపాలను ధరించగల సమర్థుడు. ఈ మాయాశక్తితోనే వరాహరూపం దాల్చి హిరణ్యాక్షుని, నరసింహరూపమును దాల్చి హిరణ్యకశిపుని సంహరించాడు. అసురులారా! మనం ఆ విష్ణు మాయకు లొంగకూడదు. విష్ణువు యొక్క చేతలను, మాటలను విశ్వసించరాదు. కదన రంగంలో నీలకంఠుడే మహిషాసురుడిని ఎదుర్కోలేనప్పుడు ఆ విష్ణువైనా, దేవతలైనా మనల్ని ఏం చేయగలరు?

ఇంద్ర, వాయు, వరుణ, యమ, కుబేరు, అగ్ని, సూర్య, చంద్రులను రెప్పపాటులో సంహరించి వారి స్థానాలను కైవసం చేసుకోగల సమర్థుడు ఈ మహిషాసురుడు. దేవతలపై విజయం సాధించాక అగ్నిదేవునికి వందన సమర్పణ గావించి దానవులందరం సోమరస పానం చేస్తూ స్వర్గంలో సంబరాలను జరుపుకుందాం. మీ అసుర చక్రవర్తి మహిషాసురునికి తిరుగులేని వరము లభించింది. దేవతలను లెక్కచేయవలసిన అవసరం లేదు. నా మరణం పురుషుల చేతిలో లేదు. ఆడది నన్నేం చేయగలదు? అవును! మీ చక్రవర్తి మహిషాసురుడు ఏకహస్తంతో దేవతలను జయించగలడు. ఆ దేవతలు అపజయోత్సవంలో మిమ్మల్నందరిని భాగస్వాములను చేయాలన్నదే నా అభిమతం. కాబట్టి దేవతలను ఎదుర్కొనడానికి సిద్ధం కండి. స్వర్గాక్రమణ అనంతరం సర్వులకూ సన్మానం ఉ ంటుంది. నందనవనంలదేవతాస్త్రీలను తనవితీరా అనుభవిద్దాం. కామధేనువు యొక్క క్షీరాన్ని పానం చేద్దాం. గంధర్వగానాన్ని ఆస్వాదిద్దాం. రంభ, ఊర్వశి, మేనక, ఘృతాచి, తిలోత్తమ, ప్రమద్వర, మహాసేన, మీరాకేసి, మదోత్కట, విప్రాచ్చితి, వస్కల వంటి అప్సరసల నాట్యాన్ని మధుపానం చేస్తూ కనులారా వీక్షిద్దాం. కాబట్టి దేవతల మీద యుద్ధం అనే శుభకార్యాన్ని సమర్థంగా నిర్వహించ సంసిద్ధులు కండి. భృగు తనయుడు, అసుర గురువు అయిన శుక్రాచార్యుడిని ఆహ్వానించండి. దానవ విజయం కోసం, దానవ శ్రేయస్సు కోసం ఆయన సమక్షంలో యజ్ఞయాగాదులు నిర్వహిద్దాం"అని సహ అసురలలో విజయ స్ఫూర్తిని నింపాడు మహిషాసురుడు.

అసురసౌధం కార్యకలాపాలను తెలుసుకునేందుకు నైపుణ్యం గల గూఢచారులను నియమించాడు ఇంద్రుడు. ఇంద్రుడి ఆదేశానుసారం వారు దానవసౌధానికి వెళ్ళి దానవశక్తిని, దానవవ్యూహాలను క్షుణ్ణంగా తెలుసుకొని సమాచారాన్ని స్వర్గాధిపతికి చేరవేశారు. దానవుల యుద్ధ ఏర్పాట్ల గురించి తెలుసుకున్న ఇంద్రుడు నిర్ఘాంతపోయాడు. తక్షణమే దేవతలనందరినీ సమావేశపరిచి యుద్ధానికి సిద్ధమవ్వమని ఆదేశించాడు. అంగీరవంశజాతుడు, దేవతా గురువైనా బృహస్పతిని పిలిపించి సూచనలు, సలహాలు ఇవ్వమని కోరదలిచాడు ఇంద్రుడు.

"దేవగురూ ! స్వాగతం! మహిషాసురుడు అసామాన్యంగా దేవతలపై యుద్ధ సన్నాహాలు గావిస్తున్నాడు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఏం చేయాలో పాలుపోవడం లేదు. అంతా అయోమయంగా, గందరగోళంగా ఉంది. ఇప్పుడు మీరే మాకు దిక్కు. మీ అమూల్యమైన సూచనల కోసం ఎదురుచూస్తున్నాం. మీరు సర్వజ్ఞులు. దానవులకు కలిగే విఘ్నాలను శుక్రాచార్యుడు నివారిస్తున్నాడు. మాకు రక్ష మీరే అన్న విషయం అందిరికీ విదితమే" అని దేవగురువు బృహస్పతిని అభ్యర్థించాడు ఇంద్రుడు.

"ఓ సురాధిపతి! శాంతించుము, ఓరిమి వహించుము. సంకట సమయాల్లో సహనాన్ని కోల్పోవద్దు. విజయము, ఓటమి సమస్తం దైవాధీనం. కాబట్టి, విజ్ఞులు ఎప్పటికీ సహనశీలురై ఉండాలి. మనం అందరమూ కైలాసానికి వెళదాము. విష్ణుమూర్తి దగ్గరికి పరమశివుడిని కూడా రమ్మని అభ్యర్థిద్దాం. దేవతలందరూ అక్కడ సమావేశమై ఉంటారు. కావున, ఇప్పుడు యుద్ధానికి ముందడుగేయడం సముచితమా? కాదా? అని పునరాలోచన చేద్దాం. ఒకరి అభిప్రాయాలను, సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకోకుండా అడుగు ముందేసేవాడు పతనమవక తప్పదు" అని బృహస్పతి తన ఉద్దేశాన్ని తెలిపాడు.

ఇది విన్న ఇంద్రుడు, బ్రహ్మదేవుడి ఆధ్వర్యంలో దేవతలందరిని దోడ్కొని కైలాసానికేగాడు. పరమశివుడి కరుణాకటాక్షాలను ఆశిస్తూ వేదమంత్రోచ్చారణ గావించారు.

వారి ప్రార్థనలకు ప్రసన్నుడైన శివుడు వారితోపాటు వైకుంఠానికేగాడు. విష్ణువును స్తుతించి నమస్కరించాడు ఇంద్రుడు.

"ఓ వైకుంఠవాసా! తనకు లభించిన వరము వలన మదగర్వితుడై దేవతల మీద యుద్ధం ప్రకటించాడు మహిషాసురుడు. ఈ విపత్కర పరిస్థితుల్లో మీరే మాకు శరణు" అని వేడుకొన్నాడు ఇంద్రుడు.

సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కుంటూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు, ఇంద్రుడు, ఇతర దేవతలు వారివారి దివ్య వాహనాలపై ఇతర దేవతా శక్తులతో వ్యాప్తి చెందారు.

దేవతా సైన్యం చక్రవ్యూహమనే వృత్తాకారంలో నిలబడ్డారు. అష్టదిక్పాలకులు సైన్యాన్ని ఎనిమిది భాగాలుగా విభజించారు. సరిగ్గా కదన రంగం మధ్యలో విష్ణుమూర్తి ఉన్నాడు. శంఖచక్రధారియై, గరుడారుఢుడై ఉన్నాడు. సుదర్శన చక్రం శత్రువు యొక్క తలను తెగనరికే దాకా శాంతించదు. శంఖనాదం శత్రువు కర్ణభేరులను బ్రద్దలు చేసి ఇంద్రియ జ్ఞానాన్ని సమూలంగా నాశనం చేస్తుంది. విష్ణుమూర్తికి ఎడమభాగాన పద్మాసీనుడై బ్రహ్మదేవుడు , కుడిభాగాన త్రిశూల ధారియై నందీశ్వరాసీనుడై పరమశివుడు ఉన్నారు.

వజ్రాయుధధారుడై ఐరావతాసీనుడై ఇంద్రుడు దివ్య శక్తులు గల దేవతలు యుద్ధ రంగం యొక్క తూర్పు దిశన ఉన్నారు.

ఆగ్నేయాస్త్రము ధరించి మేషారుఢుడై తన శక్తివంతమైన సైన్యంతో ఆగ్నేయ దిక్కున అగ్ని...

పాశధారియై మహిషారూఢుడై తన కింకరులతో దక్షిణ దిక్కున యముడు...

త్వష్టరాస్త్రము ధరించి వృషభారూఢుడై నైరుతి దిక్కున నిరృతి...

వరుణాస్త్రధారియై మకరాసీనుడై జలజనిత సైన్యంతో పడమర దిక్కున వరుణుడు...

వాయువాస్త్రం ధరించి హరిణారూఢుడై వాయుజనిత సైన్యంతో వాయువ్య దిక్కున వాయువు...

మోహినీ అస్త్ర ధారుడై అజారూఢుడై గజసైన్యంతో ఉత్తర దిక్కున కుబేరుడు... నాగాస్త్రధారియై వృషభారూఢుడై భయంకర

ˆరంగ సైన్యంతో ఈశాన్య దిక్కున ఈశానుడు వ్యాప్తి చెంది ఉన్నారు.
అసురసైన్యాధ్యక్షుడైన చిక్షుశునకు చక్రవ్యూహ అమరిక గురించి తెలిసింది. తక్షణమే అసురుగురువు శుక్రాచార్యుడిని, భృగువును, యక్షులను మరియు అసురాధిపతి మహిషాసురుడిని కలిశాడు. చిక్షుశుడు పది అక్షౌహిణుల జీవాత్మక ఆయుధాలు, విషజంతువులను యుద్ధ విమానాలలో నింపి అష్టదిక్కుల నుంచి దేవతలపై దాడి చేసి చక్రవ్యూహ నిర్మాణాన్ని ఛేదించాలని నిర్ణయించారు అసురులు. ఈ కుతంత్రానికి నాయకత్వ బాధ్యత తీసుకున్నాడు భృగువు. సూచీ వ్యూహం ద్వారా తూర్పున ఉన్న ఇంద్రుడి యొక్క సంహారాన్ని, క్రూరసింహాల ద్వారా అతని వాహనమైన ఐరావతం యొక్క సంహారాన్ని అసిలోమాసుర నాయకత్వంలో...
చయన వ్యూహం ద్వారా ఆగ్నేయమున ఉన్న అగ్ని యొక్క సంహారాన్ని, విషపూరిత మూషికాల ద్వారా మేషసంహారాన్ని, జీవాత్మక ఆయుధాల ద్వారా ఆగ్నేయాస్త్ర నిర్వీర్యాన్ని విదలాసుర నాయకత్వంలో ...

మాల వ్యూహం ద్వారా దక్షిణాన ఉన్న యముడి సంహారాన్ని, భయంకర అశ్వాల ద్వారా మహిష సంహారాన్ని, పాశ నిర్వీర్యాన్ని ఉదకాసుర నాయకత్వంలో... పద్మవ్యూహం ద్వారా నైరుతి ఉన్న నిర్నతి సంహారాన్ని, విషపూరిత గోవుల ద్వారా వృషభ సంహారాన్ని, త్వష్టరాస్త్ర నిర్వీర్యాన్ని వస్కలాసుర నాయకత్వంలో... చక్రవూహ్యం ద్వారా పడమటనున్న వరుణ సంహారాన్ని, సర్వజలపానం చేసే జీవాత్మక ఆయుధాల ద్వారా మకరసంహారాన్ని, వరుణాస్త్ర నిర్వీర్యాన్ని త్రినేత్రాసుర నాయకత్వంలో...

త్రిశూల వ్యూహం ద్వారా వాయువ్యమున ఉన్న వాయుదేవ సంహారాన్ని, విషపూరిత వ్యాఘ్రూలతో హరిణసంహారాన్ని, జీవాత్మక ఆయుధాలతో వాయువాస్త్ర నిర్వీర్యాన్ని తుర్వసాసుర నాయకత్వంలో....

శంఖవ్యూహం ద్వారా ఉత్తరాన ఉన్న కుబేర సంహారాన్ని, విషపూరిత మర్కటాలతో అజసంహారాన్ని, మోహినీ అస్త్ర నిర్వీర్యాన్ని భలనాసుర నాయకత్వంలో... గదా వ్యూహం ద్వారా ఈశాన్యాన ఉన్న ఈశాన సంహారాన్ని, విషపూరిత ముంగీసలతో అశ్వసంహారాన్ని, నాగాస్త్ర నిర్వీర్యాన్ని ద్రుహ్యాసుర నాయకత్వంలో... గావించాలని వ్యూహ ప్రణాళిక రచించాడు శుక్రాచార్యుడు.

పాక్త, అలిన, సిగ్ర, సుద అను అసురచక్రవర్తులు దశ అక్షౌహినుల యోధుల బలంతో కదనరంగాన ముందుంటారు. అసురాధిపతి మహిషాసురుడు సరిగ్గా మధ్యలో, కుడిఎడమల అసుర గురువు శుక్రాచార్యుడు మరియు భృగువు, వెనకాల 30 అక్షౌహినుల యోధులతో యక్షుస, మత్స్యాసురులు ఉంటారు. యుద్ధ ఏర్పాట్లను పరిశీలించడానికి పాక్త, అలిన, సిగ్ర, సుదాసురులు నలు దిక్కులకు విడిపోతారు.

దేవతల భారీ సైన్యంపై వాయుదాడికి ఆదేశించిన భృగువు చిక్షుశుడిని చూశాడు. రెప్పపాటులో చక్రవ్యూహం విడివడింది. అష్టదిక్పాలకులు నివ్వెరపోయారు. అయోమయంలో పడ్డారు. వారి వాహనాలు హతమయ్యాయి. అస్త్రాలు నిర్వీర్యమయ్యాయి. దేవతల యొక్క యోధులు కదనరంగం నుంచి పారిపోవడానికి విఫలయత్నం చేశారు. అసురులు ఏర్పరిచిన ఉచ్చులో పడి ఊపిరికోసం విలవిల్లాడారు.

దేవతల వాహనాలను సంపూర్ణంగా దహించివేయడానికి అగ్నిగోళ వర్షాన్ని కురిపించమని ఆదేశించారు అసుర రాజులు యక్షుసుడు, మత్స్యుడు. అశ్వ, గజ, ఉష్ట్రాల వెనకభాగం నుంచి విషపూరిత శరములను సంధించారు అసురులు. ఫలితం బహుసహస్ర దేవతాయోధుల నిర్దాక్షిణ్య సంహారం. తదనంతరం చతురంగ బలాలు దేవతలను నలుదిక్కుల ముప్పేట బంధించాయి. దేవాసురుల మధ్య భీకరపోరు చోటుచేసుకున్నది. శర, పరశు, ప్రస, గద, శూల, త్రిశూల, చక్రలు, తోమర, ముద్గ, భిండిపాళ, లాంగ్ర వంటి భీతావహ ఆయుధాలతో పరస్పరం యుద్దమొనర్చుకున్నారు.

దిగ్భ్రాంతి నుంచి, ఓటమి నుంచి, తేరుకోవడానికి అష్టదిక్పాలకులకు కొంత సమయం పట్టింది. వారిని బంధించడానికి అసురరాజులైన తుర్వసుడు, భృగు, యక్షుసుడు, మత్స్యుడు, ద్రుహ్యుడు, పాక్తుడు, భలానుడు, అలినుడు, సగ్రుడు, సుదుడు వారి సేనలతో ముందు నుంచి వస్తున్నారు. వెనక నుంచి అసురాధ్యక్షులు అసిలోముడు, విదలుడు, ఉదరకుడు, వస్కలుడు మరియు త్రినేత్రుడు వస్తున్నారు. ఏం చేయాలో తోచని గందరగోళ స్థితిలో వారంతా త్రిమూర్తుల చరణాలను ఆశ్రయించారు.

"త్రిమూర్తులారా! ఈ యుద్ధం సముద్రంలో బడబాగ్నిలా, అడవిలో దావానలంలా ఉన్నది. జీవాత్మక ఆయుధాలు అతి శక్తివంతమైనవని నిరూపితమైనది. యుద్ధ విమానాలతో దాడి వారికి విజయం చేకూరుస్తుంది. అసురులు యుద్ధ వ్యూహం ఫలిస్తోంది. జీవాత్మక ఆయుధాల ప్రయోగం వారికి అద్భుత విజయాన్ని అందిస్తోంది. మమ్మల్ని కరుణించి దయచేసి మా అస్త్రాలను పునశ్శక్తివంతం గావించండి. అప్పుడే నిర్దాక్షిణ్యంగా అసురులను, వారి అధిపతి మహిషాసురడిని ఎదుర్కొనగలం" అని దీనంగా త్రిమూర్తులను వేడుకొన్నాడు ఇంద్రుడు.

"ఓ ఇంద్ర! అవును. రాక్షసులు వారి రసాయనక, అణ్వాయుధాలను ప్రయోగించారు. రసాయనిక, కిరణాత్మక అణ్వాయుధాలు భారీ విధ్వంసం సృష్టించగల సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ విధ్వంసాన్ని నివారించాలంటే రెండే మార్గాలు. ఒకటి - మహిషాసురుని ముందు సంపూర్ణంగా లొంగిపోవడం, రెండు- మహిషాసురుడిని సంహరించడం. మహిషాసురుడికి ఒసిగిన వరాల మూలాన అతన్ని సంహరించడం అసాధ్యం. అటువంటి ప్రయత్నం కూడా దుస్సాహసం అవుతుంది. విష్ణుమహేశ్వరులకు మీతో పాటు మహిషాసురుని ఎదుర్కో అంగీకార యోగ్యమైతే మీ అస్త్రాలను పునశ్శక్తివంతం చేయడానికి, మీ వాహనాలను పునరుత్తేజితం

చేయడానికి నాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు" అని శివకేశవులను చూస్తూ బ్రహ్మదేవుడు వచించాడు.

"ఓ కరుణామూర్తులారా! మిమ్ములను మేము స్థితిలయకారులుగా కొలుస్తాము. అష్టదిక్కులను పాలించడంలో త్రిమూర్తుల యొక్క శక్తి మమ్మల్ని ప్రేరేపిస్తుంది. అసుర శక్తులను ఎదుర్కొనే సదవకాశాన్ని మాకివ్వండి. అన్యథా వారు స్వర్గాన్ని నాశనం చేస్తారు. అప్సరసలను చెరుస్తారు. ఋషులను వేధిస్తారు. సాంస్కృతిక విలువలు రూపుమాపుతారు. ఈ సృష్టిని మహాసురుడైన మహిషాసురుడి బారి నుంచి రక్షించండి. మాతో కలిసి యుద్ధమొనర్చండి" అంటూ హరిహరులను స్తుతిస్తూ వేడుకొన్నాడు ఇంద్రుడు.

"మీకు మీ దివ్యాయుధాలను తిరిగి ఒసగుతాము. మీతో కలిసి యుద్ధంలో భాగస్వాములమవుతాం. కాకపోతే, నా వాహనుడు గరుడుడు యుద్ధంలో గాయపడితే నేను విరమిస్తాను" అని స్పందించాడు విష్ణుమూర్తి.

"ధన్యోస్మి దేవా! మీ అంగీకారానికి నా ధన్యవాదములు. గరుడుడి భద్రతా బాధ్యత మా భూజస్కంధాలపై వేసుకుంటాం" అని విష్ణువుకి కృతజ్ఞతలు తెలిపాడు ఇంద్రుడు.

"బ్రహ్మ విష్ణువుల్లో ఏ ఒక్కరు యుద్ధాన్ని ఉపసంహరించినా నేను సైతం కదన రంగం నుంచి నిష్క్రమిస్తాను. అప్పుడు భారమంతా అష్టదిక్పాలకులపైనే పడుతుంది" అని తన అభిమతాన్ని తెలిపాడు శివుడు.

అప్పటికే అసుర శక్తులు అత్యంత సమీపంగా వచ్చాయి. యుద్ధ పరాజయ పరాభవం నుంచి తప్పించుకునేందుకు శివకేశవుల నియమాలకు తలొగ్గారు అష్టదిక్పాలకులు".

అష్టదిక్పాలకుల దివ్యాయుధాలను, దివ్యవాహనాలను పునరుత్తేజితం చేశాడు బహ్మదేవుడు. పునశ్శక్తివంతులై కదనోత్సాహులై ఉన్నారు ఇంద్రాది అష్టదిక్పాలకులు.

ఇంద్రునిపై పదునైన పంచశరములను సంధించాడు విదులాసురుడు. ఆ శరములన్నింటిని నిర్వీర్యం చేసి తన శరమును విదులాసురుడి వక్షస్థలంపైకి సంధించాడు ఇంద్రుడు. ఈ శరాఘాతానికి నిస్పృహుడై తాను అధిష్టించిన గజముపైనే ఒదిగిపోయాడు విదులాసురుడు. తదనంతరం తొండాన్ని తన వజ్రాయుధముతో తీవ్రంగా ఘాతించగా గజము గాలిలో ఎగిరి దానవుల మధ్య కుప్పకూలింది.

ఇది సహించని అసిలోమాసురుడు అమిత కోపోద్రిక్తుడై, మదగజారూఢుడై దేవతల వైపు రాసాగాడు. అసిలోమాసురుడిని గమనించిన వాసవ భయంకర నాగాస్త్రాలను వడివడిగా సంధించాడు. వీటి నుండి తప్పించుకున్న అసిలోముడు పంచదశ శరములను వరుసగా వదిలాడు. వాటన్నింటినీ ఇంద్రుడు నిర్వీర్యం చేసి నాగాస్త్రాన్ని పున:ప్రయోగించి తన గదతో దానవగజాన్ని కొడితే... ఆ గదాఘాతానికి తట్టుకోలేక అది తోకముడిచింది.

యుద్ధరంగం నుంచి తోకముడిచిన గజాన్ని గమనించి ఉదరకాసురుడు పోరుకు సిద్ధమయ్యాడు. తన రథాన్ని అధిరోహించి దేవతల ముందు ప్రత్యక్షమయ్యాడు. ఇంద్రుడు పదునైన శరములను వరుసగా వదిలాడు. ఆగ్రహించిన ఉదరకాసురుడు కూడా శరములను సంధించాడు. వాసవ, ఉదరకాసురుల మధ్య భీకర పోరు చోటు చేసుకున్నది. ఉదరకాసురుడి ఆవేశాన్ని ఒంటరిగా ఎదుర్కొనలేక వాసవుడు తన కుమారుడు జయంతుడి సహాయం తీసుకున్నాడు. ధనస్సును బిగ్గరగా ఎక్కుపెట్టి తన శక్తినంతా ఏకం చేసి పంచశరములను ఉదరకాసురుడి వక్షస్థలం పైకి ఒక్కసారిగా సంధించడంతో ఆ రాక్షసుడు స్పృహ కోల్పోయి రథంలో కుప్పకూలిపోయాడు. భయవిహ్వాలుడైన రథసారథి రథంతో పాటు యుద్ధరంగం నుంచి పారిపోయాడు. ఉదరకాసురుడి ఓటమితో దేవతల్లో ఆనందం వెల్లువెత్తింది. జయజయ ధ్వానాలతో హర్షాతిరేకాలు వెల్లివిరిసాయి.

అమితానందంతో దేవతలు ఇంద్రుని ముందు మంత్రోచ్ఛారణలు గావించారు. గంధర్వులు గానాలాపనలు చేశారు. అప్సరసలు నృత్యాభినయం చేసి రంజింపజేశారు.

దేవతల విజయదరహాస ధ్వానాలు మహిషాసురునిలో ఆగ్రహజ్వాలల్ని రగిలిస్తున్నాయి. మహావేశపూరితుడైన మహిషాసురుడు కదనరంగాన్ని కంపితం చేయమని తామ్రాసురుడిని ఆదేశించాడు.

మహిషాసురుడి ఆదేశానుసారం తామ్రాసురుడు యుద్ధరంగాన ప్రత్యక్షమై కదన కుతూహలాన్ని ప్రదర్శిస్తున్నాడు. దేవతా యోధులతో ముఖాముఖి తలపడుతున్నాడు. శరవేగంగా శరములను సంధిస్తున్నాడు. వరుణుడు శూలాధారుడై, యముడు పాశధారియై తామ్రాసురుడిని ఎదుర్కొంటున్నారు. దేవాసురుల మధ్య భయంకర యుద్ధం జరుగుతొంది. యముడి పాశప్రయోగం నిష్ఫలమైంది. ఇంద్రుడిపై శరసంధానం గావించాడు తామ్రాసురుడు. కోపోద్రిక్తులైన దేవతలు తామ్రాసురుడిపై శరవృష్టి కురిపించారు. ఇతను కూడా స్పృహ కోల్పోయాడు. మిగిలిన అసురుల్లో భయం జనించింది.

మహిషాసురుడిలో ఆగ్రహజ్వాలలు దావానలంగా రూపుదిద్దుకున్నాయి. గదాధారియై దేవతల ముందుకు వచ్చి "సురులారా! శక్తిహీనులారా! నా అజేయమైన గదాఘాతంతో మిమ్ములను చితకబాది చంపుతాను" అని తన ఆవేశాన్ని ప్రదర్శించాడు మహిషాసురుడు.

మదగర్వంతో అధిక ప్రేలాపనలు చేస్తున్న మహిషాసురుడు ఐరావతారుఢుడైన ఇంద్రుడిని చూసి అస్త్రసంధానం గావించాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇంద్రుడు తన వజ్రాయుధంతో మహిషాసురుడి గదను ముక్కలు చేశాడు.

ముఖాముఖి తలపడడానికి ఇరువురూ పరస్పరం సమీపంగా వచ్చారు. ఇద్దరి మధ్య భయంకర యుద్ధం చోటు చేసుకున్నది. మహిషాసురుడు తన మాయతో శత, సహస్ర మహిషావతారాలను సృష్టించి దేవతలందరితో పోరాడుతున్నాడు. మహిషాసురుడి మాయకు మతిభ్రమించిన ఇంద్రుడు భయంతో కంపితుడయ్యాడు. వరుణ, కుబేర, యమ, అగ్ని, చంద్ర, సూర్య మరియు ఇతర దేవతలు భయంతో పారిపోయారు. అసురుని మాయతో బంధీకృతుడైన ఇంద్రుడు తన మనస్సులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను తలచుకున్నాడు. మరుక్షణమే ఇంద్రుని రక్షణార్థం త్రిమూర్తులు అత్యాధునిక ఆయుధాలతో ప్రత్యక్షమయ్యారు. విష్ణువు తన సుదర్శన చక్రాన్ని ప్రయోగించి మాయను మాటుమాయం చేశాడు. సృష్టి, స్థితి, లయకారులను ఒకేసారి, ఒకేదగ్గర చూసి పరిఘాయుధధారియై వారితో తలపడవస్తున్నాడు మహిషాసురుడు.

మహిషాసురుడికి తోడుగా అసుర చక్రవర్తులైన తుర్వస, యక్షుస, మత్స్య, దృహ్య, పాక్త, భలన, అలిన, సిగ్ర సుద, వస్కల, త్రినేత్రులు కదన కుతూహలంతో ముందుకొచ్చారు. దేవతలపై నానా రకాల అస్త్రాలను ప్రయోగించారు. విషపూరిత జంతువులను ఉసిగొల్పారు. ప్రమాదకర వాయువులను విడుదల చేశారు. దేవతలను ముప్పతిప్పలు పెట్టారు. అసురుల భీకరావేశాన్ని తట్టుకోలేక పలాయనం చిత్తగించారు దేవతలు.

పరిస్థితులు చేజారిపోకుండా అష్టదిక్పాలకులు విజయకాముకులై అసుర చక్రవర్తులపై దాడికి దిగారు. యక్షుసాసురుడితో ఇంద్రుడు, మత్స్యాసురుడితో యముడు, దృహ్యాసురుడితో కుబేరుడు, పాక్తాసురుడితో వరుణుడు, భలనాసురుడితో వాయువు, అలినాసురుడితో సూర్యుడు, సిగ్రాసురుడితో చంద్రుడు, సుదాసురుడితో అగ్ని తలపడుతున్నారు.

అసుర సైన్యాధ్యక్షుడు చిక్షుశుడు జృంభనాస్త్రాన్ని ఉపయోగించాడు. ఈ అస్త్ర ప్రయోగం సూర్య, చంద్ర, శని, కుబేర,యమ, వరుణ, వాయు, అగ్ని, బుధ, గురు మరియు బృహస్పతులను నిశ్చేష్టులను చేసింది. శ్రీ మహావిష్ణువుపై సైతం జృంభనాస్త్రాన్ని ప్రయోగించి విషం పూసిన పదునైన ఐదు శరములను గురి పెట్టాడు చిక్షుశుడు.

శత్రు సంహారకుడైన విష్ణుమూర్తి జృంభానాస్త్రంతో సహా పంచశరములను నిర్వీర్యం చేశాడు. ఇది వీక్షించిన మహిషాసురుడు తన గదను విష్ణువుపైకి విసిరాడు. శరచక్రఖడ్గగదాది ఆయుధాలతో ఇద్దరి మధ్య ఉద్ధృత పోరాటం నెలకొంది. ప్రళయాంతక భీకర పోరులా సాగింది ఇరువురి మధ్య యుద్ధం. తన గదతో గరుడుడిని భయంకరంగా బాదాడు మహిషాసురుడు. తట్టుకొనుట సాధ్యం కాని గదాఘాతమునకు గురి అయిన గరుడుడు వేదనను భరించలేకపోతున్నాడు. శక్తిహీనుడయ్యాడు. వినత తనయుడిని(గరుడిని) ఓదారుస్తున్నాడు విష్ణుమూర్తి. గదాఘాత దేహవేదనను ఉపశమింపజేస్తున్నాడు. మహా ఆగ్రహోదుగ్రుడైన మహావిష్ణువు మహిషాసురుడిని విచక్షణారహితంగా వధింప తన విల్లు "శ్రాంగ"ను చేతబూని చకచకా శరములను సంధించాడు. కానీ ఆ శరములన్నింటినీ నిర్వీర్యం గావించాడు మహిషాసురుడు. సముద్ర గర్భమున చెలరేగిన బడబాగ్నిలా రగిలిపోతూ పదునైన శరపరంపరను విష్ణువుపై కొనసాగించాడు దుష్ట దానవుడు. విశ్వ వినాశనాన్ని అవిచ్ఛిన్నంగా వాంఛించే రాక్షసుడిలోనే బడబాగ్ని చెలరేగితే లోకరక్షక మహాయజ్ఞంలో నిత్యం నిమ్నగమై ఉండే పరమ పురుషుడైన శ్రీమన్నారాయణుడి హృదిలో, మదిలో బడబాగ్నిని మించిన మహాప్రళయ భయంకర అగ్నిపర్వతం బద్దలై నిరంకుశ రాక్షస సంహార మహోత్కృష్ట కార్యాన్ని దిగ్విజయంగా పరిసమాప్తి చేయలేడా? దానవ శరపరంపరను తన సుదర్శన చక్రంతో ఎదుర్కొన్నాడు శ్రీహరి. ఇరువురి మధ్యా పోరు భీకర రూపం దాల్చింది. దిక్కులు పిక్కటిల్లేలా, భూమ్యాకాశాలు కంపించేలా మహోద్ధృతంగా ఆక్రోషించాడు అసుర చక్రవర్తి. మహిషాసురుడి ఉక్రోషానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు దేవతలు. సుదర్శన చక్రం సైతం భీతి చెందింది. తదనంతరం శ్రీహరి తన "కౌమోదకి" అను గదను ప్రయోగించాడు. తన శక్తినంతా సమీకృతం చేసి అనంతమైన బలంతో కౌమోదకిని అసుర శిరానికి వేసి కొట్టగా అతను నేలమీద పడ్డాడు. గదాఘాత జనిత వేదనకు రెప్పపాటుకాలం తల్లడిల్లాడు అసురుడు. ధనుర్ధారి అయిన విష్ణువు అసురుని వద్దకేగి కర్ణద్వయములు విస్ఫోటించేలా వింటినారితో ప్రళయాంతక శబ్దాన్ని ఒనర్చి ఏకధాటిగా శరసంధానం గావించాడు.

మహిషాసురుడిని వధించ విశ్వప్రయత్నాలు చేసినా బ్రహ్మ ఒసగిన వరము అతన్ని కవచంలా కాపాడుతోంది. విష్ణువు యొక్క శరములన్నింటినీ నిర్వీర్యం చేసాడు. ఇద్దరి మధ్యా పోరు నిర్విరామంగా కొనసాగుతూనే ఉన్నది. మహిషాసురుడి తలపై గదతో బలంగా కొట్టాడు పరమశివుడు. శివుడి గదాఘాతమునకు మూర్ఛిల్లి పడ్డాడు మహిషాసురుడు. రెప్పపాటు కాలంలో తేరుకొని పరిఘాయుధంతో విష్ణువు శిరముపై బలంగా మోదాడు మహిషాసురుడు. అక్కడికక్కడే స్పృహ కోల్పోయిన విష్ణువును రణరంగం నుంచి తీసుకెళ్ళాడు గరుడుడు.

యుద్ధ భూమి నుంచి విష్ణుమూర్తి నిష్క్రమణతో ఇంద్రాది దేవతలు భయభ్రాంతులై ఆక్రోషించారు, ఆక్రందనలు చేశారు. వారి ఆక్రందనలకు చలించిన మహేశ్వరుడు మహోగ్రుడై తన త్రిశూలాన్ని మహిషాసురుడిపై ప్రయోగించాడు. ఆ దానవ దుర్మార్గకారి త్రిశూలాన్ని సైతం నిర్వీర్యం గావించి శివుడి వక్షస్థలంపై తన ఆయుధాన్ని ప్రయోగించి గాయపరిచాడు. శివుడు కళ్ళెర్ర జేసి త్రిశూలాన్ని పునఃప్రయోగించాడు. మతిభ్రమించిన మహిషాసురుడు పర్వత పరిమాణ సమాన మహిషావతారియై తోకాడిస్తూ రణోత్సాహాన్ని ప్రదర్శించాడు.. తన శృంగములతో శివుడిపై దాడి చేశాడు. రంకెలు వేస్తూ వికృత, వికార శబ్దముల చేస్తూ ఇంద్రాది దేవతలను భయభ్రాంతుల్ని చేస్తున్నాడు మహిషాసురుడు.



F20 http://sivkishen.wikia.com/wiki/File:Asuras.JPG

మహిషాసురుడిని ఎదిరించలేక మహేశ్వరుడు కైలాసానికేగాడు. బ్రహ్మ తన లోకానికి జారుకున్నాడు. మద గర్వంతో ఉబ్బితబ్బిపుతున్నాడు మహిషాసురుడు. తన కొమ్ములతో పర్వత శిఖరాలను కుదుపుతున్నాడు. దేవగణాన్ని సంహరిస్తున్నాడు. దేవ గంధర్వులు అత్యంత భయంకంపితులవుతున్నారు. ఇంద్రుడు తోక ముడిచాడు. యమకుబేర వరణులు సైతం ఇంద్రుడి దారిపట్టారు.

ఇంద్రుడు భయంతో తన వాహనమైన ఐరవతాన్ని, ఉచ్ఛైశ్రవ అశ్వాన్ని, కామధేనువును వదిలి పారిపోయాడు. అసుర చక్రవర్తి వాటిని స్వాధీన పరుచుకున్నాడు. అది వారి ముందస్తు విజయంగా భావించి అసురులు వారి రాజ్యానికి పయనమయ్యారు. తదనంతరం సాధ్యమైనంత త్వరగా తన సేనతో స్వర్గంపై దాడి చేయుటకు ప్రణాళిక రచిస్తున్నాడు మహిషాసురుడు.

మహిషాసురుడు స్వర్గంపై దాడి చేశాడు. ఆయుధాలు ధరించి గుర్రములు గట్టిగా సకిలిస్తూ గంభీరంగా పరుగెత్తుతూ ధూళిని ఎగజిమ్ముతున్నాయి. స్వర్గపాతాళ లోకాలలో తన ఉగ్ర రూపంతో భయాందోళనలను నింపాడు. అంతిమంగా ఇంద్రాది దేవతలను స్వర్గం నుంచి తరిమేయడానికి నిర్ణయించాడు.

అనుకున్నదే తడవు మహిషాసురుడు స్వర్గ లోకానికేగాడు. దేవతలు లేక ఇంద్రలోకం వెలవెలబోతుంది. తనకు భయపడి దేవతందరూ ప్రాణరక్షణార్థం అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారని తలచి సువర్ణ రత్న ఖచిత ఇంద్ర సింహాసనంపై ఆసీనుడైనాడు మహిషాసురుడు. దేవతల సింహాసనాలను ఆక్రమించుకొన్నారు దానవులందరూ.

ఇంద్రుని యొక్క కామోన్మాద వాంఛకు, బ్రహ్మపుత్రిక శ్యామల పవిత్రతకు మధ్య చోటు చేసుకున్న భీకర పోరు ఇది. శీలం ముందు కామోన్మాదం ఓడిపోయినందుకు శ్యామల మిక్కిలి సంతోషించినది, గర్వంతో కడు ఉప్పొంగిపోయినది.

స్వర్గాధిపతి ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించాడు మహిషాసురుడు. "కామోన్మాద విపరీత వాంఛ మూలానా నా తనయుడి చేతిలో పరాజయం పాలయ్యి వైవాహిక సౌఖ్యంతో సహా సర్వం కోల్పోయెదవు గాక!" అన్న శ్యామల శాపం ఫలించింది. కామదాహాన్ని సంతృప్తి పరుచుకోవాలనే నిర్హేతుక వాంఛ ఇంద్రుడి పతనానికి దారి తీసింది. దైవత్వాన్ని నీరుగార్చింది.

రణరంగంలో తన దేహం నుంచి స్రవించే ప్రతీ రక్తపు బొట్టుకి ఒక్కో రక్తబీజుడు ఉద్భవించేలా వరం పొందడానికి మంచు నిండిన గుహలో ఘోర తపస్సు చేయాలనుకున్నాడు మహారాజు రంభాసురుడు.

తన అవాంఛిత కామోన్మాద కోరిక తనకు, దేవతలకు ఇట్టి దుర్గతి పట్టిస్తుందని ఊహించలేదంటూ విచారం వ్యక్తం చేశాడు ఇంద్రుడు. మహిషాసురుడి చేతిలో ఓటమిపాలై కొండల్లో-కోనల్లో, వాగుల్లో-వంకల్లో, గుహల్లో - లోయల్లో చెట్లు-చేమల్లో తలదాచుకున్నారు దేవతలు. శ్యామలపై ఒనర్చిన అకృత్యానికి, అఘాయిత్యానికి కడు చింతిస్తున్నాడు ఇంద్రుడు.

" ఓ బ్రహ్మదేవా! దయచేసి నా నిర్హేతుక పాపపంకిల కామకృత్యాన్ని మన్నించండి" అంటూ భయవిహ్వలుడై బ్రహ్మదేవుడిని దీనంగా వేడుకోనారంభించాడు ఇంద్రుడు. "ఇంద్ర! వ్యధ చెందకుము! మోహాన్ని అణుచుకోవడం కష్టసాధ్యమైన కార్యం. కామవాంఛ విజ్ఞతను హరిస్తుంది. పశుతుల్యులను చేస్తుంది. వాంఛించడం పాపం కాదు. వాంఛకు లొంగడం పాపం. దేవతలు సైతం కామరహితులు కారు. వారు ఇటువంటి నిర్హేతుక భావజాలాన్ని అధిగమిస్తారు గావున దేవతలైనారు. ప్రతి ఒక్కరిలోనూ కామవాంఛ జనించడం సహజం. ఈ కోరిక బలీయమై పాపాలను చేయిస్తుంది. మోహాన్ని జయించడం అంత సులువు కాదు. అయిననూ స్వర్గాధిపతివి అయినందున ధర్మబద్ధంగా నడుచుకొనవలసిన పటుతర బాధ్యత నీ మీద ఉన్నది. నీ దుశ్చర్య ఫలితాన్ని తిలకిస్తున్నావుగదా! ప్రాణభయంతో దేవతలందరూ చెల్లాచెదురైపోయారు" అని ఇంద్రుడి జ్ఞానరహిత దుష్కార్య ఫలితాన్ని అతనికి వివరిస్తూ అంతర్వీక్షణాయుతున్ని గావిస్తున్నాడు బ్రహ్మదేవుడు.

"ఓ బ్రహ్మదేవ! సృష్టి నిర్మాణ తేజో విరాజ! నేను ఒనర్చిన దురాగతాన్ని పదేపదే జ్ఞప్తికి తెచ్చి నన్ను మానసికంగా వధించకండి. నా మూలాన త్రిమూర్తులకు, దేవతలకు జరిగిన పరాభవానికి నేను సిగ్గుతో సగం చచ్చిపోయాను. మీ అందరితో మాట్లాడే కనీస అర్హతను సైతం కోల్పోయాను. స్వర్గ లోకాధిపతిగా ధర్మబద్ధంగా, సవ్యంగా ఉండలేకపోయాను. స్వర్గలోకాధిపత్యానికే కళంకం తెచ్చిన జ్ఞానశూన్యుడను. ఇంద్రియాలకు లొంగిన మూర్ఖుడను. స్త్రీ మోహానికి చలించిన భ్రష్టుడను. నన్ను మన్నించమని కోరే అర్హతను సైతం కోల్పోయాను. దేవతలు శక్తిహీనులై ప్రాణభయంతో ఒక అసురుడి బారి నుండి తప్పించుకొని చెల్లాచెదురై పోవడం నా మనసును అమితంగా కలచివేస్తున్నది. ఆ అధమాసురుడు స్వర్గ సింహాసనాధిపత్యాన్ని చేజిక్కించుకుని దుర్హంకార దుర్మదోన్మాద విజయగర్వంతో కులుకుతూ, కామధేనువు ఒడలను క్రూరంగా చిలుకుతూ, వాడి దుష్టదృష్టితో సర్వస్వర్గాన్ని అలుకుతూ, వాడి కుళ్ళ నోటితో దేవతల పట్ల నీచంగా పలుకుతూ, గగనసీమపై రాక్షస మధువును ఒలుకుతూ ఉంటే నా మనసు కలకలమంటోంది. నా తనువు సలసలమంటోంది. నా కనులు అగ్ని కణికలవలె మిలమిలమంటున్నాయి. నా హృదయ ఘోష ఉప్పొంగుతున్న అల వలె జలజలమంటోంది. నా కరములు ఆ దురాత్ముని హతమార్చ కొరకొరమంటున్నాయి. నా పాదాలు ఆ రక్కసుని కుత్తుకనుత్తరించ పదపదమంటున్నాయి. నా కరాంగుళీయములు ఆ అఘుని కన్నుల పెకిళింప చురచురమంటున్నాయి. మహాసంద్రమంత మహోద్వేగాన్ని, మహోద్రేకాన్ని మదిలో దాచుకొని సైతం ఆ దానవుడిని ఎదిరించలేకపోతున్నాను. ఇకపై నా నుండి ఎటువంటి పొరపాటు జరగదు. నన్ను మన్నించి స్వర్గాన్ని, స్వర్గవాసులను రక్షించుము"అని బ్రహ్మ వద్ద తన ఆవేదనను వ్యక్తం చేశాడు ఇంద్రుడు.

"మహేంద్ర! మహిషాసురుడిని వధించ త్రిమూర్తులకు సైతం సాధ్యం కాదు. అనన్యసామాన్య స్త్రీ శక్తి మాత్రమే ఆ దుష్ట అసురుని వధించగలదు. సంక్షోభ నివారకులైన శివకేశవులను ఆశ్రయించి తగిన తరుణోపాయాన్ని విచారిద్దాం! పద!" అన్నాడు బ్రహ్మదేవుడు.

బ్రహ్మేంద్రాది దేవతలు కైలాసానికి చేరుకున్నారు. బ్రహ్మాదిదేవతల ఆగమనాన్ని గమనించిన పరమశివుడు వారి శ్రేయస్సును విచారిస్తూ... "ఓ చతుర్ముఖా! ఇంద్రాది దేవతలతో మీ రాకకు కారణం ఏమిటి? దయచేసి సెలవీయండి!" అని అడిగాడు. "ఓ దేవాదిదేవా! ఆపద్బాంధవా! సర్వజ్ఞాన స్వరూపుడైన నీకు తెలయనిదేమున్నది. ఆ మహిషాసురుడి ఆగడాలు, దురాగతాలు, విశృంఖలత్వం మితిమీరిపోతున్నాయి. దేవతల పట్ల, దేవతా స్త్రీల పట్ల అతిహేయంగా ప్రవర్తిస్తున్నాడు. ఇప్పటికే స్వర్గాన్ని ఆక్రమించుకొన్నాడు. ఆ దుశ్శీలుని దాష్టీకాన్ని సహించలేక, భరించలేక, బ్రతకలేక, చావలేక, పోరాడలేక, పోరాడినా గెలవలేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కొండలలో, కోనలలో, లోయలలో, వాగులలో, వంకలలో, చెట్లలో, చేమలలో, పొదలలో, పుట్టలలో, గుట్టలలో దేవతలు తలదాచుకున్నారు.

మహిషాసురాది అసురులు అగ్నిదేవునికి అంజలి ఘటించి స్వర్గసుఖాలను అనుభవిస్తున్నారు. పరిస్థితి యొక్క తీవ్రతను ఎరింగి ఇంద్రాది దేవతలను గట్టెక్కించే మార్గాన్ని సూచించుము" అని శివుని అభ్యర్థించాడు బ్రహ్మదేవుడు.

బ్రహ్మ అభ్యర్థనను సమస్తం ఆలకించి చిరు దరహాసంతో శివుడు ఇలా అన్నాడు... "ఓ బ్రహ్మదేవా! యుక్తమును విచారించక మహిషాసురుడుకి అధర్మ వరములు ఒసగి ఈనాటి దుష్ఫలితాలకు కారణభూతుడివయ్యావు. అప్రతిహతమైన శక్తిని దాల్చి దేవతలందరినీ ఇక్కట్ల పాలుచేసి పరమానందానుభూతిని ఆస్వాదిస్తున్నాడు ఆ దుర్నీతిపరుడు. మదగర్వంతో చేలరేగిపోతున్న మహిషాసురుడిని వధించగల మహోజ్జ్వలిత స్త్రీని ఎక్కడినుంచి తీసుకురాగలము? మనమందరము విష్ణువు దగ్గరకు వెళ్లి ఆయన అభీష్టానుసారము నడుచుకుందము. పదండి!"

బ్రహ్మేంద్రాది దేవతులందరు వైకుంఠానికేగ శివుని అనుసరించారు. జరుగుతున్న పరిణామాలు శుభప్రదంగా కానరావడంతో విజయం తథ్యమనే భావనతో వారి వారి వాహనములపై ఆసీనులై విష్ణుసన్నిధికి పయనమయ్యారు దేవతలు. పరిమళభరితమైన వాయువు పిల్లతెమ్మెర వలె వీస్తూ ఆహ్లాదాన్ని గొల్పుతోంది. పక్షులు స్తోత్ర పఠనాలు గావిస్తున్నాయి. అంతటా విజయ సూచకాలు గోచరిస్తున్నాయి. ఆకాశం మేఘావృతమై నిర్మానుష్యంగా ఉన్నది. దేవతలందరూ వైకుంఠానికి చేరుకున్నారు. అలసిసొలసి ఉన్న దేవతలు శ్రీమన్నారాయణుని కోసం వైకుంఠ ద్వారాల వద్ద వేచి ఉన్నారు. దేవతల ఆగమనాన్ని గమనించిన విష్ణువు వాత్సల్యానురాగాలు ఉప్పొంగ వారిని సాదరంగా పలుకరించాడు. లక్ష్మీపతిని స్తూతిస్తూ విధేయతను ప్రదర్శిస్తూ... "ఆపద్బాందవా! ఆశ్రిత జన రక్షక ! ఆర్తత్రాణ పరాయణ! నీవే దిక్కుగా నీ శరణుగోరి పాదాక్రాంతులై ఉన్నాము" అని వేడుకోగా... శ్రీ మహావిష్ణువు "చిరంజీవులారా! మీరెందుకు అంతగా కలత చెంది ఉన్నారు? శివబ్రహ్మల సమేతంగా మీరిక్కడికి వచ్చిన కారణమేమి?" అని అడిగాడు.

"భక్తజన హృదయనివాసా! శ్రీనివాసా! మహిషాసురుడి ప్రళయ భీకరమహావిధ్వంసక ఆగడాలు అవధి దాటిపోయాయి. ఆ దుష్క్రియుడు బ్రహ్మ నుంచి వరములు పొంది మదించి దేవతలను వధించ పూనుకున్నాడు. ఆ దురాత్ముని గెలవ మా శక్తి చాలకున్నది. మమ్మల్నందరినీ ఈ ఉపద్రవం నుంచి కాపాడగలిగే శక్తి మీకొక్కరికే ఉన్నది. ఆ దుష్టుని సంహరించే స్త్రీ శక్తి ఎక్కడ దొరుకుతుంది" అని దీనంగా విష్ణువును వేడుకొన్నారు దేవతలు.

"సురద్వేషి అయిన మహిషాసురుడితో శక్తి వంచన లేకుండా పోరాడాం. అయినా వానిని వధించలేకపోయాం. మనమందరం కనకాచల ఆలయంలో "మానస"గా కొలువున్న జగన్మాత ఆదిశక్తి కడకు వెళదాం. దహించుకుపోయిన సతి అచట ఆదిశక్తిగా వెలిసింది. క్రూర మహిషాసురుడి కబంధ బంధనాల నుంచి విశ్వాన్ని సంరక్షించమని ఆ తల్లిని వేడుకొందాం" అని సూచించాడు విష్ణుమూర్తి.

త్రిమూర్తి సహిత ఇంద్రాది దేవతలు కనకాచల ఆలయానికి చేరుకొని ఆదిశక్తిని స్తుతించనారంభించారు.

# 7. విముక్తి పర్వము

"దేవతల ప్రార్థనలకు ప్రసన్నం అయిన మానసరూపిణి ఆదిశక్తి ఓ దివ్య దేవతా మూర్తులారా! సుదివ్య క్షేత్రమైన కనకాచలానికి అందరూ మూకుమ్మడిగా కదిలి రావడానికి కారణమేమి? అంతా క్షేమమేనా? లేక ఏదైనా ఆపద సంభవించినదా?" అని విచారించింది. సమస్త విశ్వాన్ని ఏలే ఓ జగత్పాలినీ! సత్వరజోతమో గుణములతో కూడిన నిర్గుణ స్వరూపిణివి నీవు. మహిషాసురిడిని సంహరించడం నీకే సాధ్యం!" అని వచించాడు మహేశ్వరుడు.

"మహాలక్ష్మీ సరస్వతులు సైతం నిర్గుణ స్వరూపిణులే. ఈ సంహారకార్యానికి నన్నే ఎందుకు ఎంపిక చేసుకున్నారు?" అని నిశ్చలచిత్తురాలై అడిగింది ఆదిశక్తి.

ఓ జగజ్జననీ! నీవు ఆదిశక్తివి. దివ్య తేజోశక్తివి. మా హృదయపూర్వక అభివందనాన్ని స్వీకరించుము. నీవు శాంతమూర్తివి. సర్వజగత్ పోషకురాలవు. నీవు రుద్రాణివి! నీవే కాళరాత్రివి! నీవే ఇంద్రాణివి! నీవే ప్రకృతివి! నీవే వైష్ణవివి ! నీవే విజయవి! నీవే జ్ఞానానివి! నీవే సర్వ విశ్వకార్య కారకురాలివి! నీవే మాయవి! నీవే విశ్వనిర్దేశకురాలివి. నీవే మహిషాసురిడిని సునాయసంగా వధించగలవు. భయపాపరోగమరణాదుల నుంచి విముక్తి ప్రసాదించడానికి నీవే అవతరించాల్సిన ఆవశ్యకత ఉన్నది" అని వివరించాడు బ్రహ్మ .

"బ్రహ్మదేవా! యుక్తాయుక్త విచక్షణారహితంగా నీవు ఒసగిన వరములే మహిషాసుర అహంభావానికి కారణం. ఇంద్రుడు మహాకపటుడు. ఒడలుమరిచి వ్యామోహాన్ని నిగ్రహించుకోలేక శ్యామల శీలాపహరణానికి పూనుకున్న బుద్ధిహీనుడు. ఆమెకే నేను సరైన వరం ఒసగాలి కాబోలు. మీ అందరి దివ్యశక్తులు, దివ్యాయుధాలు సమర్పించినట్లయితే సమర స్వరూపిణిగా అవతారం దాలుస్తాను. ఆ అవతారం నుంచి ముక్తి పొందువరకు మీరు వరములు ఒసగ వీలులేదు. మహిషాసురుడిని వధించ నేను దుర్గాదేవి అవతారము దాల్చవలెను.

దేవతలందరూ వారి దివ్యశక్తులను, దివ్యాయుధాలను జగన్మాత ఆదిశక్తికి సమర్పించడానికి పూనుకున్నారు. మరుక్షణమే బ్రహ్మదేవుడి నుంచి అద్భుత వజ్ర వైఢూర్యసమ అరుణవర్ణంలో అగ్నిశక్తి విడుదలై దుర్గాదేవిలో విలీనమయ్యింది. బ్రహ్మనుంచి వెలువడుతున్న అగ్నిశక్తిని వీక్షించి నివ్వెరపోయారు శ్రీమహావిష్ణువు, మహేశ్వరులు. రజతవర్ణంలో భీతావహంగా దర్శించ, భరించ సాధ్యం కానంత ఉద్ధృతిలో నిరుపమాన ప్రకాశశక్తి సమృద్ధిగా పరమశివుడి నుంచి ఆదిశక్తిలోకి ప్రవహిస్తోంది. ఆ శక్తి మహాపర్వతంగా రూపుదాల్చి భయంకర తమోగుణ స్వరూపంగా దర్శనమిచ్చింది. తదనంతరం శ్రీమహావిష్ణువు తనువు నుంచి నీలివర్ణం వెలువడి ఆదిశక్తిలో విలీనమయ్యింది. ఇంద్ర శరీరోత్పన్న కాంతి వర్ణమయమై త్రిగుణాలను కలిగి ఉన్నది.

యమ, అగ్ని, కుబేర, వరుణాది దేవతలు ప్రకాశమానమైన తమ శక్తులను ఆదిశక్తికి ధారపోశారు. ఈ శక్తులన్నీ సంఘటితమై మహోజ్జ్వల కాంతిగా, అగ్నిగా రూపుదాల్చాయి. కనకాచల ఆలయం అద్భుతంగా, అసామాన్యంగా శోభిల్లుతుండటం గాంచిన త్రిమూర్తులు, ఇంద్రాది దేవతలు పులకించిపోయారు. మహాశక్తిగా రూపుదిద్దుకున్న ఆదిశక్తి అవతారాన్ని కనులారా గాంచి తరించారు.

దుర్గావతారాన్ని దాల్చింది ఆదిశక్తి. లక్ష్మీసరస్వతులను తనలో తాదాత్మ్యం చేసుకొని అత్యంత శోభాయమానమైన అరుణస్వర్ణ వర్ణంలో ప్రకాశిస్తోంది.

ఆమె చిరుమందహాస సుందర శ్వేతకమలం వంటి వదనం మహాదేవుని అగ్నిశక్తి నుంచి రూపుదిద్దుకుంది. లలాటమున నెలవంకను ధరించినది. శిరము నుంచి జానువుల వరకు వ్రేలాడు ఆమె నల్లని మృదువైన అందమైన కురులు యముని శక్తితో రూపుదిద్దుకున్నాయి.

ధగధగమనే గాంభీర్యాన్ని నింపుకున్న కనులు అగ్నిదేవుని శక్తితో రూపుదిద్దుకున్నాయి.

ఖడ్గాకారము వంటి కనుబొమ్మలు కామదేవుని శక్తితో రూపుదిద్దుకున్నాయి.

ఆమె మృదుకోమలమైన నాసిక కుబేరుని శక్తితో రూపుదిద్దుకుంది.

అరుణ వర్ణభాసితమైన అధరములు సూర్యశక్తితో రూపుదిద్దుకుంది.

మూడు మడతలతో కూడిన నాభి ఇంద్రుని శక్తితో రూపుదిద్దుకుంది.

వజ్రశక్తితో శ్వేతవర్ణంలో ఆమె దంతాలు కుముదకుసుమాల వలే మిలమిలమంటున్నాయి.

శక్త్యాయుధాలు ధరించిన అష్టకరములు అత్యున్నత జీవనశైలికి అష్టసూత్ర సూచికలుగా నిలుస్తున్నాయి.

ప్రథమ హస్తంతో సుదర్శన చక్రాన్ని ధరించింది. ఇది ధర్మసంస్థాపనము గావించుటకు అవిరామంగా తిరిగే శ్రీమహావిష్ణువు యొక్క విశ్వాంతరిక్ష శక్తి. ధర్మబద్ధ జీవనానికి ఇది మొదటి సూత్రము.

ద్వితీయ హస్తంతో మహేశ్వరుని త్రిశూలాన్ని ధరించి ఉన్నది. ఈ మూడు శూలాలు అగ్ని, వాయు, జల విశ్వాంతర శక్తుల స్వేచ్ఛాచలనానికి సూచికలు. విలువలు, సిద్ధాంతాలతో కూడిన జీవనానికి ఇది రెండవ సూత్రము.

తృతీయ హస్తంతో బ్రహ్మ యొక్క పద్మాన్ని ధరించి ఉన్నది. ఇది సృష్టి యొక్క ఆత్మశక్తి. పవిత్ర జీవనశైలికి, జన్మప్రదానానికి ఇది మూడవ సూత్రము

చతుర్థ హస్తంతో 'కౌమోదకి' అను గదను ధరించి ఉన్నది. ఇది ఆధ్యాత్మిక, మానసిక, శారీరక శక్తులను సూచిస్తుంది. ప్రేమ, విధేయభరిత జీవనశైలికి ఇది నాల్గవ సూత్రము.

పంచమ హస్తంతో పరమశివుని శంఖాన్ని ధరించి ఉన్నది. ప్రణవనాదమైన ఓంకారరూపుడు శివుడు. ఈ అమర నాదమే సమస్త వేదాలకు మూలం. నీతి, దయ నిండిన జీవనశైలికి ఇది ఐదవ సూత్రము.

షష్ఠమ హస్తంతో పరమేశ్వరుని అంకుశాన్ని ధరించి ఉన్నది. ఈ అస్థిత్వ భూతమైన విశ్వంలో శివుడే అత్యున్నత సత్యం. అణుసమూహాము ఈ ప్రపంచం. రక్తమజ్జమాంసాలతో రూపొందింది మానవ దేహం. శక్తికి, ధైర్యానికి, మన్నికకు, నియంతృత్వానికి ప్రతీక గజము. ఇటువంటి సుగుణభరిత జీవన శైలికి ఇది ఆరవ సూత్రము.

సప్తమ హస్తంతో ఇంద్రుడి యొక్క వజ్రాయుధాన్ని ధరించి ఉన్నది. ఇది శక్తికి, విజ్ఞానానికి సూచిక. అజ్ఞానాంధకారాన్ని అంతమొందిస్తుంది ఈ ఆయుధం. ఖద్యోత్పన్న కాంతి సమస్త మాయారహిత జ్ఞానాన్ని సూచిస్తుంది. సమస్తమాయావిముక్త జీవనశైలికి ఇది ఏడవ సూత్రము.

అష్టమ హస్తాన్ని దయ, దీవెన ముద్రగా నిలిపి ఉంచినది. తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకునే జీవనశైలికి ఇది ఎనిమిదవ సూత్రము. ఆమె అరుణవర్ణ అంగుళ్యములు వసు యొక్క కాంతిలా గోచరిస్తున్నాయి.

వరణుడి శక్తితో రూపుదిద్దుకున్నాయి ఆమె ఊరువులు, చరణాలు. మోముపై యోగహాసనంతో, వివిధ ముద్రలతో దర్శనమిస్తోంది దుర్గామాత.

సముద్రపు రత్నాలతో, విలువైన రాళ్లతో పొదిగిన సుందర స్వర్ణాభూషణాలను బహుకరించాడు విశ్వకర్మ. ఎప్పటికీ, ఎన్నటికీ వాడిపోని మధుర పరిమళభరిత వైజయంతి మాలను ధరించి ఉన్నది. ఆయుధాభూషణ ధారిణియై భయంకర, భీతావహ సింహాసనారూఢినియై దర్శనమిస్తోంది దుర్గాదేవి. ఆ జగన్మాత ఆదిశక్తి యొక్క దుర్గావతారమును కనులారా గాంచి అమితానందభరితులై "జయహో! జయహో!" అని విశ్వమంతా మార్మోగేలా నినదించారు దేవతలు.

దుర్గాదేవి వికటాట్ట హాసనానికి దిక్కులు పిక్కటిల్లాయి. అది ప్రళయభీకర గర్జన సమాన హసనం. ఆమె వాహనమైన సింహము మహిషాసురాక్రమితమైన స్వర్గానికి లంఘించి భయంకర గర్జనలు చేసింది. ఆ గర్జనలకు అసురులు భయవిహ్వాలులయ్యారు. ఈ అఖండ, అజేయ గర్జనకు ధరణి కంపించింది. కొండలు బీటలు వారాయి. నిర్మలంగా ఉన్న కడలి అల్లకల్లోలమైంది. సింహగర్జన నలుదిక్కులా ప్రళయభయంకరంగా, బడబానలంలా వ్యాపించింది. మహిషాసురుడు అధిష్టించిన సింహాసనాన్ని సైతం కుదిపేసింది ఆ గగన గంభీర గర్జన.

విషపూరితుడైన మహిషాసురుడు ఆ గర్జనలకు మహాభీకరోద్రేకుడై... "ఓ దూతలారా! వెళ్లండి. ఈ గర్జనలకు మూలం ఎవరో కనుగొనండి. ఆ పిశాచాన్ని పట్టి ఈడ్చుకురండి. ఇది నిస్సంకోచంగా దేవతల పని మాత్రం కాదు. వారంతా ఒడలు వణుకుతూ, మాట పడిపోయి భీతావహులై ఉన్నారు. ఇది అసురుల దుష్కృత్యమూ కాదు. మరి ఈ కంపన గర్జనలు సృష్టిస్తున్న మాయావి ఎవరు? వెళ్లండి! వెళ్లి ఆ దయ్యాన్ని తుదముట్టించండి. మీ వల్ల కాకపోతే నేనే కార్యరంగంలోకి దిగుతాను" అని భటులను ఆజ్ఞాపించాడు మహిషాసురుడు.

మరుక్షణమే అసురదూతలు మహిషాసుర ఆజ్ఞానుసారము మాయావిని అన్వేషించ బయల్దేరినారు. ప్రళయ భయంకర, భీకర, భీతావహ, మహోజ్జ్వల గంభీర నఖశిఖ పర్యంత భూషణాలంకృత, చక్రశంఖగదావజ్రశూలాంకుశ ధారణియై, వికట భయోత్పాత వినాశ రూపిణియై, మధుసేవినియై, రాక్షసరుధిరపాన సుముహూర్తం కొరకు ఆవురావురుమంటూ సింహారూఢినియై వారికి దర్శనమిచ్చింది దుర్గాదేవి. ఆమె రాక్షస వినాశ విశ్వరూపం వారి హృదిలో, మదిలో కలకలం రేపింది. గుండెల్లో అలజడిని సృష్టించింది. మనస్సును రెప్పపాటుకాలం స్తంభింపజేసింది. వణుకుతున్న ఒడలతో మహిషాసురుని సమీపించి గర్జన కారణం వివరించారు భయకంపితులైన భటులు.

"అసుర చక్రవర్తి! మేము భయంకరాకృతిలో, వజ్రవైఢూర్యాది భూషణశోభాలంకృతమై, బహు ఆయుధ ధారణియై, సింహారూఢినియై, మధుసేవినియై గర్జిస్తున్న ఓ మహాదేవిని గాంచాము. ఆమె మానవ స్త్రీ కాదు, అసుర స్త్రీ సైతం కాదు. ఇంతకు ముందెన్నడు ఆ రూపాన్ని గాంచలేదు. దేవతలందరూ ఆమెను ముక్తకంఠంతో కీర్తిస్తున్నారు. ఆమె ఎవరో? ఆమె అస్థిత్వం ఏమిటో కూడా తెలియదు. ఆమె నుంచి వెలువడుతున్న అమితకాంతి కారణంగా స్పష్టంగా వీక్షించలేకపోయాం. అని వారి అనుభవాన్ని చెప్పారు భటులు.

ఓ సచివోత్తములారా! మీరు సమస్త అసుర సైన్యంతో వెళ్లి సామదానభేదదండోపాయాలతో ఆ సుందరాంగిని నా వద్దకు తీసుకురండి. ఆమెను అసుర పట్టమహిషిగా చేస్తాను. ఆ హరిణాక్షిని సాదరంగా తోడ్కొని రండి" అని మహిషాసురుడు ఆజ్ఞాపించాడు.

మహిషాసురుడి ఆజ్ఞానుసారం ప్రధాన సచివుడు చతురంగ బలాలను వెంటేసుకొని దుర్గాదేవి వద్దకు పయనమయ్యాడు. ఆ మహాశక్తిని గాంచిన ప్రధాన సచివుడు విధేయత ప్రదర్శిస్తూ ఆమెతో మధురంగా ఇలా వచిస్తున్నాడు... "ఓ మధుర సంభాషిణీ! నీవెవరు! నీవెక్కడి నుంచి వచ్చావు? నీ అందచందఐశ్వర్య వైభవాన్ని మా అసుర చక్రవర్తి మహిషాసురుడు విన్నాడు. నీకోసం, నీ ప్రేమకోసం తహతహలాడుతున్నాడు. సమస్త లోకాలను జయించిన ధీరుడు. నీవు కోరినది సాధించగల సమర్థుడు. అంతటి జయపరాక్రమశాలి నీకోసం వేచి చూస్తున్నాడు. రమ్ము! నీవు రాని పక్షాన ఆయనే నీ వద్దకు రావడానికి సుముఖంగా ఉన్నాడు."

ఆ మహామాయ, అనన్య సౌందర్యవతి మహిషాసురుడి యొక్క ప్రధాన సచివుడి పరుష వాక్కులు విని ఆగ్రహోదగ్రురాలై మేఘగర్జన వంటి స్వరముతో ఇలా స్పందిస్తోంది... "ఓ అసురదూత ! ఒడలు దగ్గర పెట్టుకొని చెవులు రిక్కించి వినుము. నేను సర్వదేవతా జననిని-దుర్గాదేవిని

దేవతల అభ్యర్థనానుసారం నేను మహిషాసురుడితో పాటు సకల రాక్షసగణాన్ని మట్టికరిపిస్తాను. దేవతలకు వారి యజ్ఞఫలాలు అందకుండా చేశాడు మీ అసుర చక్రవర్తి. మీ గౌరవ పూర్వక మాటతీరు మూలానా మీరు జీవించి ఉన్నారు. లేకుంటే నా ఉగ్రనేత్రంతో మిమ్మల్ని భస్మీపటలం చేసుండేదానను. మీ మహిషాసుర చక్రవర్తి వద్దకు వెళ్ళి... జీవితం పట్ల ఆవగింజంత ఆశ ఉన్నా పాతాళానికి వెళ్ళమనండి. అన్యథా కదన రంగాన నేను ఆ అసురుని కత్తికో కండగా, శరానికో శరీరభాగంగా ఖండఖండాలుగా నరికి సంహరిస్తానని నా మాటగా చెప్పండి" అని మహిషాసురుడికి హెచ్చరిక పంపింది కనకదుర్గ.

"ఓరీ మదోన్మత్తా! ఇది నేను నీ మీద కురిపించిన కరుణావృష్టి . ఇక ఏమాత్రం కాలయాపన చేయకుండా దేవతలకు స్వర్గాన్ని అప్పగించి పాతాళంలో తలదాచుకొనుము లేదా సమరోత్సాహంతో నీ శక్తి సంజనిత యోధులతో పాటు వచ్చి మరణించుము. ఈ యుద్ధంలో అసంఖ్యాక అసురులు అసువులు బాసినట్టే నీవు కూడా మరణింతువు గాక !" అని ఎలుగెత్తి హెచ్చరించింది మహాదుర్గ.

"ఓరీ దురాధమ నికృష్ట అసురా! నిన్ను ఎదిరించే శక్తి లేదని, రాదని తలచి మదోన్మత్త చిత్తుడవై కండకావరంతో, దుర్హంకారంతో పూజనీయులైన త్రిమూర్తులతో, దేవతలతో తలపడ్డావు. ఇది నీకు ఏమాత్రం శ్రేయోదాయకం కాదు. బ్రహ్మదేవుడు ఒసగిన వరములను దుర్వినియోగపరిచావు. ఓ మూర్ఖాధమ! కేవలం ఒక్క అబల నిన్నేం చేయగలదనే అహంభావంతో విర్రవీగావు. ఇక నీ అహంకారాన్ని అణచివేయడానికి, నీ కండకావరాన్ని కడిగేయడానికి, నీ వెర్రితనాన్ని వదలించడానికి, నీ ఉన్మాదాన్ని ఉరికొయ్యల వ్రేలాడదీయడానికి సమస్త దేవతామూర్తుల అనంత శక్తిని పుణికిపుచ్చుకొని అవతరించింది నీ పాలిట మృత్యుదేవతయైన ఈ కనకదుర్గ. నీ ప్రాణాలపై లవలేశమైనను మమకారం ఉన్నా తక్షణమే స్వర్గాన్ని వదిలి సర్పాలతో అలరారే పాతాళలోకానికి లేదా నీ మనసైన చోటికి పలాయనం చిత్తగించుము" అని ఘాటుగా జ్ఞాపకం చేసింది సమస్త దేవతా స్వరూపిణి కనకదుర్గ.

"దుర్గాదేవి! ఒక ఆడదాని నోటి వెంట ఇంతటి ఘాటైన పరుష వాక్కులు రుచించడం లేదు. నీవు కేవలం ఒక స్త్రీమూర్తివి. కానీ మహిషాసురుడు ముల్లోకములను, స్వర్గాన్ని జయించిన మహావీరుడు. బ్రహ్మ ఒసగిన వరములతో మహాశక్తివంతుడైనాడు. అతనిని ఎదుర్కొన నీ శక్తి చాలదు. మహిషాసుర చక్రవర్తి అనేక రూపాలు ధరించగల సమర్థుడు. నీకు మాత్రం మానవరూపంలో దర్శనమీయ ఉత్సాహపడుతున్నాడు. ఇంతటి వ్యత్యాసం ఉన్న మీ ఇరువురి మధ్య యుద్ధం ముమ్మాటికీ అసంభవం. ఓ సౌందర్యవతి ! కోమలాంగి! యవ్వనవతి! పర్వతము వంటి శరీర పరిమాణంగల మహిషాసురుడిని ఎదిరించి నిలువ నీ తరముగాదు" అని మర్యాదరాహిత్యంగా స్పందించాడు మహిషాసురుడి ప్రథమ సచివుడు.

చతురంగ బలాలకు అధిపతి, అసుర శక్తులకు దళపతి, సమస్త విశ్వానికి జగపతియైన మహిషాసురుడు మృదుతనులావణ్యా రమణివైన నీ అందచందాలకు మాత్రం దాసుడైనాడు. త్రిమూర్తులను, పంచభూతాలను, సప్తసముద్రాలను, అష్టదిక్పాలకులకు, నవగ్రహాలను, చతుర్దశ భువనాలను, అనంతకోటి నక్షత్ర మండలాలను తన బాహువలయంలో బంధించి శాసించగల మహామహాఅసురుడు మహిషాసురుడు. అట్టి అరివీర భయంకర రాక్షసేంద్రుని ఢీకొనడం, ఢీకొనాలనే తలంపు కలిగి ఉండటం నీవంటి సుందర సుమధుర సౌశీల్య అపురూప కోమలాంగికి తగదు. నిన్ను తన పట్టపురాణిని చేసుకోవడానికి ఉబలాట పడుతున్నాడు. సమస్త విశ్వానికే కఠిన పాషాణ హృదయుడు నీ పట్ల సున్నితంగా ప్రవర్తిస్తున్నాడు. అటువంటి చక్రవర్తి ప్రతిపాదనను తిరస్కరించకు. నా మాటను పెడచెవిన పెట్టక నాతోరా. ఓ విశాలాక్షి ! ఇకపై అసురరాజ్యానికి మహారాణివై మమ్ములను శాసించు. ఇకనైనా నీ ఆగ్రహాన్ని వీడి, మమ్ములను అనుగ్రహించి మహిషాసురుని వద్దకు రా. ఓ సుహాసిని! పాదాక్రాంతులమై మరీ మరీ వేడుకుంటున్న ఈ దాసుల ప్రార్థనను మన్నించు" అని మహాశక్తిని ఒప్పించ వ్యర్థ ప్రయత్నములు చేశాడు సచివుడు.

"ఓరి మూర్ఖ వాచాలా! ఇక చాలించు నీ అధిక, కుటిల, క్రూర, కర్ణకఠోర ప్రేలాపనలు. నీవు ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా ? సమస్త దేవతా శక్తులను కలబోసుకున్న సర్వోన్నత స్త్రీ శక్తియైన దుర్గాదేవితో. తిమూర్త్యాది దేవతలను తూలనాడుతూ ఇంకొక్క పరుష వాక్కు వచించిననూ నీ జిహ్వను ఖండించి వేస్తాను. పాపం! మీ అసుర చక్రవర్తి అజ్ఞానాంధకారుడైనాడేమో! వెళ్ళి జ్ఞప్తపరుచు. బ్రహ్మదేవుని కడ వరములు ఒసగినపుడు ఒక అబల చేతిలో మరణం తథ్యమన్న సృష్టికర్త నియమాన్ని జ్ఞప్తికి తెచ్చి ఆ మహామహిమాన్విత, సర్వదేవతా శక్తి సంఘటిత, కోటి సూర్య సమప్రభాభాసిణి, రాక్షస సమూహ సంహారిణియైన స్త్రీమూర్తి ఉద్భవించిందని, యుద్ధం అనివార్యమని, తన మరణం నిశ్చితమని, పాపం పరిపక్వమైన నాడు గరికపోచసైతం వజ్రాయుధమై తిరగబడుతుందని, జననమరణాలు విధి లిఖితమని, నా నుంచి తప్పించుకోవాలన్న తలంపు అజ్ఞానమని, ప్రాణం మీద ఏ కొద్దిపాటి ఆశ ఉన్ననూ పాతాళానికి పలాయనం చిత్తగించుమని, స్వర్గాన్ని ఇంద్రుడి వశం చేయుమని, స్వర్గంపై మీరు విజయఢంకా మ్రోగించడం బ్రహ్మ ఒసిగిన వరాల మూలానే అని, అందులో తన గొప్పతనం ఏమీ లేదని, మహాబల సంపన్నుడన్న భావంతో కండకావరంతో విర్రవీగుతున్న మీ మహిషాసుర చక్రవర్తికి అవగత పరుచండి" అని సచివుడి పరుష వాక్కులకు అడ్డుకట్టవేసింది మహాదుర్గ. "మహాదుర్గ ధీరగంభీర వాక్కులు విన్న మరుక్షణం అసురసచివుడి నోట మాట రాలేదు. ఆమె పట్ల సమ్మోహితుడై వివాహ సంప్రదింపులు నెరపమని సచివుడిని పంపాడు మహిషాసురుడు. దుర్గాకాముకుడిగా మహిషాసురుడు, మహిషాసుర మరణకాముకురాలిగా దుర్గా ఇరువురూ రగిలిపోతున్నారు. ఇటువంటి విషమవిపరీత పరిస్థితుల్లో ఆమెతో పోరు నెరపడం కన్నా మహిషాసురుడికి జరిగిన వృత్తాంతం తెలపడం సముచితం" అని తీవ్ర అంతర్మథనానంతరం ఓ నిర్ణయానికి వచ్చాడు సచివుడు.

దుర్గాదేవి సమక్షం నుంచి మాయమై మహిషాసురుడి సమక్షాన ప్రత్యక్షమైనాడు... "జయహో! మహిషాసుర చక్రవర్తి జయహో! అసుర చక్రవర్తికి అభివాదములు. మేము వీక్షించిన స్త్రీ సూర్యుడి తేజస్సును, చంద్రుడి వెన్నెలను, నక్షత్రాల తళుకులను, పుష్పముల మృదుత్వమును,

సెలయేటి హొయలను, నడి సంద్రపు గాంభీర్యమును, హిరణ్యా వర్ణపు తనువును కలబోసుకున్న బంగారు పోతగా ఒక పక్క, సింహారూఢినియై, దివ్యాభరణభూషితురాలై, శంఖచక్రగదాపద్మవజ్రఖడ్గాంకుశాది ఆయుధురాలై సమస్త అసుర వినాశక శక్తిగా మరోపక్క కానవచ్చింది. ఆమెను మాతో రమ్మని ఎంతగానో అభ్యర్థించాం. కానీ ఫలితం లేకపోయింది. పైగా మిమ్మల్ని హతమార్చే సింహాసదృశిని ఉద్భవించిందని మీకు తెలియజేయమంది. ప్రాణంపై వ్యామోహం ఉంటే పాతాళంలో తల దాచుకోమంది. ఏం చేయాలో తెలయని గందరగోళ స్థితిలో మీ వద్దకు వచ్చాము అని వివరించాడు సచివుడు. " సింహారూఢినియై అష్టహస్తాలతో ఆయుధాలను ధరించిన స్త్రీని నేను ఇప్పటి వరకూ గాంచలేదు. అసురులను భయపెట్టేందుకు ఇది దేవతలు పన్నిన మాయా?" అని అంతరంగమున విచారించి మంత్రులతో, అనుయాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి దుర్గ గురించిన ప్రధాన సచివుడి వివరణను వారి ముందుంచాడు మహిషాసురుడు.

మహాదుర్గ చేసిన హెచ్చరికను దుయ్యబడుతూ దురుధారుడు ఇలా అన్నాడు.. " ఓ అసురేంద్ర! నిరాశ చెందకుము. సామదానభేద ఉపాయాలతో లాలించి, పాలించి, బ్రతిమాలి, బామాలి, బుజ్జగించి ఆమెను ఒప్పించి తోడ్కొని వచ్చి మీ చరణదాసిని చేస్తాం. అనుజ్ఞ ఇవ్వండి".

దురుధార వాక్కులు విన్న తామ్రాసురుడు ఇలా స్పందిచాడు... "మహిషాసుర! ఇది ఏదో మాయలా ఉన్నది. ఆ స్త్రీకి మీ పట్ల వ్యామోహంగానీ, ఉత్సుకత గానీ లేవు. అష్టహస్తాలతో వింత ఆకృతి గల ఓ స్త్రీ మీతో యుద్ధం ఒనరించ ఆసక్తి చూపుతోంది. ఇటువంటి వింత మునుపెన్నడు వినలేదు, కనలేదు. ఇదంతా గమనిస్తుంటే ఏదో వైపరీత్యానికి దారితీస్తోందన్నట్టు అనిపిస్తోంది. ఏదో ప్రమాదహేతువులా గోచరిస్తోంది. ఆ యువతి మనిషి కాదు, గంధర్వ కన్య కాదు, ఏ అసురుని అర్థాంగి కాదు. అసుర జాతిని భ్రమలో ముంచడానికి దేవతలు సృష్టించిన మాయ ఆ యువతి. అసురరాజా! ఎట్టి పరిస్థితుల్లోనూ మనలో ఆత్మన్యూనత ప్రవేశించరాదు. శక్తివంచన లేకుండా పోరాడుదాం. జననమరణాలు విధిలిఖితం".

"మంచిది. అయితే ఆ కుసుమ కోమలితో యుద్ధం చేయ సిద్ధం కమ్ము తామ్రాసురా! ఆమెపై విజయం సాధించి ఇక్కడికి తీసుకొని రమ్ము. కామశాస్త్రంలో సంపూర్ణ జ్ఞానం గలవాడివి గాన ఆమెను ముందుగా సున్నితంగా వశపర్చుకునే ప్రయత్నం చేయుము. విశ్వప్రయత్నానంతరం సైతం వశంకాని పక్షాన నిర్దాక్షిణ్యంగా వధించి తీసుకురమ్ము. ఆ స్త్రీ యొక్క అపూర్వ అవతారం నిజమా? లేదా దేవతల మాయా? ముందుగా ఈ రహస్యాన్ని ఛేదించవలెను. ఏది ఏమైనను అశక్తతను ప్రదర్శింపక పోరాడుము. ఆ పడతి మనసును బట్టి ప్రవర్తించుము" అని తామ్రాసురుడిని ఆజ్ఞాపించాడు మహిషాసురుడు.

మహిషాసురుడి ఆజ్ఞానుసారం సమరోత్సాహం నిండిన తన సైన్యంతో కదిలాడు తామ్రాసురుడు. మార్గ మధ్యంలో అతనికి అన్నీ అపశకునాలే గోచరించాయి. కోరికోరి మృత్యుకుహరంలోకి వెళ్తున్నట్టు గ్రహించలేకపోయాడు. దేవతల సమక్షంలో సింహాసీనురాలై మహాదుర్గ ఉన్న ప్రదేశానికి చేరుకున్నాడు. ఆమెను కనులారా గాంచి, ఆమె ముందు మోకరిల్లి, ఆమెకు ప్రణమిల్లి మహిషాసురుడి మనోగతాన్ని సౌమ్యంగా వివరించనారంభించాడు... " ఓ దేవి! అసురాధిపతియైన మహిషాసురుడు మీ ముగ్ధమనోహర నవ కోమల సౌందర్యం గురించి తెలుసుకొని సమ్మోహితుడయ్యాడు. మిమ్మల్ని తన అర్ధాంగిగా గ్రహించ ఉబలాటపడుతున్నాడు. స్వర్గలోకాన్ని సైతం జయించిన మహావీరుడు, మహాశూరుడు. రాక్షస సంజాత అమరుడు మీకు దాసోహమయ్యాడు. సృష్టిలోని సమస్త సుఖాలను మీకు అందించి ఆనందడోలికలో ఊగాలని తపిస్తున్నాడు. మీ అమూల్యమైన స్పందనకు వేచి ఉన్నాడు. పుష్పమృదుసమాన నవయవ్వన కోమలాంగితో యుద్ధమనిన మనసు ఒప్పుకున్నది". అతని అతివాచాలనికి ఆగ్రహించిన మహాదుర్గ దిక్కులు పిక్కటిల్లేలా, కొండలు బీటలు వారేలా గర్జించే సరికి భయంతో ఒక్క ఉదుటన మహిషాసురుడి దగ్గర వ్రాలాడు తామ్రాసురుడు. తదనంతరం చదరంగంలో ఆరితేరిన వస్కలాసురుడిని, దుర్మఖాసురుడిని పంపించాడు మహిషాసురుడు. ఈ ఇరువురు అసురులు సైతం ప్రధాన సచివుడు, తామ్రాసురుల వలె ఒప్పించ విఫలప్రయత్నం చేశారు. వీరి మాటలకు ఒడలు ఉడికిన మహాదుర్గ తన త్రిశూలంతో నిర్దాక్షిణ్యంగా వధించింది. ఈ ఇరువురి సంహారంతో దేవతలలో ఆనందోత్సాహాలు, హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి. దుర్గాదేవిపై పుష్పవర్షం కురిపించారు. జయజయధ్వానాలు మిన్నంటాయి.

అసురుల మరణవార్త తెలిసిన మహిషాసురుడు పట్టలేని ఆగ్రహంతో ఊగిపోయాడు. ఆ విషమపరిస్థితులో ఏం చేయాలో సూచించమని ఇతర అసురులను ఆజ్ఞాపించాడు.

"మహారాజా! కేవలం ఒక్క అబలను సంహరించడానికి మీరెందుకింత ఆందోళన చెందుతున్నారు. నేను వెళ్ళి ఆ పడతిని హతమారుస్తాను" అని మహాయోధుడైన చిక్షుశుడు తామ్రాసురుడు తోడురాగా తన సైన్యంతో బండనభూమికి బయల్దేరాడు. సైన్యం నలుదిక్కులా వ్యాపించింది. రణభూమి రక్తకాసారంగా మారినది చూచి నివ్వెరపోయాడు. అసురుల శిరములు తెగనరకబడి ఉన్నాయి. తెగిపడ్డ అంగాలు రక్తపుమడుగులలో నానుతున్నాయి. నక్కలు, శునకముల వంటి జంతువులు. కాకము, రాబందువు, డేగ వంటి పక్షులు అసురుల మృత కళేబరముల మాంసాన్ని పీక్కోని తింటున్నాయి. ఆ ప్రదేశంలో తట్టుకోలేని దుర్గంధం వెలువడసాగింది. ఆ భయంకర దృశ్యం అసుర సైన్యంలో భీతి పుట్టించింది. వారంతా యుద్ధమొనర్చ వెనకడుగు వేశారు. అది గమనించి చిక్షుశుడు వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశాడు. తదనంతరం శరధనుర్ధారియై తన సైన్యంతో నిర్భయంగా అడుగు ముందుకేశాడు చిక్షుశుడు. వారిని చూచి గగనమండలం గర్జించేలా, భూమండలం కంపిచేలా శంఖనాదం చేసింది మహాదుర్గ. చిక్షుసుడు, తామ్రుడు పరస్పరం అగమ్యగోచరంగా ముఖాలు చూసుకున్నారు.

"ఓ విశాలాక్షి! బలహీనులను భయపెట్టడానికి ఎందుకు గర్జిస్తున్నావు. నీ కృత్యాలన్నీ తెలుసుకొని నిర్భయుడినై వచ్చాను. స్త్రీలు ఓరచూపులతో, అంగభంగిమలతో సంహరించాలే గానీ ఖడ్గశరాయుధాలతో కాదు. పుష్పములు తాకినా నీ మృదుతనువు అలవికాని బాధను అనుభవిస్తుందే!

అట్టిది ఈ శరముల మాటేమిటి? క్షాత్రధర్మానుసారము జీవించే వారిలో కామతాపాన్ని రగుల్చుము. పంచభక్ష్య పరమాన్నాలతో పోషింపబడి, తైలంతో మర్దనా చేయబడి, కుసుమ సుగంధాలను వెదజల్లుతున్న నీ సుందర తనువుపై శరసంధానం చేయడమా? అసంభవం! లవణి! ఇక ఏమాత్రం విచారణ గావించక మహిషాసురుడి భార్యగా వెలుగొందే భాగ్యమును పొందుము" అని ఆగ్రహంగా వచించాడు చిక్షుషుడు." ఓ అపూర్వ సౌందర్యరాశి! ఇంతగా వివరించి చెబుతున్నా నీకు అర్థమవుతున్నట్టు లేదే! మహిషాసురుడితో లైంగికానుభూతిని ఆస్వాదించక నీకీ సమరోత్సాహమేమిటి? ఈ రణం వలన నీవు పొందుతున్న ఆనందమేమిటి? శరములు, శూలములు, ఖడ్గములు, గదలు, గండ్రగొడ్డళ్ళు వంటి కఠిన ఆయుధాలు కోమలమైన నీ హస్తములలో రుచించడం లేవు. నీకిష్టమైన చోటికి వెళ్ళుము లేదా మహిషాసురుడిని పరిణయమాడుము. ఇక నిర్ణయం నీదే. ఆలోచించుము" అని తామ్రాసురుడు పలికెను.

చండిక అను మరో రూపం దాల్చింది వారి మాటలకు అసహనురాలైన మహాదుర్గ. "ఓరీ దుష్టులారా! దురాత్ములారా! మీ వ్యర్థప్రేలాపనలను, అధిక ప్రసంగాలను కట్టిపెట్టండి. విషయపరిజ్ఞానరహితంగా ఉన్నాయి మీ మాటలు. మీకు ఏం తెలుసని మాట్లాడుతున్నారు? ప్రథమ శ్రేణి జ్ఞాన శూన్యుల్లా ఉన్నారు. విశ్వధర్మాల గురించి మీకేం తెలుసు? వివేకరాహిత్యంతో వచించవద్దు. ఆ నీచదౌర్భాగ్య అధమాధముడైన మహిషాసురుడి రుధిరంతో ధరణిని తడిపే నేను నా సన్నిధికి వెళ్తాను. మీకు, మీ అధమాసుర చక్రవర్తికి ప్రాణాలపై ఏ మాత్రం మమకారం ఉన్నా పాతాళానికి వెళ్ళండి లేదా నాతో తలపడి మరణాన్ని కొనితెచ్చుకోండి. ఇక నిర్ణయం మీదే. ఆలోచించుకోండి" అని జగన్మాత మరోమారు హెచ్చరించింది.

తన శక్తి వలన మదించి ఉన్న తామ్రాసురుడు చండికపై శరవృష్టి కురిపించాడు. నాగాస్త్రాది శరములన్నింటినీ తృణప్రాయంగా నిర్వీర్యం చేసింది చండిక. ఇరువురి మధ్య యుద్ధం ఉద్ధృతరూపం దాల్చింది. చండిక రువ్విన గదకు తాళలేక తన రథముపైనే స్పృహతప్పి కుప్పకూలిపోయాడు తామ్రుడు.

తామ్రాసురుడి దుస్థితిని సహించలేక ఉగ్రరూపం దాల్చి చండికతో సమరానికి ముందుకొచ్చాడు చిక్షుషుడు. అతన్ని చూసి కోపోద్రిక్తురాలైన చండిక... "ఓ చిక్షుశా! రా! రా! రెప్పపాటులో నిన్ను తుద ముట్టించెదను. నీలాంటి శక్తిహీనులను వధించుట వలన ఉపయోగమేమి? మీతో యుద్ధం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నట్టు ఉన్నది. ఏం చేస్తున్నాడు ఆ కపట, కఠిన, కుటిల, కుత్సిత, కుమార్గ, కుమనస్క, కుచేష్ట, కుయుక్త, క్రూర మహిషాసురుడు? తన అల్పప్రాణాన్ని కాపాడుకోవడానికి నీ వంటి బలహీనులను పంపిస్తున్నాడు. వెళ్ళుము. ఏకంగా ఆ మహిషాసురుడినే వచ్చి తలపడమని చెప్పుము. నేను ఇక్కడే, ఇదే రూపంలో ఆ దుర్మదాంధుడి కొరకు వేచి ఉంటాను. వెళ్ళుము" అని శాసించింది.

చండిక మాటలకు మతి మదించిన చిక్షుశుడు ధనస్సును ఎక్కుపెట్టి ఆమెపై శరములను వదిలాడు. ఆగ్రహంతో కళ్ళెర్రజేసిన దుర్గాదేవి చిక్షుశుడి శరములను నిస్తేజం చేయసాగింది. చిక్షుశుడికి తోడయ్యాడు తామ్రుడు. ఇరువురూ ఏకధాటిగా ఆ జగన్మంగళకరరూపిణి పై భయంకరంగా నానా రకాల అస్త్రాలను సంధించసాగారు. ఇరుపక్షాల మధ్యపోరు భీకర రూపం దాల్చింది. ఎటుచూసినా శూన్యంలో అస్త్రాలు మాత్రమే కానవస్తున్నాయి.

తన లోహగదను సింహం తలపైకి బలంగా రువ్వి ఏదో గొప్ప ఘనకార్యం సాధించిన రీతిన పగలబడి నవ్వుతున్నాడు తామ్రుడు. ఆ ముష్కరుని వికటహాసానికి మనస్సు వికటించిన చండిక పదునైన అస్త్రంతో అతని శిరమును ఖండించింది.

శిరచ్ఛేదనతో అవనిపైబడిన తామ్రుడిని చూసి అమితంగా ఉడుకుతూ తన గొడ్డలిని చేతబూని చండికను వధించ వెళ్తున్నాడు చిక్షుషుడు. మహారౌద్రుడై వస్తున్న చిక్షుశుడి మీదకు పంచశరములను ప్రయోగించింది మహాదుర్గ. మొదటి శరముతో గొడ్డలిని నెలకూల్చింది. రెండవ శరముతో హస్తద్వయాన్ని ఖండించింది. మిగిలిన శరములతో శిఖమును శరీరము నుండి వేరు చేసింది. ఇరువురు అసురులు మట్టికరవడంతో భీతిల్లిన రాక్షసభటులు నలు దిక్కులకు పారిపోయారు. వారి పతనంతో అపరిమిత పరమానంద విజయానుభూతిని ఆస్వాదిస్తున్నారు దేవతలు. ఆకాశం నుంచి పుష్పవర్షం కురిసింది. జయజయధ్వానాలతో బండన భూమి ప్రతిధ్వనించింది. అసురద్వయం యొక్క వధవార్త చెవిన సోకినంతనే మహిసాసురుడు మహోగ్రుడై... "దారుకా! నా రథాన్ని తక్షణమే తీసుకొని రమ్ము" అని రథసారథిని ఆజ్ఞాపించాడు. సహస్రహయములతో, ధ్వజాలలో, శస్త్రాలతో, శ్వేతవర్ణ చక్రములతో, సుందర ధృవములతో మహావైభవంగా ఉన్నది రథము.

దారుకుడు రథమును తెచ్చాడు. శృంగద్వయముతో తన వికృత వదనాన్ని వీక్షించి తనను కానదేమోనన్న సందేహంతో మానవ రూపం దాల్చాడు మహిషాసురుడు. నవరత్న ఖచిత కిరీటము, దివ్యకంఠాభరణములు, తళుకుమనే సుందర వస్త్రములు మున్నగునవి ధరించి శృంగారభరిత ప్రేమకు ప్రతిరూపమైన మరో కందర్పుడిగా శోభిల్లుతున్నాడు. యుద్ధరథమును అధిరోహించి తన సైన్యంతో దుర్గాదేవి వద్దకు బయల్దేరాడు మహిషాసురుడు.

మహిషాసురుడి ఆగమనాన్ని గమనించిన మహాదుర్గ శంఖమును పూరించింది. శంఖనాదాన్ని విన్న అసురాధిపతి దుర్గాదేవికి సమీపంగా వచ్చి చిరుదరహాసాన్ని తన మోముపై ప్రకటింపజేస్తూ ..." ఓ దేవి! ఈ ప్రపంచంలో సంసార చక్రంలో బంధిచబడ్డ స్త్రీ పురుషులెవరైనా ఆనందం కోసం ఆరాట పడుతుంటారు. ఈ ఆనందం మనుషుల మధ్య ఉన్న సంబంధబాంధవ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఈ సంబంధాలు మళ్ళీ నానారకాలు. తల్లిదండ్రులు, తనయుల మధ్య ఉండేది వాత్సల్యానందం. ఇరువురు భ్రాతృల మధ్య ఉండేది పరస్పర లబ్ధ్యానందం- ఇదిమధ్యమ ఆనందం. అపరిచితుల మధ్య ఉండేది ఒప్పందానందం- ఇది అధమానందం. ఇరువురు వైవాహిక యువతీయువకుల మధ్య ఉండేది ఉన్నతానందం. వీరి సంగమం వలన రెండు కుటుంబాలు సంబంధాలను కలుపుకుంటాయి. వారి మధ్య ఆప్యాయతానురాగాలు జనితమౌతాయి. సంతోషం వెల్లివిరుస్తుంది. సంస్కృతీ సంప్రదాయాల మేళవింపు జరుగుతుంది. ఇచ్చిపుచ్చుకునే ఆచారం మొదలవుతుంది. వైవాహిక సంబంధంలో

అత్యున్నత ఆనందం ఉన్నదనడంలో సందేహం లేదు. ఇంద్రాది దేవతలను జయించిన తదుపరి హస్తగతం చేసుకున్న దివ్యాభూషణములు సాధంలో నీకోసం నిరీక్షిస్తున్నాయి. నీ కుసుమకోమల శరీరాన్ని స్పృశించడానికి తహతహలాడుతున్నాయి" అని సున్నితంగా ఒప్పించ ప్రయత్నం చేశాడు దివ్యాభరణ భూషితుడై, నవయవ్వన సుందరాంగుడైన మహిషాసురుడు.

"ఓ సమ్మోహనాంగి! నీకోసం దేవతలతో వైరం సైతం వదులుకోవడానికి నేను సిద్ధం. నీ సంతోషం కోసం, ఆనందం కోసం ఏం చేయడానికైనా సిద్ధం. నీవు సంధించిన ప్రేమ శరములకు అమితంగా గాయపడ్డాను. నీ ఆశ్రయం కోసం వేచి ఉన్నాను. ఆశ్రితులపై దయదలచడం అత్యుత్తమమైన లక్షణం. ఫలితంగా ఈ దానవుడు జీవితాంతం నీ దాసుడౌతాడు. నీ కనుసైగలకు కట్టుబడి ఉంటాడు. ఇది సత్యం. ఇందులో రేణువంతైననూ సందేహం లేదు. కాన ఆయుధరహితురాలివై నాతో రమ్ము. నీ దాసుడిపై నఖమంత కరుణ చూపుము. బ్రహ్మాది దేవతలను సైతం జయించిన వీరఅసురుడు నీకు దాసోహమయ్యాడు. నన్ను చూచి కరుణించు లతాంగి" అని శృంగారభావ భరితుడై మహాదుర్గతో వచించాడు మహిషాసురుడు.

నాకు నిర్గుణ బ్రహ్మావతారం తప్ప మరే శరీరమూ అవసరం లేదు. ప్రకృతీ పురుషుల(ఆదిశక్తి, శివుడు) సంగమం ఈ సృష్టి. ఆ విశ్వాత్మ ఈ సమస్త సృష్టిలో ప్రబలి ఉన్నది. సాధారణ ఆనందాన్ని ఆస్వాదించుట నా అభిమతం కాదు. నీవు వివేకరహితుడివి, అజ్ఞానివి. లైంగిక సంభోగం పట్ల నీ వాంఛ తృణప్రాయమైనది. బంధాలకు ఆధారం స్త్రీ. అనుబంధాలకు పునాది స్త్రీ. గొలుసులతో బంధీకృతుడైన పురుషుడు వాటిని తెంచుకుని స్వేచ్ఛను పొందవచ్చు. కానీ వైవాహిక జీవితంలో స్త్రీతో పెనవేసుకున్న బంధం నుంచి ఎన్నటికీ స్వేచ్ఛ లభించదు. స్త్రీ జననాంగంపై ఎందుకంత వ్యామోహం. శాంతి కాముకుడివి కమ్ము. అది నీకు ఆనందాన్నిస్తుంది. స్త్రీతో సంబంధం బాధాకారణవుతుంది. ఇది అవగత పరుచుకొనుము. దేవతలతో వైరానికి అంతం పలికి ప్రపంచంలో నీ ఇష్టం వచ్చిన చోట సంచరించుము లేదా పాతాళానికి వెళ్ళుము. ఇది నీకు సమ్మతం కానట్టైతే నాతో యుద్ధం నెరపుము. నేను నీ కన్ననూ శక్తివంతురాలినన్న వాస్తవం గ్రహింపుము. నీకు ఈ వాస్తవం తెలియజేయడానికి దేవతలందరూ ఇక్కడ గుమిగూడినారు. నీ స్నేహపూర్వక వాక్కులతో నేను సంతోషించాను. నీవు నా స్నేహితుడవు గాన ప్రాణములతో వెళ్ళుము. ప్రాణాలపై ఆశ లేనట్టైతే నాతో యుద్ధమొసగుము" అని మహిషాసురునికి సూచించింది దుర్గాదేవి.

"ఓ సుందరి! నీ శరీరము మరియు వివిధాంగములు సుందరంగా, సున్నితంగా ఉన్నాయి. అటువంటి కోమలాంగి సహజంగానే ఆకర్షిస్తుంది. లేకపోతే త్రిమూర్తులను, ఇంద్రాది దేవతలను జయించిన ఈ అరివీరభయంకర మహిషాసురుడు ఒక్క మగువకు దాసోహమవడమేంటి? నీవు మన ఇరువురి మధ్య స్నేహాన్ని ప్రకటించావు. ఆ కారణంగా నీ మీద ఆయుధసంధానం గావించడం సరికాదు. నీవు నన్ను పరిణయమాడుము. నిన్ను వధించి నేను ఆర్జించే కీర్తి ఏమున్నది? స్త్రీ శిశు, బ్రాహ్మణ హత్య మహాపాతకం. దాని దుష్పరిణామాలు అనుభవించక తప్పదు. మగువ, మగల మధ్య సఖ్యత ఉండాలంటే వారి మనసులు స్వచ్ఛమై ఉండాలి. పరస్పర ప్రేమ భావనలు కలిగి ఉండాలి. ఇప్పటికైనా నీ మొండివైఖరి వీడి నన్ను వివాహమాడుము. ఇరువురమూ సుఖసంతోషాలతో వెలుగొందుతాము. విష్ణుమూర్తికి లక్ష్మీదేవిలా, బ్రహ్మదేవుడికి సరస్వతిలా, ఇంద్రుడికి శచిలా నాకు నువ్వు. వాళ్ళలాగే మనమూ అంతటి ఖ్యాతిని గాంచుతాము. ఇందులో ఎటువంటి సంశయమూ లేదు. ఉత్తముడైన భర్తతోనే మగువజీవితం ఆనందంగా సాగుతుంది. నన్ను నీ భర్తగా స్వీకరించే సదవకాశాన్ని చేజారనీయకుము" అని నిర్మలుడై దుర్గతో వచించాడు దురాత్ముడైన మహిషాసురుడు.

"ఓరీ మూర్ఖ ముష్కరుడా! పాతాళానికి వెళ్తావా? లేదా నాతో యుద్ధానికి తలపడతావా? ధరణీమండలంపై ధర్మం గాడి తప్పినప్పుడు, అధర్మం కరాళ నృత్యం చేస్తున్నపుడు, దుష్టత్వం దూకుడుగా ప్రవర్తిస్తున్నపుడు , నీచత్వం నీతిని అణుస్తున్నపుడు, దుష్టశిక్షణ-శిష్టరక్షణ చేయుటకు నేను అవతరిస్తాను. నాకు ఆద్యంతాలు లేవు, నాకు ఆకారాము లేదు. దేవతలను రక్షించ ఒకేఒక్క లక్ష్యంతో అవతరించిన మహాశక్తిని నేను. ఇది తెలుసుకొనుము" అని హెచ్చరించింది క్రోధాగ్నితో రగిలిన దుర్గాదేవి. "నిన్ను వధించుటకే దేవతలు నన్ను సృష్టించారు. నిన్ను హతమార్చే వరకు వారు శాంతించరు. పోరాడతావా? పాతాళానికి పోతావా? నిర్ణయించుకొనుము" అని మహిషాసురునికి మరో అవకాశం ఇచ్చింది దుర్గాదేవి.

దుర్గాదేవి కఠిన వాక్కులు విన్న అసురుడు ఆమె పై ధనస్సు ఎక్కుపెట్టాడు. అనంత శక్తితో శరములు సంధించపూనుకొన్నాడు. దుర్గాదేవి సైతం మహిషాసురుడి అస్త్రాలను నిర్వీర్యం గావిస్తూ శరములను సంధిస్తున్నది. ఇరువురి మధ్య పోరు భీకర, భయంకర రూపం దాల్చింది. దేవాసుర ఇరుపక్షాల్లో భయం నెలకొంది.

ఈ భయంకర పోరు నడుమ మహాదుర్గపై విషపూరిత నాగాస్త్రాలను ప్రయోగించాడు దురుధారాసురుడు. అతని దుశ్చర్యకు కోపించిన దుర్గాదేవి పదునైన శరములను ఒక్కసారిగా ప్రయోగించి నేలకూల్చింది. ఇది వీక్షించిన త్రినేత్రాసురుడు మహాశక్తిపై సప్తశరములు సంధించగా వాటన్నింటిని ఏకకాలంలో నిస్తేజపరిచి తన త్రిశూలంతో అసురుడిని వధించింది. త్రినేత్రాసురుడి వధతో అంబికావతరం దాల్చింది దుర్గాదేవి. తన సమీప అనుయాయులైన రాక్షసుల మరణాలను వీక్షించిన మహిషాసురుడు అమితంగా నిర్భాంతపోయాడు. దిగ్భ్రాంతి చెందాడు. మహోద్రేకుడై అంబికపై శరములను ఒక్కొక్కటిగా ప్రయోగించాడు మహిషాసురుడు. అన్నింటిని సమర్ధంగా నిస్తేజ పరిచింది మహాదుర్గ. గదాఘాతానికి ంప్పపాటుకాలం నిష్ప్రుహుడై తేరుకొని తన గదను సింహముపై బలంగా రువ్వాడు. సింహం సైతం అసురుని గదను తన నఖలతో ముక్కలు చేసింది.

దుర్గాదేవి సింహంపై కక్షబూనిన మహిషాసురుడు సింహావతారం దాల్చి దానిపై విజృంభించి పదునైన నఖలతో ఘోరంగా గాయపర్చాడు . ఆగ్రహించిన అంబిక విషపూరిత శరములను వరుసగా సంధించింది. తదుపరి మహిషాసురుడు భీకర గజరూపం దాల్చి తన తొండంతో

పర్వత శిఖరాలను పెకిలించ ప్రయత్నించాడు. గజమహిషాసురుడి దుశ్చర్యను నిరోధించి పదునైన శరములతో పర్వత శిఖరాలను కూల్చివేసింది. మరో పక్క గజరూపమహిషాసురుని సంహరించ అతనిపై లంఘించింది అంబికా దేవి సింహం. తదనంతరం మహాశక్తివంతం, భయంకర సింహమైన శరభ రూపాన్ని దాల్చాడు మహిషాసురుడు. అంబికకు, శరభుడికి మధ్య యుద్ధం ప్రళయ భీకరంగా మారింది.

పిమ్మట మహిషాసురుడు మహిషరూపాన్ని ధరించి కొమ్ములతో అంబికాదేవిని కుదిమాడు. ఉగ్రమహిషాసురుడు తన తోకతో పర్వత శిఖరములను బంధించి గిర్రున తిప్పుతూ అంబికా దేవిపై రువ్వాడు. ఆ పరమదురాత్ముడు కండకావరంతో మదించి, భయంకరంగా నవ్వుతూ... "ఓ దేవి! రణరంగంలో నిశ్చలంగా ఉండుము. అన్యథా ఈ రోజు నిన్ను, నీ యవ్వనాన్ని, నీ సౌందర్యాన్ని అంతమొందిస్తాను. నీవు నిరక్షర కుక్షివి గాన మతిభ్రమించి నాతో సమరానికి తలపడ్డావు. నువ్వు శక్తివంతురాలివనే భ్రమలో ఉన్నావు. ముందుగా నిన్ను వధిస్తాను. తదనంతరం నా మృత్యువును అభిలషించే దేవతలను తుదముట్టిస్తాను.

"ఓరీ నికృష్టాధముడా! నిన్ను నువ్వు గొప్ప వీరుడవని విర్రవీగకుము. నిన్ను అంతమొందించి దేవతలకు స్వేచ్ఛ ప్రసాదిస్తాను. ఇది తథ్యం. నీవు పాపాత్ముడవు. దేవతులను వేధించావు. మునులను వధించావు" అని హెచ్చరిస్తూ తన సోదరుడైన మహిషాసురుడిని చంప ఆతృతపడుతున్నది. తన తదనంతరం మహిషిగా అంబికాదేవి జన్మించిన విషయం అసుర చక్రవర్తికి తెలియదు. తన సోదరుడితో రక్తసంబంధాన్ని వదులుకోలేకపోయింది అంబిక.

ఓ స్వర్ణపాత్రలో తన సోదరుడైన మహిషాసురుడికి మధువు అందించింది. సమస్త ప్రకృతి స్తంభించింది. దుర్గాదేవిని సోదరిగా గ్రహించగలిగాడు మహిషాసురుడు. ఒక్క క్షణం నిర్వ్యక్తుడయ్యాడు. "సోదరా! నీవు చూస్తున్నది వాస్తవం. ఆదిశక్తియే దేవి. దేవియే మహిషి. ఈ రకంగా సృష్టి నడుస్తుంది. వసంత పంచమి పర్వదినాన అత్రి మహర్షి భార్యయైన అనసూయ పాతివ్రత్యాన్ని కీర్తిస్తూ గానాలాపన గావించాడు నారదుడు. ఆ గానాన్ని శ్రవణించిన సరస్వతి, లక్ష్మి, ఆదిశక్తులు ముగ్గురూ ఈర్ష్యపడ్డారు. అనసూయ పాతివ్రత్య పవిత్రతను పరీక్షించ పూనుకున్నారు. ఆమెను సమ్మోహితరాలను చేయమని త్రిమూర్తులను ఆదేశించారు. ముగ్గురమ్మల ఆదేశానుసారం త్రిమూర్తులు అత్రిమహర్షి ఆశ్రమానికేగి భిక్షను అభ్యర్థించారు. కానీ వివస్త్రగా ఇస్తేనే స్వీకరిస్తామని నియమం విధించారు. అందుకు అంగీకరించిన అనసూయ వారిపై నీళ్ళు చిలకరించి వారిని శిశువులుగా మార్చినది. మాతృత్వపు మధురానుభూతిని పంచినది. తమ భర్తలు ఇంకనూ రావడంలేదని కలవరపడుతూ అత్రి మహర్షి ఆశ్రమానికేగి చూడగా త్రిమూర్తులు శిశురూపాలలో అనసూయ ఆతిథ్యాన్ని స్వీకరిస్తున్నారు. పశ్చాత్తాపం చెందిన ముగ్గురమ్మలు తమ భర్తలను పూర్వరూపులుగా మార్చమని అనసూయను అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన అనసూయ... త్రిమూర్తులు ఏకరూపులై తన గర్భం ద్వారా దత్తాత్రేయుడిగా అవతరించ వరము కోరినది. ముగ్గురమ్మలు లీలావతిగా జన్మించి దత్తాత్రేయుని వివాహమాడారు. దత్తాత్రేయుడు మోక్షాన్ని పొంద నిర్ణయించుకున్నాడు. లీలావతి, దత్తాత్రేయుడికి మధ్య మోక్షమాయలకు సంబంధించి తీవ్ర సంవాదం జరిగింది. దత్తాత్రేయుడు ఆగ్రహించి "మహిషిగా జన్మించెదవు గాక" అని లీలావతిని శపించాడు. ఫలితంగా శ్యామల దివ్యగర్భం నుంచి అవతరించింది దేవి. 'దేవియే మహిషి' అన్న వాస్తవాన్ని అవగతం చేసుకొనుము. ఆమె తన లక్ష్యాన్ని పరిపూర్ణం చేసే క్రమంలో నీ ముందు దుర్గాదేవి అవతారంలో ఉన్నది" అని మహిషాసురుడితో సుహృద్భావపూర్వకంగా వచించింది దుర్గ.

పిమ్మట మహిషాసురుడు మహిషరూపాన్ని ధరించి కొమ్ములతో అంబికాదేవిని కుదిమాడు. ఉగ్రమహిషాసురుడు తన తోకతో పర్వత శిఖరములను బంధించి గిర్రున తిప్పుతూ అంబికా దేవిపై రువ్వాడు. ఆ పరమదురాత్ముడు కండకావరంతో మదించి, భయంకరంగా నవ్వుతూ... "ఓ దేవి! రణరంగంలో నిశ్చలంగా ఉండుము. అన్యథా ఈ రోజు నిన్ను, నీ యవ్వనాన్ని, నీ సౌందర్యాన్ని అంతమొందిస్తాను. నీవు నిరక్షర కుక్షివి గాన మతిభ్రమించి నాతో సమరానికి తలపడ్డావు. నువ్వు శక్తివంతురాలివనే భ్రమలో ఉన్నావు. ముందుగా నిన్ను వధిస్తాను. తదనంతరం నా మృత్యువును అభిలషించే దేవతలను తుదముట్టిస్తాను.

"ఓరీ నికృష్టాధముడా! నిన్ను నువ్వు గొప్ప వీరుడవని విర్రవీగకుము. నిన్ను అంతమొందించి దేవతలకు స్వేచ్ఛ ప్రసాదిస్తాను. ఇది తథ్యం. నీవు పాపాత్ముడవు. దేవతులను వేధించావు. మునులను వధించావు" అని హెచ్చరిస్తూ తన సోదరుడైన మహిషాసురుడిని చంప ఆతృతపడుతున్నది. తన తదనంతరం మహిషిగా అంబికాదేవి జన్మించిన విషయం అసుర చక్రవర్తికి తెలియదు. తన సోదరుడితో రక్తసంబంధాన్ని వదులుకోలేకపోయింది అంబిక.

ఓ స్వర్ణపాత్రలో తన సోదరుడైన మహిషాసురుడికి మధువు అందించింది. సమస్త ప్రకృతి స్తంభించింది. దుర్గాదేవిని సోదరిగా గ్రహించగలిగాడు మహిషాసురుడు. ఒక్క క్షణం నిర్వ్యక్తుడయ్యాడు. "సోదరా! నీవు చూస్తున్నది వాస్తవం. ఆదిశక్తియే దేవి. దేవియే మహిషి. ఈ రకంగా సృష్టి నడుస్తుంది. వసంత పంచమి పర్వదినాన అత్రి మహర్షి భార్యయైన అనసూయ పాతివ్రత్యాన్ని కీర్తిస్తూ గానాలాపన గావించాడు నారదుడు. ఆ గానాన్ని శ్రవణించిన సరస్వతి, లక్ష్మి, ఆదిశక్తులు ముగ్గురూ ఈర్ష్యపడ్డారు. అనసూయ పాతివ్రత్య పవిత్రతను పరీక్షించ పూనుకున్నారు. ఆమెను సమ్మోహితరాలను చేయమని త్రిమూర్తులను ఆదేశించారు. ముగ్గురమ్మల ఆదేశానుసారం త్రిమూర్తులు అత్రిమహర్షి ఆశ్రమానికేగి భిక్షను అభ్యర్థించారు. కానీ వివస్త్రగా ఇస్తేనే స్వీకరిస్తామని నియమం విధించారు. అందుకు అంగీకరించిన అనసూయ వారిపై నీళ్ళు చిలకరించి వారినిశిశువులుగా మార్చినది. మాతృత్వపు మధురానుభూతిని పంచినది. తమ భర్తలు ఇంకనూ రావడంలేదని కలవరపడుతూ అత్రి మహర్షి ఆశ్రమానికేగి చూడగా త్రిమూర్తులు శిశురూపాలలో అనసూయ ఆతిథ్యాన్ని స్వీకరిస్తున్నారు. పశ్చాత్తాపం చెందిన ముగ్గురమ్మలు తమ భర్తలను పూర్వరూపులుగా మార్చమని అనసూయను అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన అనసూయ... త్రిమూర్తులు ఏకరూపులై తన గర్భం ద్వారా



F21 http://sivkishen.wikia.com/wiki/File:Awakening_Mahashasura.jpg

దత్తాత్రేయుడిగా అవతరించ వరము కోరినది. ముగ్గురమ్మలు లీలావతిగా జన్మించి దత్తాత్రేయుని వివాహమాడారు. దత్తాత్రేయుడు మోక్షాన్ని పొంద నిర్ణయించుకున్నాడు. లీలావతి, దత్తాత్రేయుడికి మధ్య మోక్షమాయలకు సంబంధించి తీవ్ర సంవాదం జరిగింది. దత్తాత్రేయుడు ఆగ్రహించి "మహిషిగా జన్మించెదవు గాక" అని లీలావతిని శపించాడు. ఫలితంగా శ్యామల దివ్యగర్భం నుంచి అవతరించింది దేవి. 'దేవియే మహిషి' అన్న వాస్తవాన్ని అవగతం చేసుకొనుము. ఆమె తన లక్ష్యాన్ని పరిపూర్ణం చేసే క్రమంలో నీ ముందు దుర్గాదేవి అవతారంలో ఉన్నది" అని మహిషాసురుడితో సుహృద్భావపూర్వకంగా వచించింది దుర్గ.

"సోదరా! ఒకవేళ నీవు నా చేతులలో మరణించినట్టైతే నాతో పాటు పూజలందుకుంటావు. అంధకాసురుడిగా, పరమశివుడికి ప్రథమ పుత్రునిగా జనించి, ఆ మహాదేవుని సేవలో తరియించి శేషజీవితాన్ని శివగణాధిపతి భృంగిగా గడుపుతావు" అని వచించి దుర్గాదేవి మహిషిగా తన బహుముఖ రూపాలను ప్రకటించింది. మహిషాసురుడు ఆమె బహుముఖ శక్తులను వీక్షిస్తున్నాడు. ఆదిశక్తి, అంబ, అంబిక, అన్నపూర్ణ, భవాని, భైరవి, బ్రహ్మచారిణి, భ్రమరాంబిక, భువనేశ్వరి, చండిక, చంద్రఘంట, దేవిదుర్గ, కాళరాత్రి, కన్యాకుమారి, కాత్యాయణి, కవాసకి, కుష్మంద, మహాగౌరి. మాతంగి, మహాకాళి, సతి, శైలపుత్రి, స్కందమాత, సిద్ధిధాత్రి, త్రిపురసుందరి, మహిషి రూపాలలో దర్శనమిచ్చింది. సత్వము, స్వచ్ఛత, జ్ఞానము ఆత్మగ్రహణలకు ప్రతిరూపమైన ఆదిపరాశక్తి ఆమె. ఆమే పార్వతి. విశ్వంలో నీతిని, ధర్మాన్ని పరిరక్షించే శక్తిస్వరూపిణి.

తన సోదరి పట్ల కామవాంఛిత వ్యాఖ్యలకు, నిర్హేతుక పరిణయ ప్రతిపాదనకు సిగ్గు పడ్డాడు మహిషాసురుడు. ఒక్క క్షణం తన స్మృతిని ఉత్తేజపరిచి… “ఒక స్త్రీ చేతిలో నీ మరణం తథ్యం” అని వరప్రదాన సమయంలో బ్రహ్మ విధించిన నియమాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. ఆ స్త్రీ మరెవరో కాదు తన తోడబుట్టిన సోదరియేనని ఇప్పుడు అర్థం చేసుకున్నాడు. మనసు మార్చుకొని తన ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడ్డాడు. ఆమె పాదాల చెంతబడి క్షమాభిక్షను అర్థించాడు. చండిక రూపం దాల్చిన దుర్గా దేవి ద్రాక్షరసం సేవించి, ఎరుపెక్కిన కళ్ళతో త్రిశూలాన్ని గైకొని మహిషాసురుడి వక్షస్థలంలోకి దించింది. అసురుడి శరీరం నుంచి శిరమును వేరు చేసింది. పర్వత శిఖరాల నుంచి గంభీర జలప్రవాహంలా మహిషాసురుడి కంఠభాగం నుంచి మరుగుతున్న రక్తం బయటకి ప్రవహిస్తున్నది. శిరరహిత మహిషాసుర శరీరము గిలాగిలా కొట్టుకుని నేల రాలింది. మహాశక్తి పద్మనయనాలలో అశ్రువులు సుడులు తిరిగాయి. ప్రేమానురాగ, వాత్సల్య భరిత భావనలతో కన్నీరు మహిషాసురుడి శరీరముపై ఒలుకుతున్నది. అసురుని శిరమును కుడిచేత పట్టుకుని లలాటమును చిన్నగా ముద్దాడింది చండిక. కానీ వీక్షకులకు ఆ దృశ్యం రక్తపానం చేస్తున్నట్టు గోచరించింది. మహిషాసురుడి శిరమును చేబూని… “ఇకపై నన్ను పూజించేవారందరూ మహిషాసురుడి శిరమును కూడా పూజించవలెనని” అని ఆదేశించింది. దేవతల జయజయ ధ్వానాలు మిన్నంటాయి. మహిషాసుర సంహారానంతరం మిగిలిన దానవులు భయభ్రాంతులై పాతాళానికి పారిపోయారు. అసుర సంహారంతో దేవ, యక్ష, గంధర్వ, కిన్నెర, కింపురుషాదులు కైలాస పర్వతాలపై అమితానందాన్ని ప్రకటిస్తున్నారు. చండిక యుద్ధభూమిని వీడి ఓ పవిత్ర స్థలంలో కొలువై ఉంది. దేవతలందరూ అక్కడికి వచ్చి ఆమె వైభవాన్ని మనసారా స్తుతించారు.

దుర్గాదేవి చేతిలో దారుణ వధకు గురైన మహిషాసురుడి మృతి పట్ల అత్యంత కలవరం చెందాడు రక్తబీజుడు. తన దేహం నుంచి నేలరాలిన ప్రతీ రక్తపుబొట్టు మరో రక్తబీజుడికి జననం ఇస్తుందని బ్రహ్మ నుంచి పొందిన వరం యొక్క అభయంతో దుర్గాదేవిపై ప్రతీకారం తీర్చుకో నిర్ణయించాడు రక్తబీజుడు. ఏ మానవాసురులు సైతం తమను వధించరాదని బ్రహ్మ నుంచి వరం పొందిన శుంభ, నిశుంభలను కలిశాడు రక్తబీజుడు. ఈ ముగ్గురూ భృగుమహర్షిని తమకు గురువుగా, సలహాదారుగా ఉండమని అభ్యర్థించారు. శుంభుడు పట్టాభిషిక్తుడయ్యాడు. నిశుంభుడు అత్యంత ముఖ్యుడయ్యాడు. ఈ వార్త పాతళలోకానికి వ్యాపించింది. భయంకరులైన చండ, ముండాసురులు రక్తబీజుడితో చేతులు కలిపారు. వీరితో పాటు ధూమ్రలోచనుడు సైతం తన సైన్యంతో రక్తబీజుడితో కలిశాడు. సంఘటితంగా అసురులందరూ ముల్లోకాలను కుదిపి ఇంద్ర, అగ్ని,వాయు,వరుణ, యమ, కుబేరాదులను, మునిపుంగవులను వేధించనారంభించారు. సహస్ర వర్షాల పాటు స్వర్గలోకాన్ని ఏలారు. ఇంద్రాది దేవతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

ఇటువంటి విపరీత పరిస్థితుల్లో ఏం చేయాలో తెలుసుకునేందుకు దేవగురువు బృహస్పతిని ఆశ్రయించాడు ఇంద్రుడు.

“దుర్గాదేవిని ఆశ్రయించి త్రిమూర్తుల సహకారం అర్థించడం శ్రేయస్కరం” అని సూచించాడు బృహస్పతి. మహిషాసుర వధ సమయంలో ఎటువంటి సంక్షోభాలు ఎదురైనా ఇంద్రాది దేవతలు తనను ఆశ్రయించిన తప్పక సహాయం చేయగలనని దుర్గాదేవి వాగ్దానం చేసినది. ఆ ప్రకారంగా తమను రక్షించమంటూ దేవతలు ప్రార్థనలు చేశారు. తదుపరి వారంతా నిరాటంకంగా “ఓం హ్రీం” వంటి దుర్గాదేవి బీజమంత్రాలను ఉచ్చరించారు. వారి భక్తికి మెచ్చి కాళికాదేవిగా ఆవిర్భవించి కవాసకీ దేవిగా విశ్వమన్ననలు పొందుతూ అంబికా దేవిగా ప్రత్యక్షమయ్యింది. దుర్గాదేవి కాళికతో పాటు అంబిక సింహారూఢినియై అసురద్వయం యొక్క చారిత్రాక నాటకాన్ని వీక్షించ సిద్ధమయ్యారు.

కవాసకి దేవి సైతం సింహారూఢినియై ఉన్నది. అటునుంచి వెళ్తున్న చండముండాసురులు ఆమె అనన్యసామాన్య సౌందర్యాన్ని వీక్షించి చూపు మరల్చులేకపోయారు. శుంభసుర చక్రవర్తి ఆస్థానంలో రాక్షసులు చండముండాసురులు. అంబిక అందానికి సమ్మోహితులైన వీరు ఈ సమాచారాన్ని శుంభడికి చేరవేశారు. అది విన్న శుంభుడు ఆమెను పొందవలెనని నిర్ణయించుకొన్నాడు. అంబిక వద్దకు దూతను పంపించాడు శు ంభాసురుడు. కానీ ఆమె వారి ప్రతిపాదనలను తిరస్కరించింది. అంబిక ఇష్టపూర్వకంగా రాని పక్షంలో బలగాలను ఉపయోగించి ఆమెను అపహరించ నిర్ణయించాడు. ధూమ్రలోచనుడు తన అరవై వేల అసురులతో ఆమెను అపహరించ పూనుకొన్నాడు. ధూమ్రలోచనుడిని, అతని సమస్త సైన్యాన్ని అంతమొందించింది అంబిక.

తదుపరి చండముండులు నియుక్తులయ్యారు. కానీ అంబిక వారిని సైతం హతమార్చింది. తాజా సమాచారం ఇవ్వడానికి వారు అసుర మహారాజు శుంభుడి వద్దకు ఒక తెలివైన దూతను సందేశకుడిగా నియమించుకొని అంబికకు సంబంధించిన సమాచారాన్ని పొందవలెనని వారు సూచించారు. సౌందర్యంతో నిశుంభ మహారాజునకు సరితూగగలదు ఆ అంబిక అని కూడా సూచించాడు. సందేశకుడు తన నైపుణాలన్నింటినీ ప్రయోగించి విలువైన కానుకలు ఎరవేసి ఆమె మనస్సును చలింపజేయలనుకొన్నాడు. తమ మహారాజు అజేయుడు, అమరుడు అయ్యాడన్న ముఖ్య వాస్తవాన్ని ప్రకటించాడు. కవాసకి దేవి సమ్మోహితురాలైనట్టు నటించి పరిణయ ప్రతిపాదన అత్యద్భుతంగా ఉందని కొనియాడింది. యుద్ధంలో తనపై గెలిచిన వీరుడినే వివాహమాడగలనని బాల్యంలో తన స్నేహితురాండ్రతో చేసిన పందెం గురించి వివరించింది. అసురుడిని ఎదుర్కొనడానికి కాళికారూపం దాల్చింది దుర్గాదేవి. ఆమె అమిత శక్తిశాలిని. దయాస్వరూపిణి. జగద్రక్షకురాలు. అతినీలవర్ణంలో చతుర్బాహువులతో ఖడ్గ, నీలిపద్మ, త్రిశూల, కపాల ధారిణియై దర్శనమిస్తోంది. శక్తివంతమైన శరీరం, ఎరుపెక్కిన కళ్ళు, చెదిరిన కురులు, నోటి బయటకి పొడచుకొస్తున్న కోరలు, మెడలో 108 మానవ శిరమాలిక, కటిభాగం చుట్టూ మానవ హస్తాలు ధరించి ఉగ్రరూపంలో భయంకరంగా మహాటాట్టహాసంగా ఉన్నది. సర్పములు, నక్కలు ఆమెకు కూడా ఉన్నాయి. శుంభుడు తన అనుజుడు నిశుంభుడిని సంప్రదించాడు. మన వీర లక్షణం తెలియక మాట్లాడిన అంబికతో సమాలోచన జరపడానికి ధూమ్రలోచనుడిని పంపించమని సూచించాడు నిశుంభుడు.

ధూమ్రలోచనాసురుడు ఈ సందేశాన్ని మోసుకెళ్ళి చెప్పగా... "అనవసరంగా కాలం వృధా చేయకుండా, బేరసారాలు ఆడకుండా మీ మహారాజుని వచ్చి ధైర్యసాహసాలను ప్రదర్శించమనుము" అని స్పందించింది కాళికాదేవి. అసురుడు కోపోద్రిక్తుడయ్యాడు. అంబికావతారంలో కాళిక శరవర్షం కురిపించింది. ఆమెను చేర్చ ముందుకు అడుగిడిన ధూమ్రలోచనుడిని కవాసకి దేవి రూపం దాల్చి అగ్నితుల్యమైన కంటిచూపులతో భస్మం చేసింది. సమస్త సైన్యం ఛిన్నాభిన్నమైంది. మరో సమూహం అసురులను సమరానికి ఆహ్వానిస్తున్నట్టు శంఖనాదం చేసింది కవాసకి దేవి. నిశుంభాసురుడు స్వయంగా బరిలోకి దిగ నిర్ణయించుకొనగా శుంభాసురుడు అతన్ని నియంత్రించాడు. చండముండాసురులను వారి భారీసైన్యంతో రంగంలోకి దిగమని ఆజ్ఞాపించాడు. తన ఆగ్రహం నుంచి అరుణవర్ణ ముఖంలో రగులుతూ, వ్యాఘ్ర చర్మధారిణియై, మానవ కపాలమాల ధారిణియై, లంబోదరంతో, అసమాన దంత వరుసతో, ఆయుధాలు ధరించిన 18 చేతులతో, వికట భయంకర రూపిణియైన చండికా దేవిని సృష్టించింది.

ఆమెకు అడ్డు వచ్చిన ప్రతి రాక్షసుడుని తెగ నరుకుతూ ఉన్నది. ఈ నిరంకుశ వినాశనాన్ని నిరోధించుటకు పరమశివుడే స్వయంగా పూనుకొని ఆమె చరణాల క్రింద పడ్డాడు. తన భర్త తన పాదాల క్రింద ఉన్నది గమనించిన కాళిక తక్షణమే ఆగిపోయింది. మహాదేవుడిని తన పాదాల క్రింద చూచి నిర్ఘాంతపోయింది. ఈ నివ్వెరపాటులో తన నాలుకను బయటికి పొడిచింది. తన పదునైన నఖలతో, దంతాలతో, గజాశ్వాలతో సహా అసురులను పొడిచి చంపుతున్నది కాళి.

సమస్త సమర భూమి రక్తపుటేరులుగా, మృతకళేబరాలు గుట్టలుగా ప్రస్ఫుటించింది. చండముండులతో రణం మహా ప్రళయాంతకంగా సాగింది. కాళికాదేవి వారి కంఠాలను పట్టుకొని అంబిక వద్దకు తీసుకెళ్ళి వారి శిరములను ఖండించి రక్తపానం చేస్తుండగా దేవతలు జయభేరులు మ్రోగించారు. ప్రాణభయంతో మిగిలిన రాక్షసులు అసుర చక్రవర్తి కడకు పరిగెత్తుకురాగా అతను వారిని పిరికిపందలని, అధమ ప్రాణకాముకులని దుయ్యబట్టి పాతాళానికి వెళ్ళమని నిందించాడు.

మహాసుర చక్రవర్తి అనుజ్ఞ కొరకు నిరీక్షిస్తున్నాడు రక్తబీజాసురుడు. త్రిశక్తి స్వరూపిణులు అంబిక, కాళిక, చండాలికలు. అసురుని రాకను గమనించి ఎటువంటి ఉపోద్ఘాతాలు వచించక నేరుగా యుద్ధం నెరపమని కోరారు. రక్తబీజుడి ఒంట్లో నుంచి పడ్డ ప్రతీరక్తపు బొట్టు నుంచి మరో రక్తబీజుడు ఉద్భవిస్తాడని మహాశక్తికి తెలుసు. అసంఖ్యాక రక్తబీజుల ఉద్భవం కోసం శరవృష్టిని ఆహ్వానిస్తున్నాడు రక్తబీజుడు. ఈ విషమ పరిస్థితిలో సమస్త అసురల సంహారానికి బ్రాహ్మణి, వైష్ణవి, రుద్రాణి, ఇంద్రాణి, వరాహి, నరసింహి, కుమారి, నారాయణి, శివాని మొదలైన శక్తులను సృష్టించింది. తన నాలుకను బయటకి పొడుగ్గా చాపి రక్తబీజుడి శరీరంలోని రక్తం ఒక్క బొట్టు సైతం నేల రాలకుండా జుర్రమని కాళికకు సూచించింది అంబిక. ఈ విధంగా రక్తబీజాసుర సంహారం జరిగింది. మహాశక్తి యొక్క మరణ మృదంగ ధ్వానం శుంభనిశుంభులను మృత్యుభూమికి ఆహ్వానిస్తున్నట్టు వారి సౌధం వరకు వినిపిస్తున్నది.

నిశుంభాసురుడు తన మరణం అనివార్యమని తలచి యుద్ధరంగాన ప్రత్యక్షమయ్యాడు. ఇంద్రాది దేవతలను సైతం ఒంటిచేత్తో ముప్పతిప్పలు పెట్టి నాలుగు చెరువుల నీళ్ళు తాగించగల యుద్ధ నిపుణులైన చండముండులు, ధూమ్రలోచనుడు, రక్తబీజుడు అను అసురవీరులను తృణప్రాయంగా తుదముట్టించడం సామాన్యమైన విషయం కాదని నిశుంభుడికి స్పష్టంగా విదితమే. నిశుంభాసురుడి ఊచకోతను తిలకించ ఇంద్రాది దేవతలు కుతూహలంగా వేచి ఉన్నారు.

కనీస ప్రాథమిక యుద్ధ అవసరాలను సైతం ఏర్పరుచుకోక రథారోహియై తలపడ వచ్చాడు నిశుంభాసురుడు. చండాలికపై ఎడతెరిపి లేకుండా శరములు సంధించగా ఆమె వాటిని చిటికెన వ్రేలితో నిర్వీర్యం చేస్తోంది. విజయ ఢంకా మ్రోగిస్తామనే ఆశ అసురుల్లో నీరుగారింది. అయినా లోలోన ఉన్న కొద్దిపాటి ఆశతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. చండాలిక సింహం ఒక్కసారిగా దానవ వర్గం పైకి మెరుపులా లంఘించి అసంఖ్యాక అసురులను ఊచకోత కోసి రక్తపుటేరులు ప్రవహింపజేస్తోంది. ఆగ్రహించిన నిశుంభుడు తన గదను సింహశిరముపై బలంగా రువ్వాడు. అది తీవ్రంగా గాయపడింది. అదే గదతో కాళికా దేవిపై విజృంభించ ప్రయత్నించాడు.

నిశుంభుడి అపర దుశ్చర్యలను గమనించిన చండాలిక తన త్రిశూలంతో ఆ దానవుని తలను ముక్కలుముక్కలుగా ఖండించింది. శిరరహిత శరీరం గదను చేత ధరించి బీభత్సంగా ఊగుతుండడం చూపరులలో భీతి పుట్టించింది. మహాచండాలిక అసురుడి కరములను సైతం నరకడంతో దఢేలుమని కుప్పకూలాడు. నిశుంభుడి మరణంతో శుంభుడు మానసికంగా మరణించాడు. తన ప్రాణాలను కాపాడుకొనుటకు పాతాళానికి పలాయనం చిత్తగించ నిర్ణయించుకున్నాడు. మహాశక్తి చేతిలో మరణం సైతం వరమేనన్న భావన కలిగి ఉన్నాడు నిశుంభుడు.

మరణ భీతితో, పూర్వపాపకర్మలతో నిండిన అతని మనస్సును అర్థం చేసుకొని ఆ దశలో మన్నించి ఉండేదానను అని చిరుదరహాసంతో చెప్పింది. తనపై ఉన్న ఆకర్షణ మూలాన తనతో యుద్ధమొనర్చుకున్ననూ వీరిని సంహరించ ఒకేఒక్క లక్ష్యంతో అవతరించిన చండికపై విజృంభించవచ్చును. ఈ రకంగా ఆమె చెప్పడంలో అసురుని మనోయవనికపై అరిషడ్వర్గాలు ప్రత్యక్షమై వికృత, వికట, కపట నాట్యంసలుపుతున్నాయి. నిశుంభుడు తన బలమైన, దృఢమైన గదతో చండికపై లంఘించ యత్నించాడు. శుంభుని శిరమును రెండు ఖండాలు చేసి అతని పతనం కళ్ళారా చూసింది. ముల్లోకాలు ఆనందంతో చిందులేసి ఉపశమనాన్ని, విముక్తిని అనుభూతి చెందాయి. కాళికాదేవి మరియు మాంత్రిక సమూహము అసుర సోదర ద్వయమైన శుంభనిశుంభులను అంతమొందించారు. శుంభుడితో జరిగిన తుది యుద్ధంలో కాళి మరియు మాంత్రిక అవతారాలను ధరించి ఒంటరిగా పోరాడింది. మహాశక్తి సింహాన్ని గాయపరిచి నిశుంభుడు, సోదరుడి మరణాన్ని దిగమింగలేక ప్రతీకార జ్వాలతో రగిలిపోయి శక్తితో తలపడి శుంభుడు నేలకొరిగారు. దేవతలు పుష్పవర్షం కురిపిస్తూ, మహాశక్తిని స్తుతిస్తూ, విజయ దుందుబి

మ్రోగిస్తూ, జయజయధ్యానాలు, జయజయ నినాదాలు చేసారు. ప్రేమ, ద్వేషం, వాంఛ, కోపం, లోభం, మోహం, గర్వం, అసూయ, మదము, మత్సరము, అహంకారం, అహం అను 13 మానసిక మలినాల యుద్ధాన్ని అంతరిక్షం నుంచి వీక్షించారు. ఋషులు, సిద్దులు, గంధర్వులు, ఉరగులు, కిన్నెరులు, ఇంద్రాది దేవతలు. ఆనందోత్సాహాలతో ఉక్కిరిబిక్కిరై ఆ మహాదేవికి ఈ విధంగా కృతజ్ఞతాభివందనములు ప్రకటిస్తున్నారు... "ఓ మహాశక్తి స్వరూపిణీ! వివిధ అవతారాలలో నీవు ఒసగే అభయం ధర్మసంస్థాపన పట్ల నీ ఆసక్తిని ప్రతిబింబిస్తున్నది. రాక్షసుల పాపపు దుష్కృత్యాలను, వికారాలను చవిచూశాము. వికారం నుంచి నిజమైన శాంతికి ఒకేఒక్క మార్గం ఉన్నది. మునుపెన్నడూ అవగతం చేసుకోని విధంగా ఇప్పుడు అర్థం చేసుకుంటున్నాము. నీవు ప్రసాదించే విముక్తి మమ్ములను అసత్యం నుంచి సత్యం వైపునకు... అంధకారం నుంచి కాంతి వైపునకు... మరణం నుంచి అమరత్వానికి నడుపుతుంది.

"అసతోమాసద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ"

ఆద్యంతాలు, శబ్దస్పర్శాదులు లేని భగవంతుని కనుగొనడం ఎవరికైనా అసాధ్యమే. ఆయుధాలు కానీ, వాయువుకానీ, అగ్నికానీ, సర్వోన్నత కార్యాలు కానీ మనకు ముక్తిని ప్రసాదించవు. అమ్మ! నిన్ను కేవలం స్వచ్ఛమైన మనస్ఫూర్తి భక్తితోనే ప్రసన్నం చేసుకోగలం. మాలో ఉన్న అశుద్ధాలను నాశనం చేసుకోవడం కోసం, ఆధ్యాత్మిక సంపదను ఒసిగే లక్ష్మిమాతగా, విద్యలను ఒసగు సరస్వతి దేవిగా ఈనాటి విజయ మా భావితరాలకు ప్రాతినిథ్యం తెలిసెలా నీ ఈ దశ రూపాలలో నిన్ను శ్రద్ధ భక్తితో దసరా మహోత్సవాలుగా అశ్విని మాసంలో ప్రశాంతమైన పక్షంలో ప్రతిపాదం అనుక్రమంలో నవమి పూర్తయ్యేవరకు నిన్ను ఆరాధించే వరాన్ని ప్రసదించు తల్లీ.



F22 http://sivkishen.wikia.com/wiki/File:Nava_Durga.JPG

దుర్గాదేవి ప్రసన్న వదనంతో " ఓ దివ్య భక్తులారా! జ్ఞానా వైరాగ్యలతో పాటు మరీ ముఖ్యంగా కామ, క్రోద, మోహ, మద మత్సార్యాలు అను అరిషడ్వార్గాలను అదుపులో ఉంచుకోవడం కోసం

ధనదేనా సమత్యాగే సత్య ధర్మే ఇవ అపరా

అని గుర్తించి మీరు ఈ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునేటప్పుడు తప్పక కాళికాఅవతరాంలో ఉన్న మహిషాసురుని శిరస్సునికూడా పూజించండి. దినవల్ల మీ మనస్సులోని వికృతాలు నశనం అవుతాయి.

# 8. శివాని పర్వము

అందరూ ముక్తకంఠంతో ఆ జగజ్జనని లలితా పంచకంతో స్తుతిస్తూ ప్రార్థన చేశారు.

ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం!
బింబాధరంపృథులమౌక్తికశోభినాసమ్!!
ఆకర్ణదీర్ఘనయనం మనికుండలాఢ్యం!
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్!!
ప్రాతర్భజామి లలితాభుజకల్పవల్లీం!
రాత్నంగులీయ లసదంగులీ పల్లవాఢ్యామ్!!
మాణిక్య హేమవలయాంగద శోభమానాం!
పుండరేక్షు చాపకుసుమేషుసృణీర్ దధానామ్!!
ప్రాతర్నమామి లలితా చరణారవిందం!
భక్తేష్టదాననిరతం భావసింధుపోతమ్!!
పద్మాసనాది సురనాయకపూజనీయం!
పద్మాంకుశధ్వజసుదర్శన లాంఛనాఢ్యమ్!!
ప్రాతః స్తువే పరశివాం లలితాం భవానీం!
త్రయ్యంత వేద్యవిభవాం కరుణానవాద్యాం!!
విశ్వస్య సృష్టి విలయస్థితి హేతుభూతాం!
విశ్వేశ్వరీం నిగమవాఙ్మనసోతి దూరాం!!
ప్రాతర్వదామి లలితే తవ పుణ్యానామ!
కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి!!
శ్రీశాంభవీతిజగతాం జననీ పరేతి!
వాగ్దేవతేతి వచసా త్రిపురేశ్వరీతి!!
యః శ్లోక పంచకమిదం లలితాంబికాయాః!
సౌభాగ్యదం సులలితం పఠతి ప్రభాతే!!
తస్మై దదాతి లలితా ఘుటితి ప్రసన్నా!
విద్యాం శ్రియం విపులసౌఖ్యమనంతకీర్తిం!!

లలితా పంచకమ్ పరిసమాప్తంతో ఆకాశమంతా దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. ఆ సమయంలో తన తనయుని మహిషాసురుడి, భర్త రక్తబీజుడి దారుణ మరణ వార్త తెలియగానే శ్యామల హృదయవిదారకంగా తల్లడిల్లిపోయింది. అగ్నిప్రళయం వలె యుద్ధరంగానికి హుటాహుటిన వచ్చింది. శిరరహితంగా పడి ఉన్న మహిషాసురుడి మృతకళేబరం కళ్ళారా వీక్షించేసరికి ఆమె హృదయం ముక్కలయ్యింది. సముద్రంలో చెలరేగే బడబాగ్ని వలె దుఃఖం గుండెలోతుల్లో నుంచి ఉప్పొంగి భోరున విలపించసాగింది. తన భర్త రక్తబీజుని శరీర శకలాలు సైతం మిగిలి లేవు. అగ్నిపర్వతం నుంచి ఉప్పొంగుతున్న దావానలంలా ఆమెలో నుంచి ఆగ్రహం పెల్లుబుకుతుంది.

మహిషాసురుడి మృత శరీరాన్ని ఒడిలో పెట్టుకోని కన్నీటి పర్యంతమవుతోంది. గుండెలుబాదుకొంటూ రోదిస్తోంది. "ఇంద్రాది దేవతలు సైతం నీ ముందు నిలువ భయకంపతులౌతారు. నీ భయంతో ఒడలు వణుకుతూ నలుదిసలకూ పారిపోయారు. ఒక్క ఆడది నిన్ను ఎలా సంహరించగలగింది. నీవు అజేయుడవు. త్రికోలనూ జయించిన అపర యోధుడువు. నీవు ఇంద్రుడి, అతని దేవతాసమూహాన్ని అవమాన పరిచావనడం అర్థరహితం. నా పవిత్రతను ఇంద్రుడు మలినం చేయ ప్రయత్నించినపుడు ఎక్కడికి పోయారు ఈ దేవతలు. ఇంద్రుడికి నీ ముందు నిల్వ ఉన్న అర్హత ఏమిటి? నీ పాద అంగుష్టాంగులీయ నఖ సమానము కాదు ఆ స్త్రీలోలుడు, ఆ కామహింఛితుడు. పుత్రా! మహిషాసురా! నీవు నిజమైన నీతిమంతుడవు. స్త్రీ శీలానికి విలువనిచ్చావు. గౌరవించావు. స్త్రీ శీలశక్తి ఎంతటి బలీయమైందో వారికి అవగత పరుస్తాను. ఓ ఇంద్ర! ఒక్క ఆడది, ఒక అబల ఏం చేయగలదనే అహంకారంతో విర్రవీగావు కదూ! దుఃఖంతో గుండె బరువెక్కిన ఓ అబల ఆర్తనాదల నుంచి వచ్చిన శాప వాక్కు ఎంతటి శక్తివంతమైనదో నిరుపిస్తాను. మహిషాసురుడి మరణ పరిణామాలు తృణప్రాయంగా ఉండవు. ముల్లోకాలను కుదిపేస్తాయి. దేవతలకు ముచ్చెమటలు పట్టిస్తాయి. అవనిపై సమస్త చరాచర జీవరాశుల దైనందిన జీవితం స్తంభించిపోతుంది. పంచభూతాలు నిస్తేజితమవుతాయి. ప్రకృతి నిర్వీర్యమైపోతుంది. సృష్టిగమనం సమూలంగా నిలిచిపోతుంది. శాపం ఓ అబల ఆర్తనాదం నుంచి వస్తోంది. ఈ శాపం ఓ మగువ ఆక్రందన నుంచి వస్తోంది. ఈ నారింజ కన్నతల్లి గర్భశోకార్తి నుంచి వస్తోంది. ఈ శాపం ఓ భార్య ఉక్రోషం నుంచి వస్తోంది. ఈ శాపం ఓ సగటు స్త్రీ శీలమూల్యాంకనం నుంచి వస్తోంది. ఈ శాపం ఓ మానవతి ఆత్మాభిమాన భంగం నుంచి వస్తోంది. ఈ

శాపం ఓ శీలవతి దుఃఖపూరిత కన్నీటి నుంచి వస్తోంది.

రేపటి నుంచి సూర్యోదయం స్తంభించిపోవుగాక! ఇదే నా శాపం!" అంటూ కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో శపించింది శ్యామల.

మరుసటి రోజు సూర్యుడు ఉదయించలేదు. సృష్టి తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటుంది. సమస్తమూ అపసవ్యంగా అస్తవ్యస్తంగా నడుస్తోంది. దేవతలు మిక్కిలి విచారగ్రస్తులయ్యారు. సూర్యోదయ స్తంభనకు కారణం తెలుసుకోడానికి వారంతా దుర్గాదేవి దగ్గరకు వచ్చారు. తక్షణ కర్తవ్యమేమిటి? "అవును శ్యామల శాపం సముచితమే. ఓ మానవతిపై ఇంద్రుడి అఘాయిత్యాన్ని, అత్యాచార యత్నాన్ని మీరందరూ మన్నించారు. ఇంద్రుడి దుశ్చర్యకి మొదట అతనిని దయారహితంగా దండిచాలి. తదనంతరం మనమందరం శ్యామల వద్దకు వెళ్ళి సృష్టి గమనాన్ని పున: ప్రారంభించమని వేడుకొందాం" అని దుర్గాదేవి తన అభిమతాన్ని వివరించింది.

"ఇంద్రా! నీ కామం, ఉద్రేకం, వాంఛ, ద్వేషం, ఈర్ష్య ఎంత వినాశనానికి కారణమైందొ చూశావా! మునులు నిర్వహించే యజ్ఞయాగాలలో పూజార్హతను నీవు కోల్పోయావు. నీవు శిలవు అవుదువు గాక!" అని ఇంద్రుడిని శపించింది ఆగ్రహించిన దుర్గ.

ఈ శాపవచనాన్ని ఆలకించిన ఇంద్రాణి కనకదుర్గ పాదాల చెంత మోకరిల్లి పరిపరి విధముల ఈ విధంగా ప్రార్థించసాగింది. "ఓ అమృత కరుణామయి! ఓ అనంత దయా శాలిని! ఓ పవిత్ర మానవతి! నీ ఆవేదనను, ఆగ్రహాన్ని మేము అర్థం చేసుకోగలము. మహిషాసురుడు స్వర్గంపై విజృంభించి ఆక్రమించుకున్న నాడే నా పతి శాపగ్రస్తుడయ్యాడు దయచేసి కరుణించి నా పతిని శాపవిముక్తుణ్ణి చేయుము తల్లీ!"

"ఇంద్రాణి! ఇంద్రుడి దుష్క్రియకు, దుష్ప్రవర్తనకు ఈ దండన సరిపోదు. శ్యామల మన్నించిన నాడే ఇంద్రుడు తన పూర్వరూపాన్ని పొందగలడు. నీవు వెళ్ళి శ్యామలను వేడుకొనుము" అని సూచించింది ఆదిశక్తి.

శ్యామలను ఆశ్రయించింది ఇంద్రాణి. భోరున విలపిస్తూ... "శ్యామల! జరిగిన దుష్కృత్యాలకు మేము తీవ్రంగా పశ్చాత్తాపం చెందుతున్నాము. శిలగా మారమని, మునులు నిర్వహించే యజ్ఞయాగాదులలో పూజార్హత కోల్పోయేవని కనకదుర్గ ఇంద్రుడిని శపించింది. నా పతి దేవుడిని మన్నించ విచారించుము" అని వేడుకొంది.

" అవును. నీ భర్త సుఖసంతోషాలు, శ్రేయస్సు నీకు ముఖ్యం. నన్ను చూడు. కనక దుర్గ అనే ఒక ఆడదాని చేతిలో నేను నా పుత్రుడిన్ని కోల్పోయాను, నా భర్తను పోగొట్టుకొని సౌభాగ్యానికి దూరమయ్యాను. నా గర్భశోకాన్ని భర్తను పోగొట్టుకొని సౌభాగ్యానికి దూరమయ్యాను. నా గర్భశోకాన్ని ఎవరితో చెప్పుకోవాలి? నా భర్త వియోగాన్ని ఎలా భరించాలి? వారితో యుద్ధమొనరుస్తున్నపుడు ఆమె ఇసుమంత కరుణ జూపలేదే! నిజానికి నా భర్త దక్షప్రజాపతి పుత్రిక, కశ్యప మహాముని అర్ధాంగియైన దను పుత్రుడు. నేను బ్రహ్మకు పుత్రికను, అగ్నిదేవుడికి అనుజను బ్రహ్మపౌత్రుడైన నా పుత్రుడు మహిషాసురుడికి కనకదుర్గతో ఎటువంటి వైరము, వైషమ్యమూ లేదు. కానీ ఆమె దేవతల నియంతృత్వ వైఖరికే అండగా నిలిచింది. దేవతలందరూ తమ ఉనికిని, ప్రాణులను కాపాడుకొనుటకు నిస్సిగ్గుగా ఒక ( స్త్రీ శక్తిని) ఆడదానిని ఆశ్రయించారు. ఇది వారి పిరికితనాన్ని అసమర్థతను సూచిస్తోంది. నా పుత్రుడిని పాతాళానికి వెళ్ళి తలదాచుకొమ్మని ఆదేశించ అధికారం దుర్గాదేవికి ఎక్కడిది? మహాయోధుడైనా నా పుత్రుడు మహాశక్తియైన కనకదుర్గతో పోరాడాడు. బ్రహ్మదేవుడి ఏకైక జామాతయైన నా భర్త రక్తబీజుడు శుంభనిశుంభులతో కలిసి ఆమెను ఎదుర్కొన్నాడు. ఒక దశలో వీరిని ఎదురించ దుర్గాదేవి వశం కాలేదు. ఆ సమయాన తన లలాటం నుంచి భయంకర, భీకర కాళికను సృష్టించింది. మహాశక్తివంతులైన రాక్షసులను కాళిక చీల్చి చండాడింది. ఆమె విజృంభణ ధాటికి తట్టుకోలేక చిక్షుశ, వస్కల, దుర్ముఖ, రక్తబీజ, చండముండలు, శుంభనిశుంభులు, ధూమ్రలోచనుడు, అసువులు బాసారు. అంచిక, మాంత్రికలతో కలిసి కాళిక తన నాలుకను వెడల్పుగా చాచి నా భర్త రక్తాన్ని చివరి బొట్టుదాకా పానం చేసింది. అంబిక ఆయన దేహాన్ని ముక్కలుగా ఖండించింది. భూతప్రేత పిశాచాల కన్నా దారుణంగా ఆమె నా భర్త రుధిరాన్ని పానం చేసింది. ఈ చర్య ఎంతవరకు సముచితము?" అని దు:ఖం ప్రకటితమయ్యేలా ఇంద్రాణిని నిలదీసింది శ్యామల.

"దుర్గా దేవి! నా భర్తను, నా పుత్రుడిని నా నుంచి దూరం చేశావు కదూ! పతి ఎడబాటు ఎంత దుఃఖభూయిష్టమో నీకు తెలియాలి. పేగు తెంచుకు పుట్టిన సంతానం కళ్ళ ముందే కడతేరితే ఆ గర్భశోకం ఎంత వర్ణనాతీత బాధాకరంగా ఉంటుందో నీకు తెలియాలి. నీవు పార్వతిగా మానవ రూపందాల్చి పరమశివుడి ప్రేమకోసం పరితపించెదవు గాక! తారకాసురుడి మూలాన భర్తతో వైవాహిక శారీరక సౌఖ్యానికి దూరమై పుత్రవాంఛ అధికమై మనోవేదనను అనుభవించెదవుగాక! అనివార్య పరిస్థితుల్లో గర్భబాహ్యాన పుత్రుడికి జన్మనిచ్చెదవు గాక! అతి చిరుప్రాయంలో శిశువుల ముద్దులొలుకు ఆటలకు, పాటలకు, పలుకులకు, నవ్వులకు, నడకలకు, చిలిపి చేష్టల వలన తల్లి పొందే మధుర మధురానుభూతులను కోల్పోయెదవు గాక! ఇంతే కాదు. భర్త సహజ ప్రేమానురాగాలకు, ఆప్యాయతకు దూరమవుదువు గాక! నీ జ్యేష్ఠపుత్రుడు నీ స్వేదం నుంచి అంధుడిగా జనించి నీతో లైంగికైక్యాన్ని వాంఛిస్తుండగా శివుడు అతడి హృదయాన్ని నీవు యుద్ధరంగంలో వినియోగించిన త్రిశూలంతోనే చీల్చుగాక! నీ నుండి వెలువడిన మలినం నుంచి ద్వితీయ పుత్రుడు జనియించగా అతడిని సైతం పరమశివుడు నీవు యుద్ధంలో వినియోగించిన ఖడ్గంతో వధించు గాక! నీ ఆలోచనలు పుత్రికాజననానికి కారణమై ఆమె మీ ప్రేమానురాగాలకు, ఆప్యాయతానుబంధాలకు దూరమై అరణ్యాలలో జీవించు గాక! నా పుత్రుడిపై నీలో ఉన్న షట్రూప ద్వేషాన్ని నీ కనిష్ట పుత్రుడైన షణ్ముఖుడి అత్యంత మహోన్నతమైన, సురప్రపంచ ప్రసిద్ధి అయిన గణాధిపత్యర్హతను కోల్పోయి చింతాకృతున్ని చేయుగాక!" అని పట్టరాని ఆగ్రహంతో, ఉద్రేకంతో కనకదుర్గను శపించింది శ్యామల

అప్పుడే ఆదిశక్తి అక్కడికి చేరుకున్నది, ఆమెను శ్యామల మహావికటంగా వీక్షించి తన చిత్తాన్ని కోల్పోయి ఇలా అరిచింది... "కరుణరహిత కర్కోటక కర్కశ కఠిన కపటకటు పాషాణ హృదయురాలా! నీవు ధర్మపరిధిని మించిపోలేదని, కేవలం కర్తవ్యం నిర్వహణే గావించానని చెప్పే ధైర్యం

చేయబోకు. నువ్వంటే నాకు అమిత ద్వేషం, నిన్ను చూస్తుంటే నా రక్తం సలసల మరుగుతున్నది. నా మది గిర్రున తిరుగుతున్నది. నా ఒంట్లో ప్రతి కణమూ, కండరమూ, ఉద్రేకంతో, ఉక్రోషంతో రగిలిపోతున్నది. నా కన్నులు నిప్పులు చిమ్ముతున్నాయి. నా గళం గరళగాఢ వాక్కులను వచిస్తున్నది. నా హృదయగత వేగవంతమవుతున్నది. నువ్వింక ఒక్క క్షణమైనను నా ఎదుట నిలుస్తే నేనేమైపోతానో తెలియదు. ఏం చేస్తానో తెలియదు. నీవు మానవతారంలో నా శాప పరిణామాలను అనుభవించక తప్పదు నిష్క్రమించు. నా కళ్ళముంగిట నుంచి నిష్క్రమించు"



F23 http://sivkishen.wikia.com/wiki/File:Syamala_Became_Sivani_F17.jpg

శ్యామల శాపాలకు కలత చెందలేదు, కలవర పడలేదు. ఆప్యాయంగా ఆమె వంక చూస్తూ... "తల్లీ! ప్రేమమయి! నా వైపు దీర్ఘంగా చూడుము, నేనేవరినో తెలుస్తుంది" అంటూ శ్యామల నొసటి పై చేయి వేసింది దుర్గ. అత్యంత ప్రకాశవంతమైన కాంతి శ్యామల శరీరంలోకి ప్రసరించింది. ఆదిశక్తిని చూసి ఆమె ఒక్కసారిగా శిలలా స్తంభించిపోయింది. స్వయంగా తన గర్భం నుంచి జనించిన ఆమె తనయ మహిషి, ఇప్పటికి కూడా శ్యామల తన తండ్రి బ్రహ్మ వివరిస్తున్నట్టు భవిష్యత్తును లిఖిస్తున్నది. ఇప్పటి వరకూ చోటుచేసుకున్నదంతా ఆమె లలాట లిఖితానుసారమే జరిగింది. తన కూతురిని శపించినందుకు లజ్జావతియై హృదయవిదారకంగా విలపిస్తున్నది శ్యామల.

"మాత! కర్మను ఎవరూ తప్పించలేరు. కర్మ నుంచి ఎవరూ తప్పించుకోనూలేరు. ఇదియే విధి. ఈ అదృశ్య శక్తే సృష్టిని సమతుల్యంగా ఉంచుతోంది. ఎవరి విధిని వారే సృష్టించుకొంటారు. అదృష్టం దైవాధీనం. మనం ఒనర్చే క్రియలకు, కర్మలకు పరిణామాలుంటాయి. మనమందరమూ జీవితాలలో వేర్వేరు మార్గాలను ఎంచుకున్నాం కానీ ఏదోరకంగా ముడిపడి ఉన్నాం. నాలో మమేకమై లక్ష్మీసరస్వతులిరువురు కూడాను అనసూయ గర్భాన లీలావతిగా అవతరించారు. వైవాహిక జీవితం, మాయ అను అంశాలపై దత్తాత్రేయుడు, ఆయన భార్య లీలావతిల మధ్య జరిగిన సంవాదం తీవ్రరూపం దాల్చి వివాదమైంది. అమితంగా కోపోద్రిక్తుడైన దత్తాత్రేయుడు "శ్యామల గర్భాన మహిషిగా జన్మించెదవు గాక!" అని లీలావతిని శపించాడు. ఆ విధంగా నేను నీ గర్భాన ఉదయించాను. ఒక సోదరి తన తోడబుట్టిన సోదరుడి పరిణయ నీతిమాలిన ప్రతిపాదనను ఎలా అంగీకరించగలదు దురభిమాన ఇదియంతయూను నీవు లిఖించినట్టే జరిగింది. "నేను" అన్న అహంభావం ప్రతిఒక్కరిలోను ఉంటుందని, ఆ అహంభావం నుంచి ఉత్పన్నమయ్యే సకల నికృష్ట నీతిరహిత విచారధారను దుర్గాదేవి అను మనోమాలిన్యప్రక్షాళన కారిణి సమూలంగా తుడిచేసి విముక్తుల్ని చేస్తుందనే సర్వోన్నత సందేశాన్ని నీవు మానవకోటి ప్రపంచానికి ఇవ్వాలనుకున్నావు. నిరంతరం ఆమె ధ్యానంలో ఉన్నవారికి, ధర్మబద్ధంగా జీవించువారికి ఆమె సర్వవేళలా ప్రేమను పంచుతూ సర్వావస్థలయందూ ప్రసన్న రూపురాలై దర్శనమిస్తూ వారికి దివ్య సత్యాన్ని ప్రబోధిస్తుంది. మన ఉనికి యొక్క అసలు ఉద్దేశాన్ని విశదీకరించి మన విముక్తి మార్గాలు ఏర్పరుస్తుంది. ఈ అప్రతహత కామవాంఛలకు అంతం పలకాలంటే సమస్త అసామాన్య శక్తులు ఏకమై మహాశక్తి అవతారం రూపొందాలి. తల్లీ! నీ దివ్య తనయ తన సోదరుడు మహిషాసురుడి శిరస్సును తీసుకొని కనకాచలానికి నిష్క్రమించింది. అట్టి అకళంక దేవత నీ పట్ల ఆప్యాయత కలిగి ఉండదా? అంబిక, కాళిక, చండాలిక రూపంలో దుర్గాదేవిని పూజిస్తున్న వారందరూ రక్తబీజుడిలో రక్తరూపిణిగా ఉన్న సతిని కూడా పూజిస్తున్నట్లే, చిన్నాభిన్నమై ఉన్న, వికారాత్మకమై ఉన్న, అకేంద్రీకృతమై ఉన్న సంక్షోభిత మానసిక స్థితికి ప్రతిరూపం రక్తబీజుడు. కేంద్రీకృతమై ఉండే దివ్య శక్తులు ఎడతెరిపిలేని చిత్తతరంగాల అలజడిని, ఘోషను తగ్గించి నిశ్చల, ప్రశాంత చిత్తులను చేస్తాయి. ఒక దశలో రక్తబీజుడిలోని రుధిరబిందువులు తీవ్ర కామవాంఛకు ప్రతీకగా నిలిచాయి. సారవంతమైన

నేలపై పడిన విత్తనం మొలకెత్తి ఏ విధంగా వృక్షంలా రూపు దాలుస్తుందో అదే విధంగా కోరిక మనస్సును చొచ్చి మహావృక్షంలా రూపు దాల్చి అసంఖ్యాక విత్తులను పుట్టి స్తుంది. ప్రతీ ఒక్క విత్తనం మరెన్నో విత్తనాల ఉత్పత్తికి కారణమై మనస్సును చిందరవందర చేసి నిత్య అసంతృప్తి కలుగజేస్తాయి. మొగ్గ దశలోనే అటువంటి తీవ్ర కోరికలను జయించాలి. నీ మనస్సునుసరిదిద్దుకుంటే జీవితంలో ప్రతీది సవ్యంగా జరుగుతుంది. నీ ఆలోచనలకు దివ్యరూపం ఇవ్వడం ద్వారా నీ జీవితాన్ని దివ్యంగా మార్చుకొనవచ్చు. వర్తమానంలో ఆనందంగా జీవించడం నేర్చుకుంటావు, సరికొత్త జీవితాన్ని నిర్మించుకోవచ్చు. దానికి నీవు ఏం చేయాలో, ఎలా చేయాలో నిర్ణయించుకోవాలి. నీలో అనంతమైన శక్తి ఉంది. ఆ అప్రతిహతమైన శక్తిని నీవు తగిన వాడిగా అన్నది నిర్ణయించుకోవాలి. అంతమంగా ఎవరికైనా కావల్సింది ప్రేమ, అప్యాయత, ఆనంద, శాంత చిత్తం" అని శ్యామలకు ఉద్బోధించింది ఆదిశక్తి.

తన పొరపాటును గ్రహించిన శ్యామల ఆదిశక్తి చరణాలపై పడి భోరున విలపంచసాగింది " పరమోత్కృష్టమైన సత్యాన్ని తెలుసుకున్న నేను నిజంగా అదృష్టవంతురాలిని. విధిలిఖితమైనది పూర్తయ్యింది. కావున ఇంద్రుడిని శాపవిమోచనున్ని చేస్తున్నాను. సూర్యోదయానికల్లా పూర్వరూపం పొందగలడని ఆశీర్వదిస్తున్నాను. పవిత్ర, ధర్మబద్ద జీవితం గడపమని హితం బోధిస్తున్నాను. నేను నా శేష జీవితాన్ని కనాకాచలంలో నీ దివ్యామృత సన్నిధిలో గడుపుతాను" అని మనోకలత నుండి తేరుకొని ప్రశాంతచిత్తు రాలై వచించింది శ్యామల. ఆదిశక్తి ఆమెను మనసారా హృదయానికి హత్తుకొని "సేవిత శివాని"గా నామకరణం చేసింది. తనతో కనకాచలానికి విచ్చేసి నందీశ్వరుడి అనుయాయిగా ఉండమని సూచించింది ఆదిశక్తి.

కనకాచలానికి తిరిగి వచ్చిన ఆదిశక్తిని ఆమె అసలు రూపంలో దర్శించిన సందీశ్వరుడు మిక్కిలి ఆనందించాడు. సతి, భవాని, అంబిక, చాముండ, లలిత, కుండలిని, గౌరి, రాగేశ్వరి, స్కందమాత, కూష్మాండ, శైలపుత్ర, కాళరాత్రి, బ్రహ్మచారిణి, కాత్యాయణి, చండిక అను ఆదిశక్తి అవతారాలను తిలకించింది సేవిత శివాని. అన్ని రూపాలలోనూ ఆదిశక్తిలో దుష్ట శిక్షణాత్మక, శిష్ట రక్షణాత్మక శక్తులు కలగలసి ఉన్నాయి. సమస్త సృష్టితో సహ అస్థిత్వం కలిగి ఉండి అస్థిత్వంలో ఉన్న సమస్త శక్తులకు ప్రతిరూపిణిగా భాసిల్లుతోంది ఆదిశక్తి. మహాశక్తి ఇప్పుడు మహిషిరూపం దాల్చి ఆదిశక్తిని స్తుతించింది. సతిగా తన అవతారంలో నిగూఢమై ఉన్న మర్మం ఆమెకు ఇప్పుడు బోధపడుతోంది. తన వినయ పూర్వక భక్తితో పరమశివుడిని ప్రసన్నం చేసుకొని ఆ మహాదేవుడిని పరిణమయాడటం సతి జన్మలోని ముఖ్యోద్దేశం. ఈ మానవతారంలో మహేశ్వరుడి హృదయాన్ని గెలచుకోడానికి సతి సకల సంపదలతో విరాజిల్లుతున్న తన తండ్రి యొక్క మహాసౌధాన్ని వీడి, ఐహిక సుఖభోగాలను త్యాగం చేసి అడవులకేగింది. ఆ అడవులలో ఆమె తన జీవితాన్ని పరమశివుడి ఆరాధనకు, సేవకు అంకితం చేసింది. రోజుకు ఒక్క బిల్వాన్ని మాత్రమే ఆహారంగా స్వీకరించి పరమశివుడి సేవలో నిశ్చలంగా నిమగ్నమయింది. మున్ముందు ఆ ఒక్క బిల్వాన్ని సైతం పరిత్యజించింది. సేవాసక్తురాలై తరించింది. పరమశివుడిని ఒంటరి జీవితం నుంచి బయటకు తీసుకువచ్చి ప్రపంచంలోని సృష్టి చర్యలలో భాగస్థున్ని చేయడం సతి జన్మ యొక్క లక్ష్యం. సతి తన శరీర భాగాల్లో నుంచి 52 శక్తి కేంద్రాలను వరంగా ఇచ్చింది, ఆ శక్తి కేంద్రాలు ధరణిపై వేర్వేరు చోట్ల పడి ఆ ప్రదేశాలను దర్శనీయ క్షేత్రలుగా మలిచాయి.

ఆదిశక్తి భక్తి పూర్వకంగా కొలుస్తున్నాడు నందీశ్వరుడు. "స్వర్ణకాంత్యోజ్జ్వలంగా మంచు పర్వతాలకు ఎగుదెంచి గర్వాంధమదాంధ పూరితులైన శుంభనిశుంభులను హతమార్చావు. ధూమ్రాలోచనుడిని, చండముండులను తుద ముట్టించి చాముండిగా ఖ్యాంతిగాంచావు. మహావిధ్వసకుడైన రక్త బీజుడిని సైతం మట్టికరిపించావు. నీవు జయంతివి, మంగళవి, కాళివి, భద్రకాళివి, శివానివి, స్వాహాదేవివి, స్వాధాదేవివి. ఈ సృష్టినిర్మాణ విధాత్రివి. నీ చరణాల వద్ద నన్ను నేను సమర్పించుకుటున్నాను. నా అభివాదములు స్వీకరించుము. కారణం లేకుండా ఈ ప్రపంచంలో ఏమైనా జరుగుతుందా? నీ అవతారాలు భౌతిక, ఆధ్యాత్మిక పరిమోత్కృష్ట సత్యాలు విముక్తిని అభిలషిస్తున్న వారు తమ జీవితాలలో ఈ సత్యాలను గ్రహించాల్సిన అవసరం ఉన్నది. మహిమాన్వితమైన దుర్గవు నీవు! విముక్తిని ప్రసాదించడం కోసం ఆధ్యాత్మిక బ్రహ్మజ్ఞానంగా మారావు. ఇది శాశ్వతమైంది! ఇది అమర జ్ఞానం. నీవు జీవిత రథ సారథివి. క్షమశక్షణవి, లక్ష్యానివి, గౌరవానివి, సమగ్రతావు, బాధ్యతవు, జవాబుదారిని, స్వేచ్ఛవి, సృజనవు, అధ్యయనానివి, సమగ్రతవు, సంకల్పానివి, గెలుపువు, ధైర్యానివి, నిర్ణయానివి, మన్నికవు, ఆసక్తివి, చొరవవు, సమైక్యతవు, న్యాయానివి, జ్ఞానానివి, వ్యూహానివి, నిస్వార్థతవు, విధేయతవు. ఒకరి జీవితాన్ని సత్యం, ధర్మం, న్యాయం మార్గాన నడిపించగల నిర్దేశకురాలివి. అర్థవంతమైన, నిస్వార్థ బంధాలకు పునాది వేసే నేర్పరివి. యుద్ధాలు మన మనస్సులోనే జరుగుతాయని విశదపరిచే బోధకురాలివి. ప్రతికూల భావాలే అంతఃకరణ విరోధులు ప్రతి ఆరోగ్యవంత శరీరంలో జరిగే పోరాటం ఇది. కోట్ల కొలది సూక్ష్మక్రిములనే శత్రువులు శ్వాస ద్వారా, ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించి ఉగ్రరూపం దాల్చి అవయన కార్యదక్షతను నిర్వీర్యం చేసి సమతుల్యతను విధ్వంస పరిచే అధోప్రయత్నం చేసే క్రమంలో నీవు రోగనిరోధక శక్తిగా కొలువుదీరి వాటిని అంతమొందిస్తున్నావు. తల్లీ! నీవే ప్రకృతివి. ఆరోగ్యకర అలవాట్లు, వైజ్ఞానిక ఆలోచనలు జీవిత కదన రంగంలో సత్వర పరిష్కారాలను చూపుతాయి. సుగుణాలనే దృఢమైన పునాదిపై జీవితమనే భవంతి ప్రకాశవంతంగా వెలుగొందుతుంది. అందరినీ రక్షించు. అందరికీ అన్ని రకాల సంపదలను ప్రసాదించి దీవించు తల్లీ!" అని ఆదిశక్తిని స్తుతించాడు నందీశ్వరుడు.

నందీశ్వరుడి ప్రతి ఒక్క మాటను అత్యంత శ్రద్ధగా ఆలకించింది అక్కడే ఉపస్థితమై ఉన్న సేవిత శివాని. నందీశ్వరుడు ఆమెను అమితంగా గౌరవిస్తూ... "తల్లీ! బ్రహ్మపుత్రి! ఇది నీ స్థానం. పరమశివుడు గోశాలను నిర్మించ సంకల్పించాడు. అద్భుత ప్రకృతి శోభతో అనన్యసామాన్యంగా శోభిల్లుతున్న ఈ కనకాచల ఆలయానికి నీవు ముఖ్యురాలివై. దీని పవిత్రతను ఎల్లవేళలా సంరక్షించాలని ఆదిశక్తి అభిమతం. నేను నీ కోసం బహుకాలం నుంచి నరీక్షిస్తున్నాను' అని అన్నాడు.

నందీశ్వరుని అతి దగ్గర నుంచి వీక్షించింది సేవిత శివాని. నందీశ్వరుడు తన శరీరాన్ని లఘిమిస్తూ గరిమిస్తూ (సూక్ష్మలంబ రూపాలు) విషయాన్ని వ్యక్తపరచగలడు. తన శృంగముల కదలికలతో సైతం విషయాన్ని వ్యక్తపరచగలడు. పెద్ద ధ్వనులు చేస్తూ దూరంగా ఉన్న వారితో సైతం సంభాషించగలడు అతను కంటి చూపు మహాచురుకైనది. ఎంత దూరంగా ఉన్న వారినైనా సునాయాసంగా వీక్షంచగలవాడు. అత్యద్భుత వినికిడి, ఘ్రాణ శక్తులు కలవాడు. శ్రవణ, ఘ్రాణ గ్రాహకాలు చెవులు, ముక్కులోనే కాకుండా శృంగాల్లో కూడా ఉన్నాయి. ఎల్లప్పుడూ జాగరూకుడై ఉ ంటాడు. స్వచ్ఛతె, నీతి, నీజాయితీ, పవిత్రతే, స్వయనిగ్రహాశక్తి కలగలసిన ఆర్జవం, శక్తి, అహింస మరియు బ్రహ్మచర్య వంటి చతర్యోగాలను కలబోసుకొని ఉన్నాడు నంది. ప్రేమ, సత్యం, ధర్మం, న్యాయం, ఔదార్యం, క్షమాగుణం, ప్రశాంత చిత్తం, మృదుత్వం, శాంతి కాముకత్వం వంటి సానుకూల భావాలతో మూర్తీభవించినాడు నందీశ్వరుడు.

సేవిత శివానిని తనతో కనకాచల ఆలయానికి దోడ్కొని అందరికీ పరిచయం చేస్తున్నాడు నందీశ్వరుడు.

# 9. దివ్యాత్ముల పర్వము

కనకాచల ఆలయంలో చోటుచేసుకున్న అద్భుతాలను అవగతం చేసుకునే దివ్యావకాశం హిమవంత సామ్రాట్టుకి లభించింది. భక్తులకు ఏం కావాలో భగవంతుడికి తెలుసు. ఆర్ద్రత నిండిన బిడ్డ పిలుపునకు తల్లి తళుక్కున వచ్చినట్టు భక్తిశ్రద్ధలతో కూడిన భక్తుడి ఆరాధనకు భగవంతుడు రాక మానుతాడా? సూర్యుడు లేనిదే కాంతి లేదు. అగ్ని లేనిదే వేడి లేదు. భగవంతుడు లేనిదే భక్తుడు లేడు, జీవుడూ లేడు. భక్తుడికి కావల్సింది సమస్తం భగవంతుడికి అవగతమే. కావున కామరహితుడై పరమశివుని, ఆదిశక్తిని స్వచ్ఛమైన మనసుతో పూజించ నిర్ణయించుకున్నాడు హిమవంతుడు.

సమస్త సంపదలకు ఆలవాలమై మహోజ్జ్వలితంగా ప్రకాశిస్తున్న మంచు పర్వత శ్రేణులను ఏలాడు హిమవంతుడు. జ్ఞానం, విజ్ఞానం, ఔదర్యం, ఓర్పు, నిగ్రహం, సత్యం వంటి సద్గుణసంపన్నభరితుడు. ఆ సామ్రాట్టు రాజ్యంలో అసంఖ్యాక జీవరాశులు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నాయి. వస్తు సంపద లేమి కారణంగా అసంతృప్తితో జీవనం సాగిస్తున్న వారికి కావల్సినవన్నీ సమకూర్చే ఉదాత్తుడు. ఆజానుబాహుడై, కండలు పెంచి సింహసదృశ్య శక్తితో నిత్య ప్రకాశమానంగా ఉన్నాడు. శత్రువును వేటాడుతున్న సింహంలా ఉన్నాడు. తన భార్య మైనావతి పట్ల అమితమైన ప్రేమగలవాడైనందున గృహము వద్ద మేషము వలె ఉంటాడు. హిమవంతుడు గొప్ప చక్రవర్తి, మర్యాదకు ఔదార్యుడు. పదిమంది క్షుద్బాధను తీర్చే అన్నదాత. అనంత కరుణామయుడు. పుడమితల్లి సమాన క్షమాగుణం కలవాడు. అందరి శ్రేయస్సును అభిలషించేవాడు. అందుకోసం నిత్యం ఆరాటపడుతుండేవాడు



F24 http://sivkishen.wikia.com/wiki/File:KIng_himavan_and_Mainavati_F_18.jpg

అచిర కాలంలోనే హిమవంతమహారాజు తాను ఒసగిన దానధర్మాలతో, యజ్ఞయాగాదుల నిర్వహణతో, ఆశ్రిత జన రక్షణతో చిరకాల ఖ్యాతిని, కీర్తిని సంపాదించుకున్నాడు. ధర్మబద్ధమైన తన పాలన నలుదిశలకూ వ్యాపించింది. మహాశక్తి భక్తుడైన హిమవంతుని రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, సిరసంపదలతో, పాడిపశువులతో, వర్గవైషమ్యాలు లేక మూడు పువ్వులు-ఆరుకాయలు అన్నట్లుగా, నిత్యకళ్యాణం-పచ్చతోరణం అన్నట్లుగా సుభిక్షంగా వర్ధిల్లుతున్నారు.

హిమవంతుని భార్య మైనావతి మంచి స్వరూపి. అపురూప సౌందర్యవతి, ఉత్తమురాలు. నిత్యమూ ఆమె ముఖంలో లక్ష్మీకళ ఉట్టిపడుతుంటుంది. భర్తకు తగిన భార్య. విజ్ఞానం, విధేయతలు కలిగిన వివేకవంతురాలు అన్నపూర్ణ. ఆశ్రిత జనబాంధవి. నిత్యాగ్ని హోమ క్రియాశీలిని. ఒక్క మాటలో చెప్పాలంటే సకల సద్గుణరాశి. హిమవంత మహారాజునకు మైనావతి అంటే ప్రత్యేకమైన అభిమానం.

పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనవతి దంపతులను సంతానలేమి అమితంగా బాధించేది. సంతానం కోసం వారు చేయని పూజాలేదు. చేయని నోమూలేదు. ఈ విషయంలో మైనావతి మానసికంగా మరీ కృంగిపోయేది. ఆమెను ప్రతిసారీ ఏదోరకంగా ఓదార్చే ప్రయత్నం చేసేవాడు హిమవంతుడు. ఈ వస్తు ప్రపంచంలో కర్మలను నిర్వహించుటకు జీవానికి దేహం అవసరం. మంచితనం, పట్టుదల, జ్ఞానం అనే త్రిగుణాలు ప్రకృతిని నిర్దేశిస్తాయి. ఈ త్రిగుణాలు వివిధ స్థాయిలలో ఉంటాయి. ఈ వస్తు ప్రపంచంలో **84** లక్షల వైవిధ్యభరిత జీవరాశులున్నాయి. ప్రతీ జీవరాశి తనకున్న ప్రత్యేక కర్మను నిర్వహిస్తుంటుంది.మనం జీవిస్తున్న ప్రస్తుత జీవితం మొదటిది కాదు. జననమరణాలనే చక్రంలో బందీలమై ఉన్నాం మనం. మనం జీవితకాలంలో నిర్వహించిన సత్కర్మ, దుష్కర్మల మూల్యాంకనం మరణ దశలో జరుగుతుంది. అట్టి కర్మల మధ్య సమతుల్యతను బట్టి మరుజన్మలో ధరించాల్సిన దేహం నిర్ణయమవుతుంది. ఇట్టి వ్యవస్థ దోషరహితంగా నిరంతరం నడుస్తుంది. వాస్తవంగా ఈ వస్తు ప్రపంచం మన నిజమైన ప్రపంచం కాదు. మనలో ఉన్న ఆత్మ భగవంతుడు నివసించే మరియు దేవగణాలు నివసించే ఆధ్యాత్మిక ప్రపంచంలో సంచరిస్తుంది. వస్తు గుణాలు లేదా కర్మల వంటివి ఆధ్యాత్మిక ప్రపంచంలో కానరావు" అని కృంగిపోయే ప్రతిసారీ మైనావతిని ఓదార్చేవాడు హిమవంతుడు.

"మైనవతి! సముద్రపు అలల తాకిడికి సైకత రేణువులు ఏ విధంగా చెల్లాచెదురైపోతాయో అదే విధంగా కాలం సమీపించినపుడు దేహంలోని జీవాలు కనుమరుగైపోతాయి. ఈ వస్తు ప్రపంచంలో ఉన్న ప్రతీది మార్పునకు లోను కావల్సిందే. ఒక తాత్కాలిక కూర్పు ద్వారా తండ్రి తనయునికి జన్మిస్తాడు లేదా జీవం శిశువుగా రూపొంది ఒక వ్యక్తిని తండ్రిని చేస్తుంది. తండ్రీతనయులు ఇరువురూ స్వతంత్ర అస్తిత్వం ఉన్నవారు కారు. ఆత్మ శరీరంలోకి ప్రవేశించి బాల్య, యవ్వన, కౌమార, వృద్ధాప్య దశలను దాటిన విధంగానే మరణానంతరం మరో దేహంలోకి ప్రవేశిస్తుంది. ఇట్టి మర్మం ఎరిగిన వారు జ్ఞానులవుతారు. వారు ఎటువంటి సంకట స్థితిలోనూ కృంగి కృశించక సుఖదుఃఖాలను ఒక రీతినే చూస్తారు. మనం దేహజీవులం కాదు ఆత్మజీవులం. దేహాలలో బంధింపబడి ఉన్నాం. ఈ సూక్ష్మమైన వాస్తవాన్ని మనం గ్రహించగలిగితే ఆధ్యాత్మిక పురోగతి సాధించవచ్చును. ప్రాపంచిక జీవితంలోని కష్టాలను, కన్నీళ్ళను వరుసగా మనం భరించి తీరాల్సిందే. తప్పదు. కావునపాపంచిక జీవితం "దుఃఖాలయం అశాశ్వతం".

"మట్టిలో నాటిన బీజాలు వృక్షాలుగా ఎదుగవచ్చు. ఎదుగకపోనూవచ్చు. నిస్సారవంతమైన నేలలో ఫలితం శూన్యంగా ఉంటుంది. అలాగే ప్రాప్తం ఉన్నవారు సంతానాన్ని పొందుతారు. ప్రాప్తంలేని వారు ఆ అదృష్టానికి నోచుకోరు. కాన తల్లిదండ్రులనే కృత్రిమ బంధప్రాప్తి కోసం చింతించనవసరం లేదు."

"మన పూర్వ జన్మ దుష్కృత్య ఫలితమో లేదా భగవంతుడి దయారాహిత్యమో మనకు సంతానం కలుగలేదు. పరిశుద్ధమైన గింజ ఏ రకాంగానైతే మరో గింజను ఉత్పత్తి చేయలేదో అదే విధంగా పరిశుద్ధుడైనవాడు మరో జీవికి జన్మనివ్వలేడు. కొన్ని సందర్భాలలో ఒక నిర్వీర్యునికి, గొడ్రాలికి సైతం సంతాన సౌఖ్యం కలుగుతుంది. మరి కొన్ని సందర్భాలలో వీర్యపుష్టి ఉన్న వాడికి, సారవంతురాలైన స్త్రీ సంతాన రాహిత్యులై కృంగిపోతుంటారు. ఇదంతా దైవాధీనం. ప్రతీది ఆ ఆదిపురుషుని అనుజ్ఞ వలనే జరుగుతుంది. చాలా కాలం నుంచి మనం సంతానరాహిత్యులుగా ఉండిపోయాం. దీని వెనుక మనకు తెలయని ఏదో మర్మం ఉండివుండవచ్చు. ఈ విషయమై మనం చింతాక్రాంతులం కాకూడదు. ఇట్టి జటిల, సంకట సమయాల్లో మనం ధైర్యం కోల్పోవద్దు. ఆత్మనిబ్బరంతో వ్యవహరించాలి. మన కర్మల నుంచి దృష్టి మళ్ళించకూడదు. ఇప్పుడు మనం కనకాచల ఆలయాన్ని దర్శించి వాంఛారహితులమై పరమశివుడికి, ఆదిశక్తికి భక్తి పూర్వక ప్రార్థనలు ఒసగుదాం".

పర్వతరాజు హిమవంతుని, మహారాణి మైనావతిని సాదరంగా కనకాచలం ఆలయంలోకి ఆహ్వానించారు నందీశ్వరుడు, సేవితశివాని.

అశ్రుభరిత నయనాలతో దుఃఖం ఉప్పొంగ హిమవంత మహారాజు సమేతంగా ఆదిశక్తిని ప్రార్థించింది మహారాణి మైనావతి.

"అమ్మా! జగదీశ్వరి! అనురాగమయి! సమస్తమూ నీలోనే ఇముడ్చుకున్న అనంత కరుణాసాగరి! అందుకొనుము నా భక్తి పూర్వక అభివాదములు.

వారి ప్రార్థనలకు ప్రసన్నురాలైన ఆదిశక్తి దివ్యమంగళ స్వరూపిణియై ప్రత్యక్షమైంది. అకస్మాత్తుగా శ్వేతవర్ణకాంతి ఆవిర్భవించినది. దివ్యసుగంధ పరిమళాలు కనకాచలం సమస్తం వ్యాపిస్తున్నాయి. స్థాలికంలో ఉన్న శ్వేతారుణపీత వర్ణ పుష్పాలు జగజ్జనని పాదాల చెంతకు బోవ తపిస్తున్నాయి. ఆలయ పరిసరాలు ప్రశాంతంగా, స్వచ్ఛంగా, పవిత్రంగా ఉన్నాయి. "ఓం"కారం ఆలయ ప్రదేశమంతా ప్రతిధ్వనిస్తున్నది.

అనన్యసామాన్యంగా ప్రసరితమవుతున్న తేజోమయకాంతికి ఇరువురి కనురెప్పలూ మూతబడ్డాయి. మరుక్షణం కనులు తెరచి చూడగా చిరుమందహాసంతో, విశాలమైన కనులతో, కళాత్మకమైన వదనంతో, అసామాన్యమైన సౌందర్యంతో దర్శనమిచ్చింది ఆదిశక్తి అపూర్వకరుణామయిని, వరప్రదాయినిని, విశ్వజననిని, నిత్య సుహాసినిని, వీక్షించి అనిర్వచనీయ అనంతానంద సాగరంలో మునిగిపోయారు ఇరువురు. ఆదిశక్తికి సాష్టాంగ వందనం సమర్పించారు. అమ్మ దివ్యదర్శనంతో కనుల కొలనులలో ఆనందబాష్పాలు ఉప్పొంగ మాటలు రాక మౌనంగా ఉండిపోయారు.

"సమస్త జగత్పాలిని! జ్ఞానమయి! విజ్ఞానమయి! కరుణామయి! ప్రేమమయి! ఆశ్రితజన అభయ ప్రదాయిని! అభీష్ట వరప్రదాయిని! సుమనోహరి! సుభాషిణి! సుహాసిని! సుమంగళి! భక్త హృదయ నివాసిని! సకల జీవాధారిణి! ఇంద్రియ నిగ్రహాశక్తి ప్రదాయిని! సకల చరాచర జీవరాశులలో అంతర్లీనంగా ఉండి, సమస్త విశ్వాన్ని ముందుకు నడిపిస్తున్న నిన్ను ఏమని వర్ణించను తల్లీ! ఆద్యంత రహితురాలివి! నిన్ను ఏమని కీర్తించను. నిన్ను స్తుతించ మాకు మాటలు రాకున్నవి. ఈ భక్తుల నమోవాకములు స్వీకరించుమమ్మా! నీలో విలీనమయ్యే అర్హతను మాకు ప్రసాదించు" అని ఆనందంతో గద్గదమైన స్వరంలో ఆదిశక్తిని ప్రార్థించాడు హిమవంతుడు.

"అమ్మా! విధాత్రి! పూజనీయ జనని! ఈ సమస్త విశ్వాన్ని మాయతో నింపావు. జీవులందరూ ఈ మాయలోనే జీవిస్తున్నారు. సకల శాస్త్రాల ఆవిష్కర్తవు నీవు. నీ దయ లేనిదే ఎవరూ సఫలీకృతులు కాలేరు. నీ కరుణాకృపాకటాక్ష వీక్షణాలు సోకందే ఎవరికీ విముక్తి లభించదు. ఈ సృష్టికి నీవు మూలం. సగుణ, నిర్గుణ స్వరూపాలతో నీవు ఈ సృష్టిలో వెలుగొందుతావు. మాకు దివ్యనేత్రాన్ని ప్రసాదించు తల్లి. నీ వాస్తవ విశ్వరూపం దర్శించే వరాన్ని ఒసగుము" అని ఆదిశక్తిని కోరింది మైనావతి.

"తథాస్తు!" అని తన అంగీకారాన్ని తెలిపి దంపతులిరువురికీ దివ్య నేత్రాలను ప్రసాదించింది ఆదిశక్తి.

ఆదిశక్తి విశ్వరూపాన్ని దర్శించి మహోద్వేగ భరితులయ్యారు పర్వతరాజు, మైనవతి. ఆదిశక్తి శిఖపై సత్యలోకము ఉన్నది. ఈ అద్భుత మండలము ఆమె శిరోజాల చుట్టూ అనిర్వచనీయ ప్రకాశంతో వెలుగొందుతోంది. దివ్య తేజస్సుతో అలరారుతున్న ఆమె ముఖంపై చిరుమందహాసం మరింత శోభాయమానంగా ఉన్నది. ఆమె నేత్రాలు ఆమెకు అసామాన్య సౌందర్యాన్ని సంతరించి పెట్టాయి. లలాట ఊర్ధ్వభాగాన పంచమి చంద్రుడు కొలువై ఉన్నాడు.

ఆమె వాక్కు అమృతమయ వేదం,
ఆమె హృదయం సువిశాల విశ్వం,
ఆమె కటి పరిధిలేని భూమండలం,
ఆమె నాభి భువర్లోకం,
ఆమె ఊరువులు భువన భువనాంతరాలు,
ఆమె కంఠం మహర్లోకం,
ఆమె వదనం జ్ఞానలోకం,
ఆమె శిరస్సు తపోలోకం (సత్యలోకానికి దిగువన),
ఇంద్రాది దేవతలు మరియు స్వర్గం ఆమె కరములు,
అశ్వినీ దేవతలు ఆమె చక్షువులు,
అగ్ని ఆమె నాసికం,
పగలు-రేయి ఆమె రెండు రెక్కలు,
చతుర్ముఖ దేవతలు ఆమె కనుబొమ్మలు,
జలం ఆమె అంగిలి,
రసం ఆమె జిహ్వ,
యముడు ఆమె దంతాలు,
మాయ ఆమె చిరునవ్వు,
విశ్వసృష్టి ఆమె దవడలు,
పై అధరము ఆమె పవిత్రత,
క్రింది అధరము ఆమె దయ,
సముద్రాలు ఆమె పేగులు,
పర్వతాలు ఆమె అస్థికలు,
నదులు ఆమె శరీరకురులు.

ఆమె శరీరము కల్పవృక్షము యొక్క పుష్పమువలె కళకళలాడుతున్నది. అరుణవర్ణ వస్త్రం ధరించి ఉన్నది.

ఇవన్నీ ఆమె సౌందర్యాన్ని అమితంగా ఇనుమడింపజేస్తున్నాయి.

"ఓ కరుణామయి! నీవే మాకు రక్షకురాలవు. నీవే మా లక్ష్యం. నీవే మాకు ఏకైక ఆధారం. నీవు మాకు నిర్దేశకురాలవు. మా సమస్త క్లేశనిణివారి నీవే. నీవు పవిత్ర మూర్తివి. సమస్త విశ్వంలో నిండి ఉన్నావు. నీవే జగత్పాలకురాలవు. సమస్త సద్గుణఖనివి, గనివి. నీకు "భూయో భూయో నమామ్యహం". స్త్రీ మూర్తులందరూ నీ రుపాలే. నీవు పరాశక్తివి. నీవే విద్యుతాయస్కాంత శక్తివి నీవే. సంకల్ప శక్తివి. సమస్త రూపాలు నీ రూపాలే. విశ్వరహస్యాన్ని మాకు తెలుపుము. దివ్యజ్ఞానాన్ని మాకు ప్రసాదించుము. నీవు అనంత కరుణా సాగరానివి. అపరిశుద్ధ నీటిని గంగ శుద్ధి పరిచినట్లు నీవు మమ్ములను పరిశుద్ధాత్ములను చేయుము. మా జిహ్వ నిత్యము నీ నామాన్నే స్మరించాలి. "మా వినయ పూర్వక అభివాదములు అందుకొనుము. మమ్ములను ఆశీర్వదించుము." అని ప్రార్థించింది మైనావతి.

"మైనావతి! సంతానలేమి మీ దంపతులిరువురినీ అమితంగా కలచివేస్తున్నది. గర్భం ధరించాలనే బలీయమైన కోరిక నీకున్నది. అందుకోసం సమస్త పూజలు చేశావు. ధర్మకార్యాలు నిర్వహించావు. గోదానాలు గావించావు. నీ శ్రేష్ఠమైన కార్యాలకు ప్రసన్నురాలనయ్యాను. నీ ప్రార్థనలు ఆలకించాను. నీ గర్భం దివ్యమైంది. భగవంతుడు భౌతిక రూపం దాల్చాలంటే ఓ భౌతిక దివ్యగర్భం అవసరం, అందుకోసం నిన్ను ఎంపిక చేసుకోవడం జరిగింది. విశ్వ కళ్యాణార్థం నీ గర్భం నుంచి బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, ఆదిశక్తి స్వరూపులైన నలుగురు దివ్యకుమర్తెలు

జన్మించెదరు గాక!" అని మైనావతికి దివ్య వరాన్ని ఒసగింది ఆదిశక్తి.

"సతినైన నేను నీ గర్భాన ద్వితీయ కుమార్తెగా జనించి పార్వతిగా పిలవబడతాను. పరమశివుడికి అర్ధాంగినవుతాను. తృతీయ కుమార్తె ఏకపర్ణగా బ్రహ్మదేవుడు అవతరిస్తాడు. ఏకపర్ణ వివాహం మహర్షి అసిష్ట దేవలతో జరుగుతుంది. కళ్యాణానంతరం ఏకపర్ణ " కాలస్వరూపిణి"గా మారి సమస్త జీవరాశుల ఎడ అమిత కరుణ కలిగి ఉంటుంది. మనసా, వాచా, కర్మణా అందరి యందు సమభావం కలిగి ఉంటుంది. పక్షపాత రహితంగా వ్యవహరిస్తుంది. పరమశివుడు కనిష్ఠ కుమార్తెగా జనిస్తాడు. ఆ కుమార్తె ఏకపట్లగా ఖ్యాతి గాంచుతుంది. ప్రభాప్రభసంచరిత నక్షత్రాలను, గ్రహాలను నిర్దేశిస్తుంది. పూర్వజన్మల పరిపూర్ణ జ్ఞాన సంపన్నుడు, అన్ని మహాకల్పాలలో అస్థిత్వం ఉన్న మహాయోగియైన జైగీసవ్యను వివాహమాడుతుంది. ఏకపాట్ల "యోగేశ్వరి" అవతారం దాల్చి మానవ షట్చక్రాలలో ప్రాణాధార వాయువుగా కొలువై ఉంటుంది.

విధాత యొక్క ఆలోచనలు విచిత్రమైనవి, అంతు చిక్కనివి. ఆయన మాయాశక్తి అప్రతిహతమైనది. సృష్టి యొక్క అవసరాలను తీర్చడానికే ఈ దివ్యావతారాలు" అని వచించింది ఆదిశక్తి.

ఆదిశక్తి వరప్రాప్తికి అర్హులైనందుకు ఆ దంపతులిరువురి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మరుక్షణమే ఆమె పాదాల వద్ద మోకరిల్లి తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. "పుణ్య దంపతులారా! జ్ఞప్తిలో ఉంచుకోండి! ప్రథమ భార్యగా గంగ పరమశివుని జటాజూటముల స్థిరపడి తన 12వ ఏట శ్రీమహావిష్ణువు సన్నిధికి చేరుకొని ఆయన సేవలో తరించాలి. ఈ నలుగురి అక్షరాభ్యాస ఉత్సవంలో భాగంగా వీరి అవతార వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలి. కోవెల కళాకృతి, గర్భాలయం, ప్రతిష్ఠాపన, అర్చన, ఆరాధన, ఆచారాలు, యుగచక్రాలు, వైదిక రహస్యాలు, సృష్టి, విశ్వం, గగన రహస్యాలు, పంచభూతాలు, సూర్యమండలం, భూమండలం, వైమానిక శాస్త్రం, ధనుర్విద్య, క్షేత్రం, ఆత్మ, నాగ-అసుర, ఆభూషణ శాస్త్రం వంటి సర్వోన్నత జ్ఞానమయ విద్యలు అధ్యయనం చేస్తుంది అవతార చతుష్టయం. ఈ అఖిల శాస్త్రాల అధ్యయనం గంగ ద్వాదశ వర్ష ప్రాయములోపే సంపూర్ణం కావాలి. ఇంతటి మహోన్నత జ్ఞానం ప్రతి అవతారంలోనూ విష్ణువు ఆర్జించేవాడు. దివ్యవిధాత యొక్క సృష్టి కూర్పు ఇది. తన దివ్యత్వం, పవిత్రత మూలాన గంగ జీవనదిగా ప్రఖ్యాతి గాంచి సమస్త విశ్వంలో "గంగమ్మతల్లి"గా పూజలందుకుంటుంది. గంగలో స్నానం ఆచరించిన వారి పాపాలన్నీ తొలగిపోయి, సంక్షోభాలన్నీ సమసిపోయి, రోగాలన్నీ ప్రక్షాళితమై సుఖసంతోషాలతో వెలుగొందుతారు. మంచు పర్వతాలలో సైతం ఆమె ప్రవహిస్తుంటుంది. శివపార్వతుల కళ్యాణం కోసం పార్వతి చేసే అపూర్వ తపస్సునకు అండగా నిలవండి. ఏకపర్ణ కేవలం ఒక్క హరిత పత్రాన్ని, ఏకపాట్ల బహుపత్రాలను ఆహారంగా స్వీకరిస్తారు. వీరందరికి సైతం దివ్యజ్ఞానాన్ని ఒసగవలెను"అని హిమవంతునకు, మైనావతికి సూచించింది ఆదిశక్తి.

ఆదిశక్తి సూచనలను త్రికరణశుద్ధిగా అమలులో పెడతామని ఆనందంగా అంగీకరించారు. ఇరువురు దంపతుల లలాటంపై హస్తములు ఉంచి "ప్రాప్తి సర్వ జ్ఞానం! ప్రాప్తి సర్వసుఖ!" అంటూ ఆశీర్వదిస్తూ 'సోహం' మంత్రోపదేశం చేసింది ఆదిశక్తి. "దివ్యజ్ఞానార్జన లోకకళ్యాణ ప్రదమౌగాక! అంటూ అంతర్హితమైంది.

ఆదిశక్తి దివ్యస్పర్శ మహారాజు హిమవంతునిలో పురుష శక్తిని, మహారాణి మైనావతిలో స్త్రీ శక్తిని ఉత్తేజపరిచింది. వారిరువురి సంతానోత్పాదక శక్తి పవిత్రమయినది. తన గర్భంలోకి దివ్యకాంతి ప్రసరించడంతో మహారాణి మైనావతి గర్భం ధరించింది. ఒకరి తదుపరి ఒకరిగా నలుగురు దివ్య కుమార్తెలకు జన్మనిచ్చింది. ఈ దివ్య మూర్తులు శ్రావణ పౌర్ణమినాడు శ్రీమహావిష్ణువు యొక్క జన్మ నక్షత్రంలో అవతరించారు.

శ్రావణ పౌర్ణమి పర్వదిన వేకువజామున అమిత ప్రకాశవంతంగా వెలుగొందుతున్న గంగకు జన్మనిచ్చింది మైనావతి.

ఇదే రోజు మిట్టమధ్యాహ్నం పార్వతి మహాశక్తి అంశను పుణికి పుచ్చుకొని, తదుపరి బ్రహ్మ అంశతో ఏకపర్ణ, సంధ్యావేళ పరమశివుని అంశతో ఏకపాట్ల జన్మించారు. వీరి జననంతో స్వర్గంలోని వాగ్గేయకారులు మధురాతిమధురంగా గానాలాపాన చేశారు. నృత్యకారులు నాట్యం సలిపారు. ఆకాశం నుండి పుష్ప వర్షం కురిసింది. ఈ నలుగురిని వీక్షించేందుకు జనం తండోపతండాలుగా తరలి వస్తున్నారు.ఈ నలుగురు దివ్యశక్తుల జనన సమాచారం క్షణాలలో హిమవంతుని రాజ్యమంతా వ్యాపించింది. రాజ్యం అంతా పండగ వాతావరణం నెలకొని అమిత కోలాహలంగా ఉన్నది. రాజ్యమంతా వర్ణభరిత పుష్పాలతో అలంకరించబడి విద్యుత్ మెరుపులతో ధగధగలాడుతోంది. ఎటుచూసినా ఆనందం వెల్లివిరుస్తోంది. కోలాహలం మిన్నంటుతోంది. వాయిద్యకారులు సంగీత వాయిద్యాలను మధురంగా వాయిస్తున్నారు. సంగీతకారులు సుశ్రావ్యంగా గానం చేస్తున్నారు. నృత్యకారులు కంటికింపు గొల్పువిధంగా నృత్యం చేస్తున్నారు. వందిమాగధ స్తోత్రాలు మార్మోగిపోతున్నాయి. ఋషుల, మునుల, బ్రాహ్మణుల వేదమంత్రాలు అంతటా ప్రతిధ్వనిస్తున్నాయి. బ్రాహ్మణులకు సహస్ర గోదానాన్ని, వంది మాగధులకు విశేష ధనాన్ని, ఇలా ప్రతి ఒక్కరికి ఏదో ఒక ప్రత్యేక కానుకను ఇచ్చి సంతోషపరిచినాడు హిమవంతుడు.

ఈ నలుగురు అక్కచెల్లెళ్ళు శుక్లపక్ష చంద్రరేఖ వలె దినదిన ప్రవర్థమానమవసాగిరి. వీరి ఆటపాటలకు, విద్యాబుద్ధులకు కడుసుప్పొంగిపోయారు హిమవంతుడు, మైనావతి. అంతరాత్మ గ్రహణమే జీవుని యొక్క నిజమైన శక్తి.

పర్వతరాజు దంపతులు నిండైన భక్తి శ్రద్ధలతో, మెండైన వినయ విధేయతలతో, పంచేంద్రియములపై నిగ్రహంతో ప్రశాంత చిత్తులై, కేంద్రీకృత మనస్కులై, వేదమంత్రోచ్చారణలతో నిష్ఠగా ఆదిశక్తిని పూజిస్తున్నారు. దివ్యాచార వ్యవహారాల మధ్య సదాచారవంతులుగా పెరుగుతున్నారు నలుగురు తోబుట్టువులు. ధర్మ ప్రవృత్తి నుంచి భక్తి, భక్తి నుంచి పరమోత్కృష్ట జ్ఞానం సిద్ధిస్తాయని గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపట్ల తెలుసుకొన్నారుగోవు గర్భాన గోవే జన్మిస్తుందన్నట్లు సదాచార సంపన్నుల కడుపున కూడా సదాచారవంతులే జన్మించారు. నలుగురు సోదరీమణులు తల్లిదండ్రులతో పాటు సూర్యోదయానికి పూర్వమే మేల్కొని, స్నానాదులు ముగించి, నిష్టగా నిత్యకర్మకు ఉపక్రమించేవారు. ధ్యానము, ఆరాధనలకు ప్రథమ

ప్రాధాన్యతనిచ్చేవారు. ప్రతి దినమూ ఆదిశక్తికి ప్రార్థనలు సలపందే జలం సైతం స్వీకరించే వారు కాదు.

నలుగురూ అష్టవర్ష కన్యలయ్యారు. అద్భుతమైన ఆధ్యాత్మిక మార్పుని, ఆధ్యాత్మికోన్నతిని ఆస్వాదిస్తున్నారు. తల్లిదండ్రులతో పాటు నిశ్చల పవిత్ర మనస్కులై దివ్య మంత్రోచ్చారణలతో ఆనందం కడుసుప్పొంగ ఆదిశక్తిని ప్రార్థిస్తున్నారు.

ఒక శుభ ముహుర్తమున మైనావతికి స్వప్నంలో లక్ష్మీదేవి ప్రత్యక్షమై పూర్ణిమకు ముందు వచ్చే శ్రావణశుక్ర శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం చేయమని ఆదేశించింది. ఈ వ్రతము సకల సౌభాగ్యము, ధనధాన్యాలను వృద్ధి పొందిస్తుంది. సంతాన సౌఖ్యాన్ని కలుగజేస్తుంది. సుఖసంతోషాలను ప్రసాదిస్తుంది. ధైర్యస్థైర్యాలను వరంగా ఇస్తుంది. అంతఃకరణాన్ని శుద్ధి చేస్తుంది. ఆత్మ నిగ్రహాన్ని పెంచుతుంది. మనోమాలిన్యాలను ప్రక్షాళన చేస్తుంది. ఆయురారోగ్యాలను కలుగజేస్తుంది. స్త్రీని నిత్య సుమంగళిగా ఉంచుతుంది. అన్నింటిని మించి అష్టలక్ష్ములను కొలిస్తే వచ్చే పుణ్యఫలం ఒక్క వరలక్ష్మీ వ్రతంతో సంప్రాప్తిస్తుందని తెలిపింది.

క్షీరసాగరమధన సమయాన మహాలక్ష్మి ఉద్భవించి క్షీరసాగర తనయగా మారిందని మైనవతికి తెలుసు. తనకు కలిగిన స్వప్న వృత్తాంతం తన పతియైన హిమవంతునకు విశదీకరించి వరలక్ష్మీ వ్రతము చేయ సంకల్పించింది మైనావతి. ఆ వ్రతమునకు **25** మంది సుమంగళీమణులను, **18** మంది రిషికలను ఆహ్వానించారు.

తూర్పు దిక్పాలకుడైన ఇంద్రుడి భార్య ఇంద్రాణి,
ఆగ్నేయ దిక్పాలకుడైన అగ్ని భార్య స్వాహాదేవి,
దక్షిణ దిక్పాలకుడైన యముడి భార్య శ్యామల,
నైరుతి దిక్పాలకుడైన నిర్రుతి భార్య ఖడ్గి,
పడమర దిక్పాలకుడైన వరణుడి భార్య నళిని,
వాయువ్య దిక్పాలకుడైన వాయు భార్య భారతి,
ఈశాన్య దిక్పాలకుడైన ఈశాన భార్య ఈశనజయ,
సూర్యుడి భార్య ఛాయదేవి,
చంద్రుడి భార్య రోహిణి,
బ్రహ్మర్షి అత్రిముని భార్య అనసూయ,
దేవగురువు బృహస్పతి తృతీయ భార్య మమత,
అశ్విని కుమారుడి భార్య ఉష,
మిత్రుడి భార్య భాను,
ధర్ముడి భార్య శ్రద్ధ,
దేవనాయకుడైన మయాసుర కాళి భార్య అసురి,
అసు సామ్రాజ్య సురాసురుడి భార్య ఆభా,
అసుర గురువు శుక్రాచార్యుడి భార్య ఊర్జస్వతి,
అతలలోకాధిపతి నాముచి భార్య ధను,
వితలలోకాధిపతి మహాజంభ భార్య శేవత,
సుతలలోకాధిపతి బాలి భార్య వింధ్యావళి,
తలాతలలోకాధిపతి విరోచనుడి భార్య దేవాంబ,
మహాతలలోకాధిపతి కేసరి భార్య అంజన,
రసాతలలోకాధిపతి విప్రాచిత్త భార్య సింహిక,
పాతాళ లోకాధిపతి కాలనేమి భార్య మానసాదేవి అనువారు ఆహ్వానితులైన సుమంగళీమణులలో ఉన్నారు.

అదితిర్దాక్షాయణి, గోధాగోష, గోషా, జరిత, సమంగ్రహా, జుహుబ్రహ్మజ్ఞ, లోపాముద్ర, రతి, భరద్వాజి, రోమష, సవ్యత్య, సిగ్రీరపే, సర్పరాజ్ఞా, సచిపౌలమి, శ్రద్ధ, కామ్యాయణి, సిక్త, నివవహరి, సుదిత్రాణ గ్రహష్య, తస్యత గర్భకాంత, విశ్వంభరణి, విశికర్పత్ని, యమివశిశ్వతి అనువారు ఆహ్వానితులైన రిషికలలో ఉన్నారు.వారంతా కలిసి వ్రతమును ఆచరించారు. పూజాగృహమును గోమయముతో అలికి, 5 రంగుల చూర్ణములతో ముగ్గులు పెట్టి, ఒక పీఠమును ఏర్పాటు చేసి, దాని మధ్యన కలశమును ఉంచి, అందులో ప్రవర్ధమానమునకు సూచికగా నీళ్ళు లేదా బియ్యము పోసి, దానిపై హరిద్రతో అలంకరించిన నారికేళమును ఆమ్ర పత్రాలతో పెట్టి, నారికేళంపై ఎర్రని పట్టు వస్త్రం పెట్టి, కలషాన్ని మొత్తం వజ్రాభూషణాదులతో వైభవోపేతంగా అలంకరించి, కనకధారాస్తోత్ర, అష్టలక్ష్మీస్తోత్ర, శ్రీసూక్త మరియు మహాలక్ష్మీ అష్టకములను పఠించి లక్ష్మీదేవిని ఆహ్వానించారు. ఆ వరలక్ష్మి యొక్క దివ్యాశీస్సులను కోరారు. వారంతా లక్ష్మీదేవిని కమలవాసినిగా, విష్ణువక్షస్థల నివాసినిగా, హిరణ్మయిగా, చంద్రసహోదరిగా, పద్మమాలాధారణిగా, సుప్రసన్నగా, త్రికాలజ్ఞాన సంపన్నురాలిగా, వరప్రదాయినిగా కొలిచారు.

వారందరి స్తోత్రపఠనానికి సంతసించిన లక్ష్మీదేవి స్వర్ణవర్ణకాంతి దేహంతో అరుణ వస్త్ర ధారిణియై, వజ్రాభూషణ కిరీట అలంకృతురాలై, లలాటమున సూర్య తేజోకాంతి సమాన తిలకముతో రక్త పుష్పమాలా ధారిణియై, శ్వేతగజ ఆరూఢినియై, శంఖచక్రపద్మ ధారిణియై, అభయ ముద్రలో పవిత్రమైన, పరిశుద్ధాత్మకమైన మనసుతో దర్శనమిచ్చింది. ఎదకు హత్తుకొని దీవెనలు కురిపిస్తూ "ఓ దివ్య గంగ! ఇకపై నీవు "గంగమ్మ తల్లి"గా అఖండ ఖ్యాతిని పొందుతావు. పరమ పవిత్రమైన భక్తులు సమస్త పాపాలనుండి, వ్యాధుల నుండి విముక్తులై జీవితకాలం సకల సౌభాగ్యాలను, సంపత్కీర్తులను, ఆయురారోగ్యాలను పొంది తరింతురు గాక!" అని చెప్పెను.

" మహారాణి మైనావతి! గంగ 12వ ప్రాయమున అడుగిడిన వెంటనే ఆమెను దత్తత తీసుకొని వైకుంఠానికి తీసుకు వెళతాం. అక్కడ గంగ పరమ పవిత్రంగా, నిర్మలంగా భాసిల్లుతుంది. సోమప్రభ, జయ, విజయ, జయంతి అను యోగినులు పార్వతి సంరక్షణ బాధ్యత స్వీకరిస్తారు.

"ఈ యోగినులు అపురూపమైన సౌందర్యం కలిగిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, ఇంద్ర స్వరూపులు. ఈ యోగినులు కావల్సిన రూపాన్ని పొందగల సమర్థులు. ఆయా రూపాలలో అసుర సంహారం కూడా గావించగలరు. యోగినులు పదునైన మస్తిష్కం కలవారు. వారు లేకుండా ఎటువంటి యజ్ఞయాగాదులు సైతం సంపూర్ణ ఫలాన్ని ఇవ్వలేవు. కనకాచల క్షేత్రానికి విచ్చేసి గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపత్లల అక్షరాభ్యాసం వసంత పంచమి పర్వదినాన గావించుము. అనన్య సామాన్యమైన శివసామ్రాజ్యంలో నలుగురు తోబుట్టువులు ఆయురారోగ్య సత్సంతాన సంపత్కీర్తులతో శోభిల్లుదురు గాక!" అని దీవించి అదృశ్యమైంది.

వరలక్ష్మీ వ్రతం పూర్తయింది. ఆదిశక్తి ఆజ్ఞానుసారం... మహాలక్ష్మీ సూచనానుసారం **25** మంది సుమంగళీమణులను, **18** మంది ఋషికలను ఆహ్వానించి వైభవోపేతంగా వ్రతాన్ని నిర్వహించారు హిమవంతమైనావతులు.

యోగినులైన సోమప్రభ, జయ, విజయ, జయంతి మరియు తమ కుమార్తెలైన గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపత్ల సహా స్వజనులు,సబాంధవులు వెంటరాగా పర్వత రాజాధీశుడు, మైనావతి "మానస వాహనం"పై అపూర్వ శివసామ్రాజ్యమైన కనకాచలానికి పయనమయ్యారు.

కనకాచల క్షేత్ర మార్గమధ్యలో వారంతా మంచుతో కప్పబడిన హిమాద్రి శిఖరాలను, పవిత్రతను, విజ్ఞానాన్ని వరంగా ఇచ్చే పరిశుద్ధ జల ప్రవాహాలను విహంగ వీక్షణంగా తిలకించారు.

మానస వాహనం కనకాచలంలో అవరోహించింది. వారంతా అచ్చట అడుగిడినదే తడవు "దేవకూట అనే దివ్య సరస్సును, అక్కడి మధురమనోహరదివ్య పరిమళభరిత ప్రకృతిశోభను వీక్షించి ఆనందముప్పొంగ పరమాద్భుతానుభూతిని పొందారు.

దివ్య సరస్సునకు నైరుతి దిక్కున కనకాచల కోవెల ఉన్నది. ముఖద్వారమైన "గజముఖ సింహ ద్వారం" పై భాగాన పెద్ద ఘంట ఉన్నది. కనకాచల రమ్యరమణీయ ప్రకృతికి అందరు ముగ్ధులయ్యారు.

సేవిత శివాని ఇప్పుడు స్థపతి. వేదవిధులకు అధిపత్యం వహిస్తున్నది. కనకాచలంలో ఆదిశక్తికి జరిగే ఉత్సవాలను, సకల వ్యవహారాలను నిర్వర్తిస్తూ కర్తవ్యబద్ధురాలై ఉంది. **1404** మంది కన్యాసేవితలు ఆమెకు సహాయకులుగా ఉన్నారు. సమస్తం తానే అయ్యి కనకాచల ఆలయంలో అంకిత భావంతో నిష్కామ సేవలందిస్తోంది.

బ్రహ్మ ముహూర్తమైన వేకువజాము నుంచి నడిరేయి వరకు జగద్ధాత్రికి జరగాల్సిన పూజలు, పునస్కారాలు, ఆరాధనలు, ప్రార్థనలను ఆగమశాస్త్ర నియమానుసారంగా క్రమబద్ధంగా నిర్వహిస్తోంది సేవిత శివాని. మంత్ర, జప, హోమ, అష్టోత్తర శతనామ, సహస్రనామ, భజన, కీర్తన, అర్చన, ధూప, దీప, నైవేద్య, మంగళ హారతులతో నిత్యాలంకరణతో జగన్మాత సేవలో తరిస్తోంది.

అమ్మవారి కృపాకటాక్ష వీక్షణాలకు పాత్రులవుదామని విచ్చేసిన హిమవంత మహారాజును, మైనావతి మహారాణిని, వారి ప్రియ పుత్రికలైన గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపత్లలను, యోగినులను, సుమంగళీ మణులను, ఋషికలను సాదరంగా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు నందీశ్వరుడు, సేవిత శివాని. గజముఖ సింహద్వారం వద్దకు అవరోహించింది మానస వాహనము. సింహద్వారము వద్ద ఏర్పాటు చేసిన అష్టలోహమయ ఘంటానాదం అష్టదిక్కులా ప్రతిధ్వనిస్తున్నది. నందీశ్వరుడు, సేవిత శివాని, **1404** మంది కన్యాసేవితలు, అష్ట యక్షిణులు వారందరినీ మనసారా హృదయపూర్వకంగా సకల లాంఛనాలతో ఆహ్వానించారు.

"పుణ్య దంపతులారా! ఈ రోజు ఎంతో సుదినం. నిజంగా మేము అదృష్టవంతులం. గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపత్లల దర్శన భాగ్యానికి నోచుకున్నాం" అని ముకుళిత హస్తాలతో దివ్యానుభూతిని వ్యక్తపరిచాడు నందీశ్వరుడు.

నలుగురు అక్కాచెల్లెళ్ళను అతి సమీపంగా దర్శించింది సేవిత శివాని. వారి సౌందర్యం అపురూపం. వారి లాలిత్యం అపూర్వం. వారి ముఖముల నుండి వెలువడుతున్న కోటి సూర్యసమప్రభ కాంతి అద్భుతం. వారి చిరుమందహాసం సమ్మోహన కరం. వారి సంభాషణ శ్రవణానందకరం. వారి దర్శనం నయనానందకరం. వారి సాంగత్యం అమితానందకరం. వారి స్నేహభావం హృదయానందకరం. వారి కోమల స్పర్శ ఇంద్రియానందకరం

గంగ క్షీరశ్వేతవర్ణ దేహఛాయతో ప్రకాశిస్తోంది. ఆద్యంతరహిత సౌందర్యంతో, క్షీరవర్ణంతో ప్రకాశిస్తున్న గంగను తీక్ష్ణంగా వీక్షిస్తోంది సేవిత శివాని. గంగ ముఖము మనోహరంగా, సఖ్యంగా, ఆహ్లాదంగా, నయననాందకరంగా, వినయవిధేయభరితంగా, ప్రేమమయంగా, ఆమోదయోగ్యంగా గోచరిస్తుంది. ఆమె విశాలమైన లలాటం సొగసరి ముత్యాలతో దృఢమైన స్నేహబాంధవ్యాన్ని వాంఛిస్తున్నట్టు కానవస్తోంది. అమితమైన శోభతో వెలుగుతున్న విశాల నయనాలు కలిగి ఉన్నది. ఆమె కనుబొమ్మలు నీలివర్ణంలో కాంతులీనుతున్నాయి. ఆమె నాసిక పెద్దగా, చక్కగా, నిండుగా ఉన్నది. ఆమె అధరములు బింబ ఫలం మాదిరి రుధిరవర్ణంలో నిండు ప్రకృతికి తీసిపోని విధంగా ఉన్నాయి. ఆమె గుండ్రని చుబుకం కీర్తి ప్రతిష్టల గురించి చెబుతున్నట్టు ఉన్నది. ఆమె చెక్కిళ్ళు ఎర్రగా ఉన్నాయి. పరిమళ భరితమైన మల్లెలలో నిండి ఆమె స్వర్ణకాంతిమయ

గంగ కేశములు అద్భుతమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా వ్రేలాడుతున్నాయి. హరితవర్ణ అంచుతో కూడిన పరికిణిని, దానికి చక్కగా సరితూగే శ్వేతవర్ణ రవికెను ధరించి శోభాయమానంగా ఉన్నది. బహువర్ణ పుష్పమాలతో ఆమె మెడ అందంగా ఉన్నది. ఆకర్షణీయమైన కర్ణాభరణాలు ఆమెవిశాల చెవిన అందంగా వ్రేలాడుతున్నాయి.




F25 http://sivkishen.wikia.com/wiki/File:The_Diviners.jpg

పుష్పాల వంటి వజ్రలతో పొదిగి ఉన్నాయి గంగ ఆభూషణాలు. ఆమె ధరించిన మణికట్టు వలయాలు, కటివలయం మొదలైన ఆభరణాలు సైతం వజ్రాలతో పొదిగి ఉండి అత్యంత తేజోమయమైన సూర్యకాంతి సమాన ప్రభలను ఒలికిస్తున్నాయి. చెంగుచెంగున ఎగురుతున్న లేడి వలె గం౧ నడుస్తున్నప్పుడు ఆమె ధరించిన కాళ్ళ పట్టీలు హృదయమనోహర శబ్దములు చేస్తున్నాయి.

అసమాన సౌందర్యంతో వెలిగిపోతున్న పార్వతిని వీక్షిస్తోంది సేవిత శివాని. ఆమె శరీరం స్వర్ణరుధిర వర్ణంలో మెరిసిపోతుంది. ఆమె దివ్య వదనం కడు మనోహరంగా ఉన్నది. వీక్షకుల మనోవ్యాకులతను సైతం శమింపజేసేలా ఉన్నది ఆమె చిరుమందహాస వదనం. ఆమె ముగ్ధ మనోహర సౌందర్యం అనన్యమై, ఆహ్లాదభరితమై, ఆచంద్రతారార్కమై అత్యంత శోభాయమానంగా తేజరిల్లుతున్నది. విశాలమైన లలాటం, కడు చక్కనైన ముక్కు, మీనము వంటి వెడల్పాటి నేత్రములు నీలివర్ణ కనుగుడ్డు, బాణాకృత కనుబొమ్మలు చూడముచ్చటగా ఉన్నాయి. ఆమె అధరము బింబ ఫలం మాదిరి రుధిర వర్ణంలో నిండు ప్రకృతికి తీసిపోని విధంగా అకళంకంగా ఉన్నాయి. పూర్ణత్వాన్ని సంతరించుకున్న ఆమె గుండ్రని చుబుకం సమర్థత మరియు దీర్ఘత్వం గురించి చెబుతుంటుంది. ఆమె కర్ణాభరణాలు విశాలంగా మరకతాలతో పొదిగి ఉండి అందంగా వ్రేలాడుతున్నాయి. ఆమె చెక్కిళ్ళు కమలవర్ణంలో వెచ్చని కాంతిని వెదజల్లుతున్నాయి. ఆమె మెడ ముత్యాల దండతో అలంకరించబడి ఉన్నది. ఆమె మణికట్టు వలయాలు పీత ఇంద్రనీలపు వర్ణంలో, కటివలయం బంగారంతో విశేషంగా ఉన్నాయి. ఆమె మోకాళ్ళు అమూల్యమైన రత్నాలతో చేయబడ్డ కిరీటాల్లా ఉన్నాయి. ఆమె నడుస్తున్నప్పుడు కాలి అందెలు చేసే ఘల్లుఘల్లుమను శబ్దాలు ఆహ్లాదభరితంగా ఉన్నాయి. ఆమె పొడుగాటి కేశములు నదిలో నిర్మల తరంగాల వలె గాలికి ఎగురుతున్నాయి. ఆమె ధరించిన చంపక పుష్పాలు అసామాన్య పరిమళాలను వెదజల్లుతున్నాయి. బంగారు గంటలతో చేయబడిన పీతవర్ణ పట్టుపరికిణీ, దానికి తగ్గ ఊదావర్ణ రవికె ధరించి దివ్య సౌందర్యశోభితురాలై దర్శనమిస్తోంది పార్వతి.

సేవిత శివాని ఈ పర్యాయం ఏకపర్ణను ఏకధాటిగా వీక్షిస్తోంది. ఆమె దేహం స్వర్ణపీతవర్ణంలో కళాత్మకంగా వెలిగిపోతోంది. ఆమె సుందరవదనం ఆహ్లాదభరితంగా, పవిత్రంగా, ఆనందంగా, స్నేహపూర్వక భావనతో నిష్కల్మషంగా ఉన్నది. ఆమె విశాలమైన లలాటము ఆమె కీర్తి ప్రతిష్టల్ని వ్యక్తీకరిస్తుంది. ఎటువంటి వంకర్లు లేని చక్కని ముక్కు, సూర్యకాంతి సమాన కాంతులు వెదజల్లే కనులు, లత వంటి కనుబొమ్మలు ఆమె సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. ఆమె అధరములు బింబఫలం మాదిరి రుధిర వర్ణంలో ఉన్నాయి. పూర్ణత్వాన్ని సంతరిచుకున్న ఆమె

గుండ్రని చుబుకం ప్రకృతి మరియు వ్యక్తిత్వం గురించి చెబుతుంటాయి. ఆమె ముగ్ధమనోహరమైన చెక్కిళ్ళు ఎర్రగా ఉన్నాయి. పరిమళభరితమైన మల్లెలతో నిండి ఆమె స్వర్ణకకాంతిమయ కేశములు అద్భుతమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా వ్రేలాడుతున్నాయి. బహు సువాసనాభరిత పుష్పాలు ఆమె మెడను మరింత శోభాయమానం చేస్తున్నాయి. వజ్రాలతో పొదగి ఉన్న అద్భుతమైన కర్ణాభరణాలను ధరించి ఉన్నది. మణికట్టు వలయాలు, బంగారు కటి వలయం, రెండు వరసల కాలిపట్టీలు ఆమె శోభను ద్విగుణీకృతం చేస్తున్నాయి. అద్భుతమైన, ఆకర్షణీయమైన బంగారు గంటలతో కూడిన హరితవర్ణ పరికిణికి, ఆ పరికిణి జత కలిసే ఊదా వర్ణ రవికెతో సౌందర్యం ఇనుమడింపగ దర్శనమిస్తోంది ఏకపర్ణ.

సేవిత శివాని ఈ పర్యాయం ఏకపత్లను కన్నార్పకుండా వీక్షిస్తోంది. అమితమైన సౌందర్యంతో, దేహంతో ఎనలేని సొగసుతో, ముఖంలో ఆహ్లాదభరితమైన చిరునవ్వుతో, ముగ్ధమనోహరమైన లావణ్యంతో కనిపిస్తుంది ఏకపత్ల. ఆమె విశాల, గుండ్రని లలాటం విజయం, పరిపూర్ణత్వాలను వ్యక్తీకరిస్తుంది. ఆమె పొడుగాటి సన్నని, మెత్తని కురులు సముద్రంలో నర్మగర్భ అలలు మాదిరి ఉన్నాయి. పొడవైన నాసిక, అకళంక విశాల నేత్రాలు, బాణాకృత కనుబొమ్మలు చూడముచ్చటగా ఉన్నాయి. ఏకపత్ల సైతం తన సోదరీమణుల్లాగే వజ్రాలతో పొదిగి ఉన్న అద్భుతమైన కర్ణాభరణాలను, కటీ వలయం, మణికట్టు, రెండు వరసల కాలిపట్టీలు ధరించి ఉన్నది. అద్భుతమైన, ఆకర్షణీయమైన బంగారు గంటలతో కూడిన నీలివర్ణ పరికిణీ, ఆ పరికిణికి జత కలిసే ఊదావర్ణ రవికెతో దర్శనమిస్తోంది ఏకపత్ల.

అమితమైన గౌరవంతో సేవిత శివాని హిమవంతుని పుత్రికల చరణాలను స్పృశించి పులకించి పోయింది.

మరుసటి రోజు వసంత పంచమి సరస్వతిమాత జన్మదినంగాన కనకాచల మందిరం మరియు పరిసరాలు పుష్పాలతో, విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా శోభిల్లుతోంది. ఆమ్ర, నారికేళ, కదలీ పత్రాలతో క్షేత్రం సంపూర్ణంగా అలంకరించబడి ఉన్నది.

ఇంతటి వేడుకలలో, ఉత్సవాలలో, సత్సంగ కార్యాలలో పాలపంచుకునే దివ్యావకాశం తనకు కలిగినందుకు, అటువంటి అపూర్వమైన అవకాశం ఇచ్చినందుకు ఆదిశక్తికి తన మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకున్నది సేవిత శివాని.

ఈ వేడుకలో **1404** మంది కన్యా సేవితలతో సహా సేవకులు, పరిచారకులు అనేక మంది భాగస్వాములయ్యారు.

వారందరికీ కనకాచల క్షేత్రాన్ని దర్శింపజేస్తోంది సేవితశివాని. దివ్య సోదరీమణులు ఆమెను అనుసరిస్తున్నారు.

దివ్యసోదరీమణుల దర్శన భాగ్యంలో అమితానందభరితురాలైన సేవిత శివానికి ఆ రాత్రి అతి కష్టం మీద నిద్ర పట్టింది. ఆమె మందంగా గాఢ నిద్రలోకి జారుకుంది. తాను పొందిన దివ్యానుభూతికి అంతర్లీనంగా ఉన్న విజ్ఞాన భాండాగారం ఉత్తేజితమయ్యింది. అంత: ప్రబోధకురాలు మేల్కొంది.

# 10. ఆగమ శాస్త్ర పర్వము

కనకాచలంలో సూర్యోదయం ప్రకృతి కాంతను సున్నితమైన కిరణాలతో మీటుతోంది. పులకించిన ప్రకృతి అమితంగా సంతసిస్తోంది. అనిర్వచనీయమైన శివసామ్రాజ్యంలో మంచుపర్వతారణ్యంపై సూర్యకాంతి నేత్రానందాన్ని కలిగిస్తున్నది. సన్నని పవన తరంగాలు ఆమె దేహాన్ని సుతిమెత్తగా స్పృశిస్తున్నాయి. మంచుతో కప్పబడి ఉండడం మూలాన అంతా దృశ్యాదృశ్యంగా కనిపిస్తున్నది ప్రకృతి. దట్టమైన మంచు కనకాచలాన్ని కమ్మేస్తోంది. పరిసరాలన్నీ పుష్పపరిమళాలతో మధురానుభూతిని గొల్పుతున్నాయి. ఇటువంటి సుమధుర కుసుమ పరిమళాలను శ్వాసిస్తూ ఆనందిస్తోంది సేవిత శివాని.

మంచునిండిన మేఘాల నుంచి ప్రసరితమవుతున్న సుందర తేజోమయ కాంతిని వీక్షిస్తోంది ఆమె. ఆ అసామాన్య కాంతిలో గంగ, పార్వతి, ఏకపర్ణ, ఏకపట్లలు దివ్యతేజస్సుతో ధగధగ మెరుస్తున్నారు. వారిని గమనిస్తున్న ఆమెకు నోట మాట రావట్లేదు. వారిని గురించే గడిచిన రాత్రంతా ఆలోచించింది. ఆ నలుగురు దివ్యదేవతామూర్తుల నిండు స్వరూపాలను కనులారా వీక్షిస్తూ వర్ణనాతీత ఆనందానుభూతిని తనివితీరా అనుభవిస్తోంది.

ఆ నలుగురు తోబుట్టువులను ప్రత్యక్షంగా చూసిన సేవిత శివాని తనలోని వినయవిధేయతలు ఉప్పొంగ సాష్టాంగ నమస్కారములు ఆచరించింది.

ఆమె విధేయతకు, విజ్ఞతకు కడునుప్పొంగిన దివ్య సోదరీమణులు ఆమెను మనసారా లేపి హృదయానికి హత్తుకుని తమ నిష్కళంక ఆప్యాయతను ప్రదర్శించారు.

వారి ఆప్యాయతకు నిలువెల్లా కరిగిపోయిన సేవిత శివాని ఉత్తుంగ తరంగంలా తన మనసులో ఎగిసిపడుతున్న ఆనంద కెరటాలను నిలువరింపలేక, నిగ్రహించలేక కన్నీటి రూపంలో బయటికి పంపిస్తోంది. కంటినిండా దివ్యాత్ముల రూపాలను నింపుకొని వారిని చూస్తూ ఇలా అన్నది... " ఓ దివ్యాత్ములారా! మీ నలుగురి అపురూప, అనిర్వచనీయ దివ్య ప్రత్యక్ష దర్శనంతో నాలో ఆనందానికి అవధులు చెరిగిపోయాయి. మీ పట్ల నాకున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానం అంతులేనివి. కాలానికి అతీతమైనవి. ఈ విశ్వసృష్టికి మూలమైన ఆగమాలు మీరు. ఎవరూ వర్ణించలేని విధంగా జీవితాలను ఉద్ధరించగల మహామహిమాన్వితులు మీరు. మీ కళ్ళలోకి సూటిగా, తీక్షణంగా చూసిన వెంటనే మీతో ఏదో తెలియని, మాటల్లో వివరించలేని బంధం ఏర్పడినట్లు అనిపించింది. దయచేసి నా విడిదికి విచ్చేసి నా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన".

సేవిత శివాని విధేయపూర్వక ఆహ్వానాన్ని మన్నించి నలుగురు అక్కాచెల్లెళ్ళు ఆమె విడిదికి వేంచేసారు. అది రెండు గదులు గల విడిది. మొదటి గదిలో మూలన పీఠంపై జగన్మాత ఆదిశక్తి నిలువెత్తు దివ్యమంగళ విగ్రహం, దాని పక్కనే చమురుతో వెలుగుతున్న జ్యోతి ఉన్నాయి. చిన్న స్థాలికంలో మల్లెపూలు, దానిమ్మ ఫలాలు, అరటిపండ్లు జగన్మాతకు నివేదన అర్పించిన రీతిన ఉన్నాయి. రెండవ గది పాకశాల. అందులోనే ఒక మూల శౌచాలయము ఉన్నది. దివ్యాత్ములు నలుగురూ మొదటి గదిలో నేల మీద విస్తార ఆసనంపై ఆసీనులైనారు. సేవితలు వినయంగా వింజామరులు వీస్తుండగా సేవిత శివాని తెచ్చిన ఫలాలను చిరునవ్వులు చిందిస్తూ ఆరగిస్తున్నారు. వారిలో జ్యేష్ఠురాలైన గంగ ఈ విధంగా అన్నది... "సేవిత శివాని నీకు శుభమగుగాక! లోకకళ్యాణార్థం సృష్టికర్త యొక్క వ్యూహంలో భాగంగా మేము ఈ మానవ అవతారాలను దాల్చాము".

అరక్షణం పాటు సేవిత శివాని ఆలోచనానిమగ్నురాలైంది. నలుగురు దివ్య దేవతామూర్తులను వారి అసలు రూపాలలో దర్శనం ఇవ్వమని మనసారా వేడుకొంది.

ఆమె అభ్యర్థనానుసారం... స్వర్ణాభరణ భూషితుడైన బాలవిష్ణువు రూపం దాల్చింది గంగ. ఆ బాలవిష్ణువు అధరం మధురం, వదనం మధురం, నయనం మధురం, హసనం మధురం. సప్తవర్ణాలను వెదజల్లే శ్వేతకమల పుష్పాన్ని ధరించి ఉన్నాడు.

తదనంతరం అపురూప సౌందర్యవతి అయిన బాలాత్రిపురసుందరి అవతారం దాల్చింది పార్వతి. స్వర్ణకిరీటకంఠాభరణాది ఆభూషణములు ధరించి ఉదయిస్తున్న భానుడి వలె తళుకులీనుతూ మల్లెతీగ వంటి సన్నని దేహంతో బంగారు వర్ణంలో మెరిసిపోతోంది. ఆమె ఒలికిస్తున్న చిరునవ్వు తేనేకన్నా సుమధురం. గుప్పున పరిమళాలను వెదజల్లే అందమైన రుధిరవర్ణ కమలపుష్పాన్ని పట్టుకొని దర్శనమిస్తోంది.

అంతటి సుందర అమందాకర మకరంద తేజోమయ రూపాన్ని గాంచిన సేవిత శివాని కనుల కొలనులలో ఆనంద బాష్పాలు సుడులు తిరిగాయి. పరమోద్వేగ పూరితురాలైన ఆమె బాలాత్రిపురసుందరి చరణాలను స్పృశించింది. అంతట బాలాత్రిపురసుందరి ఆమెను అనురాగపూరిత హృదయముతో లేపి ఆలింగనము చేసుకొని... "ఓ దివ్యజనని! నీ భక్తిభరిత పరిచర్యలకు మేము కడు మురిసిపోయాము. కనకాచలంలో నీ సేవలతో పరమానందభరితులమయ్యాము. ఆగమశాస్త్ర అధ్యయనం చేస్తున్న నీవు అజరామర ధన్యతను పొందెదవు గాక!" అని పలికింది.

ఈ లోగా శ్వేత పట్టుపీతాంబరాలతో ధగధగమంటూ ఉదయిస్తున్న భానుని వలె ప్రకాశిస్తూ బాలబ్రహ్మ రూపాన్ని ధరించింది ఏకపర్ణ. మాధుర్యం మూర్తీభవించినట్టు ఉన్నాడు బాలబ్రహ్మ. పీతవర్ణ కమలాన్ని ధరించి మకరందాన్ని చిమ్ముతున్నట్టు కానవస్తున్నాడు.

"ఓ సేవిత శివాని! నీవు నా ప్రియ పుత్రిక శ్యామలవు. విధిలేఖికగా జన్మించి ఈ జీవితాన్ని ఎంచుకున్నావు. ఈ విశ్వానికి ఏకైక దిక్కైన ఆ ఆదిశక్తి సేవలు చేస్తూ తరిస్తున్న నిన్ను చూస్తోంటే నాకు మహదానందంగా ఉన్నది. సవరింపులు ఒనర్చిన ఆగమశాస్త్రాన్ని ప్రపంచానికి

పరిచయం చేసే ప్రథమ స్త్రీమూర్తిగా ఖ్యాతి గాంచెదవు గాక!" అని బ్రహ్మదేవుడు సేవిత శివానిని తన మధుర వచనాలతో ఆశీర్వదించాడు.

"ధన్యురాలను తండ్రి! సోదరుడు నారదుడు కుశలమేనా! నా జననీసహోదరులైన సరస్వతీనారదుల జన్మదినమైన వసంత పంచమి పర్వదినాన దివ్యజ్ఞానాన్ని ఈ ప్రపంచానికి అందించమని జనని సరస్వతి ఆదేశించినది. అమ్మ ఆదేశానుసారం కార్యోన్ముఖురాలినై ఉన్నాను. ఈ మహోన్నత కార్యభారాన్ని నిర్విఘ్నంగా పరిసమాప్తి చేయుటకు మీ దివ్యాశీస్సులు కోరుతున్నాను. విశ్వకళ్యాణార్థమై, మానవాళి అభ్యున్నతికై నా సమస్త శక్తులను ధారపోయుటకు సైతం సిద్ధంగా ఉన్నాను. నా ఆలోచనలకు సానపెట్టి పుటం వేయుటకు మీ సహకారాన్ని అభ్యర్థిస్తున్నాను. మీ దివ్య సహకారంతో శాస్త్రీయపరమైన జ్ఞానాన్ని లోకానికి అందించడంలో తప్పక కృతకృత్యురాలనవుతాను" అని బాలబ్రహ్మతో వచించింది సేవిత శివాని.

ఇంతలోనే లలాటాన మూడో నేత్రంతో, కంఠం చుట్టూ కాలకూట విషసర్పంతో, శిఖన వృద్ధి చంద్రుడితో, బలానికి, నమ్మకాన్ని, ధైర్యానికి, ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి, రక్షణకు సూచికమైన నీలికాంతితో ప్రకాశిస్తూ బాలశివుడి రూపాన్ని ధరించింది ఏకపత్ల. త్రిశూలఢమరుకధారియై దర్శనమిస్తున్నాడు బాలశివుడు. ఈశ్వరుని విషయంలో సర్వమూ మధురంగా ఉన్నది.

బాలశివుడి ప్రత్యక్షరూపం నేరుగా గాంచిన సేవిత శివాని మహోద్వేగభరితురాలై, ఆనందం అవధులు దాటగ ఆయన చరణాలను ఆశ్రయించింది.

"ఓ ధన్యజీవీ! సేవిత శివానీ! నీ భక్తి వైరాగ్యాలు బహు ముచ్చటగానున్నాయి. మా పట్ల నీవు చూపించిన, చూపిస్తున్న ఆదరాభిమానాలు, ప్రేమానురాగాలు, హృదయాన్ని ద్రవింపజేస్తున్నాయి. అకళంకిత మనసుతో నీవు చేసిన సేవలకు ఉప్పొంగిపోయాము. కనకాచల ఆలయ ప్రాంగణంలో వైదిక సత్యాలను మరింత స్పష్టంగా తీర్చిదిద్దాలనే ప్రత్యేక ఉద్దేశంతో ఈ రోజు మేమంతా ఇక్కడ ఉపస్థితులమై ఉన్నాము. ఈ వైదిక సత్యాలు నిత్యకళ్యాణ శ్రేయోదాయకమై, శుభకరమై, మంగళకరమై, హృదయానందకరమై, సర్వజనోద్ధారకమై, నిత్యమై, నిఖిలమై, అఖిలమై, అజరామరమై, అనంతమై, ఆత్మబలతేజోవంతమై, ప్రాతస్మరణీయమై, చిరస్మరణీయమై, సకలజీవ రక్షాబంధనమై వెలుగొందుతాయి. సకల సంప్రదాయాలతో నీవు ఇక్కడ పూజలు సలుపుతున్నావు. నీ భక్తికి తన్మయం చెందాము. నీవు ఆలయ నిర్మాణ విషయంలో, విగ్రహ రూపాకృతి విషయంలో వైదిక సిద్ధాంతాల విషయంలో, ధ్యానసాధన విషయంలో, షడ్గుణాల విషయంలో, చతుర్యోగాల విషయంలో శాస్త్రీయతను అధ్యయనం చేయాలనుకుంటున్నట్టు మాకు తెలుసు. ప్రత్యేకించి సానుకూల శక్తిని విడుదల చేసే మారుతాల యొక్క శాస్త్రీయ విషయాలను అతి ముఖ్యంగా తెలుసుకోగోరుతున్నట్టు మాకు అర్థమవుతున్నది" అన్నాడు సేవిత శివానితో బాలశివుడు.

"ఓ పరమశివా! ఈ విషయమై నాకు మీ దివ్యాశీస్సులు, మార్గనిర్దేశకత్వం కావాలి" అని అతి వినయంగా అర్థించింది సేవిత శివాని.

"ఓ ప్రియ సేవిత శివానీ! మారుతాల యొక్క రహస్యాల చిక్కుముడులను విప్పే దివ్య పద్మసూత్రాలు ఇవిగో"... అంటూ చిరునవ్వులు చిందిస్తూ పరమశివుడు పద్మాలను అందిస్తున్నాడు.

నీలివర్ణ పద్మమైన ఉత్పలను పరమశివుడు, పీతవర్ణ పద్మమైన నిల్పలను బ్రహ్మదేవుడు, రుధిరవర్ణ పద్మమైన కమలమును బాలాత్రిపురసుందరిదేవి, శ్వేతవర్ణ పద్మమైన పుండరీకను శ్రీ మహావిష్ణువు సేవిత శివానికి ఇచ్చారు.

అమితమైన గౌరవముతో ఆ పద్మాలను స్వీకరించి కనులకద్దుకొంది ఆమె. కనులు తెరిచి చూసేలోగా అక్కడ ఎవరూ లేరు. ఏదో కనికట్టు చేసినట్టుగా అందరూ అదృశ్యమయ్యారు. దివ్యాత్ములు ఎక్కడికి పోయారని విస్తుపోతూ వారి గురించి వెతుకుతోంది సేవిత శివాని. ఒక క్షణం పాటు ఆలోచించి, ఇప్పటి వరకు జరిగినదంతా నిజమా? లేదా భ్రమా? అని అనుకోసాగింది.

ఆమె తనతో తాను తనలో తాను మాట్లాడుకుంటున్నట్టు అకస్మాత్తుగా గ్రహించింది. ఏదేమైనా, మధుర సువాసనలు ఇంకా అక్కడ గుప్పుమంటున్నాయి. ఆమె చేతిలో పద్మాలు ఉన్నాయి. వాటిలో దివ్యాత్ములను చూస్తోంది. ఆ పద్మాలు సూచించే దివ్యసందేశాన్ని ఆమె ఇప్పుడు అర్థం చేసుకొంది.

నైపుణ్య ప్రదర్శనలో పద్మసూత్రాలు విశేషమైన సూచననిస్తాయని ఆమెకు తెలిసింది. ఆ పద్మసూత్రాలు నిత్యమూ ధర్మబోధన చేస్తూ ప్రేమానురాగాలను పంచుతాయి. ఈ సూత్రాలు మహోన్నతమైన బోధన చేస్తాయి. కానీ అధ్యయనము, జపము, బోధ (ఉపదేశం), అనుసరణలను మించిన ప్రత్యేక సాధనా మాధ్యమాలను తెలుపవు. ఈ సూత్రాలలో నిగూఢమై ఉన్న విజ్ఞానము ఆనందానుభూతిని వరంగా ఇచ్చే అద్భుత భాండాగారం.

సేవిత శివాని వద్దనున్న నాలుగు పద్మాలు మహోజ్జ్వలంగా వికసితమై, వర్ణభరితమై, శోభాయమానంగా ప్రకాశిస్తూ ప్రకృతి యొక్క సమస్త సౌందర్యాన్ని తమలో ఇముడ్చుకున్నట్టు కనిపిస్తున్నాయి. పద్మపూరేకులు సంపూర్ణంగా విచ్చుకుని నిండుపుష్పాలుగా దర్శనమిస్తున్నాయి. పుష్పాలకు, పత్రాలకు ఉన్న ధృఢమైన కాడలు పొడుగ్గా ఉండి క్షీరగ్రంథులను కలిగి ఉన్నాయి. ఈ పుష్పాల యొక్క పత్రాలు శరీరం యొక్క పదునైన అంచుగా ఉండి విస్తారమై, గుండ్రని చషకాకృతిని సంతరించుకుని ఉన్నాయి. ఈ చషకాకృతి పుష్పాలు దగ్గరకు ముడుచుకుని లోన చిన్ని చిన్ని శూన్య ప్రదేశాలను కలిగియున్నాయి. ఈ పుష్పాలు ఆత్మజీవన సౌందర్యానికి సంబంధించిన ప్రేమానురాగాలు, ఆనందాప్యాయతలు వంటి అంతర్నిబిడ లక్షణాలను తెలుపుతాయి. చషకాకార పత్రాలు మధ్యలో చుక్కని కలిగి ఉండి నీటి బిందువులను సేకరిస్తాయి. ఈ పుష్పాలు నాడులను సైతం కలిగియుండి అతి ప్రకాశవంతంగా మెరుస్తున్నాయి.

ఇంతటి సౌందర్యాన్ని ఇముడ్చుకున్న పుష్పాలను తిలకిస్తూ... "వాస్తవంగా అవి ప్రకృతి యొక్క సహజమైన ఆభూషణాలు. పుష్పములు

తమ ఆనందం కోసం వికసితమై హృదయవనంలో అంతులేని ఆహ్లాదాన్ని నింపుతాయి. వనాలు, పుష్పాలు జీవితాన్ని ఆనందమయం చేస్తాయి" అని అనుకుంది సేవిత శివాని.

ఉత్పల నీలివర్ణ పుష్పం మహాద్భుత కాంతిని వెదజల్లుతూ శక్తికి, రక్షణకు, విశ్వాసానికి, ధైర్యానికి, బలానికి సూచికగా నిలుస్తూ ఇలా అంది... "ఓ మహాధన్యజీవి! సేవితశివాని! మొట్టమొదటగా ఆగమశాస్త్రాన్ని నందీశ్వరునికి వరంగా ఒసిగాడు మహేశ్వరుడు. ఈ అమర ఆగమశాస్త్రాన్ని సప్తర్షులకు అందించాడు నంది. నీవు సవరణలు చేసిన దివ్య ఆగమశాస్త్రాన్ని సమస్తులకు అందించాలన్నది మా అభిమతం."

కమలము శక్తికి, సంకల్పమునకు, కార్యోన్ముఖత్వానికి, నిశ్చయత్వానికి ప్రతీకయైన రుధిరవర్ణ కాంతిని వెదజల్లుతూ... "ఓ మహాభక్తశిఖామణి సేవిత శివాని! నీ భక్తిభరిత సేవలను అందుకుంటున్న నేను మహదానందానుభూతిని పొందాను. కావున నీకు శక్తి విజ్ఞానాలను వరంగా ఇస్తున్నాను. ఇప్పుడు మమ్ములను మా యోగిని రూపాలను ధరించి దర్శనమిచ్చే భాగ్యాన్ని ప్రసాదించు" అని పలికినది.

వారు ఈ పుష్పాలనుంచి శాంతి, కాంతి, ప్రేమ, శక్తి వంటి అద్భుత శక్తులు గల యోగినులుగా అవతరించారు.

"ఓ సేవిత శివాని! ప్రేమ, దయ, కరుణ హృదయం యొక్క అసలు సిసలైన ప్రకృతిని, స్వచ్ఛతను మరియు హృదయము యొక్క సమస్త లక్షణములను యోగిని క్రియపాద సూచిస్తోంది. ఆలయ నిర్మాణంలో మూలవిగ్రహాల రూపకల్పనలో వివిధ రకాల దైవ సంబంధిత కార్యాలలో ఇవి నిత్యావసరాలు." అని అరుణ వర్ణ కమలం వివరించింది.

యోగిని చార్యపాద అయిన పీతవర్ణ కమలమైన నిల్పల నిత్యపూజకు సంబంధించిన నియమ నిబంధనలను, సంప్రదాయములను, పద్ధతులను పరిష్కారాలను సూచిస్తుంది.

యోగిని యోగపాద అయిన నీలివర్ణ కమలమైన ఉత్పల ఇంద్రియాలపై విజయానికి, జ్ఞానానికి, విజ్ఞానానికి, మానసిక క్రమశిక్షణకు సూచికగా నిలుస్తుంది.

యోగిని జ్ఞానపాదమైన శ్వేతవర్ణ కమలమైన పుండరీక ఆధ్యాత్మికోన్నతికి, సంపూర్ణ మానసిక స్వచ్ఛతకు, వాస్తవిక జ్ఞానానికి, విముక్తికి సూచికగా నిలుస్తుంది. సప్తవర్ణ సంశోభితమైన కిరణాలు సేవిత శివాని శరీరమంతా ప్రసరించడంతో ఆమె మహాశక్తి వంతురాలైంది. సంపూర్ణ ఆత్మ సంతృప్తిని పొందుతోంది.

సేవిత శివాని వాటిలో నాలుగు స్త్రీరూపాలను చూస్తోంది. వాటిని స్పష్టంగా గమనిస్తోంది. వారందరూ ఒకే విధంగా కనిపిస్తూ ఉన్నారు. పున్నమిచంద్రుడిలా ప్రకాశిస్తున్నారు. స్వర్ణపీత ఛాయగల శరీరాలు, నల్లని కురులు, ఆకర్షించే ముఖ కవలికలు, లాలాజలాన్ని సైతం చూడగల గుండ్రని నాజూకైన మెడ, ఖడ్గపు అంచు వంటి నాసికలు, కాంతివంతమైన కళ్లు ,మిరమిట్లు గొలిపే సౌందర్యంతో శోభిస్తున్నారు. ఆకర్షణీయమైన వక్షోజాలు, కోకిల కూత వంటి సుమధుర వాక్కును కలిగి వివిధ వర్ణాల వస్త్రాలలో చూడడానికి బహుముచ్చటగా ఉన్నారు.

యోగిని క్రియాపాద అరుణ వస్త్ర ధారిణియై ఉన్నది. అన్ని వర్ణాల కన్ననూ ఎరుపు వెచ్చనైనదని సేవిత శివానికి తెలుసు. సాధారణంగా వాగ్ధాటిగల వారు, నలుగురిలోనూ కలుపుగోలుగా ఉంటారు. ఎరుపును ఎక్కువ ఇష్టపడతారు. పురుషులు అనేక పర్యాయాలు ఎరుపునే ఎంచుకొంటుంటారు. ప్రతికూల కోణంలో నుంచి విశ్లేషించినట్లైతే ఎరుపు అహంకారానికి, కోపానికి సంకేతం. పురోగతికి, ఆనందానికి ప్రతీక ఎరుపు. వధువులు ఎరుపు వస్త్రాలను ధరిస్తుంటారు. సాధారణంగా ముఖద్వారాలు కూడా ఎరుపు రంగులోనే ఉంటుంటాయి. ఎరుపు మంగళకరమైన రంగు. కావున దానిని మంగళవారానికి ప్రతీకగా చూస్తుంటారు. ఎర్ర గులాబీలు గాఢమైన ప్రేమకు ప్రతిరూపాలు. కెంపు అంగుళీకములను ఎడమ చేతికి ధరిస్తుంటారు. కుజుని రంగు ఎరుపు. ఈ గ్రహమే ఓ యుద్ధభూమి. శక్తికి, ఉడుకురక్తానికి, వెచ్చదనానికి సూచిక ఎరుపు. ప్రమాదానికి సమానార్థకం ఎరుపు. రక్తం యొక్క వర్ణం ఎరుపు. జీవనానికి, మనుగడకు ఆధారం ఎరుపు. గాఢాసక్తికి కామవాంఛకు సైతం ప్రతీక ఎరుపు. కలలను, కోరికలను సాకారం చేసుకునే దశలో ఎరుపు ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని, శక్తిని, యుక్తిని, ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, కార్యోన్ముఖతను పెంచి భయాందోళనలను రూపుమాపుతుంటుంది ఎరుపు. శరీర దారుఢ్యానికి, దృఢ సంకల్పానికి మరియు ధైర్యానికి, లైంగిక సమస్యలను అధిగమించడానికి, శక్తిని, సామర్థ్యాన్ని ఉత్తేజితం చేయడానికి ఎరుపు రత్నాలను వాడుతుంటారు.

యోగిని చార్యపాద పీతవర్ణ వస్త్రములు ధరించియున్నది. పసుపు ఛాయ అర్థాన్ని సూచిస్తుంది. స్వచ్ఛమైన, కాంతివంతమైన పసుపు రంగును అతిసులువుగా వీక్షించవచ్చు. ఇతర రంగులను వీక్షించడంలో అంధత్వం కలవారు పసుపు రంగును సునాయాసంగా చూడగలరు. సృజన శక్తికి, మేధోసంపత్తికి ప్రతీక పసుపు. వివేకానికి, విజ్ఞానానికి సూచిక పసుపు, ఆనందానికి, ఆహ్లాదానికి సంకేతం పసుపు. మేధావులు సాధారణంగా పసుపు రంగును ఇష్టపడుతుంటారు. పసుపువర్ణ పుష్పాలు స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపాలు. స్వర్ణపీత వర్ణము సూర్యుని సూచిస్తుంది. కాబట్టి ఇది భానువారానికి ప్రతీకగా నిలుస్తుంది. తేజోభరితమైన సూర్యకిరణంలో పసుపు రంగు స్పష్టతను, అవగాహనను వృద్ధి పొందిస్తుంది. హరితపీత వర్ణము మోసానికి, అసంతృప్త భావానికి, నారింజపీతవర్ణం ప్రతిష్ఠాపన భావానికి, స్వచ్ఛమైన పీతవర్ణము నిర్మలమైన మనసునకు సూచికలుగా నిలుస్తాయి. పసుపు రంగు మానసిక ప్రశాంతతను కలిగిస్తుంటుంది. మేధస్సును పదును పరుస్తుంది. భయాన్ని, ఆందోళనను దూరం చేస్తుంది. నిరాశ నిస్పృహలను అంతమొందిస్తుంది. అలసటను తరిమేస్తుంది. నాడీ క్రియాశీలత్వాన్ని పెంపొందిస్తుంది. ప్రతికూలభావాలను నశింపచేస్తుంది. ఉద్రేకాన్ని నీరుగారుస్తుంది. పీతవర్ణ రత్నాలు వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచుతాయి. కావున ఈ రత్నాలు రచయితలకు, వక్తలకు బహు ఉపయోగకరమైనవి. అంతేకాకుండా ఈ రత్నాలు కదలికలను, మానసిక అవగాహనను ఉత్తేజపరుస్తాయి. నిర్ణయ సామర్థ్య నైపుణ్యాలను పెంపొందించడంలో బాగా ఉపయోగపడతాయి.

యోగిని యోగపాద నీలివర్ణ దుస్తులు ధరించియున్నది. నీలి రంగు చల్లగా, హాయిగొల్పే విధంగా ఉంటుంది. ఆకాశం, సముద్రం, నిద్ర, వెన్నెల కూడా నీలివర్ణంలోనే ఉంటాయి. పూర్వీకులు ఆకాశాన్ని సూచించడానికి వైఢూర్యాన్ని ఉపయోగించేవారు. నీలిరంగు కన్యకు ప్రతీకగా నిలుస్తుంది. స్వచ్ఛమైన నీలి రంగు ప్రేరణకు, నిజాయితికి, ఆధ్యాత్మికతకు ప్రతిబింబంగా నిలుస్తుంది. సహజంగా మితవాదులు నీలిరంగుని ఇష్టపడతారు. నీలిరంగు నిర్మలత్వాన్ని సూచిస్తుంది. పిల్లలు ఉన్న ఇంట్లో నీలి రంగు వాతావరణం ఆహ్లాదభరితంగా ఉంటుంది. గాఢనీలిరంగు సత్యానికి, విధేయతకు ప్రతీక. సౌమ్యత్వానికి సూచికగా నీలిరంగు నిలుస్తోంది. కాబట్టి ఇది బుధవారానికి (సౌమ్యవారానికి) ప్రతీకగా స్థిరపడింది. ప్రశాంత చిత్తాన్ని పాదుగొల్పడానికి ఇంద్రనీలము, మానసిక శక్తి పెంపుదలకు నీలి పుష్పరాగము బాగా ఉపకరిస్తాయి. యవ్వనానికి చిహ్నం నీలం. వ్యక్తీకరణ నైపుణ్య పెంపుదలకు ప్రతీక నీలం. రక్షణను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, శక్తిని కలిగించుటకు మణికట్టు కడియాలలో పెడతారు. ఉన్నత సిద్ధాంతలకు అమూల్యమైన ప్రతీక నీలం. విస్తృతత్వ భావాన్ని కలిగిస్తుంది నీలం. అందుకే చిత్రకారులు విస్తృతిని తెలపడానికి నీలాన్ని వాడుతుంటారు. ముందుచూపును పెంచుతుంది నీలం. ఈ వర్ణము కలిగి ఉండే నిర్మల తరంగం వ్యక్తీకరణకు సహాయపడుతుంది.

నిద్రాణమై ఉన్న శక్తిని సైతం ఉత్తేజ పరుస్తుంది నీలం. ఉపశమనానికి, మానసిక ప్రశాంతతకు, వ్యక్తీకరణ సామర్థ్యం పెంపుదలకు ఉపకరణముగా పనిచేస్తుంది. ఆందోళనను, ఆగ్రహాన్ని, నిరాశనిస్పృలను పారద్రోలి మనస్సును నిర్మల పరచడంలో ఎంతో అద్భుతంగా తోడ్పడుతుంది నీలం. భావవ్యక్తీకరణ ప్రవాహాన్ని, క్రొంగొత్త విషయాల సేకరణలో విశాల దృక్పథాన్ని, మనో నిర్మలత్వాన్ని కలుగజేస్తుంది. చపలచిత్త ఉద్వేగాలను చిత్తుచేసి స్థిరమైన మానసిక చిత్తాన్ని పెంపొందిస్తాయి నీలపు రాళ్ళు. నిద్రలేమి, పీడకలలతో బాధపడుతున్న వారికి దివ్యౌషధంగా పనిచేస్తుంది నీలం. ప్రేరణను కలిగించడంతో పాటు వ్యక్తీకరణలో నాణ్యతను కూడా పెంచుతుంది.

ధవళ వస్త్రాలలో అద్భుతంగా శోభిల్లుంతోంది యోగిని జ్ఞానపాద. స్వచ్ఛతకు సంకేతం శ్వేతం. అనేక దేశాలలో కన్నెతనానికి ప్రతిరూపమైన శ్వేత వస్త్రాలను ధరిస్తుంటారు వధువులు. శ్వేతం అంటే కరుణ. అంత్యక్రియలలో కూడా శ్వేత వస్త్రాలను ధరిస్తుంటారు. శ్వేతాన్ని సోమవారానికి ప్రతీకగా కొలుస్తుంటారు. శ్వేత పుష్పాలు విధేయ పూర్వక ప్రేమకు అమూల్య చిహ్నాలు. నిక్కచ్చిగా చెప్పాలంటే శ్వేతం ఓ వర్ణం కాదు. అది సమస్త వర్ణాల సమాహారం. సంపూర్ణ కాంతిశక్తి. సంపూర్ణ శక్తిని కలబోసుకున్న కారణంగా స్పష్టతను చేకూరుస్తుంటుంది. అకళంక తరంగాలు కలిగి ఉన్న వర్ణం. అడ్డంకులను అప్రతిహతంగా నిర్మూలించే వర్ణం. సరికొత్త కార్యాల శుభారంభానికి తెలుపునే సంప్రదాయంగా ఉపయోగిస్తుంటారు. మానసిక స్పష్టతను, స్వచ్ఛతను, ఆలోచనల్లో ఉన్నతిని, ఆత్మనిగ్రహ సామర్థ్యాన్ని, క్రోధావేశ నియంత్రణను, ఆత్మిక శక్తి పెంపుదలను చేకూరుస్తుంది తెలుపు. చంద్రుడు అధిపతిగా వ్యవహరించే తెలుపు రత్నపురాళ్ళు నిద్రలేమిని పారద్రోలి మానసిక శక్తిని కలిగిస్తాయి. అంధకారం నుంచి రక్షణ కలిగించడంతో పాటు ఉజ్జ్వల భవిష్యత్తును ప్రసాదిస్తాయి. ఇతర రత్నాల శక్తిని ద్విగుణీకృతం చేస్తాయి శ్వేతరత్నాలు. సమస్త వర్ణాలను తనలో ఇముడ్చుకునే ఏకైక వర్ణం శ్వేతం. ఎటువంటి ఇతర వర్ణ రాళ్ళకైననూ ప్రత్యామ్నాయంగా ఉపమోగపడతాయి తెలుపు రాళ్ళు.

నిత్యసుకృత్యాల స్వచ్ఛతకు, ధర్మబద్ధ జీవనానికి, బంధాపేక్ష నిర్మూలనకు ప్రతీకయైన తళుకులీనే శ్వేతకాంతిని విడుదల చేస్తూ యోగిని జ్ఞాన పాద ఇలా అన్నది... "ఓ సేవిత శివాని! 'ఆగమ' అను పదం యొక్క నిర్వచనాన్ని అర్థం చేసుకొనుము. 'ఆగమ' అనునది సంయుక్త పదం. ఆంగ(ఆగ), గంమ్ (గమ్), మ్ంఅ(మ)గా పదాన్ని విభజించవచ్చు. "అ" అనగా కదలిక అని వేదార్థం. "గమ్" అన్న ధాతువు "వెళ్ళుము" లేక "ఇవ్వుము" అన్న అర్థాలను సూచిస్తుంది. "ఆ" అను అక్షరం వాస్తవానికి అత్యంత ప్రశంసనీయమైంది. సూర్యుడి లాంటి గ్రహాలను సైతం ఆకర్షించగల సంపూర్ణ రుధిరమయ అక్షరం. ఇది ఆకర్షణ సిద్ధాంతం యొక్క ముడిని విప్పుతుంది.

"ఓ మహాదివ్య యోగిని యోగపాద! ఆలయంలో ఆకర్షణ సిద్ధాంతం యొక్క ప్రాముఖ్యత పట్ల నాకు అవగాహన కలిగించ వేడుకుంటున్నాను. మీకు సర్వదా ఋణపడి కృతజ్ఞురాలై ఉంటాను" అని వేడుకొంది సేవిత శివాని.

క్రియాపాద వైపు చూసింది యోగిని యోగపాద. ఆమె వీక్షణను అర్థం చేసుకున్న క్రియాపాద ఈ విధంగా సెలవిచ్చింది... " ఓ సేవిత శివాని! యోగిని యోగపాద "ఆగమ" అను పదం యొక్క నిర్వచనాన్ని వివరించడం పూర్తి గావించిన పిదప నీ సందేహాలన్నింటినీ మేము నివృత్తి చేస్తాం".

యోగిని యోగపాద కొనసాగిస్తూ...' 'సంయుక్త పదమైన "ఆగమ" ఆకర్షణ సిద్ధాంతాన్ని వివరిస్తుంది".

విభాజిత పదంలో ధాతువు "గ" అనగా "చేరుట" లేదా "సమీపించుట". విభాజితపదమైన "ఆగ"కు "పర్వతం, వృక్షం, లేదా సప్త సంఖ్య" అను అర్థాలు కూడా ఉన్నాయి.

విభాజిత పదమైన "గం" అను ధాతువు అనేక అర్థాలు కలిగి ఉంది."గం" అనే ధాతువు 'దూరంగా వెళ్ళుము' అని, 'మరణం' అని, 'లైంగిక వాంఛ' అని, 'పృధ్వీ మండలానికి మోకాలిపై లేదా తలక్రిందులుగా ప్రయాణం' అని, 'విధేయత' అని, 'స్పష్టీకరణ' అని, 'వివరణ' అని మొదలైన అర్థాలను సూచిస్తుంది.

విభాజిత పదమైన "మ" అను ధాతువును వేదాలలో ఉపయోగిస్తారు. రుద్రుడికి నామంగా "మ"ను కొలుస్తారు.

"ఓ సేవిత శివాని! ఇకపై మేము నిన్ను ప్రేమతో "శ్యామల" అని పిలుస్తాము" అని చెప్పింది యోగిని యోగపాద. అంగీకార సూచకంగా తలూపింది సేవిత శివాని.

"శ్యామల! ఈ సృష్టి అనేక వైవిధ్యభరిత విశ్వజనీన సూత్రాలచే నడుస్తున్నది. ఆకర్షణ సిద్ధాంతాలు, తరంగాలు, శక్తి, కారణము-ఫలితము, బంధనం, నిత్య రూపాంతర మార్పు, క్రియ, గతి, లయ, ఆయాస్కాంత శక్తి దైవిక ఏకీకరణ, క్షమాగుణం, సమృద్ధి, నిష్కామ ప్రేమ, కృతజ్ఞత,

త్యాగం, లింగ సిద్ధాంతం, సభ్యత, మానవీయత వంటి అనేక సూత్రాల ఆధారంగా సృష్టి గమనం నిరాటంకంగా కొనసాగుతోంది" అని వివరించింది యోగిని యోగపాద.

సమస్త విశ్వజనీన సూత్రాల సమాహారమే "ఆగమాలు". ఈ విశ్వజనీన సూత్రాలు ప్రత్యేకంగా శక్తి, ప్రకృతి సిద్ధాంతాలు, దిక్కులు, నీటి యొక్క శక్తిని, ప్రదేశం యొక్క ఆకారాన్ని, శిల్పకళలు, ఆలయ నిర్మాణానికి సంబంధించిన నిర్మాణ శాస్త్రం మొదలైన వాటి గురించి బలంగా విశదీకరిస్తాయి "ఆగమాలు". దైవారాధన, ఆధ్యాత్మిక జ్ఞానం, యోగ, సమయ పాలన, మానసిక ప్రశాంతత వంటి విషయాలను కూడా ప్రస్తావిస్తాయి "ఆగమాలు".

"ఓ శ్యామల! మానవాభ్యుదయ వాంఛాపూరిత సుమనస్కురాలా! ఇంతే కాకుండా ఆలయ నిర్మాణ ప్రదేశం, నిర్మాణ పరికరాలు, కొలతలు, మలుపులు, విగ్రహం- దానికి సంబంధించిన ప్రత్యేకతలు వంటి విషయాలను సైతం "ఆగమాలు" బోధిస్తాయి. స్థలము, తీర్థము, విగ్రహము ఇవి మూడు అతి ముఖ్యమైన విషయాలు.

ప్రతి ఆగమము నాలుగు భాగాలుగా విభజించబడింది. ప్రథమ భాగము సైద్ధాంతిక మరియు ఆధ్యాత్మిక జ్ఞాన సంబంధిత విషయాలను, ద్వితీయ భాగము యోగము, మానసిక ప్రశాంత చిత్తము సంబంధిత విషయాలను, తృతీయ భాగము ఆలయ నిర్మాణ, శిల్పకళ, విగ్రహ కొలమానములకు సంబంధించిన విషయాలను, చతుర్థ భాగము. సంప్రదాయాలు, పండుగలు, మతాచారాలు వంటి సంబంధిత విషయాలను కలిగి ఉంటాయి.

ఆగమాలు రెండు రకాల గ్రంథాలను ఏకీకృతం చేస్తాయి. మొదటి గ్రంథం ప్రతిష్ఠాపిత విగ్రహం యొక్క దృశ్యమాన కొలతల గురించిన వివరణను, రెండవ గ్రంథం ఆరాధన సంబంధిత వివరాలను తెలుపుతాయి.

దైవాన్ని సమీపించడానికి జప, ధ్యాన, హోమ, అర్చన అను నాలుగు మార్గాలున్నాయని "ఆగమాలు" ఉద్బోధిస్తున్నాయి. ఈ నాలుగింటిలోనూ "అర్చన" శ్రేష్ఠమైన ప్రక్రియ. ఈ విశ్వాసంపైనే ఆగమ శాస్త్రం ఆధారపడి ఉన్నది.

ఆలయంలో దైవారాధనకు అనుసరించాల్సిన సంప్రదాయాలు, నియమావళికి సంబంధించినది ఆగమ శాస్త్రం. విగ్రహాలకు, ఆలయ ఆకారాలకు పాటించాల్సిన నియమాలను తెలుపుతుంది. పూజనీయ విగ్రహం ఉంటేనే సంప్రాదాయాలు వర్తిస్తాయి. ఆలయ నిర్మాణంలో ఎటువంటి పొరపాటు జరుగరాదు. వీటికి సంబంధించిన వివరాలను సమస్తం ఆగమ శాస్త్రంలో పొందుపరచబడి ఉన్నాయి.

ఇదంతా శ్రద్ధగా ఆలకించిన సేవిత శివాని "ఆగమం" అనగా "ఓ సంప్రదాయ పద్ధతి" అనే భావార్థాన్ని ఏర్పరుచుకున్నది. "ఆగమం" అనగా స్థల, జల, శిల, శిల్ప, సంకల్ప, ఆకర్షణ సిద్ధాంతం, తరంగ సిద్ధాంతం, శక్తి సిద్ధాంతం, కారణ-ఫలిత సిద్ధాంతం, అయస్కాంత శక్తి సిద్ధాంతం, గతి సిద్ధాంతం, క్రియా సిద్ధాంతం మొదలగు వైవిధ్యభరిత విశ్వజనీన సిద్ధాంతాలను విశదీకరించేది.

"ఓ పరమ భక్తాగగణ్యురాలా! ఆ విశ్వజనని సమస్త శక్తులలలోనూ ఉన్నది. అన్నింటికన్నా ప్రప్రథమమైన శక్తి కాలం. సృష్టి ఆవిర్భావానికి, సృష్టి వినాశనానికి హేతువు. ఆ జగజ్జనని "శూన్యం"గా సైతం ఉనికిలో ఉన్నది. ఈ శూన్యంలో నుంచే విశ్వనిర్మాణానికి కావల్సిన వస్తు సముదాయం ఏర్పడుతుంది. ఆ జగదీశ్వరి, సర్వలోకైక మాత విశ్వ ఆవిర్భావ శక్తిని సూచిస్తూ అనేక అవతారాలు దాల్చింది. ఆమె కరుణ వలన అవని ఏర్పడింది. ఆమె సమస్త ప్రకృతికే జనని. భూమిపై సమస్త చరాచర జీవావిష్కృత కారిణి. అణువుఅణునా శక్తి రూపంలో కొలువై ఉన్న దివ్యమాత ఆదిశక్తి. తన శరీరానికి ప్రతిరూపమైన ధరణి ద్వారా సమస్త జీవులను పోషిస్తోంది. అంతిమంగా ఈ జీవులన్నింటిని, జీవులందరినీ తనలో ఐక్యం చేసుకొని జనన మరణాలనే మాధ్యమం ద్వారా సృష్టి గమనాన్ని నిర్దేశిస్తోంది. "పునరపి జననం, పునరపి మరణం" అను విశ్వసిద్ధాంతం ద్వారా సృష్టి చక్రాన్ని నడిపిస్తోంది. ఏదో అంతుపట్టని, అంతుచిక్కని దివ్యశక్తిగా ఉనికిలో ఉన్నది.

ఈ దివ్యశక్తి ప్రతిదాన్ని, ప్రతి ఒక్కరిని గుప్పిట పట్టి ఉంచుతుంది. "ఆకర్షణ సిద్ధాంతం" అనే విషయ పరిజ్ఞానం ద్వారా ఆ జగన్మాత అనితర సాధ్యమైన శక్తిని అనుభూతి చెందవచ్చు. "సానుకూల శక్తిని సానుకూల శక్తి ఆకర్షిస్తుంది" అన్న సూత్రంపై "ఆకర్షణ సిద్ధాంతం" ఆధార పడి ఉన్నది.

మన పంచేంద్రియాల ద్వారా అనుభూతి చెందే ప్రతి అనుభవం ప్రకంపనల రూపకంగా మనోతీరాలకు చేరుతుంది. ఈ సృష్టిలో ఏదీ కూడాను విశ్రాంతి తీసుకోదు. నిరంతరం చలిస్తూనే ఉంటాయి. అవిశ్రాంతంగా ప్రకంపిస్తూనే ఉంటాయి. " ఈ సమస్త విశ్వం ఓ ప్రకంపనం, ఓ కదలిక. ఎత్తైన ప్రదేశాల నుంచి నీరు దిగువ ప్రదేశాలకు నిరాటంకంగా ప్రవహిస్తున్నట్టు శూన్యంలో ఉన్న ప్రతి వస్తువును భూమి ఆకర్షిస్తుంది. ఇది ప్రకృతి ధర్మం. ఇదే విధంగా వస్తువునకు మనిషి కూడా ఆకర్షించబడతాడు. ఈ ఆకర్షణ దేహంలోని రసాయనాలు, మనసు ఆడే క్రీడ. మనసులు పుష్పాల్లాంటివి. సమయం ఆసన్నమైనప్పుడే అవి విచ్చుకొంటాయి. ఉదాహరణకు సుగంధ పరిమళాలు ఆకర్షించడంలో చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఈ ప్రక్రియలో నాసిక ముఖ్యభూమిక వహిస్తుంది. మీ కలల్ని సాకారం చేసుకోవడానికి మనసును నిర్దేశిత లక్ష్యంపై కేంద్రీకృతం చేస్తే శరీరంలోని సమస్త శక్తులు ఏకీకృతమై, సంఘటితమై శక్తివంతులుగా తీర్చిదిద్ది లక్ష్యసాధన దిశగా నడిపిస్తాయి. భూమిపై పడే వస్తువులు వాటి అంతర్లీన శక్తి ద్వారా కాకుండా భూమి యొక్క ఆకర్షణ శక్తి ద్వారా క్రింద పడుతుంటాయి. వస్తువు యొక్క అంతర్లీన ఆకర్షణ శక్తి, భూమి ఉపరితలాన ఉండే శక్తి అంతరిక్ష వస్తు సముదాయాన్ని వాటి వాటి స్థానాల్లో ఉండేలా చేస్తుంది" అని విశ్వసూత్రాలను వివరించింది యోగిని మహాపాద.

క్రియాపాద వంక సందేహవదనంతో వీక్షిస్తూ సేవిత శివాని ఇలా అడిగింది... "ఓ దివ్య యోగిని క్రియాపాద! మీరు వివరించిన శాస్త్రం

స్థల వాస్తు, జలవాస్తు, శిలావాస్తు, శిల్పవాస్తు, లోహవాస్తు అన్నింటిని మించి సంకల్పవాస్తు వంటి అంశాలను విశదీకరిస్తుంది గాన ఈ శాస్త్రాన్ని వాస్తు శాస్త్రంగా అభివర్ణించవచ్చా?"

ప్రేమ, ఆప్యాయత, అనురాగం వంటి దివ్య భావాలు సుందర మందార హాసిత వదనంలో ఉప్పొంగే యోగిని క్రియాపాద ఇలా సెలవిచ్చింది... "ముమ్మాటికి అభివర్ణించవచ్చును. వాస్తు శాస్త్ర సంబంధిత సిద్ధాంతాలు సమస్తం ఆలయ నిర్మాణాకారాల్లో పొందుపరచబడి ఉన్నాయి. ఈ సిద్ధాంతాలు అన్నీ సానుకూల అప్రహిత శక్తిని ఆలయంలో వెదజల్లుతాయి. ముఖ్యంగా వాస్తుశాస్త్రం స్థలం, జలం, కుండం(కోనేరు), విగ్రహం వంటి వాటి గురించి కేంద్రీకృతంగా వివరిస్తుంది. ఇవన్నీ సైతం ఆలయంలో సౌందర్యాన్ని పెంచి సానుకూల ఆధ్యాత్మిక శక్తిని నింపి, భక్తిభరిత వాతావరణాన్ని నెలకొల్పి యాత్రికులను తన్మయత్వంలో ముంచడంలో తోడ్పడుతాయి. వాస్తుశాస్త్ర సిద్ధాంత ప్రకారం నిర్మిత ఆలయం దివ్యతేజస్సును ఇముడ్చుకుని భక్తుడిలో నిద్రాణమై ఉన్న స్ఫూర్తిని మేల్కొల్పి గూడుకట్టుకుపోయి ఉన్న అహాన్ని అంతమొందించి ఉన్నత భావ చిత్త స్థాయికి తీసుకెళ్తుంది. విధాత యొక్క అద్భుత, అనిర్వచనీయ నిర్మాణ చాతుర్యానికి యాత్రికులు విస్తుపోక తప్పదు. ఆలయ నిర్మాణానికి కావలసిన వస్తు సముదాయం, కొలతలు, మలుపులు, వాయు ప్రసరణ, కాంతి ప్రసరణ మొదలయిన వాటి నుంచి విగ్రహ ప్రతిష్టాపన, స్థలం వరకు సమస్త విషయాలను విపులంగా వ్యక్తీకరిస్తుంది వాస్తు శాస్త్రం. ఇన్ని నిర్మాణ సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన ఆలయం పరమ పవిత్రమై, నిత్యశోభాయమానమై, అపూర్వతేజోదాయకమై, నిరాటంకంగా సానుకూల శక్తిని వెదజల్లుతూ, యాత్రికులను భక్తి పారవశ్యంలో ముంచుతుంది.

భూమి యొక్క ఆయస్కాంత తరంగం దట్టంగా వ్యాపించే చోట ఆలయాన్ని నిర్మించాలి. ఉత్తర, దక్షిణ ధృవాల వద్ద ఒత్తిడితో విద్యుదాయస్కాంత తరంగాల ఆవిర్భావంతో ధనాత్మక శక్తి సమృద్ధిగా జనించే స్థలంలో ఆలయాలను నిర్మించాలి. భూమిపై అత్యంత శక్తిజనిత కేంద్రాలలో మాత్రమే ఆలయాలను వ్యూహాత్మకంగా నిర్మించాలి.

భూమిపై శక్తి కేంద్రీకృతమైన కేంద్రాలు ప్రత్యేక శక్తిరేఖల ద్వారా అనుసంధానించబడతాయి. విద్యుదాయస్కాంత క్షేత్రం కలిగి ఉన్న మూలాన భూమిలోని ధనాత్మక శక్తి అత్యంత ఉత్తేజితంగా ఉంటుంది. అనేక పరమ పవిత్ర ఆలయాలు ఇటువంటి శక్తి కేంద్రాల సమీపాన నిర్మించబడ్డాయి.

ఉత్తర, దక్షిణ ధృవాల వద్ద ఒత్తిడి మూలాన వ్యాప్తి చెందే విద్యుదాయస్కాంత తరంగాల కారణంగా అమితంగా జనించే సానుకూల శక్తి కలిగిన స్థలాలు అనేకం. భూమిలో ఉన్న రాళ్ళు , రప్పలు, రత్నాలు భూమిలోని విద్యుదయస్కాంత శక్తులతో పాటు అనేక శక్తులకు ప్రేరేమితమవుతాయి. ఈ శక్తులు గ్రహం యొక్క అంతర్గత చర్యల వలన గ్రహం చుట్టూ ఉన్న శక్తి కేంద్రకాల వలన ఉత్పన్నమవుతాయి.

సూర్యుడి నుంచి మూడవ గ్రహం భూమి. సౌర కుటుంబంలోని అష్టగ్రహాలలో అతి పెద్ద జలగ్రహం. సౌర కుటుంబం యొక్క నాలుగు భౌతిక గ్రహాలలో సైతం ఇది అతి విశాలమైన జలగ్రహం. అత్యంత సమృద్ధిగా నీరు ఉండటం మూలన "నీలిగ్రహం"గా భూమి ప్రత్యేకతను సంతరించుకుంది.

భూమి యొక్క సంపూర్ణ ఉపరితలంలో దాదాపు 70.8% భూఉపరితలం సముద్రాలు, ఖండాలు మరియు దీవులను కలిగి ఉంది.

భూమి అండాకారంలో ఉండి రెండు ధృవాలను కలిగి ఉంది. ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి మధ్య భూమి యొక్క భౌగోళిక కొలతల్లో అధికమైన అంతరం ఉన్నది. తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ ధృవాలను కలిగి ఉంటుంది. సంప్రదాయకంగా భూఉపరితలం సప్తఖండాలుగా, అనేక నదులుగా విభాజితమై ఉంది.

మనుషులతో సహా కోటానుకోట్ల జీవరాశులకు భూగ్రహం గృహం వంటిది. అనేకానేక ప్రకృతి వనరులు లభ్యమయ్యే చోట, వ్యవసాయానికి అనుకూలమైన ప్రదేశాలలో మానవ శ్రామిక కార్యాలు అధికంగా జరుగుతాయి. భూఉపరితలం యొక్క విస్తృత ప్రదేశాలలో ప్రకృతి సమతుల్యత అదుపు తప్పి జలప్రళయాలు, ఉత్పాతాలు, వరదలు వచ్చి సామాన్య జీవితాలను ఛిద్రం చేసే ప్రమాదాలు సైతం హెచ్చుగానున్నాయి. గ్రహచారం ద్వారా భూమిలో అంతర్లీనంగా ఉండే ఉష్ణం బాహ్యానికి ఎగదన్నుకొస్తుంది. భూగర్భ పలకల మూలాన భూజనిత ఉష్ణం అధికంగా వృధాగా పోతుంది.

భూమికి సంబంధించిన శాస్త్రాన్ని అత్యంత శ్రద్ధతో ఆలకిస్తున్న సేవిత శివాని.. "ఓ యోగిని క్రియాపాద! నాకు భూమికి సంబంధించిన ఆయస్కాంత వలయంపై వివరణ ఇవ్వండి" అని ప్రార్థించింది.

సేవిత శివాని వినయ పూర్వక ప్రార్థనకు సంతుష్టురాలైన యోగిని క్రియాపాద ఇలా చెప్పసాగింది... "శ్యామల! ఆయస్కాంతం అనేది ఓ భౌతిక వస్తువు. ఆకర్షణ శక్తి కలిగినది. దీని మూలం విద్యుత్ క్షేత్రంలోనున్నది. ఈ క్షేత్రంలో ఉండే అతి సూక్ష్మమైన పదార్థాలు సైతం ఎంతో కొంత ఆయస్కాంత క్షేత్రం ద్వారా ప్రభావితమవుతాయి. బలమైన ప్రభావము ఇతర ఆయస్కాంతాలపై ఉంటుంది. ఇనుము అమితంగా ఆయస్కాంతానికి ప్రభావితమవుతుంటుంది. పదార్థాలకు శాశ్వత కదలిక ఉండదు. కొన్ని పదార్థాలు ఆయస్కాంత క్షేత్రం ద్వారా ఆకర్షింపబడతాయి. మరికొన్ని వికర్షింపబడతాయి. ఆయస్కాంత క్షేత్రం ద్వారా ప్రభావితం కాని పదార్థాలను ఆయస్కాంతరహిత పదార్థాలని అంటారు. రాగి, ఇత్తడి, వాయువులు వంటివి ఆయస్కాంత క్షేత్రము ద్వారా ప్రభావితం కావు. స్వచ్ఛమైన ప్రాణవాయువును ద్రవస్థితిలో ఆయస్కాంత లక్షణాలను చూపెడుతుంది. ఓ పదార్థం యొక్క ఆయస్కాంత స్థితి ఉష్ణోగ్రత మీద ఆధారపడి ఉంటుంది. అంతేగాక ఒత్తిడి ఆయస్కాంత క్షేత్రంపై సైతం ఆధారపడి ఉంటుంది. అంతరిక్ష పదార్థం చుట్టూ ఉండే క్షేత్రాన్ని "ఆయస్కాంత వలయం" అని అంటారు. పదార్థం యొక్క ఉపరితలాన

ఆయస్కాంత క్షేత్రరేఖలు ఊహాజనితంగా ఉంటాయి. ఈ ప్రాంతంలో పదార్థం యొక్క ఆయస్కాంత క్షేత్రం బలీయంగా ఉండటం చేత ఉత్తర ధృవం వద్ద నిశినింగిలో కాంతులు మెరుస్తాయి.

దీంతో పాటు, భూమి యొక్క ఆయస్కాంత క్షేత్రం భూమి లోపలి నుంచి వెలుపలకు సైతం వ్యాప్తి చెంది సూర్యుడి నుంచి ఆవిర్భవిస్తున్న చైతన్య పదార్థాలతో కలుస్తుంది. భూమి యొక్క వెలుపలి పొరలో ఉన్న కరిగిన ఇనుము యొక్క కదలికచే ఇది ఆవిర్భావమవుతుంది. అణువలయం పైన ఉండే క్షేత్రాన్ని ఆయస్కాంత వలయం అంటారు. ఈ ఆయస్కాంత వలయం శూన్యంలోకి కొన్ని వేల మైళ్లు వ్యాప్తి చెందుతుంది. ఈ క్షేత్రం భూమిని అంతరిక్ష కిరణాల నుంచి రక్షిస్తుంది. ఈ వలయమే గనక లేనట్లైతే భూమిని అత్యంత హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడే రక్షణ ఓజోన్ పొర చీలిపోయే ప్రమాదం ఉంది.

"ఓ అకళంక శ్యామల! భూమి యొక్క ఆయస్కాంత వలయానికి సంబంధించిన ప్రాథమిక విషయాలు యోగిని క్రియాపాద వద్ద నుండి గ్రహించినందుకు మిక్కిలి సంతోషంగా ఉన్నది. ఆగమ శాస్త్రంలో సూచించిన విధంగానే భూమి యొక్క ఆయస్కాంత తరంగం నీటి వద్ద, అడవులు, వనాలలో, పర్వత శిఖరాలపై, కోనలలో, ముఖ్యంగా గుహలలో, ప్రత్యేకించి వైదిక సనాతన ధర్మము భూమిపై వికసించే భరతవర్షంలో దట్టంగా ప్రవహించే ప్రదేశాలలో ఆలయ నిర్మాణం చేపట్టాలి.

వాస్తవానికి, భక్తులను బ్రోవ వారి శ్రేయస్సును, ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, వేలాది ఆలయాలను వివిధ పరిమాణాలలో, ఆకారాలలో వివిధ ప్రదేశాలలో నిర్మించారు. ఆగమ శాస్త్రం సూచించే నియమాలనుసారం ఆ ఆలయాలు గ్రామ, నగర పొలిమేరలలో లేదా గ్రామ, నగర నడిబొడ్డున లేదా పర్వత శిఖరంపై నిర్మించి ఉంటారు. ఇప్పుడు సంక్షిప్తంగా భూమి యొక్క జలచక్రాన్ని అవగతం చేసుకోండి. భూఉపరితలాన, ఉపరితలం ఎగువన, ఉపరితలం దిగువన నీటి ప్రవాహం అవిశ్రాంతంగా, నిరాటంకంగా కొనసాగుతుంది. భూమిపై జలసాంద్రత కొంత వరకు ఏకరీతిన ఉంటుంది. ఈ ప్రవాహంలో స్వచ్ఛమైన నీటిగా, లవణ పూరిత నీటిగా, స్థిర ఉష్ణ నీటిగా విభాజితమైనప్పుడు వాతావరణంలో మార్పుల కారణంగా సాంద్రతలో వైవిధ్యం వచ్చే అవకాశం ఉన్నది. నీరు నదుల నుంచి సముద్రంలోకి ప్రవహిస్తుంటుంది. పలు రకమైన భౌతిక ప్రక్రియల ద్వారా నీరు, ద్రవం, మంచు, ఆవిరి వంటి వేర్వేరు రూపాలు సంతరించుకుంటుంది.

జలచక్రం యొక్క పరస్పర శక్తి మార్పిడి గుణం వాతావరణ మార్పులకు దారి తీస్తుంది. ప్రతిదినము సూర్యోదయంతో భూమిపై వేడి, వెలుగు ప్రసరితమవుతుంటాయి. సూర్యుని నుండి విడుదలయ్యే ఈ శక్తి భూమిపై సమస్త చరాచర జీవరాశుల అస్థిత్వానికి మూలం. సూర్యకాంతి రహితంగా జీవులు మనుగడ సాగించలేవు. భూమిపై ప్రసరితమయ్యే వేడి, వెలుగు తిరిగి శూన్యంలోకి ప్రసరితమవుతాయి. సూర్యకాంతి సమూహం భూమిపై ఎక్కువగా దృశ్యమాన, సమీప పరారుణ స్థాయుల వద్ద, మరికొంత భాగం సమీప అతినీలలోహిత స్థాయి వద్ద వ్యాప్తి చెందుతుంటుంది. భూఉపరితలం, సముద్రాలు, వాతావరణం సూర్యకిరణాలను స్వీకరించి ఉష్ణోగ్రతలను పెంచుతాయి. సముద్రంలో అధిక ఉష్ణం కారణంగా నీరు ఆవిరిగా మారుతుంది. ఆవిరిగా మారిన నీరు వాతావరణంలో ప్రసరితమవుతుంటుంది. ఈ ఆవిరి అధిక ఎత్తుకు ప్రసరితమవగా అక్కడి చల్లదనానికి ఘనీభవించి మేఘాలుగా మారుతుంది. ఈ మేఘజనిత నీరు వర్షరూపంలో నేలను తడుపుతుంది. దీనితో జలచక్రం పరిసమాప్తి అవుతుంది. సముద్రాలచేత, భూసముదాయం చేత స్వీకరించబడిన సూర్యకాంతి ఉపరితలాన్ని **14** ఖండితముల సగటు ఉష్ణోగ్రత దగ్గర ఉంచుతుంది. సూర్యరశ్మి వృక్ష వృద్ధికి తోడ్పడి ఆహారాన్ని ఉత్పన్నం చేస్తుంది. ఈ ప్రక్రియ సకల చరాచర జీవరాశులు వాతవరణ మార్పులకు తట్టుకునేల చేస్తుంది. వేడిని, వర్షాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

ఉదాహరణకు నీరు ఆవిరిగా మారినపుడు పరిసరాల నుండి శక్తిని స్వీకరించి, శోషణం చేసుకుని వాతావరణాన్ని చల్లబరుస్తుంది. అదే నీరు ఘనీభవించినపుడు శక్తిని విడుదల చేసి వాతావరణాన్ని వేడెక్కిస్తుంది. ఈ ఉష్ణ మార్పులు వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఆవిరిగా మారిన నీరు స్వచ్ఛతను సంతరించుకుని మళ్ళీ నేలపై పడుతుంది. ద్రవరూప నీరు, ఘనరూప నీరు(మంచు), ఖనిజాలను ప్రపంచం సమస్తాన వ్యాపింపజేస్తాయి. భూమి యొక్క భౌగోళిక అంశాల పునరుద్దరణకు సైతం ఇది తోడ్పడుతుంది. గ్రహంపై సమస్త చరాచర జీవరాశుల మనుగడకు, వాతావరణ సమతుల్యతకు జలచక్రం అతి ముఖ్యమైనది. ఆలయాన్ని నిర్మించదలచిన ప్రదేశంలో నీటి ప్రవాహం సమృద్ధిగా ఉండి సానుకూలశక్తిని విడుదల చేస్తూ పవిత్రతను చేకూరుస్తూ ఉండాలి.

"ఓ దివ్య యోగిని క్రియాపాద! వాస్తుపురుష మండలం యొక్క విశిష్టతను కూడా తెలిపి నాకు ధన్యతను ప్రసాదించండి" అని సేవిత శివాని అభ్యర్థించింది.

ఆమె అభ్యర్థనను మన్నించిన యోగిని క్రియాపాద మిక్కిలి ఆనందించి ఇలా చెప్పదొడంగసాగెను... "శ్యామల! ప్రప్రథమంగా ఆలయం యొక్క మౌళిక అంశాలను అర్థం చేసుకునుము. ఆలయ నిర్మాణ ప్రణాళిక పత్రాలలో నిర్మాణ పద్ధతిని రెండు భాగాలుగా విభజించవచ్చు. మొదటిది స్థలోపరితల ప్రణాళిక. రెండవది లంబ నిర్మాణ ప్రణాళిక. ఆలయాన్ని చతుర్భుజి, పంచభుజి, అష్టభుజి వంటి ప్రాథమిక ఆకారాల్లో నిర్మించవచ్చును. గోపురాన్ని చతుర్ముఖ త్రిభుజాకారంలో లేదా బాణాకారంలో నిర్మించవచ్చు. బ్రహ్మస్థానం (గర్భగుడి) మరియు మండపం ఆలయంలో అతి ముఖ్యమైనవి.

గోపురం, ముఖద్వారాలు, విమానం (గర్భగుడి పై ఆకారం), ప్రాకారాలు కలిగి ఉండాలి ఆలయం. భగవంతుడిని ప్రతిష్ఠించే చోటైన బ్రహ్మస్థానం ఆలయంలో అతి ముఖ్యమైనది. బ్రహ్మస్థానం దిగువ భాగాన గర్భదాన సంస్కార క్రతువును ఆచరించాలి.

ఈ సంస్కారం ఆలయ పరిసరాల్లో జీవాన్ని, కాంతిని, శోభను నింపుతుంది. ఈ క్రతువును ఆచరించు సమయంలో భూవిచ్చిన

ఉత్సవంలో భాగంగా భూమిలో స్వర్ణపేటికను పెట్టాలి. ఈ పేటిక చిన్న ఉపవిభాగాలుగా విభాజితమై వాస్తుపురుష మండలాన్ని పోలి ఉంటుంది. నక్షత్రాలను, బ్రహ్మను, ఆదితి యొక్క ద్వాదశ పుత్రులను సూచించే 32 ఉపవిభాగాలు కలిగిన పేటికలో పండితులు భగవంతుడి ఉపస్థితిని తెలుపు తత్సంబంధిత వేదమంత్రాన్ని లిఖిస్తారు. బ్రహ్మస్థానంలో అనేక పడగలతో కూడి నవరత్నాలతో అలంకరించబడిన అనంతుడు అనే స్వర్ణసర్పాన్ని ప్రతిష్టిస్తారు. అనంతుడు దైవిక శక్తిని సూచిస్తాడు. ఈ దైవిక శక్తిలో సమస్త విశ్వం శూన్యంలో విశ్రాంతి తీసుకుంటుంది. వజ్రం, మరకతం, కెంపు, ముత్యం, పీతఇంద్రనీలము, ఎర్రపగడము, మార్జాలనేత్రంతో భూమి యొక్క సప్తఖండాలను సూచించే బంగారు మూతను పేటికపై అమర్చి అగ్నిహోత్రంతో పవిత్రీకరిస్తారు. అగ్నిహోత్ర సమయంలో మత సిద్ధాంతాలకు చిహ్నమైన దధిని పరమాత్మ ముఖానికి సూచికమైనా అగ్నికి సమర్పిస్తాడు సోమయాజి. దధితో సహా బియ్యం, గోధుమలు మరియు పప్పు దినుసులు వంటి పంచధాన్యాలను వేదమంత్రోచ్చారణలలో సమర్పిస్తాడు.

ఆలయ నిర్మాణ నిర్దేశిత సూత్రాలు వాస్తు పురుష మండలంపై 64 చతుర్భుజాలలో ఇమిడి ఉన్నాయి. 'వాస్తు' అనగా రూపం ఉన్నది అని అర్థం. ఈ పదం వస్తు నుంచి వచ్చింది. అనగా రూపం లేనిదని అర్థం. ఒక గొప్ప ఉదాహరణ చూడుము. ఆకాశంలో ఉండే చంద్రుడు ఉదయిస్తున్నప్పుడు నీటి స్థాయి కంటే పైకి వచ్చి అగుపిస్తుంటాడు. లేదా నీటిలో సైతం ప్రతిబింబంగా కనిపిస్తాడు. అలాగే సమస్త వస్తు సముదాయం యొక్క మూలం మొదట్లో శాశ్వత వాస్తవికతతో కలిగియుండి తదనంతరం అనుభవైక యోగ్యమైన ప్రపంచంలో రూపు దాలుస్తాయి.

అశాశ్వతమైన వ్యక్తిని మళ్లీ సృష్టి ముంగిటకు తీసుకెళ్ళి మందిర పవిత్ర ఆకారాల్లో, ప్రాకారాల్లో కొత్త అనుభూతులకు లోను చేయడమే ఆలయం యొక్క ముఖ్యోద్దేశం.

ఆలయం అన్నది అనేక వైవిధ్యభరితమైన, నైపుణ్యభరితమైన ఆకారాల, ప్రాకారాల సమూహం. ప్రత్యేక కొలతలతో, కొలమానాలతో, నియమాలతో రూపుదిద్దుకునే అపూర్వ ఆకారం. భక్తులను బ్రోచి వారిని పాపకర్మల నుండి విముక్తుల్ని చేసి సన్మార్గంలో నడిపించే విజ్ఞానాలయం - దేవాలయం. ఎన్నో అరిష్టాలతో ,ఆవేదనలతో సతమతమయ్యే మనసుకు ఉపశమనాన్నిచ్చే కరుణాలయం దేవాలయం. కోటి సూర్య సమప్రభలతో కాంతులీనుతూ సూర్యుడి నుంచి ప్రసరితమయ్యే ఔషధ తరంగాలను సమీకృతం చేసి రోగపీడితులను వ్యాధి విముక్తులను చేసే ఆరోగ్యాలయం - దేవాలయం. జీవితంలో తలెత్తే మానసిక, శారీరక, ఆర్థిక, కౌటుంబిక, సామాజిక, సాంసారిక సమస్యలను ఎటువంటి వాటినైనా తృటిలో పరిష్కరించగల పరిష్కారాలయం దేవాలయం. ఇంతటి మహత్తు కలిగిన దేవాలయ నిర్మాణం ఆగమశాస్త్ర సూచనల ప్రకారమే జరగాలి. అటువంటి దేవాలయం మహాద్భుతమైన ప్రత్యేకతను, హోదాను సంతరించుకుంటుంది. అన్యథా కళావిహీనంగా వెలవెలబోతుంది.

దేవాలయాలలో వేర్వేరు స్థానాలలో వివిధ పరిమాణాలతో పునరావృతమయ్యే శిల్పాకారాలు, దేవాలయ నిర్మాణ విధానం, కాలచక్ర, విశ్వచక్ర పునరావృత గమనాన్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది. కావునే ఈ శిల్పాలు కాలచక్ర, విశ్వచక్ర పునరావృత గమనానికి సూచికలుగా నిలుస్తాయి. ఆలయంలోని ప్రతి అంగుళం, ప్రతి అణువు, ప్రతీ కొలత, ప్రతీ మలుపు విశ్వంలోని ఏదో ఒక గమనచక్రానికి నిర్దుష్ట సూచికగా నిలుస్తుంది. ఉదాహరణకు ఋతుచక్రం, సోమచక్రం, దివారాత్రచక్రం, శ్వాసచక్రం ఇలా ఏదో ఒక దానికి ప్రతీకగా నిలుస్తూ ఆధ్యాత్మిక చింతనను, భక్తిభావాన్ని పెంపొందిస్తూ మానవాళి శ్రేష్టమైన మనుగడకు ఆలవాలమై నిలుస్తుంది దేవాలయం.

అనేక నియమాలు కలిగి ఉన్నది వాస్తుశాస్త్రం. దిక్కుల పొందిక ఆధారంగా ఆలయ ఆకారాలను సూచిస్తుంది వాస్తుశాస్త్రం. సకల చరాచర సృష్టిపై ఆయస్కాంత క్షేత్రము మరియు భూ ఆకర్షణ శక్తి యొక్క ప్రభావము అమితంగా ఉన్నది. ద్రవ, ఘన(మంచు), మరియు ఆవిరి(మేఘము) రూపాలలో ఉంటుంది నీరు. సృష్టిలో ప్రతి జీవిలో, ప్రతి వృక్షంలో భాగం నీరు. మానవ రుధిరం అధికంగా నీరు కలిగి ఉంటుంది. వాయువు శక్తివంతమైన జీవాధారభూతంగా నిలుస్తుంది. మనుషుల శారీరక ఆరోగ్యం గాలిలో తేమ, ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాస, వాయూష్ణం, వాయు సాంద్రత వంటి వాటిపై నేరుగా ఆధారపడి ఉన్నది. వెలుగు, వేడికి ప్రతీకగా నిలుస్తుంది అగ్ని. దివారాత్రాలకు, ఋతువులకు, శక్తికి, ఉత్సాహానికి, చురుకుదనానికి కారణభూతంగా నిలుస్తుంది అగ్ని. పైన తెలిపిన భూతాలన్నింటికి నీడలా వ్యవహరిస్తుంది నింగి. విశ్వపరిధులు సమస్త శక్తి మూలాలను నడిపించే ప్రధాన చోదకుడిగా నిలుస్తుంది నింగి. ఉదాహరణకు శబ్దం మరియు వెలుగు వంటి భౌతిక శక్తులు, మానసిక మరియు భావోద్వేగ భావభరితమైన సామాజిక శక్తులు తెలివి మరియు అంతర్మథనం వంటి జ్ఞాపక శక్తులకు చోదకిగా వ్యవహరిస్తుంది ఆకాశం.

పంచభూతాల మధ్య ఏదో తెలియని, అగోచర అదృశ్య సంబంధం ఉఉంది. ఈ ప్రకృతి సహజభూతాల మధ్య శక్తి అమితంగా బలీయమై సృష్టి గమనానికి కారణంగా నిలుస్తుంది. ప్రకృతి యొక్క ఈ పంచభూతాలను సంఘటితం చేసి వీటికి మరియు వ్యక్తికి, పదార్థానికి నడుమ సమతుల్యతను కాపాడుతుంది వాస్తు శాస్త్రం. విద్వేషరహిత, ఈర్ష్యాసూయరహిత జీవనానికి తిలోదకాలు వదిలి స్నేహపూర్వక, ప్రేమభరిత జీవనానికి నాంది పలికి ఆధ్యాత్మికోన్నతికి తోడ్పడటంతో పాటు ఆరోగ్యాన్ని, సంపదను, సంతోషాన్ని పురోగతిని ప్రసాదిస్తుంది ఈ అదృశ్య శక్తి. విశ్వమానవుడు విశ్వంగా ఆవిర్భవించాడు. తన మూలాన్ని పునఃసృష్టించడం అంటే తనలో ఐక్యం అయ్యే విశ్వ నిర్మాణాన్ని చేపట్టడమే. విశ్వానికి ఉనికి పురుషుడు. అస్థిత్వంలో ఉన్న ప్రతీదాని వెనుక మూలం అతడు. అన్నింటి యొక్క మూలం ఆ ఆదిపురుషుడు. "వాస్తు అనగా ప్రదేశం. దాంట్లో వస్తువు (పదార్థం) నిక్షిప్తమై ఉంటుంది. ఆలయం మహావిశాలమైన ఆకారం. ఋగ్వేద మంత్రమైన 0.90 విశ్వపురుషుని వర్ణిస్తుంది. ఈ మంత్రం స్వీయత్యాగం యొక్క మూలకథను వివరిస్తుంది. ఏ దిక్కునందైనను, ఏ ప్రదేశములోనైనను వాస్తు పురుషుడు అధిపతి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఉత్తరం | - కుబేరుడు | - | కుబేరుడు అధిపతి (సంపద) |
| 2. | దక్షిణం | - యముడు | - | యముడు అధిపతి (వినాశనం) |
| 3. | తూర్పు | - ఇంద్రుడు | - | ఆదిత్యుడు అధిపతి (విశ్వరక్షకుడు) |
| 4. | పడమర | - వరుణుడు | - | వరుణుడు అధిపతి (భౌతికం) |
| 5. | ఈశాన్యం | - శివుడు. | | |
| 6. | ఆగ్నేయం | - అగ్ని | - | అగ్ని అధిపతి (శక్తిజనకుడు) |
| 7. | వాయువ్యము | | - | వాయువు అధిపతి ( పచారం) |
| 8. | నైరుతి | - పితృ / నిర్రృతి | - | పితృదేవతలు అధిపతులు (చరిత్ర) |
| 9. | కేంద్రం(మధ్యభాగం) - | బ్రహ్మ | - | విధాత అధిపతి (కోరిక) |

"ఓ ప్రియశ్యామల! వాస్తుపురుష మండలము దైవిక పురుషునికి (భగవంతుని) ప్రతిరూపంగా నిలుస్తుంది. ఈ వాస్తుపురుష మండలము ఆధారంగా ఆలయ నిర్మాణం జరుగుతుంది. ఆ దైవిక పురుషునిలో ఆలయం స్థాపితమవుతుంది. ఆలయం ఆ దివ్యపురుషునిలో అంతర్భాగముగా ఉంటుంది. ఆ దివ్యపురుషునిలోంచి ఉద్భవిస్తుంది. ఆ దివ్యపురుషుని ప్రతిబింబంగా నిలుస్తుంది. వాస్తు పురుష మండలము ఆ విశ్వపురుషుని యొక్క దైహిక ఉపకరణంగా రెండింటిగా భాసిల్లుతుంది. వాస్తుపురుషుడు ముఖము మరియు ఉదరము పృథ్వికి ఆనునట్టు ఊహింపబడుతాడు. ఈ రకమైన భంగిమ ఆలయం యొక్క సమస్త భారాన్ని మోస్తున్నట్లు సూచిస్తుంది. వాస్తు పురుషుడి శిరము ఈశాన్యాన, కాళ్లు నైరుతిన ఉంటాయి. నైరుతి దిక్కున ఉన్నకాళ్లు మూలాధార చక్రాన్ని మరియు భూసిద్ధాంతాన్ని సూచిస్తాయి. ఏ రకంగానైతే శరీరం యొక్క భారాన్ని కాళ్లు మోస్తాయో అలాగే మూలాధారానికి పునాది (ఆదిస్థానం) సైతం అంతే దృఢంగా, స్థిరంగా ఉండాలి. తదనుగుణంగా భవనం యొక్క నైరుతి భాగం భారాన్ని మోసే స్థానం. కావున బరువుల్ని మోసే విధంగా బలంగా ఉండాలి. పాదాలు వెచ్చగా ఉన్నట్టే నైరుతి దిశ సైతం వేడిని, వెచ్చదనాన్ని సూచిస్తుంది. ఋతుచక్రం ప్రకారం కూడాను నైరుతి అధిక వేడిని స్వీకరిస్తుంది.

స్వాధిష్ఠాన చక్రం ఉదర దిగువ భాగాన మూత్రపిండాల వద్ద ఉన్నది. ఇది జల సిద్ధాంతానికి సంబంధించినది. వాస్తుపురుష మండలంపై ఇది దక్షిణాన మరియు పడమటన ఉంటుంది. కావున తడి (జల) ప్రదేశాలైన శౌచాలయము భవనము యొక్క దక్షిణ లేదా పడమట భాగాన ఉండాలి. మణిపూర చక్రము నాభి భాగాన ఉండి శక్తిని, అగ్నిని, తేజస్సును సూచిస్తుంది. తల్లి గర్భంలో ఉండే శిశువు ఆహారాన్ని నాభికి అనుసంధానంగా ఉన్న బొడ్డుతాడు నుంచి స్వీకరించడం జరుగుతుంది.

వాస్తుపురుష మండలము బ్రహ్మను వాస్తుపురుషుని యొక్క నాభి వద్ద చూపిస్తుంది. పైగా కమలము బ్రహ్మకు ఆధార స్థానము(ఆదిస్థానము). కావున నాభి బ్రహ్మను ప్రతి ఒక్క జీవితో ముడిపెడుతుంది. అందుకే ఈ స్థానం నిర్మానుష్యంగా, అనాక్రమితంగా వదిలివేయబడుతుంది. భవనం యొక్క మధ్యభాగం కూడాను అనాక్రమితంగా వదిలివేయబడుతుంది. వాస్తుపురుషుడు ఈ స్థానం నుంచి శ్వాసిస్తాడు. అనాహత చక్రము హృదయము వద్ద ఉంటుంది. ఇది వాయు ప్రసరణకు సంబంధించినది. ఊపిరితిత్తులు వాయు ప్రసరణను నిర్దేశిస్తాయి, నియంత్రిస్తాయి. వాస్తుపురుషుడి యొక్క శ్వాసకోశం సైతం వాయుప్రసరణకు అనువుగా ఉండాలి. విశుద్ధచక్రము కంఠం వద్ద ఉంటుంది. ఇక్కడి నుండి శబ్దాలు బహిర్గతమై శూన్యంలో ప్రతిధ్వనిస్తాయి. ఈ స్థానం శూన్యాన్ని సూచిస్తుంది. "ఓం"కారం కంఠం ద్వారా ఉచ్చరించబడుతుంది. ఓంకార ఉచ్చారణ మూలంగా విడుదలయిన శబ్దం శిరమున మరియు మస్తిష్కములోని శూన్య ప్రదేశాలలో ప్రతిధ్వనిస్తుంది. వాస్తుపురుషుడి యొక్క శిరస్సు ఈశాన్యాన ఉంటుంది. ఆజ్ఞాచక్రము ఇరు కనుబొమ్మల మధ్య ఉంటుంది. ఈ దిక్కు శూన్య ప్రదేశాలకు సంబంధించినది. వాతావరణంలోని ఉష్ణోగ్రతలను బట్టి ఈశాన్యము చల్లగా ఉంటుంది. ప్రతిఒక్కరి మస్తిష్కము కూడా ఇలాగే ఉండాలి. పూజా గది ఇంట్లో ఈశాన్యాన ఉండాలని సూచించబడుతుంది.

వాస్తుపురుషుడి చేతులు సైతం భవన నిర్మాణంలో ఓ ప్రతీకగా నిలుస్తాయి. కాలేయము ఆగ్నేయమున ఉంటుంది. ఆగ్నేయము అగ్నికి సంబంధించినది గాన పాకశాలను ఆగ్నేయమున స్థాపించుట శ్రేయస్కరం. సూర్యకిరణాలు మొదటగా ఇక్కడికి చేరి ప్రక్షాళన చేస్తాయి. వాయువ్యానికి అధిపతి వాయువు. వాస్తుపురుషుడి ప్లీహము, పురీషనాళము వంటి అంగాలు ఈ భాగాన ఉంటాయి. (ఇక్కడ సామాను భద్రపరిచే గదిని ఏర్పాటు చేయమని సూచిస్తుంది వాస్తుపురుషుడి మండలం). ప్లీహము సైతం రక్తాన్ని నిల్వ ఉంచుకునే, పున: నిల్వ ఉంచుకునే పని చేస్తుంది గాన వాస్తు పురుషుడు చేతులను విశాలంగా చాపగా చతుర్భుజ ఆకారం గోచరమవుతుంది. చతుర్భుజ ఆకారం సృష్టి యొక్క స్పష్టమైన నిర్మాణానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయాలు దోషరహితమైనవి. సాధారణంగా చతుర్భుజాకారంలో నిర్మించబడతాయి. చతుర్భుజి అనేది జీవన నిర్మాణాలకు అతీతమైన దోషరాహిత్యానికి ప్రతీక.

మండలము కదలికను కలిగి ఉండగా చతుర్భుజి ద్వంద్వాల యొక్క తులనాత్మకతకు ప్రతీకగా నిలుస్తుంది.చతుర్ముఖ త్రిభుజాలకు ప్రత్యేక శక్తులు ఉన్నాయి. ఈ శక్తుల తరంగాల ధాటికి మనుషుల మానసిక, శారీరక, భావోద్వేగ స్థితులలో ఎనలేని మార్పులు చోటుచేసుకొంటాయి. చతుర్ముఖ త్రిభుజాకారాలలో సమస్త శక్తులు నిండి ఉంటాయి. కావున ఆలయ గోపురాలు ఈ ఆకారంలో ఉండడం శ్రేయస్కరం.

పృథ్వికి మరియు ఆలయానికి శక్తి కేంద్రం ఉంటుందని ఇంతకు మునుపే వివరించడం జరిగింది. పృథ్వీక్షేత్రం మీద వాస్తు ఆధార ఆలయాన్ని నిర్మించినప్పుడు ఆలయము పృథ్వీ క్షేత్రంతో ఏకం అవుతుంది. ఈ ఐక్యత వలన భూమిలోని శక్తి ఆలయంలో సునాయాసంగా

ప్రసరితం అవుతుంది. భూఆయస్కాంత శక్తి, విశ్వశక్తి స్వీకరణ రెండూ సమాన ప్రాధాన్యత గలిగినవి కాన గర్భాలయ నిర్మాణము జరుగును.




F26 http://sivkishen.wikia.com/wiki/File:Agama_Rahasya.jpg\

16 రకాల ఆలయ ఆకారాలు ఉన్నాయి. చతుర్భుజి, దీర్ఘచతుర్భుజి, అసమాన దిక్కులతో ఆకారం, ధనస్సు, ఛత్రం, మీనం, తాబేలు వెనుక భాగం, శంఖం, శుక్లపక్ష చంద్రుడు, కుంభం, ఖడ్గం, కమలం వంటి ఆకారాలు ప్రసిద్ధంగా చెప్పుకోదగినవి. వీటిలో చతుర్భుజి, దీర్ఘచతుర్భుజి ఆకారాలు అత్యంత పవిత్రమైనవి.

వాస్తుపురుషమండలం యొక్క ఆలయ నిర్మాణ నియమాలు 64 చతుర్భుజాలలో ఇమిడి ఉన్నాయి. మూల ప్రణాళిక విశ్వం యొక్క సూక్ష్మసూచిక. వాస్తుపురుషుడు నిరంతరం కదలికలో ఉండే భౌతిక ప్రపంచానికి ప్రతీక. చతుర్భుజాలలో సమ త్రిభుజాలతో చేయబడిన వాస్తుపురుష మండలంలోని ప్రతి అణువు దైవానికి సంబంధించిన ధర్మబద్ధ ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. దైవం యొక్క స్థానం ఆయనకున్న ప్రాముఖ్యతను బట్టి ఉంటుంది. బ్రహ్మస్థానంలో మూల దైవం, మిగిలిన స్థానాలలో ఉపదైవాలు కొలువై ఉంటారు.

ప్రతి ఆలయమునకు శిఖరము లేదా విమానము ఉండి తీరాలి. ఈ ఎత్తయిన ఆలయ శిఖరం ముఖ్య దైవం యొక్క ప్రాముఖ్యతను దృశ్యమానంగా ఎలుగెత్తి చాటుతుంది. గోపురం మూలస్థంభంలాంటిది. ఆలయానికి ముఖద్వారంలాంటిది. ముఖ్యదైవం కొలువుండే గృహాన్ని గర్భగుడి అంటారు. గర్భగుడి చుట్టూ ఉండే ప్రదేశాన్ని "చుట్టాపళం" అంటారు. అలాగే గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ ప్రదేశం ఉంటుంది. ఈ ప్రదేశంలో భక్తులు ప్రదక్షణలు గావిస్తారు. మండపం ఓ విశాలమైన ప్రదేశం. భక్తులు సేదతీరడానికి, ధ్యానం చేసుకోవడానికి ఇతరత్రా ఉత్సవాలు నిర్వహించుకోడానికి అనువైన ప్రాంగణం. ముఖద్వారం, ధ్వజస్తంభం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి కమలాకార ప్రతిమ ఉంటుంది. దీనినే "బలిపీఠం" అంటారు. గర్భగుడికి, ఆలయ బాహ్య ప్రదేశానికి లేదా గర్భగుడికి, మండపానికి మధ్య ఉండే స్థలాన్ని 'అర్థమండపం' అని అంటారు. భక్తులు సమీకృతం అయ్యే ప్రదేశాన్ని ఆస్థాన మండపం అని, కళ్యాణోత్సవాలను నిర్వహించే ప్రదేశాన్ని కళ్యాణ మండపం అని, అత్యంత విశాలమైన ప్రదేశాన్ని మహామండపం అని నిర్వచిస్తారు. ధర్మ ప్రవచనాలకు మహామండపాన్ని వినియోగిస్తారు. శివాలయాల్లో నంది కొలువై ఉండే ప్రాంగణాన్ని 'నందిమండపం' అని సంబోధిస్తారు.

గర్భగుడి దగ్గర నుండి స్తంభాలపై చెక్కే శిల్పాల వరకు ముందుగా ప్రధాన స్తపతి ప్రణాళికా ఫలకం పై ప్రాథమిక రూపాన్ని సంతరించుకుంటాయి. 'అయాధి' అనే కొలమాన సూత్రం ఆధారంగా కొలతలను నిర్ణయిస్తాడు రూపకర్త. ఈ సూత్రం జ్యోతిషం నుండి జనించింది. నిర్మాణకర్త యొక్క జన్మనక్షత్రం ఆధారంగా లేదా ఆలయాన్ని నిర్మించ తలపెట్టిన గ్రామం యొక్క నక్షత్రం ఆధారంగా సూత్రప్రయోగం చేస్తారు. నిర్మాణకర్త యొక్క జన్మనక్షత్రం లేదా గ్రామం యొక్క నక్షత్రం ప్రధానదైవం నక్షత్రంతో జత కలవాలి.

'దండి' అనే కొలమాన ప్రామాణికం ఆధారంగా గర్భగుడి యొక్క కొలతలు, స్తంభాల మధ్య అంతరం మొదలయిన వాటిని నిర్ణయిస్తారు. ఈ ప్రామాణికం ఆధారంగానే ఆలయంలోని ప్రతి అంగుళం నిర్దేశించబడుతుంది.

శిల్పానికి సంబంధించిన అనేక విషయాలు ఆగమశాస్త్రంలో విస్తారంగా వివరించబడ్డాయి. శిల యొక్క నాణ్యత, శిల యొక్క రకం, కొలతలు, మలుపులు, శిల్పాన్ని ప్రతిష్టించే గర్భగుడిలో వాయుప్రసరణ, కాంతిప్రసరణ మొదలయిన విషయాలను గూర్చి సవివరంగా సూచిస్తుంది ఆగమశాస్త్రం.

ఆలయం యొక్క అతిముఖ్యసూచిక, ఆలయ ఉనికిని తెలిపే దీపిక-శిఖరం. శిఖరం యొక్క ఒడ్డు-పొడవు, ఆకారం గురించి సైతం వివరిస్తుంది ఆగమం.

సాధారణంగా మూడు రకాలు శిలలు అందుబాటులో ఉన్నాయి - స్త్రీ, పురుష, నపుంసక శిలలు. లోహ కొయ్యతో గట్టిగా బాదినపుడు అద్భుతమైన శబ్దాన్ని, శోభను ఉత్పత్తి చేసే శిలను 'పురుష శిల' అని, కేవలం శబ్దాన్ని మాత్రమే ఉత్పత్తి చేసే శిలను 'స్త్రీ శిల' అని, రెండింటిని విడుదల చేయని శిలని 'నపుంసక శిల' అని సంబోధిస్తారు. పురుషశిలను ప్రధాన దైవ రూపకల్పనకు, స్త్రీశిలను గడప రూపకల్పనకు, నపుంసక శిలను వేదిక రూపకల్పనకు ఉపయోగిస్తారు. ప్రతిమల రూపకల్పనకు గోపురాలు, ప్రాకారాలు, విగ్రహాలు మొదలయిన వాటి రూపకల్పనకు నిర్దుష్టమైన నియమాలున్నాయి. విగ్రహాన్ని కొలిచే ప్రామాణికాలు -తల,అంగుళ, యవ. ప్రతిమల తల-ఉదరం-కరములు-కాళ్ళ యొక్క పరిమాణాలు నిర్దుష్టంగా వివరించబడ్డాయి. అతి సూక్ష్మమైన ముక్కు, గోళ్లు, చక్షువులు యొక్క ఆకారాలు, పరిమాణాలు సైతం సూచించబడ్డాయి. సాధారణంగా పురుషదైవప్రతిమ యొక్క దశతలలు, ఆయన అర్థాంగి యొక్క ఎత్తుకు నవతలలు, భక్తుడి యొక్క ఎత్తుకు అష్టతలల మాపకాన్ని వినియోగిస్తారు.

గోపురాలు నిలువునా కూడా అమర్చబడి ఉంటాయి. దిగువున వెడల్పుగా ఉండి ఎగువున సన్నగా ఉంటాయి. దీనిపై శిఖరం ఉంటుంది. ఇలాంటి గోపురాన్ని 'అమలకం' అంటారు.

ఆలయం నిర్మాణంలో ఉపయోగించే ఉపకరణాలకు సంబంధించి ఆగమశాస్త్రంలో కఠినమైన, స్పష్టమైన నియమాలున్నాయి. ఉదాహరణకు ఇనుము వంటి లోహం అత్యంత అపరిశుభ్రమైనది. కావున ఇటువంటి లోహాలను ఆలయనిర్మాణంలో నిషేధించాలని ఆగమశాస్త్రం సుస్పష్టంగా వివరిస్తోంది. ఇది అవాంఛిత శక్తులను ఆకర్షించే ప్రమాదం ఉన్నది. అందుకే మహోన్నత శక్తులను ఆకర్షించే స్వర్ణ, రజత, తామ్ర లోహాలను ఆరాధన సమయాల్లో సర్వసాధారణంగా ఉపయోగిస్తుంటారు. సానుకూల శక్తులను ఆకర్షించే గుణం చేత ఆలయాలను ఈ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఈ లోహాలను అత్యంత విరివిగా వాడుతారు. తత్ఫలితంగా ఆలయం ప్రదేశంలో ఆయస్కాంత శక్తి బలీయంగా ఉత్పన్నమవుతుంది.

ఆలయ నిర్మాణం యొక్క లోతు దాని అడ్డ మాపకం కంటే అధికంగా ఉండాలి. ఈ కారణం చేతనే ఆలయ కుడ్యాలు తూర్పు-పడమర దిశల్లో కన్నను ఉత్తర-దక్షిణ దిశల్లో చిన్నవిగా ఉంటాయి. చతుర్భుజాకారంలో స్తంభాధార నిర్మిత మండపము భూమికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయ నిర్మాణ ప్రదేశం యొక్క ఒడ్డు-పొడవు 4:8,4:7,4:6 లేదా 4:5 నిష్పత్తిలో ఉండాలి. చతురస్రాకారం అయితే 4:4గా ఉండాలి. మూల

ప్రణాళిక సైతం విశ్వం యొక్క సూక్ష్మికగా నిలుస్తుంది.

ఆలయం యొక్క ముఖ్యప్రదేశం సంపూర్ణత్వానికి సూచికగా నిలుస్తుంది. ఈ ప్రదేశంలో అనేక దేవతా విగ్రహాలు స్థాపితమై దైవం యొక్క అనంత తత్వాన్ని సూచిస్తాయి. మిగిలిన శిల్పాలు ఈ ముఖ్య ప్రదేశం చుట్టూ అద్భుతంగా అలరారుతూ ఆలయానికి శోభను చేకూరుస్తాయి. ఇది ఒక దాని తర్వాత ఒకటి ఒక నిర్ణీత వరుస ఆకృతిలో చెక్కబడి ఉంటాయి. ఆలయంలో అడుగిడే భక్తులు ఈ శిల్పాల వీక్షణతో భక్తిభావముప్పొంగి, తమలో ఉన్న ప్రతికూల ఆలోచనలను అణగద్రొక్కి, నిర్మలమైన మనస్సుతో ఆలయం ముఖ్య ప్రదేశమైన గర్భగుడికి చేరుకుంటారు. అత్యంత మనోహరమైన, దివ్యమైన శిల్పకళాచాతుర్యానికి విస్మయం చెందే భక్తులు గర్భగుడిలోని మూలవిగ్రహ దర్శనంతో అనిర్వచనీయమైన తన్మయత్వంలో మునిగిపోతారు. పెద్దవిగ్రహాలను కదిలించ అవసరం లేకుండా శాశ్వత ప్రతిష్ఠాపన గావించగా చిన్న విగ్రహాలను ఉత్సవాలకు ఉపయోగిస్తారు. అతిచిన్న ప్రతిమలను భక్తులు తమవెంట తీసుకెళ్తారు.

ఇంతకు మునుపే సూచించబడిన **16** ఆలయనిర్మాణ ఆకారాల్లో చతురస్రం, దీర్ఘచతురస్రం అత్యున్నతమైనవి, అత్యంత పవిత్రమైనవి. ఒకవేళ ఆలయం నిర్మాణం దీర్ఘచతురస్రాకారంలో చేబట్టదలచినట్లయితే ఉత్తర, దక్షిణ దిశలు తూర్పు పడమర దిశల కంటే ఎక్కువగా ఉండాలి. పడమట లేదా దక్షిణాన ప్రాకారం కొద్దిగా ఎత్తుగా ఉండాలి.

**32** రకాల మండలాలు ఉనికిలో ఉన్నాయి. వాస్తుమండలం యొక్క అంచు **32** దీర్ఘచతురస్రాకారాలు కలిగి ఉంటుంది. ప్రతి చతురస్రం ప్రధాన దైవాన్ని కలిగి ఉంటుంది. ఈ అంచు చంద్రుని యొక్క కదలికలను సూచిస్తుంది.

నిరంతరాయ కదలికలతో భౌతిక ప్రపంచాన్ని సూచిస్తాడు వాస్తుపురుషుడు. వాస్తుపురుష మండలం చతురస్రాలు మరియు సమత్రిభుజాలు కలిగి ఉంటుంది. ప్రతిఒక్క చతురస్రం ఒక్కో దైవానికి సంబంధించి ఉంటుంది. విగ్రహాల యొక్క స్థానం వాటి వాటి ప్రాముఖ్యతను బట్టి ఉంటుంది. ఆలయం యొక్క ప్రధానదైవం సరిగ్గా మధ్యలో ప్రతిష్ఠితం అవటం జరుగుతుంది. మిగిలిన ఉపదైవాలు ప్రధానదైవం చుట్టూ ప్రతిష్ఠితమవుతారు. ఈ ప్రయోగాత్మక కళలో పవిత్రమైన గణితం అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంటుంది.

ఆలయ నిర్మాణంలో శిఖరానికి మహోన్నతమైన స్థానం ఉన్నది. ఈ శిఖరంపై ఏర్పాటు చేసే కలశం తామ్రంతో చేయబడుతుంది. ఆలయం యొక్క ఉనికిని తెలుపుతుంది శిఖరం. తామ్ర కలశం అత్యంత సానుకూలమైన శక్తులను ఆకర్షించి ఆలయం యొక్క మహత్తుని ద్విగుణీకృతం చేస్తుంది. ఈ రకంగా గర్భగుడి యొక్క శిఖరం ముఖ్యభూమిక వహిస్తుంది.

ఆలయం మధ్య భాగం (విమానం)లో ఉండే విగ్రహం దైవం యొక్క భౌతిక రూపాన్ని సూచిస్తుంది. గర్భగృహం ముందు ఉండే చిన్న ప్రదేశం ముక్కును, అంతరాళం మెడను, ప్రాకారాలు చేతులను సూచిస్తాయి. నిలువునా గర్భగృహం మెడను, శిఖరం శిరమును, కలశం కేశములను (శిఖ) సూచిస్తాయి.

అంతేగాకుండా భగవంతుడి నిండు విగ్రహంతో అలరారే గర్భగుడి హృదయానికి సూచికగా నిలుస్తుంది. ఈ ప్రతీకలు సమస్తం మన హృదయాలలో దివ్యభావ జననానికి కారణభూతంగా నిలుస్తాయి.

ఆలయం యొక్క పునాది మూలాధారం. ఈ స్థానంలో భూమి యొక్క ఆయస్కాంత తరంగాలు గరిష్ఠంగా గోచరమవుతాయి.

గర్భాలయం ఆత్మ వంటిది. గర్భాలయంపైన ఉండే శిఖరం నాసికకొన వంటిది. గర్భాలయం ఎదుట ఉండే అర్థమండపం మెడను, మహామండపం ఛాతిని సూచిస్తాయి. విగ్రహం యొక్క ఆధారస్థానం నాభిని, ధ్వజస్తంభం జీవశక్తిని సూచిస్తాయి.

ముఖ్యద్వారమైన రాజగోపురం పాదాలకు సూచికగా నిలుస్తుంది. గర్భాలయం చుట్టూ ఉండే ప్రహరీ పంచజ్ఞానేంద్రియ అనుభూతులైన చూపు, వినికిడి, రుచి, వాసన, స్పర్శలను సూచిస్తుంది. గర్భాలయంలో ఉదయసూర్యుని కిరణములు నేరుగా ప్రసరితం కావాలి గాన గర్భాలయ ముఖము తూర్పున ఉండాలి.

ఆలయానికి నాలుగు మార్గాలు అత్యవసరం. కోనేరు గర్భలయానికి ఈశన్య దిశన ఉండాలి. తులసి వనం తూర్పున, మల్లెచంపకం, మందారం వంటి చెట్లు వాయువ్యమున లేదా తూర్పున ఉండాలి. ఆలయనిర్మాణానికి అవసరమయ్యే ప్రాథమికాలు- నిర్మాణ ప్రణాళిక, వాస్తు పురుష సహిత మండపం, **64,81** లేదా **256** సంఖ్యల పాదాలతో కూడిన యంత్రాలు మొదలైనవి. సమస్త క్రమం సూచనాత్మకమైనదై ఉండాలి.

అంతర్ముఖ ప్రతిబింబానికి, అవలోకనానికి, ఆచారానికి ప్రతీకలు గుహలు. గుహ అతిపెద్దదైనది, స్వర్గధామమయమైనది, అగోచరమైనదిగా అనిపిస్తుంది. అదే సమయంలో సూక్ష్మాతిసూక్ష్మమైనదిగా కూడా గోచరమవుతుంది. ఇది దూరానికన్నా దూరమైనది. మరుక్షణమే చెయ్యి అంత సమీపమైనది. హృదయగుహకు ప్రతీకగా నిలుస్తుంది గర్భాలయ గుహ. అంతరంగ కాంతి అనుభవ యోగ్యమై లక్ష్యాన్ని నిర్దేశించి విముక్తిని ప్రసాదిస్తుంది.

గుహలు చిన్నవిగా ఉండి చిమ్మచీకటితో నిండి ఉంటాయి. సహజసిద్ధమైన వెలుగు లోనికి ప్రసరితమవదు. కుడ్యములు అతి కటువుగా ఉంటాయి. మూల విగ్రహం వద్దకు వెళ్తున్నా కొద్దీ అంధకారం ఎక్కువవుతుంది. గుహలోని వాతావరణం శీతలంగా ఉంటుంది.

గుహ లోపలిభాగం చిమ్మచీకటి అలుముకొని నిశ్శబ్దంగా ఉంటుంది. ఈ నిశ్శబ్దం మనలోని అంతరంగాన్ని మానసికంగా మేల్కొల్పుతుంది. నిద్రాణమై ఉన్న జ్ఞానాన్ని తట్టి లేపుతుంది. అందుకే శిరమును శిఖరముతో పోలుస్తారు. గుహలోని చిమ్మని చీకటిని సైతం పరిగణించక భగవంతుని అన్వేషణకు అడుగుముందుకేసి భక్తుడు తన హృదయాంతరాళలో చీకటిని పారదోలినపుడే అంతరంగ భగవద్దర్శనమవుతుంది అనడానికి ప్రతీకగా నిలుస్తుంది గుహ. భగవంతుడిని బాహ్యంలో అన్వేషించి సఫలీకృతులైనట్టే ఆంతర్యంలో అన్వేషించ గలిగితే జీవితంలో

ఉత్తమోత్తమ జ్ఞానసాధన స్థాయికి భక్తుడు చేరుకోగలనడంలో ఇసుమంతైననూ సందేహంలేదు.

స్థూలశరీరం బాహ్యంలో ఉన్న భగవత్ స్వరూపాన్ని దర్శించ ఉబలాట పడుతున్నట్టే సూక్ష్మశరీరం కూడా ఆంతర్యంలో ఉన్న భగవంతుని సాక్షాత్కారాన్ని గ్రహించగలిగితే అరిషడ్వర్గాలు అంతమొంది అనన్య, అపూర్వ, అసాధారణ ఆధ్యాత్మిక మహాప్రపంచంలో భక్తుడు ఆనంద తాండవ చేస్తాడనడంలో నిస్సందేహంగా ఎటువంటి సంకోచము లేదు. ఇంతటి మహాద్భుతమైన లక్షణం కలిగినటువంటి సూక్ష్మశరీరాన్ని ఉ సిగొల్పుతుంది గుహ. గుహలోపలికి అడుగువేస్తున్నా కొద్దీ భక్తుడి మనుసులో, శరీరంలో అనన్యమైన ఆధ్యాత్మిక సంగీత తరంగాలు ఉత్పన్నమై మనస్సును, తనువును నిర్మలం చేసి భక్తిభరిత భావాలను జనింపజేస్తుంది.

"ఓ దివ్యాత్ములారా! ఒక సూత్రం ప్రతి దానిని నిర్దేశిస్తుంది. మానవులు ఓ సూక్ష్మ విశ్వం లాంటి వారు అనగా స్థూలవిశ్వంలో చోటు చేసుకునే సమస్త చర్యలు మానవులలో సూక్ష్మస్థాయిలో చోటుచేసుకుంటాయి. యుజుర్వేదం యొక్క బృహదారణ్యాక ఉపనిషత్తు **1.4.10** " అహం బ్రహ్మాస్మి" అని తెలుపుతుంది అనగా "విశ్వంలో ఉన్న ప్రతీదీ నాలోనూ ఉన్నది" అని "నాలో ఉన్నది విశ్వంలో ఒక భాగం"అని అర్థాలు. దేవాలయం స్థూలవిశ్వాన్ని, దేహాలయం సూక్ష్మవిశ్వాన్ని సూచిస్తాయి. వేదాలు సైతం "యథా పిండే తథా బ్రహ్మాండే" అని ఘోషిస్తున్నాయి. మానవశరీరంలో చోటుచేసుకుంటున్న ప్రతీచర్య, ప్రతీక్రియ బాహ్య విశ్వంలోనూ చోటుచేసుకుంటాయి. మన దేహమే ఓ దేవాలయం. దేవాలయాన్ని దేహాలయంతో ఎలా పోలుస్తారో దయచేసి వివరించండి" అని సేవిత శివాని అభ్యర్థించింది.

ఆలయం యొక్క అతి ముఖ్య కేంద్రీకృత భాగం గర్భగుడి. అలాగే మనిషిలో అతి ముఖ్యకేంద్రీకృత భాగం శిరస్సు. కావున శిరస్సును గర్భగుడితో పోలుస్తారు. అంతరాళం మన కంఠంతో సమానం. అర్థమండపమును ఛాతితో, మహా మండపమును ఉదరముతో, ధ్వజస్తంభమును పురీషనాళముతో, శిఖరమును, గోపురమును లేదా ఆలయ ప్రవేశమార్గాన్ని పాదాలతో పోలుస్తారు.

ఆలయం అనేది విశ్వం యొక్క సూక్ష్మప్రతిబింబం. ఈ సూక్ష్మవిశ్వంలోకి భక్తులు ప్రవేశించి తమ అంతరంగాన్ని అన్వేషించుకొంటారు. సూక్ష్మవిశ్వమైన ఆలయాన్ని భక్తులు ఎంత అర్థం చేసుకొంటే తమనితాము అంత అర్థం చేసుకోగలరు. ఎందుకనగా దేవాలయానికి, దేహాలయానికి చాలా దగ్గరి సామీప్యత, సారూప్యత ఉన్నాయి. భగవంతుని దరికి చేరుతున్నాకొద్దీ భక్తులు తమలో నిగూఢమై ఉన్న ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తించి లోకానికి అతీతులై, దైవచింతాగ్రస్థులై తమలో నిద్రాణమై ఉన్న మహాద్భుతశక్తులను గుర్తించి మానసికంగా మహాశక్తివంతులౌతారు. మానసికంగా దృఢంగా ఉన్నవారు సామాజిక, కౌటుంబిక, ఆర్థిక, శారీరక సమస్యలను అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొనగలరు. ఇది కేవలం దైవచింతనతోనే సాధ్యపడుతుంది. దైవాన్ని బాహ్యంలో కాకుండా తమలో గుర్తించిన వారు శక్తివంతులై దివ్యమైన విజయాలను చేజిక్కించుకొని జీవనపయనాన్ని సుగమం చేసుకొని విజయ పరంపరను కొనసాగిస్తారు.

మానవ ధర్మబద్ధ జీవనశైలి ఏ విధంగా ఉండాలో వేదాలు విశదీకరిస్తున్నాయి. అటువంటి జీవనశైలిని ప్రతిబింబించేవే దేవాలయాలు. దేవాలయాల్లో ప్రప్రథమంగా నిర్వహించే ఆరాధన - "అర్చన". అర్చన మానసిక ప్రశాంతతను ఇస్తుంది. మనసుని దైవంపై కేంద్రీకృతం చేస్తుంది. అల్లకల్లోలంగా ఉన్న మనసును నిర్మలం చేస్తుంది. శోకసంద్రంలో ఉన్న మనిషికి ఉపశమనాన్నిస్తుంది. ఆరోగ్యానికి, ఆదాయానికి, ఆశయ సాధనకు కావాల్సిన శక్తిని ఇస్తుంది. ధర్మబద్ధమైన ఆలోచనలను వరంగా ఇస్తుంది. పదార్థ సముపార్జన శక్తిని ఇస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని దృఢపరుస్తుంది. అరిషడ్వర్గాలను శమింపజేస్తుంది. ఉన్నతమైన భావసామర్థ్యాన్ని పెంచుతుంది. మనుషులలో ప్రేమతత్వాన్ని నింపుతుంది. ఆవేశకావేశాలను, ఆందోళన, భయం, ఉక్రోశం, క్రోధం, అసూయ, ఈర్ష్యాద్వేషాలు వంటి ప్రతికూల భావాలను అణిచేసి వాటి స్థానంలో ప్రేమ, ఆప్యాయత, అనురాగం, అందరి పట్ల సమదృష్టి కలిగియుండటం, ఆత్మనిబ్బరం వంటి సానుకూల, మహోన్నత భావాలను పెంపొందిస్తుంది. సంతానసౌభాగ్యాలను కలుగజేస్తుంది.

స్వధర్మ అవగాహన పెంపుదలకు సరియైన స్థానం-ఆలయం. ఈ భూమిపై జన్మించిన ప్రతి ఒక్కరు ఏదో ఒక ప్రత్యేక లక్ష్యాన్ని నెరవేర్చడానికి వచ్చినవారే. వివాహము, సంతానము వంటివన్నీ కూడా లౌకిక ధర్మాలు. మనిషి చేయగలిగింది ఒక్కటే - "ధర్మాచరణము". తను పాటించాల్సిన ధర్మాన్ని నియమబద్ధంగా, నిజాయితీతో దైవ సమర్పణగా పాటించి ఫలితాన్ని భగవంతుడికి వదిలివేయడమే ఎవ్వరైనా చేయగలిగిన పని. వారి వారి కర్మలను బట్టి, శ్రమను బట్టి, ప్రణాళికను బట్టి ఫలితాలు వస్తుంటాయి. పూర్వీకులకు శ్రాద్ధకర్మలు నిర్వహించడానికి సంతానాన్ని కనిపెంచడం మనిషి యొక్క ప్రధాన లక్ష్యం. ఇంతేగాకుండా ఆలయమనేది భక్తుడిని, భగవంతుడి సమీపమునకు చేర్చేది. భగవంతునికి, భక్తునికి మధ్య వారధి ఆలయం. మానవుని ఆత్మను పరమాత్మలో విలీనం చేసేది ఆలయం. ఇంతటి మహామహిమాన్వితమైన మహత్తు ఈ జగత్తున కలిగిన ఆలయాన్ని గురించి లోతుగా, లోలోతుగా, అతిలోతుగా విశ్లేషించి, దాని దివ్యత్వాన్ని గ్రహించగలిగితే పునర్జన్మల నుంచి విముక్తి లభిస్తుంది. సనాతన ధర్మ అవగాహనకు దివ్యమైన ఆధ్యాత్మికోన్నత ప్రదేశం-ఆలయం. ప్రతి ఒక్కరిని ప్రేమ, ఆప్యాయతలతో చేరదీయమని, ఎవరినైననూ, ఎటువంటి వారినైనను మానసికంగా, శారీరకంగా గాయపర్చరాదని ప్రబోధిస్తుంది సనాతన ధర్మము. గణిత సూత్రాల ప్రకారం, ఆగమశాస్త్రం సూచించిన నియమాల ప్రకారం ఏ ఆలయ నిర్మాణం జరుగుతుందో అది జగద్విఖ్యాతమై అలరారుతుంది.

సువాసనాభరిత పరిమళాలతో దేవాలయం దేదీవ్యమానంగా గోచరిస్తుంది. రుధిర వర్ణ కుంకుమతిలకం కలిగిన యోగిని క్రియాపాదను కన్నార్పకుండా వీక్షిస్తోంది సేవిత శివాని. ఆమె నుదుటిపై యోగిని చార్యపాద గంధంతో రెండు నిలువునామాలు తిలకంగా అద్దింది. యోగిని యోగపాద విబూదితో మూడు అడ్డనామాలు సేవిత శివాని లలాటంపై అద్ది మధ్యన కుంకుమ అద్దింది. యోగిని జ్ఞానపాద అర్థచంద్రాకారంలో తెల్లని బొట్టును కుంకుమ చుట్టూ అంచులా అద్దింది.

"ఓ శ్యామలా! నీ ముఖం ఆనందంతో వెలిగిపోతుంది. కనుబొమ్మల మధ్య భాగాన్ని భృకుటి అంటారు. ఈ భాగంలో 'ఆజ్ఞాచక్రం' ఉంటుంది. అదృశ్యమానంగా విజ్ఞానంతో కూడిన మూడోనేత్రం ఇక్కడ ఉంటుంది. సంపూర్ణ కేంద్రీకృత మనసుతో ఇక్కడ విషయ గ్రహణం జరుగుతుంది. ఈ మధ్య భాగం "ఓం"కారంతో ముడిపడి ఉంది. ఈ భాగం ఉత్తేజితమైన సాధకుడు అహాన్ని వీడి అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతాడు"అని చిరునవ్వులు చిందిస్తూ యోగిని చార్యపాద వివరించింది.

"ఓ శ్యామలా! విబూది అనగా బూడిద. లలాటాన విబూదిధారణ పవిత్రంగా భావిస్తుంటారు. "విబూది -అమరకోశం" "విబూది భూది ఐశ్వర్యం" అంటారు. విబూది ఉన్నతమైన ఆధ్యాత్మిక మార్పునకు దోహదపడుతుంది. విబూది ధరించిన వారు మరేమీ ధరించాల్సిన అవసరం లేదు. విబూదిధారణ మాయను తొలగించి, ప్రాపంచిక విషయాసక్తుల నుంచి విముక్తి కలిగించి, అహాన్ని అణిచి మనస్సును నిర్మలం, నిశ్చలం చేస్తుంది. పరమశివుడు శరీరమంతా విబూదిని ధరించి సమస్తానికి అతీతుడై, అదే సమయంలో సమస్తము తానే అయ్యి ఉంటాడు.

ఈ పృథ్విపై తన నివాసాన్ని ఏర్పరుచుకున్న ఏకైక ఈశ్వరుడు - ఆ పరమేశ్వరుడు. తన భక్తులు తనను గొల్వ ఈ పుడమిపై మహాదేవుడిగా అవతరించాడు ఆ విశ్వేశ్వరుడు. అశాశ్వతమైన మానవులకు సులభతరుడు త్రిమూర్తులలో శివుడొక్కడే. ఈ పృథ్వీ మండలంపై వెలిసి, దేదీప్యంగా వెలుగుతూ భక్తులలో వైరాగ్యోద్ధీపనంగావిస్తూ, వారిని కరుణిస్తూ, ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉండేవాడు పరమేశ్వరుడొక్కడే. కావున మహాత్ములైన ఋషులు, మునులు, యోగులు మరియు ఇతరులందరూ లలాటాన మూడు అడ్డరేఖలతో విబూదిని ధరించి ఆ లయకారుడిలో తాదాత్మ్యం చెందాలని వేదపండితులు భావిస్తున్నారు. విబూది మూడు అడ్డురేఖలుగా నుదుటి పైనే కాకుండా శరీరం యొక్క ఇతర భాగాలైన ఛాతి, ఉదరము, భుజములు, మణికట్టు, మోచేయి వంటి చోట్ల కూడా ధరించవచ్చు. ఈ మూడు అడ్డరేఖలను "త్రిపుంఢ్ర" అని పిలుస్తారు. పరమ శివుడి భక్తులు ఎల్లపుడూ త్రిపుంఢ్రను ధరించడం అత్యవశ్యకం అని యోగిని యోగపాద వచించింది.

"శ్యామల! పసుపు లేదా చందనంతో చేయబడింది కుంకుమతిలకం. గౌరవమర్యాదలకు, శక్తిసామర్థ్యాలకు, కేంద్రీకృత ఏకాగ్రతకు ప్రతీకగా నిలుస్తూ ధారితుల ముఖసౌందర్యాన్ని ఇనుమడింపజేస్తుంది కుంకుమతిలకం. భక్తులైన వారు సదా భగవంతుడి చరణాలను ఆశ్రయించి ఉండాలని సర్వవేళలాజ్ఞప్తికి తెస్తుంది. ఆడ,మగ ఇరువురూ కుంకుమను తిలకంగా ధరించవచ్చును. చిత్తాన్ని, వాక్కుని, కర్మలను, అలవాట్లను పరిశుద్ధం చేస్తుంది తిలకం. అంతేగాకుండా నిర్మలమైన వ్యక్తిత్వ రూపకల్పనకు దోహదపడుతుంది. నిర్మలమైన మనస్సు కలవారే ప్రశాంతమైన జీవనం గడపగలరు. అనితర సాధ్యమైన నిర్ణయాలు తీసుకొనగలరు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సవాళ్ళుగా స్వీకరించి ఎదుర్కొనగలరు. దురాలోచనలను అణిచి సదాలోచనలు చేయగలరు. ప్రేమానురాగాలు పంచగలరు. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండగలరు. మానసికంగా ధృఢంగా ఉండగలరు. కుటుంబాన్ని సమాజాన్ని వ్యూహాత్మకంగా నడిపించగలరు. తదనుగుణంగా మసలుకోగలరు. ఉన్నతమైన భావసంపదగల నిర్మలమైన మనసు సునాయసంగా జ్ఞానాన్ని ఆర్జించగలదు, గ్రహించగలదు. ఇటువంటివారి పట్ల లక్ష్మీసరస్వతులు ప్రసన్నులై దరిచేరుతారు. ధ్యానసమయంలో భృకుటిలో కేంద్రీకృతమయ్యే దృష్టి మనసును శక్తివంతం చేస్తుంది. కళ్లు మూసుకుని ప్రసన్నచిత్తంతో ధ్యానము ఒసగిన వారు దివ్యనేత్రంతో వారివారి ఇష్టదైవాల రూపాలను వీక్షించగలరు" అని యోగిని క్రియాపాద కుంకుమ తిలకం యొక్క ప్రాశస్త్యాన్ని, ప్రాముఖ్యతను సేవిత శివానికి వివరించింది.

"లలాటముపై బిందుమండలం మానవ నాడీవ్యవస్థ యొక్క దివ్యపనితనాన్ని తెలుపుతుంది. చక్రము అనేది ఓ శక్తి కేంద్రము. ఇది సూక్ష్మశరీరంతో ఏకమై ఉంటుంది.

మానవశిరస్సు శరీరం యొక్క ఊర్థ్వభాగాన అమర్చబడి ఉన్నది. వివిధాంగాలతో ముఖము, మస్తిష్కాన్ని కలిగి ఉంటుంది శిరస్సు. మస్తిష్కానికి కపాళం రక్షణ కవచంగా నిలుస్తుంది. జ్ఞానానికి, ఆలోచనలకు, విశ్లేషణకు కేంద్రం-మస్తిష్కం. ముఖంలో 1/3 వంతు లలాటము ఉంటుంది. దాదాపు 1,50,000 వెంట్రుకలు శిరస్సుపై ఉండి విశ్వశక్తిని స్వీకరిస్తాయి. నేత్రాల దిగువన నాసిక రెండు నాసికా రంధ్రాలను కలిగి శ్వాస ప్రక్రియకు దోహదపడుతుంది. నాసిక దిగువన అధరములు, అధరముల దిగువన చుబుకము ఉంటాయి. ముఖానికి ఇరుప్రక్కల చెవులు ఉంటాయి.

రెండు కనుబొమ్మల మధ్య ఉండే ప్రదేశాన్ని భృకుటిగా సంబోధిస్తారు. ఇదే బ్రహ్మ గ్రంధి. ఇదే ముక్తత్రివేణి. ఇదే బిందుమండలం. ఇక్కడే పరమేశ్వరి కొలువై ఉంటుంది. ఇదే చిదాకాశం. ఇక్కడే పరమేశ్వరుడు తన అర్థాంగి పార్వతీ సమేతంగా కొలువుదీరి ఉంటాడు. విశ్వశక్తి స్వీకరణకు ఇది ముఖద్వారము. సంతానోత్పత్తికి విశ్వశక్తి అవసరము. ఆత్మ తన గమనాన్ని ఇక్కడి నుండే ఆరభించి శరీరాల్లోకి ప్రవేశిస్తుంది. ఇది మూడవ నేత్రము-స్వర్గానికి ముఖ ద్వారము. పృథ్వికి సూర్యచంద్రుల్లాగే దేహానికి నేత్రాలు ఉంటాయి. ఒక నేత్రం సూర్యశక్తిని, మరో నేత్రం చంద్రశక్తిని కలిగి ఉంటాయి. అలాగే రెండు నాసికా రంధ్రాల్లో ఒకటి ప్రాణవాయువును స్వీకరిస్తే మరొకటి అపాణవాయువును విడుదల చేస్తుంది. ఈ చర్యలన్నీ విశ్వశక్తి మూలాన వాటంతటవే జరుగుతాయి" అని యోగిని జ్ఞానపాద వివరించింది.

"యోగిని జ్ఞానపాద! మీ వివరణ మహాద్భుతంగా, ఆసక్తిదాయకంగా ఉంది. భృకుటి ద్వారా "జీవశక్తి" ఎలా ప్రవహిస్తుందో దయచేసి తెలుపగలరు" అని ప్రార్థించింది సేవిత శివాని.

ఆమె జ్ఞానసముపార్జన జిజ్ఞాసను గ్రహించిన యోగిని జ్ఞానపాద మరింత ఉత్సాహంతో ఇలా చెప్పసాగింది... "శ్యామల! 'సత్-చక్ర-నిరుపణ' అనే సంస్కృత గ్రంథంలో ఇడ, పింగళ మరియు సుషుమ్న అనే మూడు నాడుల గురించిన వివరణ పొందుపరచబడి ఉన్నది. పరమేశ్వరుడు,

ఆదిశక్తి, జీవి యొక్క మూడు కేంద్రాలతో కూడిన త్రిభుజావాసం ఇది. మానవులు విముక్తి కాంక్షాసక్తులైన సందర్భమున దీనిని అనుభూతి చెందుతారు. ప్రధానసూత్రం "తత్ త్వం అసి" - ఎగువున ఉన్నట్టే దిగువున ఉంటుంది అని దీని అర్థం. ఎగువన ఆకాశాన ఉన్నట్టే దిగువన భూమి అని భావార్థం. కావునే, ఇది బ్రహ్మ గ్రంథి. పింగళలో గంగ ప్రవహిస్తుంది. ఇడలో యమున ప్రవహిస్తుంది. సుషుమ్నలో సరస్వతి ప్రవహిస్తుంది. ఈ మూడు సంగమించే కూడలినే "ముక్తత్రివేణి" అంటారు.

భృకుటి ద్వారా "జీవశక్తి" ప్రవాహితమవుతుంది. ఈ మూడు నాడులు ఏకమయ్యే కూడలి బిందుమండలంలో బిందువులా ఉంటుంది. ఈ నాడులు "జీవశక్తి" ని మోస్తాయి. ఆ 'జీవశక్తి' నే 'ప్రాణం'గా సంబోధిస్తారు.

ప్రాణవాయువు పింగళలో, అపానవాయువు ఇడలో ప్రసరితమవ్వాలి. మెలకువగా ఉన్నపుడు సుషుమ్నలో కుండలిని ప్రసరితమవ్వాలి. కాంతి, తరంగం మరియు శబ్దంతో కూడిన ఈ మూడు జ్ఞాననాడులు వెన్నుపూసగుండా బయల్వెడలి లలాటము వద్ద ఏకమవుతాయి. ఈ మూడు నదుల యొక్క సంగమాన్ని "త్రివేణి" అని అంటారు. ఇడ, పింగళ, సుషుమ్న శిరస్సు యొక్క ఊర్ధ్వ భాగమైన సహస్రారచక్రం వద్ద ఏకమవుతాయి.

ఇడ మరియు పింగళ నాడులు మస్తిష్కం యొక్క రెండు గోళార్థాలు. పింగళ (సూర్యనాడి) మస్తిష్కంలో ఎడమ భాగాన ఉండి శరీరం యొక్క కుడివైపు చర్యలను నిర్దేశిస్తుంది. అలాగే ఇడ (చంద్రనాడి) మస్తిష్కంలో కుడి భాగాన ఉండి శరీరం యొక్క ఎడమవైపు చర్యలను నిర్దేశిస్తుంది. ఈ నాడులకు జ్ఞానేతర గుణం ఉంటుంది. కాన సమాచార స్వీకరణ, తదనుగుణ స్పందనలతో భాగస్వామ్యం అవుతాయి. "చంద్ర సర్పాకృతి ఇడ" వెన్నుపూసకు ఎడమ ప్రక్కన ఉండి పాలిపోయిన వర్ణంలో ప్రతికూల ధృవశక్తితో ఉంటుంది. ఇది సూర్యశక్తి కలిగి ఉంటుంది. "సూర్య సర్పాకృతి పింగళ" వెన్నుపూసకు కుడిపక్కన రుధిరవర్ణంలో సానుకూల ధ్రువశక్తితో ఉంటుంది. ఇది చంద్రశక్తిని కలిగి ఉంటుంది. కొన్నిసార్లు ఇది సూర్యశక్తిపై ఆధారపడి ఉంటుంది. సుషుమ్న ఓ ప్రత్యేకమైన నాడి. ఈ నాడి విద్యుదయస్కాంత తరంగాల యొక్క అతిసూక్ష్మమైన ప్రచోదనలను చేస్తుంది. సుషుమ్న సరిగ్గా వెన్నుపూస మధ్యలో నుండి సప్తచక్రాలగుండా పయనిస్తుంది. మూలాధారం అధోభాగాన ఉంటుంది. సహస్రారం ఊర్ధ్వభాగాన శిరస్సున ఉంటుంది. సుషుమ్న యొక్క చివరి భాగాన కుండలిని సర్పంలా మూడున్నర వృత్తాలతో చుట్టుకుని నిద్రాణస్థితిలో ఉంటుంది. లలాటము యొక్క ఆకారము తెలివిని, విద్యుత్తుని సూచిస్తుంది. లలాటము యొక్క జ్ఞాననాడులు త్రిధారానాడి యొక్క నేత్రశాఖతో మరియు గ్రీవానాడీకూటమి (ప్లక్షము)తో ఏకీకృతమై చర్మము క్రింది క్రొవ్వులో స్థిరపడుతాయి. లలాటము యొక్క చాలకనాడులు ముఖానికి సంబంధించిన నాడితో సంఘటితమవుతాయి. సుషుమ్ననాడి ఓ విముక్తి మార్గం, ఓ విశ్వ మార్గం. మధ్య కాలువ వెన్నుపూస దిగువ భాగాన మొదలై శిరస్సు యొక్క ఊర్ధ్వ భాగాన అంతమవుతుంది. ఇడ మరియు పింగళ రెండు సర్పాలలా ఒక దానితోఒకటి అల్లుకుపోయి సుషుమ్నతో కలుస్తాయి. అదృశ్య సరస్వతీనదికి సూచికగా నిలుస్తుంది సుషుమ్న.

ఈ విషయమై సేవిత శివానికి మరింత లోతైన అవగాహన కల్పించమని యోగిని చార్యపాద తక్షణమే ఇలా చెప్పనారంభించింది...

"శ్యామల! నాడీవ్యవస్థ యొక్క జ్ఞాననాడులు అంతర, బాహ్య స్థితులయొక్క సమాచారాన్ని సేకరించి మస్తిష్కానికి చేరవేస్తాయి. మస్తిష్కంలో ఈ సమాచారాలన్నీ సంఘటితమవుతాయి. వీటి యొక్క విశ్లేషణ అక్కడ జరుగుతుంది. తదనుగుణంగా నాడీవ్యవస్థ స్పందించి ఆ స్పందనలను చాలకనాడుల ద్వారా పంపించి శరీరం యొక్క సమతుల్యతను కాపాడుతుంది. శరీరంలోని 72,000 శక్తి మార్గాలున్నాయి. వీటినే 'నాడులు' అని సంబోధిస్తారు. వీటిలో 72 సామాన్యంగా తెలిసినవే. ఈ 72 లో అతిముఖ్యమైనవి ఒక పది. ఈ దశ నాడులు జీవశక్తిని మోస్తాయి. ఇడ,పింగళ, సుషుమ్న, గాంధారి, హస్తిజిహ్వ, పుస, యశస్విని, అలంబుస, కుహు, మరియు శంఖిని అనునవి ముఖ్యమైన దశనాడులు. "జీవశక్తి" అనాహతంగా ప్రసరితమయ్యే ఈ నాడులు మూడు ముఖ్యగుణాలు కలిగి ఉంటాయి - జ్ఞాన, సంఘటిత మరియు చాలక.

మానవ శరీరంలో దాదాపు 78 అంగాలున్నాయి. ఇవి వాటి పరిమాణాల్లో, పనితీరులో వైవిధ్యం కలిగి ఉంటాయి. శిరఃప్రపంచం అతిముఖ్యమైన భాగం. ఇది అమితమైన ఆకర్షణలతో కూడుకున్నది. హృదయకేంద్రం శిరస్సు యొక్క నైరుతి భాగాన ఉంటుంది. దీనినే 'బ్రహ్మపురి' అంటారు. ఇది కోరికలకు, వాంఛలకు ముఖ్యస్థానం. దీనినే 'బ్రహ్మలోకం' అని కూడా సంబోధిస్తారు. ఇక్కడ కోరికలు అనంతంగా జనిస్తుంటాయి, లయిస్తుంటాయి. ఇది విధాతయైన బ్రహ్మ యొక్క నివాసం. బాహ్య ప్రపంచానికి, బ్రహ్మలోకానికి మధ్య మస్తిష్కమేరుద్రవం ఉంటుంది. క్షీరసాగరానికి సూచికగా నిలుస్తుంది ఈ ద్రవం. ఇక్కడ వైకుంఠం స్థాపితమై ఉన్నది. ఇది సత్యం యొక్క ముఖ్య ప్రదేశం గాన దీనిని సత్యలోకంగా అభివర్ణిస్తారు. ఇది శ్రీమహావిష్ణువు యొక్క ఆవాసం. ఇది వైకుంఠనాథుని ఆలయం. వాస్తవికత యొక్క అద్భుత ప్రదేశం. బాహ్యావస్తువులను, పదార్థాలను వీక్షించినపుడు మనసులో అంతర్మధనం జరిగి ఆయా వస్తువులను, పదార్థాలను గ్రహించటం, గుర్తించటం జరుగుతుంది. పదార్థ గ్రహణలో సుషుమ్ననాడి ముఖ్య భూమిక పోషిస్తుంది. ఈ సుషుమ్ననాడి మూలాన మనిషి తనకు, భగవంతుడికి మధ్య సంబంధాన్ని గ్రహించగలుగుతాడు. ఇది సూక్ష్మశరీరం యొక్క అతిముఖ్యమైన నాడి. ప్రతి ఒక్క జీవిలో ఈ నాడీ ఉపస్థితమై ఉంటుంది. కుండలిని శక్తి అను ప్రాణశక్తి సుషుమ్న నాడీలోకి ప్రసరితమయ్యేంత కాలం మనిషి జాగ్రదవస్థలోనే ఉంటాడు. సుషుమ్ననాడి ద్వారా ఈ శక్తిశిరము ఊర్ధ్వ భాగాన ఉన్న సహస్రారచక్రానికి ప్రసరితమవుతుంది. ఇది నిజమైన ఆధ్యాత్మిక మార్గము.

తను సమస్త మానవాళిలో నిక్షిప్తమైనట్టు, సమస్త మానవాళి తనలో నిక్షిప్తమైనట్టు పరమశివుని యొక్క త్రిభుజాకార హృదయం చెబుతుంది. ఇద్దరిలోనూ ఎటువంటి తారతమ్యం, అంతరం లేదు. ఈ హృదయం ఒక్కటే సంపూర్ణమైన అఖండిత సామ్రాజ్యము. ఈ హృదయం శరీరానికి, జ్ఞానాలకు అతీతమైనది. శిరస్సున సహస్రార చక్రము ద్వారా దీనిని గ్రహించవచ్చును.

పరమశివుడి యొక్క, ఆదిశక్తి యొక్క, మనిషి యొక్క మూడు స్థానాలతో కూడుకున్న త్రిభుజాకార నివాసం-చిదాకాశం. విముక్తిని పొందగోరు మానవునికి నిత్యానుభూతిలోకి వస్తుంది ఈ చిదాకాశం. బిందునాదమై "ఓంకారం" అనే శబ్దం శిరమున హృదయస్థానంలో అనుభూతికి వస్తుంది. ఒక్కసారి మనసు ఈ బిందునాదములో విలీనమైతే విముక్తి లభిస్తుంది. సమస్త యోగాలకు వేదిక చిదాకాశం. వేర్వేరు ప్రాణాయామ సాధనల ద్వారా నాడీశోధన సహా రెండు నాడులు ఉత్తేజితమవుతాయి. నాడీశోధనలో కుడి, ఎడమ నాసికారంధ్రాల ద్వారా శ్వాసక్రియ జరుగుతుంది. తత్ఫలితంగా మస్తిష్కం యొక్క కుడి, ఎడమ భాగాలు ఉత్తేజితమవుతాయి. హంస మంత్రము అనునది సాంప్రదాయక మంగళస్నానం. బాహ్యం నుంచి ఊపిరి పీల్చుకోకుండా ఈ ప్రపంచంలో ఉండడాన్ని 'సమాధిస్థితి' అంటారు. ఈ స్థితిలో ఉన్న వారు అద్భుతమైన చిదాకాశ అనుభూతిని తనివితీరా పొందుతారు. ఇదే నిజమైన దివ్య క్షేత్రం.

లలాటాన ఉండే మూడో నేత్రం పరమేశ్వరి నివాసముండే దివ్యనివాసం. ఆమె నిరంతరాయంగా కాంతి, తరంగం, శబ్దంతో కూడిన ఓంకారాన్ని శ్వాసిస్తుంది. ఈ శబ్దంలో నుంచి ఓంకారం జనిస్తుంది. అన్ని పవిత్రమైన శబ్దాలలోకి ఓంకారనాదం అతి పవిత్రమైనది, స్వచ్ఛమైనది, ఆదిద్యమైనది, మహోన్నతమైనది. ఇది శరీరం, వాక్కు మరియు మనసు యొక్క వేర్వేరు అంశాలను సూచిస్తుంది. ఓంకారం శరీరంలో అనితర సాధ్యమైన శక్తితరంగాలను ఉత్పన్నం చేస్తుంది. అంతే గాకుండా ఓంకారం బాహ్యంలో కూడా ప్రతిధ్వనించి పరిసరాలను సమస్తం ఉత్తేజపరుస్తుంది. ఇది విసర్గం, ఇవి చిదాకాశం యొక్క తరంగములు. ఓంకారం ఓ తరంగనాదం లేదా బిందునాదము. చిదాకాశం యొక్క ప్రాథమిక అనుభూతి ఓంకారనాదము. సత్, చిత్ ఏకమైనపుడు పొందే పరమానుభూతి. ఈ ఏకీకరణ బాహ్యంలో నుంచి శ్వాస పీల్చకుండా సుషుమ్న నాడిని ఉత్తేజితం చేయడం ద్వారా జరుగుతుంది.

ఒక్క పర్యాయం మనసు తరంగనాదం అనగా బిందునాదములో విలీనమైనపుడు విముక్తి లభిస్తుంది. అన్ని యోగాలకు పీఠము చిదాకాశము. హంసమంత్రం అనునది మంగళస్నానము. ఇది ఓ సమాధి స్థితి. ప్రాణవాయువు నిండిన స్వచ్ఛమైన గాలిని "సో" అను నిశబ్దధాతువు ద్వారా పీల్చి శరీరంలోని దశకోటి కణాలకు ప్రాణవాయువు అందేలా కాసేపు ఊపిరిని బిగియబట్టాలి. ఈ క్రమంలో కణచర్యల ఫలితంగా ఉత్పన్నమైన అపాణవాయువు ఇతర వాయువులతో "హం" అను ధాతువు ద్వారా బయటకు విడుదల చేయబడుతుంది. ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసచక్రం సమయంతో, ప్రపంచంతో సంబంధం లేకుండా ప్రపంచంలో ఉండాలి. ఈ స్థితిలో అద్భుతమైన సామ్రాజ్యాన్ని లేదా చిదాకాశాన్ని అనుభూతి చెందవచ్చు. హంసమంత్రము యొక్క నిత్యసాధన నిరంతర బిందునాద అనుభూతి పొందేలా మానవున్ని తీర్చిదిద్దుతుంది. అలాంటి పరమానుభూతిని మహదానందంగా అనుభవించే మానవుడు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను అరిషడ్వర్గాలను జయించి స్వీయ ఆత్మాన్వేషకుడై చివరికి విముక్తిని పొందుతాడు. అలా ఆత్మను గ్రహించిన వాడు సమస్త విశ్వం తనలోనే ఇమిడి ఉందని, విశ్వంలోని ప్రతిజీవిలో, చెట్టులో, చేమలో, ప్రతి వస్తువులోనూ తాను నిక్షిప్తమై ఉన్నాను అనే ఉన్నత భావైక స్థితిలో ఉంటాడు. ప్రాపంచిక వాంఛలకు, కామాలకు అన్నింటికి అతీతుడై ఉంటాడు. మనసును ఆ పరమాత్మలో విలీనం చేసి ఉన్నతోన్నతమైన అనిర్వచనీయ పరమానందాన్ని పొందుతాడు. అంతటి పారమార్థిక స్థితిలో ఉన్నవాడు అందరిలోను, అన్నింటిలోను, అంతటా భగవంతుడినే గ్రహిస్తాడు. అటువంటి ఉన్నత భావైక స్థితిలో ఉన్నవాడు మానావమానాలను, మంచిచెడులను ఒక్క రీతిన చూస్తాడు. తనకు, ఇతరులకు మధ్య అంతరాన్ని చెరిపేస్తాడు. అటువంటి సాధకుడు నిత్యమూ, నిరాటంకంగా బిందునాదానుభూతిని పొందుతూనే ఉంటాడు. ఇదే నిజమైన యాత్రాస్థలం. ఇదే నిజమైన క్షేత్రం. ఒక్క పర్యాయం ఈ స్థితికి, ఇక్కడికి చేరుకున్నాక ఎటువంటి బాహ్యక్షేత్రాన్ని దర్శించాల్సిన అవసరం లేదు. ఎటువంటి ఆచారాన్ని పాటించాల్సిన అవసరం లేదు.

| **చక్రము** | **కాంతితరంగం** | **ప్రదేశం** | **ఉత్పన్నం అయ్యేవి** | **అణిచేశక్తులు** |
|---|---|---|---|---|
| మూలాధారం | ఎరుపు | వెన్నుపూస దిగువన | జీవితం | భయం |
| స్వాధిష్ఠాన | నారింజ | త్రికాస్థి పూస ఎముక | ఆనందం | న్యూనతాభావం |
| మణిపుర | పీతం | ఉదరం | సంకల్పశక్తి | సిగ్గు |
| అనాహత | హరితం | హృదయం | ప్రేమ | బాధ(శోకం) |
| ఆజ్ఞా | నీలి | కంఠం | సత్యం | అసృతం |
| విశుద్ధ | ఇంద్రనీలం | లలాటం | అంతఃర్ముఖం | భ్రమ |
| సహస్రార | శిరము | ఊర్ధ్వ భాగాన | విశ్వశక్తి | ప్రాపంచికబంధాలు |

శరీరంలో ఈ సప్తచక్రాలు అదృశ్యంగా ఉంటాయి. రెండు చక్రాలు శిరో భాగమున, ఒక చక్రం మెడ వద్ద, మిగిలిన నాలుగు చక్రాలు మెడ దిగువన నుంచి నడుము వరకు ఉంటాయి. చక్రం అనునది ఓ శక్తికేంద్రము. ఇది మనిషి యొక్క సూక్ష్మశరీరంతో కలిసి ఉంటుంది. ప్రతి ఒక్క చక్రానికి ఒక గుణం ఉన్నది. వేర్వేరు భావోద్వేగాలను ఇవి నిర్దేశిస్తాయి. చక్రము విచ్చుకుని ఉన్నప్పుడు శరీరంలోకి శక్తి ప్రవహిస్తుంది. ప్రతి ఒక్క చక్రానికి పరాశక్తి యొక్క అవతారం ఆధిపత్యం వహిస్తుంది.

ఈ చక్రాలు వెన్నుపూసలో వేర్వేరు స్థానాల్లో నిక్షిప్తమై ఉంటాయి. అరచేతుల్లో, మడమల్లో, పాదాల క్రింద భాగాన, శిరస్సు పైభాగాన సైతం చక్రాలున్నాయి. వెన్నుపూసలో పైనుండి క్రింది వరకు వివిధ ప్రదేశాలలో ప్రత్యేక గుణము, వర్ణము కలిగి ఉండే సప్తచక్రాలు ప్రతిష్ఠితమై

ఉన్నాయి. మూలాధార చక్రము పాయూపస్థ ప్రదేశమున, స్వాధిష్ఠాన చక్రము పునరుత్పత్తి అవయవాల వెనుక, మణిపూర చక్రము నాభి ప్రదేశమున అనాహత చక్రము హృదయము మరియు బాలగ్రంధి ప్రదేశమున, ఆజ్ఞా చక్రము కంఠము మరియు అవటు గ్రంథి ప్రదేశమున, విశుద్ధ చక్రము లలాటమున, సహస్రార చక్రము శిరస్సు ఊర్ధ్వ భాగాన ఉంటాయి.

మానవ సూక్ష్మవ్యవస్థలో ఈ సప్తముఖ్య చక్రాలు భౌతిక, ఆధ్యాత్మిక మరియు భావోద్వేగోన్నతికి బాధ్యత వహిస్తాయి. కాకిణి, రాకిణి, ఢాకిణి, లాకిణి, శాకిణి, యాకిణి మరియు హాకిణి అను దేవతలు సప్తచక్రాలలో నివాసముందురు. ఆలోచనలు ప్రవహించు సమయమున జీవశక్తి ఉత్పన్నమవుతుంది.

మొదటి చక్రమైన మూలధార చక్రము భౌతిక శరీరానికి, పాయూపస్థ ప్రదేశానికి కాళ్ళకు, ఎముకలకు, పాదాలకు, పురీషనాళానికి, మరియు రోగ నిరోధక శక్తికి సంబంధించినది.

రెండవ చక్రమైన స్వాధిష్ఠాన చక్రము పునరుత్పత్తి అవయవాలకు, పెద్దపేగుకు, దిగువ కశేరుకాలకు, కటి భాగానికి, అంథునాళము యొక్క పిలకకు, ద్రవాశయమునకు సంబంధించినది.

మూడవవ చక్రమైన మణిపూర చక్రము స్వీయబాధ్యత, ఆత్మగౌరవానికి సంబంధించినది.

నాలుగవ చక్రమైన అనాహతచక్రం ప్రేమ, ఆప్యాయత, అనురాగము, క్షమ, పట్టుదల, ద్వేషం, బాధ, శోకం, ఈర్ష్య, అహం, ఒంటరితనం వంటి భావాలకు సంబంధించినది.

ఐదవ చక్రమైన ఆజ్ఞాచక్రము కంఠం వద్ద ఉండి నాలుగవ చక్రం యొక్క హృదయ శక్తికి మరియు ఆరవ చక్రము యొక్క మానసికశక్తికి మూలకేంద్రంగా భాసిల్లుతుంది. ఈ ఐదవచక్రం సంకల్పశక్తికి సంబంధించినది.

ఆరవ చక్రమైన విశుద్ధ చక్రము వాయునాళమునకు, చిగుళ్ళకు, అన్ననాళమునకు, మెడ కశేరుకాలకు, నోటికి, అవటు, అవటేతర గ్రంథులకు సంబంధించినది.

ఏడవ చక్రమైన సహస్రారచక్రము విలువలకు, ధైర్యానికి, ప్రేరణకు, ఆధ్యాత్మికతకు, విశ్వసనీయతకు, భక్తికి, మానవీయతకు సంబంధించినది.

వ్యక్తుల యొక్క మానసిక స్థితిని బట్టి ఆయా చక్రాలు విచ్చుకొంటాయి, మూసుకొంటాయి. చక్రమును మొత్తంగా మూసేస్తే శక్తి ప్రవాహం సైతం ఆగిపోతుంది. ఒక నిర్దుష్ట పద్ధతిన చక్రాలు విచ్చుకోవాలి లేదా శక్తి ప్రవాహం జరగదు.

కుండలిని శక్తి ప్రతి ఒక్క జీవిలోనూ ఉంటుంది. ప్రతి ఒక్క శక్తి క్షేత్రము నిత్యమూ ఇతర జీవుల శక్తిక్షేత్రాలతో సంభాషిస్తుంది. వాతావరణంలో మార్పుల ద్వారా సైతం ఈ సంభాషణ చోటు చేసుకుంటుంది.

శ్వాసక్రియలు ఈ రెండు శక్తి ప్రచోదనలను పరిశుద్ధం చేస్తాయి. శరీరంలో ఉన్న సప్తనాడీచక్రాలలోకెల్ల కుండలినిని ఉత్తేజితం చేయడమే పరిశుద్ధ ప్రచోదనల లక్ష్యం. ఈ ఏడు చక్రాలలో నాలుగు వెనుపూసలో, రెండు శిరమున, ఒకటి మెడ వద్ద ప్రతిష్ఠితమై ఉన్నాయి. ఈ నాడులు పరిశుద్ధమైనప్పుడు యోగి యొక్క శరీరంపై మార్పులు కనిపిస్తాయి. శరీరం తేలిక అయినట్టు, ముఖంలో కాంతి చిగురించినట్టు, జఠరాగ్ని ఉద్ధృతమైనట్టు, శరీరం బక్కచిక్కినట్టు, ఆవేదనలో నుంచి సంపూర్ణ విముక్తి పొందినట్టు అనిపిస్తుంది. స్వచ్ఛతకు ఇవన్నీ సంకేతాలు. సాధారణంగా ఇవన్నీ కూడా నాడులే".

ఆగమశాస్త్రంపై అద్భుతమైన, అనితర సాధ్యమైన, అనిర్వచనీయమైన దివ్య జ్ఞానాన్ని తనకు సవివరంగా ఒసగినందుకు సేవిత శివాని చతుర్యోగినులకు వినయ పూర్వక ధన్యవాదములు తెలిపింది. "ఓ దివ్యాత్ములారా! ఒక సూత్రం ప్రతి దానిని నిర్దేశిస్తుంది. మనిషి ఓ సూక్ష్మవిశ్వంలాంటి వాడు. ఏవైతే నియమాలు విశ్వగమనాన్ని నిర్దేశిస్తున్నాయో అవే సూత్రాలు సూక్ష్మవిశ్వానికి ప్రతిరూపమైన మనిషి మనుగడను సైతం నిర్దేశిస్తున్నాయి".

సేవిత శివాని కృతజ్ఞత వ్యక్తీకరణకు సంతసించి యోగిని చతుర్పాద ప్రసన్నవదనంతో చిరునవ్వు చిందించింది.

" యోగిని క్రియాపాద! శరీరంలోకి శక్తి ఎలా ప్రసరితమవుతుందో దయచేసి వివరించండి" అని వేడుకొంది సేవిత శివాని.

"శ్యామల! చక్రాలు శక్తి కేంద్రాలు. భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, భావోద్వేగ వంటి నాలుగు సూక్ష్మ శరీరాలున్నాయి. ఈ నాలుగు కూడా ఒకదానితో ఒకటి కలగలసి ఉన్నాయి. ఈ నాలుగు సూక్ష్మశరీరాలు సంఘటితమై బలమైన శక్తి క్షేత్రాన్ని ఉత్పన్నం చేస్తాయి. సమస్త భౌతికశరీరం చుట్టూ ఈ శక్తి క్షేత్రం అలుముకొని ఉంటుంది. ఈ శక్తి క్షేత్రం యొక్క ఊహాజనిత రేఖలు కాంతిశక్తి యొక్క సూక్ష్మపదార్థాలతో చేయబడినాయి. ఒక క్రమపద్ధతిలో ఈ కాంతిశక్తి పదార్థాలు ప్రయాణం చేస్తాయి. ఈ కాంతిశక్తి యొక్క సూక్ష్మపదార్థాలు నిండుగా మారుతాలను కలిగి ఉంటాయి.

# 11. మారుత గణాల పర్వము

"ఓ పవిత్ర యోగిని క్రియాపాద! మహాద్భుతమైన మారుతాల గురించి దయచేసి నాకు వివరించండి. వాటి గురించి తెలుసుకోవాలని మనసు ఉవ్విళ్ళూరుతున్నది. మారుతాలకు సంబంధించిన సంపూర్ణ జ్ఞానాన్ని నాకు ప్రసాదించండి" అని పరమ జిజ్ఞాసతో అభ్యర్థించింది సేవిత శివాని.

"శ్యామల! నిత్యజ్ఞానాన్ని ఆర్జించడానికి పరితపించే వారే నిజమైన యోగులు. జ్ఞానార్జనకై నీ తపన నన్ను మహదానందపరుస్తున్నది. మారుతాలకు సంబంధించి సంపూర్ణ జ్ఞానాన్ని మనసారా నీకు అందిస్తాను. ఈ సమస్త సృష్టి పదార్థమయం. పంచభూతాత్మకం. పంచభూతతాత్మకమైన ఈ సృష్టిలో పాంచభౌతికం -దేహం. ఇది పంచభూతాల నిర్మితం. దేహం ఓ భౌతిక జీవపదార్థం. ఈ సృష్టి సమస్తంలో **84**లక్షల జీవరాశులున్నాయి. అన్నీ భౌతిక జీవపదార్థాలే. ఈ చరాచర సృష్టిలో పదార్థమయం కానిది ఏదీ లేదు. పదార్థం దానంతట అదే ఉత్పన్నం కాదు. ఉత్పత్తిదారుడు లేనిదే  పదార్థ సృష్టి జరగదు. ఆ ఉత్పత్తిదారుడే సృష్టికర్త. సృష్టికి, సృష్టికర్తకు మధ్య వారధులే మారుతాలు.

ఈ సకల చరాచర సృష్టి మారుతమయం. జీవి ఆవిర్భావానికి మూలం మారుతాలు. సృష్టి, స్థితి, లయ కారకాలు మారుతాలు. మారుతాలు లేనిదే జీవం లేదు, జీవి లేడు. జీవం, జీవి లేనిదే సృష్టిలేదు, సృష్టి మనుగడ లేదు. అసామాన్యంగా శక్తివంతమైనవి మారుతాలు. అతి సూక్ష్మజీవాలు ఈ మారుతాలు. సాధారణ కంటికి కనబడనంత సూక్ష్మమైనవి ఈ జీవాలు. ఇవి లేని చోటు సృష్టి అంతా వెదికనా దొరకదు. నింగిలో, నేలలో, నిప్పులో, నీటిలో, గాలితో, ధూళితో ప్రతిచోటా ఉంటాయి. నీ శరీరంలో, నా శరీరంలో, సమస్త చరాచర జీవులలో, కంటిలో, పంటిలో,తుంటిలో శరీరంలోని సకల ద్రవాలలో, వండుకునే ఆహారంలో, చివరికి ఇసుక రేణువులపైనా, సమస్త సృష్టిలో అడుగడుగునా, అణువణువునా ఉండి సృష్టి గమనానికి ఆధారంగా నిలుస్తాయి ఈ మారుతాలు.

ఇంత వివరణ కూడా అవసరం లేదు. శ్యామల! నీకు, నాకు మధ్య ఉన్న ఈ శూన్యంలో కోటానుకోట్ల మారుతాలున్నాయి. నేను వచించగలుగుతున్నది, నీవు వినగలుగుతున్నది నీకు నాకు మధ్య ఉన్న మారుతాల మూలానే. నేను మాట్లాడుతున్నపుడు నా కంఠంలోని స్వరపేటిక ప్రకంపనల నుంచి వెలువడుతున్న శబ్దం బాహ్య ప్రపంచంలోకి విడుదల అవుతున్నప్పుడు ఆ పరిసరాల్లో  ఉత్తేజితంగా ఉన్న అతి సూక్ష్మజీవులైన మారుతాలు తరంగాలను సృష్టించి వాటిని నలుదిశలా వ్యాప్తం చేయడం మూలానే నా వాక్కు నీ చెవిని సోకుతుంది. చెవిని చేరిన వాక్కు నీ చుట్టూ ఉన్న మారుతాలు చెవిలోకి మోసుకెళ్ళడం వలనే నీకు నా శబ్దం వినబడుతోంది. ఇవే గనక లేకపోతే నేను వచించగలిగే దాన్ని కాదు, నీవు వినగలిగేగదానివి అంతకన్నా కాదు. ఈ చిన్న ఉదాహరణ చాలు నీకు మారుతాలు గురించి స్పష్టంగా అర్థమవ్వడానికి" అని వివరించింది యోగిని క్రియాపాద.

"ఈ శూన్యంలో ఇంత శాస్త్రమున్నదా? మారుతాలకు ఇంతటి అనిర్వచనీయ శక్తి ఉన్నదా? మారుతాల యొక్క దివ్యశక్తిని గురించి మరింత వివరంగా తెలియజేయుము యోగిని క్రియాపాద! మారుతాలను గురించిన మీ వివరణ నాలో ఆసక్తిని అసామాన్యంగా ఇనుమడింప చేస్తోంది. ఇంతేగాక మారుతాలకు, పంచభూతాలకు మధ్య ఉన్న సామీప్యతను సైతం వివరించుము" అని తన అమితమైన ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ వేడుకొంది సేవిత శివాని.

"శ్యామల! వినేవారు ఉంటే చెప్పేవారి ఉత్సాహం సైతం రెట్టింపు అవుతుంది. నీ ఉత్సాహం నన్ను కడు ఆనందపరుస్తోంది. నేను ఇంతకు మునపే చెప్పినట్టు మారుతాలు మహాశక్తివంతమైనవి. వాటి శక్తిని కనుగొనడం ఎవరి తరమూ కాదు. మారుతాలు లేని చోటు సృష్టి అంతా అన్వేషించినా దొరకదు. మన దేహంలోనే కోటానుకోట్ల మారుతాలు కొలువై    ఉన్నాయి. అవి దేహరక్షకులుగా వసిస్తున్నాయి. శాస్త్రీయంగా రోగనిరోధక శక్తిని ప్రసాదించేవి ఈ మారుతులే. దేహంలో అతి సూక్ష్మమైన క్రియాశీల జీవపదార్థం-కణం. కణంలో జరిగే ప్రతీ చర్యకు మారుతాలే మూలం. మారుతాలు లేనిదే జీవక్రియ లేదు.

జీవక్రియ జరగని శరీరం విషమయం. విషమయ శరీరం రోగమయం. రోగమయ శరీరం మనుగడకు అనర్హం. జీవక్రియరహిత జీవికి మరణమే శరణ్యం. ప్రాణవాయువు ఉచ్ఛ్వాసం, అపానవాయువు నిశ్వాసం అను శ్వాసచక్ర పనితనానికి కారణం మారుతాలు. నాసిక ద్వారా పీల్చిన ప్రాణవాయువు శరీరంలో రక్తంతో కలుస్తుంది. రక్తం ఈ ప్రాణ వాయువును ప్రతీ కణానికీ చేరవేస్తుంది. అప్పటికే అంతర్గత చర్యల ద్వారా అపానవాయువును, ఇతర వ్యర్థపదార్థాలను కలిగి ఉన్న కణం ప్రాణ వాయువును స్వీకరించి అపానవాయువును రక్తంలోకి విడుదల చేస్తుంది. ఇలా రక్తంలోకి విడుదల అయిన అపానవాయువు నాసిక ద్వారా బాహ్యంలోకి విడుదల అవుతుంది. ఒక జీవి మనగడుకు ఆధారం శ్వాసచక్రం. శ్వాసచక్ర సమతుల క్రియాశీలతకు ఆధారం మారుతాలు. పృథ్వీ మండలంపై సకల ప్రాణికోటి జీవించేది శ్వాసప్రక్రియ సమతుల్యత వలనే. సమతుల శ్వాసక్రియకు కారకాలు మారుతాలు కాబట్టి ప్రాణికోటి మనుగడకు ఇవి కారణభూతాలని సుస్పష్టమవుతుంది.

ఇక్కడ సూచించిన శ్వాసచక్ర సమతుల్యత అను ఉదాహరణ ఆధారంగా మారుతాల దివ్యశక్తులను మరింత విస్తారంగా చెప్పవచ్చు" అని యోగిని క్రియాపాద తన వివరణను మరింత దీర్ఘంగా కొనసాగించింది.

"శ్యామల! అనంతకోటి విశ్వ మండలాలలో పృథ్వి ఓ చిన్న మండలం. ఈ పృథ్విపై అనంతకోటి జీవరాశులు, వృక్షాలు, పుష్పాలు, ఫలాలు, గాలి, ధూళి, మట్టి, నీరు, నిప్పు ఇంకా మరెన్నో ఉన్నాయి. వీటన్నింటిని సమూహపరిస్తే దానిని "ప్రకృతి" అంటారు. తమ మనుగడ కోసం ప్రకృతిపై ఆధారపడుతుంటాయి జీవాలు. ఈ జీవాల మనుగడకు కావల్సింది ఆహారం. ఆహారోత్పత్తికి కావల్సింది జలం. అధికోష్ణం కారణంగా

ఆవిర్భవించేవి మేఘాలు. కామధేనువు ఘృత సమానమైన చక్కటి, చిక్కటి సువాసనలను మట్టి వెదజల్లుతుండగా మేఘాల మధ్య ఘర్షణ నుండి ఆవిష్కృతమయ్యే అమృత బిందువంటి నీటి బొట్టు నేలను ముద్దాడడం జరుగుతుంది. ఈ సమస్త కదలికకు కారణం మారుతాలు. తరంగాలను సృష్టించేది మారుతాలు. ఆ తరంగాలను ఉత్తేజ పరిచేవి మారుతాలు. కదలికే జీవితం, స్తబ్దతే మరణం. ఇలా మారుతాలు శరీర సమతుల్యతను కాపాడినట్టే ప్రకృతి సమతుల్యతను కూడా కాపాడతాయి. ప్రకృతిని సమతులంగా ఉంచడం అంటే ఋతుచక్ర సమతుల్యతను కాపాడడమనే అర్థం. ఋతుచక్రం సవ్యంగా ఉంటేనే ప్రాణికోటి మనుగడ సవ్యంగా ఉంటుంది. అన్యథా ప్రళయమే సంభవించి పృథ్వీ మండలం ఓ శ్మశానం అవుతుంది, ఈ సృష్టే ఓ జడం అవుతుంది".

చిన్న నీటిబొట్టు నుంచి సముద్రగర్భం వరకు, చిన్న అగ్గిరవ్వ నుంచి అగ్నిపర్వతంలోని లావా వరకు, చిన్న ఇసుకరేణువు నుంచి ఇనమండలం వరకు, చిన్న శీతలసాధనం నుంచి మంచుకొండల వరకు ప్రతిచోటా, ప్రతివేళా అన్ని కాలాల్లోనూ ఉనికిలో ఉంటాయి సూక్ష్మజీవాలు. ప్రకృతి సమతుల్యతను కాపాడే అపూర్వ కార్యభారాన్ని క్రమబద్ధంగా నిర్వర్తిస్తాయి" అని చెప్పింది యోగిని క్రియాపాద.

"అద్భుతం! మహాద్భుతం! మారుతాల గురించి మీరు వివరిస్తుంటే సాక్షాత్తూ ఆ విశ్వేశ్వరుడే విశ్వరక్షణార్థం సూక్ష్మజీవిగా ఆవిర్భవించాడనిపిస్తోంది. యోగిని క్రియాపాద! జీవి పుట్టుటకు, మనుగడకు కారణభూతమయ్యే ఈ మారుతాల పుట్టుక ఎలా జరుగుతుంది? వీటి ఆయుఃప్రమాణం ఎంత? వంటి విషయాలను వివరించుము" అని తన సందేహాన్ని వెలిబుచ్చింది సేవిత శివాని.

"చక్కని ప్రశ్న! ఋగ్వేదసూక్తం 1.96.8 మారుతగణాల గురించి అద్భుత, అపూర్వ వివరణను ఈ విధంగా ఇస్తోంది:-

ద్రవిణోదా ద్రవిణసస్ తురస్య ద్రవిణోదా: సనరస్యప్ర యంసత్।

ద్రవిణోదా వీరవతీమ్ ఇషం నో ద్రవిణోదా దా రాసతే దీర్ఘమ్ ఆయుః॥

మారుతగణాలు రుద్రుడు మరియు పవిత్ర కామధేనువు ప్రిస్ని సంతానమని ఈ మంత్రం స్పష్టంగా చెబుతోంది. రుద్రుని యొక్క గంభీర హసనం నుంచి అసంఖ్యాకంగా వెలువడుతాయి ఈ మారుతాలు. ఇవి ఎల్లప్పుడూ సమూహాలుగా జనిస్తాయి, సమూహాలుగా వసిస్తాయి, సమూహాలుగానే నశిస్తాయి. సూక్ష్మజీవాలకు "క్రిములు" అనే సమానార్థక పదం సైతం వాడవచ్చును. "పునరపి జననం, పునరపి మరణం" అను ప్రకృతి నియమానికి చక్కటి ఉదాహరణలు మారుతాలు. భూమి మీద కోటానుకోట్లా సూక్ష్మజీవజాతులున్నాయి. కేవలం భూమి మీదే 10కోట్ల వైవిధ్యభరిత జాతులున్నాయి. కేవలం ఒక్క శాతం మాత్రమే మట్టిలో ఉన్నాయి. ఇవి అలైంగికంగా ఉత్పత్తి అవుతాయి. సూక్ష్మజీవాల ఆయుఃప్రమాణం కూడా సూక్ష్మమైనదే. ఇవి కేవలం 20నిమిషాల ఆయుఃప్రమాణం కలిగి ఉంటాయి. ఈ సూక్ష్మజీవాలన్నింటినీ రెండు స్థూలరకాలుగా విభజించవచ్చు. ఒకటి- మిత్రక్రిములు, రెండు- శత్రుక్రిములు. మిత్రక్రిములు ఆరోగ్యదాయకాలుగా వ్యవహరిస్తే... రోగకారకాలుగా వ్యవహరిస్తాయి శత్రుక్రిములు. మనం శ్వాసించే గాలి 1800 రకాల కన్ననూ అధికమైన సూక్ష్మజీవాలను కలిగి ఉంటుంది. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనుగడ సాగించే పక్షంలో సమతుల్యత దెబ్బతిని సూక్ష్మజీవాలు శరీరంలో ప్రతికూలంగా వ్యవహరించే ప్రమాదం లేకపోలేదు. ప్రతికూలంగా వ్యవహరించే క్రిములు శరీర సమతుల్యతను దెబ్బతీసి రోగకారకాలుగా నిలుస్తాయి. ధర్మబద్ధమైన, నియమబద్ధమైన, కాలబద్ధమైన జీవనం గడిపేవారు సదా ఆరోగ్యవంతులై, మానసికంగా ఉత్తేజవంతులై ఉంటారు.

ఇటువంటి జీవనాన్ని ఉల్లంఘించిన వారు రోగగ్రస్తులవడం తథ్యం. ఇటువంటి వారు అనేక రకాల శారీరక, మానసిక జీవనశైలి రుగ్మతలలో బాధపడుతుంటారు. వేకువజామునే మేల్కొని దంతధావనాది కాలకృత్యములన్నియు నెరవేర్చుకొని, పరిశుభ్రమైన వస్త్రములు ధరించి శారీరకంగా పరిశుద్ధులై... మానసిక పరిశుద్ధతకు ధ్యానం చేసుకోవాలి. నిండుగా ఔషధగుణాలు కలిగి ఉంటాయి ఉదయభానుడి కిరణాలు. ఈ కిరణాలకు అమితోత్తేజమైన బాహ్యాంతర క్రిములు రోజంతా జీవులను చురుగ్గా ఉంచుతాయి. శరీరంలో అతి ముఖ్యంగా నాడీవ్యవస్థ ఉద్దీపనం చెందుతుంది. సమతుల నాడీవ్యవస్థ కలిగిన శరీరం జీవక్రియలను సమర్థవంతంగా నడుపుతుంది.

మానవశరీరం సహస్రకోటి జీవకణాలను కలిగి ఉంటుంది. ప్రతీ జీవకణంలో పది సూక్ష్మజీవాలుంటాయి. కావున శరీరంలో దశసహస్రకోటి సూక్ష్మజీవాలుంటాయి. ఒక వ్యక్తిలోని సూక్ష్మజీవ కూర్పు మరొక వ్యక్తితో వైవిధ్యంగా ఉంటుంది. మానవ శరీరంలో ఉన్న కణాల యొక్క చివర్లను జోడించుకుంటూ వెళితే భూమిని 4.5 సార్లు చుట్టి రావచ్చు. మానవులు అండజులు. ప్రతిదినమూ కోట్లాది కణాలు మానవదేహంలో పుడుతూ ఉంటాయి, నశిస్తూ ఉంటాయి. వీటిల్లో అనేక కణాలు శరీర నిర్మాణానికి కావల్సిన సకల జన్యువులను, సకల సమాచారాన్ని కలిగి ఉంటాయి.

శోష రసం, రక్తం, కండరాలు, కొవ్వు, మజ్జ మరియు వీర్యం వంటివి మానవ దేహాకృతిని, పనితనాన్ని నిర్దేశిస్తాయి. మానవశరీరం అసంఖ్యాక కణాలతో నిండి ఉన్నట్టే ఆకాశం సైతం కాంతి, వాయువులు, మేఘాలు, నక్షత్రాలు, సౌరమండలం, సూర్యుడు, ఉల్కలు, గ్రహాలు, చంద్రుడు మొదలైన వాటితో నిండి ఉన్నది. అందుకే ఆరోగ్యకర మనుగడకు ప్రకృతి సమతుల్యత ఆవశ్యకం. ఈ సమతుల్యత మారుతాల ద్వారానే సాధ్యం. ఉద్దేశ పూర్వక నియమోల్లంఘనలతో ఇవే మారుతాల వలన వినాశనం తథ్యం. ఇలా మారుతాలు ప్రకృతిలో అంతర్భాగమై నిలుస్తాయి. పరమేశ్వరుడి అంశతో జనించే ఈ మారుతాలు సాక్షాత్తు పరమేశ్వరుడి రూపాలే. దైవికరూపం కంటికి శూన్యం, కానీ దైవం యొక్క శక్తి మాత్రం అనన్యసామాన్యం. సానుకూల దృక్పథంతో విశ్వసించి ఆరాధించిన వారికి సర్వకాల సర్వావస్థల్లో ఆపద్బాంధవుడిగా నిలుస్తాడు. జీవకోటిని సంరక్షించుటకు సర్వవ్యాప్తమై ఉన్నాడు. శ్యామల! మారుతాలను గురించి నేను వివరించిన విషయాలను విశ్లేషిస్తే ఈ వ్యాఖ్యల్లోని అంతర్నిబిడ అర్థం స్పష్టంగా బోధపడటం లేదా?" అని చెప్పింది యోగిని క్రియాపాద.

"భళా! యోగిని క్రియాపాద. భగవంతుడు నిరాకారుడు, సర్వవ్యాపి, అజేయుడు, ఆద్యంతరహితుడు, ఆరోగ్యప్రదాత, విశ్వపాలకుడు అని మారుతాలను ఆధారంగా చేసుకొని మీరు వివరించిన విధానం విస్మయాన్ని కలిగించింది. భగవంతుడు సర్వశక్తిమంతుడు. భగవదంశలో పుట్టే మారుతాలు సైతం సర్వశక్తివంతమైనవి. సృష్టి నిర్మాతలు మారుతాలే, వినాశకాలూ మారుతాలే. అద్భుతం! మారుతాల యొక్క అస్తిత్వం. యోగిని క్రియాపాద! మనుషులు తమ ఆర్థిక, సామాజిక, కౌటుంబిక వృద్ధిని ఆశిస్తూ, ఆరోగ్య ఐశ్వర్య సిద్దిని కోరుకుంటూ, ఒక్కమాటలో చెప్పాలంటే వారి సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ దైవాన్ని ఆరాధిస్తుంటారు. దేవతా విగ్రహాలను ఆలయాలలో ప్రతిష్టించి భగవద్స్వరూపం ముందు ధ్యాననిమగ్నులై ఆరాధన చేస్తుంటారు. సకలకార్యసిద్దిలో, సర్వతోముఖాభివృద్ధిలో మారుతాలు పోషించే పాత్ర ఏమిటి? దేవాలయాలలో మారుతాల పాత్ర ఎంత? ఈ విషయమై సుదీర్ఘ వివరణ ఇవ్వుము" అని యోగిని క్రియాపాదను వినయపూర్వకంగా అభ్యర్థించింది సేవిత శివాని.

"శ్యామల! నేను నీకు ఇంతకు మునుపే చెప్పిన విషయాలను స్ఫురణకు తెచ్చుకొనుము. అంతటా, అన్నింటా ఉంటాయి మారుతాలు. దేవాలయాలు మినహాయింపు కాదు. పరమపవిత్ర ప్రదేశాలు దేవాలయాలు. ఆధ్యాత్మిక లోగిళ్ళు దేవాలయాలు. సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు - దేవాలయాలు. శీలనిర్మాణ గురుకులాలు దేవాలయాలు. మానసిక కలతల్ని రూపుమాపే గృహాలు దేవాలయాలు. శారీరక రుగ్మతలను నయం చేసే వైద్యాలయాలు దేవాలయాలు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విద్యాలయాలు - దేవాలయాలు. పురాణేతిహాలకు దర్పాలు - దేవాలయాలు. దీనజనులను ఆదుకునే దివ్యాశ్రమాలు దేవాలయాలు. భగవంతుడికి, భక్తుడికి మధ్య వారధులు - దేవాలయాలు. సంకల్ప శక్తిని ప్రేరేపించే చైతన్యదీపాలు - దేవాలయాలు. సౌహార్దత, సౌభ్రాతృత్వాన్ని  ఉద్దీపనం చేసే ప్రేమాలయాలు - దేవాలయాలు. మానసిక నిర్మలత్వాన్ని చేకూర్చే సుందరతటాకాలు - దేవాలయాలు. ఆహ్లాదానుభూతిని పంచే తల్లి జోలపాట వంటి రసరమ్యస్థానాలు - దేవాలయాలు. అరిషడ్వర్గాలను తుదముట్టించే స్మశానాలు। దేవాలయాలు. సానుకూల ఆలోచనలను దృఢపరిచే ప్రేరణకిరణాలు - దేవాలయాలు. శరణాగతులను అక్కున చేర్చుకునే కరుణాలయాలు - దేవాలయాలు. సద్గుణ, సంపన్నపూరిత వ్యక్తిత్వనిర్మాణ శిబిరాలు - దేవాలయాలు. శీలపరివర్తన శిక్షణాలయాలు - దేవాలయాలు.

నిత్యము భవసాగరంలో కొట్టుమిట్టాడే మానవుడు సమస్యల వలయంలో చిక్కుకొనక తప్పదు. సమస్యల సుడిగుండంలో అల్లాడుతున్న వారు మనోవ్యాకులతను అనుభవిస్తూ, భరిస్తూ వ్యాధుల బారిన పడకతప్పదు. మనసు సమతుల్యత తప్పిన వారి శారీరక ఆరోగ్యం గతి తప్పుతుంది. ఇలా సమస్యలు ముదిరి మహావిషాదాలుగా పరిణమించిక ముందే వీటిని తట్టుకొని నిలబడి పరిష్కరించుకునే మానసిక పరిపుష్టిని నింపే సహచరుడు కావాలి. ఆ సహచరుడే దైవం. ఆ దైవం కొలువుండే ప్రదేశం దేవాలయం. మానసిక శాంతి కొరకు, మానసిక స్థైర్యానికి జీవితంలో ఏదో ఓ సమయంలో దేవాలయం గడప తొక్కని మనిషి ఉండడు. ఒకవేళ అలా తొక్కని మనుషులు ఎవరన్నా ఉంటే వారు "దేహాలయమే దేవాలయం" అన్న సూక్తిని దృఢంగా నమ్మినవారయ్యే ఉండాలి.

ఇంతకుమునుపు ఆగమశాస్త్రంలో చెప్పినట్టు దేవాలయంలోని ప్రతీశిలా, ప్రతీప్రాకారం, ప్రతీ ఆకారం, ప్రతీ మూల పవిత్రం. అనన్యసామాన్య, సమ్మోహనకర సుందరరూపం దేవాలయంలోని అధిదైవానిది. దైవదర్శనంతో మనసు నిర్మలమవుతుంది. ఆలయంలోని కోనేరు పవిత్రం. ఆలయం ఉన్న ప్రదేశం పరమపవిత్రం. "పవిత్రం" అనగా స్వచ్ఛం, అకళంకం, అకలుషితం అన్న అర్థాలు వస్తాయి. అనగా పాపపంకిల క్రియలకు, ఆలోచనలకు, జీవులకు ఇక్కడ స్థానంలేదు. ఇదివరకు చెప్పినట్టు క్రిములు రెండు రకాలు. ఒకటి- మిత్రక్రిములు, రెండు- శత్రుక్రిములు. పరమపవిత్రమైన ఆలయ ప్రదేశమున, పరిసరాలలో ఏ మూలన కూడా శత్రుక్రిములు ఉండే అవకాశం లేదు. దేవాలయం అణువణువునా మిత్రక్రిములతో నిండి ఉంటుంది. సూర్యోదయ సమయాన, చంద్రోదయ సమయాన దైవదర్శనం ఆహ్లాదాన్నిస్తుంది. ఆలయంలో కేంద్రీకృతమై ఉండే విద్యుదాయస్కాంత శక్తి, ఆలయంలో  ఉపయోగించే స్వర్ణ, రజత, తామ్ర లోహాలు ఉదయభానుడి కిరణాలను ఆకర్షిస్తాయి. ఔషధగుణాలను అత్యధికంగా కలిగి ఉండే ప్రభాతకిరణాలు ఆలయంలోకి కేంద్రీకృతమై సోకగా ఆ సమయంలో నిశ్చల మనసుతో దైవారాధనలో ఉన్న భక్తుల శారీరక రుగ్మతలు క్రమంగా సమసిపోతాయి. మొదటగా ఈ కిరణాలకు ఉత్తేజితమయ్యేది మారుతాలు. మిత్రమారుతాల చైతన్యంతో ఆ ప్రదేశమంతా ఉద్దీపనం చెందుతుంది. ఫలితంగా మనస్సు దారుఢ్యాన్ని, దృఢతను, నిర్మలత్వాన్ని సంతరించుకుంటుంది. నిర్మలంగా ఉండే మనసులో నిర్మాణాత్మక ఆలోచనలే జనిస్తాయి. నిర్మాణాత్మక ఆలోచనలతో నిండి ఉన్న సాధకుడు అదే స్ఫూర్తిని ఆచరణలో ప్రదర్శిస్తాడు. ఆ స్ఫూర్తి తప్పక సత్ఫలితాలను ఇస్తుంది. విజయాన్ని చేకూరుస్తుంది. విజయం సాధించిన సాధకుడు వృద్ధిని చవిచూస్తాడు. ఆ వృద్ధి నలుగురికీ ఆదర్శప్రాయమవుతుంది. ఆదర్శప్రాయుడైన సాధకుడు సమాజపురోగమనానికి తోడ్పడతాడు. తనతో పాటు పదుగురినీ ముందుకి తీసుకెళ్తాడు. సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తాడు. ఇంతటి అమోఘ, ఘనప్రక్రియ కేవలం సానుకూల ఆలోచనాతత్పరులకే సాధ్యం. వీరి విజయరహస్య స్థానం- దైవసన్నిధానం. ఈ విజేతల అకళంక మిత్రులు- మారుతాలు. రుద్రుడి అంశతో పుట్టిన వారు మారుతులు. సాక్షాత్ రుద్ర స్వరూపులు. స్వచ్ఛమైన మనసుతో, దృఢమైన సంకల్పంతో, దైవాన్ని నమ్మి తలపెట్టిన కార్యం తప్పక సత్ఫలితాలనిస్తుంది. మారుతాలు సైతం అదృశ్య రూపమున ఎల్లప్పుడూ సహకరిస్తూనే ఉంటాయి.

దేవాలయ ఘంటానాదం చెవికింపైన ధ్వనితో మనస్సును జాగృతపరుస్తుంది. దేవాలయ పరిసరాలు మనసును నిశ్చలపరుస్తాయి. మంత్రోచ్ఛారణ ప్రతికూల ఆలోచనలను రూపుమాపి మానసిక, శారీరక శక్తిని ఇస్తాయి. సర్వప్రక్రియలలోనూ మారుతాల పాత్ర అత్యంత కీలకం. ఇది విస్మరించరాని వాస్తవం. ఏ కథ కానీ, ఏ చిత్రం కానీ, ఏ మతం కానీ, ఏ సిద్ధాంతం కానీ ఎప్పటికీ ఆకళింపు చేసుకోలేని, నమ్మశక్యంకాని

అద్భుతరహస్యం ఇది. సూక్ష్మజీవాలు అనంతంగా ఉంటాయి. లెక్కించలేని స్థాయిలో శక్తివంతంగా ఉంటాయి. అయినా అందరూ స్వప్నించేది, కాంక్షించేది అనంతంలో ఆవగింజంత మాత్రమే. ఆలయంలో ప్రతీ కోణం, ప్రతీ మూలా, ప్రతీ చోటూ సాధకునికి జ్ఞప్తికి తెస్తుంటుంది- "మనం ఏదైతే స్వప్నిస్తామో, ఏదైతే కాంక్షిస్తామో, ఏదైతే చేస్తామో అదే అవుతాం" అని దేవాలయంలో మారుతాల పాత్ర గురించి సేవిత శివానికి వివరించింది యోగిని క్రియాపాద.

"అనంతమైన మారుతాల గురించి ఎంత విన్ననూ తనివి తీరడం లేదు. విన్నా కొలది మారుతాల గురించి సరికొత్త విషయాలను ఇంకా తెలుసుకోవాలనే ఉబలాటం పెరుగుతూనే ఉన్నది. మారుతాలు అస్త్రశస్త్రాలను ఏ విధంగా శక్తివంతం చేయగలవో వివరించుము" అని యోగిని క్రియాపాదను అభ్యర్థించింది సేవిత శివాని.

"శ్యామల ! ధనుర్వేదంలో మారుతాలు అత్యంత కీలకం. నీకు ఇదివరకే చెప్పినట్టు మారుతాలు లేని చోటు విశ్వమంతా వెదికినా దొరకదు. మారుతాలు శరీరంలో వసిస్తాయి, శూన్యంలోనూ వసిస్తాయి. వస్తువు యొక్క కదలిక తీవ్రతను బట్టి ధ్వని ఉద్భవిస్తుంది. మనుషులు మాట్లాడుతున్నప్పుడు గానీ, అరుస్తున్నప్పుడుగానీ, మంత్రోచ్ఛారణ చేస్తున్నప్పుడు గానీ కంఠం యొక్క స్వరపేటికలో కదలికలు చోటుచేసుకుంటాయి. ఈ కదలికల యొక్క తీవ్రతను బట్టి శబ్దం జనిస్తుంది. జనించిన శబ్దం పరిసరాల్లోకి వ్యాపిస్తుంది. మంత్రోచ్ఛారణ అతిశక్తివంతమైంది. సుస్వరయుక్తంగా ఉచ్ఛరించిన మంత్రం శరీరాన్ని, మనస్సును ఉత్తేజపరుస్తుంది. శరీరంలో ఉండే మారుతాలు సైతం ఉత్తేజితమవుతాయి. ఇలా ఉత్తేజితమైన మారుతాలు మంత్రోచ్ఛారణతో బాహ్య ప్రపంచంలోకి వచ్చి శూన్యంలోని మారుతాలను ఉత్తేజపరుస్తాయి. ఈ మారుతాలు సంయుక్తంగా ధ్వనితరంగాలను ఆవిర్భవింపజేస్తాయి. తద్వారా ధ్వనులు చెవిని సోకుతాయి. యుద్ధరంగంలో యోధుడు వింటినారిని సంధించినప్పుడు సరైన అస్త్రాల కోసం మంత్రోచ్ఛారణ చేసినప్పుడు ఇటువంటి ప్రక్రియనే గమనించవచ్చు.

మారుతాలు వాటి శరీర బరువు కన్నా క్షణానికి **100** రేట్లు అధిక వేగంతో చరిస్తాయి. ధనుర్ధారి శరీరంలో ఉండే అణువులు... ధనుర్వేదంలో సూచించిన సరైన మంత్రం ద్వారా ఉత్తేజితమై నిర్దేశిత మార్గంలో పయనిస్తాయి. ధ్వని ఓ శక్తిరూపం. తీవ్రమైన ధ్వనులకు గాజుపెంకులు విరగడం, గోడలు బీటలువారడం వంటివి సహజంగా మనం గమనిస్తుంటాము. మారుతాలు లేనిదే ఈ విశ్వంలో ధ్వనితో సహా ఏ శక్తీ ఉనికిలో ఉండదు" అని వివరించింది యోగిని క్రియాపాద.

"మారుతాల గురించి వివరంగా విశదీకరించే ఏదైన వైదిక శాస్త్రం ఉన్నదా?" అని జిజ్ఞాసతో యోగిని క్రియాపాదను అడిగింది సేవిత శివాని.

"ఉన్నది. మారుతాల గురించి సంపూర్ణజ్ఞానాన్ని ప్రసాదించే శాస్త్రం- "వైదిక సూక్ష్మజీవశాస్త్రం". మారుతాల గురించి ఋగ్వేదం, అధర్వణవేదం మరియు యజుర్వేదంలో సూక్ష్మజీవాల గురించి ప్రస్తావించిన సమస్త విషయాలను తెలుపుతుంది ఈ వైదిక సూక్ష్మజీవశాస్త్రం. పురాణ, వైదిక గ్రంథాలలో సూక్ష్మజీవులకు సంబంధించిన విషయాలు అధిక సంఖ్యలో కనిపిస్తాయి.

ఋషి అగస్త్య విరచిత కంకోటన సూక్తమ్ (ఋగ్వేదం **1/191**), ఋషి కన్వ విరచిత క్రిమిఘ్న సూక్తం(అదర్వణ వేదం **5/23**), క్రిమీ నాశన సూక్తమ్ (అధర్వణ వేదం **2/23**), క్రిమీ జంభన సూక్తమ్ (అదర్వణ వేదం **2/31**), ఋషి చాతన విరచిత రక్షోఘ్నసూక్తమ్ (అధర్వణ వేదం **5/29**), ఋషి బద్రాయణి విరచిత క్రిమీనాశన సూక్తమ్ (అధర్వణ వేదం **4/37**), ఋగ్వేద మంత్రాలు **1.19.1** నుంచి **1.19.9** వరకు, మండలం **6** యొక్క ఋగ్వేద సూక్తమ్ **66**, యజుర్వేదం **17.3**, సామవేదంలో **462** లో **1**వ సూక్తమ్ మారుతాలు గురించి దీర్ఘవివరణ ఇస్తాయి.

ఒక పదార్థం మరొక పదార్థం నుంచి ఆవిష్కృతం అవుతుందని, మార్పు చెందే గుణాలను కలిగి ఉన్నా స్వయంగా ఆవిష్కృతం కాలేదని వైశేషిక సూత్రం **9.1.9** తెలుపుతోంది.

ఏదైనా పదార్థం రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాథమిక పదార్థాల రకాలు కలిగి ఉన్నట్లైతే... దాన్ని ఆవిష్కృతం చేయడానికి రసాయన చర్య అవసరముంటుంది" అని వైశేషిక సూత్రం **1.1.23** తెలుపుతోంది.

ప్రాథమిక పదార్థాలు జతకలవడం మూలాన పరమాణువులు ఉద్భవిస్తాయని వైశేషిక సూత్రం **1.1.25** తెలుపుతోంది.

పరమాణువులను జతకలపడానికి, విడదీయడానికి శక్తులు కావాలని వైశేషిక సూత్రం **1.1.28** తెలుపుతోంది.

పరమాణువులను ఉత్పత్తి చేయడానికి పదార్థాల యొక్క సంకీర్ణం అసలు పదార్థాల కన్ననూ ఇతర పదార్థాల యొక్క ఉత్పత్తికి దారి తీస్తాయని వైశేషిక సూత్రం **4.1.9** తెలుపుతోంది.

మారుతాలు ప్రతికూల ఆలోచనలను మరియు భౌతిక శరీరం యొక్క అపరిశుద్ధాలను ప్రక్షాళన చేస్తాయి. జీవితంలో ప్రతీచర్య పవిత్రమైనది. అందుకే ఆవిర్భావం నుంచి అంతమొందేవరకు ప్రతీదశను ముఖ్యమైనదిగా తలచి... జీవితం దేవుడిచ్చిన వరం అని జ్ఞప్తికి తెచ్చుకోవాలి. జీవితాన్ని గౌరవించాలి. మన ఆశయాలకు అనుగుణంగా జీవించాలి" అని సేవిత శివానికి బోధించింది యోగిని క్రియాపాద.

మారుత గణాలు

"ఓ శ్యామలా! అత్యంత శక్తిమంతమైన వేద మంత్రంగా నమకం ప్రసిద్ధిగావించినది. నమకానికి రుద్రప్రశ్న అని ఇంకో పేరు. రుద్రుడి యొక్క పేర్లను స్మరించి 'నమః' అని ఈ మంత్రాలలో చెబుతారు కనుక దీనికి 'నమకం'అని పేరు వచ్చింది. జప, హోమ అర్చనాదులలో నమకం యొక్క మంత్రాలు చెప్పి, పరమేశ్వరుని రౌద్రత్వాన్ని చల్లపరుస్తారు. ఆయనను శివునిగా మార్చిన పిమ్మట కోరిన ఫలితాలు పొందటానికి చమకము చదువుతారు. నమక చమకములను కలిపి పఠిస్తే రుద్రమంటారు." అని వివరించింది యోగిని క్రియా పాద.




F 27 http://sivkishen.wikia.com/wiki/File:Marutas.JPG

“ఓ దివ్య యోగిని క్రియా పాద! “శివ” పదం లోని అక్షర దివ్య జ్ఞానము ప్రసాదిస్తే నేను ధన్యురాలిని అవుతాను” అని దీనముగా అడిగింది శ్యామల.

“ఓ శ్యామలా! శివనామాష్టకం అంటే శివుని ఎనిమిది పేర్లు ఎంతో పుణ్య ఫల దాయకం! ఆ పేర్లు ఇవి: శివాయ నమః, రుద్రాయ నమః, మహేశ్వరాయ నమః, విష్ణవే నమః, పితామహాయ నమః, ఈ పంచ సాధకులకు ప్రియమైనవి. సంసార భిషజే నమః, సర్వజ్ఞాయ నమః, పరమాత్మాయ నమః ఈ మూడు మోక్ష సాధకులకు శుద్ధ నివృత్తి కారకాలు. ఉభయ తారక మైన ఈ నామాష్టకం విశిష్టత ఇంతింతని చెప్పబడనిది పరమేశ్వరుడైన పరమశివుడిని శ్రీ రుద్రంలో 100 శ్లోకాలతో స్తుతించింది వేదం. యజుర్వేదములో ఏడు కాండలు, మధ్యదైన నాల్గవకాండలో శ్రీరుద్రం ఉంది. శ్రీరుద్రం మధ్యన పంచాక్షరి వుంది. పంచాక్షరాల మధ్య ”శివ” అనే రెండక్షరాలున్నాయి. ఆలయం మధ్యలో లింగం వున్నట్లు, సకల విద్యలకు “శివం” శ్రీ రుద్రంలో నమకం, చమకంలున్నాయి.

“శివ” పదం లో శం - శాశ్వతానందము, ఇ - పురుషుడు, వ - శక్తిని, అమృతమును బోధించును. వీటి కలయికకు శివుడని పేరు. కావున భక్తుడు తన ఆత్మను శివునిగా భావించి శివుని అర్చించాలి. సర్వదేవతలూ మంత్రాధీనులు. సర్వ మంత్రములూ అక్షరాధీనములు. సర్వ అక్షరములు ఓంకార స్వరూపములు. శివుడు నాద స్వరూపుడు. శివుడు మంత్రమయుడు, ఓంకారమే శివుడు. శివుడు అక్షర స్వరూపుడు. అక్షర శరీరుడైన శివుని స్వరూపములో....

అకారము పరమేశ్వరుని శిరస్సు. ఆకారము లలాటము.

ఇకారము కుడి కన్ను. ఈకారము ఎడమకన్ను.

ఉకారము కుడి చెవి. ఊకారము ఎడమ చెవి.

ఋకారము ఆ పరమేశ్వరుని కుడి చెక్కిలి.

ౠకారము ఎడమచెక్కిలి.

ఌ, ౡ కారములు రెండు ముక్కుపుటములు.

ఏకారము పై పెదవి.

ఐకారము ఈశ్వరుని క్రింది పెదవి.

ఓకారము పై పళ్ళవరుస.

దేవదేవుడగు శివునికి అం అః అనునవు తాలు (దవడలు) స్థానములాయెను. వీటికి ప్రాణాక్షరములు అని పేరు.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ ళ క్ష.

క వర్గలోని ఐదు అక్షరములు (క ఖ గ ఘ ఙ) ఐదు కుడిచేతులు కాగా, చవర్గలోని ఐదు అక్షరములు ఐదు ఎడమచేతులాయెను.

టవర్గలో ఐదు, తవర్గలో ఐదు వెరసి పది అక్షరములు పాదముల వ్రేళ్ళు అయెను.

పకారము ఉదరముకాగా, ఫకారము కుడి పార్శ్వము ఆయెను.

బకారము ఎడమ పార్శ్వము కాగా భకారము స్కంధమాయెను.

యోగీశ్వరుడు, మహాదేవుడగు శంభువునకు హృదయము మకారము.

సర్వవ్యాపియగు శివునకు యకారము మొదలుగు సకారము వరకు గల ఏడు అక్షరములు ఏడు ధాతువులు (చర్మము, రక్తము, మాంసము, అస్థి, కొవ్వు, మజ్జ, శక్రం) అయెను.

హ- కారము నాభి అనియు, క్ష-కారము ఘ్రాణేంద్రియము అనియు చెప్పబడెను. వీటికి ప్రాణ్యాక్షరములు అని పేరు. మంత్రముద్వారా ఉత్పన్నమయ్యే చైతన్యమే దేవత. సర్వదేవతామయుడు, అక్షరమయుడు..

పరమశివుడు అనంత రూపుడు అనంతనాముడు. సోమనాథుడు, మల్లికార్జునుడు, మహాకాళుడు, ఓంకారేశ్వ రుడు, వైద్యనాథుడు, భీమ శంకరుడు, రామేశ్వరుడు, నాగేశుడు, విశ్వేశ్వరుడు, త్ర్యంబకుడు, కేదా రేశుడు శివుని ప్రతీకలే.

పరమశివుని ఆకృతిలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క అర్థం ఉన్నది. "త్రికోణే బైందవమ్ శ్లిష్టం" ఈ వామ కేశ్వర తంత్రము శివుని 'త్రిక శక్తి' యొక్క శాస్త్రీయ విశిష్టతను వివరిస్తోంది. ఈ రూపమునే మహారుద్రులుగా కొలుచుచున్నారు. అభిషేకనందలి పంచబ్రహ్మ మంత్రములందలి వామదేవుడు, జ్యేష్ఠుడు, శ్రేష్ఠుడు, రుద్రుడు, కాలుడు, కలవికరణుడు, జలవికరణుడు, బలుడు, బలప్రమథనుడు, సర్వభూతదమనుడు, మనోన్మనుడు, ఏకాదశ రుద్రులే.

"శివ" త్రిక శక్తి లో "త్రి" అన్న అక్షరం మూడుకి సూచి. దీన్నే "త్రయం" అంటారు. త్రిమూర్తులలో ఒకడైన శివుడిని "త్రయంబకుడు". శివుడు త్రినేత్రుడు, సూర్యాగ్నిలోచనుడు. శివుని మూడవ నేత్రం అగ్నినేత్రము. ఈనేత్రము ప్రళయకాలమున, రాక్షస సంహారవేళల తక్క ఇతర సమయములందు నిద్రాణమైయుండును. ఈ త్రినేత్రముల చిహ్నమే త్రిదళమగు బిల్వపత్రము. ఇది పూజలయందు అతి విశిష్టమైనది.

శివుడే త్రికము, త్రికటుకము, త్రికరణము, త్రికాలము, త్రికోణకుండలి, త్రికోణము, త్రిత్వము, త్రిదండము, త్రితయము, త్రిత్వము, త్రిదశాలయము, త్రిదివము, త్రిదివుడు, త్రిదివేశుడు, త్రిదోషము, త్రిదివము, త్రినేత్రుడు, త్రిలోచనుడు, త్రిపుట, త్రిపురము, త్రిపురజిత్తు, త్రిపుసూదనుడు, త్రిపురాంతకుడు, త్రిపురారి, త్రిఫలము.

త్రిశూలం త్రినేత్రుడి (యుధాలలో ఒకటి. శివుని త్రిశూలం సత్వ, రజ, తమో గుణాలకు ప్రతిరూపాలు. శివుని ఢమరుకం శబ్ద బ్రహ్మ స్వరూపం. శివుని శిరస్సును అలంకరించిన చంద్రవంక మనోనిగ్రహానికి, గంగాదేవి శాశ్వతత్వానికి ప్రతీక. శివుని దేహంపై గల సర్పాలు భగవంతుని జీవాత్మలుగాను, ధరించిన ఏనుగు చర్మం అహంకారాన్ని త్యజించమని, ఆశీనంపైన పులిచర్మం కోరికలకు దూరంగా ఉండమని, భస్మం పరిశుద్ధతనూ సూచిస్తాయి. ఆయన పట్టుకున్న నాలుగు జింక కాళ్ళు చతుర్వేదాలకు, శివుని వాహనం నందీశ్వరుడు. ఆయాన సత్యాంగత్యానికి ధర్మదేవత. జ్ఞానానికి సూచిక.

త్రిపుటి అనగా త్రికోణము? త్రిమూర్తి స్వరూపము. త్రికోణము లోని మధ్య బిందువే సృష్టికి మూలం, ఇదే సుధా సింధువు. ఇదియే బ్రహ్మ రంధ్రము. దీనినే బీజ త్రయము, బిందు త్రయము, గుణ త్రయము, శక్తి త్రయము, మండల త్రయము, మూర్తి త్రయము, యోని చక్రము అని అందురు. ఆకాశం నుండి వాయువు (స్పర్శ), వాయువు నుండి అగ్ని (రూపం), అగ్ని నుండి జలం (రసము), జలం నుండి భూమి (గంధం) పుట్టినవి. ఈ పంచ భూతములు చైతన్యవంతమైనవి.

### ***త్రిక శక్తి ఏ జల, అగ్ని వాయువు***

శివుడే జలం: జలం అనగా ప్రకృతి. నీటిని అనగా ప్రకృతిని ఆ పరమాత్మకి అప్పగించటం అనగా ప్రకృతిని అధిగమించి పరమాత్మలో ఐక్యం జెందటం. నీకన్న నీవు ఒసంగిన ఈ ప్రకృతి అధికము కాదు అని నమ్రతతో తెలియ జేసికొనుటయే ఈ అభిషేకం.

**క ఇమంవో నిణ్యమా చికేత, గర్భో యో అపాం గర్భో వనానాం గర్భశ్చ స్థాతాం**

అనే మంత్రం జలంలో విద్యుత్ దాగి ఉన్నట్లు వర్ణిస్తుంది. మేఘాల నిర్మాణం దానికి పట్టే సమయం ఋగ్వేదంలో వర్ణించ బడింది. శుద్దర్ష లో శబ్ద ప్రయోగం ద్వారా ధ్వని తరంగాల ప్రసారం గురించి వర్ణించబడింది. ఋగ్వేదంలో శ్రుధి శ్రుత్కర్ణ వహ్నిభి: లో సంకేత పదరూపంలో నేటి టెలిఫోను ఆధారిత వర్ణన ఉంది. మేఘాలు రూపాన్ని సంతరించుకోవడం, వర్షించడం లాంటి వృష్టి సంబంధిత జ్ఞానం ఋగ్వేదంలో ఉంది. జలము యొక్క సగభాగము నుండి సమిష్టి రసతత్వము వ్యక్తీకరించినది. మిగిలిన సగభాగ జలముతో సమాన ప్రతిపత్తిలో క్రమశః 1/8 అకాశము, వాయువు, అగ్ని మరియు పృథ్వి కలిసి క్రమశ: సమిష్టి శబ్ద, స్పర్శ, రూప మరియు గంధ తన్మాత్రలు వ్యక్తీకరించెను.

శివుడే అగ్ని: నిరాకారమయిన బ్రహ్మ జ్యోతి (అగ్ని) స్వరూపం. అందుకే జ్యోతి స్వరూపుడు, స్వయం ప్రకాశితుడు, అనంతుడు, ధనపతి,చైతన్యమయుడు అయిన అగ్ని ఈ సకల విశ్వానికి (రాధ్యుడయ్యాడు.శంకరుని అవతారమేఅగ్ని అని శ్రీ శివ పురాణంలో చెప్పబడింది. అగ్నికి స్పర్శ, శబ్ద, రూప అనెడి త్రిగుణాలున్నాయి.

భూమి, ఆకాశం, అగ్ని, వాయువు,పాతాళము, జలము, సూర్య, ఔషధి, వనస్పతి, శరీరం ఇలా ఎక్కడయినా పరిభ్రమిస్తుంది. అగ్ని యొక్క సగభాగము చక్షువుగా (చూచే శక్తి) వ్యక్తీకరించెను. మిగిలిన సగభాగ అగ్నితో సమాన ప్రతిపత్తిలో క్రమశః 1/8 ఆకాశము, వాయువు, జలము మరియు పృథ్వి కలిసి క్రమశ: సమిష్టి శ్రోత్ర(వినేశక్తి), త్వక్ (స్పర్శశక్తి), జిహ్వ(రసన) మరియు ఘ్రాణ(వాసన శక్తి) ఉదయించినవి.

శివుడే వాయువు: స్థూల వాయువుయొక్క సగభాగము వ్యానవాయువుగా వ్యక్తీకరించెను. మిగిలిన సగభాగస్థూల వాయువుతో సమాన ప్రతిపత్తిలో క్రమశః1/8 ఆకాశము, అగ్ని, జలము మరియు పృథ్వి కలిసి క్రమశ: సమిష్టి సమాన, ఉదాన, ప్రాణ మరియు అపాన వాయువులుగా వ్యక్తీకరించెను. ప్రాణ మరియు అపాన వాయువులను వ్యానవాయువు అనుసంధింపజేసి సంచరింపచేయును.

త్రిక శక్తి ఏ శరీరత్రయము

కారణశరీరము:

ఆనందమయకోశమే కారణశరీరము. సృష్టికి మూలకారణము కారణశరీరము. ఇది త్రిగుణాత్మకము, మూల అజ్ఞానముమోహస్వరూపము, అవిద్యా కవచము. ఈ అవిద్యా కవచమువలన జనించిన సూక్ష్మ పంచమహాభూతములు సృష్టికి కారణము.

సూక్ష్మశరీరము:

విజ్ఞానమయకోశము, మనోమయకోశము, మరియు ప్రాణమయకోశములు అపంచీకృత సూక్ష్మ పంచమహాభూతముల సత్వ రజో గుణముల నుండి వ్యక్తీకరించిన పంచకర్మేంద్రియములు, పాయువు (ముడ్డి), వాక్కు, పాణి (క్రియాశక్తి), పాదం (గమనశక్తి), ఉపస్థ (మూత్ర విసర్జనశక్తి), పంచప్రాణములు (ప్రాణ, అపాన, వ్యాన,సమాన, ఉదాన), పంచజ్ఞానేంద్రియములు (చక్షు, శ్రోత్ర, ఘ్రాణ, రసన,త్వక్ ఇంద్రియముల శక్తులు), మనో, బుద్ధి, చిత్త, అహంకారములతో కూడిన అంతఃకరణ, మొత్తము కలిపి 19 తత్వములు సూక్ష్మ శరీరము అనబడుచున్నది.

తమో గుణాత్మకము, పంచీకరణము చేయబడినవి అయిన సూక్ష్మ పంచమహాభూతములు స్థూలముగా వ్యక్తీకరణము చెందినవి. ఆ స్థూల పంచమహాభూతములతో ఏర్పడిన పంచజ్ఞానేంద్రియములు ,(చక్షు, శ్రోత్ర, ఘ్రాణ, రసన, త్వక్ ఇంద్రియములు) పంచకర్మేంద్రియములు, పాయువు (ముడ్డి), వాక్కు (నోరు), పాణి (చేతులు), పాదం (పాదములు), ఉపస్థ (శిశినము) పంచప్రాణములు, (ప్రాణ, అపాన, వ్యాన, సమాన, ఉదాన), పంచభూతములు (కాశం, వాయువు, అగ్ని, జలం, భూమి) మరియు అంత:కరణ కలిసి మొత్తము 24 తత్వములను, స్థూలశరీరము అందురు. ఈ స్థూల, సూక్ష్మ కారణశరీరములను చైతన్యవంతము చేయునది, వాటిలోకి స్వయంగా ప్రవేశించిన పరమాత్మ చైతన్యమే.

## *త్రిక శక్తి ఏ త్రిక అవస్థలు:*

అవస్థా త్రయంలో ఒంటి మీద తెలివి ఉన్న పరిస్థితిని జాగ్రదావస్థ అనిన్నీ, తెలివి తప్పిన తర్వాత నిద్రావస్థ అనిన్నీ, కలలు కనే సమయాన్ని స్వప్నావస్థ అనిన్నీ లేదా సుషుప్తావస్థ అనిన్నీ అంటారు. ఈ సుషుప్తావస్థ గురించి మనకి అనాది నుండి తెలుసుకానీ, ఈ దృగ్విషయం "ఫినామినన్" పాశ్చాత్యులకి ఈ మధ్యనే అవగాహన అయింది. దీనినే వీళ్ళు "రెం స్లీప్" అంటారు.

జాగ్రతావస్థ : బ్రహ్మ చైతన్యము కారణశరీరములోనూ, దాని ద్వారా సూక్ష్మ శరీరములోనూ, తద్వారా స్థూలశరీరములోనూ ప్రవేశించి మూడుశరీరములను అనగా కారణ, సూక్ష్మ స్థూలశరీరములను చైతన్య వంతము చేయుటను జాగ్రతావస్థ అందురు. అనగా అధిచేతన, అవచేతన, మరియు జాగ్రతావస్థ మూడునూ చైతన్యవంతమగును.

స్వప్నావస్థ : (అవచేతన) దీనినే నిద్రావస్థ అనికూడా అందురు. కారణ స్వప్నావస్థలు రెండునూ చైతన్యవంత స్థితిలో ఉండుటనే స్వప్నావస్థ లేదా నిద్రావస్థ అందురు. అనగా కారణ సూక్ష్మ శరీరములు రెండునూ చైతన్యవంత స్థితిలో ఉండుటయే స్వప్నావస్థ. అనగా అధిచేతన అవచేతన, రెండును చైతన్యవంతమగును. జాగ్రతావస్థ నిద్రాణమై ఉండును.

సుషుప్తి అవస్థ : (అధిచేతన అవస్థ) గాఢ నిద్ర యందు సూక్ష్మస్థూల శరీరములు రెండునూ చైతన్యవంతముగా ఉండవు. ఇంద్రియ రహితమైన అవిద్యా రూపమైన కారణశరీరము బ్రహ్మచైతన్యంతో తాదాత్మ్యము చెంది మిగిలిన సూక్ష్మ స్థూలశరీరములు రెండునూ అచేతనముగా ఉండుటను సుషుప్తి అవస్థ అందురు. సృష్టిలోని పరమాత్మను కృష్ణచైతన్యము లేదా శుద్ధ సత్వ మాయ అందురు. ఈ సృష్టిలోని పరమాత్మచైతన్యము సమిష్టిలోనూ, వ్యష్టిలోనూ తనతో కలుపుకొని ఏడు చైతన్యములుగా వ్యక్తమగును.

హిరణ్యాగర్భ ఋగ్వేద సుక్తము 10.121లో సృష్టి రహస్యము సవివరముగా విసదీకరించింది.

హిరణ్యాగర్భ ఋగ్వేద సుక్తము 7.33.13 లో దేవి యొక్క గర్భం బయట నుండి అండోత్పత్తి సృజనాత్మక శాస్త్రీయ తంత్ర రహస్యాము స్పష్టంగా విసదీకరించింది.

పురుష శక్తి శివం! స్త్రీ శక్తి ఆదిశక్తి! లోకమాత, పార్వతీదేవి. జన్మకారిణి, దుర్గగా అర్చింపబడే దేవత. త్రిమూర్తులలో ఒకరైన శివుని ఇల్లాలు. భవాని, అంబిక, లలిత, అమ్మ, దాక్షాయణి, కాత్యాయిని, గౌరి, భైరవి, అపర్ణ, కాళి, శ్యామ, ఉమ వంటి ఎన్నో పేర్లతో కొలువబడుతుంది. ఈ పంచభూతములు స్వయంప్రకాశం లేనివి. అందువలన బ్రహ్మచైతన్యం క్రమశ: ముందుగా ఆకాశం, తరువాత వాయువు,అగ్ని, జలం, భూమిలోనికి వ్యాపించుటవలన అయస్కాంత క్షేత్రములోని ఇనుప కీలలు ఐస్కాంతీకరణ చెందినట్లుగా ఈ పంచ భూతములు చైతన్యవంతమైనవి. అవిద్యనుండి ఉద్భవించిన ఈ సూక్ష్మభూతములు చైతన్యవంతమైనవి. అవిద్యనుండి ఉద్భవించిన ఈ శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను తన్మాత్రలు అందురు. అవిద్య లేక మూలప్రకృతి నుండి పుట్టిన మొదటి శబ్దము ఓంకారము. ఈ సృష్టి అంతయు ఓంకారము నుండే పుట్టినది.

"ఓం మూల మంత్రం. ఓం నిత్యమైన శబ్దం. ఓం అంటే విశ్వం. ఓంకారం ఈ సృష్టికర్తకు శబ్దరూపం. అందులోనుంచి బ్రహ్మ ఈ విశ్వసృష్టిని ప్రారంబించాడు. ఓం తత్వ విచారం ఇదే! భూత, బవిష్యత్, వర్తమానాలు; ఉన్నవి, ఉండబోయేవి, ఉంటున్నవి అన్నీ ఓంకారమే! అలాగే కాలంతో సంబంధం లేకుండా, ఈ విశ్వంలో జరిగే సృష్టి అంతా ఓంకారమే" ఓంకారంతోనే ఏ శాస్త్రమైనా మొదలవుతుంది. వేదమంత్రాలన్నీ ఓంకారం నుంచే వచ్చాయి. జాగ్రదావస్థలోని, జీవనంలోని అత్యున్నతమైన, శబ్దరూపమైన మంత్రం ఓంకారం, ఈ ఓంకారం అనే శబ్దం సృష్టికే కాదు లయకు కూడా కారణమవుతుంది. యోగులు ఓంకారాన్ని ప్రణవమంటారు. అది ప్రాణచలనానికి కారణమవుతుంది. యోగులు ఈ ఓం అనే ప్రణవమే మానవ మేధస్సు వెనక వుండే శక్తి అని, అదే మనిషి ఆలోచించడానికి, కదలడానికీ, స్పర్శను అనుభవించడానికి, ద్వేషైనా ఆచరించడానికీ ఆధారం అంటారు. సరైన ఉచ్చారణ వల్ల విశ్వవ్యాప్తమైన శబ్ద చలన తరంగాలు ప్రతి మనిషిలోనూ ఉన్నాయన్న విషయం గ్రహించవచ్చు. వ్యక్తిలోని ఓంకారం స్థూల,సూక్ష్మ,ప్రాణమయ శరీరాలను అధిగమించి ఉంటుంది. అది నిద్రావస్థ, జాగ్రదా వస్థ, స్వప్నవస్థలకు అతీతమయింది. మానవుడు ప్రతి ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లోనూ తన ఇచ్ఛ లేకుండా అప్రయత్నంగా ఓంకారాన్ని ఉచ్చరిస్తూనే ఉంటాడు. ఓంకారంలో ఉన్న మూడు అక్షరాలు సృష్టి, స్థితి, లయలకు ప్రతీకలు.ఓంకారంలోని మొదటి అక్షరం 'అ' దీన్ని అమ్మలో 'అ ' లాగ పలకాలి. ఇది జాగ్రదావస్థను తెలియ జేస్తుంది. రెండవ అక్షరం 'ఉ' దీన్ని ఉడుతలో 'ఉ' లాగ పలకాలి. ఇది స్వప్నావస్థను చెప్తుంది. మూడవ అక్షరమైన 'మ్' (ం) లా పలకబడి, వ్యక్తి చేతన సుషుప్తిలో పొందే అనుభవాలను గ్రహించేసే సమర్థత కలిగి వుంటుంది.

'ఓం' రాసినప్పుడు ఆ అక్షర ఒంపులో ఎన్నో విశేషాలున్నాయి. ఒక్కొక్క ఒంపూ ఒక్కొక్క విశేషాన్ని చెప్తుంది. పెద్దదిగా ఉండే క్రింది ఒంపు జాగ్రదావస్థను తెలియ జేస్తుంది. అంటే భౌతిక ప్రపంచానుభూతుల్ని పొందుతామన్నమాట. పై ఒంపు ఈ భౌతిక ప్రపంచాన్ని మర్చిపోయే సుషుప్తిని చెప్తుంది. ఈ రెండూ కలిసే చోట ఉన్న మరొక ఒంపు, భౌతిక ప్రపంచంలో మనం చూసిన వస్తువుల నీడలు కదలాడే స్వప్నావస్థను వివరిస్తుంది. ఈ మూడు ఒంపులనుంచి వేరై, ఒక అర్ధ చంద్రాకారంపైన ఒక బిందువు వుంటుంది. అది నాలుగో స్థితి అయిన పూర్ణ జ్ఞానాన్ని లేదా తురీయాన్ని చాటుతుంది. ఆ అర్ధచంద్రాకారం నిరామయాన్నిచాటుతూ ఈ భౌతిక ప్రపంచంతో సంబంధాన్ని తెంపుకోనంతకాలం ఆ తురీయాన్ని చేరటం అసంభవం అంటూ ఉంటుంది. ఓంకార మంత్రోచ్చారణ మానవ మేధస్సును, పరమాత్మను తెలుసుకోడానికి ప్రేరేపిస్తుంది. ఓంకారం ఎప్పుడు ఉచ్చరింపబడ్డా సరే, ఒకసారి ఓంకార ఉచ్చరణ చేయడానికీ, మరొకసారి ఓంకారాన్ని పలకడానికి మధ్య తప్పనిసరిగా నిశ్శబ్దం ఉంటుంది. ఆ నిశ్శబ్దం నాల్గవస్థితి లేదా తురీయానికి ప్రతీక. అంటే ఆ స్థితిలో అనంతమైన కరుణవల్ల ఆత్మ తనకూ, పరమాత్మకూ గల అనుబంధాన్ని గ్రహించగలుగతుందన్నమాట.

ఈ సూక్ష్మ పంచమహాభూతములు సత్వ, రజో, తమో గుణములు మూడునూ కలిగి యుండును. ఈ త్రిగుణాత్మకమైన మూల అజ్ఞానమును లేదా అవిద్యను కారణసృష్టి అంటారు. సూక్ష్మ పంచమహా భూతములు ఇందులోని భాగమే.

సూక్ష్మ శుభ్రతయే సూర్య తేజ విశ్వ విజ్ఞానము భగవంతుని తత్వము కాంతి స్వభావ శుభ్రతయే సూక్ష్మ శుభ్రతయందే విశ్వ భావ స్వభావము. ఆత్మ జీవించు శ్వాస తత్వము సూక్ష్మ శుభ్రతయే! మెరిసే మెరుపులో ప్రతి అణువు పరి శుభ్రతయే! మేధస్సులో అతి సూక్ష్మ శుభ్రతయే భావన. దివ్యమైన ఆలోచనలు సూక్ష్మ శుభ్రతయందే భగవంతుని దర్శనమునకు మనస్సు శుభ్రతయే! పరమాత్మ ఉదయించిన కాంతి అణువు అతి శుభ్రతయే! నక్షత్ర సూర్య చంద్రులు మహా జీవ శుభ్రతయే ! మరణము లేనివారు ఆరా తత్వపు శుభ్రతయే! మేధస్సులో అతి సూక్ష్మ ఆలోచన కణము మిక్కిలి శుభ్రతయే! ఆనాటి శూన్యమున ఉద్భవించిన భావన ఆది స్థాన శుభ్రతయే! మాయ త్రిగుణ సహితము శుభ్రతయే! సత్వ, రజో, తమో గుణముల త్రిపుటియే మాయ. ఈ త్రిగుణాత్మకమైన అవిద్య బ్రహ్మచైతన్యంతో సృజనాత్మకశక్తిని పొందినది. కనుక బ్రహ్మముతో చైతన్యవంతమైన అవిద్యనుండి వరుస క్రమములో ఆకాశం (శబ్దం), ఆకాశం నుండి వాయువు (స్పర్శ), వాయువు నుండి అగ్ని (రూపం), అగ్ని నుండి జలం (రసము), జలం నుండి భూమి (గంధం) పుట్టినవి. ఈ సూక్ష్మ పంచమహాభూతములు సత్వ, రజో, తమో గుణములు మూడునూ కలిగి ఉంటాయి.

జ్ఞానేంద్రియములు అనగా ఆకాశము నుండి శ్రోత్రము, వాయువు నుండి త్వక్, అగ్ని నుండి చక్షు, జలము నుండి రసనము, భూమి నుండి ఘ్రాణము వ్యక్తీకరించినవి. శ్రవణము అనగా చెవ్వు (వినేశక్తి), త్వక్ అనగా చర్మము (స్పర్శాశక్తి), చక్షు అనగా కన్ను (చూచేశక్తి), రసనము అనగా నాలుక (రుచిశక్తి), ఘ్రాణము అనగా ముక్కు (వాసనాశక్తి) వ్యక్తీకరించినవి. ఇవి కేవలము శక్తులు మాత్రమే, గోచరమగు మాంసమయ

అవయములు కావు. అనగా దిక్కులు అధిదేవతగా గుల శ్రవణేంద్రియము అనగా చెవ్వు (వినేశక్తి), స్పర్శనుడు అధిదేవతగా గల త్వక్ ఇంద్రియము అనగా చర్మము (స్పర్శాశక్తి), సూర్యుడు అధిదేవతగా గల చక్షురింద్రియము అనగా కన్ను (చూచేశక్తి), వరుణుడు అధిదేవతగా గల రసన ఇంద్రియము, రసనము అనగా నాలుక (రుచిశక్తి), అశ్వనీ దేవతలు అధిదేవతగా గల ఘ్రాణ ఇంద్రియము), ఘ్రాణము అనగా ముక్కు (వాసనాశక్తి) వ్యక్తీకరించినవి. మిగిలిన అపంచీకృత సమిష్టిసత్వగుణ సూక్ష్మ పంచమహాభూతముల సగభాగముల నుండి అంతఃకరణ వ్యక్తీకరించినది. సత్వ గుణ సగభాగ ఆకాశములో బ్రహ్మ చైతన్యము స్వయముగా ప్రవేశించును. సత్వగుణ సగభాగ వాయువులో చంద్రుడు అధిదేవతగా గల సంశయాత్మక మనస్సు వ్యక్తీకరించును. సత్వగుణ సగభాగ అగ్నిలో వాచస్పతి లేక బృహస్పతి అధిదేవతగా గల నిశ్చయాత్మకమైన బుద్ధి వ్యక్తీకరించును. సత్వగుణ సగభాగ జలములో రుద్రుడు అధిదేవతగా గల చంచలకరమైన చిత్తము వ్యక్తీకరించును. సత్వగుణ సగభాగ భూమిలో జీవుడు అధిదేవతగా గల కర్తృత్వ భావముగల అహంకారము వ్యక్తీకరించును.

సూక్ష్మ సృష్టి 19తత్వములు. అవి 5 జ్ఞానేంద్రియాలు, 5కర్మేంద్రియములు, 5 ప్రాణములు, 4 అంతఃకరణ. ఈ సూక్ష్మసృష్టి సాధారణ నేత్రమునకు కనిపించదు.

బ్రహ్మగ్రంధి అనగా స్థూలదేహ తాదాత్యము. అనగా ఈదేహమే "నేను"అనే అభిమానమే అన్నమయ కోశము. . అన్నమయ కోశమును ముందర దాటాలి. అనగా ప్రాణ రూపియైన స్వాధిష్ఠానమును దాటి"నేను" అనే ముడిని తీసివేయాలి సాధకుడు. . దీనినే ఆది భౌతిక శాంతి అంటారు.

రుద్ర గ్రంధి అనగా సూక్ష్మ శరీర తాదాత్మ్యము. ప్రాణమయ,మనోమయ, విజ్ఞాన మయముల సమిష్టి రూపము. ద్వంద్వానికి ఈరుద్ర గ్రంధి ప్రతీక. స్థూలశరీరము లేనిదే దేవత. ప్రాణరూపియైన పశ్యంతి వాక్కు, మణిపూర అనాహతలను దాటటమే ఈ రుద్ర గ్రంధి ఛేదన. రుద్ర గ్రంధి ఛేదనవలన మానసిక చంచలత చాలా వరకు నిర్మూలించబడుతుంది. దీనినే ఆదిదైవికశాంతి అంటారు. విష్ణు గ్రంధి అనగా కారణశరీర తాదాత్మ్యము. ఆనందమయకోశము. ఇక్కడ చంచలప్రాణము స్థిరప్రాణ రూపమును బొంది సుషుమ్న ద్వారా ఇడ పింగళలను వదిలిపెట్టి సహస్రారము చేరుట. తద్వారా బ్రహ్మీ స్థితిని పొందుటయే విష్ణుగ్రంధి ఛేదన. అస్థిరప్రాణమే గొంతులో ఉన్నపుడు ఉపాంశు అంటారు. అనగా బిందు రూపము. ఇట్టి ప్రాణమునే మధ్యమము లేదా ప్రియ అంటారు. ఈ మధ్యమము లేదా ప్రియ,వైఖరిగా మారి, స్థిరప్రాణ రూపమై సహస్రారము చేరుటయే విష్ణుగ్రంధి ఛేదన. ఆత్మకి మాధ్యమము ప్రాణము, ప్రాణమునకు మాధ్యమము బుద్ధి,బుద్ధికి మాధ్యమము మనస్సు, మనస్సుకి మాధ్యమము కళ్ళు... అనగా ఆత్మే (జీవుడు) ప్రాణము, బుద్ధి, మనస్సు, కళ్ళు, అనగా ఆత్మే కళ్ళద్వారా ఈ జగత్ సంసారాన్ని చూచును.

***ఈ శరీరములో మొత్తము 11 రంధ్రములు ఉన్నవి. అవి:***

(1) బ్రహ్మ రంధ్రము (2) ముక్కు రంధ్రములు రెండు (3) కంటిరంధ్రములు రెండు (4) చెవి రంధ్రములు రెండు 5) నోరు రంధ్రము ఒకటి 6) మల మూత్ర విసర్జన రంధ్రములు రెండు (7) నాభి రంధ్రము ఒకటి.

ప్రతి మానవశరీరములో 72,000 సూక్ష్మనాడులు ఉన్నవి. అందులోమూడు సూక్ష్మనాడులు ముఖ్యమైనవి. అవి

1) సుషుమ్న లేక బ్రహ్మ నాడి: గుదము (పాయువు) కి 2 1.2 కణుపులపైన ఉన్న మూలాధారచక్రమునుండి బ్రహ్మ రంధ్రములోనిసహస్రారము వరకు వ్యాపించియున్నది. జ్ఞానులు, యోగులు జీవన్ముక్తులు ఈ మార్గము ద్వారా బయటకు వెళ్ళెదరు.

2)ఇడనాడి: ఇది మూలాధారచక్రమునుండి ముక్కురంధ్రము వరకుసుషుమ్నకి ఎడమ వైపున వ్యాపించియుండును. దీనినే చంద్రనాడి, పితృయాననాడి లేదా కృష్ణ యాననాడి అందురు.ఆత్మజ్ఞానశూన్యులు, కర్మఫలమును ఆశించువారు ముక్కు ఎడమరంధ్రమునుండి పోవుదురు.
3)పింగళనాడి: ఇది మూలాధారచక్రమునుండి ముక్కురంధ్రమువరకుసుషుమ్నకి కుడివైపున వ్యాపించియుండును. దీనినే సూర్యనాడి,దేవయాననాడి లేదా శుక్లయాననాడి అందురు. నిష్కామకర్మమును ఆచరించి, కర్మఫలమును ఆశించక సుకార్యములు చేయువారుముక్కు కుడి రంధ్రమునుండి పోవుదురు. అనగా జీవుడు ఈరంధ్రము నుండి పోవును.కంటికి అనగా కంటి రంధ్రములకు ఇరు వైపులా గాంధారి హస్తిజిహ్వ. చెవి రంధ్రములకు ఇరువైపులా పూషా.

నాలుక చివరన నోటి రంధ్రమున సరస్వతి. మూత్ర విసర్జన రంధ్రమున సినీవాలి.మల విసర్జన రంధ్రమున కుహు నాడి అనే సూక్ష్మ నాడులు ఉండును. ఈ సూక్ష్మ నాడులు అన్నీ ఇడ, పింగళలతో కలపబడి ఉండును. ఇడ, పింగళలనుండి ఇడ, పింగళల ప్రక్కలకు వ్యాపించియున్నసూక్ష్మ నాడులు ఈ కలపబడిన నాడులే. మరణము అనగా మనము పాతబట్టలు విడిచి ఉతికిన లేక క్రొత్త వస్త్రములు ధరించినటుల స్థూలశరీర విసర్జనమే. జీవుడు కర్మశేషమును అనుభవించుటకై ఆకాశము, వాయువు, ధూమము,మబ్బు, మేఘముల ద్వారా పయనించి వర్షము ద్వారాఅన్నరూపమై, వారి వారి కర్మలననుసరించి ఘనములుగాను (రాళ్ళు, కొండలు), వృక్షములు, పశు పక్ష్యాదులు, మానవజన్మపొందును. అందువలన ఆత్మ సాధన తప్పక చేయవలసినదే.

ఉపవాయువులు:

1) నాగ: వాక్ అనగా గొంతులోఉండును. త్రేన్పులు వచ్చును.

2) కూర్మ: కనురెప్పల కదలికకు కారణము.

3) కృకర: తుమ్ములు వచ్చుటకు కారణము

**4)** దేవదత్త: ఆవలింతలకి కారణము

**5)** ధనంజయ: సర్వశరీరములోనూ, ఆఖరికి ప్రాణము పోయినతరువాత కూడా శరీరములో ఉండి ప్రాణం పోయిన **10** నిమిషములవరకు శరీరమును వేడిగా ఉంచును.

సత్సంగత్వే నిస్సంగత్వం !
నిస్సంగత్వే నిర్మోహత్వం !
నిర్మోహత్వే నిశ్చల తత్వం!
నిశ్చల తత్వే జీవన్ముక్తి!

మనం నిత్య జీవితం లోచేసే సాంగత్యం పై మన జీవితం, మన ఉన్నతి అధారపడి వుంటాయి. అది మన మనస్సులను, భవిష్యత్తును మన ఆత్మను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దుర్జనుల సాంగత్యం లో మనకు దురలవాట్లు అబ్బుతాయి. వారితో కలిసి ఎన్నో పాప కార్యాలను చేస్తాం. తిరిగి వాటిని మనమే అనుభవిస్తూ అంతులేని దూఖాన్ని పోగుచేసుకుంటాము. సజ్జన సాంగత్యం మన ఉన్నతికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ పంధాన నడవక పోతే పాప కార్యాల పంకిలంలో పడి చేసిన కర్మల తాలూకూ ఫలితాన్ని అనుభవించదానికి ఎన్ని జన్మలైనా జనన మరణ చక్రభ్రమణంలో కొట్టు మిట్టాడుతునే వుంటాము. అందుకే ఆత్మ సాక్షాత్కారం పొందిన ఒక సద్గురువును ఆశ్రయించడం ఎంతో అవశ్యం. వారు మనకు జీవన్ముక్తిని సాధించే మార్గాన్ని చూపిస్తారు. ఆందువలన ఆత్మ జ్ఞానాన్ని మనకై మనం వెతుక్కోవల్సిన పని లేదు. సద్గురువులకు త్రికరణ శుద్ధిగా సర్వశ్య శరణాగతి చేస్తే చాలు.

ఋషులు ఎల్లప్పుడు ఆత్మానందాన్ని లేక పరమానందాన్ని లేక బ్రహ్మానందాన్ని పొందుచూ ఉంటారు, వీరే ఆత్మానందుడు లేక (త్మషంతోషి లేక పరమానందుడు లేక పరమ షంతోషి లేక బ్రహ్మానందుడు లేక జ్ఞానానందుడుగా పిలవ బడుచూ ఉం టారు, ఇలా జ్ఞానాన్ని పొందిన వారిని వారు సంపాదించుకున్న జ్ఞానాన్ని అనుసరించి వారికి కొన్ని స్థాయిలు కల్పించారు, వీరినే జ్ఞాన యోగులు. మహర్షి అనగా హర్షిస్తూ ఉన్నవాడు లేక శంతోషంగా **(తో)** ఉన్నవాడు లేక ఆనందంగా ఉంటూ ఉండు వాడు లేక ఆనందానుభూతి పొందుచూ ఉన్నవాడు. ఇలాంటి స్థాయిలు లేక బిరుదులూ **5** భాగాలుగా విభజించి ఉంచారు, అవి ఋషి, మహర్షి, రాజర్షి, బ్రహ్మర్షి, మరియు దేవర్షి. వారు తమ జ్ఞాననేత్రంతో సర్వం గ్రహిస్తారు. ఏమి జ్ఞానం లేని మనిషి ఆకారం లో ఉన్న జ్ఞాన శూన్యుడిని "బేవర్షి" అనబడతాడు. మనిషి ఋషి గా మారాలంటే జ్ఞానాన్ని సంపాదించుకోవాలి.

జీవితంలో ఒకసారి పోతే తిరిగి రాని నాలుగు అంశాలు : కాలం, మాట, అవకాశం, ప్రాణం.

జీవితంలో ఏ నాడు కోల్పోకూడని నాలుగు అంశాలు : శాంతి, ఆశ, నిజాయితి, ఆశయం.

జీవితంలో అత్యంత విలువైన నాలుగు అంశాలు : ప్రేమ, విశ్వాసం, నమ్మకం, మానవత్వం.

జీవితంలో స్థిరంగా ఉండే నాలుగు అంశాలు : మార్పు, మరణం, దైవం, మాతృ ప్రేమ.

జీవితంలో వ్యక్తిని నిర్మించే ప్రధానమైన నాలుగు అంశాలు : శ్రమ, చిత్తశుద్ధి, పట్టుదల, సంకల్పం.

జీవితంలో వ్యక్తి పతనాన్ని శాసించే నాలుగు అంశాలు : కామం, గర్వం, కోపం, స్వార్ధం.

కావున ఇవి జీవిత సత్యాలు - జీవన ముత్యాలు - బ్రతుకు నిత్యాలు మరవరాదు." అని వివరించింది యోగిని క్రియా!

శ్యామల అమిత ఆనందభారితురాలై, శ్రీ రుద్రం ?నమకం? చమకం వాటి శాస్త్రీయ విశిష్టతను వివరించమని యోగిని క్రియా పాదనుకోరింది. అందుకు చిరుమందహాసముతో ఇలా వివరించింది, "ఓ శ్యామలా! శ్రీ రుద్రం? నమకం? చమకం వాటి శాస్త్రీయ విశిష్టతను వివరిస్తాను. శ్రద్ధాళువులై విను!

సృష్టి ఎప్పుడు ఆవిర్భవించింది? ఈ అవనీ తలం యెప్పుడు యేర్పడింది? ఈ అనంత కాల ప్రవాహాన్ని యెలా కొలిచేది? దీని ఆది యెక్కడ? అంతం యెప్పుడు? అది తెలుసుకోడం యెలా? మానవ మనుగడకు సంబంధించిన ఇలాటి ప్రాధమిక ప్రశ్నలను, అతి సంక్లిష్ట సమస్యను పరిష్కారం చేసిన వేద విజ్ఞానవేత్తల మేదస్సు మహాద్భుతమైనది. సమస్యని పరిష్కరించడంతో పాటు అది జనానికి సులభంగా అర్ధమయ్యేట్టు విశదీకరించడం, కాలాన్ని నియంత్రించే మార్గాన్ని రూపొందించడం వీరి మనవాతీత మేదస్సుకు ఓ మచ్చుతునక. ఆది, అంతం తెలీనప్పుడు కాలాన్ని యెలా కొలవడం? కొలిచిన కాల మానాన్ని మానవ సౌర సంవత్సరాలతో అనుసంధానం చేయడమెలా? ఇలాటి చిక్కు ముడి ప్రశ్నలకు అద్వితీయ సమాదానాలే వేద విజ్ఞానములో ఇమిడి ఉన్నాయ్.

ఈ విశ్వం లోని ప్రతి వస్తువులోనూ భగవంతుడు ఉన్నాడు. ఈ ప్రకృతి లేక విశ్వం లో భగవంతుడు కానిదేదీ లేదు. వేదాలలో మరియు ఉపనిషత్తులలో బ్రహ్మ ఒక్కడే సత్యం అని విపులీకరించారు. వేదాలలో ఋగ్వేదము అత్యంత పురాతనమైన వేదము. ఋగ్వేదంలో అనేక స్తోత్రాలు ఉన్నాయి. ఋగ్వేదంలోని దశమ మండలంలోని పురుష సూక్తం విశేషంగా ప్రశంసింపబడింది. ఋగ్వేదంలోని ప్రధమ మండలంలోని ప్రధమసూక్తం అగ్నిసూక్తం.ఇందులో్.లో విద్యుత్‌ను పోలిన వర్ణన ఉంది. అశ్వినీసూక్తంలో అశ్వినీ దేవతలు చేసిన చికిత్సలు వర్ణించబడ్డాయి.శుదర్ణ లో శబ్ద ప్రయోగం ద్వారా ధ్వని తరంగాల ప్రసారం గురించి వర్ణించబడింది. ఋగ్వేదం లో **1028** శ్లోకాలు ఉన్నాయి. ఋగ్వేదంలో "ఓం" **1028** సార్లు వాడిన పదం.

ఋగ్వేదంలో "క ఇమంవో నిణ్యామా చికేత, గర్భో యో అపాం గర్భో వనానాం గర్భశ్చ స్థాతాం "అనే మంత్రం జలంలో విద్యుత్ దాగి ఉన్నట్లు వర్ణిస్తుంది. మేఘాల నిర్మాణం దానికి పట్టే సమయం ఋగ్వేదంలో వర్ణించ బడింది. పర్యావరణ సంబంధిత విషయాలు ఋగ్వేదంలో ఉన్నాయి. గణితానికి సంబంధించి వ్రాతం వ్రాతం గణం గణం" మొదలైన మంత్రాలలో వర్ణించబడింది. రేఖాగణిత విషయాలూ ప్రస్తావించబడ్డాయి.

ఋగ్వేదంలో తెల్పబడినట్లు దేవపదము, దేవతలు అంటే యుస్కముని అర్థము. 1. దానము: తమకున్నవి ఇతరులకు ఇచ్చుట దానము. వీరిని దేవపద మని పిలుస్తారు. 2. దీపనాత్: ప్రకాశింప చేయుట వలన సూర్యాదిలోకాలు దేవపదముచే పిలువబడుచున్నవి. 3. ద్యోతనము: సత్యమును, విద్యను ఉపదేశించుటచే పెద్దలు దేవపద మనబడుచున్నారు. 4. ధ్యుస్థానము: అంతరిక్షమున ప్రకాశించు కిరణాలు ప్రాణములు, ప్రకాశకిరణాలు. అందుచేత దేవపదమని పిలువబడుచున్నవి. దేవతలు: శతపథ బ్రాహ్మణమున యాజ్ఞవల్క్యుడు శాకల్యునితో త్రయస్త్రింశ దేవ దేవాః సంధి అని వ్యావహారికమున 33 దేవతలు కలరు. 8 వసువులు, 11 రుద్రులు, 12 ఆదిత్యులు, ఇంద్రుడు ప్రజాపతి కలిసి 33 గా దేవతలు భగవంతుని సృష్టిగా చెప్పబడింది.

1,అష్టమవసువులు: అగ్ని, భూమి, వాయువు, ఆకాశము, ప్రకాశమయుద్యువాకం, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు అనేవి 8 ఉన్నాయి.

2, ఏకాదశరుద్రులు: ప్రాణ, అపాన, ఉదాన, సమాన, వ్యాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయ అని దశప్రాణములు, మనస్సు కలిసి పదకొండు.

3, ద్వాదశాదిత్యులు: చైత్రము మొదలు ఫాల్గుణం వరకు 12 నెలలు.

4, ఇంద్రుడు: విద్యుత్తు (మెరుపు)

5, ప్రజాపతి: యజ్ఞము పదార్థములు అన్నియు వీనియందు వుండుట వలన వస్తువులు అన్నారు. జీవితో శరీరం విద్యుత్తు (మెరుపు) కల్గి వుండటం ఇంద్రుడు, వాయువు, వర్షజలము శుద్ధి చేయబడుటచే యజ్ఞముగా ప్రజాపతిగా పిలవబడుచున్నారు.

'నమ' తో అంతమయ్యే శ్లోకాలు నమకము గాను, 'చమే' తో అంతమయ్యే శ్లోకాలు చమకంగా చెప్పబడ్డాయి. ఇందులో నమకము రుద్రునికి భక్తుని ప్రార్థనగా, చమకము భక్తునికి రుద్రుని ఆశీర్వచనం గా చెప్పబడ్డాయి. ఈ నమక చమకాలు ఏ విధంగా పఠనం చేయాలి అన్నది చేసే రుద్ర విధిని బట్టి లఘు రుద్రం, మహా రుద్రం, అతి రుద్రం, శత రుద్రం. నమకం, చమకం ఏకాదశ అంటే 11 భాగాలు. ఒకొక్క భాగాన్ని "అనువాకం" అంటారు.

రుద్ర గురించిన తొలిమాటలు ఋగ్వేదంలో లభిస్తాయి, ఇందులో పూర్తిగా మూడు శ్లోకాలు ఉన్నాయి. ఋగ్వేదంలో మొత్తం రుద్రకి సంబంధించి డెబ్బయిఐదు సూచనలు కనిపిస్తాయి. యజుర్వేదం లోని ఒక శాఖ అయిన కృష్ణయజుర్వేదము నకు 86 శాఖలు ఉన్నాయి.

తైత్తిరీయ సంహిత శాఖప్రధానమైన శాఖ. ఈ శాఖకు సంబంధించిన బ్రాహ్మణమే తైత్తిరీయ బ్రాహ్మణం. తైత్తిరీయ సంహిత (తై.సం.): 4.7 శ్రీ రుద్రం చమకం ఉన్నాయి. అయితే 1.8.6.తి శైవేతే త్రయంబకం మంత్రం కూడా ఉంది. దృశ్య పదార్థాలన్నీ శివ స్వరూపాలేనని వివరించబడింది.

శివనామాష్టకం (శివుని ఎనిమిది పేర్లు) కూడా ఎంతో పుణ్య ఫల దాయకం! ఆ పేర్లు ఇవి: శివాయ నమః, రుద్రాయ నమః, మహేశ్వరాయ నమః, విష్ణవే నమః, పితామహాయ నమః, (ఈ ఐదు పంచ సాధకులకు ప్రియమైనవి). సంసార భిషజే నమః, సర్వజ్ఞాయ నమః, పరమాత్మాయ నమః (ఈ మూడు మోక్ష సాధకులకు శుద్ధ నివృత్తి కారకాలు.) ఉభయ తారక మైన ఈ నామాష్టకం విశిష్టత ఇంతింతని చెప్ప బడనిది పరమేశ్వరుడైన పరమశివుడిని శ్రీ రుద్రంలో 100 శ్లోకాలతో స్తుతించింది వేదం. యజుర్వేదము లో ఏడు కాండలు, మధ్యదైన నాల్గవకాండలో శ్రీ రుద్రం ఉంది. శ్రీ రుద్రం మధ్యన పంచాక్షరి వుంది. పంచాక్షరాల మధ్య "శివ' అనే రెండక్షరాలున్నాయి. ఆలయం మధ్యలో లింగం వున్నట్లు, సకల విద్యలకు 'శివం' . శ్రీ రుద్రం లో నమకం, చమకంలున్నాయి.

శ్రీ రుద్రం లోని నమక చమకాలు శివునికి అత్యంత ప్రీతికరమైనవి. అయితే వాస్తవానికి ఈ రెంటి ప్రాముఖ్యత-ప్రాధాన్యత తెలిసినవారు బహు అరుదు అని చెప్పవచ్చును..అసలు ఈ రెంటి మీదా వొక బృహత్ గ్రంథమే రాయవచ్చును.సమస్త మంత్ర శాస్త్రం ఈ రెంటిలో నిక్షిప్త బరచబడిఉంది.సాధారణ పరిభాషలో నమకం అంటే నడక. చమకం అంటే చలనము అనే అర్థాలున్నా..అవి ఈ రెంటికి చాలా పాక్షికంగా మాత్రమే వర్తిస్తాయి.నడక జీవి అయితే ఆ నడక మృత్యువుతో పరిసమాప్తి అవుతుంది. ఈ పరిసమాప్తిలో మది మధ్య విశ్రాంతి ఉంటుంది. కానీ చమకం అనేది నిరంతర్ సృష్టి ,అది ఆగదు..ఇక మంత్ర శాస్త్రానికి వస్తే చకారం షట్ శత్రు సంహారిని అయిన బీజం ..న కారం అంటే జీవులు నస్వరాలు అయిన ధూమా నికి ప్రత్రూపాలు. అందుకే న కారమును ధూమ బీజం అంటారు.. ధూమం శాశ్వతం కాదు కానీ నిరంతరత్వం శాశ్వతమైనది..ఈ నిరంతరత్వం కొన్ని కోట్ల వత్సరాలు సాగుతూనే ఉంటుంది..ఇక సాధారణ నిఘంటు అర్థంలో న..చ కారములు ఆకాశ...వాయు బీజాలు. ఇవే రెండూ శబ్దానికి అయువులాంటివి..అందుకే చూడండి నమకం....చమకం వింటుంటే మనస్సు ఆనందానికి హద్దు లేనట్లు గా వెళ్లిపోతున్నట్టు అనిపిస్తుంటుంది..అంటే మన మెదడు ఆ వాయుశబ్దాలకి కుషి కుషీగా నవ్వుతూపోతుంటుంది..నమకం మనిషి నడక అయితే చమకం ఈశ్వరుని నిరంతర చలనం..

నమకం సూక్షజీవశాస్త్రం. దీనిలో విషక్రిములశాస్త్రం, శిలీంధ్రశాస్త్రం, పరాన్నజీవులశాస్త్రం, సూక్ష్మజీవశాస్త్రం మరియు ఇతర శాఖలు ఉన్నాయి. సూక్ష్మంగా, కంటితో చూడ వీలులేని ప్రాణుల జీవనవిధానాన్ని మరియు జీవితంపై చేసే అధ్యయనాన్ని విస్తృతంగా అనుబంధించ బడిన

విజ్ఞాన శాస్త్రం. నమకంలో విలక్షణంగా రోగనిరోధక విధానం లేదా రోగనిరోధకశాస్త్ర అధ్యయనం కూడా పొందుపరచబడింది.

పర్యావరణ సూక్ష్మ జీవశాస్త్రం :వాటి సహజ వాతావరణాలలో సూక్ష్మజీవుల యొక్క కార్యం మరియు వైవిధ్యం గురించి అధ్యయనం చేస్తుంది. ఇందులో సూక్ష్మజీవుల జీవ్యావరణ సంబంధ శాస్త్రం, సూక్ష్మజీవులచే-మధ్యస్థం చేయబడిన పోషక కాలచక్రం, భూగోళ సూక్ష్మజీవశాస్త్రం, సూక్ష్మజీవుల వైవిధ్యం మరియు జీవ స్వస్థత వంటివి ఉన్నాయి.

నమకంలో సూక్ష్మపరమైన జన్యుశాస్త్రం  వాటి కణ విధులకు సంబంధించి జన్యువులు ఏవిధంగా వ్యవస్థీకరించబడి మరియు నియంత్రించబడతాయో దీనిలో అధ్యయనం చేయబడుతుంది. ఇది పరమాణు జీవశాస్త్రంతో చాలా దగ్గర సంబంధం కలిగి ఉంది. జీవకణం జీవులన్నిటిలో జీవం యొక్క మూలం.

ప్రధాన బాక్టీరియాలు నివసించే ప్రదేశాలలో రైజో స్ఫియర్  మరియు  ఫిలోస్ఫియర్,  నేల  మరియు  భూగర్భ జలం పర్యావరణ విధానాలు, సముద్రాలు లేదా విపరీత వాతావరణాలు గా వర్ణించబడ్డాయి. నమకంలో సూక్ష్మపరమైన జన్యుశాస్త్రం వాటి కణ విధులకు సంబంధించి జన్యువులు ఏవిధంగా వ్యవస్థీకరించబడి మరియునియంత్రించబడతాయో దీనిలో అధ్యయనం చేయబడుతుంది. ఇది పరమాణు జీవశాస్త్రంతో చాలా దగ్గర సంబంధం కలిగి ఉంది.

జీవకణం  జీవులన్నిటిలో జీవం యొక్క మూలం. జీవకణంలో ఉన్న కణిక లో ఉన్న జన్యు పదార్థం లో ఉన్న సన్నటి దారాల లాంటి పదార్థాన్ని వారసవాహికలు అని తెలుగులో అంటారు. ఆంగ్లంలో 'క్రోమోజోమ్' అంటారు. గర్భధారణ సమయంలో పిండం ఏర్పడు విధానం అనుబంధించ బడిన విజ్ఞాన శాస్త్రం. మనుష్యుల  దేహం కోట్ల కణాలతో తయారుచేయబడింది.

జీవకణంలోని సూక్ష్మాంగాలు: **(1)** కేంద్రకాంశం  **(2)** కేంద్రకం **(3)** రైబోసోము **(4)** జవంఎివ **(5)** గరుకు అంతర్జీవ ద్రవ్యజాలకం) **(6)** గాల్గీ సంక్లిష్టం  **(7)** సూక్ష్మనాళికలు  **(8)** నునుపుఅంతర్జీవ ద్రవ్యజాలకం  **(9)** మైటోకాండ్రియా  **(10)** రిక్తిక  **(11)** కణద్రవ్యం  **(12)** లైసోసోము**(13)** సెంట్రోసోమ్ కేంద్రకం రెండు త్వచాలతో ఆవరించిన సూక్ష్మాంగం. లోపలి, వెలుపలి పొరలుగా ఏర్పడిన ఈ త్వచాలు రెండింటిని కలసి 'కేంద్రక ఆచ్ఛాదనం' అంటారు. రసాయన సంఘటనలో ఒక్కో కేంద్రక పొరలమధ్య పరికేంద్రక కుహరిక ఉంటుంది. వెలుపలిపొర అంతర్జీవ ద్రవ్యజాలంతో కలిసి ఉంటుంది. కణక్రియల నియంత్రణకు కేంద్రకం ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. ఇది సాధారణంగా గోళాకారంలో కణం మధ్య అమరి ఉంటుంది. దీనిలో కేంద్రక రసం ఉంటుంది. ఈ కేంద్రక రసంలో క్రోమోసోములు, కేంద్రకాంశం తేలుతూ ఉంటాయి. క్రోమోసోములలో డి ఆక్సీ రైబోన్యూక్లియక్ ఆమ్లం (డి.ఎ౦-.ఎ.) అనే సంక్లిష్ట అణువులుంటాయి. ఈ ఆమ్ల అణువులు అనేక పదార్థాలను ముఖ్యంగా ప్రోటీనులను సంశ్లేషిస్తాయి.

జీవకణం  జీవులన్నిటిలో జీవం యొక్క మూలం. జీవకణంలో ఉన్న కణిక లో ఉన్న జన్యు పదార్థం లో ఉన్న సన్నటి దారాల లాంటి పదార్థాన్ని వారసవాహికలు అని తెలుగు=ులో అంటారు. ఆంగ్లంలో 'క్రోమోజోమ్' అంటారు.

మానవుని శరీరంలో ఉన్న ప్రతి జీవకణం లోనూ **23** జతల వారసవాహికలు ఉంటాయి. వీటిని వారసవాహిక-**1**,... వారసవాహిక-**23**, అని పిలవటం రివాజు. ఈ **23** జతలలోనూ ఉన్న జన్యు పదార్థం అంతటినీ కలిపి డి.ఎ౦-.ఎ. (ఆబొం) అని కూడ వ్యవహరిస్తారు. కనుక స్థూలంగా మాట్లాడేటప్పుడు డి. ఎ౦-. ఏ. అన్నా, క్రోమోజోములు అన్నా, వారసవాహికలు అన్నా ఒక్కటే. కాని సూక్ష్మ దృష్టితో చూస్తే వారసవాహికలలో కొంత భాగం డి.ఎన్.ఎ., కొంత భాగం ప్రాణ్యం   ఉన్నాయని వాదించ వచ్చు. కొన్ని వైరస్ లలో డి.ఎ౦-.ఎ. (లేదా ఆర్.ఎన్.ఎ.) తప్ప ప్రాణ్యం ఉండకపోవచ్చు.

సూక్ష్మదర్శినిలో చూసినప్పుడు ఇవి ఆంగ్లంలో అక్షరం చీ ఆకారంలో, బొమ్మలో చూపినట్లు కనిపిస్తాయి. ఇంకా బలవంతమైన సూక్ష్మదర్శినిలో చూసినప్పుడు ఇవి చుట్టలు చుట్టిన దారాలలాంటివనీ అర్థం అవుతుంది. వీటి కట్టడిని బణుప్రమాణం లోనూ, అణుప్రమాణం లోనూ అర్థం చేసుకొంటే జంటపెన ఆకారంలో అమర్చబడ్డ న్యూక్లియోటయిడ్ లనే 'పూసల' దండ అని అర్థం అవుతుంది. ఇంత సూక్ష్మమైన కొలమానంలో వీటిని డి. ఎన్-. ఏ. (ఆబొం) అన్న పేరుతోనే ఎక్కువగా వ్యవహరిస్తారు. ఈ వారసవాహికలని పూసలతో గుచ్చిన దండలా ఊహించుకొంటే, ఆ దండలో అక్కడక్కడ ఉన్న కొన్ని పూసల గుంపులని జన్యువులు  అంటారు. మావవుని జన్యుసంపదలో దరిదాపు **5000** జన్యువులు ఉంటాయని ఒక అంచనా ఉంది.

ఒక్కొక్క జతలోని వారసవాహికలలో ఒకటి తల్లి నుంచి, మరొకటి తండ్రి నుంచి సంక్రమిస్తాయి. పట్టికలో చూపినట్లు వీటి సంఖ్య జాతిని బట్టి నిర్ణీతమై ఉంటుంది. జంతువు జాతిని బట్టి ఎన్ని జతల వారసవాహికలు ఉన్నాయో నిర్ణీతమయినట్లే, ఒకొక్క వారసవాహికలో ఎన్నెన్ని న్యూక్లియోటయిడ్ 'పూసలు' ఉన్నాయో కూడ నిర్ణయించబడుతుంది. ఉదాహరణకి కొన్ని జీవులలో న్యూక్లియోటయిడ్ 'పూసలు' వేలల్లో మాత్రమే ఉంటే కొన్ని జీవులలో మిలియన్ల పైబడి ఉంటాయి.

జన్యువులలో అకస్మాత్తుగా సంభవించే, అనువంశికంగా తరువాత తరాలకు సంభవించే మార్పులు  ఉత్పరివర్తనాలు అంటారు. ఉత్పరివర్తనలు దృశ్యరూపకంగా పెద్దమార్పును, అనగా జనక జీవుల నుండి సంతానాన్ని వేరుచేయ గలిగినంత మార్పును, కలిగించవచ్చు.

జీవులలో శారీరక కణముల (సొమాటిక్ సెల్స్)లో శారీరక జీవ పదార్థము (సొమాటో ప్లాసం, ప్రత్యుత్పత్తి కణముల (జెర్మ్ సెల్స్,)లో బీజ పదార్థము (జెర్మ్ ప్లాసం,) ఉంటాయి, శారీరక కణములలో వచ్చిన మార్పులు తరువాత తరానికి శారీరక జీవ పదార్థము నశించుట వలన రావు, బీజ పదార్థము నశించకుండా సంయోగ బీజాలకు పంచబడుతుంది కనుక వీనిలో వచ్చిన మార్పు మాత్రమే తరువాత తరాలకు వస్తుంది,

అందువలన ఆర్జిత గుణాలు అన్నీ అనువంశికాలు కావు.

జన్యువులో మూడు భాగాలు ఉంటాయనీ, ఒక్కో భాగం ఒక్కో విధిని నిర్వర్తిస్తుంది. ప్రొటీను తయారుచేయు భాగము, రెకాన్ జన్యు వైవిధ్యాన్ని కలుగజేయు భాగము మరియు మ్యూటాన్ ఉత్పరివర్తనలు కలుగజేయు భాగము. జన్యు ఉత్పరివర్తన డిఎన్ ఎ, ఆర్ ఎన్ ఎ, లిన్నియస్, రైబోజోముల లో జరుగును.

జన్యువులు క్రోమోజోముల మీద ఉండి, తల్లిదండ్రుల నుండన్ర పిల్లలకి చేరతాయి . జన్యువుల ద్వారా పిల్లల లింగ నిర్ధారణ జరుగుతుంది .

జీవ విజ్ఞానముజీవ శాస్త్ర ప్రకారం చెప్పాలంటే "మానవ వికాసం" ఫలదీకరణం నుండి ప్రారంభమవుతుంది. అంటే ఎప్పుడైతే ఒక స్త్రీ మరియు పురుషుడు తమ సంతానోత్పత్తి కణాల సంగమం ద్వారా చెరి 23 స్వంత క్రోమోజోములను కలిసేలా చేస్తారో అప్పటినుండి. సాధారణంగా స్త్రీ పునరుత్పత్తి కణాన్ని "అండము" అంటారు. అయితే దీనికి సరియైన పదము ఊసైట్. అదే విధంగా, పురుషుని పునరుత్పత్తి కణాన్ని ఎక్కువగా "స్పెర్మ్" అంటారు. కాని దీనికి అనువైన పదం స్పెర్మటోజూన్. ఓవులేషన్ అనే ప్రక్రియ ద్వారా స్త్రీ ఓవరీ నుండి ఊసైట్ విడుదలైన తరువాత ఊసైట్ మరియు స్పెర్మటోజూన్ యుటెరైన్ ట్యూబులలో ఒక దానిలో కలుస్తాయి. ఈ ట్యూబులను తరచు పాల్లోపియన్ ట్యూబులు అంటారు. ఈ యుటెరైన్ ట్యూబులు స్త్రీ ఓవరీలను (మె యుటెరస్ లేదా గర్భముతో కలుపుతాయి.

ఈ విధంగా ఏర్పడిన ఏక కణం - ఫలదీకరించబడిన అండాన్ని జైగోట్ అంటారు. అంటే "కట్టిన లేదా పరస్పరం కలిపిన" అని అర్థము. ఈ జైగోట్ లోని 46 క్రోమోజోములు ఒక నూతన మానవుని సంపూర్ణ జన్యురేఖాచిత్రపు విలక్షణ ప్రధమ అధ్యాయానికి ప్రతినిధిత్వం వహిస్తాయి. ఈ గొప్ప ప్రణాళిక బలంగా అల్లుకోబడిన డిఎన్ ఏ అనే అణువుల మధ్య ఉంటుంది. అవి సంపూర్ణ శరీర వికాసానికి అవసరమైన నిర్దేశకాలను కలిగి ఉంటాయి.

మెలివేసిన నిచ్చెనలాగా కనిపించే ఈ డిఎన్ ఏ మాలిక్యూల్స్ డబుల్ హెలిక్స్ గా పిలవబడతాయి. ఈ నిచ్చెనలోని మెట్లు గ్వనైన్, సిస్టొసైన్, అడెనైన్ మరియు థైమైన్ అణువులు లేదా మూలాల జతలతో ఏర్పడి ఉంటాయి. గ్వనైన్ కేవలం సిస్టొసైన్ తోనే జత కలుస్తుంది. మరియు అడ్నైన్ కేవలం థైమెన్ తోనే జత కలుస్తుంది. ప్రతి మానవ కణంలో సుమారు 3 బిలియన్లు ఈ మూల జతలు ఉంటాయి. ఒక కణంలోని డిఎన్ ఏ ఎంతో సమాచారం కలిగి ఉంటుంది. ఒకవేళ దానిని ముద్రించిన పదాలలో చూస్తే కేవలం ఒక్కో మూలం మొదటి అక్షరాన్ని రాయాలన్నా 1.5 మిలియన్ల పేజీల పుస్తకం అవసరమవుతుంది!

రెండు చివరలకు పరచి చూస్తే ఒక మానవ కణంలోని డిఎన్ ఏ 3 1/3 అడు౧=లు లేదా 1 మీటరు పొడవు ఉంటుంది. మనము ఒక వయోజన మానవుని 100 ట్రిలియన్ కణాలలోని డిఎన్ ఏ ని విడదీయ గలిగితే అది 63 బిలియన్ మైళ్ళ దూరం విస్తరిస్తుంది ఈ దూరం భూమి నుండి సూర్యునికి తిరిగి భూమికి 340 సార్లు చేరేటంత ఉంటుంది.

ఫలదీకరణము తరువాత సుమారు 24 నుండి 30 గంటలలో జైగోట్ తన మొదటి కణ విభజన పూర్తి చేసుకుంటుంది. సూత్రీయ విభాజన ప్రక్రియ ద్వారా ఒక కణం రెండు, రెండు నాలుగు ఆ విధంగా కణ విభజన జరుగుతుంది. ఎంతో తొలి దశలో అంటే ఫలదీకరణ ప్రారంభమైన 24 నుండి 48 గంటల తరువాత గర్భవతి అయిన విషయాన్ని. తల్లి గర్భంలో ఉండే "తల్లి గర్భధారణ కారణాంశము" అని పిలువబడే హార్మోనును గుర్తించడం ద్వారా నిర్ధారించవచ్చు. ఫలదీకరణం తరువాత 3 నుండి 4 రోజులలో విభజన చెందుతున్న కణాలు గుండ్రని ఆకారాన్ని సంతరించుకుం టాయి,. ఈ దశలో పిండాన్ని మోరులా అని పిలుస్తారు. కణాలతో నిండిన ఈ బంతి లాంటి ఆకారంలో 4 నుండి 5 రోజులకు ఒక రంధ్రము ఏర్పడుతుంది. అప్పుడు పిండాన్ని బ్లాస్టోసిస్ట్ అంటారు.

ఈ బ్లాస్టోసిస్ట్ లోపలి కణాలను లోపలి కణ రాశి అంటారు. దీని నుండి అభివృద్ధి చెందుతున్న మానవునికి ఎంతో అవసరమైన తల, శరీరం మరియు ఇతర నిర్మాణాలు పుట్టుకొస్తాయి. లోపలి కణ రాశిలోని కణాలను ఎంబ్రియోనిక్ స్టెమ్ సెల్ అని అంటారు. ఎందుకంటే వాటికి మానవ శరీరంలోని 200 కంటే ఎక్కువ రకాల వేరువేరు కణాలుగా మారే సామర్థ్యం ఉంది. గర్భాశయ నాళము దిగువకు ప్రయాణించి తరువాత తొలి దశ పిండము తల్లి గర్భాశయము యొక్క లోపలి గోడపై స్థిర పడుతుంది. పిండ స్థాపన అని పిలువబడే ఈ ప్రక్రియ ఫలదీకరణ తరువాత 6రోజులకు ప్రారంభమై10 నుండి 12రోజులకు పూర్తిఅవుతుంది. పెరుగుతున్న పిండములోని కణాలు హ్యూమన్ కొరియోనిక్ గొనాడో ట్రోపిన్ లేదా హెచ్ సి జి అనే హార్మోనును ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తాయి. అత్యధిక గర్భధారణ పరీక్షలలో ఇదే పదార్థాన్ని గుర్తించడం జరుగుతుంది. హెచ్ సి జి మాతృత్వ సంబంధమైన హార్మోలను సాధారణ ఋతుక్రమం ఆగిపోయేలా నిర్దేశించి గర్భం కొనసాగేందుకు దోహద పడుతుంది. గర్భాశయంలో పిండ స్థాపన తరువాత బ్లాస్టోసిస్ట్ ఉపరితలంపై ఉన్న కణాలు ప్లాసెంటా అనే భాగములో కొంత భాగము ఏర్పడడానికి తోడ్పడతాయి, ఈ భాగము తల్లి మరియు పిండము యొక్క ప్రసరణ వ్యవస్థల మధ్య అనుసంధానంగా పని చేస్తుంది.

ఈ ప్లాసెంటా మాతృ వ్యవస్థ నుండి ప్రాణ వాయువు, పోషక పధార్థాలు, హార్మోనులు మరియు ఔషధాలు, రూపుదిద్దుకుంటున్న మానవ శిశువుకు అందించడం మరియు; వ్యర్థ పదార్థాలను తొలగించడంతో పాటు; తల్లి రక్తం, గర్భస్థ పిండం రక్తంతో కలవకుండా (వుతుంది. ఈ ప్లాసెంటా హార్మోనులను కూడా ఉత్పత్తి చేస్తుంది మరియు పిండం మరియు పిండ శరీర ఉష్ణోగ్రతను నియమబద్ధం చేస్తూ. తల్లి శరీర ఉష్ణోగ్రత కంటే కొంచెం ఎక్కువగా ఉండేలా చేస్తుంది. ప్లాసెంటా వికాసం చెందుతున్న మానవ శిశువులో బొడ్డు పేగు యొక్క నాళాల ద్వారా సంబంధం కొనసాగిస్తూ ఉంటుంది. ఈ ప్లాసెంటా ప్రాణరక్షక సహాయ సామర్థ్యాలు ఆధునిక వైద్యశాలల లోని ఇన్సెంటివ్ కేర్ యూనిట్లతో పోటీ

పడుతుంటాయి. ఒక వారానికి, అంతరరాశిలోని కణాలు రెండు పొరలుగా రూపొందుతాయి ఇవి హైపోబ్లాస్ట్ మరియు ఎపిబ్లాస్ట్ అని పిలువబడతాయి. హైపోబ్లాస్ట్ నుండి యోక్ శాక్ నిర్మాణం జరుగుతుంది, ఈ యోక్ శాక్ తొలిదశ పిండానికి తల్లి పోషక పదార్థాలు అందించేందుకు అవసరమైన నిర్మాణాలలో ఒకటి. ఎపిబ్లాస్ట్ లోని కణాల నుండి అమ్నియన్ అనే ఒక పొర ఏర్పడుతుంది, ఈ పొరలోనే పిండము మరియు ఆ తరువాత గర్భస్థ శిశువు జననం వరకు పెరుగుతాయి.

తల్లిదండ్రుల నుంచి బిడ్డలకు సంక్రమించే వంశపారంపర్య లక్షణాలను నిర్దేశిస్తాయి. కణద్రవ్యం చుట్టూ ఉన్న పలుచనిపొరను ప్లాస్మాత్వచం అంటారు. ఇది పారదర్శకంగా ఉండి, స్థితిస్థాపక శక్తికలిగిన నిర్మాణం. ఇది కణంలోని భాగాలను బాహ్యపరిసరాలతో వేరుచేస్తుంది. వాస్తవంగా ఈ కణత్వచం రెండు పొరలతో ఏర్పడింది. ఒక్కొక్క పొర ప్లాస్మా లిపిడ్లు, ప్రోటీన్లతో ఏర్పడి ఉంటుంది. ఇది కొన్ని పదార్థాల ప్రవేశాన్ని, నిష్క్రమణను నియంత్రిస్తుంది. ఇది కొన్ని బాహ్యపదార్థాలనే అంతర్గ్రహణం జరిపి లోపలికి తీసుకొంటుంది. అంతర్గ్రహణం రెండువిధాలుగా ఉంటుంది. 1. కణభక్షణ 2. కణపానం కొన్ని పదార్థాలనే (స్రావక, విసర్జక ఉత్పత్తులను) బయటకు పంపిస్తుంది.

పెరుగుదల, ప్రత్యుత్పత్తి కొరకు కణములో జరుగు విభజనను కణ విభజన అంటారు . ఇలా ఏర్పడిన పిల్ల కణములు పరిపూర్ణముగా పెరిగిన తరువాత మరల విభజన జరుగుతుంది. ఈ విభజనలో క్రోమోసోములు ముఖ్య పాత్రను నిర్వహిస్తాయి. ఇవి పిల్ల కణములకు ఆ జాతి లక్షణములను అందజేస్తాయి. క్షయకరణ విభజన లేదా మియోసిస్‌లో ద్వయస్థితికలో నున్న జనకతర కణము నుండి ఏకస్థితికలో నున్న పిల్ల కణములు ఏర్పడుతాయి. ఈ పిల్లకణముల నుండి బీజ కణములు ఏర్పడుతాయి.. బీజకణములు సంయోగ సమయంలో కలిసి సంయుక్త బీజకణము నేర్పరచి మరల ద్వయస్థితిక కోమోసోములు ఉండును. ఈ విధముగా ఒక జాతి యొక్క క్రోమోసోముల సంఖ్య నిర్దిష్టముగ ఉండుటకు, యూకారియోటులలో ప్రత్యుత్పత్తి జరుగ=ుటకు క్షయకరణ విభజన చాలా అవసరము. జంతు కణములలో మూడు రకములైన కణ విభజనలు జరుగుతాయి: ప్రత్యక్ష కణ విభజన, సమ విభజన మరియు క్షయకరణ విభజన.

ప్రతీ కణంలో వేల జన్యువులు ఉంటాయి. ఈ కణాలన్నీ ఎప్పటికప్పుడు పునరుత్పత్తి చెందుతూ, నిత్యమూ ప్రాణి బతకడానికి అవసరమయే వేలకొద్దీ జీవరసాయనిక ప్రక్రియల్లో పాల్గొంటూ ఉంటాయ. మనుషుల జీవ ప్రక్రియలని శాసించే ఈ కణాలు ఎంత సూక్ష్మమైనవంటే వాటి పరిమాణం ఒక మిల్లీమీటర్‌లో వెయ్యోవంతు కూడా ఉండదు. ఇవి రకరకాల ఆకారాల్లో ఉంటాయ. చర్మం పైపొర కణాలు చదునుగానూ, కండరాల్లోనివి సన్నగా, పొడుగ్గానూ ఉంటాయ. నాడుల కణాల కొసలకు ఆక్టోపస్‌లాగా "వేళ్ళు" మొలిచి ఉంటాయ. మెలికలు తిరిగినతాటి నిచ్చెనలాగా కనబడే రెండేసి లని కలుపుతూ మధ్యలో అక్కడక్కడా మెట్లలాంటి లంకెలుంటాయ. కణవిభజన జరిగే సమయానికి ఒక్కొక్క పోగూ మడతలు పడి, కాస్త దళసరిగా కాడ ఆకారం కలిగిన 23 క్రోమొసోమ్‌లుగా రూపొందుతుంది. ఈ క్రోమొసోమ్‌ల పొడుగునా జన్యువులు నిర్దిష్ట సంఖ్యలో, తమతమ స్థానాల్లో అమరి ఉంటాయ. శాస్త్రం ప్రకారం పురుషుల వీర్య కాణాల్లో చీ, జ క్రోమోజోములు ఉంటే, స్త్రీల అండంలో కేవలం చీ క్రోమోజోములు మాత్రమే ఉంటాయి. వీర్య కణం చీ క్రోమోజోమ్ ని ఇస్తే అది అండంలోని చీ క్రోమోజోమ్ తో జత కలిసి ఆడ పిండం తయారవుతుంది. అలా కాక పురుషుడి నుండి జ క్రోమోజోమ్ అండంతో కలిస్తే చీ-జ లు కలిసి మగ పిండం తయారవుతుంది. స్త్రీ పురుషుల పునరుత్పత్తి కణాల్లోని క్రోమొసోమ్‌లు తమలో నిక్షిప్తమైన "సమాచారాన్ని" వారసత్వపు లక్షణాలుగా తరవాతి తరానికి అందిస్తాయ. వీటిలో అప్పుడప్పుడూ యాదృచ్ఛికంగా మార్పులు జరగడంవల్ల తల్లిదండ్రులకూ, సంతానానికీ శరీర లక్షణాల్లో కొంత వ్యత్యాసం ఏర్పడుతుంది.. ఈ జన్యువులు లెక్క ప్రకారం, ఒకటి తండ్రి తరపు నుండి మరొకటి తల్లి తరుపునుండి సాధారణంగా సంక్రమిస్తాయి. కొందరి పిల్లల్లో ప్రత్యేకంగా తండ్రి పోలికో, తల్లి పోలికో బలంగా ఉండొచ్చు. కాని ఎక్కువగా పిల్లల్లో తమ తల్లిదండ్రుల ఇద్దరి పోలికలు కలుస్తాయి. మనుష్యులందరూ ఒకేరకమైన పొడవుండరు. కొందరు పొడవుగా ఉంటే మరికొందరు పొట్టిగా ఉంటారు. వారి తల్లితండ్రుల నుంచి వారికి సంక్రమించిన జన్యువులే ఇందుకు కారణము.

ఒక జీవాణువులో డిఎన్‌ఎను చూస్తే 5 అడుగుల నిడివి వుంటుంది. జీవాణువుతో పోల్చితే యీ నిడివి లక్ష రెట్లు పొడవైందన్నమాట. అది అణుకేంద్రంలో యిముడుతుంది. మనలో వుండే అణువులలోని డిఎన్‌ఎను సాగదీస్తే, చంద్రుడిపైకి వెళ్ళి వచ్చినంత దూరం వుంటుంది. 7 లక్షల కిలో మీటర్లనిడివి అన్నమాట. ఒక్క డిఎన్‌ఎలో 3 బిలియన్ లెటర్స్ (ఎ, జి, సి, టి) లు వుంటాయి. మానవులలో లక్ష జన్యువులుంటాయి. వాటి కోడ్ నిర్మాణాలైన ప్రొటేన్లు ఎమినో యాసిడ్ (ఆమ్లం)తో నిర్మిత మౌతాయి. ఈ ఎమినో ఆమ్లాలు ఇరవై విభిన్న రీతులలో వస్తాయి. ప్రతి దానికీ ప్రత్యేక రసాయనిక లక్షణం వుంటుంది. ఇవి ముప్పేట ఆకారంలో పెన వేసుకున్న తీరు అబ్బురంగా వుంటుంది. డిఎన్‌ఎ లో 4 లెటర్ల వరుస క్రమం బట్టి కోడ్ సంకేతం నిర్ధారిత మౌతుంది. ఎమినో ఆమ్లానికి కోడ్ వలె పని చేసే డిఎన్‌ఎ అణువులో 3 లెటర్లు పూసగుచ్చిన తీరు గమనార్హం.

ఎజిసి, టిటిసి, సిజిఎ, టిజిఎ, జిటిఎ, ప్రతి 3 లెటర్లు 20 ఎమినో ఙమ్లాలలో ఒక్కొక్క దానికి వివరణలే. స్త్రీ పురుష సంపర్కం వలన స్త్రీ నుండి అండం, పురుషుడి నుండి రేతస్సు కలసి, పిల్లలు ఏర్పడతారు. గర్భంలో ఏక కణంతో జీవితం మొదలౌతుంది.మొదటికణం మిటోసిస్ వలన విభజన అవుతుంది. ఒక కణం రెండు కాగా, రెండు నాలుగు అయి, నాలుగు ఎనిమిదిగా విభజన చెంది అలా పెరుగుతుంది. ఈ విభజన అంతా టోసిస్ ద్వారా జరిగేపని.కణ విభజన జరగబోయే ముందు, 46 క్రోమోజోములు తమ నమూనా ఏర్పరచుకుంటాయి. ఇవి రెండూ కలసి సెంట్రో మిర్ అంటారు.

స్త్రీ సంపూర్ణత్వానికి ప్రతీకగా మాతృత్వాన్ని చెబుతారు. అలాంటి మాతృత్వాన్ని పొందలేని వారెందరో నేడు సమాజంలో ఉన్నారు. ఈ

విధమైన సంతానలేమి లోపాలు మహిళల్లోనూ కాకుండా పురుషుల్లోనూ ఉండవచ్చు. లోపం ఎవరిలో ఉన్నా కూడా ఆ లోపాన్ని సరిజేసి సంతానం పొందే భాగ్యాన్ని కలిగించే ఆధునిక చికిత్సలూ నేడు అందుబాటులో ఉన్నాయి. సంతానలేమిపై అపోహలు, కారణాలు, చికిత్స విధానాలు తదితర అంశాలపై ప్రత్యేక కథనం? సంతాన ప్రాప్తిరస్తు. సంతానం సహజం! ప్రతి జంటా పండంటి బిడ్డల గురించి కలలు కనటం సహజం!!

కానీ పిల్లలు పుట్టటమన్నది అందరికీ అంతే సహజంగా, అంత తేలికగా జరగకపోవచ్చు. స్త్రీపురుషులలో ఎన్నో హార్మోన్లు, అవయవాలు, వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేస్తేనేగానీ గర్భధారణ అంత అలవోకగా జరగదు. ఆచితూచి లెక్కించినట్లు ప్రతి రుతుచక్రంలో.. కాలక్రమం ప్రకారం నడిచిపోతుండే ఈ సంక్లిష్టమైన ప్రక్రియలో ఎన్నో సవాళ్లకు, సమస్యలకు ఆస్కారం ఉంది. అందుకే సంతానం ఎంత సహజమో... మన సమాజంలో సంతాన రాహిత్యం కూడా అంతే సర్వసాధారణంగా కనబడుతుంటుంది. కానీ ఒకప్పటి కంటే సంతాన రాహిత్యం విషయంలో మన అవగాహన నేడు ఎంతో పెరిగింది. పండంటి బిడ్డల కల నెరవేర్చేందుకు ఆధునిక వైద్యరంగం ఇప్పుడు అద్భుతాలనుతలపించే ఎన్నో సమర్థమైన చికిత్సలను (విష్కరిస్తోంది. ఎంతోమందికి పిల్లలను అందిస్తోంది. అయినా ఇప్పటికీ మన సమాజంలో సంతాన రాహిత్యం గురించీ, సంతాన సాఫల్య చికిత్సల గురించీ పూర్తి  బహిరంగంగా,అరమరికలు లేకుండా చర్చించే వాతావరణం లేదనే చెప్పాలి. నిజానికి సంతాన రాహిత్యమన్నది బయటికి కనబడకుండానే దంపతుల జీవితాలను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసే ఓ అతి ముఖ్యమైన సమస్య. కొంగుముడి వేసుకున్న నాటి నుంచిపసిపిల్లల గురించి కలలుగనే జంటలకు సంతాన రాహిత్యం మిగిల్చే అసంతృప్తీ, ఆవేదనా అనంతం. సామాజికంగా నగుబాటుకు గురవుతూ, క్రమేపీ ఒంటరితనం, కుంగుబాటుల్లోకి జారిపోతూ వారు ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తుంటారు. ఒక రకంగా ఇతరత్రా చాలా రకాల ఆరోగ్య సమస్యల కంటే ఎక్కువగా కలతకు గురి చేసే సమస్య- ఈ సంతానలేమి! అయితే ఈ సంతానం లేకపోవటమన్నది కూడా ఇతరత్రా ఆరోగ్య సమస్యల్లాంటిదేననీ, నేటి ఆధునిక వైద్య రంగం దీనికీ ఎన్నో సమర్థమైన చికిత్సా విధానాలను అందిస్తోందని అర్థం చేసుకోవటం చాలా చాలా ముఖ్యం.. చాలామంది సంతానం కలగటం చాలా సహజమనీ, పిల్లలు కలగకపోవటమన్నది ఎక్కడో నూటికో కోటికో ఒకరికి మాత్రమేఎదురయ్యే సమస్యని భావిస్తుంటారుగానీ ఇది పూర్తి నిజం కాదు. సంతాన రాహిత్యం కూడా ఎంతోమందిలో కనబడుతున్న సమస్యే. ప్రతి ఆరు జంటల్లో ఒకరికైనా ఇటువంటి సమస్య ఎదురవుతోందని అధ్యయనాల్లో గుర్తించారు. పైగా ఈ సమస్య రానురాను ఇంకాపెరుగుతోంది. పాశ్చాత్య దేశాల్లో మాదిరిగానే మన పట్టణాల్లో కూడా ప్రధానంగా జీవనశైలి మారిపోతుండటం, లేటు వయసులో వివాహాలు- గర్భధారణలు.. ఇవన్నీ సంతాన రాహిత్యాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా అధిక బరువు, ఊబకాయుల సంఖ్యపెరుగుతుండటం కూడా దీనికి మరో కారణం. ఊబకాయం వల్ల ఒంట్లో హార్మోన్లు అస్తవ్యస్తమై, అండాల విడుదలను ప్రభావితం చేస్తాయి. దీంతో సంతానావకాశాలు సన్నగిల్లుతాయి. భార్యాభర్తలు ఇతరత్రా సంతాన నిరోధక పద్ధతులేవీ పాటించకుండా.. ఏడాది పాటు ప్రయత్నించినా కూడా గర్భం రాకపోతే అప్పుడు సంతాన సమస్యలేమైనా ఉన్నాయా? అన్నది అనుమానించాల్సిన అవసరం  ఉంది. సాధారణంగా ఇలా ప్రయత్నిస్తే మొదటి ఏడాదిలోపే85- మందిలో గర్భం వస్తుంది. మరో 5-7- మందిలో రెండో సంవత్సరంలోనూ జరగొచ్చు. కాబట్టి ఏడాది దాటినా ఫలితం లేదంటే వైద్యపరమైన సలహా తీసుకోవటం మంచిది. అయితే స్త్రీ వయసు మరీ ఎక్కువగా ఉన్నా, లేక నెలసరి సక్రమంగా రాకపోవటం వంటి ఇతరత్రా రుతుక్రమ సమస్యలేమైనా ఉన్నా మరికాస్త ముందుగానే వైద్యులను సంప్రదించటం  ఉత్తమం.సంతానం కలగటంలో ఇబ్బంది ఉందని గుర్తించినప్పుడు దంపతులు ఇరువురికీ కొన్ని పరీక్షలు చేయటం అవసరం. పురుషుల్లో వీర్య పరీక్ష చేస్తారు. దీనిలో శుక్రకణాల సంఖ్య తక్కువగా ఉందని గుర్తిస్తే- మరికొన్ని హార్మోన్ పరీక్షలు, జన్యుపరీక్షలు అవసరమవ్వచ్చు. స్త్రీలలో ప్రాథమికంగా హార్మోన్ (రక్త) పరీక్షలు, అండాలు సజావుగా విడుదలఅవుతున్నాయా? లేదా? తెలుసుకునేందుకు అల్ట్రాసౌండ్ పరీక్షలు, ట్యూబులు ఎలా ఉన్నాయన్నది చూసేందుకు ఎక్స్-రే లేదా ల్యాప్రోస్కోపీ చేయిస్తారు. ఫలితాలను బట్టి మరికొన్ని పరీక్షలూ అవసరమవ్వచ్చు, వీటి ఆధారంగా ఎటువంటి చికిత్స అవసరమన్నది నిర్ధారిస్తారు.

పిల్లలు పుట్టకపోవటానికి ప్రధాన కారణాలేమిటి?

గర్భధారణ అన్నది అతి సహజంగా జరిగిపోయేదే అయినా తరచి చూస్తే ఇది ఒక రకంగా అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. ప్రతి నెలా స్త్రీ అండాశయాల్లో విడుదలయ్యే అండం- ఫలోపియన్ ట్యూబుల ద్వారా గర్భాశయం వైపు ప్రయాణిస్తుంటుంది. ఇదే సమయంలో పురుషుడి వీర్యంలోని శుక్రకణాలు వచ్చి దాన్ని చేరుకుని.. వాటిలో ఒకటి అండాన్ని ఫలదీకరణం చెందిస్తే.. అది సూక్ష్మపిండంగా ఏర్పడి.. గర్భాశయంలోకి ప్రవేశించి.. గర్భాశయం గోడలకు అతుక్కుని అక్కడ పిండంగా పెరగటం ఆరంభిస్తుంది. సూక్ష్మంగా చెప్పుకోవాలంటే ఇదీ గర్భధారణ ప్రక్రియ! ఈ ప్రక్రియ మొత్తాన్ని రుతుక్రమంలో సమయానుకూలంగా రకరకాల హార్మోన్ల నుంచి శరీరభాగాల వరకూ ఎన్నో అంశాలు నియంత్రిస్తుంటాయి. అందుకే వీటిలో ఎక్కడ, ఏ దశలో లోపం తలెత్తినా గర్భధారణ క్లిష్టతరంగా మారుతుంది.

స్త్రీలలో: అండాల సమస్యలు: సంతానం కలగని చాలామంది స్త్రీలలో ఎక్కువగా కనబడేది హార్మోన్ల సమస్య. హార్మోన్ల అస్తవ్యస్తం వల్ల నెలసరి సక్రమంగా రాక, అండాలు విడుదల కాక.. పరిస్థితి సంతాన రాహిత్యానికి దారి తీస్తుంది. ఇలాంటి వారిలో అండాల విడుదలను ప్రభావితం చేస్తున్న అతి ముఖ్యమైన సమస్య- అండాశయాల్లో నీటి తిత్తులుండటం. దీన్నే 'పాలి సిస్టిక్ ఓవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్)' అంటారు.

ట్యూబుల సమస్యలు: అండాశయం నుంచి విడుదలైన అండాన్ని ఫలోపియన్ ట్యూబులు పట్టుకుంటాయి. పురుషుడి వీర్యం నుంచి వచ్చే శుక్రకణం ఈ అండాన్ని చేరుకుని, ఫలదీకరణం జరగటమన్నది ఈ ట్యూబుల చివర్లో జరుగుతుంది. అందుకే ఒకవేళఈ ట్యూబులు మూసుకుపోయినా, దెబ్బతిన్నా గర్భధారణ కష్టంగా మారుతుంది. ఈ ట్యూబులు మూసుకుపోవటానికి లైంగికంగా సంక్రమించే గనేరియా, క్లమీడియా వంటి సుఖవ్యాధులు, అబార్షన్ల తర్వాత ఇన్ఫెక్షన్లు సోకటం వంటివి ముఖ్యకారణాలు. ప్రత్యేకించి మన దేశంలో పునరుత్పత్తి

అవయవాలకు 'క్షయ' (టీబీ) సోకటం కూడా మరో కీలకాంశంగా నిలుస్తోంది. మొత్తానికి సంతాన రాహిత్యానికి 15- వరకూ ఈ ట్యూబుల సమస్యలే కారణమవుతున్నాయి. ఎండోమెట్రియోసిస్: స్త్రీలలో గర్భాశయం లోపలివైపు గోడలకు ఉండేమృదువైన పొరభాగం (ఎండోమెట్రియం) ప్రతి నెలా హార్మోన్ల ప్రభావంతో మందంగా తయారవుతుంటుంది. ఒకవేళ గర్భధారణ జరిగితే పిండం కుదురుకునేందుకు ఉపయోగపడే ఈ మెత్తటి పొర.. గర్భధారణ జరగకపోతే.. విడివడిపోయి.. రుతుస్రావం రూపంలో బయటకు వచ్చేస్తుంది. (ఇదే బహిష్టు స్రావం). కొద్దిమంది స్త్రీలలో ఈ ఎండోమెట్రియం పొర- గర్భాశయం లోపలే ఉండకుండా దాని వెలుపలకు కూడా వచ్చి ఫలోపియన్ ట్యూబుల్లో, అండాశయాల మీద.. ఇలా రకరకాల ప్రదేశాల్లో స్థిరపడి.. నెలానెలా హార్మోన్లకు అక్కడే స్పందిస్తూ.. వాపు, స్రావాల వంటివి తెచ్చిపెడుతూసమస్యాత్మకంగా తయారవుతుంది. దీన్నే 'ఎండోమెట్రియోసిస్'అంటారు. స్త్రీలలో సంతాన రాహిత్యానికి ఇది కూడా ఒక ముఖ్యకారణం.

ఏ వయస్సులోనైనా గర్భదారణ ఛాలెంజ్‌గానే వుంటుంది. గర్భదారణకు అవకాశమైన, సంతోషపూరిత సమయం ఏదీ అనుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా భార్యాభర్తలు సిద్ధంగా వుండడమే. శారీరక రీత్యా చూస్తే గర్భదారణకు 20....25 సంవత్సరాల మధ్య వయస్సు అనువైనది. ఈ వయస్సులో ఫెర్టిలిటీ ఉత్తమంగా ఉంటుంది. మహిళలు సాధారణంగా ఈ వయస్సులో ఆరోగ్యంగా వుంటారు. గర్భ సంబంధింత సమస్యలు ఈ వయస్సులో సాధారణంగా తలెత్తవు. బిడ్డ టీనేజ్‌కు వచ్చేసరికి వయస్సు ఎక్కువ గల తల్లిదండ్రులు కంటే ఈ వయస్సులో వారు అధిక శక్తితో ఉంటారు. ముప్పైలలోకి అడుగు పెట్టేకొద్దీ వారి ఫెర్టిలిటీ శాతం తగ్గడం ఆరంభిస్తుంది. ముప్పైనలభైల మధ్యకు వచ్చే సరికి గర్భం దాల్చడం క్లిష్టంమవుతుంది. 35 సంవత్సరాలు దాటిన వారికి గర్భస్రావాలు, పుట్టుక లోపాలు ఎక్కువవుతాయి. డయాబెటిస్ (గర్భధారణలో వచ్చేది) హైపర్ టెన్షన్, సమయం కంటే ముందే ప్రసవాలు వంటి సమస్యల శాతం కూడా పెరుగుతుంది. అయితే, వైద్యశాస్త్ర పురోగతి దృష్ట్యా సరైన చికిత్సలు... జాగ్రత్తల వల్ల ఈ సమస్యల్ని అధిగమించవచ్చు. వయస్సు సంగతిని పక్కన వుంచితే, గర్భధారణకి ఆరోగ్యంగా వుండటమన్నది ప్రధానం. సంపూర్ణ ఆరోగ్యంతో వున్నట్టయితే ఏ వయస్సులోనైనా గర్భం దాల్చవచ్చు. ఎవరికివారు తమ అవకాశాలు, అవసరాల్ని దృష్టిలో వుంచుకుని ప్లాన్ చేసుకోవాలి.

చమకం లో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, భూగర్భ శాస్త్రం మరియు జీవ శాస్త్రాలతో సహా సహజ ప్రపంచం యొక్క అనుశాసన అధ్యయనంతో విస్తృతంగా అనుబంధించ బడిన విజ్ఞాన శాస్త్రభరితం చమకం.

చమకం ఏకాదశ అనువాక ములలో అణువు అనేది రసాయన మూలకాలను నిర్వచించే పదార్థం యొక్క అతి చిన్నయూనిట్ ప్రత్యేకమైన ఓ వస్తువు, ఓ జట్టు లేక విభాగము, ప్రతి ఘన, ద్రవ, వాయు, మరియు ప్లాస్మా అనేవి తటస్థ లేదా అయనీకరణ అణువుల యొక్క తయారీ అని వివరించబడింది. ప్రతి అణువు కేంద్రకం యొక్క కూర్పు ఒకటి లేదా ఎక్కువ ప్రోటాన్లతో మరియు సాధారణంగా న్యూట్రాన్ల యొక్క సంఖ్య సమాన లేదా సారూప్యంగా తయారయివుంటుంది. ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లను కలిపి న్యూక్లియాన్స్ అంటారు. న్యూక్లియస్ అనేది ఒకటి లేదా ఎక్కువ ఎలక్ట్రాన్లచే చుట్టముట్టబడివుంటుంది. న్యూక్లియస్‌ను కేంద్రకం అంటారు. ప్రోటాన్లు ధనాత్మక విద్యుదావేశమును కలిగి వుంటాయి, ఎలక్ట్రాన్లు ఋణాత్మక విద్యుదావేశమును కలిగి వుంటాయి, మరియు న్యూట్రాన్లు విద్యుదావేశమును కలిగి వుండవు. ప్రోటాన్ల మరియు ఎలక్ట్రాన్ల యొక్క సంఖ్య సమానంగా ఉంటే, ఆ అణువు విద్యుదావేశం తటస్థంగా ఉంటుంది. ఒక అణువు ప్రోటాన్లు సాపేక్ష ఎలెక్ట్రాన్ల యొక్క మిగులు లేదా లోటు కలిగి ఉన్నట్లయితే, అప్పుడు అది ధనాత్మక లేదా ఋణాత్మక ఆవేశాన్ని కలిగి ఉంటుంది, మరియు దానిని ఒక అయాన్ అంటారు.

పరమాణువు అణువు కంటే చిన్న కణము. అనగా ఇది చాలా చాలా చిన్నది అని అర్థం. ఇది అణువులు మరియు బణువుల వంటిది, బణువు అనేది కొత్తగా తయారు చేసిన మాట. ఇంగ్లీషులో మోలిక్యూల్‌కి సమతుల్యమైన మాట ఇది. కొన్ని అణువుల సముదాయం అనే అర్థం స్ఫురించేలా 'బహుళంగా ఉన్న అణువు' అని విశ్లేషణ చెప్పుకో వచ్చు.

ప్రోటాన్ అనేది ఒక పరమాణువు, న్యూట్రాన్ అనేది పరమాణువు లోని రేణువు.. "ఎలక్ట్రాన్" అనునది పరమాణువులో మౌలిక కణం. ఇది కేంద్రకం చుట్టూ స్థిరకక్ష్యలలో తిరుగుతుంది. ఇది ఋణావేశాన్ని కలిగి ఉంటుంది. తటస్థ పరమాణువులోని కేంద్రకం లోని ప్రోటాన్ల సంఖ్యకు ఎలక్ట్రాన్ల సంఖ్య సమానంగా ఉంటుంది.

పరమాణువును నేరుగా కంటితో చూడటం చాలా కష్టం. ఇది శాస్త్రవేత్తలకు చాలా ఆసక్తికరమైనది, వీటి నుంచి ఉత్తమ అణువులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. పరమాణువు కణాలకు కొన్ని ఉదాహరణలు: ప్రోటాన్లు, న్యూట్రాన్లు, ఎలక్ట్రాన్లు, క్వార్క్స్ మరియు లెప్టన్స్. ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లు, క్వార్క్స్ తో ఏర్పడతాయి, ఇవి అతిచిన్న కణాలు. ఎలక్ట్రాన్లు లెప్టన్స్ యొక్క ఉదాహరణలు.

ఈ పరమాణు కణాలు తరుచుగా నాలుగు ప్రాథమిక శక్తులతో అంటే గురుత్వాకర్షణ, విద్యుదయస్కాంత శక్తి, బలమైన శక్తి, లేదా బలహీన శక్తి కలిసి ఒకటై ఒక అణువుగా ఏర్పడతాయి, మరియు అణువు యొక్క వెలుపలి పరమాణు కణాలు తరచుగా చాలా, చాలా వేగంగా కదులుతాయి. ఈ వేగం అత్యంత వేగవంతమైన కాంతి వేగంతో సమానంగా ఉంటుంది.

ఒక పదార్థం మరొక పదార్థంతో సంయోగం చెందినప్పుడు ఏమవుతుంది? ఒక పదార్థం శక్తి తో కలసినప్పుడు ఏమవుతుంది? ఒక పదార్థం మరొక పదార్థంగా ఏయే సందర్భాలలో మారుతుంది?

ఇటువంటి ప్రశ్నలకి సమాధానాలు రసాయనశాస్త్రంలో దొరుకుతాయి. ఒక పదార్థం మరొక పదార్థంతో కలసినప్పుడు జరిగే పనినే రసాయన ప్రక్రియ అంటారు. ఈ ప్రక్రియలో పదార్థంలో ఉన్న కొన్ని రసాయన బంధాలు సడలి కొత్త కొత్త బంధాలు ఏర్పడతాయి.

అణువు అంతర్భాగంలో పరమాణువులు ఉంటాయి. అయినప్పటికీ, మన దైనందిన జీవితంలో మనకి తారసపడేవి, మన అనుభవ పరిధిలో ఇమిడేవి బణువులు, వాటి రసాయన లక్షణాలు. కాని ఈ రసాయన లక్షణాలని నిర్ణయించేది అణువులు, వాటి మధ్య ఉండే రసాయన బంధాలు. ఉదాహరణకి, ఉక్కు ధృఢంగా ఉందంటే దానికి కారణం ఉక్కు బణువులో ఉన్న అణువుల అమరిక, వాటి మధ్య ఉన్న రసాయన బంధాల శక్తి. కర్ర మండుతున్నాదంటే కర్రలో ఉన్న కర్బనం గాలిలో ఉన్న ఆమ్లజని (నీలీఎణవని)తో రసాయన సంయోగం చెందింది కనుక. గది ఉష్ణోగ్రత వద్ద నీరు ద్రవ రూపంలో ఉందంటే దానికి కారణం నీటి బణువులలో ఉన్న అణువులు వాటి ఇరుగు పొరుగు అణువులతో ప్రవర్తించే విధానం అనుకూలించింది కనుక. ఆ మాటకొస్తే ఈ వాక్యాలు మీరు చదవగలుగుతున్నారంటే దానికి కారణం ఈ వాక్యాల మీద పడ్డ కాంతి పుంజం పరావర్తనం చెంది, మీ కంట్లో ప్రవేశించి, కంటి వెనుక రెటీనా మీద ఉన్న ప్రాణ్యము బణువుల తో రసాయన సంయోగము చెందటమే. ఆఖరు మాటగా, ఈ వాక్యాలు చదువుతూన్న చదువరులకి ఇదంతా అర్థం అవుతోందంటే దానికి కారణం కూడ వారి వారి మెదడులలో జరిగే రసాయన ప్రక్రియలే.

చమకం ఏకాదశ అనువాక ములలో ఈ విశ్వమంతా శక్తిమయమనీ, శక్తి లేని తావే లేదనీ, శూన్యంలో కూడా శక్తి ఉన్నది, ఈ విశ్వంలో పూర్తిగా జడ పదార్థం అంటూ ఏదీలేదు అని వివరించబడింది. జడ పదార్థంగా కనిపించే బండ రాళ్ళలో కూడా వాటి కణాలలోని ఎలక్ట్రానులు కణ కేంద్రకం చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటాయి.ఈ గతి లేక గమనం కారణంగా ఆ బండరాయి కూడా క్రమ పరిణామానికి లోనవుతుంది. అయితే ఈ పరిణామం జీవపదార్థాలలో ఉన్నంత వేగంగా బండరాతిలో ఉండదు. జీవ పదార్థాలలో కూడా తొలి దశలో ఉన్నంత వేగం ఆ తర్వాత ఉండదు.

పదార్థం అంటే తయారుచేయబడ్డ వస్తువు కాదు. ఏదైతే ఈ విశ్వానికి మూలమో, ఏది శక్తికి నిలయమో, ఏదైతే రూపం మారడం తప్ప నశించడం ఉండదో, ఏది ఎల్లప్పుడూ గమనం లేక గతి కలిగి ఉంటుందో, ఆ కారణంగా ఏది నిత్య పరిణామ శీలమో, దేని పరిణామ ఫలితంగా జీవజాలాలు మనగాలుగుతున్నాయో అదీ పదార్థం అంటే. పదార్థం యొక్క ఒకానొక పరిణామ దశలో జీవం ఏర్పడి, ఒక క్రమ పద్ధతిలో ఏక కణ జీవులు, బహుకణ జీవులు, వెన్నెముక, మెదడు, నాడస్త్ర వ్యవస్థ కలిగిన జీవులు, అంతిమంగా బుద్ధిజీవులు ఆవిర్భవించాయి. వివేచన, వివేక జ్ఞానం కలిగిన మానవుడు కూడా పదార్థం యొక్క ఈ క్రమ పరిణామ ఫలితమే. విశ్వంలో ఎన్నో గోళాలు, గ్రహాలు, నక్షత్రాలు. ఒకే శక్తి నియంత్రణలో సమన్వయ అవగాహనలతో మనుగడ సాగిస్తున్నవి; జీవుల పుట్టుకలు, మరణాలు మనుగడలు సాగుతున్నాయి. సూర్యగోళం మండే వాయు గోళం.అక్కడ నిరంతరం హైడ్రోజన్ పరమాణువులు కలిసి హీలియంగా మారే ఫ్యూషన్ ప్రక్రియ సాగుతూ ఉంటుంది. ఆ చర్య సందర్భంగా అపారమైన ఉష్ణశక్తి, కాంతీ వెలువడుతాయి. అక్కడి నుంచి భూమిపైకి కిరణాలద్వారా ప్రసరించే వేడీ, వెలుతురూ భూమి మీది జీవజాలానికి ప్రాణ ప్రదమైనవి, ఆకాశంలో కనిపించే కోటానుకోట్ల నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు మొదలయిన అంతరిక్ష పదార్థాల సముదాయమునే విశ్వము అంటాం. విశ్వం లోని ప్రతీ అణువు కణాలతోను, కొన్ని శక్తులతోను ఏర్పడింది. అంతరిక్షం, కాలం, అన్ని రూపాల పదార్థం,బలం, మరియు గతి, మరియు భౌతిక నియమాలు, స్థిరాంకాలు వీటిని నియంత్రిస్తూ వుంటాయి. గురుత్వాకర్షణ శక్తి విశ్వం అంతటా వ్యాపించి ఉన్నది. విశ్వంలో ఉండే ప్రతీ కణం మీదా విశ్వంలో ఉండే ఇంకొక కణం ప్రభావం చూపిస్తుంది. ఇవి దగ్గిరగా ఉన్నప్పుడు వీటి ప్రభావం మనం ప్రత్యక్షంగా చూడ గలుగుతాం. దూరంగా ఉంటే ప్రభావం లేదని కాదూ, మనం దాన్ని కొలవలేం. అంతే.. ఇది వేద శాస్త్రీయ దృష్టి.

వైశేషిక శాస్త్రం లో. అకాశం, కాలం, దిక్ అనంతాలు; వీటికి అంతం లేదు. దిక వైశేషిక శాస్త్రం లో. అకాశం, కాలం, దిక్ అనంతాలు; వీటికి అంతం లేదు. దిక్, కాలం. ఈ రెండూ సర్వ వ్యాప్త పదార్థాలు. భూత, భవిషత్, వర్తమాన నిర్ధారణా చేయడానికి కాలమే మూలం. ఈ కొల బద్ధ లేనిదే భూత, భవిషత్, వర్తమాన వర్గీకరణ అసంభవం. కాలం సూర్య భ్రమణం మీద ఆధార పడి క్షణ, దిన, ఋతు, సంవత్సరాది కొలబద్ధ ప్రామాణికమయ్యాయి. ఆంగ్లం (ఇంగ్లిషు) లో పలికే “హవర్” కాల ప్రమాణానికి మూలం రూపం సంస్కృతంలోని “అహో రాత్రి ” ఒక పగలు ఓ రాత్రి కలసినది అహో రాత్రి. కాల సంభంధ మైన శాస్త్రం హోరా శాస్త్రం.

పరమాణువు నుంచి ప్రళయం దాకా వేద ఋషులు కాలానికి కట్టిన లెక్కలు ఇలా వున్నాయి. సూర్యుడు పరమాణువును ఆక్రమించిన కాలం పరమాణువు. సృష్టిలో అతి సూక్ష్మ పదార్థం పరమాణువు. పరమాణువు నుంచి ప్రళయం దాకా వేద ఋషులు కాలానికి కట్టిన లెక్కలు ఇలా వున్నాయి. సూర్యుడు పరమాణువును ఆక్రమించిన కాలం పరమాణువు. సృష్టిలో అతి సూక్ష్మ పదార్థం పరమాణువు. ఒక అణువు లో రెండు పరమాణువులు .ఒక త్రసరేణువు అంటే మూడు అణువులు. వంద త్రుటులు ఒక వేధ, మూడు వేధలుఒక లవం , మూడు లవములుఒక నిమేషం (ఇది మనం వాడుతున్న మినిట్ నిమిషం కాదు, ఇది సెకెనులో 16/75 వ భాగం), మూడు నిమేషములు ఒక క్షణం, ఐదు క్షణాలు ఒక కాష్ట, పది కాష్టలు ఒక లఘువు, 15 లఘువులు ఒక గడియ, ఏడున్నర గడియలు ఒక జాము, 8 జాములు ఒక రోజు, 15 రోజులు ఒక పక్షం, రెండు పక్షాలు ఒక నెల, రెండు నెలలు ఒక ఋతువు. మూడు ఋతువులు ఒక అయనం, రెండు అయనాలు (ఉత్తర, దక్షిణ) ఒక మానవ సంవత్సరం, కృతయుగం 17,28,000 సంవత్సరాలు; త్రేతాయుగం 12,96,000 సంవత్సరాలు.ద్వాపరం 8,64,000 సంవత్సరాలు. కలియుగం **4,32,000** సంవత్సరాలు. నాలుగు యుగాలమొత్తం కాలం **43,20,000** సంవత్సరాల, సృష్టి కాలం **1000** లీ **4** యుగాలు.

నిరంతరం మారుతూ వుండేది కాలం. అజేయమైన కాలం ప్రవాహం లాంటిది. అందుకే “కాలోయం బ్రహ్మ” అన్నారు. ఎన్ని సూక్ష్మ లెక్కలున్నా కాలప్రవాహాన్ని దర్శించలేము. ఈ క్షణాల పరంపరని ప్రత్యక్షంగా వీక్షించనూలేము, అనుభవించాల్సిందే. అందుకే రెండవదాన్ని మానసికమైన కాలం అని అనుకున్నాం. ఇది మన మనస్సుకే అనుభవైకవేద్యమైన కాలం. భౌతిక కాలం అనేది క్షణాల దొంతర. అది వింటికి

సందించిన బాణం వలె ఒకే దిశలో ముందుకే పోతుంది. మానసిక కాలం అలా కాదు. అది జ్ఞాపకాల రూపంలో వెనక్కి, ఊహల రూపంలో ముందుకు ఎటు పడితే అటు కదులుతుంది.

నిత్య పూజలలో సంకల్పం చేస్తూ వుంటారు. సంకల్పములో ఆది నుండి, అంటే అధ్య బ్రహ్మాణం లగాయితు, వర్తమానం వరకు గడచిన కాల మానాని ప్రస్తావిస్తారు. అనునిత్యం పూజారంభంలో గోత్ర నామలతో సంకల్పం చేస్తారు.

అద్య బ్రాహ్మణ, ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే, వైవస్వత మన్వంతర, అష్టావింశత్ మహాయుగే, కలి యుగే, ప్రధమ పాదే... అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్ర మానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే, శ్రీ సర్వధారి నామ సంవత్సరే, ఉత్తరాయణే / దక్షిణాయణే, వసంత/గ్రీష్మ/వర్ష/శరధ్/హేమంత/శిశిర ఋతౌ, చైత్ర/.. మాసే, శుక్ల/కృష్ణ పక్షే, .. తిథౌ, వాసరహ వాసరస్తు, భాను/ఇందు/భౌమ/సౌమ్య/గురు/భృగు/స్థిర వాసరే, శుభ నక్షత్రే, శుభ యోగే, శుభ కరణ, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభ తిథౌ,... సృష్టికి ది ఐన బ్రహ్మ మొదలిడుకుని, ద్వితీయ పరార్థ, శ్వేత వరాహ కల్పంలో, వైవస్వత మన్వంతరంలో, అష్టావింశన్ (28) మహాయుగంలో, కలి యుగ ప్రధమ పాదంలో.. ఇలా మానవులను పరాత్పరుడితో కాలంతో అనుభందం చేసారు వేద పరంపరలో.

సూర్యుడు పరమాణువును ఆక్రమించిన కాలం పరమాణువు. సృష్టిలో అతి సూక్ష్మ పదార్థం పరమాణువు. పరమాణువు నుంచి ప్రళయం దాకా వేద ఋషులు కాలానికి కట్టిన లెక్కలు ఇలా వున్నాయి. సూర్యుడు పరమాణువును క్రమించిన కాలం పరమాణువు. సృష్టిలో అతి సూక్ష్మపదార్థం పరమాణువు.

ఒక అణువు లో రెండు పరమాణువులు .ఒక త్రసరేణువు అంటే మూడు అణువులు. వంద త్రుటులు ఒక వేధ,మూడు వేధలుఒక లవం, మూడు లవములుఒక నిమేషం (ఇది మనం వాడుతున్న మినిట్ నిమిషం కాదు, ఇది సెకెనులో 16/75 వ భాగం), మూడు నిమేషములు ఒక క్షణం, ఐదు క్షణాలు ఒక కాష్ట,

పది కాష్టలు ఒక లఘువు, 15 లఘువులు ఒక గడియ , ఏడున్నర గడియలు ఒక జాము, 8 జాములు ఒక రోజు, 15 రోజులు ఒక పక్షం, రెండు పక్షాలు ఒక నెల, రెండు నెలలు ఒక ఋతువు.మూడుఋతువులు ఒక అయనం, రెండు అయనాలు (ఉత్తర , దక్షిణ) ఒక మానవ సంవత్సరం ,

ప్రతి జీవి రూప భావాలకు కాలమే. అణువులో దాగిన అనంత భావ స్వభావాలే భూత వర్తమాన భవిష్య కాల ప్రభావాలు. భూత భవిష్య విజ్ఞాన భావ స్వభావాలు. ఆలోచన భావాలే భావ స్వభావాలు. భావన విజ్ఞానమే ఆధ్యాత్మక ఔషధము. విజ్ఞాన ఆలోచనలే భావ స్వభావాలు. జీవన విజ్ఞాన వేద భావ జ్ఞానము. మేధస్సులోని మహా విజ్ఞాన ఆలోచనలు, మర్మ విజ్ఞాన రహస్యము. అజ్ఞానాన్ని విజ్ఞానంగా మార్చుకోవాలి. విజ్ఞానాన్ని మహా తత్వ ధ్యానంగా మార్చుకోవాలి. ధ్యానంతో కర్మ జీవితాన్ని కారణ జన్మగా మార్చుకోవాలి. ఒక్కొక్క అవయవంలో ఒక్కొక్క గుణ పదార్థము ఉంటుందని గ్రహించాలి. అవయవాలలో ఉండే పదార్థములు జీవించుటకు కావలసిన ఇంధనములే. సరైన ఇంధనము లేని అవయవము సరిగా పనిచేయక రోగాన్ని కలిగిస్తుంది. అనారోగ్యంగా జీవించుటలో గుణ పదార్థములు చెడిపోయాయని గ్రహించాలి..
విశ్వ జీవ రహస్యం ఇదే!

శ్యామల ఇలాఅన్నది, “ఓ దివ్య యోగిని క్రియా! జ్ఞానదతా! ఈ విశ్వ జీవ రహస్యం వివరించిన నీకు నా నమస్కారాములు! చిన్నప్పటి నుంచి రుద్రం అంటే నాకు చాల ఇష్టం. నీతో శ్రీ రుద్రం పారాయణం చేయాలనీ ఆశగా ఉంది. శ్రద్ధతో శివునకు అభిషేకం చెయ్యలని ఉంది ఈభాగ్యాన్ని ప్రసాదించు.” అని వేడుకొంది.

యోగిని క్రియా పాద ఇలాఅన్నది. “ఓ శ్యామలా! ఆలయం మధ్యలో లింగం వున్నట్లు, సకల విద్యలకు “శివం'. శ్రీ రుద్రం శాస్త్ర మయ విజ్ఞానము! మన జ్ఞాననేత్రంతో సర్వం గ్రహించవచ్చు శ్రీ రుద్రం లో నమకం చమకం లున్నాయి. ఈ మంత్రా లకు స్వరము ఉంటుంది. స్వర యుక్తముగా చదువటం శక్తి దాయకం. స రి గ మ ప ద ని అనే సప్తస్వరములు-నాద బ్రహ్మ లీలా వైచిత్రియము. ఋగ్వేద సూక్తములు, వాటియందలి స్వర విశేషములతో ఏర్పడిన సామవేదము, యజుర్వేదము, అధర్వణ వేదములు, ఆ వేదములనుండి ఒక్కొక్క పాదముగా ఏర్పడిన గాయత్రీ మహామంత్ర హృదయము- సప్తస్వర సుందరులకు కేంద్రము. వీటిలో 'స ప' అనేవి, ప్రకృతి స్వరములు. 'రి గ మ ద ని' వికృతి స్వరములు. ప్రకృతి వికృతుల లీలా విలాసము 'సంగీతము'. సంగీత సహిత సద్భక్తియే నాదోపాసన..

రాగ సృష్టి సంగీత ప్రపంచానికి సామవేదము అందించిన గొప్ప కానుక. రాగాలకు సంబంధించిన మూల భావాలు సామవేదంలో ఉన్నయి. ఆరోహణ, అవరోహణలను బట్టి రాగాలను రెండుగా విభజించారు. వీటిలోని సప్తస్వరాలు క్రమ పద్ధతిలో వరుస మారకుండా ఉంటాయి. ఆరోహణలో ఏఏ అంతర గాంధారాది క్రమం ఉంటే, అవరోహణలో కూడా అదే క్రమం ఉంటుంది. రాగాలు అనంతాలు.హారము రంగు రంగుల పుష్పములచే అందముగా కట్టబడి ఉంటాయి. చూస్తానికి కన్నులకు సొంపుగా ఉంటాయి.అదే రీతిన రాగమాలిక కూడా రాగముల యొక్క హారము. ఒక్కొక్క పల్లవి, అనుపల్లవి మొదలగునవి ఒక్కొక్క రాగములో రచించబడి రచన యొక్క నడకను గానీ భావమును గాని చెడపక, సౌందర్యమును పెంపొందించునట్లు రచింపబడిన రచన రాగమాలిక అంటే. నాగు రాగముల కంటె తక్కువ రాగములతో రాగమాలిక ఉండుట అరుదు.

తాళం అనేది పాటకు సక్రమమైన చక్రం లాంటిది. సంగీతమును కొలుచు కొలతబద్ధ. ఇది పాటకు వాయిద్య రూపంలో అందే సహకారం. అఖండమైన కాలాన్ని, ఖండాలుగా చేసి హెచ్చు తగ్గులు లేకుండా నికరంగా జోడించి, శ్రోతలను తన్మయుల్ని చేయించ గలిగేది

తాళము. సంగీత ప్రపంచమున కంతయు సప్తస్వరములు లెట్లు పునాదియో అట్లే తాళ లోకమునకు సప్త తాళములు పునాది. అవి ధృవతాళము,మఠ్య తాళము, రూపక తాళము, ఝంపె తాళము, త్రిపుట తాళము, (ట తాళము , ఏక తాళము. ఈ తాళముల గూర్చి క్రింది శ్లోకములో చూడవచ్చు.

"ధృవమత్యారూపకశ్చ ఝంపాత్రిపుట యేవచ అటతాళే కతాళేచ సప్త తాళ ప్రకీర్తిత:"

ఈ సప్త తాళములు వారము యొక్క సప్త దినములలో పుట్టినట్లును సప్త నక్షత్రములలో సప్త రంగులు కలయు.

లఘువుపై ఏడు తాళములలో ముఖ్యమైన అంగము. దృతము ఏక తాలములో లేదు. అనుదృతము తాళములో తప్ప మరియే తాళములోనూ లేదు. లఘువు మాత్రము ప్రతి తాలములోను ఉండి తీరవలసిన అంగ=ము. మిగిలిన మూడు అంగములు అనగా గురువు, ప్లుతము, కాక పాదములు **108** తాలములలో కాననగును. **108** తాళములు కొన్ని నాట్యములకు ఉపయోగింపబడుచున్నవి. అఇతే ఈ శ్లోకాలు, స్తోత్రా లు, నామాలు నామ రూపం లో ను చదువవచ్చు, ఋగ్వేద దేవుడైన రుద్రుని శ్రీ రుద్రం తో ముందుగా పారాయణం చేద్దాము."

ఇరువురు ఇలా శ్రీ రుద్ర స్తోత్రము తో శివుని ప్రార్థించసాగారు.

నమస్తే రుద్ర మన్యవ ఉతో త ఇషవే నమ:। బాహుభ్యాముత తే నమ: ॥
యా తే రుద్ర శివా తనూరఘోరాపాపకాశినీ ।
తయా నస్తన్వా శంతమయా గిరిశన్తాభి చాకశీహి ॥
యామిషుం గిరిశన్త హస్తే బిభర్ష్యస్తవే ।
శివాం గిరిత్ర తాం కురు మా హింసీ: పురుషం జగత్ ॥
శివేన వచసా త్వా గిరిశాచ్ఛా వదామసి ।
యథా న: సర్వమిజ్జగదయక్ష్మం సుమనా అసత్ ॥
అధ్యవోచదధివక్తా ప్రథమో దైవ్యో భిషక్ ।
అహీంశ్చ సర్వాన్జమ్భయన్త్సర్వాశ్చ యాతుధాన్యో ధరాచీ: పరా సువ ॥
అసౌ యస్తామ్రో అరుణ ఉత బభ్రు: సుమఙ్గల:।
యే చైనం రుద్రా అభితో దిక్షు శ్రితా: సహస్రశో వైషాం హేడ ఈమహే ॥
అసౌ యో వసర్పతి నీలగ్రీవో విలోహిత: ।
ఉతైనం గోపా అదృశ్రన్నదృశ్రన్నుదహార్య: స దృష్టో మృడయాతి న: ॥
నమో స్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయ మీఢుషే ।
అథో యే అస్య సత్వానో హం తేభ్యో కరం నమ: ॥
ప్రము ధన్వనస్త్వముభయోరార్త్ని్యోర్జ్యామ్ ।
యాశ్చ తే హస్త ఇషవ: పరా తా భగవో వప ॥
విజ్యం ధను: కపర్దినో విశల్యో వాణవాం ఉత ।
అనేశన్నస్య యా ఇషవ (భురస్య నిషఙ్గది: ॥
యా తే హేతిర్మీఢుష్టమ హస్తే బభూవ తే ధను: ।
తయాస్మాన్విశ్వతస్త్వమయక్ష్మయా పరి భుజ ॥
పరి తే ధన్వనో హేతిరస్మాన్వృణక్తు విశ్వత: ।
అథో య ఇషుధిస్తవారే అస్మన్ని ధేహి తమ్ ॥
అవతత్య ధనుష్ట్వం సహస్రాక్ష శతేషుధే ।
నిశీర్య శల్యానాం ముఖా శివో న: సుమనా భవ ॥
నమస్త ఆయుధాయానాతతాయ ధృష్ణవే ।
ఉభాభ్యాముత తే నమో బాహుభ్యాం తవ ధన్వనే ॥
మా నో మహాన్తముత మా నో అర్భకం మా న ఉక్షన్తముత మా న ఉక్షితమ్ ।
మా నో వధీ: పితరం మోత మాతరం మా న: ప్రియాస్తన్వో రుద్ర రీరిష: ॥
మా న ఆయుషి మా నో గోషు మా నో అశ్వేషు రీరిష: ।
మా నో వీరాన్రుద్ర భామినో వధీర్హవిష్మన్త: సదమిత్త్వా హవామహే ॥
నమో హిరణ్యబాహవే సేనాన్యే దిశాం చ పతయే నమో నమో వృక్షేభ్యో

హరికేశేభ్య: పశూనాం పతయే నమో నమ: శష్పిఞ్జరాయ త్విషీమతే పథీనాం పతయే నమో
నమ్హరికేశాయోపవీతినే పుష్టానాం పతయే నమ: ॥
నమో బభ్లుశాయ వ్యాధినే న్నానాం పతయే నమో నమో భవస్య
హేత్యై జగతాం పతయే నమో నమో రుద్రాయాతతాయినే క్షేత్రాణాం పతయే నమో నమ:
సూతాయాహన్త్యైవనానాం పతయే నమ: ॥
నమో రోహితాయ స్థపతయే వృక్షాణాం పతయే నమో నమో భువన్తయే
వారివస్కృతాయౌషధీనాం పతయే నమో నమో మన్త్రిణే వాణిజాయ కక్షాణాం పతయే
నమో నమ ఉచ్చైర్ఘోషాయాక్రన్దయతే పత్తీనాం పతయే నమ: ॥
నమ: కృత్స్నాయతయా ధావతే సత్వనాం పతయే నమో నమ: సహమానాయ
నివ్యాధిన (వ్యాధినీనాం పతయే నమో నమో నిషఙ్గిణే కకుభాయ స్తేనానాం
పతయే నమో నమ్నిచేరవే పరిచరాయారణ్యానాం పతయే నమ: ॥
నమో వఞ్చతే పరివఞ్చతే స్తాయూనాం పతయే నమో నమో నిషఙ్గిణ
ఇషుధిమతే తస్కరాణాం పతయే నమో నమ: సృకాయిభ్యో జిఘాంసద్భ్యో
ముష్ణతాం పతయే
నమో నమో సిమద్భ్యో నక్తం చరద్భ్యో వికృన్తానాం పతయే నమ: ॥
నమ ఉష్ణీషిణే గిరిచరాయ కులుఞ్చానాం పతయే నమో నమ
ఇషుమద్భ్యో ధన్వాయిభ్యశ్చ వో నమో నమ (తన్వానేభ్య: ప్రతిదధానేభ్యశ్చ వో
నమో నమ (యచ్ఛద్భ్యో స్యద్భ్యశ్చ వో నమ: ॥
నమో విసృజద్భ్యో విధ్యద్భ్యశ్చ వో నమో నమ: స్వపద్భ్యో
జాగ్రద్భ్యశ్చ వో నమో నమ: శయానేభ్య ఆసీనేభ్యశ్చ వో నమో నమస్తిష్ఠద్భ్యో
ధావద్భ్యశ్చ వో నమ: ॥
నమ: సభాభ్య: సభాపతిభ్యశ్చ వో నమో నమో శ్వేభ్యో శ్వపతిభ్యశ్చ
వో నమో నమ ఆవ్యాధినీభ్యో వివిధ్యన్తీభ్యశ్చ వో నమో నమ
ఉగణాభ్యస్తృంహతీభ్యశ్చ వో నమ: ॥
నమో గణేభ్యో
గణపతిభ్యశ్చ వో నమో నమో వ్రాతేభ్యో
వ్రాతపతిభ్యశ్చ వో నమో నమ్గృత్సేభ్యో గృత్సపతిభ్యశ్చ వో నమో నమో
విరూపేభ్యో విశ్వరూపేభ్యశ్చ వో నమ: ॥
నమ: సేనాభ్య: సేనానిభ్యశ్చ వో నమో నమో రథిభ్యో అరతేభ్యశ్చ
వో నమో నమ: క్షత్తృభ్య: సంగ్రహీతృభ్యశ్చ వో నమో నమో మహద్భ్యో
అర్భకేభ్యశ్చ వో నమ: ॥
నమస్తక్షభ్యో రథకారేభ్యశ్చ వో నమో నమ: కులాలేభ్య:
కుర్మారేభ్యశ్చ వో నమో నమో నిషాదేభ్య: పుఞ్జిష్టేభ్యశ్చ వో నమో నమ:
శ్వనిభ్యో మృగయుభ్యశ్చ వో నమ: ॥
నమ: శ్వభ్య: శ్వపతిభ్యశ్చ వో నమో నమో భవాయ చ రుద్రాయ చ
నమ: శర్వాయ చ పశుపతయే చ నమో నీలగ్రీవాయ చ శితికణ్ఠాయ చ ॥
నమ: కపర్దినే చ వ్యుప్తకేశాయ చ నమ: సహస్రాక్షాయ చ శతధన్వనే
చ నమో గిరిశయాయ చ శిపివిష్టాయ చ నమో మీఢుష్టమాయ చేషుమతే చ ॥
నమో హ్రస్వాయ చ వామనాయ చ నమో బృహతే చ వర్షీయసే చ నమో
వృద్ధాయ చ సవృధే చ నమో గ్ర్యాయ చ ప్రథమాయ చ ॥
నమ (శవే చాజిరాయ చ నమ: శీఘ్ర్యాయ చ శీభ్యాయ చ నమ ఊర్మ్యాయ
చావస్వన్యాయ చ నమో నాదేయాయ చ ద్వీప్యాయ చ ॥
నమో జ్యేష్ఠాయ చ కనిష్ఠాయ చ నమ: పూర్వజాయ చాపరజాయ చ నమో
మధ్యమాయ చాపగల్భాయ చ నమో జఘన్యాయ చ బుధ్న్యాయ చ ॥

నమః సోమ్యాయ చ ప్రతిసర్యాయ చ నమో యామ్యాయ చ క్షేమ్యాయ చ నమః
శ్లోక్యాయ చావసాన్యాయ చ నమ ఉర్వర్యాయ చ ఖల్యాయ చ ॥
నమో వన్యాయ చ కక్ష్యాయ చ నమః శ్రవాయ చ ప్రతిశ్రవాయ చ నమ
ఆశుషేణాయ చాశురథాయ చ నమః శూరాయ చావభేదినే చ ॥
నమో బిల్మినే చ కవచినే చ నమో వర్మిణే చ వరూథినే చ నమః
శ్రుతాయ చ శ్రుతసేనాయ చ నమో దున్దుభ్యాయ చాహనన్యాయ చ ॥
నమో ధృష్ణవే చ ప్రమృశాయ చ నమో నిషఙ్గిణే చేషుధిమతే చ
నమస్తీక్ష్ణేషవే చాయుధినే చ నమః స్వాయుధాయ చ సుధన్వనే చ ॥
నమః స్రుత్యాయ చ పథ్యాయ చ నమః కాట్యాయ చ నీప్యాయ చ నమః
కుల్యాయ చ సరస్యాయ చ నమో నాదేయాయ చ వైశన్తాయ చ ॥
నమః కూప్యాయ చావట్యాయ చ నమో వీధ్ర్యాయ చాతప్యాయ చ నమో
మేఘ్యాయ చ చ విద్యుత్యాయ నమో వర్ష్యాయ చావర్ష్యాయ చ ॥
నమో వాత్యాయ చ రేష్మ్యాయ చ నమో వాస్తవ్యాయ చ వాస్తుపాయ చ
నమః సోమాయ చ రుద్రాయ చ నమస్తామ్రాయ చారుణాయ చ ॥
నమః శంగవే చ పశుపతయే చ నమ ఉగ్రాయ చ భీమాయ చ నమో అగ్రేవధాయ
చ దూరేవధాయ చ నమో హన్త్రే చ హనీయసే చ నమో వృక్షేభ్యో హరికేశేభ్యో
నమస్తారాయ ॥
నమః శమ్భవాయ చ మయోభవాయ చ నమః శంకరాయ చ మయస్కరాయ చ నమః
శివాయ చ శివతరాయ చ ॥
నమః పార్యాయ చావార్యాయ చ నమః ప్రతరణాయ చోత్తరణాయ చ
నమస్తీర్థ్యాయ చ కూల్యాయ చ నమః శష్ప్యాయ చ ఫేన్యాయ చ ॥
నమః సికత్యాయ చ ప్రవాహ్యాయ చ నమః కింశిలాయ చ క్షయణాయ చ నమః
కపర్దినే చ పులస్తయే చ నమ ఇరిణ్యాయ చ ప్రపథ్యాయ చ ॥
నమో వ్రజ్యాయ చ గోష్ఠ్యాయ చ నమస్తల్ప్యాయ చ గేహ్యాయ చ నమో
హృదయ్యాయ చ నివేష్ప్యాయ చ నమః కాట్యాయ చ గహ్వరేష్ఠాయ చ ॥
నమః శుష్క్యాయ చ హరిత్యాయ చ నమః పాంసవ్యాయ చ రజస్యాయ చ నమో
లోప్యాయ చోలప్యాయ చ నమ ఊర్వ్యాయ చ సూర్మ్యాయ చ ॥
నమః పర్ణాయ చ పర్ణశదాయ చ నమ ఉద్గురమాణాయ చాభిఘ్నతే చ నమ
ఆఖిదతే చ ప్రఖిదతే చ నమ ఇషుకృద్భ్యో ధనుష్కృద్భ్యశ్చ వో నమో నమో వః
కిరికేభ్యో దేవానాం హృదయేభ్యో నమో విచిన్వత్కేభ్యో నమో విక్షిణత్కేభ్యో
నమ నిర్హతేభ్యః ॥
ద్రాపే అన్ధసస్పతే దరిద్ర నీలలోహిత ।
ఆసాం ప్రజానామేషాం పశూనాం మా భేర్మా రోఙ్మో చ నః కిం చనామమత్ ॥
ఇమా రుద్రాయ తవసే కపర్దినే క్షయద్వీరాయ ప్ర భరామహే మతీః ।
యథా శమసద్విపదే చతుష్పదే విశ్వం పుష్టం గ్రామే
అస్మిన్ననాతురమ్ ॥
యా తే రుద్ర శివా తనూః శివా విశ్వాహా భేషజీ ।
శివా రుతస్య భేషజీ తయా నో మృడ జీవసే ॥
పరి నో రుద్రస్య హేతిర్వృణక్తు పరి త్వేషస్య
దుర్మతిరఘాయోః ।
అవ స్థిరా మఘవద్భ్యస్తనుష్వ మీఢ్వస్తోకాయ తనయాయ మృడ ॥
మీఢుష్టమ శివతమ శివో నః సుమనా భవ ।
పరమే వృక్ష ఆయుధం నిధాయ కృత్తిం వసాన ఆ చర పినాకం బిభ్రదా గహి ॥

వికిరిద్ర విలోహిత నమస్తే అస్తు భగవ: ।
యాస్తే సహస్రం హేతయో న్యమస్మన్ని వపన్తు తా: ॥
సహస్రాణి సహస్రశో బాహ్వోస్తవ హేతయ: ।
తాసామీశానో భగవ: పరాచీనా ముఖా కృధి ॥
అసంఖ్యాతా సహస్రాణి యే రుద్రా అధి భూమ్యామ్ ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
అస్మిన్మహత్యర్ణవే న్తరిక్షే భవా అధి ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
నీలగ్రీవా: శితికణ్ఠా దివం రుద్రా ఉపాశ్రితా: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
నీలగ్రీవా: శితికణ్ఠా: శర్వా అధ: క్షమాచరా: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే వృక్షేషు శష్పిఞ్జరా నీలగ్రీవా విలోహితా: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే భూతానామధిపతయో విశిఖాస: కపర్దిన: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే పథాం పథిరక్షస ఐలబృదా ౹యుర్యుధ: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే తీర్థాని ప్రచరన్తి సృకావన్తో నిషఙ్గిణ: ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే న్నేషు వివిధ్యన్తి పాత్రేషు పిబతో జనాన్ ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
యే ఏతావన్తశ్చ భూయాంసశ్చ దిశో రుద్రా వితస్థిరే ।
తేషాం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి ॥
నమో స్తు రుద్రేభ్యో యే దివి యేషాం వర్షమిషవః ।
తేభ్యో దశ ప్రాచీర్దశ దక్షిణా దశ
ప్రతీచీర్దశోదీచీర్దశోర్ధ్వా: ।
తేభ్యో నమో అస్తు తే నో వన్తు తే నో మృడయన్తు తే యం ద్విష్మో
యశ్చ నో ద్వేష్టి తమేషాం జమ్భే దధ్మ: ॥
నమో స్తు రుద్రేభ్యో యే న్తరిక్షే యేషాం వాత ఇషవ: ।
తేభ్యో దశ ప్రాచీర్దశ దక్షిణా దశ
ప్రతీచీర్దశోదీచీర్దశోర్ధ్వా: ।
తేభ్యో నమో అస్తు తే నో వన్తు తే నో మృడయన్తు తే యం ద్విష్మో
యశ్చ నో ద్వేష్టి తమేషాం జమ్భే దధ్మ: ॥
నమో స్తు రుద్రేభ్యో యే పృథివ్యాం యేషామన్నమిషవ: ।
తేభ్యో దశ ప్రాచీర్దశ దక్షిణా దశ
ప్రతీచీర్దశోదీచీర్దశోర్ధ్వా: ।
తేభ్యో నమో అస్తు తే నో వన్తు తే నో మృడయన్తు తే యం ద్విష్మో
యశ్చ నో ద్వేష్టి తమేషాం జమ్భే దధ్మ: ॥

శ్యామల అత్యంత శ్రద్ధ భక్తితో శ్రీరుద్రం పఠించిన తర్వాత క్రియాపాదతో కలిసి శ్రీరుద్ర నమకం ఏకదశ అనువాకములు వచించసాగింది. ఆమె భక్తి శ్రద్ధలకు క్రియాపాద చాలా సంతోషించి శ్రీ రుద్ర నమకం పఠించసాగింది.

## శ్రీరుద్రం నమకం

ప్రథమానువాకం

1. నమస్తే రుద్ర మన్యవ ఉతోత ఇషవే నమ:
నమస్తే అస్తు ధన్వనే బాహుభ్యా ము తతేనమ:
2. యా త ఇషు శ్శివతమా శివం బభూవ తేధను:
శివా శరవ్యా యా తవ తయానో రుద్ర మృడయ.
3. యా తే రుద్ర శివా తనూ ర ఘోరా పాపకాశినీ,
తయాన స్తనువా శ స్తమయా గిరిశన్తాభిచాకశీ:
4. యా మిషుం గిరిశన్త హస్తే బిభర్ష్యస్తవే,
శివాంగిరిత్ర తాం కురుమా హిగంసీ: పురుషం జగత్.
5. శివేన వచసా త్వా గిరిశాచ్ఛావదామసి
యథా నస్సర్వమిజ్జగద యక్ష్మగం సుమనా అసత్.
6. అ ధ్య వోచ ద ధివక్తా ప్రథమోదైవ్యోభిషక్
అహీగంశ్చ సర్వాఇజ్జ మ్భయన్స్పరాశ్చ యాతుధాన్య:
7. అసౌ య స్తామ్రో అరుణ ఉత బభ్రు స్సుమఙ్గల:
యే చే మాగం రుద్రా అభి తోదిక్షు
శ్రితా స్సహస్ర శో వైషాగం హేడ ఈమహే.
8. అసౌ యో వసర్పతి నీలగ్రీవో విలోహిత:
ఉతైనంగోపా అదృశ న్నదృశ న్నుదహార్య:
ఉతైనంవిశ్వా భూతాని సదృష్టోమృడయాతిన:
9. నమో అస్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయ మీడుషే
అథో యే అస్యసత్వానో హంతేభ్యో కరం నమ:
10. ప్రముఇచ ధన్వన స్త్వ ము భయోరార్త్ని యోర్జ్యామ్,
యాశ్చ తే హస్త ఇషవ: పరా తా భగవోవప.
11. అవతత్య ధను స్త్వగం సహస్రాక్ష శతేషుధే,
నిశీర్య శల్యానాం ముఖా శివోనస్సుమనా భవ.
12. విజ్యం ధను: కపర్దినో విశల్యో బాణవాగం ఉత,
అనేశన్న స్యే షవ ఆభు ర స్యనిషఙ్గథి:
13. యాతే హేతి ర్మీఢుష్టమ హస్తేబభూవ తే ధను:
తయా స్మాన్విశ్వత స్త్వమ యక్ష్మయా పరిబ్భుజ
14. నమ స్తే అస్త్వాయుధాయా నాతతాయ ధృష్ణవే,
ఉభాభ్యాముత తే నమో బాహుభ్యాం తవధన్వనే.
15. పరి తే ధన్వనో హేతిరస్మా వృణక్తు విశ్వత:
అథోయ ఇషుధి స్తవా రే అస్మన్ని ధేహి తమ్.

ఓ శ్యామల ఈ నమక ప్రథమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "భగవంతుడైన రుద్రునికి నా నమస్కారములు. ఓ రుద్ర! నీ శరములకు, ధనుస్సుకు, బాహువులకు నమస్కారము. ఎంతో శుభకరమైన నీ అమ్ముల పొది, అస్త్ర శస్త్రముల్తో మాకు ఆనందాన్ని కలిగించు. వెండి కొండ పైనుండి మమ్మల్ని ఆనంద పరిచే ఓ రుద్రా! ఎంతో శాంతి కలిగిన, శుభకరమైన, పాపరహితమైన, మోక్షకరమైన, ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే నీ వీక్షణములను మా వైపు ప్రసరించు. మాకు ఆత్మ జ్ఞానాన్ని కలిగించు. ధవళగిరిపై కూర్చుని మాకు ఆనందము, ఉపశమనము కలిగించే, పాపులను నాశనం చేయటానికి పొందిన అస్త్రాలను శాంతింప చేయుము. నిన్ను కాన్చుటకు మేము నిన్ను స్తుతించి, నుతించు చున్నాము. ప్రసన్నుడవై మమ్ము, మా బంధువులను, గోవులను కాపాడి మాకు రోగములనుండి విముక్తి కలిగించుము. మేము ప్రేమతో ఉండునట్లుగా చేయుము. అన్నిటా ప్రథముడై, దేవతలలో దైవత్వమై, భక్తుల రోగాలను బాపే వైద్యుడై, భక్తుల సత్కార్యములను పొగడే వాడి, వారి పాపములను పోగొట్టేవాడైన ఓ రుద్ర! అసురులను, క్రూర మృగములను నాశనము చేసి మమ్ము కాపాడుము. ఎరుపు, బంగారపు వర్ణములో ఉండి, తానే సూర్యుడై ఉన్నాడు ఆ రుద్రుడు. అటువంటి సహస్ర దిక్కులలో ఉన్న సహస్ర రుద్రులకు మా నమస్కారములు. వారంతా

శాంతిన్చెదరు గాక.  గరళము కంఠం నందు కలిగి పశుకాపరులకు, స్త్రీలకు కూడా ఎర్రని కాంతితో రాగి రంగులో సూర్యుని వలె కనిపించే ఆ రుద్రుడు మా అందరికి ఆనందమునిచ్చు గాక. నీలకంఠుడు, వేయి కన్నులు కలవాడు, అనంతమైన వరాలు ఇచ్చేవాడు అయిన ఆ రుద్రునికి, ఆయన భక్తులకు నా నమస్కారములు. ఓ దేవా! ధనుస్సు యొక్క తాడు ముడి తీసి, దానిని దించి, అస్త్రములను అమ్ములపొదిలో ఉంచి దానిని పక్కకు పెట్టుము. బాణముల పదునైన మొనలను త్రుంచి, ధనుస్సును దించి, శాంత రూపంతో మమ్మల్ని ప్రసన్నించు. అస్త్రములు, ఆయుధములు అన్ని శాంతించి, వాటి స్థానాల్లో ఉండు గాక. భక్తుల కోర్కెలను తీర్చే ఓ రుద్రా! మమ్మల్ని ఎల్లప్పుడూ కాపాడు. నీ ఆయుధాలకు, ధనుస్సుకు నా వందనములు. నీ అస్త్ర శస్త్రాలు మా శత్రువులను నాశనము చేయు గాక (శత్రువులంటే పాపములు). అవి మా నుండి దూరముగా వెళ్ళు గాక అని అర్థము". అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక ద్వితీయానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

ద్వితీయానువాకం

1. నమో హిరణ్యబాహవే సేనాన్యే దిశాంచ పతయే నమ:

2. నమో వృక్షేభ్యో హరికేశేభ్య: పశూనాంపతయే నమ:

3. నమ స్సస్పింజరాయ ద్విషీమతే పథీనాం పతయే నమ:

4. నమో బభ్లుశాయ వివ్యాధినే న్నానాం పతయే నమ:

5. నమో హరికేశా యో పవీతినే పుష్టానాం పతయే నమ:

6. నమో భవస్యహేత్తై జగతాం పతయే నమ:

7. నమో రుద్రా యా తతావినే క్షేత్రాణాంపతయే నమ:

8. నమ స్సూతా యా హన్యాయ వనానాంపతయే నమ:

9. నమో రోహితాయ స్థపతయే వృక్షాణాం పతయే నమ:

10. నమో మన్త్రిణే వాణిజాయ కక్షాణాం పతయే నమ:

11. నమో భువన్తయే వారివస్కృతా యౌ షధీనాం పతయే నమ:

12. నమ ఉచ్చైర్ఘోషాయా కృన్దయతేవ త్తీనాం పతయే నమ:

13. నమః కృత్స్న వీతాయ ధాతవేసత్వనాం పతయే నమ:

ఓ శ్యామల ఈ నమక ద్వితీయానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "జగత్పతి, దేవాది దేవుడు, త్రినేత్రుడు, త్రిపురాంతకుడు, ప్రళయాగ్ని రూపుడు, నీలకంఠుడు, యముని జయించిన వాడు, అన్నిటికి నాథుడు, శాంతమూర్తి, సమస్త శుభకరుడు అయిన రుద్రునికి నా నమస్కారములు. స్వర్ణ భుజములు కలిగి, సేనాపతి, దిక్కులకు అధిపతి, వృక్షముల వలె ప్రకాశించు వాడు, ఆకులను జుట్టుగా కలవాడు, అన్ని జీవరాసులకు పతి, లేత చిగురుల వలె పచ్చగా, ఎర్రగా ఉన్నవాడు, మిక్కిలి ప్రకాశించేవాడు, మనలను సమస్త మార్గములలో నడిపే వాడు, నందిని అధిరోహించే వాడు, శత్రువుల పాలిటి రోగము వంటి వాడు, సమస్త ఆహారములకు అధిపతి, నల్లని జుట్టు కలవాడు, ఉపవీతమును ధరించిన వాడు, శక్తిమంతులకు అధిపతి, భవసాగరాన్ని దాటించేవాడు, ధనుస్సును ధరించిన వాడు, క్షేత్రములకు అధిపతి, జీవితమనే రథాన్ని నడిపించే వాడు, అజేయుడు, అరణ్యమునకు అధిపతి, ఎరుపు వర్ణము కలిగిన వాడు, అన్నిటికి అధిపతి, వృక్షములకు అధిపతి, మంత్రి, వ్యాపారి, చెట్టు చేమకు అధిపతి, చుట్టూ సైన్యము ఉండే వాడు, భక్తులను కాపాడే వాడు, మంచి వారికి అధిపతి అయిన రుద్రునికి నా నమస్కారము. అని దీని అర్థము". అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక తృతీయానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

తృతీయానువాకం

1. నమ స్సహమానాయ నివ్యాధిన ఆ వ్యాధినీనాం పతయేనమ:

2. నమ: కకుభాయ నిషఙ్గిణే స్తేనానాం పతయేనమ:

3. నమో నిషఙ్గిణ ఇషుధిమతే తస్కరాణాం పతయేనమ:

4. నమో వఞ్చతే పరివఞ్చతే స్తాయూనాం పతయేనమ:

5. నమో నిచేరవే పరిచరా యా రణ్యానాం పతయేనమ:

6. నమ సృకావిభ్యో జిఘాగం సద్భ్యో ముష్ణతాం నమ:

7. నమో సిమద్భ్యో నక్త ఇచరద్భ్య: ప్రకృన్తానాం పతయే నమ:

8. నమ ఉష్ణీషిణే గిరచరాయ కులుఇచానాం పతయే నమ:

9. నమ ఇషుమద్భ్యో ధన్వావిభ్యశ్చ వోనమ:

10. నమ ఆతన్వానేభ్య: ప్రతిదధానేభ్య శ్చ వోనమ:

11. నమ ఆయచ్ఛద్భ్యో విసృజద్భ్య శ్చ వోనమ:

12. నమో స్వద్భ్యో విద్యద్భ్య శ్చ వోనమ:

13. నమ ఆసీనేభ్య శ్శయానేభ్య శ్చ వోనమ:

14. నమ స్వపద్భ్యో జాగ్రద్భ్య శ్చ వోనమ:

15. నమ స్తిష్ఠద్భ్యో ధావద్భ్య శ్చ వోనమ:

16. నమ స్సభాభ్య స్సభాపతిభ్య శ్చ వోనమ:

17. నమో అశ్వేభ్యో శ్వపతిభ్యశ్చ వోనమ:

ఓ శ్యామల ఈ నమక తృతీయానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము,"శత్రువులను సంహరించేవాడు, అటువంటి వారికి అధిపతి, ఉన్నతమైన వాడు, ఖడ్గమును, అమ్ముల పొది, ధనుస్సును ధరించేవాడు, తస్కరులకు అధిపతి, మోసము చేసే వాడు, మోసగాళ్ళకు అధిపతి, అడవులను దోచుకునే వారికి అధిపతి, నిశాచరుడు, హంతకులకు అధిపతి, తలపాగా ధరించే వాడు, అడవులలో నివసించేవాడు, ధనుస్సును, బాణములను ధరించి సంధించే వాడు, చేదించేవాడు, స్థిరాసనంలో ఆసీనుడై ఉన్నవాడు, పడుకొని ఉన్నవాడు, నిద్ర, చేతనావస్థలో ఉండేవాడు, స్థిరముగా ఉన్నవాడు, పరుగెత్తే వాడు, సభలో ఉన్నవాడు, సభాధ్యక్షుడిగా ఉన్నవాడు, సదాత్మల పట్ల ఆదరం చూపేవాడు, దురాత్మల పట్ల ఆగ్రహం చూపేవాడు, తానే ఆశ్వమైన వాడు, ఆశ్వపతి అయిన వాడు అయిన రుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చతుర్ధానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

చతుర్ధానువాకం

1. నమ: ఆవ్యాధినీభ్యో వివిద్యన్తీభ్య శ్చ వోనమ:

2. నమ ఉగణాభ్య స్తృగం హతీభ్య శ్చ వోనమ:

3. నమో గృత్సేభ్యో గృత్సపతిభ్య శ్చ వోనమ:

4. నమో వ్రాతేభ్యో వ్రాతపతిభ్య శ్చ వోనమ:

5. నమో గణేభ్యో గణపతిభ్య శ్చ వోనమ:

6. నమో విరూపేభ్యో విశ్వరూపేభ్య శ్చ వోనమ:

7. నమో మహద్భ్య: క్షుల్ల కేభ్య శ్చ వోనమ:

8. నమో రథిభ్యో రథేభ్య శ్చ వోనమ:

9. నమో రథేభ్యో రథపతిభ్య శ్చ వోనమ:

10. నమ స్సేనాభ్య స్సేనానిభ్య శ్చ వోనమ:

11. నమః క్షత్తృభ్య స్సంగ్రహీతృభ్యశ్చ వోనమ:

12. నమ స్తక్షభ్యో రథకారేభ్య శ్చ వోనమ:

13. నమ: కులాలేభ్యః కర్మారేభ్య శ్చ వోనమ:

14. నమ: పుఇజిష్టేభ్యో నిషాదేభ్య శ్చ వోనమ:

15. నమ ఇషుకృద్భ్యో ధన్వకృద్భ్యశ్చ వోనమ:

16. నమో మృగయుభ్య శ్శ్వనిభ్య శ్చ వోనమ:

17. నమ శ్శ్వభ్య శ్శ్వపతిభ్య శ్చ వోనమ:

ఓ శ్యామల ఈ నమక చతుర్ధానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "దుష్ట శక్తుల పాలిటి శత్రువు, వాటిని ఎదుర్కొనే వాడు, ఉపకారము చేసే ఆత్మయే తానై, ఆ యాత్మలకు సహకరించే వాడు, అనుబంధములు కలిగిన వాడు, అట్టి వారికి అధిపతి అయిన వాడు, రకరకములైన జీవరాసుల సమూహము అయిన వాడు, అట్టి సమూహములకు అధిపతి అయిన వాడు, గణములో సభ్యుడు, గణములకు అధిపతి అయిన వాడు, సామాన్యమునగాను, భయానకముగాను కనిపించే వాడు, ఉత్తమమైన ఆత్మగా, బలహీనంగా కనిపించేవాడు, రథమును అధిరోహించే వాడు, రథము లేని వాడు, తనే రథమైన వాడు, రథపతి అయిన వాడు, తానే సైనికుడు, సేనాధిపతి అయిన వాడు, తానే రథమును నడిపేవాడు, రథమును ఆపగలిగిన శక్తి గలవాడు, కుమ్మరి వాడు, స్వర్ణకారుడు, వేటగాడు, మత్స్యకారుడు, ధనువు, బాణములు తయారు చేసే వాడు, శునకముల కాపరి, తానే శునకరుపమై, వాటిని కాపాడే వాడు అయిన రుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక పంచమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

పంచమానువాకం

1. నమో భవాయ చ రుద్రాయ చ.

2. నమశ్శర్వాయ చ పశుపతయే చ.

3. నమో నీలగ్రీవాయ చ శితికణ్ఠాయ చ.

4. నమః కపర్ది నే చ వ్యుప్తకేశాయ చ.

5. నమ స్రుహ్రస్వాయ చ శతధన్వనే చ.

6. నమో గిరిశాయ చ శిపివిష్టాయ చ.

7. నమో మీఢుష్టమాయ చే షుమతేచ.

8. నమో హ్రస్వాయ చ వామనాయ చ.

9. నమో బృహతే చ వర్షీయసే చ.

10. నమో వృద్ధాయ చ సంవృధ్వనే చ.

11. నమో అగ్రియాయ చ ప్రథమాయ చ.

12. నమ ఆశవే చా జిరాయచ.

13. నమ శ్శీఘ్రియాయ చ శీభ్యాయ చ.

14. నమ ఊర్మ్యాయ చా వస్వన్యాయ చ.

15. నమస్స్రో తస్యాయ చ ద్వీప్యాయ చ.

ఓ శ్యామల ఈ నమక పంచమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "సృష్టి కారకుడు, దుఃఖమును పోగొట్టేవాడు, పాపములను తొలగించే వాడు, జగత్తుకు అధిపతి, నీలకంఠుడు, భస్మమును దేహమంతా కలిగిన వాడు, కపాలములు ధరించి, కేశములు ముడి వేసుకొన్న వాడు, వేయి కన్నులు, వందల అస్త్రములు కలవాడు, గిరీశుడు, కాంతితో సమానమైన వాడు, సువృష్టి కురిపించే వాడు, చిన్నగాను, పొట్టిగాను ఉండేవాడు, పెద్దగా ఉండేవాడు, సర్వ సులక్షణ సంపన్నుడు, వృద్ధునిగా కనిపించే వాడు, అనంతమైన యశస్సు కలవాడు, సృష్టి కన్నా ముందే ఉన్నవాడు, దేవతలలో ప్రథముడు, అంతటా ఉన్నవాడు, వేగముగా కదిలేవాడు, వేగమైన ప్రవాహములో ఉన్నవాడు, అట్టి ప్రవాహంలో ఈదగలవాడు, అలలలో, నిశ్చలమైన నీటిలో, సెల ఏళ్ళలో, ద్వీపములలో ఉన్నరుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక షష్ఠమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

షష్ఠమానువాకం

1. నమో జ్యేష్ఠాయ చ కనిష్ఠాయ చ.

2. నమ: పూర్వజాయ చా పరజాయ చ.

3. నమో మధ్యమాయ చా పగల్భాయ చ.

4. నమో జఘన్యాయ చ బుధ్నియాయ చ.

5. నమ స్సోభ్యాయ చ ప్రతిసర్యాయ చ.

6. నమో యామ్యాయ చ క్షేమ్యాయ చ.

7. నమ ఉర్వర్యాయ చ ఖల్యాయ చ.

8. నమ శ్లోక్యాయ చా వసాన్యాయ చ.

9. నమో వన్యాయ చ కక్ష్యాయ చ.

10. నమ శ్శ్రవాయ చ ప్రతిశ్రవాయ చ.

11. నమ ఆశుషేణాయ చా శురథాయ చ.

12. నమశ్శూరాయ చా వభిన్దతేచ.

13. నమో వర్మిణే చ వరూధినే చ.

14. నమో బిల్మినే చ కవచినే చ.

15. నమ శ్శృతాయ చ శ్రుతసేనాయ చ.

ఓ శ్యామల ఈ నమక షష్ఠమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "అందరికన్నా పెద్ద వాడు, మరియు చిన్న వాడు, అన్నిటికన్నా ముందు జన్మించిన వాడు, తర్వాత జన్మించిన వాడు, మధ్య వయస్కుడు, అతి పిన్నవాడు, మూలమునుంచి మరియు మధ్య నుంచి జన్మించిన వాడు, భూ మరియు ఇతర లోకముల నుండి జన్మించిన వాడు, నరకమున శిక్ష వేసి స్వర్గమున సుఖమును ఇచ్చేవాడు, పొలములలోను, వనములలోను ఉండే వాడు, వేదములలో, వాటి శాంతి మంత్రములలో పొగడబడిన వాడు, అడవులలోని వృక్షములలోను, చిన్న పొదలలో ఉండేవాడు, శబ్దము మరియు ప్రతిధ్వనిలోను ఉండేవాడు, వేగముగా నడిచే సైన్యము, ఆయుధాలలో ఉండేవాడు, వీరులు మరియు రాజుల రూపములో ఉండేవాడు, అస్త్ర శాస్త్రములు కలిగి రథమును అధిరోహించిన వాడు, శిరస్త్రాణము మరియు కవచము ధరించిన వాడు, గొప్ప యశస్సు మరియు సేన కలిగిన వాడు అయిన రుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక సప్తమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

సప్తమానువాకం

1. నమో దున్దుభ్యాయ చా హనన్యాయ చ.

2. నమో ధృష్ణవేచ ప్రమృశాయ చ.

3. నమో దూతాయ చ ప్రహితాయ చ.

4. నమో నిషఙ్గిణే చే షుధిమతే చ.

5. నమ స్తీక్ష్ణేషవే చా యుధినేచ.

6. నమ స్స్వాయుధాయ చ సుధన్వనే చ.

7. నమస్స్రుత్యాయ చ పథ్యాయ చ.

8. నమః కాట్యాయ చ నీప్యాయ చ.

9. నమ స్సూద్యాయ చ సరస్యాయ చ.

10. నమో నాద్యాయ చ వైశన్తాయ చ.

11. నమః కూప్యాయ చా వట్యాయ చ.

12. నమో వర్ష్యాయ చా వర్ష్యాయ చ.

13. నమో మేఘ్యాయ చ విద్యుత్యాయ చ.

14. నమ ఈధ్రియాయ చా తప్యాయ చ.

15. నమో వాత్యాయ చ రేష్మియాయ చ.

16. నమో వాస్తవ్యాయ చ వాస్తుపాయ చ.

ఓ శ్యామల ఈ నమక సప్తమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "పెద్ద నగారా నుంచి వెలువడే శబ్దము నందు ఉన్న వాడు, ఆ నగారా మోగించే ఓడు నందు ఉండే వాడు, సమరభూమి నుంచి పారిపోని వాడు, వేగు తెచ్చిన సమాచారాన్ని పరిశీలించేవాడు, దూత మరియు సేవకుని రూపములో ఉండేవాడు, ఖడ్గము, అమ్ముల పొది కలిగిన వాడు, పదునైన బాణములు మరియు ఇతర అస్త్రములు కలిగిన వాడు, ఉత్తమమైన ధనుస్సు మరియు ఇతర శస్త్రములు కలిగిన వాడు, విశాలమైన మరియు ఇరుకైన మార్గములందు వెళ్లే వాడు, కాలువలలోను, సెలయేటి లోను ఉండేవాడు, నీటి మడుగులోను, సరస్సులోను ఉండేవాడు, నదులలోను, ఏటి లోను ఉండేవాడు, బావిలోను, జలపాతములలోను ఉండేవాడు, వర్షములోను, ఎడారిలోను ఉన్నవాడు, మేఘము మరియు మెరుపులో ఉన్నవాడు, నిర్మలమైన శరదృతు ఆకాశములోను, వర్షములోను, సూర్యుని లోను ఉన్నవాడు, భీకర వర్షపు గాలిలోనూ, వేడి వడగాల్పు లోను ఉన్నవాడు, గృహ నిర్మాణములో ఉండే ప్రతి వస్తువులోను, వాస్తు పురుషుడి రూపంలో గృహాన్ని కాపాడే వాడు అయిన ఆ రుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక అష్టమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

అష్టమానువాకం

1. నమ స్సోమాయ చ రుద్రాయ చ.

2. నమస్తామ్రాయ చా రుణాయ చ.

3. నమ శ్శఙ్గాయచ పశుపతయే చ.

4. నమ ఉగ్రాయ చ భీమాయ చ.

5. నమో అగ్రేవధాయచ దూరేవధాయ చ.

6. నమో హన్త్రే చ హనీయసే చ.

7. నమో వృక్షేభ్యో హరికేశేభ్యః

8. నమ స్తారాయ.

9. నమ శ్శమ్భవే చ మయోభవే చ.

10. నమ శ్శఙ్కరాయ చ మయస్కరాయ చ.

11. నమ శ్శివాయ చ శివతరాయ చ.

12. నమ స్తీర్థ్యాయ చ కుల్యాయ చ.

13. నమః పార్యాయ చా వార్యాయ చ.

14. నమః ప్రతరణాయ చో త్తరణాయచ.

15. నమ ఆతార్యాయ చా లాద్యాయ చ.

16. నమశ్శష్ప్యాయ చ ఫేన్యాయ చ.

17. నమ స్సికత్యాయ చ ప్రవాహ్యాయ చ.

ఓ శ్యామల ఈ నమక అష్టమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "ఉమాపతి, దుఃఖములను పోగొట్టే వాడు, సూర్యోదయ, అస్తమయ సమయము నాటి సూర్యుని వర్ణము కలిగిన వాడు, సంతోషాన్ని కలిగించే వాడు, రక్షకుడు, ఉగ్రముగాను, భయానకముగాను ఉన్నవాడు, నాయకుడు, శత్రు సంహారము చేసే వాడు, దూరము నుండి మాట్లాడే వాడు, ప్రళయ కారకుడు (పూర్తి విధ్వంసం), కర్మ యనే సువ్రుక్షమైన వాడు, ఓంకార ప్రకాశకుడు, భోగ కారకుడు, మోక్ష కారకుడు, అనేక లోకముల భోగమునిచ్చే వాడు, శుభమైన వాటిలో ఉన్నవాడు, శుభకరుడు, పవిత్రమైన జలము లో ఉన్నవాడు, ప్రవాహముల వద్ద అర్చించ బడే వాడు, సిద్ధి పొందిన వారిచే నుతించ బడిన వాడు, కామ్యప్రదుడు, భవ సాగరాన్ని, పాపాలను దాటించి, మోక్షాన్ని కలిగించే వాడు, ఆత్మలను ఈ ప్రపంచములోకి పంపించే వాడు, కర్మ ఫలములను అనుభవింప చేసే వాడు, రెల్లుగడ్డి లోను, నీటి ప్రవాహపు నురగలోను, నదులయందు ఇసుకలోను, నీటి ప్రవాహంలో ఉండేవాడు అయిన రుద్రునికి నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక నవమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

నవమానువాకం

**1.** నమ ఇరిణ్యాయ చ ప్రపథ్యాయ చ.

**2.** నమః కిగంశిలాయ చ క్షయణాయ చ.

**3.** నమః కపర్దినే చ పుల స్తయే చ.

**4.** నమో గోష్ఠ్యాయ చ గృహ్యాయ చ.

**5.** నమ స్తల్ప్యాయ చ గేహ్యాయ చ.

**6.** నమః కాట్యాయ చ గహ్వా రే ష్ఠాయ చ.

**7.** నమో హ్రదయ్యాయ చ నివేష్ప్యాయ చ.

**8.** నమః పాగం సవ్యాయ చ రజస్యాయ చ.

**9.** నమ శ్శుష్క్యాయ చ హరిత్యాయ చ.

**10.** నమో లోప్యాయ చో లప్యాయ చ.

**11.** నమో ఊర్వ్యాయ చ సూర్మ్యాయ చ.

**12.** నమః పర్ణ్యాయ చ పర్ణశద్యాయ చ.

**13.** నమో పతురమాణాయ చా భిఘ్న తేచ.

**14.** నమ ఆఖ్ఖిదతే చ ప్రఖ్ఖిదతే చ.

**15.** నమో వః కిరికేభ్యో దేవానాగం హృదయేభ్యః

**16.** నమో విక్షీణకేభ్యః

**17.** నమో విచిన్వత్కేభ్యః

**18.** నమ ఆనిర్హ తేభ్యః

**19.** నమ ఆమివత్కేభ్యః

ఓ శ్యామల ఈ నమక నవమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నివసించేవాడు, మార్గములో నడిచేవాడు, ఎడారుల్లో, ఉన్నతమైన ప్రదేశాల్లో నివసించేవాడు, జటా ఝూటములు కలిగి, భక్తులను కాపాడుటలో ముందుండే వాడు, గృహములలోను, పాకలలో, గుహలలోను నివసించేవాడు, తల్పముపై ఉండేవాడు, అలంకరిచబడిన మందిరములలో, ముళ్ళ పొదలలో నివసించేవాడు, లోతైన నీటి మడుగుల్లో, హిమ బిందువుల్లో ఉన్నవాడు, ధూళిలో, బురద మట్టిలో, ఎండిపోయిన చెక్కలో, పచ్చి కొమ్మలో, నేలలో, పచ్చికలో, మైదానములో, నీటి తరంగాలలో, పచ్చని ఆకులలో, ఎండుటాకులలో ఉండేవాడు, అస్త్రములు ధరించి శత్రు సంహారం చేసే వాడు, ఎక్కువ బాధ పెట్టని వాడు, పెట్టే వాడు, భక్తులకు సకల సంపదలు ఇచ్చేవాడు, దేవతల ఆత్మలలో ఉన్నవాడు, నాశనములేని వాడు, దేవతల హృదయంలో ఉన్నవాడు, కోర్కెలు తీర్చే వాడు, పాపములను తొలగించే వాడు, సర్వాంతర్యామి అయిన రుద్రునకు నా నమస్కారములు" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక దశమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

దశమానువాకం

**1.** ద్రాపే అన్ధస స్ప తే దరిద్ర న్నీలలోహిత

ఏషాంపురుషాణా మేషాం పశూనాం

మాభేర్మా రో మో ఏషాంకించ నా మమత్

**2.** యా తే రుద్ర శివా తనూ శ్శివా విశ్వాహ భేషజీ

శివా రుద్రస్య భేషజీ తయా నో మృడ జీవసే

**3.** ఇమా గం రుద్రాయ తవసే కపర్దినే

క్షయద్వీరాయ ప్రభరామహే మతిమ్
యధా నశ్శ మ స ద్విపదే చతుష్పదే
విశ్వ పుష్టం గ్రామే అస్మి న్న నాతురమ్.
**4.** మృడానో రుద్రోతనో మయ స్కృధి క్షయద్వీరాయ
నమసా విధేమ తే యచ్ఛంచయోశ్చమను రా
యజేపితా త దశ్యామ తవ రుద్ర ప్రణీతౌ.
**5.** మా నో మహాన్త ముత మానో అర్భకం
మాన ఉక్షన్త ము తమాన ఉక్షితం
మా నో వధీ: పితరం మో త మాతరం
ప్రియామాన స్తనువో రుద్రరీరిష:.
**6.** మా న స్తోకే తనయే మా న ఆయుషి
మా నో గోషు మా నో అశ్వేషు రీరిష:
వీరాన్మా నో రుద్రభామితో వధీ
ర్హవిష్మ న్తో నమసా విధేమతే.
**7.** ఆరాత్తే గోఘ్న ఉత పూరుషఘ్నే
క్షయద్వీరాయ సుమ్నమస్మేతే అస్తు
రక్షాచ నో అధి చ దేవ బ్రూ
హ్యా థాచ న శ్శర్మయచ్ఛ ద్విబర్హా:
**8.** స్తుహి శ్రుతం గ=ర్తసదం యువానం
మృగ న్న భీమ ము పహత్ను ముగ్రమ్
మృడా జరిత్రే రుద్ర స్తవానో
అన్యం తే అస్మ న్ని వపస్తు సేనా:
**9.** పరిణో రుద్ర స్య హేతి ర్వృణక్తు
పరిత్వేషస్య దుర్మతి రఘాయో:
అవస్థిరా మఘవద్భ్య స్తనుష్వ మీఢ్వ
స్తోకాయ తనయాయ మృడయ.
**10.** మీఢుష్టమ శివతమ శివో నస్సుమనాభవ
పరమే వృక్ష ఆయుధం నిధాయ కృత్తింవసాన
ఆ చరపినాకం బిభ్రదాగహి.
**11.** వికిరి దవిలోహిత నమస్తే ఆస్తు
భగవ: యా స్తేసహస్రగం
హేత యో న్య మ స్మ న్నివపన్తుతా:
**12.** సహస్రాణి సహస్రధా బాహువో స్తవహేతయ:
తాసా మీశా నో భగవ: పరాచీనా ముఖాకృధి

ఓ శ్యామల ఈ నమక దశమానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "పాపులను నరకంలో శిక్షించే, భక్తులకు ఆహారాన్ని ఇచ్చే, జ్యోతి స్వరూపుడవు, నీలకంఠుడవు, ఎరుపు వర్ణము కలవాడవు అయిన ఓ దేవా! భక్తులకు భయము, మృత్యువునీయకు, రోగముల నుండి కాపాడు. ఓ రుద్రా! జగత్పాలక! జనన మరణాల నుండి ముక్తిని కలిగించే, నీలో ఉన్న, పార్వతి దేవితో కూడిన రూపమును మాకు అనుగ్రహించుము. మేము ఎలా జీవించాలో అలా జీవించే వరం ప్రసాదించు. ఓ రుద్రా! జగత్పాలక! జటా ఝూటములు కలిగిన, ధ్యానములో ఉన్న తపస్వీ, వ్యాకులమైన మా మనస్సులను నీ మీదకు మరల్చు. నీ ధ్యానముతో మాకు, గోవులకు సకల పాపములు తొలగి, శుభములు కలిగి, ఆరోగ్యవంతులమగుదుము, మరల మాకు రోగములు రావు. ఓ రుద్రా! జగత్పాలక! మాకు ఆనందము కలిగించు, మోక్షము కలిగే అవకాశాలు పెంచి, పాపములు చేసే అవకాశాలు తగ్గించు.  మాకు ఆనందము, మోక్షము కలిగించుటకు నీకు మరోసారి మా ప్రణామములు. ఓ రుద్రా! జగత్పాలక! వృద్ధులకు, స్త్రీలకు, పిల్లలకు, గర్భము నందున్న శిశువులకు, తల్లీ, తండ్రులకు ఎప్పుడు హాని కలగకుండా చూడు. మాకు ప్రియమైన ఈ శరీరమునకు హాని కలుగకుండా చూడు. ఓ రుద్రా! జగత్పాలక! మా సంతానమునకు శోకము కలుగ కుండా కాపాడు. ఆవులను, అశ్వములను కాపాడు. కోపాగ్నికి మా సేవకులను గురి చేయకు. నీకు పవిత్రమైన వస్తువులు, నమస్కారములు సమర్పిస్తాము. ఓ రుద్రా! జగత్పాలక! నీ భయానక తత్వము మాకు,

మా సేవకులకు దూరముగా ఉండు గాక. నీ శుభ తత్వము మాతో ఉండు గాక. నీ కరుణ ఎల్లప్పుడూ మాతో ఉండు గాక. మాకు సకల లోకాల సుఖాలు అందించు. ఓ మనసా! నీ హృదయ కమలములో యున్న, నిత్య యౌవనుడైన, సింహమువలె శత్రువులను సంహరించే, అమితమైన యశస్సు కల్గిన ఆ రుద్రుని ధ్యానము చేయుము. ఓ రుద్రా! నీ సైనికులచే మా శత్రువులను సంహరించు. రుద్రుని ఆయుధములు మా నుండి దూరముగా ఉండు గాక. శత్రు సంహారము చేయగల ఆ రౌద్ర రూపము మానుండి దూరముగా ఉండు గాక. ఓ రుద్ర! నీ రౌద్ర రూపమును మిమ్ము ప్రార్థించే, హవనము సమర్పించే మా పట్ల శాంతింప చేయుము. మా పుత్ర పౌత్రాదులను కాపాడుము. భక్తుల కోర్కెలను తీర్చతంలో అగ్రుడవైన ఓ రుద్రా! శుభ వీక్షణములు కలిగిన ఓ రుద్ర! నీ అస్త్రములు వృక్షముపై ఉంచి, పులి చర్మము ధరించి, పినాకము అలంకారముగా ఉంచుకొని మా వద్దకు శుభకరుడవై రమ్ము. మాకు సంపదలు ఇచ్చే, ఎరుపు వర్ణములో ఉన్న ఓ రుద్రా! నీకు మా నమస్కారములు. నీ ఆయుధములు మా శత్రువులను నాశనం చేయు గాక. వేల రకాల, వేల ఆయుధాలు కలిగిన ఓ రుద్రా! నీ అస్త్రాలు మమ్మలను దాడి చేయకుండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా నమక ఏకాదశానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

ఏకాదశానువాకం

1. సహస్రాణి సహస్రశో యే రుద్రా అధిభూమ్యామ్
తేషాగం సహస్రయోజనే వ ధన్వాని తన్మసి.
2. అస్మి న్మహ త్య ర్ణ వే న్తరిక్షే భవా అధి.
3. నీలగ్రీవా శ్శితికణ్ఠాశ్శ ర్వా అధః క్షమాచరా:
4. నీలగ్రీవా శ్శితికణ్ఠా దివగంరుద్రా ఉపశ్రితా:
5. యే వృక్షేషు సస్పి ఇజరా నీలగ్రీవా విలోహితా:
6. యే భూతానా మధిపతయో విశిఖాస: కపర్దిన:
7. యే అన్నేషు వివిధ్యన్తి పాత్రేషు పిబతో జనాన్
8. యే పథాం పథిరక్షయ ఐలబృదా య వ్యుధ:
9. యే తీర్థాని ప్రచరన్తి సృకావన్తో నిషజ్గిణ:
10. య ఏతావన్తశ్చ భూయాగంస శ్చ దిశో రుద్రా
వితస్థిరే తేషాగం సహస్రయోజనే వధన్వాని తన్మసి.
11. నమో రుద్రేభ్యో యేపృథివ్యాం యే న్తరిక్షే యే దివి
యేషా మన్నంవాతో వర్ష మిష వస్తే భ్యో
దశ ప్రాచీ ర్దశ దక్షిణా దశ ప్రతీచీ ర్ద శో
దీచీ ర్ద శో ర్ధ్వా స్తేభ్యో నమ స్తే నోమృడయన్తు తే
యంద్విష్మో య శ్చ నో ద్వేష్టితం వో జమ్భేదధామి.

ఓ శ్యామల ఈ నమక ఏకాదశానువాక తాత్పర్యము శ్రద్ధగా వినుము, "ఓ రుద్రా! వేల కొలది, వేల రకాల ఆయుధాలు కలిగి ఉన్న వేల మంది నీ సైనికులను మాకు వేల మైళ్ళ దూరమున ఉంచు. ఈ విశ్వములో ఉన్న అనంతమైన రుద్రుని సైనికులు - కంఠములు నీలము, తెల్లగను గలిగిన వారు, పాతాళంలో, స్వర్గంలో ఉండే వారు, కంఠములు నీలము, ఎరుపుగాను ఉండి వృక్షములపై ఉన్నవారు, ముడి వేసుకున్నవారు, కేశములు లేని వారు, జనులను బాధించి వారు పాత్రలనుండి ఆహారము, నీరు తీసుకునే వారు, అన్ని మార్గములలో నున్న వారిని రక్షించే వారు, కాపాడే వారు, పదునైన ఆయుధములు కలిగిన వారు, పవిత్రమైన జలాలను కాపాడే వారు - వివిధ దిక్కులలో నున్న వీరందరినీ, వారి ఆయుధాలను మానుండి దూరముగా ఉంచుము. భూమి, ఆకాశము, ఇతర లోకములలో ఉండి మమ్మల్ని కాపాడే సైనికులకు మా వ్రేళ్ళతో, చేతులతో, దిక్కు దిక్కున నమస్కారములు. మాకు వారు ఆనందము కలిగింతురు గాక. వారికి మేము మా శత్రువులను ఆహారముగా సమర్పిస్తున్నాము. సుగంధం వెదజల్లేవాడు, ఆహారం ఇచ్చి పోషించేవాడు, త్రినేత్రుడు అయిన పరమశివుడిని ఆరాధిద్దాం. దోసపండు కాడ నుండి విడిపడేటట్లు మరణం పట్టు నుండి విడివడెదము గాక! ఆత్మ స్థితి నుండి విడివడక ఉందాం గాక!. సమస్త జగత్తు యందు ఉన్న ఆ శివునికి మా నమస్కారములు. ఉత్తమమైన అస్త్ర శాస్త్రములు కలిగి, వైద్యుడై మన రోగాలను నిర్మూలించే, రాక్షసులను సంహరించే రుద్రునికి మన మనస్సులను పవిత్రం చేస్తున్నందుకు నమస్కారములు. శివుని తాకి, పూజించే ఈ హస్తము మాకు దేవునితో సమానము. శివుని తాకినా ఈ హస్తము నా సర్వ రోగములకు దివ్యౌషధము. ఓ దేవా! ప్రాణులను చంపుటకు ఉపయోగించే సహస్రమైన నీ పాశములను మాకు దూరముగా యుంచమని మా ప్రార్థన. దానికోరకై మేము ఈ అగ్నిహోత్రము ద్వారా నీకు ప్రీతిని సమర్పిస్తున్నాము. రుద్రునకు నా నమస్కారములు. మృత్యుదేవత నా వాద్దకు రాకుండు గాక. ప్రాణము, ఇంద్రియముల కలిసే గ్రంథులలో నివసించే ఓ దేవా! నేను సమర్పిస్తున్న ఆహారమును స్వీకరించి నాయందు నివసించుము. మృత్యు దేవతను నా నుండి దూరముగా ఉండు గాక !! ఓం శాంతి: శాంతి: శాంతి:!!. అని క్రియాపాద వివరించింది.

శ్యామల క్రియపాదతో కలిసి ప్రార్థన చేసింది.

ఓం నమో భగవతే రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి
ప్రాణానాం గ్రంథిరసి రుద్రో మా విశాన్తకః
తేనాన్నేనాప్యాయస్వ
నమో రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి !!
ఓం శాంతిః శాంతిః శాంతిః!!

శ్యామల క్రియపాదతో కలిసి శ్రీరుద్రం, చమకం వచిస్తోంది.

శ్రీ రుద్రం - చమకం

ప్రథమానువాకం స్తోత్రము తో శివుని ప్రార్థించసాగారు

ఓం అగ్నా విష్ణూ సజోషసేమా వర్ధంతు వాంగిరః ।
ద్యుమ్నైర్ వాజేభిరాగతం ॥
వాజశ్చమే ప్రసవశ్చమే ప్రయతిశ్చమే ప్రసితిశ్చమే ధీతిశ్చమే
క్రతుశ్చమే స్వరశ్చమే శ్లోకశ్చమే శ్రావశ్చమే శ్రుతిశ్చమే
జ్యోతిశ్చమే సువశ్చమే ప్రాణశ్చమే? పానశ్చమే
వ్యానశ్చమే? సుశ్చమే చిత్తంచమ ఆధీతంచమే వాక్చమే
మనశ్చమే చక్షుశ్చమే శ్రో-త్రంచమే దక్షశ్చమే బలంచమ
ఓజశ్చమే సహశ్చమ ఆయుశ్చమే జరాచమ ఆత్మాచమే
తనూశ్చమే శర్మచమే వర్మచమే? అంగానిచమే
స్థానిచమే పరూగ్ం షిచమే శరీరాణిచమే ॥

ఓ శ్యామల ఈ చమక ప్రథమానువాక స్తోత్ర తాత్పర్యము శ్రద్ధగా వినుము, ఓ దేవా! అగ్ని విష్ణు రూపమైన వాడ! మీరు నా పట్ల సంతుష్టులై ఉండుటకు నేను నుతించే ఈ పదములు ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతుండు గాక. నాకు ఎల్లపుడు ఆహారము, ధనము సమృద్ధిగా నుండు గాక. అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక ద్వితీయానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

ద్వితీయానువాకం

జ్యైష్ఠ్యంచమ ఆధిపత్యంచమే మన్యుశ్చమే
భామశ్చమే? మశ్చమే? ంభశ్చమే జేమాచమే మహిమాచమే
వరిమాచమే ప్రథిమాచమే వర్ష్మాచమే ద్రాఘుయాచమే
వృద్ధంచమే వృద్ధిశ్చమే సత్యంచమే శ్రద్ధాచమే
జగచ్చమే ధనంచమే వశశ్చమే త్విషిశ్చమే క్రీడాచమే
మోదశ్చమే జాతంచమే జనిష్య మాణంచమే సూక్తంచమే
సుకృతంచమే విత్తంచమే వే-ద్యంచమే భూతంచమే
భవిష్యచ్చమే సుగంచమే సుపథంచమ ఋద్ధంచమ-ఋద్ధిశ్చమే
క్లుప్తంచమే క్లుప్తిశ్చమే మతిశ్చమే సుమతిశ్చమే ॥

ఓ శ్యామల ఈ చమక ద్వితీయానువాక స్తోత్ర తాత్పర్యము "నేను రుద్రుని అర్చించుట వలన - ఆహారము, దాన్ని ఇచ్చే మనసు, ఉత్సాహము, కాపాడుకునే శక్తి, ఆహారాన్ని సంపాదించే శక్తి, దోషములు లేకుండా మంత్రోచ్చారణ చేసే సామర్థ్యం, యశస్సు, ఉచ్చారణ, వివేకము, స్వర్గము, ఆత్మ శక్తి అపాన వ్యానాదులు, ఆత్మ, ఆలోచన, ఆలోచనచే గ్రహించ బడేవి, వాక్కు, మనస్సు, ఇంద్రియములు, జ్ఞానమును పొందుటకు కావలసిన ఇంద్రియ శక్తి ఆత్మ బలము, శత్రువులను సంహరించే శక్తి ఆయుష్షు, వృద్ధాప్యం, ఆరోగ్యకరమైన శరీరము, ఆనందము, శరీరాన్ని కాపాడటానికి ఆయుధాలు, బలమైన, స్థిరమైన అవయవములు, ఎముకలు, కీళ్ళు మొదలగు అవయవములు - నాతో, నాలో ఉండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక తృతీయానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

తృతీయానువాకం

శంచమే మయశ్చమే ప్రియంచమేను కామశ్చమే
కామశ్చమే సౌమనసశ్చమే భద్రంచమే శ్రేయశ్చమే
వస్యశ్చమే యశశ్చమే భగశ్చమే ద్రవిణంచమే
యంతాచమే ధర్తాచమే క్షేమశ్చమే ధృతిశ్చమే

విశ్వంచమే మహశ్చమే సంవిచ్చమే జ్ఞా-త్రంచమే
సూ-శ్చమే ప్రసూ-శ్చమే సీరంచమే లయశ్చమ
ఋతంచమే? మృతంచమే యక్ష్మంచమేనా మయచ్చమే
జీవాతుశ్చమే దీర్ఘా యుత్వంచమేన మిత్రంచమే భయంచమే
సుగంచమే శయనంచమే సూషాచమే సుదినంచమే ॥

ఓ శ్యామల -ఈ చమక తృతీయానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట వలన - కీర్తి, నాయకత్వము, క్రోధము, చలించని మనసు, చల్లని నీరు, గెలిచే మరియు గౌరవము పొందే సామర్థ్యము, స్థిరాస్తులు, పుత్ర పౌత్రాదులు, అప మృత్యువు లేని సంతానము, ధన ధాన్యములు, పెరిగే జ్ఞానము, సత్యము, వివరము పట్ల ధ్యాస, (కట్టుకునే సామర్థ్యము, శరీర సౌందర్యము, క్రీడలు ఇతర విషయముల వలన కలిగే ఆనందము, చేసేది, చేయబడేది, దేవతలా ఆశీర్వాదము, సత్కార్యములు, ఖజానా, నిలిచే సంపాదన, ఎక్కువ సంపాదించే సామర్థ్యము, ఎక్కడికైనా వెళ్ళగలిగే శక్తి, మంచి మార్గములు, మంచి యజ్ఞ ఫలము, పుణ్యము, సత్సంపాదన, పని చేయ గలిగిన మంచి సామర్థ్యము, ముందు చూపు, నిలకడ - నాకు కలిగి, నాతో ఉండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక చతుర్థానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

చతుర్థానువాకం

ఊర్చ్యమే సూనృతాచమే పయశ్చమే రసశ్చమే
ఘృతంచమే మధుచమే సగ్ధిశ్చమే సపీతిశ్చమే
కృషిశ్చమే వృష్టిశ్చమే జైత్రంచమ ఔద్భిద్యంచమే
రయిశ్చమే రాయశ్చమే పుష్టంచమే పుష్టిశ్చమే
విభుచమే ప్రభుచమే బహుచమే భూయశ్చమే
పూర్ణంచమే పూర్ణతరంచమే? క్షితిశ్చమే
కూయవాశ్చమే ?న్నంచమే ?క్షుచ్చమే వ్రీహయశ్చమే యవా"శ్చమే
మాషా"శ్చమే తిలా"శ్చమే ముద్గాశ్చమే
ఖల్వా"శ్చమే గోధూమా"శ్చమే మసురా"శ్చమే
ప్రియంగవశ్చమే? ణవశ్చమే శ్యామాకా"శ్చమే నీవారా"శ్చమే ॥

ఓ శ్యామల -ఈ చమక ప్రథమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట వలన - ఇహ లౌక, పారలౌకిక (నందాలు, కోరిక, దాని ఫలము, ప్రీతి కలిగించే బంధు జనము, రక్షణ, యశస్సు , కీర్తి, మంచి అలవాట్లు, అదృష్టము, సంపద, తండ్రి వలె నన్ను నడిపించే సద్గురువు, ఆస్తులను కాపాడుకునే శక్తి, స్థైర్యము, మంచితనము, గుర్తింపు, వేద శాస్త్రాల జ్ఞానము, అధ్యాపకత, పని చేసే, చేయించ గలిగే సామర్థ్యము, (జ్ఞాపించే అధికారము, పశు సంపద, అవరోధము లేని మార్గము, మంచి అగ్నిహోత్రము, ద్రవ్యములు, వాటి వలన కలిగే శుభములు, క్షయ వ్యాధి నుంచి రక్షణ, జ్వరములనుండి రక్షణ, ఔషధ సేవ లేని జీవితం, దీర్ఘాయుష్షు, అందరితో స్నేహంగా ఉండే వాతావరణము, నిర్భయము, సత్ప్రవర్తన, మంచి నిద్ర, మంచి ఉదయము, మంచి రోజులు - నాతో ఉండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక పంచమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

పంచమానువాకం

అశ్మాచమే మృత్తికాచమే గిరయశ్చమమే పర్వతాశ్చమే
సికతాశ్చమే వనస్-పతయశ్చమే హిరణ్యంచమే? యశ్చమే
సీసంచమే త్రపుశ్చమే శ్యామంచమే
లోహంచమే! గ్నిశ్చమ ఆపశ్చమే వీరుధశ్చమ
ఓషధయశ్చమే కృష్టపచ్యంచమే? కృష్టపచ్యంచమే
గ్రామ్యాశ్చమే పశవ ఆరణ్యాశ్చ యజ్ఞేన కల్పంతాం
విత్తంచమే విత్తిశ్చమే భూతంచమే భూతిశ్చమే
వసుచమే వసతిశ్చమే కర్మచమే శక్తిశ్చమే? ర్థశ్చమ
ఏమశ్చమ ఇతిశ్చమే గతిశ్చమే ॥

ఓ శ్యామల -ఈ చమక ప్రథమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట వలన - భుక్తి, మంచి వాక్కు, పాలు, మీగడ, నెయ్యి, తేనె, బంధువులతో భోజనము, పానము, వ్యవసాయము, వర్షములు, విజయ భూమి, వృక్షములు, మొక్కల సేద్యము, స్వర్ణము, రత్నములు, సంపదతో వచ్చే కీర్తి, ఆరోగ్యము, విలువైన పంట, మంచి పంట తెచ్చే ఇతర శుభములు, దినదినాభి వృద్ధి, పూర్ణత్వము, ఉత్కృష్టము కన్నా ఉన్నతమైనది, మరణము లేని స్థితి, బియ్యము, సజ్జలు, గోధుమలు, రాగులు, మినుములు, పెసలు మొదలగు ధాన్యములు,

నూనె గింజలు, పప్పు దినుసులు - అన్ని నా వద్ద సమృద్ధిగా ఉండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక షష్ఠమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

షష్ఠమానువాకం

అగ్నిశ్చమ ఇంద్రశ్చమే సోమశ్చమ ఇంద్రశ్చమే
సవితాచమ ఇంద్రశ్చమే సరస్వతీచమ ఇంద్రశ్చమే
పూషాచమ ఇంద్రశ్చమే బృహస్పతిశ్చమ ఇంద్రశ్చమే
మిత్రశ్చమ ఇంద్రశ్చమే వరుణశ్చమ ఇంద్రశ్చమే
త్వష్టాచమ ఇంద్రశ్చమే ధాతాచమ ఇంద్రశ్చమే
విష్ణుశ్చమ ఇంద్రశ్చమే! శ్వినౌచమ ఇంద్రశ్చమే
మరుతశ్చమ ఇంద్రశ్చమే విశ్వేచమే దేవా ఇంద్రశ్చమే
పృథివీచమ ఇంద్రశ్చమే! న్తరిక్షంచమ ఇంద్రశ్చమే
ద్యౌశ్చమ ఇంద్రశ్చమే దిశశ్చమ ఇంద్రశ్చమే
మూర్ధాచమ ఇంద్రశ్చమే ప్రజాపతిశ్చమ ఇంద్రశ్చమే ॥

ఓ శ్యామల ఈ చమక ప్రథమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట వలన - రాళ్ళు, మట్టి, కొండలు, పర్వతాలు, ఇసుక, భూమి యందు పెరిగే అన్ని వస్తువులు, అన్ని రకముల ఖనిజములు, లవణాలు, అగ్ని, నీరు, తీగ మొక్కలు, ఔషధపు మొక్కలు, పెంచేవి, పెంచని మొక్కలు, గ్రామాలలో, అరణ్యాలలో ఉండే సంపద, పశుసంపద, అగ్నిహోత్రములో వాడే ద్రవ్యములు, పిత్రార్జితములు, సంతానము మరియు ఇతరులకు చెందిన ఆస్తులు, స్థిర, చరాస్తులు, నా ధర్మమునకు చెందిన కర్మలు, కర్మలు చేయుటకు కావలసిన శక్తి, వాటి ఫలము, ఆనందము పొందే సాధనములు, వాటి ఫలితములు - నాతో ఉండు గాక" అని క్రియాపాద వివరించింది" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక సప్తమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

సప్తమానువాకం

అగ్ం శుశ్చమే రశ్మిశ్చమే ?దా"భ్యశ్చమే ?ధిపతిశ్చమ
ఉపాగ్ం శుశ్చమే? న్తర్యామశ్చమ ఐంద్ర వాయశ్చమే
మైత్రా వరుణశ్చమ ఆశ్వినశ్చమే ప్రతి ప్రస్థానశ్చమే
శుక్రశ్చమే మంథీచమ ఆగ్-రయణశ్చమే వైశ్వ దేవశ్చమే
ధ్రువశ్చమే వైశ్వా నరశ్చమ ఋతుగ్రహాశ్చమే ?తిగ్రాహ్యా"శ్చమ
ఐంద్రాగ్నశ్చమే వైశ్వ దేవశ్చమే మరుత్వతీయా"శ్చమే
మాహేంద్రశ్చమ ఆదిత్యశ్చమే సావిత్రశ్చమే సారస్వతశ్చమే
పౌష్ణశ్చమే పాత్నీ వతశ్చమే హారి యోజనశ్చమే ॥

ఓ శ్యామల ఈ చమక సప్తమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట వలన-అగ్ని మరియు ఇంద్రుడు, చంద్రుడు మరియు ఇంద్రుడు, సూర్యుడు మరియు ఇంద్రుడు, సరస్వతి మరియు ఇంద్రుడు, పూషా మరియు ఇంద్రుడు, బృహస్పతి మరియు ఇంద్రుడు, మిత్రుడు మరియు ఇంద్రుడు, వరుణుడు మరియు ఇంద్రుడు, త్వష్ట మరియు ఇంద్రుడు, ధాత మరియు ఇంద్రుడు, అశ్వినీ దేవతలు మరియు ఇంద్రుడు, మరుత్ దేవతలు మరియు ఇంద్రుడు, వసువులు మరియు ఇంద్రుడు, భూమి మరియు ఇంద్రుడు, అంతరిక్షము మరియు ఇంద్రుడు, స్వర్గము మరియు ఇంద్రుడు, నాలుగు దిక్కులు మరియు ఇంద్రుడు, మూర్ధము మరియు ఇంద్రుడు, ప్రజాపతి మరియు ఇంద్రుడు-నన్ను ఆశీర్వదించు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక అష్టమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

అష్టమానువాకం

ఇధ్మశ్చమే బర్హిశ్చమే వేదిశ్చమే దిష్ణియాశ్చమే
స్రుచశ్చమే చమసాశ్చమే గ్రావాణశ్చమే స్వరవశ్చమ
ఉపరవాశ్చమే ధిష వణేచమే ద్రోణ కలశశ్చమే
వాయవ్యానిచమే పూతభృచ్చమే ఆధవ నీయశ్చమ
ఆగ్నీ"ధ్రంచమే హవిర్ధానంచమే గృహాశ్చమే
సదశ్చమే పురోడాశా"శ్చమే
పచతాశ్చమే! వభృ థశ్చమే స్వగాకారశ్చమే ॥

ఓ శ్యామల ఈ చమక అష్టమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నిన్ను అర్చించుట కొరకు-సోమయాగమునకు కావలసిన

పాత్రలు, ఆజ్య పాత్రలు, ఘ్రుత పాత్రలు, ఇంద్రాది దేవతలకు సమర్పించ వలసిన సోమరస పాత్రలు, ఆశ్వినాది ఇతర దేవతలకు సోమరస పాత్రలు, వైశ్వదేవాది దేవతలకు సోమరస పాత్రలు మొదలగునవి నా చేత ఉన్నాయి"అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక నవమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

నవమానువాకం

అగ్నిశ్చమే ఘర్మశ్చమే? ర్కశ్చమే సూర్యశ్చమే
ప్రాణశ్చమే? శ్వమేధశ్చమే పృథివీచమే ?దితిశ్చమే
దితిశ్చమే ద్యౌశ్చమే శక్వరీ రంగులయో దిశశ్చమే
యజ్ఞేన కల్పన్తాం ఋక్చమే సామచమే స్తోమశ్చమే
యజుశ్చమే దీక్షాచమే తపశ్చమ ఋతుశ్చమే వ్రతంచే
హోరాత్రయో"ర్-వృష్ట్యా బృహద్ర థంత రేచమే
యజ్ఞేన కల్పేతాం ॥

ఓ శ్యామల ఈ చమక నవమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్ర! నేను నీ భక్తుడనయినందు వలన-మర్రి చెట్టు చిదుగులు, దర్భలు, యాగశాల, సహాయమునకు స్త్రీలు, సోమరస పాత్రలు, సోమ తీగ చిగుళ్ళు నూరుటకు రాళ్ళు, సమిధలు, చెక్కలు, అగ్ని సృష్టించుటకు భూమిలో రంధ్రములు, ద్రోణము, వాయవ్యసము, ఇతర పవిత్రమైన పాత్రలు,యాగ ద్రవ్యములు ఉంచుటకు, స్త్రీలు సీసులు అగుటకు, ఇతరులు వీక్షించుటకు ప్రదేశము, చెరువు (హోమములో హుతమునకు), బలి, అనంతరము స్నానమునకు ప్రదేశము, సమిధలతో పాటు హవానములో వేసే ఇతర ద్రవ్యములు నా చెంత ఉండు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక దశమానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

దశమానువాకం

గర్భా"శ్చమే వత్సాశ్చమే త్ర్యవిశ్చమే త్ర్యవీచమే
దిత్యవాట్చమే దిత్యౌహీచమే పంచావిశ్చమే పంచావీచమే
త్రివత్సశ్చమే త్రివత్సాచమే తుర్యవాట్చమే తుర్యౌ హీచమే
పష్ఠవాట్చమే పష్ఠౌహీచమ ఉక్షాచమే వశాచమ
ఋషభశ్చమే వేహచ్చమే నడ్వాంచమే ధేనుశ్చమ
ఆయుర్-యజ్ఞేన కల్పతాం
ప్రాణో యజ్ఞేన కల్పతా-మపానో యజ్ఞేన కల్పతాం
వ్యానో యజ్ఞేన కల్పతాం చక్షుర్-యజ్ఞేన కల్పతాగ్ం ?శ్రోత్రం
యజ్ఞేన కల్పతాం మనో యజ్ఞేన కల్పతాం
వాగ్-యజ్ఞేన కల్పతా-మాత్మా యజ్ఞేన కల్పతాం
యజ్ఞో యజ్ఞేన కల్పతాం ॥

ఓ శ్యామల ఈ చమక దశమానువాక స్తోత్ర తాత్పర్యము "ఓ రుద్రా! నేను నీ భక్తుడనయినందు వలన యాగామునకు కావాల్సిన అగ్ని, అగ్ని కార్యమునకు కావాల్సిన ఇతర పూర్వ కార్యక్రమములు, దిక్పాలకులకు, పంచాభూతములకు చేయవలసిన సమర్పణ (ఆశ్వాది బలులు), వేద పారాయణ , ప్రాయశ్చిత్తము, శాంతి హోమములు, పూర్ణాహుతి ముహూర్త నిర్ణయం, పూర్ణాహుతి కార్యక్రమము, ఇతర క్రియలు నా చేతుల మీదుగా జరుగు గాక" అని క్రియాపాద వివరించింది.

శ్యామల ఇప్పుడు శ్రద్ధగా చమక ఏకాదశానువాకం క్రియపాదతో కలిసి వచిస్తోంది.

ఏకాదశానువాకం

ఏకాచమే తిస్రశ్చమే పంచ చమే సప్తచమే
నవచమ ఏకా దశచమే త్రయో దశచమే
పంచ దశచమే సప్త దశచమే నవ దశచమ
ఏక విగ్ంం శతిశ్చమే త్రయో విగ్ంం శతిశ్చమే
పంచ విగ్ంం సతిశ్చమే సప్త విగ్ంం శతిశ్చమే
నవ విగ్ంం సతిశ్చమ ఏక-త్రిగ్ంం శచ్చమే
త్రయస్-త్రిగ్ంం శచ్చమే
చతస్-రశ్చమే ?ష్టాచమే ద్వాదశ చమే
షోడశ చమే విగ్ంం శతిశ్చమే

చతుర్-విగ్ం శతిశ్చమే ?ష్టావిగ్ం శతిశ్చమే
ద్వాత్రిగ్ం శచ్చమే షట్-త్రిగ్ం శచ్చమే
చత్వారిగ్ం శచ్చమే చతుశ్-చత్వారిగ్ం
శచ్చమే? ష్టాచత్-వారిగ్ం శచ్చమే
వాజశ్చ ప్రసవశ్చా పిజశ్చ క్రతుశ్చ సువశ్చ
మూర్ధాచ వ్యశ్నియశ్చాన్-త్యాయన-శ్చాంత్యశ్చ
భౌవనశ్చ భువన-శ్చాధిపతిశ్చ ॥
ఓం ఇడా దేవహూర్-మనుర్యజ్ఞనీర్-బృహస్పతి-రుక్థామదాని
శగ్ం సిషద్-విశ్వే-దేవా: సూ"క్తవాచ: పృథివి మాతర్మా
మాహిగ్ం సీర్-మధు-మనిష్యే మధు-జనిష్యే
మధు వక్ష్యామి మధు వదిష్యామి మధిమతీం దేవేభ్యో
వాచముద్యాసగ్ం శుశ్రూ షేణ్యా"మ్ మనుష్యే"భ్యస్తం
మా దేవా అవంతు శోభాయై పితరోను మదంతు ॥
ఓం సహనాభవతు సహనం భునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినా వధీతమస్తు మావిద్విషావహాయై"
ఓం శాంతి: శాంతి: శాంతి:

ఓ శ్యామల ఈ చమక ఏకాదశానువాక స్తోత్ర తాత్పర్యము "గర్భిణీలు అయిన గోవులు, గోవులు, దూడలు, ఒకటిన్నర, రెండు, రెండున్నర, మూడు, మూడున్నర, నాలుగు సంవత్సరములున్న గోవులు, ఎద్దులు, వీర్యమున్న ఎద్దులు, బాలింతలైన గోవులు, గొడ్ల అందుబాటులో ఉండుగాక. ఈ అగ్నిహోత్రములోని అగ్ని నాకు పూర్ణాయుష్షు, ఉచ్ఛ్వాశ నిశ్వాసలు, ఆరోగ్యకరమైన కళ్ళు, చెవులు, మనసు, వాక్కు, ఆత్మను ఇచ్చు గాక. ఇటువంటి కార్యములు ఇంకా చేయుటకు శక్తిని ఇచ్చు గాక. ఒకటి, మూడు, ఐదు, ఏడు, తొమ్మిది, పదకొండు, పదమూడు, పదిహేను, పదిహేడు, పంతొమ్మిది, ఇరవై ఒకటి, ఇరవై మూడు, ఇరవై ఐదు, ఇరవై ఏడు, ఇరవై తొమ్మిది, ముప్పై ఒకటి, ముప్పై మూడు నాతో ఉండు గాక. నాలుగు, ఎనిమిది, పన్నెండు, పదహారు, ఇరవై, ఇరవై నాలుగు, ఇరవై ఎనిమిది, ముప్పై రెండు, ముప్పై ఆరు, నలభై, నలభై నలుగు, నలభై ఎనిమిది నాతో ఉండు గాక. ఆహారము, ధాన్యము, ధన్యోత్పత్తి, దాని వృద్ధి, అగ్నిహోత్రము నాతో ఉండు గాక. దీనికొరకు నేను పంచ భూతములను, దిక్పాలకులను నాయందు కరుణ చూపవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

కామధేనువు దేవతలను ఆహ్వానించు గాక; మనువు కార్యము చేయు గాక. బృహస్పతి మంత్రములు చదువు గాక. విశ్వ దేవుడు పద్ధతి చెప్పు గాక. ఓ భూమాత! మాకు ఆటంకములు కలిగించకు. నేను ఎల్లప్పుడూ మంచి ఆలోచనలతో, సత్కార్యములు చేస్తూ, దేవతలకు ప్రీతికరమైన వస్తువులు తెచ్చి సమర్పిస్తాను. సజ్జనులారా! నేను ఈ విధంగా చేసినందు వలన ఆ దేవతలు, పితరులు నన్ను రక్షింతురు గాక.

ఓం శాంతి శాంతి శాంతి ఇది కృష్ణ యజుర్వేదములోని, నాలుగవ కాండ, ఏడవ ప్రపాఠకములోనివి శ్యామలతో పాటు పఠించింది క్రియాపాద. చమకం విశిష్టత తెలుపసాగింది. ఓ శ్యామలా " నమకం చదివిన తర్వాత, భక్తుడు తనే శివ రూపంగా భావించి దేవదేవుడిని తనకు సర్వం ప్రసాదించమని ప్రార్థన చేసేది చమకం. ఇది ప్రతీ ఒక్కరికి పనికి వచ్చేది. జ్ఞానం నుండి మోక్షం కలిగే మార్గములో ప్రతీ పనిని మనిషి ఆస్వాదించి,చివరకు అంతులేని ఆనందం కలగచేసే మంత్రం. సృష్టి కర్తకు ఒక ప్రాణి నుండి ఇంకో ప్రాణికి విభేదం లేదు. సమస్తం అతనినుంది ఉద్భవించినది కనుక, మోక్ష కాంక్ష దైవత్వమునకు సూచనే.

మొదటి అనువాకంలో మనిషి నవ నాడులూ జీవత్వంతో ఉట్టిపడి, జ్ఞానేంద్రియాలు స్పష్టంగా ఉండి, ఆరోగ్యముతో జీవితం కలగడానికి చేసే ప్రార్ధన.

రెండవ అనువాకం నాయకత్వం, ఉచ్చ స్థానం, సామాజిక బుద్ధి, తెలివితేటలూ, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే ఆత్మ స్థైర్యం, ప్రాపంచిక సుఖాలు, ఖ్యాతి, మరియు భగవద్జ్ఞానం కలగచేసేది.

మూడవ అనువాకంలో భగవంతునికి ఆ జ్ఞానానికి ఉన్న తృష్ణ, పెంపు చేసి, అలౌకికమైన ఆనందాన్ని కలిగించి, ఈ ప్రపంచములో తన స్తితినుంది ఇంకా ఉచ్చ స్థితి అయిన భాగావద్సంనిదానాన్ని కాంక్షించేతట్టు చేస్తుంది.

నాల్గవ అనువక పఠనం ఈ జీవితంలో ఈ శరీరానికి మంచి ఆహారం, ఆరోగ్యం, గౌరవం, సౌఖ్యం కలిగేటట్టు చేస్తుంది.

ఐదవ అనువాకంలో నవరత్నాలని, సర్వ జీవరాశులను తన నిత్య క్రతువులకు సహాయంగా ఉండవలసిందిగా కోరుతుంది.

ఆరవ అనువాకంలో హవిస్సు భాగం స్వీకరించడంలో ఇతర దేవతలలో ఇంద్రుని ప్రాముఖ్యత మరియు ఆధిపత్యం గురించి చెప్పబడింది.

ఏడు, ఎనిమిది అనువాకములలో స్వహాకారంతో హోమ కుండంలో సమర్పించవలసిన వివిధ సమిధుల గురించి వివరింపబడింది.

తొమ్మిదవ అనువాకం నాలుగు వేదాల సారమైన ముఖ్యమైన ప్రార్థన.

పదవ అనువాకంలో జీవుడు తన నిత్య జీవనంలో ఐశ్వర్య సంపాదనలో, క్రతువులలో సహకరించ మని సర్వ జీవరాశులను కోరుతాడు. ఇది ఒక జ్ఞాన యజ్ఞం.

పదకొండవ అనువాకంలో మానవ సరిసంఖ్యకానికి దైవ బేసి సంఖ్యకానికి అనుబంధం కుదరడానికి కావలసిన శక్తిని దీవేనని కోరుకునే ప్రార్థన.

చమకం ఐహిక సుఖానేషణ నుండి మొదలయి మొక్షాన్వేషణకు దారిచూపిస్తుంది. దైవం ఆద్యంతమైనది. అదే భూమి, ఆకాశం, కాలం, పున: మరణం, పున: జననం అన్నింటికీ కారణం, అంతం అని చెప్తుంది.

ఓ శ్యామలా! ఓంకారమే శివునియొక్క అసలు స్వరూపం. అందుకే "తస్య వాచక ప్రణవః వాచ్య శ్శివ: వాచ్య వాచకరో వాచ్య వాచకయో రత్యంత భేదా భావ:" అని శాస్త్రం చెప్తున్నది. ఆయనకి వాచకం ప్రణవం, వాచకం అంటే తెలియజేసేది. ఆయనని తెలియజేసేది ప్రణవం. ప్రణయం ద్వారా తెలియబడే వాడు ఆయన. తెలియబడే దానిని వాచ్యం అంటారు. తెలియజేసే దానిని వాచకం అని అంటారు. కనుక తెలియజేసేటటువంటి వాచకం ప్రణవం, తెలియబడేవాడు పరమేశ్వరుడు. ఈ రెండింటికీ అత్యంత భేదాభావ: వీటికి అంత భేదము లేదు.

ఓం సహనాభవతు సహనం భునక్తు సహవీర్యం కరవావహై తేజస్వినా వధీతమస్తు మావిద్విషావహయై" ఓం శాంతి: శాంతి: శాంతి:" అని ముగించింది యోగిని క్రియా.

# 12. శ్రీ చక్ర పర్వము

మధురమనోహరమైన మురళీగానం సేవితశివాని చెవిని సోకుతోంది. ఆ వేణుగానం కడు ఆనందభరితంగా, ఆహ్లాదభరితంగా ఉన్నది. శ్రీ చక్రరాజసింహాసనేశ్వరి అను మధుర గానాన్ని మనసారా ఆస్వాదిస్తోంది సేవిత శివాని.

సుందర, సుమధుర గానానికి పరవశించి పోతున్నారు యోగిని క్రియాపాద, యోగిని చార్యపాద, యోగిని యోగపాద, యోగిని జ్ఞానపాద. తమకు తెలియకుండానే పరవశంలో గానానికి తగునట్లు తనువులను లయబద్ధంగా తిప్పుతున్నారు.

సేవిత శివాని ఇప్పుడు ప్రకాశవంతమైన అష్టవలయావతారాలను చూడగలుగుతోంది. వారెవరో తెలుసుకోవాలని సేవిత ఉబలాటపడుతున్నది. దగ్గరగా వెళ్ళి ప్రథమ అవతారాన్ని వీక్షిస్తోంది. "కుండలిని యొక్క అత్యద్భుత శక్తులారా! ఓ యక్షిణి సురసుందరి! దయచేసి నా అభివందనములను స్వీకరించుము" అని మృదువుగా వేడుకొంది యోగిని క్రియాపాద.

యక్షిణి సురసుందరిని ప్రత్యక్షంగా వీక్షించిన సేవిత శివాని పరమానందభరితురాలైంది. అరుణవర్ణ పట్టువస్త్రాలు ధరించి స్వర్ణరుధిరవర్ణంలో అత్యద్భుతంగా కాంతులీనుతోంది యక్షిణి సురసుందరి. కెంపు వంటి రత్నాలతో పొదిగిన ఆభరణాలను ధరించి అసామాన్య సౌందర్యరాశిగా కానవస్తోంది. నాలుగు రెక్కల ఎర్రకమలాన్ని చేతిలో ధరించి ఉన్నది. మూలాధారం నుంచి పైకి వస్తోంది ఆమె. జీవికకు, భద్రతకు, అలవాటుకు, ఆత్మామోదానికి బలమైన పునాది మూలాధారం.

గౌరవభావముప్పొంగ ద్వితీయ అవతారాన్ని వీక్షిస్తోంది యోగిని క్రియాపాద. "ఓ యక్షిణి రతిప్రియ! స్వీకరించు నా హృదయపూర్వక అభివాదములు" అని పలుకరించింది.

కన్య యొక్క విభ్రమాత్మక అవతారాన్ని చూసింది సేవిత శివాని. కమలవర్ణ పట్టు పీతాంబరములను ధరించి స్వర్ణకమల కాంతిలో ప్రకాశిస్తోంది యక్షిణి రతిప్రియ. ఇంద్రకమలము వంటి రత్నాలతో పొదిగిన ఆభరణాలను ధరించి నానా వర్ణాలలో దర్శనమిస్తోంది ఆమె. ఆరు రెక్కల కమలాన్ని తన చేత ధరించి ప్లీహ ప్రదేశాన ఉన్న స్వాధిష్టానం నుంచి ఎగువకు వెళ్తున్నది. సంతోషానికి, శక్తికి సూచిక స్వాధిష్ఠానం.

వారంతా ఎవరో సేవిత శివానికి ఇప్పుడు స్ఫురణకు వచ్చింది. అవును, వారంతా "అష్ట యక్షిణులు" అని అర్థం చేసుకున్నది.

ఇప్పుడు ఆమె తృతీయ అవతారాన్ని చూసి యక్షిణి మనోహరిణిగా గుర్తించింది. నామానికి తగ్గట్టుగానే మనోహరంగా, ప్రేమమయంగా ఉన్నది. పట్టుపీతాంబరాలు ధరించి స్వర్ణపీత వర్ణంలో మెరుస్తోంది. ఇంద్రనీలము పొదిగిన రత్నాభరణములు ధరించియున్నది. కాంతికి తగ్గట్టు తన తనువు యొక్క వర్ణం పుష్పరాగమునకు... అట్నుంచి రత్నానికి... తదనంతరం రుధిరవర్ణానికి మార్పు చెందుతూ ఉన్నది. ఆరు రెక్కల నీలి మరియు కమల మిశ్రితవర్ణం కలిగిన పద్మాన్ని చేత ధరించియున్నది. మణిపూర యొక్క సౌర ప్లక్షము (నాడీ కూటమి) నుంచి ఉదయిస్తోంది యక్షిణి మనోహరిణి. సంపూర్ణ సిద్ధికి సూచిక మణిపూర చక్రం.

చతుర్ధ అవతారం యక్షిణి కామేశ్వరి. ఆమె యుక్తవయస్సులో ఉన్న పవిత్రమైన పుత్తడిబొమ్మ. ఊదావర్ణ పట్టువస్త్రాలు ధరించి స్వర్ణహరితవర్ణంలో శోభాయమానంగా ఉన్నది. మరకతము పొదిగిన ఆభరణాలను ధరించి ఉన్నది. కాంతివైవిధ్యం వలన ఆమె శరీరవర్ణం నీలిపచ్చ నుంచి పచ్చవర్ణానికి... అట్నుంచి పసుపుపచ్చకి మారుతూ ఉన్నది. ఎనిమిది రెక్కల హరిత పద్మాన్ని ధరించి ఉన్నది. అనాహత చక్రం (హృదయస్థానం) నుంచి ఉదయిస్తోంది. శత్రువుల మీద విజయం సాధించే శక్తినిస్తుంది ఇది.

పంచమ అవతారం యక్షిణి పద్మిని. నిండైన శరీర ఆకారంలో ముచ్చటగానున్నది. విశాలమైన, అందమైన కనులు కలిగిన మగువ. నీలిపట్టువస్త్రాలను ధరించి ఆకర్షణీయమైన స్వర్ణవర్ణంలో వెలిగిపోతుంది. వజ్రాలు పొదిగిన ఆభరణాలు ధరించి ఉన్నది. కాంతి వైవిధ్యం వలన ఆమె శరీరవర్ణం స్ఫటికము నుంచి స్వర్ణ వర్ణానికి... అట్నుంచి శ్వేత వర్ణానికి మారుతూ ఉన్నది. పది రెక్కల శ్వేతపద్మాన్ని ధరించి ఉన్నది. కంఠం వద్ద నుండే విశుద్ధ చక్రం నుంచి ఉదయిస్తోంది. గొప్ప విజయాన్ని, సాధనను ప్రసాదిస్తుంది.

షష్ఠమ అవతారం యక్షిణి నాతి. అపూర్వమైన సౌందర్య రాశి. గోధుమవర్ణ పట్టువస్త్రాలు ధరించి స్వర్ణ నీలవర్ణంలో కాంతులీనుతోంది. ఇంద్రనారింజ రత్నములు పొదిగిన ఆభరణాలు ధరించియున్నది. కాంతిలో వైవిధ్యం వలన ఆమె శరీరవర్ణం లేత ఆకుపచ్చవర్ణం నుంచి అగ్నివిమలకము... అటునుంచి లేతపసుపుపచ్చ వర్ణానికి మారుతున్నది. పది రెక్కల నీలి పద్మాన్ని ధరించియున్నది. జ్ఞాననేత్రం స్థానంలో ఉండే ఆజ్ఞాచక్రం నుంచి ఉదయిరస్తోంది ఆమె. సర్వకాల సర్వావస్థల్లో భద్రత మరియు రక్షణ కల్పిస్తుంది.

సప్తమ అవతారం యక్షిణి కనకావతి. పవిత్రమైన సుందరమగువ. బూడిద పట్టు వస్త్రాలు ధరించి బంగారు ఊదావర్ణంలో కాంతులీనుతోంది. ఇంద్రనీలపు రత్నములు పొదిగిన ఆభరణాలను ధరించియున్నది. కాంతిలో వైవిధ్యం వలన ఆమె శరీరవర్ణం శ్వేతవర్ణం నుంచి లేత ఆకుపచ్చకు... అటునుంచి క్షీరశ్వేతవర్ణానికి మారుతూ ఉన్నది. శిఖ స్థానంలో ఉన్న సహస్రారం నుంచి ఉదయిస్తోంది. ఆత్మవిశ్వాసాన్ని, మానసిక శక్తిని పెంపొందిస్తుంది.

అష్టమ అవతారం యక్షిణి అనురాగిణి. ఆకర్షణీయమైన శరీర ఛాయ కలిగిన అందమైన కన్య. శ్వేతపట్టువస్త్రాలు ధరించి స్వచ్ఛమైన రత్న కాంతి శోభతో వెలిగిపోతోంది. ఇంద్రశ్వేత రత్నాలు పొదిగిన ఆభరణాలను ధరించి ఉన్నది. కాంతిలో వైవిధ్యం వలన ఆమె శరీరవర్ణం పుష్యరాగము నుంచి అగ్నివిమలకానికి... అటునుంచి పచ్చ వర్ణానికి మారుతోంది. అత్యద్భుతంగా ప్రకాశిస్తూ శక్తివంతమైన దివ్యకాంతిని విడుదల చేస్తోంది. పేరుప్రఖ్యాతలు, గౌరవాన్ని ప్రసాదిస్తుంది.

శ్రీ చక్రరాజ సింహాసనేశ్వరి అను రాగాన్ని ఆదితాళంలోని రాగమాలికలోనిదని గుర్తించింది సేవిత శివాని. సంగీత పరిజ్ఞానం పుష్కలంగా కలిగి ఉన్నది ఆమె. ప్రేమ, ఆప్యాయత, కరుణ, ఆసక్తి, ప్రేరణ, ఆనందం వంటి ప్రత్యేక భావోద్వేగాలకు సంబంధించిన రాగాలలో నైపుణ్యం సాధించింది. ప్రతి రాగానికీ ఓ ప్రత్యేకత ఉన్నది. పంచమం, షష్టమం, సప్తమం అను కొలమానం మూలాన ప్రతీ ఒక్క రాగం ఓ ప్రత్యేకతను సంతరించుకొని ఉంటుంది. స,రి,గ,మ,ప,ద,ని,స అనునవి సప్తస్వరాలు. ఈ సప్తస్వరాలతో అసంఖ్యాకమైన రాగాలను కట్టవచ్చు.

రాగరాగిణి విద్యలో నిపుణురాలు సేవిత శివాని. సంగీతంతో రోగాలను నయం చేసే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది ఈ విద్య. రాగ అనునది పురుషాకారం, రాగిణి అనునది స్త్రీ ఆకారం. ఈ రెండూ ఏకమైతే శైశవ మాధుర్యాలను ఎన్నింటినో సృష్టించవచ్చు. అజరామర ప్రకృతి యొక్క అకళంక శబ్దాలు ఇవి. ఈ శబ్దాలు రోగాలను, బాధలను తొలగించే శక్తి కలగి ఉంటాయి.

సేవిత శివానికి రాగమాలిక రాగము సంపూర్ణంగా తెలుసు. రాగము శక్తిని ప్రసాదించి ఆవేదనలను, కలతలను, అజ్ఞానాన్ని తరిమేస్తుంది. ఈ రాగము మాతృసమాన ఆప్యాయతను కురిపిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

దివ్యమైన ఆలోచనలతో తనను ప్రేరేపిస్తున్న "అష్టయక్షిణి"లను ప్రత్యక్షంగా చూసే అవకాశం తనకు కల్పించినందుకు ఆ జగదీశ్వరికి తన మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకుంది సేవిత శివాని. అమితమైన గౌరవభావంతో వారి పాదాలను స్పృశిస్తూ... "ఓం ఐం శ్రీ అష్ట యక్షిణీ ఆగచ్ఛ" అని వారందరికీ స్వాగతం పలికింది సేవిత శివాని. " ఓ నిత్యప్రకాశిత యక్షిణులారా! మీ అనంతమైన కరుణ మరియు శక్తితో నన్ను ఒక చక్రం నుంచి మరో చక్రానికి తీసుకెళ్ళి వాటి పట్ల సంపూర్ణమైన జ్ఞానాన్ని ప్రసాదించ మనవి" అని అష్టయక్షణులను వేడుకొంది సేవిత శివాని.

సేవిత శివాని అభ్యర్థనను మన్నించిన అష్టయక్షిణులు ఆమెను ఆశీర్వదించ గానాన్ని అందుకున్నారు.

అష్టయక్షిణుల గానానికి గొంతు కలిపారు చతుర క్రియాపాద మరియు సేవిత శివాని. వారంతా భక్తిభరిత హృదయాలతో శ్రీ చక్రరాజసింహాసేశ్వరిని గానం చేస్తున్నారు.

శ్రీ లలితాంబికే భువనేశ్వరి శ్రీ చక్రరాజసింహాసనేశ్వరీ
ఆగమవేద కళ్యాణమయ రూపిణి శ్రీ చక్రరాజసింహాసనేశ్వరీ
అఖిల చరాచర జనని నారాయణి శ్రీ చక్రరాజసింహాసనేశ్వరీ
నాగకంకణ నటరాజ మనోహరి శ్రీ చక్రరాజసింహాసనేశ్వరీ
జ్ఞాన విద్యేశ్వరీ, రాజరాజేశ్వరీ శ్రీ చక్రరాజసింహాసనేశ్వరీ

ఇలా జగన్మాతయైన లలితాదేవిని ప్రార్థించారు అష్టయక్షిణులు. శ్రీచక్రం అనే సింహాసనంపై ఆసీనురాలివై ఉండే సింహాసనేశ్వరివి నీవు. నీవు భువనేశ్వరివి. వేదస్వరూపిణివి. ఆగమస్వరూపిణివి కళాస్వరుపిణివి.

చరాచర జీవుల జననివి గాన నీవు నారాయణివి. సర్పాలను వలయాలుగా ధరించే నటరాజ చక్రవర్తికి అర్థాంగివి గాన నీవు మనోహరివి. జ్ఞానాన్ని ప్రసాదించే దేవతవు గాన నీవు విద్యేశ్వరివి. మహామహాచక్రవర్తులకు ఆరాధ్యదేవతవు గాన నీవు రాజరాజేశ్వరివి".

జగన్మాత కొన్ని మార్లు మనచుట్టూ ప్రశాంతంగా ఉన్న కడలిలో కల్లోల్లాన్ని సృష్టిస్తుంది. మరి కొన్ని మార్లు కల్లోలంగా ఉన్న కడలిని శాంతపరుస్తుంది. కానీ ప్రతీసారీ మన అంతరంగ కడలికల్లోల్లాన్ని మాత్రం తప్పక ఉపశమింపజేస్తుంది. అందుకే మనమెప్పుడూ ప్రశాంతంగా ఉండాలి.

"అష్ట యక్షిణులు" ఆప్యాయంగా సేవిత శివానిని చూస్తూ... ప్రేమగా "శ్యామల"అని సంబోధించారు. ఆగమగ్రంథాన్ని రచిస్తున్నదని తెలుసుకొని మిక్కిలి సంతోషించారు. అధ్యయనం అన్నది బోధకుడి ఉత్పాదన కాదు, సాధకుడి ఉత్పాదన అన్న భావనలో చతుర్ క్రియాపాద సంతోషంగా అంతా గమనిస్తోంది.

"ఓ శ్యామల! విశ్వశక్తి విశ్వమంతా వ్యాపించి ఉన్నది" అని చెప్పింది యక్షిణి సురసుందరి.

"శ్యామల! విశ్వశక్తి అంతరిక్షం, గ్రహాలు, జీవులు మరియు పరమాణువుల మధ్య బంధం" అని ప్రకటించింది యక్షిణి రతిప్రియ.

"ప్రతీ ఒక్కరి మధ్య, ప్రతీ ఒక్క దాని మధ్య 'శూన్య' ప్రదేశం అది" అని చెప్పింది యక్షిణి మనోహరిణి.

"సమస్త విశ్వాన్ని క్రమంలో ఉంచే బంధనం అది" అని చెప్పింది యక్షిణి కామేశ్వరి.

"విశ్వశక్తియే జీవశక్తి" అని చెప్పింది యక్షిణి పద్మిని.

"జీవక్రమానికి మరియు చైతన్య విస్తరణకు అతి ముఖ్యం ఈ విశ్వశక్తి" అని చెప్పింది యక్షిణి నాతి.

"మన సర్వ క్రియలకు, చర్యలకు ఆధారం విశ్వశక్తి" అని చెప్పంది యక్షిణి కనకావతి.

"శ్యామల! మేము కొంత విశ్వశక్తిని నిద్రలో, మౌనంలో స్వీకరిస్తాం. వచించడం, వినడం, వీక్షించడం, ఆలోచించడం వంటి దైనందిన క్రియలకు మేము ఈ శక్తిని వినియోగిస్తాము. ఇటువంటి క్రియలన్నీ ఉత్తేజితంగా కొనసాగాలంటే విశ్వశక్తి స్వీకరణ అవశ్యం" అని వివరించింది యక్షిణి అనురాగిణి.

"జీవన క్రమాన్ని కొనసాగించేందుకు ఇది అవసరం" అంది యక్షిణి సురసుందరి.

"ఆరోగ్యకర, ఆనందకర జీవితాన్ని గడపడానికి ఇది అవసరం" అన్నది యక్షిణి రతిప్రియ.

"సర్వకాల సర్వావస్థల్లో ఇది అవసరం" అని చెప్పంది యక్షిణి మనోహరిణి.

"జ్ఞానార్జనకు సైతం అవసరం"అన్నది యక్షిణి కామేశ్వరి.

"చైతన్య విస్తరణకూ అవసరం" అన్నది యక్షిణి పద్మిని.

"విశ్వశక్తిని పొందడం కేవలం ధ్యానం ద్వారానే సాధ్యం" అని చెప్పింది యక్షిణి నాతి.

"ఓ విజ్ఞానరూపిణి యక్షిణి కనకావతి! చైతన్యానికి స్థూలశరీరం ఓ సాధనమా?" అని వినయపూర్వకంగా ప్రశ్నించింది సేవిత శివాని.

"ముమ్మాటికీ నీ సందేహం విస్మరించరాని సత్యం. స్థూలశరీరము 72వేలకు పైగా నాడులతో నిర్మితమై ఉన్నది. ఈ నాడులు శరీరమంతా వ్యాపించి ఉంటాయి. ఈ శక్తి మార్గాలు సమస్తం శిఖ నుంచి మొదలవుతాయి. ఈ స్థానాన్ని "బ్రహ్మరంధ్రం" అని అంటారు. వృక్షము యొక్క వేర్లలా శరీరమంతా వ్యాపించి ఉంటాయి ఈ నాడులు. మానవ జీవన నిర్మాణానికి స్థూలశరీరం ఆధారం. సర్వ చర్యలకూ, అస్థిత్వానికి సైతం ముఖ్యమూలం స్థూలశరీరం" అని వివరించింది యక్షిణి కనకావతి.

"శరీరము విశ్వశక్తిని శయన, ధ్యానావస్థలలో స్వీకరిస్తుందా?" అని యక్షిణి కనకావతి వద్ద సందేహాన్ని వెలిబుచ్చింది సేవిత శివాని.

"అవును. ఈ శక్తిని మనం వచించడం, వినడం, వీక్షించడం, జీర్ణప్రక్రియ, జీవక్రియ, శ్వాసక్రియ, రక్త ప్రసరణ, భౌతిక కదలికలు వంటి శారీరక, మానసిక చర్యలకు వినియోగిస్తాము. ఈ సంపూర్ణ చర్యలన్నీ శరీరం స్వీకరించే విశ్వశక్తి మీదే ఆధారపడి ఉన్నాయి. విశ్వశక్తి స్వీకరణ స్వచ్ఛంగా మన ఆలోచనలపైనే ఆధారపడి ఉంది. మన ఆలోచనాచిత్తం విశ్వశక్తిని అడ్డుకుంటుంది. విశ్వశక్తి స్వీకరణకు అడ్డుగా నిలుస్తుంది. స్థూలశరీరంలోకి విశ్వశక్తి ప్రవాహం తగ్గినప్పుడు శక్తి కాలువలలోని శక్తి నీరుగారిపోతుంది. ఫలితంగా భౌతికశరీరం రోగగ్రస్థమవుతుంది. భౌతికశరీరంలో శక్తిహీనతే సమస్త వ్యాధులకు మూలకారణం"అని మృదువుగా విశదీకరించింది యక్షిణి కనకావతి.

"యక్షిణి పద్మిని! ధ్యాన సమయంలో ప్రవాహితమయ్యే శక్తిని గురించి దయచేసి వివరించుము" అని అభ్యర్థించింది సేవిత శివాని.

"శ్యామల! ధ్యానంలో మనకు సమృద్ధిగా విశ్వశక్తి లభిస్తుంది. మన శరీరంలో అన్ని శక్తి మార్గాలగుండా భారీగా ప్రవహిస్తుంటుంది విశ్వశక్తి. ఈ అద్భుత శక్తిప్రవాహం శరీరాన్ని వ్యాధులన్నింటి నుంచి ప్రక్షాళన గావిస్తుంది. బ్రహారంధ్రం గుండా శక్తి ప్రవహించడం మొదలయినప్పుడు శిరస్సు భారంగా అనిపిస్తుంటుంది. కొన్ని సందర్భాలలో శరీరం మొత్తం భారంగా ఉన్న భావన కలుగుతుంది. శక్తిమార్గాలను శక్తి ప్రక్షాళన చేస్తున్నప్పుడు ఆయా శరీర ప్రదేశాలలో దురద లేదా నొప్పి పుడుతుంది. ఈ నొప్పులన్నీ ధ్యానం ద్వారా సమసిపోతాయి. ధ్యానం వలన శరీరంలోకి ప్రవహించే శక్తి మూలాన మనమందరం శారీరక, మానసిక వ్యాధుల నుండి బయటపడతాము" అని స్పందించింది యక్షిణి పద్మిని.

"యక్షిణి నాతి! ఆత్మను చూడటంలో, అనుభూతి చెందడంలో, అధిక పౌన్ణపున్య వాస్తవాలను వినడంలో మూడో నేత్రం ఎలా శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందో వివరించండి" అని యక్షిణి నాతిని అడిగింది సేవిత శివాని.

"శ్యామల! ఆత్మ యొక్క త్రిచర్యలను మూడోనేత్రం అంటారని గమనించుము. విశ్వశక్తి భారీగా ప్రవహిస్తున్నప్పుడు మూడో నేత్రం ఉత్తేజితమవుతుంది. ఇలా ఉత్తేజితమయ్యే సమయంలో దురద పెడుతున్నట్టు లేదా ఎవరో తోసేస్తున్న అనుభూతిని లలాట భాగాన పొందుతాము. వైవిధ్యభరితమైన వర్ణాలు మన చుట్టూ తిరుగుతున్నట్టు "చూస్తాము". సహజంగా గాఢమైన వర్ణాలను మనం "చూస్తాము". మూలుగుతున్న శబ్దాలు, నడుస్తున్న శబ్దాలు మనం "వింటాము". ఇక్కడ, మనము గాఢాంధకారం అలుముకొన్న గుహలో ప్రయాణిస్తున్నట్టు, ఆ గుహలో పడిపోతున్నట్టు, గాఢాంధకార గుహల నుంచి దివ్యకాంతి వైపునకు పయనిస్తున్నట్టు మనం "అనుభూతి" చెందుతుంటాము" అని వివరించింది యక్షిణి నాతి.

యక్షిణి అనురాగిణి! మన భౌతికశరీరం వలనే సూక్ష్మశరీరం చైతన్యానికి మరో రూపమా?" అని ప్రశ్నించింది సేవిత శివాని.

శ్యామల! ఇతర వాస్తవాలను గ్రహించడంలో ఆత్మ యొక్క సాధనం సూక్ష్మశరీరం అని గుర్తుంచుకొనుము. మన భౌతికశరీరం వలనే సూక్ష్మశరీరం సైతం చైతన్యానికి మరో రూపంగా వ్యవహరిస్తుంది. సాధరణ పరిస్థితుల్లో... మన చైతన్యం భౌతికశరీరం మొత్తం వ్యాపిస్తుంది. సరిపడ స్థాయిలో శక్తిని స్వీకరించినప్పుడు... తరుచూ ఉత్పన్నమవుతున్న ఇతర వాస్తవాలను మనం "అనుభూతి" చెంది గ్రహించినప్పుడు... సూక్ష్మశరీరం రూపంలో చైతన్యం వ్యాపిస్తుంటుంది. నిద్రలో సుప్తచేతనంగానే సూక్ష్మశరీరం యొక్క అనుభావాలను మనం గ్రహించగలుగుతాం. వీటినే మనం "స్వప్నాలు" అంటాము. ఇవే అనుభావాలను చేతనాత్మకంగా ధ్యానం ద్వారా గ్రహించగలుగుతాము" అని చెప్పింది యక్షిణి అనురాగిణి.

"శూన్యాన్ని, సమయాన్ని మించి ప్రయాణించగలదా సూక్ష్మశరీరం" అని అనురాగిణిని అభ్యర్థించింది సేవిత శివాని.

"అవును. చేతనాత్మకమైన సూక్ష్మ అనుభవాల తరువాత నూతన కోణాలను మనం గ్రహిస్తాము. ధ్యానంలో... సమృద్ధిగా విశ్వశక్తిని స్వీకరించిన అనంతరం, శరీరంలో సర్వవ్యాప్తమయ్యే చైతన్యం... ఓ బిందువు వైపునకు కదలడం మొదలుపెడుతుంది. చైతన్యం కదులుతున్నప్పుడు భౌతిక శరీరంలో కుదుపులను మరియు భ్రమణ భావనను మనం అనుభూతి చెందుతాం. శరీరం యొక్క వేర్వేరు భాగాలలో కదలికలను అనుభూతి చెందవచ్చును లేదా కొన్నిసార్లు శరీరమంతా తిరుగుతున్నట్టు అనుభూతి చెందుతుంటాము. ఒక ఈకలా శరీరం తేలుతున్నట్టు అనిపిస్తుంది. ఈ అనుభవాలే సూక్ష్మ కదలికలు. సూక్ష్మశరీరం శూన్యాన్ని, సమయాన్ని మించి ప్రయాణం చేస్తుంది. సూక్ష్మశరీరంలో ప్రయాణం ద్వారా మనకు ఆత్మను అర్థం చేసుకునే ఉన్నత జ్ఞానం ప్రాప్తం అవుతుంది. ఈ జ్ఞానం జీవితంలో అనుభూతుల యొక్క నూతన కోణాలను ఆవిష్కరింపజేసే బహుసహస్ర ద్వారాలకు తెరతీస్తుంది. చతుర్ముఖ త్రిభుజం చాలా స్థిరమైన ఆకారం. భూగ్రహంపై అత్యధిక విశ్వశక్తిని స్వీకరిస్తుంది. 52ఖండముల 51నిమిషముల వద్ద కోణాలను కలిగి ఉంటుంది చతుర్ముఖ త్రిభుజం. ఈ కోణాల కారణంగా చతుర్ముఖ త్రిభుజం స్పష్టమైన

ముఖ్య దిశలను కలిగి ఉంటుంది. చతుర్ముఖ త్రిభుజం యొక్క పునాది నుంచి 1/3 ఎత్తున సమీకృతమై ఉంటుంది విశ్వశక్తి. చతుర్ముఖ త్రిభుజం యొక్క శిఖరాన స్ఫటికం అమర్చినప్పుడు... ఈ ఆకాశం సర్వమూ వ్యాప్తి చెందుతుంది విశ్వశక్తి.

చతుర్ముఖ త్రిభుజం అత్యధిక విశ్వశక్తిని స్వీకరిస్తుంది గాన అందులో ధ్యానం అత్యంత ప్రభావితంగా, శ్రేష్ఠంగా ఉంటుంది" అని సమాధానమిచ్చింది యక్షిణి అనురాగిణి.

"దేవాలయం సైతం చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉంటుంది. అలాంటప్పుడు శ్రీచక్రం యొక్క ఉద్దేశం ఏమిటి?"

"ఋగ్వేదం యొక్క శ్రీ సూక్తంలో 19 అనువాకాలు ఉన్నాయి. వీటిల్లో 3-12 'శ్రీ' మాత గురించి వివరిస్తాయి. 1-2 మరియు 13-17 లక్ష్మీదేవిని ఉద్దేశించి వివరణనిస్తాయి. ఋగ్వేదం 10-125, 8 అనువాకాలు దేవీసూక్తానికి సంబంధించినవి. దేవీసూక్తాన్ని 'అంభ్రాని సూక్తమ్' అని కూడా అంటారు. దేవతలందరూ ఒకేరూపంలో ఉంటారని, దేవికి పూజ చేయడమంటే దేవతలందరికీ సమాన పూజ ఒసగినట్టే అని దేవీ సూక్తమ్ బోధిస్తోంది. ఈ మంత్రాలు దేవతల యొక్క ఉద్బోధలు కలిగి ఉంటాయి. "రుద్రుడు, వసు, ఆదిత్యుడు మరియు ఇతర దైవాలతో పాటు నేను కదులుతాను. మారుతాలను, మిత్రులను, వరణుడిని, ఇంద్రుడిని, అగ్నిని, అశ్వినీ దేవతలతో పాటు శత్రువినాశకుడైన సోముడితో కలిసి ప్రత్యేకంగా సంచరిస్తాను. సోమరసాన్ని సమర్పిస్తూ... దేవతలందరినీ అనుష్ఠించే యజ్ఞకర్తకు సిరిసంపదలను ఒసగుతాను. జగత్పాలకురాలిగా ఆరాధకులకు సంపదను ప్రసాదిస్తాను. పూజనీయులగు దేవతలలో నేను ప్రథమురాలను, సర్వజ్ఞురాలను".

అనేక మార్గాలలో... వేర్వేరు రూపాలు ధరించి... ఆత్మగా శరీరాలలోకి ప్రవేశిస్తాను. కావునే... వివిధ క్షేత్రాలలో 'దేవి'గా నన్ను ప్రతిష్ఠించారు దేవతలు. భుజించడం, వీక్షించడం, వినడం, శ్వాసించడం, కార్యనిర్వహణను గావించడం వంటి క్రియలను కేవలం నేను ప్రసాదించిన శక్తుల ద్వారానే నిర్వర్తించగలుగుతున్నారు. శరీరాలలో నుంచి నేను నిష్క్రమించినప్పుడు జీవి మరణించక తప్పదు" అని ఉద్ఘాటించింది.

"శ్యామల! దేవీగానాన్ని లగ్నమనస్కురాలివై వినుము. ఇదంతా కూడాను భగవంతుడి సృష్టే. అట్టి భగవంతుడు ప్రతీ ఒక భక్తుడి చేత ఆరాధించబడతాడు. ఏ భక్తుడి యందైతే ఆ భగవంతుడు తన కృపాకటాక్షవీక్షణాలను ప్రసరిస్తాడో అట్టి భక్తుడు ఆత్మస్వరూపాన్ని అనుభూతి చెందుతాడు. ఋషిలా మహాజ్ఞాని అవుతాడు" అంటూ కొనసాగించింది.

"సత్కర్మలను, సదాచారాలను, సత్క్రియలను విస్మరించే దుర్ముఖులను, దుష్టులను అందరినీ రుద్రుడి యొక్క ధనస్సుతో అంతమొందిస్తాను. శిష్టరక్షణార్థమై శత్రువులను సంహరిస్తాను. భూమ్యాకాశాలలో ప్రతీ చోటా, ప్రతీ ఒక్కరిలోనూ అణువణువునా వ్యాప్తి చెంది ఉంటాను. సమస్త జీవులకు నీడనిచ్చేలా భగవంతుడు ఆకాశాన్ని సృష్టించాడు" అని వివరించింది.

"నా సృష్ట్యైక శక్తి సముద్రాలలో, నీటిలో ఉంది. జీవుల శరీరాలలో అత్యధికంగా నీరు ఉంటుంది గాన సర్వులలో నేను ఉన్నాను. ఈ శక్తి మూలానే సృష్టి చర్యలు జరుగుతాయి. అన్యథా స్తంభించిపోతాయి. ఇంతటి గొప్పదనాన్ని, మహత్తును కలిగినది ఈ శక్తి" అని ప్రకటించింది.

"శ్యామల! నీవు ఆగమ గ్రంథాన్ని రచిస్తున్నావు. ఆలయాల్లో శ్రీచక్రం యొక్క ఆవశ్యకతకు సంబంధించి అనేక ప్రశ్నలు, సందేహాలు నీ మనసును తొలుస్తున్నాయి. అత్యున్నతమైన విశ్వశక్తిని గ్రహించే మహోన్నత చతుర్ముఖ త్రిభుజం దేవాలయం అని గుర్తించుకొనుము. ఒక రచయిత్రిగా ఈ సమస్త విషయాలను తెలుసుకోవాల్సిన బాధ్యత నీపై ఉన్నది. ఏది వాస్తవమో, ఏది సత్యమో, ఏది మంచో నిర్ణయించే ముందు ప్రతీ దాన్నీ ప్రశ్నించాల్సిన అవసరం నీకున్నది" అని వివరించింది యక్షిణి అనురాగిణి.

శ్యామల! ఆలయంలోని ఘటికశిలలో జీవకాంతిని నిండనిమ్ము. నీ మనసును ఏమి తొలుస్తున్నది? ఆలయానికి శక్తి ఎక్కడి నుంచి వస్తుంది? ఆ శక్తి ప్రసరణ ఎలా ఉంటుంది? ఆ శక్తి ఎలా ఉంటుంది? ఇదంతా ఎవరూ నిర్వహిస్తారు?" అనే ప్రశ్నలు నిన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అతి శీఘ్రంగా క్షయమవడం కోసమే కొన్ని వర్షాల పాటు భూమిపై కొట్లాది చిన్ని మంచుస్ఫటికాలు కురుస్తాయి. మరోసారి మంచువర్షం కురిసినప్పుడు ఈ విషయాన్ని ఆలోచించుము. ఒక్క క్షణం ఆగి.. కొన్ని మంచురాళ్ళను ఏరుకొని.. చేతిలో పెట్టుకుని... అద్భుతాన్ని వీక్షించి ఆశ్చర్యమొందుము. మనలో ఏ ఒక్కరి వేలిముద్రలు మరే ఒక్కరితోనూ సరిపోలి ఉండకుండా ఉంటాయో అలాగే మంచురాళ్ళు కూడాను. ఏ రెండు మంచురాళ్ళు కూడా ఒకలా ఉండవు. సృష్టికర్త యొక్క అద్భుతలీల ఇది. మంచుగడ్డ కరిగినప్పుడు దాని ఆకారం శాశ్వతంగా క్షయమవుతుంది. అలా క్షయమయ్యేదే మన శారీరక సౌందర్యం కూడాను" అని వివరించింది యక్షిణి సురసుందరి".

"శ్యామల! నేలరాలుతున్న వర్ణభరిత ఆకుల, పుష్పాల శబ్దాలను వినుము, చెట్లలో పక్షుల కూతలను వినుము. సెలయేళ్ళలో ప్రవహించే నీటి శబ్దాన్ని వినుము. సూర్యకాంతిని, మేఘాలను, బహువర్ణాలను తొడుగుకున్న చెట్లను, విశాలమైన పర్వతాలను వీక్షించుము. సముద్ర గర్జనను విని దాని తీవ్రతను అనుభూతి చెందుము. అవన్నీ అందమైన సృష్టి యొక్క అంతర్భాగాలు కావా? ప్రతీ సూరోదయాన పుష్పాలు విచ్చుకొంటాయి. ప్రతీ సూర్యస్తమయం మొగ్గలను నేలరాలుస్తుంది. ఆ స్థానంలో మరుసటి సూర్యోదయాన కొత్త మొగ్గ ఆవిష్కృతమవుతుంది. ఇదీ ప్రకృతి చర్య. ఎంత అద్భుతంగా ఈ ప్రకృతి గమనం జరుగుతుందో ఆలోచించుము. దీన్నే మనం జీవితానికి అన్వయించుకొంటే నిన్న జరిగిన చెడు నిన్ను ఈ రోజు కూడా వెంటాడి బాధించకూడదు. పాత మొగ్గ నేలరాలి కొత్త మొగ్గ ఆవిష్కృతమైనట్టు... నిన్నటి బాధలను మటుమాయం చేసుకొని ఈ రోజు నూతనోత్సాహాన్ని నింపుకొని ముందుకెళ్ళాలి" అని యక్షిణి రతిప్రియ వచించింది.

సంభ్రమాశ్చర్యకర స్థితిలో మునిగింది సేవిత శివాని. ఆమె అనుభవం అత్యంత ఆనందదాయకంగా ఉంది. అష్టయక్షిణులను, మౌనంగా కూర్చుని ఉన్న చతుర్పాద యోగినులను చూసి... "ఈ రోజు కార్యకలాపాలలో పాలుపంచుకొని ఉండకపోతే నేను ఎంత జ్ఞాననిధిని కోల్పోయి ఉండేదాననో?" అని తన మనస్సున అనుకున్నది. ఈ విషయాల యందు ఉన్న అమృతమయ జ్ఞాన భాండాగారాన్ని గుర్తించి... ఇంకా

మరెంతో నేర్చుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నది. ఆగమ గ్రంథాన్ని రచిస్తున్నందుకు అంతులేని ఆనందంతో ఉప్పొంగిపోతోంది. ఆలయ నిర్మాణ శాస్త్రం యొక్క చిక్కుముడులను, రహస్యాలను తెలిపేందుకే ఆ జగన్మాత దివ్య అష్టయక్షిణుల, చతుర్పాద యోగినుల దర్శనం ఆమెకు ఒసిగేలా చేసింది. ఇంతటి మహాద్భుతమైన, పరమోత్కృష్టమైన జ్ఞాననిధిని తాను రచిస్తున్నట్టు ఎప్పుడూ అనుకోలేదు సేవిత శివాని. ఆగమ గ్రంథం ఆమె పొత్తిళ్ళలో ఉన్న శిశువు ఇప్పుడు. ఇంతటి మహోన్నత గ్రంథం రచించాలంటే ఎంతో ఆలోచించాలి, పరిశోధనలు చేయాలి, ఎన్నో రోజులు శ్రమించాలి. సేకరించిన సమాచారాన్ని విజ్ఞతతో ఓ క్రమంలో పెట్టాలి. ఒక్కసారి గ్రంథరచన పూర్తయిన పిదప అది లోకానికి పరిచయం అవడానికి సిద్ధంగా ఉంటుంది. ఆ అత్యుత్తమమైన గ్రంథరచనకు సేవిత శివానికి కావల్సిన విజ్ఞాన సహకారం ఉంది. ఆ సృష్టికర్త యొక్క అమోఘమైన శక్తిని ఆమె ఇప్పుడు అనుభూతి చెందగలుగుతోంది. కంటికి కనబడని అతిసూక్ష్మజీవాల నుంచి దృఢమైన ఆకారం గల మానవుల వరకు మాత్రమే కాకుండా పశుపక్ష్యాదులను, వృక్షాలను, పుష్పాలను, సముద్రాలను, నదులను, సెలయేళ్ళను మొదలైన వాటిని సృష్టించాడు ఆ సృష్టికర్త. చరాచరులను సమస్తం ఆమె ఆస్వాదిస్తోంది. జగన్మాత దివ్య ఆశీర్వాదానికి, కరుణకు, కృపకు పాత్రురాలైనందుకు ఆమె ఎంతో కృతజ్ఞురాలై ఉన్నది. ఎటువంటి వాస్తవాన్ని సైతం విస్మరించక లోకకళ్యాణార్థం, విశ్వశ్రేయస్సు కోసం తనవంతు పాత్ర పోషించాలని నిర్ణయించుకున్నది సేవిత శివాని.

"నీవు ఆలోచిస్తున్నది ముమ్మాటికీ సరైనదే. మనమందరమూ సృష్టిలో ఓ భాగం. తగినంత సమయం తీసుకొని ఆనందాన్ని పంచుకోనుము. సృష్టిని తనివితీరా ఆస్వాదించుము. అద్భుతమైన కార్యాలను నిర్వర్తించిన ఆ జగన్మాతను స్తుతించుము. ఇలా చేస్తే ఆ లోకపాలిని తప్పక ప్రసన్నురాలౌతుంది" అని చెప్పింది యక్షిణి సురసుందరి.

"ఒక రచయిత యొక్క బాధ్యతలను, నిర్వర్తించాల్సిన విధులను దయచేసి నాకు తెలుపుము" అని వినయంగా అభ్యర్థించింది సేవిత శివాని.

"తప్పకుండా శ్యామల! సెలయేటిలోని నీటిలా నిర్మలంగా, నిర్విఘ్నంగా ప్రవహించాలి కథా వ్యక్తీకరణ శైలి. మనస్సు నుంచి జాలువారే అనేక ఆలోచనలను, అనుభూతులను వ్యక్తపరచగలగాలి. ప్రాథమిక ఆధారాల ద్వారా శాస్త్రీయతను వ్యక్తీకరించాలి" అని వివరించింది యక్షిణి సురసుందరి.

"ఒక శాస్త్రవేత్త యొక్క బాధ్యతను గురించి నాకు అవగాహన కలిగించుము" అని ప్రార్థించింది సేవిత శివాని.

"శాస్త్రం విశ్వజనీనం. శాస్త్రానికి అవధులు లేవు. ప్రకృతి యొక్క నిత్యాన్వేషణ శాస్త్రం. పరిశోధనా వివరాలు బహిర్గతం చేసి వాటి ఫలాలను పదుగురికీ పంచడం మన సంప్రదాయం. శాస్త్రీయ విషయాలను గుప్తంగా ఉంచడం ఆమోదయోగ్యం కాదు. నిర్హేతుకత్వాన్ని తిరస్కరించ గలగాలి శాస్త్రజ్ఞులు. సాంకేతిక అంశాలను విమర్శించగలగాలి, సరిదిద్దగలగాలి. సాంకేతిక అంశాల యొక్క ప్రభావాలను లోతుగా పరిశీలించడం, అన్వేషించడం శాస్త్రజ్ఞుల విధి" అని వివరించింది యక్షిణి కామేశ్వరి.

"మత గురువుల బాధ్యతలు ఏమిటో తెలపండి" అని యక్షిణి మనోహరిణిని అడిగింది సేవిత శివాని.

"మతానికి, సంప్రదాయాలకు సంబంధించిన సర్వవిషయాలు స్పష్టంగా, నిర్దుష్టంగా తెలిసినవాడు మతగురువు. తన అనుయాయులలో మతంపట్ల, జాతిపట్ల సానుకూల దృక్పథాన్ని, భావజాలాన్ని నింపి ముందు నిలిచి ఆరాధనలు, అనుష్ఠానాలు చేయించే వాడే మత గురువు. సంపూర్ణ అంకితభావంతో మతప్రజ్వలనకై పాటుపడేవాడు, లోకకళ్యాణార్థమై యజ్ఞాలు, యాగాలు, పూజలు నిర్వహించేవాడు, పామరులకు నైతిక నియమాలు బోధిస్తూ... అవగాహనను పెంచేవాడు, దిక్సూచిలా వ్యవహరించేవాడు గురువు" అని సమాధానం ఇచ్చింది యక్షిణి మనోహరిణి.

"ఓ యక్షిణి నాతి! ఆధ్యాత్మిక నాయకత్వ బాధ్యతలు ఏమిటో నాకు తెలియజేయండి" అని వేడుకొంది సేవిత శివాని.

భగవత్సంకల్పాలను నెరవేర్చడానికి భక్తులను, ఆరాధకులను ప్రభావితం చేసే మాధ్యమం ఆధ్యాత్మికత. సుస్పష్టమైన అవగాహనతో ముందుండి సాధకులను, భక్తులను నడిపించడం ఆధ్యాత్మిక నాయకత్వం. సాధకులను ఉన్న స్థానం నుంచి ఆధ్యాత్మికోన్నత స్థాయి వరకు ముందుండి నడిపించడమే ఆధ్యాత్మిక నాయకుడి విధి. ఆధ్యాత్మిక నాయకులు భగవంతుడి సంకల్పాలను ఒకసారి అవగతం చేసుకుంటే... తనతో పాటు విశ్వశ్రేయస్సునకు తన అనుయాయులను సైతం కదిలించగలడు. ఆధ్యాత్మిక నాయకులు భగవంతుడికి జవాబుదారులు. ఆధ్యాత్మిక నాయకులు కేవలం భక్తులను మాత్రమే కాక సకల జనులనూ ప్రభావితం చేయగలరు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపగలరు. భగవంతుడి అభిమతానికి అనుగుణంగా పనిచేస్తారు ఆధ్యాత్మిక నాయకులు" అని వివరించింది యక్షిణి నాతి.

"సాహితీ విమర్శకుల బాధ్యతలను వివరించండి?" అని యక్షిణి పద్మిణిని వేడుకొంది సేవిత శివాని.

"ఒక పనిలోని తప్పొప్పులను ఎత్తి చూపడాన్ని "విమర్శ" అంటారు. ఇటువంటి విమర్శనే సాహితీ సుగంధాలపై చేసినట్లైతే అది సాహితీ విమర్శ అవుతుంది. సద్విమర్శలతో జ్ఞానం బలపడుతుంది. విషయం పట్ల స్పష్టత పెరుగుతుంది.

"నైపుణ్యా ప్రోత్సాహం అంటే ఏమిటి? దాని వల్ల ఉపయోగాలేంటి?" అని ప్రశ్నించింది సేవితి శివాని.

"మనం చేసే పనుల యొక్క మంచీ-చెడులను, తప్పొప్పులను అంచనా వేసి ఆ పని మరింత విశ్వసనీయతతో తెలుపడమే నైపుణ్యా ప్రోత్సాహం. ఇప్పుడు మేము నిన్ను ప్రోత్సహిస్తున్నట్టు" అని సమాధానమిచ్చింది యక్షిణి కనకావతి.

"ఆలయంలో శ్రీచక్రం యొక్క అవశ్యకత ఏమిటి అన్న నీ ప్రశ్నకు తిరిగి వెళ్తే... సానుకూల శక్తి యొక్క పాత్రను ప్రస్తావించాల్సి వస్తుంది. నిరాకార స్వరూపునకు సాకార రూపమిచ్చి... ఆ దైవ ప్రతిబింబాన్ని భక్తితో కొలవడమే ఆలయ నిర్మాణ లక్ష్యం అని నీకు ఇదివరకే

బోధపడింది" అని కలుగజేసుకుని మరీ వివరించింది యక్షిణి అనురాగిణి.

"ఆలయం అంటే దేవుని సన్నిధానం. భక్తులు తమ పూజలను, మొక్కులను సమర్పించుకోడానికి అనువైన ప్రదేశం. దేవాలయం యొక్క శిఖరం, ప్రాకారాలు, స్తంభాలు, ఇతర కుడ్యాలు దేవతా మూర్తుల అవతారాలతో రూపొందించబడి ఉంటాయి".

"అకళంక శ్యామల! వాస్తుశాస్త్రం ప్రకారం... మానవ దేహంలో చిన్న భాగాలైన కేశములు, మెడ, మోకాలు, పాదాలు మినహాయిస్తే... దేహాన్ని ఎనిమిది విశాల భాగాలుగా విభజించవచ్చు. ఈ చిన్న భాగాలను సైతం కలిపితే తొమ్మిది భాగాలవుతుంది. దేవతామూర్తుల శిల్పాలను రూపొందిస్తున్నపుడు... సంప్రదాయంగా ఈ తొమ్మిది భాగాలను వినియోగిస్తారు" అని చెప్పింది యక్షిణి సురసుందరి.

"ఒకటి లేదా బహుఖనిజాలు కలిగి సహజంగా లభించే ఘన పదార్థమే శిల. భూమి యొక్క బాహ్య ఘనపొర శిలతో చేయబడింది. అందుకే ఆ ఘనపొరను 'శిలావరణం' అంటారు. శిలలు మానవ నాగరికతకు అతి ముఖ్యమైనవి" అని వివరించింది యక్షిణి రతిప్రియ.

"విగ్రహాలను రూపొందించడం, కుడ్యాలపై దేవతా ప్రతిమలను రూపొందించడం వంటి విషయాలను క్షుణ్ణంగా తెలుపుతుంది శిలాశాస్త్రం. శిల్పి యొక్క అంతరంగంలో ఏర్పడిన రూపాలకు ప్రతిబింబాలే 'ప్రతిమలు' అని వివరించింది" యక్షిణి మనోహరిణి.

"శిల్పి అంతరంగంలో ఏర్పడిన రూపాన్ని 'శిల్ప ప్రతిమహ జాయంతే' అని నిర్వచిస్తారు. శిల్పి యొక్క అంతర్వీక్షణం ద్వారా రూపుదిద్దుకున్న మాపక రూపం" అని అర్థం. ప్రతిమను రూపొందించడానికి ఉపయోగించే కొలతలను 'ప్రతిమ లక్షణం' అంటారు. శిల్పశాస్త్రంలో ఋషి శిల్పులు దీని గురించి వివరించారు" అని చెప్పింది యక్షిణి కామేశ్వరి.

దేవతా ప్రతిమలను రూపొందించడానికి కృష్ణఘటిక శిలలను ఉపయోగిస్తారు. శిలాద్రవం నుంచి రూపొందిన అగ్ని శిల ఘటికం. అధిక నాణ్యతతో, మన్నికతో కూడిన కిరణాల యొక్క సహజమూలం ఘటికం. ఉలితో చెక్కినప్పుడు ఈ శిలలు అగ్గికణికలను పుట్టిస్తాయి. అందుకే విగ్రహాల రూపకల్పనకు అనువైనది ఈ శిల. ఒక దైవాన్ని రూపొందించడానికి ఎంపిక చేసుకున్న శిలపై మరొక దైవరూపాన్ని చెక్కడానికి వీలు లేదు" అని వివరించింది యక్షిణి పద్మిణి.

"శ్యామల ! పురుష, స్త్రీ మరియు నపుంసక అను మూడు రకాల శిలలు ఉనికిలో ఉన్నాయి. విగ్రహంపై లోలకము యొక్క కదలికల ద్వారా శిల యొక్క లింగాన్ని నిర్ధారించవచ్చును.

ఒకవేళ లోలకము ఏక దిశలో కదిలితే ... అటువంటి శిలను 'పురుష శిల' అని అంటారు. ఒకవేళ వృత్త చలనాన్ని చూపిస్తే 'స్త్రీ శిల' అని అంటారు. ఇనుప లోహంతో బలంగా చెక్కినప్పుడు... శబ్దము మరియు అగ్గిరవ్వలు జనించినట్లైతే అది "పురుష శిల". దేవాలయంలో మూలదైవాన్ని రూపొందించడానికి ఈ శిలను ఉపయోగించవచ్చును. శబ్దము మాత్రమే జనించి, అగ్గిరవ్వలు జనించనట్లైతే... అటువంటి శిలను "స్త్రీ శిల" అంటారు. అమ్మవార్ల విగ్రహాలు, ఇతర విగ్రహాలను చెక్కడానికి ఈ శిలను ఉపయోగిస్తారు. శబ్దము, అగ్గి రెండూ జనించనట్లైతే అటువంటి శిలను "నపుంసక శిల" అని అంటారు. వేదికలు, మండపాలన రూపకల్పన కోసం ఈ శిలలను ఉపయోగించవచ్చు" అని వివరించింది యక్షిణి నాతి.

"శ్యామల! చెక్కుతున్నప్పుడు కొన్ని శిలలు లోహపు ధ్వనిని ఉత్పన్నం చేస్తాయి. ఈ శిలలన్నీ శక్తిని విడుదల చేస్తాయనేది శాస్త్రీయ వాస్తవం. ఈ శక్తిని 'వికిరణము' అంటారు. శిలలు, స్ఫటికాలతో సహా భూమిపై ప్రతీ పదార్థం ఈ శక్తిని విడుదల చేస్తుంది. శిలలు, స్ఫటికాల గుండా శక్తి ప్రవహిస్తున్నప్పుడు... పదార్థం శక్తిని మార్చుకుంటుంది. కాంతి అనేది ఓ శక్తి. కాంతి శక్తి స్ఫటికం గుండా ప్రవహిస్తున్నప్పుడు... శక్తిలో మార్పులు చోటుచేసుకుంటాయి. విద్యుచ్ఛక్తిని ప్రభావితం చేసే సమర్థత కలిగి ఉండడం వలన స్ఫటికము సాధారణంగా విద్యుత్ పరికరాలలో వాడబడుతుంది. అలాగే శిల కూడా శక్తిలో మార్పులు తీసుకొస్తుంది" అని చెప్పింది యక్షిణి కనకావతి.

"శిల్పకళ అతి కఠినమైంది. శిల్పాలు చెక్కేటప్పుడు శిల్పి ఏకాగ్రచిత్తంతో ఉండాలి. ఎంతో ఓర్పు, నేర్పు కలిగి ఉండాలి. ఒక శిల్పాన్ని మలుస్తున్నప్పుడు సూక్ష్మాతిసూక్ష్మమైన రేఖలు కూడా దృష్టిలో ఉండాలి. ఏ చిన్న పొరపాటు జరిగినా శ్రమ అంతా నిష్ఫలమవుతుంది. ఆలయాలలో అతిపెద్ద శిలలను చెక్కుతూ రూపొందిస్తారు" అని వివరించింది యక్షిణి అనురాగిణి.

"నీటి ప్రదేశాల వద్ద, అడవుల్లో, కొండలలో, లోయలలో... ఎక్కడైతే భూమి యొక్క అయస్కాంత తరంగం దట్టంగా ప్రవహిస్తుందో అటువంటి స్థలాలను ఆలయ నిర్మాణం కోసం ఎంచుకుంటాడు స్థపతి. పర్వత శిఖరమే ఆలయ గోపురం. పురాణగాథలను వివరిస్తున్న సన్నివేశాలు, చిత్రాలు కలిగి ఉండి చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉండాలి ఆలయ గోపురం" అని చెప్పింది యక్షిణి కనకావతి.

"శ్యామల! దేవాలయ నిర్మాణాన్ని రెండు ముఖ్య భాగాలుగా విభజించవచ్చు- ఒకటి భూ సమానాంతర ప్రణాళిక, రెండు-లంబ ప్రణాళిక. చతుర్భుజి, దీర్ఘ చతుర్భుజి, పంచభుజి, అష్టభుజి వంటి ఆకారాలను కలిగి ఉంటుంది. బ్రహ్మస్థానము, మండపాలు మొదలైనవి భూ సమానాంతర ప్రణాళికలో వస్తాయి. గోపురం, ముఖద్వారం, విమానం, ప్రాకారాలు లంబ ప్రణాళికలో వస్తాయి" అని యక్షిణి నాతి వివరించింది.

"బ్రహ్మస్థానం ఆలయంలో అతి ముఖ్యమైన ప్రదేశం. మూలదైవాన్ని ఇక్కడే ప్రతిష్ఠిస్తారు. బ్రహ్మస్థానం యొక్క పునాది వద్ద గర్భదాన సంస్కారం నిర్వహిస్తారు. ఈ సంస్కారం ఆలయంలో జీవాన్ని నింపుతుంది. ఈ సంస్కారంలో భాగంగా... భూమిని త్రవ్వి స్వర్ణ పేటికను అమర్చుతారు. పేటిక యొక్క అంతర్భాగం వాస్తుపురుష మండలాన్ని సూచిస్తున్నట్లుగా చిన్న భాగాలలో విభాజితమై ఉంటుంది. స్వర్ణపేటికలోని అన్ని భాగాలు మొదట పాక్షికంగా రథ రేణువులతో నింపబడతాయి. నక్షత్రాలను మరియు అదితి యొక్క ద్వాదశ పుత్రులను సూచించే ముప్పైరెండు చిన్నభాగాలలో... సంబంధిత దైవాన్ని కొలుస్తూ మంత్రాన్ని లిఖిత రూపకంగా నిక్షిప్తం చేస్తారు పండితులు" అని వివరించింది

యక్షిణి పద్మిని.

"చతుర్భుజి ఆకారాన్ని లిఖిస్తూ ప్రారంభిస్తాడు స్థపతి. చతురస్రం ప్రాథమిక ఆకారం. వృత్తం నుంచి ఆవిష్కృతమవుతుంది చతురస్రం.

వృత్తం యొక్క కేంద్రబిందువు నుంచి శక్తిరూపాలు విస్తృతి చెందుతాయి. వృత్తము మరియు బాణాకారము వాటి ఎదుగుదలలో, కదలికలో జీవితంతో సంబంధ కలిగి ఉంటాయి. విస్తృతి చెందుతున్న జీవితానికి అంతిమరూపం చతురస్రం. జననమరణాలకు అతీతమైన స్పష్టత చతురస్రం.

త్రిభుజి, షష్టమభుజి, అష్టభుజి, వృత్తం మొదలైన ముఖ్య ఆకారాలన్నీ చతురస్రం నుంచి ఆవిర్భవించినవే. చతురస్రాన్ని స్థపతి వాస్తుపురుష మండలం అని సంబోధిస్తాడు. వస్తు (అనగా రూపం కలిగిన పదార్థం), పురుష (విశ్వజీవి), మండలం (దీనిపై ఆలయ నిర్మాణం జరుగుతుంది). స్థపతి ఇప్పుడు ఓ వృత్తాన్ని గీసి... అందులో బహుభుజి ఆకారాన్ని లఖిస్తాడు. బహుభుజి యొక్క ఏదైనా ఒక్క కోణాన్ని ఎంచుకొని... ఇక్కడి నుంచి ఇతర కోణాలను రేఖలతో కలుపుతాడు. ఫలితంగా బహుభుజి అనేక త్రిభుజాలతో కనబడుతుంది. ప్రతీ ఒక్క త్రిభుజంలో... వృత్తాలను గీస్తాడు. విస్మయానికి గురిచేసే ఫలితం వస్తుంది. ఏ కోణం నుంచి లెక్కించినా వృత్తాల యొక్క అర్థవ్యాసం యొక్క కూడిక స్థిరాంకంగా ఉంటుంది" అని వివరించింది యక్షిణి అనురాగిణి.

"తులనాత్మక మాపకాలతో గీసిన రేఖలను శిల్పం యొక్క రూపకల్పనలో వాడుతారు. శిల్పం యొక్క భృకుటి నుండి 22.5 ఖండితముల కోణం వద్ద గీసిన రేఖ ధ్వజస్తంభం యొక్క శిఖను ఖండించాలి. కావున ధ్వజస్తంభం యొక్క ఎత్తు విగ్రహం యొక్క ఎత్తు ఆధారంగా నిర్ధారింపబడుతుంది. భూఅక్షము కూడా సూర్యుడికి 22.5 ఖండితముల కోణం వద్ద ఉంటుంది. గాన ఆలయంలో ధ్వజస్తంభానికి, ప్రధాన దేవతావిగ్రహానికి ఈ సారూప్యత ఏర్పరచి ఉంటారని విజ్ఞుల, మేధావుల అభిప్రాయం. ధ్వజస్తంభం గోపురంపై ఉండే కలశానికి సమరేఖలో ఉండాలి. కావున గోపురం యొక్క ఎత్తు మరియు దూరము ఆధారంగా ప్రధాన విగ్రహం మరియు ధ్వజస్తంభముల ఎత్తు నిర్ణయింపబడుతుంది" అని కొనసాగించింది యక్షిణి అనురాగిణి.

"శిల్పశాస్త్రంలో మాపక పరామితులను గురించి వివరించండి?" అని అభ్యర్థించింది సేవిత శివాని.

తల, అంగుళ మరియు యవ అనునవి విగ్రహం యొక్క మౌళిక మాపకాలు. అతి సూక్ష్మమైన మాపకం రథరేణువు. ఎనిమిది రథరేణువులు ఒక వెంట్రుక చివరతో సమానం. ఎనిమిది వెంట్రుక చివర్లు ఒక యవకు సమానం. నాలుగు యవలు ఒక అంగుళంతో సమానం. పన్నెండు అంగుళాలు ఒక తలతో సమానం. రెండు తలలు ఒక హస్తంతో లేదా ఇరవై అంగుళాలతో సమానం. ఒక హస్తం ఒక ధనుర్భాగంతో సమానం. నాలుగు హస్తాలు ఒక దండతో సమానం. ఎనిమిది దండలు ఒక రజ్జువుతో సమానం. శతరజ్జువులు ఒక యోజనతో సమానం. ప్రతీ ఒక్క మాపకం యొక్క ప్రత్యేక పరిమాణం కన్ననూ, వాటి గుణకారం మరియు తదనుగుణ పరిమాణాలు చాలా ముఖ్యం. విగ్రహం యొక్క శిరము-వక్షము-కరములు-కాళ్ళకు మాపక నిష్పత్తులు ఉంటాయి. అలాగే అతిసూక్ష్మమైన నాసిక, నఖములు, చక్షువులు మరియు వాటి ఆకారాల యొక్క మాపకాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పురుషదైవం విగ్రహం యొక్క ఎత్తు సాధారణంగా దశతలలు, ఆయన అర్ధాంగి యొక్క ఎత్తు నవతలలు, ఉపదైవాలు, ఇతర దేవతల ఎత్తు అష్టతలలుగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది" అని సావకాశంగా సమాధానమిచ్చింది యక్షిణి అనురాగిణి.

"శిల్పశాస్త్రం ప్రకారము... పవిత్ర గ్రంథాలలో సూచించిన మాపకాలతో, నిష్పత్తులతో రూపొందించబడిన విగ్రహం దైవికకళను, లక్షణాలను కలిగి ఉంటుంది. దివ్యమంగళ స్వరూపుడైన పరమాత్ముడు విగ్రహ రూపంలో దర్శనమొసగుతుంటాడు. ఈ ప్రక్రియ పవిత్రమైందే కాదు, దీనిలో శాస్త్రీయ మర్మము కూడా దాగి ఉన్నది. 'విజ్ఞానం శిల్పకౌశల్యం, జగత్సర్వం శుక్రమేవ భవతి' అని ఉద్ఘోషిస్తోంది శిల్పశాస్త్రం" అని యక్షిణి సురసుందరి వివరించింది.

"శిలల యొక్క విశ్వకిరణ సిద్ధాంతాన్ని వివరిస్తుంది శిల్పశాస్త్రం. శిలలన్నీ శక్తివంతమైనవని ఈ సిద్ధాంతం చెబుతుంది. సమస్త భౌతిక పదార్థముల వలెనే శిలలు కూడా అస్థిత్వ పదార్థాలు. కొన్ని రకాల శిలలు స్ఫటికంలో ఉంటాయి. కొన్ని రకాల శిలలు అధిక స్థాయిలో ఖనిజాలను కలిగి ఉంటాయి. ఈ కారణంగా శిలలు మానవులను ప్రభావితం చేస్తాయి. ఈ శిలలు శక్తి సాంద్రీకరణను పెంచి రుగ్మతలను హరిస్తాయి. మనసును ఉత్తేజ పరుస్తాయి. విద్యుత్ మరియు ఆయస్కాంతం నుంచి అగ్ని మరియు జలం, సూర్యుడు మరియు చంద్రుడు, పర్వతాలు మరియు లోయలు వంటి ప్రకృతి యొక్క గొప్ప ద్వంద్వాలలో శక్తుల యొక్క ధృవం ప్రతిబింబిస్తుంది" అని బోధించింది యక్షిణి రతిప్రియ.

సాధారణంగా... ఇంచుమించు 90% ప్రసరించే సమస్త విశ్వకిరణాలు దాదాపు 9% ఆల్ఫా పదార్థములు, 1% ఎలక్ట్రానులు కలిగి ఉంటాయి. విశ్వకిరణ పదార్థాలు అతిసూక్ష్మమైనవి, వేగవంతమైనవి. కావున మానవ శరీరం నుంచి సైతం చొచ్చుకెళ్తాయి. ప్రతీ రాత్రి మగతలో (గాఢనిద్రలో) ఉన్నప్పుడు కోట్లాది విశ్వకిరణ పదార్థములు శరీరం గుండా ప్రవహిస్తుంటాయి. ఈ కిరణాల శక్తి విద్యుదావేశితమైనది కాబట్టి మానవ జీవన వృద్ధికి అతి ముఖ్యంగా తోడ్పడుతుంది" అని యక్షిణి మనోహరిణి వివరించింది.

"పరమశివుడు ఉపాణువుల కన్ననూ సూక్ష్మమైనవాడు. అదే సమయంలో మేరువు కన్ననూ స్థూలమైనవాడు. అణువును సూచిస్తుంది శివలింగము. ధనాత్మక విద్యుదావేశితం కలిగిన పదార్థానికి శ్రీమహావిష్ణువు, శూన్య విద్యుదావేశతంగా కలిగిన పదార్థానికి (న్యూట్రాను) పరమశివుడు, ఋణాత్మక విద్యుదావేశితం కలిగిన పదార్థానికి (ఎలక్ట్రాను) సూచికగా బ్రహ్మదేవుడు నిలుస్తున్నారు. ఋణాత్మక విద్యుదావేశితాలను పరస్పరం పంచుకొని పరమాణువులుగా రూపొందుతాయి అణువులు. చక్రంగా సూచించబడుతుంది మహాశక్తి. విశ్వంలో అతి కీలకమైన పాత్ర పోషిస్తుంది

శ్రీమహాశక్తి" అని యక్షిణి పద్మిణి వివరించింది.

ఆద్యంతరహితమైన అగ్ని యొక్క విశ్వస్తంభంలా శివలింగము నిలుస్తుందని దయచేసి జ్ఞప్తికి ఉంచుకొనుము. సమస్త కారణాలకు కారణం ఈ శివలింగము. విశ్వస్తంభాన్ని వేదికగా వర్ణించింది అధర్వణ వేదం. ఈ వేదిక విశ్వానికి మరియు పదార్థ సృష్టికి ఆధారంగా నిలుస్తుంది. ఫలదీకరణ సామర్థ్యం యొక్క చిహ్నం ఇది. కృష్ణశివలింగాలు అత్యంత అరుదైనవి కావున వాటిని పరమపవిత్రంగా కొలుస్తారు. ఈ లింగాలు అత్యున్నతమైన రక్షణాత్మక శక్తులను కలిగి ఉంటాయి.

ఘటికశిలతో తయారు చేసిన లింగము కిరణాలను ప్రసరిస్తుంది. అగ్నిద్రవం (లావా) లేదా శిలాద్రవం నుంచి రూపొందబడుతుంది ఘటికశిల. కొన్ని సహస్రవర్షముల పాటు, కొన్ని లక్షలవర్షముల పాటు చల్లబడి, ఘనీభవించి సహజసిద్ధమైన కిరణచైతన్య పదార్థాలను (రేడియం, యురేనియం,తోరియం) కలిగి ఉంటుంది ఘటికశిల.

రెండు రకాల శివలింగాలు ఉనికిలో ఉన్నాయి. ఒకటి- కృష్ణవర్ణంలో అండాకారశిల. రెండవది- ఘనీభవించిన పాదరసశిల.

అండాకారంలో ఉండే లింగము "బ్రహ్మాండము"ను సూచిస్తుంది. ఆక్సీకరణ లోహము కలిగిన గూఢ స్ఫటికం అనే ఖనిజంతో సహజసిద్ధంగా రూపొందించబడ్డాయి ఈ విశాల అండాకార శిలలు. దాదాపు మరకతశిల సమాన సాంద్రత కలిగిన సూక్ష్మ స్ఫటికంతో ప్రధానంగా రూపొందించబడ్డాయి ఈ లింగాలు. ఈ శిలలు అరుణవర్ణ రేఖలు, వృత్తాలు కలిగి ఉంటాయి. ఈ గుర్తులను ఆధ్యాత్మికంగా పరమపవిత్రంగా కొలుస్తారు.

మూడు భాగాలను కలిగి ఉంటుంది శివలింగము. అధోభాగం చతుర్ముఖాలు కలిగి భూగర్భంలో ఉంటుంది. మధ్యభాగము అష్టముఖాలు కలిగి పీఠంపై ఉంటుంది. ఊర్ధ్వభాగం గోళంలా ఉండి పూజలందుకుంటుంది. గోళభాగం యొక్క ఎత్తు వృత్తంలో 1/3 వంతు ఉంటుంది. ఈ త్రిభాగాలు దిగువన బ్రహ్మను, మధ్యన విష్ణువును, ఎగువన పరమశివుడిని కలిగి ఉంటాయి. అర్చన సమయంలో సమర్పించిన నీరు ప్రవహించేందుకు వీలుగా కాలువ కలిగి ఉంటుంది పీఠము.

"ప్రకృతిలో జీవితం మరియు చైతన్యం యొక్క ఆరోహక శక్తిని సూచిస్తుంది శివలింగము. పర్వతాలు, ఉరుములు, వృక్షాలు, మనుషులలో ఇటువంటి ఆరోహకశక్తిని చూడొచ్చు. సుషుమ్న యొక్క ఊర్ధ్వదిశగా ఎగబాకుతుంది శివశక్తి. శ్రీమహాశక్తి యొక్క శక్తి సమాంతర మార్గాన పయనించి చక్రాల యొక్క పద్మాలను రూపొందిస్తుంది. దృఢమైన కదలికలను సృష్టించాలంటే ఈ రెండు శక్తులూ అవసరం".

సాలగ్రామ శిలను లేదా శంఖ, చక్ర, గదా, పద్మములు వంటి గుర్తులు కలిగిన శిలను విష్ణువు యొక్క ప్రతిరూపంగా కొలిచి ఆరాధిస్తారు. అరుణ, నీల, పీత, హరిత మరియు కృష్ణ వర్ణాలలో లభిస్తాయి సాలగ్రామాలు. వీటిల్లో నీలి, పీత మరియు కృష్ణ సామాగ్రామాలు అత్యంత పవిత్రమైనవి. పీత మరియు స్వర్ణవర్ణ సాలగ్రామాలను పరమపవిత్రంగా కొలుస్తారు. ఆరాధకులకు గొప్ప సంపదను, వృద్ధిని వరంగా ఇస్తాయి ఈ సాలగ్రామాలు. పృథ్వీమండలంలో ఈ శిలలు అత్యంత శక్తివంతమైనవి".

"దేవతా విగ్రహము మరియు గర్భాలయము ఎలా శక్తివంతం చేయబడతాయి?" అని యక్షిణి అనురాగిణిని ప్రశ్నించింది సేవిత శివాని.

"శ్యామల! భూమి యొక్క ఆయస్కాంత తరంగాలు దట్టంగా ప్రవహించే జల, అరణ్య, ఉద్యానవన, పర్వతం వంటి చోట్ల ఆలయ నిర్మాణ ప్రదేశాల ఎంపిక పట్ల నాకిప్పుడు పూర్తి అవగాహన ఉన్నది. పర్వత శిఖరమే గోపురం. ఈ గోపురము చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉండి పురాణగాథలను కలిగి ఉండాలి. ప్రధాన దైవానికి పురుషశిల వాడబడుతుంది. పీఠానికి స్త్రీశిలను, వేదికలకు, మండపాలకు నపుంసకశిలను వాడతారు. వాస్తు-పురుష-మండలం ప్రకారం ఆలయ నిర్మాణం జరిగిందిప్పుడు" అని యక్షిణి అనురాగిణి వివరించింది.

"దేవతా విగ్రహం లేదా గర్భాలయము ఎలా శక్తివంతం గావింపబడతాయో తిలకించుము. శక్తి సృష్టిలో మారుతాలు అసామాన్య పాత్ర పోషిస్తాయి. ఫలితంగా ఆలయాలకు జీవం వస్తుంది. అశాశ్వతులైన మనుషులుగానీ, శాశ్వతులైన దేవతలు గానీ, దివ్య మారుతాల యొక్క మానసిక శక్తిని మించలేరు. ఈ మారుతాల ఆదేశానుసారం వెలుగు, వేడి, అగ్ని, మరియు శక్తి ప్రధాన దేవతా విగ్రహానికి **20** మైళ్ళు ఎగువకు, **20** మైళ్ళు దిగువకు ప్రసరితమవుతాయి. ఈ మారుతాలు సైతం కాంతి వలెనే ఊహకందని వేగంతో సంచరిస్తాయి. క్షణానికి భూమిచుట్టూ **7,500** ప్రదక్షిణలు చేసి వస్తాయి. క్షణానికి **6.5** పర్యాయములు ఆలయం నుంచి సూర్యుడి వద్దకు వెళ్ళి వస్తాయి. ప్రతీదాంట్లోకి అతి తక్కువ పౌనఃపున్యంతో చొచ్చుకెళ్ళగలవు. వాటిని ఏదీ ఆపలేదు, ఎవరూ ఆపలేరు మరియు శక్తిహీనం చేయలేరు. **-40** ఖండితముల ఉష్ణం నుండి **+120** ఖండితముల ఉష్ణం వరకు తట్టుకొని జీవించగలవు. దశసహస్ర అడుగుల ఎత్తున మేఘ బిందువుల్లో లోతైన సముద్రగర్భాన మరియు అన్ని రకాల శిలల్లో మారుతాలు ఉనికిలో ఉంటాయి".

"ఓ అకళంక శ్యామల! ఈ నివాసాలలో విద్యుచ్ఛక్తి యొక్క ప్రసరణను సులువైన మార్గంలో అవగతం చేసుకొనుము. దీనికి సరైన పరిష్కారం చూపించడానికి ఆలయ రూపకర్త మరియు విద్యుత్ నిపుణుడు వారి నైపుణ్యాలను సంఘటితం చేస్తారు" అని యక్షిణి సురసుందరి వివరించింది.

"శ్యామల! ఈ ఆవాసాలలో విద్యుత్ తీగల అమరిక కుడ్యాల యొక్క అంతర్భాగాల నుంచి ఉంటుంది. ఈ తీగల నుంచి నిరంతర విద్యుత్ ప్రసరణ జరుగుతుంది" అని యక్షిణి నాతి చెప్పింది.

విద్యుత్ ప్రసారం జరుగుతున్న సమయంలో విద్యుత్ తీగలు ఆయస్కాంత క్షేత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ ఆయస్కాంత క్షేత్ర ఆవిర్భావాన్ని దిక్సూచి ద్వారా కనుగొనవచ్చు. దిక్సూచిలో ఓ చిన్న ముల్లు ఉంటుంది. ఆ ముల్లు ఓ సూక్ష్మ ఆయస్కాంతంగా పనిచేస్తుంది. ఆయస్కాంత క్షేత్రంలోని శక్తి మూలాన ముల్లు దిశను సూచిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే ముల్లు కదులుతూ విద్యుత్ ప్రవాహ మార్గాన్ని కనుగొనడంలో సహాయపడుతుంది. అతి విద్యుత్ ప్రవాహం వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి స్వయంచోదిత విద్యుత్ మీటను విద్యుత్ వలయావరోధకిగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. నష్టదాయక పరిస్థితిని గమనించి విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించడం ఈ మీట యొక్క ముఖ్యక్రియ.

"సన ఇంద్ర: శివ: సాక్షాప్పవద్
గోమద్వామ ఉరుధారేవ దోహతే"

అని అథర్వణ వేదంలోని మొదటి అధ్యాయంలోని మూడవ మంత్రము ఉద్ఘోషిస్తున్నది. పంటలు పండించుకోడానికి, గృహాలను కాంతిమయం చేసుకోడానికి మరియు యంత్రాలను, నడిపించుకోడానికి సహకరిస్తూ ఉండే విద్యుచ్ఛక్తి మన స్నేహితుడవు గాక! అనంతమైన విద్యుత్‌ను ప్రవాహితం చేసి జీవితంలో వెలుగులు, వృద్ధిని నింపుగాక! అతివేగంగా ప్రవాహితమయ్యే ఆకర్షణ మరియు వికర్షణ శక్తులు ఉరుమంతటి శక్తివంతమైన విద్యుత్‌ను ఉత్పన్నం చేస్తాయి అని మూడవ అధ్యాయంలోని ౯౯౯౯ మంత్రము వివరిస్తోంది. అతివేగంగా కదిలే సోముల (వివిధ రకాల ద్రవ ఇంధనాలు) చేత ప్రకాశించే విద్యుత్ కోసం ఉత్పన్నమయ్యే శక్తులు అనేకం.

"తావజ్రినం మండినం స్తోమ్యం మదింద్రం రథే వాహతో హర్యతా హరీ"

మూడవ అధ్యాయం యొక్క పదిహేనవ మంత్రము.

"యత్పర్వతే నా సమాశీత హర్యతా ఇంద్రస్య వజ్రా: శ్నథిత హిరణ్యాయా:" అనగా ఏ పదార్థం నుంచైననూ చొచ్చుకెళ్లే శక్తి విద్యుత్తుకు లేదని తెలుపుతున్నది. జలం నుంచి ఉత్పన్నమయ్యే విద్యుత్తును జలవిద్యుచ్ఛక్తి అని అంటారు. విద్యుత్తును కేవలం శక్తికేంద్రాల వద్ద విద్యుత్ జనక యంత్రాల చేతనే కాకుండా... నీటి యొక్క చలనశక్తి నుంచి, వాయువు నుంచి, సూర్యకిరణాల నుంచి మరియు భూతాప శక్తుల నుంచి సైతం ఆవిష్కృతం చేయవచ్చు" అని అథర్వణ వేదం స్పష్టంగా విశదీకరిస్తోంది".

విద్యుత్ ప్రవాహాన్ని మీట ద్వారా నియంత్రించవచ్చని సేవితశివాని అర్థం చేసుకున్నది. మీట విద్యుత్ వలయాన్ని తెరుస్తుంది, మూస్తుంది. వలయం తెరిచి ఉంటే విద్యుత్ ప్రవాహం జరుగదు. వలయం మూసి ఉంటే విద్యుత్ ప్రవాహం జరుగుతుంది. మానవుల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే విద్యుత్ ఉత్పత్తి, నిల్వ, ప్రవాహం వంటి అనేక విద్యుత్ సంబంధిత విషయాలను ప్రస్తావిస్తుంది అథర్వణ వేదం. ఆలయాలలో విద్యుచ్ఛక్తి ప్రసారం నిరంతరం జరుగుతూ ఉండాలి.

"అతి నిశిప్రదేశమైన గర్భాలయంలో శక్తివలయంపై మీట యొక్క ప్రాధాన్యతను మనమిప్పుడు చర్చిద్దాం" అని కొనసాగించింది యక్షిణి అనురాగిణి.

"శ్యామల! మేము అష్టలక్ష్ములమూ శ్రీయంత్రం యొక్క ముఖ్య రక్షకులమని గుర్తించుకొనుము. పత్తి వత్తులను ఆవు నెయ్యిలోగాని, నువ్వుల నూనెలో గాని తడిపి వెలిగించే దీపము శ్రీయంత్రంలో ఉన్న మిశ్రమ లోహాలను మరియు రత్నాలను శక్తివంతం చేస్తాయి. ఈ సహజమైన నూనెదీపాలు సానుకూల శక్తులతో నిండి మారుతాలను ఆకర్షిస్తాయి. ఈ మారుతాలు గర్భాలయంలోని విశ్వతరంగాల్లో సంచరిస్తుంటాయి. సానుకూల విశ్వతరంగ శక్తి ప్రవాహానికి ఈ దీపాలు మీటల్లా పనిచేస్తాయి" అని యక్షిణి సురసుందరి కల్పించుకొని మరీ వివరించింది.

"సానుకూల శక్తిపై నాకు వివరణ ఇవ్వండి?" అని యక్షిణి సురసుందరిని అభ్యర్థించింది సేవిత శివాని.

"లోతుగా నిగూఢమై ఉన్న ఆధ్యాత్మిక జ్ఞానంతో ప్రశస్తమైన సమయంలో మనం ఉనికిలో ఉన్నాము. సృష్టిలోని ప్రతీదానికి ఆధారమైయున్న శక్తి నమూనాలు తెలుసుకోవడం ఈ ఆధ్యాత్మిక జ్ఞానం యొక్క ప్రాథమిక మరియు ముఖ్యభాగం కావొచ్చు. సమస్త జీవానికి మరియు సృష్టికి ఆధారం రేఖాగణితం. సృష్టి యొక్క విశిష్టత పదార్థం కాదు, పదార్థం వెనక ఉండే రేఖాగణిత శక్తి. రేఖాగణితం ఓ శక్తిశాస్త్రం. నిర్దుష్టమైన ఆకారం, పరిమాణం, కోణం, నిష్పత్తి, కదలిక, వర్ణం, శూన్య సూత్రాల ద్వారా రేఖాగణిత శాస్త్రం విశాల స్థాయిలో లాభదాయక ప్రభావాలను సృష్టిస్తుంది. ప్రపంచాన్ని సృష్టించే జీవశక్తి లక్షణాలను కనుగొనడానికి, ఉనికిలోకి తీసుకురావడానికి, ప్రవాహితం చేయడానికి కావల్సిన శక్తి ప్రభావాలను సృష్టించే సామర్థ్యం పవిత్ర రేఖాగణిత శాస్త్రానికి ఉన్నది. అత్యద్భుతమైన రేఖాగణితం యొక్క ప్రతిఫల రూపాలే అదృశ్య సూక్ష్మజీవాలు మరియు విశ్వశక్తులు. నీటి పరమాణువులు, కర్బన అణువులు, ప్రాణ్యములు (ప్రోటీనులు), క్రిములు (వైరస్), కణాలు మరియు కణజాలాలు జీవనచక్రంలో వాటి పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నాయంటే... దానికి కారణం వాటి నిర్దుష్ట ఆకారాలు".

మానవ అవయవ ఆకారాలు మరియు మారుతాల మధ్య నిత్య సంఘర్షణ జరుగుతూ ఉంటుంది. మానవ శరీరంలో వివిధ ఆకారాలలో రూపొందించబడ్డ వేర్వేరు అవయవాల యొక్క క్రియా లక్షణాలను నిర్దేశిస్తాయి మారుతాలు (అదృశ్య సూక్ష్మజీవాలు). మారుతాల చేత విడుదలవబడే శక్తి ఆరోగ్యకర జీవన పురోగమనానికి కావల్సిన సూక్తులను బోధిస్తుంది. ఆలయాల్లో చమురుతో వెలిగే దీపాలు మరియు అదృశ్య సూక్ష్మజీవాలు విద్యుదాయస్కాంత శక్తిని విడుదల చేస్తాయి.

వైదిక శక్తి చిహ్నము-యంత్రము. వివిధ రకాలుగా సూక్ష్మశక్తులను సూచించే బిందువులు, రేఖలు, త్రిభుజాలు, చతుర్భుజాలు, వృత్తాలు, పద్మాలతో రూపొందించబడి ఉంటుంది యంత్ర మండలము. ప్రతీ ఒక్క ఆకారం ఓ ప్రత్యేక ప్రాశస్త్యం మరియు శక్తి నమూనాను

విడుదల చేస్తుంది. ప్రతీ యంత్రము కేంద్ర బిందువుతో మొదలై బాహ్యా చతుర్భుజితో అంతమవుతుంది. ఈ నమునా సరైన మోతాదులో సూక్ష్మశక్తిని విడుదల చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సూక్ష్మంతో మొదలై స్థూలంతో అంతమయ్యే... వాయువుతో మొదలై భూమితో అంతమయ్యే... విశ్వావిర్భావాన్ని సూచిస్తుంది యంత్రము. సరైన రేఖలతో, ఆకారంతో రూపొందించబడ్డ యంత్రము ఓ గొప్ప సంతృప్తి, ఏకాగ్రత మరియు ధ్యానపరికరంగా పని చేస్తుంది.

"అత్యంత విశిష్టమైన యంత్రము- శ్రీయంత్రము (త్రిపుర సుందరి యంత్రము). సమస్త విశ్వానికి చిహ్నము ఈ యంత్రము. సూక్ష్మ, స్థూలానికి మధ్య అభేదాన్ని సాధకుడికి జ్ఞప్తికి తేవడంలో పనిచేస్తుంది. అధో, ఊర్ధ్వ లోకాలను కలిపే పవిత్ర రేఖాగణితం యొక్క విశ్వ శాస్త్రము శ్రీయంత్రము. భూమాపక గణితశాస్త్రం, ప్రాచీన ఖగోళశాస్త్రం, మాపకశాస్త్రం, సూచనాత్మక శాస్త్రం, ప్రతిధ్వని శాస్త్రం మొదలైనవి కూడా యంత్రములో నిక్షిప్తమై ఉంటాయి".

"నేను సూచించిన శాస్త్రాల పట్ల నీకు ఎంత అవగాహన ఉందో తెలుసుకోవాలని నాకు కుతూహలంగా ఉంది" అని సేవిత శివానిని ప్రశ్నించింది యక్షిణి సురసుందరి.

భూమాపక గణితశాస్త్రం భూమి యొక్క వైశాల్యం, కొండలు, గుట్టలు, లోయల యొక్క పరిమాణాలు, సముద్రాలు, కోణాలు మొదలైన వాటికి సంబంధించిన కొలతల గురించి వివరంగా తెలుపుతుంది.

ఋతువులు మరియు కొలతలకు సంబంధించిన శాస్త్రం మాపకశాస్త్రం.

అర్థవంతమైన చిహ్నాలను, నిగూఢార్థం గల స్వరూపాలను సూచించే శాస్త్రం- సూచనాత్మక శాస్త్రం.

ఏదైనా ఓ సంగీత వాయిద్యాన్ని వాయిస్తున్నప్పుడు లేదా వారధిపై సైనికులు ఏకసమయాన కవాతు చేస్తున్నప్పుడు లేదా ఎవరైన అరిచినప్పుడు లేదా దృఢమైన పదార్థాలు (ముఖ్యంగా లోహాలు) ఒక నిర్దుష్ట వేగంతో, బలంతో కదిలినప్పుడు ధ్వని పుడుతుంది. ధ్వని ఆవిర్భావం అనేక రకాలుగా జరుగవచ్చు. ఇలా ధ్వనికి సంబంధించిన శాస్త్రాన్ని 'ప్రతిధ్వని శాస్త్రం' అంటారు" అని సమాధానం ఇచ్చింది సేవిత శివాని.

సేవిత శివాని సమాధానాలు సావకాశంగా విని ఎంతో సంతోషించిన యక్షిణి సురసుందరి ఇలా అంది... "నీ అవగాహన అత్యద్భుతంగా ఉన్నది. మనమింకా ముందుకు వెళదాం. సృష్టి, స్థితి, లయలతో కూడుకున్నది ఈ విశ్వం. శ్రీచక్రంలో ఇవి మూడు వృత్తాలుగా సూచనాత్మకంగా ఉంటాయి. విశ్వానికి సూచికలు ఈ మూడు వృత్తాలు. కొద్దిగా ఎత్తుకు లేపితే ఈ వృత్తాలు... సమస్త విశ్వాన్ని తులనాత్మకంగా ఉంచే సుమేరు పర్వతానికి సూచికగా నిలుస్తాయి. ద్వికోణపు శ్రీచక్రాన్ని ముక్కోణపు ఆకారంగా మరల్చితే మహామేరుపర్వతానికి సూచికగా నిలుస్తుంది. శ్రీయంత్రం లేదా శ్రీచక్రం మూడు ఆకారాలలో ఉంటుంది. మొదటిది అతి సాధారణమైన సమతల ఆకారం. రెండవది చతుర్ముఖ త్రిభుజాకారం. మూడవది అతి అరుదైన గోళాకారం.

నవ అంతర్బంధీకృత త్రిభుజాలను కలిగి ఉంటుంది శ్రీయంత్రం. కావున దీనిని నవయోగి చక్రం అంటారు. మానవదేహంలోని నవరంధ్రాలకు సూచిక ఈ నవయోగి చక్రం. ఈ చక్రము మూడు కూడళ్ళతో మానవదేహమర్మము కలిగి ఉంటుంది. అష్టదిక్కులతో చతుర్భుజిని కలిగి ఉంటుంది శ్రీయంత్రం యొక్క బాహ్యాభాగం. ఈ చతుర్భుజి భౌతిక దేహానికి సూచికగా నిలుస్తుంది. ఈ అష్టదిక్కులకు అధిపతులుగా ఉన్న దేవతలను దిక్పాలకులంటారు.

ఉత్తర దిక్పాలకుడు కుబేరుడు, ఈశాన్య దిక్పాలకుడు ఈశానుడు, తూర్పు దిక్పాలకుడు ఇంద్రుడు, ఆగ్నేయ దిక్పాలకుడు అగ్ని, దక్షిణ దిక్పాలకుడు యముడు, నైరుతి దిక్పాలకుడు నిర్రుతి, పడమర దిక్పాలకుడు వరుణుడు, వాయువ్య దిక్పాలకుడు వాయువు.

ఈ అష్ట దిక్పాలకులు మన భౌతిక దేహ రక్షకులు.

అత్యున్నత శక్తికి మూలం శ్రీయంత్రం. తరంగ, కిరణ రూపాలలో మరోరకమైన పదార్థం ఈ శక్తి.

సమబాహు త్రిభుజం స్పష్టమైన, దృఢమైన ఆకారం. రేఖా గణితంలో అత్యంత సులువైంది, దృఢమైంది, అతి సాధారణమైంది త్రిభుజం. నవ త్రికోణాల మధ్య మహోన్నతమైన సంబంధం ఉంది. ప్రతీ ఒక్క త్రిభుజం సామూహిక బిందువుల ద్వారా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ త్రిభుజాలతో బంధీకృతమై ఉంటుంది. బిందువులు త్రికోణాలను ఒక చోట బంధీకృతం చేసి ఉంచుతాయి. ఈ నవ త్రికోణాల అమరిక అత్యంత పటిష్టంగా ఉంటుంది. ఏ ఒక్క త్రికోణాన్ని కదిలించాలన్నా మిగిలిన అనీ త్రిభుజాలనూ కదలించాలి. రెండు అతి పెద్ద త్రికోణాలు వృత్తం ఆవల మూడు చోట్ల వృత్తాన్ని తాకుతూ... అమర్చబడి ఉంటాయి. ప్రతీ ఒక్క త్రికోణపు శిఖ, మరో త్రికోణపు పీఠంతో ముడిపడి ఉంటుంది. సమస్త త్రికూడలులు ఉమ్మడి బిందువు వద్ద కలుస్తాయి. గణిత ప్రకారంగా చెప్పాలంటే... ఇది సాధ్యం కాదు.

నవత్రిభుజాలు సంయుక్తంగా అంతర్బంధీకృతమై ఉంటాయి. నాలుగు త్రిభుజాలు ఊర్ధ్వముఖంగా... ఐదు త్రిభుజాలు అధోముఖంగా ఉంటాయి. ఈ నవత్రిభుజాల అతి వ్యాప్తత మూలాన నలభై మూడు త్రిభుజాలు ఏర్పడుతాయి. ప్రతీ ఒక్క త్రిభుజం మూడు కోణాలను కలిగి ఉంటుంది. ఈ మూడు కోణాలు జ్ఞానాన్ని, క్రియను, ఇచ్ఛను సూచిస్తాయి. నాలుగు ఊర్ధ్వముఖ త్రిభుజాలు శివుడికి (అనగా పురుషశక్తికి), ఐదు అధోముఖ త్రిభుజాలు శ్రీమహాశక్తికి (అనగా స్త్రీ శక్తికి) సూచికగా నిలుస్తాయి. సమస్త విశ్వం శివశక్తుల నుంచి ఆవిర్భవించిందని సూచిస్తాయి ఈ త్రిభుజాలు. శేషంగా అధోముఖంగా ఉన్న త్రిభుజం ప్రకృతి మాతను సూచిస్తుంది. మనం ఈ ప్రకృతిలో జీవిస్తూ... ఇది మాత్రమే అసలైన ప్రపంచమనే భావనలో ఉంటుంటాం. ఈ భావననే "మాయ" (అజ్ఞానం) అంటారు. మనం ఒక్క పర్యాయం ఈ అజ్ఞానం నుంచి బయటపడితే... శివశక్తులను గ్రహించవచ్చు.

శ్రీయంత్రానికి సరిగ్గా మధ్యలో బిందువు ఉంటుంది. ఆసీనులై కళ్ళు మూసుకొని బిందువును భృకుటిన ఊహించడం మొదలుపెట్టండి. ఈ ప్రదేశం సహస్రార చక్రాన్ని సూచిస్తుంది. ఈ సహస్రార చక్రము మీద ధ్యానాన్ని కేంద్రీకృతం చేసినప్పుడు మాయలో నుంచి మనం బయటపడి మన అంతరాత్మ సర్వవ్యాప్తమైన పరమాత్మతో అనుసంధానం చెందుతుంది. దీనినే "సమాధి స్థితి" అంటారు. కావున సమస్త మానవాళి పరమాత్మునిలో ఐక్యమవడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది శ్రీయంత్రం.

శ్రీయంత్రం యొక్క పదహారు పూరేకులు కామం, బుద్ధి, అహంకారం, శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం, చిత్తం, ధైర్యం, స్మృతి, నామం, బీజం, ఆత్మ, అమృతం మరియు శరీరాన్ని సూచిస్తాయి. ఈ పదహారు వేర్వేరు శక్తుల ద్వారా బాహ్య ప్రపంచాన్ని అర్థం చేసుకొని సంభాషిస్తుంది మానవ ఆత్మ. ధ్యానం ద్వారా మరియు శరీరంలో చక్రాల యొక్క శక్తిని సమతుల్యం చేయడం ద్వారా ఈ మూలకాలపై నిగ్రహాన్ని సాధించవచ్చు. ఈ విధంగా చేయడం ద్వారా సామాన్య మానవుడికి సైతం అతీంద్రియ శక్తులు ఒనగూరుతాయి. ఈ అతీంద్రియ శక్తులనే "సిద్ధులు" అంటారు. అంతర్ వృత్తం యొక్క ఎనిమిది పూరేకులు ఎనిమిది సిద్ధులను సూచిస్తాయి. అనిమ, లఘిమ, గరిమ, మహిమ, ఈశత్వం, వాస్తవం, ప్రాకామ్య మరియు ఇచ్ఛ అనునవి ఎనిమిది సిద్ధులు.

గ్రహించిన వివరణకు సంతృప్తి చెందుతూ... "శ్రీయంత్రం ఎలా పనిచేస్తుందో తెల్పుము?" అని యక్షిణి నాతిని ప్రశ్నించింది సేవిత శివాని.

"కాలచక్రం యొక్క అతివ్యాప్తి మరియు విశ్వ యుగాల యొక్క పునరావృతం ఆలయంగా రూపుదాల్చింది. ఆలయం యొక్క వేర్వేరు స్థానాలలో వేర్వేరు పరిమాణాలలో శిల్పకళా సౌందర్యం కనిపిస్తుంది. సమయబంధిత విశ్వము వృత్తమని ఆలయం చెబుతుంది. దీర్ఘ పరిధిలో... నాలుగు విశ్వయుగాలు పునరావృతమవుతుంటాయి. సంకుచిత పరిధిలో... మానవులు పునర్జన్మిస్తుంటారు. ఋతు, సోమ, దివారాత్ర, శ్వాస చక్రాలు ఉన్నాయి. ఆలయంలో ప్రతీ భాగానికి, ప్రతీ కోణానికి నిర్దుష్ట నిష్పత్తి మాపకం ఉంటుంది" అని సమాధానమిచ్చింది యక్షిణి నాతి. ఇది స్వస్తిక చిహ్నంగా కైలాసం పర్వత పడమట ముఖాన స్పష్టంగా కనిపిస్తుంది.

"రూపశక్తి"గా లేదా "ఆకారశక్తి"గా యంత్రం ఎలా పనిచేస్తుంది అనే విషయాన్ని విశ్వకిరణ సిద్ధాంతం వివరిస్తుంది. ఆలయంలో ఇనుము వంటి లోహాల వాడుక గురించి వివరిస్తుంది ఈ సిద్ధాంతం. సహజంగా ఇనుము అపరిశుద్ధ లోహము. ఇనుము అధమ మరియు కలుషిత శక్తులను ఆకర్షిస్తుందని స్థపతి వివరిస్తున్నాడు. ఆలయ ప్రధాన విగ్రహానికి, గోపురానికి, అంతర్ కుడ్యాలకు సాధారణంగా స్వర్ణ, రజత, తామ్ర పూతలను వేస్తుంటారు. ఉత్సవ విగ్రహాలు సైతం స్వర్ణ, రజత లేదా తామ్రములతో చేయబడతాయి. ఈ మూడు ప్రత్యేక లోహాలు ఉన్నత సానుకూల శక్తులను మాత్రమే స్వీకరిస్తాయి. సూర్య కిరణాలను సైతం దట్టంగా కేంద్రీకృతం చేసి ఆ పరిసరాలలో ఔషధ గుణాలను నింపుతాయి. ఇటువంటి పరిసరాలలో ఉండి నిర్వహించే అర్చనలు, ఆరాధనలు విశేష ఫలితాలను ఇస్తాయి. అతి ముఖ్యంగా నాడీమండల వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఫలితంగా మానసిక, శారీరక సంతులత ఏర్పడుతుంది. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు తమ చుట్టూ ఉన్నవారిని కూడా సానుకూల దృక్పథంతో చైతన్యవంతుల్ని చేసి సమాజశ్రేయస్సుకు తోడ్పడతారు. ఆలయ శంకుస్థాపన సమయంలో, విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో, ద్వారం ఏర్పాటు చేసే సమయంలో అంతర్గత ఆయస్కాంత శక్తిని పెంపొందించడానికి స్వర్ణ, రజత, తామ్రములతో పాటు రత్నాలను కూడా పొందుపరుస్తుంటారు. శ్రీయంత్రం యొక్క బహు త్రిభుజాలు శబ్ద తరంగాలను పుట్టిస్తాయి. ఈ శబ్ద తరంగాల పౌనఃపున్యాన్ని త్రిభుజాల చుట్టూ ఉన్న వృత్తాల ద్వారా గుణిస్తారు. **3.1416**ను మౌళిక మాపకంగా పరిగణనలోకి తీసుకుంటారు. **3.1416** అన్న విలువ తరంగ పౌన్ఃపున్య వేగాన్ని సూచిస్తుంది. ఇలా వేగం క్షణానికి ఆరు రెట్లు ఉంటుంది.

**3.1416**ను **6**తో గుణిస్తే **201.0624** సంఖ్య **45** వస్తుంది. క్షణానికి తరంగ పౌనఃపున్య వేగం **201.0624**ఎఓ అని అర్థం.

జీవితమే గనక అంత సరళమైంది అయితే... పుష్పవర్ణాలను నిర్దుష్ట పద్ధతిలో నిర్వచించగలిగి ఉండే వాళ్ళం. ఇంద్రధనస్సులోని వర్ణాలను పోలి, సుందరంగా ఉంటాయి పుష్పాలు. వాతావరణంలోని మార్పులు శ్వేత కలువ పుష్పం యొక్క అసలు సిసలైన సహజ వర్ణాన్ని సైతం మార్చవచ్చు. ముందుగా పుష్పం యొక్క అసలైన వర్ణాన్ని గమనించండి. నీలి వర్ణం నెమ్మదిగా ఊదా రంగుకి మారుతుంది. సాధారణంగా, సహజంగా ఇలాంటి మార్పు వసంతం యొక్క ప్రారంభ దశలో జరుగుతుంటుంది. మధ్య వేసవిలోకి వచ్చేసరికి ఇలాంటి మార్పు ఉండదు. వేసవికాలంలో పగళ్ళు దీర్ఘంగా, ఉష్ణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో నీటి కలువలు సంపూర్ణంగా విచ్చుకొని ఉంటాయి. కానీ సూర్యతాపం వలన వాటి నిగారింపు క్షీణించినట్టే పుష్పాలన్నిటి నిగారింపు సైతం క్షీణిస్తుంది. ఉష్ణతాపం తీవ్రమైనప్పుడు వర్ణ నిగారింపును కాపాడే లక్షణాలు పుష్పాల్లో దహించుకుపోతాయి. ఈ కారణం చేత ప్రకృతిలోని మార్పులు పుష్పవర్ణాల్లో కూడా మార్పును తీసుకొస్తాయి. ఈ జపాకుసుమ పుష్పాలను ఒకసారి వీక్షించండి. ఉదయాన శ్వేతవర్ణంలో ఉంటాయి. మధ్యాహ్నం అవుతున్నా కొద్దీ కమల వర్ణాన్ని సంతరించుకొంటాయి.

బాష్పోత్సేకం అనే పద్ధతి ద్వారా వృక్షము నీటిని మూలాల వ్యవస్థ నుంచి పీల్చి కొమ్మలకు, ఆకులకు పంపిస్తుంది. ఇక్కడ బాష్పీభవనం అనే చర్య ద్వారా నీరు ఆవిరైపోతుంది. వర్ణభరిత నీటిని స్వీకరించినప్పుడు... నీరు వృక్షపు కణజాలాలలోకి వెళ్ళి సమీకృతమవుతుంది. ఈ నీటి వర్ణం పుష్పంలో కనిపిస్తుంది. కొన్నిసార్లు పుష్పం మొత్తం ఈ వర్ణాన్ని సంతరించుకుంటుంది. మరికొన్ని సందర్భాలలో పుష్పంలోని కొన్ని భాగాలు మాత్రమే ఈ వర్ణంలోకి మారతాయి.

మరో ఆసక్తి గొల్పే అంశం ఏంటంటే... పుష్పాలే కాదు బహు జంతుజాతులకు సైతం శరీరవర్ణాన్ని మార్చుకునే సామర్థ్యం ఉంటుంది. ఈ రకంగా శరీరవర్ణంలో మార్పులు జరుగుతున్న సమయంలో జంతువులో ఏవో అతీంద్రియ శక్తులు ఉన్నట్టు అనిపిస్తుంది. జంతువులు

సంతరించుకునే వర్ణం పరిసరాల్లోని వర్ణానికి జతకుదురుతుంది. ఈ రకంగా వర్ణాలు జత కుదరడం వలన విపత్కర పరిస్థితుల్లో వేటగాళ్ళు మరియు ప్రాణహాని కలిగించే జంతువుల నుంచి సులువుగా తప్పించుకోగలవు. భగవంతుడు సృష్టించిన ప్రకృతి రమ్యమైనది, మనోహరమైనది, ఆకర్షణీయమైనదే కాదు ఆశ్చర్యకరమైనది కూడా. ఆ సృష్టికర్త జీవజాతులను సృష్టించాడు. వాటిని అవి కాపాడుకుంటూ... మనుగడ సాధించే విధంగా అవకాశం కూడా కల్పించాడు.

శ్యామల! ఈ రత్నాలను వీక్షింపుము. ఈ రత్నాలు అసామాన్య కాంతులీనుతుంటాయి. కాంతిలో మార్పులకు అనుగుణంగా స్వచ్ఛమైన రత్నాలు వివిధ వర్ణాలలో ప్రకాశిస్తాయి. ఉజ్వల కాంతిలో ఇంద్రనీలము శోభను కోల్పోతుంది. కానీ కెంపు మరియు ఇంద్రపీతము అమిత శోభాయమానంగా ప్రకాశిస్తుంటాయి. దీనికి కారణం వర్ణపటం యొక్క అధిక ఉష్ణంలో ఉజ్వల కాంతికి అధిక శక్తి ఉంటుంది. అన్ని పౌన:పున్యాలను స్వీకరిస్తుంది గాన  అరుణ రత్నం తత్సమాన వర్ణంలో కనిపించడానికి కారణం. నీలి తరంగ దైర్ఘ్యములు అధికంగా ఉన్నప్పుడు రత్నాలు నీలివర్ణంలో కనిపిస్తాయి. అదే అరుణ తరంగదైర్ఘ్యాలు అధికంగా ఉన్నప్పుడు అరుణవర్ణంలో కనిపిస్తాయి" అని యక్షిణి పద్మిణి వివరించింది.

"ఉష్ణంలో మార్పుల మూలాన లోహాలు కూడా వర్ణమార్పులకు లోనవుతాయా?" అని అడిగింది సేవిత శివాని.

"ముమ్మాటికీ వర్ణమార్పులకు లోనవుతాయి. వేడి లోహపదార్థం నుంచి వస్తున్న కాంతివర్ణం యొక్క మూలం ఉద్గమనంలో ఉంది. వర్ణపటం ద్వారా నిర్దేశింపబడిన వర్ణాన్ని లోహాలు సంతరించుకొంటాయి. ఈ లోహ పదార్థాలు స్వయంగా కాంతిని వెదజల్లుతాయి. చెప్పినంత సులువుకాదు మిశ్రిత లోహాలను రూపొందించడం. మిశ్రమ లోహాన్ని రూపొందించే ముందు... ఆ నిర్దుష్ట లోహాల మధ్య చర్య, ప్రతిచర్యలను ముందుగా విశ్లేషించాలి లోహ శాస్త్ర నిపుణులు. అవాంఛిత నిష్పత్తులలో మేళవింపు కాబడే మిశ్రమ లోహాలు మరీ సున్నితంగా లేదా మారీ కఠినంగా రూపొందవచ్చు. వీటితో వాడే ఇతర పదార్థాలు కూడా మిశ్రమ లోహాలను ప్రభావితం చేయవచ్చు" అని సంతోషంగా సమాధానమిచ్చింది యక్షిణి పద్మిణి.

"పట్టకం ద్వారా కాంతి ప్రయాణించినప్పుడు ఇంద్రధనస్సులోని వర్ణాల వలె బహువర్ణాలు ఆవిష్కృతమవుతాయి. కొన్ని వర్ణాలను వృత్తంగా మలచినట్లైతే "వర్ణచక్రం" ఏర్పడుతుంది. కాంతి యొక్క రెండు నిర్దేశిత వర్ణాలను మేళవిస్తే శ్వేతవర్ణం ఏర్పడుతుంది. పరివర్తన లోహాలు కలిగిన సంకీర్ణ అణువులు సాధారణంగా వర్ణ భరితంగా ఉంటాయి".

సంఘటిత పదార్థానికి లిగ్నాడ్స్ సంబంధించిన విషయాలు తెలుసుకోగోర సేవిత శివాని ఉత్సాహంతో ఇలా అడిగింది... "ఓ యక్షిణి పద్మిణి! శక్తులపై దేవీ కక్ష్య యొక్క వివిధ ప్రభావాలను దయచేసి వివరించుము?"

"శ్యామల! అణువులో ఋణాత్మక విద్యుత్ పదార్థాలను కనుగొన అధిక అవకాశం ఉన్న ప్రదేశాన్ని కక్ష్య అంటారు. ఈ దేవీ కక్ష్య పరివర్తన లోహాలకు ప్రత్యేక లక్షణాలను కల్పిస్తుంది. రసాయనిక శాస్త్రం ప్రకారం సమన్వయ వర్గీకరణ బంధనం ద్వారా లోహపు అణువునకు ఉ పాణువును గానీ లేదా పరమాణువును గానీ జోడించినట్లైతే దాన్ని సమూహ పదార్థం లిగ్నాడ్స్ అంటారు. దేవీ కక్ష్య యొక్క కేంద్రక అణువు యొక్క శక్తులపై వేర్వేరు సంఘటిత పదార్థాలు లిగ్నాడ్స్ వేర్వేరు ప్రభావాలు చూపిస్తాయి. దేవీ కక్ష్యలు రెండు సమూహాలుగా విభాజితమైనపుడు... బలమైన విద్యుత్ క్షేత్రాలను కలిగిన కొన్ని సంఘటిత పదార్థాలు లిగ్నాడ్స్ అధిక శక్తి అంతరానికి దారి తీస్తాయి. మిగిలినవి బలహీనమైన విద్యుత్ క్షేత్రాలు కలిగి సూక్ష్మ అంతరాలను మాత్రమే సృష్టిస్తాయి" అని వివరించింది యక్షిణి పద్మిణి.

అంతరం యొక్క పరిమాణం శోషణమవబోయే కాంతి యొక్క తరంగదైర్ఘ్యాన్ని నిర్దేశిస్తుందని గుర్తుంచుకొనుము. పరివర్తన లోహాలతో సంఘటిత పదార్థాలు లిగ్నాడ్స్ బంధీకృతం అయినప్పుడు ఆ పదార్థంలో లిగ్నాడ్స్ ఋణాత్మక విద్యుత్ పదార్థాలు మరియు లోహపు అణువు యొక్క దేవి కక్ష్యలోని ఋణాత్మక విద్యుత్ పదార్థాలు వికర్షితమవుతాయి. ఇది దేవి కక్ష్య యొక్క శక్తిని పెంచుతుంది. శూన్యంలో దేవి కక్ష్య అమర్చబడ్డ తీరును బట్టి కారణంగా.... బంధనము సమస్త శక్తులను ఒకే విధంగా, ఒకే స్థాయిలో బలీయం చేయదు. ప్రత్యామ్నాయంగా... ఈ శక్తులను రెండు సమూహాలుగా చీలుస్తుంది బంధనం. పరివర్తన లోహాల అణువు యొక్క స్వభావాన్ని బట్టి, వాటి ఆక్సీకరణ స్థితిని బట్టి మరియు సంఘటిత పదార్థం లిగ్నాడ్స్ యొక్క స్వభావాన్ని బట్టి వాటి మధ్య శక్తి అంతరం యొక్క పరిమాణం పెరుగుతుంది.

కాంతి యొక్క తరంగ దైర్ఘ్యము తనతో పాటు ప్రత్యేక నిర్దుష్ట శక్తిని పొందుపరుచుకొని ఉంటుంది. దృశ్యమాన ప్రదేశంలో అరుణకాంతికి అతితక్కువ శక్తి ఉంటుంది. వంగపండురంగుకి అత్యంత ఎక్కువ శక్తి ఉంటుంది. అరుణకాంతి కన్ననూ పీతకాంతికి ఎక్కువ శక్తి ఉంటుంది.

మానవశరీరం అనేక పదార్థములతో, ధాతువులతో నిర్మించబడింది. వాటిల్లో స్వర్ణం కూడా ఒకటి. రక్తంలో అతితక్కువ పాళ్ళలో స్వర్ణం ఉంటుంది. కొన్ని లోహాలలో మార్పు చెందే ఆమ్లజనీకరణం వాటిని ధనధ్రువీకరిస్తుంది. వర్ణ మార్పునకు గురయ్యే లోహాలలో ప్రతిచర్యిత లోహమైన బెటున్యం టైటానియం ఓ చక్కటి ఉదాహరణ. సాధారణ స్థితుల్లో ఇది బంగారు వర్ణంలో కనిపిస్తుంది కానీ ఇతర తరంగ దైర్ఘ్యాల వద్ద నీలివర్ణాన్ని సంతరించుకుంటుంది. ఇంతటి ఆశ్చర్యకరమైన మార్పులను బెటున్యం టైటానియం మాత్రమే కాదు ఇరిడ్యం సైతం ప్రదర్శిస్తుంది."

"పూజాపునస్కారాలు, శుభాశుభ కార్యాలు యజ్ఞాలు, యాగాలు, పూర్వోత్తర క్రియ వంటి సమస్త సంప్రదాయాలలో మారుతాలు సానుకూల శక్తిని ఎలా ప్రసాదిస్తాయో దయచేసి వివరించండి" అని యక్షిణి నాతిని అభ్యర్థించింది సేవితశివాని.

గర్భాలయాల్లో అఖండ దీపాలను వెలిగించడం ఆనవాయితి. అదో దైవిక సంప్రదాయం.

దీపజ్యోతి పరబ్రహ్మ
దీప సర్వ తమోపహా:
దీపేన సాధ్యతే శరం
సంధ్యా దీపం నమోస్తుతే॥
అని ఆగమాలు ఉద్బోధిస్తున్నాయి.

"దీపపు వెలుగు సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపమని, అజ్ఞానమనే గాంఢాంధకారాన్ని నిర్మూలించేది దీపమని, దీపం వలన సర్వకార్యాలు సాఫల్యమవుతాయని, అట్టి దీపానికి నమస్కారం అని దీని అర్థం.




F28 http://sivkishen.wikia.com/wiki/File:Activation_of_Sri_Chakra.JPG

వెలుగు జ్ఞానాన్ని, చీకటి అజ్ఞానాన్ని సూచిస్తాయి. చీకట్లను తరిమేయడానికి దీపాన్ని వెలిగిస్తాం. అలాగే ద్వేషమనే ప్రతికూల భావాన్ని ప్రేమ అనే సానుకూల భావనతో తుడిచేయగలం. దీప ప్రజ్వలన వెనక ఉన్న సిద్ధాంతం ఇది. పువ్వొత్తి మరియు నూనె స్వచ్ఛంగా ఉంటేనే దీపము వెలుగుతుంది.

దీపములో వాడే నూనె లేదా నెయ్యి ప్రతికూల భావాలకు సూచికగా నిలుస్తుంది. పువ్వొత్తి "అహానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞానం అనే దీపాన్ని వెలిగించినప్పుడు ప్రతికూల భావాలు నెమ్మదిగా నశిస్తాయి. అహం పటాపంచలవుతుంది. జ్యోతి ఎల్లప్పుడూ ఊర్ధ్వ ముఖంగానే వెలుగుతుంది.

అర్చన, ఆరాధన వంటి సమయాల్లో వెలిగించే దీపములో నూనె లేదా నెయ్యి మాత్రమే వాడాలి. ఇతర ప్రమాదకరమైన అగ్నిజనిత ఇంధనాలు వాడకూడదు. ఆధ్యాత్మిక శాస్త్రం ప్రకారం గోఘృతంతో కూడిన దీపము నూనె దీపము కన్ననూ ప్రశస్తమైనది, శ్రేష్ఠమైనది.

నూనెదీపం కొంతమేర మూలధార మరియు స్వాధిష్ఠాన చక్రములను శుద్ధి చేయడంలో ప్రభావితంగా పనిచేస్తుంది. కానీ గోఘృతదీపం మణిపుర మరియు అనాహత చక్రములను అత్యద్భుతంగా శుద్ధి చేస్తుంది. నూనెదీపం సూర్యనాడిని ఉత్తేజితం చేస్తుంది. నెయ్యిదీపం ఓ నిర్దుష్టమైన క్రియకు అవసరమయ్యే నాడిని మాత్రమే ఉత్తేజపరుస్తుంది.

ఋణాత్మక, ధనాత్మక, శూన్య విద్యుత్ పదార్థాలు (ఎలక్ట్రానులు, ప్రోటానులు, న్యూట్రానులు), మెసానులు, గ్లువానులు మరియు క్వార్క్ వంటి మౌళిక భౌతిక పదార్థాలతో సృష్టించబడింది ఈ విశ్వం. ఈ భౌతిక పదార్థాలలో అసంఖ్యాకంగా మారుతాలు శక్తివంతంగా కొలువుదీరి ఉంటాయి.

ఆధ్యాత్మిక స్థాయి వద్ద ఈ విశ్వం మరింత మౌళికమైన దానితో చేయబడింది. ఈ అతిసూక్ష్మ మౌళిక పదార్థాలను సత్వ, రజో, తమో గుణాలంటారు. సత్వ గుణము దీర్ఘ తరంగ దైర్ఘ్యములో పీతవర్ణంలో ప్రతిబింబిస్తుంది. రజోగుణము అరుణ తరంగదైర్ఘ్యములో ప్రతిబింబిస్తుంది. తమోగుణము వైవిధ్య తరంగదైర్ఘ్యముతో కృష్ణవర్ణములో ప్రతిబింబిస్తుంది.

నూనె దీపము రజోగుణ పదార్థాలకు, నెయ్యి దీపము సత్వగుణ పదార్థాలకు శక్తినిస్తాయి.

నెయ్యి దీపంలో జ్యోతితో పాటు నీలివర్ణం కూడా కనిపిస్తుంది. ఈ నీలివర్ణం ఆధ్యాత్మిక భావోద్వేగాలను సూచిస్తుంది. పీతవర్ణ వలయాలు పరిసరాల్లోకి సానుకూల శక్తిని విస్తరిస్తాయి. నూనెదీపంలో పీతవర్ణ వలయాలు దివ్యజ్ఞానాన్ని వెదజల్లుతాయి. అరుణవర్ణ వలయాలు పరిసరాలను ఉత్తేజితం చేస్తాయి. పరిసరాలలో నిక్షిప్తమై ఉన్న స్వచ్ఛమైన తరంగాలను నూనె దీపం కన్ననూ నెయ్యిదీపం అత్యంత సమర్థవంతంగా ఆకర్షిస్తుంది.

దీపం కోసం ఉపయోగించే అనేక రకాల నూనెల్లో నువ్వులనూనె సహజ తాపనివారిణిగా పనిచేస్తుంది. తిలతైలం యొక్క సువాసనలు మరియు నానబెట్టిన పువ్వొత్తులు అగ్నిజనిత మారుతాలకు అత్యంత ప్రియమైనవి. మారుతాలు వీటి నుంచి ఆవిర్భవించి బహుశక్తులను పరిసర ద్రవాలలోకి విడుదల చేస్తాయి. అవి అపసవ్య వలయంలో కదులుతూ... ప్రతికూల శక్తి పదార్థాలను మింగుతూ... చతుర్ముఖ త్రిభుజాకార గర్భాలయములో ఊర్ధ్వముఖంగా ఎగుస్తాయి. అగ్నిజనిత మారుతాలను అనుసరిస్తాయి వాయుజనిత మారుతాలు. మారుతాలన్నీ సంఘటితమై దీపం నుంచి వెలుస్తున్న నల్లటి పొగను గర్భాలయములోని పైకప్పు పొరలా అమర్చుతాయి. ఈ విధంగా మారుతాలు ప్రతికూల శక్తి పదార్థాలను మింగేసి అధిక స్థాయిలో ప్రాణవాయువును విడుదల చేస్తాయి. చివరగా మారుతాలు సవ్యవృత్తాలలో కిందకు జారి సానుకూల శక్తిని వ్యాప్తి చేస్తాయి. వాస్తవానికి... అవి ప్రతికూల శక్తులను సంపూర్ణంగా నశింపజేయడానికి గర్భాలయం మొత్తం సంచరిస్తుంటాయి.

నెయ్యిని పీల్చుకునే స్వభావం కలిగి ఉంటుంది పువ్వొత్తి. ఈ లక్షణం మూలాన దీపము నెయ్యి ఉన్నంత సేపు వెలుగుతూ ఉంటుంది. ఇదే రకంగా సంచిత కర్మలను దహనం చేయడం ద్వారా ఆత్మ పరిశుద్ధమవుతుంది. నెయ్యి ఉంటేనే పువ్వొత్తి కాలుతూ ఉంటుంది. జ్యోతి సైతం ఊర్ధ్వముఖంగా ప్రకాశిస్తూ ఉంటుంది. పువ్వొత్తి కన్ననూ నెయ్యికి తక్కువ జ్వలన స్థానం ఉంటుంది. ఇక చివరన చిన్నగా కాలుతున్న పువ్వొత్తి నెయ్యిని పైకి పీలుస్తూ ఉంటుంది. తద్వారా వెలుగుతూ ఉంటుంది. ఇలా దీపం నెయ్యిని పీలుస్తూ, తాగుతూ ప్రకాశిస్తుంటుంది. నెయ్యి పూర్తయిన పిదప పువ్వొత్తి మొత్తం కాలిపోతుంది.

నూనెదీపాలలోని పువ్వొత్తి ఆత్మను, నెయ్యి ప్రతికూల శక్తులను సూచిస్తుంటాయి. జ్ఞానమనే అగ్నిచేత ప్రజ్వలింపచేసినప్పుడు... నెయ్యి వలె ప్రతికూల శక్తి కరిగిపోతుంది. దీపం జ్వలిస్తున్న సమయంలో... ఊర్ధ్వముఖంగా వెలిగే జ్యోతి... ఉన్నత స్థాయికి తీసుకెళ్ళే జ్ఞానార్జనను జ్ఞప్తికి తెస్తుంది. వెలిగించినప్పుడు అగ్నిశక్తిని మరియు కాంతిశక్తిని ఉత్తేజితం చేస్తుంది నూనె దీపం.

శ్రీచక్ర యంత్రము ఓ పవిత్ర సాధనం, ఓ పవిత్ర శక్తి చక్రం. పని చేసే సామర్థ్యాన్ని "శక్తి" అంటారు. పదార్థాన్ని ఇతర శక్తులకు వ్యతిరేకంగా కదిలించే లేదా మార్చే సామర్థ్యాన్ని "పని"అంటారు. రత్నావిర్భూత కిరణాలతో మరియు శ్రీచక్ర యంత్రము యొక్క పంచలోహం చేత ఉత్పత్తి కాబడే విద్యుత్ ఆయస్కాంత తరంగాలతో మారుతాలు చర్యలు గావిస్తాయి. స్వర్ణ, రజత, తామ్ర, టెటన్యం, ఇరిడ్యంల యొక్క అరుదైన మిశ్రమముతో చేయబడుతుంది శ్రీయంత్రము. ఈ లోహపు మిశ్రమము ప్రకాశవంతంగా మెరుస్తుంది, వేడికి తట్టుకుంటుంది, వేడిని ప్రవహింపజేస్తుంది, ఆమ్లరహితమైనది, అగ్నిరహితమైనది, పీడనరహితమైనది, శీతలరహితమైనది, విషరహితమైనది, వాయురహితమైనది. కావున శ్రీయంత్రము దీర్ఘకాలం పాటు మన్నికవుతుంది. పవిత్రమైన శక్తులుగల మరియు దోషరహిత రత్నాలతో పొదిగి ఉంటుంది యంత్రము. ఈ రత్నాలు కాంతులను వెదజల్లుతాయి. ఈ రత్నాలు విద్యుత్ క్షేత్రంలోనూ, ఆయస్కాంత క్షేత్రంలోనూ పనిచేస్తాయి. జగన్మాతను త్రిపురసుందరి రూపంగా సూచిస్తుంది యంత్రము. (స్వర్గ, నరక, భూమండలాల సౌందర్యరాశి గాన జగన్మాతను త్రిపురసుందరిగా కొలుస్తారు).

స్వర్ణ, రజత, తామ్ర లోహాలను అనేక విధాలుగా, అనేక ఉత్పత్తులకు వాడుతుంటారు.

ఆకర్షణీయమైనది, అత్యంత విలువైనది, హుందాతనాన్ని ఇనుమడింపజేస్తుంది స్వర్ణం. గాలిలో, నీటిలో ఏ మాత్రం చెదిరిపోని లక్షణం

కలిగి ఉంటుంది. విద్యుత్తును అధికంగా స్వీకరించగల గుణము సైతం కలిగినది.

స్వర్ణం తరువాత అత్యంత విలువైనది, కఠినమైనది రజతం. స్వర్ణం వలెనే ఆకర్షణీయంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. విద్యుత్ ప్రసరణ గావించే గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అన్ని లోహాల కన్ననూ, వేడిని ప్రవహింపచేసే సామర్థ్యం రజతానికి అధికంగా ఉంటుంది.

స్వర్ణం, రజతం తర్వాత వేడిని, విద్యుత్తును తన ద్వారా ప్రవహింపజేయగల సామర్థ్యం ఉన్న మరో లోహం - తామ్రం. శ్వాసవ్యవస్థను సమతులంగా ఉంచే అతిముఖ్యమైన లోహం. కాలేయం, కండరాలు, అస్థికలలో తామ్రం ఎక్కువగా కనిపిస్తుంది. నారింజ వంటి అరుణవర్ణం కలిగి ఉంటుంది స్వచ్ఛమైన తామ్రం. నీటితో చర్యలు జరపదు. కాకపోతే, పరిసరాల్లోని ప్రాణవాయువులో నెమ్మదిగా చర్యలు జరిపి నలుపువర్ణంలోకి మారుతుంది. మిశ్రమ లోహాల తయారీలో తామ్రాన్ని వాడుతారు.

ఆకర్షణీయమైన, ప్రకాశవంతమైన, దృఢమైన, రజతవర్ణంతో కూడిన లోహం టైటన్యం. నీటిలో క్షీణించదు. ఖనిజ ఆమ్లాలను, ఇతర ఆమ్లాలను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటుందిటైటన్యం. ఇది విషరహితమైంది మరియు మానవ కణజాలాలు, అస్థికలతో సరిపోలినటువంటిది (అనగా హానిరహితమైనది).

ఇరిడ్యం అనే లోహం రజతశ్వేత వర్ణంలో కఠినంగా ఉంటుంది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా చెదిరిపోని లక్షణం కలిగి ఉంటుంది గాన మశ్రమ లోహాల తయారీలో దీనిని సైతం వాడతారు. శ్రీచక్రయంత్ర రూపకల్పనలో కూడా దీనిని వాడుతారు. స్వర్ణంతో ఇరిడ్యం మిళితమైనప్పుడు పదార్థం యొక్క బరువు పెరుగుతుంది.

రత్నాల గుండా పయనించగలదు కాంతి. ఖనిజ సామ్రాజ్యం యొక్క జీవశక్తి రత్నపు రాళ్ళు. విశ్వశక్తి నిల్వగృహాలు రత్నాలు. విశ్వం నుంచి మరియు సౌరమండలంలోని ఇతర గ్రహాల నుంచి విశ్వశక్తిని స్వీకరిస్తాయి రత్నాలు. స్వీకరించిన శక్తిని భూమికి ప్రసరితం చేస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే... భూమికి మరియు ఇతర అంతరిక్ష పదార్థాల మధ్య బంధం ఈ రత్నాలు. సహజరత్నాలలో సమృద్ధిగా నిల్వ ఉన్న విశ్వకిరణాలు కొన్ని వర్షముల వాడుక తర్వాత సైతం క్షీణించవు.

కెంపు ఎరుపు రంగులో, మరకతం ఆకుపచ్చరంగులో ఉంటాయి. నీలివర్ణాన్ని వజ్రం, ఊదావర్ణాన్ని ఇంద్రనీలం, ముత్యము నారింజ రంగుని ప్రకాశవంతం చేస్తాయి. ఇలా మరెన్నో రత్నాలు వర్ణాలను ప్రసరితం చేస్తాయి. వీటన్నింటినీ సాధారణ కంటితో చూడవచ్చు.

రత్నము గుండా కాంతి పయనించినప్పుడు రత్నము నక్షత్రాలు మాదిరి మెరుస్తుంది. ఇంచుమించు అన్ని రత్నాలలోనూ ఈ స్వభావం ఉంటుంది. ప్రకాశించడం రత్నము యొక్క స్వభావం. కాంతి ఒక రకమైన శక్తి. కాంతి ఏ స్థాయిలో ప్రతిబింబిస్తుందనేది రత్నం యొక్క పారదర్శకతను బట్టి ఉంటుంది. కాంతి యొక్క తరంగ దైర్ఘ్యముపై ఆధారపడుతుంది రత్నము నుంచి ఎంత కాంతి ప్రతిఫలిస్తుందనేది.

వాయువు శూన్యం కాదు. ఆకాశం నుండి భూమికి చేరుకుంటున్న కాంతి ఎలా వేగంలో మందగిస్తుందో అలాగే గాలి కన్ననూ అధిక సాంద్రత కలిగిన పదార్థాల నుంచి కూడా కాంతి పయనిస్తున్నపుడు దాని వేగం మందగిస్తుంది. అన్ని రత్నాలు కూడాను గాలి కన్నా అధిక సాంద్రత కలిగి ఉంటాయి. ఏ కోణం నుంచి అయిననూ కాంతి కిరణం రత్నంలోకి ప్రవేశిస్తే... కాంతి మందగించి వంగుతుంది.

శ్రీచక్ర యంత్రములోని బిందువులో కెంపు పొదగబడి ఉంటుంది. స్వర్ణ, రజత, తామ్ర, టైటన్య మరియు ఇరిడ్యంల యొక్క ప్రత్యేక మిశ్రమంతో చేయబడ్డ వృత్తం స్థాలికంలోని కిరణ తరంగ పదార్థాల గుండా చొచ్చుకెళ్లే ప్రకాశిత శక్తి యొక్క నిరాటంక కదలిక కోసం రత్నము ఉపరితలాన్ని స్పృశించాలి.

"యక్షిణి సురసుందరి ఇప్పుడు సరిగ్గా మధ్యలో కూర్చొని అరుణ వర్ణకెంపులా ప్రకాశిస్తోంది. ఆమె తూర్పు దిశన యక్షిణి పద్మిణి ఆసీనురాలై శ్వేతరత్నంలా ప్రకాశిస్తోంది. యక్షిణి పద్మిణికి సరిగ్గా ఎదురుగా, అనగా పడమరన, యక్షిణి మనోహారిణి ఆసీనురాలై ఇంద్రనీలములా ప్రకాశిస్తోంది. యక్షిణి సురసుందరితో ఉత్తరాన ఆసీనురాలై ఇంద్రపీతంలా ప్రకాశిస్తోంది యక్షిణి కామేశ్వరి. యక్షిణి కామేశ్వరికి సరిగ్గా ఎదురుగా ఆసీనురాలై ఎర్రపగడంలా ప్రకాశిస్తోంది యక్షిణి అనురాగిణి. యక్షిణి సురసుందరికి ఆగ్నేయాన ఆసీనురాలై శ్వేతముత్యంలా ప్రకాశిస్తోంది యక్షిణి కనకావతి. నైరుతిలో ఆసీనురాలై ఉన్న యక్షిణి రతిప్రియ ఎర్రనారంజ వర్ణంలో ప్రకాశిస్తోంది. వాయువ్యంలో ఆసీనురాలై ఉన్న యక్షిణి నాతి హరితమరకతంలా ప్రకాశిస్తోంది. వీరందరూ సమద్వాదశభుజి ఆకారంలో ఆసీనులై ఉన్నారు. ప్రతి ఒక్కరు **150** ఖండితముల కోణంలో కూర్చుని ఉన్నారు.

ఈ ద్వాదశభుజి నుంచి వివిధ పౌన్యఃపున్యాల శక్తివంతమైన విద్యుదాయస్కాంత కిరణాలను విడుదల చేస్తున్నారు. ద్వాదశభుజి విశ్వకిరణ తరంగాలను ఎంచుకునే మారుతాల యొక్క అద్భుతమైన లక్షణాలతో నిండి ఉన్నది. ఈ ఆకారంలో చర్య, ప్రతిచర్యల మూలాన రత్నాలు శక్తివంతమై విద్యుదాయస్కాంత తరంగాలు శక్తివంతమవుతాయి.

"ఉగ్రభరిత ఆదేశాలను నిరాటంకంగా విడుదల చేస్తున్నాయి అరుణ వలయాలు. దురాశ చేత శక్తివంతమైంది నారంజ వలయం. సంకల్ప శక్తి కన్ననూ భయం చేత ప్రేరేపితమైనవి పీత వలయాలు. ఆశ చేత ప్రేరేపితమైనవి నీలి వలయాలు. అవి వాటి యజమానులకు అత్యంత శక్తిని ప్రసాదిస్తాయి. కానీ సంపూర్ణ సామర్థ్యం జాగృతమవ్వాలంటే అవి హరిత వలయాల సమీపాన ఉండాల్సిందే. రక్షిత కాంతి వలయావిర్భూత సామర్థ్యం కలిగి ఉంటాయి ఊదావర్ణ వలయాలు. ప్రేమ చేత ప్రేరేపించబడతాయి వంగపండువర్ణ వలయాలు. వంకాయవర్ణ వలయాలకి బహు ప్రత్యేకతలున్నాయి. కృష్ణ వలయాలు మృత్యువు యొక్క లక్షణాలు కలిగి ఉంటాయి. శ్వేత వలయాలకు పునర్జీవింపజేసే ప్రత్యేక లక్షణం ఉంటుంది".

ఈ అద్భుతమైన విషయాలు అవగతం చేసుకొని అమితాశ్చర్యానికి లోనైంది సేవిత శివాని. శక్తివంతమైన శ్రీయంత్రము నవవర్ణాలతో విశ్వగర్భంగా ప్రవర్తిస్తుందని తెలుసుకుని సంభ్రమానికి గురైంది. "అవును. ఈ వర్ణాల ద్వారానే సౌరమండలంలోని సమస్త గ్రహాలు వాటి శక్తిని విడుదల చేస్తున్నాయి. శ్రీయంత్రము ఓ ప్రకాశాత్మక సాధనము. అద్భుతంగా కాంతులీనుతుంది. దృశ్యమాన వర్ణపటం యొక్క వర్ణాల సమ్మిశ్రమమే శ్వేతకాంతి. సంపూర్ణంగా కాంతిరహితమైనది నలుపు. దృశ్యమాన వర్ణపటం ఆవల తరంగ దైర్ఘ్యాలతో కిరణాలను చూసే సమర్థత ఆమె కన్నులకు లేదు. అతి తక్కువ తరంగ దైర్ఘ్యాలు గల వంగ, నీలం, హరితం, పీతం, నారింజ మరియు అరుణం వంటి వర్ణాలనే ఆమె చూడగలుగుతోంది. అరుణ కాంతి కన్ననూ హరిత కాంతి ఎక్కువ ప్రకాశవంతంగా ఉన్నది. నవగ్రహాల నుంచి విడుదల అవుతున్న వర్ణకాంతి యొక్క తరంగ దైర్ఘ్యము మాత్రమే ప్రతీ గ్రహం యొక్క తత్సంబంధిత కిరణాల యొక్క తరంగ దైర్ఘ్యముతో జత కలుస్తుంది.

అనంతమైన శక్తులను ఉత్తేజపరిచే అద్భుతమైన లక్షణాలు కలిగిన మహాశక్తివంతమైన పట్టకంగా శ్రీయంత్రాన్ని చూస్తోంది సేవిత శివాని. మారుతాల చేత స్వీకరించబడిన కాంతి పరమాణువులోని ఋణాత్మక విద్యుత్ పదార్థాలను ఉత్తేజ పరుస్తుందని ఆమెకు అర్థమైంది. ఋణాత్మక పదార్థాలు అనేక వాహకాల ద్వారా ప్రయాణించి చివరికి శక్తి (ూఎవలశింఆలవ్ తీఅ జ్రాష్ట్రశింజ్రాష్ట్రష్వ) ని ఉత్పత్తి చేస్తాయి. పదార్థాన్ని ఇతర శక్తులకు వ్యతిరేకంగా కదిలించడంలోనూ లేదా మార్చడంలోను అపరిమిత క్రియాసామర్థ్యం కలిగి ఉంటాయి సూక్ష్మజీవాలు. అధికంగా కేంద్రీకృతమైన సన్నని కాంతి కిరణం గుండా మరియు దృశ్యమాన వర్ణపటం ఆవల తరంగ దైర్ఘ్యములలో సైతం ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంటాయి మారుతాలు. దీపాలు ఆలయాలను ప్రకాశవంతం చేస్తాయి. ఆలయ వాతావరణాన్ని పవిత్రంగా, ప్రశాంతంగా ఉంచుతాయి. ఆలయాల్లో సానుకూల శక్తిని పెంపొందిస్తాయి. కావున ఆలయాల్లో "అఖండ జ్యోతి" ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇప్పుడు ఆమె అష్ట యక్షిణులను చూడలేకపోతోంది. తన చుట్టూ ఉన్న పరిసరాలను బాధాతప్త హృదయంతో అన్వేషించసాగింది. కేవలం చతుర్పాద యోగినులు మాత్రమే కానవచ్చారు. ఆమె అయోమయానికి గురి అయినది. "ఓ యోగిని క్రియాపాద! అష్ట యక్షిణులు ఎక్కడ?" అని ప్రశ్నించింది.

"శ్యామల! వారంతా కాంతిలో ఉన్నారు. జగన్మాతను సేవింప వర్ణపటంలో సమ్మిళతమై పోయారు. మనలో దివ్యకాంతిని మేల్కొల్పడానికి వారిక్కడ ఉండిరి" అని చెప్పింది యోగిని క్రియాపాద.

"శ్యామల! మారుతాలు ఎంత శక్తివంతమైనవో ఇప్పుడు నీకు తెలుసు.

'మాత్రా: సర్వ భూతానం, గవా:సర్వసుఖప్రద'

"మాత్రా:" అనగా మారుతాలకు తల్లి అని అర్థం. మారుతాలకే కాదు సకల చరాచర జీవరాశులన్నింటికీ తల్లి ఆమె. అందరికీ ఆనందాన్ని ప్రసాదిస్తుంది. ఆమే పవితమైన కామధేనువు, గోమాతయైన ప్రిస్ని. ఆమెను చూడాలని ఉందా? అయితే మనం కనకాచల ఉద్యానవనాల వెనక ఉన్న గోశాలకు కదులుదాం" అని పలికింది యోగిని జ్ఞానపాద.

"అద్భుతమైన, మహాశక్తివంతమైన మారుతాలకు జన్మనిచ్చిన ఆ దివ్యగోమాతను వీక్షించి అంజలి ఘటించాలని నా మనసు అమితంగా ఆరాటపడుతున్నది. గోశాలకు వెళ్దాం పదండి!" అని సేవిత శివాని మహదానందవదనంతో పలికింది.

అందరూ గోశాలకు చేరుకున్నారు. గోశాల చుట్టూ అమితమైన విస్తీర్ణంలో ఉన్న ఔషధ మొక్కలు, వృక్షాలను వీక్షిస్తుంది సేవిత శివాని. ఔషధ వృక్షాలు ఉన్న ప్రదేశం చుట్టూ మహాకుడ్యాలున్నాయి. లోనికి వెళ్ళడానికి మహాద్వారాలు సైతం ఉన్నాయి. ముఖద్వారం కాంతిమయమైన జలధారలతో అలంకరించబడి ఉన్నది. గోవులకు రక్షణగా విశాలమైన గోశాలలున్నాయి. ప్రతీ ఒక్క గోశాలలో తులసి మొక్కలు, వాటి చుట్టూ దారులు ఉన్నాయి. ఈ దారులు గోశాల చుట్టూ ప్రదక్షిణలు చేయడానికి అనుకుంది సేవిత శివాని. శ్రావ్యమైన, మధురమైన వేణుగానాన్ని వింటోంది ఆమె. గోవులు మరియు వాటి సంతాన శ్రేయస్సుకు ఆ సంగీతమని ఆమె అనుకున్నది.

ప్రతీ ఒక్క గోశాలలో నానారకాల గోవులు నానా వర్ణాలతో, నానా ఆకారాలతో సుందరంగా, సుమనోహరంగా ఉన్నాయి.

తెలుపు, ఎరుపు, నలుపు, గోధుమ వర్ణాలలో వలయాకార గుర్తులతో కొన్ని, వలయాకార రహితంగా మరికొన్ని, చిన్న, పెద్ద శరీర పరిమాణాలతో, ముచ్చటైన పొదుగులతో, అమాయకమైన చూపులతో, ముద్దులొలికే మోములతో, కొమ్ములతో, గిట్టలతో, తోకలతో ఉన్న గోవులను చూసి పరమానంద భరితురాలైంది సేవిత శివాని.

సకల దేవతలకు, తీర్థాలకు నిలయమైన గోవులను, చిట్టిపొట్టి అడుగులు వేస్తున్న గోసంతానాన్ని చూసి భలే ముచ్చట పడుతుంది.

ఇప్పుడు వారంతా గోశాల యొక్క ఈశాన్య మూలకు చేరుకున్నారు. మృదువైన పిల్ల తెమ్మెరలు నైరుతి నుంచి పారిజాత వృక్షము మీదకు వీస్తున్నాయి. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పారిజాత పుష్పాలు కమ్మని సువాసనలు వెదజల్లుతున్నాయి.

పారిజాత వృక్షమును వీక్షించింది సేవితా శివాని. ఈ పుష్పాల యొక్క ఔషధ విలువల గురించి ఆమెకు తెలుసు. ఇవి చిన్నగా, క్షీరశ్వేత పూరేకులు మరియు ఎర్రటి కాడలతో అందంగా ఉన్నాయి. మూలశంక, మలబద్దకము, కామెర్లు, కీళ్ళనొప్పులు, విష జ్వరాలు, పొడిదగ్గు, గజ్జి మరియు ఉదర పురుగులు వంటి రుగ్మతలను నివారించడంలో అద్భుతంగా ఉపయోగపడుతుంది. స్త్రీల వ్యాధులను నయం చేయడంలో కూడా దివ్యంగా ఉపయోగపడుతుంది. ఈ పుష్పాలతో చేసిన పిష్టము చర్మంపై నిగారింపు తీసుకొస్తుంది.

అద్భుతమైన పవిత్ర దివ్యగోవును వీక్షించింది సేవిత శివాని. అందమైన మగువ ముఖం మరియు వక్షోజాలు కలిగి ఉన్నది ఆ గోవు. నిత్య కళ్యాణదాయకమైన, శుభప్రదమైన కుంకుమ తిలకాన్ని లలాటంపై అలంకరించుకుని ఉన్నది ఆ గోవు. ఆ విచిత్ర గోవు పాపిట నుంచి

బంగారు బిళ్ళ వ్రేలాడుతోంది. చక్కగా అమర్చుకున్న కురులలో పారిజాత పుష్పాలను ధరించి ఉన్నది. వజ్రాలు పొదిగిన కర్ణవలయాలు, కెంపుతో పొదిగిన స్వర్ణకంఠహారం ధరించి ఉన్నది. పుష్పమాలలు ధరించి దివ్యమైన రెక్కలు కలిగి ఉన్నది. దాని పొడుగాటి తోక సున్నితంగా ఉండి నెమలి ఈకల చేత కప్పబడి ఉన్నది. దాని పొదుగు నుంచి ప్రవిస్తున్న క్షీరము శివలింగముపై పడుతున్నది. ఇవన్నీ కూడాను గురుతత్వం, భాగవత తత్వం, వైష్ణవ తత్వం, గౌర తత్వం, నిత్యానంద తత్వం, శక్తి తత్వం, శ్రద్ధా తత్వం, భగవద్రస తత్వం, జీవ తత్వం, సాధన తత్వం, ఆశ్రమధర్మ తత్వం, ప్రయోజన తత్వం మరియు ప్రమాణ తత్వంతో ప్రకాశిస్తున్నాయి.

"ఓ అమూల్య కామధేనువు ప్రిసిని! అందుకొనుము మా హృదయాంజలి! గోవులలో అత్యంత పవిత్రమైన దానివి నీవు. మారుతాలకు తల్లివి నీవు. రుద్రుడి అర్ధాంగివి నీవు. సమస్త గోజాతికి జననివి. కామధేనువువి నీవు. అత్యంత శ్రేష్ఠమైన దానవు. సమస్త శ్రేయస్సునకు మూలానివి, ఆధారానివి. ఆధ్యాత్మిక ప్రపంచంలో నుంచి ఆవిర్భవించావు. అమృతం యొక్క అసామాన్య సువాసనల నుంచి రూపం ధరించిన దానవు. నంద, సునంద, సుశీల, మరియు సుమనవు నీవు. సమస్త దేవతలు నీ శరీరంలో కొలువై ఉంటారు గాన నీవు పరమ దివ్యురాలవు. నీ కాళ్ళు నాలుగు వేదాలను సూచిస్తాయి. నీ వక్షోజాలు నాలుగు పురుషార్థములు. నీ శృంగములు నందీశ్వరునికి సూచిక. సూర్యచంద్రులను సుచిస్తాయి నీ కళ్ళు. అగ్నిని సూచిస్తాయి నీ భుజములు. మొత్తంగా నీవు ధర్మానికి సూచికగా నిలబడతావు" అని ప్రిస్నిని అమితమైన గౌరవముతో అభివాదములు చేసి స్తుతించారు చతర్పాద యోగినులు.

"శ్యామల! మహాద్భుతమైన గోవు సత్యయుగంలో నాలుగు పాదాల మీద, త్రేతాయుగంలో మూడు పాదాల మీద, ద్వాపర యుగంలో రెండు పాదాల మీద మరియు కలియుగంలో ఒంటి పాదం మీద నిలబడి ఉన్నట్టు మనం గమనించవచ్చు.

సత్యయుగం-ధర్మం నాలుగు దిక్కులా పరిఢవిల్లిన యుగం. సర్వులూ సచ్ఛీలత, సత్యసంధత, నైతికతతో మసులుకున్న యుగం.

త్రేతాయుగం-సత్యమార్గం వక్రపయనం మొదలుపెట్టిన యుగం.

ద్వాపరయుగం- సత్యమార్గం ఊగిసలాడుతూ సత్ప్రవర్తన అనునది నశించడం ఆరంభమైన యుగం.

కలియుగం-సత్యమార్గం సమూలంగా నశించిపోయిన యుగం. ధర్మం ఒంటి కాలిపై నిలబడలేక విపరీతంగా ప్రయాస పడుతున్న యుగం".

అని సేవిత శివానికి వివిధ యుగాలలో ధర్మనిరతిని గోవు పాదాలతో సమన్వయించి వివరించింది యోగిని క్రియాపాద.

శ్యామల! శాస్త్రంలో సూత్రాలుంటాయి. అలాగే ఆధ్యాత్మికతకు సైతం సూత్రాలున్నాయి. వెన్నుపూసకు ఇరువైపులా రెండు నాడులుంటాయి అని యోగశాస్త్రం చెబుతోంది. చంద్రనాడి కుడి నాసికారంధ్రం, సూర్యనాడి ఎడమ నాసికారంధ్రం. వీటినే ఇడ, పింగళ అని సంబోధిస్తారు. పింగళ గుండా సూర్యుడు, ఇడ గుండా చంద్రుడు ప్రవహిస్తారు. సూర్యచంద్రుల లక్షణాలకు తగ్గట్టుగా పింగళ తాపాన్ని పెంచుతుంది, ఇడ శీతల లక్షణం కలిగి ఉంటుంది. శక్తికి సూచకం సూర్యనాడి, ప్రేమకు సూచకం చంద్రనాడి" అని వివరించింది యోగిని జ్ఞానపాద.

"ఇప్పుడు ఈ సమస్త సృష్టిలో... గోవు మాత్రమే దివ్యజీవి. గోవు యొక్క వెన్నుపూస గుండా సూర్యనాడి పయనిస్తుంది. కావున గోవు యొక్క క్షీరము, ఘృతము, దధి బంగారు ఛాయలో ఉంటాయి. సౌర కిరణాలతో సూర్యనాడి ప్రభావితమైనప్పుడు గోవు యొక్క రక్తంలో స్వర్ణలవణాలు జనిస్తాయి. ఈ లవణాలు గోవు యొక్క క్షీరంలో మరియు ఇతర శరీర ద్రవాలలో ఉంటాయి. అనేక రుగ్మతలను సునాయాసంగా, ఆశ్చర్యకరంగా, విస్మయకరంగా నయం చేయగలవు ఈ లవణాలు. గోవు యొక్క వెన్నుపూస హానికరమైన వికిరణాలను స్వీకరించి పరిసరాలను ప్రక్షాళన చేస్తుంది. గోవు అనే జీవి యొక్క సృష్టి, ఉపస్థితి పర్యావరణానికి ఓ గొప్ప కానుక. శిశువులకు మాతృక్షీరానికి ప్రత్యామ్నాయంగా వాడదగింది కేవలం ఒక గోక్షీరం మాత్రమే. కావునే ఆవు రెండో అమ్మ అయ్యింది. మానవ జన్యువులతో సరిపోలి ఉండేటట్టు నిర్మించబడ్డాయి గోవు యొక్క జన్యువులు. కాబట్టి, గోక్షీరం, గోఘృతం, గోదధి, గోమూత్రం, గోమయం అను పంచగవ్యలను మనుషులు స్వీకరించి ఆరోగ్యకర జీవనాన్ని గడపవచ్చు.

గోక్షీరం తియ్యగా, చల్లగా ఉండి వాతపిత్తాలను, రక్తవికారాన్ని, రోగాలను నాశనం చేసి అన్ని వేళలా త్రాగడానికి యోగ్యంగా ఉంటుంది.

గోదధి జీర్ణవృద్ధిని కలిగించి, సమస్త ఉదర వ్యాధులను పోగొడుతుంది. బలాన్ని, వీర్యవృద్ధిని కలిగిస్తుంది.

గోఘృతం ఎక్కువగా కంటికి ఉపయోగపడుతుంది. విభిన్న రోగాలను, దోషాలను తగ్గిస్తుంది.

గోమయం మలం కాదు. మలాన్ని శుద్ధి చేసేది. వ్యర్థాలను పీల్చి ఎరువుగా మార్చే శక్తి కలది. దోషాలు, అణువుల విక్షీర్ణం నుండి రక్షించడానికి గోమయం ఓ రక్షాకవచంగా పని చేస్తుంది. దీని నుండి ఇంధనం, విద్యుత్తు పొందవచ్చు. ఔషధాల ఉత్పత్తిలో సైతం గోమయం వాడబడుతుంది.

గోమూత్రం ఓ దివ్యౌషధం. ఔషధ జగత్తునకు ప్రకృతి ప్రసాదించిన వరం. ఆయుర్వేదం యొక్క ప్రాణతత్వం గోమూత్రం. హృదయము, కాలేయము, ఉదరము, మూత్రపిండాలు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను తిప్పిగొట్టగల దివ్యాస్త్రం - గోమూత్రం".

నలభై లక్షల యోనుల నుండి ఉద్భవించిన ప్రాణులలో ఒక్క గోమయానికి మాత్రమే విషపూరితాలను నాశనం చేయగల శక్తి ఉంది. క్షయ వంటి రోగక్రిములు నశిస్తాయి. బంజరు భూములను సారవంతం చేస్తుంది గోమయం. ఎండిపోయిన నూనె బావులలో మళ్ళీ నూనె సైతం ఉత్పన్నం చేస్తుంది.

భూమాత వలెనే అంతులేని పోషకాలను, వనరులను అందిస్తుంది గోమాత.

యజ్ఞాల్లో, హోమాల్లో వాడబడే గోపిడకలు, నెయ్యి కాలుష్యాన్ని, వికిరణాలను తిప్పిగొట్టి పర్యావరణాన్ని రక్షిస్తాయి.

గోమయంతో అలికిన ఇళ్ళు విపరీతమైన ఉష్ణాలను నియంత్రిస్తాయి.

శుభకార్యాలలో, పవిత్రమైన పూజా క్రతువుల్లో దివ్యామృతంగా భావించే పంచామృతాన్ని ఇస్తారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరలను అవసరమైన పాళ్ళలో కలిపి దైవతీర్థంగా స్వీకరించడం ఆనవాయితి. దివ్యమైన శక్తులతో నిండిన ఈ పంచామృత తీర్థాన్ని సర్వరోగ నివారిణిగా కొలుస్తారు.

పాలల్లో ఉండే శక్తివంతమైన ప్రాణ్యాలు (ప్రోటీనులు) మస్తిష్క సంబంధిత వ్యాధులను, కంతులను నిర్మూలిస్తాయి, కొవ్వును కరిగిస్తాయి, మేధాశక్తిని పెంచుతాయి. విషాహార వ్యతిరేకిగా పనిచేస్తుంది గోక్షీరం. పాలలో సహజసిద్ధంగా లభ్యమయ్యే ఇన్సులిన్ లాంటి పదార్థాన్ని తలమానికంగా భావిస్తారు. లాక్టోపెరాక్సిడేస్ అనే ఎంజైము క్రిమిసంహారకంగా ఉపయోగపడుతుంది. ఈ పాలను సేవించిన వారు దానిలోని సుస్వభావాల నుంచి  లబ్ధిపొందవచ్చు. శరీరంలో కంతి కణాలను మింగేసే శ్వేతరుధిర కణాలను ఉత్తేజపరుస్తుంది లాక్టోపెరాక్సిడేజ్.

"గవ్యం తు సంప్రోక్తం, జీవానీయ రసాయనమ్"

అనగా గోమూత్రం ఓ అమృతం, జీవాధారం. రోగనిరోధక శక్తిని **104** శాతానికి మించి పెంచుతుంది గోమూత్రం. వాత, పిత్త, కఫం వంటి త్రిదోషాలను సమతుల్యం చేసి వ్యాధులను నయం చేస్తుంది. మానసిక, శారీరక శక్తిని చేకూర్చి ఆయుష్షును పెంచుతుంది. హానికారక, విషపూరిత పదార్థాలను శుద్ధి చేస్తుంది. గోమూత్రంలోని సూక్ష్మజీవాలు కాలేయ క్రియాశీలత్వాన్ని మెరుగుపర్చి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రాగి, బంగారం మొదలైన లవణాలను కలిగి ఉంటుంది గోమూత్రం. కాబట్టి శరీరంలో ఖనిజ లోటును పూడుస్తుంది. స్వర్ణలవణాలు శరీరాన్ని రోగాల బారి నుంచి రక్షిస్తాయి. పర్యావరణంలో ఉండే విద్యుత్ కిరణాలు శరీరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కిరణాలు రాగి లవణం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. గోమూత్రంలో రాగి లభ్యమవుతుంది. విద్యుత్ తరంగాలను ఆకర్షించి ఆరోగ్యాన్ని ప్రసాదించడం రాగి యొక్క లక్షణం. హృదయ సంబంధిత వ్యాధులకు స్వస్తి చెబుతుంది గోమూత్రం. అంతే కాకుండా మధుమేహం, చర్మవ్యాధులు, కాలేయ వ్యాధులు, మూత్ర పిండాల వ్యాధుల వంటి సర్వ వ్యాధుల నివారిణిగా  ఉపయోగపడుతుంది. మారుతాలు గోమూత్రంలో ఉంటాయి. క్షీరసేవనం ద్వారా ఈ మారుతాలు మానవ శరీరాల్లోకి ప్రవేశించి ఆరోగ్య రక్షకాలుగా పనిచేస్తాయి.

యత్వగస్తి గతం పాపం

చర్మం నుంచి అస్థికల వరకు సమస్త దోషాలను సంహరిస్తుంది పంచగవ్య.

"తిల"అనే దివ్య పదార్థం గురించి తెలపమని కోరింది సేవిత శివాని.

"శ్యామల! అతి సూక్ష్మంగా, ఉన్న పరిమాణంలో వెడల్పుగా, అండాకారంలో ఉంటాయి తిలగింజలు. అతి సున్నితంగా, రుచికరంగా ఉంటాయి. తెలుపు, నలుపు, పసుపు, ఎరుపు రంగుల్లో లభిస్తాయి నువ్వులు. సంవత్సరంలో ప్రతీ కాలంలోనూ లభ్యమవుతాయి. అనేక ఆరోగ్యకరమైన లక్షణాలను కలిగి ఉంటాయి.

శరీరంలో సున్నం స్థాయిని పెంచుతాయి. కొవ్వును కరిగిస్తాయి. కండరాల మంటను చల్లబరుస్తాయి. క్రిములను నాశనం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. హృదయ పనితీరును, రక్తపీడనాన్ని మెరుగుపరుస్తాయి.

ఆందోళన నుంచి ఉపశమనాన్నిస్తాయి. నాడీవ్యవస్థను శక్తివంతం చేస్తాయి. అలసట, నిద్రలేమిని తొలగిస్తాయి. తిలగింజలలో ఉండే రాగిపదార్థం మోకాళ్ళ, అరికాళ్ళ మంటలను నివారించడమే కాకుండా ఎముకలను, రక్తనాళాలను, కండరాలను బలోపేతం చేస్తాయి. శ్వాస, ఉదర, మూత్రపిండ, కాలేయ సంబంధిత రుగ్మతల నివారణలో దివ్యౌషధంగా పని చేస్తాయి.

స్త్రీలలో ఋతుచక్ర సంబంధిత వ్యాధులను నయం చేస్తాయి. వక్షోజాలను దృఢపరుస్తాయి.

తిలతైలంతో శరీర మర్దన కీళ్ళ, కాళ్ళ, కండరాల నొప్పులను పోగొడుతుంది.

తిలగింజలలో శ్రీమహావిష్ణువు, తిలతైలంలో శ్రీమహాలక్ష్మీ ఉంటారని అధర్వణ వేదం, యజుర్వేదం సూచిస్తున్నాయి.

తిలగింజలు లేకుండా అంత్యక్రియలు మరియు మాశికాలు జరగవు. ఈ సమయాల్లో తిలతర్పణం గావిస్తారు. మకర సంక్రాంతిని తిలసంక్రాతి అని కూడా అంటారు.

ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచుతాయి నువ్వులు. నల్లనువ్వుల చుట్టూ ఉండే నల్లటి పొర పూర్వీకుల సూక్ష్మశరీరానికి సూచికగా నిలిచి వారి సూక్ష్మశరీరంలోని ఆధ్యాత్మిక స్వచ్ఛతను పెంచుతాయి. భగవంతునికి తిలతర్పణం గావించడం ద్వారా యజమాని ఆధ్యాత్మిక స్వచ్ఛతను పొందుతాడు. ఒకవేళ యజమాని ఆధ్యాత్మిక భావోద్వేగం అతిగా ఉన్నట్లైతే భగవంతుడు అతని చుట్టూ సూక్ష్మమైన రక్షణ కవచాన్ని ఏర్పాటు చేస్తాడు. దీని వల్ల యజమాని పూర్వీకులకు తిలాతర్పణం చేస్తున్నప్పుడు ఉపశమనం పొందుతాడు".

ఈ రకంగా యోగిని జ్ఞానపాద తిలగింజల వైశిష్ట్యాన్ని తెలిపింది.

"శ్యామల! మేము నీకు అనంతమైన జ్ఞానాన్ని ప్రసాదించాము. నీవు గ్రహించిన జ్ఞానాన్నంతటినీ 'ఆగమ గ్రంథం'లో పొందుపర్చుము" అని సూచించి యోగినులందరూ అంతర్ధానమయ్యారు.

మగతలో నుంచి మేల్కొంది సేవిత శివాని. ఒక్కసారి తన చుట్టూ వీక్షించింది. అష్టయక్షిణులు గానీ, చతుర్పాద యోగినులు కానీ, పద్మాలు కానీ మచ్చుకు కూడా కనబడట్లేదు. తను చూసినది, అనుభవించినది, అనుభూతి చెందినది తలచుకొని విస్మయానికి గురి అవుతోంది.

శరీరంలో ప్రతీ ఒక్క భాగానికి ఓ లయ ఉంటుందని ఆమెకు తెలుసు. మస్తిష్కంలో ప్రత్యేకమైన తరంగాలుంటాయి. సాధారణ స్పృహకు, చైతన్యానికి, తర్కానికి, విశ్లేషణకు సంబంధించినవి బీటా తరంగాలు. మగతలో, గాఢ నిద్రలో ఉత్తేజితమవుతాయి ఆల్ఫా మస్తిష్క తరంగాలు. ఈ స్థితిలో కళ్ళు మూతబడి ఉంటాయి. లక్ష్యసాధనకు మనస్సు సంసిద్ధతను పొందుతుంది. ఊహను, ఊహాచిత్రాన్ని, జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను, అధ్యయనాన్ని పెంచుతాయి ఆల్ఫా మస్తిష్క తరంగాలు. ఈ తరంగాలు చేతనాత్మక మనస్సులో ఉండి సుప్తచేతనాత్మక మనస్సును ఉత్తేజితం చేస్తాయి. గాఢధ్యానంలో ఉన్నప్పుడు, చిన్న కునుకు తీస్తున్నప్పుడు ఉత్తేజితమయ్యేవి తీటా మస్తిష్క తరంగాలు. బలమైన ఆధ్యాత్మిక బాంధవ్య భావాన్ని, సృష్టిలో ఐక్యమైన అనుభూతిని ఈ తరంగ దీప్తోజ్జ్వల సమయంలో గ్రహించవచ్చు. గాఢ స్వప్నరహిత నిద్రలో, గాఢధ్యానంలో పదార్థ స్పృహ నుంచి బాంధవ్య భావం తొలగినప్పుడు ఉత్తేజితమయ్యేవి డెల్టా మస్తిష్క తరంగాలు. అచేతన మనస్సుకు కారణం డైల్టా తరంగాలు. హెచ్చు స్థాయిలో అంతర్ముఖ భావ విస్ఫోటనాలకు, సమాచార విశ్లేషణకు సంబంధించినవి గామా తరంగాలు.

సుప్తచేతనాత్మక మనస్సు యొక్క సామర్థ్యం అనంతమైనది. బాహ్య ప్రపంచంలో నుంచి ఆమె స్వీకరించిన ప్రతీ విషయానికి మూలం అంతరంగ ప్రపంచంలో ఉన్నది. చేతనాత్మకంగా సృష్టించబడ్డ వాస్తవం ఇది.

ఆవిష్కారానికి అమ్మ వంటిది అవసరం. తాను పదార్థీకరించాలనుకుంటున్న దాని అవసరం ఎంత ఉందని తనను తాను ప్రశ్నించుకున్నది.

మార్పు చెందనిది, అమితమైనది, అనంతమైనది, వివాదాస్పదరహితమైనది వాస్తవికత. ఒక స్థితి నుంచి మరొక స్థితిని సంతరించుకోవడాన్ని "మార్పు"అంటారు. ఇంద్రియాలు చైతన్యం ద్వారా అనుభూతి చెందిన విషయాలను అనుభవపూర్వక జ్ఞానంగా మార్చుకున్నది ఆమె. పూర్వ అనుభవాలను చిత్రాలుగా నిక్షిప్తం చేస్తుంది జ్ఞాపకశక్తి. జాగ్రత్, స్వప్న, నిద్రావస్థలను ఓ ఉమ్మడి చైతన్యం బంధీకృతం చేస్తుంది. కావున, గాఢనిద్రలో అస్థిత్వం యొక్క చైతన్యము జ్ఞానము యొక్క అవశ్యక అస్థిత్వమే. ఆలోచనలకు యంత్రం ఊహ. ఇది ఆలోచనలను మానసిక చిత్రాలుగా మరల్చుతుంది.

ఆదర్శప్రాయ వాస్తవాన్ని ఆమె గ్రహించింది. "సానుకూలతను సానుకూలత ఆకర్షిస్తుంది" అనే మహోన్నతమైన సిద్ధాంతం చేత ప్రభావితమై ఉన్నది జీవితంలోని ప్రతీ అంకం. ఆలయ నిర్మాణం, మారుతాలు, శ్రీయంత్రం మరియు గోమాతపై వ్రాయడానికి ఆకర్షితమైంది ఆమె. ఆగమగ్రంథాన్ని రచించాలని ఆమె మనసు తపిస్తున్నది. అలంకరణ, అభిషేకము, అర్చన, పూజ, దీపాలంకరణ, కలశాభిషేకం, హోమం వంటి ఆలయ సంప్రదాయక క్రతువుల గురించి సైతం వివరించాలనుకుంది. దీనికి జగన్మాత దివ్యాశీస్సులు తోడుకావాలి. దైనందిన ఆలయ సంప్రదాయాలను నిర్వహించడానికి కదిలింది సేవిత శివాని.

# 13. పూజా ఆచారాల పర్వము

శీతల ఉష్ణోదయం. మంచు దట్టంగా కమ్ముకొని ఉంది. మనస్సుకి ఆహ్లాదానుభూతిని పంచుతున్నది ప్రకృతి. దేవకూట ఉద్యానవనంలో నుంచి పుష్పసౌరభాలు పరిసరాల్లోకి వ్యాపిస్తున్నాయి. మనసు మనోహరంగా నూతనోత్సాహంతో ఉరకలు వేస్తోంది. ప్రకృతి రమణీయత అనన్య సామాన్యంగా ఉన్నది. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో... బ్రహ్మముహూర్త వేళ... ఆగమగ్రంథాన్ని చేతబూని... కొంగొత్త అనుభూతులను ఎదనిండా నింపుకొని కనకాచల ఆలయానికి చేరుకుంది సేవిత శివాని. ఆగమ గ్రంథాన్ని జనన్మాత ఆదిశక్తి పాదాల వద్ద పెట్టింది. సాధారణంగా... బ్రహ్మముహూర్త సమయాన వాతావరణము శక్తివంతమైన విద్యుత్-అయస్కాంత-మేధా తరంగాలలో నిండి ఉంటుంది. ఈ తరంగాలను ఆధ్యాత్మిక తరంగాలని అంటారు. ఉత్తర-దక్షిణ దిశలో ఈ తరంగాలు పయనిస్తాయి.

" ఆదిశక్తి! జగన్మాత! నమోనమః!

సర్వశక్తి! నమోనమః!

భవతి! నమోనమః!

మాతాశక్తి! నమోనమః!

నీవు ఆనందస్వరూపిణివి, అన్నపూర్ణవు, బాలాత్రిపురసుందరివి, బగళాముఖివి, భైరవివి, భువనేశ్వరివి, బ్రాహ్మణివి మరియు బ్రహ్మచారిణివి!" అంటూ జగన్మాత ఆదిశక్తికి ప్రార్థన ఒసగుతూ... ఆమె చరణాల వద్ద ఆసీనురాలై పాదాభివందనం గావించింది సేవిత శివాని.

" నీవు చంద్రఘంటవు, చాముండవు, చిన్నమస్తవు, ధూమవతివి, ధృతివి, దుర్గవు, గాయత్రివి, ఇంద్రాణివి, మాత్రవు, మహాగౌరివి, మహాబుద్ధివి, మహేశ్వరివి, మాతంగివి, నరసింహివి, నారాయణివి, పాశుపతవిమోచనివి, జగద్ధాత్రివి, జంభినివి, కాళరాత్రివి, కాళివి, కామాక్షివి, పుష్టివి, కాత్యాయణివి, కుష్మాండవు, లలితవు, ప్రజ్ఞాత్మికవు, రమ్యవు, రతిరూపవు, రుద్రాణివి, శతకాశివి, శైలపుత్రివి, శాకాంబరివి, షోడశివి, శివధూతివి, స్కందవి, సిద్ధిధాత్రివి, తారవు, తుల్జాదేవివి, వామనయనవు, వైష్ణవివి, వారాహివి మరియు విజ్ఞానబాణా రుపిణివి- మా వందనాలు అందుకొనుము!".

జగన్మాత ఆదిశక్తి ఆమె ముందు సాక్షాత్కరించి ఈ విధంగా అన్నది... " ఓ దివ్యమాతా శ్యామల! నీ జ్ఞానవికాసము సంతృప్తికరంగా ఉన్నది. నీ అష్టజ్ఞానాలు పుష్ప సమాన మృదువుగా ఉన్నాయి. అహింసా, ఇంద్రియ నిగ్రహం, కరుణ, సత్యం, ధ్యానం, శాంతం, వినయం మరియు భక్తి అత్యున్నతంగా, ఆమోదయోగ్యంగా ఉన్నాయి. నీవు మంచి ఆరోగ్యాన్ని, పదార్థ మరియు ఆధ్యాత్మిక ఆనందాన్ని వరంగా పొందెదవు గాక! ఆగమగ్రంథ రచనాశైలి మరియు శాస్త్రీయ ఆధారాలు అందరికీ జ్ఞానాన్ని పంచుతాయి. అందరిలోనూ చైతన్యాన్ని పెంచుతాయి. మహాయజ్ఞ క్రతువు, అనుష్ఠానాలు, ఆరాధనల మధ్య ఈ గ్రంథాన్ని దేవతల, విజ్ఞుల, పండితుల, పామరుల సమక్షంబున ఆడంబరముగా విడుదల చేయుము" అని సూచించి అదృశ్యమైంది జగన్మాత ఆదిశక్తి.

అమితమైన ఆనందంతో, పట్టరాని సంతోషంతో తృప్తిగా జగన్మాతకు నిశ్చల మనస్సుతో ప్రార్థనలు ఒసగుతున్న నందీశ్వరుని వీక్షించింది సేవిత శివాని. నందీశ్వరుడు కూడా సేవిత శివానిని చూసి ఇలా వచించెను... "ఆలయ సంప్రదాయాలను క్రమం తప్పకుండా ఆచరిస్తూ ఇంకొందరు సేవితలను ఈ విషయంలో సుశిక్షితులను చేసిన నీవు నా కృతజ్ఞతాభివందనములు అందుకొనుము. ఈనాటి ఉత్సవంలో జగదీశ్వరి యొక్క అవతారమేంటో తెలుసుకొనవచ్చునా"!.

"నందీశ్వరా! నన్ను దీవించుము. ఈ రోజు కన్యాకుమారి రూపంలో జగన్మాత పూజలందుకోనుంది" అని వినమ్రంగా సమాధానమిచ్చింది సేవిత శివాని.

ఆమె సమాధానానికి సంతోషపడ్డ నందీశ్వరుడు, "ఈ రోజు మనం దివ్యాత్ములకు, ఆలయ సేవితలకు కన్యాపూజలు నిర్వహిద్దాము. అలాగే సుమంగళి పూజ కూడా" అని చెప్పాడు.

"సేవిత శివాని! వేదకాలం నుంచి కన్యాకుమారికి పూజలు నిర్వహింపబడుతున్నాయి. దేవీపూజలో ఓ భాగం కన్యాపూజ. కన్యలలో స్త్రీశక్తిని గుర్తించి వారికి సమాజంలో అత్యున్నత గౌరవప్రద ప్రాముఖ్యతను కల్పించడానికి కన్యాపూజలు నిర్వహిస్తుంటారు. కన్యాకుమారిదేవిగా ఆదిపరాశక్తి యొక్క అవతార విశేషాలను భక్తిశ్రద్ధలతో, ఏకాగ్రత చిత్తంతో, ఏకమనస్కురాలివై ఆలకించుము" అని అవతార విశేషాలను చెప్పడం ప్రారంభించాడు నందీశ్వరుడు.

మహాతల లోకానికి ఆధిపత్యం వహిస్తూ ఉండేవాడు బాణాసురుడు. అతడు మహాశక్తివంతమైన రాజు. కఠిన తపస్సు ఒనర్చి తన మరణం యుక్తవయస్సులో ఉన్న కన్య చేతుల్లోనే సంభవించాలని బ్రహ్మదేవుని వద్ద వరము పొందాడు. ఈ శక్తివంతమైన వరము మూలాన నిర్భయుడై సమస్త ప్రపంచంలో అల్లకల్లోలం సృష్టించసాగాడు. చివరగ ఇంద్రున్ని సైతం జయించి స్వర్గసింహాసనాన్ని అధిష్ఠించాడు. దేవతలందరినీ బహిష్కరించేసరికి వారంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. సహజ ప్రకృతికి భూతాలైన అగ్ని, వాయువు, జలం సమన్వయరహితం అయ్యేసరికి సమస్త సృష్టి యొక్క సమతుల్యత అదుపు తప్పి మహాప్రళయాలు సంభవిస్తున్నాయి. స్వర్గాధిపత్యాన్ని కోల్పోయి ఇంద్రుడు సైతం పంచభూతాలను సమన్వయ పరచ అశక్తుడైనాడు.

బాణాసురుడిని అంతమొందించడానికి, ప్రకృతి సమన్వయాన్ని పునరుద్ధరించడానికి ఆర్యవర్త యొక్క దక్షిణ దిశన ఆనంద నామసంవత్సర శ్రావణ మాస శుద్ధ దశమి నాడు జన్మించింది భగవతి.

అనిర్వచనీయమైన సౌందర్యంతో లలిత కళలు, సంగీతంలో అసామాన్యమైన ప్రావీణ్యంతో యుక్త వయస్సుకు చేరుకుంది భగవతి. ఈ పుత్తడి బొమ్మకు పరమశివుడంటే అమితమైన భక్తి. పరమశివుడు సైతం ఆమెను వివాహమాడ నిశ్చయించుకున్నాడు. వివాహానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. ఆమెను పరిణయమాడ శివుడు సుచీంద్రం నుంచి పయనమయ్యాడు. యుక్తవయస్సులో ఉన్న కన్నెపిల్ల మాత్రమే బాణాసురున్ని చంపగలదని గ్రహించి భగవతితో శివుడి వివాహానికి ఆటంకం కలిగించాడు దేవర్షి నారదుడు. సూర్యోదయానికి మునుపే... బ్రహ్మముహూర్తంలో వివాహముహూర్తం నిశ్చయమైంది. నారదుడు కోడిపుంజులా అరిచి సూర్యోదయమై శుభముహూర్తం దాటిపోయిందని తప్పుడు సంకేతాలు పంపించాడు. వివాహ ఊరేగింపు తిరిగి వెళ్ళిపోయింది. దేవుడి కోసం దేవి వేచి చూసింది. ఎంతకీ పరమేశ్వరుడు రాకపోయే సరికి శాశ్వతంగా అవివాహితగా ఉండిపోయి ఆ శివుడి సేవకు జీవితాన్ని అంకితం చేయాలనే నిర్ణయం తీసుకున్నది. "గౌరచాలిక"గా శివసేవకు అంకితమైంది భగవతి.

ఆమె అందానికి ముగ్ధుడైనాడు బాణాసురుడు. ఆమె ఎవరో తెలియక ఆమెను వివాహమాడ నిర్ణయించుకున్నాడు. దేవిని ఆకర్షింప ప్రయత్నం చేశాడు. అతని వివాహ ప్రతిపాదనను బలంగా తిరస్కరించింది భగవతి. ప్రపంచానికి అహింసను బోధించ ఆమె అవతారం దాల్చి కన్యగానే మిగిలిపోయెదనని శపథం చేసింది. బాణాసురుడు ఆమెను మోసపూరితంగా అపహరించాడు. ఆమె కన్నెతనాన్ని పాడు చేయాలనుకున్నాడు. తన శీలాన్ని, అభిమానాన్ని కాపాడుకోడానికి ఆమె పవిత్రమైన యజ్ఞగుండంలోకి దూకి అసలు అవతారం దాల్చింది.

ఆ భగవతి యొక్క అసలు రూపం వీక్షించి బాణాసురుడు నిశ్చేష్టుడయ్యాడు. భయకంపితుడయ్యాడు.

"ఓ బాణాసుర! యుక్తవయస్సులో ఉన్న కన్నెపిల్ల చేతిలోనే నీవు హతమవుతావన్నది బ్రహ్మదేవుడు నీకు ఒసగిన వరం. ఆ కన్నెపిల్ల ఇప్పుడు కన్యాకుమారిగా నీ పాలిట మృత్యువై నీ ముందు గర్జిస్తున్నది. నీ దుష్టవాంఛలను దహించివేస్తావా? లేక నా చేతిలో నిర్దాక్షిణ్యంగా దహించుకుపోతావా? నిర్ణయం నీదే.

అంతకన్నాముందు... ఓ బాణాసుర! ఒకసారి నీ జీవితాన్ని పరికింపుము. నీవు ఓ పుణ్యాత్మురాలైన స్త్రీకి జన్మించావు. జ్ఞప్తికి ఉంచుకొనుము... భగవంతుడు నీ జీవితాన్ని సృష్టించాడు. జీవితం ఓ కానుక. జీవితం ఓ ప్రతిధ్వని... నీవు ఏది పంపిస్తే అదే తిరిగి వస్తుంది. నీవు ఏ విత్తనం నాటితే... ఆ ఫలమే లభిస్తుంది. నీవు ఇచ్చిందే నీకు తిరిగి వస్తుంది. నీవు ఇతరుల్లో ఏం చూస్తున్నావో... అదే నీలోనూ ఉంటుంది. పైగా, నీవు దాన్ని వర్ణభరితం చేయగలవు. అందంగా తీర్చిదిద్దగలవు. ప్రతీసారీ నీవు బహిష్కరింపబడ్డావని నీవు అనుకుంటున్నావు. ఏదేమైనా... జీవితాన్ని అందమైన కోణంలోకి మలుచుకునే సదవకాశం నీకు ఉన్నది. దుష్టచిత్తుల నుంచి కన్యలను రక్షించే సునిర్ణయాన్ని తీసుకొని జీవితాన్ని అర్థవంతంగా రూపుదిద్దుకొనుము. దివ్యప్రేమ "శృంగార" ప్రేమ కాదని తెలుసుకొనుము. కావున, అందరు కన్యలను దివ్యత్వ భావనతో ప్రేమించుము. నీ మనస్సునకు, నీ అనుయాయులకు ఇది బోధించుము. అమాయకపు ఆడపిల్లలపై వారి దుష్టదృష్టి పడకుండా చూడుము. సున్నిత మనస్కులైన ఆడపిల్లలను వేధించడం ఘనకార్యం కాదని వారికి తెల్పుము. ప్రేమ అనేది ఓపిక, సహనం, కరుణతో కూడుకున్నదనీ... స్వార్థం, కాఠిన్యం, సంకుచితత్వంతో కాదని వారికి వివరించుము. నీలో ఉన్న ప్రతికూల, కపట, రాక్షస భావాలను రూపుమాపి పదిమందికీ ఉపకారం చేయుము. ఇతరుల శ్రేయస్సు కోసం జీవించుము, తపించుము. కన్యలందరినీ విశ్వసృష్టి శక్తులుగా భావించి రక్షణగా నిలువుము. వారిని పూజించుము, ఆరాధించుము. వారి గౌరవాన్ని, శీలాన్ని నిలబెట్టుము" అని హితబోధ చేసింది జగన్మాత.

బాణాసురుడు తన తప్పును తెలుసుకున్నాడు. ఐహిక సుఖాభోగాలు పాపపంకిల సర్పాలతో చుట్టుముట్ట బడి ఉన్నాయని, వాటికి లొంగితే పాపం జరగడం తథ్యమని అర్థం చేసుకున్నాడు. కాబట్టి... క్షణిక సుఖాన్ని సంతృప్తి పర్చడం ఎందుకు? జగజ్జనని చరణాల వద్ద మోకరిల్లి... "అమ్మా! కరుణామయి! నేను ఒనర్చిన పాపానికి సిగ్గు పడుతున్నాను! నన్ను క్షమించు. నా దుష్ట వాంఛలను మట్టుబెట్టే అవకాశం నాకివ్వుము" అని వేడుకొన్నాడు.

బాణాసురున్ని క్షమించింది కన్యాకుమారి. అప్పటి నుండి బాణాసురుడు తన రాజ్యంలో కన్యాపూజలను నిర్వహించడం మొదలుపెట్టాడు. అతని అనుయాయులందరు కూడాను కన్యాపూజలు నిర్వహించసాగిరి. సప్త అధోలోకాల్లో అనేక ఆలయాలను నిర్మించాడు బాణాసురుడు. అతల లోకంలో... దేవిని రత్నప్రభ రూపంలో, వితల లోకంలో... శార్కరప్రభ రూపంలో, సుతల లోకంలో... వాలుకప్రభ రూపంలో, తలాతల లోకంలో... పంకప్రభ రూపంలో, మహాతల లోకంలో... ధూమప్రభ రూపంలో, రసాతల లోకంలో... తమఃప్రభ రూపంలో, పాతాళ లోకంలో... మహాతమఃప్రభ రూపంలో అసురులందరూ ఆమెను పూజిస్తుంటారు.

సప్త ఊర్ధ్వలోకాలైన స్వర్గ, మహః, జన, తపః, భూ మరియు భువర్లోకాలలో కన్యాకుమారిగా పూజింపబడుతుంది దేవి.

వారంతా విశ్వమానవ ఐక్యతకు, ఆధ్యాత్మిక ఉన్నతికి, ప్రేమనిరతికి, త్యాగబుద్ధి పెంపుదలకు, అహింసాగుణ విస్తృతికి పనిచేస్తుంటారు. ధర్మరక్షణ అనే పేరు మీద విశ్వమానవ కళ్యాణానికి పునాది వేశారు.

కన్యాకుమారి తన భక్తులయందు అమితమైన ప్రేమానురాగాలు కలిగి ఉంటుంది. ఆ జగన్మాత అందరిలోనూ ఉంటుంది. ఆ జగజ్జననిని నమ్మడమంటే... తమని తాము నమ్మడమే. తమని తాము నమ్మిన వారు జగజ్జననిని నమ్మినట్టే. స్వీయవిశ్వాసము మనసును ఉత్తేజపరుస్తుంది. మీలో ఆ జగన్మాత ఉనికి ఉందని గ్రహించండి. అలా గ్రహించగలిగితే ఆటంకాలన్నీ పటాపంచలవుతాయి. అలా గ్రహించగలిగితే మీరు మీ ఆత్మను కనుగొనగలుగుతారు. అలా గ్రహించగలిగితే ఓ దివ్యశక్తి మీలో జాగృతమవుతుంది. అలా గ్రహించగలిగితే మనుషులైన మీరు ఋషులుగా ఉన్నతి చెందుతారు.

ఆలయ సేవితలు నిష్కళంక కన్యలు. అందరూ భక్తితత్పరులు. వారంతా దేవ, యక్ష, గంధర్వ, కిన్నెర, కింపురుష, అసుర, దానవ, దైత్య, నాగ, సుపర్ణ, వానర, విద్యాధర మరియు వాలిఖిల్యుల సంతానం. "స్త్రియ: సమస్తస్తవ దేవి భేద:" అని వేదాలు ఉద్ఘోషిస్తున్నాయి. కన్నెపిల్ల అమాయకత్వం మూలాన ఆమెను పవిత్రంగా భావిస్తారు. విశ్వసృష్టి శక్తులు స్త్రీలో ఉన్నాయి. స్వచ్ఛమైన సృష్టి శక్తికి అచ్చమైన చిహ్నం-కన్య. ఈ రూపంలో జగదీశ్వరిని ఆవాహన చేస్తున్నప్పుడు బాలిక మనస్సు, శరీరం, ఆత్మ స్వచ్ఛంగా ఉండాలి. పుష్పవతి కాని ఎనిమిది లేదా ఆపై వయసున్న ఆడపిల్లలకు కన్యాపూజ చేయవచ్చు. అటువంటి కన్య వాస్తవంగా దేవి. తదనంతరం ఈ బాలికే భార్యగా సుమంగళి పాత్రను మరియు తల్లి పాత్రను పోషిస్తుంది. శ్రీమహాలక్ష్మిగా ఇల్లాలి పాత్రను, సరస్వతిగా తన పిల్లలకు ప్రథమ గురువు పాత్రను, దుర్గగా కుటుంబంలో తలెత్తే ఆపద్వినాశిని పాత్రను, అన్నపూర్ణగా అందరి కడుపులు నింపే పాత్రను, కాళిగా కుటుంబ సభ్యులను సన్మార్గాన పెట్టే పాత్రను... ఇలా బహుపాత్రలను పోషిస్తుంది. ఈ రోజు మనం దివ్యాత్ముల కన్యపూజను పర్వతరాజు హిమవంతుడు మరియు ఆయన భార్య మహారాణి మైనావతి సమక్షమున జరుపుదాము. అలాగే మన ఆలయ సేవితల కన్యపూజలను సలుపుదాము. అలాగే ఈ రోజు మన గౌరవ అతిథులు సుమంగళులకు, మంత్రద్రష్టలైన పవిత్ర ఋషికలకు మరియు యోగినులకు మహాదేవి కన్యాకుమారి విగ్రహం సమక్షంలో సుమంగళి పూజను నిర్వహించుదాము. వాటికి కావల్సిన ఏర్పాట్లు చేయండి. కన్యాపూజలు, సుమంగళి పూజలు చేయ మళ్ళీ సమీకృతం అవుదాం" అని చెప్పి నందీశ్వరుడు ఆలయం నుంచి నిష్క్రమించాడు.

బ్రహ్మముహూర్తానికి మునుపే సేవితలందరూ ఆలయము యొక్క ప్రతీ మూలను ప్రక్షాళన చేయడం పూర్తి చేసింది గమనించింది సేవిత శివాని.

ఇంతటి సదాచారాలను, సద్వర్తనను, సద్గుణాలను సేవితలకు బోధించింది సేవిత శివాని. ప్రతిరోజు బ్రహ్మముహూర్తానికి మునుపే మేల్కొని ఆలయ ప్రక్షాళన క్రతువు నిర్వహించడం వారి ఆనవాయితి. ఇప్పుడు వారంతా గర్భాలయమునకు చేరుకుని కన్యా మరియు సుమంగళి పూజకు కావల్సిన సమస్త సామాగ్రిని సమీకరించి ఒక క్రమపద్ధతిలో పెట్టారు. ఉత్సవ విగ్రహానికి ప్రాత:కాల అభిషేకమొనర్చి, జలంతో పరిశుద్ధం చేసి, నూతన వస్త్రాలు, ఆభూషణాలు మరియు పుష్పాలతో అలంకరించారు. జగన్మాత ఆదిపరాశక్తి ఉత్సవ విగ్రహాన్ని సుగంధభరితమైన పూలదండలతో, ధగధగ మెరుస్తున్న ఆభరణాలతో కన్యాకుమారి అవతారంగా చూసి కడు సంతసించింది సేవిత శివాని.

ఇప్పుడు కన్యాకుమారికి కన్యాపూజ ఏర్పాట్లు గావించమని నిర్దేశించింది సేవిత శివాని. మొత్తం **1404** మంది సేవితలున్నారు. వారిని **27** సమూహాలుగా విభజించింది. అంజలి, ఆనంది, చిత్రసేన, చిత్రలేఖ, దండగౌరి, ధృతి, గోపాలి, కుంభయోని, ప్రజాగర, పూర్వచిత్తి, మధురస్వన, మంజుకేశి, మనోరమ, మిశ్రకేశి, సహ, సహజన్య, సంతతి, సరళ, సుకేశి, సులోచన, సౌదామిని, సుదతి, సుమల, సుముఖ, సుపుష్కల మరియు సుపుస్మల ఈ **27** సమూహాలకు నాయకత్వం వహిస్తున్నారు. అందరు కన్యా సేవితలు అక్కడి నుంచి కదిలారు.

"ఓ సేవితలారా! దేవాలయాలు రక్షణ స్వర్గాలుగా, పవిత్ర ప్రదేశాలుగా వ్యవహరిస్తాయి. ఆలయంలో ప్రతీ భౌతిక పదార్థానికి ఓ సూచనాత్మక అంతరార్థం ఉంటుంది. ఆలయం నడిబొడ్డున ఉండే ప్రధాన ఆలయం భక్తుడి యొక్క ఆత్మను సూచిస్తుంది. ఆలయ శిఖరం ఆకాశంలోకి ఆత్మ యొక్క ప్రయాణాన్ని సూచిస్తుంది. ఈ జీవితంతో మొదలయిన ప్రయాణం మరణం తదనంతరం కూడా కొనసాగుతుంది.

ఆలయ నిర్మాణ ప్రణాళిక మానవ దేహం యొక్క ఆకారం ఆధారంగా ఉంటుంది. దేవాలయానికి, దేహాలయానికి సామీప్యత, సారూప్యత ఉన్నాయి. స్థూలవిశ్వవేదికపై భగవంతుని శరీరం ఆలయాన్ని సూచిస్తే... సూక్ష్మవిశ్వవేదికపై మానవ శరీరం అంతే సమానంగా ఆలయాన్ని సూచిస్తుంది. దేవాలయం యొక్క ప్రతీ మూలను, ప్రతీ సూచనాత్మకతను వివరించాడు ఆ భగవానుడు. సరళంగా చెప్పాలంటే సమనిష్పత్తి ఆకారం దేవాలయం.

భగవంతుని శరీరంలో ఉన్న చతుర్దశ లోకాలతో ఆయనను విశ్వరూపంగా సూచిస్తుంది ఆలయం. ఈ విశ్వం మూడు స్థూల లోకాలుగా విభాజితమై ఉన్నది. ఒకటి-ఊర్ధ్వ లోకము, రెండు- మధ్య లోకము, మరియు మూడు-అథో లోకము.

ఊర్ధ్వలోకము పాదం నుండి కలశం వరకు విస్తరించి ఆ దేవదేవుడి శిఖగా మారుతుంది. స్వర్గ, మహ:, జన, తపో, సత్య లోకాలుగా విభాజితమై ఉంటుంది ఊర్ధ్వ లోకము.

విశ్వనాభి వద్ద ఉంటుంది మధ్య లోకము. భూ:,భువ: అను లోకాలు మధ్య లోకంలో ఉంటాయి. ఈ లోకంలోనే మనుషులు, జంతువులు, వృక్షాలు, మనుగడ సాగిస్తుంటాయి.

ఆలయంలో విగ్రహం దిగువ భాగాన ఉండేవి సప్త అథోలోకాలు. అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, మరియు పాతాళ లోకాలుగా విభాజితమైంది అధోలోకం. వీటితో పాటు మరో ముఖ్యలోకం-నాగలోకం.

సేవిత శివాని వివరణను శ్రద్ధాసక్తులతో, అమితమైన కుతూహలంతో వింటున్నారు **1404** మంది సేవితలు.

సేవితల ఆసక్తిని గమనించిన సేవిత శివాని ఆలయానికి సంబంధించిన మరిన్ని విషయాలను చెప్ప ఇలా కొనసాగించింది...

"విశ్వనాభిగా వ్యవహరించే మేరు పర్వతానికి సైతం సూచికగా నిలబడుతుంది ఆలయం. బాహ్య ప్రపంచం యొక్క అద్భుత వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రవేశం ద్వారం వద్ద ఉండే ఆలయ గోపురం సప్త చక్రాలతో ఉన్న సూక్ష్మశరీరాన్ని సైతం సూచిస్తుంది. గర్భగృహం అనాహత చక్రాన్ని (హృదయస్థాన చక్రం), శిఖరాన ఉండే కలశం సహస్రార చక్రాన్ని (శిఖస్థాన చక్రము) సూచిస్తాయి. గుదము, జననాంగము మరియు నాభి వద్ద ఉండే మూలధార, స్వాధిష్ఠాన మరియు మణిపుర చక్రములు ఆలయ భూగర్భాన్ని సూచిస్తాయి. కంఠము మరియు భృకుటి వద్ద ఉండే

విశుద్ధ, ఆజ్ఞా చక్రాలు శిఖర ప్రదేశాన్ని సూచిస్తాయి.

స్పష్టమైన, నిర్దుష్టమైన మాపకాలతో నిర్మితమైంది కనకాచల ఆలయం. చక్కటి వాస్తుపూరిత నిర్మాణానికి కనకాచల ఆలయం అద్భుతమైన ఉదాహరణ. ఆలయం మొత్తం తలక్రిందులుగా ఉండే పద్మము యొక్క పునాదిపై నిర్మితమైంది. ఆలయంలో శిలల యొక్క అమరిక ఆలయానికి సుందరమైన ఆకారాన్నిస్తుంది.

అసంఖ్యాకమైన శిలాసోపానాలను కలిగి ఉంటుంది ఆలయం. సోపాన మార్గంలో **108** చిన్న ఆలయాలు రూపొందించబడి ఉన్నాయి.

**148-164** అడుగుల ఎత్తు చతుర్దశ గోపురాలను కలిగి ఉన్నది కనకాచల ఆలయం. అతి ఎత్తైంది దక్షిణ గోపురం. దీని ఎత్తు **170** అడుగులు. గర్భగుడిపై రెండు స్వర్ణపకిత విమానాలున్నాయి. అనేక కేంద్రీకృత సమబాహు చతుర్భుజ ప్రాకారాలు కలిగి ఉన్నది. నాలుగు దిక్కులా నాలుగు ప్రవేశ ద్వారాలున్నాయి. ఉత్సవాలు నిర్వహించుకోడానికి అద్భుత స్తంభనిర్మిత ప్రధాన విశాలమండపం ఉన్నది. సంవత్సరంలో **52** వారాలను సూచిస్తూ **52** చెక్కిన స్తంభాలు కలిగి ఉన్నది మండపం. ఆలయ నిర్మాణానికి అవసరమైన ... శిల్పశాస్త్ర నియమాలకనుగుణంగా నిర్మితమైంది మండపం. స్తంభాలపై పురాణగాథలు మహాద్భుతంగా చెక్కబడి ఉన్నాయి.

ఇంతేగాక ధ్వజస్తంభం, ప్రాకారాలు, గోపురం, విమానాలు, శిఖరం, కలశం, అర్ధమండపం, అంతరాళం, గ్రీవాపాదం, జంఘ వంటి ఆకారాలను కూడా ఆలయంలో చూడవచ్చును.

ఓ సేవితలారా! పరమాత్ముని యొక్క ఆధ్యాత్మిక రూపాన్ని లేదా నిరాకార రూపాన్ని ఊహించుకుంటూ ధ్యానించడం మనసుకు సాధ్యం కాదు కాబట్టి... ఆ భగవంతునికి ఓ సాకార రూపాన్ని ఆపాదించి విగ్రహంగా మలిచి ధ్యానించడం జరుగుతుంది. కల్మషాలను కడిగేసి హృదయాన్ని శుద్ధి చేస్తుంది.

మనసును స్థిరపరుస్తుంది విగ్రహం. దేవుని పట్ల స్వచ్ఛమైన ప్రేమను, భక్తిని మనస్సులో నింపుతుంది విగ్రహం. విగ్రహం లేదా మూర్తి లేదా శిల లేదా ప్రతిమ అనునది భగవంతుడిని ప్రార్థించడానికి రూపొందించుకున్న బాహ్య సూచనాత్మక రూపం. భగవంతుడి పట్ల విశ్వాసాన్ని, భక్తిని భక్తుల హృదయాలలో నింపుతుంది విగ్రహం. ధ్వజం అన్నది ఓ రంగువస్త్రం. కానీ అది ప్రతీ ఒక్కరికి ప్రీతిపాత్రమైంది. ధ్వజం ఓ వ్యక్తి లేదా వ్యవస్థ లేదా సమూహం లేదా రాజ్యం లేదా దేవాలయం లేదా మతం యొక్క ఉనికిని తెలుపుతుంది. అందుకే ప్రతీ ఒక్కరూ ధ్వజాన్ని అభిమానిస్తారు, ఆరాధిస్తారు. తమ అస్థిత్వానికి నిలువుటద్దమైన ధ్వజం కోసం ప్రాణాలైన అర్పిస్తారు. ఇలా ధ్వజం వంటిదే భక్తుడికి భగవంతుని రూపం. ఆ రూపం భక్తి మాధ్యమంలో భక్తునితో ముచ్చటిస్తుంది. ఒక సైనికుడిలో ధ్వజం దేశభక్తిని నింపినట్టే భగవంతుని యొక్క సాకార రూపం భక్తుడిలో దైవభక్తిని నింపుతుంది. విగ్రహంలో భగవంతుడు ఆవాహితమై ఉండడం చేత... ఆ విగ్రహం భక్తుడి మదిని దివ్యచిత్తాలతో నింపుతుంది" అంటూ కొనసాగించింది సేవిత శివాని.

సేవిత శివాని వివరిస్తున్న ప్రతీ విషయాన్ని ఏకాగ్రచిత్తంతో వింటూ లిఖించుకుంటున్నారు అందరు **1404** మంది సేవితలు.

"సేవితలారా! అనేక స్థాయిలలో భగవదారాధన చేయవచ్చని అవగతం చేసుకోండి. విగ్రహారాధన పూజా విధానములో మొదటిది. మంత్రోచ్చారణ, ప్రార్థన రెండవ విధానం. పుష్పార్చన కన్ననూ మానసిక ఆరాధన శ్రేష్టమైనది. ధ్యానం అత్యున్నతమైన ఆరాధనా విధానం.

పూజలు సాధారణంగా మూడు రకాలు:- నిత్యపూజ, నైమిత్తిక పూజ మరియు కామ్య పూజ.

"నిత్యపూజ"ను గృహాలలో చేసుకోవచ్చు. ప్రత్యేకంగా ఆలయానికి వెళ్ళి పూజ చేయాల్సిన అవసరం లేదు. పర్వదినాలలో చేసే ప్రత్యేక సంప్రదాయక పూజను "నైమిత్తిక పూజ" అంటారు. చివరగా, పుణ్యక్షేత్రాలకు వెళ్ళి సలిపే పూజను "కామ్యపూజ" అంటారు.

"పూజ" అనే పదంలో "పు" అనే అక్షరం "పుష్పం" అనే అర్థాన్ని "జ"అనే అక్షరం "జపం" అనే అర్థాన్ని, కలశంలో "జలం" అనే అర్థాన్ని సూచిస్తాయి. పసుపు, కుంకుమ, గంధము కూడా సమర్పిస్తూ పూజ చేయవచ్చు.

పూజ పుష్పాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం. పుష్పాలలో లక్ష్మీదేవి నివసిస్తుంది. అందువల్ల భగవంతునికి అర్పించేప్పుడు పువ్వులు క్రింది ముఖభాగంగా ఉండకుండా జాగ్రత్తపడాలి. అయితే పుష్పాంజలి సమర్పించే సమయంలో ఈ విషయానికి అంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదు. తులసీ దళాలకు, బిల్వ పత్రాలకు ఈ విధానం వర్తించదు. ఏ విధంగానైనా ఆ పుష్పాలను లభించకపోయి నట్లయితే శ్రీహరి పూజకు తులసీ దళాలను సమర్పించుకోవడమే ఉత్తమమైన పద్ధతి.


అహింస, ఇంద్రియ నిగ్రహం, భూతదయ, క్షమ, ధ్యానం, తపస్సు, జ్ఞానం, సత్యం అనే ఎనిమిది సద్గుణాలతో కూడిన నిజమైన పుష్పాలతో భగవంతుని అర్చించాలి. ఈ సద్గుణాలు లేకుండా లక్ష పుష్పార్చన చేసినప్పటికీ ఫలితం శూన్యం.

పర్వతమంత బంగారాన్ని భగవంతునికి సమర్పించినంత పుణ్యం, ఒక్క సంపంగి పువ్వును సమర్పిస్తే వస్తుంది.

పరమశివుడు అభిషేక ప్రియుడైతే, శ్రీబాలాజీ అలంకార ప్రియుడైతాడు. అలంకార ప్రియుడైన శ్రీ మహావిష్ణువు ఈ కలియుగంలో భక్తుల కోర్కెలను తీచే కల్పతరువుగా తిరుమల వేంకటాద్రిపై కొలువై ఉన్నాడు. తిరుమలలో శ్రీవేంకటేశ్వరునికి పుష్పాలను సమర్పించే తీరు ఓ విశిష్టతతో కూడుకున్నదనిపిస్తుంటుంది. శ్రీవారి అలంకరణకు వినియోగించే పుష్పహారాల శైలి అత్యద్భుతం. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో మలయప్పస్వామి అలంకరన విషయంలో తిరుమల యావత్తూ పుష్పమాలంకృతమవడం, అడుగడుగునా భక్తులను అనందపార్వశంలో ముంచెత్తుతుంటుంది.

పరమేశ్వరునికి పసుపురంగు దేవకాంచనం, అమ్మవారికి మల్లిమందారం, లలితా పరమేశ్వరీ దేవికి చంపక, కుంద, కేసర, శిరీష

పుష్పాలంటే ఇష్టమని చెప్పబడింది. లలితాపరమేశ్వరి ఈ పుష్పాలనే తన శిరోజాలలో అలంకరించుకుంటుందట. అలాగే ఆ తల్లి కదంబ వనాలలో సంచరిస్తూ కదంబపువ్వులను అలంకరించుకుంటుందట. సాధారణంగా శివపూజకు బిల్వం, తుమ్మి, మందార, రేల, తామర, శంఖపుష్పం, నాగలింగం పువ్వులను ఉపయోగించడం జరుగుతుంది. కానీ, శివ పూజకు మొగలిపువ్వులను, తీగమల్లెపువ్వులను, విష్ణుపూజకు ఉమ్మెత్తుపువ్వులను, స్త్రీదేవతల పూజకు జిల్లేడుపూలను, పారిజాతాలను దుర్వారాలను వాడరు.




**Sri Balaji Temple Layout and Details of Main Idol**

F29 Combined http://sivkishen.wikia.com/wiki/File:Bala_Ji_Temple_Layout.jpg and http://sivkishen.wikia.com/wiki/File:Shri_Bala_Ji.JPG

సూర్యునిపూజకు నందివర్ధనాలను, విఘ్నేశ్వరపూజకు తులసీదళాలను ఉపయోగించకూడదు. అలాగే విప్పపూలు, అశోకపుష్పాలు, గోరింటపువ్వులు, వేపపువ్వులు, విష్ణుక్రాంతపూలు, వాయిలిపువ్వులు, తుమ్మపూలు, పెద్దగన్నేరుపూలు, మందారపూలు, మొగ్గమల్లె, దత్తూరపూవ్వులు, నందివర్ధనాలు, అవిశ, డొమ్మడోలు పువ్వులు శ్రీహరిపుజకు పనికిరావు.

మధ్యాహ్నం తరువాత పువ్వులనుకోస్తే, ఆ పువ్వులను దేవతలు స్వీకరించరు. అటువంటి పుష్పార్చన కాల్చిన కట్టె కంటే అధ్వాన్నమవుతుంది. పురుగులు పట్టిన పువ్వులను, సగంగా చీలిపోయిన వాటినీ, ముక్కలుగా నలిగిపోయిన పూవులను, బాగా వడలిపోయిన పూవులను, ఎలుకలు కొరికి పువ్వులను ఎవరి దగ్గరైనా అడిగి తెచ్చిన పువ్వులను, కాళ్ళకు తగిలిన పుష్పాలను, వేరే దేవాలయాలలో కింద పడిన పూవులను పూజకు ఉపయోగించకూడదు.

సాధారణంగా చెట్టునుంచి ఆరోజు కోసిన పూలను జలంతో ప్రోక్షించి స్వామి పూజకు ఉపయోగిస్తుంటాము. కానీ, కొన్ని పుష్పాలను కొన్ని రోజులపాటు నిలువ ఉంచిన తరువాత కూడా పూజకు ఉపయోగించవచ్చు ఉదాహరణకు కలువపూలను ఐదు రోజులవరకు, కమలాలను పదకొండు రోజులవరకు నిలువ ఉంచినప్పటికి పూజకు వినియోగించవచ్చు.

పువ్వులు ప్రత్యేకమైన కంపనాలను కలుగజేస్తాయి. ఆ కంపనాలు రంగుతో పాటు అతి చక్కని శాంతిని మనసుకు కలిగిస్తాయి. అందుకే పువ్వులకు అంతటి ప్రాముఖ్యత. కొన్ని పువ్వుల కారణంగా యుద్ధాలు కూడ జరిగాయి. పారిజాత పుష్పం కోసం సత్యభామ పంతం పట్టగా, అందుకోసం, శ్రీకృష్ణుడు ఇంద్రునితో యుద్ధానికి దిగాల్సి వచ్చింది. సౌగంధిక పుష్పంపై మోజుపడ్డ ద్రౌపది కోసం భీముడు, కుబేరుని అనుచరులతో తలపడ్డాడు కదా! అందుకే పువ్వులకు అంతటి ప్రాముఖ్యత.

విగ్రహాన్ని తదేకంగా చూస్తూ నమస్కార ముద్రలో చేతులు జోడించి ఉండటం అతి సులువైన పూజ. ఆత్మకు గవాక్షాలు నేత్రాలు. దైవం యొక్క దివ్యశక్తిని నింపుకొని ఉండి భక్తునికి, భగవంతునికి మధ్య వారధిగా నిలుస్తుంది. దైవస్తుతిని మంత్రమని, విశ్వసూచిని యంత్రమని అంటారు. ఆలయాలలో ఆరాధన సలిపే సమయంలో అర్చకులు వేదమంత్రాలను ఉచ్చరిస్తుంటారు. స్వరయుక్తంగా వారు ఉచ్చరించే మంత్రాలు మనసుకు ఆహ్లాదాన్నిస్తాయి. పరిసరాలను సైతం ప్రశాంతమయం, భక్తిమయం చేస్తాయి. గాలిలో ఉండే సూక్ష్మజీవాలు ఈ మంత్రాలకు ఉత్తేజితమై సానుకూల శక్తిని ఉత్పన్నం చేస్తాయి.

ఏ పూజా కార్యక్రమమైననూ "సంకల్పం"తో ఆరంభం అవుతుంది. "సంకల్పం" మనసును స్థిరపరుస్తుంది. అనవసరమైన ఆలోచనలను దరి చేరనీయదు.

పూజలో షోడశనామార్చన ఉంటుంది. ఆహారాన్ని, తీపి పదార్థాలను, పానీయాలను, ఫలాలను మహానైవేద్యంగా సమర్పించడం మరియు సుగంధ ద్రవ్యాలను, పట్టుపీతాంబరాలను, ఆభూషణాలను, పుష్పాలను, అగరబత్తులను సమర్పించడం షోడశనామార్చనలో భాగం.

విగ్రహానికి పంచామృతములతో అభిషేకం చేసి, శుద్ధ జలంతో శుద్ధి చేసి, మంత్రాలతో ఆవాహన చేయడం కూడా షోడశనామపూజలో భాగం.

"సేవితలారా! ఆరాధన యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకోండి. శాస్త్రాల్లో సూచించిన విధంగా సంప్రదాయక క్రియలు జరపాల్సిన మత సంబంధ క్రతువు పూజ.

సంప్రదాయాలు అంటే కేవలం పూజలు మాత్రమే కాదు. వివాహం, అక్షరాభ్యాసం, గృహప్రవేశం వంటి శుభకార్యాలు, పట్టాభిషేక మహోత్సవం, కార్యాలయ ఆరంభం, మొక్కులు, అంతిమ సంస్కారాలు కూడా పరిగణనలోకి వస్తాయి. చేతులు జోడించడం, సాష్టాంగ నమస్కారం చేయడం కూడా ఆచారాలుగానే పరిగణించబడతాయి. సామాజిక అంతరాలను పూడ్చి మనుషులను దగ్గరికి తీసుకొస్తాయి ఆచారాలు. ఋతు మార్పులకు సంబంధించినవి కూడా కొన్ని ఆచార సంప్రదాయాలుంటాయి. ఆచారాలు అహాన్ని అణిచేసి మనుషుల మధ్య సంస్కార పూర్వకమైన సంబంధ బాంధవ్యాలను పెంపొందిస్తాయి. పుట్టుక, బారసాల, రజస్వల, స్నాతకం, వివాహం, పదవీ విరమణ, అంత్యక్రియల సమయాలలో పాటించాల్సిన ఆచారాలు కూడా అనేకం ఉంటాయి.

కార్యాన్ని బట్టి ఆచారాలలో మార్పులు ఉండొచ్చు. మత నియమాలను బట్టి ఆచారాలు రూపొంది ఉంటుంది. కాబట్టి, ఆచారం అనేది ఓ క్రమశిక్షణాయుతమైన క్రియా ప్రణాళిక. మీరందరూ సేవితల్లా ఉత్తములుగా రూపొందడానికి బాధ్యతలను భుజానికెత్తుకోవాలని జగన్మాత నిర్ణయించింది" అని వివరిస్తూ ఉన్నది సేవిత శివాని.

షోడశోపచార పూజను ఆమూలాగ్రం అధ్యయనం చేసింది సేవిత శివాని. అన్ని ఆచార వ్యవహారాలు తెలిసి పూజలు, పూజాక్రతువును జరిపించదగ్గ ప్రావీణ్యాన్ని సంపాదించింది.

అనుకున్న దాని ప్రకారం **1404** కన్యాసేవితలను **27** సమూహాలుగా విభజించి వారికి శిక్షణనివ్వడం మొదలుపెట్టింది సేవిత శివాని. ప్రతీ ఒక్క సమూహం **52** మంది కన్యాసేవితలతో కూడి ఉన్నది. నందీశ్వరుని వద్ద నుంచి తను నేర్చుకున్న ఆలయ సంబంధిత విషయాలు, ఆచారాలన్నింటినీ సుదీర్ఘంగా వివరించింది.

"ఉత్సవం"లో "ఉత్ " అనగా నశించడం అనీ, మరియు "సవ" అనగా ప్రాపంచిక వేదనలని అర్థం. ప్రాపంచిక వేదనలను నశింపజేసేది "ఉత్సవం". దేవతా ఉత్సవ సమయాన నిండి ఉండే ఆధ్యాత్మిక, భక్తిపూర్వక, ఆనందాత్మక వాతావరణంలో అందరూ తమ ఆవేదనలను మర్చిపోతారు. ఉత్సవ క్రతువులో లీనమవుతారు.

27 సమూహాల కన్యాసేవితలు అద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించారు. మిగిలిన కన్యాసేవితలకు ఏమైనా సందేహాలున్నాయా? లేదా? అని మరీ మరీ ప్రశ్నించి వారి నైపుణ్య ప్రదర్శనకు స్వస్తి చెబుతున్నారు. ఏ ఒక్క కన్యాసేవిత సైతం ప్రశ్నలు సంధించకపోయేసరికి సేవిత శివానికి సందేహం కలిగింది. "ఇది నిజంగా సాధ్యమా? ఒకరి తర్వాత ఒకరు వచ్చి జ్ఞానాన్ని పంచుతుంటే ఒక్క ప్రశ్న కూడా తలెత్తకపోవడం సాధ్యమా? అపోహలకు దారితీసే ఎన్నో సమాధానం లేని, దొరకని ప్రశ్నలున్నాయి" అని తన మనస్సున అనుకున్నది సేవిత శివాని.

సేవితలు ప్రశ్నలు అడగడానికి భయంతో వెనుకంజ వేస్తున్నారని సేవితశివానికి అర్థమైంది. వాళ్ళలోని భయాన్ని తొలగించేందుకు వాతావరణాన్ని ఉత్సాహవంతంగా మార్చాలనుకొంది. అలా చేస్తే వారిలో ఆసక్తి పెరిగి కనీసం ఒక్క ప్రశ్ననైనా సంధిస్తారనుకొంది.

"కన్యాసేవితలారా! షోడశోపచార పూజ అంటే మీకు తెలుసు. స్వచ్ఛమైన మనసుతో, హృదయంతో సలిపే ఓ పవిత్ర క్రతువు పూజ. ఏకాగ్ర చిత్తంతో చేసే పూజకే భగవంతుడు ప్రసన్నుడౌతాడు. కానీ ఆర్భాటానికి, అన్యమనస్సుతో దీర్ఘ సమయ పూజకు కాదు" అని మోముపై ఆనందహాసం ఒలికిస్తూ చెప్పింది సేవిత శివాని.

"అంజలి! షోడశోపచార పూజ పట్ల నీకు సంపూర్ణ, స్పష్టమైన అవగాహన ఉందా?" అని అడిగింది సేవిత శివాని.

"ముమ్మాటికీ ఉంది. వివరించమంటారా?" అని వినయపూర్వకంగా స్పందించింది అంజలి.

వివరించమన్నట్టుగా తలూపింది సేవిత శివాని. ఆత్మవిశ్వాసం మెండుగా ఉన్న అంజలి ఇలా చెప్పసాగింది... "అతి సరళమైన ప్రార్థనలు చేస్తారు భక్తులు. ఇంతటి మహత్తరమైన, ప్రశస్తమైన జీవితాన్ని ప్రసాదించినందుకు ఆ దివ్యదేవికి కృతజ్ఞతలు తెలుపుకుంటారు.

శ్లోక, మంత్ర, నామ రూపాల్లో ఉంటాయి ప్రార్థనలు. దీర్ఘపూజలో ఆ దివ్యమాతను భక్తులు పరిపరి విధముల ప్రార్థిస్తారు, సేవ చేస్తారు. ఇదంతా కూడా భగవతిపై ప్రేమను, భక్తిని చాటుకునే ప్రక్రియ. పదహారు సేవలతో కూడుకున్న పూజను "షోడశోపచార పూజ" అని అంటారు.

దైవము యందు మనసును లగ్నం చేయడాన్ని "ధ్యానం" అంటారు. భక్తులు సలపాల్సిన మొదటి ఉపచారం ఇది. దైవాన్ని ప్రార్థించాలనుకున్నప్పుడు... ఆ దైవం మనలోనే, మన చుట్టే ఉన్నదనే భావంతో ప్రార్థించాలి. ఈ విషయమై ఏమైన ప్రశ్న ఉన్నదా?" అని అడిగింది సేవిత అంజలి.

"ధ్యానం అంటే ఉచ్చరించడమా?" అని ప్రశ్నించింది సేవిత ఆనంది.

"అవును. దైవాన్ని స్తుతిస్తూ ఉచ్చరించే ప్రత్యేక ప్రార్థన ధ్యానం అంటే ఈ ప్రార్థన చేయడం ద్వారా భక్తులు వారి చిత్తాన్ని దైవం యొక్క పద్మము వంటి పాదాల వద్ద లగ్నం చేసినట్టు అవుతుంది. ఏకాగ్రచిత్తంతో దైవారాధన చేయాలి. మనస్సులోకి రెండో ఆలోచన రానీయకూడదు. మనసంతా ఆ దైవ చింతనతో నిండిపోవాలి. దీనినే "ధ్యానం" అంటారు" అని సెలవిచ్చింది సేవిత అంజలి.

అంతరంగ బిడియాన్ని అణిచి ధైర్యంగా ప్రశ్నించినందుకు ఆనందిని ప్రశంసించింది సేవిత శివాని. ఆనంది అడిగిన ప్రశ్నకు తగురీతిన సమాధానం చెప్పిన అంజలి పట్ల ప్రసన్నురాలైంది. "ఆనంది ద్వితీయ ఉపచారమైన "ఆవహన" గురించి వివరించుము" అని సూచించింది సేవిత శివాని.

సేవిత గుణ మార్గనిర్దేశిని, మార్గదర్శిని అయిన సేవిత శివాని తనను గుర్తించినందుకు ఉత్సాహంతో ఉప్పొంగిపోయిన ఆనంది ఈ విధంగా చెప్పనారంభించిందిజ. షోడశోపచార పూజలో ద్వితీయ ఉపచారం "ఆవాహన". పూజా స్థలానికి దైవాన్ని ఆహ్వానించడాన్ని ఆవాహనం అంటారు. ఈ ఉపచారంలో ప్రావీణ్యురాలు సేవిత చిత్రసేన. ఈ ఉపచారం గురించి వివరించమని ఆమెను వేడుకుంటున్నాను" అని చిత్రసేనను అభ్యర్థించింది ఆనంది.

తను నిత్యమూ సలిపే ఉపచారం గురించి వివరంగా తెల్పమన్నందుకు సేవిత చిత్రసేన మిక్కిలి ఆనందంతో ఇలా చెప్ప సాగింది. " అందరికీ శుభాకాంక్షలు! దయచేసి అందరూ కళ్లు మూసుకొని దైవం మీ ముందున్నట్టు ఊహించుకోండి. దైవారాధనలో ఊహ అతిశక్తివంతమైనది. ఊహ మిమ్మల్ని దైవం వద్దకు తీసుకెళ్తుంది. దైవంతో చనువును పెంచుతుంది. పూజ ఓ యోగ ప్రక్రియ "యోగ చిత్త వృత్తి నిరోధ" అనగా మనస్సును, వాంఛలను, శరీరాన్ని నియంత్రించుకోవడమే యోగ. మనం పూజ చేస్తున్నపుడు... మిమ్మల్నందరినీ దైవచింతాగ్రస్తులను చేయడం మా అభిమతం. మనస్సు, హృదయము యొక్క శక్తి పూజ. పూజ యొక్క ప్రధాన, అంతిమ లక్ష్యం-భగవద్దర్శనం. మనస్సును లగ్నం చేయకుండా ఇది సాధ్యపడదు. కావున, మీ కళ్ళను మూసుకొని, దైవం పట్ల ఏకాగ్ర చిత్తులై, పూజా స్థలానికి ఆ దేవదేవిని ఆహ్వానిస్తున్నట్టు మనస్సున చిత్రించుకోండి".

చిత్రసేన వివరణను ఉత్తేజితులైన సేవితలు కరతాళ ధ్వనులతో ఆమెను ప్రశంసించారు. మిగిలిన చతుర్దశ ఉపచారాల గురించి వివరించడానికి ఒకరి తర్వాత మరొకరు ముందుకు రాసాగారు సేవితలు.

సేవితలు చొరవ తీసుకొని స్వయంగా ముందుకు వచ్చి వారి జ్ఞానాన్ని ఇతర సేవితలతో పంచుకోవడం సేవిత శివానికి సంతోషం కలిగిస్తున్నది.

"అందరికీ శుభాభివందనాలు! తృతీయ ఉపచారం "ఆసన సమర్పణ" ఎప్పుడైనా మనం ఓ అతిథిని ఇంటికి ఆహ్వానించినప్పుడు ముందుగా వారిని ఆసీనులను చేస్తాము. భగవంతుడే భగవతే అతిథిగా వస్తే... నవరత్న ఖచిత స్వర్ణాసనమునే సమర్పిస్తాము. స్వర్ణ సింహాసనముగా చిన్న పుష్పాన్నైనా భక్తి శ్రద్ధలతో సమర్పిస్తే ఆ దైవం తప్పక అంగీకరిస్తాడు. ఇక్కడ విషయం ఏంటంటే... మనసుని భగవంతుని మీద లగ్నం చేయడం ప్రధానం" అని తృతీయ ఉపచారం గురించి వివరించింది సేవిత చిత్రలేఖ.

చతుర్థ ఉపచారం గురించి తనకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడానికి సేవిత ధృతి ముందుకు వచ్చి ఇలా చెప్పసాగింది. " అందరికీ వందనాలు! చతుర్థ ఉపచారం " పాద్య సమర్పణ". సకల భువన భవనాంతర సహిత విశ్వమండలాన్ని పాలించే ఆ దేవదేవుడే అతిథిగా వచ్చి గృహాన్ని పావనం చేస్తుంటే... అదెంతటి అదృష్టము. అట్టి దేవదేవుని లేదా దేవదేవి పాదాలను జలంతో ప్రక్షాళన చేసి శిరస్సుపై ఆ నీటిని చల్లుకుంటే జన్మ ధన్యత చెందుతుంది".

పంచమ ఉపచార వివరణను తోటి సేవితలతో పంచుకోడానికి చొరవ తీసుకుంది సేవిత గోపాలి. " నా తోటి సేవితకు శుభం కలుగుగాక! పంచమ ఉపచారం " అర్ఘ్య సమర్పణ", అనగా కరప్రక్షాళన. సాధారణంగా అతిథిగా వచ్చిన వారికి హస్త, పాద ప్రక్షాళనకు నీరు అందించడం మన సంస్కృతి. హస్త ప్రక్షాళన అనంతరం సమర్పించబోయే ఆహారం స్వీకరించడం జరుగుతుంది".

"షష్టమ ఉపకారం "ఆచమనం" ఇంటికి వచ్చిన అతిథికి పానం చేయడానికి పిబన యోగ్యమైన జలం అందించడం" అని సేవత కుంభయోని చెప్పింది.

"సప్తమ ఉపచారం" స్నానం సమర్పణ. దేవతా విగ్రహాన్ని పంచామృతములతో అభిషేకించిన అనంతరం శుద్ధ జలముతో సంపూర్ణంగా ప్రక్షాళన చేయడం. దీర్ఘ పూజలో భగవంతునికి క్షీరము, దధి, ఘృతము, మధువు, పంచదారలతో చేసిన పంచామృతముతో, కొబ్బరినీళ్ళతో, ఫలరసాలతో అభిషేకం చేసి శుద్ద జలంతో కడిగి గంధము, కుంకుమ, పసుపు, సుగంధ ద్రవ్యాలతో అలంకరణ చేస్తారు" అని స్నానోపచారం గురించి వివరించింది సేవిత మధురస్వన.

"అష్టమ ఉపచారం - "వస్త్ర సమర్పణ" ఈ ఉపచారములో దైవానికి శక్తి మేర నూతన వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది. ఒక వేళ వస్త్రాలను సమర్పించే స్థోమత లేకున్నా, అవకాశం లేకున్నా ప్రత్యామ్నాయంగా అక్షింతలు లేదా పుష్పాలు సమర్పించవచ్చు" అని వివరించింది సేవిత మనోరమ.

"నవమ ఉపచారం "యజ్ఞోపవీత ధారణ సమర్పణ". ఈ ఉపచారంలో గాయత్రికి సూచిక అయిన పవిత్ర ఆధ్యాత్మిక దారం అనగా యజ్ఞోపవీతాన్ని దైవ ప్రతిమకు సమర్పించడం జరుగుతుంది. ప్రత్యామ్నాయంగా పుష్పాలు లేదా అక్షింతలు సమర్పించవచ్చు" అని బోధించింది సేవిత సాహ.

"దశమ ఉపచారం "గంధ సమర్పణ". పుజా విగ్రహానికి లలాటాన్ని గంధంతో అలంకరించే ప్రక్రియ ఇది" అని తనకు తెలిసిన విషయాన్ని ఇతర సేవితలతో పంచుకుంది సేవిత సంతతి.

"ఏకాదశ ఉపచారం "అర్చన". లోకపాలకుని వైభవాన్ని స్తుతిస్తూ అష్టోత్తర లేదా సహస్ర నామార్చన చేయడం జరుగుతుంది. ప్రతీ నామం చివర "నమః" వస్తుంటుంది. "నమః" అనగా గౌరవ సూచకమైన పదం. ఈ సమస్త సృష్టిని, విశ్వాన్ని అనగా ఆకాశం, భూమి, నక్షత్రమండలాలు, సూర్యచంద్రులను, వృక్షాలను, కొండలను, గుట్టలను, అడవులను, అసంఖ్యాక జీవరాశులను, మనషులను సృష్టించినటువంటి మహత్కార్య భారాన్ని నిర్వహించిన నీవు గొప్పవాడవు, అజరామరుడవు, సర్వవ్యాప్తమై ఉన్నవాడవు అంటూ లోకపాలకుడు, లోకపాలినులకు ఋణ పడి ఉన్నాను అని అహాన్ని చంపుకొని ఆత్మ సమర్పణం చేసుకోవడం. ఇంతేకాదు సర్వకాల సర్వావస్థల యందు నన్ను రక్షించుము అని వేడుకుంటూ సలిపే పూజ. భక్తులు వారివారి ఓపికను, సమయాన్ని బట్టి అష్టోత్తర శతనామార్చనను లేదా సహస్రనామార్చనను చేయవచ్చును. ప్రతీ నామానికి ఓ పుష్పాన్నిగానీ లేదా అక్షతలుగానీ సమర్పించవలెను" అని వివరించింది సేవిత సరళ.

"ద్వాదశ ఉపచారం "ధూప సమర్పణ". సుగంధ పరిమళాలను వెదజల్లే అగరబత్తులను వెలిగించి దైవానికి సమర్పించవలెను. గంధము, పసుపు, అల్లము, లవంగము, చందనము మొదలైన వాటితో అగరబత్తులు చేయబడతాయి. గోమయంతో చేసిన అగరబత్తులు శ్రేష్టమైనవి. గోమయం క్రిమిసంహారంకంగా ఉపయోగపడుతూ శ్వాస సంబంధిత రుగ్మతలను నయం చేస్తుంది. గోమయ ఉత్పన్న అగరబత్తులు విడుదల చేసే ధూపం నాసిక ద్వారా శరీరంలోకి ప్రవేశించి శ్వాస క్రియను ఉత్తేజపరుస్తుంది. ఫలితంగా అధిక మొత్తంలో ప్రాణవాయువు శరీరంలోకి ప్రవేశిస్తుది. అదే సమయం శరీరంలో ఉండే వ్యర్థ వాయువులు అపాన వాయువు రూపంలో బయటికి విడుదలౌతాయి. శరీరంలో ప్రాణవాయువు లభ్యత అధికమవడంతో మస్తిష్కం ఉత్తేజితమవుతుంది. మనస్సు ఆధీనంలోకి వస్తుంది. ఆరోగ్యకరమైన మనసు, శరీరం భక్తుని స్థిరచిత్తంతో ఉంచుతుంది. అగరబత్తులకు ప్రత్యామ్నాయంగా లేదా అగరబత్తులతో పాటు సాంబ్రాని, గుగ్గులు కూడా వాడవచ్చు. హరితేకి, ఆమ్లతకి, విభతికి అను ఫలాలతో గుగ్గులను తయారుచేయవచ్చు.

అలాగే హారతి రూపంలో కర్పూరాన్ని కూడా సమర్పించవచ్చు. హారతి సమయంలో కర్పూరం నుంచి వెలువడే ఔషధ వాయువు సర్వరోగాలను హరించి వేస్తుంది" అని ధూప సమర్పణ విశిష్టతను కడు ఆసక్తిదాయకంగా, వివరణాత్మకంగా విశదీకరించింది సేవిత సుకేశి.

"త్రయోదశ ఉపచారం "దీపసమర్పణ". నూనెతో వెలగించిన దీపం పరిసరాలలో వెలుగును నింపుతుంది. అంధకారాన్ని సమూలంగా తొలగిస్తుంది. అలాగే దైవారాధనతో వెలిగించే జ్ఞానమనే దీపం అరిషడ్వర్గాలను, అజ్ఞాన తమస్సులను చీల్చి జ్ఞానమనే ఉషస్సులను నింపి భక్తులకు శ్రేయస్సును ప్రసాధిస్తుంది. అందుకే జ్యోతిని జ్ఞానానికి ప్రతీకగా కొలుస్తారు. పైగా భగవంతుడు జ్యోతి స్వరూపుడు. మనం శరీరంతో క్రియాత్మకంగా చేసే పని మనస్సు యొక్క అంతరాళ పొరలలో బలంగా నిక్షిప్తమవుతుంది. అలాగే భౌతికంగా మనం క్రియాత్మకంగా వెలిగించే జ్యోతి మనస్సులో కూడా నిక్షిప్తమై వెలుగులను నింపుతుంది.

'దీపం ఘుత్సుతం దక్షే తెల్యుతా: చ వాయత: అనగా అగ్నికాంతి కన్ననూ, సూర్యకాంతి కన్ననూ, చంద్ర కాంతి కన్ననూ గర్భాలయములో

దీపకాంతియే ప్రశస్తమైనది. తైలదీపము కన్ననూ ఘృతదీపం అత్యంత శ్రేష్ఠమైనది" అని దీపోపచార విశిష్టతను పరమ అర్థవంతంగా వివరించింది సేవిత సులోచన.

"చతుర్దశ ఉపచారం "నైవేద్యం". ప్రత్యేకంగా తయారుచేసిన వంటకాలను భగవంతుడికి నివేదించే ప్రక్రియ. పరిశుభ్రమైన పాత్రలలో వంటకాలను వడ్డించి దైవానికి నివేదనగా సమర్పించాలి. అలా నివేదించిన ఆహారాన్ని ప్రసాదంగా అందరూ స్వీకరించాలి. ఖర్జుర నుంచి పంచభక్ష పరమాన్నాల వరకు భక్తిశ్రద్ధలతో యధాశక్తి ఏది సమర్పించిననూ ఆ భక్తపాలునకు ప్రీతపాత్రమే. భక్తిశ్రద్ధలు లేక ఎంత ఘనంగా చేసిననూ దైవం అట్టి నివేదనను స్వీకరించడు.

భక్తితో పత్రం, పుష్పం, ఫలం, తోయం ఏది సమర్పించిననూ దైవానికి చేరుతుంది" అని నైవేద్యం యొక్క ప్రాశస్త్యాన్ని తెలిపింది సేవిత సుదతి.

"పంచాదశ ఉపచారం 'తాంబూల సమర్పణ'. భోజనానంతరం తాంబూలం స్వీకరించడం ఆనవాయితి. తమలపాకు, వక్కను కలిపి వేసుకోవడాన్ని తాంబూలం అంటారు. ఆహారం సులువుగా జీర్ణమవడానికి తోడ్పడుతుంది తాంబూలం. భుక్తాయాసాన్ని సైతం శమింపజేస్తుంది" అని తాంబూలం గురించి చెప్పింది సేవిత సుమల.

"చిట్ట చివరిదైన షోడశోపచారం "హారితి". సుందరాంగుడు, సమనోహరుడు, సుశీలుడు, సకల సుగుణాత్మకుడైన భగవంతునిపై దుష్ట దృష్టిని పోగొట్టడానికి చేసే క్రియ-"కర్పూర హారతి సమర్పణ". పూజా సమయంలో ఒకటి నుంచి ఐదు పర్యాయాలు కర్పూర హారతి ఇవ్వడం జరుగుతుంది. చివరిది మహా హారతి. మట్టిదిగానీ, ఇత్తడిదిగానీ, రాగిదిగానీ, కంచుదిగానీ, వెండిదిగానీ, బంగారము దైనను గానీ భక్తుడు తన శక్తిననుసరించి హారతి స్థాలికం చేయించాలి. ఆ స్థాలికంలో గోధుమ పిండితో గానీ, మట్టితో గానీ, లోహముతోగానీ యధాశక్తి చేయించిన దీపాంతాన్ని పెట్టాలి. ఆ దీపాంతంలో నూనె లేదా అధిక శ్రేష్ఠత కొరకు నెయ్యి వేసి, వత్తులు పెట్టి, అగ్గితో వెలిగించి ఆ సృష్టి స్థితి, లయ కారకుడికి హారతి పట్టాలి. హారతి స్థాలికంతో పూలు, అక్షతలు, పసుపు, కుంకుమ కూడా ఉండవచ్చు" అని చక్కగా వివరించింది సేవిత సునంద.

పూజలో ఓ భాగం హారతి సమర్పణ. సంప్రదాయక హారతిలో పుష్పము పృథ్విని (ఘన పదార్థం), నీరు జలాన్ని (ద్రవ పదార్థం), దీపము అగ్నిని (తేజము), మయూర పింఛము వాయువుని (కదలిక), మరియు వింజామరము ఆకాశాన్ని (శూన్యం) సూచిస్తాయి. ధూపము స్వచ్ఛమైన మానసిక స్థితిని సూచిస్తుంది.

దేవాలయాల్లో నేతి దీపాలతో హారతి చూపిస్తూ మంగళకరమైన గానాలాపన బహు శ్రేష్ఠంగా ఉంటుంది. హృదయానందకరంగా ఉంటుంది. దైవ విగ్రహం ముందు హారతి స్థాలికాన్ని లంబ వృత్తాకారంలో తిప్పడం ఆ పరమాత్ముని దివ్యకాంతి సూచికగా భక్తులు ఆ పరమాత్ముని దివ్యకాంతిని హారతిలో చూస్తారు. హారతి ఇవ్వడం పూర్తయిన అనంతరం భక్తులు అరచేతులతో హారతిని కళ్ళకు అద్దుకొంటారు. పరమాత్ముని దివ్యకాంతిని హారతి రూపంలో స్వీకరిస్తారని దీని అర్థం. దీపాలు కర్పూరంలా కాంతివంతంగా వెలగవు, సాంబ్రాణిలా పొగనూవిరజిమ్మవు. నెయ్యి ఉన్నంతసేపు నిరాటంకంగా వెలుగుతూనే ఉంటుంది దీపం.

శుభకరమైన, మంగళకరమైన పాటలు పాడుతూ, మృదంగ, నట్టువాంగ, ఘంటానాదముల ఆర్భాటపూరిత ధ్వనుల మధ్య సాధారణంగా హారతి ఇవ్వడం జరుగుతుంది.

పవిత్రమైన హారతి క్రతువు సలుపుతున్నప్పుడు జ్యోతిలోని సూక్ష్మజీవాలు... వివిధ ధ్వనులకు, కర్పూర పరిమళాలకు ఉత్తేజితమై సానుకూల శక్తిని విడుదల చేస్తాయి.

దైవంపై దృష్టి కేంద్రీకరిస్తూ భక్తులు హారతిని లంబ వృత్తాకారంలో తిప్పుతుంటారు. హారతి యొక్క జ్యోతి భగవంతుడి ప్రతీ భాగాన్ని ప్రకాశవంతం చేస్తుంది. ఈ ప్రకాశంలో భక్తులు, వీక్షకులు వారి దృష్టిని కేవలం దైవం మీదే కేంద్రీకరిస్తారు. హారతిని దైవప్రతిమ ముందు సవ్యదిశలో తిప్పడం జరుగుతుంది. దీని అంతరార్థం ఏంటంటే... మన దైనందిన క్రియలను సూచిస్తుంది హారతి. ఈ క్రియలు సమస్తం భగవంతుని చుట్టే తిరిగుతాయి. హారతి ఇచ్చే సమయంలో దైవం మీదే దృష్టి కేంద్రీకరణ... సమస్త క్రియలలో దైవాన్ని కేంద్రకంగా ఉంచి కర్మనాచరించమని జ్ఞప్తికి తెస్తుంది మరియు ప్రాపంచిక దైనందిన క్రియలన్నీ ద్వితీయ శ్రేణి ప్రాముఖ్యతగలవని అవగత పరుస్తుంది. ఈ విషయం అవగతమైన భక్తుడు భవసాగరంలో చిక్కులు, చికాకులు, ఆందోళనలతో కొట్టుకుపోకుండా స్థిరచిత్తంతో విఘ్నాలు, ఆటంకాలన్నింటినీ అధిగమించి ప్రశాంత జీవితాన్ని గడుపుతాడు. ప్రాపంచిక క్రియలే కాకుండా ఆత్మావగాహనను సైతం కలిగిస్తుంది హారతి. ఆత్మను అవగతం చేసుకున్న భక్తులు అహాన్ని జ్ఞానమనే అగ్నిలో ఆహుతి చేసి సర్వమూ పరమాత్మే, సమస్తమూ పరమాత్మే అన్న ఉన్నత ఆధ్యాత్మిక మానసిక స్థితిలో నిజమైన ప్రశాంత జీవితాన్ని ఆస్వాదిస్తుంటారు. సామాజికంగా, ఆర్థికంగా ఏ స్థాయిలో ఉన్నా తమ గొప్పదనంగా ఆపాదించుకోరు.

ప్రాపంచిక విషయభోగ వాంఛల పట్ల అప్రమత్తంగా ఉండమని సైతం హారతి జ్ఞప్తి చేస్తుంటుంది. వెలిగించిన వత్తి ఏ రకంగానైతే అంధకారాన్ని తరిమేస్తుందో, చేతనాత్మకమైనటువంటి భక్తులు ప్రాపించిక ప్రభావాలను ఆ రకంగా తరిమేస్తారు.

"తేజమంతా తీరులోనే ఉంది" అన్న పలుకు మహా ప్రశస్తమైనది. విరజిమ్మే వెలుగును బట్టియే దీపము యొక్క విలువ నిర్ణయమవుతుంది. అవగాహన లేని ఆచరణ ఎక్కడైనా, ఎప్పుడైనా అనర్థదాయకమే. అవగాహనలేని పనిలో తెలిసేది. పనితనము కాదు, శనిస్థానము. పనిలో శని తొలగితే నీవు మునివవుతావు. ముందుకు నడుస్తావు. ఆధ్యాత్మిక రంగంలో అవగాహన అత్యంత అవసరము. అవగాహనా పూరిత ఆరాధనమే అర్చన అవుతుంది. సమర్పణగా మారుతుంది. సమదర్శనమును ప్రసాదిస్తుంది. " పూజ యందు అనురాగము కలిగియుండుటయే భక్తి. ప్రతి

గృహము ఒక దేవాలయమే. పూజ జరిగే ప్రతి గృహము పవిత్రాలయమే. ఈ పూజకు ఒక ప్రక్రియ ఉంది, పద్ధతి ఉంది. పద్ధతి తెలిసి చేసినపుడే మనము ఉద్ధరింపబడతాము. అంతర్భావమును గ్రహించి ఆచరించినపుడే ఆత్మానందమును అనుభవించవచ్చు" అని సేవితమణులకు చెప్పింది సేవిత శివాని.

"మంత్ర పుష్పము"తో పూజ పరిసమాప్తమవుతుంది. సేవితలందరూ చేతినిండా పుష్పాలు పట్టుకొని నిలుచున్నారు.

"కాయేనవాచ మనసేంద్రియేర్వా
బుద్ధ్యాత్మనావ ప్రకృత్స్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణయేతి సమర్పయామి
సర్వం శ్రీ దేవీ అర్పణమస్తు"

అని సేవిత సుముఖి మంత్ర పఠనం చేయగా సేవితలందరూ తమ చేతుల్లో ఉన్న పుష్పాలను భగవతిపై చల్లారు.

అనగా పూజా సమయాన శరీరం వలనగానీ, మనసు వలనగానీ, వాక్కు వలనగానీ, ఇంద్రియాల వలనగానీ, బుద్ధి వలనగానీ ఎటువంటి దోషమైన దొర్లివుంటే, జరిగిఉంటే నన్ను క్షమించు నన్ను నేను నీకు అర్పించుకుంటున్నాను అని అర్థం.

"పూజ సంపూర్ణమైన అనంతరం యజమాని మరియు కుటుంబ సభ్యులు ఆ పరంజ్యోతి ప్రతిమకు సాష్టాంగ నమస్కారం గావిస్తారు" అని చెప్పింది సేవిత సుపుష్కల.

"అభిషేకం గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ఉన్నది" అని తన ఆసక్తిని ప్రదర్శించింది సేవిత ఆనంది.

"సప్తమ ఉపచారానికి సంబంధించినది స్నానం. ఉపచారంలో ముందుగా యజమాని భగవత్ ప్రతిమకు పంచామృతములతో అభిషేకం గావిస్తాడు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి చక్కెర కలిపిన దానిని పంచామృతము అంటారు. ఇందులో ఒక్కో ద్రవ్యానికి ప్రత్యేక విశేషతలున్నాయి. స్థూలంగా చెప్పాలంటే పంచామృతము సర్వరోగనివారిణిగా ఉపయోగపడుతుంది. పంచామృతములతో స్నానం చేయించాలి. ఈ క్రియ తదనంతరం విగ్రహానికి కొబ్బరి నీళ్ళతో స్నానం చేయించాలి. ఇలా నానా రకాల పండ్ల రసాయనాలతో సైతం స్నానం చేయించిన పిమ్మట చివరగా విగ్రహాన్ని శుద్ధ జలంతో ప్రక్షాళన చేయాలి. ఈ రకంగా నానావిధ ద్రవ్యాలతో విగ్రహానికి స్నానం చేయించడాన్ని "అభిషేకం" అని సంబోధిస్తారు. అభిషేక సమయంలో ఆయా దేవతలకు సంబంధించిన మంత్రముల పఠనం నిర్విరామంగా జరుగుతూనే ఉండాలి.

మరో రకమైన అభిషేకం-కలశాభిషేకం. కలశాన్ని "పూర్ణకుంభం" అని కూడా అంటారు. పూజ నిర్వహించే యజమాని మట్టి, లేదా రాగి లేదా ఇత్తడి లేదా రజతం లేదా స్వర్ణ కుంభాన్ని తీసుకుని... దానిని పసుపు, కుంకుమ, పంచామ్రపత్రాలు, పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి... కుహరం మీద నారికేళాన్ని పెడతాడు. పూజా సమయాలలో దీన్ని ఆలయంలో వాయువ్యాన ప్రతిష్ఠిస్తారు. కలశాన్ని పూర్ణత్వానికి సూచికగా అనగా సమస్త బ్రహ్మాండానికి లేదా విశ్వానికి సూచికగా కొలుస్తారు. దీపాన్ని విశ్వశక్తిగా కొలుస్తారు.

కలశంలో నీళ్ళు పోసి, దాని మీద ఐదు మావిడాకుల గానీ లేదా తమలపాకులు గానీ క్రమంగా అలంకరించి, వాని మధ్య నారికేళాన్ని పెడతారు. కలశంలోని నీటిని జీవామృతంగా భావిస్తారు. కలశంలో నీటిని పోసి వరుణ దేవుని ఆవాహన చేస్తారు.

కలశానికి మరో రకమైన నిర్వచనం ఈ విధంగా ఇవ్వొచ్చు... కలశాన్ని దేహానికి సూచికగా అనుకుంటే, దాని పైన కుహరం అంచున అలంకరించే పంచామ్ర పత్రాలను పంచేంద్రియాలకు సూచికగా భావిస్తారు. అందులో ఉన్న జలాన్ని జీవశక్తిగా కొలుస్తారు.

కలశాన్ని భూమాతకు మరియు ఆధ్యాత్మిక జ్ఞానానికి సైతం సంకేతంగా కొలుస్తారు. కలశం యొక్క కుహర స్థానంలో శ్రీ మహావిష్ణువు, కంఠ స్థానములో పరమేశ్వరుడు, అడుగు భాగాన అనగా పీఠస్థానములో బ్రహ్మదేవుడు, మధ్య భాగాన జనన్మాతలందరూ కొలువై ఉంటారని ప్రతీతి.

ఈ చిన్న కలశం సమస్త దేవతల ఉపస్థితికి చిహ్నం. 'పరమాత్ముడు ఒక్కడే' అని ఘంటాపథంగా చెప్పడానికి ఈ చిన్న కలశం ఓ సూచనాత్మకమైన ఉదాహరణ. ఆకాశాన ఉండే సమస్త ఉన్నత శక్తులను సమీకరించి, అందులో ఉన్న నీటిని జీవామృతంగా మారుస్తుంది కలశం. సానుకూల శక్తి ప్రతీ ఒక్కరికి పంచడానికి పురోహితుడు కలశంలోని నీటిని అందరి మీదా చిలకరిస్తాడు. కలశంలోని జలంలో ఉండే సూక్ష్మజీవాలు స్థిరమైన పౌష్టపున్యాన్ని సంతరించుకొని సానుకూల శక్తులను విడుదల చేస్తాయి" అని అభిషేకం గురించి సుదీర్ఘ వివరణ ఇచ్చింది సేవిత మధురస్వన.

మధురస్వన ఇచ్చిన విశ్లేషణాత్మక వివరణకు అమితంగా ఉప్పొంగిపోయింది సేవిత శివాని. ఆచార వ్యవహారాల పట్ల, పూజా విధానం పట్ల సేవితలకు ఉన్న అవగాహనా స్థాయికి మిక్కిలి ఆనందించింది.

ఆచారాలు మరియు పూజా సామాగ్రి యొక్క శాస్త్రీయ పరమైన అవగాహనను సేవితలకు అందించాలని నిర్ణయించుకొంది సేవిత శివాని.

ప్రజాగర, పూర్వచిత్తి, దండగౌరి, మంజుకేశి, మిశ్రకేశి, సహజన్య మరియు సౌదామినిలు నాయకత్వం వహిస్తున్న మొదటి సప్త సమూహాలను హృదయపూర్వకంగా ఆహ్వానించింది సేవిత శివాని. వారు చేస్తున్న పనుల గురించి ఇతర సేవితలకు తెలపాలనుకుంది. మొదటగా సమూహాలకు నాయకత్వం వహిస్తున్న సేవితమణులు ఒకరిని మరొకరు ఇతర సేవితలకు పరిచయం చేయాలని ఆమె కోరింది.

ప్రజాగర ముందుకొచ్చింది. "నా సహ సేవితలారా! మీ ముందుకు ఈ సందర్భంగా విచ్చేసినందుకు చాలా ఆనందంగా ఉన్నది. నా సహసమూహ నాయకురాలి పేరు పూర్వచిత్తి వ్యవసాయ రంగంలో ఓ అద్భుతమైన యువ శాస్త్రీయ పరిశోధకురాలు. అంతరించిపోతున్న జీవజాతులను కాపాడే జీవప్రేమికురాలు. ఔషధ సంబంధిత శాస్త్రాలలో మంచి పట్టు ఉన్న అధ్యయనశీలి. యువ కన్యా శాస్త్రవేత్తలు ఈమె పర్యవేక్షణలో రసాయన శాస్త్రం, ఔషధ అధ్యయన శాస్త్రం, గరళ శాస్త్రం మరియు జీవ సాంకేతిక శాస్త్రాలలో పరిశోధలు నెరపుతున్నారు" అని పూర్వచిత్తని సేవితలకు పరిచయం చేసింది సేవిత ప్రజాగర

"ధన్యవాదాలు ప్రజాగర! "అని మొదలు పెట్టింది సేవిత పూర్వచిత్త. "సేవితలారా! సేవిత ప్రజాగర ఎంతో ఆరాటం ఉన్న జల నిపుణురాలు. నీటి నమూనలను నిత్యం సేకరించి వాటిని పరీక్షిస్తుంటుంది. నీటి సాంద్రతను, నీటిలో ఖనిజాల నిష్పత్తిని, నీటి యొక్క రుచి, వాసన మొదలైన జల సంబంధిత పరిశోధనలు గావించడంలో ఈమెకు సహాయంగా ఉన్నారు, ఉత్సాహవంతులైన కొందరు కన్యా సేవితలు" అని సేవిత ప్రజాగరని పరిచయం చేసింది పూర్వచిత్తి. ఇప్పుడు సేవితలు దండగౌరి, మంజుకేశి ముందుకొచ్చారు.

"సేవితలారా! సేవిత మంజుకేశి పశువైద్య నిపుణురాలు. జంతువుల రోగాలను కనుగొనడం, తదనుగుణం చికిత్స చేయడం, అనంతరం వాటి సంరక్షణ చూసుకోవడం వంటి పనులు చేస్తుంటుంది మంజుకేశి. ఈమె మంచి జంతు ప్రేమికురాలు. ఇంతేకాకుండా భూసార పరీక్షలు నిర్వహించడం, ఒకవేళ భూమిలో ఏమైనా లోపాలు కనుగొన్నట్లైతే తదనుగుణంగా ఖనిజాలను, పోషకాలను, జంతు మరియు వృక్ష వ్యర్థాలను వేసి సారవంతం చేయడంలాంటి పరిశోధనలు కూడా చేస్తుంటుంది. ఈ విషయాల పట్ల ఆసక్తి ఉన్న కొందరు కన్యాసేవితలు మంజుకేశికి సహాయ పరిశోధకులుగా ఉన్నారు" అని మంజుకేశిని పరిచయం చేసింది సేవిత దండగౌరి.

"సేవిత దండగౌరి ఓ అద్భుతమైన వృక్షశాస్త్ర నిపుణురాలు. వృక్ష శాస్త్ర పరిశోధనల్లో ఆరితేరింది. ఈమె చేపట్టిన **2,48,000** మొక్కల సంరక్షణ బాధ్యతే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. దండగౌరి ఓ ప్రకృతి ప్రేమికురాలు. ప్రకృతిని అమితంగా ఆరాధిస్తుంది. ప్రకృతి అంటే ఉత్సాహం ఉన్న కొందరు కన్యాసేవితలు ఈమెకు సహాయకులుగా ఉన్నారు" అని దండగౌరిని పరిచయం చేసింది సేవిత మంజుకేశి.

"సేవిత మిశ్రకేశిని మీ అందరికీ పరిచయం చేస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈమె ఓ మంచి పదార్థ శాస్త్ర నిపుణురాలు. పదార్థాల యొక్క అంతర్గత ఆకారాలను విశ్లేషించడం, తదనుగుణంగా వాటి చర్యలు ఇతర విద్యుత్, అయస్కాంత ఉష్ణ వంటి పదార్థాలతో ఎలా ఉంటుందో పరిశీలించడం ఈమె నిత్యకృత్యం. లోహమిశ్రమ శాస్త్రంలో, విద్యుత్ శాస్త్రంలో ఈమె సలుపుతున్న పరిశోధనలకు కొందరు కన్యా సేవితలు కూడా సహాయం చేస్తున్నారు" అని మిశ్రకేశిని సేవితలకు పరిచయం చేసింది సేవిత సహజన్య.

"అన్ని రకాల వజ్రస్వర్ణాభరణాలను రూపొందించడంలో సహజన్య అందెవేసిన చేయి అని మీ అందరికీ తెలిసిందే. రజత, స్వర్ణ ఆభరణాలను గృహావసర పాత్రలను, పూజావసర పాత్రలను అందంగా తీర్చిదిద్దడంలో నిపుణురాలు. కొందరు ఔత్సాహిక కన్యాసేవితలు సహజన్యకు సహాయంగా పనిచేస్తున్నారు" అని సహజన్యను పరిచయం చేసింది సేవిత మిశ్రకేశి.

"సౌదామిని లాంటి శిల్పశాస్త్ర నిపుణురాలు మన సహ సేవిత అవ్వడం మన అదృష్టం. శిలలను శిల్పాలుగా చెక్కి వాటికి ప్రాణం పోయడం ఈమెకే చెల్లుతుంది. శిల్పశాస్త్ర అధ్యయనంపై మక్కువ ఉన్న కన్యాసేవితలు ఈమె వద్ద విద్యార్థులుగా, సహాయకులుగా ఉన్నారు" అని సౌదామినిని కూడా పరిచయం చేసింది మిశ్రకేశి.

సప్త సమూహాల నాయికామణుల పరిచయం సేవితలందరిలోనూ తగురీతిన ఉత్సాహం నింపిందని గమనించింది సేవిత శివాని. "సౌదామిని! ఆలయ శిల్పకళపై నీ పరిశోధనా పరిశీలనలు దయచేసి మాతో పంచుకొనుము. నీ వివరణ మాకు లోతైన అవగాహన ఇస్తుందని బలంగా విశ్వసిస్తున్నాం" అని కోరింది సేవిత శివాని.

సేవిత శివానికి పాదాభివందనం గావించి, ఆమె ఆశీస్సులు తీసుకొని ఇలా చెప్పసాగింది. "మీ సహ సేవితగా ఉన్నందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. శిలలను శిల్పాలుగా రూపొందించడం ఓ అద్భుతమైన కళ. శిల్పికి లేదా శిల్పినికి సునిశితమైన పరిశీలన ఉండాలి. ఆలయాలు అనన్య సామాన్య శిల్పకళా ఖండాలు. శిల్పశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయం నిర్మాణం జరగాలి. శిల్పాన్ని చెక్కుతున్నప్పుడు సంపూర్ణ ఏకాగ్ర చిత్తం అవసరం. శిల్పంలో ఏ కొద్ది దోషంగా తలెత్తినా నిరర్థకమైపోతుంది".

"భవన నిర్మాణ శాస్త్రంతో ఖగోళ శాస్త్రం నియమాలను, సుత్రాలను అనుసంధానం చేసి ఆలయ నిర్మాణం చేపట్టవచ్చా?" అని సౌదామినిని ప్రశ్నించింది అంజలి.

"ముమ్మాటికీ అనుసంధానం చేయవచ్చు. సమస్త ఆలయ నిర్మాణం భారభరణ నియమాలపై ఆధారపడి ఉంటుంది. ఉలి దెబ్బకు తట్టుకోగల ఘటిక పదార్థాలను మాత్రమే ఆలయ నిర్మాణంలో వాడుతారు. ఒక ప్రత్యేకమైన పద్ధతి ద్వారా ఆలయ ప్రాంగణపు శిలలను ఏకం చేయాలి. దేవతా విగ్రహాలను, ఆలయ స్తంభాలను సంపూర్ణ కేంద్రీకృత చిత్తంతో రూపొందించాలి. సూక్ష్మమైన ఆకారాలను సైతం చెక్కవలసి ఉంటుంది కాబట్టి అతి సునిశితమైన మనసు కలిగి ఉండాలి. శిల్ప రూపొందికకు కావల్సిన పరికరాలు అత్యంత పదునుగా ఉండాలి. ఉద్యానవనాలతో నిండి ఉన్న ఆలయ ప్రాంగణంలో ప్రవేశ మార్గం ఆధ్యాత్మ ప్రపంచంలో విహరిస్తున్నట్టుగా రూపొందించాలి. కొలను చుట్టూ మూడు నుండి ఐదడుగులు ఎత్తు ఉన్న **108** చిన్న ఆలయాలు ఓ మహాద్భుతం.

కొలనుకి అభిముఖంగా **52** స్తంభాలతో ప్రార్థనా మండపం ఉంటుంది. ఈ **52** స్తంభాలు సంవత్సరంలోని **52** వారాలకు సూచికలుగా నిలుస్తాయి. సూర్యుడి చుట్టూ భూమి తిరగడానికి కూడా ఇంతే సమయం పడుతుంది. ఈ **52** స్తంభాలపై పురాణగాథలు చెక్కబడి ఉంటాయి.

అదనంగా... ఆలయ ప్రాంగణంలో ఉన్న శిల్పాలు సామాజిక జనజీవనాన్ని ప్రతిబింబించాలి. విగ్రహం చుట్టూ వేర్వేరు కోణాలలో అద్దాలు అమర్చాలి. ఒక్కసారి భక్తులు ఆలయంలోకి ప్రవేశించగానే తమను తాము భగవంతునిలో ఐక్యం అయినట్టు భావించాలి. ఈ భావన అనంతంగా అద్దాలలో ప్రతిబింబిస్తుంది. ఉదయభానుడి కిరణాలు సరిగ్గా విగ్రహంపై పడే విధంగా గర్భాలయాన్ని నిర్మించాలి". అని వివరించింది సేవిత శివాని.



F30 http://sivkishen.wikia.com/wiki/File:Jewellery.jpg

" అద్భుతం! మహాద్భుతం!" అంటూ ఆశ్చర్య పడింది అంజలి. నాట్య మందిరము మూడు లక్షల వర్ణ భరిత దర్పణ భాగాలతో నిర్మితమై ఉంటుంది. సూర్యుడి నుంచి ప్రసరించే కిరణాలు దర్పణాలపై ప్రతిబింబించి అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టిస్తాయి.

"ధ్యాన మందిరం మూడు లక్షల రుద్రాక్షలతో రూపొందించబడింది. సత్కర్మలను ఆచరిస్తూ పాపాలను ప్రక్షాళన చేస్తాయని రుద్రాక్షలు సూచిస్తాయి" అన్నది ఆనంది.

" శిలలను శిల్పాలుగా చాలా సునిశితమైన మనసుతో చెక్కాలి. ఇక్కడ ఓ అద్భుతమైన కళాఖండం కైలాస మందిరం. పరమశివుడి శిల్పం ఏకశిలపై చెక్కబడి ఉండడం దీని ప్రత్యేకత. పురాణాలలోని అద్భుత గాథలు సైతం దీనిపై చెక్కబడి ఉన్నాయి" సౌదామిని కొనసాగించింది.

"ఆలయంలో సంగీత స్తంభాల గురించి వివరించు. వీటి గురించి తెలుసుకోవాలని చాలా ఉబలాటంగా ఉంది" అని అడిగింది మిశ్రకేశి.

"మిశ్రకేశి! ఆలయంలో ఉండే ఆ స్తంబాలు సరిగమ స్తంభాలు. సప్తస్వరాలలో స,రి,గ,మ అనునవి నాలుగు స్వరాలు. ఇవి ఓ కేంద్రక స్తంభాన్ని కలిగి ఉంటాయి. వీటి చుట్టూ **48** చిన్న స్తంభాలుంటాయి. వాటిని ఒకసారి తట్టిన వేర్వేరు ధ్వనులు పుడుతాయి. ఒక స్తంభాన్ని తట్టినప్పుడు... సమీప స్తంభాల నుంచి తరంగాలు ఉద్భవిస్తాయి. అవన్నీ ఏకశిలలు. అతి పెద్ద కేంద్ర స్తంభం **22** చిన్న స్తంభాలతో చుట్టుముట్టబడి ఉంటుంది. వాటికున్న రంధ్రాలలోకి గాలి ఊదినప్పుడు శంఖనాదం జనిస్తుంది. ఒక్క అడుగు పొడుగు ఈ ఆలయం యొక్క శిల ఘటికంతో

చేయబడింది. సప్తస్వరాలను ఇది కలిగి ఉన్నది" అని సౌదామిని సవివరంగా చెప్పింది.

సేవితలందరూ ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. తను నిర్వహించిన కార్యక్రమం అత్యంత వివరణాత్మకంగా అర్థవంతంగా సాగుతున్నందుకు సేవిత శివాని కూడా సంతోషిస్తోంది.

సేవతలందరినీ తనవైపు దృష్టి సారించమని పూర్వచిత్తి కోరుతూ ఇలా చెప్పనారంభించింది... "ప్రకృతి" అనే పదాన్ని స్పష్టంగా అర్థంచేసుకోండి. త్రిధాతువులతో కూడినది ఈ పదం - ప్ర,కృ,తి. "ప్ర" సత్యగుణాన్ని "కృ" రజోగుణాన్ని, "తి" తమోగుణాన్ని సూచిస్తాయి. నిష్కళంకమైనది, అత్యుత్తమమైనది, అత్యున్నతమైనది సత్వగుణము. 'ప్ర' అనే ధాతువు ఉత్తమమైనది, అద్భుతమైనది వంటి అర్థాలను మరియు "కృ"సృష్టిని సూచిస్తాయి. సృష్టి నిర్మాణాన్ని అత్యంత అద్భుతంగా చేపట్టింది గాన జగన్మాతను "ప్రకృతిదేవి" అని కూడా అంటారు.

కావున, తమో, రజో గుణములను రూపుమాపి సత్వ గుణాన్ని ప్రసాదించమని పుష్పములతో ఆరాధన చేస్తారు. సుగంధ పరిమళాలతో జ్ఞానం వికసించాలనే అంతరార్థంతో పుష్పార్చన గావిస్తారు. పత్రం వంటిది మానవ శరీరం, పుష్పం వంటిది హృదయం, ఫలం వంటిది మనస్సు, జలం వంటివి ఆనంద బాష్పాలు. కావున, "యద్భావం తత్భవతి" అనగా ఎలా భావిస్తే అలాగే జరుగుతుందని దీని అర్థం. అశాశ్వతమైన శరీరానికి ప్రాముఖ్యత ఇచ్చి మోహం పెంచుకోవడం కన్ననూ పత్రం, పుష్పం, ఫలం, తోయం సమర్పించి భగవంతుని చరణాలకు అర్పితమవడం అత్యుత్తమం".

ఈ సారి దండగౌరి చొరవ తీసుకొని ముందుకొచ్చి ఇలా చెప్పసాగింది. " ఓ సహసేవితలారా! జ్ఞాన వికాసం కోసం సత్వ గుణం కలిగిన తాజా మరియు వికసిత పుష్పాలను కనుగొని తీసుకొచ్చే సూక్ష్మదృష్టి సమూహానికి ఉండాల్సిన అవసరం ఉన్నదని గమనించండి. ఆర్క, నందివర్ధనం, పారిజాతం, శ్వేత కమలం, మల్లెలు, పగడం మొదలైనవి ప్రశస్తమైన సత్వగుణం కలిగిన పుష్పాలు. ఇవన్నీ దేవకూట ఉద్యానవనంలో వర్ణభరితంగా విలసిల్లుతున్నాయి. దేవకూట ఉద్యానవనంలో నుంచి ఈ పుష్పాలను గుర్తించి, సేకరించి తెచ్చే సమూహానికి వైభవోపేతమైన తాజా పుష్పాల లక్షణాలు, స్వభావాల అవగాహన ఉండాలి. పుష్పాల, వృక్షాల దివ్యనామాల గుర్తుంచుకోండి. అవి అశోకం, బిల్వం, బకులం, చంపకం, జాజి, జపాకుసుమ, కదంబ, కర్ణికార, కరవీర, కుముద, మాధవి, మందర, పలాస, పతల, పితక, తగర మరియు యుతిక.

పూజా సమయాల్లో పద్మ పుష్పాలు భగవంతునికి అర్పించబడతాయి. మృదువైన ఆమ్రఫలం మరియు వేపపువ్వు భగవంతునికి అర్పించి ఉగాది రోజున ఆరగిస్తారు. పవిత్ర బిల్వ పత్రాలు, పుష్పాలు, ఫలాలు, పరమశివుడికి ప్రీతి పాత్రమైనవి. రావి చెట్టు అత్యంత పవిత్రమైనది మరియు త్రిమూర్తులు ఆవాసంగా భావింపబడి పూజింపబడుతుంది. వేర్ల భాగాన బ్రహ్మ, మధ్య భాగాన విష్ణువు, శిఖ భాగాన శివుడు కొలువై ఉంటారు. నీకు మా వందనములు, ఓ వృక్షరాజమా!".

పవిత్రమైన పత్రాల గురించి తెలుసుకో ఉత్సాహం కనబరుస్తున్న సేవిత మనోరమ.. "దండగౌరి! పూజలో ఆమ్ర, తులసి, తమల మరియు అరటి పత్రాల వాడకం యొక్క విశిష్టతను గురించి వివరించుము" అని అభ్యర్థించింది.

"తప్పకుండా మనోరమా! ఆమ్ర, తులసి, అరటి మరియు తమలపాకులు అత్యంత పవిత్రమైన పత్రాలు.

ఆమ్రం, చూతం, రసాలం అనునవి మామిడి పేర్లు. సహకారం, అతిసౌరభం, మాకందం, పికబంధుం, కామవల్లభం అనునవి తియ్యని మామిడి పేర్లు. సారామ్లకం, సారఫలం, రసాలం, సారపాదపం అనునవి పుల్లమామిడి పేర్లు. రాజామ్రాహ్వాం, క్రామమానా, కామాహ్వాం, రాజపుత్రకం అనునవి రాచమామిడి పేర్లు. కోశామ్రకం, ఘనస్కంధం, జంతువృక్షం, కోశకం అనునవి అడివి మామిడి పేర్లు.

మామిడి మలబంధమును చేస్తుంది. ప్రమేహము, రక్తదోషము, కఫము, పిత్తము, వ్రణము వీనిని హరింపజేస్తుంది. లేత మామిడి కాయలు, మిగులు పులుసుగనుంటాయి. తాపమునిస్తాయి. త్రిదోష ప్రకోపము, రక్తదోషము వీనిని హరింపచేస్తాయి. పండిన మామిడి పండ్లు మధురముగా ఉంటాయి. శుక్రమును వృద్ధి చేస్తాయి. జిగటగా ఉంటాయి. హృదయానికి మేలు చేస్తాయి. బలమునిస్తాయి. గురుత్వము చేస్తాయి. వాతమును పోగొడుతాయి. దేహకాంతిని కలగజేస్తాయి. శీతలముగనుంటాయి. పిత్తమును చేయవు. తియ్యని మామిడి కాయలు వాత పిత్త శ్లేష్మ ప్రకోపములను బోగొడుతాయి. మామిడి పువ్వు కఫమును బోగొడుతుంది. ముంత మామిడి అగ్ని దీపనమును చేస్తుంది పుష్టినిస్తుంది.

మామిడి చెట్టును దేవలోకానికి చెందిన వృక్షంగా భావిస్తారు. పండ్లలో రారాజు మామిడి. ఋతువుల రాణి వసంతకాలం. మామిడి పండ్లు, కోయిలగానం వసంతకాల ఆగమనాన్ని సూచిస్తాయి.

'వసంతం'- కవులకు అత్యంత ఇష్టమైన కాలం. ఈ కాలంలో చెట్లు చిగురిస్తాయి. లేలేత ఆకులు ప్రకృతికాంతి ఒడిలో సేద తీరుతుంటాయి. నూతన శోభను సంతరించుకుంటుంది ప్రకృతి. కొత్త హరిత వస్త్రాన్ని ధరించినట్టు ఉంటుంది పుడమి. ఉదయభానుడి సున్నిత కిరణాలు పుడమి తల్లిని ముద్దాడుతున్నట్టు ఉంటుంది. పరమ ఆనందదాయకంగా ఉంటుంది ప్రకృతి. వసంతాగమనం మామిడి పళ్ళను మానవాళికి వరంగా ఇస్తుంది. తియ్యతియ్యని, పులపుల్లని మామిడి పండ్లు, మామిడి కాయలు వసంతమంతా మంచి రుచులు పంచి జీవితాన్ని మధురమయం చేస్తాయి. మామిడి వృక్షానికి అటు వైదిక ప్రమాణాలు, ఇటు ఔషధ ప్రమాణాలు ఉన్నాయి. మామిడితో ఉపయోగాలెన్నో ఉన్నాయి.

మామిడిని శుభానికి సూచికగా కొలుస్తారు. పర్వదినాలలో, శుభకార్యాలలో మామిడి ఆకులను తోరణాలుగా అలంకరిస్తారు. వృక్షం నుంచి వేరు చేసిన తర్వాత కూడా ప్రాణవాయువును విడుదల చేయడం వీటి ప్రత్యేకత. ఈ కారణంగానే ఆకులను తోరణాలుగా అలంకరిస్తారు. మామిడి ఆకు వలెనే అందరి జీవితాలు హరితమయంగా ఉండాలనే ఉద్దేశంతో కూడా వీటిని తోరణాలుగా కడతారు. మామిడి ఆరోగ్య

ప్రదాయిని. చుట్టూ ఉన్న పరిసరాలను ప్రాణవాయువుతో నింపి శరీరాల్లోని మలినాలను హరించేస్తుంది. ప్రాణవాయువు సమృద్ధిగా శరీరాల్లోకి ప్రవేశించి రక్తాన్ని శుద్ధి చేసి, రుగ్మతలను రూపుమాపి, రోగనిరోధక శక్తిని పెంచి చక్కని స్వస్థతను చేకూరుస్తుంది.

మామిడి పళ్ళు అంటే ఇష్టం లేనివారు చాలా తక్కువగా ఉంటారు. ఈ మామిడి చెట్టులో ప్రతీభాగము ఎంతో ఉపయోగపడుతుంది. ఎన్నో రకాల అనారోగ్యాలకు మామిడి చెట్టు భాగాలు అంకుశంలా పనిచేసాయంటే నమ్మబుద్ది కాకున్నా ఇది నిజం! ఇప్పుడు అటువంటి విశేషాలను కొన్ని ముచ్చటించుకుందాం" అని మామిడి వృక్షం యొక్క వేర్వేరు భాగాల విశిష్టతను చెప్పబోతోంది సేవిత దండగౌరి.

"మామిడి ఆకులను కాల్చగా వచ్చిన బూడిదను గాయాలమీద రాస్తే మచ్చలు సంపూర్ణంగా మటుమాయమవుతాయి. కీటకం కుట్టినపుడు మామిడి ఆకు రసం రాస్తే నొప్పి వెంటనే తగ్గుతుంది. లేతమామిడి కాడలతో దంతధావనం చేస్తే చిగుళ్ళు గట్టిపడతాయి, నోటి దుర్వాసన మాయమవుతుంది. మామిడి పువ్వులు తీసుకొని బాగా నలిపి ఆముదం కలిపి వేడిచేసి చల్లారాక వడగట్టి చెవిలో వేసుకుంటే చెవినొప్పి ఎంత తీవ్రమైనదైనా తగ్గుతుంది. మామిడి పిందెలు చితక్కొట్టి తేనె, ఉప్పుతో కలిపి తీసుకుంటే విరేచనాలు, మూలశంక, వేవిళ్లు తగ్గుతాయి. మామిడిపండు చిన్న ముక్కలుగా చేసి రెండింతల నీళ్ళలో ఊడికించి పానీయం చేసుకొని సేవిస్తే కడుపులోని పురుగులు నాశనమవుతాయి. ఒక చషకం మామిడిపండు రసంలో చిటికెడు శొంఠిపొడి కలిపి తీసుకుంటే అజీర్ణం నయమవుతుంది. గర్భిణులు రోజుకోపండు తీసుకుంటే అందులోని ఖనిజాలు కండరాలకు విశ్రాంతినిచ్చి ఒత్తిడిని తగ్గిస్తాయి. మామిడి టెంకను కడిగి ఆరబెట్టి మూకుడులో బాగా వేయించి నలగొట్టాలి. ఈ పొడిలో వెల్లుల్లి రసం, తేనె కలపాలి. ఆ మిశ్రమం పొడిదగ్గుకు ధన్వంతరిలా పనిచేస్తుంది. టెంక లోపలిగింజ రసం తీసి ముక్కులో వేస్తే రక్తం కారడం ఆగుతుంది. మామిడి వేళ్ళను పిష్టంలా చేసి అరచేతులు, అరిపాదాలకూ రాసుకుంటే జ్వర తీవ్రత తగ్గుతుంది" అని వేర్వేరు భాగాల ఉపయోగాలను వివరించింది సేవిత దండగౌరి.

సేవితలందరూ దండగౌరి సుదీర్ఘమైన వివరణను దృష్టి మరల్చకుండా తీక్షణంగా వింటున్నారు. మామిడి గురించిన విషయాలు వారిని ఆశ్చర్యపరుస్తున్నాయి. మామిడికి సంబంధించిన మరిన్ని విషయాలు బోధించమని సేవితలు చేసిన అభ్యర్థన మేరకు దండగౌరి తన వివరణను ఇలా కొనసాగిస్తుంది.

"సేవితలారా! మీ అందరి ఆసక్తి నాలోనూ ఉత్సాహాన్ని నింపుతున్నది. మామిడి మరెన్నో చికిత్సలకు ఉపయోగిస్తారు.

పచ్చిమామిడి ముక్కలలో తేనె, మిరియాల పొడి కలిపి సేవిస్తే కాలేయము చక్కగా పనిచేస్తుంది. మరియు పచ్చ కామెర్ల వ్యాధి రాకుండా కాపాడుతుంది.

పచ్చికాయలలో ఔషధ లక్షణం (విటమిన్-సి) సమృద్ధిగా ఉంటుంది గాన ప్రతిరోజు సేవించే వారికి రక్తవృద్ధి జరుగుతుంది.

పచ్చిమామిడి ముక్కలకు ఉప్పు అద్ది తింటే వేసవికాలములో కలుగు అతిదాహము నివారిస్తుంది. ఇంకా సూర్యప్రకోపము నుంచి రక్షణ కల్పిస్తుంది. మానసక చికాకు, అలసట కూడా తగ్గుతాయి.

రక్తమొలలు, పచ్చకామెర్లకు చింతచిగురు, పచ్చిమామిడి కలిపి వండి ఆహారముగా స్వీకరించిన ఈ వ్యాధులు నయమవుతాయి. ఇది మంచి బలవర్ధకమైన ఆహారము కూడా!

పచ్చికాయ నుండి స్రవించు సొనను గజ్జి, తామర, ఇతర చర్మ సంబంధిత వ్యాధులు గలవారు ఆ ప్రదేశమందు రాసుకుంటే పైపూత ముందుగా పనిచేస్తుంది.

పండు మామిడిలో ఔషధ గుణాలు (విటమిన్-ఎ) సమృద్ధిగా ఉంటుంది. ఇది రేచీకటి రాకుండా ఆపుతుంది. మరిన్ని దోషాలను సైతం నివారిస్తుంది. అంతేకాక కనుపాపలను తడిగా ఉంచి, కంటి నుండి నీరుకారుట, కంటిమంట దురదలు రాకుండా కాపాడుతుంది.

మామిడి రసములో కొంచెము తేనె, పాలు కలిపి ప్రతిరోజు సేవిస్తే అలసట, ఆందోళన నశించి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రక్తహీనత అంతరించి హృదయము, కాలేయము, జీర్ణాశయములు చక్కగా పనిచేస్తాయి.

శీఘ్రస్ఖలనము గలవారు పండు మామిడి ముక్కలు, బాదాము, ఖర్జూర, తేనె కలిపి ఆరగిస్తే శీఘ్రస్ఖలనము నివారించబడి సంభోగ సంతృప్తిని పొందగలరు.

మూత్రపిండాలలో రాళ్ళున్నవారు ఒక చషకము మామిడి పళ్ల రసములో... అరచషకము ఎర్ర ముల్లంగి రసాన్ని కలుపుకొని, రోజుకు రెండు పర్యాయముల చొప్పున రెండు మాసాలు తీసుకుంటే మూత్రపిండములో రాళ్ళు కరిగిపోతాయి.

సంతానము వద్దనుకునే స్త్రీలు యోని మార్గములో టెంకగుజ్జును కొంచెము వ్రాసుకొని రతిక్రీడలో పాల్గొంటే సంతానము కలుగదు.

లేత టెంకెలోని జీడిని బాగా ఎండిన తరువాత మెత్తగా పొడిచేసి, కడుపులో ఏలిక పాములనున్నవారు ఒక చమసము పొడిని తీసుకుంటే...ఏలిక పాములు నశిస్తాయి.

మధుమేహ వ్యాధి మొదటి దశలో ఉన్నవారు లేత మామిడి ఆకులను మెత్తగా నూరి... రసము పిండి రోజుకు 2-3 సార్లు ఒక చమసము చొప్పున సేవిస్తే... ఈ రసము ఔషధంగా పనిచేస్తుంది. మామిడి పండు రసం సైతం మధుమేహాన్ని నియంత్రిస్తుంది.

ఇలా చెప్పుకుంటూ పోతే మామిడి వల్ల ఉపయోగాలు అనేకం ఉన్నాయి. మామిడి కాయలను తినడంలో కూడా జాగ్రత్త వహించాలి సుమా! పచ్చి మామిడికాయలను అతిగా తింటే గొంతునొప్పి, అజీర్తి, కడుపునొప్పి కలుగుతాయి. కాబట్టి అతిగా తినరాదు. పచ్చికాయను

తిన్నవెంటనే చల్లనినీరు త్రాగరాదు. త్రాగితే కడుపులోని కొన్ని చర్యల వలన నొప్పి పుడుతుంది. కనుక కొంచెం సేపు ఆగిన తరువాత మాత్రమే నీరు త్రాగాలి" అని మామిడిని గురించిన వివరణను ముగించింది సేవిత దండగౌరి.

మామిడి గురించి దండగౌరి ఇచ్చిన సుదీర్ఘ వివరణకు ఎంతో సంతోసించారు సేవిత శివాని మరియు సేవితలు. కొంత సేపటి వరకు నిరాటంకంగా కరతాళ ధ్వనులతో వారి సంతృప్తిని, హర్షాన్ని, ఆనందాన్ని ప్రకటించారు.

"దండగౌరి! ఆశ్రమముకు సంబంధించి నీవు ఇచ్చిన సమాచారము బహు వివరణాత్మకంగా, ఆసక్తిదాయకంగా, ప్రశస్తంగా ఉన్నది. నీవు తప్పక ప్రశంసార్హురాలవు" అని దండగౌరిని ప్రశంసంచింది సేవిత శివాని.

" ఇప్పుడు మరో పరమపవిత్రమైన పత్రము తమలపాకు. దీని గురించి వివరించడానికి సేవిత పూర్వచిత్తిని ఆహ్వానిస్తున్నాను" అన్నది సేవిత శివాని.

సేవిత శివాని చరణారవిందములకు నమస్కరించి పూర్వచిత్తి తన వివరణను ప్రారంభించింది. "నాకు ఇంతటి అపూర్వమైన అవకాశం ఇచ్చిన మాతృసమానురాలు సేవిత శివానికి, సేవితలకు నా కృతజ్ఞతలు. వైదిక సంప్రదాయాలలో, చికిత్సా విధానాలలో వైశిష్ట్యం కలిగిన మరో పవిత్ర పత్రం తమలపాకు. తాంబూల వల్లీ, తాంబూలీ, నాగినీ, నాగవల్లరీ అనునవి దాని ఇతర నామములు. తమలపాకులు శోధనముచేస్తాయి. రుచిగా ఉంటాయి.

శీఘ్రముగ కాకజేస్తాయి. వగరుగ, చేదుగ, కొంచెము ఉప్పగ ఉంటాయి. శరీరమును తేలిక పరుస్తుంది. బలాన్నిస్తుంది. శ్లేష్మము, నోటి దుర్వాసన, మలదోషము, వాతము, బడలికలను పోగొడుతుంది. ఒకింత కారముగ, పుల్లగ, చేదుగనుండు తమలపాకులు ఆమ్ల వాతమును పోగుడుతుంది. కాకచేస్తుంది. అతితాపము, పిత్తరక్తమును వృద్ధి చేస్తుంది. మలబంధము, వాతములను హరిస్తుంది. పాచనమును చేస్తుంది. గుల్మము, ఉదరము, కడుపుబ్బరమును పోగొడుతుంది. అగ్నిదీపనమును చేస్తుంది. ఏడునరములతో గూడియుండు తమలపాకులు అధికరసము గలవై ఉంటాయి. హృదయమునకు మేలు చేస్తుంది. త్రిదోషములను హరిస్తుంది. క్రిమలును నాశనం చేస్తుంది.

ఇంతేకాకుండా, వైదిక కర్మాచరణములలో కూడా తమలపాకులకు విశేష ప్రాధాన్యత ఉన్నది. పూజలు, వ్రతములు సలిపనప్పుడు తమలపాకులకు విశేష ప్రాధాన్యత ఉన్నది. పూజలు, వ్రతములు సలిపనప్పుడు నవగ్రహాలను తమలపాకుల మీదనే ఆవాహనం చేస్తారు. పూర్ణ కుంభములో పంచేంద్రియాలకు పంచనాగవల్లి పత్రాలను వాడుతారు.

తమలపాకులో కొన్ని వ్యాధినిరోధక, కొన్ని సువాసన కలిగించు వివిధ నూనెలు తాంబూలములో వేసుకునే వక్క, సున్నము ఈ తైలాల పనిని అధిగతరము చేయుటలో సహాకరిస్తాయి. ఈ తైలాల వలన దంతాల పుచ్చు తగ్గిపోవుటయే గాక నోటి దుర్వాసన కూడా నివారించబడుతుంది.

తమలపాకులు నములుటచే "లాలాజలము" అధికముగా ఉత్పత్తి జరిగి, పండిపదార్థములు జీర్ణమగుటకు అవసరమైన చర్యవేగకాలు ( ఎంజైమ్స్) సమృద్ధిగా లభిస్తాయి. ఇంకా నోటి ద్వారా సున్నం త్వరగా గ్రహించబడుతుంది. ఇందువలననే తాంబూలము సేవిస్తున్నపుడు శరీరం వెచ్చగా ఉన్న అనుభూతి కలుగుతుంది. చలిప్రాంతవాసులు, బాలింతలు ఈ కారణముగానే తాంబూలాన్ని విరివిగా సేవిస్తుంటారు.

తమలపాకు, కొబ్బరినూనె, కలిపి, మెత్తంగా నూరిన మిశ్రమాన్ని తలకు రాసుకుంటే ... తలలో చుండ్రు తగ్గిపోవుటయే గాక, శిరోజాలు నిగనిగలాడుతూ ఏపుగా పెరుగుతాయి.

తమలపాకులను భోజనానంతరము వేసుకొని, నోటిని శుభ్రపరచుకొనే వారికి మాత్రమే ఉపయోగాలు కలుగుతాయి. అంతేకాని అదేపనిగా తాంబూలము సేవించేవారికి అనేక అనర్థాలు సంక్రమిస్తాయి.

రక్తపోటు, జీర్ణాశయ వ్యాధులు, హృదయ సంబంధిత వ్యాధులు లాంటివి ఉన్నవారు తమలపాకు సేవించుట మంచిది కాదు.

మితిమీరి తాంబూలము సేవించేవారికి దంతక్షయము జరిగే ప్రమాదము ఉన్నది. ఒక చమసము తమలపాకు రసములో అంతే తేనే కలిపి, స్వీకరిస్తే దగ్గు, ఎక్కువగా మాట్లాడినప్పుడు, పాటలు పాడినప్పుడు వచ్చే గొంతు బొంగురుతనము తగ్గిపోతాయి.

తమలపాకు రసాన్ని 2-3 చుక్కలు గాయాలపై వేస్తే... గాయము చీముపట్టకుండా ఉండులయే గాక త్వరగా మానిపోతుంది.

ఇలా తమలపాకునకు సంబంధించిన విషయాలను సహసేవితలతో పంచుకుంది సేవిత పూర్వచిత్త. ఆమె తమలపాకు గురించి వివరించిన తీరుకు కడు ఉప్పొంగిపోయింది సేవిత శివాని. తన శిష్యురాళ్ళు ఆధ్యాత్మిక సంబంధిత విషయాల పట్ల లోతైన అవగాహన కలిగి ఉన్నందుకు మిక్కిలి సంతోషిస్తోంది.

"పూర్వచిత్తి! తమలపాకు గురించి చాలా జ్ఞానాన్ని మాకు పంచావు. పరమపవిత్రమైన, మహోధ్బుతమైన, దైవసమానంగా కొలవబడుతున్న తులసి గురించి కూడా నీ నుంచి వినాలని కుతూహలంగా ఉంది. తులసికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని సేవితలందరికీ పంచు" అని పూర్వచిత్తిని ఆజ్ఞాపించింది సేవిత శివాని.

"గురువు ప్రేరణ ఉంటే శిష్యులు అసామాన్యంగా రాణిస్తారు. మీరు మాకిచ్చే ప్రేరణ, మాతో పంచుకొనే ప్రేమానురాగాలు, మమ్మల్ని ఆదరించే తీరు మీపై మా అభిమానాన్ని అపరిమితంగా పెంచాయి. మీరు మాయందు చూపిస్తున్న శ్రద్దాసక్తులకు సర్వదా కృతజ్ఞులమై ఉన్నాము. ఉంటాము. మీ గర్భాన జనించకపోయిన మేమంతా మీ పిల్లలం. మీ సేవకులం. పరమపవిత్రమైన తులసి మొక్క గురించి విశేషాలను పంచుకోమని మీరు నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదములు. సేవితలరా! సమస్త వృక్షజాతిలో తులసికి అసామాన్యమైన ప్రత్యేక స్థానం ఉంది. ప్రతీ ఒక్క గృహంలోనూ దైవసమానంగా పూజలందుకునే ఏకైక మొక్క-తులసి. ఇంటి పెరట్లో దీనిని సరిగ్గా మధ్యలో నాటుతారు. ప్రతిరోజు ఈ మొక్కకి

పసుపు, కుంకుమ రాసి దీపం పెట్టి ఆరాధించడం ఆనవాయితి. తులసి మొక్క ఇంట్లో ఉండటం అత్యంత శ్రేష్ఠమని పెద్దలు చెబుతుంటారు. తులసి ఉన్న ఇంట్లో ఎటువంటి అరిష్టాలు జరగవనీ, కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్య సంపత్కీర్తులతో అలరారుతారని భక్తుల ప్రగాఢ నమ్మకం. నమ్మకం కాదు... ఇది ముమ్మాటికీ కాదనలేని నిజం.

సేవితలారా! జ్ఞప్తిలో ఉంచుకోండి... తులసిని శ్రీమహాలక్ష్మీ అవతారంగా కొలుస్తారు. స్త్రీలలో ఉండే జాలి, దయ, ప్రేమ, కరుణ, సహనం, సచ్ఛీలత వంటి సద్గుణాలకు ప్రతిరూపంగా నిలుస్తుంది తులసి. అందుకే ఈ మొక్కను స్త్రీలందరూ పరమపవిత్రంగా కొలచి పూచిస్తుంటారు. ఇంట్లో రష్మి దట్టంగా ప్రసరించే స్థలంలో దీనిని నాటాలి. అంటే... తూర్పు ముఖాన నాటాలి. తులసి మొక్కను మిగతా మొక్కల్లా కాకుండా భూమి నుంచి కొంచెం ఎత్తుగా నిర్మించిన గద్దెపై నాటాలి. ప్రతీ రోజు పూజచేసి నీరు పోయాలి. గోమయాన్ని ఎరువుగా వాడొచ్చు. కలుపులను, ఎండిన ఆకులను ఎప్పటిదప్పుడు తొలగించాలి.

కస్తూరి వలెనే తులసి కూడా దివ్యమైన ఔషధ మొక్క. ఇది ఏ గృహావరణంలో ఉంటుందో ఆ గృహం సుభిక్షంగా వర్థిల్లుతుంది. దీనిలో ఉన్న ఔషధ గుణాలు వ్యాప్తి చెంది గాలిని శుద్ధి చేస్తాయి. అనగా ప్రాణవాయువు శుద్ధి జరుగుతుంది. అదే సమయంలో గాలిలో ఉండే విషక్రిములను కూడా సంహరిస్తుంది తులసి. శుద్ధమైన ప్రాణవాయువు పీల్చిన వ్యక్తుల రక్తం పరిశుద్ధమవుతుంది. పరిశుద్ధమైన రక్తం శరీరంలో అణువణువునకు ప్రసరితమై శరీరాన్ని, మనసును ఉత్తేజ పరుస్తుంది. ఫలితంగా ఆ వ్యక్తుల దీర్ఘాయుష్కులై ప్రశాంత జీవనం గడుపుతారు. ప్రశాంత చిత్తులు ఎల్లప్పుడూ తులనాత్మకంగా ఉండి తలపెట్టిన ప్రతీ కార్యమునందు విజయము సాధించి ఎనలేని కీర్తిని సంపాదిస్తారు. తులసి కషాయ సేవనం దగ్గు, జలుబు, పడిశం, జ్వరం, కీళ్ళ నొప్పులు, ఒంటి నొప్పులు మొదలైన వాటి నుండి సత్వర ఉపశమనాన్నిస్తుంది. తులసి అంటువ్యాధులను నిరోధిస్తుంది. చెడు దృష్టిని దహిస్తుంది. ఇంటి యజమానికి ఆయుష్షును, యజమానురాలికి సౌభాగ్యాన్ని, వారి సంతానానికి సద్గుణాలను వరంగా ఇస్తుంది. ప్రసాదాలలో, పంచామృతంలో తులసి వేసిన అవి పులుపు ఎక్కవు. తులసి వెదజల్లే అద్వితీయ సుగంధ పరిమళాలకి తట్టుకోలేక విషసర్పాలు నిష్క్రమిస్తాయి. నెలసరిలో ఉన్న స్త్రీ తులసి యొక్క వద్ద నుండి వెళితే... ఆ మొక్క దాని తాజాదనాన్ని కోల్పోతుంది. అంత స్వచ్ఛమైంది, సున్నితమైంది తులసి. మృతుల్లో సైతం జీవాన్ని నింపే సామర్థ్యం కేవలం ఒక్క తులసికే ఉంది. అందుకే చనిపోయిన వారి నోట్లో తులసి తీర్థం పోస్తారు. ఆ శరీరంలో ఏ మూలనో కొద్ది పాటి ప్రాణం ఉన్నా అది శక్తివంతమై ఆ వ్యక్తి మళ్ళీ బ్రతికి బట్ట కట్టే అవకాశం లేకపోలేదు" అని తులసి మొక్క వైభవాన్ని విశిష్టతను వివరించింది పూర్వచిత్తి.

సురసా, గౌరి, భూతఘ్నీ, బహుమంజరీ అనునవి తులసి ఇతర నామములు.

తులసి కారముగ చేదుగ మనోహరముగనుంటుంది. ఉష్ణకారి, తాపము, పిత్తములను చేస్తుంది. అగ్నిదీపనమునుజేస్తుంది. కుష్ఠువు, మూత్ర కృచ్ఛ్రము, రక్త దోషము, పార్శ్వపీడ, కఫము, వాతము దీనిని హరింపజేస్తుంది.

"పూర్వచిత్తి! తులసి గురించి నీవిచ్చిన వివరణ బహు ఆనందదాయకంగా, ఆసక్తిదాయకంగా ఉన్నది. మరో పవిత్రమైన అరటి గురించి, అరటిపత్రప్రాశస్త్యాన్ని గురించి తెల్పుము" అని ఆజ్ఞాపించింది సేవిత శివాని.

"కదళీ, గ్రంథినీ, మోచా, రంభా, వీరా, ఆయతచ్ఛదా, వారణబుసా, మహత్ఫలా అనునవి అరటి పేర్లు.

అరటి యోనిదోషము, అశ్మరీరోగము, రక్తపిత్తములను హరింపజేస్తుంది శీతలముగనుంటుంది
అరటిగడ్డ చలువ చేస్తుంది బలమునిస్తుంది. వెంట్రుకలకు హితముగానుంటుంది. పిత్తము, కఫము కుసుమరోగములను పోగొడుతుంది . అరటిపండు మధురముగా ఉంటుంది. పిత్తరక్తము, దాహము, గాయము, క్షయముచ వాతములను హరిస్తుంది. అగ్నిదీపనమును చేస్తుంది. మేహము, పిత్తాతిసారము, అర్శసులను పోగోడుతుంది. వాతమునుజేస్తుంది. పథ్యకరమైనది. వీర్యమునకు ఒకింత వేడి పుట్టిస్తుంది. అరటి బొండె వగరుగ ఉంటుంది. చలువ చేస్తుంది. అరటి దూట గర్భమందలి దుష్ట పదార్థము కరిగించి గర్భశోధన జేస్తుంది.

భూమిపై వెలసిన తొలిఫలంగా అరటిపండని భావిస్తుంటారు. దీంట్లో శక్తిని కలిగించే పిచుపదార్థములు అధికంగా ఉంటాయి. ప్రకృతి సిద్ధంగా ఆరోగ్యవంతమైనది. అధిక ఆహారపు విలువను ప్రసాదిస్తుంది. అరటి పండులో శక్తినిచ్చే ఆహారపు విలువలు విటమిన్ 'ఏ' విటమిన్ 'బి' విటమిన్ 'సి' విటమిన్ 'ఇ' మరియు అనేక ఖనిజాలు చేరి శరీరానికి మంచి పుష్టిని కలిగిస్తాయి. దీంట్లో లభించే పంచదారలను (డెక్స్ట్రోజ్, లెవ్‌రాజ్, సుక్రోజ్) శరీరం వెంటనే గ్రహించుకుంటుంది. మిగిలిన పదార్థాలు శరీరంలో పూర్తిగా చేరడానికి కొన్ని గంటల సమయం పడుతుంది. ఇతర పళ్ళవలెగాక అరటిపండ్లు క్షారవంతమైనవి. కాబట్టి ఇవి శరీరంలో ఆమ్లతను నియంత్రిస్తాయి. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే బాగా మగ్గిన అరటిపండు తినాలి. మనస్సులో కలిగే సుఖదుఃఖాలు మస్తిష్కంలో ఓ ప్రత్యేకమైన పాదార్థం (సెరోటానిక్) లోపించడం వల్ల సంభవిస్తుంటాయి. అటువంటి పదార్థాన్ని కావల్సినంత ఉత్పత్తి చేసేందుకు దోహదం చేయగల శక్తి అరటిపండుకు ఉంది.

అనాది కాలం నుంచి ఈ పండు భూమి మీద పండుతోంది. ప్రపంచమంతా విస్తరించి ఉంది. దీనిలో అత్యధికంగా పొటాసియం ఉంది. ఇది రక్తపోటును, అధిక ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరంలోని విష పదార్థాలను తొలిగిస్తుంది. అరటి పండ్లలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం శరీరంలోకి ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారి ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందువల్ల మెదడు ఉత్తేజితమై ఆహ్లాదాన్నిస్తుంది. జీర్ణ సంబంధమైన సమస్యలకు అరటి దివ్యౌషధం. పచ్చి అరటి పండ్లు విరేచనాలను అరికడతాయి. బాగా పండిన పండ్లు మల బద్ధకాన్ని, ఉదర పుండ్లను నివారిస్తాయి. అరటి పండ్లలో కణోత్పత్తిని ప్రోత్సహించే గుణం ఉంది. జీర్ణాశయ కుడ్యాలకున్న సన్నటి పొరను నాశనం కాకుండా రక్షిస్తుంది. పొటాసియం, భాస్వరం, అయోడిన్, సల్ఫర్, సున్నం, మెగ్నీసియం, ఇనుము వంటి ఖనిజ లవణాలే కాకుండా ఇతర శక్తి జనత పదార్థాలు (విటమిన్

ఎ,బి,సి,ఇ) కూడా అరటి పండులో ఉండటం వల్ల ఇది మంచి ఘనహారంగా పేరుపొందింది. అరటి పండులోని పొటాసియం శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పథ్యం చేసేవారు ఒకపూట భోజనం లేదా ఇతర ఫలహారాలు మానేసి అరటి పండు, వెన్నతీసిన పాలు తీసుకుంటే చాలు శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. మూలశంఖవ్యాధితో బాధపడేవారికి ఉపశమనాన్నిస్తుంది. రక్త హీనత ఉన్నవారు ప్రతి రోజు ఒక పండు తింటే రక్తం వృద్ధి అవుతుంది. దంతాల పటిష్టతకు అరటి బాగా ఉపయోగపడుతుంది.

సన్నగా, పీలగా ఉన్నవారు రోజుకు రెండు పండ్లు తింటే బలంగా, ఆరోగ్యంగా తయారవుతారు. మూత్రకోశ వ్యాధులను తగ్గించేందుకు అరటి ఉపయోగపడుతుంది. ఎదిగే పసిపిల్లలకు అరటి పండ్లు, పాలు, తేనె కలిపి ప్రతిరోజూ తినిపిస్తే తేలికగా జీర్ణమై, ఎదగడానికి కావలసిన పోషక శక్తిని ఇస్తుంది. అంతేగాక వ్యాధినిరోధక శక్తి పెరిగి, చిన్న చిన్న వాధ్యుల నుండి సంరక్షించబడతారు. సెగ్గడ్డలు, బొబ్బలకు ఎండిన అరటి ఆకులను కాల్చి, దానిలో కొబ్బరినూనె కలిపి పైపూతగా వ్రాస్తే మంట, నొప్పి, తగ్గి, గాయము, త్వరితగతన మానిపోతుంది. ఈ మిశ్రమంలో కొచెము నిమ్మరసము, పసుపు కూడా జతచేసి, ఇంటికి పట్టించి, నులివెచ్చని నీటితో స్నానము చేస్తే శరీరముపై దురదలు అంతరిస్తాయి.

ఇలాంటి ఆరోగ్యకరకమైన అరటి పండును, అరటి ఆకును వైదిక సంబంధ కార్యాలలో విరివిరిగా వాడతారు. వ్రతాలు, పూజలు, నోములు, చేస్తున్నప్పుడు పూజాపీఠాన్ని అరటికొమ్మలతో అలంకరిస్తారు. ప్రసాదాలలో, పంచామఋతాలలో అరటిపండు ముక్కలను కలిపిన మంచి రుచి వస్తుంది. నైవేద్యాలకు, యజ్ఞ యాగాదులతో ప్రధమ ప్రాతినిధ్య ఫలంగా అరటిపండు ఖ్యాతి గాంచినది" అని అరటిపండుకు సంబంధించిన అనేక విషయాలను బోధించింది సేవిత పూర్వచిత్తి.

"నీ జ్ఞానం మమ్మల్నందరినీ అబ్బురపరుస్తున్నది పూర్వచిత్తి! నీవు మాకు పంచుతున్న జ్ఞానం ఆ దైవప్రసాదం వంటిదే. మాకు తెలియని ఎన్నో విషయాలను మాకు అవగత పరుపరుస్తున్నావు. నీ జన్మ ధన్యమైంది. నీ వంటి గొప్ప సేవితతో కలిసి ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నాము. పూర్వచిత్తి! వైదిక కర్మలలో, అనుష్టాలలో అత్యంత విరివిగా ఉపయోగించేది, అతి ముఖ్యమైనదైన కొబ్బరికాయ గురించి కూడా వివరించుము." అని కోరింది సేవిత శివాని.

"మీ అభిమానానికి కృతజ్ఞతలు మాతా! వైదిక కర్మలలో, అనుష్టానాలలో మినహాయించలేనిది కొబ్బరికాయ. అటువంటి దానికి విశేష ప్రాముఖ్యత ఉంది. కొబ్బరికాయకు నారికేళం, ధృఢఫలం, తృణఫలం, తృణాహ్వాం, దృఢబీజకం అను పేర్లు కూడా ఉన్నాయి. కొబ్బరిచెట్టును కల్పవృక్షంగా భావిస్తారు. మనుగడ సాగించేందుకు కావల్సినవన్ని ఇస్తుంది గాన దీనిని కల్పవృక్షంగా కొలుస్తారు.

ఆరోగ్యపరంగా కొబ్బరికాయ శీతలమునుజేస్తుంది. పొత్తి కడుపును శోధిస్తుంది. మలబంధమునుజేస్తుంది. దేహపుష్టి, శుక్రమును వృద్ధిజేస్తుంది. వాతము, పిత్తము, రక్తదోషము, తాపుములను పోగొడుతుంది. సగము పండిన కొబ్బరికాయ దప్పి, శోషలను హరిస్తుంది. బాగుగా పండిన కొబ్బరికాయ తియ్యగా, రుచిగా ఉంటుంది. పిత్తమును, అగ్నిదీపనమునుజేస్తుంది. దంతరోగము, వాతరక్తముల చికిత్సను మిక్కిలి హితమైనది. కొబ్బరిపాలు శుక్రమును వృద్ధిచేస్తుంది. గుల్మము, శూల, అరూచి, శ్వాసము, కాసము, హృద్రోగము, వాపులను హరిస్తుంది. ఈ కాయ నీరు తక్షణ శక్తినిస్తుంది.

భగవంతుని నివేదించదగ్గ వాటిలో అత్యంత స్వచ్ఛమైనది, శుద్ధమైనది కొబ్బరికాయ. అనేక రకాలుగా ఈ కాయ ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉన్నది. టెంకాయలోని నీరు చేతితో స్పృశించిన మధురామృతాన్ని బోలి ఉంటుంది. ఈ కాయను చుట్టుకొని ఉన్న పీచు కామక్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాది మానవులోని దుష్ట గుణాలకు సూచికగా నిలుస్తుంది. ఈ పీచును తొలగిస్తేనే కాని కాయలోని అంతర్గత క్షీరశ్వేత వర్ణము వంటి స్వచ్ఛతను మరియు ఆధ్యాత్మిక గుణం కలిగిన అస్పృశ్య మధర జలాన్ని రుచిని ఆస్వాదించలేము. అలాగే అరిషడ్వర్గాలనే పీచును తొలగించుకోలేంది మానవుడు తన వ్యక్తిత్వంలోని స్వచ్ఛతను, ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభూతి చెందలేడు. టెంకాయకు ఉన్నట్టు మరే ఇతర ఫలానికి కూడా త్రినేత్రాలు ఉండవు. సృష్టి, స్థితి, లయలను సూచిస్తాయి ఈ త్రినేత్రాలు. ఈ మూడు నేత్రాలు కూడా మనిషి యొక్క రెండు బాహ్య భౌతిక నేత్రాలను మరియు విజ్ఞత అను ఒక అంతర్నేత్రానికి సూచికలుగా నిలుస్తాయి. ఈ అంతర్నేత్రమే మంచీ-చెడులను విశ్లేషించి నిజమైన అత్యున్నత సత్యాన్ని కనుగొనే సామర్థ్యం కలిగి ఉంటుంది. కొబ్బరికాయ యొక్క కూర్పు మనిషిలోని మూడు లక్షణాలకు ప్రతీకగా నిలుస్తుంది. పీచుతో సహ బాహ్యటెంక భౌతిక కూర్పును, అంతర్గత శ్వేత వర్ణ ఫలం మనిషి యొక్క మానసిక స్థితిని మరియు అస్పృశ్య జలం అధ్యాత్మికతను సూచిస్తాయి. దైవానికి ప్రీతికరమైన ఫలం టెంకాయ. కొబ్బరి వృక్షాలు అతి లంబంగా పెరిగి ఆకాశాన్ని తాకుతున్నట్టు అనిపిస్తుంది. వృద్ధికి, సారతకు సూచికగా నిలుస్తుంది. భగవంతునికి నివేదించదగ్గ ఫలాల్లో ఇంతకన్నా స్వచ్ఛమైంది మరొకటి లేదు కాబట్టి వైదిక క్రియలలో దీన్ని ముఖ్యంగా వాడుతాం. కొబ్బరికాయలను కొట్టడం ఏదో నామమాత్ర క్రియకాదు. దీనిలో నిగూఢమైన, అత్యద్భుత అర్థం ఉన్నది. కొబ్బరికాయ ఛేదనం మనలోని అహచ్ఛేదనాన్ని సూచిస్తుంది. మానవ శరీరాన్ని సూచిస్తుంది టెంకాయ. భగవంతుని ముందు దీన్ని పగలగొట్టే భక్తుడు తన అహాన్ని అణిచేసుకొని తనని తాను అర్పించుకొని పరమాత్మలో విలీనమై పోతున్నాడని అర్థం. ప్రార్థనలతో కొబ్బరికాయను భగవంతునికి నివేదించి భక్తులు దాన్ని ప్రసాదంగా స్వీకరిస్తారు. నివేదించిన కొబ్బరి ఆ భగవంతుని యొక్క దివ్య తరంగాలను కలిగి ఉండి, తమకు ఆయురారోగ్య సంపదలను కలుగజేస్తుందనే సద్భావనతో, భక్తితో దానిని ప్రసాదంగా భుజిస్తారు".

పూర్వచిత్తి వివరణకు మంత్రముగ్ధులైన సేవితలందరూ నిలుచుని దిక్కులు పిక్కటిల్లేలా, పరిసరాలు ప్రతిధ్వనించేలా గౌరవసూచకంగా కరతాళ ధ్వనులు చేశారు.

సేవితలారా! విద్యుచ్ఛక్తి వలె భగవంతుడు ప్రతిచోటా ఉన్నాడు. విద్యుచ్ఛక్తిని వినియోగంలోకి తీసుకురావాలంటే తత్సంబంధిత

సాధనాలను ఉపయోగించాలి. అలాగే దైవానుగ్రహాన్ని పొందాలంటే కూడా పూజ, అనుష్ఠానం, యజ్ఞం వంటి సాధనాల ద్వారానే సాధ్యపడుతుంది. ఆ సర్వవ్యాప్తిని ప్రసన్నం చేసుకోడానికి ఇదే సులువైన మార్గం. అర్చన రెండు రకాలు- ఒకటి అంతరంగ (మానసిక) అర్చన, రెండు బాహ్య (ఆచారాత్మక) అర్చన. అంతరంగ అర్చన ప్రధానమైంది. దీని అనంతరం బాహ్య అర్చన ప్రారంభమవుతుంది. బాహ్యార్చనలో భగవంతుడికి షోడశోపచారాలు గావిస్తారు. ఈ ఉపచారాలలో అభిషేకం ఒకటి" అని వివరించింది మంజుకేశి.

"సేవిత మంచుకేశి! పంచామృతము యొక్క, పంచామృతములో ఉపయోగించే పంచ పదార్థాల యొక్క వైశిష్ట్యాన్ని తెలుపుము" అని అభ్యర్థించింది సేవిత మధురస్వన.

"దైవ ప్రతిమను పంచామృతముతో అభిషేకిస్తారనే సంగతి మీకు విదితమే. గోక్షీరము, గోదధి, మధువు, గోఘృతము, పంచదార- ఈ పంచ పదార్థాలను సరైన నిష్పత్తిలో మిళితం చేసి సుస్వరయుక్త మంత్రోచ్చారణల మధ్య ఆ దేవదేవునికి స్నానం చేయించే క్రతువును "అభిషేకం" అని సంబోధిస్తారు.

పంచామృతములోని మొదటి పదార్థము-గోక్షీరము. గోక్షీరము మధురంగా ఉంటుంది. కొవ్వు ఉండడం చేత చిక్కగా ఉంటుంది. అతి సునాయాసంగా జీర్ణమవుతుంది. వాత్తపిత్త కఫము హృద్రోగముల నుంచి శరీరాన్ని రక్షించే దివ్యామృతము-గోక్షీరము. గోక్షీరం సర్వరోగాలను నయం చేసే ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఋగ్వేద సూక్తమ్ 10-73-9 ఘోషిస్తోంది. వ్యాధిగ్రస్తులను అచిర కాలంలోనే శక్తివంతులను చేయగల సామర్థ్యం ఉంటుందని అధర్వణ వేదమంత్రం 4-21-6 చెబుతోంది. క్షీరం యొక్క రోగనిరోధక మరియు చికిత్సా గుణాలను అధర్వణ వేదంలో విశదీకరించబడ్డాయి. గోవు పొదుగులో ఉత్పత్తి అయిన క్షీరము అమృతతుల్యమని, అత్యంత ఆరోగ్యదాయకమని ఋగ్వేద మంత్రం 10-179-3 తెలుపుతుంది. క్షీరము నుంచి ఆవిర్భవిస్తుంది రుచికరమైన దధి. గోక్షీరం నుంచి చేయబడుతుంది "ఘృతం". గోఘృతానికి సంబంధించిన విషయాలు ఎన్నో వేదాల్లో పొందపరచబడి ఉన్నాయి. ఘృతము కేవలం యజ్ఞాలు, హోమాలు చేయడనికే కాకుండా సమస్త ఆహారాలలో అతి ముఖ్యంగా వాడబడే పదార్థం. గోఘృతానికి సంబంధించి వివరణ ఋగ్వేదం(10-18-2) మరియు అధర్వణ వేదం (3-12-1 మరియు 3-12-4)లో ఉన్నాయి. ఆహారాన్ని రుచికరంగా, సువాసన భరితంగా మారుస్తుంది ఘృతం. అధర్వణ వేదం (3-12-8) యొక్క తృతీయ అధ్యాయం యొక్క 12వ కాండ యొక్క అష్టమ మంత్రం "ఘృతస్య ధరమారితే సంభృతం" (అనగా ఘృతభరిత అమృత ప్రవాహము) అని ఘృతం యొక్క ప్రాముఖ్యతను మరియు విలువను చెబుతుంది. శరీర శక్తిని ఇనుమడింపచేసే దోషరహిత ఆహారం ఘృతమని వేర్వేరు చోట్ల వేదాలు నిర్వచించాయి. ఋగ్వేద సూక్తం 10-19-7లో కూడా ఇదే చెప్పబడింది. ఘృతం యొక్క వాడుక శరీరాన్ని పుష్టివంతం చేసి దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుందని అధర్వణ వేదం (2-13-1) చెబుతోంది.

ఘృతాన్ని శుక్లపక్షములో చేయడం శ్రేయస్కరం. ఈ పక్షపు కాలం క్షీరము, క్షీర సంబంధిత పదార్థములన్నింటిలోనూ ఉత్తమ లక్షణాలు శక్తివంతమవుతాయి. గోవు స్వీకరించే ఆహారాన్ని బట్టి, కాలాలు మరియు ఋతువులను బట్టి ఘృతము యొక్క నాణ్యతలో మార్పు వస్తుంది. తక్రాన్ని అగ్నిపై మరగబెట్టండి. ఇలా బాగా మరుగుతున్న తక్రము ఆవిరైపోయి నెమ్మదిగా ఓ ఘనస్థితిని దాలుస్తుంది. మేఘపీత వర్ణ ద్రవం నుంచి స్వర్ణ వర్ణాన్ని దాలుస్తుంది తక్రము. శ్వేత మేఘము వంటి క్షీర ఘన పదార్థాలు పైకి లేచి మళ్ళీ అడుగునకు వెళ్తాయి. దీనిని కలపొద్దు. కొద్దిసేపట్లో పరిమళ భరిత ఘృతము (నెయ్యి) సిద్ధమవుతుంది.

మరే ఇతర జ్యోతి కన్ననూ ఘృతజ్యోతి అద్భుత, సుందర కాంతుల్ని వెదజల్లుతుంది. పైగా దైవారాధనకు అత్యంత శ్రేష్ఠమైనది కూడా. ఘృతజ్యోతి కాంతిలో అన్ని అరిష్టాలు, దుష్టదృష్టులు దహించుకుపోతాయి. ఘృతభోజ్యం జఠరాగ్నిని ఉత్తేజపర్చి ఆహార జీర్ణానికి ఉపకరిస్తుంది. శరీరాన్ని కాంతివంతం చేస్తుంది ఘృతం. శరీరాంగాలను మృదువుగా చేస్తుంది. అంతర్గత ద్రవాలను పెంపొందిస్తుంది. జీర్ణానికి అవసరమయ్యే శుక్ర లేదా ఓజశక్తిని పెంపొందిస్తుంది. రోగనిరోధక శక్తిని బలీయం చేస్తుంది. బుద్ధిని వికసింప చేసి జ్ఞాపకశక్తిని పెంపొందించే ధీ శక్తిని వృద్ధి చేస్తుంది. శరీరంలో అగ్నిదీపనానికి కారణమయ్యే పిత్తం ప్రకోపితమవ్వకుండా ఆహార జీర్ణానికి అవసరమయ్యే జఠరాగ్నిని ఉత్తేజపరుస్తుంది ఘృతము.

నెయ్యి ఆయురారోగ్యములను వృద్ధి చేస్తుంది. రుచిగా ఉంటుంది. గురుత్వమును జేస్తుంది. నేత్రహితకారి, అగ్నిదీపనకారిగా పనిచేస్తుంది. శీతవీర్యము కలిగి ఉంటుంది. మలమును విసర్జింపజేస్తుంది. శరీరకాంతి, ఉత్సాహము, తేజస్సు, సౌందర్యము, బుద్ధిని కలుగజేస్తుంది. విషము, అలక్ష్మి, వాతము, పిత్త వాతము, ఉదావర్తము, జ్వరము, ఉన్మాదము, శూల, క్షయము, విసర్పిరక్తదోషములను హరిస్తుంది. జిగటగనుంటుంది. కఫమును, రూక్షనుజేస్తుంది. మంచి స్వరమును కలుగజేస్తుంది. గాయములను మాన్పుతుంది. బాలవృద్ధులకు హితకరమైనది. హృదయమునకు హితకరమైనది. శుక్రమును వృద్ధిచేస్తుంది. మనోహరముగా ఉంటుంది. అనేకమైన సుగుణములను కలిగి ఉంటుంది. భోజనయోగ్యమైనది, లక్ష్మీకరమైనది" అని గోఘృతము గురించి సవివరంగా చెప్పింది మంజుకేశి.

మంజుకేశి కొనసాగిస్తూ... "సేవితలారా! పంచామృతములో ఉపయోగించే మరో పదార్థం తేనె. మధువు, పుష్పాసవం, పుష్పరసం, మాక్షికం అనునవి తేనెపేర్లు. మాక్షికం, పైత్తం, క్షౌద్రం, భ్రామరం అని తేనె నాలుగు విధముల ఉన్నది. మాక్షికము తేనె తైలమువలెను, పైత్తికమును తేనె నెయ్యివలెను, క్షౌద్రమును అను తేనె కపిలవర్ణముగను, భ్రామరము అను తేనె స్ఫటికము వలె ఉంటాయి.

తేనె అన్నది మధురమైన చిక్కని పానకమని, చూడ్డానికి చిక్కని ద్రవంలా, పలు రంగులలో, పలు సువాసనలతో కూడా ఉంటుందని మనకు తెలుసు. బంగారు ఛాయ కలిగి, కొంత పారదర్శకంగా, కొంతవరకు సాగే గుణం ఉండే తేనె శ్రేష్టమైనది. దీనిని యధాతథంగా వాడొచ్చు.

తేనె ఆరోగ్యాన్ని పెంపొందించి జీవిత కాలాన్ని పొడిగిస్తుంది.

తేనెటీగల చేత పూలలోని మకరందం నుంచి తేనెపట్టులో ఉంచబడి తయారవుతుంది. పువ్వులలో స్రవించే ఒక రకమైన అద్వితీయ జీవక్రియోత్పన్నం 'మకరందం'. పూల నుంచి మకరందాన్ని తేనెటీగలు సేకరిస్తాయి. తేనెటీగల విచిత్ర సామ్రాజ్యం తేనెపట్టు. ఒక ఈగను రాణి ఈగగా మార్చి, మిగిలినవన్నీ సేవక తేనెటీగలుగా పనిచేస్తాయి. ఇవి దాదాపు కొన్ని మాసాలు ఎంతో శ్రమించి చిన్న చిన్న గదులతో కూడిన గూడు (తేనెపట్టు)ను తయారుచేస్తాయి. రాణి ఈగ వీటిలో గ్రుడ్లు పెడుతుంది. మరికొన్ని తేనెటీగలు పూలలోని మకరందాన్ని తమ కడుపులో నింపుకొని ఈ గదుల్లోకి మిళితం చేయగా ఏర్పడే చిక్కని ద్రవాన్ని తమ రెక్కలతో విసిరి బాగా ఆరబెడతాయి. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేసరికి నాలుగైదు మాసాలు గడుస్తుంది. తేనె పట్టును ఏ కాస్త పట్టుకున్నా తేనె కారిపోయేలా ఈ గదులు నిండి ఉంటాయి. ఇప్పుడు, కొంత వగరుతో కూడిన మధురమైన రుచి కలిగిన తేనె తయారు అయినట్లు భావించవచ్చు.

తేనె మహిమలను గూర్చిన ఋక్కులు ఋగ్వేదంలో లిఖించబడ్డాయి. తేనె(వేదకాలం నాటి) ఆర్యులు ముఖ్యాహారం. రోగులకూ, స్వస్థులకూ కూడా తేనె ఉత్తమ ఆహారమని ఆర్యులు గుర్తించారు. ధాన్యాదులను చల్లుటకు ముందు ఆర్యులు విత్తనాలను తేనెలో ముంచి మంత్రపఠనం గావిస్తుంటారు. ఈ కర్మ వల్ల విత్తులకు క్రిమికీటకాల బెడద ఉండదని వారి నమ్మకం.

తీయదనం మనిషికి ప్రకృతి ప్రసాదించిన అత్యద్భుతమైన వరం. భూగోళంలో తీపిని ఇష్టపడని వారు చాలా అరుదు. తీపి అందరికీ ఇష్టమైన పదార్థమే! దాదాపు అంతా ఎంతో కొంత తీయదనాన్ని ఆస్వాదించాలని తాపత్రయపడుతుంటారు.

తీపి పదార్థాల్లో అనేక రకాలుంటాయి. చెరుకు గడలు, కొన్ని రకాల తీయని ఫలజాతులు, దుంపలు, ఇలా ఎన్నో! ఒక్కోదానికి ఒక్కో రకమైన స్వాభావికమైన, మధురమైన రుచి ఉంటుంది. అయితే...వీటన్నింటినీ మించింది తేనె. మధుర పదార్థాలకే మధురం అన్పించింది తేనె.

ఆరోగ్యపరంగా తేనె చలువజేస్తుంది. శరీరాన్ని తేలిక పరుస్తుంది. రూక్ష, మలబంధము, లేఖనము, నేత్రములకు హితము చేస్తుంది. దీపనకారిగా, స్వరమునకు హితకారిగా పనిచేస్తుంది. వ్రణములను మాన్పుతుంది. శరీరాన్ని కాంతివంతం చేస్తుంది. బుద్ధిని, శుక్రమును వృద్ధిజేస్తుంది. కుష్ఠువు, అర్శస్సు, కాసము, పిత్తరక్తము, కఫము, మేహము,బడలిక, క్రిములు, మదము, దప్పి, వాంతి, శ్వాసము, ఎక్కిళ్ళు, అతిసారము, రొమ్ముపట్టుకొనుట, తాపము, గాయము, క్షయము, రక్తదోషములను హరిస్తుంది. స్వల్పయుగ వాతము జేస్తుంది. పక్షవాత రోగులకు అమృతప్రాయము" అని తేనె గురించి అద్భుతమైన విషయాలను వివరించింది మంజుకేశి.

మరో ముఖ్యమైన పదార్థం పంచదార. దీనికి ప్రత్యామ్నాయంగా బెల్లాన్ని వాడొచ్చు. చెరుకు రసం నుంచి దీనిని తయారు చేస్తారు. ఇది మెండుగా మాంసకృతులను, ఖనిజ లవణాలను కలిగివుండి అమితమైన రుచి కలిగి ఉంటుంది. వాస్తవానికి చెరుకులో ఉండే అన్ని పోషక విలువలను కలిగి ఉంటుంది ఇది. ఎన్నో తినుభండారాలలో పంచదారకు బదులుగా దీనిని వాడతారు. బెల్లంతో ఎన్నో ఆరోగ్యపరమైన లాభాలున్నాయి:అవి

1. రక్తాన్ని శుద్ధి చేస్తుంది గాన మధుమేహ వ్యాధిగ్రస్తులు పంచదారకు బదులుగా బెల్లాన్ని వాడొచ్చు.
2. అత్యధిక ఇనుమును కలిగి ఉంటుంది గాన రక్తహీనత కలిగిన రోగులకు అమితంగా లాభదాయకంగా ఉంటుంది.
3. లవణం లోటు వలన అస్థిరమయ్యే రక్తపోటు స్థాయులను తులనాత్మకం చేయడంలో తోడ్పడుతుంది.
4. జలం యొక్క పునఃశోషణను తగ్గించి శరీర బరువును తేలిక పరుస్తుంది.
5. శరీరంలో స్వేచ్ఛోగ్రకాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది.
6. నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.
7. అజీర్తి, మలబద్ధకము వంటి సమస్యలను నియంత్రిస్తుంది
8. గొంతు, శ్వాస సంబంధిత వ్యాధులను శీఘ్రంగా ఉపశమింపజేస్తుంది.
9. కాలుష్య వ్యతిరేకిగా పనిచేస్తుంది.
10. అత్యధికంగా ఖనిజాలను (మెగ్నిషియం) కలిగి ఉంటుంది. కాబట్టి అలసట నుంచి అతి శీఘ్రంగా ఉపశమనాన్నిస్తుంది. కండరాలను, నాడులను విశ్రాంతి పరుస్తుంది.
11. కీళ్ళ వాతమును నివారిస్తుంది.

బెల్లానికి వైదిక ప్రాముఖ్యత కూడా ఉన్నది. పూజాసమయాల్లో, పర్వదినాలలో గుడరహిత నివేదనము అసంపూర్ణము.

ప్రతీ ఒక్కరూ కూడా పంచామృతములోని ఐదు పదార్థాల లక్షణాలను పుణికి పుచ్చుకోవాలి. అకళంక స్వచ్ఛతకు చిహ్నం గోక్షీరం. మన వ్యక్తిత్వం, జీవితం, క్షీరము వలె స్వచ్ఛంగా ఉండాలి.

దధిలో ఓ ప్రత్యేకమైన లక్షణం ఉన్నది. తనతో కలిసిన ప్రతీ దానిని తనలా మార్చేయడం దీని ప్రత్యేకత. పిసరంత పెరుగు కుండెడు క్షీరాన్ని సైతం పెరుగుగా మార్చేస్తుంది. ఈ చర్యలో మానవ వ్యక్తిత్వానికి సంబంధి ఓ నిగూఢార్థం ఉన్నది. దధివంటి సద్గుణవంతులు దుర్గుణుల దుష్టత్వాన్ని పిసరంత మంచితనంతో మార్చి లోకోపయోగకారిగా మార్చాలి అని దీని అర్థం. గోఘృతం ఎల్లప్పుడూ అత్యంత చిక్కగా ఉంటుంది. మనుషులు కూడా సంబంధబాంధవ్యాలను గోఘృతం వలె చిక్కగా ఉంచుకోవాలి. మధువు మధురంగా ఉంటుంది మరియు శక్తినిస్తుంది. అలాగే సమస్త మానవాళి కూడా మధువు వలె జీవితాన్ని మధురం మరియు శక్తివంతం చేసుకోవాలి. గుడం కూడా మధురంగా ఉంటుంది. ఇతరులతో

మాట్లాడుతున్నప్పుడు తియ్యగా మాట్లాడాలి జీవితాల్లో తియ్యదనం నింపాలి. తనతో మిశ్రితమైన ప్రతీదాన్ని గుడం ఎలా మధురం చేస్తుందో అలాగే మనం ఇతరుల జీవితాల్లో మాధుర్యం నింపాలి!

గోవునకు సంబంధించిన క్షీర, దధి, ఘృతము యొక్క ప్రస్తావన వచ్చింది కాబట్టి గోవు యొక్క ఇతర రెండు దివ్య విసర్జకాల ప్రాముఖ్యతను కూడా చెప్పనీయండి" అంటూ గోమూత్రం, గోమయం గురించి చెప్పనారంభించింది సేవిత మంజుకేశి.

"సేవితలారా! ఋగ్వేదంలో గోవును "సోమపీతయే" అని నిర్వచించారు. విశేషంగా చర్మవ్యాధులను నయం చేయడానికి గోపంచకాన్ని ఆయుర్వేద ఔషధాల్లో విరివిగా వాడుతున్నారు. అంతేగాక, ఇది కీటకనాశినిగా పనిచేస్తుంది. గోమూత్రంలో అసామాన్య లక్షణాలున్నాయి. ఘాటైన గరళాలను, ఉపగరళాలను, లోహాలను, ఉపలోహాలను, రసాలను మరియు జ్యోతిష్యుడి రత్నాలను  శుద్ధిచేయడానికి గోమూత్రాన్ని ఉపయోగిస్తారు. దీనితో శుద్ధిచేసిన మూడు నుండి ఏడు రోజుల్లో విషపూరిత పదార్థాలు విషరహితంగా మారుతాయి. కంతి వ్యతిరేక ఔషధ పదార్థాలు ఆవు మూత్రంలో ఉన్నాయి.

పూజాస్థలాన్ని మొదటి గోమయంతో అలకి, ఐదు రంగుల చూర్ణములతో ముగ్గులు వేసి, దాని మీద కొత్త వస్త్రము పరిచి పూజను ఆరంభించాలి. గోమయంలో క్రిమినాశన, కీటకనాశన స్వభావాలుంటాయి. కాబట్టి దీనిని మట్టితో మిళితం చేసి గుడిసెలకు అద్దుతారు. ఇలా చేస్తే క్రిములు, విషపురుగులు దరి చేరవు. గోమయం నీటిని ఇట్టే పీల్చుకుంటుంది కాబట్టి మట్టి గడ్డలను నివారిస్తుంది. గోమయ పిడకలను వంటచెరుకుగా వాడుతారు. పిడకల నుంచి ఉద్భవించే పొగ దోమలను అరికడుతుంది. పిడకల బూడిదను దంతధావన చూర్ణంగా వాడుతార. వ్యవసాయ క్షేత్రాల్లో ఎరువుగా కూడా వాడుతారు. గోమయాన్ని వేపాకులతో కలపి చర్మంపై రుద్దితే బొబ్బలను, వేడిపుండ్లను హరిస్తుంది. కాసారాల్లో గోమూత్రాన్ని చిలకరిస్తే అది ఆమ్లమును తటస్థం చేస్తుంది.

పదహారు రకాల ఔషధగుణ భరిత పత్రాలను మేస్తుంది పవిత్ర గోవు. జీర్ణమైన పిదప ఇటువంటి ఔషధగుణాల భరితమైన గోమయాన్ని కొంత సమయం తర్వాత సేకరించి ఎండలో ఎండబెట్టి పిడకలను చేస్తారు. మహోన్నతమైన **108** రకాల మొక్కలను హోమములో వాడుతారు. ఆరు రకాల ఔషధ పత్రాలను  గోమయంతో సహా కాలుస్తారు. ఫలితంగా వచ్చే బూడిదను సర్వరోగాలను హరించే "విభూది" గా కీర్తిస్తారు.

దివ్యమైన భస్మాన్ని విభూది అని అంటారు. మన పాపాలను ప్రక్షాళన చేసి దైవాన్ని జ్ఞప్తికి తెచ్చేదాన్ని భస్మం అంటారు. "భస్మం" అను పదం 'భ' మరియు 'స్మ' అను ధాతువుల నుంచి ఏర్పడింది. 'భ' అను ధాతువుకి ప్రక్షాళణ చేయడం, నాశనం చేయడం, తొలగించడం అనే అర్థాలు వస్తాయి. 'స్మ' అనే ధాతువునకు "జ్ఞప్తి  చేసుకోవడం" అనే అర్థం వస్తుంది.  భస్మధారణ దుష్టశిక్షణకు, దైవ స్మరణకు , సూచికగా నిలుస్తుంది. లలాటాన భస్మాన్ని ధరిస్తారు. భస్మధారణ పవిత్రంగా, దివ్యంగా కొలువబడుతుంది. ఇది ఆజ్ఞా చక్రాన్ని, సానుకూల శక్తులను ఉత్తేజితం  చేస్తుంది. మరియు ప్రతికూల శక్తులను సత్వరమే దహించేస్తుంది. శీతలజలంతో స్నానానంతరం "విభూతి" ధారణ శిరస్సు భాగాన తేమను పీల్చేసి పార్శ్వశపు నొప్పి నుండి రక్షిస్తుంది. జలుబు మరియు శిరోవేదనను నివారిస్తుంది. అలాగే  విభూతిని నిమ్ము నిండుకునే భాగాలైన కంఠం, వక్షస్థలం వంటి చోట్ల సైతం ధరించవచ్చు. అరుణ వర్ణాన్ని అద్భుతంగా వెదజల్లే భృకుటిన కుంకుమ బొట్టుతో విభూదిధారణ శివ శక్తులకు సూచికగా నిలుస్తుంది. (సకల దృశ్యాదృశ్య విశ్వాన్ని సృష్టించే శక్తి మరియు పదార్ధ కలయికను "శివశక్తి" అంటారు).

ఔషధ విలువలను నిండుగా కలిగి ఉంటుంది విభూధి. వాతదోషానికి సంబంధితమైన **81** వ్యాధులను, పిత్తదోష సంబంధితమైన **64** వ్యాధులను, కఫదోష సంబంధితమైన **215** వ్యాధులను నయం చేస్తుందని అధర్వణ వేదం అత్యంత వివరంగా  విశదీకరిస్తుంది. అనేక ఆయుర్వేద ఔషధాల్లో విభూదిని విరివిగా వాడుతారు. విభూదిని ఔషధ భావనతో  సానుకూల  శక్తులను పొందడానికి భృకుటి అరచేతులు, మడమలు, పాదాలు, లలాటాము, మోచేయి, మణికట్టు , భుజము, ఉదరము భాగాల వద్ద ధరిస్తారు.

పూర్వచిత్తి ఇప్పుడు పసుపు, కుంకుమ, గంధం మొదలైన వాటి ప్రాముఖ్యతను వివరిస్తుంది" అని మంజుకేశి ముగించింది.

పూర్వచిత్తి తన వివరణను ఆరంభించింది. "సేవితలారా! కుంకుమ తిలకం పవిత్రతకు సూచిక. జ్ఞాపక శక్తికి, ఆలోచనలకు మూలమైన భృకుటి భాగాన కుంకుమను తిలకంగా ధరిస్తుంటారు. ఇది దేహంలో శక్తులను పునఃసమీకరించి ఏకాగ్రతా స్థాయుల్ని నియంత్రిస్తుంది. వివాహితాలు పాపిటన ముత్తైదువతనానికి సూచికగా తిలకంగా అలంకరించుకుంటారు.

పసుపును వంటలో సాధారణంగా  వాడుతుంటారు. క్రిమినాశనకారిగా, స్వేచ్ఛోగ్రక నాశనకారిగా , తాపనివారక లక్షణాలను కలిగివుంటుంది పసుపు. మనం పీల్చే గాలి ప్రాణవాయువును కలిగి ఉంటుంది. జీవనాధారం ప్రాణవాయువు. ఉచ్ఛ్వాసించిన ప్రతీ పర్యాయము శరీరంలో ఒక ప్రాణవాయువు (ఆక్సిజన్) అణువు అస్థిరంగా ఉండి స్వేచ్ఛావిహారం చేస్తుంది.

స్వేచ్ఛ కలిగిన అస్థిర ప్రాణవాయు అణువు  కణాల పట్ల మహోగ్రంగా ప్రవర్తించి వాటిని నిర్వీర్యంగా చేసి అనేక వ్యాధులకు కారణం భూతాలవుతాయి. గాన అస్థిర అణువులను "స్వేచ్ఛాగ్రకాలు" అని అంటారు. ఇటువంటి తీవ్ర సందర్భాలలో రక్షణను ఇస్తుంది పసుపు.

జీర్ణశక్తిని పెంచుతుంది. ఉదరంలో వాయు పీడనం నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. శరీరంలో మాంసకృతులు మరియు కొవ్వు యొక్క జీర్ణంలో సహాయ పడుతుంది. జీవక్రియను నియత్రిస్తుంది. ఉదర క్రియాశీలత్వాన్ని  ఉదర కూర్పును కాపాడుతుంది. వ్యర్థాలను, విషపూరితాలను తొలగించడంలో ఉపకరిస్తుంది. పైత్యరస ప్రవాహాన్ని పెంచి కాలేయ ప్రక్షాళనకారిగా పనిచేస్తుంది పసుపు.

కాలేయానికి హానికారకమయ్యే గరళ పదార్థములను అశక్త పరుస్తుంది. కొత్త కణజాల నిర్మాణంలో దోహదపడుతుంది. రక్తవృద్ధికి తోడ్పడుతుంది. నొప్పి మరియు మంట నివారిణిగా పనిచేస్తుంది పసుపు. స్వేచ్ఛోగ్రకాల చర్యల వలన సంభవించే కొవ్వువినాశాన్ని సమర్థంగా

అణిచివేస్తుంది పసుపు. స్వేచ్ఛోగ్రకాల చర్యల మూలాన ఆక్సీకరణ చెందిన కొవ్వు రక్తనాళాలను చిదిమేసి గుండెపోటుకు దారితీస్తుంది. కొవ్వు ఆక్సీకరణం చెందకుండా అడ్డుపడి హృదయాన్ని రక్షిస్తుంది పసుపు. పసుపు శక్తివంతమైన ఆహారపు విలువలను (విటమిన్లు) కలిగి ఉండటం చేత హృదయ సంబంధిత ఉపద్రవాలను సునాయాసంగా నివారిస్తుంది. నాడీ నిర్వీర్య వ్యాధులలో అత్యంత సమర్థవంతమైన రక్షణకారిగా పనిచేస్తుంది పసుపు సౌందర్య రక్షణ చికిత్సలలో కూడా దీని వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. గర్భం ధరించిన స్త్రీలు స్నానానికి ముందు పసుపు మరియు పెరుగు యొక్క మిశ్రమాన్ని ఉదరము మరియు కంటి భాగాన అలంకరించుకొని కాసేపటి తరువాత నీటితో శుద్ధి చేసుకుంటే ప్రసవం అనాయసంగా జరుగుతుంది. ప్రసవానంతరం పసుపు మరియు పాలమీగడ మిశ్రమాన్ని అలంకరించుకోని కాసేపటి తర్వాత శుద్ధి చేసుకుంటే చర్మము పూర్వస్థితిని సంతరించుకుంటుంది.

అస్థికలను సైతం శక్తివంతం చేస్తుంది పసుపు. నిమ్మకాయ లేదా దోసకాయ రసంలో పసుపు మిళితం చేసుకుని నిద్రకు ఉపక్రమించే ముందు స్త్రీలు సేవిస్తే అస్థికలను బలోపేతం చేస్తుంది. మరియు అస్థిక సంబంధిత వ్యాధులను నుంచి కూడా రక్షణ లభిస్తుంది. చర్మంపై నిగారింపు తెస్తుంది పసుపు. అందుకే వివాహానికి ముందు ఉదయాన్నే వధువు శరీరానికంతా పసుపును అలంకరిస్తారు. మలస్రావం కలిగించే హనికారక క్రిములకు వ్యతిరేకంగా యుద్ధం చేస్తుంది పసుపు. కుర్కుమ అనే వ్యర్థ పదార్థాన్ని కలిగి ఉండడం చేత పసుపు బలమైన తాపనివారిణిగా పనిచేస్తుంది. మరెన్నో ఔషధ గుణాలను ఇముడ్చుకుని ఉంటుంది". ఇలా పసుపు గురించి దీర్ఘంగా వివరించి గంధం యొక్క ప్రాముఖ్యతను చెప్పనారంభించింది పూర్వచిత్తి.

"సేవితలారా! వైదిక క్రియలలో వినియోగించే మరో దివ్యమైన పదార్థం గంధపు చెక్క. సంపూర్ణ పరిపక్వత చెందడానికి గంధపువృక్షానికి ముప్పై నుండి ఆరవై వర్షములు పడుతుంది. లలాటంపై గంధాలంకరణ చలువ చేస్తుంది. జ్వరానికి వ్యతిరేకంగా, కామోద్దీపన కారిణిగా సైతం పనిచేస్తుంది. హృదయానికి,మస్తిష్కానికి చక్కని ఔషధం గంధం. శిరోభార మరియు తాపహారిణిగా బాగా ఉపయోగపడుతుంది. చర్మరక్షణకారిగా పని చేస్తుంది. అనేక ఔషధ గుణాలు కలిగి ఉండడం మూలాన ఆయుర్వేదంలో గంధాన్ని విరివిగా వాడుతారు. అత్తర్లలో, పరిమళ భరిత పదార్థాలలో చర్మ సంరక్షక పదార్థాలలో గంధపు తైలాన్ని ప్రముఖంగా వాడుతుంటారు. శరీరక మానసిక, లైంగిక, మూత్రాశయ, శ్వాస సంబంధిత రుగ్మతలలో గంధపు తైలం దివ్యంగా ఉపయోగపడుతుంది. హృదయ అతిగతిని తగ్గిస్తుంది. చర్మంపై ఎర్రటి మచ్చలను నివారిస్తుంది. నిగారింపు తేవడంతో బహుదివ్యంగా పనిచేస్తుంది" అని దివ్యపరిమళభరిత వైదిక పదార్థామైన గంధం గురించి కడు కమనీయంగా వివరించింది పూర్వచిత్తి.

"సేవిత సహజన్య! అన్ని రకాల స్వర్ణాభరణాలను రూపొందించడంలో నీవు నేర్పరివి. దైవ విగ్రహాన్ని స్వర్ణాభూషణాలతో ఎందుకు అలంకరిస్తారో? అలా అలంకరించడంలో అంతరార్థం ఏమిటో? తెలుసుకోవాలని ఆరాటంగా ఉన్నది. దయచేసి వివరించుము" అని సహజన్యను కోరింది సేవిత కుంభయోని.

కుంభయోని అడిగిన ప్రశ్నకు అమితంగా సంతసించిన సహజన్య రకరకాల స్వర్ణాభరణాల గూర్చి సవివరంగా చెప్పనారంభించింది. "ప్రియ కుంభయోని! మా సమూహములో అద్భుతమైన కళాకారులు ఉన్నారు. స్వర్ణ, రజత సంబంధిత పాత్రలను, ఆభరణాలను రూపొందించడంలో నైపుణ్యం గల సృజనులున్నారు. లోహాలు, రత్నాలు, సూచీపీడనం, శరీర నిర్మాణం వంటి దివ్య శాస్త్రాలను గుట్టు విప్పడానికి దేవతా విగ్రహాన్ని ఆభరణాలతో అలంకరిస్తారు.

మానవ శరీరాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి-ఊర్ధ్వభాగం, రెండు-అధోభాగం. నాభి దిగువన అధోభాగంలో రజతాభరణాలను, ఊర్ధ్వ భాగంలో స్వర్ణాభరణాలను వినియోగిస్తారు. పరిస్పంద శాస్త్రానికి అనుగుణంగా దేవతా విగ్రహానికి ఆభరణాలను అలంకరిస్తారు. "పరిస్పంద శాస్త్రం" మానవ శరీరంతో సంబంధం ఉన్న శాస్త్రం. దేవతా విగ్రహానికి ఆభరణాలంకరణ ద్వారా పరిస్పంద శాస్త్రం యొక్క నిగూఢ జ్ఞానాన్ని అవగతం చేసుకోవచ్చు. ఆభరణాలంకరణ ద్వారా ఒత్తిడికి గురై శరీరంలో వివిధ "పీడన క్షేత్రాలు" తత్సంబంధిత గ్రంథులను ఉత్తేజ పరుస్తాయి. పరిస్పందనకు సంబంధించి మానవాతీతమైనది. ఏమీ లేదు. సర్వం శాస్త్రమే. 'పరిస్పంద' ప్రధానంగా శక్తిని ఉత్తేజపరుస్తుంది. చరిస్తున్నప్పుడు, ధవిస్తున్నప్పుడు, ధరిస్తున్నప్పుడు, ఆసీనమవుతున్నప్పుడు, లేస్తున్నప్పుడు పని చేస్తున్నప్పుడు నాట్యం చేస్తున్నప్పుడు స్థిరమైన పీడనాన్ని పుట్టిస్తుంటాయి ఆభరణాలు. కావున, ఆభరణాలు శరీర పీడనాన్ని నియంత్రిస్తాయి.

ఆహ్లాదకరమైన సౌందర్యానికి, లైంగిక ఆకర్షణకు, ఫలదీకరణకు మరియు పునరుత్పత్తికి ఆటపట్టు స్త్రీ వక్షోజాలు, కటి కన్ననూ సన్నగా ఉంటుంది స్త్రీ నడుము. వక్షస్థలము, నడుము, కటి పీడన బిందువులను కలిగి ఉంటాయి. వాటి వ్యాసాల యొక్క నిష్పత్తి వాటి ఆకారాలను నిర్వచిస్తుంది. వక్షస్థలం యొక్క పరిమాణం మనిషి యొక్క బరువు మరియు ఎత్తుపై ఆధారపడి ఉంటాయి. నవ లైంగిక ఉద్దీపన కేంద్రాలను గుర్తించడం జరిగింది. లలాటము, గ్రీవము, నాసికా రంధ్రాలు, కర్ణములు, వక్షోజాలు, మణికట్టు, అంగుళ్యాలు, కటి ప్రదేశం, గుల్ఫములు మరియు పాదంగుష్ఠం అలంకరణకు ముఖ్యమైన భాగాలు.

ఆభరణాలంకరణ వలన స్త్రీలో పీడనం నియంత్రితమై ఒత్తిడి తగ్గుతుంది. శ్రేష్ఠమైన లోహాలతో రూపొందించబడిన ఆభరణాలు ప్రతికూల శక్తుల నుంచి రక్షిస్తాయి. అగ్నితత్వం కలది గాన శరీరంలో విషపూరిత క్రిములను హరిస్తుంది స్వర్ణం. జల మరియు పృథ్వీ తత్వాలు కలిగి ఉండటం మూలాన నాభి దిగువ భాగాలలో హానికారక సూక్ష్మజీవాలను సంహరిస్తాయి రజతాభరణాలు. రత్నాలతో పొదిగి ఉన్న స్వర్ణాభరణాల ధారణ గ్రహదోషాలను నివారిస్తుంది.

తత్వములు అనగా సిద్ధంతాలు, వాస్తవాలు, సత్యాలు అని అర్థం. వివాహిత శరీరంపై ముఖ్యపాత్రను పోషిస్తాయి తత్వాలు. మానసిక

ఆందోళనకు కారణం అగ్నితత్వం.

స్వర్ణ, రజతాభరణాలను ధరించలనే ఆసక్తి ఉత్సుకత సహజంగానే స్త్రీకి ఉంటాయి. శాస్త్రీయ వివరణ పాదాంగుష్ఠ అంగుళీయముతో మొదలవుతుంది. రజత పాదాంగుష్ఠ అంగుళీయమును రెండు, మూడు వరసలతో పాదం యొక్క రెండవ అంగుళీయమునకు అలంకరిస్తారు. వీటినే 'మట్టెలు' అంటారు. నడుస్తున్నప్పుడు, దైనందిన కార్యాలు నిర్వర్తిస్తున్నప్పుడు స్థిరంగా ఒత్తిడి పడుతుంది. పాదాంగుష్ఠం నుంచి రెండవ అంగుళీయమున ఉండే నాడి గర్భాశయము, హృదయము వరకు పాకుతుంది. రజతం ఓ దివ్యమైన, అపూర్వమైన వాహకం. పుడమి యొక్క ధృవ శక్తుల నుంచి శక్తిని స్వీకరించి శరీరం సర్వం వ్యాప్తి చేస్తుంది. జననావయవాలను పునరుత్తేజితం చేస్తుంది రజతం. స్త్రీలలో ఋతుచక్రాన్ని క్రమబద్ధీకరిస్తుంది. ఫలితంగా వీర్య స్వీకరణ గావించుకొని గర్భాన్ని అవలీలగా ధరిస్తుంది స్త్రీ. కావున మట్టెలు సమస్త శరీర వ్యవస్థను పునరుత్తేజితం చేస్తాయి. కన్యలు, అవివాహితలు, వితంతువులు మట్టెలు ధరించడం నిషిద్ధం. ఎందుకనేది మీ అందరికీ ఇప్పుడు తెలుసు.

కన్యాసేవితల చిలిపి నవ్వులను గమనించింది సేవిత శివాని. వారంతా ఆశ్చర్యసాగరంలో మునిగి ఉన్నారు. వారి ఆసక్తి మరింత పెరిగింది.

సహజన్య తన వివరణను కొనసాగిస్తోంది. పాదాల ఊర్ధ్వ ప్రదేశాన గుల్ఫ భాగాన ధరించే ఆభరణాలను నూపురములు (అందెలు, గజ్జెలు, కాళ్ళ పట్టీలు) అని అంటారు. నూపుర ధారణ వలన శక్తి నిరర్థకం అవ్వదు. శరీరంలోకి పునరావృతమవుతుంది. ఈ ఆభరణాలు రజతంతో రూపొందించబడి అనేక ఆకర్షణీయమైన ఆకృతులలో లభిస్తాయి. పడతి కాళ్ళకు చూడముచ్చటగా ఉంటాయి. గుల్ఫ భాగాన స్థిరంగా వ్రేలాడే నూపురములు ఆ భాగపు నాడులపై పీడనం పెంచి మూత్ర వ్యవస్థ, ఋతుస్రావ, జానుక్షీణ, స్పర్శ శూన్యత, కీళ్ళ వాతము సంబంధిత రుగ్మతలను నియంత్రిస్తుంది. అలాగే కటి భాగాన ధరించే కాంచీ (వడ్డాణం) వంటి స్వర్ణ, రజత నగలు ఆ ప్రదేశంలోని నాడులపై స్థిర పీడనం గావిస్తూ మూత్రాశయ, ఋతుస్రావ మరియు స్థూలకాయం వంటి రుగ్మతలను నియంత్రిస్తాయి.

శిశువులకు నామకరణ మహోత్సవం నాడు నూపురములను తొడుగుట ఆనవాయితి. కొన్నిసార్లు ఇవి రజత, తామ్ర మిశ్రమంగా ఉంటాయి.

జిహ్వ తర్వాత శరీరంలో అతి సున్నితమైన అవయవాలు మునివేళ్ళు. అరత్నినాడి కూర్పరము గుండా పాకుతుంది. పట్టుకోసం ఉపయోగపడే కండరాలను, ముఖ్యంగా అంగుళీయ కండరాలను నియంత్రిస్తుంది అరత్నినాడి. ఇంతేగాకుండా వివిధ హస్తనాడుల క్రియను నియత్రిస్తుంది.

నిశ్చితార్థ మరియు వివాహ సుముహూర్తాల్లో వధువు, వరుడు పరస్పరం ఉంగరాలు అనామిక అంగుళ్యమునకు ధరింపజేసుకుంటారు. అనామిక అంగుళ్యమునకు ధరించిన ఉంగరాలు అక్కడి నాడులను స్థిర పీడనంతో ప్రభావితం చేస్తూ ఆందోళన, వేదన, ఉదర సమస్యలు, చర్మ రుగ్మతలు మొదలైన వాటిని నియంత్రిస్తాయి.

స్త్రీలు చేతికి ధరించే వలయాలు మణికట్టులోని నాడులపై ఒత్తిడిని అధికం చేసి రక్త ప్రసరణను, నాడీ ప్రచోదనను పెంచుతాయి. బాహ్యచర్మం గుండా శరీరంలో నుంచి నిష్క్రమించే విద్యుత్తును తిరిగి వెనక్కి తీసుకురావడంలో వలయాలు ముఖ్య భూమిక వహిస్తాయి. స్త్రీకి అన్ని ఆభరణాలలోకి ముఖ్యమైనవి వలయాలు. మణికట్టు నాడులపై పీడనం పెంచుతూ వక్ష కంతులను, ఉదర సమస్యలను, క్షయ, పక్షవాతము వంటి రుగ్మతలను నివారిస్తాయి, నియంత్రిస్తాయి.

కండరాల పనితనాన్ని పెంచడానికి కూర్పరము వద్ద "వంకీలు" ఉపకరిస్తాయి.

క్షీర గ్రంధులను కలిగి ఉంటాయి స్త్రీ కుచములు.లైంగిక చర్యలలో వక్షోజాలు ముఖ్యపాత్రను పోషిస్తాయి. స్త్రీ యొక్క ద్వితీయ శ్రేణి లింగ లక్షణాలలో వక్షోజాలు ఒకటి. లైంగిక వాంఛతో వక్షోజాల పరిమాణం పెరుగుతుంది. సిరల రూపురేఖలు స్పష్టంగా గోచరమవుతాయి. కుచచూచుకములు గట్టి పడతాయి. అనేక నాడీ చివర్లు ఉంటాయి కాబట్టి కుచములు సున్నితంగా ఉంటాయి.

పురుషులు, స్త్రీలు ఇరువురిలోనూ గ్రీవా మరియు జత్రుక ప్రదేశములు అతి సున్నితమైనవి. జ్ఞాన మరియు చాలక తంతువులను కలిగి ఉంటుంది సంచారక నాడి. గ్రీవము మరియు ఉరము గుండా ఉదరమునకు పాకుతుంది గాన అన్ని కపాల నాడులలోకెల్లా అత్యంత అధిక విస్తృతి కలిగి ఉంటుంది సంచాలక నాడి. ఈ నాడీ ముడి అంగిలిని కలుపుతుంది. మస్తిష్కం నుంచి ముఖము యొక్క లోతైన భాగాల నుంచి అత్యధిక రుధిరాన్ని స్వీకరిస్తుంది బాహ్యగళసిర. చర్మ గ్రాహకాల నుంచి గంటకు **40**మైళ్ళ వేగంతో సందేశాలను స్వీకరిస్తాయి జ్ఞాన నాడులు. ఈ సందేశాలు వెన్నుపూసకు వెళ్లి, అటు నుంచి ఇతర నాడులకు లేదా మస్తిష్కానికి వెళ్తాయి. జ్ఞాన నాడుల గుండా సందేశాల ప్రసరణ అతివేగంగా జరుగుతుంది. చర్మాన్ని స్పృశించి నిమిరుతున్నా కొద్దీ నాడీ తంతువులు అధికోత్తేజితమై సందేశాల ప్రచోదనను గంటకు రెండు వందల మైళ్ళ వేగంతో వెన్నుపూసకు ప్రవహింపజేస్తాయి. అవాంఛిత లైంగిక కోరికలను స్త్రీలో నియత్రిస్తుంది కంఠహారము. ఈ సంబంధిత నాడులపై స్థిర పీడనం గావించి లైంగిక వాంఛ తీవ్రతను తగ్గిస్తుంది కంఠహారము.

ప్రతీ వివాహిత స్త్రీ మంగళ సూత్రాన్ని ధరిస్తుంది. సాధారణంగా ఇది బంగారముతో చేయబడుతుంది. యువతి వివాహితురాలు అని సంకేత సూచకంగా నిలుస్తుంది మంగళ సూత్రము. మంగళ సూత్ర ధారణ భార్యా భర్తల అనుబంధాన్ని పెనవేస్తుంది. శాస్త్రీయంగా మంగళ సూత్రము స్త్రీ రక్త ప్రసరణను క్రమబద్ధీకరిస్తుంది. ఈ రకంగా రక్తపీడనం అధిక శాతం నియంత్రించబడుతుంది. తత్సంబంధిత నాడులపై స్థిరపీడనం కలుగజేస్తుంది. మంగళ సూత్రం ఎల్లప్పుడూ శరీరానికి హత్తుకుని ఉండేలా ధరించాలి. శరీరంతో ప్రత్యక్షంగా అదుముకొని ఉంటుంది

గాన దీని ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. గొలుసులు, కంఠహారాలు, గ్రైవేయకాలు, సరాలు, నల్లపూసలు మొదలైన వాటిని వజ్రాలు, రత్నాలతో పొదిగి సుందరమైన ఆకృతులలో అలంకర ప్రాయంగా ధరిస్తుంటారు స్త్రీలు. తత్సంబంధిత నాడులపై పీడనాన్ని పెంచుతాయి ఈ ఆభరణాలు. నితంబ వేదన (తుంటి నొప్పి), కుచకంతి, క్షయ, అసహనీయత మొదలైన రుగ్మతలను అతిక్రమించడానికి ఉపయోగపడుతాయి ఈ ఆభరణాలు.

సేవిత సహజన్య తన వివరణను కొనసాగిస్తూ... "ధ్వనిని గుర్తించే అవయవాలు కర్ణములు అని 'బిద్రంకానిజ సూత్రం' చెబుతున్నది. కుడి, ఎడమ కర్ణముల ద్వారా నాడీ ప్రచోదనలు అష్టమ కపాలనాడి ద్వారా కీలక మెదడు యొక్క ఇరు దిక్కులకు మరియు ధ్వనికి అంకితమైన మస్తిష్క వల్కలపు భాగం వరకు ప్రవహిస్తాయి. కర్ణలోలకములను ఆభరణాలుగా చెవికి అలంకరించుకుంటారు పడతులు. అద్భుతమైన లాభదాయక పరస్పంద ప్రభావం కలిగి ఉంటాయి కర్ణ లోలకములు. అంతర్కర్ణము యొక్క కర్ణావర్తము నుండి సందేశాలను మస్తిష్కానికి చేర్చుతుంది కర్ణావర్తపు నాడి.

తాటంకములను బాల్యంలో అతి ముఖ్యమైన ఆభరణములుగా కొలుస్తుంటారు. పుట్టిన వర్షాంతానికి సాధారణంగా చెవులు కుట్టిస్తుంటారు. తాటంకములను ధరించడంలో అంతరార్థం ఏంటంటే... అర్ధ శాతము శారీరక సమస్యలు మూత్ర వ్యవస్థ వైఫల్యం వల్లనో లేదా అంత్ర శుద్ధి జరగకపోవడం వలనో సంభవిస్తాయి. మిగిలిన అర్ధశాతము సమస్యలు ఆహారము, ఆహారపుటవాట్ల వలన సంభవిస్తాయి. గ్రీవాని, మూత్రపిండాలను కలుపుతూ ఓ ఉమ్మడి నాడి మనిషి యొక్క కుడి చెవి గుండా మస్తిష్కానికి పాకుతుంది. పీడనం ద్వారా ఈ నాడని నియంత్రించగలిగితే మూత్ర వ్యవస్థ సంబంధిత రుగ్మతల నుంచి రక్షణ లభిస్తుంది. తరచూ చెవులను లాడగం లేదా పిండడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుంది. మూత్ర వ్యవస్థ పనితీరు నియంత్రితమవుతుంది. తటంకము ఈ నాడులపై నిత్యమూ పీడనను సలుపుతుంటుంది. ఈ పీడనం ఉదర సమస్యలు, పక్షవాతం, మూర్ఛ మొదలైన వాటి నుంచి కూడా రక్షణనిస్తుంది, నియంత్రిస్తుంది.

ఉదరం మరియు ప్లీహము యొక్క సూచీపీడన బిందువు - 'నాసిక'. లైంగిక అవయవాలకు ఆధిపత్యం వహిస్తుంది ప్లీహము. ముక్కును సాధారణంగా ఎడమ దిక్కున కుట్టిస్తుంటారు. నాసికకు అలంకరించే ఆభరణాన్ని నాసాభరణము లేదా ముక్కు పుడక అంటారు. ఉదరం గుండా ప్లీహాన్ని ఎల్లప్పుడూ ఉత్తేజపరుస్తుంది నాసాభరణము. తత్ఫలితంగా లైంగిక వాంఛలు తీవ్రతరమై పునరుత్పత్తి వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. నాసాభరణము పీడనం ద్వారా వివాహితలో రజోగుణాన్ని పెంచుతుంది. ఫలితంగా ఆమె భర్తకు సహకరిస్తూ అతనితో సుఖిస్తుంది. ఆమె పవిత్రత కూడా కాపాడబడుతుంది. కామవాంఛిత దుష్టుల నుంచి రక్షణ ఇస్తుంది నాసాభరణము. నాసాభరణము కలిగిన స్త్రీ ప్రసవ సమయంలో తక్కువ నొప్పిని అనుభవిస్తుంది. నాసిక కుహరములకు, స్త్రీ పునరుత్పత్తి అంగాలకు సంబంధం ఉన్నది గాన నాసిక పీడన ఫలితంగా శిశు జననం సునాయాసంగా జరుగుతుంది. నాసాభరణము కేవలం ముఖ వర్చస్సును ఇనుమడింపజేయడమే గాక వైవాహిక జీవితానికి విలువను చేకూర్చుతుంది. నాసికా నాడులపై నిరంతరం పీడనం గావిస్తుంది. ఉబ్బసము పార్శ్వపు నొప్పి, తీవ్ర జలుబు, అసహనీయత, మూత్ర వ్యవస్థ వైఫల్యం మొదలైన రుగ్మతలను కూడా నియంత్రిస్తుంది.

లలాటాభరణాలకు సహస్రార చక్రాన్ని ఉత్తేజితం చేసే సామర్థ్యం ఉంది. లలాటాభరణము, భృకుటిన కుంకుమ మరియు పాపిటన సిందూరాలంకరణ సూర్యనాడిని ఉత్తేజితం చేస్తాయి మరియు అంత:శక్తిని క్రమబద్ధీకరిస్తాయి. తత్ఫలితంగా ఆ యువతి మానసిక సంతులనాన్ని సాధించి తన కుటుంబ గౌరవ ప్రతిష్టల్ని కాపాడుతుంది, ఇనుమడింపజేస్తుంది.

దేవతా విగ్రహానికి అలంకరించే స్వర్ణ, రజతాభరణాలు మనకు బోధించే విషయాలు ఇవి" అని తన వివరణను దిగ్విజయంగా, మహాదానందంగా, అసామాన్య సంతృప్తితో ముగించింది సేవిత సహజన్య.

"సహజన్య బోధనా రీతికి ఉప్పొంగిపోయి సేవిత శివానితో సహా సేవితలందరూ గౌరవ సూచకంగా నిలుచొని ప్రోత్సాహక సూచకంగా కరతాళ ధ్వనులను కొంత తడవ వరకు నిరంతరాయంగా కొనసాగించారు "ప్రియ కన్యాసేవితలారా! మీరంతా అద్భుతమైన ఈ ఘట్టంలో పాలుపంచుకున్న తీరు ప్రశంసా యోగ్యమైనది. బోధనా సేవితలందరూ వైదిక క్రియల పట్ల, వైదిక శాస్త్రాల పట్ల అద్భుతమైన అవగాహనను ప్రతిభను కనబర్చారు. విద్యార్థి సేవితలందరూ ప్రశ్నలు సంధిస్తూ ఓపికగా విన్నారు. మీరందరూ కూడా ప్రశంసా పాత్రులే. ఇలాంటి స్ఫూర్తినే మీరందరూ భవిష్యత్తులో కూడా కొనసాగించి ఆధ్యాత్మిక జ్ఞానమయ వాతావరణాన్ని పెంపొందించాలి. ఒక్కొక్కరూ ఒక్కో జ్ఞానదీపంగా వెలుగొందుతారని, వెలుగులు విరజిమ్ముతారని ఆశిస్తున్నాను" అన్నది సేవిత శివాని.

"సేవితలారా! మీ అందరి ఉత్సాహం చూస్తుంటే మరింత దివ్యమైన జ్ఞానాన్ని మీకు పంచాలనే కోరిక నాలో జనించింది. పూజాదిక క్రియలలో సలిపే ఆచారాల పట్ల మీరు వ్యక్తీకరించిన, ప్రదర్శించిన జ్ఞానం ప్రశంసనీయం. ఈ రోజు మీ అందరికీ హృదయానికి సంబంధించిన నిగూఢతను బోధపరుస్తాను" అని సేవిత శివాని హృదయానికి సంబంధించిన ఉపోద్ఘాతాన్ని చెప్పడం మొదలుపెట్టింది.

"హృదయానికి సంబంధించిన సమస్త విషయములు కలిగి ఉన్నది మంత్రపుష్పం. యజుర్వేదం యొక్క తైత్తిరీయ ఆరణ్యాకం నుండి గ్రహించబడింది ఇది. సాధారణంగా పుజానంతరం, యజ్ఞానంతరం సమూహంగా వేదపండితులు దీన్ని ముక్తకంఠంతో గానం చేస్తుంటారు.

బ్రహ్మసత్యం...బ్రహ్మమే వాస్తవం
జగత్ మిథ్య...ప్రపంచమే మిథ్య
ఏకం ఏవ ద్వితీయ బ్రహ్మ...బ్రహ్మ ఒక్కడే

ప్రజానాం బ్రాహ్మణం...బ్రహ్మమే సర్వోన్నత జ్ఞానము

తత్వం అసి... అదే నీవు!

అయం ఆత్మ...బ్రహ్మాత్మ మరియు బ్రహ్మ ఒక్కటే

అహం బ్రహ్మాస్మి...నేను బ్రహ్మను

సర్వం ఖల్విదం బ్రహ్మ...సర్వం బ్రహ్మమే

మన ఆత్మకు, హృదయానికి సంబంధించిన సమస్త విషయాలు "మంత్రపుష్పం"లో నిక్షిప్తమై ఉన్నవి" అని సేవితలకు "బ్రహ్మ" గురించి వివరించి హృదయం గురించి ఇలా చెప్పనారంభించింది సేవిత శివాని.

"శరీరమనే భౌతిక పదార్థంతో సృష్టించబడ్డాడు మానవుడు. ఈ శరీరాన్ని వీక్షించవచ్చు, స్పృశించనూవచ్చు. కానీ ఆ పరమాత్ముడు వీక్షించ, స్పృశించ వీలుకాని, వీలులేని ఆత్మ, బుద్ధి, చైతన్యం, వివేకం, విజ్ఞత, సంకల్పం, భావోద్వేగాలు మొదలైన అపదార్థములతో రూపొందించబడ్డాడు. ఈ అపదార్థైక లక్షణాలు లేదా గుణాలు శరీరం యొక్క భౌతిక జీవన ప్రయాణాంతరం కూడా అస్థిత్వంలో ఉంటాయి. కావున ఇవి అజరామరమైనవి, శాశ్వతమైనవి, అనంతమైనవి. ఈ అపదార్థైక లక్షణాలే వ్యక్తిత్వ రూపకల్పనకు తోడ్పడతాయి. విజ్ఞతతో కూడిన మనస్సును, వాంఛలను, ఉద్వేగాలను కలిగి ఉంటుంది ఆత్మ. ఆత్మ మరియు చైతన్యం పరస్పరం నిగూఢంగా బంధింపబడి మన వేదాలు సంబోధించే "హృదయం"గా రూపుదిద్దుకొంటాయి.

హృదయస్థానం ఎక్కడ ఉందో విపులంగా వివరించే మహాద్భుతమైన మంత్రపుష్ప జ్ఞానామృతాన్ని మీకు సర్వులకు పంచుతున్నాను. మహదానందంగా స్వీకరించండి. ఈ విశ్వానికి మూలవిరాట్పురుషుడైన ఆ నారాయణుడిని ముందుగా ధ్యానం చేద్దాము. మీరందరూ నన్ను అనుసరించండి" అని సేవితలకు చెప్పి నారాయణ ధ్యానంతో మంత్రపుష్పాన్ని గానం చేయనారంభించింది సేవిత శివాని.

ఓం ధాతాపురస్తాద్యముదాజహార।

శుక్రఃప్రవిద్వాన్ప్రది శశ్చతస్రః।

తమేవం విద్వానమృత ఇహభవతి।

న్యాన: పంథా అయనాయ విద్యతే॥

"అనేక శుభముల కోసం ఎల్లప్పుడు భగవంతుని ప్రార్థించేవారికి ఈ మంత్రపుష్పమును ఏ పరమపురుషుడు కల్పించునో, ఈ లోకమున ప్రాణులను రక్షించుటకై ప్రజాపతియైన బ్రహ్మ ఇంద్రునకు తెలిపెను. ఆ ఇంద్రుడు అన్ని దిక్కులయందు, ఏ పరమాత్ముని సేవించుటచే జన్మరాహిత్యము కలుగునో తెలియజేసెను. పరమాత్ముని తెలుసుకోలేని జ్ఞానములేని వారికి సచ్చిదానందము కలుగదని, అన్ని తెలుసున్న విద్వాంసులు తెలసుకొంటున్నారు. 'నిత్య సత్యుడైన పరమాత్ముని తెలిసికొనుటయే' అన్నది దీని భావము".

సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్।

విశ్వం నారాయణ దేవమక్షరం పరమం పదమ్॥

"వేయి శిరస్సులు కలవాడు, స్వప్రకాశుడు, విశ్వమంతా చూడగలవాడు, మంగళకరుడు, శాశ్వతుడు అయిన నారాయణుని దైవముగా ధ్యానిస్తున్నాను".

విశ్వతఃపరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్।

విశ్వమేవేదం పురుషస్తద్విశ్వముపజీవతి॥

"భగవంతుడు విశ్వరూపుడు, విశ్వానికి అతీతుడు విశ్వమంతా ఆయనపై ఆధారపడి ఉన్నది. విశ్వమంతా తానే అయినవాడు, భక్తులపాపములను హరించువాడు అయిన నారాయణుని నేను ధ్యానిస్తున్నాను".

పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్।

నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్॥

"విశ్వానికి నాథుడు, జీవులకు ఈశ్వరుడు, శాశ్వతుడు, మంగళస్వరూపుడు, విశిష్టముగా తెలుసుకోవలసినవాడు, విశ్వమంతటికీ ఆత్మయై ఉన్నవాడు, అందరికీ శరణు ఇచ్చు పరమదైవము అయిన నారాయణుని నేను ధ్యానిస్తున్నాను".

నారాయణ పరో జ్యోతిరాత్మా నారాయణఃపరః।

నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణఃపరః।

నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణఃపరః।

"నారాయణుడే పరంజ్యోతి. నారాయణుడే పరమాత్మ. నారాయణుడే పరబ్రహ్మ. నారాయణుడే పరతత్త్వము. ఉత్తమోత్తమమైన ధ్యాత, ధ్యానము కూడా నారాయణుడే".

యచ్చకించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతే పివా।

అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః।

"ఈ ప్రపంచమంతా కనిపించే, వినిపించే వస్తువులు అన్నింటిలోనూ లోపలా, బయటా నారాయణుడే వ్యాపించి ఉన్నాడు.

అనంతమవ్యయం కవిగ్ం సముద్రేన్తం విశ్వశంభువమ్।
పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యథోముఖమ్॥

"అనంతుడు, అవ్యయుడు, సర్వజ్ఞుడు, హృదయమున నెలకొన్నవాడు, విశ్వమంతటికీ మంగళ కారకుడు అయిన ఆ నారాయణుని అధోముఖమైన తామరమొగ్గవలె ఉన్న నా హృదయములో ధ్యానిస్తున్నాను".

అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరితిష్ఠతి।
జ్వాలామాలాకులం భాతీవిశ్వస్యాయతనం మహత్॥

"మానవుని శరీరములో కంఠముక్రింద, నాభికిపైన జానెడు దూరములో, గుండె నుంచి బెత్తెడు ఇవతల ఆధ్యాత్మిక హృదయమున్నది. ఇది విశ్వమంతటిలోకి విశిష్టమైన భగవంతుని ఆవాసస్థానం. ఇది చుట్టూ దీపముల వరుసతో కూడి ఉన్నట్లు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నది".

సంతతగ్ం శిలాభిస్తు లంబత్యా కోశసన్నిభమ్।
తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ సర్వం ప్రతిష్ఠితమ్॥

"తామర మొగ్గవంటి ఈ ఆధ్యాత్మిక హృదయం నలువైపులా నాడులతో ఆవరించబడి, వ్రేలాడుతున్నది. దానిలోపల సూక్ష్మమైన ఆకాశము ఉన్నది. ఆ సూక్ష్మాకాశములో ఈ విశాల విశ్వమంతా నెలకొని ఉన్నది".

తస్యమధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతో ముఖః।
సోఽగ్ర భుగ్విభజం తిష్ఠన్నాహారమజరః కవిః॥

"ఆ ఆధ్యాత్మిక హృదయమునందలి ఆ సూక్ష్మస్థలములో అన్ని దిశలా వ్యాపిస్తూ ప్రకాశిస్తూ ఉన్న మహోన్నతమైన అగ్ని ఉన్నది. ఆ అగ్ని సాక్షాత్తూ ప్రాణస్వరుపమై ఆహారమును భుజించేదిగాను, భుజించిన ఆహారము యొక్క సారమును శరీరమందలి వివిధావయములకు పంచి ఇచ్చేదిగాను ఉంటున్నది. అది నిత్యనూతనమైనది, దృఢమైనది, జరామరణములులేనిది.

తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయస్తస్యసన్తతా।
సంతాపయతి స్వం దేహమాపాదతలమస్తకః।
తస్యమధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః॥

"ఆ అగ్ని యొక్క కిరణాలు శరీరంలో అన్నివైపులా, పైకి, క్రిందికి, పక్కలకు ప్రసరిస్తూ సర్వత్రా వ్యాపించి ఉంటాయి. పాదముల నుండి శిరస్సు వరకు శరీరమును వెచ్చగా ఉండేటట్లు చేస్తాయి. ఆ అగ్ని యొక్క మధ్య భాగములో అణుమాత్రమైన ఒక అగ్నిజ్వాల ఊర్ధ్వముఖంగా ప్రకాశిస్తూ ఉంటుంది.

నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా।
నీవార శూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా॥

" సూక్ష్మమైన ఆ అగ్నిజ్వాల నీలిమేఘాల మధ్య నుండి మెరుపుతీగలాగా ప్రకాశిస్తూ ఉంది. అది ధాన్యపు గింజ కొన కన్నా వెయ్యింతలు సూక్ష్మమైన ముల్లువలె ఉండి బంగారు రంగుతో ప్రకాశిస్తూ ఉంటుంది".

తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మ వ్యవస్థితః।
స బ్రహ్మ స శివః స హరిఃసేంద్రః సోఽక్షరః పరమస్స్వరాట్॥

"అత్యంత సూక్ష్మాకారముగనున్న ఆ అగ్నిజ్వాలలో పరమాత్మ సుప్రతిష్ఠుడై ఉన్నాడు. ఆయనే బ్రహ్మ, ఆయనే శివుడు, ఆయనే విష్ణువు, ఆయనే ఇంద్రుడు, ఆయన శాశ్వతుడు, స్వప్రకాశమానుడు. ఆయన కంటే అధికుడు ఎవరూ లేరు.

ఋతగ్ం సత్యం పరం బ్రహ్మపురుషం కృష్ణపింగళమ్
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమోనమః॥

"అదే నీలిరంగుతో కూడిన బంగారు వర్ణముగల పరబ్రహ్మ స్వరూపము. అది పరమసత్యము, ఉన్నతోన్నతము. సర్వశక్తిసంపన్నుడు, సర్వమును వీక్షించువాడు, మహిమాన్వితుడు అయిన పరమ పురుషునకు వందనము".

ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి।
తన్నో విష్ణుః ప్రచోదయాత్॥

"నారాయణుని పరమాత్మునిగా, పరమపురుషునిగా తెలుసుకుంటున్నాను. ఆ నారాయణుని ధ్యానిస్తాను. ఆ సర్వవ్యాపకుడైన విష్ణువు నా బుద్ధిని వికసింపజేయుగాక.

ఓం శాంతిః శాంతిః శాంతిః"అని హృదయస్థానం గురించి విశదీకరించింది సేవితశివాని.

ఈ సమస్త సృష్టికి విశ్వనాభి ఉన్నట్టే భౌతిక శరీరానికి సైతం నాభి ఉంటుంది. ఈ విశ్వనాభి నుండే శక్తి విశ్వవ్యాప్తం అవుతుంది. మానవ శరీరంలోని నాభికి, విశ్వనాభికి అత్యంత సామీప్యత ఉన్నది.

అణువు పరిమాణంలో ఉంటుంది ఆత్మ. స్వచ్ఛమైన, స్పష్టమైన జ్ఞానం ద్వారానే దీనిని గ్రహించవచ్చు. నాలుగు అంగుళాలు కుడి వైపునకు ఉంటుంది ఈ అణుపరిమాణ ఆత్మ. ప్రాణ, అపాన, వ్యాన, సమాన మరియు ఉదాన అను పంచరకాల వాయువులతో నిత్యమూ తేలుతూ వీటి ప్రభావాన్ని సశరీర జీవుల శరీరంలో సమస్తం వ్యాప్తిజేస్తాయి.

ఇది పద్మపుష్పం వలె ఉండి హృదయము, చిత్తము, మనస్సు, బుద్ధి, ఆత్మ మొదలైన నామాలతో పిలవబడుతుంది. కేశాంతమును శతఖండాలుగా ఖండించి ఆ ఖండాలలోని ఒక్కో ఖండాన్ని శతఖండాలుగా చేస్తే ఎంత సూక్ష్మమైన పదార్థం మిగిలి ఉంటుందో అంత సూక్ష్మ పరిమాణంలో ఉంటుంది అంతరాత్మ. అంతరాత్మ యొక్క చిన్న పదార్థమే ఆధ్యాత్మిక అణువు. పదార్థిక అణువుల కన్ననూ చిన్నగా ఉంటుంది ఇది.

ఇది అగ్నిలా అద్భుతంగా ప్రకాశిస్తుంది. భూమి యొక్క అంతర్మండలం కన్ననూ వేగంగా భ్రమిస్తుంది. ఇది అగ్నిహారంలా ప్రకాశిస్తూ విశ్వం యొక్క నాభిగా పరిణమిస్తుంది. తలక్రిందులుగా ఉండే అవికసిత పద్మమును బ్రోలి ఉంటూ దృఢమైన నరములతో వ్రేలాడుతూ ఉంటుంది. సమస్త సుషుమ్న నాడుల చివరన సూక్ష్మరీతిన స్థాపితమై ఉన్నది. అగ్నికీలం సరిగ్గా మధ్యలో ఉంటుంది. దీనినే వైశ్వరనాగ్ని లేదా జఠరాగ్ని అంటారు. అద్భుతమైన అగ్ని ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. జీర్ణం చేసిన ఆహారంలో ఉన్న పోషకాలను శోషణం చేసి శరీరమంతా వ్యాపించేలా చేస్తుంది.

చిన్న బియ్యపు గింజ కన్నా సూక్ష్మంగా ఉండే ఈ అగ్నికీల మధ్యలో బ్రహ్మ, విష్ణు, శివ మరియు ఇంద్రుడు కొలువై ఉంటారు. స్వయం ప్రకాశిత, స్వచ్ఛ పరమోన్నత చైతన్యము "నారాయణుడు". పదునైన అంచు చిన్నగా ఉండి పీత వర్ణం కలిగి ఉంటుంది. అగ్ని మధ్యలో పరమాత్ముడు (భగవంతుడు) స్థాపితమై ఉంటాడు. ఈ పరమాత్ముడు నీలిమేఘాల వలె మెరుస్తుంటాడు. పదునైన అంచుకన్ననూ పదునుగా ఉంటాడు. సరిగ్గా మధ్యలో అగ్నికీలలు అణువుల కన్ననూ అతిసూక్ష్మముగా ఉంటాయి. ముందుగా ఇది ఆహారాన్ని బాగా నములుతుంది. తదనంతరం భాగాలుగా విభజించి అలసట లేకుండా వ్యాప్తిజేస్తుంది. అక్కడ క్రింద, మీద, కుడి, ఎడమ పక్కల నిరంతరాయంగా వ్యాప్తమవుతుంది. ఆయనే బ్రహ్మ, ఆయనే శివుడు, ఆయనే విష్ణువు, ఆయనే ఇంద్రుడు, ఆయనే అక్షరుడు, ఆయనే ఓ అద్భుతమైన దివ్య ప్రకాశకుడు. నీవు జలానివి, అందులోనుంచే ఆవిర్భవించిన కాంతివి నీవు. దివ్యామృతపు రుచివి నీవు. నీవే బ్రహ్మవు. నీవే పృథ్వీ, అంతరిక్ష, ఆకాశ రూపానివి. మొత్తంగా నీవు 'ఓం'కార స్వరూపుడివి.

శరీరంలో హృదయము అంతఃశక్తిని చిలకరిస్తూ ఉత్తేజపరుస్తుంది. ఏ క్షణం ఈ శక్తి అంతరిస్తుందో అప్పుడు మనిషి చనిపోతాడు. అప్పుడు ఆత్మ శరీరం నుంచి విడివడి సంచిత కర్మను ప్రారబ్ధ కర్మగా పట్టుకెళ్తుంది.

సేవిత శివాని వివరించిన మంత్రపుష్పం యొక్క గూఢార్థాన్ని తెలుసుకొని ఉప్పొంగిపోయారు అందరూ. వారంతా ఈ విభ్రమ నుంచి తేరుకోక ముందే సేవిత శివాని మరో వేద రహస్యమైన "సంకల్పం" గురించి వారికి బోధింప ఉపక్రమించింది.

సంస్కృతంలో సంకల్పం అనే పదం 'సం' మరియు 'కల్ప' అనే రెండు ధాతువుల నుంచి ఆవిర్భవించింది. 'స' అంటే శ్రేష్ఠం అని, 'కల్పం' అంటే శాస్త్రం అని అర్థాలు. అనగా సంకల్పం అంటే శ్రేష్ఠమైన శాస్త్రం అని అర్థం. ఈ సమస్త సృష్టిలో వేదాలను మించిన శ్రేష్ఠమైన శాస్త్రాలు లేవు. కావున సంకల్పాన్ని వేదానికి పర్యాయపదంగా అవగతం చేసుకోవచ్చు. అనగా సంకల్పం అంటే వేదం. సంకల్పం ద్వారానే సమస్త విశ్వం ఉద్భవించిందని వేదాలు ఉద్ఘోషిస్తున్నాయి. సరళంగా చెప్పాలంటే సంకల్పం అంటే ఓ ఆలోచన, ఓ ఉద్దేశం, ఓ ప్రతిజ్ఞ. కర్మకు ప్రాథమిక సోపానం ఆలోచన. ఆలోచన అనే బీజాన్ని నాటందే కర్మ అనే వృక్షం ఎదగదు. ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని సాధించే దిశగా పయనించే మార్గం సునాయాసంగా ఉండదు. ఎన్నో ఆటంకాలు, ఆపదలు, ఒడిదొడుకులు ఎదురవుతుంటాయి. ఇలా ఎన్ని ఆటంకాలు ఎదురయినా ఆత్మస్థైర్యాన్ని చెదరనివ్వక ముందుకెళ్తానని దృఢతర నిర్ణయాన్ని తీసుకోవడాన్ని 'సంకల్పం' అంటారు. ఇక్కడ ఆధ్యాత్మిక ధోరణిలో మాట్లాడుతున్నాము కాబట్టి కార్యం అంటే జపం లేదా ప్రార్థన లేదా అనుష్ఠానం లేదా ఆరాధన లేదా పూజా లేదా యజ్ఞం లేదా లోక కళ్యాణార్థం చేసే ఓ క్రతువు. లక్ష్యం-వీటిని నిరాటంకంగా ముగించడం. కర్త తాను ఒనరుస్తున్న లేదా నిర్వహిస్తున్న లోకశ్రేయోదాయకమైన కార్యంలో ఎట్టి ఆపదలు, అవాంతరాలు ఎదురవకూడదని భగవంతుడిని అర్థించడాన్ని ప్రార్థన అంటారు. ఎన్ని ఆపదలు, అవాంతరాలు ఎదురైనా నిర్దేశించుకున్న కార్యాన్ని సంపూర్ణం చేస్తానని మనసుని బలోపేతం చేసుకోవడాన్ని సంకల్పం అంటారు.

నిర్మాణాత్మకమైన ఆలోచనలు మనసును ఉత్సాహ పరుస్తాయి. కానీ ఈ ఆలోచనలను ఆచరణలో పెట్టే క్రమంలో ఎన్నో దుష్టశక్తులు అవరోధాలను కల్పిస్తుంటాయి. మనసును కకావికలం చేస్తుంటాయి. ఒక దశలో ఆత్మస్థైర్యాన్ని ఛిద్రం చేస్తుంటాయి. ఈ దుష్టశక్తులు వ్యక్తుల రూపంలోనైనా ఎదురవ్వచ్చు లేదా ప్రతికూల పరిస్థితుల రూపంలోనైనా ఎదురవ్వచ్చు. ఇంతటి ప్రతికూలతలు మానసిక సంక్షోభానికి దారితీస్తాయి. మనసును వశపరుచుకోవాలి, ఆధీనంలో ఉంచుకోవాలి. అంతరంతరాళలో నిగూఢమై, నిక్షిప్తమై ఉన్న అనన్యసామాన్య సానుకూల శక్తులను జాగృతం చేయాలి. వీటి జాగృతికి బలమైన ప్రేరకుడు కావాలి. ఆ ప్రేరకున్ని ప్రసన్నం చేసుకోవడం కోసం ప్రార్థనలు సలపాలి. ప్రార్థనలకు ప్రసన్నుడైన ఆ శక్తిస్వరూపుడు అంతరంగాన తిష్ట వేసి సానుకూల తరంగాలను ఉద్భవింపజేస్తాడు. తత్ఫలితంగా ప్రతికూల శక్తులను ఎదుర్కొనే సంకల్ప శక్తినిస్తాడు. ఈ సంకల్ప శక్తే కార్యసిద్ధికి పరమపదసోపానం. చిన్న మాటలో చెప్పాలంటే ప్రతికూల శక్తులను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి సానుకూల శక్తి తరంగాలను ఆవిర్భవింపజేసేది సంకల్పం. అందుకే ఏ రోజు లక్ష్యాలను ఆ రోజు నిర్దేశించుకుని, ఎట్టిపరిస్థితుల్లోనైనా వాటిని సాధిస్తానని కర్త ప్రతీ రోజు 'సంకల్పం' ఒనరించాలి.

## జ్యోతిషం-"కాంతి శాస్త్రం"

"జ్యోతి" మరియు "ఇష" అను రెండు ధాతువులతో కూడిన పదం జ్యోతిషం. 'జ్యోతి' అంటే కాంతి అని, ఇష అంటే ఈశ్వరుడు లేదా భగవంతుడు అని అర్థాలు. జ్యోతిషం అంటే కాంతిశాస్త్రం అని అర్థం. వేదాలకు నేత్రం వంటిది జ్యోతిషం. ధ్వని మరియు కాంతి యొక్క సప్తకిరణాలు సమ్మిళిత శాస్త్రం-జ్యోతిషం. ఈ భూమిపై జనించి మొదటి శ్వాస తీసుకున్న జీవులపై గ్రహాల యొక్క కాంతి ప్రభావం ఉంటుంది.

సూర్యచంద్రులు, నక్షత్రాలు మరియు గ్రహాల నుంచి ఉద్భవించే కాంతి యొక్క అధ్యయనమే జ్యోతిషం. ఈ దృశమాన అంతరిక్ష పదార్థాలు వాటి కాంతి ద్వారా, కదలికల ద్వారా జీవి యొక్క తలరాతను నిర్దేశిస్తాయి. అంతరంగ కాంతిని జ్ఞానం లేదా విజ్ఞతగా పరిగణించవచ్చు. ఈ అంతరంగ కాంతి మనలోని నిజమైన లక్షణాలను అర్థం చేసుకోడానికి దోహదపడి మనల్ని ఆధ్యాత్మికంగా శక్తివంతులను చేస్తుంది. లక్ష్యసాధన మార్గంలో పయనించే స్థైర్యాన్నిస్తుంది. మనలోని అంతర్జ్యోతి మరియు బాహ్యజ్యోతిని అవగతం చేసుకోడానికి కావల్సిన జ్ఞానాన్ని జ్యోతిషం ఇస్తుంది. గోళ, గణిత, జాతక, ప్రశ్న, ముహూర్త మరియు నిమిత్తం అను ఆరుశాఖలు కలిగి ఉన్నది జ్యోతిషం.

మొదటి శాఖ "గోళం": ఇది పరిశీలనాత్మక ఖగోళ శాస్త్రం.

రెండవశాఖ 'గణితం': గణితము ఓ ప్రకరణము.

మూడవశాఖ 'జాతకం': జీవి యొక్క భవిష్యత్తుని విశ్లేషించేది జాతకం.

నాల్గవశాఖ 'ప్రశ్న': పరిష్కారాలను చూపించే ప్రక్రియ.

ఐదవశాఖ 'ముహూర్తం': శుభకార్యాలకు శుభసమయాన్ని సూచించే శాఖ.

ఆరవశాఖ 'నిమిత్తం': శకునాలను తెలిపే శాఖ.

## సంకల్ప శ్లోకం-దాని ప్రాముఖ్యత

సమయము, ప్రదేశము, పంచాంగము, వంశము, ఉద్దేశము, మనోగతము, లక్ష్యిత దైవము, కర్మలక్షణం వంటి అంశాలు వైదిక సంకల్పంలో ప్రస్తావించడం జరుగుతుంది.

సంకల్పం ఓ దైనందిని. యజ్ఞయాగాదులు, పూజలు, వ్రతాలు, నోములు, మొదలైన శుభకార్యాలు, శ్రాద్ధము వంటి ఉత్తర క్రియల నిర్వహణలో శుభాశుభ ముహూర్తాలు నిర్ణయించుటకు పంచాంగాన్ని వాడతారు. చంద్రుని యొక్క ప్రస్తుత స్థితి మరియు పక్షము, అయనాంశతో పాటు తిథి, వార, నక్షత్ర, యోగ మరియు కరణం వంటి ఐదు అంశాలను క్షుణ్ణంగా తెలిసిన వాడై ఉంటాడు కర్త. ఆ నిర్దేశిత దినం యొక్క తారాబలం, చంద్రబలం, అష్టమి చంద్రుడు, ఘట వారం, రాహుకాలం, గుళిక, మార్పు, చౌఘటి, హోరా, ముహూర్తాలు మొదలైన విషయాలను సైతం కలిగి ఉంటుంది పంచాంగం. నూతన కార్యారంభానికి, కార్యాలయారంభానికి, శుభకార్యాలకు మొదలైన వాటికి శుభముహూర్తాన్ని నిర్ణయించడానికి ఈ సమాచారం అంతా అవసరమవుతుంది. వీటిని విశ్లేషించడానికి జ్యోతిషంపై మంచి పట్టు ఉండాలి. జ్యోతిషజ్ఞానాన్ని ప్రదర్శించడానికి పనికొచ్చే పరికరమే పంచాంగం. సంస్కృత పదమైన 'పంచాంగం' 'పంచ' మరియు 'అంగం' అనే రెండు ధాతువులతో కూర్చబడింది. ఐదు అంగములు కలది పంచాంగం. పంచాంగాలకు, పంచభూతాలకు మధ్య సంబంధం ఉన్నది. సమస్త సృష్టి ఈ పంచభూతాలతో రూపొందించబడింది. మనసు ఈ సృష్టిని ఈ పంచభూతాల ద్వారానే గ్రహించగలుగుతున్నది. తిథి, నక్షత్రం, రాశి, యోగము మరియు కరణము అను ఐదు అంగములు కలిగి ఉంటుంది పంచంగం.

హోరా: అనగా ఒక గంట సమయం అని అర్థం. దినంలో శుభాశుభ సమయాలను హోరా చక్రం ద్వారా తెలుసుకొనవచ్చు. ఒక పగలు, ఒక రాత్రి కాలాన్ని హోర అంటారు. అలా ఏడు వేర్వేరు హోరాలున్నాయి. ఒక రోజులో **24** హోరాలున్నాయి. సప్తహోరాలన్నీ ఒక క్రమ పద్ధతిలో భ్రమించి దిన పర్యంతం పునరావృతమవుతూ ఉంటాయి.

సమయం: దీనిని బ్రహ్మదేవుని కాలం ఆధారంగా గణిస్తారు. మనం ఉచ్చరించే వైదిక సంకల్పంలో అద్య బ్రాహ్మణ, ద్వితీయ ప్రహరార్ధే, శ్వేతవరహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథముపాదే మరియు శాలివాహనశకే అను సమయానికి సంబంధించిన విషయాలు ఉంటాయి. ఈ సంకల్పంలో ప్రస్తుత దిన ప్రస్తావన బ్రహ్మదేవుని జననం ఆధారంగా వేదమానం ప్రకారం ఉంటుంది.

"అద్యబ్రహ్మణ ద్వితీయ ప్రహరార్ధే" అనగా బ్రహ్మ యొక్క మొదటి అర్థజీవిత కాలం సంపూర్ణమై మనమిప్పుడు రెండవ అర్థజీవిత కాలంలో ఉన్నామని అర్థం. ప్రస్తుతం మనం బ్రహ్మ యొక్క **51**వ వర్షంలో ఉన్నాము. (బ్రహ్మ యొక్క **50** వర్షములు **155.52** సహస్ర లక్షల మానవ వర్షములతో సమానం).

శ్వేతవరహ కల్పే: అనగా బ్రహ్మ యొక్క **51**వ సంవత్సరంలోని మనం ప్రస్తుతం ప్రథమ దినంలో ఉన్నాము. ఈ రోజునే (కల్పం) వరాహావతారము దాల్చాడు శ్రీమహావిష్ణువు.

వైవస్వత మన్వంతరే: అనగా శ్వేతవరాహ కల్పము బ్రహ్మ యొక్క మొదటి దినము. పధ్నాలుగు మన్వంతరాలలో ఆరు మన్వంతరాలు దాటాయి. మనం ప్రస్తుతం వైవస్వతం అను ఏడో మన్వంతరంలో ఉన్నాము. సంధి కాలాలు పరిగణనలోనికి తీసుకొని ఈ సమయాన్ని సంవత్సరములలోకి మారిస్తే... గత ఆరు మన్వంతరాలలో మనం **185.2416** కోట్ల మానవ సంవత్సరాలు **(4320000ఇ71ఇ6) (1728000ఇ7)** గడిపాము.

ఇవి కాలానికి సంబంధించిన మాపకాలు.

భౌగోళిక అంశాల పరిశీలన:-

జంబుద్వీపే:- సృష్టిలో ఉన్న సప్త ద్వీపాలలో మనం భూమండలంలో లవణ సముద్రంచే చుట్టుముట్టబడి ఉన్న జంబుద్వీపంలో...

మేరో: దక్షిణ దిగ్భాగే (పార్శ్వే): జంబుద్వీపం మధ్యలోనున్న మేరు పర్వతం దక్షిణ దిక్కున...

మమస్వగృహే (లేదా) శోభనగృహే:- సొంత ఇల్లు లేదా అద్దె ఇల్లు. (కర్మను ఆచరిస్తున్న ప్రాంతాన్ని బట్టి ఇది మారుతుంది)

దేవతాసన్నిధై:- భగవంతుని సన్నిధిలో...

అస్మిన్ వర్తమానేన:- ప్రస్తుత సమయంలో...

వ్యవహారిక-చాంద్రమానేన:- ప్రస్తుతం ఉనికిలోని పంచాంగం ప్రకారం

సంవత్సరే:- చాంద్రమాన పద్ధతి ప్రకారం ప్రభవ నుంచి మొదలుకొని అక్షయ వరకు 60 సంవత్సరాలు పునరావృతమవుతూ ఉంటాయి.

ఆయనే:- ఉత్తరాయణం, దక్షిణాయణం అను రెండు ఆయణాలు ఉన్నాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తే దానిని ఉత్తరాయణం అని, కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తే దక్షిణాయణం అని అంటారు.

ఋతౌ:- సంవత్సరము మళ్ళీ వసంతం, గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత మరియు శిశిర ఋతువులుగా విభజించబడింది.

మాసే:- ప్రతీ ఋతువు రెండు మాసాలు ఉంటుంది. చాంద్రమాన పద్ధతి ప్రకారం ఆ ఫలానా మాసంలో పౌర్ణమి రోజున ఉన్న నక్షత్రం ఆధారంగా మాసనామం నిర్దేశించబడింది. ఈ మాసాలు చైత్రం నుండి ఫాల్గుణం వరకు ఉంటాయి. సౌరమాన పద్ధతి ప్రకారం రాశులలోకి సూర్యుడి ప్రవేశం ఆధారంగా ఉంటాయి. మేషరాశి నుండి మొదలుకొని మీనరాశిలో ముగుస్తాయి రాశులు.

పక్షే:- చంద్రుడి స్థితి ఆధారంగా ప్రతీ మాసము రెండు పక్షాలలో విభాజితమై ఉంది. చంద్రుడి వృద్ధి జరిగే పక్షాన్ని (పాడ్యమి నుండి పౌర్ణమి వరకు) శుక్ల పక్షమని, చంద్రుడి క్షీణం (పాడ్యమి నుండి అమావాస్య వరకు) జరిగే పక్షాన్ని బహుళ కృష్ణ పక్షం అని అంటారు.

తిథౌ:- ప్రతీ పక్షం 15 తిథులను కలిగి ఉంటుంది. 14 తిథులు రెండు పక్షాలలోనూ పునరావృతమవుతాయి. 15వ తిథి శుక్లపక్షంలోనైతే పౌర్ణమి అవుతుంది. కృష్ణపక్షంలోనైతే అమావాస్య అవుతుంది.

వాసరే:- వాసరము అంటే వారము అనగా ఆ దినం యొక్క వాసరము. భాను వాసరం (ఆదివారం) నుండి మొదలుకొని స్థిర వాసరం (శనివారం) వరకు సప్త వాసరలుంటాయి.

నక్షత్రే:- పంచాంగం ప్రకారం 27 నక్షత్రాలు 12 రాశులలో విభజించబడ్డాయి. అశ్విని నుండి మొదలుకొని రేవతి వరకు ఈ నక్షత్రాలు పునరావృతమవుతూ ఉంటాయి.

యోగే:- పంచాంగము ప్రకారం విష్కుంభ నుంచి మొదలుకొని వైధ్రుతి వరకు 27 యోగాలున్నాయి. ఈ యోగాలు పునరావృతమవుతూ ఉంటాయి.

కరణే:- పదకొండు కరణాలున్నాయి. వీటిలో సప్తకరణాలు పునరావృతమవుతూ ఉంటాయి. మిగిలిన నాలుగు ప్రత్యేక దినాలలో వస్తుంటాయి. శుక్ల ప్రథమ, (కింస్తుఘ్న), బహుళ చతుర్దశి (శకుని), మరియు అమావాస్య (చతుష్పాద, నాగవ) అనునవి ఆ నాలుగు కరణాలు. సంకల్పం చెప్పే సమయంలో ప్రత్యేక యోగము, ప్రత్యేక కరణం అని కాకుండా శుభయోగే, శుభకరణే అని మాత్రం చెబుతారు. కొన్ని సందర్భాలలో విష్ణు యోగే, విష్ణు కరణే అని చెబుతుంటారు.

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం- శుభతిథౌ...

వంశవృక్షం, గోత్రం:- ఏ ఋషి యొక్క వంశంలో సాధకుడు జన్మించాడో ఆ ఋషినామం చెప్పాలి. ఇక్కడ వారి వారి గోత్రనామాలను ప్రవరలో చెప్పాలి.

ఉద్దేశం:- వాంఛను బట్టి ఉద్దేశం ఉంటుంది. కొందరు పదార్థ ప్రాప్తం కొరకు, మరికొందరు చింతారహిత జీవితం కొరకు, ఇంకొందరు స్వీయ జ్ఞానభక్తివైరాగ్యప్రాప్తి కొరకు ఇలా వివిధ ఉద్దేశాలతో ఆరాధన చేస్తుంటారు. మనసులోని కోరికను ఇక్కడ నివేదించాలి.

### సంకల్పం ఎలా నిర్వహించబడుతూ ఉంటుంది?

సంకల్పాన్ని స్వయంగా చెప్పుకోవచ్చు లేదా పురోహితుడు చేతనైనా చెప్పించవచ్చు. ఒకవేళ స్వయంగా సంకల్పం గావించదల్చితే భగవత్ ప్రేరణాయ ప్రాప్త విద్య అనుసారేన యథాశక్తి అని, పురోహితుడు మన తరపున చెబుతున్నట్లైతే ఆచార్య ముఖేన... అని సంబోధించాలి.

ఏ దైవానికి నివేదన చేసుకుంటున్నామో ఆ ప్రత్యేక దైవం యొక్క నామం పలకాలి. చేసే ఆరాధన నిత్యకర్మ కావొచ్చు, నైమిత్తిక కర్మ కావొచ్చు లేదా ప్రత్యేకంగా నిర్వహించే పూజ, వ్రతం, హోమం, సేవ, పితృకార్యం, దానం మొదలైనవి ఏమైనా కావచ్చు.

ఆరాధన ఎటువంటిదైనా ఆయురారోగ్య ఐశ్వర్య సత్సంతాన మనోవాంఛఫల ప్రాప్తంలో సంకల్పం ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది. సాధకుడిని కూడా కార్యోన్ముఖుడిని చేస్తుంది.

### మొదటి అధ్యాయంలోని వేద మంత్రాలు

**1. కాంతివేగము-దాని ప్రకరణములు:-** "తారా నిర్విశ్వదర్శతో జ్యోతిష్కృదాసి సూర్యః విశ్వమాభాసిరోచనమ్" అని చెబుతోంది ఋగ్వేద మంత్రము **1.50.4.**

"సూర్య! నీవు సంపూర్ణ సుందర మూర్తివి. వేగంగా చరించేవాడివి. కాంతిప్రదాతవు" అని ఈ మంత్రం యొక్క అర్థము. తన ఋగ్వేద సంహితలో ఈ మంత్రం గురించి సాయనుడు ఈ విధంగా వివరణ ఇచ్చాడు...'తథాచ స్మార్యతే యోజనానాం సహస్రం ద్వేద్వే శతే ద్వేచ యోజనే ఏకేన నిమిషార్థేన క్రమమాన్ నమోస్తుతే". ఈ మంత్రము కాంతివేగాన్ని తెల్పుతుంది.

2. సూర్యడు:- ఋగ్వేదంలోని ప్రథమ మరియు అంతిమ సూక్తము అగ్నికి అంకితం చేయబడినవి. ఇంద్రుడి పిదప అగ్నియే అతి ముఖ్యమైన దేవుడు. పురుష సూక్తము 1.10.90-15 ప్రకారం... సహస్ర అక్షములు కలిగి ఉన్నాడు పురుషుడు. ఆ నేత్రముల నుంచి ఆవిర్భంవించినవాడు ఆదిత్యుడు.

ఋగ్వేద మంత్రము 1.50.8 ప్రకారం..."సప్త త్వా హరితో రథే వహంతి దేవ సూర్య! సోచిక్షేషం విచక్షణ॥".

"సూర్యదేవ! కాంతి రూపకర్తవు నీవు. సమస్త విశ్వానికి వెలుగును ప్రసాదించే వాడవు నీవు. సమస్త విశ్వంలో వెలుగును ప్రసరించే వాడవు నీవు. సప్తాశ్వ రథారూఢుడివై వడివడిగా ఆకాశాన కదులుతూ సుందర కిరణాలతో విశ్వాన్ని చైతన్య పరిచేవాడవు నీవు" అని ఈ మంత్ర సారాంశం. "త్రయీమాయ" అనబడే రథాన్ని అధిరోహించి సూర్యభగవానుడు చతుర్మండలాల్లో ప్రయాణం చేస్తుంటాడు. సమస్త జీవుల ఆనంద, చైతన్యప్రదాత సూర్యుడు. సూర్యుడి రథసారథి అనూరుడు చోదక స్థానంలో ఆసీనుడై  ఉన్ననూ అతని ముఖము పడమట వైపునకు ఉంటుంది. రథంలో సూర్యుడి ఆసనం 36 లక్షల యోజనాల (28,800,000 మైళ్ళు) విస్తృతి కలిగి ఉంటుంది. రథం యొక్క ఆసన విస్తృతిలో నాల్గవ వంతు (పావు భాగం) అనగా 9,00,000 యోజనాల (7,200,000 మైళ్ళు) విస్తృతి కలిగి ఉంటుంది "యుగం". రథానికి ఉండే సప్తాశ్వాలు సప్త చందస్సులు, గాయత్రిని కలిగి ఉంటాయి. గాయత్రి మరియు ఇతర వైదిక మాపకాల యొక్క నామం కలిగిన అశ్వాలు... అరుణ దేవుడిచే పోషింపబడుతూ 9,00,000 యోజనాల విస్తృతి కలిగి ఉంటాయి. ఈ రథం నిర్విరామంగా సూర్యభగవానుడిని మోస్తూ ఉంటుంది. భూమండల కక్ష్యతో కలిపి చుట్టూ క్షణానికి 2,000 యోజనాల మరియు 2 క్రోశుల (16,004 మైళ్ళు) వేగంతో రథాసీనుడై సమస్త సౌరమండలంలో 95,100,000 యోజనాలు (760,800,000 మైళ్ళు) భ్రమిస్తుంటాడు సూర్యుడు.

సప్తాశ్వరథారూఢుడై గంభీరంగా సంచరిస్తుంటాడు సూర్యుడు. సోమరథం (అనగా చంద్రరథం) మూడు చక్రాలను కలిగి  ఉంటుంది. చంద్రుడి రథానికి బంధింపబడి ఉన్న అశ్వాలు శ్వేత (కుంద) పుష్పములతో అలంకరించబడి ఉన్నాయి. దశాశ్వాలు వామదక్షిణ దిశల బంధించబడి ఉన్నాయి. వీటి సహాయంతో చంద్రుడు భూమండలం చుట్టూ భ్రమిస్తుంటాడు.

అంతరిక్షంలో పదార్థముల కదలికకు సంబంధించిన శాస్త్రీయతను కలిగి ఉన్నది ఈ మంత్రం. ఈ మంత్రము భౌతిక మరియు ఖగోళ శాస్త్రాలకు సంబంధించిన వివరాలను కలిగి ఉండి ఆకాశంలో సూర్యచంద్రుల భ్రమణం గురించి చెబుతుంది. చంద్రుని యొక్క దశలను అర్థం చేసుకోవాలంటే... సూర్యకాంతితో తత్సంబంధంగా కాంతి మరియు ఛాయ (నీడ) ఎలా పనిచేస్తాయో, చంద్రుడి కక్ష్య మరియు సూర్యుడి చుట్టూ భూభ్రమణం విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

సూర్యుడు, సూర్యుడి చుట్టూ గ్రహాలు, ఉపగ్రహాలు, చిన్నగ్రహాలు, ఉల్కలు, తోకచుక్కలు మరెన్నో చిన్న, చిన్న భౌతిక పదార్థాలు- ఇలా అసంఖ్యాక పదార్థాలను కలిగి ఉంటుంది సౌరమండలం. ఇవన్నీ కూడా సంచరిస్తుంటాయి. మనం వాటి సంచారాన్ని గమనించవచ్చు. భూమి పరిభ్రమిస్తున్నప్పుడు... మరో ఉషోదయానికి నాంది పలుకుతూ ఆకాశంలో సూర్యుడు తూర్పు నుంచి పడమర దిక్కుకు కదులుతున్నట్టు పరిశీలకులకు అనిపిస్తుంది. ఇది కేవలం భ్రమ మాత్రమే. వాస్తవంగా అక్కడ కదిలేది సూర్యుడు కాదు- భూమి. నిశాముఖమున ఆకాశంలో చంద్ర, నక్షత్ర ఉదయాలు తూర్పున, అస్తమయాలు పడమటన జరుగుతాయి. భూభ్రమణం కూడా దీనికి కారణం. భూమి కదలికతో ఆకాశంలో చంద్రుడు మరియు నక్షత్రాల స్థానాలు మారుతాయి. భూమి భ్రమిస్తున్నప్పుడు... సూర్యునికి ప్రాఙ్ముఖంగా ఉన్న భూమి వెలుతురును చూస్తుంది. సూర్యునికి ప్రత్యన్ముఖంగా ఉన్న భూమి చీకటిని చూస్తుంది. భూమి ఒక సంపూర్ణ భ్రమణాన్ని 24 గంటల్లో పూర్తి చేస్తుంది. ఈ రకంగా దివారాత్ర చక్రం ఏర్పడుతుంది. భూభ్రమణం మూలాన, భూమిపై వేర్వేరు ప్రదేశాలు వేర్వేరు సమయాల్లో సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని చూస్తాయి.

భూభ్రమణం ఫలితంగానే ఆకాశంలో తూర్పు నుండి పడమరకు సూర్యుడి మరియు అంతరిక్ష పదార్థముల కదలికలు వివరించబడ్డాయి. భూమి చుట్టూ చంద్రుడు భ్రమిస్తుంటాడు. ఒక సంపూర్ణ భ్రమణం ఒక మాసంలో పూర్తి అవుతుంది. ఈ సమయంలో సూర్యుని ఆధారంగా చంద్రుని వేర్వేరు ఆకారాలలో చూడవచ్చు. అమావాస్య రోజున చంద్రుడు మొత్తానికే కనుమరుగై సూర్యుడి చాటుకు వెళ్ళిపోతాడు. అమావాస్య అనంతరం నెమ్మదిగా సూర్యుడి చాటు నుంచి వృద్ధి చంద్రుడిగా పక్షం రోజుల పాటు వస్తుంటాడు. పదిహేనవ రోజు పూర్ణచంద్రుడిగా దర్శనమిస్తాడు చంద్రుడు. ఈ రోజునే పౌర్ణమి అని సంబోధిస్తాము. అమావాస్య రోజున సూర్యగ్రహణం జరుగుతుంది. పౌర్ణమి రోజున చంద్రగ్రహణం చోటు చేసుకుంటుంది. ఈ రోజున భూమి చంద్రుడికి, సూర్యుడికి మధ్యలోకి వస్తుంది.

మారుతాలపై ఋగ్వేద మంత్రాలు:

అస్మాకమధ్య మరుతాఃసుతే సచ విశ్వే పబత కామినః॥ 7.59.6 ఓ మారుతులారా! ఈ రోజు సోమరసాన్ని మీరందరూ ఆకోన్నట్టు సేవించండి. మావో హవ్యా మారుతో రరే హి కామ్ మో స్వన్వత్ర ఘుంటన॥ 7.59.10

ఓ మారుతులారా! మీకన్నింటికీ ఈ నివేదనను నేను సమర్పిస్తున్నాను. ఇక్కడి నుంచి మరోచోటికి వెళ్ళకండి. అశ్రేద్దాంతో మారుతాః సోమ్మే మధౌ స్వాహేహ మాదయాథ్వై॥ 7.59.12

ఓ మారుతాలారా! స్వాహోతో పాటు సర్వులకు స్నేహ బాంధవులు మీరు. మధురమైన సోమరసాన్ని తనివితీరా ఆస్వాదించండి.

# 14. కన్యాపూజా పర్వము

"హవన మందిరంలో విశ్వశాంతి మహాయజ్ఞాన్ని మనమిప్పుడు నిర్వహించుదాము. వసంత పంచమి పర్వదినాన కన్యాపూజలను అత్యంత ఆర్భాటంగా నిర్వహించడానికి కావల్సిన ఏర్పాట్లను దయచేసి చేయండి. పూర్వయవ్వనవతులైన మీ **1404** కన్యాసేవితలను ఇప్పుడు 'సువాసినులు' అని అంటారు. ప్రతీ ఒక్క సువాసినిలో దివ్యజనని యొక్క అద్భుతశక్తి ఆవాహన చేద్దాం. సుమంగళులు సైతం సువాసినులుగా పాలుపంచుకోవచ్చు! 'సువాసిని అర్చన పీఠం' అని చెబుతుంది లలితా సహస్ర నామం. సువాసిని పూజతో దివ్యజనని సంతుష్టురాలౌతుందని దీని అర్థం. సహస్ర సువాసినులకు పూజ గావిస్తే జగజ్జనని, జగదీశ్వరి అనంతంగా ప్రసన్నురాలై ఆయురారోగ్యసంపత్కీర్తులను వరంగా ఇవ్వడమే కాకుండా సకల వాంఛలను నెరవేరుస్తుంది" అని సేవితలను ప్రశంసించి సువాసిని పూజ వైశిష్ట్యాన్ని సేవితలకు తెల్పింది సేవిత శివాని.

"దివ్యమాత! కన్యాపూజను ఘనంగా, ఆర్భాటంగా నిర్వహించుటకు నేను, నా సమూహ సేవితలము ఉత్సాహంగా ఉన్నాము. భక్తిపూర్వక, ఆధ్యాత్మికభరిత వాతావరణంలో కన్యాపూజలు జరగాలని మా అభిమతం. కావున భారీస్థాయిలో నిర్వహించే ఈ పూజల బాధ్యతను మాకప్పజెప్ప ప్రార్థన. దయచేసి అనుమతించి మమ్మల్ని కృతార్థులను గావించండి. మా ప్రజ్ఞను చాటుకునే అవకాశం మాకు కల్పించండి "అని అత్యంత వినయపూర్వకంగా వేడుకొంది సేవిత సౌదామిని.

ఆమెకు అనుమతినిబడిసే ముందు సేవిత శివాని ఒక తడవు ఆలోచనా నిమగ్నురాలైంది. సేవిత యొక్క ఉత్సాహాన్ని కాదనలేక, అనుమతి తిరస్కరించలేక వారి మీద సంపూర్ణ విశ్వాసంతో ఒప్పుకుంది సేవిత శివాని. "సౌదామిని! దివ్యాత్ములను ప్రసన్నం చేయడానికి నీవు చేయగలిగింది గరిష్ట స్థాయికి చేయుము" అని సౌదామినిని ప్రోత్సహించింది సేవిత శివాని. పరమానంద భరితులైన కన్యాసేవితలందరూ త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయడానికి ధ్యానమందిరానికి వడివడిగా కదిలారు.

వాతావరణం ఆనందదాయకంగా, ఆహ్లాదభరిత పరిమళాలతో శక్తివంతంగా ఉన్నది. పిల్ల తెమ్మెరల పరిమళం వారి చెక్కిళ్లను మృదువుగా , సున్నితంగా మీటే సరికి మహానందపడ్డారు. గంగ, పార్వతి , ఏకపర్ణ, ఏకపట్ల మంచుతో కప్పబడి ఉండి శుక్రుడు మరియు చంద్రుల వెన్నెల వెలుగుల్లో బహుకాంతివంతంగా అలంకృతమై ఉన్న దేవకూట పర్వతశ్రేణి వారికి కనువిందు గావిస్తోంది. ప్రకాశవంతమైన శుక్రుడు, సూర్యోదయానికి ముందు చంద్రకౌముది పర్వతశ్రేణి మిరుమిట్లు గొలిపి స్పష్టంగా అగుపించేట్లు చేస్తున్నాయి. దివ్యాత్ములను చూసి చిరునవ్వులు చిందిస్తున్నాయి పుష్పలు. నాట్యమాడుతున్నాయి మృదువైన హరితపత్రాలు. తమ తనువులను చిరుగాలి జనించే విధంగా ఊపుతున్నాయి వృక్షాలు. కుహుకుహురాగాలను ఆలపిస్తున్నాయి పక్షులు. సొంపుగా ప్రవహిస్తున్నాయి సెలయేళ్లు. ఈ ధ్వనులన్నీ లయబద్ధంగా 'ఓంకారం'లా ప్రతిధ్వనిస్తున్నాయి.

"ఏకపట్ల! మహాద్భుతమైన కాంతులలో కనకాచల మందిర అపూర్వ వైభవాన్ని వీక్షించుము" అని అత్యంత ప్రసన్నురాలైన ఏకపర్ణ పలికింది.

"అవును! అద్భుతం, మహాద్భుతం, అద్భుతానికే విస్మయం కలిగేంత అద్భుతం" అని పట్టలేని భావోద్వేగంతో స్పందించింది ఏకపట్ల.

"ఓ గంగ! శుక్రచంద్రుల పోటాపోటీ ప్రకాశంతో ఆకాశం అత్యంత సుందరంగా, నూతనంగా కనిపిస్తుంది కదూ!" అని తన అనుభూతిని గంగతో పంచుకుంది ఏకపట్ల.

"అవును. అందుకే కాబోలు సూర్యోదయానికి పూర్వం ఉదయతార అనీ, సూర్యోదయానికి అనంతరం సంధ్యాతార అని శుక్రగ్రహాన్ని పిలుస్తారు" విభ్రమపడుతూ అంది గంగ.

"పరిమాణంలో, ఆకారంలో, కూర్పులో సారుప్యత ఉన్నందున దీనిని భూమి యొక్క 'సహచర గ్రహం' అని కూడా అంటారు" అని మాట కలిపింది ఏకపర్ణ.

ఈలోపు పర్వతరాజు హిమవంతుని మరియు మహారాణి మైనావతిని తోడ్కొని వచ్చాడు నందీశ్వరుడు. దివ్యాత్ములకు కొంచెం ముందుగా ఉన్నారు వారు. యోగినులు సోమప్రభ, జయ, విజయ మరియు జయంతి దివ్యాత్మల వెనక ఉన్నారు. వీరిని పాతిక మంది సుమంగళులను అనుసరించారు. ఇంద్రాణి, స్వాహాదేవి, ఖడ్గి, నిళిని , భారతి, యక్షి, ఈశాన జయ, ఛాయాదేవి, రోహిణి, అనసూయ, మమత, ఉష, భాను, శ్రద్ధ, అసురి, అభా, ఊర్జస్వతి, ధను , శేవత, వింధ్యావళి, దేవాంబ, అంజన, సింహిక మరియు మానసాదేవి అనుసరిస్తున్న సుమంగళు లు. వీరిని అదితిర్దాక్షామణి, గోధ, గోష, జరిత, శాంగ, జుహుర్బ్రహ్మజయ, లోపాముద్రా, రత్రిర్భరద్వాజి, రోమష, సశ్వత్యాంగీరసి, సర్పరజని, శచి, పౌలొమి, శర్ధ, కామయాని, సికత, నివావరి, సుదితిరాంగీరస, త్వష్ట, గర్భకర్త, వాగంభృణి, వసుక్రపత్ని మరియు యామి వైవస్వతి అను ఋషికలు అనుసరించారు.

కనకాచల ఆలయానికి సమీపిస్తున్నా కొద్దీ దివ్యకాంతులతో వైభవంగా వెలుగుతున్న ఆలయం మేరుపర్వతాంలా చతుర్ముఖ త్రిభుజాకారంలో ఉన్నదని గమనించింది ఓ ఋషిక.

వాస్తు నియమాలకు అనుగుణంగా ఆలయం తూర్పు ముఖాన ఉండటం ఓ సుమంగళి గమనించింది. కనకాచల ఆలయ నిర్మాణం శక్తికి, ఐక్యతకు, నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. పద్మాకార గోపురాలు, దీర్ఘచతురస్ర మండపాలు, నడిచే మార్గాలు, ఉద్యానవనాలు మరియు మధురమైన జలం కలిగి ఉన్న కాసారం ఉన్నాయి.

ఎత్తైన ప్రాకారాలు, చతుర్దశ భువనాల యొక్క బంగారుపూత శిల్పాలతో ఆలయ ప్రాంగణం చుట్టుముట్టబడి ఉన్నట్లు యోగినులు గమనించారు.

చతుర్దిశలలో నాలుగు ప్రవేశ ద్వారాలు ఏర్పాటై ఉన్నట్లు పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతి గమనించారు. ప్రతి దిశకు ఓ దిక్పాలకుడు ఆధిపత్యం వహిస్తున్నాడు. స్వర్గాధిపతి ఇంద్రుడు తూర్పు దిక్కును, నరకాధిపతి యముడు దక్షిణ దిక్కును, సముద్రాధిపతి వరుణుడు పడమర దిక్కును, ఐశ్వర్యాధిపతి కుబేరుడు ఉత్తర దిక్కును పాలిస్తున్నట్టు ప్రవేశ ద్వారాలపై వారి ప్రతిమలను వీక్షించారు. కైపెక్కించే అందమైన అప్సరసలు, దేవతలు, అసురుల శిల్పప్రతిమలు కూడా ఉన్నాయి. అదనంగా దానవ, దైత్య, సిద్ధ, నాగ, కింపురుష, గరుడ మరియు గంధర్వశిల్పాలు, మానవ శరీరంపై పక్షిశిరస్సు కలిగిన కిన్నెరులు మరియు మానవ శరీరంపై అశ్వవదనం కలిగిన దేవతా సంగీతజ్ఞుల ప్రతిమలు కూడా ఉన్నాయి.

తూర్పున ఉన్న సింహద్వారానికి ఇరువైపులా ఈటెలు, గదలు వంటి ఆయుధాలు ధరించి ఆలయ ద్వారాపాలకులుగా ఉన్న జయ, విజయల అద్భుతశిల్పాలను వీక్షించి పరమానంద పరవశులయ్యారు దివ్యాత్ములు.

వారంతా సింహద్వారం వద్దకు చేరుకునే సరికి ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా వారిని స్వాగతించింది సేవిత శివాని. సింహద్వారం నుంచి ప్రధానాలయం వరకు గల మార్గంలో **1404** మంది సేవితలు ఇరువైపులా నిల్చుని గౌరవమర్యాదల సూచికగా వర్ణభరిత పుష్పవర్షాన్ని కురిపిస్తూ వారిందరికి సాదరంగా స్వాగతం పలికారు.

కన్యాసేవితల యొక్క నాలుగు సముహాల నాయికామణులను నాలుగు సంగీతస్తంభాల వద్దకు వెళ్లి అతిథులను ఘనంగా ఆహ్వానిస్తున్నట్లు శంఖము, మురళి దివ్యనాదాలను జనింపజేస్తున్నారు. మిగిలిన మూడు సముహాల నాయికామణులు కూడా ఆర్భాటభరిత ఆహ్వానం పలుకడానికి జంతుశిల్పాల వద్దకు వెళ్లి వాటి కుహరాలలో శక్తివంతంగా గాలిని ఊదుతూ మహాద్భుతమైన కళ్యాణ రాగాన్ని పుట్టించారు. అక్కడి ఆహ్వాన సన్నివేశం అతిథులను ప్రసన్నం చేయడమే కాకుండా వీక్షకులకు పరమానందానుభూతిని పంచుతోంది. కృష్ణ కమలం, జపాపుష్పం, చంద్రమల్లిక, నాగపుష్పం చంపకం వంటి పుష్పాలను నాట్యాలు సలుపుతూ అతిథులపై కురిపిస్తున్నట్లు ఉన్నది.

పర్వతరాజు హిమవంతుడు మరియు మహారాణి మైనావతిలు మహాప్రసన్నులయ్యారు. యోగినులు పరమానందభరితులయ్యారు. **25** మంది సుమంగళులు, **18** మంది ఋషికలు సేవతల ఆహ్వాన రీతికి ముగ్ధులయ్యారు.

ప్రధాన మండపం ఒక్కసారిగా అంధకారమయమయ్యేసరికి చకితులై సుమంగళులు ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకున్నారు. వారంతా ప్రధాన మండపంలోకి అడుగిడే సరికి ఓ కన్యాసేవిత పట్టుకున్న హారతి పళ్లెంలో వెలుగుతున్న కర్పూరం నుంచి ఒక్కసారిగా కాంతి విడుదలై ఆ మండపంలోనున్న చమురుతో కూడిన అన్ని దీపాలను వెలిగించింది. దీపాలన్ని వెలిగేసరికి శోభాయమానంగా ప్రకాశిస్తున్న పూరేకులతో కూడిన పద్మాకారం ఏర్పడింది.

ప్రవేశద్వారం నుంచి ప్రధానమండపం వరకు వారికి లభిస్తున్న సాదర స్వాగతం, మర్యాద భరిత ఆతిథ్యం, ఆలయ శిల్పకళా సౌందర్యం అందరనీ అమితంగా ఆకట్టుకుంది. స్వాగతద్వారాలు జింకపిల్ల, మయూరాలు, ఐరావతాలు మొదలైన పశుపక్ష్యాదుల ప్రతిమలతో అనన్యసామాన్యంగా ఉన్నాయి. అన్నింటినీ మించి సంగీతస్తంభాలు వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదంతా చూసి "కనకాచల ఆలయం ఎంత అద్భుతంగా ఉందో!" అని అందరూ అనుకున్నారు.

ప్రధానమండపం కళాత్మకంగా మల్లికలతో అలంకరించబడ్డ **52** స్తంభాలతో, మామిడి తోరణాలతో సంప్రదాయకంగా ఉన్నది గమనించాడు పర్వతరాజు హిమవంతుడు. ఆ మల్లికలు సుగంధపరిమాళాలను గుప్పున వెదజల్లి మనసుకు హాయిగొల్పుతున్నాయి. అడుగడుగున పవిత్రత మనోహరంగా ఉన్నది. "ఇది మహాద్భుతం" అని ప్రశంసించింది మహారాణి మైనావతి.

అష్టభుజి ఆకారాలతో గంభీరంగా ఉన్న **52** స్తంభాలను కన్నార్పకుండా వీక్షిస్తోంది యోగిని సోమప్రభ.

**52** స్తంభాలు సమస్తం పై నుండి కింది వరకు మిరుమిట్లు గొలిపే పుత్తడిపూతతో అద్భుతంగా ఆలరారుతున్నది గమనించింది యోగిని జయ. అష్టభుజి ఆకారం గల ఈ స్తంభాలపై ప్రతీ దిక్కున సుమనోహర, సుందర ఆకృతులు ఉన్నాయి. మొదటి దిక్కున పారిజాత వృక్షాకృతి, రెండవ దిక్కున కచనార వృక్షాకృతి, మూడవ దిక్కున బహునియ వృక్షాకృతి, నాల్గవ దిక్కున పలస వృక్షాకృతి, ఐదవ దిక్కున గిల్మర వృక్షాకృతి, ఆరవ దిక్కున మందార వృక్షాకృతి, ఏడవ దిక్కున అర్జున వృక్షాకృతి, ఏనిమిదవ దిక్కున అశోక వృక్షాకృతి ఉన్నాయి. ఈ వృక్షాకృతులన్నీ కూడా వర్ణభరత పూరేకుల, ఫలాల, పత్రాల ఆకృతులను కలిగి దివ్యంగా కనవిందు చేస్తున్నాయి.

పురాణగాథలను కలిగి ఉన్న పైకప్పును వీక్షించింది యోగిని విజయ. యోధుల, అశ్వాల, గజాల, నర్తకీమణుల, సైనికుల ప్రతిమలను కలిగి ఉన్నది పైకప్పు.

అష్టభుజి ఆకార స్తంభాలు మయూరం, హంస, రామచిలుక, గజాల ఆకారంలో ఐదు వత్తులతో దీపాంతాలను కలిగి ఉన్నది గమనించింది యోగిని జయంతి. స్తంభాల యొక్క అష్టకోణాలలో గంటలు అమర్చబడి ఉన్నాయి. వీటిని కొట్టినప్పుడు దివ్యమైన సంగీతస్వరాలు ప్రతిధ్వనించాయి. ఈ కోణాలలో ఉన్న మల్లిక పుష్పహారాలు ఆహ్లాదానిచ్చే పరిమళాలను అద్భుతంగా వెదజల్లుతున్నాయి. "ఇది ఎంతో కళాత్మకంగా ఉన్నది" అని తలంచినది యోగిని జయంతి.

అమితంగా ప్రకాశిస్తున్న రత్నాలు పొదిగిన స్వర్ణాభరణాలతో, సుగంధ పరిమళభరిత పుష్పహారాలతో అలంకరించిన కన్యాకుమారి

దేవి ఉత్సవ విగ్రహాన్ని పడమట ముఖంగా ఉన్న విశాల పీఠంపై ప్రధాన మండపం మధ్యలో ఏర్పాటు చేసింది గమనంచింది ఓ ఋషిక. విగ్రహం ముందు నాలుగు ఎత్తైన పీఠాలను, వెనక రెండు పీఠాలను ఏర్పాటు చేశారు. ఇలా ప్రతీ ఒక్క స్తంభం చుట్టూ 52 పీఠాలను అమర్చారు. పీఠాలన్నింటిపై పీతవస్త్రాన్ని కప్పారు. ప్రతీ ఒక్క పీఠం కుడి భాగాన అనేక స్థాలికాలలో పూజాసామాగ్రిని ఏర్పాటు చేశారు. పసుపు, కుంకుమ, గంధం, అగరబత్తులు, సుగంధజలం, హారతి కర్పూరం, ఫలాలు, పుష్పాలు, పుష్పహారాలు, తమలపాకులు, వక్కలు, ఎండు ఖర్జూరాలు, నారికేళాలు, బియ్యం, కలశం కోసం అరుణ వస్త్రం స్థాలికాలలో ఉన్నాయి. ఇంతేకాకుండా, పంచామృతం కోసం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర ఉన్నాయి. దీపం కోసం తిలతైలం, వత్తులు, అగ్గిసాధనం ఉన్నాయి. కలశము, పంచపాత్ర, ఉద్దర్ని, శ్వేతవస్త్రం, రెండు పెద్ద పాత్రల్ని కూడా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లన్నీ ప్రణాళికా బద్ధంగా దివ్యంగా చేశారని అందరూ అనుకొన్నారు.

సంగీతస్తంభాల నుంచి ఆవిర్భవిస్తున్న స్వరాలను తనివితీరా ఆలకిస్తూ, ఆనందిస్తూ, శిల్పుల, సంగీతజ్ఞుల నైపుణ్యానికి, సామర్థ్యానికి, ప్రతిభకు అబ్బురపడ్డారు దివ్యాత్ములు.

"గంగ! ఈ కళాకారులు ఎంత ధన్యులో కదా! వారి అద్భుతమైన ప్రతిభను లోకానికి ఈ రకంగా చాటుతూ అందరి జ్ఞానవికాసానికి తోడ్పడుతున్నారు. దైవవరంగా సంక్రమించిన ప్రతిభను చాలా చక్కగా వినియోగించుకుంటున్నారు" అని గంగతో అంది పార్వతి.

"అవును పార్వతీ. కళాకారుల జన్మధన్యమైంది. శిలలకు జీవాన్ని పోసి రెండవ విధాతలయ్యారు శిల్పులు. అవకాశం ఇస్తే ఎవరైనా, ఎక్కడైనా అనూహ్యమైన అసంఖ్యాక నైపుణ్యాలను, ప్రతిభా పాటవాలను ప్రదర్శించి వికసిస్తారని దీన్ని బట్టి నిరూపితమవుతుంది" అని అన్నది గంగ.

"ఎవరికి వారు తమలో ఉన్న శక్తిసామర్థ్యాలను సంపూర్ణ వినియోగంలోకి తీసుకొస్తేనే నిజమైన ఆనందాన్ని పొందుతారు. అది ఇక్కడ సుస్పష్టంగా గోచరమవుతోంది" అని అన్నది పార్వతి.

"ఎంతో మనోహరంగా, జ్ఞానభరితంగా ఉంది ఈ శిల్పకళా చాతుర్యం. పార్వతి! అవును, నీవన్నది నిజమే. మనిషి తనలో నిక్షిప్తమై ఉన్న కళను, ప్రతిభను గుర్తించి సరైన రీతిలో ప్రదర్శిస్తేనే నిజమైన ఆనందం పొందుతాడు. కాకపోతే ఈ శక్తి సామర్థ్యాలను లోకకళ్యాణానికి, మానవ శ్రేయస్సుకు వినియోగించాలి" అని పార్వతితో మాట కలిపింది ఏకపత్ల.

"అద్భుతంగా ఉన్నది. సేవితలకు కూడా వారి నైపుణ్యాలను ప్రదర్శించుకోడానికి అవకాశం ఇచ్చినట్లు స్పష్టంగా అవగతమవుతోంది. వారంతా కూడా వారికిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది" అని అన్నది ఏకపర్ణ.

"ఇక్కడ శిల్పకళా నైపుణ్యం ఓ స్పష్టమైన సందేశాన్నిస్తోంది. కలలు కనండి. అంతర్గత శక్తిసామర్థ్యాలను గుర్తించండి. ప్రేరేపితులవ్వండి. జ్ఞానవిజ్ఞానాలను సముపార్జించండి. అనుభవాన్ని గడించండి. పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తే విజయ వరిస్తుంది. స్వప్నాలు సాకారమవుతాయి" అన్న సందేశం అక్కడి శిల్పాలు చాటుతున్నాయని తన అనుభూతిని ఇతరులతో పంచుకుంది గంగ.

అందరూ పరమానందభరితంగా ఉండడం నందీశ్వరునికి సంతోషం కలిగించింది. కన్యాకుమారి విగ్రహ ఊరేగింపును స్పష్టంగా తిలకించే విధంగా దివ్యాత్ములను ముందు వరుసలో, యోగినులు సోమప్రభ, జయలను వారికి కుడివైపున, యోగినులు విజయ, జయంతిలను ఎడమవైపున ఆసీనులవమని కోరాడు నందీశ్వరుడు. పర్వతరాజు హిమవంతుని, మహారాణి మైనావతిలను కూడా ఆసీనులనుజేశాడు. సమస్త సుమంగళులను, ఋషికలను అర్థచంద్రాకారంలో ఏర్పరిచి ఉన్న ఆసనాలపై ఆసీనులను కమ్మన్నాడు.

సూర్యోదయానికి మునుపు బ్రహ్మముహూర్తాన శ్రీచక్రానికి పంచామృతములతో అభిషేకించడానికి, ఉత్సవ విగ్రహానికి పూజలు గావించడానికి అంతా సవ్యంగా ఉన్నది, లేనిదీ ఒక్కసారి పరికించింది సేవిత శివాని.

"ఈ సుదినాన ముందుగా కన్యాకుమారిదేవి పూజతో ఆరంభించి తదనంతరం అగ్ని హోమాన్ని గావించుదాం" అని ప్రకటించాడు నందీశ్వరుడు.

కుమారస్య చ తత్వాన్ని యాసృజత్యపిలీలయ
కాదినపి చ దేవంస్తం కుమారీం పూజయామ్యహం॥

అన్న శ్లోకాన్ని పఠించాడు నందీశ్వరుడు.

ప్రత్యక్ష దేవత శ్రీదేవి కన్యాకుమారి. భూమండలం యొక్క త్రివేణి సంగమం వద్ద సూర్యాస్తమయాన్ని, పౌర్ణమి నాటి చంద్రోదయాన్ని తన అవతారంలో సుందరంగా, సుమనోహరంగా చూపిస్తోంది కన్యాకుమారి. ప్రకృతిశోభను సమస్తం సంతరించుకొని ఉన్నది ఆమె.

క్రియాశీలకంగా ఉండండి కానీ తొందరపాటు వద్దు! ఓర్పుగా ఉండండి కానీ నిస్సత్తుగా వద్దు! పొదుపుగా ఉండండి కానీ పిసినారిగా కాదు! దయకలిగి ఉండండి కానీ బానిసలుగా కాదు! కరుణ కలిగి ఉండండి కానీ ప్రలోభకారులుగా కాదు! ఔదార్యం కలిగి ఉండండి కానీ సమస్తం కోల్పోవద్దు! గర్వంగా ఉండండి కానీ అహంకారులుగా కాదు! విజ్ఞతతో సన్నిహితంగా ఉండండి కానీ ఇతరులను ద్వేషించకండి!

గృహస్థులుగా ఉండండి కామోద్రేకులుగా కాదు! బంధరహితంగా ఉండండి కానీ కుటుంబం బాధ్యతలను విస్మరించకండి! అని బోధిస్తుంది శ్రీదేవి కన్యాకుమారి.

ప్రాప్తం పదం ప్రథమాత ఖలుయాత్ ప్రభవత్
మాంగళ్యభాజి మధు మధుని మనముధేన

మయ్యాపాదేత మాతర మీక్షణార్థం
మంధలసాం చ మకరాలయ కన్యకాయ.

ప్రార్థనతో శ్రీదేవి కన్యాకుమారికి కుంకుమార్చన మొదలుపెట్టింది సేవిత శివాని.

ప్రేమమయి అయిన ఆ విశ్వజనని చల్లని చూపులు మాపై ప్రసరించుగాక! ఆమె ఎల్లప్పుడు అందరినీ కరుణాహృదయంతో దీవించుగాక! విశ్వమానవాళికి శ్రేయస్సును, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, మనశ్శాంతిని ప్రసాదించుగాక!

హస్తములను నమస్కార ముద్రలో జోడించి అష్టోత్తరశతనామాలు పఠిస్తూ పుష్పాలు సమర్పిస్తున్నారు యోగినులు. ప్రతీ ఒక్క నామం సంగీతమయంగా ఉన్నది. పూజాస్థలంలోని జ్యోతులు అనన్యసామాన్యమైన కాంతులను వెదజల్లుతున్నాయి. వేద మంత్రాల ఘోష ఆకాశాన్ని తాకుతున్నది. వేదమంత్రాల పఠన ఉద్ధృతికి గంటలు వాటంతట అవే ఊగుతూ ఆధ్యాత్మికానందాన్ని నింపే అద్భుత నాదాలను పుట్టిస్తున్నాయి.

ఋషికలు, సుమంగళులు సైతం ముకుళిత హస్తాలతో అమ్మవారికి పుష్పాలు సమర్పిస్తూ ప్రార్థనలు గావిస్తున్నారు.

బంధూక కుసుమ ప్రఖ్యా చాలాలీలా వినోదిని
సుమంగళి సుఖకరీ సువేషాఢ్య సువాసినీ
యా దేవి సర్వ భూతేషు భ్రాంతి రూపేణ సంస్థితా
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః॥

కన్యాకుమారి ప్రత్యక్ష దైవం. దేవిపూజలో కన్యాపూజ ఓ భాగం. కన్యలోని దేవీశక్తిని గుర్తుచేయడానికి, సమాజంలో వారికి ఉన్నతమైన ప్రాముఖ్యత ఉందని తెలపడమే కన్యాపూజ విశిష్టత. పుష్పవతులు కాని అష్టవర్షములు పై బడిన కన్యలు మాత్రమే కన్యాపూజకు అర్హులు. పరాశక్తిని ఆవాహన చేస్తున్నపుడు కన్యలు స్వచ్ఛమైన, అకళంకమైన మనసు, నిష్కపటమైన హృదయం కలిగి ఉండాలి. మహాదేవిగా కొలవబడుతుంది కన్య. తదనంతర జీవితంలో ఆ కన్య అర్ధాంగిగా మరియు జననిగా పార్వతి పాత్రను, గృహిణిగా లక్ష్మీదేవి పాత్రను, తన సంతానానికి ప్రథమగురువుగా సరస్వతీ దేవి పాత్రను, కుటుంబం ఆపదలను, అరిష్టాలను తుదముట్టించే దుర్గా పాత్రను, అందరి కుడుపులు నింపే అన్నపూర్ణ పాత్రను, కుటుంబ సభ్యులను సన్మార్గంలో పెట్టే కాళిపాత్రను పోషిస్తుంది.

సుమంగళులు, ఋషికలు పసుపు, కుంకుమ, గంధం చల్లుతుండగా త్రిశతి, చతుశ్శతి, అభిషేకం గావిస్తున్నారు యోగినులు మరియు సేవిత శివాని. వారంతా అలా అమ్మవారి నామాలను సుస్పష్టంగా, దోషరహితంగా నిర్మల, నిష్కామ, నిష్కపట హృదయాలతో ఉచ్ఛరిస్తుంటే ఆ మండపంలోని 52 స్తంభాలు సంగీత ధ్వనులు పుట్టించి నలుదిక్కులకు సుమనోహరంగా, హృదయానందకంగా, కడు కమనీయంగా, రసరమణీయంగా, మహామహనీయంగా వ్యాపింపజేస్తున్నాయి.

ఆలయ గంటలు నిరాటంకంగా మ్రోగుతూ శంఖం మరియు ఇతర సంగీత వాయిద్యాలతో సహా పవిత్రమైన ఓంకార నాదాన్ని పుట్టిస్తుంటే అక్కడ ఉన్న వారందరూ ఆశ్చర్యచకితులయ్యారు. భగవంతుడి యొక్క విశ్వనామం ఓంకార శబ్దం. పరమ పవిత్రమైన భగవంతుడి దర్శనం పొందాలంటే ఆంతర్యం, బాహ్యం సమస్తం పవిత్రంగా ఉండాలి. అనవసరమైన శబ్దాలను, ధ్యానాన్ని ఆటంక పరిచే శబ్దాలను సునాయాసంగా నీరుగార్చడంలో సహాయపడుతుంది ఓంకారం.

దివ్యాత్ముల వద్దకు వెళ్ళి వారి ఆశీర్వాదం అభిలషిస్తూ... అమితమైన గౌరవంతో వారికి పాదాభివందనం గావించాడు నందీశ్వరుడు. “మాతాతెద్వా” అనే వైదిక సంప్రదాయానికి అనుగుణంగా కన్యలను లేదా అవివాహితులను దేవతలుగా కొలుస్తారు.

“స్త్రియ సమస్తస్తు దేవి భేదాః” అంటూ ఉచ్ఛరించాడు నందీశ్వరుడు. (అనగా కన్యాబాలికను ఆమె నిష్కపటత్వం మూలాన స్వచ్ఛమైనదిగా కొలుస్తారు). విశ్వసృష్టి శక్తులన్నీ స్త్రీ లక్షణాలు కలిగినవే. పూర్వ పుష్పిత బాలిక స్వచ్ఛమైన మౌలిక సృష్టి శక్తికి అసలుసిసలైన చిహ్నం.

సేవిత శివాని నీరు పోస్తుండగా పీతవస్త్రంతో అలంకరించిన ఉత్తిష్టపీఠంపై ఆసీనురాలై ఉన్న గంగ దివ్యపాదాలను స్వర్ణస్థాలికంలో కన్యాపూజలో భాగంగా ప్రక్షాళన గావిస్తున్న నందీశ్వరుడి వద్దకు పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతి ఎగుదెంచారు.

తదనంతరం ఆమె పాదాలకు గోక్షీరం, గోదధి, గోఘృతం, మధువు మరియు గుడంతో అభిషేకం చేసి, పిదప జలంతో పునఃప్రక్షాళన గావించి ఆ పంచామృతాన్ని భక్తిపూర్వకంగా శిరస్సుపై చిలకరించుకున్నాడు.

పిమ్మట పసుపు తీసుకొని గంధంలో మిళితం చేసి ఆమె పాదాలకు రాసి... కుంకుమతో స్వస్తిక అను తిలకాన్ని అలంకరించాడు. అనంతరం కొన్ని తమలపాకులను ఆమె పాదాల వద్ద ఉంచి... పుష్పాలు సమర్పించి... ఆమెకు పుష్పహారం వేసి... అగరబత్తులతో ధూపాన్ని చూపించి... ఆమె శిరస్సుపై సుగంధ తీర్థాన్ని చిలకరించాడు. అక్షతలు, పుష్పాలు ఆమె శిరస్సు మరియు పాదాలపై వేశాడు. స్త్రియఃసమస్తస్తు దేవి భేదాః! అని మూడు సార్లు ఉచ్ఛరిస్తూ హారతి పట్టాడు. చివరగా సంపూర్ణ భక్తితో ఆమె ముందు మోకరిల్లి సాష్టాంగ నమస్కారం గావించాడు నందీశ్వరుడు.

స్తవం తం వదగంగాయాహా, సర్వపాప ప్రనశణమ్
మోహఘ్నుంశుభదంభక్త్యా శృణ్వాతం పఠతామిహ”

అంటూ భక్తితో ఉచ్ఛరించాడు. ఎవరైతే భక్తితో ఆ దేవదేవికి ఉపచారాలు గావించి ఆమె వైభవాన్ని కీర్తిస్తారో వారు పాపవిముక్తులవుతారని ఈ శ్లోక తాత్పర్యాన్ని అర్థం చేసుకున్నది మహారాణి మైనావతి.

"ఓం బంధూక వర్ణాం అరుణం సుగ్రతం శంభు సముభిస్యశ్నై రూపేతం
అంభోజ మృథ్వీం అభిలాష ధాత్రీం సంభవాయే నిర్జర ధారు కల్పం"

అంటూ భక్తిశ్రద్దలతో పార్వతికి కన్యాపూజ గావించాడు నందీశ్వరుడు.



F31 http://sivkishen.wikia.com/wiki/File:Devi_Kanya_Kumari.JPG

"బంధూకవృక్షంలా అరుణవర్ణంలో ఉన్న మీకు... ఆరోగ్యకరమైన దేహసౌష్టవం గల మీకు... పద్మపుష్పంలా మృదువుగా ఉన్న మీకు... సకల వాంఛలను నెరవేర్చే మీకు... కల్పవృక్షం లాంటి మీకు... నా హృదయ పూర్వక అభివాదములు. దయచేసి నాకు పరమశివుడి దర్శనం గావింపుము" అని శ్లోకార్థాన్ని అవగతం చేసుకొని మహానందాన్ని పొందింది సేవిత శివాని.

"అస్యాపి దేవ వపుషో మదనుగ్రహస్య స్వేచ్ఛామయాస్య నతుభూతా మాయాస్య కోపి
నేసే మహిత్వా వసితు మనసంతరేణి సాక్షాత్ తవేవ కియుతాత్మ సుఖానుభూతే"

అంటూ ఏకపక్షాకు కన్యాపూజ గావించాడు నందీశ్వరుడు.

"ఓ దేవి, విశ్వమానవాళిని దీవించే, సకల వాంఛలను నెరవేర్చే ప్రత్యక్షంగా గోచరమవుతున్న నీ దివ్యమంగళ రూపాన్ని అర్థం చేసుకోవడం నాకు అలవిగాకున్నది. అంటువంటిది నీ దివ్య పవిత్ర అవతారాలను ఎలా అవగతం చేసుకోగలను" అని శ్లోకార్థాన్ని అవగతం చేసుకున్నాడు పర్వతరాజు హిమవంతుడు.

"నాగేంద్ర హారాయ త్రిలోచనాయ భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ తృప్తాయ దిగంబరాయ తస్మై నకారాయ నమఃశివాయ"

అంటూ ఏకపక్షాకు భక్తిపూర్వక కన్యాపూజ గావించాడు నందీశ్వరుడు.

సర్పధారి, త్రినేత్రుడు, అనునిత్యం స్వచ్ఛమైన భస్మాన్ని ధరించి త్యాగానికి ప్రతిరూపమైన పరమశివుడికి వందనములు అన్న ప్రార్థనను విని అమితంగా సంతోషించారు యోగినులు.

అక్కడ ఆసీనులై ఉన్న సుమంగళులందరికీ సువాసినీ పూజ గావింప సంసిద్ధుడైనాడు నందీశ్వరుడు. సువాసినీ పూజ వైశిష్ట్యాన్ని తెలుపమని అభ్యర్థించింది మహారాణి మైనావతి.

"మహారాణీ! సేవితలా పవిత్రమైంది సువాసిని. వివాహితను సమంగళి అని అంటారు. ఆ సుమంగళినే సువాసినిగా కొలుస్తారు. ఆ మహాశక్తి అవతారంగా సువాసినిని భావిస్తారు. సమాజంలో స్త్రీల దివ్యత్వాన్ని, పవిత్రతను ఇనుమడింపజేయడం సువాసినీ పూజ యొక్క లక్ష్యం" అని మహారాణి మైనావతికి సువాసినీ పూజ విశిష్టతను వివరించాడు నందీశ్వరుడు.

నతాతో నమాతా నబంధుఃనాధాతా
న పుత్రో న పుత్రి నభృత్యో న భ్రాతా
నజాయా నవిద్యా నకృత్తిర్మయ ఇవ
గతిస్త్వం గతిస్త్వం ఏకా భవాని.

అంటూ మహారాణి మైనావతికి సువాసిని పూజ గావించాడు నందీశ్వరుడు.

అక్కడ సమీకృతులైన యోగినులు, ఋషికలు, సుమంగళులు అత్యంత ప్రసన్నులయ్యారు. తండ్రి, తల్లి బంధువు, స్నేహితుడు, దాత, పుత్రుడు, పుత్రిక, సేవకుడు, భర్త, భార్య, లౌకిక జ్ఞానం, వృత్తి వీళ్ళెవరూ, ఇవేవీ కాదు నీవే నా రక్షవు. నీవు మాత్రమే నా సంరక్షకురాలవు ఓ భవాని" అని దీని అర్థం.

ఇప్పుడు సేవిత శివాని, పర్వత రాజు హిమవంతుడు, మహారాణి మైనావతిలు నందీశ్వరుని అనుసరించి దివ్యాత్ములకు, **1404** మంది సేవితలకు కన్యాపూజలు మరియు సుమంగళులకు కనకాచల ఆలయం వద్ద సువాసినీ పూజలు గావించారు.

"సంతానాన్ని పొందడం వంటి ప్రాథమిక లక్షణాల్ని కలిగిన స్త్రీ పురుషుల మధ్య చారిత్రాత్మక అంతరం ఏర్పడింది. లైంగిక అంతరాలు కొనసాగుతూనే ఉన్నాయి. స్త్రీని పురుషుడు ప్రధానంగా ఓ లైంగిక వాంఛాదృష్టితో చూస్తాడు. సమకాలీన సమాజం లైంగికోద్రేకంతో చెలరేగిపోవడం వలన స్త్రీల పట్ల అవాంఛనీయ, ప్రతికూల దురాగతాలు చోటుచేసుకొంటున్నాయి" అని గంగ అభ్యర్థన మేరకు వచించింది యోగిని జయ.

ఈ విశ్వంలో సమస్త సమస్యలకు సంప్రదాయానికి వ్యతిరేకంగా లైంగికానందం కోసం అర్రులుచాచడం, కళంకపూరిత ఆలోచనా విధానాలు కారణం. అజ్ఞానాంధకారం వలన అలుముకున్న పదార్థ వాంఛల నుండి సంపూర్ణంగా విముక్తులైతేనేగాని భగవత్సేవకు అర్హులు కారు. ఒకవేళ అలా చేయదలిచిన దివ్యానందాన్ని పొందడం సాధ్యం కాదు. స్త్రీ కుచములను, సన్నని నడుమును చూసి లైంగికోద్రేకానికి గురికావద్దు. ఇవి అశాశ్వతాలు. కాలంతో, వయస్సుతో శరీరకాంతి తరిగిపోతుంది. ప్రస్తుతం ఉన్న అంగసౌష్టవం, శరీరాకృతి కాలం గడుస్తున్నా కొద్దీ కళావిహీనమవుతాయి అని తెలుసుకోండి. కావున ఉప్పొంగుతున్న దురాలోచనలను అధిగమించాలంటే బ్రహ్మచర్యాన్ని పాటించండి.

యజ్ఞవల్క్యుడి ప్రకారం మనసా, వాచా, కర్మణ పవిత్రంగా ఉండాలి. సర్వకాల సర్వావస్థల యందు లైంగిక కామోద్రేకానికి గురికావద్దు.

వైదిక సిద్ధాంతాల ప్రకారం బ్రహ్మచర్యం యొక్క ప్రథమ దశలో వ్యక్తిత్వం మరియు ఆధ్యాత్మిక భావజాలం రూపుదిద్దుకుంటాయి. స్వచ్ఛతకు, శాంతికి, ఆనందానికి, వృద్ధికి తోడ్పడుతుంది ఈ దశ. లైంగిక కామోద్రేకాన్ని జయించి పవిత్ర జీవన గమ్యానికి సంసిద్ధులను చేసే దశ. అవివాహితులుగా మరియు లేదా లైంగిక వాంఛలకు దూరంగా ఉండే దశ. వధువు విషయంలో వివాహపూర్వ కన్యత్వాన్ని ఆదర్శప్రాయంగా పరిగణిస్తారు.

కుటుంబానికి, బంధువులకు, స్నేహితులకు మరియు సమాజానికి స్త్రీ చాలా ముఖ్యం. ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది. బాల్యంలో తల్లిదండ్రుల గారాలపట్టిగా ఉంటుంది. విద్యను అభ్యసిస్తుంది. తన వ్యక్తిత్వాన్ని రూపొందించుకుంటుంది. ఈ సృష్టిలో సంతానానికి ప్రథమ

గురువు స్త్రీ కావున విద్యావంతురాలైన స్త్రీ తన సంతానాన్ని ప్రయోజకులను చేయగలదు. కుటుంబాన్ని సమర్థవంతంగా నడుపగలదు. కుటుంబంలోనే గాక సమాజంలో సైతం అత్యున్నతమైన పాత్రను పోషిస్తుంది.

కావున, అవివాహిత కన్యలు ఆకర్షణలకు లోనుకావద్దు. భావోద్వేగాలను నియంత్రించుకునే సమర్థత కలిగి ఉండాలి. తన పట్ల, తన కుటుంబం పట్ల, తన స్నేహితుల పట్ల, సమాజం పట్ల నిజాయితీగా వ్యవహరించే స్త్రీకే విలువ, గౌరవం దక్కుతాయి. శరీరంలో నుంచి విషపూరితాలను ఎప్పటికప్పుడు తొలగించుకొని ఆయురారోగ్యాలతో వర్థిల్లాలి. అలాగే మనసులో విషభావజాలాన్ని భగవదారాధనతో కడిగేసుకొని స్వచ్ఛంగా, అకళంకంగా ఉండాలి. వివాహపూర్వ లైంగిక సంయమనం పాటించండి" అని పార్వతి అభ్యర్థన మేరకు తన భావాలను పంచుకుంది యోగిని జయంతి.

"అందరికీ వందనములు! యుక్తవయస్సులో వివాహానంతరం ఆమె సంరక్షణ బాధ్యతలు భర్తకు చేకూరుతాయి, ఆమె అవసరాలను, ఆశలను, ఆశయాలను గుర్తించి ఆమెను ప్రోత్సహించే బాధ్యత భర్త తీసుకుంటాడు. సాధారణంగా ఆమె గృహిణిగా ఉంటూ కుటుంబసభ్యుల బాధ్యతను, పిల్లల పెంపకం బాధ్యతను భుజానికెత్తుకుంటుంది. వృద్ధాప్యంలో పుత్రుల చెంత ఉండి ప్రశాంతమైన జీవితం గడుపుతుంది.

"ఈ కన్యాపూజ సమర్థవంతంగా ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మంచి నడతను, నడవడికను, క్రమశిక్షణను, వ్యక్తిత్వాన్ని ప్రసాదిస్తుంది. సౌమ్యభాషణను పెంపొందిస్తుంది. అపరిచితులను చూసి తరుచూ నవ్వడం, కనులు కలపడం వంటి చర్యలు చేయరాదు. ఒక కన్య ఎదగడానికి కావల్సిన సమస్త సద్గుణాలు కన్యాపూజ వల్ల ఒరవడుతాయి.

సౌశీల్యాన్ని, సౌహార్దతను, సహనాన్ని, మానసిక సమతుల్యతను, బాధ్యతలను నేర్పిస్తుంది, గుర్తుచేస్తుంది కన్యాపూజ" అని తన భావాలను ఏకపర్ణ అభ్యర్థన మేరకు వ్యక్తపరిచింది యోగిని సోమప్రభ.

"పవిత్ర హృదయులారా! అమ్మవారి అవతారాలు అనేకం ఉన్నాయి. ఆమె నిజంగా ఓ మహాద్భుతమైన దైవం. ఆ దివ్య మాత దివ్యావతారమే స్త్రీ. జననిగా, జవరాలిగా, సోదరిగా, సుపుత్రికగా ఎన్నో పాత్రల్ని పోషిస్తుంది. జీవితాన్నిస్తుంది. ప్రేమను పంచుతుంది, గౌరవాన్ని పెంచుతుంది, కృతజ్ఞురాలిగా ఉంటుంది, అందరినీ విశ్వసిస్తుంది. దయా, కరుణ, ధైర్యం, స్థైర్యం, ఔదార్యం కలిగి ఉంటుంది. భర్తకోసం, అత్తామామల కోసం, తల్లిదండ్రుల కోసం, సంతానం కోసం నిస్వార్థంగా, లాభాపేక్ష రహితంగా తన సమస్తాన్ని, సర్వస్వాన్ని ధారపోస్తుంది పడతి.

బాలాత్రిపురసుందరి మరియు కన్యాకుమారిల యొక్క అవతారాల వైశిష్ట్యాన్ని మనం ఇప్పుడు అవగతం చేసుకుందాం. చాలా, అంటే అష్టవర్షములు పైబడి పుష్పవతి కావడానికి సిద్ధంగా ఉన్న నిష్కపట బాలిక. ఆమె శరీర ఎదుగుదలతో పాటు అనంత వాంఛలకు ఆమె మనసు తహతహలాడుతుంది. అనవసరమైన వాంఛలను అణిచేస్తేనే అనంతమైన ఆనందం లభిస్తుంది. నిజాయితీగా, సౌమ్యంగా, మృదుభాషిణిగా ఉంటూ తన తల్లిదండ్రుల పట్ల, పెద్దలపట్ల గౌరవంగా మసలుకోవడంలోనే నిజమైన ఆనందం ఉంది.

దేవదేవి యొక్క ప్రత్యక్ష అవతారమే కన్యాకుమారి అని గుర్తుంచుకోండి. కావునే, బాలికలోని స్త్రీ శక్తిని పునరుద్ఘాటించడానికి, పునఃజ్ఞప్తికి తేవడానికి ఉద్దేశించిందే కన్యాపూజ. దేవీపూజలో ఓ భాగం కన్యాపూజ. కన్యలోని దివ్యశక్తులను అవగత పరిచి సమాజంలో వారికున్న స్థానాన్ని పదిలపరించి, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించుటకు కన్యాపూజలు దోహదపడతాయి. కన్యాపూజ ద్వారా దేవదేవిని ఆవాహనం చేసే బాలిక నిష్కామ, నిష్కపట మనస్కురాలై ఉండాలి.

స్వచ్ఛమైన మనసు, ఆత్మ కలిగినది కన్యాకుమారి. "నారీరూపం పతివ్రతం" అంటారు. శీలవంతులకు ఆదర్శం అదృష్ట దేవత విశ్వసనీయత. ఎల్లప్పుడూ భర్తకు సర్వవిధాలా అండగ ఉండడమే గుణవతి యొక్క మౌలిక సిద్ధాంతంగా ఉండాలి. గుణవంతురాలైన స్త్రీ నిస్వార్థంగా ఉండి అన్ని సందర్భాలలోనూ సంతృప్తికరంగా, ప్రీతికరంగా వ్యవహరించాలి. కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దడం, చక్కబెట్టడంలో నేర్పరియై ఉండాలి. ఆచారసంప్రదాయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఆమె మృదువుగా, ప్రసన్నంగా, నిష్కపటంగా జాగ్రత్తగా సంభాషించాలి. ఎల్లప్పుడు శారీరకంగా, మానసికంగా స్వచ్ఛంగా, పరిశుద్ధంగా ఉండాలి. కావున, సద్గుణవంతురాలనైన స్త్రీ భర్తతో సఖ్యతగా ఉంటూ ఆయనకు అనురాగ పూర్వకమైన సేవలు చేయాలి. కాబట్టి, సర్వకాల సర్వావస్థల యందు గుణవతిగా, శీలవతిగా, వ్యవహార దక్షురాలిగా మెలగాలి స్త్రీ.

ఈర్ష్యాద్వేషాలను నియంత్రించుకొని మృదువుగా, నిష్కపటంగా ఎలా భాషించాలన్నది భగవతిగా... సంతానానికి ప్రేమను, ఆప్యాయతను పంచి వారిని సజ్జనులుగా, సద్గుణవంతులుగా ఎలా తీర్చిదిద్దాలో భవానిగా... భర్తకు సేవ చేస్తూ ఆయన బంధువులతో ఆప్యాయంగా ఎలా మసలుకోవాలనే విషయాలను అంబికగా... భర్తను ప్రసన్నుడిని చేయుటకు వస్త్రధారణ ఎలా చేసుకోవాలో, అలంకరణ ఎలా చేసుకోవాలో లలితగా... ఎల్లప్పుడు భర్త అడుగుజాడల్లో ఎలా నడుచుకోవాలో గౌరిగా... ఆధ్యాత్మికపరమైన సాధన చేసుకోవడం, తదనుగుణంగా కుటుంబ సభ్యులను పూజాదికాలలో ఎలా నిమగ్నం చేయాలో రాజరాజేశ్వరిగా...చేసిన ప్రమాణాలను ఎలా పాటించాలో కాళిగా... అని బోధిస్తుంది ఆ జగజ్జనని" అని ఆలోచనలను ఏకపర్ణ అభ్యర్థన మేరకు అందరితో పంచుకుంది యోగిని విజయ.

"ఇక్కడితో అభిషేకం ముగిసింది" అని చెప్పింది సేవిత శివాని.

"యజ్ఞం అనగానేమి?" అని సేవిత శివానిని ప్రశ్నించింది ఏకపర్ణ.

"అగ్నిహోత్రుడికి సలిపే యజ్ఞం యొక్క వైదిక ప్రాధాన్యతను తెలుసుకో ముచ్చటగానున్నది" అని సేవిత శివానిని అభ్యర్థించింది పార్వతి.

"అగ్నిహోత్రిడికి సలిపే యజ్ఞం యొక్క వైదిక ప్రాధాన్యతను తెలుసుకో ముచ్చటగానున్నంది" అని సేవిత శివానిని అభ్యర్థించింది

పార్వతి.

"తప్పకుండా వివరిస్తాను! అష్టదిక్కులను పాలించే అష్టదిక్పాలకుల చర్యలు, క్రియలు జీవ-భూ-రసాయన చక్రాలతో సరిపోలి ఉంటాయి. అష్టదిక్పాలక మంత్రాలు అగ్నిహోత్రుడికి సమర్పించే హవిస్సుల వైశిష్ట్యాన్ని కలిగి ఉంటాయి. పురుషుడిగా, విష్ణువుగా, నారాయణుడిగా, సూర్యనారాయణుడిగా భక్తి శ్రద్ధలతో అగ్నిదేవుని నామోచ్చారణ, ధ్యానం, సమర్పణం మరియు యోగం... ఇలా అన్నింటి కలబోతే యజ్ఞం. వైదిక పద్దతిలో దీన్ని నిర్వహించాలి" అని వివరించింది సేవిత శివాని.

"సేవిత శివాని! అగ్నిహోత్ర హోమాన్ని ఎలా నిర్వహిస్తారు" అని ప్రశ్నించింది గంగ.

"గంగ ! సూర్యోదయాన మరియు సూర్యాస్తమయమున మూడు పవిత్ర అగ్నులతో రెండు నివేదనలు చేస్తారు. దేవయజ్ఞం, పితృయజ్ఞం మరియు దేహయజ్ఞం అనునవి మూడు యజ్ఞవిధులు. దైవార్చనను "దేవయజ్ఞం" అని, జననీజనకుల, గురువుల. శ్రేయోకాంక్షుల, పూర్వీకులకు చేసే ఉపచారాన్ని 'పితృయజ్ఞం' అని, మన మనుగడకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన ప్రతి ఒక్కరికే చేసే సేవను 'దేహయజ్ఞం' అని అంటారు.

ప్రజాపత్యేదం పఠిస్తూ యజ్ఞగుండంలో తిలము, బియ్యం, గోఘృతం ,ఔషధ సమిధల సమర్పణతో యజ్ఞం ప్రారంభమవుతుంది.

శ్రీమహావిష్ణువునకు పుష్పాలు మరియు తులసి పత్రాలను సమర్పిస్తారు. అనంతరం యజుర్వేదంలోని సూర్య, పురుష, శాంతి సూక్తాలను అద్భుతంగా, సుస్వరయుక్తంగా పఠిస్తూ పుష్పాలను సమర్పిస్తారు, హారతి చేస్తారు. ఈ అర్చనను శ్రీమహావిష్ణునకు అంకితం చేస్తారు.

తదనంతరం వెలుతురు, వేడిని ప్రసరిస్తూ సర్వదా ఆరోగ్యాన్ని ప్రసాదించమని ఇంద్రుడిని, సూర్యుడిని కొలుస్తారు. మానవస్వార్థంతో ప్రకృతి సమతుల్యత నిర్వీర్యమైనప్పుడు, కరువు కాటకాలు, అరిష్టాలు సంభవించినప్పుడు మానవాళిని రక్షించమనే కాంక్షతో వీరికి యజ్ఞం నిర్విహిస్తారు.

ఈ యజ్ఞ నిర్వహణ ఫలితంగా వరుణుడు కూడా ప్రసన్నుడై కరువును శమింపజేసి ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో దోహదపడుతాడు. వర్షాలను కురిపించి నీటి ఎద్దడిని నివారిస్తాడు. యజ్ఞసమయంలో సుస్వరంగా ఉచ్చరించే మంత్రాల ధాటికి, సమిధలు, గోఘృతం వల్ల ఉద్భవించే అగ్నిధాటికి ప్రకృతి ఉత్తేజితమవుతుంది. ఈ ఉత్తేజితమైన ప్రకృతి మూలాన మేఘాలు ఆవిర్భవిస్తాయి. మేఘావిర్భావంతో వరుణుడి రథం కదులుతుంది. ఫలితంగా కరువుని తదమట్టించే స్థాయిలో వర్షాలు కురుస్తాయి.

అగ్నిహోత్ర నిర్వహణను పర్యావరణ శుద్ధి ప్రక్రియగా పరిగణిస్తారు. ధ్వని మరియు వేడి ద్వారా అసామాన్యంగా ప్రకృతి సమతుల్యతను కాపాడే విధానం ఇది. రండి! దయచేసి అందరూ ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకోండి" అని యజ్ఞ వైశిష్ట్యాన్ని తెలిపి అందరిని పాల్గొనాల్సిందిగా అభ్యర్థించింది సేవిత శివాని.

అందరినీ యజ్ఞశాలకు తోడ్కొని వెళ్లాడు నందీశ్వరుడు.

విశ్వాన్ని సూచించే యజ్ఞగుండాలను అలంకరించడంలో నిమగ్నులై ఉన్నారు సేవితలు. చతుర్దశ రకాల ఇటుకలతో ఐదు వరసల ఇటుకలతో నిర్మితమై ఉన్నాయి యజ్ఞగుండాలు. దీని ఒడ్డూ పొడువు 10 క్యూబిట్లు ఉంటుంది. దీన్ని 'ఆత్మ' అంటారు. ఉత్తర, దక్షిణ దిశల్లో 6x6 స్క్వేర్ కూబిట్లతో రెండు వేదికలు నిర్మించబడ్డాయి. వీటినే ఉత్తర వేది, దక్షిణ వేది అంటారు. పడమర దిశలో 52x52 స్క్వేర్ కూబిట్లతో నిర్మంచిన వేదికను 'పుచ్ఛ' అంటారు. దీని ఎత్తు ఐదు కూబిట్లు ఉంటుంది. దీన్ని 'పంచచితిక' అంటారు.

హోమసామాగ్రిని అమరుస్తున్నారు కన్యాసేవితలు. ముఖ్యంగా పాలు, నూనె, 1008 పద్మాలు , స్వచ్ఛమైన నీరు, అతి ముఖ్యంగా మధువు, గోక్షీరం, గోపంచకం , గోమయంతో చేసిన దధి, గోఘృతం, మరియు గుడం వంటి వాటిని హోమసామాగ్రిగా వినియోగిస్తారు. అదనంగా హిమతైలం, మధుతైలం, మహాతైలం, వృక్షతైలం, సుగంధజలం, గంధం, ఔషధ మొక్కలు మరియు వేర్లు, ఎండుఫలాలు, అగరుబత్తులు, పసుపు, కుంకుమ, తిలబీజాలు, గుగ్గులు, హారతి కర్పూరం, పుష్పాలు, గంధపుచెక్క, కొబ్బరికాయ, సన్నబియ్యం, తాంబూలం, బింబ ఫలాలు, లవంగాలు, దాల్చిన చెక్క, అరుణవర్ణ వస్త్రం కూడా హోమసామాగ్రిగా వినియోగిస్తారు.

"ఓ దివ్యాత్ములారా! యజ్ఞగుండం భగవంతుని నోటి కుహరం వంటిది. వైదిక పద్దతుల అనుసారం దీనిలో ప్రతీరోజు ప్రాత: మరియు సాయంకాలల్లో హోమద్రవ్యాన్ని సమర్పిస్తారు. విశ్వాన్ని సూచిస్తుంది యజ్ఞశాల. 'యజ్ఞగుండం' విశ్వనాభికి సూచిక. తత్సంబంధిత దైవాన్ని ప్రసన్నం చేసుకునేందుకు శక్తుల్ని ఆవిర్భవింపజేయండంలో అత్యంత ముఖ్యపాత్ర పోషిస్తుంది యజ్ఞగుండం. వేర్వేరు ఆకారాలలో నిర్మించే యజ్ఞగుండాలు వేర్వేరు దేవతలను ఆకర్షిస్తుంది.

మహావేది అనగా యజ్ఞగుండం. యజ్ఞశాలకు సరిగ్గా మధ్యలో ఉంటుంది. దీనికి తూర్పున పద్మాకార యజ్ఞగుండం ఉంటుంది. ఉత్తరాన ఆరు అసమాన మాపకాలతో ఓ యజ్ఞగుండం, పడమటన ఓ యజ్ఞగుండం, దక్షిణాన యోని ఆకారంలో ఓ యజ్ఞగుండం, ఈశాన్యాన వృత్తాకారంలో ఓ యజ్ఞగుండం, ఆగ్నేయమున త్రిభుజాకారంలో ఓ యజ్ఞగుండం, నైరుతిన అర్ధచంద్రాకారంతో ఓ యజ్ఞగుండం, వాయువ్యమున అష్టఅసమాన దిక్కులతో అష్టభుజి యజ్ఞగుండం ఉన్నాయి.

చతుర్ముఖత్రిభుజాకారంలో ఉండే యజ్ఞగుండాలు శక్తులను జనింపజేసి, విద్యుదావరణాన్ని వికేంద్రీకరిస్తాయి. ఫలితంగా శక్తులు బహుదిక్కులకు ప్రసరిస్తాయి. యజ్ఞగుండం యొక్క ఆకారం శక్తిక్షేత్రాలను పుట్టిస్తుంది, శక్తిని నిల్వచేస్తుంది. ఈ క్షేత్రాలు క్రిమీనాశక, క్రిమీనిరోధక ఉష్ణసమతుల స్థితి లక్షణాలను కలిగి ఉంటుంది. యజ్ఞగుండం ఓ శక్తి జనక యంత్రంగా పనిచేస్తూ పరిసరాలకు శక్తిని విస్తరిస్తుంది. నింగి, నేల,

నిప్పు, నీరు, జలం అనే పంచభూతాలను ఉత్తేజితం చేస్తుంది.

అగ్నిదీపనంతో యజ్ఞగుండము విశ్వశక్తిని విడుదల చేస్తుంది. ఈ విశ్వశక్తి గాలిలో కలుస్తుంది. జ్వలిస్తున్న అగ్ని దృశ్యమాన మరియు పరారుణకాంతిని ఆవిర్భవింపజేసే ప్రతిచర్యిత వాయువులు మరియు ఘనపదార్ధాల మిశ్రయాన్ని కలిగి ఉంటుంది. ఈ రకపు దహన ప్రక్రియలో సాధారణ శక్తి పొగరూపంలో సానుకూలశక్తిగా మారుతోంది. ఈ ధూమం (పొగ) వాతావరణంలోకి ప్రసరితమై గొలుసు కట్టు చర్యలకు దారితీస్తుంది. నల్లటి పొగ రూపంలో ప్రతికూల శక్తులు నశిస్తాయి.

అధిక ఉష్ణం ద్రవ్యంలో (పదార్ధంలో) రసాయన మార్పులు తెస్తుందన్న విషయం విదితమే. ఫలితంగా ఆ పదార్ధం యొక్క అసలు లక్షణాలు కూడా మార్పునకు గురి అవుతాయి. వేర్వేరు పదార్ధాల దహనం ద్వారా కొత్త పదార్ధాలు జనితమవుతుంటాయి. హోమం యొక్క ప్రధాన ఉపయోగం వాయు శుద్ధీకరణ. అధిక ఉష్ణానికి యజ్ఞ ప్రదేశంలోని గాలి ఊర్ధ్వదిశగా ప్రసరితమవుతుంది. పరిసరాలు స్వచ్ఛమైన గాలితో నిండుతాయి. అగ్ని యొక్క అధికోష్ణం కారణంగా ఈ గాలి క్రిమిరహితంగా, స్వచ్ఛంగా మారుతుంది. వాయు శుద్ధీకరణతో పాటు జల, భూశు ద్ధీకరణ కూడా గావిస్తుంది యజ్ఞం. ఫలితంగా మేఘాలు ఏర్పడతాయి. వర్షం కురుస్తుంది. పంటలు పండుతాయి. జీవజాతుల కడుపులు నిండుతాయి. అంతటా ఆరోగ్యం వెల్లివిరుస్తుంది. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తొణికిసలాడుతుంది. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. సంపద సమకూరుతుంది. వ్యక్తులు ఆనందంగా ఉంటారు. కుటుంబాలు ఆనందంగా ఉంటాయి. సమాజం ఆనందంగా ఉంటుంది. సమస్త విశ్వమే ఆనందమయం, పరమానందమయం అవుతుంది. మొత్తంగా యజ్ఞం శ్రేయస్సును ప్రసాదిస్తుంది. మానవ కల్యాణానికి తోడ్పడుతుంది" అని చెప్పింది సేవిత శివాని.

"దయచేసి యజ్ఞంలో ఔషధభరిత ఎండు వేర్లు, మొక్కలు మరియు పరిమళభరిత పుష్పాల యొక్క ప్రాముఖ్యతను వివరించుము" అని సేవిత శివానిని కోరింది ఏకపత్ల.

" పరిమళభరిత పుష్పాలు వాటి పరిమళాలను నలు దిక్కులా వెదజల్లి ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. మనస్సుని, హృదయాన్ని తుల్యమానం చేస్తాయి. నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. ఆయుర్వేద సిద్ధాంతాల ప్రకారం శక్తిని పుట్టిస్తాయి. శరీరం యొక్క ఈ అద్భుతశక్తిని జీవద్రవంగా కొలుస్తారు. జీవశక్తి యొక్క ద్రవం ఓజశ్శక్తి అని ఆయుర్వేద సాధకులు నిర్వచిస్తుంటారు. సరిపడ స్థాయిలో ఓజశ్శక్తి వ్యాధులను నిరోధిస్తుంది, దాని లోటు వ్యాధులకు దారితీస్తుంది.

నీటి కలువలు, నీలి పద్మాలు, మొగ్గ, చంపక, చమేలి, గంధరాజ, కేసర, కుముద, కుంద, మాలతి, మందిర, పున్నాగ, వకుళ మరియు యుతిక వంటి నానావర్ణ పరిమళ భరిత పుష్పాలను హోమంలో వాడుతారు.

అర్జున, అమలక, కలబంద, అశ్వగంధ, బ్రహ్మి, గోటుకొల, గుడుచి, గుగ్గులు, హరితకి, జటామాంసి, కపికచ్చు, కవ-కవ కుష్ఠ, నిర్గుండి, పిప్పళి, ప్రవల, సల్లకి, శింకపుష్పి, శతావరి, శిలాజిత్, త్రిఫల, తులసి, నల్ల మిరియాలు మరియు జాజికాయ వంటి ఔషధ మూలికలను కూడా యజ్ఞంలో వాడుతారు" అని వివరించింది సేవిత శివాని.

"ఓ అకళంక సేవిత శివాని! దైనందిన జీవితంలో ఈ మొక్కల యొక్క ఉపయోగాలు దయచేసి వివరించుము" అని మరో వివరణను అభ్యర్థించింది ఏకపర్ణ.

సేవిత శివాని ఒక్కో మూలిక గురించి ఇలా వివరించసాగింది.

హృదయ క్రియోత్తేజ కారిణిగా పనిచేస్తూ ఆయుష్షును పెంచుతుంది అర్జున.

కణజలాలను శక్తివంతం చేసి, దోషాలను సమతుల్యం చేసి ఓజశ్శక్తిని పెంచుతుంది అమలక.

మనసును, శరీరాన్ని ఉత్తేజితం చేస్తుంది అశ్వగంధ. కండరాలను, స్నాయువులను, అస్థికలను, నాడులను పోషించి బలోపేతం చేసి ఓజశ్శక్తిని, తేజశ్శక్తిని పెంచి రోగనిరోధక శక్తిని సమకూరుస్తుంది. కీళ్ళవాతంలో, నాడీ జనిత నొప్పులలో ఆందోళనలో నిద్రలేమిలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఏకాగ్రతను, ధ్యానాన్ని పెంచుతుంది. గాఢ నిద్రలోకి పుచ్చుతుంది.

శిరస్సు మరియు కంఠం నుంచి కఫం తొలగింపులో అద్భుతంగా పని చేసే మూలిక మృదుఫలం. మనసును, జ్ఞానేంద్రియాలను ఉ త్తేజపరుస్తుంది.

శిరస్సు, కంఠం మరియు ఊపిరితిత్తుల నుంచి జిగట ద్రవాన్ని తొలగిస్తుంది పస. ఇది కూడా మనస్సును, జ్ఞానేంద్రియాలను ఉ త్తేజపరుస్తుంది.

నిద్రాకారిణిగా, కండర ఉపశమన కారిణిగా, నొప్పి నివారిణిగా మూత్ర విసర్జన ఉత్తేజకారిణిగా, సమతులకారిణిగా మనోశీతల కారిణిగా పనిచేస్తుంది బ్రహ్మి.

కణజాలాలు మరియు నాడుల నుంచి వేడి మరియు విష పదార్థాలను తొలగిస్తుంది గుడూచి. మనసును శుద్ధిచేసి ప్రశాంత పరుస్తుంది. పిత్త గుణాన్ని ఉత్తేజితం చేసి తేజశ్శక్తిని సమతుల్యం గావిస్తుంది.

స్నాయువులు, అస్థికలు మరియు కండరాల క్రియాశీలత్వాన్ని మెరుగుపర్చడంలో అద్భుతంగా పనిచేస్తాయి గుగ్గులు. కీళ్ళనొప్పులకు ప్రధాన ఔషధంగా దీన్ని వాడతారు. హృదయోత్తేజకారిణిగా పనిచేస్తుంది. కొవ్వున కరిగిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కణజాలాలను ఉత్తేజపరుస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. మస్తిష్కము మరియు నాడీకణజాల లక్షణాలను పెంపొందించి ఆహ్లాదపు అనుభూతిని ఇస్తుంది జటామాంసి.

ఓజశక్తిని, తేజశ్శక్తిని పెంచుతుంది. కపికచ్చు  కణజాలాలు, నాడీ మరియు పునరుత్పత్తి వ్యవస్థతను ఉత్తేజితం  చేస్తుంది. ఈ మౌలిక. వణుకు మరియు పక్షవాతం వంటి వాత్త దోషాలను నివృత్తి చేస్తుంది.

రక్త ప్రసరణను పెంచి కండర అస్థిక మరియు నాడీ వ్యవస్థల నొప్పుల నుంచి ఉపశమినాన్నిస్తుంది. కవ..కవ. వాతహారిణిగా పనిచేస్తుంది. వ్యాన వాయువును ఉత్తేజితం చేసి గాఢ నిద్రను కలిగిస్తుంది ఈ మూలక.

గుగ్గులు మరియు సల్లకి వలెనే గోపరసమూలక కూడా కండరాలకు , కీళ్ళకు, అస్థికలకు రక్త ప్రసరణను పెంచి నొప్పులను, గాయాలను మాన్పుతుంది. రక్త శుద్ధిని ,ద్రవ శుద్ధిని గావిస్తుంది. ఋతుస్రావాన్ని మెరుగుపరుస్తుంది. స్త్రీ జననాంగ వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది.

ఎముకలలో, కీళ్ళలో విషపదార్థాలను తొలగించి నొప్పులను, మంటలను నివారిస్తుంది.

కాలేయాన్ని, రక్తాన్ని పునరుద్ధరిస్తుంది నేల ఉసిరి అస్థికలను, దంతాలును, చిగుళ్లను మరియు కేశములను శక్తివంతం చేసే గుణాలు కలిగి ఉంటుంది ప్రవలం. పిత్తహారిణిగా పని చేస్తూ ఓ జశ్శక్తిని పెంచుతుంది.

శరీరాంతర్గత అవయవాల గాయాలను మాన్పడంలో బహుశ్రేష్ఠగా పని చేస్తుంది సల్లకి. పిత్తకారణంగా ఉత్పన్నమయ్యే మంట నొప్పుల నివారణంలో దివ్యంగా పనిచేస్తుంది ఈ మౌలిక.

అద్భుతమైన మనోద్దీపన కారిణిగా పనిచేస్తుంది. శంఖ పుష్పి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను, జ్ఞానేంద్రియాలను, మస్తిష్కాన్ని  ఉత్తేజపరుస్తుంది.

హృదయ శీతల కారణిగా పనిచేస్తుంది శతావరి.అశ్వగంధ వలెనే సాధారణంగా దీన్ని వినియోగించ్చు. స్త్రీ జననాంగ వ్యవస్థ మీద ప్రత్యేక పనితనాన్ని చూపిస్తుంది. కణద్రవాన్ని ఉత్పత్తి చేసి నిర్జలీకరణను నియంత్రిస్తుంది.

సకల రోగనివారిణిగా పనిచేస్తుంది. శిలాజిత్. వాత, కఫ సంబంధిత వ్యాధులలో, మూత్రాశము వ్యాధులలో మేధమేహం,   ఉబ్బసం వాంటి వ్యాధులలో దివ్యషధంగా పనిచేస్తుంది.

అదో దిశగా పయనించే అపాన వాయువును నియంత్రిస్తుంది. త్రిఫల. జీవక్రియను తుల్యమానం చేస్తుంది. అస్థికలకు , నాడులకు పోషకాలను సమకూరుస్తుంది.

మనోశీతల కారణిగా పనిచేస్తుంది తులసి. శ్వాస సంబంధిత, హృదయసంబంధిత వ్యాధులను ప్రముఖంగా నివారిస్తుంది. రోగ నిరోధక  శక్తిని  పెంచి  సర్వ రోగ నివారిణిగా పని చేస్తుంది.

త్రిఫల, హరితకి, కలబంద వంటి మూలికలు విసర్జక వ్యవస్థలను ఉత్తేజితం చేసి వ్యర్థాలను తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తాయి.

ఏలకులు, శొంఠి,అల్లము,ఆవాలు, జీలకర్ర నల్ల మరియాలు, జాజికాయ మొదలైన మూలకలు జీర్ణశక్తిని పెంచుతాయి.

దాల్చినచెక్క, నిర్గుడి, అర్జున, గుగ్గులు, హరిద్ర, గుడూచి, కవ-కవ వంటి మూలికలు రక్త ప్రసరణను పెంచుతాయి.

తులసి, హరితకీ, మృదుఫలం వంటి మూలికలు స్వరహెచ్చునకు ఉపకరిస్తాయి. కాసాన్ని తగ్గిస్తాయి, శక్తిని పెంచుతాయి.

హోమంలో వినియోగించే పదార్థాల ప్రాముఖ్యతను సేవిత శివాని నుంచి తెలుసుకొని అత్యంత ప్రసన్నులయ్యారు దివ్యాత్ములు.

యజ్ఞానికి కావల్సిన సమస్త ఏర్పాట్లను పూర్తిచేశారు. కన్యా సేవితలు. యజ్ఞస్థలాన్ని పవిత్రం చేసుకొమ్మని అందరినీ అభ్యర్థించింది సేవిత శివాని.

నందీశ్వరుని దివ్యాశీస్సులు పొంది అగ్నిహోత్రాన్ని వెలిగిస్తున్నారు ఋషిక సుదితిరాంగీరస మరియు ఋషిక వాగాంభృణి. వారు అలా అగ్నిహోత్రాన్ని జ్వలింపజేస్తుండగా “ ఐం హ్రీం ఐం క్లీం ఐ” అంటూ బీజాలను ఉచ్చరించింది సేవిత శివాని.

ధాను, శేవత, వింద్యావళి మరియు దేవాంబ అను సుమంగళులు గోమయాన్ని, బియ్యపు పిండిని, సుగంధ చూర్ణాన్ని గంధపు చూర్ణాన్ని, నువ్వులను సమ్మి శ్రితం చేసిన పిడకను యజ్ఞగుండం ముందు పెట్టారు. వీటితో సహా బియ్యాన్ని, దర్భ పోచను, మామిడి కొమ్మలను, పరిమళభరిత పుష్పాలను, నవధాన్యాలను సైతం అగ్నికి సమర్పించారు.

సుమంగళి అంజన మరియు సుమంగళి సింహిక అగ్నిహోత్రానికి గంధము, కుంకుమ, పసుపు, అక్షతలు సమర్పించారు.

గోఘృతం మరియు హోమ చెర్వు సమర్పణకు స్రువ, స్రుక్కులను ప్రక్షాళన చేసి సిద్ధంగా ఉంచారు ఋషికలు.

యోగిని సోమప్రభ స్రుక్కులో హోమాచెర్వుని ఎడమ చేతితో మరియు యోగిని జయ గోఘృత్తాని కుడి చేత పట్టుకున్న స్రువలో తీసుకొని అగ్నికి సమర్పించారు.

ఈ దివ్య యజ్ఞ క్రతువులో పాల్గొన్న సర్వులూ నందీశ్వరుని అనుసరిస్తూ ఇలా ప్రార్థించారు.

“ఓ అగ్నిదేవా! మాకందరికీ జ్ఞాన మార్గాన్ని చూపించు. మమ్మల్నందరికీ నీ కృపాకటాక్ష వీక్షణాలతో దీవించు. ఆయురారోగ్యాలను ప్రసాదించు. మాలోని అరిషడ్వర్గాలనే మలినాల్ని దహించువేయుము. మమ్మల్నందరినీ ముక్తి మార్గాన పయనింపచేయుము.

హే భగవాన్! అగ్ని దేవా! ఈ సృష్టి ఆరంభం నుంచి నీవున్నావు. ఈ యజ్ఞానికి దైవానివి నీవు. సమస్త ఋతువులలో మాచే పూజలందుకొను యోగ్యుడవు. విశ్వాన్ని అలంకరించి ఉన్న గ్రహాల ఉనికి నిలబెట్టే నిన్ను సృష్టించిన ఆ విధాతకు ధన్యవాదములు. తనయుడి వద్దకు తండ్రి వచ్చునట్టు నీవు వద్దకు రా. నీలో మమ్మల్ని ఐక్యం చేసుకో. ధర్మ బద్ధమైన జీవితాన్ని మాకు ప్రసాదించు. మా మస్తిష్కాలలో ప్రతినిత్యమూ ఉన్నతమైన ఆలోచనలు జనించేలా వరమొసగుము. మమ్మల్ని ఎల్లప్పుడు బాహ్యాంతర దుష్ట శక్తుల నుండి రక్షించి దివ్య తేజాన్ని

మాలో నింపుము. మాకు మనశ్శాంతి ప్రసాదించుము. మమ్మల్ని పోషించుము. జీవన పోరాటంలో మాలో ఆత్మస్థైర్యాన్ని నింపుము. మాలో ధర్మపరాయణత్వాన్ని పెంపొందించుము. అశ్వాల్లా ఉరకలు వేసే ఆలోచనల వేగాన్ని నియంత్రించే రథసారథిపై మాకు స్థిరత్వాన్ని ప్రసాదిచుము. భూమ్యాకాశాలు మమ్మల్ని ఎల్లప్పుడూ కరుణించేలా చూడుము".

ఇలా ప్రార్థన ముగించి మంత్ర పఠనం మొదలు పెట్టారు అందరూ. ఇప్పుడూ కూడా అందరూ నందీశ్వరునే అనుసరిస్తున్నారు. స్రుక్కుస్రువలలో గోఘృతాన్ని తీసుకొని ముని వ్రేళ్ల మధ్య హోమద్రవ్యాలను పట్టుకొని... " ఓ అగ్నిదేవా! సమస్త సృష్టిలో నీవున్నావు. ఈ శరీరం నీకు సమర్పించబోయే సమిధ. ఈ సమిథ పట్ల దయ కలిగి ఉండుము. మా జీవితాలను ప్రకాశవంతం చేయుము. సత్సంతానాన్ని, సునాయస జీవితాన్ని, ఆరోగ్యకర ఆహారాన్ని, దివ్య ఆధ్యాత్మిక జ్ఞానాని ప్రసాదించి మమ్మల్ని జీవితంలో ముందుకు నడిపించుము" అని ప్రార్థించారు.

ఈ యజ్ఞవిధిలో అందరూ నందీశ్వరునే అనుసరిస్తున్నారు. వారంతా వారి శరీరాంగాలను పవిత్ర జలంతో స్పృశిస్తూ... "భగవన్నాను స్మరణతో మా వాక్కు పవిత్రమవుగాక. మా శ్వాస, మా చూపు, మా వినికిడి నిత్యమూ ఆ సర్వేశ్వరునే తలచుగాక. శరీరంలోని శక్తి ఆ విశ్వజనకునకే అర్పితమవుగాక. మా స్థూల శరీరం మరియు సూక్ష్మ శరీరం ఎల్లప్పుడూగా ఉండుగాక" అని ప్రార్థించారు.

ఇప్పుడు కుడి అరచేతిలో నీటిని నింపి, యజ్ఞగుండం పై చిలకరిస్తూ... " ఓ అగ్ని దేవా! త్యాగమయ జీవితానికి మమ్మల్ని ప్రేరేపించు. దివ్యమైన భవిష్యత్తును మాకు ప్రసాదించు. ఈ దివ్య జలం మా దేహమాలిన్యాలనే గాక మనోమాలిన్యాలను కూడా ప్రక్షాళన చేయుగాక. వాగ్దేవత మాకు మధురమైన వాక్కును ప్రసాదించు గాక. అనునిత్యం పవిత్రమైన ఆలోచేనలే మా మస్తిష్కాలలో రివ్వున తిరుగుగాక" అని ప్రార్థననొసిగారు.

ఈ యజ్ఞ విధిలో పాల్గోన్న వారందరూ నందీశ్వరునే అనుసరిస్తున్నారు. ఇప్పుడు వారంతా స్విష్టకృత క్రతువును పాటిస్తూ "ఓ అగ్నిదేవా! మా సమస్త వాంఛలను నెరవేర్చి మమ్మల్నందరినీ సంతృప్తి పరుచుదువు గాక మాలో అహాన్ని తుదముట్టించి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని, మహోన్నతమైన ఆలోచనలను నిర్మితవుగాక ధర్మమార్గాన పయనించే వారందరికీ విజయం చేకూర్తువు గాక. మా సర్వ దోషాలను, తప్పులను మన్నించి మమ్మల్నందరినీ చిరకాలం నీ చల్లని చూపులతో దీవింతువుగాక" అని సంపూర్ణ భక్తి భరిత హృదయముతో ఆ అగ్ని దేవుని మనసారా ప్రార్థించారు వారందరూ.

"ఓం సర్వంపై పూర్ణం స్వాహా" అంటూ ప్రతిసారీ అగ్నికి ఆజ్యాన్ని సమర్పిస్తూ మూడు సార్లు ఉచ్చరించారు. అంతా సవ్యంగా ఉన్నది! అంతా సంపూర్ణమయ్యింది! ఈ యజ్ఞ క్రతువు యొక్క సవ్యత మరియు సంపూర్ణత్వం వ్యక్తిత్వంలో భాగమవుగాక. అగ్నిదేవా! నీవు అంగరక్షకుడివి. దివ్యమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి దీర్ఘాయువు ప్రదాతవు నీవు. శ్రేష్ఠత్వానికి మూలం నీవు. నీ శ్రేష్ఠత్వపు కిరణాలు మాపై ప్రసరించు. మా శీలంలో వ్యక్తిత్వంలో ఎటువంటి అంతరం ఉన్నా దివ్యత్వంలో, పవిత్రతో దాన్ని పూడ్చివేయుము. మా వాక్కును సంపూర్ణత్వాన్ని సంతరించుకోనిమ్ము. మా శ్వాసను, వీక్షణాన్ని, శ్రోత్రాన్ని కూడా సంపూర్ణత్వంతో నిండనిమ్ము. మా హస్తాలను శక్తివంతం కానిమ్ము. శాంతి కోసం తపించే మా దాహాన్ని తీర్చే నీటిని ప్రవహించనిమ్ము. చెట్టు మరియు వృక్షాలను శాంతియుతమైన మానవాళికి చల్లని నీడనివ్వనిమ్ము. అందరి విద్వాసుల, పండితుల మనసులను శాంతితో నిండనిమ్ము. శాంతికి ఆధారం, మూలం భగవంతుడు. ఆయన దివ్యబోధనలు కూడా శాంతి మార్గాన్నే సూచిస్తాయి. ఆ శాంతి ఈ విశ్వం యొక్క ప్రతీ మూలను ప్రభావితం చేయుగాక. అంతటా శాంతిని, కేవలం శాంతిని మాత్రమే అలుముకోనిమ్ము. ఆ శాంతి మాకునూ లభించుగాక.

ఈ యజ్ఞవిధిని నిర్వహిస్తున్న వారందరూ నందీశ్వరునే అనుసరిస్తూ... స్వర్ణ కలశంలో గోఘృతం సమర్పణ లభించే అంతిమ ఫలాలను అందుకోడానికి అందరూ చేతులు కలిపారు. తదనంతరం యజ్ఞగుండం చుట్టూ ప్రదక్షిణలు గావించారు.

యజ్ఞ క్రతువునకు ప్రసన్నుడైన అగ్ని సప్తజిహ్వారూపధారియై... అజారథంపై సోమామృతంతో నిండిన స్వర్ణ కలశాన్ని మోస్తూ... "ఓ నందీశ్వరా! మీ యజ్ఞక్రతువునకు అత్యంత ప్రసన్నుడనయ్యాను. ఈ సందర్భంగా దివ్యాత్ముల దర్శనం దొరికిన నేను నిజంగా అదృష్టవంతుడను" అని వచించి... దివ్యాత్ముల వద్దకు వెళ్ళి, స్వర్ణ కలశాన్ని పర్వత రాజు హిమవంతునకు ఇచ్చి అత్యంత గౌరవముతో వారికి పాదాభివందనం గావిస్తూ... "ఓ పర్వతి రాజశేఖరా హిమవంతా! నిత్య సౌభాగ్యవతి మైనావతి! 'అనంత యశోవద్భవ' అన్న దీవెనతో నందీశ్వరుడి నుంచి స్వీకరింపబడినది ఈ సోమామృతము. దీనిని దివ్యాత్ములతో పంచుకున్నప్పుడు పరిశుద్ధమవుతుంది. యోగినులు, యక్షిణులు, ఋషికలు, సుమంగళులు మరియు సేవితలలో పంచుకున్నప్పుడు పవిత్రమవుతుంది. ఈ సోమామృతము ఆయురారోగ్యఐశ్వర్య సంపత్కీరులను ప్రసాదిస్తుంది" అని చెప్పి అంతర్వింతమయ్యాడు అగ్ని.

అక్కడ కూడిన వారందరిపై తూర్పు నుండి ఇంద్రుడు, దక్షిణం నుంచి యముడు, నైరుతి నుంచి నిర్పతి, పడమట నుంచి వరుణుడు, ఉత్తరం నుంచి కుబేరుడు, ఈశాన్యం నుంచి ఈశానుడు దీవెనలు వర్షం కురిపిస్తున్నండగా "అనంత యశోద్భవ" అంటూ దివ్య సోమామృతాన్ని అందరికీ పంచుతున్నాడు నందీశ్వరుడు.

" ఓ సేవిత శివాని! కన్యాపూజ నిర్వహణ పట్ల అందరూ సంతోషంగా ఉన్నారు. ఇది దేవీపూజలో ఓ భాగం. బాలికలో నిక్షిప్తమై ఉన్న స్త్రీ శక్తిని గుర్తించి సమాజంలో వారి అత్యున్నత ప్రాముఖ్యతను తెలియజెప్పడమే కన్యాపూజ యొక్క ముఖ్యోద్దేశం. "మహామాయ"కు ప్రతిరూపం స్త్రీ. ఆ జగదీశ్వరి రూపాలు వేరైనా అన్నింటి స్ఫూర్తి ఒక్కటే. మానవ జీవితం ధర్మ, అర్థ, కామ, మోక్షం అను చతుర్ముఖాలతో కూడుకున్నదని మీకు విదితమే. దైనందిన జీవితంలో వీటిని పాటించడం అంత సులువు కాదు. వీటిల్లో ప్రతీఒక్కటి జీవతంలో భాగం.

వాస్తవానికి కన్యపూజ... మానవ జీవితంలో ధర్మార్థకామమోక్షములను సమీకృతంగా, స్పష్టమైన మనుసుతో మనషులను ముందుకు

నడిపే ప్రక్రియ. కావున, మహిషాసుర మర్దినిగా జనన్మాత దివ్యావతారం యొక్క ప్రాముఖ్యతను అవగతం చేసుకొండి. నవరాత్రి ఉత్సవంలో అత్యంత పవిత్ర పర్వదినాలైన అష్టమి మరియు నవమి నాడు ఆచరించే సంప్రదాయాలలో కన్యాపూజ ఓ భాగం కావాలి. ఈ పది రోజుల ఉత్సవంలో రోజుకో అవతారం చొప్పున దశావతారాల్లో పూజలందుకుంటుంది జన్మాత.

మొదటి రోజు కనక దుర్గగా, రెండవ రోజు బాలికకు ప్రతీక అయిన బాలా త్రిపుర సందరిగా, మూడవ రోజు వేదమాతయైన గాయత్రి దేవిగా, నాల్గవ రోజు సమస్త జీవులనూ పోషించే అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు ఇచ్ఛ, చైతన్య జ్ఞాన శక్తి అవతారమైన లలితా త్రిపుర సుందరి దేవిగా, ఆరవ రోజు సంపదకు, విజ్ఞానానికి, వృద్ధికి, సౌభాగ్యానికి ప్రతిరూపమైన శ్రీమహాలక్ష్మీదేవిగా, ఏడవరోజు జ్ఞానం, సంగీతం, లలిత కళలు, వాకు, శబ్దం, విజ్ఞానానికి శ్రీమహాసరస్వతిగా, ఎనిమిదవ రోజు సృష్టి, స్థితి, లయలకు కారణమైన జగజ్జనని దుర్గాదేవిగా, తొమ్మిదవ రోజు అతి భీకర, భీతావహ అవతారమైన మహిషాసుర మర్థినిగా, పదవ రోజు రాజరాజేశ్వరి దేవిగా పూజలందుకుంటుంది ఆ జగదేక మాత. దుష్టత్వంపై శిష్టత్వం యొక్క విజయానికి సూచికగా విజయదశమి వేడుకను జరుపుకుంటారు.

“నందీశ్వరా! మేము అదృష్టవంతులము! మా కన్యా సేవితలు మహిషాసుర మర్థినిపై నృత్య రూపకాన్ని ప్రదర్శించబోతున్నారు. ఆ దివ్య నృత్య రూపకాన్ని తిలకించి మమ్మల్నందరినీ దీవించ ప్రార్థన” అని నందీశ్వరుడికి పాదాభివందనం గావించి అభ్యర్థించింది సేవిత శివాని.

ఆమె అభ్యర్థనకు అమితంగా ప్రసన్నుడైన నందీశ్వరుడు నాట్యమందిరంలో ప్రదర్శించబోయే నృత్య రూపకాన్ని తిలకించేందుకు అంగీకరించాడు. అందరితో సహా నందీశ్వరుడు యజ్ఞశాల యొక్క వాయువ్య దిశకు కదిలాడు.

# 15. దివ్య నృత్య పర్వము

శివతాండవ స్తోత్రానికి ప్రేరేపితుడై నాట్య కళను అభ్యసించాడు నందీశ్వరుడు.

“జటాటవీ గలజ్జల ప్రవాహపావిస్థలే
గలేవలంబ్యలంబింతాం భుజంగ తుంగ మాలికాం
ఢమడ్డమడ్డ మన్నినాద వడ్డమర్వయ:
చకార చండ తాండవం తనోతున శ్శివశ్శివమ్ ॥

అంటూ నెమ్మదిగా స్తోత్రాలాపన గావించాడు నందీశ్వరుడు.



F32 http://sivkishen.wikia.com/wiki/File:Dancing_Lord.JPG

శివుడి జట అనే అరణ్యంలో పవిత్రమైన నది హోయలొలికిస్తూ, ఇంపుసొంపుగా ప్రకృతి యొక్క శోభను ఇనుమడింపజేస్తూ వీక్షకులను విస్మయ పరుస్తూ, భక్తులలో భావావేశం రగిలిస్తూ గలగలమంటూ, జలజలమంటూ పరవళ్లు త్రొక్కుతూ, ఉరకలు వేస్తూ, ధీర గంభీరంగా ప్రవహిస్తూ నీలగ్రీవుని గ్రీవమును తడుపుతూ ఎలా పారుతుందో వివరిస్తుంది ఈ స్తోత్రం. మన్మధుని దహించి వేసిన ఆ విరూపాక్షుని లలాటము ఎగిసిపడుతున్న అద్భుత కాంతిమయ అగ్నిలా ప్రకాశిస్తోంది. చల్లని అమృతం వంటి నెలవంకను సమానత్వ భావానికి సూచికగా ఓ దివ్యాభరణంలా శిఖపై ధరించి శిశిశేఖరుడగా కీర్తి గాంచాడు ఆ సృష్టికారకుడు. పడగపై మిలమిల మెరుపులతో మణి కలిగి ఉన్న విషసర్పాలను మెడ చుట్టూ అలంకరించుకుని నాగేంద్రహారుడిగా ఖ్యాతిగాంచాడు ఆ లయకారకుడు. పడగపై మిలమిల మెరుపులతో మణి కలిగి ఉన్న విషసర్పాలను మెడ చుట్టూ అలంకరించుకొని నాగేంద్ర హారుడిగా ఖ్యాతిగాంచాడు ఆ స్థితికారకుడు. విషనాగులకు, పుష్పహారాలకు మధ్య తన మదిలో ఎటువంటి తారతమ్యాలు లేవని... సృష్టిలో సమస్తం తనకు సమానమే అన్న భావన తొణికిసలాడేట్టు కాలనాగులను పుష్పహారాలుగా ధరించి సమభావానికి నిలువుటద్దంలా, నిండైనవిగ్రహంలా వెలుగొందుతున్నాడు ఆ లయకారకుడు. త్రిపురను సంహరించి గజాసురునికి విముక్తి ప్రసాదించిన ఆకాశంలో విహరిస్తున్న సర్పం యొక్క శ్వాసతో శివుడి లలాటంలోని అగ్ని అపరిమితంగా రగులుతున్నది. అమితమైన కరుణ కలిగినటువంటి ఆ పరమశివుడు గజాసురుని యొక్క చర్మాన్ని భుజాలపై ధరించి మరియు కపాలగుణములను మెడలో హారంగా ధరించి బంధవిముక్తి కారకుడిగా నిలుస్తున్నాడు. అనునిత్యం ప్రవహించే పుష్ప సెలయేటితో అలంకరించబడ్డ ఆ పరమపురుషుని, దివ్య జగదీశ్వరుని పాదముద్రలకు ఇంద్రాది దేవతలు భక్తితో సాష్టాంగ వందనములు గావిస్తూ ఆయన దివ్య ఆశీస్సులను అభ్యర్థిస్తున్నారు. అమావాస్య రాత్రి బహుపొరలతో దట్టంగా అలుముకున్న మేఘాల మాదిరి ఉండి నీలి పద్మములా వికసించి ఉన్నది ఆయన నీలగ్రీవము. పర్వతరాజు కుమార్తెతో శృంగారం సలుపుతున్నాడు. ఆజానుబాహుడైన ఆ దివ్యమంగళ స్వరూపుడు, మనోహర వదనుడు ‘ఢమడ్డమడ్డమన్నినాద వడ్డ మర్వయం’ అంటూ ఢమరుకం నుండి వెలువడుతున్న గంభీరమైన నాదములకు తగ్గట్టుగా అత్యంత భయంకర, వీరోచిత తాండవాన్ని దయాపూరిత హృదయంతో సలుపుతూ కరుణా వర్షాన్ని కురిపిస్తున్నాడు.

ఆపదలను హరిస్తున్నాడు, వృద్ధిని పెంపొందిస్తున్నాడు. పరమేశ్వరుని యొక్క ఈ లక్షణాలు ఆయన పట్ల పార్వతి ఎదలో ప్రేమను క్షణక్షణానికి ఇనుమడింప చేస్తున్నాయి. ఆయన చల్లని చూపులను అనుక్షణం తనివితీరా ఆస్వాదిస్తోంది ఆమె. త్రినేత్రుడు ఆ పరమేశ్వరి లలాటాన్ని ముద్దాడినపుడు ఎర్రని కుంకుమతిలకం ప్రసన్నంతో కరిగిపోతుంటుంది.

పరమానంద పరవశుడై ఉన్న నందీశ్వరుని అతి సమీపంగా గమనిస్తున్న పార్వతి వినయపూర్వకంగా... "ఓ పవిత్రాత్మ! నందీశ్వరా! ఈ నటరాజ శిల్పంలో ప్రతిబింబిస్తున్న శివుడి దివ్యతాండవాన్ని నీవు నిజంగా , అకళంకంగా ఆస్వాదిస్తున్నావా? ఈ దివ్య శాస్త్రీయ తాండవం గురించి దయచేసి మాకు వివరించండి" అని అభ్యర్థించింది.

"అమ్మా పార్వతీ! ఈ శిల్పాలలో ఇమిడి ఉన్న శివతాండవాన్ని నేను సంపూర్ణంగా ఆస్వాదిస్తున్నానేది సంపూర్ణ వాస్తవం. నాట్యశాస్త్రం యొక్క శాస్త్రీయనృత్యం ఈ శివతాండవం. జ్ఞానవిజ్ఞానాలను వ్యాప్తిచేయడానికి అపరనాట్య శిఖామణి, నాట్యదురంధరుడైన పరమేశ్వరుని నుంచి నేర్చుకున్నాను ఈ నాట్యాన్ని నేను. నాట్యరూపాన ఆ నటరాజునకు ఒనర్చే అర్చన ఇది. సకల వాంఛలను నెరవేరుస్తుంది, సామాజిక యవనికపై ప్రతిష్ట పెంపొందిస్తుంది, ఆయుష్షును పెంచుతుంది, ఆపదలను నివారిస్తుంది, విముక్తిని ప్రసాదిస్తుంది ఈ దివ్య తాండవం.

"ఈ దివ్య తాండవం కళారూపమా?" అని కుతూహలంతో ప్రశ్నించింది గంగ.

"ముమ్మాటికీ శివతాండం ఓ దివ్య కళారూపము . బుద్ధిమాంద్యులకు దార్శినికంగా నిలుస్తుంది. సమస్త మానవాళికి పరమాద్భుతమైన శ్రేయస్సును ప్రసాదిస్తుంది ఈ తాండవం. ఇది ఓ గంభీరమైన నృత్యం. ఈ నృత్య ప్రదర్శన సమయంలో మనస్సు, శరీరం ఏకం కావాలి. నృత్యకారుడు తన మనస్సును ఏకాగ్రతతో నిలిపి శరీరం యొక్క కదలికను లయబద్ధంగా నియంత్రించాలి. ఈ తాండవ ప్రదర్శనలో లంఘనులను "భ్రమరీ" లని అంటారు. అలాగే కొన్ని భంగిమలలో మోకాళ్లపై నిలబడాల్సి ఉంటుంది. ఇందులో ప్రదర్శించే అర్ధాసీన, పూర్ణాసీన భంగిమలను "మండి అడువున్" అంటారు అని వివరించాడు నందీశ్వరుడు.

"ఈ దివ్యతాండవం శాస్త్రమా ?" అని ప్రశ్నించింది ఏకపర్ణ.

"నిస్సందేహంగా ఇది ఓ శాస్త్రమే! ఇది త్రిమూర్తుల శాస్త్రము"

దైవం అంటే ప్రేమ. కానీ రెండవ వ్యక్తి రహితంగా ప్రేమ ఉద్భవించదు. ఈ ప్రేమబాంధవ్యము యొక్క ప్రాముఖ్యత నృత్తం, నృత్యం మరియు నాట్యం అను త్రి రూపకాలలో స్పష్టంగా గోచరమవుతుంది. నాట్యశైలి యొక్క అనేక సూక్ష్మఅంశాలపై జ్ఞానాన్ని పెంపొందిస్తుంది ఈ ప్రేమబాంధవ్యం. శరీరం యొక్క స్వచ్ఛమైన, లయబద్ధమైన కదలికలను "నృత్తము" అంటారు. మనసుతో పెనవేసుకున్న శరీర కదలికల యొక్క ప్రదర్శనను "నృత్యం" అంటారు. దీనిని అభినయం ద్వారా వ్యక్త పరుస్తారు. పురాణగాథల నాటకీయ ప్రదర్శనను "నాట్యం" అని అంటారు.

నాట్య ప్రదర్శన సమయంలో శరీర తులనాత్మకత గురించి, శరీర భార నియంత్రణ గురించి వివిధ రకాల అనేకానేక భంగిమల గురించి, ముఖకవళికల గురించి వివరిస్తుంది ఈ శాస్త్రం. అంతేగాక వివిధ హస్తముద్రలతో చెప్పాలనుకున్న విషయాన్ని వ్యక్తీకరిస్తారు నాట్యకళాకారులు. పరవళ్ళు తొక్కుతున్న సెలయేటి వలె వారి శరీరాన్ని లయబద్ధంగా కదిలిస్తూ పురాణగాథలకు జీవం పోస్తారు కళాకారులు" అని విశదీకరించాడు నందీశ్వరుడు.

"సంగీతము కూడా శాస్త్రమేనా? దయచేసి వివరించండి" అని నందీశ్వరుని కోరింది ఏకపత్ల.

"ఖచ్చితంగా శాస్త్రమే. సంగీతానికి సంబంధించిన సంపూర్ణమైన వివరాలు సామవేదంలో ఉన్నాయి. సరస్వతీ దేవి కేవలం విద్యకే కాదు, సంగీతానికి సైతం కొలువబడుతుంది. ఆమె నుంచి సంగీతాన్ని వారసత్వంగా గ్రహించాడు ఆమె సుపుత్రుడైన నారద మహర్షి. తనకు తెలిసిన విద్యను దేవతా సంగీతజ్ఞులు మరియు కళాకారులైన గంధర్వ, అప్సర, కిన్నెరలకు బోధించాడు. పశుపక్ష్యాదులు, ఋతువులు, కాలాలు మొదలయిన ప్రకృతివైవిధ్యాలకు తమ హృదయం ఉప్పొంగంగా ఉద్భవించిన స్పందనను రాగాల రూపంలో ప్రదర్శిస్తారు సంగీతజ్ఞులు. ప్రకృతి మొత్తం సంగీతమయమే. తరులు, విరులు, గిరులు, ఝరులు - ఇలా అణువణువునా ప్రకృతిలో ఓ లయ ఇమిడి ఉంది. ప్రకృతిలోని లయను గుర్తించగలిగే, సునిశితంగా పరిశీలంచగలిగే మనసున్నవారు ఆ లయను తమ గొంతులో ప్రతిధ్వనింప చేస్తారు. వారే సంగీతజ్ఞులు. కోకిల పాట, చిలక పలుకులు, కాకుల కూతలు, తుమ్మెద ఝుంకారం, పిల్లతెమ్మెరల వీచిక, పొగమంచు చల్లదనం, గిరుల పచ్చదనం, ఉరుముల చప్పుడు, అందెల సవ్వడి, తొలకరిలో పురివిప్పి నెమలి చేసే నాట్యం - ఇలా ప్రకృతిలోని ప్రతిశబ్దానికి, ప్రతి సందర్భానికి, ప్రతి స్థితికి రాగం కట్టి వాటిని తమ గొంతులలో ఆహ్లాదకర సంగీతంగా వ్యక్త పరిచే నేర్పరులు, ద్రష్టలు, దురంధరులు - సంగీతజ్ఞులు. ప్రకృతిలో జీవజాతులు చేసే ధ్వనులను మస్తిష్కం అతి సునిశితంగా పసిగడుతుంది. ఆ ధ్వనుల ప్రభావం మస్తిష్కంలో నిక్షిప్తమై కొత్త ఆలోచనలకు, విశ్లేషణలకు నాంది పలుకుతుంది. అటు మస్తిష్కాలు, ఇటు సంస్కృతిని రెండింటిని అర్థం చేసుకునే బృహత్తర అవకాశం కలిగిస్తుంది సంగీతం. "శిశుర్వేత్తి, పశుర్వేత్తి వేత్తి గాన రసం" అన్నారు. అనగా సంగీతానికి శిశువులు, పశువులు సైతం మురిసిపోతాయని దీనర్థం.

సంగీతాన్ని కేవలం గాత్రం ద్వారానే కాకుండా వాయిద్యాల ద్వారా సైతం పలికించవచ్చు. ఉదాహరణకు వీణనే తీసుకోండి... అది తీగలతో కూడుకున్న సంగీత వాయిద్యం. తీగను ఒక శృతిలో మీటినపుడు అది ధ్వని తరంగాలను లయబద్ధంగా, వినసొంపుగా పుట్టిస్తుంది. ఈ ధ్వనులు మనసుకు హాయి గొలిపే విధంగా ఉంటాయి. ఇలా అనేక రకాల తీగలతో చేసిన వాయిద్యాలు ఉన్నాయి. మృదంగం వంటి వాయిద్యాలు జంతుచర్మంతో చేయబడి ఉంటాయి. అలాగే వెదురు నుండి రూపుదిద్దుకున్న వేణువు వేయి రాగాలను ఆలపిస్తుంది.

మనసుకు ఆహ్లాదాన్ని పంచుతుంది సంగీతం. నూతన ఆశలను చిగురింప చేస్తుంది సంగీతం. ఉత్సాహాన్ని ఇనుమడింప చేస్తుంది .

సంగీతం. ఆందోళనగా ఉన్న మనసుకు ఊరట కల్గిస్తుంది సంగీతం. ప్రతికూల భాగోద్వేగాల నుండి ఉపశమనాన్నిస్తుంది సంగీతం. సంస్కృతీ సంప్రదాయాలకు ఆలవాలంగా నిలుస్తుంది సంగీతం. మృదువచనాన్ని పెంపొందిస్తుంది సంగీతం. భక్తుడికి, భగవంతునికి మధ్య వారధిగా నిలుస్తుంది సంగీతం. అంతరంగాన పరమానందాన్ని నింపుతుంది సంగీతం. సామాజికంగా ప్రత్యేక గుర్తింపునిస్తుంది సంగీతం. రోగాలను సైతం నయం చేయగలదు సంగీతం. నాడీ వ్యవస్థలను సమూలంగా ప్రక్షాళన చేయగలదు సంగీతం.

ఇలా మనందరి నిత్య దైనందిన జీవితాలలో అమూల్యమైన స్థానం కల్పించుకుని మనపై అనుపమాన రీతిలో ప్రభావం చూపిస్తుంటుంది సంగీతం" అని సంగీతం యొక్క శాస్త్రీయతను వెల్లడించాడు నందీశ్వరుడు.

"శాస్త్రీయ సంగీతంలో ప్రాథమిక స్వరాలేంటి? దయచేసి వివరించండి. విన ఆసక్తిగా ఉంది" అని మళ్లీ నందీశ్వరుని అభ్యర్థించింది ఏకపర్ణ.

"ఏకపర్ణ! శాస్త్రీయ సంగీతంలో ప్రాథమికంగా సప్తస్వరాలున్నాయి. స,రి,గ,మ,ప,ద,ని అనునవి సప్తస్వరాలు. డొ,రే,మి,ఫ,సోల్,ల,సి అను సప్తస్వరాల స్థానంలో వచ్చాయి స,రి,గ,మ,ప,ద,నిలు. ఈ సప్తస్వరాలను ఆరోహణాక్రమంలో ఆలపించవచ్చు. రి,గ,ద,ని,లను కోమలంగా, 'మ' ను తీవ్రంగా ఉచ్చరించవచ్చు. కోమల స్వరంతో కూడుకున్న రాగాలు వినసొంపుగా, ఆహ్లాదంగా, శ్రవణానందంగా ఉండి మన అంతరాత్మలకు శాంతిని చేకూరుస్తూ మనలను పూర్వస్మృతుల్లోకి తీసుకెళుతాయి.

'స' అనునది ప్రథమ స్వరము. షడ్జమానానికి సంకుచిత రూపం 'స'. నెమలి కూతను సూచిస్తుంది ఈ శబ్దము. సప్త స్వరములలో అతి మౌళికమైన శబ్దం ఇది. మనిషి యొక్క అతి సూక్ష్మవ్యవస్థ, మొదటి శక్తి కేంద్రమైన మూలాధార చక్రానికి సంబంధించింది ఈ స్వరం.

'రి' అనునది ద్వితీయ స్వరము. రిషభానికి సంకుచిత రూపం 'రి'. మహిషం యొక్క అరుపును సూచించే ఈ స్వరం బృహద్దమని ప్లక్షము స్థాయి వద్ద స్వాధిష్టాన చక్రములో స్వచ్ఛమైన సృజనను మరియు స్వచ్ఛమైన జ్ఞానాన్ని మేల్కొలుపుతుంది.

'గ' అనునది తృతీయ స్వరము. గాంధారం యొక్క సంకుచిత రూపం 'గ'. ఇది మేషం యొక్క అరుపునకు సూచికగా నిలిచి నాభి వద్ద మూడవ చక్రంలో అంతరంగ ప్రశాంతతను మరియు సంతృప్తిని నింపుతుంది.

'మ' అనునది చతుర్థ స్వరము. ఈ స్వరం సరిగ్గా మధ్యలో ఉంటుంది కాబట్టి దీన్ని 'మధ్యమం' అంటారు. కొంగ యొక్క కూతకు సూచిక ఈ స్వరము. హృదయ చక్రానికి సంబంధించింది ఈ స్వరము. భద్రతా భావనను పెంపొందిస్తుంది ఈ స్వరం.

'ప' అనునది పంచమ స్వరం. కావున దీనిని 'పంచమం' అంటారు. పావురము యొక్క కూతకు సూచిక ఈ స్వరము. స్వచ్ఛమైన భావవ్యక్తీకరణను మరియు నిష్కళంక భావాలను పెంపొందిస్తుంది ఈ స్వరం.

'ద' అనునది షష్టమ స్వరము. దీన్ని 'దైవతం' అని అంటారు. కప్ప శబ్దానికి సూచిక ఈ స్వరం. క్షమాగుణాన్ని మరియు దయను పెంపొందిస్తుంది ఈ స్వరం. మస్తిష్కంలో నేత్రనాడి స్థాయిలో ఉండే ఆజ్ఞాచక్రానికి సంబంధించింది ఈ స్వరం.

'ని' అనునది సప్తమ స్వరము. గజఘీంకారాన్ని సూచిస్తుందీ స్వరము. అంతిమ శక్తి కేంద్రమైన సహస్రార చక్రాన్ని ఉత్తేజపరుస్తుంది. భావోద్వేగ క్షేత్రంలో ఈ కేంద్రం స్థాపితమై ఉన్నది. ఇది ఆత్మావగాహన క్షేత్రం కూడాను" అని సప్తస్వరాల గురించి వివరించాడు నందీశ్వరుడు.

"రాగాలంటే ఏంటివి?" అని అడిగింది గంగ.

సంగీతం గురించి అవగాహన పెంపొందించుకోవాలన్న ఆమె తీవ్రమైన ఆసక్తిని గమనించాడు నందీశ్వరుడు... "రాగాలు అంటే వర్ణాలు లేదా భావాలు అని అర్థం. శాస్త్రీయ సంగీతంలో వర్ణాలను లేదా భావాలను ప్రతిబింబిస్తూ మధురమైన రీతిలో ఆలపించే గానాలు రాగాల రూపంలో ప్రతిధ్వనిస్తాయి. ప్రతీరాగము ఐదు లేదా అంతకంటే ఎక్కువ స్వరాలతో నిర్మించబడుతుంది. సాధారణంగా మాధుర్యాన్ని నిర్వచిస్తాయి రాగాలు. మాధుర్యాన్ని రూపొందించేందుకు అవసరమయ్యే సూత్రాలను రూపొందిస్తాయి రాగాలు. ఆరోహణ, అవరోహణకు కావాలసిన నియమాలను సూత్రీకరిస్తాయి స్వరాలు. సప్తస్వరాలతో అంతులేని వైవిధ్యభరితమైన రాగాలను సృష్టించవచ్చు. ప్రతీరాగానికి స్వరాల యొక్క మూడు మౌళిక క్రమాలుంటాయి. ఆరోహణ, అవరోహణ మరియు పకడ్ స్వరాల యొక్క నూతన క్రొంగొత్త అమరిక ప్రతీ రాగానికి ప్రత్యేకతను సంతరించిపెడుతాయి.

"మనుషుల్లోని వేర్వేరు భావోద్వేగాలను మేల్కొలుపుతాయా ఈ రాగాలు?" అని శ్రద్ధాపూర్వకంగా ప్రశ్నించింది పార్వతి.

సంగీతంలో లేదా ప్రకృతిలో శబ్దాలు అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మీ సందేహం ముమ్మాటికీ వాస్తవమే.

మనుషుల భావోద్వేగాలపై నిస్సందేహంగా ప్రభావం చూపుతాయి రాగాలు . వివిధ రకాల రాగాల ద్వారా రోగాలను సైతం నయం చేసే శక్తి సంగీతానికి ఉంది. ఉదర, కాలేయ సంబంధిత వ్యాధులను శాస్త్రీయ సంగీతం నయం చేస్తుంది. భైరవి రాగం ఆలపించడం లేదా వినడం ద్వారా ఉబ్బసం, జలుబు, కాసము, క్షయ వంటి కఫ సంబంధిత రుగ్మతలు, పార్శ్వపు నొప్పి మరియు ఛాతి సంబంధిత మొదలైన రుగ్మతలు నయం అవుతాయి. రుధిర అపరిశుద్ధాలను మరియు తత్సంబంధిత రుగ్మతలను సమర్థవంతంగా సంహరిస్తుంది ఆసవరీ రాగం. కోపోద్రేకాలను, మానసిక అస్థిరతను ఉపశమింపచేస్తుంది మల్హారా రాగం. మానసిక రుగ్మతలను రూపుమాపడంలో, మనసును శాంత పరుచుటలో ముఖ్యభూమిక వహిస్తాయి, సౌరత మరియు జైజైవంతి రాగములు. జ్ఞాపక శక్తిని మరియు ఏకాగ్రతను పెంపొందించుటలో సహాయపడుతుంది హిందోళరాగం. కాలేయ సంబంధిత రుగ్మతలను సైతం హిందోళ రాగం ప్రభావవంతంగా నయం చేసిన సందర్భాలున్నాయి.

ఋతువులను బట్టి, రోజులో వేరు వేరు సమాయాలను బట్టి రాగాలాపన చేస్తుంటారు. ఉదాహరణకు వర్ష ఋతువులో మల్హార రాగాన్ని

ఆలాపిస్తారు. దీపక, మాలకౌసుమ తోడి, భైరవ, హిందోళ, శ్రీ మరియు మృగరంజని రాగాలు అత్యంత అద్భుతంగా ఉంటాయి. వ్యాధుల చికిత్సలో వివిధ రకాల రాగాలు ఉపయోగ పడుతాయి. రాగం, తానం, పల్లవి అనే ఈ మూడు అంశాలకు సంగీతంలో ప్రముఖ స్థానం ఉన్నది. కీర్తన యొక్క ఆలప యోగ్యమైన కూర్పును 'రాగము' అనీ, లయను 'తానం' అనీ, ఏకచరణ కూర్పును 'పల్లవి' అని అంటారు. పల్లవికి అనుగుణంగా 'తాళం' ఉంటుంది. ఇది సంగీతజనిత తరంగ శక్తి శాస్త్రము" అని భావోద్వేగాల జాగృతిలో సంగీతం యొక్క ప్రాముఖ్యతను వివరించాడు నందీశ్వరుడు.

"నందీశ్వర మహాశయ! ఆకర్షణీయమైన సంగీత వాయిద్యాల గురించి కూడా వివరించండి" అని కోరింది గంగ.

తంబూర, సన్నాయి, మురళి, వీణ, మృదంగం, సితార, సారంగి మరియు అందెలు --ఇవి సాధారణంగా అతి ముఖ్యమైన సంగీత వాయిద్యాలు. ప్రతి వాయిద్యానికి ఒక ప్రత్యేకత ఉంది, ప్రత్యేక కూర్పు ఉంది.

సర్వవాయిద్యాలకు తల్లి వంటిది తంబూర. ఇది వేర్వేరు పరిమాణాల్లో ఉండి నాలుగు లేదా ఐదు తీగలను కలిగి ఉంటుంది. కీర్తనల ఆధారంగా ఈ తీగలు వేర్వేరు స్వరాలకు శృతి చేయబడుతాయి. ఈ తీగలన్నింటిని మీటినపుడు సుశ్రావ్యమైన రాగాలు జనిస్తాయి.

మంగళవాయిద్యంగా కొలువబడుతుంది సన్నాయి. దీని నుండి జనించిన ధ్వని లేదా రాగాలు శుభాన్ని చేకూరుస్తాయని నమ్మకం. దీని నుండి ఆవిర్భవించే రాగాలు శ్రావ్యంగా ఉండి మనస్సుకు హాయి గొలుపుతాయి. స్వచ్ఛమైన మూలాధారచక్రం యొక్క లక్షణాలను పెంపొందిస్తుంది సన్నాయి.

వెదురు నుండి తయారు చేయబడే వాయిద్యం వేణువు. ఆరు లేదా ఏడు రంధ్రాలను కలిగి ఉంటుంది ఇది.

కృష్ణుడి చేతిలో మురళి నిత్యమూ అలరారడం మూలాన కృష్ణుడు మురళీకృష్ణుడిగా ఖ్యాతి గాంచాడు.

తంబుర తర్వాత తీగలతో కూర్చబడి ఉండే మరోవాయిద్యం వీణ. ఇది స్వాధిష్టాన చక్రానికి అనుసంధానమై ఉంటుంది. దీని నుండి ఉద్భవించే సంగీతానికి శివపార్వతులు నాట్యం సలుపుతారు.

తబల మరో అద్భుతమైన సంగీత వాయిద్యం. చేతి అంగుళ్యములతో దీన్ని వాయిస్తారు. వాయించడానికి అతి క్లిష్టమైన వాయిద్యం తబల.

మరో క్లిష్టమైన వాయిద్యం మృదంగం. కుడి వైపు నుండి ఆవిష్కృతమయ్యే ధ్వనులు తబల యొక్క ధ్వనులతో సామీప్యత కలిగి ఉంటాయి. త,ది,న,తి,గ,క అనునవి దీని ముఖ్యస్వరాలు. ధ్రూపద్ మరియు ధమర్ గాత్రాలు, రుద్రవీణ, విచిత్ర వీణ, సుర్ బహార్‌ల నేపథ్యంలో మృదంగం అద్భుతమైన, వినసొంపైన శబ్దాలను పుట్టిస్తుంది.

ఆజ్ఞాచక్రానికి సంబంధించిన వాయిద్యం సితార్. వాయిద్యం తీగలను కలిగి ఉంటుంది. వీటిని మీటినపుడు సుశ్రావ్య సంగీతం ఉద్భవిస్తుంది.

గాత్ర కచేరి చేస్తున్న వారికి అత్యంత అనువైన వాయిద్యం సారంగి. దీని నుండి ఉత్పన్నమయ్యే శబ్దం మానవ గాత్రాన్ని బోలి ఉంటుంది. గాయకుని నుండి దీన్ని వేరు చేయలేము.

నాట్యం చేస్తున్నప్పుడు అనన్యమైన సవ్వడి చేసేవి అందెలు. నాట్యకారులు వీటిని తమ కాళ్ళకు కట్టుకుని నాట్యం చేస్తుంటారు" అని వివిధ వాయిద్యాల గురించి క్లుప్తంగా వివరించాడు నందీశ్వరుడు.

"నందీశ్వరా ! ఆభరణాలతో ఈ శాస్త్రానికి ఏమైనా సంబంధం ఉన్నదా?" అని తన మనసుని తొలుస్తున్న ప్రశ్నను అడిగింది ఏకపత్ల.

"తల్లీ ఏకపత్ల! చక్కటి ప్రశ్న అడిగారు. ఆభరణశాస్త్రానికి మరియు నాట్యశాస్త్రానికి సంబంధం ఉన్నది. ఒక విధంగా క్లుప్తంగా చెప్పాలంటే... ఇది పరస్పంద శాస్త్రం. శరీరంలో వివిధ కేంద్రకాలనుండి జీవశక్తి ప్రవహిస్తుంటుంది. ఆభరణ ధారణ ద్వారా భౌతికంగా ఈ కేంద్రకాలపై ఒత్తిడి పడి అక్కడ ఉన్న అడ్డంకులు తొలగిపోతాయి. లలాట లోలకములు, కర్ణలోలకములు, నాసాభరణము, కంఠహారాలు, గ్రైవేయకాలు, వంకీలు, మణికట్టు వలయాలు, నూపురములు, కటివలయం మొదలయిన ఆభరణములను నర్తకనర్తకీమణులు దివ్యనృత్యప్రదర్శన సమయంలో అలంకరించుకుంటారు. ఈ ఆభరణ అలంకారాలు కేవలం ప్రదర్శనను శోభాయమానం చేయడమే కాకుండా శరీరంలోకి జీవశక్తిని ప్రవహింప చేసి మనసును, దేహాన్ని పుష్టిగా ఉంచుతాయి" అని వివరించాడు నందీశ్వరుడు.

దివ్యాద్భుత రాగాలకు అనుగుణంగా దివ్యనాట్యాన్ని ఎలా సలపాలో దివ్యాత్ములకు విశదీకరించాడు నందీశ్వరుడు. సూచనలకు అనుగుణంగా వారిని ప్రదర్శించమని కోరాడు. నందీశ్వరుని కోరికను మన్నించి నాట్యాన్ని ప్రదర్శించ నాట్యమందిరానికి కదిలారు దివ్యాత్ములు.

కనకాచల ఆలయంలో నాట్యమందిరాన్ని మొదటిసారి వీక్షించిన దివ్యాత్ములు విస్మయమొందారు. నాట్య మందిరము యొక్క అర్థచంద్రాకార పైకప్పుపై పడుతున్న సూర్యకిరణాలు ఆ మండపానికి స్వర్ణపీతవర్ణంలో సొబగులు అద్ది శోభాయమానంగా ప్రకాశింపజేస్తున్నాయి.

"పార్వతీ ! వీక్షించు. ఈ అద్భుత దృశ్యాన్ని" అని ఉద్వేగ భరితంగా అంది గంగ.

ప్రకాశిస్తున్న పైకప్పును చూసిన పార్వతి..." అవును ! నిజంగా అద్భుతమే " అని స్పందించింది.

నాట్యమందిరం యొక్క స్వర్ణవర్ణ పైకప్పును అమితాశ్చర్యంతో వీక్షిస్తోంది ఏకపర్ణ.


నాట్యమందిరంలోకి నడుస్తూ వర్ణనాతీతమైన దాని సౌందర్యానికి ముగ్ధులయ్యారు దివ్యాత్ములు. పైకప్పున అరుణ మరియు స్వర్ణవర్ణపుష్పాలంకరణ, సూర్యకాంతి ప్రసరణ జరిగే విధంగా అమరి ఉన్న పదహారు అద్దాలను వారిని అమితంగా ఆకట్టుకున్నాయి. అతిపెద్ద

గంభీర ఏకశిలా స్తంభాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మండపంలోని ప్రతీ స్తంభంపై సంగీతకారుల, నాట్యకారుల, వాయిద్యాల మరియు లలితకళల శిల్పాలు రూపొందిచబడి ఉన్నాయి. మండపాన తూర్పుభాగం సంగీతజ్ఞులు భాగం. ఈ భాగంలో స్తంభాలపై ప్రఖ్యాతిగాంచిన సంగీతకారుల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి అని మనసులో అనుకుంటూ... "ఓ సేవిత శివాని! ఈ అసామాన్యమైన నాట్యమందిరాన్ని నిర్మించిన వాస్తుశిల్పి ధన్యుడు. ఆ వాస్తు శిల్పి  ఎవరో తెలుసుకోగోర మనస్సు ఆరాట పడుతున్నది అని అడిగింది ఏకపత్ల.

"ఈ నాట్య మందిరం వాస్తుశిల్పి మయాసురుడు కనువిందు చేసేవిధంగా ఈ నాట్య మందిరాన్ని రూపొందించాడు. ఇక్కడి ఉద్యానవనాలు, భూఅలంకరణ మనసులకు ఆహ్లాదాన్ని గొలుపుతాయి. ఆకాశము, భూమి ఏకమయ్యే చోట స్థాపించిన పునాది రాయిలోకి సూర్యకిరణాలు చొచ్చుకెళతాయి. నాట్యమందిరం యొక్క స్వర్ణభరిత పైకప్పు అష్టభుజి ఆకారంలో దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది. ఈ అష్టభుజి ప్రతి ఒక్క కోణం దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది. ఈ నాట్యమందిరంలో ప్రతీకోణాన్ని, ప్రతీకుడ్యాన్ని,  ప్రతీ అద్దాన్ని, ప్రతీ అణువును వాస్తుశాస్త్రానికి అనుగుణంగా మలిచాడు వాస్తుశిల్పి మయాసురుడు. మందిర నిర్మాణ సమయంలో మయాసురుడు చూపించిన శ్రద్ధ, సూక్ష్మమైన కోణాలను సైతం నిర్మించడంలో తీసుకున్న జాగ్రత్తలు, దోషరహిత ప్రణాళికను రూపొందించటంలో ప్రదర్శించిన నేర్పు అద్భుత కళాఖండంగా పరిణమించాయి. ఈ నాట్య మందిరాన్ని గమనిస్తే ఓ గణిత లయ గోచరమవుతుంది. స్తంభాల యొక్క పొడవు, స్తంభాల మధ్య వెడల్పు, కుడ్యాల నిర్మాణం, రూపొందించిన ప్రతీ ఆకారంలో దోషరహిత నిర్దేశిత కొలతలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ గణిత మాపకాలు కూడా మందిరానికి వర్ణనాతీతమైన వైభవాన్ని చేకూర్చుతాయి. ఇంతటి అద్భుత కళాఖండాన్ని నిర్మించిన వాస్తు శిల్పాచార్యుడైన మయాసురుడు నిజంగా రెండవ విధాతయనదగిన వాడు ప్రశంసకు అర్హుడు.

ఈ నాట్యమందిరంలో సంగీత స్తంభాలు 'నభూతో నభవిష్యత్' అన్న రీతిలో నిర్మించబడ్డాయి. అద్భుతమైన సాంకేతిక పరిశోధనలు గావించి, తగిన శిలలను సేకరించి వ్యూహాత్మకంగా రూపొందించబడిన ఈ స్తంభాలు ఊహకు సైతం అందని అద్భుతంగా భాసిల్లుతున్నాయి. ఇక్కడి ప్రతిఅనువుకుఊడా ఊహాతీతమే ప్రతీది ఆజగనాత్మక సంకల్పమే. ఇంతటి ఊహాతీతమైన నాట్యమందిరాన్ని నిర్మించిన మయాసురుడు ఆ జగదీశ్వరీ కృపకు పాత్రుడైన నిజమైన భక్తుడు.

"సేవిత శివాని! అష్టభుజాకార స్తంభాలలో అద్దాలు వాడిన రీతిని దయచేసి వివరించుము" అని అభ్యర్థించింది ఏకపర్ణ.



33 http://sivkishen.wikia.com/wiki/File:Musical_Notes.jpg

అష్టభుజాకార స్థంభంలో ప్రతీకోణం **135** ఖండితములు ఉంటుంది. అద్దానికి కాంతిని స్వీకరించే మరియు ప్రతిబింబించే లక్షణాలు ఉంటాయి. అతినీలలోహిత మరియు  దృశ్య వర్ణపటంలో సైతం కాంతిని ప్రసరింప చేయగలవు అద్దాలు. కాంతిని పరావర్తనం, వక్రీభవనం, మరియు ప్రసారం చేసే సామర్థ్యం అద్దానికి ఉంటుంది. అద్దాన్ని వేడి చేసి ఓ దిక్కున పూత రాసి విద్యుత్ శక్తిని ప్రరింప చేస్తే ఆ పూత ఉష్ణ శక్తిని

పుట్టిస్తుంది. అధికోష్ణ అద్దపు ముక్కలు సంగీత స్వరాలను ఉత్పన్నం చేయటంలో ప్రధాన పరికరాలు గా ఉపయోగ పడుతాయి" అని వివరించింది సేవిత శివాని."ఈ అధికోష్ణ అద్దాల ముక్కలరు సంగీత ధ్వనులను ఎలా ఆవిష్కృతం చేస్తాయి. " అని సేవిత శివానిని వివరించమని కోరింది గంగ.

"నూనె దీపాలను వెలిగించినపుడు ఉద్భవించే కాంతి కిరణాలు దీర్ఘ చతురస్ర అదికోష్ణం అద్దాల ముక్కలతో కలిసి సంగీత ధ్వనులను పుట్టిస్తాయి. అష్టభుజాకార స్తంభాల కోణాలలో వ్రేలాడే గంటలు కూడా మ్రోగినప్పుడు...ఈధ్వని తరంగాలు అద్దపు ముక్కలను ఢీకొని సంగీత ధ్వనులను జనింపచేస్తాయి. అష్టభుజి స్థంబాల కోణాలలో అలంకరించిన చంపక పుష్పాలు సైతం వాటి సుగంధ పరిమళాలను వెదజల్లుతూ ధ్వనులను ఆవిష్కృతం చేస్తాయి.

ఒక వేల చతుర్దశ అద్దపు ముక్కలు గనుక అమరిస్తే స,రి,గ,మ,ప,ద,ని అను సప్త స్వరాలు జనితమవుతాయి. ద్వాదశ అద్దపు ముక్కలను గనక అమర్చినట్లయితే స,రి,గ,మ,ప  అను షట్ స్వరాలు దశ సంఖ్యలో అద్దాల ముక్కలను అమర్చినట్లయితే స,రి,గ,మ అను చతుర్ స్వరాలు, షట్ సంఖ్యలో అద్దాలు అద్దాలను అమర్చినట్లయితే స,రి,గ అను త్రి స్వరాలను, చతు: సంఖ్యలో అమర్చినట్లయితే స,రి అను ద్విస్వరాలను ద్విసంక్యలో అమర్చినట్లయితే స అను ఏక స్వరాన్ని మాత్రమే ఆవిష్కృతం చేస్తాయి. నాట్యమందిలరంలో 23 పెద్దగంటలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి లయ బద్ధంగా శబ్దాలను చేస్తాయి.

మరో ఆసక్తి కరమైన విషయం ఏటంటే సంగీత స్తంబాలే కాకుండా ఈ కనకాచల ఆలయం లో శృతిచేసిన సంగీత సోపాలనాలు కూడా ఉన్నాయి. కొన్ని సంగీత స్తంభాలు స్వయంగా శబ్దాలను ఆవిష్కృతం చేయడమే కాకుండా పక్కనే ఉన్న స్తంభాన్ని  కూడా కంపితం చేసి సంగీతాన్ని ఆవిష్కృతం చేస్తాయి. ప్రతి ఒక్క స్తంభము ఒక నిర్దేశిత స్థాయిలో స్వరాన్ని పుట్టించే విధంగా రూపొందించబడింది.  వీటిని చాతుర్యంగా, చాకచక్యంగా రూపొందించాడు. సంగీతమయ నాట్యమందిర నిర్మాణంలో మహా వాస్తు శిల్పి మయాసురుడు ఈ సాంకేతికతను పాటించాడు." అని వివరించింది సేవిత శివాని.

"సేవిత శివాని ! ఉదయము మేము ఈ మందిరంలోకి అడుగు పెట్టినప్పుడు ఇక్కడి సౌందర్యాలను అద్భుతాలను చూసి అచ్చెరువొందాము. ఈ నాట్యమందిరాన్ని నిర్మాణంలో ఉపయోగించిన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకుని, అవగాహన చేసుకుని స్పష్టతను పెంపొందించుకున్నాము. బహుశా దైవిక వాస్తు శిల్పాచార్యుడైన విశ్వకర్మ సైతం కనకాచల ఆలయ నిర్మాణంలో ఇలాంటి పరిజ్ఞానంతోనే వినియోగించి ఉంటాడు. సంగీత స్తంభాలు ఆలయ  వైభవానికి సూచికగా నిలుస్తున్నాయి" అని వచించింది పార్వతి.

దివ్యాత్ములు వారి దృష్టిని నాట్యమందిరంపై నిలిపారు. మందిరంలో ప్రదర్శనా వేదిక అర్థవృత్తాకారంలో ఉన్నది. అధిక సంఖ్యలో వీక్షకులు, రసజ్ఞులు ఆసీనులు కావాడానికి విశాలమైన స్థలం ఉన్నది. అతీర్వృత్తం అస్థిరంగా ఉండి తిప్పుటకు అనువుగా   ఉన్నది. బాహ్యవృత్తం స్థిరంగా ఉన్నది. యువనికలు లేవు. వేదికకు కుడి, ఎడమ వైపులా అలంకార మందిరాలున్నాయి. వేదికకు కుడి, ఎడమ వైపులా అలంకార మందిరాలున్నాయి. వేదిక యొక్క ఆర్భాట భరిత దివ్యవైభవాన్ని చూసి అమితంగా ఉప్పొంగిపోయారు. దివ్యాత్ములు.

మయాసురుడి వాస్తు శిల్పి చాతుర్యాన్ని, నైపుణ్యాన్ని గ్రహించడానికి నాట్యమందిరము ఒక్కటి చాలు.

సేవిత శివాని గత స్మృతులలోకి వెళ్లింది. ఆమె తన జీవితాన్ని పునరావలోకనం చేసుకుంటుంది. ప్రతీసారి ఎవరో ఒకరితో తిరస్కరించబడ్డాననే ఆత్మనూన్యత భావనతో  ఉండేది. అప్పటి తిరస్కృతి ముమ్మందు మరింత బృహత్తర జీవన రూపకల్పనకే అని ఇప్పుడు గ్రహించింది. ఆమె జీవితంలో  ప్రతి మలుపులో సంఘర్షణ ఆమె వ్యక్తిత్వాన్ని మరింత పటిష్ఠంగా  రూపొందించింది. ఆమెలో ఔన్నత్యాన్ని నింపింది. నన్ను నా ఆలోచనలను ఇంత ధృఢతరం చేసిన ఆపత్కాలాలకు ధన్యవాధాలు తెలుపుకుంది సేవిత శివాని. తాను అవివాహితగా ఉన్నప్పుడు విధి లేఖనంలో తన తండ్రియైన బ్రహ్మకు సహాయంగా ఉన్నపుడు తన విధిని తానే రాసుకుంది ఆమె. అప్పట్లో ఆమె మానసిక పరిపక్వత వేరే విధంగా ఉండెను.

పుటం వేస్తేనే బంగారానికి మెరుపు రాదన్నట్లు, ఎంతో ఒత్తిడికి గురైతేనే బొగ్గు వజ్రంగా మారదన్నట్టు, ఎన్నో ప్రతికూల అనుభవాలు జరిగితేనే కాని నిశ్చలమైన వ్యక్తిత్వం రూపొందదు. తన కుమారుడైన మహిషాసురున్ని వధించడానికి మహిషాసుర మర్ధిని అవతార ఆవశ్యకతను, ప్రాముఖ్యతను అర్థం చేసుకుంది సేవిత శివాని. దశ హస్తాలతో ప్రళయాంతకమైన ఆయుధాలను  ధరించి దుష్ట శిక్షణ - శిష్ట రక్షణ చేయుటకు అవతరించిందే శ్రీ మహాదుర్గ.

దుర్గాదేవి ఆమె సోదరుడైన మహిషాసురుడిని సంహరించింది 'మహిషాసుర మర్థిని' గా విశ్వఖ్యాతిగాంచినది. ఆ సృష్టికర్త వ్యూహంలో భాగమిది. మహిషాసురిడి లాంటి దానవుడిని హతమార్చి, దుష్ట సంహారం గావించి సమాజంలో స్త్రీ యొక్క అపూర్వ శక్తి సామర్థ్యాలను చాటడమే ఆ అవతారం లక్ష్యమని సేవితశివాని ఇప్పుడు అవగతం చేసుకుంది. స్త్రీ పవిత్రతను కాపాడడానికి అటువంటి శతపుత్రులైన త్యాగం చేయడానికి ఆమె సంసిద్ధురాలైంది.

తల్లిగా, సోదరిగా, అర్థాంగిగా , కుమార్తెగా ఇలా బహుముఖ పాత్రలను పోషించే స్త్రీ నిజంగా ఆరాధనీయురాలు. ప్రకృతి యొక్క అనన్య సామాన్య సౌందర్యాన్ని సమాజం అవగతం చేసుకోవాలి. ఈ సృష్టి నిర్మాణానికి, నిర్వహణకు దోహదపడేది స్త్రీ. తన గర్భం నుండి సంతానానికి జన్మనిచ్చి సృష్టిని ముందుకు నడిపిస్తుంది స్త్రీ. అందుకే బాలికలను, కన్యలను సంరంక్షించుకోవలసిన బృహత్తర బాధ్యత ప్రతి ఒక్కరి మీదా ఉంది.

"ధర్మో రక్షతి రక్షిత:" అని చెబుతుంది ధర్మసూత్రం. అనగా ధర్మాన్ని ఎవరు రక్షిస్తారో వారిని ధర్మం రక్షిస్తుంది అని అర్థం. కావున స్త్రీని చెడు దృష్టితో చూసే లక్షణం పోవాలి. అంగడి బొమ్మ కాదు స్త్రీ. ఆడపిల్ల అంటే భారం కాదు. "మన ఏవ మనుష్యానం కారణం బంధ మోక్షయో:" అని పున: పున: ఉద్ఘోషిస్తున్నాయి వేదాలు. బాంధవ్య స్థితికి మనసే కారణం అని దీనర్థం. సరైన రీతిలో నియంత్రించుకుంటూ విముక్తి పొందడానికి మనసును ఉపయోగించాలి. స్త్రీయ: సమస్తస్తవ దేవి భేదా:" అనే సిద్ధాంతం ఆధారంగా ఆమె తన సొంత రాతను వ్రాసుకుంది. "మహామాయ" ను సూచిస్తుంది స్త్రీ. ఆడపిల్ల అంటే భారం కాదు వరమని ఈ లోకానికి చాటి చెప్పాలన్నదే ఆమె లక్ష్యం. కావున, తల్లితండ్రులు ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి. ఆమె భావాలను భయపడకుండా వ్యక్తీకరించే స్వేచ్ఛనివ్వాలి. ఆమెలో ఆత్మస్థైర్యాన్ని నింపి ప్రపంచం పోకడలను ధీటుగా ఎదుర్కొనేటట్టు పెంచాలి. ఆదర్శప్రాయులైన స్త్రీమూర్తులు గాథలను వివరించి లక్ష్య సాధన దిశగా ఆడపిల్లలకు చేయూత నివ్వాలి. ఆడపిల్లలకు సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని కన్యాపూజలో మొదలుపెట్టండి. కన్యకు చేసే పూజ సాక్షాత ఆ దేవదేవికి చేరుతుంది. ప్రతీ కన్యలోనూ ఆ ఆమ్మవారి ప్రతిరూపాన్ని దర్శించండి. అలా దర్శించగలగితే ప్రతికూల భావాల వికట నాట్యాన్ని తుదముట్టించే పవిత్రమైన భావజాలాన్ని పెంపొందించుకోవచ్చు. ఇందుకు మహిషాసురమర్దినిని ఆరాధించాలి.

దివ్యాత్ములను, పర్వతరాజ హిమవంతుని, మహారాణి మైనావతిని, చతుర్యోగినులను, ఇరవైఐదు మంది సుమంగళులను, పద్దెనిమిది మంది ఋషులను నాట్యమందిరానికి తోడ్కొని వెళ్ళి ఆసీనులను గావించాడు నందీశ్వరుడు. కన్యాసేవితలందరూ కూడా ఓ క్రమపద్ధతిలో ఆసీనులైయున్నారు.



F34 http://sivkishen.wikia.com/wiki/File:Classicals_Dances.jpg

సేవిత శివాని వేదిక మీదకు వచ్చింది. దివ్యాత్ములు సహా అక్కడ ఆసీనులై ఉన్న అందరి మీద సువాసన పరిమళ భరిత మల్లెపూల వర్షం కురిసింది. సన్నని పిల్ల తెమ్మెరలు మృదువుగా వీచాయి. సంగీత స్తంభాలు వారందరి కోసం ఆహ్వాన రాగాలు ఆలపించాయి. దీనికి సంతోసించిన వీక్షకులందరూ మహాసంతోసిస్తూ కాసేపు నిరాటంకంగా కరతాళ ధ్వనులు చేశారు. వారి కరతాళ ధ్వనులు ప్రదర్శనామండపంలో ప్రతిధ్వనించాయి. కరతాళ ధ్వనుల శబ్దాలు నెమ్మదిగా సమసిపోతుండగా దివ్యాత్ములకు, పర్వతరాజు హిమవంతునకు, మహారాణి మైనావతికి, సుమంగళులకు, యోగినులకు, ఋషికలకు, సేవితలకు, గురువర్యులైన నందీశ్వరునకు అందరికీ స్వాగత సుమాంజలి. మీ అందరి ఉపస్థితి మాకెంతో ఆనందాన్ని కలిగిస్తోంది. మీరంతా మరికొద్దిసేపట్లో ఓ నృత్య రూపకాన్ని తిలకించబోతున్నారు. భరతనాట్యము, కథక్, కథకళి, కూచిపూడి వంటి ప్రముఖ నృత్యరీతులన్నింటినీ సమ్మిళితం చేసి మీ ముందు 'మహిషాసురమర్థిని' అను నృత్యరూపకాన్ని ప్రదర్శించబోతున్నారు కన్యాసేవితలు.

ఈ నృత్యరూపకాన్ని కూర్చినది నందీశ్వరుడు.

ఇరవై శ్లోకాల కలిగి ఉంటుంది. 'మహిషాసుర మర్థిని స్తోత్రమ్'. ఒకటి నుంచి ఎనిమిది వరకు చరణాలు ప్రముఖంగా రేవతి రాగంలో ఆలపించబడతాయి. ఈ ఎనిమిది చరణాలు దుష్టసంహారం గావిస్తున్న ఆ జగదీశ్వరి రౌద్ర రూపాన్ని తెలుపుతాయి. తొమ్మిది నుండి పన్నెండు చరణాలు బిహగ రాగం ఆలపించబడి విశ్వంలో శాంతిస్థాపన గావించిన ఆ దేవదేవి సౌందర్యాన్ని, వైభవాన్ని వర్ణిస్తాయి. పదమూడు నుంచి ఇరవై వరకు చరణాలు చారుకేశి రాగంలో ఆలపించబడి ఆమె సుగుణాలను, కీర్తిని నిర్వచిస్తాయి.

నాట్యయోగంలో ఒక రకమైన నృత్యరీతి భరతనాట్యం. భౌతిక, భావోద్వేగ శరీరం ద్వారా ఆధ్యాత్మికతను ప్రకటిస్తుంది. ఈ నృత్య రీతి. సంగీతం యొక్క మూర్తీభవ రూపం భరతనాట్యం. ఈ నృత్యరీతిలో కాళ్ళు, చేతుల కదలిక లయబద్ధంగా జరుగుతుంది. ముఖంపై హావభావాలు గంభీరంగా పలుకుతాయి. వస్త్రధారణ అతి సుందరంగా శాస్త్రీయంగా ఉండాలి. నాట్య, నృత్త మరియు నృత్య అను మూడు ఉ పరీతులను కలిగి ఉంటుంది ఈ నృత్యరీతి. లయబద్ధ, పునరావృత భంగిమలను 'నృత్త' అంటారు. హావభావ పూరితమైన భంగిమలను 'నాట్యం' అంటారు. నృత్తం మరియు నాట్యం కలబోతను 'నృత్యం' అంటారు. హస్త ముద్రలతో కూడిన పునరావృత శరీర కదలికల సమ్మేళనాన్ని 'అడవుస్' అంటారు. 'అభినయం' ద్వారా భరతనాట్యంల6ఎఓ సందేశాన్ని వ్యక్తపరుస్తారు. ఇటువంటి భరతనాట్యాన్ని ప్రదర్శించడానికి కన్యాసేవిత అంజలి ముందుకి వస్తుంది. రేవతి రాగం, నారాయణి రాగం, ఉదయ రవి చంద్రిక రాగం, పున్నాగ వారాళి రాగం, బిళహరి రాగం వంటి పంచరాగాలను దండగౌరి, గోపాలి, కుంభయోని, ప్రజాగర, పూర్వచిత్త మరిము బృందం ఆలపిస్తుండగా మొదటి పంచ చరణాలను ప్రదర్శిస్తుంది అంజలి.

భరతనాట్యం వలెనే కథక్ నృత్తం, నృత్యం మరియు నాట్యం వంటి అంశాలను కలిగి ఉంటుంది. ఇందులో కూడా అభినయం ద్వారా సందేశాన్ని వ్యక్తపరుస్తారు. భరతనాట్యంలోని మువ్వల వలె కాకుండా ఇందులో మువ్వల చిన్నగా ఉంటాయి. పాద కదలికలు ఎక్కువగా ఉ ంటాయి. ఈ నృత్యరీతిలో గాంగేశ్వరి, భైరవి, నళినికంతి, బిహగ్ మరియు జతి త్రిపుట తాళ అను పంచరాగాలను మనోరమ, మధురస్వన, మంజుకేశి, మిశ్రకేశి, సహ మరియు బృందం కన్యాసేవితలు ఆలపిస్తుండగా కథక్ నృత్యాన్ని ప్రదర్శించడానికి మన ముందుకు వస్తోంది కన్యాసేవిత ఆనంది.

కథకళి అనే నృత్యరీతి ఆకర్షణీయమైన అలంకరణలో విస్తారమైన వస్త్రాలలో, గంభీరమైన హావభావలతో, నిర్దేశిత పాదహస్త కదలికలతో కూడుకున్నది. కేదారం, శంకరాభరణం, కాంభోజి, బిళహరి మరియు మోహన వంటి పంచరాగాలను సహజన్య, సంతతి, సరళ, సౌదామిని, సుకేశి మరియు బృందం సుశ్రావ్యంగా ఆలపిస్తుండగా కథావళి నృత్యాన్ని మనముందు ప్రదర్శించడానికి వస్తోంది కన్యాసేవిత చిత్రసేన.

మరో అద్భుతమై నృత్యరీతి కూచిపూడి. ఇందులో నృత్యకారిణి అలంకరణ కూడా భరతనాట్యంలో దలెనే ఉంటుంది. తేలికపాటి వస్త్రాలు, ఆభరణాలు ధరిస్తుంది కళాకారిణి. కూచిపూడిలో మళ్ళీ కొన్ని ఉపరీతులు ఉన్నాయి. వాటిల్లో అత్యంత ఆసక్తికరమైనది తారంగం. నూనె దాపాల కలిగిన రెంగు స్థాలికాలను రెండు చేతులలో పట్టుకొని శిరముపై నీటి పాత్రను ధరించి తులనాత్మకంగా ప్రదర్శననిస్తుంది నృత్యకారణి. చెగడ, బిళహరి, రవిచంద్రిక, చారుకేశి, రేవతి వంటి పంచరాగాలను సుదతి, సుమల, సునంద, సుముఖి, సుపుష్కల బృందం ఆలపిస్తుండగా చిద్రలేఖ.

అంజలి, ఆనంది, చిత్రసేన మరియు చిత్రలేఖలు తము ప్రతిభను ప్రదర్శించడానికి ఆహ్వానిస్తున్నాను. వీరికి నేపథ గానాన్ని సమకూర్చే దండగౌరి, గోపాలి, కుంభయోని, ప్రజాగర, పూర్వచిత్త, మనోరమ, మధురస్వన, మంజుకేశి, మిరుకేశి, సహ, సహజన్య, సంతతి, సరళ, సౌదామిని, సుకేశి, సుదతి, సుమల, సునంద, సుముఖ, సుపుష్కల మరియు సుపుష్పమలలను కూడా ఆహ్వానిస్తున్నాను.

ఈ అద్భుతమైన, దివ్యప్రదర్శనను తిలకించి అందరూ ఆనందిస్తారని ఆశిస్తున్నాను" అని నృత్యరీతుల గురించి మరియ కళాకారిణుల గురించి వివరించింది సేవిత శివాని.

కన్యాసేవితలు గోపాలి, దండగౌరి, కుంభయోని, ప్రజాగర, పూర్వచిత్త బృందం "మహిషాసురమర్ధిని స్తోత్రం" లోని మొదటి శ్లోకాన్ని ఆలపించడం మొదలుపెట్టారు. రేవతి రాగంలో ఆలాపన మొదలయ్యింది. మధ్యలోని చరణాలను రంజని రాగంలో ఆలపించసాగారు.

అయిగిరినందిని! నందితమోదిని! విశ్వవినోదిని!నందినుతే!
గిరవరవింధ్య శిరోధినివాసిని విష్ణువిలాసిని! జిష్ణునుతే!
భగవతి! హే శితికంఠకుటుంబిని! భూరికుటుంబిని! భూకరికృతే!
జయజయహే! మహిషాసురమర్ధిని! రమ్యకపర్ధిని! శైలసుతే॥1"

అత్యత్భుతంగా అభినయించింది. అమ్మా! కైలాసవాసినీ! పార్వతి! అతివల కోర్కెలు దీర్చి రంజింపజేయడంలో అంతులేని సంతోషమునొందే దానవు నీవు! సమస్త విశ్వాన్ని నీ కృపా కటాక్షవీక్షణాలతో భక్తి పారవశ్యంలో ఓలలాడించే విశ్వవినోదినివి నీవు. నందీశ్వరాది ప్రమథ గణములచే కీర్తించబడేదానవు. వింధ్య పర్వత శిఖరాగ్రములచే కొనియాడబడే దానవు. ఆదిశంకరుని అర్థాంగివి. నీలకంఠుని పత్నివి. మహా ఇల్లాలివి. జగత్తును వృద్ది చేయుదానివి. రమ్యమైన కొప్పుముడిని కలిగినదానవైన ఓ గిరిపుత్రీ! నీకు జయము జయము!

దేవదేవి హావభావాలను, ఆంగికాన్ని సున్నితంగా అభినయించింది వీక్షకులందరి మనసునలను దోచింది అంజలి.

కన్యాసేవితలు గోపాలి, కుంభయోని, ప్రజాగర మరియు పూర్వచిత్తి గాత్రాన్ని కలపగా కన్యాసేవిత దండగౌరి రెండవ శ్లోకాన్ని అద్భుతమైన

నారాయణ రాగంలో ఆలపించసాగింది.

సురవరవర్షిని దుర్ధరధర్షిని దుర్ముఖమర్షిని హర్షరాతే
త్రిభువనపోశ్విని శంకరతోశ్విని కిల్బిశ్వమోశ్విని ఘోశ్వరాతే
దనుజ నిరోశ్విని దితిసుత రోశ్విని దుర్మద శోశ్విని సింధుసుతే
జయ జయ హి మహిష్వాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.॥2 ॥

దేవాదిదేవులందరికీ వరమునలు ప్రసాదించుదానవు. దుర్భరమైన శివ వీర్యమును భరించదానవు. దర్ముఖుడైన రాక్షసుని దనుమాడినదానవు. నిరంతరం సంతోషమందే విహరించు దానవు. ముల్లోకాలను పోషించుదానవు. శంకరుని సంతోషించుదానవు. పాపాలను ప్రక్షాళన చేయుదానవు. కల్మషాలను కడిగేసే దానవు. ఘోరంగా రమించు దానవు. దనుజులను నిరోధించుదానవు. దుర్మదాంధులను సంహరించే దానవు. దుఃఖాలను శమింపజేసేదానవు. సముద్ర పుత్రివి నీవు. మహిషాసురుడిని మర్ధించిన దానవు. రమ్యమైన కొప్పుముడిని కలిగిన దానవు. నీకు జయము జయము.

కన్యాసేవిత కుంభయోని మూడవ శ్లోకాన్ని ఉదయ రవి చంద్రిక రాగంలో ఆలపిస్తోంది. ఈమెలో కన్యాసేవితలు దండగౌరి, గోపాలి, ప్రజాగర మరియు పూర్వచిత్త గొంతు కలిపారు.

అయి జగదంబ మదంబ కదంబ వనప్రియ వాసిని హాసరాతే
శిఖరి శిరోమిని తుంగ హిమాలయ శ్రింగా నిజాలయ మధ్యగతే
మధు మదురే మధు కైటభ భంజని కైటభ భంజిని రాసరాతే
జయ జయ హి మహిష్వాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.॥3 ॥

అమ్మా తల్లి! నీవు జగన్మాతవు. కదంబవనములో విలాసముగా విహరించుట యందు ఆసక్తి కలదానవు. ఆ వనములో నివసించుటకు ఇష్టపడే దానవు. ఎల్లప్పుడూ నీ దివ్యవదనంపై చిరునవ్వును చెరిగిపోనియని దానవు. హిమాలయ శిఖర శృంగ మందు ఉండు శిరోమణివి నీవు. మధువు కన్ననూ మధురమైన దానవు నీవు. మధుకైటభులనే రాక్షసులను నిర్ధాక్షిణ్యంగా అంతమొందించిన దానవు. రాసక్రీడ యందు ఆసక్తిగలదానవు. మహిషాసుర మర్ధినీ, రమ్యమైన కొప్పుముడి కల్గిన ఓ శైలపుత్రీ! నీకు జయము జయము. ఈ శ్లోకానికి అభినయం చేసేటప్పుడు కన్యాసేవిత అంజలి దీర్ఘమైన ఆంగిక నైపుణ్యాన్ని కనబర్చింది. జానువుల ఆధారంగా అర్ధాసీనురాలై శరీర తులనాత్మకతను నియంత్రించుకుంది. ఆమె చేతులను నడుముపై అవతలి ముఖంగా పెట్టి భావోద్వేగ స్థితులను గంభీరంగా ప్రదర్శించింది. ఆమె అభినయానికి ఆహారం కూడా బహూ చక్కగా సరిపోయింది. ఆమె అభినయం ద్వారా ప్రేక్షకులు శ్లోక సందేశాన్ని గ్రహించగలగుతున్నారు.

కన్యాసేవిత ప్రజాగర నాల్గవ శ్లోకాన్ని పున్నాగ వరాళిరాగంలో ఆలపించనారంభించగా కన్యాసేవితలు దండగౌరి, గోపాలి, కుంభయోని మరియు పూర్వచిత్త గాత్రం జతకలిపారు.

అయి శతఖండ విఖండిత రుండ వితుండిత శుండా గజాధిపతే
రిపు గజ గండ విదారణ చందా పరాక్రమ శుండా మ్రిగాదిపతే
నిజ భుజ దండ నిపాతిత ఖండ విపాతిత ముండ భటాధిపతే
జయ జయ హి మహిష్వాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.॥4 ॥

జననీ జగదాంబ! మహోగ్రభీకరుడైన ముండుడనే రాక్షసుని యొక్క ఏనుగు తొండాన్ని ఖండఖండాలుగా ఖండించినదానవు! శత్రు సైన్యములోని ఏనుగుల కుంభస్థలాన్ని తుత్తునియలు చేయగలిగిన సింహమును వాహనముగా కలిగిన దానవు. నిజభుజబలంతో చండముండాసురులనూ, వారి సైన్యాన్ని శిక్షించి నిర్ధించిన దానవు.  ఓ మహిషాసుర మర్ధినీ! రమ్యమైన కొప్పును ధరించిన ఓ జగదీశ్వరీ! నీకు జయము జయము. ఈ శ్లోకానికి అర్ధాసీనురాలై చేతులను గరిష్ఠంగా వ్యాప్తి చేస్తూ సంగీతానికి పాదములను లయమబద్ధంగా కదిలిస్తోంది. కన్యాసేవిత అంజలి. లయకు తగ్గట్టుగా అభినయించే క్రమంలో ఒక పాదాన్ని ఎత్తునకు లేపింది. మరోపాదంతో తన శరీరాన్ని తులనాత్మక స్థితిలో ఉంచుతోంది. పాదాగుష్టముల ఆధారంగా దూకుతూ చక్కటి నాట్యాభినయాన్ని ప్రదర్శిస్తోంది అంజలి.

కన్యాసేవిత పూర్వచిత్త ఐదవ శ్లోకాన్ని బిళహరి రాగంలో ఆలపించసాగింది. పూర్వచిత్తిక కన్యాసేవితలు దండగౌరి, గోపాలి, కుంభయోని మరియు ప్రజాగర వారి స్వరాన్ని జత కలిపారు.

అయిరానా దుర్మద శత్రు వదోడిత దుర్ధర నిర్జర శక్తిభితే!
చతుర విచార దురిఇన మహాశివ దూతక్రిత ప్రమతాదిపతే!
దురిత దురిఇహ దురాషయ దుర్మతి దానవదూత క్రితాన్తమాతే!
జయ జయ హే! మహిష్వాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుత! ॥5 ॥

జగన్మాత! యుద్ధమందు శత్రు శస్త్రాలను అలవోకగా తృణప్రాయంగా భావించి ఆరగించే శక్తిని కలిగిన దానవు. అత్యంత తెలివితేటలతో ఆలోచించు ప్రజ్ఞా దురంధరివి ప్రమాదాధిపతి అయిన మహాశివుడినే దూతగా నియమించుదానవు. పాపాత్ములు, దూరాశపరులు, దుర్మదాంధులు అయిన దానవులను దనుమాడిన దానవు. ఓ మహిషాసుర మర్ధినీ! రమ్యమైన కొప్పుగలిగిన గిరిపుత్రీ! నీకు

జయము జయము కన్యాసేవిత అంజలి తన అభినయంలో నవరసాలనూ ఒలికిస్తున్నది. ముఖంలో హావభావాలను పలికిస్తూ, నేత్రములను త్రిప్పుతూ, కనుబొమ్మలను ఎగరవేస్తూ కాలి బోటన వ్రేళ్ళపై నిలబడుతూ లయబద్ధంగా నృత్యము నలుపుతున్నది. ఆమె హావభావాలు ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని, ఆవేదనను, ఆత్రుతను, ఉక్రోశాన్ని, ప్రేమను, భయాన్ని, క్రోధాన్ని, దయను మరియు శాంతిని ప్రస్ఫుటింపజేస్తున్నాయి.

కన్యాసేవిత అంజలి ప్రదర్శనకు ముగ్దులైన వీక్షకులు లేచి నిలబడి ఏకసమయాన లయబద్ధంగా కరతాళ ధ్వనులు చేశారు. అంజలిని అమితంగా ప్రశంసించారు దివ్యాత్ములు. నాట్య శాస్త్రంలోని సమస్త రీతులను బహు ఆసక్తిదాయకంగా ప్రదర్శించిందని కొనియాడారు. కానీ అంజలి అభినయంలో శృంగార రసం కరువైందని గమనించారు.

ప్రదర్శనానంతరం కన్యాసేవిత అంజలి అలంకరణ మందిరానికి వెళ్లింది. సంగీత స్తంభాలు వీణా, వేణు, నాదాలను కనిష్ట శృతిలో అంజలికి వీడ్కోలు పలికాయి. ఈ సంగీత స్తంభాలు ఇప్పుడు కథక్ నృత్యకారిణియైన కన్యాసేవిత ఆనందిని వేణువు, అందెలు, వీణ, మృదంగం వంటి వాయిద్యాలు శబ్దాలు గరిష్ట స్థాయిలో చేస్తూ ఆహ్వానించాయి. మహిషాసుర మర్థిని స్తోత్రమ్‌లో మరో ఐదు శ్లోకాలను సంబంధించి ప్రదర్శనను ఇస్తుంది ఆనంది.

కన్యాసేవిత ఆనంది పొడుగ్గా, సన్నగా స్పష్టమైన శరీర కొలతలతో ఉన్నది. ఆమె వదనం పున్నమి చంద్రుడిలా ప్రసన్నంగా, పీతవర్ణ పద్మంలా అకళంకంగా ఉన్నది. పద్మము వంటి కన్నులు కలిగి ఉన్నది. సంప్రదాయక కథక్ నృత్య దుస్తులలో బహుసుందరంగా ఉన్నది. లలాగ లోలకుమ, కర్ణలోలకమట, కంఠహారము, మణివలయము, కటి వలయం, మువ్వలు ధరించి బహు ముచ్చటగా ఉన్నది ఆనంది. ఆమె ఆహార్యం ఎంతో సుందరంగా ఉండి వీక్షకులను వర్ణభరిత లోకాలకు తీసుకొని వెళ్తున్నది.

ప్రదర్శనా వేదికపై ఆనంది నడుస్తుండగా ఆమె వలయాలు అందెలు, ఇతర ఆ భూషణాలు చెవులకింపైన రమ్యమైన సవ్వడులు చేశాయి. మొదటగా ఆమె పరమశివుడికి నృత్య శాస్త్ర రీతులకనుగుణంగా అభివాదం చేసింది.

మహిషాసుర మర్థిని స్తోత్రంలో ఆరవ శ్లోకాన్ని ఆలపించసాగింది కన్యాసేవిత మనోరమ. ఆమె గాంగేశ్వరి రాగంలో ఆలాపనను అందుకోగా ఆమెతో శృతి కలిపారు సేవితలు మధురస్వన, మంజుకేశి, మిశ్రకేశి మరియు సహ.

అయి శారణాగతవైరి వధూవర వీరవరాభయదాయికరే!
త్రిబువన మస్తక శూలవిరోధి శిరోధికృతామల శూలకరే!
దుమి ధుమి తామర దుందుభినాదమహో ముఖరీకృత తిగ్మకరే!
జయ జయ హే! మహిషాసురమర్దిని! రమ్యకపర్దిని! శైలసుతే॥6॥

“జగజ్జననీ! పార్వతీ! శరణు జొచ్చిన శత్రు వధూవర వీరువరులకు కూడా అభయమొసగి రక్షించే దానవు. త్రిభువనాలను ఊర్ధ్వభాగమున ప్రతిష్టించుకున్న దానవు. త్రిశూలధారియైన నీ ప్రాణవల్లభుడైన ప్రతిష్టించుకున్న దానవు. త్రిశూలధారియైన నీ వల్లభుడైన శివుని విరోధులను నిరోధించుదానవు. నిర్మల శూల ప్రాణివి! దుర్జనులైన శత్రువీరుల రణభేరి నినాదాలను ఎప్పటికప్పుడు నిర్జించుదానవు. మహిషాసురమర్దిని! అందమైన కొప్పుకలిగిన హిమగిరిపుత్రీ! నీకు జయము జయము”. కన్యాసేవిత అంజలికి ఏ మాత్రం తీసిపోకుండా అద్భుతమైన అబినయాన్ని ప్రదర్శించింది సేవిత ఆనంది. మొత్తం ఉత్తిష్ఠ స్థితిలోనే ప్రదర్శననిచ్చింది. పాదములను అత్యంత నైపుణ్యంగా కదిలించింది. దీర్ఘమైన ఆంగీకాన్ని ప్రదర్శించి అందరిలోనూ ఓ వినూత్నమైన ప్రదర్శనా భావనను కలిగించింది.

ఇప్పుడు కన్యాసేవిత మధురస్వన ఏడవ శ్లోకాన్ని నళినకంటి రాగంలో ఆలపించసాగింది. ఆమెకు గాత్ర తోడ్పాటును అందించారు సేవితలు మనోరమ, మంజుకేశి, మిశ్రకేశి మరియు సహ.

అయినిజహుంకృతి మాత్రనిరాకృత ధూమ్రవిలోచన ధూమ్రశతే!
సమర విశోణిత బీజసముద్భవ బీజలతాధిక బీజలతే!
శివశివ శుంభశుంభ మహాహవదర్పిత భూతపిశాచపతే!
జయజయహే! మహిషాసురమర్దిని! రమ్యకపర్దిని! శైలసుతే! ॥7॥

“అమ్మా! జగద్ధాత్రీ! ఒక్క హుంకార ధ్వనిచే ధూమ్రశిఖుని, ధూమ్రవిలోచనునే ఇద్దరు రాక్షసులనూ అవలీలగా అంతమొందించిన దానవు. అదే హుంకారముతో రణరంగమందు రక్త బీజుడనే రాక్షసుడిని, ఆతని రక్తబిందువులచే ఉద్భవించిన రాక్షసులను మట్టుబెట్టిన దానవు. శంభుని కంటే విభిన్నమైన దానవు. శుంభ నిశుంభ రాక్షసులను సంహరించి భూతప్రేత పిశాచాదులకు పతియైన శివుని దర్పాన్ని పెంచిన దానవు! అట్టి ఓ మహిషాసురమర్దినీ! అందమైన కొప్పు కలిగినటువంటి శైలపుత్రీ! నీకు జయము జయము”. అరివీర భయంకర రాక్షసులను నిర్దాక్షిణ్యంగా సంహరిస్తున్న జగజ్జనని వలె అభినయము సలిపింది కన్యాసేవిత ఆనంది. తనలో ఆ జగదీశ్వరి ఆవాహనం చెంది తనచేత ఇంతటి అద్భుతమైన, విస్మయదాయకమైన, ధీరగంభీరమైన అభినయాన్ని ప్రదర్శింపచేస్తోందా? అన్నట్టున్నది ప్రదర్శన. రాక్షస సంహారానికి కావల్సిన ఆంగికాన్ని, హావభావాలను కడు చక్కగా ప్రదర్శించింది ఆనంది. ఆనందిలో ఉక్రోషాని పెంచేలా ఉన్నది మధురస్వన మరియు బృందం యొక్క నేపథ్యగానం.

కన్యాసేవిత మంజుకేశి తన సహసేవితలైన మనోరమ, మధురస్వన, మిశ్రకేశి మరియు సహ గాత్ర తోడ్పాటు నివ్వగా అద్భుతమైన రేవతి రాగంలో ఎనిమిదో శ్లోకం గానం చేస్తున్నది.

ధను రంనుసంగ రక్షణ సంగ పరిస్ఫురదంగ నటత్కటకే
కనక పిశంగ పృషత్క నిషంగ రసద్భట శృంగ హతా వటుకే!
కృత చతురంగ బలక్షితరంగ ఘటద్బహురంగ రట ద్వటుకే
జయ జయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే" ॥8॥

" దుష్టులైన రాక్షసులను దనుమాడు నిమిత్తం రణరంగమందు అత్యధిక తీవ్రవేగంతో చలించగల శరీరాకృతి కలిగియుండి, కంకణ కేయూర హారంగాది సువర్ణాభరణములతో ఒప్పారుతూ చరించశక్తి కలిగియున్న దానవు. కనకపు ఖడ్గంతో, విల్లంబులతో రణరంగంలోని శత్రుసైన్యాన్ని అలవోకగా తిరిమికొట్టిన దానవు. శత్రువుల చతురంగ బలాల తెగపడిన తలలను చదరంగ పావులలా చేసుకొని ఆడుకున్న దానవు. అట్టి ఓ మహిషాసురమర్దినీ! సొగసైన జడలుగల పర్వతరాజు పుత్రీ! నీకు జయము జయము". యుద్ధరంగాన ఆ ప్రళయ భీకర మహాదేవి భయంకరమైన సమరం సలిపిన వైనాన్ని సేవిత ఆనంది తన అభినయంలో ప్రదర్శించిన తీరు ఆహూతులిన్ను విస్మయానికి గురి చేసింది. సంగీత ధ్వనులకు, నేపథ్యగానానికి తగునట్లు గంభీరంగా నృత్యం చేసింది సేవిత ఆనంది. దేహాన్ని సెలయేరువోలె అనాయాసంగా ప్రవహిస్తున్నట్టు కదలిస్తూ అందరిని మంత్రముగ్దులను చేస్తోంది.

కన్యాసేవిత మిశ్రకేశి తొమ్మిదవ శ్లోకాన్ని బిహగ రాగంలో ఆలపించిడం మొదలుపెట్టింది. ఈమెకు తోడుగా సేవితలు మనోరమ, మధురస్వన, మంజుకేశి, మరియు సహ శృతి కలిపారు.

జయ జయ జప్య జమేజయశబ్ద పరస్తుతి తత్పర విశ్వనుతే
ఝుణ ఝుణ ఝింజిమి ఝింకృత నూపుర శింజిత మోహిత భూతపతే!
నటిత నటార్థ నటీనట నాయక నాటితనాట్య సుగానరతే
జయజయహే మహిషాసుర మర్దిని రమ్యకపర్దిని శైలసుతే! ॥9॥

"భూతపతయైన శివుడిని ఝుంకార ధ్వనులచే రంజింపచేయు దానవు. నాట్యం, నాటకం, గానం మొదలైన వివిధ కళలలో ఆసక్తి గల దానవు నటించుదానవు. నటరాజుకి అర్థాంగివైనదానవు. నటీనట నాయికవు. నాటకాల యందు నర్తించాలనే ప్రియత్వం కలదానవు. నీ పాదాలను ఆశ్రయించే వారిని పాలించుదానవు. ఫాలభాగమందు ఆలోచనాలోచన ముల కలదానవు. విలాసముగా పద్మమును హస్తమునందు ధరించిన దానవు. విశ్వానికి ఆధారభూతమైనదానవు. మహిషాసురండిని సంహరించిన దానవు. సొగసైన జడగలదానవు. పర్వతరాజ పుత్రీ! నీకు జయము జయము". కన్యాసేవిత నృత్యము భావోద్వేగాలతో నిండియున్నది. గానము, వాయిద్యాలకు జత కుదురునట్టు కడు చక్కగా ఉన్నది అభినయము.

కన్యాసేవిత సహ పదవ శ్లోకమును జతి త్రిపుట తాళ రాగముతో ఆలపింస్తుండగా కన్యాసేవితలు మనోరమ, మధురస్వన, మంజుకేశి మరియు మిశ్రకేశి గాత్ర సహకారం అందించారు.

అయి సుమన: సుమన: సుమన: సుమన: సుమనోహర కాంతియుతే
శ్రితరజనీ రజనీ రజనీ రజనీ రజనీ కరవక్త్ర వృతే!
సునయన విభ్రమర భ్రమరభ్రమర భ్రమర భ్రమరాధిపతే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥10॥

"సజ్జనులైన దేవతల సుందర ఉద్యానంలో వికసించిన పారిజాత పుష్పాలలా ప్రకాశించుదానవు. పాలసముద్రంలో ఉద్భవించి రాత్రివేళ ప్రకాశించే చంద్రునివంటి ప్రసన్న వదనం గలదానవు. చూపరులను ఆశ్యర్యచకితులను గావించే చంచల నేత్రాలు గలదానవు. మహిషాసురుడిని సంహరించిన దానవు. సొగసైన కొప్పుగల దానవు. ఓ పర్వతరాజ పుత్రీ! నీకు జయము జయము". కన్యాసేవిత ఆనంది మందంగా అందంగా కదిలి వెంటనే ప్రళయాంతకంగా భ్రమించింది. శరీర కదలికలను నియంత్రించుకుంటూ రసరమ్యంగా నృత్యం చేస్తోంది ఆనంది.

సేవిత ఆనంది తన ప్రదర్శనను ముగించి అలంకరణ మందిర మార్గం పట్టగా సంగీత స్తంభాలు మహా ఆర్భటంగా వీడ్కోలు పలికాయి. ఆమె ప్రదర్శనకు పరమానందించిన వీక్షకులు నిలబడి కరతాళ ధ్వనులు చేశారు.

ఇప్పుడు మరో కథకళి నర్తకీమణియైన కన్యాసేవిత చిత్రసేనకు ఘనంగా ఆహ్వానం పలకాయి సంగీత స్తంభాలు. చిత్రసేన వర్ణభరిత సాంప్రదాయక నృత్య దుస్తులలో ఆభరణ భూషితురాలై మొదటగా పరమశివుడికి వందనం అర్పించింది. అత్యంత వినయవిధేయతలతో కూడిన ఆంగికంతో జగదీశ్వరి విగ్రహం ముందు పుష్పాలు సమర్పించింది. మంచి దేహసౌష్టవం కలిగి నల్లటి కురులతో లలిత కోమలమైన తనువుతో ఎగుదెంచింది చిత్రసేన.

కన్యాసేవిత సహజన్య పదకొండవ శ్లోకమును కేదారం రాగంలో ఆలపించడం మొదలపెట్టగా కన్యాసేవితలు సంతతి, సరళ, సౌదామిని మరియు సుకేశి గొంతు కలిపారు.

సహిత మహాహవ మల్లమ తల్లిక మల్లిరల్లక మల్లరతే!
విరచిత వల్లిక పల్లిక మల్లిక ఝుల్లిక భిల్లిక వర్గవృతే॥
సితకృత ఫుల్ల సముల్లసితారుణ తల్లజపల్లవ సల్లలితే

జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥11॥

"యుద్ధ మందు అపజయమెరుగని అవతారమూర్తియు, శ్వేత దిగంబర భిక్షువైన శివునియందు రమ్యత కలదానవు. అర్జునునికి పాశు పతాస్త్రయు నొసంగు మిషతో భిల్లావతారుడైన శివునికి భిలస్త్రీ రూపాన్ని ధరించి, వల్లిక, పల్లిక, గెల్లిక, మల్లికాది భిల్లజాతులనుద్ధరించిన దానవు. ప్రాణేశ్వరుని యందు అధిక ప్రేమతో ఎరుపెక్కిన లేతచివురువంటి మేనివర్ణము కలదానవు. మహిషాసురమర్దిని, రమ్యకపర్దిని, పర్వతరాజ పుత్రి! నీకు జయము జయము". కన్యాసేవిత చిత్రసేన కథాకళి నృత్యంలో అందెవేసిన చేయి. ఆమె ఆహార్యం అద్భుతం. ఆమె ఆంగికం అద్భుతం, ఆమె అభినయం అద్భుతం, ఆమె నృత్య అద్భుతం. సేవిత సహజన్య కేదారం రాగంలో ఆలపించిన శ్లోకానికి తగు రీతిన హావభావాలను, భంగిమలను అత్యద్భుతంగా ప్రదర్శించింది సేవిత చిత్రసేన.

ఆమె వేదికపై కుడి పాదాన్ని ఒక అడుగు ముందుకు వేసి, అనంతరం ఎడమపాదాన్ని కుడి పాదంతో సమానంగా కలుపుతోంది. ఇలా కుడి పాదాన్ని ఒక్కో అడుగు ముందుకు జరుపుతూ ఎడమ పాదం ఈ పాదాన్ని అనుసరిస్తున్నట్టుగా నృత్యం ఒనరిస్తుంది సేవిత చిత్రసేన. ఆమె హస్త కదలికలు, హావభావాలు మరియు లయబద్ధమైన నృత్యం యుద్ధక్రీడను తలపిస్తున్నాయి.

కన్యాసేవిత సంతతి పన్నెండవ శ్లోకాన్ని శంకరాభరణ రాగంలో అందుకోగా కన్యాసేవితలు సహజన్య, సరళ, సౌదామిని మరియు సుకేశి సహగానాలాపన చేశారు.

అవిరళగండ గళన్మదమేదుర మత్తమతంగ రాజపతే
త్రిభువన భూషణ భూతకళానిధి రూపపయోనిధి రాజసుతే!
అయి సుదతీజన లాలసమానస మోహన మన్మథరాజసుతేఏ
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥12॥

అమ్మా! శాంభవీ! తన గండ భాగంపై నిరాటంకంమైన ధారామద స్రావంలో (మదజలంతో) బాగా మత్తెక్కిన మత్తగజం వలె మెల్లగా అందమైన నడకతో ఒప్పారు దానావు. త్రి భువనాలను తన భూషణాలకారములచే అలరించుచుతూ కళానిధియై రూపపయోనిధియై, సమస్త రాజన్యులచే నుతింపబడుదానవు. సౌశీల్యవంతులైన సుందరాంగుల సుమనస్సులను సైతం చాంచల్యపడేలా చేయు మోహన రూపిణివి నీవు. మహిషాసురుడిని సంహరించిన దానవు. సుందరమైన కొప్పును కలిగిన దానవు. ఓ హిమగిరి తనయా! నీకు జయము జయము". కన్యా సేవిత చిత్రసేన తగురీతిన సెలయేటి వలె తన శరీరాన్ని అందంగా, సునాయాసంగా త్రిప్పుతున్నది. ఆమె అభినయం ఆహూతులందరినీ మరీ మరీ ఆకట్టుకుంటోంది.

ఇప్పుడు కన్యాసేవిత సరళ పదమూడవ శ్లోకాన్ని కాంబోజి రాగంలో ఆలపించసాగగా కన్యాసేవితలు సహజన్య సంతతి, సౌదామిని మరియు సుకేశి ఆమెకు వంత పాడారు.

కమలదళా కోమలకాంతి కళాకలితామల భాలలతే
సకల విలాస కళానాలయక్రమ కేళిచలత్కల హంసకులే!
అలికుల సంకుల కువలయ మండల మౌళి మిలద్బుకులాలికులే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥13॥

"తామర పువ్వు రేకుల వలె కోమలత్వమూ, సౌందర్యమూ గల విశాలమైన నుదురుగల దానవు. సకల కళలకూ ఆలవాలం నువ్వే అన్న విషయం తేటతెల్లపరుస్తున్న హంసనడక గలదానవు. తామరపువ్వులను తుమ్మెదలు పరిభ్రమిస్తున్న రీతిలో, తుమ్మెదలు చుట్టుముట్టుతున్న వకుళ పుష్పాలను సిగలో తురుముకొన్న జానవు. మహిషాసురుడిని సంహరించిన దానవు. అందమైన సిగ కలిగిన దానవు. పర్వతరాజపుత్రీ! నీకు జయము జయము". కన్యాసేవిత చిత్రసేన లయబద్ధంగా ఆమె శరీరాన్ని ఓ తేలికైన పిల్ల తెమ్మెర వలె కదిలిస్తున్నది. ఆమె ముఖ కవళికలు, కనుబొమ్మలు, కంటిపాప, చెక్కిళ్లు, నాసిక, చిబుకం అనేక భావాలను అవలీలగా పలికిస్తున్నాయి.

ఇప్పుడు కన్యసేవిత సౌదామిని నేతృత్వంలో పద్నాల్గవ శ్లోకాన్ని బిళకరి రాగంలో మధురంగా గానం చేస్తుండగా ఆమెతో స్వరం కలిపారు. కన్యాసేవితలు సంతతి, సహజన్య, సరళ మరియు సుకేళి.

కరమురళీరవ వీజిత కూజిత లజ్జితకోకిల మం జుమతే
మిళితపులింద మనోహరగుంజిర రంజితశైల నికుంజగతే!
నిజగణభూత మహాశబరీ గణ సద్గుణసంభృత కేళిరతే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥14॥

"అమ్మా! జగన్మాతా! మృదుమధుర మంజుల మనోహర కోకిల గానాలకు మువ్వల మురళి సవ్వడులకు, మకరందముగ్రోలి మత్తెక్కిన తుమ్మెదల ఝుంఝూ నాదాలకు, గుంపులు గుంపులుగానున్న అడవి పూల గుబాళింపుతో, వినిపించే చక్కని అందమైన చల్లని శ్రావ్యాలతో, ఇంకను అడవులలోని, కొండలలోని భూతగణ మృగపశ్వాదుల నాదముల తోడను, భోయి జంటల వినోదకేళీ నాదాలతోనూ సమాహ్లాదన పొందు రమ్యకపర్దినీ! మహిషాసురమర్దినీ! హిమగిరితనయా! నీకు జయము జయము". కన్యాసేవిత చిత్రసేన కాలివేళ్లపై నిలుచుని నృత్యం సలుపుతుండగా కాలి అందియల ఘల్లు ఘల్లుమను శబ్దము చెవులకింపుగానున్నది.

ఇప్పుడు కన్యాసేవిత సుకేశి 15వ శ్లోకాన్ని మోహనరాగంలో ఆలపిస్తుండగా కన్యాసేవితలు సహజన్య, సంతతి, సరళ మరియు సౌదామిని ఆమెకు తోడుపాడారు.

కటితటపీత దుకూలవిచిత్ర మయూఖతిరస్కృత చంద్రరుచే
ప్రణత సురాసుర మౌళిమణిస్ఫుర దంశులసన్నఖ చంద్రరుచే!
జితకనకాచల మౌళిమదోర్జిత నిర్భరకుంజర కుంభకుచే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥15॥

చంద్రుని ముగ్ధమైన ప్రకాశాన్ని కూడా తలవంచుకొనేలా చేసే కాంతిపుంజం వెదజల్లే పట్టువస్త్రాన్ని ధరించిన దానవు. వజ్ర వైఢూర్యాలలో పొదగబడి చంద్రకాంతిలో మెరిసిపోయే కిరీటాలు ధరించిన దేవాసురులు నీ పాదాలకు మ్రొక్కుతున్నారా అన్నట్లున్న ప్రకాశిస్తున్న కాలివేళ్లగోళ్లు గలదానవు. సువర్ణమయ మేరుపర్వతాన సంచరించే ఏనుగుల కుంభస్థలాలను మించిన సమున్నత కుచములు గల దానవు. మహిషాసురిని సంహరించిన దానవు. సొగసైన జడలుగలదానవు. హిమగిరిపుత్రీ! నీకు జయము జయము. కన్యాసేవిత చిత్రసేన శృంగారం, హాస్యం, కరుణ, రౌద్రం, భయానక, బీభత్స, ప్రేమ, ఆశ్చర్యం, భయంకర నవరసాలను గానానికి సరిపోతునట్టు ప్రదర్శిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నది. తన వంతు ప్రదర్శనను పూర్తి చేసిన చిత్రసేన అలంకరణ మందిరం వైపు అడుగులు వేసింది.

ఈ తడవ సంగీత స్తంభాలు కూచిపూడి నృత్య కళాకారిణి కన్యాసేవిత చిత్రలేఖను ఆహ్వానించాయి.

కన్యాసేవిత చిత్రలేఖ వదనం మనోహరంగా, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే విధంగా ఉన్నది. ఆమె కనులు పద్మము వలె కాంతివంతంగా, సుందరంగా ఉన్నాయి. అకళంక ముఖారవిందంలో సంపూర్ణానందమయంగా కనిపిస్తున్నది చిత్రలేఖ. హరిత పట్టు వస్త్రాలలో, బంగారు ఆభరణాలతో మెరిసిపోతున్నది. ఆమె కనులు మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఆమె కర్ణలోలకములు, నాసాభరణము, కటివలయం, మణివలయాలు, మువ్వలు ఆమె అందాన్ని ఇనుమడింపజేస్తుండగా కాలి అందియలతో ఘల్లుఘల్లు సవ్వడులు చేసుకుంటూ వేదిక మీదకు వచ్చింది.

మొదటగా పరమశివుడికి వందనమొనర్చి "తరంగం"లో ప్రదర్శనను ప్రారంభించింది చిత్రలేఖ. ఇదో వైవిధ్యభరితమైన నృత్య శైలి. ఇందులో... రెండు చేతులలోనూ చమురుతో వెలుగుతున్న దీపాలను చేతబట్టుకొని నీటి కలశాన్ని శిరమున ధరించి తునాత్మకంగా గానానికి తగురీతిన ప్రదర్శనిస్తారు. సంగీత స్తంభాలు చారుకేశి రాగంలోని అన్ని సప్తస్వరాలను విడుదల చేస్తున్నాయి.

ఇప్పుడు కన్యాసేవిత సుదతి పదహారవ శోకాన్ని బేగడ రాగంలో ఆలపిస్తుండగా కన్యాసేవితలు సుమల, సునంద, సుముఖి మరియు సుపుష్కల గాత్ర తోడ్పాటును అందిస్తున్నారు.

విజిత సహస్ర కరైక సహస్ర కరైక సహస్ర కరైకతే
కృత సరతారక సంగరతారక సంగరతారక సూనుసుతే!
సురథసమాధి సమానసమాధి సమాధిసమాధి సూజాతరతే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥16॥

"అమేయ సూర్యకిరణతేజస్సుతో ప్రకాశించు దానవు. దివ్యమైన వెన్నెల వెలుగులు ప్రసరించుదానవు. సూర్యచంద్రులచే నిత్యమూ ప్రశంసింపబడుదానవు. నీ పుత్రుడైన కూమారస్వామిచే తారకాసురుడిని సంహరింపజేసి ప్రశంసింపబడు దానవు. వినాయకుడిని, షణ్ముఖుడిని నీ కుడి ఎడమలందు ధరించిన వక్షస్థలము కలదానవు. మహిషారుని సంహరించిన దానవు. రమణీయమైన సిగముడితో ఒప్పారదానవు! గిరిరాజపుత్రీ! నీకు జయము జయము". కన్యాసేవిత చిత్రలేఖ కూచిపూడి నృత్యరీతులను కనులకింపుగా ప్రదర్శిస్తున్నది. ఆహార్యంలో, ఆంగికంలో, అభినయంలో మునపటి కన్యాసేవితలు కన్ననూ పరమాద్భుతంగా ఉన్నది. ఆమె నృత్యంలో తాండవం మరియు లాస్యం-రెండూనూ సమ్మిశ్రితంగా ఉన్నాయి. అద్భుతమైన హావభావాలతో ప్రదర్శనను ఆరంభించింది.

ఈ తడవు కన్యాసేవిత సుమల పదహేడవ శ్లోకాన్ని బిళహరి రాగంలో ఆలపిస్తుండగా కన్యాసేవితలు సుదతి, సునంద, సుముఖ మరియు సుపుష్కల గాత్ర సహకారాన్ని అందిచారు.

పదకమలం కరుణానిలయే వరివస్యతి యోనుదినం సశివే
అయి కమలే కమలానిలయే కమలానిలయ: సకథంన భవేత్!
తవ పదమేవ పరంపద మిత్యను శీలయతో యమ కింన శివే
జయజయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥

కరుణకు ఆలవాలమైన దానవు. అనునిత్యం నీ పాదపద్మాలను అర్పించే వారి హృదయకమలంలో కొలువై ఉన్న మహాలక్ష్మీవి. నువ్వు వీరి హృదయ కమలంలో కొలువై ఉన్నప్పుడు వారు మహావిష్ణువు స్థితిని పొందడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. ఎందుకంటే మహావిష్ణువు హృదయ కమలంలో నువ్వే కొలువై ఉన్నావు కాబట్టి. నీ పాదపద్మాలే పరమగతి అని భావించిన నాకు కావలసింది ఇక ఏముంది? మహిషాసురుడిని సంహరించిన దానవు. సొగసైన జడలు గలదానవు. గిరి తనయా! నీకు జయము జయము. కన్యాసేవిత చిత్రలేఖ దాస లాస్యంగా అత్యంత నైపుణ్యంతో అడవుస్ యొక్క మౌళిక నృత్యరీతులైన గేయపదం, స్థితపాఠ్యం, ఆసీనం, పుష్పగంథిక, ప్రచేదకం, త్రిమూఢకం, సేదవకం, ద్విమూఢకం, ఉత్తమోత్తమకం మరియు ఉక్త ప్రత్యుక్తకంలను తన అభినయంలో చక్కగా ప్రదర్శిస్తున్నది.

ఇప్పుడు సేవిత సునంద నేతృత్వంలో రవిచంద్రిక రాగంలో పద్దెనిమిదవ శ్లోకాన్ని ఆలపించసాగారు కన్యాసేవితలు సుదతి, సుమల, సుముఖి మరియు సుపుష్కల.

కనకలసత్కలసింధుజలై రనుషించతి తేగుణరంగభువం
భజతి సకింన శచీకుచకుంభతటీ పరిరంభ సుఖానుభవమ్!
తవ చరణవ శరణం కరవాణి నతమరవాణి నివాసి శివం
జయ జయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥18॥

బంగారంలా మిలమిల మెరసే సింధునదీ జలాలతో నీకు అభిషేకం చేసే భక్తులకు ఇంద్రాణియైన శచీదేవి వంటి వక్షసంపద గల స్త్రీల బిగికౌగిలి సుఖం దక్కదా? దానిని కూడా త్రోసిరాజని నీ పాదపద్మాల వద్ద శరణుజొచ్చిన నా నాలుకపై సరస్వతీ దేవి కొలువు ఉండేలా చూడు. మహిషాసురుడిని సంహరించిన దానవు. సొగసైన, అందమైన జడలు, కొప్పు కలిగిన దానవు. నీకు జయము జయము. అతి క్లిష్టమైన భావోద్వేగాలకు తన అభినయంలో తులనాత్మకంగా పదర్శిస్తున్నది చిత్రలేఖ. అసామాన్య భంగిమలతో వీక్షకులను మైమరపింపజేస్తోంది. అసంయుత, సంయుత, దశావతార, నవగ్రహ, జాతి, బంధు మరియు నృత్త వంటి హస్త ముద్రలను కడుచక్కగ ప్రదర్శించింది.

అనంతరం పందొమ్మిదవ శ్లోకాన్ని చారుకేశి రాగంలో సుశ్రావ్యంగా ఆలపించే అవకాశం కన్యాసేవిత సుముఖికి దక్కింది. ఈమెకు వంత పాడ సిద్ధమయ్యారు కన్యాసేవితలు సువతి, సుమల, సునంద మరియు సుపుష్కల.

తవ విమలేందుకులం వదనేందు మలం సకలం నను కూలముతే
కిము పురుహూత పురీందుముఖీ సుముఖీభిరసా విముఖీ క్రియతే!
మమ త మతం శివనామధనే భవతీ కృపయా కిము త క్రియతే
జయ జయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥19॥

చంద్రబింబాన్ని పోలిన నీ ముఖసౌందర్యం సర్వుల ముఖాలను వికసింప చేయజాలదా? అటువంటప్పుడు దేవతా స్త్రీలు నీ నుండి వైదొలగి, ఎందుకు చంద్రుని వెంటబడుతున్నారు? అలా జరగడం కూడా నీ లీలయే అని నేను గ్రహించాను. ఓ శివపత్నీ! మహిషాసురుడిని దునుమాడినదానవు. సొగసైన కొప్పుగలదానవు. నీకు జయము జయము. నిలువు భంగిమలో ఉన్న చిత్రలేఖ తన శరీరాన్ని, మెడను వృత్తాకారంలో ఏక అక్షమున త్రిప్పుతూ, కనుబొమ్మలను ఎగురవేస్తూ, కనురెప్పలను పదేపదే మూస్తూతెరుస్తూ గావిస్తున్న అభినయానికి చూపరులు అచ్చెరువొందారు.

చివరిదైన ఇరవైయవ శ్లోకాన్ని రేవతి రాగంలో కన్యాసేవిత సుపుష్కల తన బృందగాయనీ మణులైన కన్యాసేవితలు సుదతి, సుమల, సునంద మరియు సుముఖిలతో ఆలపించసాగింది.

అయిమయి దీన దయాళుతయా కృపయైన త్వయా భవితవ్యముమే
అయి జగతో జననీ కృపమాసి యథాసి తథానుమితాసిరతే!
యదుచిత మత్ర భవత్యురరీ కురుతాదురుతాపమపాకురుతే
జయ జయహే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥ ॥20॥

అమ్మా ఉమాదేవీ! గతిలేని నా పట్ల దయ వహించు. అనంతమైన కరుణ వలన నువ్వు జగజ్జననిగా విరాజిల్లుతున్నావు. ఏది యుక్తమని నువ్వు భావిస్తావో దానిని నిర్వర్తించు. నా మానసికక్షోభను అదే నివారిస్తుంది. మహిషాసురుడిని సంహరించిన దానవు. రమణీయమైన కొప్పును కలిగినదానవు. నీకు జయము జయము. కన్యాసేవిత దోషరహితంగా తన ముచ్చటైన ఆంగికాభినయంతో సలిపిన నృత్యము ఆహూతులను అమితంగా ఆకట్టుకుంది. ఆమె అత్యద్భుత ప్రదర్శనకు పరవశించిన వీక్షకులు అభినయ సరస్వతికి గౌరవసూచకంగా లేచినిలబడి కరతాళ ధ్వనులతో ప్రోత్సహించారు, సత్కరించారు. అందరి మన్ననలను పొందిన సేవిత చిత్రలేఖ అలంకరణ మందిరానికి తిరిగి వెళ్ళింది.

“ఓ పరమ శివా! మమ్మల్నందరినీ ఆశీర్వదించు. నీ చల్లని దీవెనలను మాపై కురిపించు. ఈ మంచు పర్వతశ్రేణులలో ప్రతీ చోటా నాట్యమందిరాలతో కూడిన దేవాలయాలను నిర్మించడానికి మాకు అనుమతినివ్వు. మహిషాసురమర్దినికి, కన్యాకుమారికి, సువాసినులకు, సుమంగళు లకు, కన్యలకు పూజలను ఒసగడం నవరాత్రి ఉత్సవాలలో భాగం చేయుము” అన్న పర్వతరాజు హిమవంతుని ప్రార్థనతో నృత్య ప్రదర్శన సమాప్తమైంది.

నాట్యమందిరంలో పరమశివుడి శిల్పాలను అతి సమీపంగా గమనిస్తున్నారు దివ్యాత్ములు. పరమేశ్వరుని నీలివర్ణ కంఠాన్ని చూసి విస్మయం చెందారు.

పరమ శివుడి నీలివర్ణ కంఠం యొక్క ప్రాముఖ్యతను వివరించమని నందీశ్వరుని కోరింది పార్వతి.

“నీలకంఠాయ నమో నమః” అని పరమేశ్వరుడికి తన వందనాలను సమర్పించి… “ఓ దివ్యాత్ములారా! నీలకంఠుడి నీలివర్ణ కంఠం గురించి తెలియాలంటే మీకు క్షీరసాగర మథనం గురించి తెలియాలి. కనకాచల ఆలయంలో మీకు దీనికి సంబంధించి సమస్త విషయాలను తెల్పుతాను. పదండి!” అంటూ వారిని కనకాచల ఆలయం వైపునకు తోడ్కొని వెళ్ళాడు నందీశ్వరుడు.

నందీశ్వరుని వివరణను వినాలని అత్యంత ఉత్సాహభరితులై, ఉత్కంఠభరితులై నిరీక్షిస్తున్నారు దివ్యాత్ములు.

# 16. గర్భంలో సమర పర్వము

మరో నూతన ఉషోదయం కనకాచల ఆలయాన్ని శోభాయమానంగా ప్రకాశింపజేస్తోంది. 25 మంది సుమంగళులు, 18 మంది ఋషికలు, యోగినులు, పర్వతరాజు హిమవంతుడు, మైనావతి మరియు దివ్యాత్ములు అందరూ మనువంశం గురించి వినడానికి ఆసీనులై ఉన్నారు. వేదశాస్త్ర అధ్యయన ప్రారంభోత్సవ శుభసందర్భాన జ్ఞాన సరస్వతీదేవి నేతృత్వంలో మానవ సంబందిత జన్మ వైదిక విజ్ఞానాన్ని ఆర్జించబోతున్న దివ్యాత్ములు మహదానందంగా కానవస్తున్నారు.

సేవిత శివాని మరియు ఇతర సేవితలు ఆ మహాదేవి ఆదిశక్తికి మరియు పరమశివుడికి ఒసగుతున్న ఉదయ సంధ్యా ప్రార్థనలను బహుశ్రద్ధగా ఆలకిస్తున్నారు దివ్యాత్ములు. ఈ వైదిక ప్రార్థనలు, మంత్రాలు ఆహ్లాదకరమైన శాంతి తరంగాలను సృష్టిస్తున్నాయి. అందరి మనసులను ప్రశాంతచిత్తంతో నింపుతున్నాయి. సుస్వరయుక్తంగా గానం చేయబడుతున్న వైదిక మంత్రాలు ఆధ్యాత్మిక పవన తరంగాలను మదినిండా నింపి, చైతన్య కాంతి విహంగాలను యదనిండా వదిలి అందరిలోనూ మహోన్నతమైన అనుభూతిని నింపుతున్నాయి. ఈ వేదమంత్రాలు నెమ్మదిగా భావోద్వేగ స్థాయులను సమతుల్యం చేసి మనసుకు ఆనంద సుగంధపరిమళాలను పంచుతున్నాయి.

"పరమశివుడు నీలకంఠుడవడానికి దోహదపడిన వైదిక సంఘటనను వివరించండి" అని నందీశ్వరునికి జ్ఞప్తికి తెచ్చింది గంగ.

"ఓ దివ్య గంగ ! మీకు అతి త్వరలో దీనికి సంబంధించిన వివరణ సేవిత శివాని ద్వారా లభిస్తుంది. చీకటిలో సమరం అనే విషయంపై ఆమె ఇప్పుడు పరిశోధన చేస్తోంది" అని చెబుతూ సేవిత శివాని వంక వీక్షించాడు నందీశ్వరుడు.

" ఓ ప్రేమమయ దివ్యాత్ములారా ! చీకట్లో సమరం అనే అద్భుతమైన యుద్ధం మనిషి పుట్టుకకు పూర్వం తల్లి గర్భంలో జరుగుతుంది. ప్రకృతి-పురుషుల లైంగిక కలయిక ద్వారా జీవి పుట్టుక జరుగుతుందని వేదాలు వివరిస్తున్నాయి" అని నందీశ్వరునికి అభివాదం ఒనర్చి చెప్పింది సేవిత శివాని.

సేవిత శివాని కొనసాగిస్తూ...."ధర్మవిరుద్ధోభూతేషు కామోస్మి. ధర్మ, అర్థ, కామ, మోక్షం అనే నాలుగు ప్రధాన విలువలను పాటించడమే మానవ జీవన ముఖ్య లక్ష్యం. 'వివాహం' అనే దివ్యమైన, పవిత్రమైన వ్యవస్థ ద్వారా ప్రకృతి. పురుషులు ఏకమై అత్యున్నతమైన,అత్యుత్తమైన జీవి ఆవిర్భావానికి కారణమవుతారు. అలా ఆవిర్భవించిన జీవి బ్రహ్మజ్ఞాన ప్రాప్తి కొరకు ఆరాటపడతాడు. లైంగిక సంపర్కం అను ప్రక్రియను భౌతిక, మానసిక కామవాంఛను చల్లార్చుకొనుదానిగా, పశుతుల్య చర్యగా భావించనంత వరకు అదో పవిత్రమైన సృష్టికార్యం, బ్రహ్మయజ్ఞం. ఆ దివ్య పరమాత్మునికి ప్రతీక లైంగిక సంభోగం. అంతుచిక్కని సృష్టిరహస్యం సంభోగచర్యలో ఉన్నది.

కావున, లైంగిక వాంఛను సంతృప్తి పరిచే క్రమంలో ఈ క్రియ ఎంత వరకు ధర్మానికి ఆధారంగా ఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ధర్మ బద్ధమైన నడవడిక సృష్టిని తులనాత్మకంగా నడిపిస్తుంది, ప్రతీ మానవుని జీవితాన్ని మరియు సమాజ శ్రేయస్సును పరిరక్షిస్తుంది. నీతిగా, నిజాయితీగా నడుచుకోవడం, సత్యాన్ని వచించడం, ప్రేమ, జాలివంటి సున్నిత గుణాలను కలిగి ఉండటం, ఆత్మశుద్దిని పాటించడం,స్వీయ నిగ్రహశక్తి కలిగివుండటం, తులనాత్మకంగా ఆలోచించడం, నిస్వార్థంగా ఉండటం, ధైర్యం, ఓపిక, సహనం కలిగి ఉండటం, మానసికంగా స్వచ్ఛంగా ఉండటం, జ్ఞానార్జనపై జిజ్ఞాస కలిగి ఉండటం, ఆగ్రహంపై నిగ్రహం కలిగి ఉండటం వంటి లక్షణాలు ధర్మబద్ధ జీవనానికి పరమపద సోపానాలు.లైంగిక వాంఛను సంతృప్తి పరుచుకునే దౌర్బల్యంలో ఈ మహోన్నత ధార్మిక సిద్దాంతాలను ఉల్లంఘించరాదు.

నందీశ్వరుని బోధనలతో కూర్చబడిన కామసూత్ర వైదిక గ్రంథము నాణ్యమైన జీవనానికి పాటించాల్సిన నియమాలను సూచిస్తుంది. విజయవంతమైన పదార్థమయ మరియు ఆధ్యాత్మిక జీవనంలో స్వీయం సద్గుణాల స్థాయిని ఎలా పెంపొందించుకోవాలో సూచిస్తుంది. అసలైన ప్రకృతిని అర్థం చేసుకునే వివరణను ఇస్తుంది.

జీవితం యొక్క నాలుగు అత్యున్నతమైన మతైక సిద్ధాంతాలను జాగ్రత్తగా వివరిస్తూ మొదలవుతాయి నందీశ్వరుని బోధనలు. మొదటి సిద్ధాంతం 'ధర్మము'. అనగా నీతి, నిజాయితీ, కర్త వ్యపాలనతో కూడిన జీవనం. రెండవది అర్ధము-అనగా విలువైన వస్తువుల సేకరణ. మూడవది కామము-అనగా కోరిక, లైంగిక సంతృప్తి. చివరగా నాల్గవది మోక్షము-అనగా బంధవిముక్తి. సాత్విక వ్యక్తిత్వాన్ని మరియు విలువైన వస్తు సంపద సేకరణ అనంతరం మూడవ స్థానంలో నిలుస్తుంది 'కామము'. ధర్మార్థాలలో తగు స్థాయిలో విజయం సాధించిన అనంతరం మాత్రమే ఇంద్రియభోగాలను ఆస్వాదించడం సాధ్యమవుతుంది.

విలువైన వస్తుసముదాయాన్ని సాధ్యమైనంత ఉత్తమరీతిలో ఒక ధర్మ వేదిక నుంచే ఆర్జించగలరు. అలా ఆర్జించిన వస్తుసముదాయం శాశ్వతంగా నిలిచిపోతుంది, తీవ్రమైన పరిమణామాల నుంచి అతీతంగా ఉంటుంది. కనీస జీవన అవసరాలు తీరిన అనంతరమే ఎవ్వరైనా వారి వారి ఆర్థిక స్థితిని బట్టి సుఖభోగాలను అనుభవించగలరు. అన్ని జీవజాతులు కనీస జీవనం సాగించడం సహజమే. జంతువులు సైతం కనీస అవసరాలైన తిండి, నిద్ర, స్వీయ రక్షణ,లైంగిక సంభోగం వంటివి తీర్చుకొని సామాజిక జీవనాన్ని సాగిస్తుంటాయి. కానీ మనిషి మనుగడ ప్రశ్నలతో మొదలవుతుంది.ఎందుకు,ఏమిటి వంటి ప్రశ్నలను సంధించుకుంటూ.... శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకుంటూ....అర్థవంతంగా ముందుకు సాగుతూ....సృష్టికార్యంలో నిమగ్నమవుతాడు. ఇదీ మనుషులకు,జంతువులకు ఉన్న తారతమ్యం.

నాగరికత తెలిసిన మనిషి తన సహజసిద్ధమైన అనారోగ్యకర,దుష్ప్రభావిత,వాంఛలను అధిగమించి వస్తు సముదాయాన్ని మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సముపార్జించాలి. తత్ఫలితంగా సంపూర్ణ విజయం చేకూరుతుంది. జీవితం అర్థవంతంగా, లక్ష్యసాధన దిశగా సాగుతుంది.

లక్ష్యసాధన దిశలో మనసా, వాచా, కర్మణా నిమగ్నమైన మనుషులు జీవితం యొక్క పరమార్థాన్ని గ్రహించగలుగుతారు.వైవాహిక సంబంధాలు పటిష్ఠంగా ఉండాలంటే ప్రేమ, ఆప్యాయతలను మాత్రమే పంచడం కాకుండా భార్య మరియు కుటుంబం యొక్క కనీస అవసరాలు తీర్చగలిగేలా ఉండాలి. అలా తీర్చలేని వ్యక్తి వివాహం, కుటుంబము, భార్య, పిల్లలు వంటి ఆలోచనలకు దూరంగా ఉండాలి.

విశ్వంలో శక్తివంతమైన పదార్థముల వలెనే మానవ శరీరంలో అంగాలు ఉంటాయి. యవ్వన దశలో ఉన్న మానవ శరీరం దాదాపు శతకోటి కణాలను కలిగి ఉంటుంది. నాలుక 3,000 రసాంకురములను మరియు మస్తిష్కం 80% నీరు కలిగి ఉంటాయి.వీర్యము గంటకు 70 మైళ్ళ వేగంతో విడుదల అవుతుంది. తుమ్ము గంటకు 100 మైళ్ళ కన్నా అధిక వేగంతో వస్తుంది.వివిధ రక్తనాళాలలో రక్తం వేర్వేరు గతులతో ప్రవహిస్తుంది. ధమనుల్లో అత్యంత వేగంగా, ధమనికల్లో మందంగా, సూక్ష్మ రక్తకేశనాళికల్లో అతి మందంగా ప్రవహిస్తుంది. అనంతరం సిరల్లో అత్యంత వేగంగా ప్రవహిస్తుంది. జలం కన్ననూ రక్తం ఆరింతలు చిక్కగా ఉంటుంది. మొత్తం శరీరమంతా ప్రసారం అవ్వడానికి అరుణ రక్త కణానికి 20 క్షణాలు పడుతుంది. శరీరంలో ప్రతీ రక్తపుబొట్టు రోజుకు 300సార్లు వడపోతకు గురౌతుంది. గుండె రోజుకు లక్షసార్లు కొట్టుకుంటుంది. పురుషుని గుండె కన్నా స్త్రీ గుండె వేగంగా కొట్టుకుంటుంది.

ప్రతీ మనిషిలోనూ 60,000 మైళ్ళ పొడుపు రక్తనాళాలు ఉంటాయి. యవ్వన దశలో ఉన్న మానవ శరీరం యొక్క తలపై లక్ష వెంట్రుకలు ఉంటాయి. ప్రతీ వెంట్రుక పోగు సంవత్సరానికి ఐదు అంగుళములు పెరుగుతుంది. పురుషుని కన్నా స్త్రీ కనురెప్పలను అధిక పర్యాయాలు మూస్తుంది. 14-45 వయోపరిమితి ఉన్న వాళ్ళలో సగటు మూత్రవిసర్జన వేగం పురుషులలో క్షణానికి 21 మిల్లీ లీటర్లు, స్త్రీ లలో క్షణానికి 18 మిల్లీలీటర్లుగా ఉంటుంది. మానవ శరీరం జీవవ్యవస్థలను కలిగి ఉంటుంది. ఈ వ్యవస్థలు అంగాలను కలిగి ఉంటాయి. ఈ అంగాలు కణజాలాలను కలిగి ఉంటాయి. ఈ కణజాలాలు కణాలతో కూర్చబడి ఉంటాయి. వాస్తవానికి ఇలాంటి కూర్పే ప్రతీ జీవజాతిలోనూ ఉంటుంది.ముఖ్యమైన వ్యవస్థలలో ఒకటి - పునరుత్పత్తి వ్యవస్థ. ఈ పునరుత్పత్తి వ్యవస్థ ఆయా జీవజాతుల జననానికి ఆధారంగా నిలుస్తుందే గానీ జీవులను సజీవంగా ఉంచడానికి తోడ్పడదు.

మానవ మస్తిష్కం ఓ మహాద్భుత యంత్రము.ఎన్నో ఆలోచనలు, ఎన్నో ఆవేశకావేశాలు, ఎన్నో భావోద్రేకాలు, ఎన్నో విశ్లేషణలు ఇక్కడ జరుగుతుంటాయి. ప్రకృతిలోని మార్పులను చర్మం ద్వారా గ్రహిస్తుంది మస్తిష్కం. అంతః, బాహ్య ప్రకృతులలో మార్పుల వలనే ఆవిర్భవించేవి ప్రచోదనలు. ఈ ప్రచోదనలు చర్మాన్ని అంటిపెట్టుకున్న నాడులలో జనించి నాడీతంత్రుల గుండా ప్రసరితమై మస్తిష్కానికి చేరుతాయి. ప్రచోదనల రూపంలో వెళ్ళిన సమాచారాన్ని మస్తిష్కం విశ్లేషిస్తుంది,తదనుగుణంగా స్పందిస్తుంది. ఈ రకంగా శరీరం యొక్క సమతుల స్థితిని కాపాడుతుంది మస్తిష్కం.లైంగిక సంభోగ చర్యతో ఉత్తేజితమయ్యే నాడులను మరియు కండరాలను నిగ్రహపరుస్తుంది మస్తిష్కం. లైంగిక వాంఛ అంకురానికి కారణమయ్యే రసాయనాల విడుదలను క్రమబద్ధీకరిస్తుంది మస్తిష్కం. లైంగికోద్దీపనలో మస్తిష్కంలో ఉండే అధోపర్యంకము ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ చిన్ని భాగం మస్తిష్కం యొక్క అడుగు భాగాన ఉండి భావోద్వేగ మస్తిష్క వ్యవస్థలో ఉత్పన్నమయ్యే సమాచారాన్ని స్వీకరించే నాడీజాలాన్ని కలిగి ఉంటుంది" అని వివరించింది. "అద్భుతం ! మహాద్భుతం ! మానవ శరీరం ఇన్ని అసంఖ్యాక వింతలను,ఆశ్చర్యకరమైన అంశాలను కలిగి ఉంటుందా ? " అని నిర్ఘాంతపోయింది ఏకపర్ణ.

సేవిత శివాని తన వివరణను ఇలా కొనసాగిస్తోంది...."ఓ దివ్యాత్ములారా! ప్రేమతత్వం నందీశ్వరునికి ఆపాదించడింది. కామశాస్త్రం యొక్క వాస్తవ నియమాలపై అవగాహన ఉన్న వ్యక్తి సద్భావనలను,సద్గుణాలను మరియు ప్రేమ తత్వాన్ని సంరక్షిస్తాడు. ఇటువంటి సదాలోచనలు ఉన్న వ్యక్తి ఇంద్రియములపై నిగ్రహాన్ని సాధిస్తాడు. జీవితం మూడు రకాల క్రియలను కోరుతుంది. మొదటిది, భద్రత కలిగిన జీవికను అనగా మనుగడను మరియు పోషణను కోరుతుంది. రెండవది, సంభోగానికి సంబంధించి జీవిక యొక్క ఉద్దేశ్యమును కోరుతుంది.మూడవది, జీవజాతులు తమ పరిధిలో వ్యవహరించాల్సిన తీరును కోరుతుంది.

మహాద్భుతమైన కథలలో ఒకటి దయచేసి ఆలకించండి. ప్రతీరోజూ ఏదో ఒక చిన్న వింతగానీ, అద్భుతం గానీ చోటు చేసుకుంటుంది. సాగర మథనానికి సంబంధించిన కథ ఇది. సాగరము అంటే సముద్రము. విశ్వము లవణేక్షుసురాసర్పిదధి క్షీరోదక సముద్రాలను కలిగి ఉంటుందని వేదాలు ఘోషిస్తున్నాయి. సృష్టి యొక్క అత్యున్నతమైన జలాన్ని సూచిస్తుంది క్షీరసముద్రము. దీనిపైనే విశ్వాలు కొలువై ఉంటాయని భావన.

'క్షీర సాగర మథనం' అనే ప్రక్రియను దేవాసురుల మధ్య పోరుగా అభివర్ణించాయి.వేదాలు. మంచికీ-చెడుకి మధ్య,కాంతికి-కారుచీకటికి మధ్య, నిర్మాణాత్మకతకు-వినాశనానికి మధ్య జరిగే సంఘర్షణకు ప్రతీకగా నిలుస్తుంది క్షీరసాగర మథనం. ధార్మిక చర్యలలో, ప్రక్రియలలో అంతర్భాగం ఇటువంటి సంఘర్షణ.

విశ్వాలు కొలువై ఉండే సృష్టి యొక్క అద్భుతమైన జలాలను సూచిస్తుంది క్షీర సముద్రం. ఇక్కడ క్షీర సముద్రము అగోచరమైన సమర్థత కలిగిన మస్తిష్క స్థితిని సూచిస్తుంది. ఇటువంటి మస్తిష్కాన్ని మథించినప్పుడు అద్భుతమైన, సృజనాత్మకమైన సామర్థ్యం బయటికి వస్తుంది. సృజనాత్మకమైన ఆలోచనలు, ఊహలు, కోరికలు ఉత్పన్నమవుతాయి. మథించినా కొద్దీ క్షీరము చిక్కదనాన్ని సంతరించుకొని మరింత స్వచ్ఛంగా మారి వెన్నను ఇస్తుంది. అలాగే, క్షీరసాగరాన్ని సైతం మథించినప్పుడు అత్యంత వాంఛితమైన మరియు విలువైన వస్తువులు ఉత్పత్తి అవుతాయి. ఆ విలువైన ఉత్పత్తుల్లో అత్యంత విలువైనది 'అమృతము'.

వాస్తవానికి, క్షీరాన్ని వెన్నగా మార్చుటకు ఉపయోగించే ప్రక్రియ - మథనం. అపకేంద్ర శక్తుల ఫలితమే క్షీరం నుంచి వెన్నకి జరిగే మార్పు.

ఈ శక్తి కవ్వాన్ని ఏకరీతిన వృత్తాకారంలో పని చేసేటట్టు చేస్తుంది.క్షీరం ఎంత ఎక్కువ ఉంటే కవ్వం అంత పొడవుగా ,వెడల్పుగా, బరువుగా ఉండాలి. కవ్వాన్ని సరిగ్గా పాత్రకి మధ్యభాగాన పెట్టి పాలను మధిస్తే వెన్న వస్తుంది.కవ్వము కేంద్రానికి ఎంత దూరంగా ఉంటే అంత ఎక్కువ శక్తిని వెచ్చించాల్సి ఉంటుంది.

ఈ వైదిక ఇతిహాసంలో....సురులకు అధిపతి అయిన ఇంద్రుడు ఐరావతంపై విహరిస్తూ....దుర్వాస మహర్షి వద్దకు చేరుకున్నాడు.ఇంద్రుడిని ఓ ప్రత్యేకమైన పూలహారంతో సత్కరించాడు దుర్వాస మహర్షి. పూలహారాన్ని స్వీకరించిన ఇంద్రుడు తాను నిర్హంకారినని నిరూపించుకోడానికి ఆ దండను ఏనుగు తొండంపై పెట్టాడు.ఇంద్రుడికి తన అహంపై నిగ్రహం లేదని తెలిసిన ఐరావతం ఆ మాలను నేలకు కొట్టింది.ఈ దుశ్చర్య దుర్వాసునికి ఆగ్రహం కలిగించింది.లక్ష్మీదేవి కొలువై ఉన్న హారాన్ని ప్రసాదంగా స్వీకరించాల్సింది పోయి నేలకు కొట్టినందుకు దుర్వాసుడు ఉగ్రస్వరూపం దాల్చి "దేవతలందరూ సర్వమూ కోల్పోదురు గాక !" అని ఇంద్రుడిని శపించాడు.ఫలితంగా ఇంద్రుడు తన సమస్తాన్ని కోల్పోయాడు.

అనంతరం సృష్టికర్తయైన బ్రహ్మను ఆశ్రయించాడు అన్నీ కోల్పోయిన అధిపతి ఇంద్రుడు. అంతట ఆ బ్రహ్మదేవుడు.. కోల్పోయినదంతయు పునర్లభ్యమవడానికి క్షీరసాగర మధనాన్ని జరుపవలసిందిగా ఇంద్రుడికి సూచించాడు. కోల్పోయినదంతయూ తిరిగి పొందడమేగాక అదనంగా దివ్యమైన అమృతాన్ని  కూడా పొందగలరు అని వివరించాడు బ్రహ్మదేవుడు. ఇంతటి క్లిష్టతరమైన మహత్కార్యాన్ని ఆదిత్యులు మరియు దేవతలు మాత్రమే చేయలేరుగాన తమ నిత్యవిరోధులైన, ఆగర్భశత్రువులైన అసురుల సహాయం పొందవలెనని కూడా సూచించాడు. అమృతాన్ని సరిసమానంగా పంచుకునే ఒప్పందంతో వారి సహాయం అర్థించాలని ఇంద్రుడికి బోధచేశాడు బ్రహ్మదేవుడు.

ఈ అంకం అనంతరం చోటు చేసుకున్న యుద్ధాలలో దేవతలు పరాజయులు కాగా మహారాజు బలి అధ్వర్యంలోని అసురులు విశ్వంపై ఆధిపత్యం సాధించారు.ఈ విపత్కర పరిస్థితి నుంచి బయటపడడానికి దేవతలు శ్రీమహావిష్ణువును ఆశ్రయించారు.అంతట ఆ వైకుంఠనాథుడు అసురులతో దౌత్య పద్ధతిలో ప్రవర్తించమని సూచించాడు.శ్రీనివాసుడి సూచనమేరకే అసురుల ముందు స్నేహహస్తాన్ని చాచారు దేవతలు.ఇరువురమూ సంయుక్తంగా సముద్ర మధనానంతరం ఆవిర్భవించే అమృతాన్ని పంచుకుందామన్న  ప్రతిపాదనను అసురుల ముందు పెట్టారు సురులు.ఏదేమైన,అమృతము కేవలం దేవతలకు మాత్రమే చెందే విధంగా చేస్తానని దేవతలకు అభయమిచ్చాడు లక్ష్మీనాథుడు.

శిష్టత్వానికి ప్రతీకలు దేవతలు. దుష్టత్వానికి ప్రతీకలు అసురులు.క్షీరసాగర మధన సమయంలో దేవాసురులకు మధ్య సంగ్రామం జరిగినట్టు మనందరిలోనూ సైతం ఆంతరంగికంగా శిష్టత్వానికి, దుష్టత్వానికి మధ్య నిత్య సంఘర్షణ జరుగుతూనే  ఉంటుంది. దేవాసురుల మధ్య సంగ్రామానికి ఫలితం అమృతావిర్భావం. అలాగే అంతరంగ సానుకూల, ప్రతికూల ఆలోచనల మధ్య సంఘర్షణ ఫలితం-మహోన్నత ఆధ్యాత్మిక  చిత్త సాధన. ఇంతటి అత్యున్నతమైన ఆధ్యాత్మిక స్థితిని సాధించే వ్యక్తి విముక్తిని పొందుతాడు జీవితకాలంలో నిజమైన ఆనందాన్ని ఆస్వాదిస్తాడు.

దేవాసురులు ఇరువురూ అనైతికతనే వాంఛించారు.మనలో అంతులేని వాంఛకు ప్రతిరూపంగా నిలుస్తుంది వాసుకి. ఇటువంటి అనైతిక వాంఛలను స్థిరమైన మనసుతో, ఏకాగ్ర చిత్తంతో దనుమాడి అత్యున్నతమైన అంతరంగాన్ని రూపొందించుకోవాలి, పెంపొందించుకోవాలి. వాంఛలు,కోరికలు మన ఆధీనంలో లేకపోతే అవి మన జీవితాలనే కబళించి సాముహికంగా మనల్ని దహించివేస్తాయనేది క్షీరసాగరమధనం అనే కథ మనకు తెలిపే నీతి.

క్షీరసాగరమధనం అనునది ఓ సుదీర్ఘ ప్రక్రియ. స్థితికారుడైన శ్రీమహావిష్ణువు విశ్వక్రమాన్ని పునరుద్ధరించడానికి ప్రచండమైన లక్ష్యాన్ని గమనంలో ఉండేలా అమర్చాడు. లింగాకారంలో ఉన్న మేరుపర్వతాన్ని  కవ్వంలా ఉపయోగించి మహాక్షీరసాగరమధనం చేత సమతుల్యతను పటిష్టీకరించాలనే ప్రణాళికలో భాగంగా దేవాసురుల సహాయసహకారాలను కోరాడు ఆ జగన్నాధుడు. ఈ లక్ష్యసాధనలో భాగంగా సర్పాధిపతి వాసుకిని ఆహ్వానించి మేరుపర్వతం అక్షం చుట్టూ ఓ త్రాడులా అమరితమవమని ఆదేశించాడు. అసురులు విశ్వసర్పం యొక్క తల వైపున, సురులు తోక వైపున ఉండి మధన ప్రక్రియను మొదలు పెట్టారు.

ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అధిక బరువు మూలాన మేరుపర్వతం క్షీరసాగరం యొక్క సుతిమెత్తని తడినేలలో దిగబడింది. దేవాసురుల రక్షణార్థం శ్రీమహావిష్ణువు త్వరితగతిన కూర్మావతారమెత్తి తన విశాలమైన బెంకపై మేరుపర్వతం యొక్క భారాన్ని మోశాడు. ఇక్కడ కూర్మము మనిషిలోని మహోన్నత ఆధ్యాత్మికతకు ప్రతిరూపంగా నిలుస్తుంది. ఏ రకంగానైతే కూర్మము తన బెంకలోకి కూరుకుపోతుందో....మానవుడు కూడా ఆ రకంగానే పరమాత్మునిలోకి కూరుకుపోయినప్పుడు విముక్తి పొందుతాడు.

దేవాసురుల చేత మధన ఉద్ధృతి తీవ్రతరమైంది. ఈ తీవ్రమైన ఉద్ధృతికి కూర్మము యొక్క బెంకపైనున్న కేశములు రాలి ఒడ్డుకు కొట్టుకెళ్ళి దర్భగా (కుశ అని కూడా అంటారు )మారాయి. దర్భపోచ విజ్ఞానానికి ప్రతిరూపంగా మారింది.

క్షీరసాగరమధనంలో చేపలు, తిమింగళాలు, కచ్చపాలు, సర్పాలు, మకరాలు మొదలగునవి మొదటగా ఉద్భవించాయి. ఈ జీవజాతులు లోతైన సుప్తచేతనాత్మక ఆలోచనలను, జ్ఞాపకాలను, విశ్వాసాలను, అలవాట్లను, పరిధులను, భయాలను, సందేహాలను, భ్రమలను, అపరిశుద్ధాలను మరియు అస్పష్టతలను ప్రతిబింబిస్తాయి. పరిశుద్ధీకరణ సమయంలో ఇవన్నీ కూడాను తప్పనిసరిగా  ఉపరితలానికి రావల్సిందే. కానీ ఇటువంటి లక్షణాలు ఉపరితలానికి రావడం అంత సులువైన విషయం కాదు. ఈ స్థూలస్థాయి పరిశుద్ధీకరణను సాధించిన అనంతరం ఇవే విషయాలను సూక్ష్మాతిసూక్ష్మ స్థాయిలో ప్రక్షాళనం చేయాలి.

జీవితంలో ఏదో ఒక సమయంలో తెలిసోతెలియకో చేసిన తప్పుల మూలాన ప్రతీ మనిషి లోలోన ఏదో మూల దోష భావనను

అనుభవిస్తుంటాడు. క్షీరసాగరమథనం కొనసాగుతున్నా కొద్దీ వాసుకి ఊపిరి వేడెక్కి దాని నుండి విషపూరిత వాయువులు విడుదల అవ్వడం జరిగింది.

దీవెనగా భావిస్తాను. నిగ్రహశక్తే గనక ఉంటే నేను నా సమతుల్యతను ఏ మాత్రం కోల్పోయి ఉండేవాడను కాను. సామాన్య జీవులలా మీ విధేయుడు బాధను భరించుకోలేక విషాన్ని చిమ్మాడు.ఎందుకిలా జరిగింది? దయచేసి నాకు జ్ఞానోదయాన్ని కలిగించండి".

"వాసుకి ! సాగరమధనానికి నిన్ను త్రాడులా ఎంపిక చేయడం జరిగింది. నీలో ఏదో ప్రత్యేకత ఉన్నది కావునే నిన్ను ఈ మహత్కార్యానికి ఎంచుకోవడం జరిగిందని నీవు భావించావు. నీలో అహం ఓ వికృతరూపం దాల్చింది. ఎటువంటి రకమైన అహానికైనా శిక్ష ఉంటుంది. నీ విషయంలో, శిక్షగా నీ శరీరంపై గాయాలు ఏర్పడ్డాయి మరియు నీవు నీ నిగ్రహశక్తి కోల్పోయావు"అని పరమశివుడు వివరించాడు.

"అవును! నిజమే మహాదేవా! నాలో అహం ఓ వికృతరూపం దాల్చింది. మిగిలిన నాగులు నన్ను చూసి ఎగతాళిగా నవ్వుతున్నారు. నేను నా నిగ్రహశక్తిని కోల్పోయాను. కొన్ని యుగాలుగా కాపాడుకొంటూ వస్తున్న నిగ్రహశక్తిని ఒక్కసారిగా కోల్పోయే సరికి అందరిలో నవ్వుల పాలయ్యాను. నీ విధేయుడు నీ ముందు మోకరిల్లుతున్నాడు. ఎలాంటి శిక్షనైనా,ఎంతటి శిక్షనైనా నిస్సందేహంగా భరించడానికి సిద్ధంగా ఉన్నాను" అని వాసుకి తన మనోగతాన్ని ,దోషభావాన్ని శివుడికి వ్యక్తపరిచాడు.

"వాసుకి ! పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదు. కాకపోతే, ఇటువంటి అపరాధమే పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలి. నీ అపరాధాన్ని నీవు తెలుసుకున్నావు. ఏదేమైనా దేవాసురులు సాగర మధనంలో నీ ప్రమేయాన్ని కోరుతూ నీ వద్దకు వస్తారు. అమృతం యొక్క ఆవిర్భావ పరమ శ్రేష్ఠ మహత్కార్యంలో నీవు గొప్ప సాధనంగా ఉపయోగపడుతున్నావు. ఈ అమృతం వలన సమస్త విశ్వమూ లబ్ధి పొందుతుంది. కావున, లోక కళ్యాణార్ధం సాగుతున్న , ఈ విశ్వకార్యంలో నిస్వార్ధంగా పాలుపంచుకొనుము. నీకిప్పటికి ఇది చాలు" అని దయామయుడైన శివుడు పలికాడు.

"విశ్వేశ్వరా! నాలోని అహమనే విషాన్ని సమూలంగా ప్రక్షాళన చేశావు. ఒక మహాపర్వతంగా నాలో వ్యాప్తి చెందుతున్న అహాన్ని పటాపంచలు చేశావు. నన్ను మనసారా క్షమించావు. క్షీరసాగర మధనంలో నన్ను భాగస్వామిని చేయడమే ఓ గొప్ప దీవెన. ఇంతకు మునుపే నీ అనుమతి గైకొని సాగర మధనంలో పాల్గొని ఉంటే ఈ రోజు అపరాధ భావనను నేను అనుభవించేవాడిని కాదు. నా శరీరంపై నిలువెల్లా ఉన్న ఈ గాయాలతో సాగర మధనంలో పాల్గొంటే సముద్రపు నీరు విషమయం కాదా! సముద్రుడిని అవమానించినట్టు కాదా!" అని సందేహాన్ని వ్యక్తపరిచాడు వాసుకి.

"వాసుకి! సాగర మధనానంతరం ఉద్భవించే అమృతం ఔషధ విలువలు కలిగిన విలక్షణ పానీయం. పరిసరాలను సుగంధ పరిమళాలతో నింపుతుంది. అందులోని ఔషధ గుణాలే నీ శరీరంపై గాయాలను మాన్పుతాయి. నీకు అమితమైన శక్తిని ఇస్తాయి. కావున, భయపడకు ఒక చిరునవ్వు నవ్వి అంతా మర్చిపో. జీవించడానికి ఇదొక్కటే మార్గం ఉన్నది. ఆందోళనను తగ్గించుకో. ఆనందాన్ని అనుభవించు. విమర్శలను స్వీకరించు. అందరి మాట విను. అందరిని ప్రేమించు. ఎవరినీ ద్వేషించకు. అవకాశాన్ని ఒడిసి పట్టుకో. సర్వవేళలా సంతోషంగా ఉండు. నిన్నటి కన్నా ఈ రోజు నీలో క్రొంగొత్త శక్తి ఆవిర్భవించిందని అందరికి తెలియనీ" అని వాసుకిలో ప్రేరణ నింపాడు శివుడు.

తన సేవలను కొనసాగించమని వాసుకిని ఆశీర్వదించాడు మహాదేవుడు. ఆ పరమేశ్వరుని సన్నిధిలో అపరాధ క్షమాపణ స్తోత్రాన్ని పఠించి మనసారా ఆ శివుడికి కృతజ్ఞతలు తెలిపి ఇలా విన్నవించాడు వాసుకి...."దయచేసి నా పడగపై తాండవం ఆడి నాలోని అహాన్ని అణిచివేసిన తీరును ఈ విశ్వానికి చాటండి, అందరినీ సంరక్షించండి".

వాసుకి నిస్వార్ధ ప్రార్ధనను మన్నించిన శివుడు దాని పడగపై నాట్యమాడి దాన్ని నాగాభరణంగా తన మెడ చుట్టూ ధరించుకొని తాండవం ఒనర్చాడు.

పరమశివుడు వాసుకి చిమ్మిన గరళాన్ని తన కంఠమున బంధించాడు.ఆ మహాదేవుడి ఆ దయామయ చర్యకు కృతజ్ఞతగా దేవాసురులు, వసువులు,రుద్రులు, మారుతులు, ఆదిత్యులు, దానవులు, గంధర్వులు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, నాగులు, సుపర్ణులు, ఋషులు మరియు మునులు-ఇలా అందరూ ముక్తకంఠంతో "మహామృత్యుంజయ మంత్రం" పఠిస్తూ ఆయనను కీర్తించారు.

ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనమ్ !

ఉర్వారుక మివబంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్ !!

"సుగంధ భరితుడైన,సర్వజీవులకు ఆధారభూతుడైన త్రినేత్రుడిని పూజింతుము గాక ! పండిన దోసకాయ వనమాలి ప్రమేయంతో దాని పొట్టునుండి విడివడినట్టు అమరత్వం కొరకు ఆ దేవదేవుడు మనకు మరణం నుంచి మోక్షాన్ని వరంగా ఇచ్చుగాక!" జీవితంలో ఎటువంటి ఆపద తలెత్తినా సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడైన ఆ విశ్వేశ్వరుడిని మనసారా భక్తిశ్రద్ధలతో కొలవాలి. ఆ దివ్యపురుషుడి ముందు మోకరిల్లాలి. వెంటనే ఆయన స్పందించి మనందరినీ కష్టాలు, కన్నీటి నుంచి విముక్తుల్ని చేస్తాడు. మరణాన్ని సైతం శాసించగల శక్తి ఉన్న పరమేశ్వరుడు సముద్రావిర్భూత గరళాన్ని సైతం పానం చేశాడు" అని మహామృత్యుంజయ మంత్రం మనకు బోధిస్తోంది.

అంతరంగ ఆందోళనను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో మనకు నేర్పిస్తుంది పరమ శివుడి హాలాహల పానం. అలాగే క్రమశిక్షణతో ఎలా మసులుకోవాలి, ఎలా నిరాడంబరంగా ఉండాలి, బంధరహితంగా ఎలా ఉండాలి. మాటకు కట్టుబడి ఎలా ఉండాలి అనే అంశాలను సైతం గరళపాన చర్య విశదీకరిస్తోంది. మన అంతరంగాన ఉన్న విషపు భావాలను ఉపరితలంలోనే ఎలా బంధించాలి. ఈ విషభావ బీజాలు

అంతరంతరాళలోకి చేరి మహావృక్షంగా రూపుదాలిస్తే మన శరీర వ్యవస్థపై, మన మనస్సుపై దుష్ప్రభావాన్ని చూపి కోలుకోలేని స్థాయిలో జీవితాన్ని దిగజారుస్తుంది" అని శివుడి మనకు చేసిన బోధ గరళపాన గట్టం.

గరళపానం ఫలితంగా శివుడి కంఠం నీలివర్ణంలోకి మారింది. అందువలనే శివుడు "నీలకంఠుడు"గా ఖ్యాతిగాంచాడు. విషం నుంచి ఆవిర్భవిస్తున్న భరించలేని వేడి కారణంగా తన త్రిశూలాన్ని తీసుకొని నీటికోసం త్రవ్వడం ప్రారంభించాడు. ఫలితంగా ఏర్పడిందే గోసాయికుండ సరస్సు .

"ఓహో! ఇందుకా ఆ దేవదేవుడిని 'నీలకంఠుడు' అంటారు. ఇప్పుడు నాకు అవగతమైంది" అని పట్టలేని ఆనందంతో,ఆశ్చర్యంతో స్పందించింది పార్వతి. సేవిత శివాని చిన్న చిరునవ్వు ఒలకిస్తూ తన వివరణను ఇలా కొనసాగించింది..... "ఓ దివ్యాత్ములారా! మహామృత్యుంజయ మంత్రపఠనం వాసుకిని మేరుపర్వతాన్ని  సైతం తిప్పేలా  చేసింది. ఇది వీర్యద్రవాన్ని విడుదల చేసింది. ఈ వీర్యద్రవం అమృతాన్ని పుట్టించింది. ఈ అమృతమే అమరత్వానికి ప్రతీక. సముద్రం, ఆవిరి, వర్షం మరియు వీర్యం వంటి ద్రవాలు సాగర మథనంలో ఇమిడి ఉన్నాయి.

ఇదంతా ఏమిటని ఆకాశంలో సిద్ధులు ఆశ్చర్యపోతుండగా వరుణి దేవత ప్రత్యక్షమయ్యింది. ఆమె నేత్రములు విషం వలన గిరగిరా తిరుగుతున్నాయి.అనంతరం సాగర సుడిగుండంలో నుంచి ఎగదన్నుకొచ్చింది పారిజాత వృక్షము.

అనంతరం సముద్రం నుంచి విషం ప్రమాదకర స్థాయిలో ఉద్భవించింది. ఈ విషాన్ని దేవసర్పాలైన నాగులు దిగమింగారు.

క్షీరసాగరంలో పుట్టే అలలు నుంచి ఆవిర్భవించింది పద్మనివాసిణి, అపురూప సౌందర్యవతియైన శ్రీమహాలక్ష్మి. గంధర్వులు వేదమంత్రోచ్ఛారణ చేస్తుండగా ఆ మహాదేవికి స్నానాభిషేకం చేయించారు మహామునులు, మహర్షులు. వేదాలలో సూచించిన స్తోత్రాలను స్తుతిస్తుండగా నర్తకీమణులు తమ నాట్య విన్యాసాన్ని ప్రదర్శించారు. స్తోత్రాలకు తగునట్టు వాయిద్య కళాకారులు మృదంగాలను వాయించారు, శంఖాలను పూరించారు, వేణుగానాన్ని ఆలపించారు. ఈ వాయిద్యాలన్నీ సంయుక్తంగా ఒనరుస్తున్న సంగీత తరంగాలు సురసుమనోహరంగా ఉన్నాయి. అనంతరం, మహాగజాలు అన్ని దిక్కుల నుంచి విశాలమైన పాత్రలలో జలాన్ని తీసుకొచ్చి లక్ష్మీదేవికి అభిషేకం ఒనర్చాయి.

విలువైన ఆభరణాలకు, ఆభూషణాలకు నెలవైన సముద్రం పట్టుపీతాంబరాలను సమర్పించింది. వరుణుడు పుష్పహారాలను సమర్పించాడు. ప్రజాపతులలో ఒకడైన విశ్వకర్మ ఆభరణాలను సమర్పించాడు. జ్ఞానానికి ప్రతీకయైన సరస్వతీదేవి కంఠహారాన్ని, నాగలోకవాసులు కర్ణవలయాలను బహుకరించారు. అనంతరం అదృష్టానికి ప్రతీకయైన లక్ష్మీదేవి హస్తమున పద్మపుష్పాలను ధరించి, సిగ్గుతో ఎరుపెక్కిన చెక్కిళ్ళతో చిరునవ్వులు చిందిస్తూ... కర్ణవలయాలు మిలమిల మెరుస్తుండగా అక్కడి నుండి కదలడం మొదలుపెట్టింది.

అందమైన కుచములు, సన్నని నడుము... ఆ శ్రీలక్ష్మి నడుస్తుంటే ప్రాణంతో కూడుకొన్న ఓ బంగారుపోత కదలాడుతున్నట్టు అక్కడున్న వారందరికీ అనిపించసాగింది. ఆమె సుందరమైన మోము అందరిలోనూ ఆనందాన్ని నింపింది. గంధర్వ, యక్ష, కిన్నెర, కింపురుష, రాక్షస, నాగ, సుపర్ణ, వానర, విద్యాధర, వాలిఖిల్య, వసు, రుద్ర, మారుత, ఆదిత్య, అసుర, దానవ, కాళకేయ మరియు నివతకవచులను అందరినీ వీక్షిస్తూ, పరీక్షిస్తూ నడిచింది. వీరందరిలో ఏ ఒక్కరు కూడా సహజ సులక్షణాలు కలిగి ఉన్నట్టు ఆమెకు తోచలేదు. సన్యాసం స్వీకరించిన వారు కూడా ఆగ్రహాన్ని జయించలేకపోయారు. మరొకరు దివ్యమైన జ్ఞానాన్ని కలిగి ఉన్నారు. కానీ వస్తువ్యామోహాన్ని జయించలేక పోయారు. ఇంకొకరు అమితమైన శక్తి కలిగి ఉన్నారు. కానీ నిత్యమైన సమయం యొక్క శక్తిని కనుగొనలేకపోయారు. మరొకరు దీర్ఘాయుష్షు కలగి ఉన్నారు. కానీ అపవిత్రులై దుర్వర్తనతో జీవిస్తున్నారు. ఇంకొకరు సత్ప్రవర్తన కలిగిన వారైననూ వారు అల్పాయుష్కులై ఉన్నారు. ఏ ఒక్కరూ సైతం దోషాలకు అతీతులు కారు. కావున వారందరిలో ఏ ఒక్కరి నీడను ఆమె ఆశ్రయించలేకపోయింది. ప్రకృతి యొక్క పదార్థమయ జీవన ప్రభావం నుంచి ఏ ఒక్కరూ సంపూర్ణంగా విముక్తులై లేరు. మరెవరో ఒకరు వస్తు ప్రపంచం వాంఛల నుంచి దూరంగా ఉన్ననూ, వారు విష్ణువుతో సరిపోలి లేరు. ఇంతటి పరిశీలనానంతరం ఆమె విష్ణువును తన భర్తగా స్వీకరించింది. విష్ణుమూర్తి అవివాహితుడిగా ఉండి కూడా తనను కోరుకోవడం లేదనే కారణంతో లక్ష్మీదేవి ఆయనను వరించింది. చేతిలో ఉన్న వనమాలతో లక్ష్మీదేవి అడుగులు ముందుకు వేస్తూ శ్రీమహావిష్ణువును సమీపించి చెక్కిళ్లపై సిగ్గుల మొగ్గలు ఒలకంగా తన చేతిలోని పూలహారాన్ని ఆయన మెడలో వేసింది. ఇలా పూమాలను మెడలో వేసి వక్షస్థలం వద్ద చోటును ఆశిస్తూ సిగ్గుతో చిరునవ్వులు చిందిస్తూ ఆయన పక్కనే నిలుచున్నది ఆ శ్రీదేవి.

ఈ శుభముహూర్తాన గంధర్వలోక వాసులు సంగీత వాయిద్యాలను వినసొంపుగా వాయించసాగారు. వారంతా వారివారి భార్యలతో ఉత్సాహంగా ఆడిపాడసాగారు. శ్రీమహావిష్ణువు  యొక్క అపూర్వ వైభవాన్ని కీర్తిస్తూ, మంత్రోచ్ఛారణ చేస్తూ బ్రహ్మదేవుడు, పరమశివుడు సైతం పుష్పవర్షాన్ని కురిపించారు. ఈ దివ్య దంపతులను అందరూ ఆశీర్వదించాసాగారు".

సేవిత శివాని తన వివరణను కొనసాగిస్తూ ఉన్నది... "ఓ దివ్యాత్ములారా! తదనంతరం కశ్యప మహాముని తనయులు, దేవాసురులు, క్షీరసాగర మథనాన్ని కొనసాగిస్తుండగా లావుగా సింహసదృశ్య ప్రకాశంతో ఓ మహాద్భుత పురుషుడు జనించాడు. ఆ పురుషుడి చేతులు పొడుగ్గా, లావుగా, బలంగా ఉన్నాయి. త్రిపుండ్రతో కూడిన ఆయన మెడ శంఖాన్ని సూచిస్తుంది. నేత్రములు అరుణవర్ణంలో, చర్మము కృష్ణవర్ణంలో ఉన్నాయి. యవ్వన దశలో ఉన్న ఆ పురుషుడు మెడలో పూలహారం, ఒంటి నిండా ఆభరణాలు ధరించి ఉన్నాడు. పీతవస్త్రాలంకృతుడై ముత్యాలతో పొదిగిన కర్ణలోలకములు ధరించి ఉన్నాడు. చేతిలో అమృతం ఉన్న కలశాన్ని పట్టుకొని ఉన్నాడు. ఆ వ్యక్తి పేరు ధన్వంతరి. శ్రీమహావిష్ణువు యొక్క అతిముఖ్య అనుమాయుడు, వైద్యశాస్త్ర పరిజ్ఞానం ఉన్న మహామేధావి ఆ ధన్వంతరి. ధన్వంతరి చేతిలో అమృతం యొక్క కలశాన్ని గమనించిన అసురులు బాహుబల ప్రయోగంతో దాన్ని చేజిక్కించుకొన్నారు. అసురుల చేతిలో అమృతభరిత కలశాన్ని చూచిన దేవతలు

ఒక్కసారిగా నిర్ఘాతపోయి విష్ణుమూర్తి పాదపద్మములను ఆశ్రయించారు. ఆ వైకుంఠనాథుడు వారికి ధైర్యమిచ్చాడు. ఆందోళన చెందవద్దని చెప్పాడు. ఎవరు ముందు అమృతపానం చేస్తారు అన్న విషయమై అసురుల మధ్య చిచ్చుపెట్టాడు జగత్పాలకుడైన విష్ణుమూర్తి. ప్రతీ ఒక్కరూ ఇలా చెప్పసాగారు... "ముందుగా మీరు పానం చేయవద్దు. క్షీరసాగర మథనంలో దేవతలు కూడా పాలుపంచుకున్నారు. కావునే, ప్రతీ ఒక్కరూ దివ్యమైన అమృతాన్ని సేవించడానికి సమాన అర్హులు అని చెప్పుకోసాగారు". ఈ రకంగా బలహీన అసురుఢుల శక్తివంతమైన అసురులను ఢీకొనలేకపోయారు.



F35 https://en.wikipedia.org/wiki/Ardhanarishvara#/media/File:God_marriage_AS.jpg

సేవిత శివాని తన వివరణను కొనసాగిస్తూ ఉన్నది... "ఓ దివ్యాత్ములారా! తదనంతరం కశ్యప మహాముని తనయులు, దేవాసురులు, క్షీరసాగర మథనాన్ని కొనసాగిస్తుండగా లావుగా సింహసదృశ్య ప్రకాశంతో ఓ మహాద్భుత పురుషుడు జనించాడు. ఆ పురుషుడి చేతులు పొడుగ్గా, లావుగా, బలంగా ఉన్నాయి. త్రిపుండ్రతో కూడిన ఆయన మెడ శంఖాన్ని సూచిస్తుంది. నేత్రములు అరుణవర్ణంలో, చర్మము కృష్ణవర్ణంలో ఉన్నాయి. యవ్వన దశలో ఉన్న ఆ పురుషుడు మెడలో పూలహారం, ఒంటి నిండా ఆభరణాలు ధరించి ఉన్నాడు. పీతవస్త్రాలంకృతుడై ముత్యాలతో పొదిగిన కర్ణలోలకములు ధరించి ఉన్నాడు. చేతిలో అమృతం ఉన్న కలశాన్ని పట్టుకొని ఉన్నాడు. ఆ వ్యక్తి పేరు ధన్వంతరి. శ్రీమహావిష్ణువు యొక్క అతిముఖ్య అనుయాయుడు, వైద్యశాస్త్ర పరిజ్ఞానం ఉన్న మహామేధావి ఆ ధన్వంతరి. ధన్వంతరి చేతిలో అమృతం యొక్క కలశాన్ని గమనించిన అసురులు బాహుబల ప్రయోగంతో దాన్ని చేజిక్కించుకొన్నారు. అసురుల చేతిలో అమృతభరిత కలశాన్ని చూచిన దేవతలు ఒక్కసారిగా నిర్ఘాంతపోయి విష్ణుమూర్తి పాదపద్మములను ఆశ్రయించారు. ఆ వైకుంఠనాథుడు వారికి ధైర్యమిచ్చాడు. ఆందోళన చెందవద్దని చెప్పాడు. ఎవరు ముందు అమృతపానం చేస్తారు అన్న విషయమై అసురుల మధ్య చిచ్చుపెట్టాడు జగత్పాలకుడైన విష్ణుమూర్తి. ప్రతీ ఒక్కరూ ఇలా చెప్పసాగారు... "ముందుగా మీరు పానం చేయవద్దు. క్షీరసాగర మథనంలో దేవతలు కూడా పాలుపంచుకున్నారు. కావునే, ప్రతీ ఒక్కరూ దివ్యమైన అమృతాన్ని సేవించడానికి సమాన అర్హులు అని చెప్పుకోసాగారు". ఈ రకంగా బలహీన అసురుఋషుల శక్తివంతమైన అసురులను ఢీకొనలేకపోయారు.

ఈలోపు, శ్రీ మహావిష్ణువు అందమైన మోహిని రూపాన్ని ధరించాడు. మోహిని అవతారం మనస్సుకు హాయి గొల్పే విధంగా ఉన్నది. అందమైన, మృదువైన పద్మము వలె ఉన్నది ఆమె శరీర ఛాయ. ఆమె అంగాంగము అందరినీ సమ్మోహితులను చేసే విధంగా ఉన్నది. పద్మపూరేకుల వంటి ఆమె అధరములు, చూస్తేనే స్పృశించాలనిపించే ఆమె చెక్కిళ్ళు, ఎంతటి వారినైనా ఇట్టే సమ్మోహితులను చేయగల ఆమె వాలుకనులు, కామోద్దీపనము రగిలించే ఆమె కృష్ణవేణి, మనసును చలింపజేసే ఆమె అంగసౌష్టవం, గుండె లయలను శృతి తప్పించే ఆమె వయ్యారం అందరి మతులను పోగొట్టే విధంగా ఉన్నాయి. అంతటి అందాన్ని వీక్షించిన అసురులు ఆమెను పొందగోర కామహింఛతో ఆశిస్తున్నారు.

అసురులందరి దృష్టి మోహిని చేతిలో ఉన్న అమృతపాత్రపై ఉన్నది. వారి బలహీనతను ఆసరాగా తీసుకొని వారందరినీ తన వశపరుచుకున్నది. తన నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అసురులకు చెప్పింది. ఆమె అసామాన్య అందచందాలకు సమ్మోహితులై ఆమె చెప్పినట్టు వినసాగారు. దేవాసురులు ఇరువురినీ వేర్వేరు వరుసల్లో కర్చోమంది. అలా కూర్చుంటే అమృతాన్ని అందరికీ పంచుతానని చెప్పింది. అమృత పానానికి అసురులు అనర్హులని ఆమెకు తెలుసు. కావున, వారందరినీ తన అందచందాలతో మైమరింపించి, తన వశం చేసుకొని, మభ్యపెట్టి అమృతాన్ని కేవలం దేవతలకు మాత్రమే పంచింది మోహిని. ఆమె ద్రోహాన్ని అర్థం చేసుకున్న అసురులు మిన్నకుండిపోయారు. కానీ, రాహువు అనే అసురుడు దేవతల్లా వస్త్రాభరణభూషితుడై దేవతల వరుసలో సూర్యచంద్రుల పక్కన కూర్చున్నాడు. మోహినీ అవతారంలో ఉన్న జగదీశ్వరుడు ఇది గమనించి ఆ అసురుడి శిరమును ఖండించాడు. కానీ, ఈ పాటికే రాహువు అమృతం పానం చేశాడు గాన శిరమును ఖండించిననూ పునర్జీవుడు అయ్యాడు. దేవతలు అందరూ సురాపానం చేసిన అనంతరం శ్రీమహావిష్ణువు తన అసలు రూపాన్ని ధరించాడు. శంఖ, చక్ర, గదా, పద్మ, వనమాలా భూషితుడైన శ్రీమహావిష్ణువునకు భక్తి పూర్వక గౌరవ వందనములు సమర్పించి స్వర్గానికేగారు దేవతలు. ద్విగుణీకృత తేజస్సుతో ప్రకాశించసాగాడు ఇనభగవానుడు. తనకు అప్పగించిన విధిని సక్రమంగా నిర్వహించసాగాడు. ఇతర అంతరిక్ష గ్రహాధిపతులు, ఋషులు, మునులు, దేవతలు తమ తమ విధి నిర్వహణలో నిమగ్నమైపోయారు. మరోసారి ఓ అద్భుత కాంతిపుంజం దివ్యతేజస్సులో అసామాన్యంగా ప్రకాశిస్తుండగా దేవతలందరూ భక్తిభరిత హృదయాలతో వందనసమర్పణ గావించారు. సర్వలోకాలు మళ్ళీ సుభిక్షంగా వెలుగొందసాగాయి. సురాధిపతి ఇంద్రుడు స్వర్గలోక సింహాసనంపై ఆసీనుడై తన సార్వభౌమత్వాన్ని పొందడంతో క్షీర సాగర మథన అంకం ముగిసింది. గర్భంలో మానవ ఉత్పత్తి కూడా ఇలానే జరిగింది" అని చెప్పింది సేవిత శివాని.

"ఓ సేవిత శివాని! గర్భంలో పునరుత్పత్తి ఎలా జరుగుతుందో వివరించుము" అని కోరింది ఏకపత్ని.

"ప్రియమైన ఏకపత్ని! 'యథాయోని:తథా బీజం' అని సృష్టి సిద్ధాంతం. 'బీజానికి తగ్గట్టే రూపం' అని ఈ సూక్తి భావం: సంభోగ క్రియకు మునుపు తల్లిదండ్రుల మానసిక సంసిద్ధతపై వారికి పుట్టబోయే బిడ్డ యొక్క లక్షణాలు ఆధారపడి ఉంటాయి. 'యథాయోని:' అనునది తల్లి యోనిని సూచిస్తుంది మరియు 'తథా బీజం' అనునది తండ్రి లింగాన్ని సూచిస్తుంది. సమస్త చర్యలకు కారణం ఈ లింగం. పునరుత్పత్తికి మూలం స్త్రీ గర్భం. ఈ పునరుత్పత్తికి కారక అంగాలు - యోని మరియు లింగం" అని వివరించింది సేవిత శివాని.

" ఓ సేవిత శివాని! యవ్వన దశ ఆరంభంలో కామవాంఛ ఓ సమస్యగా పరిణమిస్తుండడం వాస్తవం కాదా!" అని తన సందేహాన్ని వెలిబుచ్చింది గంగ.

"అవును గంగ! యవ్వన దశ ఆరంభంలో శరీరం లైంగిక చర్యలకు అనుగుణంగా ఆకారాన్ని సంతరించుకుంటుంది. ఆడపిల్లలు యవ్వన దశలోకి అడుగిడుతున్న కొద్దీ ఆడతనం ఆవిష్కృతం అవుతుంది. పూర్వయవ్వన దశ లైంగిక సంపర్కం ఓ సామాజిక బలహీనత. ఫలితాలు తీవ్రంగా ఉంటాయి.

ఆడపిల్లల్లో యుక్తప్రాయంలో గర్భం వారి సాధారణ యవ్వన దశ ఎదుగుదలను క్లిష్టతరం చేస్తుంది. మగపిల్లలు కూడా దీనికి అతీతులు కారు. కానీ ఆడపిల్లల శారీరక, మానసిక, సామాజిక, ఎదుగుదలపై తీవ్ర పరిణామాలుంటాయి. ఈ దశలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే అమాయకత్వంతో, అవగాహనారాహిత్యంతో వారు చెడుద్రోవ పట్టకుండా నివారించవచ్చు.

మీరంతా ఈ పాటికే క్షీరసాగర మధన అంకాన్ని విన్నారు. ఈ మథన ప్రక్రియలో కామశాస్త్రానికి సంబంధించి అంతర్లీనంగా లోతైన నిగూఢార్థం ఉన్నది. 'మైథూనం' అనగా లైంగిక సంపర్కం. మేరు పర్వతాన్ని సాగర మథనం ఓ కవ్వంగా ఉపయోగించడం జరిగింది. లింగానికి ప్రతీక ఈ కవ్వం. సముద్రానికి ప్రతీక మనస్సు. సముద్రంలో అలలు అలజడి సృష్టించినట్టు మన మనసులో ఆలోచనలు, ఉద్రేకాలు అలజడిని సృష్టిస్తాయి.

మందర పర్వతం ఏకాగ్రతకు, నిగ్రహానికి సూచికగా నిలుస్తుంది. ఏదైనా నిర్దుష్ట లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించికపోతే పర్వతం వలెనే మన ఏకాగ్రత కూడా ఊగిసలాడుతుంది. అసత్యం, అశ్రద్ధ, అపనమ్మకం వంటి దుర్గుణాలను పట్టించుకోకుండా ఒకరు కేవలం వారి మంచితనాన్నే ప్రదర్శించరాదు. వ్యక్తులుగానీ, కుటుంబాలుగానీ, సంప్రదాయాలుగానీ లేదా సమాజాలుగానీ అవినీతి, అనుమానం, అపనమ్మకం వంటి లక్షణాలను పట్టించుకోకుండా ఉంటే అవి దుర్భేద్యమైన సర్పాల్లా భీకరవదనాలతో కోరలు చాచి జీవితాల వినాశానికి, విధ్వంసానికి దారితీస్తాయి. ఎవరైన వ్యక్తిత్వ పరంగా స్వీయోద్ధరణ దిశగా పయనించదలుచుకున్నట్టైతే అది అంత సులువు కాదని దీనర్థం. స్వీయోద్ధరణ అనేది ఓ సంకల్పం. ఒక్కసారి సంకల్పం చేసుకున్నట్టైతే గమ్యాన్ని ముద్దాడే వరకు వెనుదిరిగి చూడరాదు. ఇది ఎంతో బాధ్యతతో కూడకున్నది. ఓ పర్వతాన్ని మోసుకెళు ్తన్నంత భావాన్ని కల్పిస్తుంది.

సర్పజాతి చక్రవర్తియైన వాసుకిని సాగర మథనంలో రజ్జువుగా ఉపయోగించడం జరిగింది. కామానికి, కోరికకు ప్రతీక ఈ రజ్జువు. విముక్తిని పొంద మన ఆధ్యాత్మిక ప్రయాణం ఆధ్యాత్మిక జీవనాన్ని మరియు లౌకిక జీవనాన్ని సమతుల్యం చేస్తూ ముందుకు సాగాలి. ఆధ్యాత్మిక ప్రయాణం సజావుగా, సునాయాసంగా, నిష్కళంకంగా ముందుకు సాగాలంటే జీవుడు పరమాత్మునియందు సమర్పణా భావంతో మెలగాలి. నిగ్రహశక్తిని పెంపొందించుకోడానికి ఆయన శరణుపొందాలి. మనిషి తాను ఒనర్చబోయే మహత్కార్యాలలో పరమాత్ముడు ఎల్లప్పుడు దివ్య కచ్చపంలా తోడుంటాడు.

పదార్థాల యొక్క కదలికల సిద్ధాంతాలను వివరిస్తుంది క్షీరసాగర మథనం. ఏదైన వస్తువు లేదా పదార్థం తన బరువును కోల్పోయినట్టైతే దాని కదలికలో కూడా మార్పువస్తుంది. ఇది సిద్ధాంతం, ఇది శాస్త్రం. ఈ విధంగానే జననాంగాల సమ్మేళనం సమయంలో చోటుచేసుకునే కదలికలు పునరుత్పత్తికి కారణమవుతాయి.

సాగర మథనంలో, మొదటగా భయంకర విషమైన 'హాలాహలం' ఉద్భవించింది. ఈ హాలహలం సముద్రగర్భంలో ఉత్పన్నమయ్యింది. అలాగే యోనితో లింగము సంగమించినప్పుడు లింగము సంక్రమణకు గురి అవుతుంది. ఈ విధంగానే లింగముతో యోని సంగమించినప్పుడు యోని సంక్రమణకు గురి అవుతుంది. అలాగే రోగుతుల్య వ్యక్తుల మధ్య సంపర్కం విషతుల్య ఫలితాలను ఇస్తుంది.

సాగరాన్ని చిలుకుతుండగా, మరణాంతక విషమైన హాలాహలం ఆవిర్భవించింది. ఆధ్యాత్మిక ప్రస్థానంలో మనం అనుభవించే సంఘర్షణకు, ఒడిదొడుకులకు ప్రతీక హాలాహలం.

లైంగిక విజ్ఞానాన్ని అందరికీ, ప్రత్యేకంగా యువతీయువకులకు, పంచాల్సిన అవసరాన్ని ఛేదించింది క్షీరసాగర మథనం మూలాన ఆవిర్భవించిన హాలాహలం. ఇదే సూత్రాన్ని అంతరంగ జీవనానికి మరియు బహిర్గత జీవనానికి ఆపాదించుకోవచ్చు. మనిషి తన అంతరంగంలో ఎన్నో ఆలోచనలతో, ఉద్రేకాలతో ఆందోళన చెందుతుంటాడు, సతమతమవుతూ ఉంటాడు. సాగర మథనంలో జీవాల ఆవిర్భావం వలెనే బాహ్య జీవితంలో తలపెట్టిన కార్యాలు మనుషులను ఒడదొడుకులకు గురి చేస్తూ వారిని సంఘర్షణా భరితులను చేస్తుంటాయి. సముద్రపు అడుగుభాగాన అత్యంతహీనమైన, హేయమైన ప్రాణులు జీవిస్తుంటాయి. సాగరాన్ని మథించడం మూలాన బురద మరియు హీనజీవాలు తొలగిపోయి స్వచ్ఛమైన నీరు ఆవిష్కృతమవుతుంది. అలాగే సమాజంలో సైతం... మానవ వ్యక్తిత్వంలో సుప్తచేతనాత్మకమైన మనస్సులో దాగి ఉన్న అధమత్వం భయంకర సర్పాల రాక్షసుల మాదిరి పడగ విప్పి, కోరలు చాచి మనస్సును అల్లకల్లోలం చేస్తుంది. మేథోమథనం గావించకపోయినట్టైతే సముద్రం వలె మనసు కూడా ప్రశాంతంగా, నిర్మలంగా ఉంటుంది. మనిషి కర్మ చేయడు. ఫలితాన్ని సాధించడు. అంతరంగంలో ప్రతీ ఒక్కరు సాగర మథనం వలె మేథోమథనం గావించుకోకపోతే అంతా సవ్యంగా ఉన్నట్టు, సముద్రపు ఉపరితలంతో నీటి వలె స్వచ్ఛంగా, మనోహరంగా ఉన్నట్టు అనిపిస్తుంది.

మనస్సు సముద్రం వంటిది. సముద్రంలో అలల వలెనే మనసున ఆలోచనలు (చిత్తాలు) మరియు ఉద్రేకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. మంచితనానికి, ఏకాగ్రతకు, కేంద్రీకృత మనస్సుకు, అంచంచలత్వానికి ప్రతీకగా నిలుస్తుంది మందర పర్వతం. ఏదైనా పటిష్టమైన, నిర్దుష్టమైన లక్ష్యంపై మనసును కేంద్రీకరించనట్టైతే అది నిత్యమూ ఊగిసలాటలో ఉంటూనే ఉంటుంది. అనగా ఎల్లప్పుడూ అస్థిరంగా ఉంటుంది. పూర్వజన్మ కర్మల వలన ఆవిర్భవించే దోషభావన సానుకూల ఫలితాలను లేదా విజయాలను బుద్ధిహీనంగా అంగీకరించదు. ఎక్కడో అంతరంగంలో అంతరంతరాళలలో మనం దీనికి అర్హులను కాదనే భావనే ఇటువంటి దోషభావ మానసిక స్థితికి కారణం.

ఆధ్యాత్మిక సాధనలో లోలోతునకు వెళ్ళి అత్యంత ఉన్నతమైన ఏకాగ్ర స్థితిని సాధించే ప్రయత్నంలో... మనం తీవ్ర అంతరంగ సంఘర్షణకు గురి అవుతాం. అందుకే సాధకుడు ఈ సంఘర్షణను ఎదుర్కొనడానికి మానసికంగా సంసిద్ధంగా ఉండాలి.

అంతరంగ సంఘర్షణతో కూడుకున్న మహోన్నతమైన పదార్థరహిత, త్యాగభరిత జీవనాన్ని పొందుటకు కావల్సిన ధైర్యాన్ని, తెగువను, సత్తువను, క్రమశిక్షణను, పట్టుదలను, బంధరాహిత్యమును ఎలా పెంపొందించుకోవాలో పరమశివుడి హాలాహల పానం మనకు ఉద్బోధిస్తుంది. విషం మనస్సు యొక్క అంతరాళలలోకి చొచ్చుకెళ్ళకుండా ఎలా అడ్డగించాలో, దానిని ఉపరితలంలోనే ఎలా ఒడిసి పట్టుకోవాలో కూడా శివుని

హాలాహల పానం మనకు తెలుపుతుంది. ఇలా విషతుల్య భావాలను అధిగమించలేకపోతే జీవితం సర్వవిధాలా దిగజారిపోతుంది.

పవిత్ర జీవనం, ఆశలు, ఆశయాలు, స్వప్నాలు, భావాలు మరియు వివాహపూర్వవాంఛలు, వైవాహిక జీవన సమతుల్యత, లైంగిక నైతికత, బాధ్యతలు, ఆరోగ్యం మరియు గర్భాధారణ వంటి సులక్షణాల గురించి బోధిస్తుంది క్షీరసాగర మధనం" అని వివరించింది సేవిత శివాని.

"సేవిత శివాని! దయచేసి లైంగిక నైతికత యొక్క ప్రాముఖ్యతను వివరించు" అని అభ్యర్థించింది పార్వతి.

"పార్వతి! మానవ శరీర, మనస్తత్వ, భావోద్వేగాల జ్ఞానానికి సంబంధించినది లైంగిక నైతికత. స్థూలంగా చెప్పాలంటే... లైంగిక నైతికత సమాజ మరియు వ్యక్తిగత విలువలకు సంబంధించినది.

నంది గ్రంథామృతంలో... పరమశివుడిని అర్ధనారీశ్వరుడుని అభివర్ణించాడు నంది. అర్ధనారీశ్వర శరీరములో వామభాగాన పార్వతి, దక్షిణ భాగాన పరమశివుడు ఉన్నారు.

భార్య ఎప్పుడూ భర్తకు వామభాగాన ఉంటుందిగాన ఆమెను "వామాంగి" అంటారు. వామభాగాన హృదయము ఉంటుంది. అది అంతరంగ వీక్షణం మరియు సృజనాత్మకత అనే స్త్రీ లక్షణాలను కలిగి ఉంటుంది. మస్తిష్కంతో కూడుకుంది దక్షిణభాగం. అది తర్కము, ధైర్యము మరియు క్రమబద్ధ ఆలోచనలు వంటి పురుష లక్షణాలను కలిగి ఉంటుంది. బాంధవ్యంలో మన మీద ఆధారపడ్డ వారి కోసం వామభాగం ఆరక్షించబడింది. ఆధ్యాత్మిక సంయమన నేర్పరి. పదార్థీకరణను మించిన వాడైన పరమశివుడు స్త్రీ రూపంలో ఆరాధింపబడతాడు. దక్షిణ భాగాన ఉన్న అర్థపురుష ఆకారం జటాజూటములతో, శిరమున వృద్ధి చంద్రుడితో, గళమున, మణికట్టున సర్పాలతో, హస్తమున త్రిశూలముతో ఉన్నది. ఆ దివ్యపురుషుని దేహం బూడిదతో అలంకరించబడి ఉన్నది. ఆయన చేయి అభయహస్త మరియు దీవెన ముద్రలో ఉన్నది. శరీరంపై ధరించిన యజ్ఞోపవీతము వామభుజము నుండి కిందకు వస్తూ ఊరువులు వరకు వ్యాపించి ఉన్నది.

వామ భాగమున ఉన్న స్త్రీ అర్ధ శరీరము చక్కగా అలంకరించుకున్న కురులపై పాత్ర వంటి కిరీటముతో, నానారత్న మణిమయ ఆభూషణాలతో, ముఖమున దివ్య తేజస్సు అలరారుతు ఉండగా అరుణవర్ణ పట్టు వస్త్రాలికృతురాలై ఉన్నది. ఆమె లలాటమున కాంతులీనుతున్న తిలకము పరమశివుడి మూడోనేత్రాన్ని పోలి ఉన్నది. ఆమె వామనేత్రము కాటుకతో అలంకరించబడి ఉన్నది. ఆమె శరీర శుకము యొక్క హరితవర్ణము వలెనున్నది.

నంది వెనకల అగ్ని భగవానుడి నియంత్రణలో ఉన్నాడు విశ్వేశ్వరుడు. సింహము వెనకాల కామాగ్ని నియంత్రణలో ఉన్నది పార్వతీ దేవి. లలాటమున సంయుక్తంగా మూడవ నేత్రం ఉన్నది.

స్త్రీ, పురుష శక్తులు విడదీయరానివని, విడదీయలేనివని సూచన ప్రాయంగా చెబుతోంది. అర్ధనారీశ్వర తత్వం. సృష్టిలో వ్యతిరేక లక్షణాలు కలిగినవి ఏకమవుతాయని, ఏకంగా ఉంటాయని ఈ అర్ధనారీశ్వర అవతారం బోధిస్తోంది. పురుషశక్తి సాత్వికమైనది స్త్రీశక్తి క్రియాశీలమైనది. ఈ సాత్విక, క్రియాశీల లక్షణాల యొక్క ఐక్యతను సూచిస్తుంది అర్ధనారీశ్వర రూపం. పరమశివుడి లింగము మరియు పార్వతి యొక్క యోని సమ్మేళన ఫలితమే విశ్వావిర్భావం. కామభావన సృష్టికి, నిర్మాణానికి కారణం. శివపార్వతుల కలయికే దైవమని బోధిస్తుంది అర్ధనారీశ్వర రూపం. "స్త్రీ-పురుష, తల్లి-తండ్రి, బద్ధకం-క్రియాశీలత్వం, భయానకం- మృదుత్వం, వినాశాత్మకం-నిర్మాణాత్మకం వంటి అన్ని దిర్లక్షణాల ఐక్యతకు నిదర్శనం అర్ధనారీశ్వర రూపం. ఈ రూపమే జీవితం యొక్క రెండు సంఘర్షణాత్మక మార్గాలను సామరస్య పరుస్తుంది. యోగి యొక్క ఆధ్యాత్మిక మార్గానికి ప్రతీకగా శివుడు, గృహ యజమాని మొక్క పదార్థమయ మార్గానికి ప్రతీకగా పార్వతి నిలుస్తున్నారు.

యోగియైన పరమశివుడిని వివాహమనే బంధంతో పెనవేసుకొని లౌకిక వ్యవహారాల పరిధిని విస్తృత పరుచుకోవడం పార్వతి లక్ష్యం. శివుడు, శక్తి ఇద్దరూ పరస్పరం ఆధారభూతులై నిలుస్తున్నారు.

విశ్వంలో స్త్రీ, పురుష శక్తుల గురించి వివరిస్తుంది అర్ధనారీశ్వర రూపం. ఈ రెండు శక్తుల సంగమమే సమస్త సృష్టికి కారణమైన గర్భంలా రూపొందింది. విశ్వంలో జీవాన్ని ఉత్పత్తి చేయడమే వారి దివ్య శారీరక సంబంధం యొక్క ముఖ్యోద్దేశం. శివుడు మరియు శక్తి వేరు కాదు. సౌభాగ్యము మరియు అనంతమైన వృద్ధితో కూడుకున్న వారని ఈ రూపం వివరిస్తోంది.

పూజనీయమైనది గోవు. ఆడగోవు రెండు జనన రంధ్రాలు కలిగి ఉంటే మగగోవు ఒక్కటే కలిగి ఉంటుంది. శరీర నిర్మాణ శాస్త్రం, నాడీ జీవశాస్త్రం మరియు లైంగిక వాంఛ వెనక ఉన్న మానసిక స్థితి విధానముపై సంపూర్ణ అవగాహనను కల్పిస్తుందిగోవు యొక్క రూపము. ఈ రెండు రూపాలు (ఆడ,మగ) పరస్పరం ప్రేమించుకోవాలి, జాగ్రత్త తీసుకోవాలి, అర్థం చేసుకోవాలి, పంచుకోవాలి, గౌరవించుకోవాలి, ఇలా ఉన్నవారి కలయిక మరో జీవి జననానికి దారి తీస్తుంది. పిండము గర్భంలో ఉండి దినదిన ప్రవర్థమానమైతున్నప్పుడు అంగ నిర్మాణదశలో శిశు వు ఆడ, మగ అన్న సంగతి తెలుస్తుంది.

లైంగిక ఆనందాన్ని అనుభవించడానికి, ఆస్వాదించడానికి మానవ మనస్సులు ఉవ్విళ్ళూరుతుంటాయి. ఆరాటపడుతుంటాయి. దీనికోసం వారు కలలు కంటుంటారు, వివిధ ప్రణాళికలు రచిస్తుంటారు. ఫలితంగా సమస్యల్లో చిక్కుకొంటుంటారు. కామము అనేది జీవి ఆవిర్భావానికి అతి సహజమైన, మౌళికమైన శరీరచోదకం. ఇంచుమించు సమస్త జీవాలలో కామం యొక్క ముఖ్యోద్దేశం కొత్త జీవికి ప్రాణం పోయడం.

ఇద్దరు వ్యక్తుల మధ్య బాంధవ్యం సక్రమంగా, సమతుల్యంగా సాగాలంటే వ్యక్తిగత విలువలు ఎంతో దోహదపడతాయి. వివాహానికి

ముందు, వివాహ సమయమున పరస్పర అంగీకారము, లైంగిక బంధాలతో కూడుకున్నది బాంధవ్యము. వివాహపూర్వ కామక్రీడ, వివాహరహిత కామక్రీడ అవాంఛనీయమనీ, వైవాహిక పవిత్రతే వాంఛనీయమని లైంగిక నైతికత చెబుతున్నది.

అపవిత్రమైన ఆకర్షణ, అత్యాచారం, వివాహేతర రాసలీల, అక్రమ సంబంధాలు వంటివి సమాజం ముందు ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి? ఇక్కడ లైంగిక నైతికత లోపిస్తున్నది.

పరిధులు తెలియంది పవిత్రప్రేమ. ఇది ఆకర్షణతో మొదలవుతుంది. అందమైన శరీరాన్ని వీక్షించినప్పుడు మనస్సులో రెప్పపాటు కాలం కామవాంఛ జనిస్తుంది. ఆ మనిషిని శారీరకంగా పొందాలనిపిస్తుంది. తీవ్రమైన అత్యాచారం కామం అనేది అతిప్రమాదకరమైనది. అవతలి వ్యక్తి అంగీకారం లేకపోయిననూ వారిని బలవంతంగానైననూ అనుభవించి లైంగికానందన్ని రాక్షసంగానైననూ తీర్చుకోవాలనిపిస్తుంది. ఇదో మరణాంతకమైన పాపం. మనుషులకు విలువలు ఇవ్వడంలో ఇది విఫలమవుతోంది. ఇదో సామాజిక దౌర్బల్యం. అవతలి వారి స్వేచ్ఛను హరిస్తుంది. అక్రమ సంబంధం అనేది దైవనియమానికే విరుద్ధం. వివాహానికి పూర్వం లైంగికచర్య అనైతికం.

శోభనగదిలో ఏం జరుగుతుందనే విషయంలో చాలా మంది యువతులకు అవగాహన తక్కువ. సూచనప్రాయంగా ఏవో కొన్ని మాత్రమే తెలిసీతెలయని రీతిలో అవగాహన ఉంటుంది.

రాసక్రీడ అనేది కేవలం లైంగిక సంతృప్తిని పొందడానికే కాక జీవి ఆవిర్భావానికి కూడా. వివాహానంతర రాసక్రీడ అనైతికం కాదు.

బాల్యంలో కామమునకు సంబంధించిన ఆలోచనలు రావు యవ్వన దశకు దగ్గర అవుతున్నా కొద్దీ ఈ ఆలోచనలు జనిస్తుంటాయి. ఈ దశలో చోటుచేసుకునే సంఘటనలను, మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రతీ ఒక్కరు స్వీయనిజాయితీతో ఉండాలి. వివాహ ప్రక్రియ మనసును నియంత్రిస్తుంది. ఇలా నియంత్రింపబడిన మనస్సు ఆధ్యాత్మిక ఉన్నతికి శాంతంగా వ్యవహరిస్తుంది. వైవాహిక జీవనం కన్ననూ బ్రహ్మచర్యం అత్యుత్తమమైనది. వైదిక అధ్యయనం ద్వారా అంతరంగ సంఘర్షణను అణచవచ్చు. అంతరంగ నిర్మలత్వాన్ని సాధించిన పిదప వస్తు జీవనంపై వాంఛ చల్లారి మనస్సు ఆధ్యాత్మిక ఎదుగుదలను కోరుకుంటుంది.

మానవ జననాంగ వ్యవస్థ, ఋతుక్రమం, అంగస్తంభన, కామ స్వప్నాలు, గర్భ నిరోధకత విషయాలపై అవగాహనాలేమితో ఉంటారు యువతులు. వీరికే గనక ఈ విషయాలపై అవగాహన ఉన్నట్లైతే యుక్తవయస్సులో గర్భధారణను నిరోధించవచ్చు. లైంగిక నీతిని పిల్లలకు బోధించడంలో తల్లిదండ్రులు సిగ్గుపడుతుంటారు. ఇరువురు వ్యక్తుల మధ్య ప్రేమ భావన జననమరణాల్లో ఓ అంతుచిక్కని రహస్యం.

లైంగిక అవగాహన కల్పించడం ద్వారా అనైతిక కామక్రీడను తుదముట్టించవచ్చు. రాసక్రీడలో పాల్గొనే ముందు తల్లిదండ్రులు తమకు ఎటువంటి సంతానం కావాలో నిర్ణయించుకొని దాన్ని బట్టి మానసికంగా సంసిద్ధులైతే ఆ ప్రభావం పుట్టే బిడ్డ మానసిక స్థితిని ప్రతిబింబిస్తుంది.

వైదిక ఆచారం ప్రకారంగా గర్భం ధరించే ముందు 'గర్భధారణ సంస్కారం' అనే క్రతువును జరుపుతారు. సంపూర్ణ భక్తి పూర్వక, ఆధ్యాత్మికభరిత మనస్తత్వం ఉన్న శిశువునకు జన్మనివ్వడానికి తల్లి గర్భమున తండ్రి నాటవలసిన బీజమునకు తండ్రిని మానసికంగా సంసిద్ధుడిని చేస్తుంది ఈ సంస్కారం.

మంచితనం, మానవత్వం నిండిన వారి జననంతో పృథ్విపై శాంతి, సహృదయత, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. పాపాత్ముల జననంతో పృథ్వి నరకప్రాయం అవుతుంది. ద్రోహం, అత్యాచారం, మానభంగం, హత్యలు వంటి సంఘవిద్రోహకర చర్యలు పెచ్చరిల్లుతాయి.

చతుష్షష్టి కళల లక్ష్యం కేవలం మంచి భార్య అవడమే కాదు... అందం, ఆహార్యం, నడక, నడత, నడవడిక, అర్థం చేసుకునే తత్వం కలిగి ఉండడం కూడాను. పురుషుడిలో చతుష్షష్టి కళలలో తన సొంత భార్యతో ప్రేమించబడటమే కాకుండా, ఇతరుల భార్యలతో, చివరికి ఉంపుడుగత్తెలతో కూడా ప్రేమించడం ఉన్నది.

చతుష్షష్టి కళలలో ప్రత్యేకంగా ఆడపిల్లలు నైపుణ్యం కలవారై ఉండాలి. ఈ కళలలో నైపుణ్యం మూలాన ఆడపిల్లలు తమ పుట్టినింటికి, మెట్టినింటికి కూడా పేరు తీసుకొస్తారు. సొంతకాళ్ళపై నిలబడగలుగుతారు. తల్లిదండ్రుల, అత్తమామల, భర్త మరియు సమాజం యొక్క మన్ననలు పొందుతారు. విదేశీభాషల అధ్యయనం, పాకకళా నైపుణ్యం, కళలు, ఆరోగ్యం, దుస్తులు మరియు ఆభరణాల ఎంపిక మొదలైనవి కూడా చతుష్షష్టి కళలలో భాగం.

వైదిక కాలంలో స్త్రీ కుటుంబానికి, సంతానానికి, భర్తకు, గృహానికి, స్వీయ పరిరక్షణకు అంకితమయ్యేది. ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా ఆమెను ఇతర పనుల్లో, వ్యాపకాల్లో బలవంతంగా పెట్టేవారు కాదు. మతసంబంధ క్షేత్రంలో 'బ్రహ్మవదిని'గా నియమితురాలై సమాజంలో ఎనలేని గౌరవాన్ని, కీర్తిని, ఖ్యాతిని పొందేది. వైదిక సంప్రదాయం ప్రకారం... కర్తవ్య పాలనలో, హక్కులలో మరియు గౌరవంలో స్త్రీ పురుషులు ఇరువురూ సమాన హోదా కలిగి ఉంటారు. వారి వారి క్షేత్రాలలో వారి సృజనను ఇరువురూ ప్రదర్శించవచ్చు.

దైవము మరియు ప్రకృతి యొక్క దివ్యకార్యాన్ని నెరవేర్చడమే జీవితం యొక్క ముఖ్య లక్ష్యం. మానవాళి సంక్షేమమే ముఖ్యోద్దేశం. వ్యక్తులు ఇటువంటి మహత్కార్యం పట్ల సమతుల్యతను తప్పితే బాధ్యతను విస్మరిస్తే ప్రకృతి యొక్క తీవ్ర పరిణామాలను అనుభవించాల్సిందే. ఈ దివ్య మహాకార్యాన్ని నెరవేర్చడం కోసం ఇధ్-నాన్-మ్మామ్ అనే శ్రేష్ఠమైన సిద్ధాంతాన్ని సూచించారు. అనగా ఏదీ కూడా స్వార్థానికి కాదు, అంతా మానవాళి కోసమే అని దీనర్థం. ఈ సిద్ధాంతం మనలో "వసుధైక కుటుంబం" అనే భావనను నింపి విశ్వమానవాళి యందు శ్రేయోతలంపును పెంచుతుంది.

ఇది తెలుసుకున్న మనుషులు వేదమంత్రాలను నేర్చుకొని వారి దైనందిన జీవితాలతో ఆచరణలో పెట్టారు. అలా ఆ మనుషులు

'మహర్షులు'గా 'మహర్షికలు'గా అత్యున్నతంగా ఎదిగారు.

వీరి ఆనందమయ, ఆరోగ్యకర మరియు సమతుల జీవితాలకు కామశాస్త్రమే స్పష్టమైన ఉదాహరణ. నీతిమాలిన స్త్రీతోగానీ, సమాజంతోగానీ, కుటుంబంతోగానీ సంబంధ బాంధవ్యాలు పెట్టుకోకూడదు. ప్రత్యేకించి పవిత్రమైన స్త్రీని, స్నేహితురాలిని, సంప్రదాయాలకు కట్టుబడిన మగువను, బాల్యస్నేహితురాలిని, సహవిద్యార్థినిని లక్ష్యం చేసుకోకూడదు. మరోవైపు వైదిక సమాజం మానసిక పవిత్రతను ఆశిస్తుంది. వాస్తవానికి, మైథున భంగిమలను సర్వజనశ్రేయార్థం దేవాలయాల్లోని శిల్పాలలో చూడవచ్చు. మానవ జననవ్యవస్థ లైంగిక అవయావాలతో ముడిపడి ఉన్నది. శరీరంలో అనేక రసాయనాలు, ద్రవాలు మొదలైనవి కూడా పునరుత్పత్తి వ్యవస్థలో దోహదపడతాయి.

పునరుత్పత్తికి మూలకేంద్రం స్త్రీ గర్భాశయం, యోని, పురుషుడి లింగం స్త్రీ యోనితో పురుషుడు లింగముతో ఉంటారు. ఈ విశ్వంలో వేర్వేరు జాతులకు చెందిన జీవాలకు ఈ లైంగిక అవయవాలు మూలాధారాలు. స్త్రీ యోనితో సహా మొత్తం **84** లక్షల జీవరాశుల యోనులు సృష్టిలో ఉనికిలో ఉన్నాయి. గంధర్వ, యక్ష, కిన్నెర, కింపురుష, రాక్షస, నాగ, సుపర్ణ, వానర, విద్యాధర, వాలిఖిల్య, పిశాచ, దేవతలలో వసు, రుద్ర, మారుత, ఆదిత్య, అసురుల్లో దానవ, దైత్య కాళకేయ మరియు నివతకవచులు సైతం యోనులను కలిగి ఉన్నారు.

ఇక శిశువు ఎప్పుడు జనించాలనేది భగవంతుడు నిర్ణయిస్తాడు. వీర్యం ఫలదీకరణ చెందిన పిదప స్త్రీ గర్భం జన్మనివ్వడానికి సిద్ధమవుతుంది. జాతుల ఆధారంగా... అండాన్ని వీర్యము నేరుగా, అనగా లైంగిక అవయవాల బయట, ఫలదీకరిస్తుంది. ఉదాహరణకు ఆడమీనం, తన అండాన్ని జలావరణంలోకి విడుదల చేస్తుంది. ఈ అండము మగమీనం యొక్క వీర్యంతో ఐక్యమై ఫలదీకరణ చెందుతుంది.

పూర్వ జన్మలలో చేసిన పుణ్యకర్మల మూలాన మానవ యోని లభ్యమవుతుంది.

'పునరపి జననం, పునరపి మరణం' అనునది జీవితచక్రం. ఈ చక్రం ప్రతీ యోనిలోనూ చోటుచేసుకుంటుంది. పాపకర్మల ఫలితంగా వికృతజన్మ ఎత్తే ప్రమాదం కూడా ఉంది.

యోని అనునది ఓ దివ్యమైన జనన మార్గం. అదో పవిత్రాలయం. అదో జన్మాలయం. అదో ఆనందనిలయం. అదో జన్మకు మూలం. అదో జీవన రూపం. అదో ప్రకృతి యొక్క సృజనశక్తి. తలక్రిందులుగా ఉండే త్రిభుజంలా ఉంటుంది యోని. 'యోని' అన్న పదం 'యు' అను ధాతువు నుంచి పుట్టింది. 'యు' అనగా కలపడమనీ లేదా పెంపొందించడమనీ అర్థాలు. ఆసక్తిదాయకంగా... యోని మరియు యోగ అను పదాల ధాతువు ఒక్కటే. యోని ఓ గర్భాలయం వంటిది. దేవి మరియు శక్తి వంటి అనేక రూపాలలో జగన్మాత యొక్క స్వచ్ఛతను సూచిస్తుంది యోని.

మొదటగా స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి తెలుసుకుందాం. స్త్రీలో బీజకోశాలు రెండు ఉంటాయి. ఇది ఒక లైంగిక గ్రంథి. ఇందులో స్త్రీ యొక్క జననకణాలు ఎదిగి ఫలిస్తాయి. స్త్రీల లైంగిక రసాయనాలు వీటిలోనే ఉత్పత్తి అవుతాయి. గర్భకోశానికి ఇరువైపులా నిజవస్తి కుహరంలో ఇవి ఉంటాయి. ఒక్కొక్కటి అండాకారంలో ఉండి, దేహం చదునుగా ఉండి **5-6** గ్రాముల బరువుంటుంది. ముందు, వెనుక అంచులు, పైన క్రింద చివరలు ఉంటాయి. ముందు అంచు వెడల్పాటి, గర్భకోశం నాళం వైపునకు తిరిగి, క్రింది చివర స్త్రీ బీజకోశం యొక్క స్నాయువు ద్వారా గర్భకోశంతో కలపబడి ఉంటుంది. దీనిపైన కణజాలపు ఉపకళతో రూపొందిన పొర ఉంటుంది.

స్త్రీ బీజకోశ పరిచ్ఛేదంలో అంతస్థ, వల్కల పదార్థాలు ఉంటాయి. అంతస్థ పదార్థంలో వదులైన బంధన కణజాలం ఉండి అందులో నుండి రక్తనాళాలు, నాడులు వెళ్తాయి. వల్కల పదార్థం యొక్క ముఖ్య నిర్మాణం కూడా వదులైన బంధన కణజాలంతోనే. దీనిలో చాలా పుటికలు ఉండి స్త్రీ బీజకోశం యొక్క మృదుకణజాలంగా ఉంటాయి. ప్రతీ పుటిక తిత్తి ఆకారంలో ఉండి స్త్రీ జన్యుకణాన్ని కలిగి ఉంటుంది. తిత్తి యొక్క కుడ్యాలు ఉపకళాకణాలతో నిర్మించబడి ఉంటాయి. అప్పుడే పుట్టిన ఆడ శిశువు బీజకోశంలో నలభైవేల నుండి రెండు లక్షల వరకు తొలిదశలో ఉండే అపరిపక్వమైన పుటికలు ఉంటాయి. రజస్వలానంతరం, అంటే **12-16** సంవత్సరాల వయసులో, పుటికలు పరిపక్వత పొందుతాయి. ఏమైనప్పటికీ, స్త్రీ జీవితకాలంలో **500** పుటికలు కన్నా ఎక్కువ పరిపక్వత పొందవు. మిగిలినవి కరిగిపోతాయి. పుటిక పరిపక్వత చెందినప్పుడు దాని కుడ్యాలలోని కణాలు పెరిగి పుటిక పెద్దదవుతుంది. ఒక కుహరం ద్రవంతో నిండి ఉంటుంది. పక్వమైన పుటిక రెండుమిల్లీమీటర్ల వ్యాసం కలిగి ఉండి గ్రాఫీయ పుటిక అనబడుతుంది. ఒక పుటిక పక్వదశకు చేరేందుకు **28** రోజులు లేక చాంద్రమానం ప్రకారం ఒక నెలరోజులు పడుతుంది. ఎదిగేటప్పుడు చాలా సంకీర్ణమైన మార్పులు కలుగుతాయి. బీజకోశంలో బీజకణం ఎదగటం 'అండోత్పత్తి' అనబడుతుంది.

పక్వమైన పుటిక కుడ్యం పలచబడి చిట్లిపోతుంది. అందులోని అండం ద్రవాలతోపాటు ఉదరకుహరంలోనికి వెళుతుంది. అక్కడ నుండి గర్భకోశ నాళంలోకి ప్రవేశిస్తుంది.

స్త్రీ బీజకణం బీజకోశంలోని పుటికలో పక్వమై గ్రాఫీయ పుటిక నుండి వెలికి రావటం 'బీజోత్సర్గం' అనబడుతుంది. పగిలిన గ్రాఫీయ పుటిక వద్ద పీతవర్ణముద్ద రూపొందుతుంది. గర్భం ధరిస్తే ముద్ద చివరి వరకు ఉండి ఒక నాళరహితగ్రంథి వలె పనిచేస్తుంది. గర్భం ధరించకపోతే పీతవర్ణముద్ద క్షీణించిపోయి మచ్చ ఏర్పడుతుంది. బీజోత్సర్గానికి, బహిష్టుకు అవినాభావ సంబంధం ఉంది. బహిష్టు లేదా ఋతుస్రావం అంటే గర్భం నుండి రక్తంతోకూడిన ద్రవం వెలువడటం గర్భం ధరించినప్పుడు బీజోత్సర్గం, ఋతుస్రావం రెండూ ఆగిపోతాయి.

గర్భకోశనాళాలు గర్భకోశానికి రెండు ప్రక్కలా పృథుస్నాయువు పైభాగంలో ఉంటాయి. స్త్రీ బీజకోశం నుండి వెలువడిన అండాలను ఇవి గర్భకోశానికి చేరుస్తాయి. దీని గోడలు ఒక జిగట పొర, ఒక కండరపు పొర, ఒక రక్తరసి పొరలను కలిగి ఉంటాయి. జిగట పొర ఒక వరుస శైలికలతో కూడిన ఉపకళను కలిగి ఉంటుంది. కండరపు పొరలో నునుపైన కండరకణజాలం ఉంటుంది. ఆంత్రస్థమము దీని రక్తరసి పొర.

గర్భకోశ నాళానికి రెండు రంధ్రాలుంటాయి. ఒకటి గర్భకోశంలోనికి తెరుచుకుంటే మరొకటి బీజకోశం వద్ద ఉదరపొరలోకి తెరుచుకుంటుంది. బీజకోశం వద్ద ముగిసే గర్భకోశనాళం గరాటులా వెడల్పై 'జాలరు'గా ముగుస్తుంది. బీజకోశం నుండి విడుదలైన అండం జాలరు ద్వారానే గర్భకోశ నాళానికి చేరుతుంది. అండం, శుక్రకణాల కలయిక 'ఫలదీకరణ'కు దారి తీస్తుంది. ఫలదీకరణ అయిన అండంలో విభజన మొదలై 'పిండం' పెరగటం ఆరంభమవుతుంది. ఎదుగుతున్న పిండం గర్భకోశనాళం ద్వారా గర్భకోశానికి చేరుతుంది. శైలికలతో కూడిన ఉపకల యొక్క శైలికల కదలిక, గర్భకోశ నాళపు సంకోచాలు పిండం ముందుకు కదిలేందుకు సహాయపడతాయి.

గర్భకోశం కండరాలతో కూడిన ఒక అవయవం. పిండం తన ఎదుగుదల కాలాన్నంతా ఇందులోనే పూర్తి చేసుకుంటుంది. ఈ కాలాన్ని ' గర్భావధి' అంటారు. గర్భకోశం నిజవస్తి యొక్క కుహరంలో మూత్రాశయం వెనుక, పురీషనాళం ముందు ఉంటుంది. ఇది సుమారుగా జీడిమామిడిపండు ఆకారంలో ఉంటుంది. దీని పైభాగం వెడల్పుగా ఉంటుంది. దీనిని 'మూలము' అంటారు. మధ్యభాగం 'దేహం', క్రింది భాగం గర్భాశయ గ్రీవం, దేహానికి, గర్భాశయ గ్రీవకి మధ్య నొక్కబడిన భాగాన్ని సంధిస్థానం అంటారు. గర్భాశయ గ్రీవం యోని లోపలిభాగం వద్ద ముగుస్తుంది. గర్భకోశదేహం 'గర్భాశయగ్రీవం'పైన ముందుకు వంగి ఉంటుంది. ఈ వంపును 'ముందువంపు' అంటారు. దేహం లోపల పగులు వంటి కుహరం ఉంటుంది. ఇదే గర్భాశయగ్రీవకుల్యగా కొనసాగుతుంది. ఈ సంధిభాగాన్ని 'గర్భాశయ అంతర్ముఖం' అంటారు. గర్భాశయగ్రీవకుల్య, గర్భాశయ బాహ్యముఖం ద్వారా యోనిలోనికి తెరుచుకుంటుంది. బాహ్యముఖం రెండు లావైన హద్దులను కలిగి ఉంటుంది. వీటిని గర్భకోశం యొక్క 'ముందు పెదవి', 'వెనక పెదవి' అంటారు. రెండు గర్భకోశ నాళాల రంధ్రాలు గర్భకోశ కుహరంలోకి తెరుచుకుంటాయి.

గర్భాశయ కుడ్యాలు 3 పొరలతో ఉంటాయి - లోపలి, మధ్య, బయట పొరలు.

లోపలి పొరను 'గర్భకోశావరణీ కళ' అంటారు. ఇది స్తూపాకార ఉపకళతో కూడిన జిగటపొర. మృదువైన ఉపరితలంతో కుహరంలోను, ముడతలతో గర్భాశయగ్రీవ కుల్యలోను ఉంటుంది. కుహరంలోనికి ప్రవించే గ్రంథులు జిగటపొరలోనే నిక్షిప్తమై ఉంటాయి. రజస్వల అయినప్పుడు గర్భాశయపు జిగటపొర నిర్ణీత కాలవ్యవధిలో మార్పులకు లోనవుతుంది. ఈ మార్పులు స్త్రీ బీజకోశంలో వచ్చే మార్పులతో ముడిపడి ఉంటాయి. అంటే బీజకోశంలో అండం ఉత్పత్తి అవటం పీతవర్ణముద్ద రూపొందటంతో అనుసంధించబడి ఉంటాయి. పెరుగుతున్న పిండం గర్భకోశనాళం ద్వారా గర్భకోశాన్ని చేరేటప్పుడు జిగటపొర పెద్దదై ఉబ్బుతుంది. పిండం వదులుగా ఉన్న ఈ జిగటపొరలో గుచ్చుకుంటుంది. ఏమైనప్పటికీ, అండం కనుక ఫలదీకరణ చెందకపోతే గర్భకోశం యొక్క జిగట పొర అంతా విసర్జించబడుతుంది. రక్తనాళాలు పగిలి గర్భకోశంలో రక్తస్రావం అవుతుంది. ఇదే 'ఋతుస్రావం'. ఋతుస్రావం 3-5 రోజులు ఉంటుంది. ఆ తరువాత జిగటపొర తిరిగి రూపొందుతుంది. మళ్ళీ ఇదే విధంగా ప్రక్రియ కొనసాగుతుంది. ఇలా 28 రోజులకు ఒకేసారి జరుగుతుంది.

అన్నింటిలోకి బలమైన పొర - మధ్యపొర. నునుపైన కండరకణజాలం ఉంటుంది. దీనిని గర్భకోశపేశి అంటారు. దీని కండరపు తంతువులు భిన్న దశలలో ప్రయాణిస్తాయి. ప్రసవ సమయంలో గర్భాశయ కండరపుపొర సంకోచించి పిండం గర్భాశయంలో నుండి యోనిలోనికి అక్కడ నుండి బయటకు వస్తుంది.

గర్భకోశపరిధిపేశి అనేది బయటి పొర. ఇది ఒక రక్తరసిపొర, అంటే ఆంత్రవేష్టనము. ఈ ఆంత్ర వేష్టనము మొత్తం గర్భాశయాన్ని కప్పుతుంది. యోనిలోపల గర్భాశయగ్రీవతో కలిసే చోట మాత్రం ఈ పొర ఉండదు. గర్భాశయం నుండి ఆంత్రవేష్టనము ఇతర అవయవాలకు, నిజవస్తి యొక్క కుడ్యాలకు విస్తరిస్తుంది. విస్తరించేటప్పుడు నిజవస్తి కుహరంలో రెండు చోట్ల తిత్తులవలే రూపొందుతుంది. గర్భాశయానికి ముందు 'మూత్రాశయ-గర్భాశయ సంచి', వెనుక 'పురీషనాళ - గర్భాశయ సంచి' అని అంటారు. గర్భాశయానికి వెనుక ఉన్నదే రెండింటిలోనూ పెద్దది.

గర్భాశయాన్ని చుట్టుతూ పృథుస్నాయువు యొక్క పొరలలో కొవ్వుకణజాలం ఉంటుంది. దీనిని గర్భకోశపరిధిపేశి అంటారు.

గర్భాశయం కదిలికలు ఉన్న అవయవం. మూత్రాశయం నిండిపోతే గర్భాశయం వెనకకు నెట్టబడుతుంది. పురీషనాళం నిండితే ముందుకు నెట్టబడుతుంది. ఏమైనప్పటికీ, గర్భాశయం కదలిక స్నాయువుల వలన పరిమితమై ఉంటుంది.

పృథు, గుండ్రని, గర్భాశయ - త్రిక స్నాయువులు మూడూ గర్భకోశ స్నాయువులు. ఇవన్నీ రెండేసి చొప్పున ఉంటాయి. పృథుస్నాయువు ఆంత్రవేష్టనము యొక్క రెండు పొరల మడత. గర్భకోశం నుండి నిజవస్తి యొక్క ప్రక్కగోడల వరకు విస్తరిస్తుంది. దీని పైభాగంలో గర్భకోశనాళాలు ఉంటాయి. గుండ్రనిస్నాయువులు 'రజ్జు'వలె ఉంటాయి. ఇవి బంధన కణజాలంతోనూ, నునుపైన కండరపు తంతువులతోను ఏర్పడి ఉంటాయి. గర్భాశయం నుండి వాంక్షణకుల్య వరకు విస్తరించి కుల్యలో నుండి వెళ్ళి పెద్దభగోష్ఠంలో ముగుస్తాయి. గర్భాశయ - త్రిక స్నాయువులు బంధనకణజాలపు తంతువుల పోగులు. గర్భాశయం నుండి పురీషనాళం వరకు, అక్కడి నుండి త్రికం వరకు విస్తరిస్తాయి. వస్తి యొక్క అడుగుభాగంలోని కండరాలు గర్భాశయాన్ని, నిజవస్తిలోని ఇతర అవయవాల్ని బలంగా ఉంచుతాయి.

గర్భం ధరించినప్పుడు గర్భాశయం యొక్క స్థితి, పరిమాణం, నిర్మాణం మారతాయి. పిండం పెరిగినా కొద్దీ గర్భాశయం పెద్దదై గోడలు పలచబడతాయి. నెలల నిండినప్పుడు మూలపుభాగం బొడ్డుకి, రొమ్ము ఎముక అడుగు భాగమైన అగ్రకీలతమునకు మధ్యగా ఉంటుంది. జిగటపొర, పిండం యొక్క పొరలు జరాయువుపొరల ఎదుగుదలతోపాటే మార్పులకు లోనవుతుంది. గర్భాశయ కండరపుపొర, కండరపుతంతువులు పొడవటం చేతను, లావవటం చేతను పెరుగుతుంది. అందువలన, గర్భకోశం బరువు 20రెట్లు అధికమవుతుంది. పిండోత్పత్తి (గర్భావధి) 280 రోజులు లేక చాంద్రమానం ప్రకారం 10నెలలు ఉంటుంది. ప్రసవం అయిన తర్వాత గర్భాశయం పరిమాణంలో త్వరగా తగ్గిపోయి, కుచించుకుని

యథాపూర్వ స్థితికి వస్తుంది. గర్భం ధరించని స్త్రీ యొక్క గర్భాశయం 50 గ్రాముల బరువుంటుంది. సంతానానికి జన్మనిచ్చిన స్త్రీ గర్భాశయం 100 గ్రాముల బరువుంటుంది.

యోని 8-10 సెంటీమీటర్ల పొడవైన నాళం. మైథూనం జరిగేటప్పుడు శుక్రకణాలతో కూడిన వీర్యద్రవం పురుషాంగం నుండి యోనిలోనికి విడుదల చేయబడుతుంది. శుక్రకణాలు కదులుతాయి. అవి యోని నుండి ఈదుకుంటూ గర్భాశయ కుహరానికి చేరి అక్కడ నుండి గర్భకోశనాళాలకు చేరుతాయి. ప్రసవ సమయంలో పిండం గర్భాశయం నుండి యోని ద్వారా స్త్రీ దేహం నుండి వెలుపలికి వస్తుంది. యోని గోడలకు మూడు పొరలుంటాయి. జిగటపొర మడతలు పడి యోని యొక్క ముందు, వెనుక గోడలుగా ఏర్పడుతుంది. యోని పైభాగం గర్భకోశపు గర్భాశయగ్రీవతో కలిసి చిన్న గుంటలుగా ఏర్పడి యోని యొక్క వంపులుగా పిలవబడతాయి. ఇవి యోనియొక్క, గర్భాశయంగ్రీవయొక్క కుడ్యాలకు మధ్యగా ఉంటాయి. ఇక్కడుండే గంటే 'యోని' అని పిలవబడుతుంది. పురిటిశాస్త్రంలో యోనిని ముందుండే, వెనకుండే, పక్కలనుండే గంటెలుగా విభజిస్తారు. యోనికి రెండు వంపులు ఉంటాయి. ముందు, వెనుక యోని క్రిందిభాగం యోనియొక్క అళిందంలోకి తెరుచుకుంటుంది. యోని ముందు మూత్రాశయం యొక్క మూలాము, ప్రవేశం ఉంటాయి. వెనుక పురీషనాళం ఉంటుంది. యోని గర్భకోశం గర్భకోశనాళాల ద్వారా ఆంత్రవేష్టనము కుహరంతో సంబంధం కలిగి ఉంటుంది.

పెద్దభగోష్ఠలు మరియు చిన్నభగోష్ఠలు స్త్రీయొక్క బాహ్యజననంగాలు, పెద్దభగోష్ఠలు అనునవి రెండు చర్మపు మడతలు. వీటిలో ఎక్కువ కొవ్వుకణజాలం ఉంటుంది. ఇవి స్త్రీ జననాంగంలో ఉండే ఖాళీకి హద్దులు. వెనుక, ముందు చివళ్ళు చిన్న చర్మపు మడతలచే కలపబడతాయి. వీటిని వెనక, ముందు సంధాయకాలని అంటారు. భగోష్ఠంపైన, జఘనాస్థి మీద ఓ కణజాలం  ఉంటుంది. ఇక్కడ ఎక్కువ వెంట్రుకలుండి, చాలా ఎక్కువ కొవ్వుకణజాలం ఉంటుంది.

చిన్నభగోష్ఠలు కూడా చర్మపు మడతలే. ఇవి రెండు ఉంటాయి. ఈ రెండింటి మధ్య ఉండే సన్ననిద్వారం యోని యొక్క అళిందము అనబడుతుంది. ప్రశేకం యొక్క బయట రంధ్రం, యోని యొక్క బయట రంధ్రం అళిందలోనికి తెరచుకుంటాయి. ఆడపిల్లల్లో యోని ముఖద్వారం ఒక జిగటపొర పట్టీతో మూసివేయబడి ఉంటుంది. దీనినే 'కన్నెపొర' అంటారు. మొదట మైథూనంలో కన్నెపొర చిరిగిపోతుంది. అందువలన, రక్తనాళాలకు గాయమై స్వల్ప రక్తస్రావం జరుగుతుంది. చిన్నభగోష్ఠం మూలం వద్ద రెండు గ్రంథులుంటాయి. వీటిని 'అళిందగ్రంథులు' అని అంటారు. వీటి నాళాలు చిన్నభగోష్ఠల ఉపరితలం పైన యోని అళిందంలో తెరుచుకుంటాయి.

ప్రశేకం యొక్క బయటి రంధ్రం ముందు వైపున యోని అళిందంలో 'గుహ్యాంకురం' ఉంటుంది. ఇది చిన్న వ్రేలి వంటి బొడిపె. రెండు గుల్లగానున్న తొర్రలు గల దేహాలు, నిర్మాణంలో పురుషాంగంలోని తొర్రదేహాల వంటివే ఇందులో ఉంటాయి. గుహ్యాంకురంలో చాలా ఎక్కువ జ్ఞాననాడుల చివళ్ళు ఉంటాయి. వీటి ప్రేరణ లైంగికోద్రేకానికి దారితీస్తుంది.

స్త్రీ యొక్క ప్రశేకం సరళరేఖలా ఉంటుంది. 3-3.5 సెం.మీ పొడవుండి పురుష ప్రవేకం కన్న వెడల్పుగా ఉండి సాగే గుణం కలిగి ఉంటుంది.

గోడలకు జిగటపొర ఉండి దానిలో జిగటద్రవం స్రవించే గ్రంథులుంటాయి. మూత్రాశయం యొక్క లోపలి రంధ్రం వద్ద పుట్టి మూత్రాశయ-జననాంగ వితానం గుండా వెళ్ళి యోని యొక్క అళిందంలో తెరుచుకుంటుంది. పురుష ప్రశేకం వలెనే స్త్రీ యొక్క ప్రశేకం కూడా లోపల, వెలుపల సంవరుణలను కలిగి ఉంటుంది.

నిజవస్తి యొక్క బయట బాహ్య ద్వారం భాగాన్ని 'మూలాధారం' అంటారు. ఇది జఘనాస్థి చాపానికి, అనుత్రికానికి మధ్య ఉండే భాగం. బాహ్య జననేంద్రియాలు, మలద్వారం ఈ ప్రాంతంలో ఉంటాయి. మూలాధారం యొక్క చర్మం క్రింద కొవ్వుకణజాలం ఉంటుంది. తరవాత కండరాలు, కండరావరణి ఉంటాయి. కండరావరణి వస్తికం యొక్క అడుగు భాగమవుతుంది. ఈ అడుగు భాగంలో మరల రెండు భాగాలుంటాయి. ఒకటి వస్తి వితానమని, రెండవది మూత్రజననాంగ వితానమని అనబడతాయి.

వస్తి వితానం రెండు జతల కండరాలను కలిగి ఉంటుంది. కండరాలు పైనా, క్రిందా కండరావరణిచే కప్పబడి ఉంటాయి. పురీషనాళం యొక్క చివరిభాగం, మలద్వారంలో ముగిసే ప్రదేశం, వస్తి వితానం గుండా పోతుంది. మలద్వారం చుట్టూ ఒక కండరం  ఉంటుంది. అదే దాని బయటి సంవరణి. పురుషనాళం యొక్క క్రింది భాగానికి ఆసనాస్థి యొక్క బొడిపె పురీషనాళ ఖాతం అంటారు. దీనినిండా కొవ్వుకణజాలం, రక్తనాళాలు, నాడులు ఉంటాయి.

మూత్రాశయ - జననాంగ వితానం వస్తి అడుగు భాగం యొక్క ముందు వైపు, రెండు జఘనాస్థుల మధ్య ఉంటుంది. రెండు వైపులా కండరావరణిచే కప్పబడి ఉంటుంది. ప్రశేకం పురుషులలో మూత్రాశయ - జనానాంగ వితానం ద్వారానూ, స్త్రీలలో ప్రశేకం యోని ద్వారానూ వెళుతుంది. ప్రశేకం యొక్క బయటి సంవరణిగా ఏర్పడే కండరం మూత్రాశయం-జననాంగ వితానంలో ఇమిడి ఉంటుంది.

స్త్రీ యొక్క భౌతిక రూపం మూడు పరిమాణాల్లో ఉంటుంది. ఛాతీ, నడుము మరియు కటి ప్రదేశాల వృత్తం సన్నగా  ఉంటాయి. స్త్రీ యొక్క పక్కటెముకల మరియు వక్షోజాల పరిమాణం బంగారు నిష్పత్తిలో ఉన్నట్లైతే... ఆ స్త్రీ 'పద్మిణి' అనే కమల పుష్ప జాతిని పోలి ఉంటుంది.

పద్మిణీజాతి స్త్రీ అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. సిగ్గరిగా ఉండి తనలోని కామవాంఛను వ్యక్తపరచడంలో వెనకాడుతుంది. ఎవరైనా స్త్రీ చిన్నవక్షోజాలు విశాలమైన నడుము కలిగి ఉన్నట్లైతే ఆమె 'చిత్రిని' జాతికి చెందిందని అర్థం. ఈమెలో లైంగికవాంఛ మధ్యస్థంగా ఉంటుంది. సంభోగక్రియ కన్ననూ వెచ్చని కౌగిలింతలను, చుంబనాలను ఎక్కువగా ఇష్టపడుతుంది. ఎవరైనా స్త్రీ విశాలమై వక్షోజాలు, సన్నని

నడుము కలిగి ఉన్నట్లైతే ఆమె 'శంకిణి' జాతికి చెందిందని అర్థం. ఇటువంటి వారిలో కామ వాంఛలు వికృతంగా ఉంటాయి. ఎవరైనా స్త్రీ విశాలమైన వక్షోజాలు మరియు విశాలమైన నడుము కలిగి ఉన్నట్లైతే ఆమె 'హస్తిని' జాతికి చెందిందని అర్థం. వీరి ఆకార పరిమాణానికి తగ్గట్టే వీరిలో కామవాంఛలు భీకరంగా ఉంటాయి" అని స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి దీర్ఘమైన, స్పష్టమైన వివరణను ఇచ్చింది సేవిత శివాని.

తన వివరణను కొనసాగిస్తూ.... "ఇప్పుడు మనందరం పురుషులలో ప్రత్యుత్పత్తి వ్యవస్థను అర్థం చేసుకుందాం. ప్రాణులన్నీ పునఃసృష్టి చేస్తాయి.

మానవునిలో అన్ని జంతువుల్లో వలెనే ప్రత్యేకమైన అవయవాలతో ప్రత్యుత్పత్తి వ్యవస్థ రూపొందుతుంది. ప్రత్యుత్పత్తి అవయవాలు లేక జననాంగాలు రెండుగా వర్గీకరించబడ్డాయి. లోపలి జననాంగాలు, వెలుపలి జననాంగాలు. రెండు శుక్రగ్రంథులు, వాటి సంబంధిత అవయవాలు, స్ఖలన గ్రంథులు, శుక్రకోశాలు, పురుష గ్రంథి, ప్రశేకం యొక్క బుడగ వంటి గ్రంథులు కలిసి పురుషుల లోపలి జననాంగాలుగా పిలవబడుతున్నాయి. వృషణ కోశం, పురుషాంగం (లింగం) బయటి జననాంగాలు.

ముష్కగోణులు లేక వృషణాలు అనేవి ముష్కకోశంలో ఉండే శుక్రగ్రంథులు. ఇవి రెండు ఉంటాయి. పురుష బీజకణాలు సంఖ్యాపరంగా వృద్ధి చెందుతాయి. పురుష రసాయనాలు వృషణాలలోనే ఉత్పత్తి అవుతాయి. ఒక వృషణం అండాకారంలో ఉంటుంది. ప్రక్కలు చదునుగా ఉంటాయి. దట్టమైన బంధన కణజాలపుపొర ఉంటుంది. ఈ పొర ఉడకబెట్టిన కోడిగ్రుడ్డు తెలుపులా ఉంటుంది. దీనిని తంతుయుత కంచుకమని అంటారు. వృషణాల వెనుక అంచు వద్ద ఈ పొర దళసరై పాక్షిక విభాజకం అనబడుతుంది. బంధన కణజాలంతో రూపొందిన గోడలు వృషణాలను లంబికలుగా విభజిస్తాయి. లంబికలలో చుట్టలు చుట్టుకున్న సన్నని గొట్టాలు ఉంటాయి. వీటి గోడలు శుక్ర ఉత్పాదక కణాలు శుక్రోత్పాదక కణాలు సంక్లిష్టమైన మార్పులకు లోనై శుక్రకణాలు లేక వీర్యకణాలుగా మారతాయి. ఈ మార్పు క్రమాన్ని 'శుక్రజననం' అంటారు. పురుష బీజకణాలు పురుషగ్రంథి యొక్క ద్రవాలతో కలిసిపోయి శుక్రద్రవంగా ఉంటాయి. శుక్రోత్పాదక నాళికల నుండి వీర్యం వృషణము వెనక ప్రాంతంలో పాక్షిక విభాజకంలోకి వస్తుంది. అక్కడి నుండి 10-12 అపవాహి నాళికలు ద్వారా వృషణము వెనకభాగం యొక్క నాళంలోకి చేరుకుంటుంది. గర్భస్థపిండం యొక్క వృషణాలు ఉదరకుహరంలో ఉండి వాంక్షణకుల్య ద్వారా ముష్కకోశంలోకి దిగుతాయి. సంతానం కలిగే సరికే ముష్కకోశంలోకి దిగే ఉంటాయి.

వృషణభాగం శుక్రగ్రంథి యొక్క వెనక అంచుకు దగ్గరగా ఉంటుంది. దీనికొక నాళం ఉండి అది గొట్టపు నాళంగా కొనసాగుతుంది.

గొట్టపు నాళం 49-50సెం.మీ పొడవుండి గొట్టంలా ఉంటుంది. శుక్రద్రవం దీనిలో నుండే ప్రవహిస్తుంది. దీని గోడల్లో మూడు పొరలుంటాయి. జిగట, కండరపు, బంధన కణజాలపు పొరలు. వృషణభాగం యొక్క క్రింది అంచు నుండి పైకి లేచి వాంక్షణ కుల్యలోకి ప్రవేశిస్తుంది. వాంక్షణ కుల్యలో చర్మం క్రింది వృత్తాకారపు రంధ్రంలో నుండి వెళ్ళి అక్కడి నుండి శుక్రరజ్జువు ద్వారా వెళ్తుంది.

శుక్రరజ్జువు చిటికెన వ్రేలంత లావుంటుంది. ఇందులో గొట్టపు నాళం, నాడులు, రక్తనాళాలు, శోషరస నాళాలుంటాయి. వీని చుట్టూ కండరావరణి ఉంటుంది. వాంక్షణ కుల్య లోపలి రంధ్రం వద్ద నాడుల నుండి రక్త, శోషరస నాళం నుండి గొట్టపు నాళం విడిపోయి నిజవస్తి యొక్క కుహరంలోకి దిగి, అక్కడ నుండి మూత్రాశయపు మూలము వద్దకు దిగుతుంది. రక్త శోషరస నాళాలు, నాడులు ఉదరకుహరం వైపునకే పైకి సాగుతాయి. పురుషగ్రంథి వద్ద గొట్టపునాళం శుక్రకణం యొక్క విసర్జకనాళంతో కలిసి స్ఖలన నాళం అవుతుంది.

శుక్రకోశాలు రెండు ఉంటాయి. 4-5సెం.మీ. పొడవుంటాయి. మూత్రాశయం యొక్క మూలముకి, పురీషనాళానికి మధ్యగా ఉంటాయి. ఇవి వీర్యద్రవాన్ని నిలువ ఉంచే ఆనకట్టలు (నిల్వకాలు). ఇవి కూడా తమ స్రావాన్ని వీర్యద్రవానికి తోడు చేస్తాయి.

గొట్టపునాళం, శుక్రకోశనాళం రెండూ కలిసి స్ఖలన నాళం అవుతుంది. ఇది పురుష గ్రంథి యొక్క పదార్థంలో నుండి పోయి ప్రశేకం యొక్క పురీషభాగం వద్ద తెరుచుకుంటుంది. ఒక్కసారి స్ఖలించినప్పుడు రెండు కోట్ల పురుష బీజ కణాలు విడుదలవుతాయి.

పురుష గ్రంథి నిజవస్తి కుహరంలో మూత్రాశయం యొక్క మూలము క్రింద ఉంటుంది. ఒక మూలం, ఒక శీర్షం ఉంటాయి. మూలం పైవైపునకు ఉండి మూత్రాశయం యొక్క మూలముతో కలిసిపోతుంది. శీర్షం క్రింది వైపునకు ఉండి మూత్రజననాంగ వితానానికి గ్రంథి కణజాలం తమ్మెలుగా ఉండి వాటి నాళాలు ప్రశేకం యొక్క పురీషభాగంలోకి తెరచుకుంటాయి. ఈ గ్రంథిస్రావం వీర్యద్రవంతో ఉంటుంది. దీని కండరకణజాలాన్ని సంకోచించడం ద్వారా నాళాలను నొక్కి అందులో వాటిని బయటకు వచ్చేటట్లు చేసి అదే సమయంలో ప్రశేకం యొక్క సంవరణి కండరంలా కూడా పనిచేస్తుంది. ప్రశేకం, రెండు స్ఖలన నాళాలు వెళ్తాయి. వృద్ధాప్యంలో గ్రంథి పెద్దదవుతుంది. బంధన కణజాలం పెరగటం వలన మూత్రవిసర్జన కష్టమవుతుంది. పురుష గ్రంథి, శుక్ర కోశాలను పురీష నాళం నుండి తడిమి చూడవచ్చు. కౌపర గ్రంథులు జననాంగ వితానం వద్ద ఉంటాయి. ఇది ప్రశేకం యొక్క పురుషాంగం భాగమే.

ముష్కగోణుల్ని, వాటి వెనక భాగాలను పట్టి ఉంచే ఒక చర్మపు సంచి ముష్కకోశం. ముష్కకోశం చర్మం క్రింద బంధన కణజాలంతోను, నునుపైన తంతువులతోను ఏర్పడిన 'డార్టస కండరం' ఉంటుంది. డార్టస క్రింద కండరావరణి, క్రిమేస్ట కండరం ఉంటాయి. క్రిమేస్ట కండరంలో చారల కండరసముదాయం ఉంటుంది. ఇది ముష్కగోణులను పైకెత్తుతుంది. కండరం క్రింద రెండు పొరలుంటాయి. మొదటిది, ఉదర కుహరాంతర కండరావరణి నుండి వచ్చినది. ఇది ముష్కగోణిని, శుక్ర రజ్జువుని కప్పుతూ ఉంటుంది. రెండవది, రక్తరసి పొర. ఇది ఆంత్రవేష్టనము యొక్క చొచ్చుకువచ్చిన భాగం. దీనినే 'యోనికీలతము' అని కూడా అంటారు. దీని నుండి 'వృషణకవచం' వస్తుంది. దీనిలో రెండు పొరలుండి మధ్య పగులులాగ ఉండే కుహరం ఉండి అందులో రక్తరసి ద్రవం ఉంటుంది. ఒక పొర ముష్కగోణిని కప్పుతూ ఉంటే, రెండవది వృషణ

కవచానికి అతుక్కుని ఉంటుంది.

పురుష జననాంగానికి ఒక గుహ్యమణి, ఒక దేహం, ఒక మూలం ఉంటాయి. లావుగా ఉండే చివరి భాగాన్ని 'గుహ్యమణి' అంటారు. ప్రశేకం గుహ్యమణి చివర తెరచుకుంటుంది. గుహ్యమణికి, దేహానికి మధ్య ఉండే సన్నని భాగాన్ని 'ఎడభాగం' అంటారు. మూలం జఘనాస్థులకు అతుక్కుని ఉంటుంది. పురుషాంగంలో భౌతిక కవర్ణాలు అనేవి మూడు ఉంటాయి. రెండు పురుషాంగానివి, ఒకటి ప్రశేకానిది. ప్రశేకం యొక్క శైతిక కవర్ణం చివర లావుగా ఉండి గుహ్యమణి భాగం అవుతుంది. ప్రతీ భౌతిక కవర్ణం కూడా దళసరైన బంధన కణజాలపు పొరను కలిగి ఉండి మెత్తగా ఉంటుంది. అనేక బంధన కణజాలపు గోడలుండి వాటివలన చిన్న కుహరాలు ఏర్పడుతాయి. వీటిని 'కవర్ణాలు' అంటారు. లైంగికోద్రేకానికి గురైనప్పుడు కవర్ణాలు రక్తంతో నిండి పురుషాంగం గట్టిపడి నిక్కుతుంది. పురుషాంగం చర్మం చేత కప్పబడి ఒక ముడత ఉంటుంది. దీనిని 'ముందుచర్మం' అంటారు. ఇది గుహ్యమణిపై  ఉంటుంది.

పురుషుని ప్రశేకం మూత్రాశయం నుండి మూత్రాన్ని విసర్జించడానికే కాక వీర్యద్రవాన్ని స్ఖలించటానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది **16-18** సెం.మీ. పొడవాటి పురుష గ్రంథి గుండా, మూత్ర-జననాంగ వితానం గుండా, పురుషాంగపు భౌతిక కవర్ణం గుండా ప్రయాణిస్తుంది. తదనుగుణంగానే మూడు భాగాలుగా విభజింపబడింది. పురీషభాగం, పొరభాగం, మృదుభాగం పురుషాంగ భాగాలుగా చెప్పబడతాయి.

పురీష భాగం వెడల్పైంది. మూడు సెంటీమీటర్ల పొడవుంటుంది. వెనుక గోడపైన ఉబ్బి ఉంటుంది. ఈ భాగాన్ని 'శుక్ర కలికులం' అంటారు. దానిపైన రెండు స్ఖలన నాళాలు తెరచుకుంటాయి. వాటిలో నుండి శుక్రగ్రంథుల స్రావం, పురుష గ్రంథి నాళాల నుండి ప్రవహించిన స్రావం కలిసి శుక్ర లేక వీర్య ద్రవంగా బయటకి వస్తాయి.

పొర భాగం అతి సన్ననిది, పొట్టిది. ఒక సెంటీమీటరు మాత్రమే పొడవుంటుంది. మూత్ర-జననాంగ వితానానికి అతుక్కుని ఉంటుంది.

మృదు భాగం అన్నింటికన్నా పొడవైనది. **12-14** సెం.మీ. పొడవుంటుంది. గుహ్యమణి చివర తెరచుకునే ప్రశేకపు బయట రంధ్రం వద్ద ముగుస్తుంది. మృదు భాగం యొక్క వెనుక వ్యాకోచించి ఉండి ప్రశేకం యొక్క బుడగ వంటి భాగంగా చెప్పబడుతుంది. కౌసర గ్రంథుల నాళాలు ఇందులోకే తెరచుకుంటాయి. వీటి స్రావం కూడా వీర్యద్రవంలో ఉంటుంది. మృదు భాగం యొక్క దూరస్థ విభాగం బయట ప్రశేకపు రంధ్రం వెనుకనే ఉండి కొంచెం వ్యాకోచించి ఉంటుంది. దీనిని 'నావఖాతం' అంటారు. మృదు భాగం యొక్క జిగటపొరలో చిన్నగుంటలు ఉంటాయి. వీటిని 'అగాథాలు' అంటారు.

పురుష ప్రశేకానికి రెండు సంవరణులుంటాయి. వెలుపల, లోపల, లోపలి సంవరణి నునుపైన కండర కణజాలంతో ఏర్పడి అనియంత్రితంగా సంకోచిస్తుంది. ఇది మూత్రాశయం నుండి బయటకు వచ్చే చోట ప్రశేకం చుట్టూ ఉంటుంది. దీనివి నియంత్రిత సంకోచాలు. దీనిలో చారల కండర కణసముదాయం ఉంటుంది.

పురుష ప్రశేకానికి రెండు వంపులు ఉంటాయి. జఘనాస్థి లోపల, క్రింద ఉంటాయి. జఘనాస్థి లోపలివైపు ఉండే వంపు శాశ్వతమైనది. క్రింద ఉండేది పురుషాంగం నిక్కినప్పుడు కన్పించకుండా పోతుంది. పురుష ప్రశేకం యొక్క నిర్మాణం, స్థితి రెండూ తెరచుకుని ఉండాలి. మూత్రాన్ని వెలికితీసే నాళికలను ఉపయోగించేటప్పుడు నిర్మాణం, పద్ధతి తెలియాలి.

పురుషాంగానికి ప్రతీక లింగము. శక్తికి, సామర్థ్యానికి సూచిక లింగము. లింగము, యోని సంయుక్తంగా సృష్టికార్యంలో పాలుపంచుకుంటాయి" అని పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి వివరించింది సేవిత శివాని.

సేవిత శివాని తన వివరణను కొనసాగిస్తూ... "మానవ దేహానికి, విశ్వానికి మధ్య ఉన్న సంబంధాన్ని క్షుణ్ణంగా అవగతం చేసుకున్నాడు దివ్య నందీశ్వరుడు. ఆకాశంలో కోట్ల కొలది నక్షత్రాలున్నట్టే మానవ శరీరంలో శతకోటి కణాలున్నాయి. విశ్వకిరణాలు ఆకాశం నుండి ప్రసరించినట్టే... మానవమస్తిష్కం నాడీప్రచోదనాలను భావాలుగా మలుస్తుంది. పదార్థమయ విశ్వం కాంతి, స్థితి, సమయం, గురుత్వం మూలాన ఉద్భవించినట్టే శిశువు కూడా ఉద్భవిస్తాడు. జలంతో మిళితమై, సూర్యుడి చేత శక్తివంతం చేయబడిన పృథ్వి యొక్క ధూళితో జీవితం అనేది ఈ గ్రహం మీద వెలిసింది. ఈ విశ్వం యొక్క ఒక్క ఉదాహరణ మానవ దేహం. 'లోన  ఉన్నట్టే వెలుపల' అను సిద్ధాంతం ప్రకారం... విశ్వంలో ఉనికిలో ఉన్న పదార్థాలు, ఆకారాలు సమస్తం శరీరంలోనే ఉన్నాయి.

మానవ శరీరం మారుతాలకు నిలయం. ఆకాశంలో దాదాపు సహస్ర కోటి మెరిసే నక్షత్రాలున్నాయి. వాస్తవానికి, ఓ సగటు పురుషుడు దదాపుగా ఐదున్నర కోట్ల శుక్రకణాలను జీవితకాలంలో ఉత్పత్తి చేస్తాడు. వాటిలో నెలకు కనీసం ఒక కోటి శుక్రకణాలను విడుదల చేస్తాడు.

లింగసూచికలను బట్టి లింగ నిర్ధారణ జరుగుతుంది. **46** లింగసూచికల్లో రెండు మాత్రమే లైంగిక లింగసూచికలు. మానవ ఆకారాన్ని, రూపు ఈ రెండు లింగసూచికలే రేఖల్ని నిర్ధారిస్తాయి. ఈ రెండు లింగసూచికలు పురుషులలో "ఇ,ఎ" అని స్త్రీలలో "ఇ,ఎ" అని అంటారు. లింగసూచికల యొక్క ఆకారం ఈ అక్షరాలను పోలి ఉంటాయి గాన వాటికి తదనుగుణంగా నామకరణం చేయడం జరిగింది. పురుష సంతతికి సంబంధించిన జన్యువులను ఎ లింగసూచికలు, స్త్రీ సంతతికి సంబంధించిన జన్యువులను ఇ లింగసూచికలు మోసుకెళ్తాయి.

పురుషులలోని ఓ లింగసూచిక స్త్రీలలోని ఓ లింగసూచిక కలిస్తే బీజోత్పత్తి జరుగుతుంది. ఉదాహరణకు పురుషులలోని 'ఇ' లింగసూచిక స్త్రీలలోని వై లింగసూచికతో ఏకమైతే మగశిశువు ఆవిర్భావం జరుగుతుంది. అలాగే పురుషులలోని 'ఎక్స్' లింగసూచిక స్త్రీలలోని 'ఇ' లింగసూచిక ఏకమైతే ఆడ శిశువు ఆవిర్భావం జరుగుతుంది.

పురుషులలో శుక్రకణమే అతి ముఖ్యమైన ప్రత్యుత్పత్తి కణం. పురుషులలో శుక్రకణం, స్త్రీలలో అండంలో ఏకమైతే అది గర్భంలో శిశు

ఆవిర్భావానికి కారణమవుతుంది. ఈ దశలో దీనిని 'పిండము' అంటారు.

స్త్రీ గర్భవతి అయ్యిందంటే... శక్తి ఉనికిలో ఉన్నదని అర్థం. ఈ శక్తి సృష్టి మరియు ఉత్పత్తికి, ఉత్పత్తి మరియు సృష్టికి సంబంధించినది. సృష్టి ప్రక్రియ ఎలా కొనసాగుతుందో ఒక్కసారి పరిశీలిద్దాం. ప్రతీదీ నిరాకారంలో నుంచే ఉద్భవిస్తుంది. ఇది స్త్రీ శక్తి. ఎప్పుడైతే పురుష శక్తి, స్త్రీ శక్తిలో సంయోగమవుతుందో అప్పుడు ఓ ఆకారం రూపుదాలుస్తుంది. నిరాకారంలో నుంచి సాకార జననం. ఇదో పరమాద్భుత, అనిర్వచనీయ రహస్యం జీవితాలలో ఏదో రహస్య ప్రవాహం జరుగుతుంటుంది. స్త్రీ శరీరంలో ప్రత్యుత్పత్తికి చోటు ఉన్నది. మట్టిలో నాటిన బీజం వృక్షంలా రూపుదాల్చాలంటే మట్టి సారవంతంగా ఉండాలి. అలాగే శుక్రకణం శిశువుగా ఎదగాలంటే స్త్రీ గర్భకోశం సారవంతంగా ఉండాలి.

లైంగికక్రియ నుంచి పొందే ఆనందం క్షణికం. ఇది లైంగిక సంతృప్తిని అందించడమే గాక ఎన్నో ఇడుములకు గురి చేస్తుంది. అవాంఛనీయమైన, అక్రమమైన లైంగిక చర్యలు దుష్పరిణామాలకు దారితీస్తాయి.

ఈ పాటికే మీకు తెలుసు... క్షీరసాగర మథనంలో మొదటగా మరణాంతకమైన హాలాహలం ఉద్భవించింది. ఫలితంగా జీవరాశులన్నీ తీవ్రమై శ్వాస బాధకు గురయ్యాయి. అక్రమ సంభోగంలో పాల్గొంటే ఇదే విధంగా లింగము సైతం రోగగ్రస్తమవ్వక తప్పదు. ఇది హాలాహలం వంటిది. అనేక సుఖ వ్యాధులను కలగజేస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. శరీరం రోగాల బారిన పడుతుంది. యోని సైతం రోగగ్రస్థమైనప్పుడు స్త్రీలలో ఇటువంటి ప్రమాదకర పరిణామాలే చూడవచ్చు.

నాటిన బీజం వృక్షంలా రూపుదాల్చాలంటే మట్టి సారవంతంగా ఉండాలి. అలాగే శుక్రకణం శిశువుగా ఎదగాలంటే స్త్రీ గర్భకోశం సారవంతంగా ఉండాలి.

పురుషులైనా, స్త్రీలైనా అవాంఛనీయ, అక్రమ లైంగిక సంపర్కానికి దూరంగా ఉండి సుఖవ్యాధుల బారిన పడకుండా ఉండాలి. సుఖ వ్యాధులు, అంటురోగాల వంటివి. ఈ వ్యాధులు వ్యక్తి పతనానికేగాక సమాజ పతనానికి సైతం దారితీస్తాయి. మానవ విలువలు అడుగంటి పోతాయి. సంస్కృతీ సంప్రదాయాలు శిథిలమైపోతాయి. పరిమితికి మించిన లైంగికవాంఛ వ్యక్తులకు, కుటుంబాలకు, సమాజానికి సైతం ప్రమాదకరంగా సంభవిస్తుంది. గుర్తుంచుకోండి! ఈ దేహం అద్భుతాల భాండాగారం. దీనిని ఓ ఆలయంగా పరిరక్షించుకోవాలి. పవిత్రంగా ఉంచుకోవాలి. మానవాళి మనుగడకు, శ్రేయస్సుకు యోగ్యమైన ఆలోచనలే చేయాలి. జీవిత ప్రయాణం సుఖవ్యాధులతో కాకుండా సుఖసంతోషాలతో సాగాలి. ఆరోగ్యకరమైన లైంగిక జీవితాన్ని గడపాలి.

రక్తము, మాంసము, కొవ్వు, అస్థి, మజ్జ మరియు వీర్యము లేదా అండము అను సప్తధాతువులు శరీరాకృతిని దృఢంగా ఉంచుతాయి. ఈ ధాతువులు పురుషులలో, స్త్రీలలో లైంగిక రసాయనాల విడుదలకు, లైంగికోద్దీపనకు ఉపకరిస్తాయి. ఇవి జీవ శక్తిని నింపుతాయి. వీర్యము మగశిశువులో పురుష లక్షణాలను సంతరించి పెడుతుంది.

ఆ విధంగానే అండము ఆడశిశువులో స్త్రీ లక్షణాలను సంతరించిపెడుతుంది. శిశుదశ నుంచి బాల్య, యవ్వన, కౌమార, వృద్ధ దశలకు చేరుతున్నా కొద్దీ స్త్రీ, పురుషుల శరీరాలలో అనేక మార్పులు చేసుకుంటాయి. శిశుదశలో ప్రాథమికంగా శిష్నము మరియు యోనిని బట్టి లింగనిర్ధారణ చేయవచ్చు. వీరు ఎదుగుతూ యవ్వన దశకు సమీపిస్తున్నా కొద్దీ బాలురలో గడ్డం, గళంలో మార్పు, శరీరాంగికంలో దృఢత్వము, శరీరంపై కేశముల మొలక మరియు వీర్యోత్పత్తి వంటి ద్వితీయ స్థాయి లక్షణాలు పెంపొందుతాయి. అదే బాలికలలో అయితే వక్షోజములు, శరీరాంగికంలో వయ్యారం, మృదుత్వం పెద్దగొంతు, ఋతుచక్ర ఆరంభం, లైంగికవాంఛ మరియు ఋతుస్రావ ద్రవాల ఉత్పత్తి మొదలైన ద్వితీయ స్థాయి లక్షణాలు రూపొందుతాయి. కావున, వీర్యము మరియు యోని ద్రవాలు స్త్రీ మరియు పురుష రసాయనాలను కలిగి ఉంటాయి.

శాస్త్రాలలో సూచించిన సిద్ధాంతాలకు అనుగుణంగా సంభోగక్రియను ఆరోగ్యకర నియమాలతో భార్యతో మాత్రమే సలపాలని పురుషులకు బోధిస్తోంది శుశ్రుత సంహిత.

పవిత్రమైన కన్యతో మాత్రమే సంగమించాలి. తద్వారా వీర్యవృద్ధి ఆరోగ్యకరంగా జరుగుతుంది. అపామార్గ పద్ధతుల్లో సలిపే లైంగిక చర్యతో వీర్యము వృథా అవ్వడమే కాకుండా జీవక్రియలు సమతుల్యతను కోల్పోయి వివిధ రకాల వ్యాధులకు దారితీస్తాయి, ప్రత్యేకంగా లైంగిక వ్యాధులు.

పరాయి వారి భార్యలతో సలిపే రసకేళి ఏడు ముఖ్యమైన సమస్యలకు దారితీస్తుంది.

ఒకటి- ఈ అక్రమ చర్య ద్వారా ఆయుష్షు క్షీణిస్తుంది.

రెండు- శరీరం శక్తినీ, చైతన్యాన్ని కోల్పోతుంది.

మూడు- సమాజం చిన్నచూపు చూస్తుంది.

నాలుగు- స్వీయ దోషభావన మనసును చిదిమేస్తుంది.

ఐదు-సంపద కరిగిపోతుంది.

ఆరు- సుఖవ్యాధులు దాడి చేస్తాయి.

ఏడు-సమాజంలోకి రాలేక ఒంటరితనాన్ని అనుభవించాల్సి వస్తుంది.

భార్యతో, భార్యేతర స్త్రీలతో అతిగా రాసక్రీడ వాంఛ మూలాన మహామహా ఉద్దండ అతిరథమహారథులే సర్వమూ కోల్పోయారు. పురుషులలో లైంగిక నిస్తేజానికి **(4.26)** ఆరు కారణాలను సూచించింది. శుశ్రుత సంహిత: ఒకటి- అలసిన మనసు, రెండు- అనారోగ్యకర

ఆహారం, మూడు- అతి సంగమం, నాలుగు-వ్యాధులు, ఐదు- జన్మత: అనాసక్తత, ఆరు-స్వీయ అణచివేత (4.26.3). ఈ ఆరు కారణాలలో చికిత్స లేనిది, చికిత్స చేసినా ఉపయోగం లేనిది ఐదవ కారణం. ప్రత్యుత్పత్తి అవయవాలు కోలుకోలేని స్థాయిలో నిర్వీర్యమైనా కూడా ఫలితాలు నిరాశగానే ఉంటాయి. పురుషులలో లైంగిక అశక్తతకు మరో నాలుగు కారణాలు తెలపడం జరిగింది (1.19.5, 6.30.154). ఒకటి- అంతరంగ శరీరంలో జీవక్రియల్లో అసమతుల్యత లేదా వీర్యలేమి, రెండు- అంగస్తంభన వైఫల్యం, మూడు - అధిక వయస్సు మరియు నాలుగు- వీర్యకూర్పులో లోపాలు.

పురుషుడి యొక్క భౌతిక, జీవ అసమర్థత నపుంసకత్వానికి దారితీస్తుంది. జన్యు కారణాల మూలాన కూడా గర్భవైఫల్యాలు సంభవించే అవకాశాలున్నాయి.

పురుషులలో అంగస్తంభనకు కావల్సినంత రక్తసరఫరా జరగకపోయినా, సొంత భార్యను వధించి పరాయి వారితో అక్రమ రతిక్రీడలో పాల్గొన్నా, ప్రత్యుత్పత్తి అవయవాలకు బలమైన గాయమైనా లేదా వ్యాధులు సోకినా నపుంసకత్వం సంభవిస్తుంది.

స్త్రీలలో వ్యంధ్యత్వానికి కారణాలు- అలసట, మానసిక ఒత్తిడి, బలహీనత, ఆందోళన, మనస్పర్థలు, వ్యసనాలు మొదలైనవి. ఇవన్నీ స్త్రీని శక్తిహీనం చేసి కామవాంఛను అణచివేస్తాయి. ఇంతేకాకుండా శారీరకంగా ప్రత్యుత్పత్తి అవయవాలలో లోపాలు, ఋతుచక్రంలో నిష్క్రియత్వం వంటివి సంతానలేమికి కారణాలు. ఒకవేళ భర్త నపుంసకుడైతే స్త్రీ మరో వివాహం చేసుకోవచ్చని ధర్మసూత్రాలు చెబుతున్నాయి.

"పిండోత్పత్తి" (4.4) గురించి సవివరంగా తెలుపుతోంది చరకసంహిత. గర్భం ధరించిన స్త్రీలో శిశువు వామభాగంలో ఉంటే క్షీరోత్పత్తి వామవక్షోజంలో జరుగుతుంది. శరీరం యొక్క వామభాగం క్రియాశీలకంగా ఉంటుంది. వామభాగంలో స్త్రీ ఈ రకమైన చర్యలను అనుభూతి చెందుతున్నట్లైతే గర్భంలో ఉన్నది ఆడశిశువని అర్థం. ఇటువంటి చర్యలే స్త్రీ దక్షిణభాగాన అనుభూతి చెందుతున్నట్లైతే గర్భంలో ఉన్నది మగశిశు వని అర్థం. ఒకవేళ స్త్రీ ఈ రెండు చర్యల కలయికను గనక అనుభూతి చెందుతున్నట్లైతే, గర్భంలో శిశువుది తృతీయ లింగం అని అర్థం(4.2.24-25). గర్భం ధరించిన ద్వితీయ మాసంలోనే లింగనిర్ధారణ చేయవచ్చని చరకసంహిత తెలుపుతోంది.

గర్భంలో పిండం వృత్తాకారంలో ఉంటే పుట్టబొయేది మగబిడ్డ, పొడుగ్గా ఉంటే ఆడబిడ్డ, ఈ రెండు గాక మరోరకంగా ఉన్నట్లైతే నపుంసకుడని అర్థం (4.4.10).

గర్భధారణ సమయంలో ఒకవేళ స్త్రీ వాయు, పిత్త మరియు కఫము వంటి త్రిదోషాలతో ఉన్నట్లైతే ఆమెలోని ప్రత్యుత్పత్తి ద్రవాలు, రసాయనాలు, అండము సమతుల్యతను కోల్పోతాయి. ఈ త్రిదోషాలే తల్లి నుండి బిడ్డకు సంక్రమించనూవచ్చు. (4.4.30-31). తల్లిదండ్రులు గర్భంలో ఉన్న పిండం యొక్క లింగాన్ని మారవచ్చని చరక సంహిత వివరిస్తోంది (4.4.19). సప్తమ మాసంలో పిండము ఇంచుమించు శరీరరూపాన్ని దాల్చుతుంది. అష్టమమాసంలో సంపూర్ణ శరీరాన్ని సంతరించుకుంటుంది పిండము.

గర్భధారణ సమయంలో స్త్రీ అగ్నిపూరిత పదార్థాలను భుజించినట్లైతే పుట్టబోయే శిశువు బలహీనంగా పుడుతుందని, పుడుతాడని కూడా చరక సంహిత వివరిస్తోంది (4.8.21). గర్భధారణ కాలంలో తల్లిదండ్రులు మగశిశువును కోరుకుటున్నట్లైతే తృతీయ మాసానికి పూర్వము "అస్పుంసవన" అనే వైదిక ఆచారాన్ని లేదా క్రతువును సలపాలి.

ఒకవేళ తండ్రి యొక్క లైంగిక సామర్థ్యం తల్లి యొక్క లైంగిక సామర్థ్యం కన్నా అధికంగా ఉన్నట్లైతే మగశిశువు జన్మిస్తాడు. దీనికి విరుద్ధంగా ఉంటే ఆడశిశువు జన్మిస్తుంది. ఒకవేళ తల్లిదండ్రులిరువురి లైంగిక సామర్థ్యం, సమానంగా ఉన్నట్లైతే శిశువు నపుంసక లక్షణాలతో మరియు అవయవ లోపంతో లేదా లోపాలతో జన్మిస్తాడు. ఒకవేళ పురుషుడి వీర్యద్రవం రెండుభాగాలుగా విడిపోయినట్లైతే కవలలు జన్మిస్తారు.

ఒకవేళ స్త్రీ అమావాస్య రోజుగాని లేదా అమావాస్యకి మరియు పౌర్ణమి అనంతరం వచ్చే ద్వితీయ దినానగాని నెలతప్పినట్లైతే పుట్టే శిశు వు నిండుగా మానసిక, శారీరక లోపాలతో జన్మిస్తాడు. కృష్ణ పాడ్యమి రోజున నెలతప్పిన స్త్రీ బలహీన, బుద్ధిహీన, అసమర్థ, శిశువుకు జన్మనిస్తుంది. కృష్ణపక్షంలో అష్టమి లేదా నవమి రోజున నెలతప్పితే ఆ స్త్రీ పొగరుబోతు, నిర్విద్యాసక్త శిశువునకు జన్మనిస్తుంది.

భర్త క్షౌరము చేయించుకున్న దినాన, తలస్నానం చేసిన రోజున, నిర్జలీకరణతో బాధపడుతున్న సమయాన దంపతులు రతిక్రియలో పాల్గొనకూడదు. భర్యాభర్తలిరువురిలో ఎవరైనా ఉపవాసదీక్షను ఆచరిస్తున్న రోజు, శిరోవేదన అనుభవిస్తున్నప్పుడు, మూత్రాశయ రుగ్మతలతో భాదపడుతున్నప్పుడు రతికేళిలో పాల్గొనకూడదు. ఒకవేళ దంపతులు పైన పేర్కొన్న రోజుల్లో సంభోగ చర్యకు ఉపక్రమించకుండా దృఢమైన నిగ్రహంతో ఉండగలిగితే సత్సంతానం ప్రాప్తిస్తుంది.

ఏదైనా సుదినాన ఉదయం మూడు నుండి ఐదు గంటల మధ్య సమయం రతిక్రీడకు అనువైనది. ఈ సమయంలో రతిక్రీడ భార్యభర్తలు ఇరువురిలోనూ చక్కటి మధురిమలను పంచుతుంది. ఇరువురిలోనూ భావప్రాప్తి కలుగజేస్తుంది. ఈ సమయానికల్లా రాత్రి స్వీకరించిన ఆహారం జీర్ణమై శరీరము మనసు నూతనోత్సాహంతో ఉరకలు వేస్తుంటాయి. వైదిక గ్రంథాలు ఈ సమయాన్ని 'బ్రహ్మముహూర్తం' అని పేర్కొంటున్నాయి.

సంగమ సమయంలో స్త్రీ పురుషుల ప్రత్యుత్పత్తి ద్రవాలు మిళితిమై మరుసటి రోజుకల్లా అర్థఘన స్థితిని సంతరించుకుంటుంది. పిండావిర్భావానికి తొలిదశ ఇది. ఇక్కడి నుండి ఒక సప్తాహం అనంతరం నీటిలో రూపొందిన బుడుగ వంటి రూపాన్ని దాలస్తుంది పిండము. పక్షము రోజుల తర్వాత ఓ ఘనపదార్థంగా రూపొందుతుంది. ఒక మాసం అనంతరం సంపూర్ణంగా ఘనీభవించి శక్తిని సంతరించుకుంటుంది. ద్విమాసాల్లో శిరము రూపుదాలుస్తుంది. తృతీయమాసం చివరికల్లా కాళ్ళు, చేతులు రూపొందుతాయి. చతుర్థ మాసాంతానికల్లా మణికట్టు,

ఉదరము, కటి మొదలైనవి ఆవిష్కృతమవుతాయి. పంచమమాసం చివరి కల్లా వెన్నుపూస, దాని చుట్టూ ఎముకలు రూపు దాలుస్తాయి. షష్ఠమ మాసంలో ముఖము, నాసిక, చక్షువులు, కర్ణములు మరియు మిగిలిన భాగాలన్నీ కూడా రూపొందుతాయి.

అండముతో శుక్రకణం యొక్క సమ్మేళనాన్ని, సంగమాన్ని 'ఫలదీకరణ' అంటారు. సంభోగ సమయంలో పురుషుడిలో ఉన్న శు క్రకణం స్త్రీ యోనిలోకి విడుదల అవుతుంది. ప్రతీ మాసం ఏదో ఒక రోజు అండాశయం అండమును విడుదల చేస్తుంది. ఈ అండము పురుషుడిచే యోనిలోకి విడుదల చేయబడి 40లక్షల శుక్రకణాలలో ఒక దానితో సమ్మిళితమవుతుంది. శుక్రకణము గర్భాశయగ్రీవము నాళములలోకి ఈదుకుంటూ వెళ్తుంది. ఇక్కడ అండము ఫలదీకరణ చెందుతుంది. అధికమొత్తంలో విడుదలైన శుక్రకణాల్లో కేవలం వందమాత్రమే జీవించి ఫలదీకరణకు సహకరిస్తాయి. అండములోకి చొచ్చుకెళ్ళాలంటే దాని చుట్టూ ఉన్న అడ్డంకులన్నింటినీ శుక్రకణం ఛేదించుకుంటూ వెళ్ళాలి.

శుక్రకణం జీర్ణసంవేగకాలను విడుదల చేస్తుంది. ఈ సంవేగకాలు అండము, స్త్రీ బీజ మాతృకణము చుట్టూ ఉండే జిగట పొరను ఖండిస్తాయి.

ఒకసారి శుక్రకణము అండము యొక్క బాహ్యాపొరలోకి వెళ్ళగానే అండము చుట్టూ విస్తృతి చెందే చర్యలను అది పరిసమాప్తి చేస్తుంది అనగా మరో శుక్రకణం ఆవాహనకు అవకాశమివ్వదు.

ఒకసారి శుక్రకణం అండంలోకి ప్రవేశించగానే అది దాని తోకను వదిలేస్తుంది. ఇప్పుడు అక్కడ రెండు కేంద్రకాలు ఏకమవుతాయి. ఫలితంగా అండం నుంచి 23లింగసూచికలు మరియు శుక్రకణం నుంచి 23లింగసూచికలు సంఘటితమై ఓ పిండంగా రూపొందుతాయి. శిశు వు యొక్క ఆకార ప్రవర్తనలక సంబంధించి సంపూర్ణ జన్యు సమాచారాన్ని కలిగి ఉంటాయి లింగసూచికలు.

స్త్రీలలో... మావి ఒక చక్రం వలె ఉంటుంది. 9అంగాళాలు పొడవు, 0.8-1 అంగుళాలు మందంగా ఉంటుంది. అరుణ నీలి వర్ణంలో ఈ మావి పిండాన్ని దాదాపు 22-24 అంగుళాలు పొడవు ఉన్న నాభినాళంతో కలుపుతుంది. ఈ నాభినాళం రెండు నాభి ధమనులను మరియు ఒక నాభిసిరను కలిగి ఉంటుంది. మావి ఉపరితలంలో రక్తనాళాలు శాఖలుగా మొలకెత్తి కణాల యొక్క సన్నని పొరతో కప్పబడిన సమూహంగా విభాజితం అవుతుంది. ఇది చూషక వృక్షాల ఆకారాల రూపకల్పనకు దారి తీస్తుంది. మాతృమూర్తిలో ఈ చూషక వృక్షాల ఆకారాలు లఘుఖండాలుగా ఏర్పడతాయి. గర్భధారణ క్షణం మొదలుకొని శిశువుకు జన్మనిచ్చేంత వరకు లఘుఖండాలు ఎదుగుతూనే ఉంటాయి. దాదాపు మొదటి 12-13వారాలలో మావికి రక్తప్రసరణ సంపూర్ణమవుతుంది.

మావికి రక్తసరఫరా మూలాన శిశువుకు కావల్సిన పోషకాలు, ప్రాణవాయువు తల్లి నుంచి అందుతాయి. అలాగే శిశువు విసర్జించిన వ్యర్థకాలు మరియు అపాన వాయువులు కూడా మావి ద్వారా వెళ్ళిపోతాయి. గర్భం ధరించిన 20వ సప్తాహం శరీర రక్షకాలు శిశువు శరీరంలోకి ప్రవేశిస్తాయి. తత్ఫలితంగా మరికొన్ని మాసాలలో నవజాత శిశువు రోగనిరోధక శక్తిని సంతరించికొంటాడు సంతరించుకొంటుంది. గర్భకాల సమయంలో సంక్రమించిన కొన్ని వ్యాధులు శిశువుకు ప్రమాదకరంగా పరిణమించవచ్చు. హానికారక సూక్ష్మక్రిముల నుంచి శిశువును రక్షించుటకు తల్లికి, బిడ్డకి మధ్యన ఓ వారథిగా వ్యవహరిస్తుంది మావి.

శిశువునకు రక్తకాసారంగా కూడా పనిచేస్తుంది మావి. శిశువు గర్భం నుంచి విడివడుతున్నప్పుడు మావి జీర్ణమైపోతుంది.

అంతఃపొర, ఉపకళ పొరలో మార్పులు జరగడం మూలాన... కణ పెరుగుదల మరియు సమీకరణ వలన మరియు మాతృమూర్తి కణజాలాలు ఏకమవుతాయి. ఫలితంగా రూపొందే కవచాన్నే 'మావి' అని అంటారు. శిశువునకు అన్ని విధాలా ఓ రక్షణ కవచంగా వ్యవహరిస్తుంది మావి. ఈ మావితో జతకలిసి ఒక సంచిలాంటి పొర ఉంటుంది. ఈ పొర పిండాన్ని కాపాడుతూ ఉంటుంది.

ఈ సంచినే 'ఉల్బము' అంటారు. ఫలదీకరణ జరిగిన రెండు వారాల అనంతరం ఈ సంచి పెద్దదై నీటిని నింపుకుంటుంది. ఈ ద్రవాన్నే 'ఉల్బద్రవము' అంటారు. గర్భస్థ శిశువు సునాయాస కదలికలకు ఇది తోడ్పడుతుంది. ఒక దశసప్తాహాల అనంతరం ఈ ద్రవము పిండిపదార్థాలు, మాంసకృతులు, కొవ్వు, విద్యుత్ ఛేదకాలు వంటి పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పోషకాలన్నీ గర్భస్థ శిశువు ఎదుగుదలకు తోడ్పడతాయి. శిశువు ఉల్బద్రవాన్ని మ్రింగి జననాంతరం జీర్ణ వ్యవస్థ అవయవాల రూపకల్పనకు విసర్జిస్తుంది. ఊపిరితిత్తుల ఎదుగుదలకు సైతం గర్భస్థ శిశువు ఉల్బద్రవాన్ని శ్వాసిస్తుంది.

మావి, అండాశయము మరియు పీయూష గ్రంథులు ఉత్పత్తి చేసే రసాయనాల వలన శిశువునకు జన్మనివ్వడానికి మాతృమూర్తి శరీరం సంసిద్ధంగా ఉన్నది. ఫలదీకరణ నుంచి జన్మనిచ్చే వరకు మొత్తం గర్భస్థ కాలం 38సప్తాహాలు. చివరి ఋతుస్రావం అనంతరం 40సప్తాహాలకు ఇది జరుగుతుంది. గర్భసంచికి శిశువు వ్రేలాడుతూ ఉంటాడు. ఈ బంధం ద్వారా కావాల్సిన పోషకాలు తల్లి నుంచి శిశువునకు చేకూరుతాయి.

"తల్లి గర్భంలో పిండం ఉండే రహస్య భరిత చీకటి ప్రదేశం ఏంటి?" అని ఓ యోగిని ప్రశ్నించింది.

ఇది నిర్దుష్టంగా ఏంటన్న విషయం ఎవరికీ తెలియదు. అండంలోకి చేరేంత వరకు తల్లి శరీరంలో శుక్రకణం నిర్విరామంగా ఈదుతూనే ఉంటుంది. ఐదు నిమిషాల ఈ పోటీలో ఉప్పు కణికలో సగం పరిమాణంలో ఉండే అండం కేవలం ఒక్క శుక్రకణాన్ని మాత్రమే స్వీకరిస్తుంది.

మానవ మస్తిష్కంలో అంతరంగ భూగోళం అనే ప్రపంచం ఉంటుంది. ఇది గర్భం యొక్క చీకటి. తల్లి గర్భంలో పిండము మూడు యవనికల చీకటిలో జన్మ తీసుకుంటుంది. ఉదరం యొక్క చీకటి, గర్భం యొక్క చీకటి మరియు మావి యొక్క చీకటి అనునవి ఈ త్రియవనికలు.

ఉదర కుడ్యం ప్రక్కలు, గర్భకుడ్యం, మరియు పిండాన్ని చుట్టుకొని ఉన్న మావి కుడ్యం ప్రతీదీ చెరో మూడు పొరలు కండారాలను కలిగి ఉంటాయి.

ఉదర కుడ్యం ప్రక్కలను బాహ్య ఉదర పొర, అంతరుదర పొర మరియు మధ్య ఉదర పొర అని అంటారు. గర్భ కుడ్య పొరలను బాహ్య పొర, మధ్యపొర మరియు అంతఃపొర అని అంటారు. మావి కుడ్యం కలిగి ఉండే పొరలను ఉల్బం, పరాయువు మరియు పతనపొర అని అంటారు.

గర్భంలో జీవితం మూడు దశలుగా విభాజితమై ఉంటుంది. పూర్వ పిండ, మధ్యమ పిండ మరియు ఉత్తరపిండ అనునవి ఆ దశలు.

పూర్వపిండ దశ రెండున్నర సప్తాహాలుంటుంది. ఈ దశలో కణాలు వాటంతట అవే మూడు పొరలుగా ఏర్పాటు అవుతాయి. పిండదశ అష్టమ సప్తాహం చివరి వరకు ఉంటుంది. ఈ దశలో కణ పొరల నుంచి సాధారణ అవయవాలు మరియు వ్యవస్థలు రూపొందుతాయి. ఉత్తరపిండ దశ అనగా గర్భస్థ శిశుదశ. ఈ దశ అష్టమ సప్తాహం చివరి నుంచి శిశుజననం వరకు కొనసాగుతుంది.

ఈ మూడు దశలు కూడా గర్భస్థ శిశువు యొక్క ఎదుగుదల దశలు. గర్భం అనే పవిత్ర ప్రదేశంలో శిశువు ఒక దశ నుంచి మరో దశకు చేరుకుంటాడు చేరుకుంటుంది. పిండము తల్లి గర్భసంచిని అంటిపెట్టుకొని ఎదగడం జరుగుతుంది.

గర్భస్థ శిశువుకు గర్భం అనేది మహాద్భుతమైన ఓ ద్రవ ప్రపంచం. శిశువును సంరక్షించే ద్రవం- “ఉల్బద్రవం”. ఈ నీటి వంటి ద్రవం మొదటగా తల్లి యొక్క కణద్రవం నుంచి ఉద్భవిస్తుంది. అటునుంచి శిశువు యొక్క శరీర పొరలలోకి వ్యాపిస్తుంది.

మావి మరియు శిశురక్తనాళాల ఉద్దరణ జరుగుతున్నా కొద్దీ శిశుకణజాలంలోకి ప్రవేశిస్తుంది ద్రవం. గర్భం ధరించిన సప్తమ సప్తాహం వరకు పిండము మగ లేదా ఆడ అన్న సంగతి తెలుసుకోవడం అసాధ్యం.

పురుష లైంగిక రసాయనం మగశిశువు ఆవిర్భావానికి కారణమవుతుంది. ఈ రసాయనం లేని పక్షాన ఆడ శిశువు ఆవిర్భావం జరుగుతుంది. ఆడ, మగ లైంగిక అవయవాల్లో వైవిధ్యాలు ఉన్నా... కొన్ని సారూప్యతలు కూడా కనిపిస్తాయి. గర్భంలో ఉల్బద్రవం శిశువుకు సర్వవిధాలా రక్షణగా ఉంటూ అవయవాల రూపకల్పనలో అనిర్వచనీయ రీతిన తోడ్పడుతుంది.

తల్లి స్వీకరించిన ఆహారంలోని పోషకాలు నాడుల ద్వారా శిశువుకు చేరుతాయి. ఇవి స్వీకరించిన శిశువు ఆత్మ సంతృప్తి చెందుతుంది. నవమ మాస గర్భంలో సర్వజ్ఞానేంద్రియాల మరియు కర్మేంద్రియాల రూపకల్పన సంపూర్ణమవుతుంది. పైగా ఈ సమయంలో శిశువు యొక్క ఆత్మ పూర్వజన్మ జ్ఞాపకాలను నెమరువేసుకుంటుంది. పూర్వజన్మలో చేసిన సత్కర్మ, దుష్కర్మలను పునరావలోకనం చేసుకుంటుంది. ఆత్మ యొక్క ఉద్దీపనంచేత బుద్దిని సంగ్రహించిన పంచ సహజశక్తులతో శరీరం రూపొందబడినప్పుడు అది పంచ జ్ఞానేంద్రియాలను మరియు మస్తిష్కాన్ని కూడా పొందుతుంది. పదార్థాలలోని మరియు రుచులలోని వైవిధ్యాన్ని కనుకోగనేందుకు ఇవి ఉపకరిస్తాయి. ఈ జ్ఞానాన్ని సంతరించుకున్న తర్వాత ఆత్మ వెంటనే “ఓంకారం”తో సంఘర్షిస్తుంది. ఒక్కసారి శిశువు దీని ప్రాముఖ్యతను అవగతం చేసుకొంటే అష్టమౌలిక శక్తులు (పంచ జ్ఞానేంద్రియాలు, మనస్సు, మేధస్సు మరియు అహం) మరియు ఆత్మకు సంబంధించిన పదహారు వైవిధ్యాలను కూడా అర్థం చేసుకోగలడు చేసుకోగలదు.

శిశువునకు గర్భం ఓ ఆటస్థలం వంటిది - తన కాళ్ళు, చేతులు ఆడించుకుంటూ తల్లిని మురిపిస్తుంటుంది. శిశువునకు గర్భం ఓ వెచ్చని స్వర్గం వంటిది - సంగీతాన్ని ఆస్వాదిస్తూ తదనుగుణంగా స్పందిస్తుంది. శిశువునకు గర్భం ఓ జలపుష్పం వంటిది తల్లి శరీరంలోని ఉల్బద్రవాన్ని స్వీకరిస్తూ ఎదుగుతుంది. శిశువు యొక్క జ్ఞానేంద్రియాలు తల్లి గర్భంలో ఉన్నప్పుడే సంపూర్ణత్వాన్ని సంతరించుకొంటాయి. కావునే రుచి, వాసన, శబ్దం, స్పర్శ, దృశ్యము వంటి వాటికి బాహ్య ప్రపంచంలోకి రాకమునుపే స్పందిస్తుంటుంది. గర్భంలో ఉన్నప్పుడే శిశువు శబ్దాలను గ్రహిస్తుంది మరియు గుర్తుపట్టగలుగుతుంది. అందుకే గర్భవతులు ఎల్లప్పుడూ సంతోషకరమైన వాతావరణంలో ఉండాలి. సానుకూల దృక్పథం కలిగి ఉండాలి. నిర్మాణాత్మకమైన ఆలోచనలు చేయాలి. ప్రతీ నిమిషం ప్రశాంతంగా గడపాలి. అందుకు యోగ, ధ్యానం వంటి ప్రక్రియలను సాధన చేయాలి.

“చీకటి గుహ వంటి గర్భంలో శిశువు ఎలా చూడగలదు?” అని ప్రశ్నించింది గంగ.

“జంతు సామ్రాజ్యంలో జ్ఞానం ఓ ప్రత్యేక క్రమంలో ఏర్పడుతుంది. శిశువులలో ఏర్పడే ప్రథమ జ్ఞాన శక్తి-స్పర్శ. అనంతరం రుచిజ్ఞానం మరియు పరిమళజ్ఞానం ఏర్పడుతాయి. చతుర్థ జ్ఞానంగా శ్రవణశక్తివృద్ధి చెందుతుంది. అంతిమంగా ఏర్పడేది దృశ్యజ్ఞానం.

జన్మించక పూర్వమే చూడగలిగే జీవులలో మనుషులు ఒకరు. గర్భంలో శిశువు ఎదుగుతుంటుంది. ద్రవాల మధ్య సురక్షితంగా వ్రేలాడుతూ చీకటి ప్రదేశంలో పెరుగుతూ ఉంటుంది. జ్ఞానేంద్రియవృద్ధి ఓ అద్భుతమైన ప్రక్రియ. తల్లి గర్భంలో మొదటగా అస్థి వ్యవస్థ రూపొందుతుంది. ఈ అస్థివ్యవస్థ శిశువునకు ఆకారం సంతరించిపెడుతుంది. కండరాలు ఈ వ్యవస్థ చుట్టూ ఏర్పడుతాయి. ఉల్బద్రవం గుండా చీకటి గుహవంటి గర్భంలో చూడగలదు శిశువు.

శిశువునకు తల్లిగర్భం జ్ఞానపూరిత క్రీడాంగణం వైవిధ్యభరిత శబ్దాలకు, కాంతికి మరియు ఛాయలకు, రుచులకు, స్పర్శకు, భాషకు, భావాలకు స్పందిస్తుంది. బాహ్యప్రపంచంలో కావల్సిన జ్ఞానాన్ని గర్భంలోనే సముపార్జించుకొని వస్తుంది శిశువు. శిశువు జీవితంలో ఇదో అద్భుతమైన ఘట్టం” అని వివరించింది సేవిత శివాని.

“గుడిలోని గర్భాలయంలో భగవంతుడి విగ్రహం కొలువై ఉంటుంది. ఈ గర్భాలయంలో మూడు దిక్కులు మూసి ఉంటుంది.

చీకటిగా ఉంటుంది. దీపం వెలిగించినప్పుడే అది ప్రకాశిస్తుంది. తల్లిగర్భం గర్భాలయం వంటిదని మనకిప్పుడు అర్థమైంది. అంటే తల్లి గర్భంలో వెలుతురు ఉండదు. సమస్త ప్రత్యుత్పత్తి ప్రక్రియ అంతా అంధకారంలోనే జరుగుతుందన్న మాట" అని వినయంగా తన ఆలోచనను వ్యక్తీకరించింది ఏకపర్ణ.

"దివ్యాత్ములారా! ప్రతిజన్మ చీకట్లో సమరంతోనే ఆరంభమవ్వాలని విధిలేఖకుడి అభిమతం. తల్లిగర్భం వంటి చీకటి ప్రదేశంలో ఒక్క శుక్రకణం ఎంతటి తీవ్రమైన సంఘర్షణకు గురి అవుతుందో దయచేసి వినండి తెలుసుకోండి" అని శుక్రకణం గర్భంలో జరిపే సమరాన్ని గురించి సేవిత శివాని వివరిస్తోంది.

శుక్రకణం స్త్రీ గర్భంలోకి ప్రవేశించగానే మహాద్భుతమైన సమరం ఆరంభమవుతంది. ఫలితంగా శిశువు యొక్క ఆత్మ గత జన్మ జ్ఞాపకాలను మరిచిపోతుంది. గర్భంలో ఉండే అంధకారంలో శుక్రకణం తన పోరాటాన్ని నెరపాలి. ఎవరూ కూడా ఈ సమరం నుంచి తప్పించుకోలేరు. ఇది సాధారణ, మౌళిక సృష్టి సిద్ధాంతం. గర్భంలో సమరం అనే అంకం ద్వారా గర్భాంతరాళాలోని రహస్యాలను మీకు అవగతమయ్యేలా చెప్పాలనేదే నా అభిమతం. గర్భంలో జరిగే చర్యల గురించి మునులకు, ఋషులకు, ఋషికలకు, వైద్యులకు, పిండోత్పత్తి శాస్త్ర నిపుణులకు, పురిటి శాస్త్ర నిపుణులకు, స్త్రీ రుగ్మతల నిపుణులకు, పరిశోధకులకు వారికి క్షుణ్ణంగా తెలుసు.

దయచేసి ఇప్పుడు మీరంతా వినండి! దృశ్యమాన కాంతి అనుపస్థితి స్థితినే అంధకారం అంటారు. అంధకారం కృష్ణవర్ణంలో ఉంటుంది. భౌతికశాస్త్ర పరిభాషలో... ఒక వస్తువు అంధకారంలో ఉన్నది, కనిపించట్లేదు అంటే ఆ వస్తువు కాంతి యొక్క అణువులను శోషిస్తుంది. ఫలితంగా వస్తువుపై అంధకారం అలుముకుంటుంది. నేత్ర శాస్త్ర పరిభాషలో.... అంధకారం అనేది చూపును అడ్డుకునే ఓ యవనిక. కళ్ళు మూసినపుడు అంతా అంధకారమయం అవుతుంది. మళ్ళీ కనురెప్పలు తెరిచినప్పుడే ప్రకాశం కనిపిస్తుంది.

ఆధ్యాత్మిక పరిభాషలో... మూసిన కళ్ళు మనసుకు ప్రశాంతతను చేకూరుస్తాయి. మూసిన కళ్ళ వెనక ఉండే అంధకారంలో దైవమనే కాంతి కిరణం ప్రకాశిస్తుంది. 'ప్రేమాంజన-చురిత-భక్తి-విలోచనేన సంతఃసదైవ హృదమేషు విలోకయాంతి' అని చెబుతోంది బ్రహ్మసంహిత. ఏ భక్తుల కళ్ళు దైవంయందు ప్రేమను కలిగి ఉంటాయో అటువంటి వారు వారి హృదయాలలో దైవాన్ని నిత్యమూ దర్శించగలరు అని ఈ బ్రహ్మ సంహిత శ్లోకార్థం. కావున, మనం మన జ్ఞానేంద్రియాలను ప్రక్షాళన చేసుకోవాలి. అప్పుడే భగవంతుడి రూపాన్ని మనం దర్శించగలం అర్థం చేసుకోగలం. భగవంతుని నామాలను, లక్షణాలను, సన్నిధిని మొదలైన వాటిని అవగతం చేసుకోగలం. అందరిలోనూ, అన్నింటిలోనూ దైవాన్ని దర్శించగలము.

దివ్య దైవకాంతిని మానవులు భౌతిక నేత్రంతో చూడవచ్చు. కానీ అంతర్నేత్రంతో అనగా మూడో కంటితో ఆ కాంతిని గ్రహించడమే, చూడటమే సులువు. కనుబొమ్మల మధ్య ఉండే భృకుటి ప్రదేశాన అంతర్నేత్రం ఉంటుంది. ఇది ఓ శక్తి కేంద్రము. ఈ కేంద్రం నుంచే ఈ తరంగాలు స్వీకరించబడతాయి. మూడవ నేత్రం నిష్కళంకంగా, పారదర్శకంగా ఉంటే... భూత, భవిష్యత్, వర్తమాన కాలాల తాలుకు దృశ్యాలను, జ్ఞాపకాలను, ఆలోచనలను, ప్రణాళికలను గ్రహించే, రూపొందించుకునే సామర్థ్యం దానికి ఉంటుంది. ఇది జరగాలంటే... భక్తుడు లేదా సాధకుడు సంపూర్ణ భక్తితత్వంతో, కేంద్రీకృత మనస్సుతో ధ్యానంలో నిమగ్నం కావాలి. ధ్యానంలో శ్వాసక్రియను నియంత్రిస్తూ "ఓంకారం"ను ఉచ్చరించాలి.

అత్యంత అమితమైన ఆసక్తితో, ఆతృతతో దివ్యాత్ములు వింటుంటే సేవిత శివాని తన వివరణను కొనసాగిస్తూ... " ఓ దివ్యాత్ములారా! ఋగ్వేద ఋషులు అనంతంగా వైదిక విజ్ఞానం కలవారు. వారు వారి జీవితాలను విశ్వాన్ని అర్థం చేసుకునేందుకే వెచ్చించారు. అధర్వణ వేదం నుంచి ఆవిర్భవించిందే "అష్టాంగ ఆయుర్వేదం". అంతర్గత ఔషధము, శస్త్రచికిత్స, సేంద్రీయ ఔషధం, బాల్యవైద్య శాస్త్రం, గరళ శాస్త్రం, పునరుద్ధరణ పరిష్కారాలు, లైంగిక రుగ్మత పరిష్కారాలు మరియు ఆధ్యాత్మిక చికిత్సలు అను అష్టశాఖలుగా విభజించబడింది. స్త్రీ వ్యాధులు, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాల వ్యాధులకు సంబంధించిన శాస్త్రం - స్త్రీ దేహధర్మ శాస్త్రం.

తల్లిగర్భంలో శిశువు ఆవిర్భావం, ఎదుగుదల మూడు దశల్లో జరుగుతుంది. పూర్వపిండ దశ, మధ్యమ పిండదశ మరియు ఉత్తర పిండ దశ లేదా శిశుదశ.

బహువిశాలమైన అంగం తల్లి గర్భకోశం. ఋతుచక్రంలో మార్పులకు గురయ్యే కణజాలాలతో చేయబడింది. అండాశయము నుంచి విడుదలయ్యే రసాయనాల ప్రభావంతో ఈ కణజాలాలు నిర్మితమై ఉంటాయి.

ఋతుచక్రం అనంతరం రసాయనాల ప్రభావం తగ్గినప్పుడు రక్తసరఫరా ఆగిపోయి కణజాలాలు మరియు అఫలదీకర అండం వ్యర్థాలుగా తొలగిపోతాయి.

గర్భకోశంలో శిశువు ఎదుగుతున్నా కొద్దీ అవయవం సాగుతుంటుంది. శిశుజననాంతరం యధాపూర్వ రూపాన్ని మరియు పరిమాణాన్ని సంతరించుకుంటుంది.

జీవితం కోసం పోరాటం గర్భంలోని అంధకారంలోనే ఆరంభమవుతుంది. శుశ్రుత మరియు చరక సంహితల్లో సూక్తుల ఆధారంగా స్త్రీ మరియు పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థల గురించి సవివరంగా తెలుసుకొందాం. లైంగిక అవయవాల గురించి, అద్భుతమైన ద్రవ పదార్థాల గురించి, జీవాత్మక అగ్ని మరియు శక్తుల గురించి అధర్వణ వేదంలో వివరించినట్టు తెలుసుకోవడం జరిగింది. ఋగ్వేదము, యజుర్వేదము, అధర్వణ వేదము, అగ్నివేశుడి చరక సంహితము, శుశ్రుత సంహితము, వాగ్భటుడి అష్టాంగ హృదయం, రావణ సంహితము మరియు ఆర్కప్రకాశము వంటి దివ్య గ్రంథాలలో సూచించిన విధంగా 'సూక్ష్మజీవ శాస్త్రం' గురించి మీకు తెలుసు.

మనిషి 'పిండ క్షుద్ర బ్రహ్మాండం" అని మనికప్పుడు తెలుసు. 'విశ్వం వంటిదే దేహం' అని దీనర్థం.

జన్మించక పూర్వం తల్లి గర్భంలో ఉన్నప్పుడే శిశువు యొక్క ఆరోగ్యకర మానసిక ఎదుగుదలకు తోడ్పడే మొదటి త్రిసంస్కారాల ప్రాముఖ్యతను మనమిప్పుడు అర్థం చేసుకుందాం. గర్భంలో ఉండగానే శిశువునకు అధ్యయన సామర్థ్యం ఎలా అలవడుతుందనే కథను మనమిప్పుడు తెలుసుకుందాం.

గర్భంలోని అంధకారంలో జీవితం కోసం ఓ అనన్యసామాన్య సంఘర్షణ జరుగుతుంది. తండ్రి నుంచి వెలువడే బీజం- "శుక్ర ధాతువు". ఈ కథ తండ్రి యొక్క ముష్కములలో మొదలవుతుంది. ఇక్కడ బీజం పక్వం చెందడానికి రెండు మాసాల వ్యవధి పడుతుంది. ఇది రెండు అంగుళాలు పొడవు, 1.2 అంగుళాల వృత్తంతో ఉంటుంది. ఇలా పురుషుడిలో ముష్కములు అనే రెండు జన్మ స్థానాలుంటాయి. ఈ రెండు కూడాను ఓ పొరతో కప్పబడి 200-400 భాగాలుగా విభాజితమవబడతాయి. ప్రతీ ఒక్క భాగంలో మూడు నుంచి పది వృత్తాకార నాళాలు ఉంటాయి. వీటిలో శుక్రధాతువు ఉత్పత్తి జరుగుతుంది. ముష్కము మహాద్భుతమైన కూర్పుతో రూపొందించబడి ఉంటుంది. ఇవి బీజకణాలను కలిగి ఉంటాయి. ఈ బీజకణాలు శుక్రకణాలుగా పక్వమై ఇతర లైంగిక కణాలకు ఆధారంగా ఉంటాయి. బీజకణాలు పిండము యొక్క పీతతిత్తి నుంచి శిశువు యొక్క ముష్కములలోకి వెళ్తాయి. ఈ జన్మకారకస్థానం దాదాపు 90శాతం ముష్కములను కలిగి ఉంటుంది. ఇవి ఆంత్రకుహరంలో రూపొంది గర్భధారణ కాలము యొక్క సప్తమ మాసంలో పురుష రసాయనాల చేత ఉత్తేజితమై వృషణకోశంలోకి జారుకుంటాయి. దాదాపు 2శాతం నవజాత మగశిశువుల్లో వితి ఏర్పడినా కానరాదు. మూడు నెలల ప్రాయంలో ఈ పరిస్థితి దానంతటది అదే సరిదిద్దుకుంటుంది. ఈ జన్మకారక స్థానం ముష్కము వెనకభాగం మరియు శుక్రధాతు నాళముకు అనుసంధానమై ఉంటుంది.

బీజాలు అనే ఓ మహాసైన్యం ముష్కములో ఏర్పడుతాయి. ఈ సైన్యానికి మహాసైన్యాధ్యక్షుడు, ఉపసైన్యాధ్యక్షులు, నాయకత్వం వహిస్తుంటారు. వీరి నాయకత్వాన బీజములనే సైనికులు తగు శిక్షణను పొంది మహాయోధులుగా రూపొందుతారు. వివిధ దశల్లో ఈ సైనిక సమూహాలు అత్యంత సమర్థవంతంగా తమ ప్రస్థానాన్ని సాగించి, విజేతలుగా నిలిచి చివరికి పిండంగా రూపుదిద్దుకుంటారు. ఇలా కొన్ని కోట్ల బీజసైనికులు తండ్రి జననావయంలో రూపుదాలుస్తూనే ఉంటారు. ఉత్పత్తి అంతమయ్యేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. అండానికి శిక్షణనివ్వడానికి గర్భాశయ నాళములలో సమర్థవంతంగా శిక్షకులు ఇదివరకే కొలువై ఉంటారు. గర్భధారణలో స్త్రీలు ఋతుచక్రం ఆగిపోతుంది.

ఒక శుక్రకణ సమూహానికి నాయకత్వం వహిస్తున్న ఒకానొక ఉపసైన్యాధ్యక్షుడు వారంతా వృషణనాళం యొక్క కేంద్ర స్థావరంలోకి కదిలినట్టు తన సేనకు ఉద్ఘాటించాడు. తాత్కాలిక ఆశ్రయానికి క్లిష్టతరమైన కాలువలు గుండా శుక్రధాతువు ముష్కము వెనక భాగంలోకి రవాణా చేయబడింది. వీర్యము ముష్కము వెనక బాగం గుండా వీర్యనాళంలోకి వెళ్ళి క్రమయుత విడుదల కోసం వీర్యసంచులలో వీర్యద్రవంతో నిల్వ ఉంటాయి. ఒక సాధారణ పురుషుడిలో రోజుకు దాదాపు 10లక్షల శుక్రకణాలు ఉత్పత్తి అవుతాయి. ఆశ్చర్యంగా ఉంది కదూ!

ప్రతీ ఒక్క శుక్రధాతువు 23లైంగిక సూచికలను కలిగి ఉంటుంది. ద్విముఖ కణం యొక్క రూపకల్పనకు స్త్రీ అండం యొక్క 23 లైంగిక సూచికలతో సంఘటితమయ్యే సామర్థ్యం మొదటి 23 లైంగిక సూచికలకు ఉంటుంది. పిండం యొక్క ఎదుగుదలలో జన్యు సమాచార కేంద్రకాలు కూడా సమర్థవంతంగా పాలుపంచుకుంటాయి.

మొత్తానికి ఈ ఉపసైన్యాధ్యక్షుడు శుక్ర ధాతువులకు అద్భుతమైన శిక్షణనిచ్చి వారిని గజఈతగాళ్ళుగా తీర్చిదిద్ది ఉదరము, గర్భము మరియు మావిల యొక్క అంధకారంలో సైతం జీవించేటట్టు చేశాడు.

శుక్రకణానికి తల, మొండెం, తోక ఉంటాయి. కొన్ని శుక్రకణాలకు వెడల్పాటి తలలుంటాయి. యోనిలోకి విడుదలైన శుక్రధాతువు తోకను వడివడిగా జాడిస్తూ ఏకోన్ముఖంగా ఈదుతూ వెళ్ళి అండంలోకి చొచ్చుకుపోయి ఫలదీకరణకు తోడ్పడుతుంది. శుక్రధాతువులు కేవలం ముందు దిశగానే ఈదగలవు. వెనక దిశకు ఈదలేవు. గర్భంలోని అంధకారంలో ఈ సమరాన్ని సలుపుటకు శుక్రకణం దాదాపు 60 రోజులుగా సిద్ధమవుతుంది. కానీ శుక్రకణాల యొక్క జీవన ప్రమాణం 5రోజులు మాత్రమే. ఈ ఆధిపత్య పోరులో కొన్ని లక్షల శుక్రకణాలు నశిస్తుంటాయి, కొన్ని లక్షల శుక్రకణాలు జనిస్తుంటాయి.

మొదటి ఉపసైన్యాధ్యక్షుడు సూచనలిస్తుంటే కదనరంగంలో సైనికుల వలె వింటున్నాయి... "ఓ శుక్ర ధాతువులారా! మీరందరూ చీకట్లో యుద్ధానికి సిద్ధం కండి. గర్భంలో మానవజన్మ ఎత్తడానికి మీకు దొరికిన మహత్తరమైన అవకాశం. ఈ కూర్పులో ఆడ, మగ అనే రెండు బీజాలుంటాయి. అండంలోని 'ఇ' లైంగిక సూచికతో వీర్యం యొక్క 'ఇ' లైంగిక సూచిక ఏకమైనప్పుడు ఆడశిశు జననం జరుగుతుంది. అలాగే అండంలోని 'ఇ' లైంగిక సూచికతో వీర్యం యొక్క 'ఎ' లైంగిక సూచిక ఏకమైనప్పుడు మగశిశువు జననం జరుగుతుంది. మీరంతా కేవలం వెచ్చని వాతావరణంలోనే జీవించగలరు. ఒక్కసారి మీరంతా పురుషుడి శరీరాన్ని వదిలితే మీ ఆయుప్రమాణం తగ్గి సత్వరమే నశిస్తారు" అని ఉద్బోధించాడు.

రెండవ ఉపసైన్యాధ్యక్షుడు కలుగజేసుకొని... "అదృష్టవంతులైన ఓ శుక్ర ధాతువులారా! మీకందరికి 23లైంగిక సూచికలున్న వీర్యం వరంగా ఇవ్వబడింది. సగం కంటే ఎక్కువ శుక్రధాతువులు యోనిలోకి వెళ్ళకముందే మరణిస్తారు. సజీవంగా ఉన్న వారు యోనిలోకి ప్రవేశించి గురుత్వానికి వ్యతిరేకంగా ముందుకు సాగుతారు. ఈ రకంగా రెండుకోట్ల శుక్రధాతువులు కలిగిన సైన్యం గర్భమనే కదన రంగంలోకి కదలడానికి కుతూహలాన్ని ప్రదర్శిస్తారు. పదిలక్షల శుక్రధాతువుల్లో కేవలం 500మాత్రమే బ్రతికే అవకాశం ఉన్నది. వీటిలో ఒక్క ధాతువు మాత్రమే మరుసటి

రోజున పోరుకి బ్రతికి ఉంటుంది. మనవంటి చొరబాటుదారులను అడ్డుకోడానికి, నిర్వీర్యం చేయడానికి ఉండే సహజ వినాశకులైన మహాశ్వేత రుధిర కణాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. మిగిలిన కొందరు  శుక్రధాతువుల గర్భాశయ నాళాలుకి చేరుకుంటాయి. ఇక్కడ శుక్రధాతువుల కోసం అండం నిరీక్షిస్తూ ఉంటుంది. విజేతగా నిలిచిన శుక్రధాతువు అమరత్వాన్ని సంతరించుకుంటాడు. మిగిలిన శుక్రధాతువులు ఊచకోతకు గురి అవుతారు. మీ చుట్టూ మిగితా శుక్రధాతువులు గుమిగూడుతారు. కొందరు అపసవ్య దిశలో ఈదుతారు. ఆమ్ల వాతావరణాన్ని తట్టుకోలేక అనేకులు నశిస్తారు. ఈ లోపు...మారుతాల నుంచి సంకేతాలు అందుకున్న గర్భాశయ నాళాలు మిమ్మల్ని బంధించడానికి సిద్ధం అవుతాయి. అంగుళ్యముల వంటి ఆకారాలు కలిగిన గర్భాశయ నాళాలు మిమ్మల్ని కబళిస్తాయి. మీరు గనక సజీవంగా ఉంటే మరో మూడు రోజులు గర్భాశయ నాళాలలో గడిపి ద్విగుణీకృత సంఖ్యలో వృద్ధి చెంది గర్భకోశంలోకి ప్రవేశించి తిష్టవేస్తారు. తల్లి నుంచి కావల్సిన పోషకాలు ఇక్కడ లభ్యమవుతాయి. ఒక్కసారి గర్భపు కుడ్యములలోని వరుసలలో అతుకున్న అనంతరం అక్కడ స్థిరంగా ఉండి తదనంతర సూచనల కోసం నిరీక్షించాలి. గర్భగృహానికి జాగ్రత్తగా చేరుకున్నాం అన్న భావనలో ఉండకండి. మీ కర్తవ్యం ఇంకా ముగియలేదు. వాస్తవానికి మీ అసలు సంఘర్షణ ఇక్కడ ఆరంభమవుతుంది. జీవితమంటేనే ఓ సంఘర్షణ. చీకట్లో ఓ అద్భుతమైన ప్రస్థానం ఇది" అని కర్తవ్య బోధ చేశాడు.

సైన్యాధ్యక్షుడు మాట్లాడుతూ... "శుక్ర ధాతువులారా! మనకు సహకరించే కణ సోదరులు 'ఎ' లైంగిక సూచికలను మోసుకెళ్తారు. పురుష లైంగిక రసాయనం ఇదివరకే అనేక రక్త మరియు శోషరస నాళాలలో మరియు నాడీ తంత్రులతో చుట్టుముట్టబడి  ఉంటుంది. గర్భం యొక్క ప్రథమ త్రైమాసికంలో శిశువులో పురుషావయవాల రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించే సంకల్పశక్తితో ఉంటాయి. మీరంతా ఒక అండాన్ని ఫలదీకరించే యత్నంలో సంఘటనలు వరుస క్రమంలో చోటుచేసుకుంటూ ఉంటాయి. మొదట అండోత్సర్గము, అనంతరం వీర్య విడుదల చివరగా గర్భధారణ ఓ క్రమపద్ధతిలో చోటుచేసుకుంటాయి.

స్త్రీ యొక్క అండాశయాల నుంచి అండము యొక్క విడుదల మరియు వృద్ధిని 'అండోత్సర్గము' అంటారు. స్త్రీ యొక్క ఋతుచక్రంలో ఇది ఫలదీకరణ కాలం. ఋతుచక్ర కాలం సాధారణంగా **28**రోజుల పొడవు ఉంటాయి. చక్రం యొక్క కాలంతో సంబంధం లేకుండా ఋతుచక్ర సమాప్తికి **14**రోజుల ముందు అండోత్సర్గము జరుగుతుంది. గర్భాశయగ్రీవా పొరలో మార్పులను బట్టి అండోత్సర్గమును అతి సాధారణంగా గుర్తించవచ్చు. మాస చక్రం గడుస్తున్నా కొద్దీ గర్భాశయ గ్రీవాపొర యొక్క చిక్కదనం ఎక్కువ అవుతుంది. అండోత్సర్గముతో శరీర ఉష్ణం కూడా అధికమై మిగిలిన చక్రకాలంలో ఆ స్థితిలోనే నిలిచిపోతుంది" అని వివరించాడు.

తన వివరణను మరింత దీర్ఘంగా కొనసాగిస్తూ... "ప్రియ శుక్రధాతువులారా! దాదాపు చషకంలో రెండొంతుల వీర్యం విడుదల అవుతుంది. ఈ మాత్రం ద్రవం దాదాపు రెండు నుంచి ఐదున్నర కోట్ల బీజాలను కలిగి ఉంటుంది. వీటిలో ఓ పావు భాగం దుస్సాధారణంగా మరియు మిగిలిన ముప్పావు భాగం గర్భాశయ నాళాలలో అండమును చేరడానికి స్వేచ్ఛాయుత కదలిక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మీ కదలిక యొక్క వేగం ఆమ్ల వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. యోని స్రావకాలు సాధారణంగా స్వల్ప ఆమ్ల గుణం కలిగి ఉంటాయి. గర్భకోశ కుహరం క్షారవంతంగా ఉంటుంది. ఈ క్షార ప్రకృతి మీకు సహకారంగా ఉంటుంది. వీర్యంలోని కొన్ని లక్షల శుక్రధాతువుల్లో కేవలం కొన్ని వందలు మాత్రమే గర్భాశయ నాళాలలోని అండముకు చేరుకుంటాయి. గర్భధారణకు ముందు స్త్రీ యొక్క ఒక్క అండాశయము నుంచి విడుదలైన అండము గర్భాశయ నాళాల క్రిందకు ప్రయాణిస్తుంది. శుక్రధాతువును స్వీకరించి అండం మూసుకుపోతుంది.

పిండం యొక్క, భ్రూణం యొక్క కణజాలాలు ఆయా దశలలో పెరుగుతాయి. పిండదశ ఫలదీకరణతో ప్రారంభమై గర్భాధారణ జరిగిన మూడు మాసాలకు పూర్తవుతుంది. భ్రూణదశ తృతీయమాసం అంతిమం నుండి శిశుజననం దాకా కొనసాగుతుంది. పురుష, స్త్రీ యొక్క సంయోగ బీజాలు (వీర్యకణాలు లేదా శుక్రకణాలు) కొరడా ఆకారంలో ఉండి రంధ్రాలతో కూడిన శీర్షభాగం, మెడ పుచ్ఛభాగం ఉంటాయి. పుచ్ఛాలను కదిలించటం వలన ఇవి కదులుతాయి. స్త్రీ సంయోగ బీజం (అండం) గుండ్రంగా ఉండి పురుష బీజం కణం కన్నా ఎన్నోరెట్లు పెద్దదిగా ఉంటుంది. పక్వమైన అండం గర్భాశయం నాళాల ద్వారా అండకోశం నుండి ప్రయాణం చేస్తుంది. నాళంలోని మొదటి భాగంలో స్త్రీ పురుష సంయోగ బీజాలు కలిసి ఫలదీకరణ చెందుతాయి. అదే గర్భధారణ ప్రారంభ దశ.

ఫలదీకరణ చెందిన అండం నాళంలో ప్రయాణించేటప్పుడు విభజించబడి చిన్న కణాలు తయారవుతాయి. ఈ విభజనను 'విదళనము' అంటారు. విదళన దశలో పిండం అండంలోని పోషకాలనే వాడుకుంటుంది. గర్భధారణ జరిగిన **5** లేక **6** రోజులలో విదళనం ముగుస్తుంది అప్పటికే అండం గర్భకోశ కుహరంలోకి వెళ్తుంది. ఒక చిన్న సంచి వలె రూపొందుతుంది. ద్రవంతో నిండిన కుహరాన్ని కలిగి ఉన్న దీనిని 'అపక్వకణం' అంటారు. అపక్వ కణంలో ఒక పొర కణాలుంటాయి. ఈ పొరను అపక్వపొర అంటారు. దీని క్రింద కణాల ముద్ద ఉంటుంది. దీని నుండి అసలైన పిండం ఎదుగుతుంది. ఈ ముద్దను 'అపక్వపిండము' అంటారు.

షష్టమ లేక సప్తమ దిన గర్భధారణ కాలంలో గర్భాశయపు జిగటపొరలో నాటుకుంటుంది పిండం. అనంతరం ద్విసప్తాహాలు, అంటే ఫలదీకరణ అనంతరం త్రిసప్తాహాల అంతిమం వరకు 'పిండదశాభివర్ధనం' జరుగుతుంది. ఈ దశలోనే బీజ చక్రికలు ఏర్పడతాయి. అనంతరం భిన్న అవయవాలు మొగ్గల రూపొందుతాయి. అదే సమయంలో పిండం యొక్క అదనపు భాగాలు, అనగా 'పీతకోశం', 'అళింద జరాయువు', భ్రూణం పొరలు' ఇతరములు పెరుగుతాయి. తృతీయ పిండ దశాభివర్ధనంలో అపక్వపిండాలు రెండు చక్రికలుగా విడిపోయి 'అగ్రిమబీజపు పొరలు', 'బాహిరత్వచము', 'అంతరత్వచము' ఏర్పడతాయి. అంతరత్వచము తిరిగి 'మధ్యత్వచానికి' జన్మనిస్తుంది. తృతీయ పిండ దశాభివర్ధనంలో అగ్రిమ బీజపు పొరలు, ముఖ్యంగా మధ్యత్వచం కొన్ని కణాలకు జన్మనిస్తుంది. ఈ కణాలు పొరల మధ్య శూన్యాన్ని నింపుతాయి. ఈ

కణాలన్నింటినీ కలిపి 'మధ్యభ్రూణ' కణజాలం అంటారు. నిరాటంకంగా జరిగే సంక్లిష్టమైన విభజన కార్యక్రమం వలన అగ్రిమబీజపు పొరలు పెరుగుతాయి. ఇది అన్ని కణజాలాలలోనూ, అవయవాలలోను జరుగుతాయి. బాహిరత్వచం చర్మం యొక్క ఉపకళగా ఎదుగుతుంది. అంతేగాక నోటి కుహరపు, నాసికా కుహరపు జిగటపొరగానూ, నాడీవ్యవస్థ, జ్ఞానేంద్రియాలలో కొంత భాగంగాను ఎదుగుతుంది.

అంతరత్వచం నుండి నోటికుహరం, నాసికా కుహరం మినహా జీర్ణనాళం యొక్క శ్వాసకోశాల యొక్క జీర్ణగ్రంథులు యొక్క, జిగట పొర ఉపకళగా ఉద్భవిస్తుంది. అవటు, అవటేతర, బాల గ్రంథులు కూడా అంతరత్వచం నుంచే పుడుతాయి.

మధ్యత్వచం నుంచి ఎముకలను పట్టి ఉండే చారల కండరాలు, మూత్రావయవాలలో కొంత భాగం, లైంగిక గ్రంథులు రక్తరసి యొక్క ఉపకళ వస్తాయి.

మధ్యభ్రూణ కణజాలం నుండి బంధన కణజాలాలు, ప్రసరణ వ్యవస్థ, రక్తాన్ని సృష్టించే అవయవాలు వస్తాయి.

పిండం యొక్క అదనపు భాగాలు పిండం ఎదుగుదలలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. పిండం యొక్క తొలిదశలో పీతకోశం పనిచేస్తుంది. గర్భకోశం యొక్క కుడ్యంలో చొచ్చుకునే కాలంలో పిండానికి కావలసిన ఆహారం పీతకోశం నుండే అందుతుంది. ఆ సమయంలో గర్భకోశం యొక్క జిగటపొర విచ్ఛిత్తి చెందుతూ పిండం యొక్క ఎదుగుదలలో తోడ్పడుతుంది. అపక్వపొర యొక్క కణాలు పోషకాలను పీల్చుకుంటాయి. అటునుండి పీతకోశానికి, పీతకోశం నుండి పిండానికి పోషకాలు అందుతాయి. కొద్ది కాలం పీతకోశం రక్తకణాలను, నాళాలను సైతం సృష్టిస్తుంది. అనంతరం జీర్ణించుకుపోతుంది.

పక్షుల, సరీసృపాల పిండం యొక్క ఎదుగుదలలో, శ్వాస విసర్జన క్రియలను నిర్వహించడంలో అళిందం ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. శిశువులో దీని పాత్ర తక్కువ. పిండం యొక్క రక్తనాళాలను చూషకపు పొరతో అనగా పరాయుతో కలపటాన్ని మాత్రమే ఇది నిర్వహిస్తుంది. దీని కుడ్యంలో నాభి రక్తనాళాలు పెరుగుతాయి. ఇవి పిండం రక్తనాళాలతో కలుస్తాయి.

ఉల్బము, పరాయువు, గర్భాశయ ఆమ్లధరాకళ అనునవి మూడు పొరలుగా పిండం చుట్టూ ఉంటాయి. భ్రూణానికి అతి సన్నిహితంగా ఉండే పొర ఉల్బము. ఇది ఒక మూసుకుని ఉన్న సంచి. దీనిలో ఉల్బద్రవం, భ్రూణం ఉంటాయి. ఈ ద్రవం భ్రూణాన్ని ప్రమాదాలకు లోనుకాకుండా రక్షిస్తూ పెరిగేటందుకు, కదిలేటందుకు తోడ్పడుతుంది.

భ్రూణం పొరలలో అన్నింటికన్నా బయట ఉండే పొర పరాయువు. ఈ భాగం పరాయువు, జరాయువు రూపకల్పనలో పాత్ర వహిస్తుంది. ఉల్బం, పరాయువు పిండం యొక్క పొరలు. ఫలదీకరించబడిన అండం నుండి ఇవి పుడుతాయి.

పరాయువు బాహ్యపొర గర్భాశయ ఆమ్లధరాకళ. గర్భకోశం యొక్క జిగటపొరలో రూపొందుతుంది. అందుచేత ఇది మాతృ సంబంధి" అని శుక్రధాతువులకు వివరించాడు సైన్యాధ్యక్షుడు.

గర్భంలోని అంధకారంలో శుక్రకణం యుద్ధాన్ని సలిపి మొదట పిండంగా, అనంతరం భ్రూణంగా చివరికి శిశువుగా ఎదుగుతుంది. శిశువుగా ఏర్పడిన పిమ్మట సమరం ముగుస్తుంది. నాభిరజ్జువు గుండా తల్లి నుంచి పోషకాలను స్వీకరించి గర్భంలో కాలం గడుపుతుంది గడుపతాడు శిశువు. తృతీయ త్రైమాసికం అంతిమంలో తల్లి గర్భాన్ని వీడి సంసార గర్భంలోకి రావాలని శిశువు ఆరాటపడుతుంటుంది. సర్వ జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు కలిగిన జీవి అంతిమంగా జన్మిస్తాడు జన్మిస్తుంది.

"ఓ దివ్యాత్మలారా! ఈ సృష్టిలో ప్రతీ జీవి యొక్క జననం అంధకారంలో యుద్ధంతో మొదలవుతుంది. 'కామం' అనేది దేవుడి వరం. కేవలం భౌతిక తృప్తిని తీర్చుకునే సాధనం కాదు. జ్ఞానం ఏర్పడిన పిల్లల దగ్గర నుంచి ప్రతీ ఒక్కరికి కామం పట్ల ఆసక్తి ఉంటుంది. అందుకే పిల్లలు తప్పుడు దారి పట్టకుండా వారికి లైంగిక జ్ఞానం యొక్క అసలైన విషయాలను తల్లిదండ్రులు బోధించాలి. లైంగిక విద్యను వారికి అందించాలి.

పిల్లలు ఎదుగుతున్నా కొద్దీ వారి శరీర ధర్మాల్లో మరియు మానసిక ప్రవృత్తుల్లో ఏర్పడే మార్పులపట్ల అవగాహన కల్పించాలి. పిల్లల వయస్సును బట్టి లైంగిక జ్ఞాన బోధనలో వ్యత్యాసం ఉండాలి. వారికి సరైన మార్గదర్శకత్వం నిత్యమూ ఉండాలి. పిల్లల ఎదుగుదల తల్లిదండ్రుల పర్యవేక్షణలో జరుగుతుంది కాబట్టి వారే వారి పిల్లలకు లైంగికవిద్య పట్ల సరైన అవగాహన కల్పించాలి. ఈ విషయంలో ఆడపిల్లలకు తల్లి మరియు మగపిల్లలకు తండ్రి ఆదర్శంగా నిలవాలి. అంతేగాకుండా తల్లిదండ్రులు పిల్లలకు సమాజిక అవగాహన సైతం కలిగించాలి. ఫలితంగా పిల్లలు స్పష్టమైన అవగాహనతో కలుషితభావరహితంగా ఎదిగి లైంగిక వ్యవస్థపట్ల ఓ సానుకూల దృక్పథం ఏర్పరుచుకున్న వారౌతారు" అని సేవిత శివాని తన వివరణను ముగించింది.

లైంగిక వ్యవస్థపై సేవిత శివాని తమకు కల్పించిన అవగాహనకు సంతోషించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు దివ్యాత్మలు.

# 17. కళ్యాణ వైభవ పర్వము

దేవకూట సరస్సు ఒడ్డున పార్వతి ఒంటరిగా పారిజాత వృక్షము క్రింద కూర్చొని ఉన్నది, ఆమె చుట్టూ మల్లె తీగలు, కమలం, చంపకం వంటి పరిమళభరిత పుష్పములు పరుచుకొని ఉన్నాయి. ఉత్తర పవనాలు పిల్లతమ్మెరల వలె వీస్తూ సుగంధాలను వెదజల్లుతున్నాయి, బాతులు బెకబెక మంటున్నాయి. రామచిలుకలు పలుకుతున్నాయి. కోకిలలు పాడుతున్నాయి. చటక పక్షులు నయనానందకరంగా అటూఇటూ విహరిస్తున్నాయి. ఓ మధురమైన సంగీతాన్ని ఆలపిస్తున్నట్లు ఉన్నాయి పక్షుల కూతలు. ఇంతటి ప్రశాంతమైన ప్రకృతిలో మనసు మనోహరమైన అనుభూతిని పొందుతోంది. క్షీరశ్వేతవర్ణ హంసలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సరస్సులలో ఆడుతున్నాయి. మరికొన్ని నాట్యం చేస్తున్నాయి.

హొయలొలికిస్తూ పారే సెలయేటి నీటిని, హరితవర్ణ వృక్షములను, నానావర్ణ పుష్పములను, నానారకాల సాధు జంతువులను, ముద్దులొలికే పక్షులను చూస్తూ మురిసిపోతోంది పార్వతి. ప్రకృతి సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తోంది. ఉదయభానుడి నుండి వెలువడే వెచ్చని కిరణాలు అవనిని ముద్దాడుతున్నాయి. ఎటు చూసినా ప్రకృతికాంత అందచందాలు, వయ్యారాలు, హొయలు పార్వతి మదిని, హృదిని లలితలావణ్యంగా సుమధురంగా మీటుతున్నాయి.

అప్పుడే అక్కడకు వచ్చిన నందీశ్వరుడు పార్వతిని చూసి ప్రకృతే పార్వతిని చూసి మైమరిచిపోతోందని తన మదిలో అనుకున్నాడు. ఆమె ఆదిశక్తి. మానవ అవతారమైన కన్యాకుమారి అవతారంలో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. పరమశివుడి ఉపస్థితిని అనుభూతి చెందుతున్నాడు నందీశ్వరుడు.

పరమశివుడిని ఇంద్రునిగా, రుద్రుడిగా మరియు అగ్నిగా కీర్తించే ఋగ్వేద మంత్రాలు **(2.20.3 (80) 6.45.17,(81)(82))** మరియు **(8.93 (83))** మరియు యజుర్వేద తైత్తిరీయ సంహిత (**తై.సం. 4.5,4.7**) యొక్క శ్రీరుద్రం చమకంను పఠిస్తున్నాడు నందీశ్వరుడు.

పరమశివుడి దివ్యాశీస్సులు ఆశిస్తూ "ఓం నమో భగవతే రుద్రాయ" అంటూ పార్వతి సైతం రుద్ర నమకాన్ని పఠించడం మొదలుపెట్టింది. "ఓ ఆనందమయి పార్వతి ! ఈ దేవకూట క్షేత్రం ఎంత అదృష్టం చేసుకున్నది. ఇక్కడి ప్రశాంత వాతావరణంలో వైదిక మంత్రాలు మనసుకు ఆహ్లాదాన్ని గొలిపే విధంగా మార్మోగుతున్నాయి. ఆధ్యాత్మిక మరియు భక్తి భావన ఇక్కడ వెల్లివిరుస్తోంది. సర్వకాల సర్వావస్థలయందు ఈ దేవకూట ప్రాంతం వేదమంత్రాలతో నిత్యమూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. మీరు, పరమశివుడు వేరు కాదు. మీ ఇరువురిని విడదీయరాదు, విడదీయలేము. మీ ముగ్ధమనోహరమైన దివ్య వదనాన్ని వీక్షిస్తూ ఇక్కడి ప్రకృతి పరమశివుడి ఉపస్థితిని అనుభూతి చెందుతుంది. మూడోనేత్రం కలిగి ఉన్నాడుగాన ఆయన త్రినేత్రుడుగా ఖ్యాతి గాంచాడు. తన మూడో నేత్రంతో కోరికలను పుట్టించే కామదేవుని భస్మం చేస్తాడు పరమేశ్వరుడు. మహోన్నతమైన మహా మృత్యుంజయ మంత్రము భక్తి పూర్వకంగా పఠించ అనుమతివ్వండి" అని పార్వతితో పలికాడు నందీశ్వరుడు.

నందీశ్వరుడు మహామృత్యుంజయ మంత్రాన్ని పఠిస్తుంటే పార్వతి తన్మయత్వంలో మునిగింది. మంత్రపఠనాన్ని సంపూర్ణ శ్రద్ధాసక్తులతో ఆలకిస్తోంది. భక్తుడికి తత్వం బోధిస్తున్న గురువులా కనబడుతున్నాడు నందీశ్వరుడు ఆమెకు.

"ఓం త్ర్యయంబకం యజామహే
సుగంధిం పుష్టివర్ధనం
ఉర్వారుక మివ బంధనాన్
మృత్యోర్ముక్షీయ మామృతాత్ "

అంటూ పఠిస్తున్నాడు నందీశ్వరుడు. ముకిళిత హస్తాలతో మంత్రపఠనం గావిస్తుండగా శివపుత్రులైన మారుతాలు సైతం స్వరం కలిపి నాట్యమొనరిస్తున్నాయి. ఇట్నుంచి అటు, అట్నుంచి ఇటు భక్తిపారవశ్యంలో మునిగి తేలుతూ నాట్యం సలుపుతున్నాయి. ఈ క్రమంలో పార్వతికి నందీశ్వరుడు ఈ విధంగా చెప్పసాగాడు.... "ఓ పార్వతి ! ఇది బీజమంత్రము. ఇది రుద్రమంత్రము. ఇది మృత సంజీవిని మంత్రము. ఋగ్వేదములో (**ఎ××.59.12.**), యజుర్వేదంలో (**×××.60** మరియు అధర్వణవేదంలో **ఞ×ఎ.1.17** దీని గురించి ప్రస్తావన ఉంది. మృత్యువును జయించే దివ్య మంత్రము. వ్యాధులను, మనోవ్యధలను, భయాలను, భావోద్వేగాలను రూపుమాపే భవ్యమంత్రము. ఆత్మలను ప్రక్షాలన చేసి దివ్య చైతన్యాన్ని నింపే నవ్య మంత్రము. మానసిక, శారీరక, భావోద్వేగ ఆరోగ్యాన్ని కాపాడే మహామంత్రము, ఆయుష్షును, అమరత్వాన్ని ప్రసాదించే నిత్యస్మరణీయ మంత్రము. ప్రతికూల మరియు క్షుద్రశక్తుల నుంచి రక్షిస్తూ శక్తివంతమైన దివ్యకిరణాలను మన చుట్టూ ప్రసరించే తారకమంత్రము. మన ఆత్మలను భగవంతుడితో అనుసంధానం చేసే శ్రేష్టమంత్రము.

నందీశ్వరుడు కొనసాగిస్తూ ఈ విధంగా చెప్పసాగాడు........"ఓ పార్వతి ! "ఓం నమ : శివాయ" అనునది 'పంచాక్షరీ' మంత్రము.

'న' అను అక్షరం పరమేశ్వరుడి దీవెనకు, పృథ్వికి సంకేతం

'మ' అను అక్షరం ప్రపంచానికి సంకేతం

'శి' అను అక్షరం శివుడికి మరియు జలానికి సంకేతం

'వా'అను అక్షరం విశ్వేశ్వరుడి దీవెనకు, వాయువుకు సంకేతం.

'య' అను అక్షరం ఆత్మకు, ఆకాశానికి సంకేతం.

ఆవాహన చేయుటకు ఈ పంచభూతాలు ఒక సూత్రం ప్రకారం రూపుదిద్దుకుని ఉన్నాయి. పంచాక్షరీ మంత్రం అత్యంత శక్తివంతమైనది. మోక్షాన్ని ప్రసాదించే అద్భుత మంత్రము. అజ్ఞానాంధకారాన్ని తొలగించి కోటిసూర్య సమప్రభాభాసిత్ తేజమును నింపుతుంది పంచాక్షరి. మన దివ్యాత్మను ప్రతిబింబించే మంత్రము, మనలో దివ్యాగ్నిని రగలించే మంత్రము మనలో విశ్వాసాన్ని ప్రతిబింబించే మంత్రము మనలో దివ్య తేజస్సును నెలకొల్పే మంత్రము, మనలో విశ్వాసాన్ని ప్రతిష్టించే మంత్రము, మనలో అరిషడ్వర్గాలను తుదముట్టించే మంత్రము. మన ఆత్మస్వరూపాన్ని దర్శింపజేసే మంత్రము దివ్య పంచాక్షరీ మంత్రము".

"కర్పూర గౌరం కరుణావతారం!
సంసార సారం భుజగేంద్ర హారం॥
సదావసంతం హృదయారవిందే।
భవాం భవాని సహితం నమామి॥"

అని గానం చేశాడు నందీశ్వరుడు కర్పూరం వలె స్వచ్ఛమైనవాడు, కరుణ మూర్తీ భవించిన వాడు, విశ్వానికి ముఖ్యుడైనవాడు. భుజంగాని మెడలో హారంగా ధరించినవాడు. హృదయాలలో నివసించి సదా మనోహరంగా ఉండువాడు. శివుడితో సహా భవానికి నా వందనములు.

ఈ మంత్రాలను స్వీకరించిన పార్వతి మహాశక్తివంతంగా రూపొందింది. శత సూర్య సమ ప్రభా తేజస్సుతో ఆమె ముఖము ప్రకాశిస్తోంది. ఆమె శరీరము అసామాన్య శక్తులతో నిండి ఉన్నది.

ఆ సమయములో యోగినులు , ఏకపర్ణ, ఏకపత్ల మరియు గంగతో సహా పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతి విచ్చేశారు.

నందీశ్వరుడు వారికి గౌరవ పూర్వక వందనములు గావించి ఈ విధంగా పలికాడు....." ఓ దివ్యాత్ముల జననీ జనకులారా! పరమశివుడిని పార్వతి వివాహమాడాల్సిన అవసరాన్ని దయచేసి తెలుసుకోండి. తారాకాసురుడికి బ్రహ్మదేవుడు రెండు వరాలు ఒసగాడు. తనతో సహబలులుగానీ, తనను మించిన బలవంతులుగానీ ఈ సృష్టిలో ఉండకూడదనేది మొదటి వరము. శివతనయుడి చేతుల్లోనే తన సంహారం జరగాలన్నది రెండవ వరము. ఈ విధంగా దేవతలను సైతం సునాయాసంగా ఓడించే శక్తిని పొందాడు. సతి మరణంతో శివుడికి సంతానం లేకుండాపోయింది. ఇప్పుడామె పార్వతిగా పునర్జన్మ ఎత్తింది. కావున, ఆమె పరమేశ్వరుడిని వివాహమాడాల్సిన అవసరం ఉన్నది."

"వివాహమా ! పార్వతి ఇంకనూ బాలికయే. ఇంత పిన్న వయస్సులో వివాహమెలా సాధ్యపడుతుంది? ఇదెలా సాధ్యం? ఆమె మానవ మాత్రురాలు. శివుడి అఘోర " అని తన ఉద్దేశాన్ని వ్యక్తపరిచింది మహారాణి మైనావతి.

"మహారాణి మైనావతి ! పరమశివుడు మహాదేవుడు, విశ్వేశ్వరుడు. ఆయన మహేశ్వరుడు, శంకురుడు, శంభువు, రుద్రుడు, హరుడు మరియు త్రిలోచనుడు. భూత, వర్తమాన మరియు భవిష్యత్ కాలాలకు ఈశ్వరుడు. ముల్లోకాలను పాలించే త్రిలోకనాథుడు. ఆయన సురేశ్వరుడు, లయకారుడు, శక్తీశ్వరుడు. యోగా మరియు కళలకు అధిపతి. పురుషుడు, రుద్రుడు, అగ్ని, ఇంద్రుడు, ప్రజాపతి, వాయువు, మరియు ఇతర దేవతల స్వరూపాలు కలిగి ఉండడం చేత దేవతల్లో ఓ ప్రముఖమైన స్థానానికి చేరుకున్నాడు. పరమశివుడిని 'రుద్రుల యొక్క తండ్రి' గా అభివర్ణించింది. ఋగ్వేద మంత్రము 2.33. శివుడు సర్వవ్యాం,. నిరాకారుడు, అనంతుడు, అజరామరుడు" అని మహారాణి మైనావతికి వివరించాడు నందీశ్వరుడు.

"లేదు. ఈ జంటకు పొత్తు కుదరదు. ఈ వివాహముససేమీరా నాకు ఇష్టం లేదు. ఈ సృష్టిలో పార్వతి అత్యంత అందమైన, కోమలమైన స్త్రీ. పాపరహితురాలు. మరి శివుడు! ఆయన ఓ జటావల్కల ధారి, మృగచర్మధారి, పైగా పంచసర్పాలను ఆభరణాలుగా ధరించినవాడు. భస్మోద్ధూళితుడు, పుర్రెలను మాలగా ధరించినవాడు. స్మశాన సంచారి. అటువంటి వాడితో కలసి పార్వతి ఎలా ఉండగలదు? ఎలా జీవించగలదు? ఆయన దగ్గర ఏమున్నదని పార్వతి అవసరాలను తీర్చగలడు ? పార్వతితో గడిపే సమయం ఆ శివునకు ఉన్నదా? లేదు. అటువంటి భైరాగికి నా కంఠంలో ప్రాణం ఉండగా నా కుమార్తెను నేనే కట్టబట్టలేను. ఈ వివాహము నాకు అంగీకార యోగ్యము కాదు " అని మహారాణి మైనావతి నిస్సంకోచంగా తేల్చిచెప్పింది.

"మహారాణి మైనావతీ! పార్వతి పూర్వజన్మలో సతి. దివ్య జగన్మాతయైన మహాదేవి ప్రత్యక్ష అవతారం ఆమె. దుర్గ, కాళి, తార, చండి వంటి ఉగ్ర అవతారాలను ధరించిన దివ్యమాత ఆమె. కాళి, తార, త్రిపుర సుందరి, శోడషి, భువనేశ్వరి, భైరవి, చిన్నమస్త, ధూమవతి, బగ్లాముఖి, మాతంగి మరియు కమల వంటి దశమహావిద్యలకు ప్రతిరూపం ఆమె. కాత్యాయని, మహాగౌరి, కమలాత్మిక, భువనేశ్వరీ మరియు లలిత వంటి సాత్విక అవతారాలను ధరించిన జగన్మోహనకారిణి ఆమె.

వాస్తవానికి శివపార్వతుల మధ్య భేదం లేదు. ఇరువురు కూడాను సత్వ, రజో మరియు తమో అనే త్రిగుణాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇరువురు కూడాను పర్వతాలు, నదులు, సారత, ఆగ్రహం, ఉద్రేకం, నిర్భీతి మరియు యుద్ధసంసిద్ధత వంటి లక్షణాలను కలిగి ఉన్నారు. జీవితం యొక్క భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక కోణాల సమ్మేళనాన్ని సూచిస్తాయి. శివుడి జటాజూటములు ప్రేమ, సృజన, సంసిద్ధత వంటి శక్తుల సూచికగా నిలుస్తున్నాయి. ఆ దేవదేవి పొడుగాటి నల్లనికురులు. కర్పూరంలా స్వచ్ఛంగా ఉన్నపరమేశ్వరుడి వలె అందంగా ఉన్నది ఆమె. పరమేశ్వరుడు తన దట్టమైన జటాజూటములయందు ధరించిన చంద్రుడివలె కాంతులీనుతున్నది ఆమె దివ్యవదనము. పరమశివుడికి లలాటమున మూడో నేత్రం ఉంటే ఆ పరమేశ్వరి లాలటమున కుంకుమతిలకాన్ని ధరించి ఉన్నది. శివుడు భస్మోద్ధూళితుడు అయితే ఆమె

హరిద్ర ధూళితురాలు. ఇరువురి అధరములు తాంబులం రసంవలె మెరుస్తున్నాయి. వజ్రాలు పొదిగిన స్వర్ణ కర్ణవలయాలు ఇరువురి చెవులకు వ్రేలాడుతున్నాయి. ఆయన ఢమరుకం ఆధ్యాత్మిక శక్తి నాదాలను సృజిస్తుంటే ఆమె మణివలయాలు మృదువైన సంగీతధ్వనిని సృజిస్తున్నాయి. సర్పాలను ఆభరణాలుగా ధరించాడు ఆయన. సర్పాల యొక్క మూడు చుట్లూ భూత, వర్తమాన మరియు భవిష్యత్ అనే త్రికాలాలను సూచిస్తున్నాయి. ఆయన మెడచుట్టూ ఉన్న సర్పము మార్పు చెందే కాలచక్రానికి సృష్టి చక్రానికి సూచికగా నిలుస్తుంది.

విజ్ఞానం, విజ్ఞత వంటి పరిమళాలను వెదజల్లే నవచంపకపుష్పమాలను ధరించి ఉన్నది మహాదేవి. శివుడి నీలకంఠం విషపూరిత కామవాంఛల అణిచివేతను  సూచిస్తుంటే .... విశుద్ధి చక్రము వద్ద స్వర్ణాభరణభూషితమై ఉన్న ఆమె మెడ దివ్య కాంతులీనుతోంది.

మరణానికి సూచికలు ఆయన ధరించే పుర్రెలు మరియు సర్పాలు. ఆధ్యాత్మికతకు, సంప్రదాయానికి, ఆనందమయ జీవనానికి సూచికలు ఆమె ధరించే సువాసనభరిత మల్లెపూలహారం.

అంతర్ముఖంగా ఉండే ముల్లోకాల ఐక్యతకు సూచిక ఆయన త్రిశూలం. సాత్వికమైన సౌదర్యం వాక్కు, మనసుతో కూడిన సృష్టి మరియు విశ్వపునరుద్ధరణకు సూచికగా నిలుస్తోంది. ఆమె దక్షిణ హస్తమున ధరించిన పవిత్ర పద్మం. కమలంపై నున్న నీటి బొట్లు సునాయాసంగా జారిపోయే మాదిరి బంధరాహిత్యానికి సైతం సూచికగా నిలుస్తుంది పద్మం.

శివుడు ధరించే మృగచర్మం వికృతత్వంపై విజయాన్ని సూచిస్తుంది. కామానికి సైతం సంకేతంగా నిలుస్తుంది. వ్యాఘ్రం. అటువంటి కామాన్ని జయించినవాడిగా వ్యాఘ్రచర్మంపై ఆసీనుడై ఉంటాడు శివుడు, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ మరియు ఆనందమయ వంటి పంచాకోశాలతో ఉన్న దివ్యాత్మకు సూచికగా నిలుస్తున్నాయి దేవదేవి ధరించిన సుందర వస్త్రాలు.

దయచేసి ఇప్పుడు వృక్షవ్రతాన్ని చేయండి. వృక్షవ్రతం అంటే మొక్కలను నాటడం. వృక్షవ్రతం సలపడం వల్ల సంతాన రాహిత్యులకు సంతానం కలుగుతుంది, వందల పూజల వలన కలిగే సత్ఫలితాలను ఒసగుతుంది వృక్షవ్రతం. ఈ వృక్షాలు మనుషులకు, పశుపక్ష్యాదులకు చల్లని నీడను ఇస్తాయి. పంచభూతాల సామర్థ్యాన్ని బహుగుణీకృతం చేస్తాయి వృక్షాలు. దీర్ఘాయుష్షును, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. జలచక్రాన్ని పునరుద్ధరిస్తాయి. కాలుష్యాన్ని నియంత్రిస్తాయి. మట్టిని సారవంతం చేస్తాయి. ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయి.

గృహానికి తూర్పుదిశన మఱ్ఱివృక్షము, పడమరదిశన అశ్వత్థవృక్షము, ఉత్తరదిశన ఇత్తి వృక్షము నాటిన ఆ గృహమున సంతోషసౌభాగ్యాలు వెల్లివిరుస్తాయి. ధనధాన్యరాశులు పెంపొందుతాయి. అదృష్టలక్ష్మి ఆ ఇంట కొలువుంటుంది.

అశ్వత్థ వృక్షము సంపదను, సంతానాన్ని వరంగా ఇస్తుంది వ్యాధులను హరిస్తుంది. అశోక వృక్షము బాధలను నివారిస్తుంది. ప్లక్ష వృక్షము యాగఫలాన్ని ఇస్తుంది. క్షీరవృక్షము ఆయుష్షును ప్రసాదిస్తుంది. జంబు వృక్షము ఆడసంతానాన్ని ఇస్తుంది. దామిని వృక్షము సద్గుణవంతురాలైన భార్యను ఇస్తుంది. అంకోల వృక్షము కుటుంబవిస్తృతికి దోహదపడుతుంది. ఖదిర వృక్షము మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నింబ వృక్షము సూర్యతాపాన్ని చల్లారుస్తుంది. శ్రీ వృక్షము శివుడిని మెప్పిస్తుంది. అరుణలోధ్ర వృక్షము దేవిని ప్రసన్నం చేస్తుంది. సింసప వృక్షము దేవకన్యలను సంతోషపరుస్తుంది. కుండ వృక్షము గంధర్వులను ఆనందపరుస్తుంది. తిండిక వృక్షము సేవకులను ప్రసాదిస్తుంది. చందన మరియు పనస వృక్షములు సద్గుణాలను, సంపదను వరంగా ఒసగుతాయి. చంపక వృక్షము అదృష్టాన్ని ఒసుగుతుంది. వకుళ లేదా బకుల వృక్షము కుటుంబ విస్తృతికి  దారితీస్తుంది.

స్వర్గాన ఉండే కల్పగ వృక్షానికి సమానం నారికేళ వృక్షము. దీనితో పాటు ఆమ్ర వృక్షములను సైతం విశేషంగా పెంచవచ్చు. అన్నింటిలోకి అత్యుత్తమమైనది తులసి మొక్క. దీనిని ఇంటి వెనుక నాటవచ్చు. తులసి మొక్క ఆయురారోగ్యసంపత్కీర్తులను ఒసగుతుంది. గత జన్మలో చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తుంది. అంతేగాక భవిష్యత్ 21 తరాల వారిని సుఖసంతోషాలతో దీవిస్తుంది. ఇది పార్వతి వివాహానికి మార్గం పరుస్తుంది" అని మైనావతికి వివరించాడు నందీశ్వరుడు.

మైనావతి ఒక్కసారిగా  గతస్మృతులను నెమరువేసుకుని జగన్మాత ఆదేశాలను జ్ఞప్తికి తెచ్చుకుంది... " నేను సతిని. నీ గర్భంలో ద్వితీయ కుమార్తె పార్వతిగా  జన్మిస్తాను. దివ్య సౌందర్యవతిగా, జగన్మాతగా, ఆదిశక్తిగా, పరమశివుడి అర్ధాంగిగా  వెలుగొందుతాను".

మైనావతికి తన కర్తవ్యం బోధపడింది. నందీశ్వరుడి సూచన మేరకు శివపార్వతుల వివాహానికి అంగీకరించింది. అనంతరం వృక్షవ్రతం గావించడానికి వారంతా కనకాచలానికి కదులుతున్నారు.

బిల్వవృక్షఛాయలో  ఆసీనురాలై తన గత స్మృతులను నెమరువేసుకుంటోంది గంగ. ఆమె ప్రస్థానం ద్వాదశ వర్షముల క్రితం ఆరంభమైనది. పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతి దంపతులకు జ్యేష్ట పుత్రికగా  జన్మించింది. తన తోబుట్టువులైన పార్వతి, ఏకపర్ణ, ఏకపత్లలతో కలిసి ఎదిగింది. స్వచ్ఛమైన వాతావరణంలో, సంస్కారసభ్యతలకు ఆలవాలమైన వాతావరణంలో తల్లిదండ్రులు చాటు తనయగా ఎదిగింది. పరమేశ్వరుడి ఆజ్ఞానుసారం తోబుట్టువులంతా సోమప్రభ, జయ, విజయ మరియు జయంతి అను యోగినుల పర్యవేక్షణలో ఎదిగారు. ఆమెకు తన తల్లిదండ్రులపట్ల, తోబుట్టువులపట్ల అమితమైన ప్రేమ, వాత్సల్యం, ఆప్యాయత ఉన్నాయి. వారి అక్షరాభ్యాసం జరిగిన కనకచాల దివ్యాలయాన్ని ఆమె ఎప్పుడూ మరవలేదు. తన మూల స్థలానికి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైనదని గంగ ముందుకు సాగడానికి అవగతమైనది, ద్వితీయ చిత్తంలేకుండా గంగ ముందుకు సాగడానికి సిద్ధంగా ఉంది. దేవాసురుల మధ్య అనేక యుద్ధాలతో వైకుంఠము, బ్రహ్మపురి, కైలాసం, ధృవమండలం మరియు  సప్తర్షి లోకాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం శ్రీ మహావిష్ణువుకు ఏర్పడింది. ఈ ప్రక్షాళన సమర్థవంతంగా జరగాలంటే పవిత్రత, స్వచ్ఛత కలిగిన, దివ్యశక్తులు నిండిన జలానికి మాత్రమే సాధ్యం. ఇందుకోసం శ్రీమహావిష్ణువే మహారాణి

మైనావతి గర్భాన గంగగా జన్మించాడు.

లక్ష్మీనారాయణులను, సరస్వతీబ్రహ్మలు పర్వతరాజు హిమవంతుడు, మహారాణి మైనావతి దంపతుల ముందు ప్రత్యక్షమై పవిత్ర హోమ క్రతువును నిర్వహించారు. ఈ సందర్భంలో గంగను లక్ష్మీనారాయణులు తమ పుత్రికగా దత్తత తీసుకున్నారు. సర్వజీవులను సర్వకాల సర్వావస్థల యందు నిత్యమూ ఉద్ధరించ, వారి పాపాలను ప్రక్షాళన చేయ గంగకు ప్రత్యేక శక్తులను ఒసిగారు ఆ ఆదిదంపతులు.

శ్రీమహావిష్ణువు స్పర్శతో గంగ ఆవిరిగా మారింది. కమండలంలోకి వెళ్లమని సూచించాడు బ్రహ్మ. అక్కడున్న వారందరూ హిమవంత, మైనావతి దంపతులను, పార్వతి, ఏకవర్ణ, ఏకపర్ణను మనసారా దీవించి వారి నుండి సెలవు గైకొని వైకుంఠానికి పయనమయ్యారు. విష్ణులోకంలో అడుగిడిన వెంటనే గంగ స్వచ్ఛమైన జలరూపాన్ని సంతరించుకుంది. ఆ జలాన్ని బ్రహ్మదేవుడు పవిత్రమమైన "గంగాజలం"గా అభివర్ణించాడు. జలరూపాన్ని దాల్చిన గంగను అమితమైన గౌరవముతో మహాపురుషుడైన శ్రీ మహా విష్ణువు పాదాల వద్ద సమర్పించాడు బ్రహ్మదేవుడు.

పారాణి అలికి ఉన్న విష్ణుభగవానుడి పాదములను ప్రక్షాళన చేసి అరుణవర్ణాన్ని సంతరించుకుంది గంగ. ఆ నారాయణుడి దివ్యమైన వామపాద అంగుష్ఠ అంగుళ్యం నుండి హొయలొలికిస్తూ గలగల పారడం మొదలుపెట్టింది. పవిత్రంగా ప్రవహిస్తూ వైకుంఠ లోకాన్ని సమస్తం ప్రక్షాళన చేసి కూడా పవిత్రంగా , శుద్ధంగా ఉంది గంగ. వైకుంఠలోకాన్ని ప్రక్షాళన చేసిన అనంతరం మేరుపర్వతం మీద ఉన్న బ్రహ్మలోకానికి పయనమైనది గంగ నాలుగు పాయలుగా విడిపోయింది. ప్రతీ పాయ ఆకాశగంగగా ఆకాశంలో భిన్న దిశలలో కొన్ని కోట్ల మైళ్లు స్వచ్ఛంగా, పవిత్రంగా ప్రవహిస్తుంది. మేరుపర్వతం ఎగువున ఉన్న బ్రహ్మపురి నుండి మొదలుకుని అక్కడి నుండి దిగువకు జాలువారి మేరు పర్వతంతో సమానంగా ఉన్న కేసరాచల పర్వతశిఖరాలపై పడుతున్నది. ఇక్కడి నుండి ఆకాశగంగ గంధపర్వతం మీదుగా కైలాస పర్వతం చేరుకున్నది.

ఓ కాంతిపుంజంలా, శరీరరహితంగా, అగోచరంగా కొన్ని కోట్లమైళ్లు ప్రవహించి మొదట పద్మలోకానికి చేరుకుని, అటునుండి బ్రహ్మలోకానికి చేరుకుంది. బ్రహ్మలోకంలో గంగ ముప్పై లక్షల యోజనాలు విస్తరించి ఉన్నది. ఓంకారాన్ని జపిస్తూ స్వచ్ఛమైన దివ్యత్వంతో పారుతున్న గంగ బ్రహ్మకడకు వెళ్లి తాను ఓ మౌలిక జీవశక్తినిగాన సృష్టి నిర్మాణంలో తన ప్రతీ బొట్టును ఉపయోగించుకొమ్మని వేడుకుంది గంగ.

బ్రహ్మపురి నుండి కమల అభిషేకం అనే కమలపుష్పకాడ గుండా ఆకాశ వాయువులతో సమ్మిళితమై మనోహరంగా వైకుంఠలోకానికి ప్రవహిస్తోంది గంగ. కొన్ని కోట్ల యోజనాలు ప్రవహించి అగోచరమై విష్ణుభగవానుని పాదాలను స్పృశిస్తోంది. గంభీరమైన ప్రవాహంతో మధ్య పద్మలోకానికి పారి ప్రశాంతంగా సరస్వతీదేవి చరణాల వద్దకు చేరుకుంది. సరస్వతీబ్రహ్మలు ఇరువురికి అమితమైన భక్తిభావతో అభిషేకం ఒనరించి బ్రహ్మదేవుడిచేత శక్తివంతమై ముందుకు సాగింది. విష్ణుపాదిగా చిదాకాశ, సదాకాశ, పరమాకాశ, మరియు బ్రహ్మనందాకాశాల అధిదేవతల నుంచి ప్రత్యేకమైన శక్తులను వరంగా పొంది సర్వలోకాల సంక్షేమార్థమై స్వచ్ఛంగా, ప్రశాంతంగా, నిర్మలంగా కదులుతూ ధృవమండలంలోకి అడుగిడింది గంగ విష్ణుపాదిని సగౌరవంగా ఆహ్వానించాడు ధృవ మహారాజు. ధృవలోకంలో ఉన్న గంగను సప్త మహారుషులు దర్శించి ఆమెకు వందన సమర్పణ గావించారు. జీవశక్తిని, విద్యుచ్ఛక్తిని తనలో నిబిడీకృతం చేసుకున్న ఆకాశగంగకు దివ్యారాధనను ఒసగారు సప్తర్షులు.

అమితమైన తేజస్సుతో గంగ ఘటాకాశానికి వెళ్లింది. అటునుండి సప్త ఊర్ధ్వలోకాలకు ప్రవహించింది. సత్య,తపో, జ్ఞాన మహః, స్వర్గ , భువ మరియు భూలోకాలను తన అసామాన్య శక్తితో తేజోవంతం చేసింది ఆమె. అనంతరం మళ్లీ ఘటాకాశానికి వెళ్లి తన దివ్య జలశక్తిని ఒసగి సప్త అధోలోకాలైన అతల, వితల, సుతుల, తలాతల, మహాతల, రసాతల, మరియు పాతాళ లోకాలను తన దివ్య శక్తులతో తేజోమయం చేస్తూ నాగలోకంలో ప్రత్యక్షమై వరుణిలా ఉరకలు వేస్తోంది గంగ.

సర్వలోకాలను ఒక సారి దర్శిస్తూ, తనశక్తులతో లోకాలను ప్రక్షాళన చేస్తూ చివరికి పరమశివుడి అర్థాంగిగా ఆయన జటాలయంలో ప్రతిష్టతమైనది గంగ.

కైలాసంలో వృక్షవ్రతం సంపూర్ణమైన పిదప మహారాణి మైనావతి ఇలా పలుకసాగింది.... "ఓ వల్లభా ! మాకు దివ్యమైన తనయలను ఒసగి ఆశీర్వదించావు. శ్రీమహావిష్ణువు సేవార్థం ఆయన దివ్య సన్నిధికి చేరుకుంది గంగ. జగన్మాత ఆదిశక్తి ఆదేశానుసారం మిగిలిన కుమార్తెల వివాహాల సంగతేంటో స్పష్టత కావాలని కోరుతున్నాం.

ఆదిశక్తి అవతారం పార్వతి. ఆమె పరమ శివుడిని వివాహమాడాలి. బ్రహ్మదేవుని అవతారం ఏకపర్ణ. ఆమె కాలచక్రాన్ని నియంత్రించ గల సామర్థ్యం ఉన్న స్వయం సంయమన శక్తి కలిగి పవిత్రమైన జీవనాన్ని సాగిస్తున్న అసిష్టదేవళ ఋషి వివాహమాడాలి. పరమశివుడి అవతారం ఏకపత్ల . ఆమె జైగీసవ్య అను గొప్ప యోగిని వివాహమాడాలి. ఇప్పుడు మనం కర్తవ్యాలను నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నది."

ఈ సమయంలో గంగా ప్రవాహపు గంభీరమైన అలజడిని విన్నారు. పార్వతి, ఏకపర్ణ, ఏకపత్ల. ఈ ధ్వని స్వచ్ఛంగా ఉన్నది. వారందరికి గంగ దివ్యరూపంలో దర్శనమిచ్చి ఆప్యాయంగా ఈ విధంగా పలికింది..." ప్రియమైన తోబుట్టువులారా! స్వచ్ఛమైన శబ్దము విషాన్ని అమృతంగా మారుస్తుంది. ఇది వాస్తవము. ఈ స్వచ్ఛమైన శబ్దము అగ్గి కణికలను మంచు బిందువులుగా మారుస్తుంది. ఈ స్వచ్ఛమైన శబ్దమే భీకరమైన కరవాలములను సైతం మృదువైన పుష్పహారాల్లా మార్చేస్తుంది. ఈ స్వచ్ఛమైన శబ్దమే అవాంఛితాలను వాంఛితాలుగా మార్చేస్తుంది. ఆనందము, ఇంద్రియ సౌఖ్యము తాత్కాలికమైనవి. మనసును నిర్మలంగా, ప్రశాంతంగా ఉంచేది ఆనందము. ఎగిసిపడుతున్న భావాలను మరింతగా కవ్వించేది ఇంద్రియ సౌఖ్యము. వీటి ఆవిర్భావ మూలాలు కూడా భిన్నమైనవి. ఆనందము ఆంతర్యంలో నుండి, నిత్యమైన సత్యగ్రహణ నుండి వస్తుంది. మనిషికి సృష్టికర్తయందు అఖండమైన విశ్వాసం ఉండాలి అన్నది వాస్తవం. తనపై తనకు కూడా అమితమైన విశ్వాసం ఉండాలి. విమానం వాయువునకు వ్యతిరేక దిశగా విహరిస్తుంది కానీ వాయువు యొక్క దిశలో కాదన్న వాస్తవాన్ని మనిషి తెలుసుకోవాలి. అధర్వణవేదం ౹x-8-30

ప్రకారం ... రూపాన్ని సంతరించుకున్న ఆత్మ శరీరంలోకి ప్రవేశిస్తుంది. అధర్వణవేదం ౪x-8-34 ప్రకారం... ఈ దశలో మానవ శరీరంలో ఆత్మ అత్యున్నతమైన శక్తిగా, అగ్నిగా పరిణమిస్తుంది. ఆకాశగంగ విద్యుచ్ఛక్తిని కూడా తనలో ఇముడ్చుకుని ఉంటుంది. శరీరంలోని నాడీవ్యవస్థను ఆశ్చర్యకర రీతిలో ఉత్తేజపరిచి అంతరంగా వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచుతుంది. అగ్నిశక్తితో కలసి ఈ నాడీచర్యలను ఉత్తేజితం చేస్తుంది విద్యుచ్ఛక్తి **(ఋ.వే. 6-47-8).**

గంగ ఇప్పుడు పర్వతరాజు హిమవంతుని మరియు మహారాణి మైనావతిని చూస్తూ..... "ఓ దివ్య జననీజనకులారా ! చూస్తుండగానే తనయలు అందంగా, ఆకర్షణీయంగా. అతివేగంగా ఎదుగుతారు. పార్వతికి ఓ కర్తవ్యం ఉన్నది. పరమశివుడిని వైరాగ్యంలో నుండి బయటకు తీసుకొచ్చి ఆయనను వివాహమాడాలి. అమరనాథ శివగుహాలయాన్ని ఆమె దర్శించాల్సిన అవసరం ఉన్నది. ఈ గుహ మంచు పర్వతాలతో చుట్టుముట్టబడి ఉన్నది. వేసవికాలంలో తప్ప గుహాలయం నిత్యమూ మంచుతో కప్పబడి ఉంటుంది. ప్రాపంచిక లోకాన్ని త్యాగం చేస్తున్న సూచికగా నందీశ్వరుని, జటాజూటమున ఉన్న చంద్రుడిని, సర్పాలను, పంచభూతాలను త్యజించి తాండవ నాట్యాన్ని గావించాడు పరమశివుడు. సతి వియోగానంతరం పరమశివుడు పరమపవిత్రమైన అమరనాథ గుహలోకి ప్రవేశించాడు. తండ్రీ ! దయచేసి పార్వతిని శివుడు కొలువై ఉన్న గుహకు తీసుకుని వెళ్లండి" అని చెప్పింది.

అక్కడున్న వారందరూ గంగకు ప్రార్థనలు ఒసిగారు. వారి ప్రార్థనలకు ప్రసన్నురాలైన గంగ తన పవిత్ర నది స్నానమాచరించి వారి పాపాలను సమస్తం ప్రక్షాళన చేస్తానని చెప్పింది. గంగానదిలో పవిత్ర స్నానమాచరించినవారు పరమేశ్వరుడి కృపకు సైతం పాత్రులు కాగలరని చెప్పింది.

మహారాణి మైనావతిని, ఏకపర్ణను, ఏకపట్లను యోగినులను అందరినీ అక్కడే ఉండమని చెప్పి పార్వతిని తనతో పాటు ఒంటరిగా రమ్మన్నాడు. పర్వతరాజు హిమవంతుడు

శ్వేతాశ్వాలచే లాగబడే రథంలో పార్వతిని కూర్చోబెట్టుకుని ప్రయాణానికి సన్నద్ధమయ్యాడు హిమవంతుడు.

పార్వతి తన తండ్రి హిమవంతునితో శ్వేతరథంలో వెళ్తోంది తారకాసురుడి గూఢచారియైన వీర్యనుడు గమనించాడు.

ఈ విషయాన్ని తారకాసురుడికి చేరవేశాడు వీర్యనుడు. "సాధారణ వస్త్రభూషణాలంకృతురాలై, వివాహానికి సంసిద్ధురాలైన యువతివలె ఉన్నది పార్వతి. శ్వేత పరికిణీ, శ్వేత రవికె ధరించి ఉన్నది. ముఖంలో ఆనందహాసనం కనిపిస్తోంది. ఆమె కదులుతుంటే ఆమె కాలి అందియలు ఘల్లుఘల్లు మంటున్నాయి. ఈ అందియల్లో తిత్తిరి పక్షులు కుహుకుహురావాలు చేస్తున్నట్టు ఉన్నాయి. జపాకుసుమ పుష్పము వలె ఆమె చెక్కిళ్ళు సిగ్గుతో ఎర్రబడి ఉన్నాయి. సూర్య చంద్రునివలె కాంతిని బోలి ఉన్నాయి. ఆమె కర్ణలోలకాలు. చంపక, పున్నాగ మరియు సౌగంధిక పుష్పాల మిశ్రమకళ ఆమె ముఖంలో కానవస్తోంది. ఆమె కన్నులు చేప కన్నుల వలె ఉన్నాయి. ఆమె నాసిక అప్పుడే వికసించిన చంపక పుష్పమువలె ఉన్నది. ఆమె లలాటం అర్థచంద్రాకారంలో ఉన్నది. భృకుటిన కస్తూరీతిలకం శోభాయమానంగా ఉన్నది.

ఆమె దంతాలు అప్పుడే ఆవిర్భవించిన షోడషాక్షరీ విద్యవలె శ్వేతవర్ణంలో మెరుస్తున్నాయి. ఆమె వాక్కు సరస్వతీదేవి మీటుతున్న వీణవలె మృదువుగా ఉన్నది. ఆమె చిరునవ్వు నిర్మలమైన నదివలె ఉన్నది. ఆమె చిబుకం అసామాన్య ఆకారంలో సుందరంగా ఉన్నది. ఆమె కాళు ్ళ, ఊరువులు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఆమె పాదములు పద్మమువలె ఉన్నాయి. కదంబ పుష్పమాలను ధరించి కదంబవనవాసినివలె కనిపిస్తుంది. దేనితోనూ, ఎవరితోనూ పోల్చలేకుండా, పోల్చరాకుండా అసామాన్యంగా ఉన్నది" అని తారకాసురుడికి వివరించాడు వీర్యనుడు.

వీర్యనుడు వివరణను కొనసాగిస్తూ.... "ఓ తారకాసుర! వారి వద్ద ఎటువంటి ఆయుధం లేదు. వారిపై దండెత్తి పార్వతిని సంహరించడానికి ఇదే సరైన సమయం. పార్వతి చనిపోతే శివుడికి వివాహమయ్యే ప్రసక్తే లేదు. వారికి సంతానం కలిగే అవకాశమే లేదు. కావున, బ్రహ్మదేవుడు ఒసిగిన వరం ప్రకారం మిమ్మల్ని సంహరించే మొనగాడే ఉండడు" అని చెప్పాడు.

తారకాసురుడు మిక్కిలి సంతోషించి..."వీర్యవన! నాకు సతి ఆవగింజంతైనా హాని తలపెట్టలేక పోయింది. పార్వతికి సైతం ఇది సాధ్యం కాదు. ఏమైననూ, నీతో పాటు ఇతర అసుర సోదరులైన కుంజర, మేఘ, నిమి మంథన మరియు జంభకలను తీసుకెళ్ళి మహారాజు హిమవంతుని, పార్వతిని సంహరించి ఆ శుభవార్తను నాకు తెలియజేయుము" అని వీర్యనుని ఆదేశించాడు తారకాసురుడు.

శ్వేతపర్వతం వద్దనున్న దివ్య వైభ్రాజక ఉద్యానవనాన్ని దాటిన వెంటనే కుంజరాసురుడు ఓ పెద్దరాయిని దారికి అడ్డంగా పెట్టి వారి రథాన్ని అడ్డుకున్నాడు. రథం హఠాత్తుగా ఆగింది. భయంకరమైన మారణాయుధాలు ధరించి ఎదురుగా వచ్చిన అసుర సమూహాన్ని చూసి ఆగ్రహోదగ్రుడైనాడు హిమవంతుడు.

"మహారాజా హిమవంత ! తారకాసురుడి ఆదేశాల మేరకు మేము పార్వతిని సంహరించబోతున్నాం. ఆయన మహాశక్తివంతుడు. దేవతలను సైతం సునాయాసంగా ఓడించగల ధీరుడు. ఆయన ముల్లోకాలనూ జయించాడు. దేవతలను స్వర్గం నుండి గెంటేశాడు. దేవతలను తన పరిచారకులుగా నియమించుకున్న శూరుడు. ఇప్పుడు పార్వతిని మాకు అప్పగించి నిన్ను నువ్వు కాపాడుకో లేదా మరణించడానికి సిద్ధంగా ఉండు" అని హిమవంతుని హెచ్చరించాడు వీర్వనాసురుడు.

"మూర్ఖుడా ! మీ చర్య మరీ పిరికిగా, బుద్ధిహీనంగా ఉన్నది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. నా రాజ్యంలోకి అడుగిడి నన్నే హెచ్చరిస్తారా ?" అంటూ అసురులపై ఆగ్రహాన్ని ప్రదర్శించాడు మహారాజు హిమవంతుడు.

పార్వతి ఏమీ జరగడం లేదన్నట్లు ప్రశాంత వదనంతో తన తండ్రి హిమవంతుని చూసి తన మెడలో ఉన్న పుష్పహారం నుండి ఓ

కదంబ పుష్పాన్ని తీసి కళ్లకు అద్దుకొని, " ఓం నమ : శివాయ" అను పంచాక్షరిని పఠించి, ఆ పుష్పాన్ని ఆకాశంలోకి విసరగా అది ఇంతింతై, ఓ మహావృక్షమంత పెద్దదై వారిరువురి చుట్టూ రక్షణ కవచంగా ఏర్పడింది.

"తండ్రీ ! పంచాక్షరీ మంత్రము మహాశక్తివంతమైన మంత్రం. సర్వకాల సర్వావస్థలయందు తిరుగులేని మంత్రము. ఎటువంటి ఆపదలనైనా, ఎంతటి ఇడుములనైనా సునాయాసంగా నివారించగల మంత్రం. ఏ ఆయుధమూ ఎదుర్కొనలేని మంత్రము. దుష్టులను దునుమాడే మంత్రం. శిష్టులను ఉద్ధరించే మంత్రం. అటువంటి పంచాక్షరీ మంత్రం మనకు రక్షణ కవచంగా ఉండగా మనం ఆందోళన చెందదాల్సిన అవసరం లేదు" అని పార్వతి తన తండ్రికి చెబుతూ గంభీరంగా రథం నుండి దిగింది. ఆమె తన వద్దనున్న కృష్ణకమలము, సేవంతి, నాగవల్లి, శతపత్ర, వృత్తి, దత్తుర, సముద్ర శోష, కృష్ణవేళి, చంపకం మరియు హేమ పుష్పాలను పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తూ పరమశివునికి సమర్పిస్తున్నది.

ఒక్కో పుష్పం ఓ అద్భుతమైన, అనాహతమైన, అనిర్వచనీయమైన, అసామాన్యమైన కాంతిశక్తిని విడుదల చేస్తోంది. ఏం జరుగుతోందో తెలియక, అర్థంగాక అసురులందరూ అయోమయానికి గురి అవుతున్నారు. ఈ పుష్పాలనుండి వెలువడుతున్న సుగంధాలు దారికి అడ్డంగా ఉన్న పెద్ద శిలను సునాయాసంగా తొలగించాయి. అంతేగాకుండా ఈ పుష్పపరిమళాల ధాటికి శిల ముక్కచెక్కలయ్యింది, ఈ చిన్న శిలలు అసురలపై దాడికి దిగి వారిని తీవ్రంగా గాయపరచసాగాయి.

కదంబ పుష్పహారం సుదర్శన చక్రంగా ఏర్పడి అసురులను దునుమాడుతోంది. వారందరికీ పార్వతి ఇప్పుడు ఓ మహాశక్తిలా కానవస్తోంది. ఎటు చూసినా ఆమే కనిపిస్తోంది. వారి వారి జీవితాలను కాపాడుకోవడానికి అసురులు దొరికిన దిక్కునకు తుర్రుమన్నారు. సుదర్శనచక్రంలా కాపాడిన కదంబపుష్పహారం మళ్ళీ పార్వతి గళమున అలంకృతమైంది.

తీవ్రంగా గాయపడిన అసురులు ప్రాణభయంతో తారాకాసురుని వద్దకు చేరుకున్నారు. పార్వతి మరణవార్త కోసం నిరీక్షిస్తున్న అతనికి నిరాశే ఎదురయ్యింది. తోటి అసురుల దీనావస్థ చూసి నిశ్చేష్టుడయ్యాడు. వారి నుండి పంచాక్షరీ మంత్రం యొక్క శక్తిని విని ఆశ్చర్యపోయాడు. ఆందోళన చెంది ఆలోచనారహితంగా అడుగు ముందుకేయడం సర్వవిధాల నష్టదాయకమని గ్రహించాడు.

మరోవైపు పార్వతి అనన్యసామాన్యమైన శక్తిని ప్రత్యక్షంగా చూసిన హిమవంతుడు ఆమె ఓ కదిలే శక్తి అని గ్రహించాడు. ఆయన ఆనందం అవధులు దాటింది తనపై అనంతమైన కరుణను కురుపించిన ఆ మహాదేవునికి మనసారా కృతజ్ఞతలు తెలుపుకున్నాడు మహారాజు హిమవంతుడు.

తండ్రీ తనయులు ఇరువురు అమరనాథగుహకు చేరుకున్నారు. గుహలో నుండి "ఓంకార" నాదం నలుదిక్కులా వ్యాపిస్తోంది, ఈ గుహలు సామాన్యంగా ఆవిర్భవించినవి కావని హిమవంతునకు అవగతమైంది. అనేక భూగోళ ప్రక్రియల ద్వారా అవి రూపుదిద్దుకున్నట్లు గ్రహించాడు. కొన్ని రసాయన చర్యలు నీటి పలకల శక్తుల వల్ల కల్గిన భూభేధనము, సూక్ష్మజీవుల ప్రభావం మొదలయిన వాటి మూలాన గుహలు ఏర్పడినట్లు ఓ ప్రాథమిక అంచనాకు వచ్చాడు.

పార్వతిని గుహ లోపలికి తీసుకెళ్లాడు మహారాజు హిమవంతుడు. గుహలో "ఓంకారం" ప్రతిధ్వనిస్తోంది. మచ్చుకు కూడా లోపల ఒక్క జీవీ కానరావడం లేదు.

ప్రణవనాదాన్ని అనుభూతి చెందుతోంది పార్వతి. పరమశివుడి శ్వాసక్రియలోనుండి ఆవిర్భవిస్తున్నది ఆ నాదశక్తి. గుహయంతా మహోన్నత శక్తితో నిండి ఉన్నది. పరమశివుడు గుహలో తురీయావస్థలో ఉన్నాడు.

లోపల, వెలుపలా, వాస్తవానికి అంతట వ్యాపించి ఉంది "ఓంకారం". విశ్వవ్యాప్తమై ఉన్నది "ఓంకారం" నుండే విశ్వావిర్భావం జరిగింది. ఈ "ఓంకారనాదం ప్రతీ జీవిలోను అంతర్భాగమై ఉన్నది. "ఓంకార" నాదానికి తన్మయుడవుతాడు శివుడు. ఈ విశ్వనాదాన్ని జపించే వారిని అనంతకరుణతో దీవిస్తాడు. మానవశరీరం ఓ గుహలాంటిది. ఇందులో ఆత్మ బంధింపబడి ఉంటుంది. శరీరం చర్మంతో కప్పబడినట్టు శివుడు కూడా మంచుతో కప్పబడి ఉన్నాడు. లోపలికి వెళ్లడానికి గుహకు మార్గం ఉన్నట్లే మనిషికి నోటి కుహరం ఉంటుంది. గుహలోకి వెలుపల నుండి లోపలికి వెళ్లినట్లే వాయువు కూడా నాసికా రంధ్రాల నుండి లోపలికి వెళ్లి శరీరమంతా వ్యాపిస్తుంది. నాసికా కుహరం రెండు భాగాలుగా విడిపోయినట్లే శివుడి గుహ కూడా అంతఃప్రకృతి, బాహ్య ప్రకృతిగా విడిపోయి ఉంటాయి. పరమశివుడి అంతఃప్రకృతిలో ఓం కార నాదం ప్రతి ధ్వనిస్తుంది, బహ్యాప్రకృతిలో వాంఛల చక్రం సుడిగుండంలా తిరుగుతుంది. ఏ రకంగానైతే నాసికామార్గం దుమ్ముధూళిని, రోగకారక క్రిములను పట్టి బయటకు వదిలేస్తుందో అలాగే "ఓంకారం" కూడా మనిషిలోని అహాన్ని బయటకు తోసేస్తుంది. నాసికా కుహరానికి బంధనంగా ఉన్న రక్తనాళాలు సుగంధవాయువులను స్వీకరించి మస్తిష్కాన్ని చల్లబరుస్తుందో అలాగే "ఓంకారం" ధ్యానం కూడా మనసును అలా చల్లబరుస్తుంది. దేహాలయ ప్రస్థానం వెనుక ఉన్న మర్మం ఇది.

సుగంధ పరిమళాలను వెదజల్లి అందర్నీ పోషించే త్రయంబకుని (రుద్రుడు) మేము ధ్యానించెదము కాక ! దోసపండుమీద పొట్టు దానంతట అది విడివడినట్టు మాకు కూడా విముక్తిని కల్పించి అమరత్వాన్ని ప్రసాదించుము " అన్న భావాన్ని స్పురించే ఋగ్వేద మండలం ఎ×× 59వ సూక్తం 12వ మంత్రమును జ్ఞప్తికి తెచ్చుకుంది పార్వతి.

పరమశివుడు మహావిరాగి అని పార్వతి విన్నది. మృగచర్మాలంకృతుడై చేతిలో ఢమరుకసహిత త్రిశూలాన్ని ధరించి ఉంటాడు. సత్యం, శివం, సుందరం, అనే సూక్తిని నెమరేసుకుంది ఆమె. ఈ మూడు లక్షణాలు కలగలసిందే జీవితం. "ఆ పరమాత్ముడు అందరిలోనూ ఉన్నాడు. అన్నింటిలోనూ ఉన్నాడు. సృష్టిక్రియలను, కర్మలను, నిత్యమూ, చూస్తూనే ఉంటాడు. ఆ దేవదేవుడే స్వచ్ఛమైన మనసు" అన్న యజుర్వేదం

యొక్క 6.11వ మంత్రమును అవలోకనం చేసుకుంది. మనస్సునకు, వాక్కునకు, చూపునకు అతీతమైన రూపము కలిగినటువంటివాడు. ఆయననకు మనం తెలుసుకోలేం. ఆయన గురించి ఎలా వివరించాలో అర్థం కాలేదు. జ్ఞానానికి, అజ్ఞానానికి దొరకనివాడు " అన్న సామవేద మంత్రము 1.3ను కూడా వెంటనే అవలోకనం చేసుకుంది. "ఆయన శిరస్సు అగ్ని, సూర్యచంద్రులు ఆయన నేత్రాలు, శూన్యం ఆయన కర్ణములు, వేదాలు ఆయన వాక్కు, వాయువు ఆయన శ్వాస, విశ్వము ఆయన హృదయము. ఆయన పాదాలనుండి పృథ్వి ఆవిర్భవించింది. అన్ని జీవులలోనూ అంతరంగికుడు" అన్న అధర్వణ వేద మంత్రము 2.1.4ను జ్ఞప్తికి చేసుకుంది పార్వతి.

కాలానికి, శూన్యానికి, ఆకారానికి, సృష్టికి అతీతుడు ఆ పరమశివుడు. కావున ఆ దేవదేవుడు కాలాన్ని వినియోగించుకుని ఆకారాన్ని ధరిస్తాడు. ఆ మహాదేవుడు ఆకాశంలో ఉన్నాడు, మేఘాల్లో ఉన్నాడు, సంచారంలో అంతరిక్షంలో ఉన్నాడు, చెట్లలో ఉన్నాడు, పుట్టల్లో ఉన్నాడు, రాళ్ళల్లో ఉన్నాడు, నీటిలో ఉన్నాడు, జీవుల్లో ఉన్నాడు, నిర్జీవుల్లో ఉన్నాడు, చివరికి శూన్యంలోనూ ఉన్నాడు. ఈ సమస్త సృష్టిలో ఆయన లేని చోటు లేదు. సర్వవ్యాప్తి ఆ మహేశ్వరుడు. సర్వాంతర్యామి ఆ సర్వేశ్వరుడు. సర్వశక్తిసంపన్నుడు ఆ విశ్వేశ్వరుడు. సర్వలోకపాలకుడు ఆ లోకేశ్వరుడు. సర్వ జీవులలో ఊపిరి ఆ ప్రాణేశ్వరుడు. విశ్వంలో ఉనికిలో ఉన్న ప్రతీ అణువులోనూ, సృష్టి, స్థితి, లయలలో భాగంగా నిత్యం తాండవం ఒనరిస్తుంటాడు. మానవాకారం కలిగిన సుందర రూపుడు ఆ శివుడు. ఆయనే సపూర్ణ సత్యం, ప్రకృతి యొక్క త్రిగుణాలకు అతీతమై స్వచ్ఛమైన మనసు కలిగిన వాడు. పార్వతి శరీరంలో ప్రతీ అణువు దివ్య శక్తితో మహాశక్తివంతంగా ఉత్తేజితమవుతోంది. ఆమె సతి యొక్క అవతారమని అవగతం చేసుకుంది. పరమేశ్వరుడి అర్ధాంగిగా అయ్యేందుకే ఈ జన్మ దాల్చిందని తెలుసుకుంది.

స్మశానాలలోని బూడిదను శివుడు ఒంటి నుండి ధరించి ఉన్నది, చేతుల్లో కపాలాలను పట్టుకుని ఉన్నది. స్నానం చేయకపోవడం మూలాన శరీరం నుండి వెలువడుతున్న దుర్గంధాన్ని, భయంకరంగా అనిపించే జటాజూటాన్ని మహారాజు హిమవంతుడు గమనించాడు.

పార్వతి ఏదో ఆలోచనా సాగరంలో మునిగినట్లు మహారాజు హిమవంతుడు గమనిస్తూ....." ఓ పార్వతి ! బాహ్యంగా కనిపించే ఈ వికృత రూపాన్ని చూడకు. అంతర్యంలోని దివ్యత్వాన్ని దర్శించు. పరమశివుడు నీ సాంగత్యాన్ని కోరుకుంటున్నది వాస్తవం. మంచో, చెడో ఉనికిలో ఉన్న ప్రతీ దానిలోనూ, ప్రతి వారిలోనూ ఉపస్థితుడై ఉంటాడు. ఎన్నో మౌళిక సత్యాలకు ఆయన బాహ్య రూపం నిదర్శనం. భక్తి జ్ఞాన, వైరాగ్యాలు మూర్తీభవించిన రూపం ఆయనది. ఆయన జటాజూటములు భక్తి ప్రవాహానికి నిదర్శనం. ఆయన ధ్యానం ఆయన జ్ఞానానికి నిదర్శనం. పరమశివుడు ఎల్లప్పుడూ అంతరంగ సంఘర్షణకు లోనవుతూనే ఉంటాడు, అన్నింటి మీద బంధాన్ని తెంచుకోవడం వైరాగ్యానికి నిదర్శనం. అందుకే ఆయన ఎల్లప్పుడూ సంసారిక, యదార్థ ప్రపంచానికి దూరంగా స్మశానంలో సంచరిస్తుంటాడు. చివరికి మిగిలేది బూడిదే అన్నదానికి సూచకంగా భస్మాన్ని శరీరం అంతటా పులుముకుంటాడు. బంధరాహిత్యానికి ఇంతకన్న నిదర్శనం ఇంకేమి చూపెట్టగలము. మనలను ఇంద్రియ సౌఖ్యాలు, భోగాల నుండి దూరం చేసి భగవంతునికి దగ్గర చేసేది పూజ. మనలను పదార్థ ప్రపంచం నుండి దూరం చేసి పారమార్థిక ప్రపంచానికి చేరువ చేసేది తపస్సు" అని పార్వతికి వివరించాడు.

శివుడిలో వైరాగ్యభావాలను దూరం చేసి తన స్వచ్ఛమైన ప్రేమతో ఆయనను చేరువ చేసుకోవాలనే దృఢనిర్ణయానికి వచ్చింది పార్వతి.

తన నిర్ణయాన్ని మహారాజ హిమవంతునకు తెలిపింది పార్వతి. ఈ క్రమంలో అమరనాథ గుహను ప్రతీరోజు దర్శించాలని, మహాదేవునకు సపర్యలు ఒనర్చాలని అనుకుంది.

పార్వతి ప్రతీదినం ఓంకారం రథాన్ని అధిరోహించి అమరనాథ గుహకు వెళ్లసాగింది. ప్రతీరోజూ ఆ గుహను పరిశుద్ధం చేస్తూ ఫల, పుష్పాదులతో అలంకరిస్తూ ఉండేది. ఇది నిర్విరామ ప్రక్రియ. భక్తి భావంతో చేస్తేనే సాధ్యం. బాహ్యప్రపంచంతో బంధాన్ని వీడి నిత్యం ధ్యానం చేస్తూ అంతరంగ చిత్రంతో సంఘర్షిస్తున్నాడు శివుడు. కాలం గడుస్తూపోయింది.

పరమశివుని ప్రేమను గెలవాలనే ఆశతో అందమైన, ఆకర్షణీయమైన స్త్రీగా రూపుదాల్చింది పార్వతి. తనలో ఇప్పుడు స్త్రీ త్వం ఉనికిసలాడుతోంది. అనంత కరుణాసాగరుడైన పరమేశ్వరుడి కృప కోసం కళ్లుకాయలు కాచేలా నిరీక్షిస్తూ ఉన్నది. అయినా ఫలితం లేకపోయింది. శివుడు ధ్యానముద్ర లో నుండి తేరుకోనేలేదు. చివరకు ఆమెయే మనసు మార్చుకుని.....తాను కూడా వైరాగ్యాన్ని స్వీకరించి పర్వతాలలోకి వెళితే అప్పటికైనా ఆ మహాదేవుడు కరుణిస్తాడేమోనన్న భావనతో విరాగిగా మారుటకు నిర్ణయించుకుంది పార్వతి. తినడానికి తిండిలేక, శరీర రక్షణకు సరైన వస్త్రం లేక తన సుకుమారపు కోమల తనువు భయంకరమైన వాతావరణ మార్పులకు గురిఅవుతుండగా....అన్నింటినీ సహిస్తూ, భరిస్తూ ఉన్నది. భౌతిక అవసరాలను సంపూర్ణంగా నియంత్రించడం నేర్చుకున్నది. చివరకు యోగాధ్యానం ద్వారా పరమశివుడి సమానశక్తులను సముపార్జించింది. పరమాత్ముడైన బ్రహ్మదేవుడి మనసును సైతం ఆకట్టుకునే శక్తిని సంపాదించింది.

ఈలోపు, తారాకాసురుడు మరింత శక్తివంతుడై దేవతలపై దండెత్తి వారిని సులువుగా ఓడించాడు. ముల్లోకాలను జయించి దేవతలను స్వర్గం నుండి వెళ్లగొట్టాడు. దేవతలకు సంబంధించిన వాటన్నంటిని అపహరించి వారిని సేవకులుగా నియుక్తులను చేశాడు. అసురుడి ధాటికి కృంగి, క్రుశించి దీనావస్థలో ఉన్నవారు ఈ సమస్యకు పరిష్కారం సూచించమని బ్రహ్మదేవున్ని ఆశ్రయించారు.

బ్రహ్మదేవుడు నిస్సహాయతను వ్యక్తం చేశాడు." నేను ఒసిగిన వర మూలానే తారాకాసురుడు మహాశక్తివంతుడయ్యాడు, శివ తనయుడు చేతిలోనే అతని సంహారం జరగాలి. అంటే పరమశివుడికి పుత్రుడు జన్మించాలి కానీ ఆ దేవదేవుడు ఇప్పుడు హిమాలయ పర్వతాల్లో ధ్యానం చేస్తున్నాడు. పార్వతి సైతం అక్కడే ఉన్నది. వీరిద్దరు ప్రేమలో పడి పరిణయమాడేటట్లు ఏమైనా చేయండి " అని దేవతలకు సూచించాడు బ్రహ్మదేవుడు.

అధిపతియైన

అధిపతియైన కామదేవుడిని (మదనుడిని) రప్పించాడు స్వర్గాధిపతి ఇంద్రుడు. "కామదేవా ! ఈ సంక్లిష్ట సమయంలో మాకు  కామానికి ప్రతిరూపాలైన రతీకామదేవులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించ పార్వతిని సమీపించారు. శివుడిని ధ్యాన ముద్రలో నుండి బయటకు తీసుకురావడానికి వారికి అనుమతిని బడియమని పార్వతిని కోరారు. అయిష్టంగానే అందుకు అంగీకరించింది పార్వతి. శివుడు ఏకాగ్రచిత్తంతో తపస్సు ఒనరిస్తున్న గుహను పరిమళాలు వెదజల్లే నందనోద్యానవనంగా మార్చాడు.

ధనుర్బాణాలను ధరించి రెక్కలున్న అందమైన యువకుడిగా కామదేవుడు కనిపిస్తున్నాడు. ఆయన ధనస్సు తేనెతీగలతో కూడిన చెరకుగడతో, బాణాలు అశోక వృక్షపుష్పం, శ్వేతకమలం, నీలికమలం, మల్లిక పుష్పం మరియు ఆమ్ర వృక్షపుష్పం అను 5రకాల సుగంధభరిత పుష్పాలతో చేయబడ్డాయి. రతిని వివాహమాడాడు కామదేవుడు. ఆమె తన చేతులలో చక్రాన్ని, పద్మాన్ని ధరించి ఉంది. ఆమె చేతులు కమలపుష్పకాడల్లా ఉన్నాయి. ప్రీతి మరియు రతి సమక్షంలో కామదేవుడు ధనుర్భాణాలను శివుడిపైకి ఎక్కుపెట్టాడు.

పరమేశ్వరుడు తపమొనరిస్తున్నది కామదేవుడు చూశాడు. పరమశివుడు పంచముఖాలతో ఉన్నాడు. దీర్ఘధ్యానంలో ఉన్న మహేశ్వరుడిపై బాణం విడుదల చేయబోతున్న క్షణంలో పార్వతి వచ్చింది. ఆమెకు తోడుగా ఆమె స్నేహితురాళ్లు ఉన్నారు. పరమేశ్వరుడికి పూజ సలుప ఆయనను సమీపించింది.

నీలకంఠుడి మెడలో స్వర్ణపుష్పహారం వేసింది. శ్వేతవర్ణకిరణాలతో అత్యంత సుందరంగా ఉన్నది ఆమె. మోముపై చిరుమందహాసంతో శివుడు ముందు ఆశీసురాలై ఉన్నది. ఆ క్షణంలో.... హఠాత్తుగా కామదేవుడు "మోహన" అనే బాణాన్ని వదిలాడు. బాణం తగిలినదే తడువు శివుడు నెమ్మదిగా కళ్లను తెరిచాడు. తన ఎదుట ఉన్న జగదేక సుందర లావణ్యమైన పార్వతిని వీక్షించాడు. ఆమె ముఖం చంద్రబింబంవలె ప్రకాశిస్తున్నది. ఆమె అధరములు బింబఫలం మాదిరిగా ఉన్నవి. చిరుమందహాసంతో ఆమె కళ్లు మిరమిట్లు గొలుపుతున్నాయి. దానిమ్మ గింజలవలె ఉన్నాయి ఆమె దంతాలు. అగ్నిలో నుండి ఉద్భవించినదానిలా కానవస్తోంది ఆమె. మల్లెతీగవంటి శరీరం, విశాలమైన ముఖం కలిగి ఉన్నది . ఆనంద రూపిణిగా ఉన్నది. సమస్త విశ్వానికి ఆధిదేవత ఆమె. బ్రహ్మాది దేవతలతో సహా ముల్లోకాలను సృష్టించింది ఆమె. రజో, సత్వ, మరియు తమో గుణాల ఆధారంగా సృష్టి, స్థితి మరియు లయకారిణి అయ్యింది ఆమె. అంతటి పరమాత్మిక, పరమతేజోరూపిని ఆనందదాయిని,



F36 http://sivkishen.wikia.com/wiki/File:Parvati_fell_in_Love_with_Shiva.jpg

శివుడు ధ్యానముద్రలో నుండి తేరుకొని పార్వతిని చూసి అచ్చెరువొందాడు. ఆమెను చూసిన వెంటనే ఆయనలో మదనడు ఆవాహించాడు.

శివుడు అగ్రహోదగ్రుడయ్యాడు. పరమేశ్వరుడు మూడోకన్ను తెరిచాడు. ఆయన అగ్రజ్వాలలకు కాముడు భస్మమయ్యాడు.

"మహాదేవుడి హృదయాన్ని జయించడానికి నేను మరో మార్గం అన్వేషిస్తాను. శివుడు నా భర్త అయినప్పుడు కాముడు పునర్జీవిస్తాడు." అని చెప్పింది పార్వతి.

నారద మహర్షి ఆమె వద్దకు వచ్చి ...శివుడిని కేవలం తపము ద్వారానే ప్రసన్నం చేసుకోవచ్చు. తపమొనర్చకుండా బ్రహ్మాది దేవతలు సైతం శివుడిని దర్శించలేరు. నీవెందుకు తపస్సు చేయకూడదు ?" అని సూచించాడు.

నారదుని సూచనమేరకు తపమాచరించ నిర్ణయించకుంది పార్వతి. పార్వతి తన ఆభరణాలను మరియు విలువైన వస్త్రాలను త్యజించి మృగచర్మాన్ని ధరించింది. హిమాలయ శిఖరమున పార్వతి తపస్సు చేయ నిర్ణయించుకుంది. అందుకే ఆ శిఖరము "గౌరీ శిఖరం" గా ఖ్యాతి గాంచినది వర్షాకాలంలో ...కఠిన శిలపై కూర్చుని ధ్యానం చేసింది. చలికాలంలో ... నీటిలో ఉండి ధ్యానం చేసింది. సర్వసౌఖ్యాలను తృణీకరించి శివకృపను, శివసాంగత్యాన్ని పొందగోర కఠిన తపస్సును ఒనరించింది. రుద్రుడు కాముడిని దహించిన చోటనే దీర్ఘతపస్సు చేయడానికి శివుడి ప్రతి రూపాన్ని నిర్మించుకుంది. కఠిన తపస్సును మొదలు పెట్టింది. మృదు కోమల శరీరం ఋతుమార్పులకు శుష్కించి పోతున్నా లెక్క చేయలేదు. సాధారణ ఆహారం త్యజించి కేవలం ఆకులను భుజిస్తూ కొంతకాలం గడిపింది. తదనంతరం హరితపత్రాలను త్యజించి ఎండుటాకులను భుజిస్తూ మరికొంతకాలం గడిపింది. అనంతరం ఆమె ఎండుటాకులను సైతం త్యజించి "అపర్ణ" గా ఖ్యాతి గాంచింది. ఈ విధంగా దీర్ఘకాలం పాటు ఆమె తపస్సును కొనసాగించింది.

సర్వదేవతలు, మునులు ఈ దీర్ఘతపస్సును చూచుటకు గుమిగూడారు. దేవతలు మరియు మునులు పరమశివుడిని చూసి....."మహాదేవ! పార్వతి చేస్తున్న కఠినమైన తపస్సు నీకు కానరావడం లేదా ? ఇంతకు ముందు మునులు ఎవరు ఈ విధంగా తపమాచరించలేదు. ఇక ముందు ఆచరించబోరు. ఆమె కోరుకునేది ఆమె కు వరంగా ఇవ్వండి. " అని వేడుకున్నారు.

పరమేశ్వరుడు వృద్ధబ్రాహ్మణ వేషధారియై పార్వతి తపోస్థలానికి వచ్చాడు. పార్వతి ఆ వృద్ధబ్రాహ్మనుడిని మనసార ఆహ్వానించి ఫలపుష్పాదులతో పూజించింది. "నీవెందుకు తపమాచరిస్తున్నావు? నీకేంకావాలి?" అని అడిగాడు ఆ ముసలి బ్రాహ్మణుడు.

"నాకు పరమశివుడు భర్తగా కావాలి" అని సమాధానం ఇచ్చింది పార్వతి.

"నీవు ఓ వెర్రిదానవు" అన్నాడు బ్రాహ్మణుడు. "ఇదేమైనా చషకంకోసం బంగారాన్ని, మట్టికోసం గంధాన్ని ఇచ్చేయడం అనుకున్నావా? ఎవరైనా గంగాజలాన్ని త్యజించి బావిలో నీరు త్రాగుతారా? స్వర్గ సౌఖ్యాలను అందించగల వారిని వివాహమాడు, ఇంద్రున్ని వివాహమాడు. శివుడు ఓ పిచ్చివాడు. మూడుకన్నులు అయిదు ముఖాలు ఉన్న కురూపి. రజ్జువులాంటి కురులు కలవాడు. శరీరమంతా బూడిద పూసుకునేవాడు సర్పాలను హారాల్లో ధరించేవాడు, ఎల్లప్పుడూ భూత, ప్రేత, పిశాచ గణాలతో కాలం గడిపేవాడు. వస్త్రహీనుడు సంపాదహీనుడు. ఆయన తల్లితండ్రుల ఎవరో ఎవరికీ తెలియదు, అడవులలో సంచరించే వాడు గరల కంఠితుడు.

సరిదిద్దుకోలేని తప్పును చేస్తున్నావు నీవు. శివుడి గురించి మరిచిపో. అనవసరంగా నీ కాలన్ని వృధాచేసుకోకు" అని శివదూషణ గావిస్తూ పార్వతికి సూచనలిస్తున్నాడు ఆ వృద్ధ బ్రాహ్మణుడు.

బ్రాహ్మణుడి మాటలు పార్వతిలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి.

"ఓ బ్రాహ్మణుడా ఆ పరమేశ్వరుడు కాదు పిచ్చివాడు. ఆయన గురించి ఇలా మాట్లాడుతున్నావు నీవు పిచ్చివాడివి. ఆ మహేశ్వరుడి గురించి ఏమి తెలుసు నీకు. లోకపాలకుడు ఆయన. సర్వులకు ఈశ్వరుడు ఆ సర్వేశ్వరుడు. ఇక నీ దుష్ట వాచాలాన్ని చాలించు. ఈ నా హృదయమునకు ప్రేమించడం తప్ప మరొకటి తెలియదు. నీవు శివదూషణ చేసి ఆ దేవదేవుడిని అవమానించావు. క్షమించరాని తప్పు చేశావు. శివుడి గురించి ఇంకొక్క తప్పుడు కూతకూయకుండా ఇక్కడ నుండి నిష్క్రమించు. శివదూషణ నేను సహించను" అని బ్రాహ్మణుడిపై ఆగ్రహాన్ని వ్యక్తపరిచింది పార్వతి.

పార్వతి వెనుకకు తిరిగింది. ఆ క్షణంలో పరమశివుడు తన అసలు రూపాన్ని ధరించి ఆమెను బిగి కౌగిలిలో బంధించాడు. ఆ మహాదేవుడి అసలు రూపం చూసిన పార్వతి విగ్రహంలా స్తంభించిపోయింది. ఆమె కాళ్లు చేతులు ఆడలేదు. ఏం మాట్లాడాలో తెలియలేదు. ఆమె నోట మాట రాలేదు. పర్వతాల మధ్య మహానది బంధీకృతమైనట్లు శివుడి కౌగిలిలో ఆమె బంధీకృతురాలైంది.

ప్రేమ, ఆప్యాయాలతో హృదయం కదిగిన పరమశివుడు... "ఓ పార్వతి ! ఎక్కడకు వెళుతున్నావు? ఆ పరమేశ్వరుడి కోసం నీవు నిరీక్షించడం లేదా ? ఇప్పుడు నీవు తప్పించుకోలేవు. నీ తపమునకు కడుసంతసించిన నీ ప్రాణేశ్వరుడు ఇప్పుడు నిన్ను వదల జాలడు. ఏం వరం కావాలో కోరుకొనుము" అని పార్వతితో పలికాడు.

"వైదిక సంప్రదాయం ప్రకారం నన్ను పరిణయమాడండి అని కోరింది పార్వతి. పరమేశ్వరుడు ప్రసన్నుడయ్యాడు. పరమ శివుడి కాలి అందెలు ఘల్లుఘల్లు మంటున్నాయి. ఢమరుకం ఢమఢమ నాదాలు చేస్తోంది. కైలాసంలో ఆనందతాండవమొనరిస్తున్నాడు శివుడు.

మరీచి, వశిష్ట, అంగీరస, అత్రి, పులస్త్య, పులహ, మరియు కృతయను సప్తమహర్షులను పిలిచి తన దూతలుగా హిమాలయాలకు వెళ్లమని చెప్పాడు. పర్వతరాజు పుత్రికనైన పార్వతిని వివాహమాడ దలచినన్నది సందేశం. శివపార్వతుల వివాహసందేశాన్ని మోసుకొస్తున్న సప్త మహర్షులను చూడాలని, వారి సందేశాన్ని వినాలని ఎంతగానో తపిస్తున్నాయి హిమాలయాలు. వివాహముహూర్తం నిర్ణయమయినది. ఫాల్గున మాసంలో, కృష్ణపక్ష చతుర్ధశినాడు వివాహం. మహారాజు హిమవంతుడు, మహారాణి మైనావతిల ముద్దుల పట్టి పార్వతి వివాహం కైలాసంలో

అంగరంగవైభవంగా జరగనుంది. శివపార్వతుల వివాహం అనంతరం ఏకపర్ణ వివాహం కాల దేవల బిరుదాంకితై మహర్షి అసిష్ట దేవళతో ఏకపత్ల వివాహం పూర్వజన్మజ్ఞానభరితుడు, మహా కల్పాలలతో నిత్యం ఉండే వాడు, స్వచ్ఛమైన, అనంతమైన, శాశ్వతమైన ఆనందాన్ని అనుభవించే వాడైన మహాయోగి జైగీసవ్యతో జరిపించుటకు పెద్దలు నిశ్చయించినారు.

మహారాజు హిమవంతుడు సకుటుంబ సపరివార సమేతంగా కైలాసానికి విచ్చేసి మహాదేవునికి ప్రార్థనలు ఒసగి తన దివ్య తనయుల వివాహ ఏర్పాటలలో సహకారం అందిచాల్సిందిగా కోరాడు. తదనుగునంగా నందీశ్వరున్ని అంతాసవ్యంగా జరిగేలా చూసుకొమ్మని ఆదేశించాడు పరమేశ్వరుడు

ఈ సమస్త విశ్వంచే ఆరాధింపబడేవాడు పరమేశ్వరుడు. అందుకే విశ్వేశ్వరుడు అని కూడా పిలవబడుతుంటాడు. భక్తుల కోరికలు తీర్చే బోళా శంకరుడు. మనసా, వాచ, కర్మణ తనను నమ్మి ఆవగింజంత ఆరాధిస్తే చాలు అనంతమైన సౌఖ్యాలను ప్రసాదించే భోళానాథుడు అని మహారాజు హిమవంతునకు ఎరుక. దితి హిరణ్యగర్భాన నందీశ్వరుడు జన్మించాడని అదితి సమక్షంలో పరమశివుడితో పెరిగాడని కూడా హిమవంతునకు తెలుసు. నందీశ్వరుడు జన్మత: అసురుడైనా కర్మణా, దైవాంశ సంభూతుడు. ఆ పరమేశ్వరుడి సేవలో నిత్యం తరించి సంతసించే అదృష్టవంతుడు. వివాహక్రతువు ఎటువంటి ఆటంకాలు, అడ్డంకులు లేకుండా నిర్విఘ్నంగా సంపూర్ణం చేయాల్సిన విషయమై హిమవంతుడు, నందీశ్వరడు చర్చించుకున్నారు.

తుంబురుని ప్రార్థించాడు నందీశ్వరుడు. వివాహ సుదినాన దివ్యమైన, ఆహ్లాదభరితమైన వాతావరణాన్ని తుంబురుడు సృష్టించగలడని నందీశ్వరునకు తెలుసు. తుంబురుడు ఓ గంధర్వుడు. దేవతలకు సంగీతజ్ఞుడు. బహువిద్యాపారంగతుడు. తన విద్యతో ప్రకాశించేవాడు, పుష్పహారాల సుగంధ పరిమళాలను మందంగా, మధురంగా పీలుస్తుంటాడు. దేహకాంతి రుథిర వర్ణంలో ప్రకాశిస్తుంటుంది.

తుంబురుడు తన ప్రార్థనలతో భైరవుడుని కొలిచాడు. పంచముఖాలతో, త్రినేత్రాలతో, స్వర్ణవర్ణంలో హంసవాహనుడై కపాల, దండ, కవచ, ఖడ్గధారియై భైరవేశ్వరుడు దర్శనమిచ్చాడు. ఇంతేగాక శివగణాలలో భయంకరంగా, భీకరంగా, భీతావహంగా ఉండి సమస్త విశ్వాన్ని ఇముడ్చుకున్నవాడు. ప్రతికూల అహంకారాన్ని దునుమాడేవాడు. భయంకర శత్రుసంహారకుడు, అసామాన్య శక్తివంతుడు. భూత, ప్రేత, పిశాచ, శాకిని, ఢాకిని, ప్రమథ, గుహ్యక, యతుధన, భేతాళ, వినాయక, కుసుమంద మరియు బ్రహ్మరాక్షసులను తన ఆధీనంలో ఉంచుకునేవాడు. క్షుద్రశక్తులను వికటచిత్తాన్ని కూకటి వ్రేళ్లతో పెకిలించి వేయగల సమర్థుడు.

నందీశ్వరుడు ఎంతో ఆనందించాడు. భైరవుడిని అమితమైన స్నేహాభావంతో హృదయానికి హత్తుకొని ఆహ్వానించాడు. సమ్మోహన తరంగం నుండి అమరౌఘును విడుదల చేసి రాక్షస వాతావరణాన్ని నిర్వీర్యం చేసి ఆనందమయ వాతావరణాన్ని నెలకొల్పేందుకు అంగీకరించిన మాంత్రిక చక్ర కరాళినిని సాదరంగా నవ్వుతూ పలకరించాడు భైరవుడు. నొప్పి, బాధ, అపరాధభావం, పగ, ప్రతీకారం, భయం, ఆందోళన, క్రోధం, ఆవేశం, యుద్ధం, హింస, ఒత్తిడి, కామం, ద్వేషం, వెగటు, క్రౌర్యం, ఈర్ష్య, స్వార్థం, గర్వం మరియు అహంకారం వంటి భావాలకు తావే లేదు. ఈ సానుకూల, ఆనందమయ , తరంగాలు కైలాసం యొక్క ప్రతీమూల వ్యాప్తి చెందుతున్నాయి.

శివపార్వతుల కళ్యాణం ముగిసేవరకు ఎక్కడా ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యతను తుంబురుడు, భైరవుడు మరియు మాంత్రిక చక్ర కరాళిని భుజానికెత్తుకున్నారు. ప్రేమ, ఆప్యాయత, శాంతి, సౌభ్రాత్రుత్వం, ప్రశాంతత వంటి వాతావరణం నెలకొల్పేందుకు కైలాసం నలుదిక్కులకు వ్యాపించారు ముగ్గురు.

కళ్యాణ వేదికను మరియు వృత్తాకార కళ్యాణమండపాన్ని నిర్మించేందుకు విశ్వకర్మ మరియు మయాసురుడు ఇరువురూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇరువురు సైతం ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు.

అద్భుతమైన 'శివస్తంభం'ను రూపొందించాడు విశ్వకర్మ. ఈ స్తంభం చుట్టూ సువిశాలమైన స్థలం ఉంది. అర్థమండపం, ఆస్థాన మండపం మరియు మహామండపం నుంచి స్తంభం యొక్క కళాత్మక సౌందర్యం నిరాటంకంగా కానవస్తోంది. నందిమండపంలో లింగం వైపు ముఖం చేస్తూ కూర్చున్న నంది విగ్రహం ఏర్పాటు చేయబడింది. రంగమండపం, మేఘనాథ మండపం, నమస్కార మండపం కూడా నిర్మించబడ్డాయి.

విశ్వం యొక్క ఉనికికి, వాస్తవికతకు ప్రతిబింబం పరమశివుడి లింగోద్భవాకారం. భక్తులు ఈ ఆకారాన్ని పంచామృతాలతో అనగా దధీ, క్షీర, శర్కర, మధు, ఘృతములతో అభిషేకించి ఆ మిశ్రమాన్ని పరమశివుడి పవిత్రతీర్థంగా స్వీకరిస్తారు. ఇలా శివకృపకు పాత్రలయ్యారని పొంగిపోతారు.

నందీశ్వర మండపం ఉత్తర ద్వారం వద్ద ఉన్నది. ఈ మండపం యొక్క సప్తచతుర్ముఖ త్రిభుజాకారం నాలుగు అందమైన స్థంభాలపై నిర్మించబడి ఉన్నది. ఈ ఆకారాల మీద ఎన్నో అందమైన బొమ్మలు, ప్రతిరూపాలు రూపొందించబడి ఉన్నాయి.

సువిశాల చతురస్ర ప్రాంగణం భద్ర, పరిభద్ర మరియు కర్ణ అనే మూడు కాళ్లను కలిగి ఉంది. ఉత్తర, దక్షిణ దిశలలో విశాలమైన స్థలాలున్నాయి. ఖురం. కుంభం, పూర్ణరత్నం, కలశం, పత్తికం, మరియు కపోత వంటి రూపాలు స్థంభాలపై రూపొందించబడి ఉన్నాయి.

ఈ విశాల ప్రాంగణం అనంతరం అంతర్మండపమున్నది చతురస్రాకార పునాదితో ద్వారం వద్ద రెండు స్తంభాలున్నాయి. అంతర్మండపం యొక్క పైకప్పు అద్భుతమైన మూడు కమలపుష్పరూపాలను కలిగి ఉన్నది. అత్యద్భుతంగా రూపొందించబడిన గర్భాలయం ఆకర్షణీయంగా ఉన్నది.

ఐదు రథాలతో గర్భాలయం వర్ణణాతీంగా రూపొందించబడింది. ఇందులోని కుడ్యాలు పరమశివుడి ప్రతిరూపాలతో అన్యన్యసామాన్యంగా

ఉన్నాయి, అమలకము మరియు కలశం ఎగువున త్రిశూలం ఉన్నది. శిఖరానికి ముందు వరసలో పరమశివుడి త్రిముఖ రూపాన్ని ఏర్పాటు చేశారు.

కళ్యాణ మండపానికి తూర్పున ఉన్న స్తంభం విష్ణుస్తంభం. శివస్తంభం వలె ఇది కూడా మహోద్భతమైన కళాకృతి. ఈ అసామాన్యమైన స్తంభం స్వర్ణ విమానంతో తలుకులీనుతోంది. దీని పునాది దీర్ఘచతురస్రాకారంలో ఉండి ఏకాదశ అంతస్తులతో నిర్మించబడింది.

నర్తకీమణుల, సింహాల, అశ్వాల, గజాల, నానావర్ణ పుష్పాల ఆకారాలు కాంతులు వెదజల్లుతున్న స్వచ్ఛమైన బంగారంతో రూపొందించబడ్డాయి. విష్ణుస్తంభం ముందు ఏర్పాటై ఉన్న స్వర్ణ ద్వారం కనువిందు చేసేలా ఉంది. విష్ణువు యొక్క పంచరూపాలైన పర, వ్యూహ, విభవ, అంతర్యామి మరియు అర్చ అత్యంత సుందరంగా చెక్కబడి ఉన్నవి. జయ, విజయుల ప్రతిమలను ద్వారపాలకులుగా ఏర్పాటు చేయడం జరిగింది. సుదర్శనచక్రాన్ని పోలి ఉంది విష్ణుస్తంభం. ఇది విష్ణువు యొక్క ఆనంద నిలయం. దాదాపు 59మంది ఋషుల ప్రతిరూపాలు విష్ణుస్తంభంపై రూపొందిచబడ్డాయి.

మరో అన్యన్యసామాన్యమైన కళాకృతి బ్రహ్మస్తంభం. ఇది కళ్యాణమండపం యొక్క దక్షిణ ముఖాన ఉన్నది. స్వర్ణరథంతో అతి ప్రకాశవంతంగా ఉన్నది. బ్రహ్మస్తంభం దిగువన ఉన్న పీఠం పురాణ గాథల ప్రతిరూపాలతో అసామాన్య రీతిలో చెక్కబడింది.

మహా ఎత్తైన స్తంభాలతో, పురాణ ఇతివృత్తాల ప్రతిరూపాలతో, అష్టదిగ్గజాలు అనబడే 8 ఏనుగుల చిత్రాలతో, అప్సరసల నాట్య భంగిమలతో మహా అద్భుతంగా నిర్మించబడిన మరో స్థంభం "అష్టశక్తి స్తంభం".

శివపార్వతుల వివాహ క్రతువునకు కళ్యాణ మండపం శోభాయమానంగా తీర్చిదిద్దబడింది. మయాసురుడి అసామాన్య ప్రతిభకు పరాకాష్ట ఈ కళ్యాణమండపం. సహస్ర స్తంభాలపై చతుర్ముఖ త్రిభుజాకారంలో కొన్ని వందల ప్రతిరూపాలతో పరమాద్భుతంగా చెక్కబడింది. సరిగ్గా మధ్యలో ఓ పెద్ద కూర్మపీఠం ఉంది. దీనిపై కూడా అనేక శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. కళ్యాణ మండపంలో ఉన్న స్తంభాలు శివమహిమలను, పార్వతీ జనన కథలను తెలిపే ప్రతిరూపాలు కలిగి ఉన్నాయి.

వైదిక తంతును నిర్వహించడానికి ఏర్పాటు చేయబడింది స్వర్ణకూర్మపీఠం. కళ్యాణానికి ఉపయోగించే పాత్రలు సైతం స్వర్ణకాంతులను వెదజల్లుతున్నాయి. శివపార్వతుల కళ్యాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రత్నాలు, వజ్రాలు పొదిగి ఉన్న స్తంభాలు మరియు కళ్యాణ మండపం విద్యుత్ కాంతులను వెదజల్లుతున్నాయి.

కళ్యాణ మండపంలోని స్థంభాలను అరటి కొమ్మలతోను, ఆమ్రపత్రి తోరణాలతో సంప్రదాయ బద్ధంగా అలంకరించారు. అతిథులు ఆసీనులై ఉండే మహామండపాన్ని స్వర్ణ, పీత, నీల, రుధిరవర్ణ పట్టువస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. విచ్చేసిన అతిథులను మురిపించేలా, మైమరపించేలా ఉన్నది సమస్త కైలాసం.

కళ్యాణ వేదికను షట్ చక్రముల ఆధారంగా విభజించాడు విశ్వకర్మ. ప్రతీ మానవ శరీరం నాడీవ్యవస్థతో కూడకున్నది దీనిలో శక్తి ప్రవహిస్తుంటుందని ఆయనకు తెలుసు. ప్రకృతి సైతం ఇటువంటి శక్తికి ప్రతిబింబం. అంతరంగ మూలం ఒకటే అయినా ఈ శక్తి వివిధ రూపాలను సంతరించుకుంటుంది. అత్యున్నత జ్ఞానం యొక్క శక్తి - ఆ భగవద్భక్తికి ఈ శక్తే శాంతి సామరస్యాలను, సౌహార్ధతను నెలకొలుపుతుంది. చైతన్యం, శక్తి, బుద్ధి, మనుషులు, వారి భాగ్యాలు, గ్రహాలు, నక్షత్రాలు, సమస్త విశ్వం-ఇవన్నీ ఎల్లప్పుడూ నిరంతరాయంగా పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. అందుకే కర్మ ఫలితాలకు ఇవి కారణం అవుతాయి. శిర శిఖమున ఉండే నవమ ద్వారంలోకి మరియు వెన్నుపూస దిగువకు విశ్వశక్తి నిరంతరాయంగా ప్రవహిస్తుంటుంది. శక్తికి తన స్వంత శక్తి కేంద్రం ఉంటుంది. దీనినే చక్రం అంటారు. అటువంటి మార్గాలు మానవ శరీరంలో దాదాపు 72వేలు ఉన్నాయి. చక్రాలు శక్తిని స్వీకరించి మనసులో ఓ దివ్యకాంతని నింపుతాయి. అనంతరం ఈ శక్తి నాడీ మార్గాలగుండా వివిధ అవయవాలకు ప్రవహిస్తుంది. కాంతి యొక్క పరిమాణం మరియు శక్తి సమీకరణ చక్రం వద్ద కేంద్రీకృత శక్తి మీద ఆధారపడి ఉంటాయి. శక్తి స్వీకరణకు చక్రాలను శుద్ధి చేస్తాయి మనిషి యొక్క భావోద్వేగాలు. సానుకూల తరంగాలను ఆవిష్కరిస్తుంది ఈ శక్తి. మనిషిలోని దివ్యకాంతి ఈ తరంగాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతికూల సమాచారాన్ని స్వీకరించే విధంగా ప్రతికూల భావోద్వేగాలు చక్రాలను అమర్చుతాయి. తద్వారా అపరిశుద్ధ శక్తి ఒంట్లోకి ప్రవేశిస్తుంది, ప్రవహిస్తుంది. చక్రాల పనితీరు కేవలం శరీర భాగాలను ప్రభావితం చేయడమే కాకుండా వారి వారి కర్మలను, భవిష్యత్తును సైతం ప్రభావితం చేస్తాయి. కాంతిరూపంగా కానీ, ఉష్ణరూపంగా కానీ, అయస్కాంత రూపంకానీ శక్తి ఉంటుంది. కానీ ఇది సమస్త శక్తులకు మూలమైన దైవశక్తిగా ప్రస్ఫుటమవుతుంది.

దివ్య కళ్యాణ వైభోగాన్ని తనివితీరా తిలకించడానికి మయాసురుడు అనేక సాంకేతిక యవనికలను రూపొందించి ఏర్పాటు చేశాడు. గాలి -నీరు-అగ్ని-ఆకాశం-అణువులు మరియు కిరణాల సిద్ధాంతం ఆధారంగా ఈ యవనికలు పనిచేస్తాయి. మయాసురుడి ఈ సృజనాత్మకత ఊహాతీతంగా, అసామాన్యంగా ఉంది.

ప్రథమ అంతర కేంద్రం సహస్రార చక్రంగా కనిపిస్తుంది. శ్వేతకమలము సహస్ర పూరేకులతో ఇరవై వరుసలలో రూపొందించబడి ఉన్నది. ప్రతీ వరుస అర్థశత శ్వేత, రుధిర, పీత, కృష్ణ మరియు హరితవర్ణ పూరేకులు కలిగి ఉన్నది. బాహ్యాపార స్వర్ణవర్ణంలో ఉండి పూర్ణ చంద్రరూపాన్ని తనలో ఇముడ్చుకుంటుంది. ఇందులో వారి వారి భార్యలతో దేవాసురులు కొలువై ఉన్నారు. అసురులు ఆధ్యాత్మికులు, అభౌతికులు, దివ్యులు, చైతన్యులు, శస్త్ర చికిత్సా నిపుణులు, ప్రతికూల ఆలోచనాపరులు. సురులు దైవికులు, దివ్యులు, పవిత్రులు, సూర్యజనితులు, సూర్యారాధకులు, సానుకూల ఆలోచనాపరులు.

ద్వితీయ అంతర కేంద్రం ఆజ్ఞాచక్రంగా కనిపిస్తుంది. మూడోనేత్రం స్థాయిలో ఉంటుంది ఈ ఆరవ ప్రధాన వృత్తం. ఈ చక్రం పవిత్ర దేవర్షులను, మహర్షులను, రాజర్షులను మరియు మునులను వారి వారి భార్యలతో కలిగి ఉంటుంది.

తృతీయ అంతర కేంద్రం హృదయ చక్రంలా కనిపిస్తుంది. స్వచ్ఛమైన చిత్తానికి, ఉనికికి, జ్ఞానానికి మరియు ఆనందానికి ఆసనంగా ఉంటుంది. ఈ పంచమ ప్రధాన వృత్తం. విశ్వకేంద్రానికి ఏ మాత్రం వేరుకాదు. శరీరంలోని ఈ కేంద్రం. అష్ట దిగ్పాలకులు, ధర్మదేవతలు వారి వారి భార్యలతో ఈ చక్రంలో కొలువై ఉంటారు.

చతుర్థ అంతర కేంద్రం అనాహత చక్రంలా కనిపిస్తుంది. ఇది ద్వాదశ పూరేకులతో కూడిన దూసర కమలంవలె ఉండే చతుర్థ ప్రధాన వృత్తం మనిషి హృదయ స్థానంలో వెన్నుపూసలా సరిగ్గా మధ్యలో ఏర్పాటై ఉంటుంది. నాలుగు మహారాజ్యాల స్వచ్ఛ మరియు చైతన్య రూపాలను కలిగి ఉంటుంది ఈ చక్రం.

పంచమ అంతర కేంద్రం మణిపూర చక్రంలా కనిపిస్తుంది. ఈ స్థానంలో రుధిర వర్ణంలో దశ పుష్పరేకులను కలిగిన రత్నములుండే స్థానం ఇది . అక్రమ చర్యలను, హింసను. ఈర్ష్యను మరియు అసంభాషనాత్మక ప్రతికూలతలను త్యజించిన సర్వగణాలు కొలువై ఉండే చక్రం ఇది.

శష్టమ అంతర కేంద్రం స్వాధిష్టాన చక్రంలా ఉంటుంది. ఆరు పూరేకులు కలిగిన ద్వితీయ ప్రధాన వృత్తం ఇది. యక్ష, కిన్నెర, కింపురుష, అశ్విని, సిద్ధ, అప్సరస, గంధర్వులను సర్వులూ కొలువై ఉండేది ఈ కేంద్రంలోనే.

అందరికన్ననూ మహోన్నతులు, దివ్యులు, మహితాత్ములు, మహిమానిత్వులు, అజేయులు, అఖండులు, నాగులు.

గంధర్వులు ఒక ప్రత్యేక సమూహంగా కొలవబడుతారు. వీరి ఆవాసం ఆకాశం. పవిత్ర సోమరసానికి కాపలా కాయడమే వీరి కర్తవ్యం. అన్నింటిలోకి అత్యుంతమమైన ఔషధంగా సోమరసం ఖ్యాతి పొందింది.

సప్తమ అంతర కేంద్రం మూలాధార చక్రంలా కనిపిస్తుంది. ఇది నాలుగు పూరేకుల ఆకారంలో ఉంటుంది. ఆనందము, ఉత్సాహము, సంతోషం, నిగ్రహము, ఏకాగ్రత వంటి మానసిక స్థితులకు సంబంధించిన కేంద్రం ఇది. ఈ కేంద్రం అతిథులందరికీ ఆతిథ్యమిస్తుంది.

వృత్తాకార మండప రూపకల్పనలో, నిర్మాణంలో, అలంకరణలో నిమగ్నమై ఉన్నాడు విశ్వకర్మ. పుష్పాలంకరణ ముగ్ధ మనోహరంగా ఉన్నది. అతి సహజమైన నానావర్ణపుష్ప శోభాలంకృతమవుతున్నది కళ్యాణ మండపం.

ఆహ్వానితులందరూ వారి వారి దివ్య రథాల్లో వస్తుంది నందీశ్వరుడు చూస్తున్నాడు. వారందరికీ ఎదురెళ్లి సాదరంగా స్వాగతం పలికి వారిని గౌరవించాల్సిన అవసరం ఉన్నది. ఆయుర్వేద పితామహుడు. విమాన సాంకేతికత వృద్ధికర్త అయిన మహర్షి భరద్వాజుడు నందీశ్వరునికి అతి సన్నిహితుడు. యంత్ర సర్వస్వం అను విమాన సాంకేతికతకు సంబంధించిన గ్రంథాన్ని రచించిన గ్రంథకర్త ఆయన ఆలోచనలు వైమానిక శాస్త్రంపై ప్రభావవంతమైన ముద్రను వేశాయి. సూర్య మరియు వాయు శక్తులతో విమానాలను ఎలా అదృశ్యం చేయాలో కూడా అందులో చర్చించాడు. కావున నందీశ్వరుడు ఆయన సహకారం కోరదలచి ఆయనను ప్రార్థించాడు. ఆకాశంలో పంచస్థానాలలో నిర్వహించబడే కైలాస వాయుస్థావరాల్లో విమానాల బాధ్యతలను భరద్వాజ మహర్షికి ఇచ్చాడు నందీశ్వరుడు. ఊర్ధ్వ, అధోలోకాల నుండి కైలాసానికి చేరుకోడానికి ఆకాశంలో మొత్తం **50,15,19,800** విమాన మార్గాలున్నాయి.

గాలి యొక్క సుడిగాలిని చిత్తు చేయగల విమానాలు రేఖాపథంలో అవరోహిస్తాయి. సూర్యకిరణాల నుండి ఏర్పడిన సుడిగాలిని చిత్తు చేయగల విమానాలు కక్ష్యపథంలో అవరోహిస్తాయి. అభిఘాతంచేత సుడిగాలిని చిత్తు చేయగల విమానాలు చిత్రపథంలో అవరోహిస్తాయి.

విమానాలకు విద్యుద్దీపాలు అమరి ఉంటాయి. కావున అవి వందమైళ్ల దూరంలో ఉన్నా కనిపిస్తాయి. ప్రమాదాలను నివారించాలంటే సానుకూల నియంత్రణ అవసరముంటుంది. ఈ విషయంలో అష్ట దిగ్గజాల సహాయం తీసుకొమ్మని నందీశ్వరునకు సూచించాడు భరద్వాజ మహర్షి. వాటికి రెక్కలుంటాయి కావున అవి తలుచుకున్న చోటుకు ఎగురగలుగుతాయి. శక్తికి, హుందాతనానికి, జాగ్రత్తకు నిలువెత్తు ప్రతిబింబాలు ఈ అష్టదిగ్గజాలు గాలి వలన ఎటువంటి ప్రమాదం సంభవించకుండా అతిథులు కళ్యాణానికి కైలాసానికి సురక్షితంగా చేరుకునేందుకు అష్టదిగ్గజాలతో పాటు దేవకన్యలు తోడుగా ఉంటారు. కైలాసం యొక్క దివ్య వైభవాన్ని అతిథులు విమానంలో నుండే చూసి అమితాశ్చర్యపోతారు.

ఇలా విమానంలో కైలాసానికి చేరుకున్న ప్రథమ దంపతులు కర్దమమహాముని మరియు దేవహూతి, దంపతులు. ప్రసూతికి అగ్రజురాలు దేవహూతి. సతి తల్లి ప్రసూతి. పరమశివుడి అర్ధాంగి సతి.

నందీశ్వరుడు, భరద్వాజ మహర్షి మరియు అష్ట దిగ్గజాలు వారిని సాదరంగా ఆహ్వానించారు. వారికి మనసారా స్వాగతం పలికారు. కైలాసం యొక్క మేరుపర్వతం చుట్టూ గరుడ, హంస. స్వర్ణ రథాల మరియు అసంఖ్యాక సాంకేతిక వాహనాల విహారం ఓ మహాద్భుత దృశ్యంగా కానవస్తుంది.

వాతావరణం శీతలంగా ఉన్నది. పిల్ల తెమ్మరెలు మృదువుగా వీచి హాయిని గొలుపుతున్నాయి. దేవ, యక్ష, ముని, గంధర్వ, మరియు అసుర కన్యల సందడి మహాకోలాహలంగా ఉన్నది. ఆహ్వానకర్తలు ఆహ్వానితులు ధరించిన పట్టుపీతాంబరాలు, వజ్రవైఢూర్యాలు, గ్రైవేయకాలు, కటివలయాది ఆ భూషణాలతో కళ్యాణ మండపం వెయ్యిరెట్లు అధిక కాంతులతో శోభాయమానంగా ప్రకాశిస్తోంది. పుష్పాలు , ఫలాలు కలిగిన మహావృక్షాలు మంచు చేత కప్పబడి ఉన్నాయి. “శతకొంభి” గా ఖ్యాతిగాంచిన బ్రహ్మ ఆవాసమైన వేరు శిఖర కేంద్రాన్ని వారంతా వీక్షించకలుగుతున్నారు. ఈ శాంతి కౌంభి కోటి యోజనాలు విస్తరించి ఉంది. దీని అష్టదిక్కులలో అష్ట దిక్పాలకుల ఆవాసాలున్నాయి. ఈ ఆవాసాలు సైతం శతకొంభి

వలనే ఉన్నాయి.

కైలాసంపై మంచువర్షం కురుస్తున్నది. పాకశాలలో కావలసిన అవసరాలను, చేయాల్సిన ఏర్పాట్లను కామధేనువు మరియు ఇతర గోవులలో సహా కల్పతరువు చూస్తున్నది.

కైలాసం అంతటా రుధిర, స్వర్ణ వర్ణ పుష్పాలతో ఓ ఉద్యానవనంలా ఉంది. అద్భుతమైన రహదారులను, మహాద్భుతమైన సెలయేళ్ళను, సరస్సులను, అసామాన్యమైన వారధులను వంతెనలను మొదలైన వాటిని చూడవచ్చు.

హంసల ఈత, పక్షుల కూత, కొంగలరాత, కుందేళ్ల ఆట, చిలుకల మాట, సెలయేళ్ల హొయలు, గాలుల లయలు, ఓంకార నాదంతో సమ్మిళితమై మనసుకు ఆహ్లాదాన్ని చేకూర్చుతున్నాయి.

బ్రహ్మ, సరస్వతులను మోసుకెళ్లే పవిత్ర విమానం-హంస విమానం సర్వకాల సర్వావస్థల్లోనూ ఈ విమానం స్థిరంగా  ఉంటుంది. అగ్ని, గాలి, నీరు, ఆయుధాలు, విస్ఫోటకాలు ఏవీ కూడాను దీన్ని నిర్వీర్యం చేయలేవు. "లఘిమ" మరియు "గరిమ"ల రూపంలో కోరిన వేగంతో అదృశ్యంగా పయనించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ విమానం. సమతుల్యతకు, స్పష్టమైన ఐక్యతకు మరియు జీవితానికి ప్రతీక-హంస. అత్యున్నతమైన స్వచ్ఛతకు సూచిక-హంస. నీటి ఉపరితలంపై ప్రశాంతంగా ఈదుతూ వెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది.

శ్రీమహావిష్ణువు యొక్క వాహనం-గరుడ విమానం. ఈ విమానం స్వర్ణ దేహంతో, శ్వేత వర్ణముఖంతో రుధిర వర్ణ రెక్కలతో, గద్ద ముక్కుతో, దశసహస్ర సూర్యులను సైతం అడ్డుకోగల పరిమాణంలో గురుత్వానికి వ్యతిరేకంగా విహరించగల సామర్థ్యం ఉన్న విమానం. అదృశ్యమయ్యే సమర్థత కలిగినది. కృష్ణపర్వతంలా భారీగా ఉండి కాంతివేగంతో సమానంగా పయనించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. దివ్యపక్షి గరుడుడు మేరుపర్వతం యొక్క గగనాన శ్రీ మహాలక్ష్మితోపాటు విహరిస్తూ ఇప్పుడు ఎగురుతోంది. ఈ దృశ్యం అనన్యసామాన్యం. శ్వాసబంధిత అద్భుతం. గరుడ విమానం దిగుతున్న సమయంలో కైలాసంపై శ్రీమహావిష్ణువు కుముద కుసుమ శృంగార పుష్పాలను, శ్రీ మహాలక్ష్మి కమల పుష్పాలను పోటాపోటీగా కురుపిస్తున్నారు.

అత్యంత క్లిష్టతరమైనది 'శకున' విమానం. ఇది కూడా ఓ మహాద్భుతవిమానం. ఈ విమానం కొన్నిసార్లు కనిపిస్తుంది. కొన్నిసార్లు అదృశ్యమవుతుంది. కొన్నిసార్లు పర్వతశిఖరంపై దిగుతుంది. మరికొన్ని సార్లు ఆకాశంలో తేలియాడుతుంటుంది. ఈ విమానంలో దితి, అసురుల మాతృమూర్తియైన మూలపరాశక్తి, నందీశ్వరుడు, గంధర్వుల మాతృమూర్తియైన హంస. నాగులనబడే చతుర్దశ సహస్ర సంతానం కలిగిన కద్రు ఈ శకున విమానంలో విహరిస్తున్నారు. ఈ నాగులలో అతి ముఖ్యమైనవి - ఆదిశేషుడు, అనంతుడు, వాసుకి, అశ్వతారుడు, దేవదత్తుడు, ధనంజయుడు, ధృతరాష్ట్రుడు, గంధకుడు, గరళుడు, ఇళాపుత్రుడు, కంబళుడు, కర్కోటకుడు, కుళికుడు, మహాపద్ముడు, మహాశంఖుడు, మందకుడు, నహుశుడు, ఫణి, విపాసుడు, విషనాగు, శతధ్రువుడు, శంఖుడు, శంఖచూడుడు, శంఖశ్వేతుడు, శ్వేతుడు మరియు తక్షకుడు. వరణ గరుడుల తల్లి వినత, దానవుల తల్లి ధను, కలంకంజాసురుడి తల్లి కళిక, యక్షుడి తల్లి ఖస, పిశాచాల తల్లి క్రోధవశ, మౌనేయుడి తల్లి ముని, పులోమాసురుడి తల్లి పులోమా, సాగరుడిని వివాహం ఆడిన సోమతి తల్లి సోమతి  కైలాసంలో దిగుతున్నారు.

దశ సహస్ర సూర్యులకన్నా ప్రకాశవంతమైంది, అత్యంత శక్తివంతంగా దూసుకెళ్లే సామర్థ్యం కలిగినది, నీటిలో సైతం ప్రయాణించగల సామర్థ్యం కలిగినది, మయాసురుడిచే రూపొందించబడింది. - "త్రిపుర విమానం". సృష్టి, స్థితి లయకారులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. ఈ త్రిమూర్తులు ఆదిపరాశక్తి యొక్క హిరణ్యగర్భం నుండి వెలిశారు. ఆకాశాన ఉన్న అగ్నిగోళం నుండి విశ్వం ఆవిర్భవించింది. దేవతలందరికి తల్లి ఆమె. వేదాలకు మూలం ఆమె. వేదాల సృష్టికారిణి ఆమె. సూర్య సమప్రభా భాసరూపిణి ఆమె. శ్రవణ,వాక్కు, పఠనం మరియు లేఖనం వంటి వైదిక నైపుణ్యాలను నెలవు ఆమె. అనంతమైన ఆకాశానికి దేవత అదితి. బంధరాహిత్యానికి, అనంతత్వానికి, ధైర్యానికి నిలువెత్తు రూపం ఆమె. భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలకు అధినేత్రి ఆమె, విశ్వ ఉనికిని తెలిపే దివ్యకాంతి ఆమె. సకల జీవులలో చిత్తం ఆమె. సారతకు దేవత అదితి. శిష్టరక్షణ - దుష్ట శిక్షణ చేసే జగనాత్మ ఆమె. సహస్ర నామాలతో పూజించబడే దివ్యజనని ఆమె. ఆమె ఏకం, ఆమె అనేకం. సిరిసంపదలను, సౌభాగ్యాలను వరాలను ఒసిగే దివ్యమాత ఆమె, ఇంతటి తేజోవంతురాలు, శక్తివంతురాలు కైలాసంలో దిగుతుంది.

జ్వలిస్తున్న అగ్నిలా మహా గంభీరంగా, మహా తేజోవంతంగా ఉన్నది సప్తర్షి విమానం. ఈ విమానం కైలాసంపై పచార్లు చేస్తున్నా కొద్దీ "అతసి పుష్ప సంకాశం హార:నూపుర శోభితం" అంటూ నీలవర్ణ అసతి పుష్పవర్షం వీరిపై కురిసింది.

అసామాన్యమైన ప్రకాశంతో మేఘాలను చీల్చుకుంటూ వచ్చిన విమానం- 'ఇంద్ర విమానం'. మేఘాల వలె గర్జిస్తూ ఆకాశాన సంచరిస్తుంది. కైలాసంలో దిగుతున్నా కొద్దీ ఇంద్ర దేవుడు కదంబ పుష్పాలను, ఆయన భార్య ఇంద్రాణి కర్ణికార స్వర్ణవర్ణపుష్పాలను కురిపిస్తూ ఉన్నారు. అత్యంత సువాసనా భరితంగా ఉండి దివ్య పరిమాళాలను వెదజల్లుతున్నాయి పుష్పాలు.

సప్త హయములతో స్వర్ణకాంతులీనుతున్న ఆకాశంలో అసామాన్య వేగంతో దూసుకెళుతోంది "కేసర విమానం". నాలుగు బలమైన పాదరస పాత్రలను కలిగి ఉంటుంది ఈ విమానం. ఎపుడైతే ఈ పాదరసానికి సౌరశక్తి లేదా అగ్ని తోడవుతుందో విమానంలో ఉరుముల వంటి శబ్దాలు జనిస్తాయి. సూర్య భగవానుడు విమానాన్ని కైలాసంలో తిప్పుతుండగా శివపార్వతులపై జపాకుసుమ పుష్పవర్షాన్ని కురిపిస్తుండగా విశ్వకర్మ తనయ, మేఘాధి నేత్రి శరణ్యా దివ్య పారిజాత పుష్పాలను కైలాసం పై కురిపిస్తుంది.

వృత్తాకారంలో రెండు భాగాలుగా ఉన్న విమానం "సౌభ విమానం". ఈ విమానం వాయువేగంతో విహరిస్తుంది. ఈ విమానం కైలాసాన విహరిస్తుండగా యముడు నీలిపద్మపుష్పాలను, ఆయన భార్య యమి శ్వేతవర్ణంలో ఉన్న కుంద పుష్పాలను కైలాసంపై వెదజల్లుతున్నారు.

'లాస్య విమానం' చీకటి గగనంలో జ్వాలగా మెరుస్తూ ఉల్కలా ఎగిరిపోతోంది. ద్విసూర్యులకాంతితో ప్రకాశిస్తుంది. సురాసురిడిగా గుర్తింపు ఉన్నవాడు వరుణుడు. త్రివర్ణాలతో శోభాయమానంగా ఉన్న మాధవీలత పుష్పాలను వరణుడు, ఆయన అర్ధాంగియైన వరుణి పాతాళ రుధిర పుష్పాలను కైలాసంలో కురిపిస్తున్నారు.

పద్మరాగ రత్నాలతో పొదిగి ఉండి సూర్యకాంతి సమప్రభాసితమై చంద్రకిరణాల చల్లదనాన్ని కలిగి ఉంది "సూర్యధార విమానం". అగ్నిదేవుడు అవరోహిస్తూ పరమళభరిత వకుళ పుష్పాలను ఆయన భార్య స్వాహాదేవి మల్లిక పుష్పాలను కురుపిస్తున్నారు.

రజతంతో రూపొందించబడి వ్యాఘ్రచర్మ తొడుగుతో అగ్నిలా ప్రకాశిస్తూ మేఘ ఘర్జనలతో దూసుకెళ్తుంది "చిత్రకాయ విమానం". కైలాసాన పచార్లు చేస్తూ వాయుదేవుడు వకుళ పుష్పాలను, ఆయన సతీమణి భారతి పున్నాగ పుష్ప వర్షాన్ని కురుపిస్తున్నారు.

సర్వకాల సర్వావస్థల్లో ఎటువంటి వాతావరణానికి సైతం చలించనిది, ఎటువంటి పరిస్థితులనైనా తట్టుకుని నిలబడ కలిగినది "అశ్వినీ విమానం". కైలాసాన పచార్లు చేస్తూండగా సూర్యశరణ్యా దంపతుల పుత్రులైన అశ్వినులు, తన భార్య ఉషతో కలసి కొవిధార పుష్పాలను కురుపిస్తున్నారు.

నాలుగు వందల యోజనాల ఎత్తు, మహావైశాల్యంలో కృష్ణవర్ణంలో భీకరంగా ఉన్నది "గజవిమానం". కైలాసాన పచార్లు చేస్తూ ఈ విమానం నుంచి బంధూక పుష్పాలను కురిపిస్తున్నారు దేవతలు.

అవినాశకరమైంది, మహా ప్రకాశవంతమైంది "రుక్మవిమానం". అసుర గురువు శుక్రాచార్యుడు, ఆయన సతీమణి ఊర్జస్వతి మరియు అసురాధిపతి సురాసురుడు, ఆయన అర్ధాంగి మహారాణి అభ ఈ విమానంలో కైలాసానికి విచ్చేసారు.

అతలలోకాధిపతి నాముచి భార్య ధను, వితలలోకాధిపతి మహాజంభ భార్య శేవత, సుతలలోకాధిపతి బలి భార్య వింధ్యావళి, తలాతలలోకాధిపతి విరోచనుడి భార్య దేవాంబ, మహాతల లోకాధిపతి కేసరి భార్య అంజన, రసాతల లోకాధిపతి విప్రాచిత్తి భార్య సింహిక మరియు పాతాళ లోకాధిపతియై కాలనేమి భార్య మానసదేవి ఈ దివ్య రుక్మవిమానంలో ఆసీనులై ఉన్నారు. వీరంతా కైలాసాన పచార్లు చేస్తూ మల్లిక, సుగంధరాజ పుష్పాలను బహుముచ్చటగా కురుపిస్తున్నారు.

మేఘాలవలె గర్జిస్తూ, రత్నాలతో పొదిగిన స్వర్ణకాంతితో అడ్డంకులన్నింటిని తొలగించుకుంటూ ప్రతిధ్వనిస్తూ గురుఖడు తన శక్తివంతమైన విమానంలో ఆసీనుడై ఆకాశాన విహరిస్తున్నాడు.

ఈ విమానంలో దైత్యాధిపతి కాళి, ఆతని సతీమణి విద్యాదేవి మరియు ఇతర అసురులు వారి వారి భార్యలతో కైలాసానికి విచ్చేస్తున్నారు. అజ్ఞాసుర అంజనుడు, అశ్వకాయనుడు, అయోముఖుడు, అరిష్టుడు, అరిష్టనేమి, అశ్వగ్రీవుడు, అద్భుతుడు, ఆర్యమానుడు, బకాసురుడు, భానుడు, బానాసురుడు, బర్బరాసురుడు, భూతసంతాపుడు, బేధాసురుడు, భాగుడు, చిత్రుడు, చక్రదుక్కుడు, భౌరశుడు, ద్విమూర్తుడు, ధరఘుడు, ధర్పుడు, ధీనుడు, ధూమ్రవంశ జాతుడు, ద్రవిధుడు, ద్వాపరుడు, ఏకచక్రుడు, ఇమాముడు, గజాసురుడు, గర్వష్టుడు, నీలహిండించి, హిరన్యకశిపుడు, ఇరన్యాక్షుడు, హయగ్రీవుడు, జరాసురుడు.జంభుడు. జయుడు, విజయుడు, హేతుడు, ఇళ్వలుడు, ఇందీవరుడు, ఇషుపుడు, కాలకేయుడు, కాలకుడు, కంభుడు, కపిళుడు, క్లనాభుడు, కైతవుడు, కాకాసురుడు, కర్ణవేష్టుడు, కేశి, క్రోధ హంత్రి, క్రోధవర్ధనుడు,కీతకుడు, కిర్మీరుడు, కిరాటసుడు, రథుడు, కోలివీర్య, కోనిశిరసుడు, కూకుడు, మనిమంతుడు, మోహనుడు, మోకళాసురుడు, మయాసురుడు మరింకెందరో అసురులు కళ్యానికి వచ్చేస్తున్నారు.

కైలాసంలో పచార్లు చేస్తూ వీరంతా సంపంగి, కుంద, పద్మ, కుముద పుష్పాలను వెదజల్లుతున్నారు.

అతి శక్తివంతమైన విమానంలో విహరిస్తున్నాడు చుకుడు. ఈ విమానంలో దానవులు వారి సహధర్మచారుణులైన పక, రాహు, రుగ్మి, మాయావతి, మధు, మేఘదుందుభి, సంకుశిర, శతధన్వ, సువిర, సువహ, సురత, సోమకాసుర, సౌందీకశ, సభరస, స్వర్భాను, సురపద్మన, తారక, త్రిపురాధిప తుహంధ, ఉదయుద, ఉత్కల, వల, వజ్రద్రుష్ట, వలీన, వల్మీక, విచిత్ర, విస్మయ, విలోభన, వికార, వష్కల మరియు వాతాపిలతో కైలాసానికి విచ్చేస్తున్నారు.

కృష్ణుగంధాన్వితమైన రజనీ గంధ పుష్పాలను, బకుల పుష్పాలను, చంపక పుష్పాలను కైలాసంలో పచార్లు చేస్తూ కురుపిస్తున్నారు.

సుమేరు పర్వతం యొక్క నైరుతి దిశ నుండి చల్లని పిల్లతెమ్మెరలు ఓంకారనాధం చేస్తూ కైలాసానికేగి శివపార్వతుల దివ్య చరణాల వద్ద వ్రాలుతున్నాయి.

ఆదిదేవులకు స్వాగత సూచకంగా కైలాసం అంతా మారుమ్రోగునట్లు సమస్త దేవగణాలు, రుద్రగణాలు, అష్టదిక్పాలకులు మరియు ఇతర దేవతలు ఓంకారాన్ని ఉచ్చరిస్తున్నారు. యక్షులు, గంధుర్వులు, కిన్నెరులు, కింపురుషులు, మరియు అప్సరసలు బహువర్ణ పుష్పాలను నిరంతరాయంగా కురుపిస్తున్నారు.

అప, ధృవ, సోమ, ధర, అనిల, అనల, ప్రత్యూష, మరియు ప్రభాసను అష్ట వసువులతో దేవర్షి నారదుడు, పర్వతుడు, విష్వవసుడు, తుంబురుడు, చిత్రసేనుడు, ఆదిత్యులు సైతం ప్రణవనాధాన్ని ఉచ్చరిస్తున్నారు.

అసురగురువు శుక్రాచార్యుడు, అసురాధిపతి సురాసురుడు, ఆయన అర్ధాంగి, మహారాని, అభలతో పాటు అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతాల మరియు పాతాళ లోకాధిపతులు ఇతర అసురలతో ఓంకారాన్ని ఉచ్చరణ చేస్తున్నారు.

కైలాసంలో ముఖాముఖి కలుసుకున్న అనంతరం వశిష్ట మహర్షి మరియు విశ్వామిత్ర మహర్షి మధ్య ఉన్న వైరం నిప్పు పై నెయ్యి వలె

కరిగిపోయింది. ఇరువురు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. కళ్యాణ మండప అలంకరణలో నిమగ్నమై ఉన్న మయాసురుడిని విశ్వకర్మను చూసి ఇరువురూ మహర్షులు ఆప్యాయతతో పలకరించారు. ఈ ఇరువురు శిల్పకళాచార్యుల నైపుణ్యానికి మంత్రముగ్ధులైనారు. వశిష్ట, విశ్వామిత్ర మహర్షులు విచ్చేసిన ఆహూతులందరూ ఈ శిల్ప మర్మజ్ఞుల కౌశల్యానికి అబ్బురపడ్డారు.

శివపార్వతుల కళ్యాణానికి కైలాసాన్ని అలంకరించిన తీరు చిన్నలు, పెద్దలు, అందరినీ విస్మయ పరుస్తోంది. ఆది దేవుడి వివాహం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కళ్యాణ వైభోగాన్ని తిలకించేందుకు అందరూ వెయ్యి కళ్లతో చూస్తున్నారు. కైలాస శోభను ఎంత చూసినా తనివితీరడం లేదు. శిల్పమర్మజ్ఞుల చాతుర్యానికి విస్తుపోక తప్పడంలేదు. అణువణువూ శిల్పాకళా నైపుణ్యమే. అడుగడుగూ ఆశ్చర్యమే. ప్రతీ ఆకారం ఓ అద్భుతమే. ప్రతి చోటా చతురుతే. ప్రతీ చర్యా ఓ చమత్కారమే. అద్భుతం. మహాద్భుతం, పరమాద్భుతం.

మహాదేవుడి వివాహ ఊరేగింపు మొదలయ్యింది. భైరవేశ్వరుడు దీనికి సారథ్యం వహిస్తున్నాడు. వ్యాఘ్రం వంటి దంతాలు, తీక్షణమైన కంటిచూపు కలవాడు. శరీరమంతా సర్పాలను ఆభరణాలుగా ధరించిన వాడు భైరవుడు కాల భైరవుడు, అసితంగ భైరవుడు, గుడ భైరవుడు, రురు భైరవుడు, క్రోధభైరవుడు, కపాల భైరవుడు, రుద్ర భైరవుడు మరియు ఉన్మత్త భైరవుడు అనునవి భైరవుడి అష్టదివ్యరూపాలు. వీరంతా వివాహ ఊరేగింపులో ఓంకార నాధాన్ని ఉచ్చరిస్తూ కళ్యాణ వేదిక వద్దకు నడుస్తున్నారు. నానావర్ణ పక్షులు, జంతువులు, సీతాకోకచిలుకలు, భ్రమరాలు, చివరకు చీమలు సైతం మహాదేవుని కళ్యాణ ఊరేగింపులో పాలు పంచుకున్నాయి.

వేలాదివర్ణ బిడాలాలు ఆనందంతో నాట్యం చేస్తున్నాయి. శునకాలు మొరుగుతూ ఒక వరుసలో ముందుకు వెళుతున్నాయి. ఓంకార నాధంతో పరమశివుడికి ప్రార్థనలు చేస్తున్నాయి. నక్కలు తోక ఊపుకుంటూ ఊళపెడుతూ, మర్కటాలు అటుఇటు లంఘిస్తూ, ఇలా వ్యాఘ్రాలు, సింహాలు, చిరుతలు, నెమళ్లు. పావురాలు, చటకాలు, రామచిలుకలు. భల్లూకాలు, అశ్వాలు, కచ్ఛపాలు, వరాహాలు, గజాలు, అన్నీ ప్రణవనాదాన్ని ముక్తకంఠంతో ఉచ్చరిస్తూ ఆనందమయ మనుసుతో ఊరేగింపులో నడుస్తున్నాయి.

వీటితో పాటు గంధర్వులు, ఉచ్ఛై శ్రవ అనబడే సప్త శిరములు కలిగిన ఎగిరే అశ్వం, నాగలోకం నుండి దాదాపు **2,400** జాతుల నాగులు ఊరేగింపులో పాల్గొన్నాయి. నాగులలో ముఖ్యమైనవి ఆదిశేషుడు, అనంతుడు, అశ్వతరుడు, అష్టీకుడు, ధనుంజయుడు, గంధకుడు, గరళుడు, ఇళాపుత్రుడు, కంభళుడు, కర్కోటకుడు, కుళికుడు, మహాపద్ముడు, మానసుడు, మందకుడు, నహుశుడు, ఫణి, పద్మనాభుడు, వాసుకి, విపాసుడు, విషనాగు, శత్రుడు, తక్షకుడు మరియు శంఖ శ్వేతుడు మొదలైన నాగులు ఓంకారోచ్చారణ చేస్తూ ముందుకు వెళ్తున్నారు.

ఈ నాగులను అనుసరిస్తూ నందీశ్వరుడు, దేవతలు, అసురులు, గంధర్వులు మరియు వారి వారి భార్యలు అంతులేని ఆనందంతో ఆడుతూపాడుతూ ముందుకెళ్తున్నారు. వీరితో పాటు మేరు, మహేంద్ర, మలయ, శ్వేత, శృంగవన, నిల, గంధమదన, నిశధ, దర్దుర్న, చిత్రకూట, అంజనాభ, పవిత్ర సోమగిరి మరియు వృక్షదేవతలు కూడా ఊరేగింపులో భాగస్వాములయ్యారు.

ఖగరాజైన గరుడుడు, జటాయువు, సంపతి, అరుణ, గండభేరుండ, ద్రోణ, పింగాక్ష, విబోధ, సుపుత్ర, సుముఖ మరియు కోయిలలు, నెమళ్ళు కూడా ప్రణవనాదాన్ని ఉచ్చరిస్తూ, పరమేశ్వరుడికి ప్రార్థనలు ఒసగుతూ ముందుకు కదులుతున్నాయి.

సౌందర్యానికి మూర్తీభవ రూపం అదితి. ఆకర్షణీయమైన ఆభూషణాలు ధరించి, శ్వేత వస్త్రాలలో మంగళకరమైన కాంతులు వెదజలుతున్న మహిమాన్విత. పుస్తకవీణాధారిణి, దేవతాకన్య, స్వర్ణారుణవర్ణరూపిణి అందమంత పోతపోసినట్టు కానవస్తోంది. నాసిక, కర్ణాభరణాలు, గ్రైవేయకాలు, మణివలయ, కటివలయం, కంఠాభరణాలు, వజ్రకిరీటం, కస్తూరీ తిలకం, అందమైన, మృదువైన కృష్ణకేశములు ఆమె సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. ఆమె చల్లనిచూపులు పవిత్రతకు, సమృద్ధికి, ఆధిపత్యానికి, ఐశ్వర్యానికి ప్రతీకగా ఉన్నాయి. కమలపుష్పధారిణియై శోభాయమానంగా కానవస్తోంది.

మూలపరాశక్తికి అనుజూరాలు అదితి పరాశక్తి. సౌందర్యానికి, ఆహ్లాదానికి, ఆనందానికి మూర్తీభవరూపం అదితి. ఆకర్షణీయమైన ఆభరణాలతో కాంతులీనుతోంది. నుదుటన కస్తూరీ, గంధ, కుంకుమలతో తిలకాన్ని ధరించింది. కర్ణాభరణాలు, కంఠాభరణాలు, నాసికా భరణాలు, లోలకాలు, గ్రైవేయకాలు, అందియులు మొదలైన అభరణాలు ధరించి చిరునవ్వులు ఒలికిస్తూ మహాప్రకాశవంతంగా కనిపిస్తున్నది. ఆమె షోడశహస్తిని, దివ్యాయుధధారిణి, వీణాధారిణి. ఆమె కిరీటం మహాశక్తిని మరియు ఆధిపత్యాన్ని సూచిస్తున్నాయి. ఆమె కిరీటంపై పడగ ఎత్తిన నాగదేవత వలె కొలువై ఉన్నది.

అదితి మరియు దితి దివ్యాశ్వాలను నడుపుతున్నారు. ఈ అశ్వాల శిరములు గాయత్రి, త్రిష్టుపా, అనుష్టుప, విశ్వ, పాంక్తి వృహతి మరియు ఉష్ణికల శిరములను పోలి ఉన్నాయి. ఈ సప్తాశ్వాలు భానుడి స్వర్ణరథాన్ని లాగుతూ ఉన్నాయి. ఈ సృష్టిలో ఆలోచనల్లా అతి వేగంగా ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉన్నాయి ఈ అశ్వాలు.

నీలి అంబరంలా ఉన్నాడు శ్రీమహావిష్ణువు. వజ్రాభరణాలతో ప్రకాశిస్తున్న శ్రీమహాలక్ష్మితో వివిధ ముద్రలతో నాట్యం చేస్తున్నాడు. బ్రహ్మదేవుడు సైతం ఊరేగింపులో శ్రీమహావిష్ణువుతో కాలుకదిపాడు. అసురాధిరాజైన సురాసురుడు తన భార్య మహారాణి అభతో బ్రహ్మవిష్ణువులకు తోడయ్యారు. ఇదే ఊపులో ఉత్సాహంతో దానవాధిపతియైన కాలాసురుడు తన భార్య విద్యావతితో కలిసి నడుము ఊపాడు. శ్రీమహావిష్ణువు, సురాసురుడు పరస్పరం స్నేహభావంతో ఆలింగనం చేసుకున్నారు.

దేవ, దానవ, అసుర, కిన్నెర, కింపురుషులు, దైత్యులు - ఇలా ప్రతీ ఒక్కరూ ఈర్ష్యాద్వేషరహితంగా, అహాన్ని విడనాడి, వ్యక్తిగత వైరాన్ని వదిలి ఆనందంగా ఆడుతూ, పాడుతూ ఓ మహాద్భుత వాతావరణాన్ని సృష్టించారు.

అదితి మరియు దితి చెరో పక్క నేతృత్వం వహిస్తుండగా విశ్వరవ, ఘోష, విశ్వార అపాల, ఆత్రేయి, కక్షీవతి, ఇంద్రాణి, కఖి, వతి ఘోష, సూర్య సావిత్రి, దక్షిణ ప్రజాపతి, వాగంభిరేణి, గష, శ్రద్ధ, కామయాని, యమి, శచి, పౌలొమి, సర్పరజని, ఊర్వశి, సికాత, నివవరి, రోమస, లోపాముద్ర, కతి, కలిపి మరియు బివిసి అను ఋషికలు ప్రణవనాదాన్ని స్వచ్ఛమైన మనసులతో ఉచ్ఛరిస్తూ ఊరేగింపులో నడుస్తున్నారు.

వశిష్టుడు, మరీచి, భృగువు, పులహుడు, అత్రి, ఆంగీరసుడు, క్రతుడు, కశ్యపుడు, గౌతముడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, జమదగ్ని, అగస్త్యుడు, గృత్సమదుడు, వామదేవుడు, కన్వుడు, పులస్త్యుడు, దక్ష ఊర్జుడు, స్తంభప్రణుడు, దత్తోళుడు, ఋషభుడు, నిశ్చరుడు, అర్వరివతుడు, కౌకుందిహి, కురుందుడు, దళముడు, శంఖుడు, ప్రవాహితుడు, మిత్రుడు, సమ్మితుడు, జ్యోతిర్తమయుడు, పృథుడు, కవ్యుడు, చైత్రుడు, వానకుడు, పివరుడు, హిరణ్యరోముడు, వేదశ్రీ, ఊర్థబాహు, వేదబాహు, సుధమనుడు, పర్జీన్యుడు, మహాముని ఉమేధుడు, విరాజుడు, హవిష్మతుడు, ఉత్తముడు, మధు, అభినమానుడు మరియు సహిష్ణుడులతో కలిసి దేవర్షి నారదుడు ఓంకారాన్ని ఉచ్ఛరిస్తూ ముందుకు కదిలాడు.

సృష్టికి ప్రథమ దంపతులైన మహారాజు స్వయంభు: మను, ఆయన అర్థాంగి మహారాణి శతరూప మరియు వారి పుత్రులు, పౌత్రులు, పుత్రికలు, పౌత్రికలతో కర్దమ మహాముని మరియు దేవహుతి జత కలిసి ఓంకారనాదం చేస్తూ కళ్యాణ మండపం వైపు నడవసాగారు.

కళ్యాణానికి విచ్చేసిన ఆహూతులందరూ ఈర్ష్యాద్వేషాలను మరిచి, శతృత్వాలను మరిచి, స్వచ్ఛమైన మనసుతో, స్నేహశీలి భావనతో పరస్పరం ఆనందాన్ని పంచుకుంటూ, ప్రేమాప్యాయతలను పంచుకుంటూ, ఒకరిని ఒకరు గౌరవించుకొంటూ, సరదా కబుర్లతో, నవనవోన్మేషమైన చిత్తంతో, గుండెనిండా అభిమానాన్ని నింపుకొని కళ్యాణ వేడుకలో భాగస్వాములవుతున్నారు.

వారంతా వారి భౌతిక శరీరాలను మరిచి ఆత్మైకరూపులుగా ఒక్కటై కలిసికట్టుగా సోదరభావంతో మెలగుతున్నారు. వారంతా ఇప్పుడు ఆత్మస్వరూపులు. వారి వారి కర్మల ఫలితంగా ఆత్మలు తదనుగుణ శరీరాలను ధరిస్తాయి. ఈ శరీరము ఓ అద్భుతము. జననమరణాలు కాదనలేని వాస్తవాలు. వారి వారి కర్మలను బట్టి మరుజన్మలో ఆత్మకు తదనుగుణ శరీరం లభిస్తుంది. ప్రస్తుత జీవితం ఓ వాస్తవమని వారికి తెలుసు. శ్వాస ఓ వాస్తవం. జీవితం ఓ వాస్తవం. జననం ఓ వాస్తవం. మరణం ఓ వాస్తవం. పునర్జననం ఓ వాస్తవం. దైవ సామ్రాజ్యము ఓ వాస్తవం. అసుర సామ్రాజ్యం ఓ వాస్తవం. సర్ప సామ్రాజ్యం ఓ వాస్తవం. మానవ సామ్రాజ్యము ఓ వాస్తవం. జల సామ్రాజ్యము ఓ వాస్తవం. పుష్ప సామ్రాజ్యము ఓ వాస్తవం. కాలం ఓ వాస్తవం. గగనకాంతి ఓ వాస్తవం. వాయు తెమ్మెరలు ఓ వాస్తవం. సముద్రం ఓ వాస్తవం. అగ్ని ఓ వాస్తవం. భూభ్రమణం ఓ వాస్తవం. నక్షత్ర సామ్రాజ్యం ఓ వాస్తవం. చలనంలో ఉన్న అంతరిక్షం ఓ వాస్తవం. పాలపుంతల ప్రకాశం ఓ వాస్తవం. సౌరవ్యవస్థ యొక్క చలాచనాలు ఓ వాస్తవం. సూర్యశక్తి ప్రసరణ ఓ వాస్తవం. నిత్యమూ కక్ష్యలో కదిలే చంద్రుడు ఓ వాస్తవం. పంచభూతాలు ఓ వాస్తవం. దైవం పట్ల ప్రేమభావం ఓ వాస్తవం.

వారందరికీ భగవంతుని పట్ల ప్రేమ ఉన్నది. బంధం లేదు. భగవంతుడియందు ప్రేమ పవిత్రమైనది, భగవంతుడి ప్రేమ పవిత్రమైనది. అది నిస్వార్థంతో కూడుకున్నది. ప్రతిఫలాపేక్ష లేనిది. పరమేశ్వరుడు వారందరినీ ప్రేమిస్తాడు అక్కడున్న వారందరికీ తెలుసు. ఆయన సర్వాంతర్యామి. ఆయన సర్వశక్తిమంతుడు. ఆయన పవిత్రుడు. ఆయన సత్యవంతుడు. ఆయన సత్యవ్రతుడు. ఆయన దయామయుడు. ఆయన సంపూర్ణుడు. ఆయన ఆనంద స్వరూపుడు. ఆయన బంధరహితుడు. ఆయనే అసామాన్య వాస్తవం. భగవంతుడు నిరాకారుడు. ఆయన అన్నింటా ఉన్నాడు, అంతటా ఉన్నాడు, అందరిలోనూ ఉన్నాడు. దర్భపోచ నుంచి బ్రహ్మ వరకు, సకల చరాచరజీవులలో ఉన్నది ఆయనే.

కావున, ఆయనతో సంభాషించడం చాలా కష్టం. మనిషికి ఉన్న పరిధుల మూలాన రూపంలేనిదే దేనిని విశ్వసించడు. మనిషి దేవుడిని రూపాలతో, నామాలతో కొలుస్తాడు. వైదిక సంప్రదాయం మహోన్నతమైనది. ఆ భగవంతుని దరికి చేరుటకు పూజ లేదా ఆరాధన అనునది ఓ దివ్యమైన మార్గం. అక్కడున్న వారందరూ శివుడికి దగ్గరగా ఉన్నారు. మహాదేవుడి సమక్షంలో ఉన్నదందుకు వారంతా ఉప్పొంగిపోతున్నారు. వారి ఆనందానికి అవధులు చెరిగిపోయాయి.

వారందరూ కోరుకునేది ఆ దేవదేవుడి దివ్యాశ్శీస్సులు. వారంతా ప్రణవనాద మంత్రోచ్చారణతో ఆ దివ్య మంగళస్వరూపుడికి దగ్గరవ్వాలని ఉబలాటపడుతున్నారు.

కైలాస పర్వతశ్రేణి సమస్త రకాల ఆభరణాలతో, వజ్రాలతో, వైఢూర్యాలతో వృక్షాలతో, లతలతో, జంతువులతో సుదివ్యంగా అలరారుతోంది. భ్రమరీనాదాలతో, కోయిలల కూతలతో, నెమళ్ళ నాట్యవిన్యాసాలతో, సంపూర్ణమైన వాస్తవానికి ప్రతిబింబమైన ఓంకారనాదంతో కైలాసం మార్మోగుతోంది.

అద్భుతాలలోకెల్లా అద్భుతం చోటు చేసుకుంటోంది కైలాసాన. మొట్టమొదటిసారి సురేశ్వరులు, అసురేశ్వరులు కపట రహితంగా, మత్సరరహితంగా, ద్వేషరహితంగా, వైరభావరహితంగా ఒక్కచోట ఉన్నారు. వారిరువురి మధ్య స్నేహభావం బీజం నాటుకుంది. శ్రేయోకాంక్ష మొగ్గతొడిగింది. ఆప్యాయత జనించింది. ప్రణవనాదం దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనిస్తోంది. సురాసురుల మధ్య భౌతిక, సామాజిక, ఆధ్యాత్మిక బంధాలు ఏర్పడ్డాయి. సత్యం, నిజాయితీ, అహింస, బ్రహ్మచర్యం, పరిశుద్దత, సంతృప్తి, నిరాడంబరత్వం, సహనం, నిస్వార్థత మొదలైన సద్గుణాలు కొత్త చిగుళ్ళు తొడిగాయి.

ఆ మహాదేవుడు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాడు. సహస్ర సూర్యులసమప్రభాభాసితంగా ప్రకాశిస్తున్నాడు. ఆయన ధరించిన కర్ణలోలకములు జిగేలుమంటున్నాయి. ఆయన ధరించిన వస్త్రాలు మరియు ఆభరణాల మెరుపులకు నక్షత్రాల మెరుపు బోసిపోతోంది. శిరస్సున అష్టమిచంద్రుడు వెలిగిపోతున్నాడు. ఓంకార దివ్యనాదవ్యాప్తిని సూచించే శంఖాన్ని ఒక చేత, జలం నిండియున్న కమండలాన్ని మరోచేత,

శక్తిసూచకమైన త్రిశూలాన్ని నాల్గవ చేత ధరించి ఓ సంపూర్ణుడిగా దర్శనమిస్తున్నాడు పరమేశ్వరుడు.

సప్త శ్వేతశ్వ స్వర్ణరథంపై ఆసీనుడై ఉన్నాడు శివుడు. నందీశ్వరుడు సారథియై రథాన్ని నడుపుతున్నాడు. అష్టసహస్ర కోటి ఆహ్వానితులతో కళ్యాణ మండపం కళకళలాడుతోంది. దేవాసురులందరూ వివాదాలు మరిచి కలిమిడిగా కూర్చున్నారు. ఎక్కడ కూడా ఏ చిన్నపాటి అసంతృప్తిగానీ, ఆందోళనగానీ లేదు. అహం, గర్వము, ద్వేషము, క్రూరత్వము, కామము, హింస, ఆగ్రహము, దోషభావము, ప్రతీకార భావము మచ్చుకైననూ గోచరించడం లేదు. అందరూ ఆనందంగా వేడుకను ఆస్వాదిస్తున్నారు.

కళ్యాణము అనగా మంచిదని, సుందరమైనదని, ఆమోదయోగ్యమైనదని, మంగళమైనదని, లాభదాయకమైనదని, పవిత్రమైనదని మొదలైన సమనార్థకాలు వస్తాయి. వధువు, వరుల వివాహాన్ని కూడా 'కళ్యాణం' అని అంటారు. వివాహంతో పురుషుడు సంపూర్ణత్వాన్ని సంతరించుకొంటాడు. తాను ఒనర్చే, సంకల్పించే ప్రతీకార్యంలోనూ భార్య సహకారం, చేయూత లభిస్తాయి. జీవితంలో మహోన్నతమైన స్థాయికి ఎదగడానికి వివాహం ఓ పరమ దివ్యసోపానంగా పనిచేస్తుంది.

వివాహక్రతువులో రెండు ఘట్టాలు ప్రధానంగా ఉంటాయి. వధువు యొక్క తల్లిదండ్రులు మరియు వరుడి మధ్య సంవాదం మొదటిది. ప్రాణిగ్రహణం, సప్తపది మరియు మంగళసూత్ర ధారణ సమయంలో వరుడి చేత మంత్రాలను శాస్త్రోక్తంగా ఉచ్ఛరింపచేయడం రెండవది. వధువుతో సఖ్యతగా నడుచుకుంటానని, ఆమె బాధ్యత వహిస్తానని, ఏ లోటూ రాకుండా చూసుకుంటానని ప్రథమ ఘట్టంలో వధువు తల్లిదండ్రులకు అభయమిచ్చే, విశ్వాసమిచ్చే ప్రమాణం వరుడు మంత్రబద్ధంగా చేస్తాడు.

బ్రహ్మదేవుడు ప్రధాన పురోహితుడు. ఆయనతో సహా సప్తర్షులు, బృహస్పతి మరియు శుక్రాచార్యుడు త్రివిష్టోమాన్ని బృందంగా పఠనం చేస్తున్నారు.

పార్వతిని వీక్షిస్తూ పరమశివుడు ఈ విధంగా పలికాడు... "ఇంతకాలం మనం పరస్పరం దూరంగా ఉన్నా ఇప్పుడు ఒక్కటయ్యాం. ఇకముందు ఏకమనస్కులమై, ఏకాత్ములమై ముందుకు సాగుదాం. సృష్టియజ్ఞంలో, విశ్వపాలనలో ఒక్కటై నడుచుకుందాం. అందరితో సహృదయంగా మెలగుదాం. సత్సంతానానికి జన్మనిద్దాం. సర్వజీవుల సంక్షేమానికి కంకణబద్ధులమవుదాం".

"ఈ క్షణం నుంచి మీరు ఏర్పరిచిన దివ్యమార్గంలో నడుస్తాను. మీ అడుగులో అడుగునై నడుస్తాను. మీ సహచర్యమే ఊపిరిగా జీవిస్తాను. సర్వకాల సర్వావస్థల్లోనూ మీతో కలిసి ఉంటాను.మీ పాదసేవకే నా జీవితాన్ని అంకితం చేస్తాను"అని స్పందించింది పార్వతి.

పరమేశ్వరుడు తన పీఠంపై నుంచి లేచి పార్వతిని కనులారా వీక్షిస్తూ తన వామహస్తంతో ఆమె దక్షిణహస్తాన్ని చేబూని ఇలా అంటున్నాడు.. "నీ చేతిని గ్రహించాను. నిన్ను నా భార్యగా స్వీకరిస్తున్నాను. ఇకపై నీ సర్వబాధ్యతలు నావే. ఇరువురం కలసి వైవాహిక జీవితాన్ని ప్రేమాప్యాయతలతో, సుఖసంతోషాలతో, సత్సంతానంతో ఆనందంగా గడుపుదాం. నింగిసాక్షిగా, నేలసాక్షిగా, అగ్నిసాక్షిగా, నీరుసాక్షిగా, వాయుసాక్షిగా, భగవంతుడిసాక్షిగా, బంధుగణాలసాక్షిగా, ఇక్కడికి విచ్చేసిన ఆహూతుల సాక్షిగా, శ్రేయోభిలాషుల సాక్షిగా నీ చేతిని నేను గ్రహిస్తున్నాను. నిన్ను నా జీవిత భాగస్వామిగా మనసారా స్వీకరిస్తున్నాను".

వివాహం సందర్భంగా పార్వతి తన హృదయాన్ని పరమేశ్వరునకు అర్పిస్తున్నట్టు "పాణిగ్రహణ" తంతు తెలుపుతుంది.

పరమేశ్వరుడు పవిత్ర మంగళసూత్రాన్ని చేతపట్టుకొని ఇలా అంటున్నాడు... "ఇది పవిత్ర మంగళ సూత్రం. నీకు, నాకు మధ్య బంధాన్ని ముడివేసే ఓ పవిత్ర సూత్రం. మన ఈ వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని కోరుకుంటున్నాను". పార్వతి మెడలో మూడుముళ్ళువేస్తూ ..."మొదటి ముడి భార్యభర్తల మధ్య ఐక్యతకు సూచిక. రెండవ ముడి ఇరుకుటుంబాల మధ్య బాంధవ్యానికి సూచిక. ఇక మూడవ ముడి నీ రక్షణకు, మనకు కలిగే సంతానానికి సూచిక"అని చెబుతూ మూడుముళ్ళు వేసాడు శివుడు.

మంగళ వాయిద్యాల హోరులో మాంగళ్యధారణ ముగిసింది. నానావిధ బీజములను అర్పించే క్రతువు 'పరిణయ హోమము'. ఈ బీజాలు మన అహాన్ని సూచిస్తాయి. సారవంతమైన పోషకాలతో నిండిన భూమిలో బీజం నాటితే ఏ విధంగా అది మొలకెత్తి వృక్షమై పూలను, కాయలను, ఫలాలను ఇస్తుందో అదే విధంగా "అహం" అనే బీజం మనసులో నాటుకుంటే అది ఓ మహావిషవృక్షంగా అవతరిస్తుంది. వేయించిన లేదా ఉడకబెట్టిన బీజం ఎప్పుడూ మొలకెత్తదు. కావున, మనం మన అహాన్ని బీజరూపంలో అగ్నికి ఆహుతిస్తాము. మన జీవితాలు మానసికంగా, శారీరకంగా ప్రక్షాళన అవ్వడానికి మనం యజ్ఞగుండం చుట్టూ కూర్చుంటాం. చాలా సందర్భాలలో మనము ప్రత్యేకమైన హోదా కోసం, గౌరవం కోసం పరితపిస్తుంటాం. అందరిలో ముఖ్యులుగా ఉండడానికి ఇష్టపడతాం. అందరూ మనల్నీ ఆశ్రయించాలని కోరుకుంటాం. మనదే పైచేయిగా ఉండాలని ఆశిస్తుంటాం. మన మాటే నెగ్గాలని మూర్ఖపు వాదనలు చేస్తుంటాం. ఫలితంగా మనశ్శాంతిని కోల్పోతాం. ఈ మనశ్శాంతిని సముపార్జించుటకే హోమక్రతువును నిర్వహించడం జరుగుతుంది. దైవమే ప్రథముడు. దైవమే ముఖ్యుడు. దైవమే చైతన్యం. దైవమే జీవితచోదకుడు. దైవమే నీతిబోధకుడు. దైవమే కార్యకారకుడు. మన శ్వాస, మన ధ్యాస, మన చిత్తం, మన విత్తం, మన ధైర్యం, మన స్థైర్యం అంతా ఆ దైవమే. మనం కేవలం నిమిత్తమాత్రులం. అందుకే ఏ పని చేసినా దైవాధీనంగా చేయాలి. దైవ సమర్పణగా చేయాలి. కార్యం విజయవంతంగా చేసింది మనం అయినా చేయించింది ఆ పరమాత్మే అన్న భావజాలాన్ని పెంపొందించుకోవాలి. ఈ విధంగా చేయడం మూలాన అహం నశించి ఆత్మప్రక్షాళన జరుగుతుంది. ఇదే మనశ్శాంతికి మార్గం. ఇదే ఉన్నతికి మార్గం. పార్వతి చేతిని తన చేతపట్టుకొని యజ్ఞగుండం చుట్టూ ప్రదక్షిణలు గావిస్తున్నాడు పరమేశ్వరుడు. అనంతరం తూర్పుముఖాన చూస్తూ ఇరువురూ ఇలా ప్రమాణాలు చేస్తున్నారు.

" ఓ దివ్య తరుణీ! నన్ను నీ భర్తగా మనసారా స్వీకరించావు. శివుడు 'సామం' అయితే నీవు 'ఋక్కు'వి. మన వైవాహిక జీవితం

సుఖసంతోషాలతో, శాంతిసౌభాగ్యాలతో, సంతానంతో వర్ధిల్లుగాక"! అని శివుడు ప్రతిజ్ఞ చేశాడు.

"మనం పరస్పరం ప్రేమపూర్వక హృదయాలతో మసలుకొందముగాక! మన ఇష్టాలను, కష్టాలను, సుఖాలను, దుఃఖాలను పరస్పరం పంచుకొందము గాక! మన వైవాహిక జీవితాలలో మాధుర్యం ప్రవహించుగాక"! అని పార్వతి ప్రతిజ్ఞ చేసింది.

బ్రహ్మదేవుడ మంత్రపఠనం చేస్తుండగా శివపార్వతులు ఏడగులు వేస్తూ "సప్తపది" ఘట్టాన్ని పూర్తి చేస్తున్నారు. మొదటి అడుగు పోషణకు, రెండవ అడుగు శక్తికి, మూడవ అడుగు సౌభాగ్యానికి, నాల్గవ అడుగు ఆనందానికి, ఐదవ అడుగు సత్సంతానానికి, ఆరవ అడుగు దీర్ఘాయుష్షునకు, ఏడవ అడుగు సౌహార్ధతకు సూచికగా నూతన వధూవరులు యజ్ఞగుండం చుట్టూ ఏడు ప్రదక్షిణలు అనగా సప్తపది గావించారు.



F37 http://sivkishen.wikia.com/wiki/File:Parvati_Kalyan.jpg

అనంతరం ఇరువురూ పుష్పహారాలు పరస్పరం మార్చుకున్నారు. బ్రహ్మదేవుడు సూర్యుని ధ్యానిస్తూ జలాన్ని సమర్పిస్తూ చేస్తూ శివపార్వతులకు ధృవదక్షిణను చూపిస్తున్నాడు. ధృవదక్షిణ మాదిరే వధూవరులు వారి ప్రమాణాలను, బాధ్యతలను దృఢంగా నిశ్చయించుకున్నారు.

"వశిష్ఠ మహిర్షి నక్షత్రంతో అరుంధతి నక్షత్రం అనుబంధితమై ఉన్నట్టే నేను కూడా నా భర్తతో అలాగే ఉంటాను" అని పార్వతి ప్రమాణం గావించింది.

అంతరిక్షాలు స్థిరంగా ఉన్నట్టే, అవని స్థిరంగా ఉన్నట్టే, పర్వతాలు స్థిరంగా ఉన్నట్టే, సమస్త విశ్వం స్థిరంగా ఉన్నట్టే నా భార్య కూడా నా కుటుంబంలో స్థిరంగా ఉండాలి" అని చెప్పాడు పరమశివుడు.

"నీవు ధృవతారవు! నీలో దృఢత్వం, స్థిరత్వం కానవస్తోంది. నీవు ఇక శాశ్వతంగా నాతో ఉండిపొమ్ము" అని వచించాడు మహదేవుడు.

పార్వతి లలాటంపై చేయిని పెడుతూ పరమేశ్వరుడు ఇలా అంటున్నాడు.... "గౌరవనీయులైన ఆహూతులారా! పార్వతి ఇప్పుడు అత్యున్నత స్థానాన్ని పొందింది. ఆమె ఇప్పుడు ఓ సామాన్య స్త్రీ కాదు. ఆమె లోకేశ్వరి! ఆమె ఇప్పుడు నా ధర్మపత్ని! ఆమె పరమేశ్వరి. కావున, మీరందరూ ఇక్కడి నుంచి వెళ్ళేముందు ఆమెను మనసారా ఆశీర్వదించ ప్రార్థన".

బ్రహ్మదేవుడు కలగజేసుకొని... "పార్వతి ఇప్పుడు పరమేశ్వరుడి కులధర్మపత్ని. పరమశివుడి గృహిణి. ఆమె ఓ ఆదర్శ అర్థాంగి. "కార్యేషు దాసి" - ఇంటికి సంబంధించిన విషయాలన్నింటినీ సరిదిద్దే ఇల్లాలు. "కరణేషు మంత్రి"- భర్తకు చేదోడు - వాదోడుగా ఉంటూ మంత్రి వలె సూచనలు, సలహాలిచ్చే సహధర్మచారిణి. "భోజ్యేషు మాత" - ఆకలి తీర్చే తల్లి వంటిది. రూపేషు లక్ష్మి-"శ్రీమహలక్ష్మి" వంటి రూపం కలది. "శయనేషు రంభ" భర్త యొక్క భౌతిక వాంఛలు తీర్చడంలో రంభ వంటిది. "క్షమమేషు ధరిత్రి" - భూదేవి అంతటి సహన గుణం కలది. " షట్ ధర్మయుక్తా" - ఈ ఆరు లక్షణాల దివ్యరూపమే పార్వతి".

శివుడి గురించి చెబుతూ బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు... "మానవుడి కన్నా అధికుడు మహాదేవుడు. ఒక సాధారణ మానవుడికి ఉండే జాలి, దయ, క్రోధం, కామం వంటి లక్షణాలు, బలహీనతలు శివుడు కూడా కలిగి ఉన్నాడు. మానవ మరియు మానవాతీత శక్తుల అపూర్వ సంగమ స్వరూపం-సర్వేశ్వరుడు. మానవుడిగా ఆయన ఓ ప్రేమికుడు, నృత్యకారుడు, యోధుడు మరియు వేటగాడు. మానవాతీతుడిగా ఆయన ఓ భగవంతుడు, సకల వరప్రదాత".

పార్వతీపరమేశ్వరుల జంట నయనమనోహరంగా ఉంది. నూతన వధూవరులుగా అందరికీ కనువిందు చేస్తున్నారు. ధనుర్బాణ ధారియై, రెక్కలు కలిగిన మనిషిగా, దివ్యప్రేమకు ప్రతిరూపమైన కామదేవుడు జీవించి వచ్చాడు. శివుడు ప్రసాదించిన వరం కారణంగా పునర్జీవియై విచ్చేసాడు. కామదేవుడిని మళ్ళీ సజీవుడిగా చూసిన రతీదేవి ఆనందం అవధులు దాటింది. కృతజ్ఞతా పూర్వకంగా పార్వతీపరమశివులకు పాదాభివందనం గావించింది రతి.

"కామేషు మిచ్చాచర" అని పలికాడు పరమేశ్వరుడు. "కామేషు మిచ్చాచర" అంటే ఏమిటో తెలుసుకోగోరి కరమ మహాముని వంక చూసింది దేవహుతి. కరమ మహాముని ఇలా చెప్పనారంభించాడు... "కామము" అనగా కోరిక అని అర్థం. మరో మాటలో చెప్పాలంటే ఇంద్రియ వాంఛ అని అర్థం. కోరికలలో అతి తీవ్రమైంది, బలీయమైంది లైంగిక వాంఛ. కాబట్టి కామము అనగా లైంగిక వాంఛ అని కూడా చెప్పవచ్చు. "మిచ్చాచర" అనగా లైంగిక వాంఛను తీర్చుకోనడానికి తప్పుడు మార్గాలు ఎంచుకోకూడదని అర్థం. కామము ఓ అసామాన్యమైన శక్తి. అది ప్రేమను ఆశిస్తుంది. అంతరంగంలో అనుభవించే తీవ్ర అనుభూతి కామం. ప్రేమ ఓ దివ్యానుభూతి. నిస్వార్థ ప్రేమ నిర్వచనీయ దివ్యానుభూతి. ఈ ప్రపంచంలోకి అడుగిడిన శిశువు చూపించే ప్రేమ నిస్వార్థమైంది. ఆ శిశువు మనసులో, చిత్తంలో, నవ్వులో స్వచ్ఛమైన ప్రేమ తొణికిసలాడుతుంది. శిశువు ఎదుగుతున్నా కొద్దీ సమాజ రీతులను అవగాహన చేసుకుంటూ ఉంటాడు. భయం, స్వార్థం, ఈర్ష్య, ద్వేషం, క్రోదం వంటి విషభావాలు నెమ్మదిగా మనసులో నాటుకుంటాయి. ఇక్కడ మొదలవుతుంది అవసరానికి ప్రేమ. అవసరం తీరిన అనంతరం తిరస్కారం. ప్రతిఫలాపేక్ష లేకుండా చూపించేదే స్వచ్ఛమైన ప్రేమ, నిస్వార్థప్రేమ. ప్రేమకు ఎల్లలు లేవు. ప్రేమకు నియమాలు లేవు. అరిషడ్వర్గాలను దనుమాడగలిగిన మానవుడిలో అమృతతుల్యమైన ప్రేమ చిగురిస్తుంది. ఇది సాధన ద్వారా సాధ్యపడుతుంది".

పరమశివుడు దర్భపోచను తీసుకొని, ఓంకారనాదాన్ని ఉచ్చరిస్తూ గంధపు పిష్టములో వేసింది చూసిన దేవహుతి దాని గురించి వివరించమని కర్దమ మహామునినిమళ్ళీ వేడుకుంది.

"దేవహుతి! దర్భపోచను గరికపోచ అని లేదా దుర్వపోచ అని అంటారు. దీనిని సంప్రదాయ పూజా విధానాలలో ఉపయోగిస్తుంటారు. దీనిలో అనేక ఔషధ గుణాలున్నాయి. శ్వాస కోశ, ఉదర, మూత్రకోశ సంబంధిత రుగ్మతలలో, లైంగిక వ్యాధులలో, క్రిముల ద్వారా సంక్రమించే వ్యాధులలో దీనిని విరివిగా వాడుతారు. దుర్వలో శక్తి ఉంది. ఇది శరీరంలోకి శక్తిని జొప్పిస్తుంది. సాధారణంగా హెూమానికి ఉపయోగించే సమిధలను దుర్వతో కడతారు. ఫలితంగా ఆ సమిధల యొక్క సుగంధ పరిమళాలు పరిరక్షితమవుతాయి. వాటిల్లోని ఔషధ గుణాలు సురక్షితంగా ఉంటాయి" అని దుర్వ ప్రాముఖ్యతను దేవహుతికి వివరించాడు కర్దమ మహాముని.

ఆహూతులందరికీ పరమేశ్వరుడు చతుర్దశ రకాల రుద్రాక్షలను కానుకగా ఇచ్చాడు.

రుద్రాక్ష యొక్క ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని వివరించమని కర్దమ మహామునిని కోరింది దేవహుతి.

"శక్తికి, ప్రశాంతతకు సూచికగా రుద్రాక్షలను ధరిస్తాడు మహాదేవుడు. మేషరాజు అష్టపాదుడు, మేషరాణి సురప్రియలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుద్రాక్షలను ఎల్లప్పుడూ తన ఒంటిపైనే ఉంచుకుంటాడు మహేశ్వరుడు. దక్షప్రజాపతి శిరోప్రతిరోపణము కోసం మేష దంపతులైన అష్టపాద మరియు సురప్రియ వారి శిరములను స్వచ్ఛందంగా సమర్పించారు. తత్ఫలితంగా వారిని 'రుద్రాక్ష' గా తన శరీరంపైనే ఆభరణాలుగా ధరిస్తున్నాడు పరమేశ్వరుడు" అని దేవహుతికి వివరించాడు కర్దమ మహాముని.

ఆహ్వానితులకు బిల్వపత్రిని సైతం కానుకగా ఇవ్వడాన్ని చూసి దాని ప్రాశస్త్యాన్ని తెలపమని కర్దమ మహామునిని ఆసక్తిగా అడిగింది దేవహూతి.

"మూడు దళాలను కలిగి ఉన్న దానిని బిల్వం అంటారు.ఇది పరమశివుడికి ప్రీతిపాత్రమైనది. త్రిమూర్తుల సూచిక ఇది. వాతము, పిత్తము మరియు కఫముల వల్ల కలిగే రుగ్మతలను అధిగమించడానికి ఈ పత్రము తమో, సత్వ మరియు రజో అను త్రిశక్తులను కలిగి ఉంటుంది. బిల్వపత్రి స్పర్శతో మనిషిలో సానుకూల శక్తులు పెంపొందుతాయి. పరమేశ్వరుడి త్రినేత్రాలకు సూచిక బిల్వం. త్రిశూలధారికి బిల్వంతో అర్చన ఒసగడం వలన గత మూడు జన్మలలోని సర్వపాపములు తొలగిపోతాయి.

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం!
త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం!!

ఎవరైతే శివపార్వతులకు బిల్వపత్రంతో భక్తిశ్రద్ధలతో కూడి అర్చన ఒనరుస్తారో వారు సకల అఘాల నుండి విముక్తులై ఆధ్యాత్మిక శక్తులను సంతరించుకుంటారు. పరమేశ్వరుడికి బిల్వంతో చేసే పూజ వలన భయంకరమైన కర్మలన్ని తృటిలో శమించిపోతాయి.

"లక్ష్మ్యాశ్చ స్థాన ఉత్పన్నం మహాదేవ సదాప్రియం
బిల్వ వృక్షం ప్రయచ్ఛామి ఏకబిల్వం శివార్పణం
దర్శనం బిల్వ వృక్షస్య స్పరనం పాపనావనం
అఘోరపాప సంహారం ఏక బిల్వం శివార్పణం"

అని దేవహూతికి బిల్వప్రాశస్త్యాన్ని వివరించాడు కర్దమ మహాముని పరమశివుడు రుద్రాక్ష మరియు బిల్వంతో పాటు విబూదిని కూడా పంచుతున్నాడు. వాతం వలన కలిగే **81**రోగాలను, పిత్తం వలన కలిగే **64**రోగాలను, కఫం వలన కలిగే **215** రోగాలను నయం చేస్తుంది విబూది. గోప్రాశస్త్యాన్ని కూడా తెలపడం జరిగింది.

మహాదేవుడు ఇస్తున్న ఈ కానుకలను అందరూ దివ్య ప్రసాదంగా స్వీకరిస్తున్నారు. ఈ కానుకలు అందరి చిత్తాలను పరిశుద్ధం చేస్తున్నాయి. నందీశ్వర విరచిత "నంది గ్రంథామృతం"ను తన దివ్యహస్తాలతో ఆవిష్కరించింది పార్వతి. గ్రంథావిష్కరణ గావిస్తూ..."ఈ గ్రంథం పవిత్రమైన మార్గాన్ని చూపిస్తుంది. దివ్యత్వ సాధనకు ద్వారం వంటిది ఈ పవిత్ర గ్రంథం. ఈ గ్రంథ రచనా కార్యం జీవితానికి అమృతధారవంటిది. శర్కర కన్ననూ తీపిగా, దధి కన్ననూ రుచికరంగా, మధువు కన్ననూ మధురంగా ఉండాలి జీవితం. ఈ గ్రంథంలో ఇమిడ్చిన సర్వశాస్త్రాలు ఈ దివ్య మాధుర్యాన్నే సమస్త జీవులకు పంచుతాయి. మహోత్కృష్టమైన జ్ఞానార్జనకు సాధకుడు తననుతాను దేవదేవుడి పాదాలకు సమర్పించుకోవాలి. ప్రతి ఒక్కరు జ్ఞాన పిపాసులే. జీవితం యొక్క మహోన్నతమైన లక్ష్యాన్ని తెలుసుకోగోర ఆరాటం ఉన్నవారు సరైన ఆధ్యాత్మిక గురువును ఆత్మసమర్పణా భావంతో ఆశ్రయిస్తే ఫలితం ఉంటుంది, ఫలితంగా అజ్ఞానమనే అంధకారం తొలగిపోయి జ్ఞానమనే కాంతి ప్రసరితం అవుతుంది. జ్ఞానార్జనకు ఇది మార్గం" అని అందరినీ ఉద్దేశించి పార్వతి తన సందేశాన్ని ఇచ్చింది.

పార్వతీదేవిలో ఆప్యాయత తొనికిసలాడగా నందీశ్వరుని చూసి..."నందీశ్వరా! ఈ దివ్యపరిణయానికి విచ్చేసిన ఆహూతులకు వేదాల ఆవశ్యకతను, వాటి ప్రాముఖ్యతను విడమరచి చెప్పుము" అని కోరింది.

నందీశ్వరుడు సాష్టాంగ నమస్కారం గావిస్తూ... "ఓం నమఃశక్తి ! నీవు వైవాహిక జీవితాలలో సుఖసంతోషాలను నింపేదానవు. అవివాహిత స్త్రీలకు భర్తలను ప్రసాదించేదానవు. దయచేసి ఈ శుభదినాన్ని లోకమంతటా "శివరాత్రి" పర్వదినంగా వేడుక జరుపుకునే సౌభాగ్యాన్ని కలిగించు" అని పార్వతిని వేడుకున్నాడు.

వివాహానికి విచ్చేసిన ఆహుతులందరికీ కూడా ఈ ప్రతిపాదన సముచితంగా అనిపించింది. అందరూ ముక్త కంఠంతో "ఓం నమఃశివాయ", "ఓం నమఃశక్తి!" అని ఉచ్చరిస్తుండటంతో వారందరి అభిమతం అర్థం చేసుకున్న పార్వతీ పరమేశ్వరులు తమ కళ్యాణ దినాన్ని "శివరాత్రి"గా ప్రకటించారు. ఈ పర్వదినాన ఎవరైతే భక్తిశ్రద్ధలతో శివనామాంకిత ధ్యానం చేస్తారో వారంతా సకల పాపముల నుంచి విముక్తులవుతారు అంతేగాక జనన మరణ చక్రం నుంచి కూడా విముక్తి పొందుతారని పరమేశ్వరుడు ప్రకటించాడు.

ఈ ప్రకటనతో అందరూ అమితానందపడ్డారు. వారి ఆనందం అవధులు దాటింది. ఈ ఆనంద సమయంలో వారంతా భక్తిపాటలు పాడుతూ, భజనలు చేస్తూ తన్మయులై నర్తిస్తున్నారు. ఈ ఆనంద కోలాహలం ముగిసిన అనంతరం నందీశ్వరుడు వేదాల గురించి వివరించనారంభించాడు....."అత్యంత పవిత్రమైనవి వేదాలు. 'వేదము' అంటే విజ్ఞానము. వేదము అంటే జ్ఞానము. వేదము అంటే శాస్త్రము. ఋషుల నామాలు, సృష్టి విషయాలు, ప్రకృతి నియమాలు, ప్రవర్తనా సరళి మొదలైనవి వేదాలలో ఉంటాయి. సంప్రదాయాలు మరియు పండుగలకు సంబంధించినది కల్పము. గ్రహారాధనకు సంబంధించినది నక్షత్రము. ఆచార నియమాలకు సంబంధించినది వైతనము. యజ్ఞక్రతువునకు సంబంధించినది సంహిత. శత్రు సంహారానికి సంబంధించినది అంగీరసము. క్షుద్రవినాశనానికి సంబంధించినది శాంతి.

విగ్రహారాధన గురించి, వర్ణవివక్ష గురించి, బాల్యవివాహము గురించి వివరించ వేదాలు. జీవితంలోని సర్వవిషయాలకు సంబంధించిన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కలిగి ఉంటాయి వేదాలు. సామాజిక, న్యాయ, గృహ మరియు మత నియామాలు పొందుపరుచుకొని ఉంటాయి. జీవితాలను ప్రక్షాళన చేసుకోవాలనుకునే వారికి నిర్వివాద మార్గదరి..గా ఉపయోగపడుతాయి. ప్రతీ ఒక్క వేదము సంహితలు, బ్రహ్మణాలు, ఆరణ్యాకాలు మరియు ఉపనిషత్తులు అను నాలుగు భాగాలుగా విభజించబడింది.

నాలుగు వేదాలలోకెల్లా అత్యంత ముఖ్యమైనది ఋగ్వేదం. ఆ భగవంతుడి యొక్క శక్తి, మహిమలు,ఔదార్యం మరియు సౌందర్యం వంటి లక్షణాలను స్తుతిస్తాయి ఋగ్వేద మంత్రాలు. ఏ భక్తుడు భగవంతుడిని ఋగ్వేద మంత్రాలతో స్తుతిస్తాడో అతడు ఆ దేవదేవునకు ప్రీతిపాత్రుడౌతాడు. ఋగ్వేదము 10మండలాలు, 1017సూక్తాలు 11ఉపమంత్రాలను కలిగి ఉంటుంది. ఇవి మొత్తం 10,600 అనువాకాలను కలిగి ఉంటాయి. ఈ అనువాకాల ఎనిమిది అష్టకాలుగా విభజించబడింది. ప్రతి ఒక్క అష్టకం ఎనిమిది అధ్యాయాలను కలిగి ఉంటుంది. ఈ అధ్యాయాలు ఉపఖండాలుగా విభాజితమై ఉంటాయి. ప్రతీ మండలం ఓ ఋషి లేదా ఆయన శిష్యుల కృషి. భగవంతుడికి సలిపే ప్రార్థనలు సూక్తాలు. విశిష్టుడు, మేధధితి, దేవహుతి, బ్రహ్మదితి, పర్వతుడు, నారదుడు, మను, వైవస్వతుడు, మౌన కశ్యపుడు మొదలైన వారు ప్రధాన ఋషులు. భగవంతుని స్తుతించే మంత్రాలు 33. ఇవి అష్టవసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆధిత్యులు, ప్రజాపతి మరియు వషట్కరుడు. మిగిలిన మత్రాలు సోముడిని, అంతరిక్షాన్ని, పృథ్విని, పురుషుడిని, హిరణ్యాగర్భుడు మొదలైన వారికి వాటికి సంబంధించినవి. ఇవన్నీ గాయత్రీ ఛందస్సులో ఉన్నాయి. మరో ఛందస్సు జగతి. అగ్నిని ఆవాహన చేసే ప్రార్థనతో మొదలవుతుంది ఋగ్వేదం.

"అగ్నిమిళే పురోహితం యజ్ఞస్య దేవ వృత్విజం! హోతారం రత్నధాతమమ్" అనునది అగ్నికి సంబంధించిన ప్రార్థన.

సకల జీవరాశుల ప్రాణాధారం అగ్ని. సమస్త జీవులకు మరియు ప్రకృతికి మూలాధారం - అగ్ని. శక్తి స్వరూపం- అగ్ని. చలన స్వరూపం- అగ్ని. అగ్ని పుట్టించే వేడి వలననే మానవులు, జంతువులు, వృక్షాలు మనుగడ సాగిస్తున్నాయి. వృక్షాలు మానవాళికి ఉపయోగకరంగా ఉండటానికి కారణం అగ్ని. ఈ అగ్ని మూలానే వృక్షాల్లో హరితపత్రం కాపాడబడుతోంది. దీని మూలానే వృక్షాలు స్వీయ ఆహార ఉత్పత్తి చేసుకోగలగుతున్నాయి. మానవులు, జంతువులు కదలగలుగుతున్నారంటే, చరించగలుగుతున్నారంటే అందుకు కారణం-అగ్ని. జీవులలో తేజస్సు ప్రతిఫలించ గలుగుతుందంటే అందుకు కారణం-అగ్ని. అగ్ని లేకుంటే అంతా నిస్తేజమే. అగ్నియే శక్తి అగ్నియే తేజస్సు అగ్నియే వికాసం. అగ్నియే అంతర్జ్వలనం. సమస్తం అగ్నియే. సమస్తం అగ్ని స్వరూపమే. అంధకారాన్ని అంతమొందించి చైతన్యకాంతిని ప్రసరించేది అగ్నియే. అటువంటి అగ్ని యజ్ఞగుండంలో దధిని స్వీకరించి స్వర్గం దిశగా ఎగుస్తుంటాడు. సమస్త ప్రకృతిలో అడుగడుగునా, అణువణువునా నిండి ఉన్నది అగ్నియే.

సకల దేవతా సృష్టికర్త, పితామహుడు-ఇంద్రుడు. ఆయన దేవతలకు,పురుషులకు మహారాజు. స్వర్గాధిపతి.సమస్త జీవులు ఆయన గుప్పిట్లోనే ఉంటాయి. అగ్నిని మరిపించు గ్రీష్మ ఋతువు అనంతరం వరుణుడు చిరుపలుకరింత నిర్వచించలేని ఆనందాన్ని, ఆహ్లాదాన్ని తెస్తుంది.మరణం అనంతరం మళ్ళీ జనించినంత అనుభూతిని పంచుతుంది.సముద్రపు నీరు ఆవిరై ఆకాశానికేగి, ఘనీభవించి, మేఘాల్లా రూపుదాల్చి అవనిని ముద్దాడబోవు సమయంలో దానవ, దైత్య, రాక్షసాది గణాలు అడ్డుపడాతాయి.అప్పుడు ఇంద్రుడు తన వజ్రాయుధంతో వారిని మెరుపువలె దనుమాడగా అందరూ తోకముడుచుకుని తుర్రు మనగానే తన శీతల గుణంతో పుడమి దాహాన్ని తీర్చుతాడు వరుణుడు.

విజ్ఞానానికి కారకుడు సోముడు.సర్వశక్తులు కలబోసుకుని ఉన్నవాడు. సమస్తశోభను అంతర్నిబిడం చేసుకొని ఉన్నవాడు. అవని, ఆకాశం, జలం, వృక్షాలు, పర్వతాలు మొదలైన వాటన్నింటిలో ఉపస్థితుడై ఉన్నవాడు. ప్రకృతి నియమాలను క్రమపద్ధతిలో పెట్టేవాడు, ఉంచేవాడు. సంతతిని సౌభాగ్యాన్ని కలుగజేసేవాడు. వ్యాధులను నశింపజేసేవాడు. పవిత్రమైన శక్తిగా జీవులకు మార్గనిర్దేశకత్వం చేసేవాడు.

మరో మహోత్తరమైన, మహోన్నతమైన వేదం-సామవేదం. ఇది 460మంత్రాలతో నాలుగు భాగాలను కలిగి ఉంటుంది. 'సామము' అనగా మాధుర్యం అని అర్థం. సామవేదంలోని మంత్రాలను సంగీతస్వరాలుగా వాడుతారు. ఈ సంగీత స్వరాలన్నీ దాదాపు ఋగ్వేదంలో నుంచి జనించినవే. పరమ పవిత్ర మంత్రములు కలిగిన వేదమిది. యజ్ఞవిధిని నిర్వహించే సమయంలో సోమరసాన్ని క్షీరము మరియు ఇతర ద్రవ్యాలతో మిళితం చేసి యాజ్ఞికులు సామవేద మంత్రాలు పఠిస్తూ అగ్నిదేవుడుకి సమర్పిస్తుంటారు.

మరో మహోత్కృష్ట వేదం-యజుర్వేదం. ఇది నలభై అధ్యాయాలు కలిగి ఉంటుంది. హోమాదికాల నిర్వహణ సమయంలో యజుర్వేద మంత్రాలను సైతం పఠిస్తుంటారు. వేదంలో ఋగ్వేద ఋషులతో పాటు శుశ్రుతుడు, యజ్ఞవల్క్యుడు, అసురి మొదలైన ఋషులు ప్రముఖులు. గాయత్రి, బ్రాహ్మి, జగతి, నిశ్రిత్‌గాయత్రి, అర్చిగాయత్రి, విరాట, త్రిష్టుప్ మొదలైన ఛందస్సులలో ఈ యజుర్వేద మంత్రాలున్నాయి. ఋగ్వేదం కన్ననూ యజుర్వేదంలో భగవంతుల సంఖ్య అధికం. ఋగ్వేదంలో వలెనే రుద్రుడు కూడా ఇక్కడ ప్రముఖుడిగా కనిపిస్తాడు. విష్ణువు, యజ్ఞప్రజాపతి సైతం కొలవబతారు. ఇక్కడ పురుషుడు స్తుతించబడుతాడు. ఈ పురుషుడే ప్రకృతి విధాత. అలాగే రుద్రనమకం మారుతాల గురించి సూక్ష్మాతి సూక్ష్మంగా వివరిస్తుంది. ఈ సమస్త చరాచరప్రపంచం మారుతాలమయం. సృష్టిలో జీవి ఉనికికి కారణం మారుతాలు. మారుతాలు లేనిదే కాలగమనమే లేదు. జీవి మనుగడే లేదు. అణుపరమాణువుల గురించి చెబుతుంది చమకం. ఇక చివరి ముఖ్యమైన వేదం-అథర్వణ వేదం. ఇది 670 మంత్రాలను కలిగి ఉంటుంది. ఇందులోని కొన్ని మంత్రాలు ఋగ్వేద మంత్రాలను పోలి ఉంటాయి.మిగిలిన మూడు వేదాల కన్నా సంపూర్ణంగా అతీతమైనది ఈ వేదం. ఇందులో దధి, క్షీరము, తండులముద్దలు, జలంతో మిళితం చేసిన సోమరసాన్ని భగవంతుడికి సమర్పిస్తారు. ఈ సోమరసాన్ని దర్భపోచల మీద, నేల మీద పితృదేవుల మరియు భగవంతుడి ఆసనాల మీద చిలకరిస్తారు" అని నాలుగు వేదాలను వాటి ప్రాశస్త్యం గురించి ఆహూతులకు వివరించాడు నందీశ్వరుడు.

నందీశ్వరుడి వివరణకు కడుసంతసించిన శివుడు ఆయనకు ఆకులు, పుష్పాలతో చేసిన 'భంగ్' అనే ఔషధ గుణాలు మెండుగా ఉన్న పదార్థాన్ని బహుమతిగా ఇచ్చాడు. ఈ 'భంగ్' అనే పదార్థం నాడీ రుగ్మతలను, చర్మవ్యాధులను, గాయాలను సమర్థవంతంగా నయం చేస్తుందని ప్రతీతి. ఆహూతులందరికీ భంగ్ పంచిన అనంతరం సేవిత శివాని విరచిత "ఆగమగ్రంథం"ను ఆవిష్కరిస్తూ... "ఈ గ్రంథం కేవలం ఓ వ్రాతప్రతి కాదు. ఆలయ నిర్మాణ రూపకల్పనకు సంబంధించి నిర్దుష్టమైన, అర్థవంతమైన ప్రాయోగిక విషయాలు కలిగిన గ్రంథం" అని గ్రంథ

వైశిష్ట్యాన్ని అందరికీ తెలిపాడు కళ్యాణ శివుడు.

విశ్వకర్మ వంక ఆనందంగా చూసాడు పరమేశ్వరుడు. "గ్రామ నిర్మాణానికి, పుర నిర్మాణానికి, క్లిష్టతరమైన ఆలయ నిర్మాణానికి, గృహ నిర్మాణానికి, కార్యాలయ నిర్మాణానికి, భవన నిర్మాణానికి ఇలా అనేక రకాల నిర్మాణానికి సంబంధించిన అనేక విషయాలు ఈ గ్రంథంలో పొందుపర్చబడి ఉన్నాయి. ఈ నిర్మాణాల రూపకల్పన మీద, నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతీ చిన్న విషయాన్ని అత్యద్భుతంగా, అందరికీ అర్థమయ్యే విధంగా ఈ గ్రంథంలో పొందుపర్చింది సేవిత శివాని. ఇకపై ఇది ఆలయ నిర్మాణంలో ప్రామాణిక గ్రంథంగా ఖ్యాతి చెందుతుంది" అని పరమేశ్వరుడికి పాదాభివందనం గావించి ప్రకటించాడు విశ్వకర్మ.

ఈ పర్యాయం మహాదేవుడు మయాసురుని చూశాడు. సంపూర్ణ భక్తిప్రపత్తులతో మయాసురుడు శివపార్వతులకు సాష్టాంగ నమస్కారం చేసి ఇలా చెప్పసాగాడు..... "వాస్తుశాస్త్ర పరిశోధనలో సేవిత శివాని సల్పిన కృషి ప్రశంసనీయం. గణితము, భుగోళ శాస్త్రము, సూర్యుడి ప్రభావాలు, అయస్కాంత క్షేత్ర ప్రభావాలు, దిక్కులు, శక్తిక్షేత్రాలు, శక్తి కేంద్రాలు, పంచభూతాలు- ఇలా ఆలయ నిర్మాణానికి కావాల్సిన ప్రతీ విషయాన్ని ఈ గ్రంథంలో క్షుణ్ణంగా విపులీకరించింది సేవిత శివాని. ఆమె నిజంగా ప్రశంసార్హురాలు" అని మయాసురుడు పలికాడు. ఇంతటి ప్రఖ్యాత శిల్పకళా నిపుణులు, మర్మజ్ఞులైన విశ్వకర్మ మరియు మయాసురుల ప్రశంసలు పొందిన సేవిత శివాని ఆనందంతో కడు ఉప్పొంగిపోయింది. ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

దేవహూతి ప్రార్థనలకు ప్రసన్నుడైన పరమశివుడు తాను ఆర్ద్రా నక్షత్రపు రాత్రి స్వయంభూ లింగంగా వెలిసి జ్యోతిర్లింగంగా ఖ్యాతి గాంచుతానని ఆమెకు చెప్పాడు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలు పరమపావనంగా వెలసిల్లుతూ సర్వవేళలా భక్తులను బ్రోస్తూ ఉంటాయి.

సౌరాష్ట్రే సోమనాధంచ శ్రీశైలేమల్లికార్జునం!
ఉజ్జయిన్యామ్ మహాకాళి మోంకార మమలేశ్వరం!!
ప్రజ్వల్యాం వైద్యనాధంచ డాకిన్యాం భీమశంకరం!
సేతుబంధేతు రామేశం నాగేశం దారుకావనే!!
వారాణస్యాంతు విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే!
హిమాలయేతు కేదారం ఘృష్ణేంచ శివాలయే!!
ఏతాని జ్యోతిర్లింగాని సాయం ప్రాతఃపఠేన్నరః!
సప్త జన్మ కృతం పాపం స్మరణేన వినశ్యతి!!

సౌరాష్ట్రంలో సోమనాధుడిగా, కృష్ణానదీ తీరాన శ్రీశైలంలో మల్లికార్జునుడిగా, ఉజ్జయినిలో మహాకాళుడిగా, అమలేశ్వరంలో నర్మదానదీ తీరాన ఓంకార నాథుడిగా, దేవగఢ్‌లో వైద్యనాధుడిగా, సహ్యాద్రిలో భీమశంకరుడిగా, రామేశ్వరంలో రామలింగేశ్వరుడిగా, ద్వారకలో నాగేశ్వరుడిగా, వారణాసిలో విశ్వేశ్వరుడిగా, విశ్వనాథుడిగా, గౌతమీ నదీ తీరాన త్ర్యంబకుడిగా, మంచు పర్వతాలైన హిమాలయాల్లో కేదారేశ్వరుడిగా, ఎల్లోరా సమీపంలో ఘృష్ణేశ్వరుడిగా ఇలా ద్వాదశ రూపాలలో కొలువై ఉంటాను. ఎవరైతే జ్యోతిర్లింగ స్తోత్రాన్ని ప్రాతః సాయం కాలాలలో పఠిస్తారో లేదా కనీసం స్మరిస్తారో వారి సప్తజన్మ పాపాలు నశించిపోతాయి" అని దేవహూతికి చెప్పాడు శివుడు.

తన ప్రార్థనలను స్వీకరించినందుకు పరమశివుడికి కృతజ్ఞతలు చెప్పింది దేవహూతి శివ-శక్తి ఓ లీల.విశ్వంతో సహా సమస్త వాస్తవాలను నిర్వచించే మార్గం శివశక్తుల అవతారం. పార్వతిగా భౌతిక రూపం దాల్చింది ఆదిశక్తి. సృష్టి యొక్క జీవాల మధ్య జరిగే అంతశ్చర్యలను అనుభవించే విశ్వనాటకమిది తప్పితే మరొకటి కాదు. వైదిక జీవన మార్గాలను మరియు వాటి సంప్రదాయాలను నేర్చుకునే అవకాశాన్ని సృష్టించింది ఇది. దేవతలు, ఋషులు శివపార్వతులు మీద పుష్పవర్షం కురిపిస్తూ వారిని పూజించ మొదలుపెట్టారు. కళ్యాణ ఘట్టం ముగియడంతో నందీశ్వరుడు ఊపిరి పీల్చుకున్నాడు. అత్యద్భుతమైన శిల్పకళా చాతుర్యంతో కళ్యాణ మండపాన్ని నిర్మించిన విశ్వకర్మ మరియు మయాసురుడికి ధన్యవాదాలు తెలిపాడు నందీశ్వరుడు. వివాహం ఆది  నుంచి అంతం వరకు తనకు సర్వ విధాలా సహకరించిన తుంబురుడు, భైరవుడు మరియు మాంత్రిక చక్ర కరాళిలకు, అత్యంత సాంకేతిక విలువలతో కూడిన విమానాలను రూపొందించి ఆహ్వానితులను సముచితంగా చూసుకున్న భరద్వాజ మహర్షి మరియు అష్టదిగ్గజాలకు మనసారా  కృతజ్ఞతలు తెలుపుకున్నాడు నందీశ్వరుడు.

శివ సామ్రాజ్యము సుగంధ పరిమళాలతో నిండి ఉన్నది. వకుళ, మల్లిక, జూహి, కమల పుష్పాలు విద్యుత్ వెలుగు జిలుగులలో మహాప్రకాశవంతంగా మెరుస్తున్నాయి.

వైవాహిక జీవితంలో సంపూర్ణ సఖ్యతతో, ప్రేమాభిమానాలతో మెలగాడానికి వివాహానంతరం నాలుగవ రోజు రాత్రిని నిర్ణయించే శుభముహూర్తాన్ని 'శాంతి ముహూర్తం' అంటారు. సత్సంతానానికి జన్మనివ్వడం కోసం రెండు తనువులు, రెండు మనసులు ఏకమయ్యే దివ్యమైన పవిత్ర చర్యను సంపూర్ణం చేయడానికి నిర్ణయించే శుభముహూర్తమే శాంతి ముహూర్తం. ధర్మానికి కట్టుబడే, ధర్మాన్ని నిలబెట్టే సాత్విక సంతానాన్ని కనుటకు ప్రత్యేక హోమాన్ని నిర్వహిస్తారు. ఇటువంటి సంతానానికి జన్మనివ్వాలని పరమేశ్వరుడు హృదంతరాళం నుంచి ప్రార్థించాడు. ఈ పవిత్ర మంత్రాలను, ప్రార్థనలను శోభన సుముహూర్తాన పఠించాడు శివుడు. లైంగిక సంగమం అనేది కేవలం శారీరక సంతృప్తి కోసమే కాదు, స్వచ్ఛమైన జ్ఞాన - విజ్ఞానాదులు కలిగిన ఉన్నతమైన సంతానాన్ని కనడానికి కూడా. దివ్య, సృజనాత్మక, కీలక శక్తిని మానవ రూపకల్పన కోసం వినియోగిస్తాడు శివుడు. శివసామ్రాజ్యం స్వచ్ఛమైన, సుమధురమైన పూల గుబాళింపులతో నిండిపోయింది.

# 18. భ్రుంగీశ్వర పర్వము

సుగంధభరితమైన, ఆహ్లాదకర పరిమళాలు వెదజల్లుతున్న వకుళ మరియు శ్వేత చంపక పుష్పాలను కలిపి శోభన తల్పానికి వ్రేలాడదీసిన పుష్పహారంలా వాడబడ్డాయి. పద్మపుష్పాలు వ్యాప్తిజేస్తున్న పరిమళాలు అత్యంత మనోహరంగా ఉన్నాయి. వీటితో పాటు జాహిపుష్పాల పరిమళాలు వాతావరణాన్ని శృంగారభరితం చేస్తున్నాయి. వాతావరణం మహాకాంతివంతంగా ఉన్నది.

కళ్ళుమూసుకొని ప్రసన్నవదనంతో, మోముపై చిరుమందహాసంతో ఆసీనుడై ఉన్నాడు పరమశివుడు. సంపూర్ణమైన భక్తి మరియు గౌరవ భావంతో పరమేశ్వరుని పాదములను స్పృశించింది పార్వతి. సువాసనాభరిత పుష్పాలతో, ఆకర్షణీయమైన ఆభరణాలతో కళాకాంతులను ప్రసరిస్తున్న పార్వతిని చూశాడు శివుడు. నఖశిఖపర్యంతం సౌందర్యానికే అసూయ పుట్టే అంత సౌందర్యంతో వెలిగిపోతోంది పార్వతి. లలాట, కర్ణలోలకములు, నాసాభరణము, కంఠహారము, గ్రైవేయకాలు, కటివలయం, మణివలయం, అంగుళీయకములు, అందియలు, మట్టెలు, మరీ ముఖ్యంగా మెడలో మంగళసూత్రము ధరించి శ్వేతవర్ణవస్త్రధారిణియై తళుకులీనుతూ పరమేశ్వరుడి ముంగిట నిలుచున్నది పార్వతి. ఆమె అధరములు మధుర సుధలొలికిస్తున్నాయి. ఆమె చిరునవ్వు మృదువుగా వీచే మలయమారుతం వలెనున్నది. ఆ దంతవరుస మంచుకొండలను సైతం మురిపించేలా ఉన్నది. ఆమె చెక్కిళ్ళు పద్మపురేకుల వలె మృదువుగా మెత్తగా ఉన్నాయి. ఆమె వయ్యారానికి ప్రకృతి సైతం పులకిస్తున్నది. మోముపై సిగ్గుతో, హృదయాన సంపూర్ణమైన ప్రేమతో పరమేశ్వరుడికి క్షీరచషకాన్ని అందజేసింది పార్వతి. "నేను ఈ బరువైన పట్టు వస్త్రాన్ని తీసేసి తేలికైన వస్త్రాన్ని మార్చుకోబోతున్నాను. దయచేసి కళ్ళు మూసుకోండి లేదా అటు దిక్కు తిరగండి" అని శివుడితో అంది పార్వతి. ఆమె కోరినట్టే శివుడు కళ్ళుమూసుకోవడానికి అంగీకరించాడు. కానీ, ఆమె చర్యలన్నింటినీ ఓరగా గమనిస్తూనే ఉన్నాడు. అప్పుడు పరమేశ్వరుడు పార్వతి వంక తిరిగి చిరునవ్వులు చిందిస్తూ ప్రేమపూర్వకంగా ఇలా వచించాడు..."పర్వత పుత్రీ! నీ అనన్య సామాన్యమైన, అపూర్వ సౌందర్యాన్ని నేను ఎలా వర్ణించగలను? ఈ మొదటి రాత్రిని మనం చిరకాలం గుర్తుండిపోయేలా చేసుకుందాం".

సౌభాగ్యానికి, చిరకాల ఆరోగ్యానికి మరియు ఆనందానికి ప్రతీకగా నిలిచే క్షీరమును సేవించిన పిమ్మట, శివుడి శిరమును తను ఒడిలోకి తీసుకుంది పార్వతి. ఎంత అద్భుతమైన దృశ్యం అది! ప్రకృతి ఒడిలో పురుషుడు సేద తీరుతున్నట్టు ఉన్నది ఆ దివ్యమనోహర దృశ్యం.

"పార్వతి! ఈ సుగంధభరిత పుష్పాలు ఎంతటి మధురపరిమళాలను వెదజల్లుతున్నాయో కదా! అవి వాటి స్వచ్ఛతతో లోలోన శృంగార భావాలను నింపుతున్నాయి. వాటి మృదుత్వం ఇంద్రియాలను సున్నితంగా తడుముతోంది. పార్వతి! నిన్ను చూస్తుంటే హృదయంలో ప్రేమభావనలు ఉప్పొంగుతున్నాయి. గంగా ప్రవాహము వలె నీ ముంగురులు గాలికి ఎగురుతూ నా మోమును స్పృశిస్తుంటే నీపై కోరిక ద్విగుణీకృతం అవుతోంది. నీవు నీ సిగలో ధరించిన మనోరంజని పుష్పాల వర్ణం మరియు వాటి పరిమళాలు నన్ను కవ్విస్తున్నాయి. నాలో శృంగార అంతర్జ్వాల ఎగిసి పడుతోంది.

నీ నగుమోము నా హృదయాన పుట్టించే శృంగార సేలయేళ్ళు
నీ చిరునవ్వు నాలోన రగిలించే అనంత కామభావాలు
నీ చెక్కిళ్ళు నాలోన కురిపించే ప్రేమరసానుభూతులు
నీ అధరములు నాలోన పూయించే బాంధవ్య పుష్పాలు
నీ సిగలోని పుష్పాలు హరివిల్లు బాష్పాలు
నీ ఎదలోని బాష్పాలు నా చిరకాల నేస్తాలు
ప్రకృతివి నీవు పురుషుడ నేను
మన ఈ కలయిక సృష్టి ఆవిర్భావానికి కదలిక

మన ఈ కదలిక ప్రకృతి నిర్మాణానికి మొదలిక కమల పుష్పముల వంటి నీ కనులు నాలోన రేపుతున్నాయి కామాగ్ని జ్వాల.

చంపక పుష్పముల వలె మృదువైన నీ ఒడలు ఊసిగొల్పుతోంది నాలో బడబాగ్ని హేల.

గాలికి నదీ ప్రవాహంలా ఎగురుతున్న నీ కురులు నాలో కవ్విస్తున్నాయి కోరికల గోల.

బాలా! ఏల నీకు ఈ బేల. వచ్చి నా కౌగిట బందీవై పొమ్ము. నాలో దాచుకున్న వాంఛాగ్నిని చల్లార్చుము" అని శృంగార రస ప్రవాహంలో పార్వతితో కడు ప్రేమగా, వాత్సల్యంగా సంభాషిస్తున్నాడు శివుడు.

చంద్రుడి యొక్క ధృవ ప్రాంతాలలో పెద్ద మంచు పలకలను గమనించింది పార్వతి. ఈ మంచు పలకలు కరిగి ఆ పరమేశ్వరుడి లలాటంపై జాలువారుతుండగా...ఆత్మవిశ్వాసం ఉప్పొంగ పార్వతి ఆ మహాదేవుడి ప్రక్కనే కూర్చొని..."ఓ దేవాధిదేవ! విశ్వేశ్వర! భక్తవత్సల! భక్తజన హృదయనివాస! ఆశ్రితజన బాంధవా! నా పట్ల మీలో ఇసుమంతైనను దయ ఉన్ననూ, నాపట్ల ఏ మాత్రం వాత్సల్యం ఉన్ననూ.....పరమేశ్వరా! మనం ఈ తొలిరేయిని ఓ దివ్యమైన మధుర జ్ఞాపకంగా మార్చుకుందాం. కానీ ఈ భౌతిక సంభోగ క్రియకు ముందు మనం మన భవిష్యత్తు గురించి చర్చించుకుందాం" అని కోరింది పార్వతి.

"ఓ పర్వత పుత్రి! పరమేశ్వర శృంగార హృదయ ధాత్రి! శివాంతరంగ మనోల్లాస మైత్రి! భవిష్యత్ శంకర జీవన కవయిత్రి! మొదటి రాత్రి మధుర దివ్యానుభూతిని పంచే అపూర్వ రాత్రి. జన్మలు లేని, పదార్థమయక్రియలు లేని, పాపాలను దునుమాడే పవిత్ర, అమోఘ సత్యాన్ని దయచేసి శ్రద్ధగా ఆలకించు. కర్తవ్య నిర్వహణా చిత్రం మూలానే వివిధ రూపాలను ధరించి కర్మలు ఒనర్చబతుంటాయి. జీవితమంత ప్రియమైనది

దివారాత్రులపై జ్ఞానం. నీ సహస్ర నామాలను పలిస్తూ దయచేసి వినుము. అంబిక,భగిని,భోగిని, చండి, చిన్మయి, దుర్గ, హరిణి, ఈశ్వరీం, కాళీ,కళారాణి, కార్యజనని, లలిత, మాధవి, మహాగౌరి, మానసి, మృణ్మయి, నితి, శాంతి, శచి, శైలపుత్రి, శృతి, శోభ, స్రగ్విణి, సౌమ్య, సుర్విణి, సూర్యయి, సుకృతి, తారోస్విని, విభావతి, వైద్యుతి, వ్యాపిని అనునవి నీ నామాల్లో కొన్ని మాత్రమే. నఖశిఖపర్యంతం నిన్ను కొనియాడుతూ, ఈ మహోన్నతమైన సృష్టిలో కామరహిత దృష్టి కలిగిన సర్వోన్నత సౌందర్యవతివని, జీవితం యొక్క చతుర్లక్ష్యాలను నెరవేర్చేదానవని నిన్ను కీర్తిస్తుంటారు. అవనిపై పర్వతం దృఢంగా వేళ్ళూనుకున్నట్టే సద్గుణ సౌశీల్యవంతురాలైన అర్ధాంగి తన పతిదేవునితో శాశ్వతంగా పెనవేసుకుపోవాలి. ఒక స్త్రీ మంచి భార్య అనిపించుకోవాలంటే భర్తతో, బంధువులతో, స్నేహితులతో సత్ప్రవర్తనతో మెలగాలి. జీవితంలో ఎన్ని ఇడుములు పోటెత్తినా, ఎన్ని ఉరుములు ఉరిమినా వాటన్నింటినీ దిగమింగి సహనంతో నడుచుకోవాలి. శ్రేయోభిలాషులతో ప్రీతిపాత్రురాలిగా మసలుకోవాలి. లత వృక్షంపై ఆధారపడినట్టే ఓ భార్య సంపూర్ణంగా భర్తపై ఆధారపడాలి. వస్త్రాలను సైతం హుందాగా, సంప్రదాయబద్ధంగా ధరించాలి" అని పార్వతికి బోధించాడు శివుడు.

తన వివరణను కొనసాగిస్తూ...."భర్త యొక్క మధుర, ప్రేమ పూర్వక ప్రవర్తన భార్యలో ఆతని పట్ల వాత్సల్యామృతాన్ని నింపాలి. క్రమశిక్షణ మరియు పవిత్రతతో కూడుకున్న జీవితాన్ని గడపాలి భర్త. భార్య వద్ద ఎటువంటి విషయాన్ని కూడా రహస్యంగా ఉంచవద్దు. ఈ రకంగా మెలగడం వలన ఒకరి పట్ల ఒకరికి నిష్కళంక ప్రేమ కలుగుతుంది. ఒకరి హృదయాన్ని మరొకరు గెలుచుకుంటారు. భర్త తన భార్యపై నిష్కపట ప్రేమను కనబర్చాలి. తన భార్యను తాను గౌరవించాలి. ఆమె ఆత్మగౌరవానికి భంగం కలగకుండా రక్షణగా ఉండాలి. పరస్త్రీ వ్యామోహం తగదు" అని భర్తకుండాల్సిన లక్షణాలను సైతం పార్వతికి వివరించాడు మహాదేవుడు.

పార్వతి సౌందర్యానికి సమ్మోహితుడై ఆనంద తాండవం చేయడం మొదలుపెట్టాడు పరమశివుడు. జననమరణాలనే విశ్వచక్రానికి సూచికగా నిలుస్తుంది ఆనంద తాండవం. "నమఃశివాయ" అను పంచాక్షరీ మంత్రాన్ని పంచరాగాలలో ఆలపించి... అందుకు తగినట్టు పాదవిన్యాసాన్ని సలుపుతూ, ముఖంలో భావోద్వేగాలను రగిలిస్తూ, చిరునవ్వు చిందిస్తూ సునాయాసంగా "తాండవం" ఒనరుస్తున్నాడు మహేశ్వరుడు. మధురమైన సంగీతం, తాండవంలో పార్వతి తోడ్పాటు... అభినయాన్ని అనిర్వచనీయ స్థాయిలో శక్తివంతం చేశాయి. శివుడు అత్యున్నతంగా ఆనందపరవశు డై ప్రకృతి యొక్క పంచభూతాలను చిలకరించే విధంగా లయబద్ధ నాట్యం సలుపుతున్నాడు.

నందీశ్వరుడు మరియు ఇతర ప్రమథ గణములు సారూప్యము నొంది గంభీరంగా వాయిద్యాలు వాయిస్తుండగా, వాటి నుంచి ఆవిర్భవించే నాదాలకు అనుగుణంగా మహాదేవుడు నటరాజ రూపం దాల్చి జటాజూటములను విరబోసుకొని భీకరంగా నర్తిస్తున్నాడు. ఆ పరమేశ్వరుడు 'నమఃశివాయ' అను పంచాక్షరీ మంత్రం యొక్క పంచధాతువులను సూచిస్తూ చిత్సభలో కోలహలంగా ఆనంద తాండవము ఒనరుస్తున్నాడు. శివుడి చేతనున్న ఢమరుక నాదాలలో నుంచి శబ్దాలు మరియు అక్షరాలు జనించాయి. లేడిపిల్ల చెంగుచెంగున గెంతుతున్న విధంగా చేతులు కదుపుతున్నాడు శివుడు. ఈ హస్త విన్యాసం మనసుకు సూచికగా నిలుస్తోంది. అలాగే తాను ధరించిన వ్యాఘ్రచర్మం అహానికి, శట నుండి ప్రవహిస్తున్న గంగ మానసిక శక్తివి, విజ్ఞానానికి మరియు శిఖన ధరించిన అష్టమి చంద్రుడు ఆత్మానందానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. పరమశివుడి విశ్వతాండవం సృష్టి, స్థితి, లయ, రూపనిర్మాణం మరియు విముక్తి అను పంచకర్మలను సూచిస్తుంది. ప్రముఖంగా శివతాండవం సృష్టి మరియు వినాశనం అను నిరంతర విశ్వచక్రాన్ని సూచిస్తుంది. తాండవంలో ఆ నటరాజు యొక్క భంగిమలు గురుత్వానికి, సమతుల్యతకు, విశ్వచలనానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

ప్రతీ ఒక్క పదార్థంలోనూ అంతర్గతంగా ఇదే నాట్యం జరుగుతుంది. ఈ నాట్యమే, ఈ చలనమే శక్తికి మూలం. విశ్వంలో సర్వచలనాలకు సూచనాత్మకంగా నిలుస్తుంది ఆ నటరాజ లయవిన్యాసం.

పార్వతి ఉపస్థితిని అమితంగా ఆస్వాదిస్తున్నాడు మహాదేవుడు. ఆ దేవదేవుడి దృష్యా అంతా తనపైనే కేంద్రీకృతమైందని గమనించింది పార్వతి. ఆమె కూడా నాట్యం సలుపుతూ శివుడి వెనకకు జారుకొని తన చేతులతో ఆ దేవదేవుడి నేత్రాలను మూసింది. శివుడు వెంటనే ...."ఎవరది?" అని అడిగాడు.

సూర్యుడు, చంద్రుడు మరియు అగ్నికి సూచికమైన త్రినేత్రాలను మూయగానే విశ్వమంతా భయంకరమైన అంధకారం అలుముకొంది. శివుడు  చూడలేకపోతున్నాడు. ఆయనకు అంతా అంధకారమయంగా ఉన్నది. విశ్వమంతా కూడా అంధకారంలో మునిగిపోయింది.

దయాస్వరూపుడైన శివుడు....."పార్వతీ! నా కళ్ళను వదిలిపెట్టు" అని తీవ్ర స్వరంతో ఆజ్ఞాపించగా వెంటనే ఆమె తన చేతులను తీసేసింది. సూర్యుడు, చంద్రుడు మరియు అగ్ని హస్తాలలో నుంచి విడుదలయ్యారు. పరమశివుడు మూడోనేత్రం తెరిచి సూర్యకాంతిని పునరుద్ధరించాడు. లోకాలన్నీ పునఃప్రకాశవంతమయ్యాయి. మూడోనేత్రం నుంచి ఉత్పన్నమైన వేడి పార్వతి చేతులకు చెమటలు పట్టించాయి. పార్వతి హస్తాలలో నుంచి విడుదలైన స్వేదం నేలరాలింది. "పార్వతీ!ఏమిటిది! మొదట నీవు నా నేత్రాలను నీ హస్తాలతో మూసేసావు. ఇప్పుడు నన్ను భయభ్రాంతుడిని చేయడానికి గర్జిస్తున్నావు" అని పార్వతిని అడిగాడు శివుడు.

"నేను కాదు" అని సమాధానమిచ్చింది పార్వతి. "మహాదేవ అటు చూడండి. చిన్ని శిశువు. ఎక్కడి నుంచి వచ్చాడు?" అని శివుడిని అడిగింది పార్వతి. "పార్వతీ! ఈ శిశువు మన మొదటి సంతానం" అని సమాధానమిచ్చాడు శివుడు.

పార్వతి ఒక్కసారిగా చకితురాలైంది. "ఏమిటి? మన సంతానమా? ఇదెలా సాధ్యం? నేను గర్భం ధరించకుండా మనకు సంతానయోగం ఎలా కలుగుతుంది?" అని శివుడిని ఆశ్చర్యంతో ప్రశ్నించింది పార్వతి.

"పార్వతి ! గర్భం అనునది కొత్త జీవి పుట్టుకకు నాంది. స్త్రీ మరియు పురుష శరీరాలు జీవోత్పత్తి ద్రవాలను ఉత్పన్నం చేస్తాయి. ఈ ద్రవాలు కేవలం వీర్యకణాలను మాత్రమే కాకుండా అనేక స్వేచ్ఛాయుత మాంసకృతులను మరియు ఇతర పరమాణువుల మిశ్రమాన్ని కలిగి ఉంటాయి. స్త్రీ గర్భం ధరించడంలో ఈ మిశ్రమం అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అంగప్రతిరోపణము వలనే వీర్యము అనే పరాన్న పదార్ధం యోనిలోకి ప్రవేశిస్తుంది. తత్ఫలితంగా స్త్రీ జనన ద్వారంలో అగ్ని లాంటి చర్య జరుగుతుంది. గర్భధారణ విజయవంతంగా జరగడానికి ఈ చర్య కీలకం" అని పరమేశ్వరుడు వివరించాడు.

మహాదేవుడు తన వివరణను కొనసాగిస్తూ..."పార్వతి! నాసికా ద్రవంలోనూ, లాలాజలంలోనూ, స్వేదంలోనూ, శరీరమందలి దాదాపు ప్రతీ ద్రవంలోనూ వీర్యకణాలు నిక్షిప్తమై ఉంటాయి. గర్భం అనునది సహజ ఫలదీకరణ చర్య. స్త్రీపురుష సంగమ ఫలితం ఫలదీకరణ. నూతన జీవి ఆవిర్భావానికి పునాది ప్రత్యుత్పత్తి వ్యవస్థ. అతిసూక్ష్మలైంగిక కణమైన స్త్రీ యొక్క అండం పురుషుడి శుక్రకణంతో సంఘటితమైనప్పుడు అండం ఫలదీకరణ చెందుతుంది" అని చెప్పాడు.

"దేవదేవా! లైంగిక సంగమ రహితంగా ఈ శిశువు ఎలా జన్మించాడో దయచేసి వివరించండి" అని కుతూహలంతో అడిగింది పార్వతి.

"పార్వతి ! ఇది ఆ సృష్టికర్త యొక్క దివ్యమహిమ. మన శరీరంలోని స్రావకాలు పంచమహాభూతాలను కలిగి ఉన్నాయి. మనలో నుంచి స్రవించిన స్వేదం మూలాన శరీర ద్రవాలు ఫలదీకరణ సామర్థ్యాన్ని సంతరించుకొన్నాయి. వాయు యొక్క అనంతమైన శక్తి కారణంగా బహుకణ అండం ఫలదీకరణ చెందడం మూలన ఈ శిశు జననం సాధ్యపడింది" అని పార్వతికి సమాధానమిచ్చాడు శివుడు.

"మహాదేవా! ఈ శిశువు రాక్షసుని వలె భయంకరంగా కనిపిస్తున్నాడు. శరీరం కృష్ణవర్ణంలో ఉన్నది. పైగా అంధుడు ఎందకిలాగా?" అని ప్రశ్నించింది పార్వతి.

"పార్వతి గర్భంలో... రెండు సమూహాల లైంగిక సూచికలు మరియు అండంలో రసాయనిక జన్యువు విడిపోతాయి. కేవలం ఏక సమూహం లైంగిక సూచికలు ఏకసమూహ శుక్రంతో సంఘటితమవుతాయి. ఫలదీకరణ చెందుతున్న అధిక జన్యుపదార్థం తొలగిపోతుంది. ఫలితంగా ఫలదీకరణ చెందిన అండము కృష్ణవర్ణాన్ని సంతరించుకొని భయంకరమైన అంధశిశువుగా మారింది. గర్భం నుంచి బాహ్య ప్రపంచంలోకి ఆగమించిన అనంతరం శిశువునకు సమస్తమూ అంధకార బంధురంగా ఉన్నది. కావున ఆ శిశువు 'అంధకుడు'గా పిలవబడతాడు" అని జన్యులోప జన్మ గురించి వివరించాడు శివుడు.

"పార్వతి! అంధకుడు మన పుత్రుడు. అతనిని మురిపెంగా చూసుకో" అని పార్వతికి చెప్పాడు శివుడు.

సత్వరమే పార్వతి ఆ శిశువును దగ్గరకు తీసుకున్నది. తన మొదటి సంతానాన్ని తన చేతులలో చూసుకొని మురిసిపోతున్నది. శివగణాలు ఆ శివువును "అంధకాసురుడి"గా ముక్తకంఠంతో కీర్తించాయి.

అధిక మొత్తంలో సైన్యాన్ని కూడగట్టుకొని దేవతలపై తన దాడిని కొనసాగిస్తున్నాడు తారకాసురుడు.

వైకుంఠ ద్వారపాలకుడైన జయుని అవతారం హిరణ్యాక్షాసురుడు. సనత్ కుమారుల శాపాగ్నికి బలై అసురుడిగా జన్మించాడు జయుడు. హిరణ్యాక్షుడు అమోఘమైన తపస్సులు ఒనర్చి నమ్మశక్యం కానంత శక్తిమంతుడిగా రూపొందాడు. పాతాళానికి అధిపతి హిరణ్యాక్షుడు. బ్రహ్మ నుంచి పొందిన వరాల మూలాన మహాశక్తి సంపన్నుడయ్యాడు. దేవతలందరినీ ఒంటిచేత్తో సునాయాసంగా ఓడించి వారందరినీ స్వర్గం నుంచి తరిమికొట్టాడు. దేవతలు శక్తివంతులు అవకుండా నిరోధించడానికి పృథ్వీ సముద్రపు అడుగున దాచిపెట్టాడు.

పరమశివుడికి మహాభక్తుడు హిరణ్యాక్షుడు. సంతానం కలుగక అమితంగా కలత చెందుతుండే వాడు. అతని భార్య కూడా సంతానం కోసం ఎంతో పరితపిస్తూ ఉండేది. సంతాన యోగం కోసం పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడానికి తపస్సు ప్రారంభించాడు. హిరణ్యాక్షుడి తపమునకు మెచ్చి ఆ దేవదేవుడు ప్రత్యక్షమయ్యాడు. మహాదేవుడితో హిరణ్యాక్షుడు ఇలా అన్నాడు..." మహాదేవా! సంతానరహిత జీవితము వ్యర్థము. సంతాన ప్రాప్తి కోసం నేను, నా సహధర్మ చారిణి అమితంగా వ్యాకులత చెందుతున్నాము. నా సామ్రాజ్యాన్ని పాలించే, దాన్ని విస్తరించే సమర్థుడైన పుత్రుడిని మాకు ప్రసాదించు ఓ భక్తపాలకా".

"హిరణ్యాక్ష! నీకు సంతాన యోగం లేదు. నీకు సుముఖమైతే మా పుత్రుడు అంధకాసురుడిని నీవు గ్రహించవచ్చు. అంధకుడు జన్మత: అంధుడైననూ అమితమైన శక్తిసంపన్నుడు. అతడిని నీవు నీ దత్తపుత్రుడిగా పొందవచ్చు" అని తన ప్రతిపాదనను హిరణ్యాక్షుడి ముందు పెట్టాడు శివుడు.

పరమశివుడి ప్రతిపాదనకు అమితమైన ఆనందంతో సుముఖత తెలిపి అంధకాసురుడిని మనసారా గ్రహించాడు హిరణ్యాక్షుడు. మొదట్లో ఆతని భార్య వృషద్భాను శిశువు పట్ల విముఖత చూపింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఆ పరమేశ్వరుడి అనుగ్రహం మూలాన శిశువును మహాప్రసాదంగా భావించి ఆతనిని ప్రేమగా సాకడం మొదలుపెట్టిది వృషద్భాను. తన మూలాలేమిటో, తన వాస్తవ తల్లిదండ్రులెవరో తెలియకుండా పెరిగాడు అంధకాసురుడు. తదనంతరం హిరణ్యాక్షుడి వారసుడిగా రాజ్యపాలనకై పట్టాభిషిక్తుడయ్యాడు.

భూదేవికి ఒసగిన మాటకు కట్టుబడి అంధకాసురుడి జననాంతరం వరాహావతారం దాల్చి పృథ్విని తన దంతాలతో ఒడిసిపట్టి రక్షించి అనంతరం హిరణ్యాక్షుడిని హతమార్చాడు శ్రీహరి.

తారకాసురుడు అంధకాసురుడిని రాజ్యభ్రష్టుని చేయాలని వాంఛించినట్టే ప్రహ్లాదుడు మరియు అతని సోదరులూ రాజ్యపాలన

పగ్గాలను చేబూనాలన్నది అంధకుడి సోదరులందరి వాంఛ తదనుగుణంగా సోదరులందరూ అంధకాసురుడి వద్దకు వచ్చి... "నీవు అంధుడవు. రాజ్యంతో నీవు చేసేదేమిటి? దాన్ని మా హస్తగతం చేయుము" అని అందరూ దుర్భర అవమానకర వ్యాఖ్యలు చేయసాగారు.

వారి వాక్కులు అంధకాసురుడి మనసును గాయపర్చాయి. ఫలితంగా అంధకుడు ఇడుములకు జడయక అడవులకేగి బ్రహ్మదేవుని ప్రసన్నం చేసుకొనుటకు ఘోరతపస్సును చేయనారంభించాడు. నిద్రాహారాలు మానేశాడు. నిత్యమూ తపస్సు మీదనే దృష్టి కేంద్రీకరించాడు. జలపానం కూడా విసర్జించాడు. తన శరీర భాగాలను ఒక్కొక్కొటిగా నరకుకొని అగ్నిదేవునికి ఆహుతిచ్చాడు. ఇలా తన శరీరంలోని కండ అంతా కరిగిపోయింది. అయినా ఏ దేవుడూ తనపట్ల కరుణ చూపలేదు. వరములు ప్రసాదించలేదు. అంతిమంగా యజ్ఞగుండంలోకి లంఘించి ఆత్మార్పణ చేయ నిశ్చయించుకున్నాడు. ఆనాటి నుంచి అంధకుడు దృఢ నిశ్చలత్వంతో, స్థిర సంకల్ప శక్తితో ఒసగిన ధ్యానశైలిని మరెవరూ అనుకరించలేకపోయారు. అంధకుడి శరీరంపై మాంసమంతా పోయిన అనంతరం బ్రహ్మదేవుడు అతనికి తన దివ్య దర్శనాన్ని ఒసిగాడు.

అంధకాసురుడికి అద్భుతమైన చూపును ప్రసాదించాడు బ్రహ్మదేవుడు. ఇంద్రుడు కూడా తన వశం కావాలని వరమడిగాడు అంధకుడు. "దేవతలచేత గానీ, రాక్షసుల చేతగానీ, మనుషుల చేతగానీ, మృగాల చేతగానీ, చివరికి ఆ విశ్వపాలకుడైన శ్రీమహావిష్ణువు చేతగానీ నాకు మరణం సంభవించకూడదు" అని బ్రహ్మదేవుడిని వరమడిగాడు అంధకాసురుడు.

బ్రహ్మదేవుడు సందిగ్ధంలో పడ్డాడు. ఇదివరకు ఎంతో మంది ఇలాంటి వరాలే కోరారు. కానీ, వారంతా శ్రీమహావిష్ణువు ప్రస్తావన తీసుకురాలేదు. కావున అవసర సమయాల్లో, సందర్భాలలో విష్ణువు అటువంటి దానవులను హతమార్చాడు. విష్ణువు సైతం ఎదురించలేని స్థాయిలో శక్తులను ఒసగమన్న అసురుడు నిస్సంకోచంగా అమరుడౌతాడు.

"నీవు కోరిన ప్రతీవరమును ప్రసాదించడం సాధ్యమే కానీ ఏదో ఒక రోజు ప్రతీజీవి అంతరించాల్సిందే. నీవు ఏ రకంగా మరణించదలుచుకున్నావో చెబితే నీకు వరాలు ఒసగడం జరుగుతుంది" అని స్పందించాడు బ్రహ్మదేవుడు.

అంధకుడు రెప్పపాటు కాలం ఆలోచించి..."ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రోజు మరణించక తప్పదు. సరే, అలాగే కానిమ్ము! ఈ అంధకుడు కామాంధుకుడై తల్లిని చెరపట్టే అతి హేయమైన, దుర్నీతివంతమైన క్షణాన మరణం సంభవించేటట్టు వరము ఒసగుము" అని బ్రహ్మదేవుడిని కోరాడు.

"తథాస్తు! నీవు కోరినట్టే అంతా జరుగుగాక!" అని వరమొసగి అంతర్థితుడయ్యాడు బ్రహ్మదేవుడు.

బ్రహ్మదేవుడు ఒసగిన వరాల మూలాన అంధకుడిప్పుడు చూడగలుగుతున్నాడు. అంధకుడు ఇంతకు మునుపు కంటే ప్రకాశవంతంగా, శక్తివంతంగా కానవస్తున్నాడు. దేహమంతా కాంతివంతమైన వజ్రవైఢూర్య నవరత్న ఖచిత స్వర్ణాభరణములు ధరించి ధగధగ మెరిసిపోతున్నాడు అంధకుడు.

తన రాజ్యానికి చేరుకునే సరికి సోదరులంతా మారిపోయారు. వారంతా అంధకుడితో స్నేహపూర్వకంగా మెలగసాగారు. సోదరులతో కూడి అంధకుడు చేసిన మొట్టమొదటి ఘనకార్యం స్వర్గలోక ఆక్రమణ.

అమరావతి నగరాన్ని కాపాడుకోడానికి శతసహస్ర విధాలా ప్రయత్నించాడు స్వర్గలోకాధిపతి ఇంద్రుడు. సురులకు, అసురులకు మధ్య భీకరపోరు జరుగుతోంది. దుమ్ము, ధూళి కారణంగా శత్రువులను కనుగొనడం కష్టతరంగా మారింది ఇరువురికి. శవాల గుట్టలతో, రక్తపుటేరుల ప్రవాహంతో నిండిపోయింది బండన భూమి (సమరాంగణం). ఈ యుద్ధంలో యోధులేగాక అనేక యుద్ధ జంతువులు కూడా మరణించాయి. ఆ ప్రాంతమంతా భరించలేని వాయువులతో నిండిపోయింది.

అంధకుడిపై బాణవృష్టి కురిపించాడు ఇంద్రుడు. అంధకుడు సైతం ఏ మాత్రం తగ్గకుండా అదే ఉద్ధతితో ఇంద్రుడిపైకి బాణాలను సంధించాడు. ఈ యుద్ధంలో ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. కోపోద్రిక్తుడైన ఇంద్రుడు తన వజ్రాయుధంతో అంధకుడి ఆయుధాలన్నింటినీ నిర్వీర్యం చేశాడు. అనంతరం అంధకుడు స్వీయ రక్షణ కోసం ఇంద్రుడిపై ముష్టిఘాతాలతో విరుచుకుపడ్డాడు. ఇంద్రుడి వాహనమైన వాయవస్త్ర అను గజాన్ని తన బాహుబలంతో కుప్పకూల్చాడు అంధకుడు. తన వాహనమైన వాయవస్త్ర దయనీయ పరిస్థితిని చూసి వజ్రాయుధాన్ని చేబూని తన రాజ్యంలోకి పారిపోయాడు ఇంద్రుడు.

యముడు దేవతల తరఫున పోరాడుతున్నాడు. అంధకుడి తరఫున యుద్ధం సలుపుతున్న ప్రహ్లాదుడిపై విజృంభించాడు యముడు. ప్రహ్లాదుడి ధైర్యస్థైర్యాలను, ఆతని యుద్ధనైపుణ్యాన్ని ఎదుర్కోవడం యముడికి దుస్సాధ్యంగా పరిణమించింది. ఫలితంగా, ఆత్మరక్షణార్థం యముడు సమరసీమ నుండి పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. సాటిలేని సమరయోధులైన అగ్ని మరియు వాయువు లాంటి వారు ఉన్ననూ అంధకుడి సైన్యాన్ని ఎదురించడం దేవతల వలన కాలేదు. శత్రువులందరినీ భీకరంగా అణచిపెట్టాడు అంధకుడు. రాక్షససైన్యం అంతయూ ఒంటి చేత్తో సునాయాసంగా దేవతలను ఓడించగలిగారు. అంధకుడు ప్రయాసరహితంగా ఇంద్రుడిని జయించాడు.

అనంతరం నాగులను, గంధర్వులను మరియు యక్షులను ఓడించాడు అంధకాసురుడు. శుక్రాచార్యుడిని తనకు ముఖ్య సలహాదారుడిగా నియమించుకున్నాడు. దేవతలందరినీ దునుమాడి ధరణిపై ఆధిపత్యం సాధించాడు. విజయదరహాసంతో అంధకుడు తన సైన్యంతో పాతాళలోకానికి వెళ్ళాడు. దేవతలను శాసించ శక్తిసంపన్నుడయ్యాడు అంధకుడు. క్రమంగా అతను లౌకిక భోగాలలో మునిగితేలసాగాడు. దైనందిన క్రియలను సైతం త్యజించి సుఖభోగాలపై అమితమైన లాలస పెంచుకొని వాటికి బానిసగా మారాడు.

శివపార్వతుల ప్రథమ పుత్రుడు అంధకుడని తారకాసురుడికి తెలిసింది. శివతనయుడి చేతులలో తన మరణం సంభవిస్తుందని

బ్రహ్మదేవుడు ద్వితీయ వరం ఒసగేముందు చెప్పాడు. బ్రహ్మదేవుడు ఈ వరాన్ని ఒసగే సమయాన శివుడు సంతానరాహిత్యుడు. పైగా సతి కూడా మరణించింది. ఇప్పుడు తారకాసురుడికి దిగులు పట్టుకున్నది. ఒక్కతడువు ఆలోచనా నిమగ్నుడైన తారకాసురునకు అంధకుడు పార్వతియొక్క గర్భబాహ్యాన జనించాడన్న వాస్తవం తెలిసింది. గర్భబాహ్యాన జనించినవాడు పుత్రుడు కాజాలడు అని తారకాసురుడు విశ్లేషించుకొని అంధకుడి వల్ల తనకు ఎటువంటి ప్రమాదమూ లేదని ఒక్కక్షణం నిశ్చింతుడయ్యాడు. కానీ ఎప్పటికైనా శివుడికి సంతానం కలగక పోదా అనే ఆలోచన అతడిని దిగ్భ్రాంతి పరిచింది. పైగా శివుడిప్పుడు వివాహితుడు. శివునకు సంతానం కలుగకుండా అడ్డుకోవాలని నిశ్చయించుకున్నాడు. అంధకాసురుడుని శిశుదశలోనే హిరణ్యాక్షుడికి వరంగా ఒసగడం మూలాన తన అసలు తల్లిదండ్రులెవరో అతనికి తెలియదు. సత్యదూర విధమైన పద్ధతిలో తాను జన్మించాడన్న సంగతి అంధకుడికి తెలియాల్సిన అవసరం ఉన్నది. అంధకుడిలో అహాన్ని పుట్టించడానికిది అవసరం. తన తల్లి పార్వతి పట్ల అంధకారుసురుడిలో అసహజమైన కామాన్ని కవ్వించాలి. అనంతరం శివుడు భయంకరమైన క్రోధావేశితుడౌతాడు. ఫలితంగా అంధకాసురుడిని హతమారుస్తాడు పరమేశ్వరుడు. ఇదంతా జరగాలంటే అంధకుడితో స్నేహబాంధవ్యం పెంచుకోవడం తారకాసురుడికి సముచితంగా తోచింది.

అంధకుడి మీద ఓ కన్నేసి ఉంచాడు తారకాసురుడు. అంధకుడి పాలి సోదరుల మనసులను విషపూరితం చేయడంలో సఫలీకృతుడయ్యాడు. అంధకుడికి రాజ్యంలో భాగం ఇవ్వరాదనీ, పైగా ఆతనిని అంధుడని దూషిస్తూ ఆత్మవిశ్వాసాన్ని అణగార్చమని వారందరినీ కవ్వించాడు తారకాసురుడు.

గజాసురుడి స్నేహితుడు తారకాసురుడు. అసత్య భావనలను ఒప్పించడానికి నిర్ణయించుకున్నాడు. అందుకోసం గజాసురుడి సహాయం తీసుకోదలుచుకున్నాడు. అంధకుడికి తన జన్మరహస్యం తెలయకుండా ఉండాలంటే అతని మనసును ఇతర వ్యాపకాలపై మళ్ళించాలనుకొని గజాసురుడి రాజ్యానికి వెళ్ళాడు తారకాసురుడు.

గజాసురుడు శివునకు పరమభక్తుడని తారకాసురుడికి తెలుసు. తన తండ్రియైన మహిషాసురుడిని సంహరించినందుకు దేవతలపై ప్రతీకారం తీర్చుకున్నాడు గజాసురుడు.

హిమాలయాల్లో సుదీర్ఘ తపస్సును చేపట్టాడు గజాసురుడు. అత్యంత కఠిన, ఘోర, భీకరంగా తపమును ఒనర్చాడు. ఆతని తప: ఫలితంగా నదులు ఎండిపోయాయి, అడవులలో దావానలం పుట్టి వ్యాపించింది. దేవతలందరూ భీతావహులై బ్రహ్మలోకానికి వెళ్ళి గజాసురుడి తీవ్ర తపము గురించి వివరించి ఆతడు కోరిన వరాలను ఒసగమని బ్రహ్మదేవునకు సూచించారు. తదనుగుణంగా గజాసురుడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు బ్రహ్మదేవుడు. వాంఛలు ఉన్న ఏ జీవి వలననూ తనకు మరణం సంభవించరాదని బ్రహ్మ దేవుడిని వరమడిగాడు గజాసురుడు. అటువంటి దుస్సాధ్యమైన వరాన్ని గజాసురుడుకి ఒసగాడు చతుర్ముఖుడు. ఇక తనకు ఎదురేలేదనీ, తాను అమరుడనని తనకు మరణమే లేదనే గర్వంతో విర్రవీగసాగాడు గజాసురుడు. ఈ విశ్వంలో కోరికలు, వాంఛలు లేనివారు ఎవరూ ఉండరని విశ్వసించి మదగర్వంతో చెలరేగిపోసాగాడు. ఈ ధైర్యంతో ముల్లోకాలనూ జయించాడు, దేవతలను దునుమాడాడు. మహేంద్ర చక్రవర్తి సామ్రాజ్యాన్ని ఆక్రమించుకొని తిష్ఠవేసాడు గజాసురుడు.

గజాసురుడి రాజ్యవైభవాన్ని తిలకించి విస్తుపోయాడు తారకాసురుడు. పుష్పఫలభరిత ఉద్యానవనాలు, నానావర్ణపక్షుల కిలకిలలు, తుమ్మెదల ఝుంకారం, ఇందీవర, అంభోజ, కహ్లార, కుముద, ఉత్పల వంటి వికసిత పుష్పాలు, హంసలు మరియు కొంగల కూతలు ఇలా అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని చూసి అమితాశ్చర్యపోయాడు. ఇంతేగాక నవరత్న, వజ్రవైఢూర్య ఖచిత స్వర్ణమయ రాజ్యభవన, అంత:పుర మరియు ఇతర రాజ్యసౌధాలను చూసి చకితుడయ్యాడు.

"గజాసుర మహారాజా! తిరుగులేని, సాటిలేని వీరులు యోధులు మీరు. స్నేహితులను, శ్రేయోభిలాషులను ఆదరించడంలో, వారికి ఆతిథ్యమివ్వడంలో మీకు మీరే సాటి" అని గజాసురుడిని ప్రస్తుతించాడు తారకాసురుడు.

"అదంతా మీ అభిమానం. ఏమిటి ఇలా వేంచేశారు? అంతా కుశలమేనా! రండి! దయచేసి ఆసీనులు కండి!" అని తారకాసురుడిని ఆహ్వానించాడు గజాసురుడు.

"జయహో మహారాజా! మీ రాజ్యవైభవం అసామాన్యం. మీ రాజ్యంలోకి అడుగిడగానే ఏదో తెలియని ఆనందానుభూతి మా మనసును ఆహ్లాదంగా పలకరించింది. మిమ్మల్ని కలుసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. అంధకాసురుడు కూడా కలిస్తే బాగుంటుందని నా భావన" అని అంధకుడిని కలవాలనే వాంఛను వ్యక్తపరిచాడు తారకాసురుడు.

"తప్పకుండా! అంధకుడు సైతం మిమ్మల్ని కలిసి ఎంత సంతోషిస్తాడు. ఇప్పుడే అతనిని పిలిపిస్తాను" అని తారకాసురుడికి సోమరసాన్ని అందిస్తూ అంధకాసురుడికి వర్తమానం పంపాడు గజాసురుడు.

అంధకాసురుడు తన చిరకాల స్నేహితుడైన హిరణ్యాక్షుడి పుత్రుడని మాత్రమే గజాసురుడికి తెలుసు. వాత్సల్యభరిత హృదయంతో అతనికి ఆహ్వానం పంపించాడు. గజాసురుడి ఆహ్వానాన్ని మన్నించి ఆగమించాడు అంధకుడు. అతనిని మనసారా ఆలింగనం చేసుకొని సోమరసాన్ని అందించాడు గజాసురుడు.

"ఓ వృషధ్వాను పుత్ర! అంధకాసురుడు వంటి మహాయోధుని, వీరుని కలవడం నా అదృష్టం" అని సోమరసపానం చేస్తూ అన్నాడు తారకాసురుడు.

"ఈ రోజు నిజంగా సుదినం. మహారాజు గజాసురుడి సమక్షంలో ఉన్నాము మనము. మన ఈ స్నేహం చిరకాలం నిలిచిపోవాలని కోరుకుంటున్నాను" అని తన మనోభావాన్ని వ్యక్తపరిచాడు అంధకాసురుడు.

"అంధకాసుర! నీవు మేరునగధీరుడవు, శక్తివంతుడవు, మహాబలశాలివి, వ్యూహకర్తవు, మేధావివి. గజాసురుడి సమక్షంలో నీవంటి

మహావీరుడిని కలుసుకోవడం నాకు మహదానందంగా ఉన్నది. మీరు వివాహం చేసుకోడానికి ఇది సరైన సమయం" అని అంధకాసురుడితో అన్నాడు తారకాసురుడు.

"మిత్రమా! తారకాసుర! నీవు శ్రేయోభిలాషి. నా శ్రేయస్సును కాంక్షించి వివాహ ప్రస్తావన తెచ్చావు. అప్సరసలతో మీకేమైనా పరిచయాలున్నాయా! వివాహానికి సరైన వయసెంతో వారిని అడిగి తెలుసుకుంటాను" అని నవ్వుతూ తారకాసురుడితో చిరుపరిహాసమాడాడు అంధకుడు.

అంధకుడిని వివాహానికి మానసికంగా ఉసిగొల్పాలని నిర్ణయించుకున్నాడు తారకాసురుడు. ఏ రకంగానైనా మనసును పక్కదారి పట్టించాలని నానావిధాల ప్రయత్నాలు చేస్తున్నాడు తారకాసురుడు.

"అంధకాసుర! నీవన్నది నిజమే. వివాహమాడడానికి ఓ ప్రత్యేక వయసంటూ ఏమీ లేదు. ప్రతీ ఒక్క బాంధవ్యం వైవిధ్యంతో కూడుకున్నది. ప్రతీ ఒక్క బాంధవ్యం ప్రత్యేకమైనది. అపూర్వ, అనన్యసామాన్య సౌందర్యం గల అప్సరసలను వివాహమాడే యోగ్యత నీకు కలదు" అని అంధకుడితో సంభాషణ కొనసాగిస్తున్నాడు తారకాసురుడు.

"తారకాసుర! నీ దృష్టిలో అంధకుడి వివాహమాడ యోగ్య అప్సరసలు ఎవరైనా ఉన్నారా!" అని చిరుహాస వదనంతో అడిగాడు గజాసురుడు.

"చతుర్దశ భువనాలలో అనేక మంది కవ్వించే అప్సరసలను నేను చూశాను. వారి సౌందర్యం వర్ణనాతీతం. వారి సౌందర్యం మగాళ్ళ మతులను పోగొడుతుంది. ఎటువంటి సౌందర్య సాధనాలు వాడకుండా సహజమైన అందంతో మనసులను దోచేస్తారు ఆ అప్సరస శిఖామణులు. వారి అందం అనుక్షణం నూతనంగా అనిపిస్తుంది. ఆ అప్సరసలందరూ మిమ్మల్ని పొందగోర పరితపిస్తున్నారు. వారిలో మీకు జతగా ఉండగల యోగ్యత గల అప్సరసల గురించి మీకు వివరించడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధమే" అని అంధకుడితో అన్నాడు తారకాసురుడు.

"పరమశివుడి తంత్రపూజకు సమయమైంది. శివపూజానంతరం మీ ఇద్దరితో ముచ్చటిస్తాను. మీరు కూడా నాతో పాటు ధ్యానమందిరానికి రండి" అని గజాసురుడు వారిని నాట్యమందిరానికి రమ్మని పలికాడు.

గజాసురుడు వారిద్దరిని నాట్యమందిరానికి తీసుకువెళ్ళాడు. అపూర్వమైన పరిమళాలతో, అనంతమైన ఆహ్లాదాన్ని పంచే శిల్పకళా సౌందర్యంతో అద్భుతంగా ఉన్నది నాట్యమందిరం. ఆ నాట్య మందిరంలో కైపెక్కించే శరీరాకృతితో, ధగధగ మెరిసే వస్త్రాభూషణాలు ధరించి ఉన్న సులభ, సురత, శుఖ మరియు సాధిక అను సుందరీమణుల అందాలను చూసి స్తంభించిపోయారు అంధక, తారకాసురులు.

సులభ అందాల్ని వీక్షిస్తున్న అంధకుడిని సమీపంగా గమనిస్తున్నాడు తారకాసురుడు. ఆమె సౌందర్యం హృదయరంజకంగా ఉన్నది. ఆమె వింజామరము వీస్తుండగా మధుపానీయం తమకు అందించమని కోరాడు తారకాసురుడు. ఆతని కోరిక మేరకు మధుపానీయాన్ని గైకొని తీసుకురావడానికి మధుశాలకు వెళ్ళింది సులభ. తమకు కడు రుచికరమైన ఆహారాన్ని వడ్డించమని సురాట మరియు శుఖలను కోరగా వారు పాకశాల దారిపట్టారు. నాట్యమందిరంలో ఎవరూ లేరు. తారకాసురుడు అంధకాసురుడు మాత్రమే ఉన్నారు. ఇదే అదనుగా అంధకాసురుడి మనస్సును కామభావనలతో నిండి ఉందని గ్రహించాడు తారకాసురుడు.

ఈ సందర్భంలో పార్వతి సౌందర్యాన్ని అంధకాసురుడికి వర్ణించ ఆరంభించాడు తారకాసురుడు అంధకాసురుడి మనస్సులో పార్వతి పట్ల వ్యామోహాన్ని పెంచడంలో సఫలీకృతుడయ్యాడు తారకాసురుడు.

పార్వతి తన తల్లి అన్న విషయము అంధకాసురుడికి తెలియదు. కానీ తారకాసురుడికి తెలుసు. అయినా కూడా ఈ విషయాన్ని అణిచిపెట్టి పార్వతి పట్ల అంధకుడి కామభావనలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు తారకాసురుడు.

"మిత్రమా! అంధకాసురు! నీవు అసామాన్య శక్తి సంపన్నుడవు, సాటిలేని అసుర వీరుడవు. నీకు నీవే సాటి. నీకన్నా ఎవరూ లేరు మేటి! పర్వత సుందరాంగిణియైన పార్వతిని పొందని జీవితం వ్యర్థం. ఆమె అందం అసామాన్యం. అంతటి అసామాన్య అందగత్తెను స్వీకరించ యోగ్యత నీకు మాత్రమే ఉన్నది. పార్వతిరహిత నీ జీవితం ఊహాతీతం. ఆమె నీ కోసం వేచిచూస్తున్నది. ముందడుగు వేయి సరైన ముహూర్తం కోసం నిరీక్షించకు. కార్యోన్ముఖుడవు కమ్ము. చొరవ తీసుకొనుము" అని అంధకాసురుడిని అమితంగా ఉసిగొల్పాడు తారకాసురుడు.

అంధకాసురుడిపై తారకాసురుడి ప్రణాళిక పనిచేస్తోంది. అంధకుడు కామాంధకుడయ్యాడు. పార్వతి పట్ల అమితమైన వ్యామోహాన్ని పెంచుకున్నాడు. ఆమె ఎక్కడ ఉంటుందో తెలుసుకోవాలని ఉబలాటపడుతున్నాడు. ఆమె మందర పర్వతంపై ఉంటుందని చెప్పాడు తారకాసురుడు. ఒక్క క్షణం సైతం ఆలస్యం చేయక మందర పర్వతం దారిపట్టాడు అంధకాసురుడు.

ఈలోపు గజాసురుడు తన పూజాదికాలను ముగించుకొని నాట్యమందిరానికి తిరిగి వచ్చాడు. అంధకాసురుడు మందర పర్వతానికి వెళ్ళాడని గజాసురునికి చెప్పాడు తారకాసురుడు.

" అంధకాసురుడు తన ప్రయత్నంలో సఫలీకృతుడు కావాలని ప్రార్థిద్దాం. మంచు పర్వతాల నుంచి శివుడు కదిలే సమయమిది. అంధకుడు తన ప్రేయసిని కలవడానికి సరైన సమయమిది" అని గజాసురుడితో చెప్పాడు తారకాసురుడు.

" ఇంతకీ మీ ఆగమనానికి కారణమేంటో?" అని తారకాసురుడిని అడిగాడు గజాసురుడు.

తారకాసురుడు తన కుతంత్రంలో భాగంగా గజాసురుడికి అసలు విషయం చెప్పదలచుకోలేదు. పరమశివుడికి సంతానం కలిగితే తన మరణం ఖాయమని తారకాసురుడికి తెలుసు. శివుడికి సంతానం కలిగితే బ్రహ్మదేవుడు తనకి ఒసగిన వరం వ్యర్థమవుతుందని కూడా తెలుసు.

గజాసురుడి ప్రశ్నకు సమాధానంగా కుతర్కాన్ని ప్రయోగించదలచుకున్నాడు తారకాసురుడు. ఆ కుతంత్రంలో భాగంగా, గజాసురుడితో ఇలా అన్నాడు.. "గజాసుర! పరమేశ్వరుడు భక్తవత్సలుడు. భక్తుల యందు విశేషదయగలవాడు. శరణన్న వారిని సర్వవేళలా కాపాడువాడు. ఆశ్రితజన పక్షపాతి. భోళాశంకరుడు. భక్తులు అడిగినదే తడువు వరములు ఒసగువాడు. అందునా ఆ మహేశ్వరుడి కృప నీ యందు విశేషంగా ఉన్నది. ఆ దివ్య పురుషుని మెప్పించి శాశ్వతంగా నీ గర్భమున ఎందుకు కొలువుండమనరాదు. నీ భక్తికి మెచ్చి మహాదేవుడు నీకు తప్పక ఈ వరమొసగుతాడు" అని గజాసురుడి మనసును కూడా కకావికలం చేయడంలో తారకాసురుడు విజయం సాధించాడు.

తారకాసురుడి వచనాలు గజాసురుడి మనసులో రివ్వున తిరుగుతున్నాయి. పరమేశ్వరుడిని తన గర్భంలో ప్రతిష్టించ ఆలోచనలు బలీయమవుతున్నాయి. తారకాసురుడి మాటలను మరింత లోతుగా విశ్లేషించసాగాడు గజాసురుడు. వీరి మధ్య చోటుచేసుకున్న సంభాషణను పునరావలోకనం చేసుకున్నాడు గజాసురుడు. అంధకాసురుడిని ఉద్దేశపూర్వకంగానే "వృషధ్వానుపుత్ర" అని సంబోధించాడు తారకాసురుడు. ఇది పూర్తిగా అసత్యం. శివపార్వతుల పుత్రుడు అంధకాసురుడు. హిరణ్యాక్షుడు అతనిని దత్త పుత్రుడిగా స్వీకరించాడు.

అంధకుడిని కామంధకుడిగా, గజాసురుడిని శివాంధకుడిగా మార్చడంలో విజయం సాధించినందుకు అమితానందంతో ఉన్నాడు తారకాసురుడు.

తారకాసురుడు ఆడిన కుతంత్రం గజాసురుడికి ఇప్పుడు స్పష్టంగా అవగతమైంది. "అంధకాసురుడు ఇప్పుడు సప్త మహాపాపాలు చేస్తాడు. ఈ పాపాలకు అంధకుడిని శిక్షిస్తాడు శివుడు. దీనిని ఆపాలి"అని తన మనసున అనుకున్నాడు గజాసురుడు. జరిగిన ఉదంతాన్నంతా నందీశ్వరుడికి విశదీకరించాడు గజాసురుడు. తారకాసురుడు పన్నిన కుట్రలో అజ్ఞానంగా ఇరుక్కున్నందుకు తనను క్షమించమని, తన ప్రార్థన శివుడికి చెప్పమని నందీశ్వరుడిని కోరాడు గజాసురుడు.

గజాసురుడు వివరించినదంతయూ పరమేశ్వరునకు విశదపర్చాడు నందీశ్వరుడు. దుష్ట తారకాసురుడి కుతంత్రంలో పావువైనందుకు గజాసురుడు మిక్కిలి మానసిక క్షోభననుభవిస్తూ మహాదేవుడి కరుణార్థం బిల్వవృక్షం యొక్క నీడన కూర్చొని నిరంతరాయంగా తపమును ఆచరించ ఆరంభించాడు.

తన సైన్యాధ్యక్షులైన విఘస మరియు హస్తిలతో పాటు మందర పర్వతం చేరుకున్నాడు అంధకాసురుడు. ఈ ఇరువురు సైన్యాధ్యక్షులు అంధకునకు ఓ సందేశాన్ని మోసుకొని వచ్చారు. "మహారాజా! ఈ సమీంలోనే ఓ మహర్షి ఉన్నాడు. మంచి యవ్వన దశలో ఉన్నాడు. పొడువాటి కేశములతో ఉన్నాడు. మృగచర్మాన్ని ధరించి ఉన్నాడు. చూడటానికి భయంకరంగా ఉన్నాడు. తన శిఖపై చంద్రుడిని ధరించి ఉన్నాడు. శరీరమంతా బూడిదమయంగా ఉన్నది. మెడలో సర్పం ఉన్నది. అన్నింటికన్నా ముఖ్యమైన విషయమేంటంటే ఆ సన్యాసి చెంత ఓ అందమైన స్త్రీ ఉన్నది. ఈ సృష్టిలో అంతటి సౌందర్యవతిని మేము కానలేదు. ఇక ముందు కానబోము" అని చెప్పారు.

ఆమె తనకు సరైన జతయని సైన్యాధ్యక్షులు అంధకుడి మనసును మరింత కవ్వించారు. పార్వతి సౌందర్యానికి సమ్మోహితుడయ్యాడు అంధకుడు. స్వర్ణభానుడి కిరణంలా ఉన్నది ఆమె ముఖ వర్చస్సు. ఎంతటి వాడినైనా తన వశం చేసుకునే మీనం వంటి నేత్రాలు, రుధిర వర్ణాన్ని సైతం విస్తుగొలిపే విధంగా ఆమె అధరముల వర్ణం, శ్వేతహంస వర్ణాన్ని సైతం మరిపింపజేసే ఆమె దంత వర్ణం, పుష్పకోమలత్వాన్ని సైతం అధిగమించే ఆమె శరీర కోమలత్వం, సెలయేటి ప్రవాహాన్ని జ్ఞప్తికి తెచ్చే ఆమె వయ్యారం, ఆమె కలువ కనులను కన కొలనులోని కలువలు కూడా కుమిలిపోయేలా ఉన్నాయి. ఇలా ఆమె సౌందర్యాన్ని వర్ణింప అలివిగాకున్నది. ఇంతటి సౌందర్యవతిని వీక్షించిన అంధకుడి మనసు ఆమెను పొందవలెనని ఉబలాటపడుతున్నది.

ఆమె అందానికి అంధకుడి మతి గతి తప్పింది. ఆమెను ఒక్క ఉదుటున తీసుకురమ్మని భటులను ఆజ్ఞాపించాడు. అంధకుడి ఆజ్ఞానుసారం ఆ భటులు సాధారణ సన్యాసి అనుకుంటున్న శివుడి వద్దకు వెళ్ళి పార్వతిని తమకు అప్పగించమని కోరారు. శివునకు వెంటనే బ్రహ్మదేవుడి వరము జ్ఞప్తికి వచ్చింది. అంధకుడు మరణం దిశగా పయనం సాగిస్తున్నట్టు మహాదేవుడికి అర్థమైంది. అంధకుడు తన జననీ జనకులను ఏనాడూ చూడలేదు. కావున వారు ఎలా ఉంటారో అతనికి తెలియదు. అంధకునకు తెలుప ప్రయత్నం చేశాడు మహేశుడు.

అంధకుడు కోరుకుంటున్న స్త్రీ అతని తల్లియేనని వారి మహారాజునకు తెలుపమని వచ్చిన భటులకు చెప్పాడు శివుడు. భటులు పరమేశ్వరుడి మాటలను వక్రీకరించి ఆ సన్యాసి పార్వతిని త్యజించ విముఖంగా ఉన్నాడని, సమరానికే సుముఖంగా ఉన్నాడని అంధకుడికి వివరించారు. అంధకుడు సైతం సమరానికి సుముఖత చూపాడు.

పరమేశ్వరుడు పాశుపత వ్రతం మధ్యలో ఉన్నాడు. వ్రతభంగం కలుగకూడదని సంకల్పించుకున్నాడు. అందుకు తన భటుడైన హెరోకను కాపుకాయమన్నాడు.

అంధకుడు దాడి చేయబోతున్నాడని తెలిసిన పరమేశ్వరుడు తన సైన్యం, ప్రమథగణాలతో సహా నందీశ్వరుడిని సైతం కాపు కాయడానికి నియమించాడు.

పరమేశ్వరునకు అండగా నందీశ్వరుని అభ్యర్థన మేరకు పాశుపత, కాలముఖ, మహావ్రత, దిగంబర, మారిణి, మహ్లాలారుపత మరియు వృషభధ్వజ అను సైన్యాలు మందర పర్వతానికి చేరుకున్నాయి. అంధకుడి సైన్యం మందర పర్వతం వైపునకు చొచ్చుకువస్తున్నది గమనించిన నందీశ్వర సైన్యం భూమ్యాకాశాలు ప్రతిధ్వనించే రీతిలో గర్జించింది.

సన్యాసి రూపధారియైన శివుడు మరియు పార్వతి గుహలోకి వెళ్ళింది చూసి వారు సమరాంగణం నుంచి తప్పించుకుంటున్నారునుకున్నాడు

అంధకాసురుడు. తన ఒకానొక సన్నిహితుడైన వినసుడిని గుహలోకి వెళ్ళి వారు ఏం చేస్తున్నారో చూసి రమ్మన్నాడు అంథకుడు. అతి కష్టం మీద వినసుడు గుహలోకి వెళ్ళి చూడగా శివపార్వతులిరువురు చూడముచ్చటగా సంభాషించుకుంటున్నారు.

వినసుడు సన్యాసి రూపధారియైన శివుడి వద్దకు వెళ్ళి, నమస్కరించి... "నీవు నిజంగా సన్యాసివే అయితే తపస్సు చేసుకొనుము లేదా ధైర్యముంటే సమరాంగణంతో మాతో ఎదురొడ్డి పోరాడుము" అని చెప్పెను.

వినసుడి వచనాలకు ఆగ్రహోదగ్రుడైనాడు పరమేశ్వరుడు. కళ్ళెర్రజేసుకుని అగ్నివలె జ్వలిస్తున్న ఒక వెంట్రుకను ఊడపీకాడు. తన శరీరం నుంచి మహాదేవిని సృష్టించాడు. ఆ మహాదేవి ఆకాశమంత ఎత్తు ఉండి శత సూర్యసమప్రభాభాసితురాలై ప్రకాశిస్తున్నది. అసురుల రక్తం నేలరాలకుండా పానం చేయమని ఆమెను నియమించాడు మహాదేవుడు.

"నేను అంధకుడితో యుద్ధం ఒనర్చబోతున్నాను" అని నందీశ్వరుడితో అన్నాడు పార్వతీశుడు. నందీశ్వరుడు కూడా ఆ మహాదేవుడి నిర్ణయానికి హర్షం తెలిపి ఆయన తోడు నిలుచున్నాడు. పార్వతీ భద్రతను ద్వారపాలకుడైన హెరోకునకు మరియు సోమప్రభ, జయ, విజయ, జయంతి అను యోగినులకు అప్పగించాడు శివుడు. హెరోకుడిని ప్రధాన భద్రతాధీశుడిగా నియమించాడు శంకరుడు.

అంధకుడితో కడు ధైర్యంగా పోరాడాడు హెరోకుడు. ఒంటిచేత్తో అసుర సైన్యాలను దునుమాడాడు.

అతి తక్కువ సమయంలో ఇరుసైన్యాలనకు మధ్య భీకర పోరు చోటుచేసుకుంది. ఈ మహాపోరాటంలో అనేక మంది అసురులు అసువులు బాశారు. అనేక మంది అసురుల మరణంతో మిగిలిన అసురులు తమ యుద్ధ నైపుణ్యంతో మరింత భీతావహంగా సమరం సలిపారు. ఈ యుద్ధాన్ని వీక్షించ దేవతలందరూ స్వర్గాన గుమిగూడారు.

అసురులపై పాశుపత సైన్యం అత్యంత భీకరంగా విరుచుకుపడింది. ఈ దాడిలో అనేక మంది అసురులు ప్రాణాలు కోల్పోయారు. ఇది గమనించిన తుహుండాసురుడు తన అత్యంత వినాశకర అస్త్రమైన పరిధిని ప్రయోగించాడు. ఈ అస్త్ర ప్రయోగంతో దేవతలందరూ చెల్లాచెదురైపోయారు.

తుహుండాసురుడితో పోరాడ నందీశ్వరుడు ముందుకొచ్చాడు. తన శక్తివంతమైన పరిధి అస్త్రాన్ని తుహుండుడు నందీశ్వరుడిపై ప్రయోగించగా అది నంది శృంగములను ఢీకొని శత ఖండాలుగా తునాకతునకలైంది. తుహుండుడి శిరస్సును గొడ్డలితో నరికాడు నందీశ్వరుడు. అసురులను ఈ యుద్ధంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నది శివసైన్యం.

అసుర సైన్యాలు ఏం చేయాలో పాలుపోక, తోచక తమ గురువైన శుక్రాచార్యుని ఆశ్రయించారు. మరణించిన వారిని పునర్జీవులను చేసే మృత సంజీవిని విద్యాదక్షుడు శుక్రాచార్యుడు. ఆ విద్యను తమకు సైతం బోధించమని అర్థించారు అసురులు. శుక్రాచార్యుడు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డాడు. తనకు ఈ జ్ఞానాన్ని పరమేశ్వరుడు ఒసగాడు. అటువంటి ఈ మంత్రాన్ని పరమశివుడికి వ్యతిరేకంగా ఎలా వాడగలనన్న యోచనలో ఉన్నాడు శుక్రాచార్యుడు. అసురులందరూ శరణుకోరి తన వద్దకు వచ్చారు గాన కాదనలేకపోయాడు. ఒక్క క్షణం ఆలోచించి సమరాంగణంలోకి అడుగిడాలని నిశ్చయించుకున్నాడు. మరణించిన అసురులను పునర్జీవులను చేయసాగాడు. యుద్ధం నిరంతరాయంగా, భీకరంగా సాగుతూనే ఉన్నది. ఈ సమరం ఎక్కడా ఆగిపోయే సూచనలు కనబడట్లేదు.

తన సైన్యంలో అత్యంత ప్రముఖుడైన, తనకు అత్యంత సన్నిహితుడైన గిలుని పిలిపించాడు అంధకాసురుడు. దేనినైనా, ఎవరినైనా మ్రింగగల సమర్థుడు గిలుడు. సూర్యుడిని, చంద్రుడిని,ఇంద్రుడిని మరియు హెరోకుడిని మ్రింగిమని గిలుని ఆదేశించాడు అంధకుడు. ఒక్క హెరోకుడిని తప్ప అందరినీ సమర్థవంతంగా మ్రింగగలిగాడు. సూర్యచంద్రులరహితంగా విశ్వమంతయూ అంధకారబంధురమయ్యింది.

పరమేశ్వరుడిని స్తుతించాడు హెరోకుడు. గిలుడు నోరు తెరిచి అందరినీ మ్రింగ ప్రయత్నించాడు.

ఆగ్రహించిన మహాదేవుడు బాణంతో గిలుడి ఉదరాన్ని చీల్చాడు. ఉదరంలో నుంచి దేవతలందరూ బయటకి వచ్చారు. అంధకుడిని తన గదతో ఘాతించసాగాడు శ్రీమహావిష్ణువు.

అసుర గురువు తమ ప్రయత్నాలన్నింటినీ నిష్ఫలం చేస్తున్నాడని పరమేశ్వరునకు చెప్పాడు నందీశ్వరుడు. శుక్రాచార్యుడిని యుద్ధరంగము నుంచి అపహరించి తీసుకురమ్మని నందీశ్వరుని ఆదేశించాడు మహేశ్వరుడు.

శివుని ఆజ్ఞానుసారమే శుక్రాచార్యుని సమరాంగణం నుంచి అపహరించి తీసుకువచ్చాడు నందీశ్వరుడు. శుక్రాచార్యుని మ్రింగేశాడు పరమశివుడు. ఆ మహాదేవుడి శరీరంలో నుంచి బయటకు రావడానికి శతవిధాలా ప్రయత్నించి విఫలమయ్యాడు శుక్రాచార్యుడు. ఇక చేయునది లేక శివుని స్తుతించనారంభించాడు.

కరుణామయుడైన ఆ పార్వతీశుడు తన శరీరము నుంచి శుక్రాచార్యుని విడుదల చేశాడు. అలా బయటపడు శుక్రాచార్యుడు శివునకు నమస్కరించి మళ్ళీ అసుర సైన్యంలో కలిశాడు అసుర గురువు రాకతో వారందరిలో ఆనందం వెల్లివిరిసింది. మరోసారి అష్టవర్షాల పాటు భీకర యుద్ధం చోటుచేసుకుంది.

యుద్ధంలో దేవతల ఆధిపత్యాన్ని గ్రహించిన అసురులు వారిని రకరకాల మాయలతో, కుతంత్రాలతో వధించనారంభించారు మరియు మ్రింగసాగారు. మందర పర్వతం సైన్యాలు లేక, దేవతలు లేక వెలవెలబోసాగింది. ఈ దుస్థితిని చూసి మహోగ్రదగ్రుడైనాడు మహేశ్వరుడు. ఆ పరమేశ్వరుని ఆగ్రహం నుంచి జనించిన వాడే భయంకర జృంభయికుడు. జృంభయికుని స్పర్శతో అసురులు ఆవులించసాగారు. అలా వారు ఆవులిస్తుండగా వారిలో నుంచి దేవతలు మరియు సైన్యాలు బయటికి విడుదలవసాగారు, విడుదలవసాగాయి. పరమశివుని

ఓడించడం, హతమార్చడం కష్టభూయిష్టమైన ప్రయాస అని గ్రహించిన అంధకాసురుడు పార్వతిని కుతంత్రంతో పొంద నిర్ణయించుకున్నాడు. అందుకు తనకు అత్యంత సన్నిహితుడైన, విశ్వాసపాత్రుడైన సురిద సహాయం తీసుకొనదలిచి ఈ విధంగా చెప్పసాగాడు... "సురిద! నీవు నా సోదరుడవు. ఇప్పుడు నాకు నీ సహాయం అవసరమయింది. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగింది కానీ సన్యాసి ఇంకనూ అనిశ్చింతంగానే ఉన్నాడు. శివుడి వేషంలో పార్వతిని చేరాలని నేను నిర్ణయించుకున్నాను. నీవు నందీశ్వరుడి వేషంలో నాకు తోడు ఉండాలని నా అభిలాష" అని వివరించగా సురిద అందుకు సమ్మతించాడు. నందీశ్వరుడి రూపంలో ఉన్న సురిదపై ఆసీనుడై శివుడి రూపంలో ఉన్న అంధకాసురుడు మందర పర్వతానికి వెళ్ళసాగాడు.

శివుడి వేషంలో ఉన్న అంధకాసురుడి దేహంపై గాయాల గుర్తులను చూసి... "చూడండి! అసురులు నా ప్రాణేశ్వరుడిని ఎంత నిర్దయగా గాయపర్చారో! శీఘ్రంగా వెళ్ళి ఔషధాలను గైకొని రండి" అని యోగినులను ఆజ్ఞాపించింది పార్వతి.

ఔషధ మూలికలను సేకరించి తీసుకురావడానికి యోగినులు వెళ్ళగా పరమేశ్వరుడి రూపంలో ఉన్న అంధకుడి శరీరంపై గాయాలను తీక్షణంగా గమనిస్తోంది పార్వతి. అతని శరీరంలో రెండు బాహువులూ లేకపోవడం చూసి ఆశ్చర్యచకితురాలైంది. శివుడి వేషంలో ఎవరో అనామకుడు వచ్చాడని ఆమెకు అర్థమైంది. ప్రమాదాన్ని పసిగట్టిన ఆమె అక్కడి నుంచి తప్పించుకొంది. యోగినులు సైతం ఆమె వెంట వెళ్ళారు. అంధకుడు వారందరినీ వెంబడించాడు. పార్వతి ఎక్కడ ఉందో కనిపెట్టలేకపోయిన అంధకుడు తిరిగి యుద్ధరంగానికి వెళ్ళి యుద్ధం కొనసాగించాడు.

దేవతలు మహాభీకరంగా యుద్ధం చేస్తున్నారు. శత్రువర్గంలో కోలాహలాన్ని సృష్టించాడు విష్ణువు. బ్రహ్మదేవుడు తన కమండలములోని నీటిని దేవతలపై చిలకరించగా వారంతా మరింత శక్తిని సంతరించుకున్నారు.

బాలాసురుడిని తన వజ్రాయుధంతో ఇంద్రుడు ఘూతించగా, ఆ ఆయుధం తునాతునకలైపోయింది. అంతటి మహాశక్తివంతమైన వజ్రాయుధమే ఖండఖండాలుగా విరిగిపోయేసరికి ఇంద్రుడిలో భయం పుట్టింది. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా యుద్ధరంగం నుంచి పలాయనం చిత్తగించాడు ఇంద్రుడు. జంభాసురుడు ఇంద్రుడి పిరికితనాన్ని పరిహసించి తనతో పోరుకు తలపడమని కవ్వించసాగాడు. జంభాసురుడితో తలపడడానికి తనకు శక్తివంతమైన ఓ దివ్యాయుధం ప్రసాదించమని శ్రీమహావిష్ణువును కోరగా ఆ వైకుంఠవాసుడు ఇంద్రుడిని అగ్నిదేవుని వద్దకు పంపించాడు. అంతట అగ్నిదేవుడు వజ్రాయుధం వంటి మహాశక్తివంతమైన ఆయుధాన్ని రూపొందించి ఇంద్రుడికిచ్చాడు. ఈ ఆయుధాన్ని గైకొని ఐరావతంపై ఆసీనుడై జంభాసురుడితో తలపడడానికి వెళ్ళాడు ఇంద్రుడు. జంభాసురుడు ఐరావతం యొక్క కుంభస్థలాన్ని బలంగా ఘూతించగా అది కుప్పకూలిపోయింది. ఇంద్రుడు నేలమీద పడ్డాడు.

ఇంద్రుడు ఇలా నేలమీద పడింది గమనించిన సిద్ధులు అసురులతో పోరాడ ఆ దేవేంద్రునకు ఓ దివ్యరథాన్ని ఇచ్చారు. ఈ లోపు ఇంద్రుడు భూమి బద్దలౌ రీతిలో క్రింద పడ్డాడు.

పరమశివుడు యుద్ధయవనికపై ప్రత్యక్షమై... "నా ధ్యానాదికాలు ముగిసినవి. మీరందరూ ఇప్పుడు వెళ్ళి విశ్రాంతి తీసుకొనగలరు" అని అక్కడి వారందరికీ సూచించాడు.

అసురులను దునుమాడ, దహించనారంభించాడు పరమేశ్వరుడు. అంతిమంగా అంధకుడు ఒక్కడే మిగిలిపోయాడు. పరమశివుడు నందీశ్వరునిపై ఆసీనుడై త్రిశూలాన్ని ధరించి అంధకుడితో తలపడి యుద్ధక్షేత్రానికి కదులుతున్నాడు. దేవతలందరూ ఆ దేవదేవునకు తోడయ్యారు.

దేవతా సైన్యం పరమ శివుడి చుట్టూ, అని దిక్కులా, ఓ రక్షణ వలయంగా ఏర్పడ్డారు. అసురుల మరణం మరియు వినాశం అనంతరం సైతం శివసైన్యంతో యుద్ధం కొనసాగిస్తూనే ఉన్నాడు అంధకుడు. శుక్రాచార్యుడు యుద్ధము మానమని సూచించననూ ఆయన మాటలు లెక్కపెట్టక ఇలా అన్నాడు అంధకాసురుడు... "మహేశ్వరుడు, మహేంద్రుడితో సహా దేవతలందరూ నా కోపాగ్ని దగ్ధం కావల్సిందే. అత్యంత శీఘ్రంగా వారందరినీ నేను వధించబోతున్నాను".

అనంతరం రథాన్ని శత్రుసమూహం వైపునకు తీసుకెళ్ళమని రథసారథిని, ఆదేశించాడు అంధకుడు. దేవతలందరినీ ఒంటరిగా ఎదుర్కొంటున్నాడు. వారందరి మీద బాణవృష్టి కురిపించాడు. అంధకుడి రథసారథిని సంహరిస్తే, రథాన్ని కుప్పకూలిస్తే ఆ అసురుడిని శివుడు సునాయసంగా హతమార్చగలడని దేవతలకు సూచించాడు శ్రీమహావిష్ణువు.

రెట్టించిన ఉత్సాహంతో అసురులను సంహరించసాగారు దేవతలు. వేలాది శత్రువుల అశ్వాలను తన గదతో హతమార్చాడు శ్రీమహావిష్ణువు. అంధకుడి రథాన్ని కుప్పకూల్చింది శివసైన్యం. రథాన్ని కోల్పోయినా పట్టును సడలించక దేవతలతో తలపడుతూనే ఉన్నాడు అంధకుడు. దేవతలందరూ ప్రమాదంలో ఉన్నది గ్రహించిన పరమేశ్వరుడు వారందరినీ తన శరీరంలో సురక్షితంగా దాచిపెట్టాడు. అంధకుడిని సమరానికి ఉ సిగొల్పాడు.

" పార్వతి నా తల్లియని నీవంటున్నావు. ఆమె నన్ను తన గర్భంలో నవమాసాలు మోసిందా?" అని శివుడిని ప్రశ్నించాడు అంధకుడు.

"నీవు ఆమె భౌతిక శరీరం నుంచి జన్మించలేదు. గర్భబాహ్యాన నీ పుట్టుక సంభవించినది. తల్లీబిడ్డల సంబంధాన్ని ఏర్పరిచేది రక్తమాంసాలు కావు. ప్రేమాప్యాయతలు" అని శివుడు సమాధానమిచ్చాడు.

"నేను ఆమె ఒడిలో పెరిగానా?" అని మరో ప్రశ్న సంధించాడు అంధకుడు.

"భౌతికంగా నీ తల్లి నిన్ను కనిసాకకపోయినా ఆమె పట్ల నీ ప్రేమ, వాత్సల్యం ఒకేలా ఉండాలి. మానవుడికి వాస్తవంగా మూడు శరీరాలున్నాయి. అవి భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక శరీరాలు. కావున నీవు ఒక వ్యక్తివి కావు. త్రిశరీరాల సంగమానివి నీవు. "నేను"

అనుకుంటున్న నీవు భౌతిక శరీరానివి. "నేను కాదు" అనుకుంటున్న నీవు మానసిక శరీరానివి. "అసలైన నేను" అనుకుంటున్న నీవు ఆత్మవు అనగా ఆధ్యాత్మిక శరీరానివి. మనిషి యొక్క అసలైన శరీరం ఆత్మ, అనగా ఆధ్యాత్మిక శరీరం. మానసిక మరియు భౌతిక శరీరాలు అశాశ్వతం" అని అంధకుడికి వివరించాడు శివుడు.

"ఆమె నాకు ఏమైనా నేర్పించిందా?" అని మరో ప్రశ్న అడిగాడు అంధకుడు.

" నీ జీవితంలో తొలివ్యక్తి తల్లి. అది కాదనరాని, కాదనలేని వాస్తవం. ఆమె స్థానాన్ని ఎవరూ ఆక్రమించుకోలేరు. ఈ ప్రపంచంలో ప్రతీ ఒక్కటి ప్రతిచర్య, ప్రతిబింబం మరియు ప్రతిధ్వనులే. వీటి నుండి ఎవరూ తప్పించుకోలేరు. కానీ బంధాలనేవి భౌతిక శరీరం వలన ఏర్పడతాయి" అని సమాధానమిచ్చాడు మహాదేవుడు.

"ఏనాడైనా నీవు నాకు అండగా ఉన్నావా? నీ ప్రేమను, ఆప్యాయతను నాకు పంచావా?" అని శివుడిని ప్రశ్నించాడు అంధకుడు.

"నీ ఆలోచన సరళి అనుచితమైనది. ఈ రోజు నీవిలా నా ముందు నిలబడి మాట్లాడుతున్నావంటే అందుకు కారణం మేము. నీ ఉనికికి ఉనికిమి మేము. నీ తల్లిదండ్రులం మేము. మనసా, వాచా, కర్మణా, త్రికరణ శుద్ధిగా తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకో. వారిపట్ల అగౌరవంగా, కఠినంగా, క్రూరంగా ప్రవర్తించరాదు. నీవు జన్మత: అంధుడవు. మా అండ, మా ప్రేమాప్యాయతలు నీ పట్ల ఎల్లప్పుడూ ఉండెను, ఉంటాయి, ఉండబోతాయి. ఇందులో ఇసుమంతైననూ సందేహం లేదు. గుర్తుంచురొనుము! నీవు హిరణ్యాక్షునకు దత్తపుత్రుడిగా వెళ్ళావు. హిరణ్యాక్ష, వృషధ్భాను దంపతులు నీ యందు వాత్సల్యభరితంగా ఉండేటట్టు చూసుకున్నాం. కనీస అవసరాలైన ఆహారం, వస్త్రం మరియు ఆశ్రయము ఇచ్చేలా చూసుకున్నాం. నీవు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను, బాధ్యతలను వారు నీకు బోధించారు. నీతి, నిజాయితీ, సత్యము, స్వచ్ఛత, విధేయత, పవిత్రత వంటి సులక్షణాలను నీకు నేర్పించారు. వారి విజ్ఞత, వారి అనుభవం వలన నీవు లాభం పొందావు. వారి దృష్టిలో నీవిప్పుడు ఓ వీరపరాక్రమ చక్రవర్తివి. నీ కర్తవ్యాలను, బాధ్యతలను నిర్వర్తించడంలో నీవు విఫలమయ్యావు. కేవలం భౌతిక, లౌకిక స్థాయిలోనే నీవు ఆలోచిస్తున్నావు. నీ తల్లి తన రూపాన్ని నీ హృదయమున పదిలపరిచిందని మరచిపోతున్నావు.

"ప్రేమ అనేది దానంతట అదే జనిస్తుంది. దానికి మనమేమీ చేయలేము. ఒక్కసారి ప్రేమలో పడితే ప్రపంచాన్నే మర్చిపోతాం. ఈ సమస్త సృష్టిలో ఆమె అందంగా కనిపిస్తుంది. అటువంటప్పుడు లైంగిక సంగమానికి, ఇంద్రియ సౌభాగ్యానికి ఆశపడటంలో తప్పేముంది?" అని శివుడిని అడిగాడు అంధకుడు.

"నీవు ఎవరినైనా ప్రేమించవచ్చుగాక! నీ తల్లిదండ్రులను మాత్రం మరవద్దు. నీ తల్లిదండ్రులు నిన్ను మరవనప్పుడు నీవు కూడా నీ తల్లిదండ్రులను మరవకూడదు. ప్రధానంగా, తల్లిని అమితంగా గౌరవించాలి, ఆరాధించాలి. వివాహిత స్త్రీతో లైంగిక చర్య సలపడం అనే కోరిక అతి తీవ్రమైనది, అనైతికమైనది, పాపభూయిష్టమైనది. కామము, క్రోధము అనునవి అసుర లక్షణాలు. వాటిని నీవు దగ్గరకి రానిచ్చావు. ఆ అసుర లక్షణాలు నీలోని విజ్ఞానాన్ని అణచివేశాయి. నీవు కేవలం భౌతిక, మానసిక సుఖం కోసం వెంపర్లాడుతున్నావు. అవి అశాశ్వతమైనవు. తల్లిదండ్రుల పట్ల సేవానిరతి, గౌరవభావం ఉన్న సంతానమే అన్ని రకాలుగా వృద్ధి చెందుతుంది. కపట బుద్ధిగలవారు వారి తల్లిదండ్రులను దూషిస్తుంటారు. తల్లిదండ్రుల పట్ల అనుచిత ప్రవర్తన, వారి యందు దూషణభావం తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. ఆ పరిణామాలను అనుభవించక తప్పదు. అటువంటి వారు పాపాత్ములుగా కొలవబడుతారు. అటువంటి వారిలో నీవూ ఒకడవు. నీవు భయంకరమైన సప్తమహాపాతకాలను చేసావు. నీ చర్యలు అతిపాపాత్మకమైనవి.

మత్సరంతో నీవు అతిహీనమైన పాపం ఒనర్చావు. క్రోధము, అసహనము, స్వార్థము, లోభిత్వము, ద్వేషము, ఈర్ష్య, గర్వముల నుంచి ఆవిర్భవించినది వాంఛాగ్ని.

వివాహిత స్త్రీ పట్ల కామభావాన్ని పెంపొందించుకున్నావు. ఇది మహాపాతకము.

నీవు నీ తల్లి పట్ల కామాన్ని పెంచుకున్నావు. ఆమె నీ తల్లి. తల్లి అంటే కేవలం ఓ శరీరం కాదు. తల్లి అంటే జీవన సిద్ధాంతం. భౌతిక శరీరము నీటి బుడగ వంటిది. మనసు మర్కటం వంటిది. పంచభూతాలమయం ఈ శరీరం. అవి ఉన్నంత వరకే ఈ శరీరం. ఒక్కసారి అవి దేహంలో నుంచి వెళ్ళిపోతే ఆ దేహం ఓ జడంతో సమానం.

గర్వము, అహంకారముతో మనసును నిరోధించలేక లైంగిక వాంఛకు లొంగిపోవడం నీవు ఒనర్చిన మరో పాతకం.

కామాగ్నిని హృదయమున రగిలించుకొని కామాంధకుడివై అనైతిక కామమును పెంపొందించుకున్నావు. నీ మాటలో, చూపులో, స్పర్శలో, నడకలో, నడతలో అన్నింటా కామవాంఛ ప్రస్ఫుటిస్తోంది. ఇలా కామాగ్నిని రగిలించుకోవడం నీవు ఒనర్చిన మరో పాతకం.

అసత్యభావనతో, స్వార్థంతో, అనుచిత ప్రవర్తనతో, కుత్సితంతో, కుటిలత్వంతో పరస్త్రీని ఆశించడం మరో పాతకం.

కామంతో నీవు మరో పాతకాన్ని కూడా చేశావు. నీ ఉనికికే కారణమైన నీ తల్లిదండ్రులను అనుచిత దృష్టితో చూశావు. తల్లి నీకు శరీరాన్నిచ్చింది. తండ్రి నిన్ను పోషించాడు. గురువు నీకు విద్యాబుద్ధులు నేర్పాడు. భగవంతుడు సమస్తం సమకుర్చాడు. ఇటువంటి అద్భుతమైన నిధులను నీ హృదయంలో నిక్షిప్తం చేసుకోవడంలో నీవు విఫలమయ్యావు.

నందీశ్వరుడిపై ఆసీనుడై ఉన్న పరమేశ్వరుడిపై దాడికి దిగాడు అంధకుడు. ఆగ్రహోదగ్రుడైన పరమశివుడు నందీశ్వరుని పై నుంచి దిగి తన త్రిశూలాన్ని అసురుని గుండెలోకి దించాడు. అంతే తీవ్రంగా గాయపడినా కూడా అంధకుడు తన పట్టును సడలించక శివుడిని ఒక మైలు దూరం ఈడ్చుకొని వెళ్ళాడు. అంధకాసురుడి ఈ చర్యను బలంగా ప్రతిఘటించ ప్రయత్నించాడు శివుడు.

తన గదతో పరమేశ్వరుడి శిరముపై బలంగా బాదాడు అంధకుడు. ఫలితంగా ఆ మహాదేవుడి శిరము నుంచి రక్తం ఒక్క ఉదుటన బయటకు వచ్చి నలుదిక్కులా ప్రవహించసాగింది. తూర్పుదిక్కున ప్రవహిస్తున్న రుధిరం నుంచి భైరవుడు మరియు కాళరాజు ఆవిర్భవించారు. మిగిలిని మూడు దిక్కులలో ప్రవహిస్తున్న రక్తం నుంచి కామరాజు, చక్రమాలుడు, సోమరాజు, స్వచ్ఛరాజు, లలితరాజు మరియు విఘ్నరాజులు రూపుదాల్చారు. శివుడు తన త్రిశూలంతో అంధకుడిని తన శిరస్సు పైకి లేపాడు. అంధకుడి వక్షస్థలాన్ని చీల్చుతున్నది శివుడి త్రిశూలం. అంధకుడి శరీరంలో నుంచి బయటకు ప్రవహిస్తున్న రక్తంతో శివుడి శరీరం ఎర్రబారింది. అంధకుడిని వధించడానికి ఎంతో తీవ్రంగా ప్రయత్నించసాగాడు శివుడు. ఈ ప్రయత్నంలో శివుడి శరీరం చెమటలు కక్కుతోంది. శివుడి లలాటం నుంచి స్రవిస్తున్న స్వేదం నుంచి దివ్యమైన ఓ బాలిక రూపుదాల్చింది. శివుడి ముఖం నుంచి నేలరాలిన స్వేదబిందువుల నుంచి దివ్యమైన ఓ బాలుడు ఉద్భవించాడు. ఈ ఇద్దరూ అంధకాసురుడి శరీరం నుంచి ప్రవహిస్తున్న రక్తాన్ని గుటకలుగా మ్రింగసాగారు. బాలికకు చర్చికయిని, బాలునకు మంగళుడని నామకరణం చేశాడు మహాదేవుడు. అంధకుడిని తన శిరస్సు కన్ననూ పై ఎత్తున త్రిశూలంతో కొన్ని వర్షాల పాటు బంధించి ఉంచాడుపరమేశ్వరుడు.

.






F38 http://sivkishen.wikia.com/wiki/File:Andhaka_as_Brungi.jpg

అంధకుడి శరీరం అస్థికమయమైపోయింది. దీని అనంతరమే అంధకుడు తన జన్మ గురించి స్పష్టంగా తెలుసుకోసాగాడు. తల్లి పట్ల కామభావనలు పెంచుకున్ననూ మహాదేవుడు తనను శిక్షించలేదని తెలుసుకున్నాడు. త్రిశూలంతో బంధింపబడి ఉన్ననూ ఆ విశ్వేశ్వరుడి 108 రూపాలను కొన్ని వర్షాల పాటు స్తుతించాడు. అంతిమంగా అంధకుడు తన తప్పును తెలుసుకొని క్షమాపణలు అర్థించాడు. పరమశివుడిని మనసారా స్తుతించాడు, కీర్తించాడు. పార్వతిని తల్లిగా అంగీకరిస్తేనే తనను మన్నిస్తానని అంధకుడితో అన్నాడు శివుడు. అంధకుడు పార్వతిని మాత్రమే తల్లిగా కాక పరమేశ్వరుడిని సైతం తండ్రిగా అంగీకరించాడు. మహాదేవుడు ప్రసన్నుడై త్రిశూలాన్ని క్రిందకు దించాడు. తన దివ్యస్పర్శతో అంధకుడి గాయాలను మటుమాయం చేశాడు శివుడు. అంధకుడిలో వచ్చిన మార్పును గమనించి దేవతలందరూ సంతసించి అతనిని ఆశీర్వదించారు.

అనంతరం అంధకుడిని మందర పర్వతానికి తీసుకెళ్ళాడు శివుడు. అంధకుడు తన తప్పును తెలుసుకున్నాడని అమితానందంతో పార్వతికి చెప్పాడు శివడు. "మన పుత్రుని అభివాదములు స్వీకరించు. అతనిని పుత్రుడిగా అంగీకరించు. ఇకపై భృంగిగా పిలవబడతాడు అంధకాసురుడు" అని ప్రకటించాడు పరమేశ్వరుడు. భక్తిభరిత హృదయంతో పార్వతిని స్తుతించాడు అంధకుడు. పార్వతి ప్రసన్నురాలై ఏదైనా వరము కోరుకొనమంది. అందుకు అంధకుడు..... "అమ్మా! జగజ్జనని! లోకపావని! నీ పుత్రులందరినీ పాపాలనుండి విముక్తులను చేయుము. వారందరూ పరమేశ్వరుడి సన్నిధిలో ఉండేలా దీవించు" అని కోరుకున్నాడు. పార్వతి అమితంగా సంతోసించి భృంగిగా మారిన అంధకుడి కోరికను మన్నించింది. వెంటనే అతను అసామాన్య తేజస్సుతో ప్రకాశించసాగెను. తల్లిదండ్రుల చరణాల మీద పడి బాధాతప్త హృదయముతో క్షమించమని రోదించసాగాడు. అంధకాసురునకు హితబోధ చేశారు శివపార్వతులు. శివునకు అత్యంత విధేయుడిగా మారాడు భృంగి. తను భక్తి పూర్వక స్థితిలో ఉండగా పార్వతితో సహా ఎవరినీ ఆరాధించేవాడు కాదు. భృంగి శివుడి చుట్టూ ప్రదక్షిణలు చేసేవాడు కానీ పార్వతి చుట్టూ కాదు. భృంగి యొక్క ఈ చర్య పార్వతికి మ్రింగుడు పడలేదు. అందుకే ఆమె పరమశివుని ఒడిలో ఆసీనురాలైంది.

ఇప్పుడు భృంగి తన చుట్టూ కూడా ప్రదక్షిణలు చేయక తప్పదనుకుంది. తామిద్దరమూ వేర్వేరు కాదనీ ఒక్కటేనని తెలపడానికి శివుడు పార్వతిని కూడగట్టుకొని "అర్థనారీశ్వర" అవతారం దాల్చాడు. అయినా కూడా పార్వతిని ఆరాధించ భృంగి మనసు అంగీకరించకున్నది. అందుకే ఒక భ్రమరం రూపం దాల్చి వారిరువురి శిరస్సు మధ్య నుంచి ప్రదక్షిణలు చేయసాగారు. పార్వతి నిర్ఘాంతపోయింది. చకితురాలైంది. ఇప్పుడు భృంగి ఓ కీటకం రూపు దాల్చి పార్వతిపరమేశ్వరులిద్దరి మధ్య నుంచి దూరసాగాడు.

భృంగి యొక్క ఈ పక్షపాత చర్యకు ఆగ్రహించిన పార్వతి శక్తిహీనమైన అస్థిపంజరం వలె మారమని శపించింది. ఫలితంగా, రక్తమాంసరహితంగా మారాడు భృంగి. అస్థిపంజరంగా మారి చక్కగా నిలుచోలేకపోయాడు. శక్తిహీనుడయ్యాడు. తన పరమ భక్తుని యాతన చూడలేక శివుడు భృంగికి మూడో కాలిని ప్రసాదించాడు. ఈ మూడోకాలి ఆధారంగా భృంగి నిలబడగలిగాడు. తన తప్పును తెలుసుకొని మన్నించమని పార్వతిని వేడుకున్నాడు భృంగి.

పార్వతీ పరమేశ్వరులు విశ్వజననీ జనకులు. భక్తులు వారి సంతానం. ఈ దివ్యదంపతుల సృష్టే ఈ విశ్వము. పంచభూతాలు, జీవాలు, జీవనదులు, కొండలు, గుట్టలు, మనుషులు, జంతువులు, వృక్షాలు, అన్నీ ఆ ఆది దంపతుల సృష్టే. అంతా ఆది దంపతుల నిర్మాణమే. భగవంతుడు మనకు ప్రకృతి రూపంలో సర్వమూ సమకూర్చిపెట్టాడు. మనము చేయాల్సిందల్లా మన జన్మకు, మన పోషణకు కారకులైన ఆ దివ్య దంపతులను నిత్యమూ పూజించడమే, ఆరాధించడమే అందుకే మనమందరం స్వచ్ఛమైన వ్యక్తిత్వాన్ని, నిష్కళంకమైన శీలాన్ని నిర్మించుకొని సద్వర్తనతో నడుచుకోవాలి. అందరి పట్లా ప్రేమగా మెలగాలి. ఆప్యాయతను చూపాలి. ప్రోత్సహించాలి. మంచిని పంచాలి. చెడును దునుమాడాలి. తప్పు చేయడం మానవ సహజం. ఆ తప్పును గుర్తించి సరిదిద్దుకోవడం కూడా మనిషి లక్షణం. క్షమాగుణాన్ని అలవర్చుకోవడం ఉత్తమ లక్షణం.

తల్లి పార్వతి కూడా క్షమించడంలో ధరిత్రి వంటిది. హీనాతిహీనమైన పాపాలను కూడా క్షమిస్తుంది. భక్తుడు సమర్పణా భావంతో సలిపే ఆరాధనకు భగవంతుడు, భగవతి ప్రసన్నులై క్షమించి సర్వకాల సర్వావస్థయందు అండగా, తోడుగా నిలుస్తారు. అందుకు భృంగిగా మారిన అంధకాసురుడే మనకు ఓ చక్కని ఉదాహరణ. పార్వతీదేవి భృంగిని "శివగణాధిపతి"గా నియమించి దివ్య చాముండ ఖడ్గాన్ని ప్రసాదించింది.

# 19. హిరణ్యాగర్భ పర్వము

మొదటి రాత్రికి కావల్సిన సన్నాహాలు చేశారు యోగినులు. పుష్పాలతో శోభన మందిరాన్ని శృంగార రసానుభూతులను పుట్టించే విధంగా కడురమణీయంగా అలంకరించారు. మధుర పదార్థాలను ఫలాలను కూడా ఏర్పాటు చేశారు.

శిఖన అష్టమి చంద్రుని, మెడ చుట్టూ సర్ప చక్రవర్తియైన వాసుకిని ధరించి కైలాసపర్వతంపై ఆసీనుడై ఉన్నాడు పరమేశ్వరుడు. పార్వతి ఉపస్థితిని ఆస్వాదిస్తున్నాడు.

భృంగితో పాటు ఉన్నాడు నందీశ్వరుడు. చతుర్యోగినులు పుష్పహారాలను రూపొందించడంలో తలమునకలై ఉన్నారు.

తారకాసురుడి కన్ననూ శక్తివంతమైన కుమారుని పొందవలెనని పార్వతి అభిమతం.

పార్వతిని పరిమళభరిత పుష్పాలతో శృంగార సామ్రాజ్ఞిగా అలంకరించి పరమశివుని శయన మందిరానికి పంపించారు యోగినులు. పార్వతి రాకకోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకొని నిరీక్షిస్తున్నాడు శివుడు.

పరిమానందభరిత మనస్సుతో, ముఖంలో ఏదో తత్తరపాటు తొణికిసలాడుతుండగా, సిగ్గులు మొగ్గలు తొడుగుతుండగా, హృదయనాదం గతి తప్పుతుండగా ఒక్కొక్క అడుగు భారంగా వేస్తూ పరమేశ్వరుని చెంతకు వెళ్ళి ఆసీనురాలైంది పార్వతి.

"పరమేశ్వరా! మహాదేవా! నీవు దివ్య పురుషుడివి. భక్తవత్సలుడవు, లోకబాంధవుడవు. ఆపత్కాల రక్షకుడవు. భక్తజనోద్ధారుడవు. ఆశ్రిత జనపక్షపాతివి. మీకు నా మీద దయ ఉంటే.. మీకు నా పట్ల ప్రేమ ఉంటే... దయచేసి మన భవిష్యత్తు గురించి కాసేపు ముచ్చటించుకుందాం. తారకాసురుడి ఆగడాలకు ఇక అంతు పలకాలన్నా... తారకాసురుడిని తుదముట్టించాలన్న మనమిప్పుడు చర్చించుకోవడం అవసరం" అని శివుని కోరింది పార్వతి.

"ప్రియా! ఇది పరమానందమయ మొదటి రాత్రి. అవ్యాజమైన ఆనందానికి, అనుభూతికి తొలిరాత్రి. ప్రకృతీపురుషుల సంగమం జరిగే దివ్యరాత్రి. ఒక్కసారి పోతే తిరిగిరాని రాత్రి. కావున ఈ సమయంలో అనవసరమైన ఆలోచనలను, భయాలను దూరం పెట్టి శృంగార రసాస్వాదనంలో మునిగి తేలుదాము. ఆ తారకాసురుడిని వధించ ఆసక్తి నీ కన్ననూ నాలో దశపర్యాయములు అధికంగానే ఉన్నది" అని పార్వతికి తన ఉద్దేశాన్ని తెలిపాడు శివుడు.

లౌకిక విషయాలకు ఇక విరామ చిహ్నం పెట్టి మైథున క్రియలో పాల్గొన్నారు ఈ విశ్వదంపతులు.

పార్వతిని శృంగారోద్వేగంతో స్పృశించి ఆమె అధర మధుర్యాలను మహానందంగా రుచి చూశాడు శివుడు. పిల్ల తెమ్మెరల వీచికలు ఇరువురి శరీరాలను సుతిమెత్తగా తడుముతున్నాయి. ఇద్దరిలోనూ ప్రేమాభావాలు ఉప్పొంగుతున్నాయి. పరమానందంగా అనుభూతి చెందాలని ఇద్దరూ తపిస్తున్నారు. ఇద్దరి శరీరాల్లో కామాగ్ని రగులుతోంది. కామాగ్నితో శరీరాలు వెచ్చదనాన్ని సంతరించుకొన్నాయి. వీటికి తోడు కౌగిలింతలోని వెచ్చదనం వీరివురిని కట్టిపడేసింది. తన హస్తాలతో పార్వతి శరీరాన్ని మృదువుగా మీటుతున్నాడు శివుడు. ఆ స్పర్శకు ఉద్వేగానికి లోనౌతుంది పర్వతపుత్రి. ఆమెలో శృంగారజ్వాల అధికమవుతోంది. ఆమెలోని శృంగారాగ్నికి ఆజ్యంగా మారుతోంది పరమశివుని స్పర్శ. హృదయనాదం శృతిమించగా, స్వేదబిందువులు లలాటంపై అవతరించగా, ప్రచోదనల పర్వం మితిమీరుతుండగా ఆమె వక్షస్థలం శివుని వక్షస్థలాన్ని హత్తుకునే రీతిగా బిగ్గరగా కౌగిలించుకొంది. శివుని బిగి కౌగిలిలో బందీయై ఆ మహాదేవుడికి శృంగార మాధుర్యాన్ని పంచుతోంది పార్వతి.

శృంగార భావాలు శరీరంలో కామోద్దీపణాన్ని రగిలించి శరీరాన్ని లైంగిక క్రియ సంసిద్ధం చేస్తాయి. శృంగార రసాస్వాదన సమయంలో శుక్రము లేదా వీర్యము అనే అతి ముఖ్యమైన ద్రవం సూక్ష్మస్థితిలో శరీరమంతా వ్యాపిస్తుంది. లైంగిక వాంఛ పతాక స్థాయికి చేరుకున్నప్పుడు మానవ శరీరంలోని ప్రత్యుత్పత్తి అవయవాల వద్ద ఈ ద్రవం కేంద్రీకృతం అవుతుంది. సోమచక్రంలోని త్రికోణంలోకి వెళ్ళడానికి సుషుమ్ననాడి వద్ద ఉంటుంది వీర్యం. ఈ ద్రవం రుధిరంగా మారుతుంది. ఈ రుధిరం కణజాలాలకు ప్రవహిస్తుంది. ఈ కణజాలం అస్థికంలా రూపొందుతుంది. ఈ అస్థిక ఎముక మజ్జలా పక్వమవుతుంది. ఇక్కడి నుంచి ద్రవం మళ్ళీ శుక్రంగా రూపుదాల్చి ఓజస్సుగా మారుతుంది. స్త్రీ పురుషుల సంగమ సమయంలో ఈ శుక్రద్రవం స్త్రీ యోనిలోనికి విడుదలవుతుంది.

అకస్మాత్తుగా "ఓంకారనాదాన్ని మించిన,వైవిధ్యభరితమైన ధ్వనులను పుట్టించసాగింది ఢమరుకం. పరమశివుడి మనసును ఆటంకపరిచింది ఆ ఢమరుక నాదం. శోభనతల్పంపై నుంచి దిగి గాఢధ్యానంలోకి కూరుకుపోయి తనకోసం బిల్వవృక్ష ఛాయలో గజాసురుడు నిరాహారిగా అవిశ్రాంతంగా, నిరంతరాయంగా గాఢతపస్సు చేస్తున్నది దివ్యదృష్టితో వీక్షించాడు పరమేశ్వరుడు. చివరికి తన లింగాన్ని సైతం నరికి పవిత్ర అగ్నిహోత్రానికి సమర్పించే పూర్వం మహాదేవుడికి ప్రార్థన ఒసగుతున్నాడు గజాసురుడు. ఆ అసురభక్తుడి ప్రార్థనను ఆలకించసాగాడు శివుడు.

కైలాస నాథ! గిరిజా సమేత
నను కరుణించరావా శ్రీచిద్విలాస...
భక్తుల బ్రోచే భక్తవరదుడవు
దీనుల గాంచే దీన బాంధవుడవు
లోకుల జూచే లోకేశుడవు

సర్పుల కాచే సర్వేశ్వరుడవు.
కైలాసనాథ! గిరిజా సమేత
నన్ను కరుణించరావా శ్రీచిద్విలాస
ఆకలిదప్పులు పూడ్చేవాడా
కోరిన కోర్కెలు తీర్చేవాడా
నీ కోసమునే ఒనర్చితి తపము
నీ కోసము నే చేసితి జపము
కరుణించి కానరా ఓ పరమేశ!
దయుంచి కానరారా ఓ జగదీశ
నిన్నే నమ్మితి..... నిన్నే కొలిచితి....
నీవే సర్వం అని నే తలచితి.
కనిపించ రారా ఓ మహదేవ
కురిపించ రారా నీ కృప దేవ
కైలాసనాథ! గిరిజాసమేత
నన్ను కరుణించ రావా శ్రీచిద్విలాస
శంభోశంకర సాంబసదా శివ జయ జయహే!
అభయంకర ఓ శివశంకర జయ జయహే!
త్రిలోచనేశా! జై జగదిశా! ఓ పరమేశా జయ జయహే!
ఈశసురేశా! సకల జీవ ప్రాణేశా! జయజయహే!!

గజాసురుడు తన్మయంగా శివుని ప్రార్థిస్తూ... ఉన్నాడు. పతాక స్థాయిలో ఉన్న శోభన క్రతువును సైతం మధ్య వదిలేసి పార్వతి ఎదలో నిరుత్సాహాన్ని నింపి అక్కడి నుంచి వెళ్ళిపోబోయాడు పరమశివుడు. పరమేశ్వరుడి అనుచిత ప్రవర్తనకు నిర్ఘాంతపోయి నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయింది పార్వతి.

"నేను ఇప్పుడు వెళ్ళాల్సిన అవసరం ఏర్పడింది పార్వతి" అని పారతితో అన్నాడు శివుడు.

"పరమేశ్వరా! నేను మీకు వినయపూర్వక, గౌరవపూర్వక అభివందనం చేస్తున్నాను. మిమ్మల్ని ఈ సమయంలో, ఈ స్థితిలో అకస్మాత్తుగా కదిలించుతున్నదేంటి? మీరు ఇంత ఆదరబాదరాగా వెళ్ళాల్సిరావడానికి కారణమేంటి?" అని అమాయకంగా శివుడిని అడిగింది పార్వతి.

"నా భక్తుడొకడిని కాపాడాల్సిన తరుణం ఏర్పడింది?" అని పరమేశుడు సమాధానమిచ్చాడు.

"మహాదేవా! మనమిప్పుడు మెథూన క్రియలో ఉన్నాం. ఈ సమయంలో వెళ్ళడం సముచితమేనా! యుక్తమేనా? మీరే ఆలోచించండి" అని మహేశుడితో అంది పార్వతి.

"ముమ్మాటికీ సముచితమే! నిస్సందేహంగా యుక్తమే! మనకు వేరే మార్గం లేదు. పరమశివుడు భక్తవత్సలుడు. భక్త జన రక్షకుడు. ఎల్లప్పుడూ భక్తుల శ్రేయస్సును కాంక్షించే వాడు. ఎవరు ఎంతటి ఆపదలో ఉన్ననూ, ఎక్కడైననూ, ఎప్పుడైననూ, ఎటువంటి పరిస్థితుల్లోనైననూ, సర్వకాల సర్వావస్థల యందు ఈ పరమేశ్వరుడు భక్తులకు అండగా ఉంటాడు. సహాయంగా నిలుస్తాడు. మన ఈ భౌతిక మైథూన చర్యను వాయిదా వేసుకోవచ్చును. కానీ ఒక భక్తుడి ఆర్తిని వాయిదా వేయరాదు, వేయకూడదు. ఎల్లవేళలా భక్తజన రక్షణే, భక్తజనపోషణే నా ధర్మం, నా కర్తవ్యం, నా లక్ష్యం" అని పార్వతికి వివరించాడు మహాదేవుడు.

ఏం చేయాలో పాలుపోక శివుడి వంకే తదేకంగా చూస్తూ ఉండి... "తారకసురుడి ఆగడాలకు అంతు పలుకుదామనుకున్నాం. అది కేవలం మనకు జనించబోయే పుత్రుడి వలననే సాధ్యం. లోకకళ్యాణార్థమై తారకాసుర వధ జరిగి తీరాల్సిందే. ఇప్పటి మన మైథూనం లోకకళ్యాణం కోసమే. మన ఈ కలయిక లోకోద్ధరణ కోసమే. మన ఈ సంగమం లోకశ్రేయస్సు కోసమే. ఒక్కసారి చెప్పింది ఆలోచించండి" అని శివుడిని వేడుకుంది పార్వతి.

"ప్రియ అవంతి! నన్ను నీకన్నా బాగా అర్థం చేసుకునే వారు ఎవరుంటారు" అని శివుడు కైలాసం నుంచి నిష్క్రమించాడు.

శివుడి ఈ చర్యతో నిర్ఘాంతపోవడం పార్వతి వంతు అయ్యింది. తన ప్రాణేశ్వరుడు ఎక్కడికెళ్ళాడో, ఎప్పుడువస్తాడో తెలియక దీర్ఘాలోచనలో మునిగింది పార్వతి. ఆమె ఊహకు బహుదూరమైంది వీటికి సమాధానం "నీకు అత్యుత్తమము అనిపించింది చేయుము"అని చెప్పి వెళ్ళాడు శివుడు. "శివుడి ఉపస్థితిలో ఉండటం కన్నా అత్యుత్తమం ఇంకేముంటుంది. ఢమరుక నాదం మహేశ్వరుడిని ఎందుకు ఆటంక పరిచింది? ఇంతటి అమోఘమైన, అద్భుతమైన, అనిర్వచనీయమైన రతిసౌఖ్యాన్ని వదిలి వెళ్ళేంతగా ఏమిటి మహాదేవుడిని ఉసిగొల్పింది?" అని గాఢమైన ఆలోచనలో మునిగింది పార్వతి. శివుడు భక్తసులభుడని, భక్తజన పక్షపాతి అని ఆమెకు తెలుసు. మరణం అంచున ఉన్న ఆ భక్తుడు ఎవరు? ఆమె వద్ద ఈ ప్రశ్నకు సంబంధించి లవలేశమైననూ సమాధానం లేదు. ఈ ప్రస్తుత పరిస్థితి ఆయన లీల తప్ప మరేమియును కాదు.

ఏదో అత్యవసరమైంది కావునే, ఏదో లోకకళ్యాణ కార్యం చేయాల్సి ఉంది కావునే పరమేశుడు అర్థాంతరంగా వెళ్ళాడు అని తన మనసున అనుకుంది, తన మనసుకు సమాధానం చెప్పి ఊరడించుకుంది.

పార్వతి నిర్వేదంలోకి కూరుకుపోయింది. అక్కడి నుండి నిష్క్రమించే పూర్వం శివుడు అన్న మాటలను పునరావలోకనం చేసుకుంటుంది. "నీవు నడిచే ముందు అడుగులను గణించు. ఇంతకు మునుపెన్నడూ ఆ దారిలో వెళ్ళని అనుభూతి చెందాలి. నీవు స్పృశించిన పుష్పాలు ఇంకను నూతనంగా, మనోహరంగా ఉన్నాయి. అలా నేలమీద పడి ఉన్నాయి. నీ శుక్రము యొక్క దివ్య బిందువులు నాభికేశములు వద్ద నిలిచిపోయాయి. మనం ఒకరికోసం ఒకరం పుట్టాము. నీ అవసరం ఎంతున్నదో గుర్తించు!

తన భర్తయైన పరమేశ్వరుడి ఆచూకీ తెలుకుకోవాలన్న ఆందోళనలో ఉంది పార్వతి. సహాయం కోసమై శ్రీహరిని ఆశ్రయించింది. శోభన మందిరంలో జరిగిన సంవాద సారాంశాన్ని, వృత్తాంతాన్ని శ్రీమహావిష్ణువునకు వివరించింది పార్వతి.

"సోదరా! పురుషుడితో శారీరక బాంధవ్యం లేకుండా సంతానం ఎలా పుడుతుంది. కనీసం ఎక్కడికి వెళ్తున్నది కూడా చెప్పకుండా కైలాసాన్ని వదిలి వెళ్ళాడు శివుడు. కదలిక, కలయిక లేనిదే సృష్టి లేదు. ఈ ఆలోచన నా మదిని తొలిచేస్తున్నది" అని వైకుంఠనాథుడిని అడిగింది పార్వతి.

శ్రీహరి ఒక్కక్షణం ఆలోచించి విషయాన్ని అర్థం చేసుకున్నాడు. "సోదరీ! సృష్టి నిర్మాణ క్రమంలో పరమశివుడు ఎల్లప్పుడూ నిమగ్నమై ఉంటాడు. నీవు ఇప్పుడు మాత్రమే ఓ విఘ్నాన్ని అనుభవించావు. పరమేశ్వరుడి ఈ అకస్మాచ్ఛర్య నీ ఆశలపై నీళ్ళు చల్లింది. పరమశివుడి అర్థాంగివైన నీకే విఘ్నం తప్పలేదు. ఆ విఘ్నం చేత నిర్వేదంలోకి కూరుకుపోయావు. శివుడు చెంత లేక మానసిక క్షోభను, ఆందోళనను అనుభవిస్తున్నావు. ఒక్కసారి ఆలోచించు. ఒక మానవ మాత్రులెంత! కోరిన కోర్కెలు నెరవేరకపోతే వారు ఎంత దైన్యస్థితిని అనుభవిస్తారో ఒక్కసారి గ్రహించు. విఘ్నాలను తొలగించే విజ్ఞాననాథుడిని రూపొందించాలని బ్రహ్మదేవుడు సంకల్పించాడు. మనుషుల విఘ్నాలను రూపుమాపి వారికి ఆయురారోగ్యసంపత్కీర్తులు కలుగజేయాలన్నదే ఈ విఘ్ననాథుడి అవతారం యొక్క లక్ష్యం. ఆ విఘ్నేశ్వరుడి జననం నీ హిరణ్యాగర్భం నుంచే జరగాలి. ఇది ఆ విధాత సంకల్పం"అని విఘ్ననాథుడి జనన ఆవశ్యకత గురించి పార్వతికి వివరించాడు వైకంఠనాథుడు.

"వైకుంఠనాథ! స్త్రీ, పురుష సంగమం లేకుండా ఇలాంటి జననం సృష్టి విరుద్ధం కాదా?" అని అడిగింది పార్వతి.

"బ్రహ్మ, శివుడితో పాటు నేను ఆవిర్భవించిన రీతిని, మరియు సృష్టి రహస్యాన్ని విశ్వమాతలు నీకు ముడివిప్పి చెప్పిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకొనుము. సృష్టి అవసరాల సందేహాన్ని, అనుమానాన్ని ముందుగా నీ మది నుంచి తొలగించి వేయుము. ఈ సందర్భంలో నీకు మూల పరాశక్తి మరియ ఆదిశక్తి అను విశ్వజననిల దివ్య కృప మాత్రమే నీకు అవసరము. వారిని ఆరాధించు. వారి కృప వలన విఘ్నాలను తొలగించే, హరించే విఘ్ననాథుడు, విజ్ఞానాన్ని ప్రసాదించే విజ్ఞాననాథుడు నీకు పుత్రుడిగా లభిస్తాడు. కానీ నీవు హిరణ్యాగర్భ సూత్రాన్ని, ప్రక్రియను అవలంబించాలి" అని పార్వతికి ఉపదేశించాడు విష్ణుమూర్తి.

శ్రీహరి ఉపదేశానికి కడు సంతసించిన పార్వతి మూలపరాశక్తి, ఆదిపరాశక్తి అను లోకమాతలను ప్రసన్నం చేసుకోడానికి, వారి కృపకు పాత్రురాలు కావడానికి గాఢ తపస్సును మొదలుపెట్టింది. పరమేశ్వరుడి ప్రమేయం లేకుండానే గర్భబాహ్యన హిరణ్యాగర్భ సిద్ధాంతం ఆధారంగా పుత్రుని పొందవలెనని దృఢంగా సంకల్పించుకుంది. పార్వతి తపమునకు ప్రసన్నులై ఇరువురు తల్లులూ ప్రత్యక్షమయ్యారు. "పార్వతి! నీ సంకల్పానికి ప్రసన్నులమయ్యాము. నీ హిరణ్యాగర్భం నుంచి 'గణేశ' నామం గల దివ్య పుత్రుని పొందెదవు గాక!" అని ఆదిపరాశక్తి దీవించింది.

"దివ్య పద్మపుష్ప కాడ ద్వారా ప్రక్రియను ఆరంభించుటకు నీకు మేము అనుమతినిస్తున్నాము. ఈ ప్రక్రియను సలుపుటకు నీవు మానవ కన్యగా మారాలి. స్వచ్ఛమైన ఆధ్యాత్మిక స్థితికి, సంపూర్ణ మానసిక నిష్కళంకత్వానికి సూచికయైన "పుండరీక" అనే దివ్య శ్వేతకమలాన్ని ఉపయోగించాలి. ఈ హిరణ్యాగర్భ ప్రక్రియలో గంగ నీకు తోడ్పాటును అందిస్తుంది. ఫలితంగా గణేశుడిని నీవు పుత్రుడిగా పొందవచ్చు" అని మూలపరాశక్తి వివరించింది. అనంతరం ఇరువురూ అంతర్హితమయ్యారు.

గర్భబాహ్యన పుత్రుడికి జన్మనిచ్చుటకు నిర్ణయించుకున్నది పార్వతి. హిరణ్యాగర్భ సిద్ధాంతాన్ని, ప్రక్రియను అనుసరించాలని నిశ్చయించుకొన్నది. పరమేశ్వరుడి ప్రమేయం లేకుండానే పుత్రుని పొందగోరుతోంది. "ఇది సాధ్యపడుతుందా?" అనుకుంటూ మనసున మథనపడుతోంది. స్వీయ ఫలదీకరణపై ఆమెకు అవగాహన ఉన్నది. ఇది ఆ విధాత నిర్ణయానుసారమే జరుగుతుందని తన మనసును నిశ్చల పరుచుకున్నది.

పార్వతి స్నానమాచరించడానికి దివ్యమైన సరస్సు వద్దకు కదులుతున్నది. ఆ సరస్సు చుట్టూ అనేక పుష్పఫలభరిత వృక్షాలు ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. మనసుకు ఆహ్లాదాన్ని గొల్పుతున్నాయి. పక్షులు కూస్తున్నాయి. నెమళ్ళు నాట్యమాడుతున్నాయి. సాధు జంతువులు అమాయక వదనాలతో వీక్షిస్తున్నాయి. సూర్యకాంతి సోకడంతో సరస్సులో జలం ముత్యాలవలె మెరుస్తోంది. చెట్టు మీద నుంచి బిల్వ పత్రాలు నేలరాలుతున్నాయి.

పార్వతి మనమున తలచుకోగానే గంగ ప్రత్యక్షమైంది. పార్వతి యొక్క నిర్ణయం గంగకు సంపూర్ణంగా అవగతమైంది.

"సోదరీ! నీవు అద్భుత సువాసనలు వెదజల్లుతున్నావు. నీ శరీరం నుంచి వెలువడుతున్న పరిమళం అతి సహజంగా ఉన్నది. అప్పుడే పూచిన నీటి కలువవలె ఉన్నది ఈ పరిమళం. పరమశివుడు నీ శరీరంపై తన వీర్యపు వాసనలు వదిలిన ఈ మిశ్రమ సుగంధం ద్వారా నిర్ధారణ అవుతున్నది. ఫలపుష్పాదుల ఆవిర్భావానికి సారవంతమైన మట్టి వెదజల్లుతున్న సుగంధం. కావున, దానిని నీటిలో శుభ్రపరచడం కన్నసూ నీ

శరీరంపై నిలువ ఉంచుకో. నిన్ను తన బిగికౌగిలిలో బంధించినప్పుడు పరమశివుడు సంపూర్ణ కామభరితుడై సారవంతమైన వీర్య బిందువులను నీ శరీర భాగాలపై వదిలాడు. సృష్టి నిర్మాణానికి, వాస్తవంగా ఇప్పుడు ఈ బిందువులు ఆవశ్యకం. నీ ఒంటిమీద మలినంతో సహా ఈ శుక్ర బిందువులను అభ్యంగన స్నానం ద్వారా అతి జాగ్రత్తగా తొలగించాలి" అని సూచించింది గంగ.

సంప్రదాయ స్నానానికి ఏర్పాట్లు చేయమని సోమప్రభ మరియు జయ అను యోగినులకు నిర్దేశించింది గంగ. పార్వతీ దేవి అభ్యంగన స్నానానికి ఉద్భిజ అను మూలికా చూర్ణాన్ని తయారు చేస్తున్నారు విజయ మరియు జయంతి. నంది గ్రంథామృతంలో సూచించిన స్వీయ ఫలదీకరణ ద్వారా గర్భబాహ్యన సంతానానికి జన్మనివ్వడానికి పద్మపుకాడకు సంబంధించిన వివరణను, పద్ధతిని జ్ఞప్తికి తెచ్చుకున్నారు ఈ యోగినులు.

అభ్యంగన స్నానానికి సిద్ధమైంది పార్వతి. నందీశ్వరునికి ప్రార్థనలు ఒసగి హిరణ్యగర్భం యొక్క క్రియా సూత్రాన్ని పఠించనారంభించారు యోగినులు.

నంది గ్రంథామృతం నుంచి....

"కామయాతి కర్మేంద్రియ శుక్రం బహిర్యోని
కారక ధారణా ఉద్భిజం పద్మజం".

"సహకారీ! కృత్రిమ ఫలదీకరణకు సంబంధించిన సమస్త విషయాలు, రహస్యాలు కామసూత్రంలో వివరించబడ్డాయి" అని ఆమె చెప్పింది.

"ప్రియ సఖులారా! వాస్తవానికి ఇది స్వీయఫలదీకరణకు సంబంధించిన దివ్యరహస్యాన్ని కూడా విడమరచి చెబుతుంది. పుష్పభరిత వృక్షాలలో, ద్విర్లింగ లక్షణ జంతువులలో, నత్తలలో ఇలాంటి స్వీయ ఫలదీకరణ ప్రక్రియను గమనించవచ్చు" అని యోగిని విజయ మరింత సమాచారాన్ని జత కలిపింది.

"కామసూత్రంలో (పైన చెప్పబడినది) వివరించబడిన శ్లోకంలో ప్రతీపదం యొక్క అర్థాన్ని మనమిప్పుడు విపులంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం" అని యోగిని విజయ చెప్పింది.

యోగిని సోమప్రభ మొదటి పదం యొక్క అర్థాన్ని ఇలా వివరిస్తోంది... "నా అవగత సామర్థ్యం ప్రకారం 'కామయాతి' అనగా ప్రేమ. కర్మేంద్రియ అనగా కర్మలలో భాగమయ్యే ఇంద్రియాలు".

"కర్ణములు, చక్షువులు, చర్మము, ఘ్రాణము మరియు జిహ్వ అనునవి జ్ఞాన కర్మేంద్రియములు వినికిడి, దృష్టి, స్పర్శ, వాసన, రుచి అనునవి వీటి లక్షణములు" అని యోగిని జయ వివరించింది.

"అవును! ఈ జ్ఞాన, కర్మేంద్రియాలకు జీవామృతం జలం" అని యోగిని సోమప్రభ చెప్పింది.

"అది ఎలా?" అని ప్రశ్నించింది యోగిని జయంతి.

"జలం లేనిదే జీవం లేదు. జీవం యొక్క సృష్టి, ఉనికి అసాధ్యం. మానవ శరీరంలో 70శాతం జలమే ఉంటుంది. శరీరంలో కదలికలు జలం వలనే జరుగుతాయి. జల పరమాణువులు ఋణాత్మక మరియు ధనాత్మక ధృవాలను కలిగి ఉంటాయి. ఈ ధృవాలు చిన్న అయస్కాంతాల్లా వ్యవహరిస్తాయి. అవి వాటంతటవే ఇరుగు-పొరుగు పరమాణులతో సంధానమై కొన్ని శత సముహాల పరమాణువులుగా రూపొందుతాయి. ఈ సమూహాలు అతి సున్నిత ఆకారాలు. కావున జలానికి సమాచారం నిల్వ ఉంచుకునే సామర్థ్యం ఉంటుంది. శరీరంలోని జలం సౌరకుటుంబం మరియు అంతకు మించిన వ్యవస్థలతో నిత్యం సంబంధం కలిగి ఉంటుంది. సమస్త విశ్వం సమిష్టిగా, సౌహార్దంగా పనిచేస్తుంది. ఈ సౌహార్దతే అన్నింటినీ, అందరినీ కలిపి ఉంచుతుంది. చంద్ర దశల, గ్రహసంచారాల, సూర్యుడి దశల వంటి వాటి ప్రభావం భూమి మీద, మరియు భూమి మీద జీవులపైనా ఉంటుంది" అని యోగిని సోమప్రభ వివరించింది.

"అవును. నీవు చెప్పినవి అక్షరసత్యాలు. మారు ప్రశ్నలు లేవు. కానీ, నీవు సమాధానం చెప్పాల్సిన ప్రశ్న అలాగే మిగిలిపోయింది. జ్ఞానేంద్రియాలకు, కర్మేంద్రియాలకు జలం జీవామృతం ఎలా అయ్యింది?" అని యోగిని జయంతి జ్ఞప్తికి తెచ్చింది.

"ఈ జ్ఞానేంద్రియాలలో, కర్మేంద్రియాలలో జలం ఓ అద్భుత పదార్థంగా పనిచేస్తుంది. స్వేదంలో ముఖ్యంగా ఉండేది జలమే. శరీర ఉష్ణాన్ని నిగ్రహించడానికి ఉపయోగపడుతుంది జలం. చర్మంలోని స్వేద గ్రంథులు స్వేదాన్ని స్రవిస్తాయి.

రెండు సందర్భాలలో స్వేదగ్రంథులను నాడులు ఉత్తేజపరుస్తాయి. ఒకటి, భౌతిక ఉష్ణం అధికమైనప్పుడు, రెండు ఉద్వేగ పూరిత ఒత్తిడి సందర్భమున. ఉద్వేగం మూలాన స్రవించిన స్వేదం అరచేతులకు, చంకలకు, లలాటానికి పరిమితమవుతుంది. అదే భౌతిక ఉష్ణం ద్వారా స్రవించే స్వేదం శరీరమంతటా నుంచి విడుదల అవుతుంది.

శరీర ఉష్ణాన్ని నిగ్రహించడంతో పాటు, కణజాలాలను ఎల్లప్పుడూ పచ్చిగా ఉంచుతుంది జలం. శరీరంలోని జలంలో ధాతువులు మరియు ఇతర పోషకాలు మిళితమై దేహమంతా పరిభ్రమిస్తుంది. అలాగే ప్రాణవాయువును సమస్త కణజాలాలకు చేరవేస్తుంది జలం.

కర్ణములో రూపొందే మైనం వంటి పదార్థం జలమిళిత స్రావకాల ఫలితమే. ఇది శరీరం యొక్క అత్యంత శ్రేష్ఠమైన రక్షణ వ్యవస్థలలో ఒకటి.

నేత్రాలలో నుంచి స్రవించే బాష్పాలు వాటిని నిత్యమూ పరిశుభ్రముంచడమే గాక దుమ్ము, ధూళి మరియు పరాన్న పదార్థములను

తొలగించేస్తుంది.

రుచులకు ఆలవాలం లాలాజలం. జీవులలోని నోళ్ళలో జలమయ పదార్థమిది. లాలాజల గ్రంథులు ఉత్తేజితం అవడం మూలాన ఇది విడుదల అవుతుంది. మానవ లాలాజలంలో 95 శాతం నీరే ఉంటుంది. దీనిలో ఉండే రసాయనిక చర్య సంవేగకాలు ఆహారంలోని పిండి పదార్థాల మరియు కొవ్వుల జీర్ణక్రియకు అత్యావశ్యకాలు.

అనేక రుధిర పదార్థాలను మిళితం చేసి ఎర్ర రక్తకణాలను శరీరమంతా పరిభ్రమింపజేయడానికి ఉపయోగపడుతుంది జలం.

శరీరం యొక్క ఎనిమిది శాతం బరువునకు జలమే మూలం. శరీరంలో ప్రతి అణువునా జలమే ఉపస్థితమై ఉన్నది. శరీరంలో సమస్త వ్యవస్థల కార్యనిర్వహణ జలం మూలానే జరుగుతున్నది" అని జల ప్రాశస్త్యాన్ని వివరించింది యోగిని సోమప్రభ.

"అవును, జ్ఞానేంద్రియాలలో సైతం నీరు ఓ అద్భుతంలా ఉపస్థితమై ఉంటుంది"అని అంగీకరిస్తూ తన వివరణను ఇలా ఇవ్వడం కొనసాగించింది..."ఆరోగ్యకరమైన శరీరంలో సమృద్ధిగా జలం ఉంటుంది. కణం లోపల, ఆవల కూడా జలమే ఉంటుంది. అధిక భాగం సమస్త జలమయం. కణం లోపల ఉండే ద్రవాన్ని అంతఃద్రవమని, ఆవల ఉండే ద్రవాన్ని బాహ్య ద్రవమని సంబోధిస్తారు. కణానికి లోపల, ఆవల సైతం ఈ ద్రవాలు సమతుల్యంగా ఉండాలి. దీనినే ద్రవ సమతుల్యత అంటారు. సమస్త జీవులకు జీవిత చక్రం ఉంటుంది. సాధారణంగా ప్రతీ జీవి జననం, బాల్యం, యవ్వనం, కౌమారం, వృద్ధాప్యం మరియు మరణం అనే దశలను దాటి తీరాల్సిందే. ఈ దశలు సాధారణంగా అనేక జీవులలో కనిపిస్తాయి. కొన్ని అసాధారణ జీవులలో ఈ దశలన్నీ ఉండొచ్చు, ఉండకపోనూవచ్చు. జీవుల శరీరాలలో అతి సూక్ష్మమైంది. అత్యంత ప్రాథమికమైంది కణం. శరీరంలో స్థూలంగా కనిపించే మార్పులన్నీ కణంలో సూక్ష్మస్థాయిలో జరిగే చర్యల పర్యవసానమే. ఈ సూక్ష్మస్థాయిలో చర్యలకు కారణం-జలం. జలం లేనిదే జీవం లేదు.

జీవం లేనిదే కదలిక లేదు. కదలికే జీవనం, స్తబ్దతే మరణం. ఈ కదలిక, స్తబ్దతలకు మూలం-జలం. "జలం మూలం ఇదం జగత్" అనునది సూక్తి. జలంతోనే జగము అని దీనిభావం. సమస్త కణ చర్యలకు, కణవిభజనకు మూలం-జలం. మస్తిష్కంలో ఆలోచనలు సుడులు తిరగాలన్నా, కంటిచూపు తీక్ష్ణంగా ఉండాలన్నా, మనం మాట్లాడాలన్నా, ఆహారం తినాలన్నా, మనకు శబ్దాలు వినబడాలన్నా, ప్రకృతిలో జరిగే మార్పులను చర్మం స్వీకరించాలన్నా, గుండె రక్త ప్రసరణను సమతుల్యంగా చేయాలన్నా, కాలేయం విషపూరితాలను నిర్వీర్యపరచాలన్నా, ఊపిరితిత్తులు శ్వాసక్రియను సమర్థవంతంగా ఉత్తేజపరచాలన్నా, నఖలు మరియు కేశములు సాధారణ స్థితిలో ఉండాలన్నా, మూలపిండాలు శరీరంలోని వ్యర్థాలను వడపోయాలన్నా, ఉదరములో జీర్ణప్రక్రియ జరగాలన్నా, వీర్యం రూపొందాలన్నా, విడుదల కావాలన్నా సమస్త జలం మూలానే జరుగుతాయి. శరీరానికి కావాల్సిన పోషకాలన్నింటినీ మిళితం చేసుకొని ఉంటుంది జలం."

"మానవశరీరం కోటానుకోట్ల సూక్ష్మకణాలమయం. ఎలాంటి కణంగానైనా రూపాంతరం చెందే సామర్థ్యం మూలకణాలకు ఉంటుంది. శుక్రోత్పత్తి సమయంలో బీజకణాలుగా రూపొందుతాయి మూలకణాలు. ఈ బీజకణాలు అనేక ప్రత్యేక జీవాత్మక చర్యలకు లోనుకావాల్సిన అవసరం ఉంటుంది. వీర్యము జిగటగా, తెలుపు, ధూసర వర్ణాల కలయికగా ఉంటుంది.

సమస్త జీవులలో ప్రత్యుత్పత్తి ఓ సాధారణ ప్రక్రియ. ప్రతీ ఒక్క జీవి పుట్టుకకు, ఉనికికి కారణం-ప్రత్యుత్పత్తి. ఈ ప్రత్యుత్పత్తి విధానాలను, పద్ధతులను రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి-లైంగికం, రెండు- అలైంగికం ఒకే జాతికి చెందిన మరో జీవి ప్రమేయం లేకుండా చోటుచేసుకునే ఉత్పత్తిని లేదా మరో జీవి నుంచి జన్యు పదార్థం స్వీకరించకుండా స్వయంగా జన్యువుల ప్రతిరూపాన్ని సృష్టించుకునే ప్రక్రియను అలైంగిక ప్రత్యుత్పత్తి అని అంటారు. ఇటువంటి జీవాలు వేర్వేరు లింగాలను కలిగి ఉండవు. ఈ జీవాలు స్వీయ చీలిక లక్షణం కలిగి ఉండి రెండు లేదా అంతకన్నా ఎక్కువ ప్రతిరూపాలను రూపొందిస్తాయి. అలైంగిక ప్రత్యుత్పత్తికి చక్కటి ఉదాహరణ- సూక్ష్మజీవులు. ఇవి స్వీయ ప్రత్యుత్పత్తి వ్యవస్థను కలిగి ఉంటాయి.

అండోత్సర్గ సమయంలో వీర్యంలో ఉండే వారసవాహికలు (లైంగిక సూచికలు అని కూడా అంటారు ), అండంలో ఉండే వారసవాహికలతో ఏకమవుతాయి. వీర్యంలో వుండే వారసవాహిక అండంలో ఉండే వారసవాహికతో జత కలిస్తే మగ శిశువు జననం జరుగుతుంది. అదే వీర్యంలో ఉండే వారసవాహిక అండంలో ఉండే వారసవాహికతో జత కలిస్తే ఆడ శిశువు జననం జరుగుతుంది" అని వివరించింది యోగిని జయ.

యోగిని సోమప్రభ మాట్లాడుతూ....."ఇప్పుడు మనం సూత్రంలో "కారక" అను పదం యొక్క అర్థాన్ని అవగతం చేసుకుందాం. "కార" అనగా ప్రణాళిక యొక్క రూపకల్పన, శ్రమ, కార్యనిర్వహణ అను అర్థాలు వస్తాయి. "క" అనగా ఆనందం, ఉత్సాహం, శరీరం, జలము మరియు ద్రవం అను అర్థాలు వస్తాయి. 'బహిర్యోని' అనగా గర్భ బాహ్యన లేదా గర్భం ఆవల అని అర్థం. 'ధారణ' అనగా ధరించడం అని అర్థం" అని వివరించింది.

యోగిని జయంతి స్పందిస్తూ.... సహచరి! సూత్రంలో "ఉద్భిజం" అను పదానికి అర్థాన్ని కూడా చెప్పుము. ఇది ఓ అత్యద్భుతమైన ప్రక్రియ. 'ఉద్భిజం' అనగా అభ్యంగ స్నానానికి పూర్వం శరీరంలోని శుక్రకణాలతో సహా ఇతర కణాలను సేకరించడానికి శరీరమంతటా మూలికా చుర్ణాన్ని రాయడం లేదా రుద్దడం అని అర్థం. గంధము, గంధపుపిష్టము, తండుల చూర్ణం మరియు ఎండు పద్మపుష్ప కాడ చూర్ణముల మిశ్రమము అభ్యంగ స్నానానికి పూర్వం వినియోగించే మూలికా చూర్ణము. శుక్ర కణాలను, జన్యువ్యక్తీకరణ విధానాలను, జీవాత్మక పరమాణువులను ఉత్తేజంగా ఉంచుతుంది 'ఉద్భిజం'. అండోత్సర్గంలో లేదా బీజోత్సర్గంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది ఉద్భిజం అనే మూలికా చూర్ణం" అని తన జ్ఞానాన్ని అందరితో పంచుకుంది.

"అవును! నీవు చెప్పింది మూమ్మాటికీ వాస్తవం. ఇప్పుడు 'పద్మజం' అను పదం యొక్క అర్థాన్ని విశ్లేషిద్దాం" అని యోగిని జయ వివరణను అందుకుంది.

"పద్మజం అనగా పద్మపుష్ప కాడ అని అర్థం. గర్భంలో ఫలదీకరణ అయిన అండాన్ని తొలగించడంలో ఓ శస్త్ర పరికరంగా ఉపయోగపడుతుంది. పద్మపుష్మ కాడ యొక్క అంతర్భాగాలు తల్లి యొక్క కణాల వలె పని చేస్తాయి. కావున ఇది స్వీయ ఫలదీకరణ చెంది గర్భం తొడుగుతుంది. అనంతరం పిండోత్పత్తి జరిగి భ్రూణం రూపొందుతుంది. తల్లి నుంచి కానీ, తండ్రి నుంచి కానీ ఎటువంటి కణాల అవసరం లేకుండా పిండోత్పత్తి చర్య జరుగుతుంది. శుక్రకణం అవసరం లేకుండానే పద్మజంలో అండోత్సర్గం జరుగుతుంది. దీనినే ఫలదీకరణ రహిత ప్రత్యుత్పత్తి అని అంటారు. మనమిప్పుడు ఏ మాత్రం కాలయాపన చేయకుండా పద్మపుష్పకాడ ఆవిర్భావం కోసం వేగంగా అభ్యంగ స్నానానికి ఏర్పాట్లు చేద్దాం. అలైంగిక ప్రక్రియ ద్వారా సంతానోత్పత్తికి ఇది ప్రథమ ఉదాహరణగా నిలుస్తుంది" అని తన వివరణను అందరితో పంచుకుంది యోగిని జయ.

యోగినిలు కావాల్సిన సమస్త ఏర్పాట్లను పూర్తి చేశారు. హిరణ్యాగర్భం అనగా 'బంగారు గర్భం' లేదా 'బంగారు అండం' అని వారికి తెలుసు. విశ్వసృష్టికి మూలం హిరణ్యాగర్భమేనన్న వాస్తవం వారందరికీ అవగతమే. ఋగ్వేదంలోని హిరణ్యాగర్భంలోని 10.121 మంత్రాన్ని పఠిస్తున్నది యోగిని జయ.

***హిరణ్యగర్భ: సమవర్తతాగ్రే భూతస్య జాతా: పతిరేక ఆసీత్!***

***సదాధార పృధ్వీం ద్యాముతేమాం తస్మైదేవాయ హవిషా విధేయ!!***

"ఋగ్వేదం యొక్క దశమ మండలంలోని సూక్తం ఇది. ఇందులో 191 మంత్రాలున్నాయి. ఋగ్వేదం 10.121 మంత్రంలో సృష్టికి సంబంధించిన వివరణ ఉంది.




విశ్వావిర్భావం కోసం దివ్యమైన జీవపదార్థాన్ని ముందుకు తీసుకొచ్చినప్పుడు, దివ్యవిశ్వజలాలు సూర్యుడి తేజస్సుతో కూడిన స్వచ్ఛమైన స్వర్ణవర్ణం వంటి సహస్రదళ పద్మపుష్పాన్ని ఉత్పత్తి చేశాయి. దీనినే విశ్వగర్భం యొక్క ద్వారం అని అంటారు. నీరు జీవపదార్థంగా ఉపయోగపడుతుంది, దివ్యపద్మం జీవి ఆవిర్భావానికి ఉపయోగపడుతుంది. కావున, ఈ విశ్వసృష్టిలో ప్రప్రథమ ఉత్పాదకం పద్మం. జలము మరియు అగ్ని సంయోగ ఫలితమే పద్మం. సకల సంప్రదాయ విధానాలలో ఆ పరాత్పరుడి చైతన్యానికి సూచికగా నిలుస్తుంది అగ్ని. మట్టిలో లేదా బురదలో కూరుకొని ఉన్న పద్మం యొక్క వేరు పదార్థమయ జీవితాన్ని సూచిస్తుంది. బురదనీటి గుండా మట్టిలో పాతుకు పోయిన కాడ ఈ విశ్వంలో అస్థిత్వాన్ని సూచిస్తుంది. చివరిగా, నీటి మీద తేలియాడే పుష్పము సూర్యకాంతికి వికసించి ఆధ్యాత్మికతకు ప్రతిబింబంగా నిలుస్తుంది" అని సూక్తం యొక్క అంతరార్థాన్ని విడమరచి చెప్పింది యోగిని జయ.

"ఋగ్వేదంలోని నసదీయ సూక్తం యొక్క 10.129,10.129.7 మరియు 180 మంత్రాలను కూడా స్పష్టంగా అర్థం చేసుకోండి. ఈ మంత్రాలలో సైతం సృష్టికి సంబంధించిన వివరాలు పొందుపరచబడి ఉన్నాయి. సృష్టి ఆవిర్భానికి పూర్వము అటు అస్థిత్వం లేదు ఇటు అనస్థిత్వము లేదు. పదార్థాలూ లేవు, శూన్యమూ లేదు. వీటిని ఏమి కప్పి ఉంచింది? ఇది ఎక్కడ ఉండెను? దీనిని ఎవరు రక్షించారు? ఆ చైతన్యము అంతటా ఎందుకు వ్యాపించి ఉన్నది? మరణం లేకుండెను, అమరత్వమం లేకుండెను.

పగలు లేకుండెను, రేయీ లేకుండెను. ఏమియును లేకుండెను. కేవలం అంధకారం మాత్రమే ఉండెను. అంతటా కేవలం అంధకారం. స్వీయ చిత్తంలో లోతున ఉన్న పదార్థ రూపం బయటకు వచ్చింది. ఈ సృష్టి ఎలా ఆవిర్భవించిందో! ఎక్కడి నుంచి ఆవిర్భవించిందో వాస్తవానికి ఎవరికి తెలుసు? పైగా, ఈ సృష్టి అంతం ఎప్పుడు? కావున, ఇదంతా ఎలా జరిగిందో, ఈ విశ్వం ఇలా భౌతికరూపం ఎలా దాల్చిందో ఎవరికి తెలుసు?" అని యోగిని జయంతి స్పందించింది.

"ఋగ్వేదంలోని విశ్వకర్మ సూక్తంలో 10-82 మంత్రంలో హిరణ్యాగర్భం గురించిన వివరణ ఉన్నది. దయచేసి ఆ మంత్రమును వినండి" అని మంత్రాన్ని పఠించడం మొదలు పెట్టింది యోగిని విజయ.

చక్షుస: పితా మనసాహి ధీరో ఘృతామేనే అజానన్నమానే!

యాదేదంతా అదదృహింత పూర్వ ఆదిద్యవ పృధ్వీ అపథేతామ్!!

“భూమ్యాకాశాల కన్ననూ పూర్వమున్నది... దేవాసురుల ఉనికి కన్ననూ పూర్వం ఉన్నది....ఏమిటది? దేవతలందరు ఉద్భవించిన బీజమేంటిది?” శత శిరస్సులతో, శత నేత్రాలతో, శతహస్తాలతో ఆయన రుద్రుడయ్యాడు. ఆయన నుంచి ఆవిర్భవించిన అసంఖ్యాక బిందువులు ఈ లోకాలలోకి ప్రవేశించాయి. అవే మారుతాలుగా లేదా సూక్ష్మజీవాలుగా మారాయి. సమస్త సృష్టి ఆవిర్భావానికి మూలం కామవాంఛ. ఆ కామమే పరమశివుడు. అందుకే పరమశివుడిని 'కామేశ్వరుడని' కూడా పిలుస్తారు. మొదట్లో, అనగా సృష్టి ఆరంభ దశలో అస్తిత్వం మాత్రమే ఉండెను. ఈ స్థితిలో నిర్గుణ బ్రహ్మ (శివుడు) ఒక్కడే ఉండెను. ఆ పురుషుడు గుణించాలనుకున్నాడు, సృష్టించాలనుకున్నాడు. ఆయనలో కామం మొగ్గ తొడిగింది. అందుకే పరమేశ్వరుడిని కామేశ్వరుడని కూడా అంటారు” అని వివరించింది యోగిని విజయ.

“పురుషుడు విశ్వజీవి. సహస్ర శిరస్సులు, సహస్ర చక్షువులు, సహస్ర పాదములు కలవాడు. ప్రపంచాన్ని నలుదిక్కుల నుంచి రక్షించేవాడు. విశ్వంలో అణువణువునా నిండుకొని ఉన్నాడు. విశ్వం సమస్తం వ్యాపించి ఉన్నాడు.

సహస్ర శీర్షా పురుషః సహస్రాక్ష సహస్ర పాద్!

సభూమిం విశ్వతో వృత్యా అత్యతిష్ఠద్దశాంగులమ్!!

విష్ణువు యొక్క నాభి నుంచి పద్మం ఆవిర్భవించింది. పద్మానికి సరిగ్గా మధ్యలో బ్రహ్మ ఆసీనుడై ఉన్నాడు. సృష్టి కారకుడైన బ్రహ్మతో, స్థితికారకుడైన విష్ణువుతో, లయకారకుడైన శివుడితో అనుసంధానమై ఉన్నది పద్మపుష్పం. అదృష్టానికి, ఐశ్వర్యానికి ప్రతీకయైన శ్రీమహాలక్ష్మి పద్మపుష్పంలో ఆసీనురాలై దక్షిణ హస్తంతో కమలాన్ని ధరించి దర్శనమిస్తుంది. అసురులను సంహరించడానికి శివుడు సృష్టించిన శ్రీమహాశక్తి సైతం పద్మపుష్పహారాన్ని ధరించి ఉంటుంది. విజ్ఞానానికి, విద్యకు ప్రతీకమైన సరస్వతి శ్వేతపద్మంలో ఆసీనురాలై దర్శనమిస్తుంది. స్వచ్ఛమైన దివ్యత్వాన్ని సూచిస్తుంది శ్వేతపద్మం. పద్మంలో ఆసీనురాలై ఉంటుంది గాన ఆమెను 'పద్మాసిని' అని పిలుస్తుంటారు. పద్మాన్ని కమలం అనే నామంతో పిలుస్తారు గాన ఆమెను కమలాసినిగా కొలుస్తారు. హృదయపద్మంలో ఆత్మ నిక్షిప్తమై ఉంటుంది. అంగుష్ఠ అంగుళ్య పరిమాణంలో దివ్యకాంతిలా ప్రకాశిస్తుంది, అని “యోగిని విజయ తన వివరణను కొనసాగించింది.

“సౌందర్యానికి, సౌభాగ్యానికి మరియు సారతకు ప్రధాన సూచిక పద్మం. స్వచ్ఛతను, అమరత్వాన్ని మరియు దివ్యత్వాన్ని కూడా సూచిస్తుంది జీవితానికి ప్రతీకగా కొలవబడుతుంది పద్మం. యవ్వనాన్ని, మృదుత్వాన్ని, కోమలత్వాన్ని సైతం సూచిస్తుంది కమలం” అని యోగిని సోమప్రభ చెప్పింది.

పద్మపుష్పానికి ఓ ప్రత్యేకమైన లక్షణం ఉన్నది. దాని వికాసం మరియు బీజ విసర్జన ఏకకాలంలో జరుగుతాయి. పద్మపుష్పం వలెనే మానవ జీవితం కూడా కారణం మరియు ఫలితాలతో ముడిపడి ఉన్నదని కర్మసిద్ధాంతం చెబుతున్నది. మనం మాట్లాడే ప్రతీమాట, చేసే ప్రతీ క్రియా మరియు ఆలోచన నిలిచిపోతాయి. వీటి ఫలితం వెంటనే కనబడొచ్చు లేదా సమీప భవిష్యత్తులోనైనా కనబడవచ్చు. పాటల వర్ణ పద్మం ప్రధానమైంది. స్వర్ణారుణ పద్మాన్ని 'కమలం' అంటారు. వ్యక్తిత్వానికి, స్వచ్ఛతకు సూచిక ఈ కమలం. జాలి, దయ, కరుణ వంటి సున్నిత లక్షణాలకు సైతం సూచికగా నిలుస్తుంది. నీలి పద్మాన్ని 'ఉత్పల' అంటారు. ఇంద్రియాల విజయానికి, జ్ఞానానికి, విజ్ఞానానికి సూచికగా నిలుస్తుంది 'ఉత్పల'. శ్వేతపద్మాన్ని 'పుండరీకం' అంటారు. ఇది ఆధ్యాత్మిక స్పష్టతను మరియు సంపూర్ణ మానసిక స్వచ్ఛతను సూచిస్తుంది. ఆరోగ్యానికి, ఆయుష్షునకు మరియు శక్తికి కూడా ప్రతీకగా నిలుస్తుంది 'పుండరీకం'.

పద్మపుష్ప కాడలు సన్నగా, మధ్యలో విశాలమైన స్థలంతో దండంలా ఉంటాయి. ఈ రకమైన ఆకారం కాడకు శక్తినిస్తుంది. ఈ కాడ ద్వారా శక్తి ఎగువ దిశకు ప్రవహిస్తుంది. కాడలు వెలుపల హరితవర్ణంతో, లోపల శ్వేతవర్ణంతో ఉంటాయి. శక్తికేంద్రాలు, వాయు కాలువలు మరియు అంతఃశూన్యప్రదేశాలను కలిగి ఉంటుంది పద్మ పుష్పపు కాడ, సూక్ష్మ, కారణ మరియు పరివర్తన పొరలను కూడా కలిగి ఉంటుంది. మధ్య ప్రదేశంలో ఉండే కేంద్ర కాలువ లలితంగా ఉంటుంది. ఈ ప్రదేశం వెలుతురును స్వీకరిస్తుంది. పుష్పం యొక్క దిగువ భాగం నుంచి శిఖ భాగం వరకు శక్తిమార్గం ఉంటుంది. ఇంతే కాకుండా అనంతమైన సూక్ష్మ కాలువలు కూడా పద్మంలో ఉంటాయి. ఈ మార్గాల గుండా పద్మము వెలుతురును స్వీకరించి శక్తివంతమౌతుంది. ఈ స్థానాల నుంచే మనం వాస్తవంగా జీవించగలం, వాస్తవంగా ప్రేమించగలం మరియు వాస్తవంగా సేవ చేయగలం.

పద్మము యొక్క వేర్లు బురదలో ఉంటాయి. ఇందులోని నీటిని స్వీకరించి పుష్పము పెరుగుతుంది. సూర్యకాంతిలో వికసిస్తూ సమ్మోహనకరమైన సువాసనలను వెదజల్లుతుంది. పద్మము యొక్క ఎదుగుదల, వికాసం జీవితమర్మాన్ని చెబుతాయి. బురద వంటి పదార్థమయ ప్రపంచంలో మనిషి ఎలా ఉండాలన్న సంగతి పద్మము సూచిస్తుంది. ఎంత బురదలో పెరిగినా మురికిని అంటించుకోకుండా కేవలం నీటిని మాత్రమే స్వీకరిస్తూ విరబూసి తన చుట్టూ పరిమళాలను వ్యాప్తి చేస్తుంది. అలాగే మనిషి కూడా బురద వంటి పదార్థమయ ప్రపంచంలో పుట్టాడు. లౌకిక వాసనలు మనిషి మనసును కలుషితం చేయ ప్రయత్నిస్తాయి. వీటన్నింటినీ దునుమాడుతూ, అధిగమిస్తూ ఆత్మను ఎల్లపుడూ స్వచ్ఛంగా, అకళంకంగా ఉంచుకోవాలని పద్మము సందేశమిస్తుంది. అనుభవాలకు సూచికగా బురదలోని నీరు నిలిస్తే చైతన్యానికి సూచికగా సూర్యకాంతి నిలుస్తుంది.

దుమ్ము పట్టిన పద్మపత్రంపై నీటి బొట్టు పడిన అది గుండ్రాయి వలె దొర్లుకుంటూ క్రింద పడుతుంది. పత్రంపై ఆ నీటిబొట్టు దొర్లిన ప్రదేశమంతా పరిశుద్ధమవుతుంది. అలాగే మనిషి కూడా ఆధ్యాత్మిక జలంతో ఆత్మశుద్ధి గావించుకోవాలని పద్మపుష్పం ప్రతీకాత్మకంగా సూచిస్తుంది.

జలావరణంలో కనిపించే అద్భుతపుష్పాలు పద్మాలు. ఒకసారి ఈ పుష్పాన్ని పరిశీలిస్తే, పరీక్షిస్తే ఉపరితల భాగంలో పూరేకులుంటాయి. పీఠభాగాన విశాల పత్రం ఉంటుంది. ఈ రెండింటినీ కలుపుతూ పొడుగ్గా ఓ కాడ ఉంటుంది. ఈ కాడను ఎంత వంచితే అంత వంగుతుంది కానీ విరగదు. ఇక్కడ కూడా పద్మం సూచించే ఓ అద్భుత జీవనమర్మం ఉన్నది. కుటుంబంలోని మనుషుల మధ్య బంధం ఈ కాడలా ఉండాలి. ఎన్ని భేదాభిప్రాయాలు వచ్చినా బంధం తెగిపోకుండా కాడలా పరిపుష్టంగా ఉండాలి.

జలావరణంలో పెరిగే ఏ పుష్పానికి ఇటువంటి లక్షణం లేదు. బురద నీటిలో అకళంకంగా పరిమళించే మాదిరి మనిషి ఔనత్యం, చైతన్యం వికసించాలి. పద్మపుష్పము తన గర్భంలో నుంచి తానే జనిస్తుంది. స్వీయ పునరుత్పత్తికి అద్భుతమైన
ఉదాహరణ ఇది. 'స్వయంభూ:' అనగా కూడా స్వయంగా అస్థిత్వంలోకి రావడం అని అర్థం. పద్మానికి బురదనీరు అంటదు. చిలకరించిన నీరు దానిమీద నిలవదు. అలాగే మనిషి కూడా కుట్రలు, కుతంత్రాలు, స్వార్థము, లోభిత్వము, ఈర్ష్య, ద్వేషము, అసూయ వంటి దుర్గుణాలతో కూడుకున్న ప్రపంచం అనే బురదలోని కళంకాన్ని రుద్దుకోకుండా ఎల్లప్పుడు పరిశుద్ధాత్మతో స్వచ్ఛంగా ఉండాలి.

యోగిని సోమప్రభ "ఓం హ్రాం, హ్రీం, హ్రైం, క్లీం, చాముండాయై విచ్చే" అను బీజాక్షర మంత్రాన్ని పదేపదే ఉచ్ఛరిస్తూ నూనెను స్వర్ణచషకంలో పోస్తున్నది. ఈ తైల భరిత చషకాన్ని వస్త్రంతో చుట్టేసింది గంగ.

తలస్నానానికై పార్వతిని పార్వతి కుండం వద్దకు తీసుకెళ్ళింది గంగ. ఆమె కొన్ని నీటి బోట్లను తీసింది. ఫలితంగా ఆ ప్రదేశాన మంచు కమ్ముకోవడంతో పార్వతి శరీరాన్ని కప్పింది గంగ. మంచుమూలానా యోగినుల చూపు మందగించింది. వారంతా పార్వతిని చూడలేకపోతున్నారు.

నువ్వుల నూనెలో పార్వతి శరీరాన్ని మర్దన చేసింది గంగ. పసుపు మరియు గంధపు పిష్టముతో కలిపి ఉద్భిజ అనే మూలికా చూర్ణమును పార్వతికి రాసింది గంగ. కాసేపటి తర్వాత నువ్వుల తైలంతో పార్వతి శరీరంపై ఉన్న పిష్టమిశ్రమాన్ని నెమ్మదిగా తొలగించింది. ఈ తొలగించిన మిశ్రమాన్ని పద్మపత్రంలో పెట్టింది. ఈ పిష్టము గాఢహరిత పదార్థంలా ఉన్నది. ఫలదీకరణ సామర్థ్యం ఉన్న పరమశివుడి శుక్రకణాలు ఇప్పుడు ఉద్భిజంలో ఉన్నాయి. దీని కోసం వెలువడుతున్న పరిమళాలు దివ్యంగా ఉన్నాయి. పద్మపత్రాన్ని జాగ్రత్తగా మలిచి, దర్భతో చుట్టి, పద్మకాడతో సహా యోగిని జయకు అందజేసింది గంగ. యోగిని జయ ఇప్పుడు హిరణ్యగర్భ క్రతువును ఆచరించింది. ఈ క్రతువులో భాగంగా పార్వతి గర్భంలో నుంచి అండాన్ని తీసింది. తనకున్న పవిత్ర హిరణ్యగర్భ జ్ఞానం ఆధారంగా గాఢమైన కేంద్రీకృత దృష్టిలో పద్మపుష్ప కాడతో అండాన్ని జాగ్రత్తగా గర్భంలో నుంచి తీస్తున్నది. ఈ కాడను పద్మపత్రంలో సురక్షితంగా కట్టింది. ఈ అండము శివుడి యొక్క అద్భుత ఇంద్రియ, జీవరస బిందు పదార్థములను కలిగి ఉన్నది. దీనిని ఫలదీకరణకు ఉపయోగించారు.

పర్వతాలు, శిఖరాలు మరియు లోయల వద్ద ఉన్న పొగమంచు కరిగిపోయింది. సూర్యుడు మేఘాలను గెలిచినట్టు, చల్లదనాన్ని వెచ్చదనం గెలిచినట్టు, అంధకారాన్ని వెలుతురు గెలిచినట్టు ఇంద్రధనస్సు వృక్షాల మీద పరుచుకుంటున్నది.

పార్వతి స్నానము ముగించి, అకళంక శ్వేతవర్ణ వస్త్రాలను ధరించి, యోగినులతో కలిసింది. పరమ సౌందర్యవతి, ముగ్ధ మనోహర లావణ్యవతియైన పార్వతిని ఇలా చూసేసరికి యోగినులు పరమానందభరితులయ్యారు. ఆమెను ఎంత చూస్తున్నా తనివితీరడం లేదు. అటువంటి పార్వతిని పుష్పాలతో అర్చించారు, ఆరాధించారు యోగినులు.

అండము మరియు వీర్యకణాలను నిల్వ ఉంచిన పద్మపత్రాలను ఇతర పూజాసామాగ్రితో సహా కలశం వద్ద ఉంచింది యోగిని జయ. "దేవకర్థము" అను తన శరీర మలము యొక్క పిష్టము కలిగిన పొట్లాలను తీసింది పార్వతి. దుమ్ము, ధూళి మరియు ఇతర అపరిశుద్ధకాలు కలిగిన ఉద్భిజ మరియు తిలతైలం మిశ్రము యొక్క పిష్టము ఇది. నాసికా పదార్థము, పైత్యరసము, కేశములు మరియు పార్వతి శరీరంలోని ఇతర స్రావకాలు అపరిశుద్ధకాలుగా ఈ పిష్టములో ఉన్నాయి....

పార్వతి అతి జాగ్రత్తగా ఆ పొట్లాన్ని వృత్తాకారంలో చుట్టి, విశాలంగా పరిచి దీర్ఘచతురస్రాకారంగా మలిచింది. దీనితో మళ్ళీ శిరస్సు, ముఖము, నాసిక, చక్షువులు, గ్రీవము, కాళ్ళు, ఉదరము మొదలైన అంగాలను రూపొందించింది. బలమైన దర్భను పరికరంగా వాడింది పార్వతి.

పద్మ పత్రంలో ఉన్న పిష్టంతో శరీరంలోని సర్వభాగాలను అతి జాగ్రత్తగా రూపొందించింది పార్వతి. నఖ నుండి శిఖ వరకు ప్రతీ ఒక్క అంగాన్ని అతి సూక్ష్మదృష్టితో మలిచింది. అనంతరం ఆమె చిన్ని పద్మపుష్పకాడను కుంచెగా మలిచి గంధము, పసుపు మరియు కుంకుమ చూర్ణములతో రూపొందించిన ఆకారాన్ని వర్ణభరితం చేస్తున్నది. తదనంతరం ఆ వర్ణభరిత ఆకారానికి వస్త్రాలంకరణ చేసింది.

వీర్యము కలిగిన పొట్లాన్ని విప్పింది పార్వతి. తాను రూపొందించిన ఆకారము యొక్క నాభి ద్వారా వీర్యాన్ని నెమ్మదిగా లోనికి పంపించింది. నాభి నుంచి పద్మపుష్పకాడను తొలగించింది. సంపూర్ణంగా అలంకరించిన ఈ ఆకారాన్ని స్వర్ణపీత పట్టు వస్త్రాలంకృత పీఠంపై ప్రతిష్ఠించింది పార్వతి. అనంతరం "ఓం నమ: శివాయ! అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మయా తాని సర్వాణి దేవ క్షమస్వ శివం పురుషోత్త మాయ" అంటూ ఉచ్చరించింది. " ఓ కరుణా సముద్ర! ఓ దేవాదిదేవా! మనోవాక్కర్మల వలన గానీ, దృష్టి వలనగానీ, వినికిడి వలనగానీ నా వలన ఏమైనా అపరాధములు జరిగినట్లైతే నన్ను క్షమించుము" అన్నది పై శ్లోకం యొక్క అర్థం.

సరస్వతీ సమేతంగా బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై పార్వతిని దీవించాడు. పీఠంపై ప్రతిష్ఠించిన పరిపూర్ణ ఆకారాన్ని తిలకించారు ఈ దంపతులు. ఆదిపరాశక్తికి ప్రార్థనలు ఒనర్చి, ఆమె దివ్యాశీస్సులతో పార్వతి రూపొందించిన ఆకారంలో ప్రాణం నింపాడు బ్రహ్మదేవుడు. ఆ ఆకారం ఓ అందమైన మగశిశువు రూపం దాల్చి "ఓం" అని కేక పెట్టసాగింది.

బ్రహ్మదేవుడికి హృదయపూర్వక అభివాదములు గావించింది పార్వతి. అనంతరం ముకుళిత హస్తాలతో శ్రీమహావిష్ణువును ఈ

విధంగా ప్రార్థించసాగింది.

"మంగళం భగవాన్ విష్ణు:
మంగళం గరుడధ్వజ మంగళం పుండరీకాక్ష
మంగళాయ తను హరి"

శ్రీమహాలక్ష్మీ సమేతంగా పార్వతి ఎదుట ప్రత్యక్షమయ్యాడు విష్ణుమూర్తి. గర్భబాహ్యాన అనగా పద్మములో జనించిన శిశువును చూసి మిక్కిలి ఆనందించారు వైకుంఠపుర దంపతులు.

ఓంకార కేకతో ఏడుస్తున్న శిశువు అనంతరం పార్వతిని చూసి ముసిముసి నవ్వులు చిందించాడు. ఆ చిట్టి నవ్వుల చిన్నారిని చూసి పార్వతి సైతం అనిర్వచనీయ మాతృత్వ అనుభూతితో ఉప్పొంగిపోయింది. ఆ నవజాతుడు చిందిస్తున్న నవ్వులకు అక్కడున్న వారందరు మిక్కిలి మురిసిపోతున్నారు. అపూర్వమైన రూపం, అమోఘమైన ఆనందం, అజేయమైన విశ్వాసం, అమృతతుల్యమైన హృదయం, అకళంకమైన వ్యక్తిత్వం-ఇన్ని లక్షణాలను పుణికిపుచ్చుకొని పురుడు పోసుకున్న పూర్ణచంద్రవదనుడిని చూసి ఆనందపడని వారులేరు. తల్లియైన పార్వతిని, సరస్వతీ బ్రహ్మలను, లక్ష్మీనారాయణులను చూసి అమితమైన పూజనీయ భావముప్పొంగ అందరికీ వినయపూర్వక అభివాదములు ప్రకటించాడు హిరణ్యాగర్భ జనితుడు.

ఇంతటి వినయవిధేయతలు, సంస్కారము తన పుత్రుడిలో గాంచిన పార్వతి హృదయాన ఆనందం అవధులు దాటి ఆనందబాష్పాల రూపంలో కంటి నుంచి జలజలా ఒలుకుతోంది. ఆ మాతృత్వపు తన్మయత్వంలో తన కుమారుని హృదయానికి హత్తుకొని ప్రేమతో, ఆప్యాయతతో ముద్దులలో ముంచెత్తింది. తల్లీతనయుల ఆప్యాయతానుబంధం అక్కడున్న వారందరిలో సుమధుర సంతోషభావాన్ని నింపింది. బ్రహ్మదేవుడు సైతం ఆ తల్లీతనయుల ప్రేమకు కడు ఉప్పొంగిపోయి ఆ బాలునకు 'గణేశ' అని నామకరణం చేశాడు. శుభానికి, సౌభాగ్యాని, సంతానానికి, సౌభ్రాతృత్వానికి, సౌందర్యానికి, విజ్ఞానానికి, ఆనందానికి, కరుణకు, శ్రేష్టత్వానికి, స్వచ్ఛతకు ప్రతిరూపం గణేశుడని కీర్తించాండు బ్రహ్మదేవుడు.

అక్కడి వారి ఆనందం కైలాసమంతా తరంగాల్లా వ్యాపిస్తోంది. కైలాసంలో వాతావరణం అత్యంత ఆహ్లాదంగా మారింది. చల్లని పిల్లతెమ్మెరలు సుమనోహరంగా వీస్తున్నాయి. హిరణ్యాగర్భ సంజాతుని జననంతో శివగణాలు, దేవతలు మాత్రమే కాదు పశుపక్ష్యాదులు, వృక్షాలు, సెలయేళ్లు, లేళ్లు, కుందేళ్ళు, నెమళ్ళు, తాబేళ్ళు, పిచ్చుకలు, రామచిలుకలు- ఇలా అణువణువు ఉత్తేజితమై
ఉప్పొంగుతుంది. ఓంకార ధ్వనిలో ఘంటానాదం వినవస్తోంది. ఇంతేకాదు పక్షుల కూతలలో, సెలయేటి హెూయలలో, వృక్షాల వీచికలో పర్వతాల ప్రతిధ్వనిలో అంతటా ఓంకార నాదమే వినవస్తోంది. ఢమరుకనాదాలు, ఢంకానాదాలు మార్మొగుతున్నాయి. కైలాసమంతా కోలాహలంగా ఉన్నది.

గర్భబాహ్యాన జనించిన ఈ అత్యద్భుత సృష్టి విన్యాసాన్ని చూసిన దేవతలు, అసురులు, గంధర్వులు, కిన్నెరులు, నాగులు, మహర్షులు, మాంత్రికులు, అష్టదిక్పాలకులు ఆకాశం వైపునకు చూస్తూ ఆ ఆదిశక్తి యొక్క అద్భుత విన్యాసానికి ఆశ్చర్యపడుతున్నారు, అవాక్కవుతున్నారు, సంభ్రమానికి గురి అవుతున్నారు. అందరూ అమితానందంతో ఉప్పొంగిపోతున్నారు.

ఇంతటి కోలహల సమయాన ఆకాశం ఆకస్మాత్తుగా నల్లబడింది. అంతటా అంధకారం కమ్ముకుంది. పక్షులు ఎగిరిపోయాయి. పశు వులు బెదిరి చెదిరిపోయాయి.

ఉష్ణోగ్రతలలో మార్పులు చోటుచేసుకున్నాయి. పొగమంచు కరిగిపోసాగింది. వాయువీచిక తడబడసాగింది. అంతటా ఏదో అగోచర ప్రమాదం సంభవించే సూచనలు కానవస్తున్నాయి.

గజాసురుడి అఖండమైన, అనితరసాధ్యమైన ప్రార్థనకు కైలాసం సైతం చలించిపోతోంది. ఆ అసురుడి ఈ గాఢ ప్రార్థన అందరికీ వినవస్తోంది. శివుడు అజ్ఞాతంలో ఉండేసరికి ఏం చేయాలో పార్వతికి పాలుపోలేదు. వెంటనే శ్రీమహావిష్ణువుని ప్రార్థించి ఆ విశ్వపురుషుడి సహాయం అర్థించింది.

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం!
లక్ష్మీకాంతం కమలనయనం యోగి హృద్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథం!!

శ్రీమహావిష్ణువును కీర్తిస్తూ పార్వతి చేసిన ప్రార్థనను గణేశుడు ఆలకించాడు. ఆ ప్రార్థనలోని ప్రతీ ఒక్క పదాన్ని స్పష్టంగా అర్థం చేసుకున్నాడు.

"నిత్యమూ శాంతంగా ఉండి సర్వలోకాలను రక్షించే ఓ వైకుంఠ నాథ,
ఎల్లప్పుడూ భుజంగం అనే తల్పంపై శయనించే ఓ శేషశయన,
నాభి యందు పద్మము కలిగిన ఓ పద్మనాభ,
సురులకే అధిపతియైన ఓ సురేశ,
విశ్వానికి ఆధారమైన ఓ విశ్వాధార,

ఆకాశమంతా వ్యాపించి కానవచ్చే ఓ గగన సదృశ,
మేఘం వలె నల్లటి శరీరవర్ణం కలిగిన ఓ మేఘవర్ణ,
మృదువైన, శుభకరమైన అంగాలు కలిగిన ఓ శుభాంగ,
లక్ష్మీదేవిని అర్ధాంగిగా పొందిన ఓ లక్ష్మీకాంత,

పద్మముల వంటి నేత్రాలు కలిగిన ఓ కమల నయన, యోగుల హృదయాలను గమ్యంగా చేసుకొని వారందరిలో కొలువై ఉండే ఓ యోగి హృద్యాన గమ్య, సంసార, ప్రాపంచిక భయాలను తొలగించే ఓ భవభయహర, అణువణువునా వ్యాపించి ఉండే సర్వలోకైక నాథ, భగవాన్! ఓ శ్రీమహావిష్ణు! నీకు వందనం ! అభివందనం" అని శ్లోకార్థాన్ని అవగతం చేసుకొని కడు మురిసిపోయాడు, గణేశుడు. ఈ ప్రార్థన సలిపిన అనంతరం పార్వతి మది సానుకూల శక్తితో నిండిపోయింది.

తల్లి పార్వతి ప్రార్థనను మన్నించి తన తండ్రి పరమశివుడి జాడ కనుగొనడానికి సహకరించమని గణేశుడు ముకుళిత హస్తాలలో శ్రీమహావిష్ణువు చుట్టూ ప్రదక్షిణలు గావిస్తున్నాడు.

ఈలోపు గజాసురుడి ప్రార్థన మరింత తీవ్రరూపం దాల్చింది. "ఓం నమ: శివాయ" అను పంచాక్షరీ మంత్రాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, అఖండితమైన మనసుతో జపిస్తున్నాడు పరమేశ్వరుడి సాక్షాత్కారం కోసం తపిస్తున్నాడు గజాసురుడు. అంతిమంగా ఆత్మాహుతికి సైతం సిద్ధపడుతున్నాడు. ఆతను ఈ మంత్రం యొక్క అంతరార్థాన్ని గ్రహించాడు. శ్రీమహావిష్ణు, బ్రహ్మాది దేవతలు సైతం లింగోద్భవ శివుడిని పూజించిన వారే. ఈ మహాద్భుత లింగం, మహిమాన్వితమైన లింగం శోకాలను శమించి జీవితంలో ఆనందమయ శ్లోకాలను నింపుతుంది. ఈ లింగోద్భవ శివుడికి పంచామృతాలతో అభిషేకం చేసి, అనంతరం శుద్దజలంతో శుభ్రం చేసి, విబూది, గంధం, కుంకుమాదులతో, బిల్వపత్రాలతో అర్చన చేసిన సర్వపాపాలు ప్రక్షాళితమై ఆయురారోగ్యసంపత్కీర్తులు సిద్దిస్తాయి. చివరికి వారంతా శివసాయుజ్యానికి చేరుకొని ఆ పరమేశ్వరుడి సేవలో నిరంతరం ఆనందాన్ని అనుభవిస్తుంటారు.

గణేశుడిని ప్రేమాప్యాయతలు తొనికిసలాడగా ఎత్తుకొని, హత్తుకొని శ్రీమహావిష్ణువు..."గణేశా ! చింతించకు ! పరమశివుడు భోళాశంకరుడు. భక్తజనవత్సలుడు. భక్తుల కోరికలు కాదనకుండా నెరవేరుస్తాడు. పరిణామాల గురించి ఆలోచించడు. భక్తసులభుడు. దీనజన బాంధవుడు. ఇందుమూలానే ఏదో సంకటంలో ఇరుక్కొని ఉంటాడని నా సందేహం. ఏం జరిగిందో విచారణ చేద్దాం" అని ధైర్యం చెప్పాడు. అనంతమైన సుఖసౌఖ్యాలతో వర్ధిల్లమని వెళ్ళేముందు గణేశుడిని ఆశీర్వదించాడు శ్రీమన్నారాయణుడు.

పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోడానికి బిల్వవృక్షం క్రింద కఠోర తపస్సును కొనసాగిస్తూ యజ్ఞం సైతం చేస్తున్నాడు గజాసురుడు. ఘృతం, దధి, క్షీరం, తండులం, ఫలాలు పుష్పాలు, వస్త్రాలు, స్వర్ణం మరియు సోమాన్ని అగ్నికి సమర్పించాడు. అగ్నికి సమర్పించింది పరమేశ్వరుడికి చేరుతుందని గజాసురుడి భావన. పరమ పవిత్రమైన మంత్రోచ్చారణతో అగ్నదేవుడికి నివేదన సమర్పిస్తున్నాడు.

ఈ రోజు గనక పరమేశ్వరుడి సాక్షాత్కారం కాకపోతే తన లింగాన్ని ఖండించి అగ్ని భగవానుడికి సమర్పించాలని ప్రతిన బూనాడు గజాసురుడు. ఎంత తపస్సు ఒనర్చిననూ, ఎన్ని యజ్ఞయాగాదులు సలిపిననూ మహాదేవుడి సాక్షాత్కారం జరగకపోయే సరికి నిర్వేదంలోకి కూరుకుపోయి తన లింగసమర్పణకు సిద్ధపడ్డాడు గజాసురుడు. అంతిమ ప్రార్థనను ఆరంభించాడు. అయినా ఫలితం లేకపోయింది. శివసాక్షాత్కారం జరగలేదు. పూనిన ప్రతినానుసారం తన లింగాన్ని అగ్నికి సమర్పించుటకు ఖడ్గాన్ని ఎత్తాడు గజాసురుడు.

మరుక్షణమే మహాదేవుడు ప్రత్యక్షమై...." గజాసుర ! నీ ప్రయత్నాన్ని ఉపసంహరించుకొనుము. శివసాక్షాత్కారంతో అమితంగా సంతోసిస్తోన్న గజాసురుడు పరమేశ్వరుడి చరణాలపై పడి ఆనందముప్పొంగ తన్మయత్వంలో ఈ విధంగా స్తోత్రాలపఠణ చేయసాగాడు...

జయ శివశంకర ! జయ గంగాధర ! కరుణాకర తార హరే !
జయకైలాసి ! జయ అవినాశి ! సుఖ రాశి సుఖ తార హరే !!

గజాసురుడి అమోఘ తపస్సునకు, అకుంఠిత దీక్షకు ప్రసన్నుడైన పరమేశ్వరుడు ఆతడు కోరిన వరాలివ్వ నిర్ణయించుకున్నాడు. నరకాసురుడి మాయలో పడినందుకు గాను, అంధకాసురుడి మనసును తల్లి పార్వతి పట్ల కామవంచలతో నింపుటకు అజ్ఞానంలో పరోక్షంగా సహకరించినందుకు గాను తనను మన్నించమని ముకుళిత హస్తాలతో పదేపదే వేడుకున్నాడు గజాసురుడు.

పరమేశ్వరుడు గజాసురుని మన్నిస్తూ...."గజాసుర ! దోషభావసహిత నీ మనసును అర్థం చేసుకున్నాను. ఇందులో నీ పొరపాటేమీ లేదు. దీని గురించి చింతించనవసరం లేదు. ఆ సమస్య పరిష్కారమైపోయింది. నీ కోరిక ఏంటో వ్యక్తీకరించుము" అని అడిగాడు.

మహాదేవుని ఉపస్థితిని అనిర్వచనీయ రీతిలో ఆస్వాదిస్తున్నాడు గజాసురుడు. ఆ పరమేశుడి కృపకటాక్షవీక్షణ తరంగాలను దివ్యంగా అనుభూతి చెందుతున్నాడు. శివుడిని గజాసురుడు ఇలా వేడుకొంటున్నాడు...." రేపు అన్న భావన లేకుండా ఈ రోజును గడుపుతున్నాను. నీ అపార ఆశీర్వాద వృష్టి కోసం వేచిచూస్తున్నాను. నీ నుంచి వేరుగా ఉండటం నాకు ఇష్టం లేదు. నీవు నాలోనే ఉండాలి. నా గర్భమున కొలువై ఉండాలి. అనంత సూర్యకోటి సమప్రభాభాసితుడివై ప్రకాశించాలి. నిన్ను నా నుంచి దూరం చేసే ధైర్యం ఎవరూ చేయరాదు. దయచేసి నాపై కరుణార్ధ హృదయుడివై నా గర్భంలో కొలువుండి నన్ను నిత్యమూ నిర్దేశిస్తుండమని నా కోరిక".

గజాసురుడి కంట కన్నిరొలకసాగింది. శరీరమంతా ఆనందంతో కంపించసాగింది. శివారధనలో లీనమై అనేక రోజులుగా నిరాహారియై ఉన్నాడు. ఆతని ఉదరం శూన్యంగా ఉన్నది. నిరాహారంగా ఆరాధన గావించడం వలన ఆధ్యాత్మికత తీవ్రంగా ఉప్పొంగి ఆ పరమేశ్వరుడిని సైతం

కదిలించే శక్తులు విడుదల అవుతాయని అతనికి తెలుసు. తన శరీరాన్ని శుభ్రం చేసుకొని సమృద్ధిగా గంగాజలపానం చేసి తన ఉదరాన్ని పవిత్ర దేవాలయంగా మలిచాడు గజాసురుడు. ఈ పవిత్ర ఉదరదేవాలయంలో శివుడు కొలువుండబోతున్నాడు.**19-36, 19-37, 19-38.**

పదార్థాలలో లోపాన్ని గుర్తించడం మొదటిదశ శ్రేష్టత్వం. పదార్థాలలో ఏదో లోపం ఉన్నది. అవి పైకి కనిపించినట్టు లోన ఉండవు. మనిషికి కలిగే మొదటి అవగాహన ఇది. ఉత్తమోత్తమమైన పదార్థాలు సైతం వాస్తవికమైనవి కావు. కొన్ని సందర్భాలలో అవి మహోన్నతంగా కనిపిస్తాయి. విలువైన పదార్థాలు, విలువలకు తగ్గ పదార్థాలు, అందమైన పదార్థాలు, సముచితమైన పదార్థాలు- ఇవనీ కూడా క్రమబద్ధంగా వర్తించేవి. ఇంద్రియగోచర పదార్థాలు, ప్రాపంచిక పదార్థాలు- ఇవన్నీ మనస్సునకు, ఇంద్రియాలకు బయటికి కనిపించే విధానంలో భిన్నత్వం ఉంటుంది. ప్రకృతిలోని మార్పులను ఇంద్రియాలచే మనస్సు గ్రహించగలుగుతుంది. వేడికి, చల్లదనానికి మధ్య వైవిధ్యాన్ని గ్రహించగలుగుతుంది. రంగుల యొక్క వైవిధ్యాన్ని గ్రహించగలుగుతుంది. ఆకారాల మధ్య వైవిధ్యాన్ని గ్రహించగలుగుతుంది. రుచుల మధ్య వైవిధ్యాన్ని గ్రహించగలుగుతుంది. ఇలా ప్రతీ దానిలోనూ ప్రతీ విషయంలోనూ వైవిధ్యాన్ని గ్రహించగలుగుతుంది మనస్సు గ్రహించిన వాటి అంతరార్థాన్ని అవగతం చేసుకోగలుగుతుంది మనసు. ఇంతేకాకుండా అంతరంగ భావోద్వేగాలైన ఆనందం, దుఃఖం, విచారం వంటి వాటిని సైతం గ్రహించగలుగుతుంది. చీకటి వెనక ప్రకాశం ఉంది. దుఃఖం వెనక సుఖం ఉంది, బాధ వెనక ఆనందం ఉంది. ఈ మర్మాన్ని గనక గ్రహించగలిగితే మొదటి దశ శ్రేష్ఠత్వాన్ని, సంపూర్ణత్వాన్ని సాధించినట్టే. దీనినే ఆత్మ గ్రహణ లేదా ఆత్మ సాక్షాత్కారం అంటారు. పదార్థబంధం నుంచి విముక్తి లభిస్తేనేగాని ఆత్మ సాక్షాత్కారం జరగదు. తనలో ఉన్న అమితమైన ఉష్టం నిరోధింపరానిదని గజాసురుడు కనుగొన్నాడు. మొదటి దశ సంపూర్ణత్వమైన 'శాస్య'ను గజాసురుడు సాధించినందుకుగాను పరమేశ్వరుడు పరమానందపడ్డాడు.

గజాసురుడు రెండోదశ సంపూర్ణతకు సంబంధించిన ఆలోచనలను విశ్లేషించ గలిగాడు విశ్వేశ్వరుడు. ప్రతీ ఒక్క కర్మ వెనక కారణం ఉంటుంది. ప్రతీ ఒక్క ఫలితానికి పునాది కారణం. కారణం లేనిదే కర్మ మొదలవదు. కర్మ చేయనిదే ఫలితం రాదు. కారణానికి, ఫలితానికి అంతటి సంబంధం ఉన్నది. బీజం వంటిది కారణం. సంఘర్షనాత్మకమైనది కర్మ. ఫలం వంటిది ఫలితం. కారణాన్ని గ్రహించలేని వారు అర్థహీన సంఘర్షణకు గురౌతారు. ఇటువంటి సంఘర్షణ నిష్ఫలమైనది. నిష్ప్రయోజనకరమైనది. ఇటువంటి అర్థహీన సంఘర్షణ అనారోగ్య హేతువు. ఇది మానసిక ఆందోళనను పెంచుతుంది. మానసిక ఆందోళన శారీరక రుగ్మతలకు దారి తీస్తుంది. కారణంపై స్పష్టత గలవారి సమస్యను ఛేదించడం ఓ లక్ష్యం అవుతుంది. లక్ష్యకాముకులైన వారిలో ఆందోళన స్థానంలో ఆరాటం ఉంటుంది. ఈ ఆరాటం వారిని లక్ష్యసాధన దిశగా ఉసిగొల్పుతుంది. బాధకు నేపథ్యం స్పష్టంగా గ్రహించగలిగేవారు ఆ బాధను సునాయాసంగా అధిగమించగలుగుతారు. ఎవరికైనా ఈ అంతరంగ స్థైర్యం కేవలం భగవదారాధన వలన వస్తుంది. ఆత్మసమర్పణగా భగవంతుడిని కొలిచే వారిలో ఆందోళన నశిస్తుంది. ఆనందం వెల్లివిరుస్తుంది. ఆత్మసమర్పణగా కొలవడమంటే "దాస్యం" చేయడమని అర్థం. ఈ రెండో దశ సంపూర్ణత-"దాస్యం". గజాసురుడు ఈ రెండోదశ సంపూర్ణతను సైతం సాధించగలిగాడు.

ఇక మూడోదశ సంపూర్ణత - "సౌఖ్యం". జీవితంలో కార్యోన్ముఖులైన వారికి ఆటంకాలు, ఆపదలు, సమస్యలు తప్పవు. ఇటువంటి అవరోధకాలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా, కృశించిపోకుండా, ఆందోళన చెందకుండా సమస్యాపూరణ మార్గాన్ని కనుగొనడమే మూడోదశ సంపూర్ణత సంసార సంద్రంలో సమస్యల వలయంలో చిక్కుకొని వారుండరు. సమస్యల వలయం నుంచి తప్పించుకోవాలని అనేకులు ఆశిస్తారు. కానీ ఇది అసాధ్యం. ఈ సమస్యల వలయం నుంచి తప్పించుకోవడం కన్ననూ బయటపడే మార్గాన్ని కనుగొనడం వివేకుల లక్షణం. ఈ భవసాగరాన్ని సునాయాసంగా ఈదే మార్గాన్ని కనుగొనాలి కానీ అందులోనే కూరుకుపోకూడదు. ఈ ప్రక్రియలో అనేకులు తమ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోతారు. ఆ సమయంలో వారు ఉపశమనాన్ని ఆశిస్తారు. ధైర్యం నూరిపోసే ఓ అండ కోసం తపిస్తారు. ఆ ఉపశమనం దైవారాధన వలన లభిస్తుంది. అండగా నిలిచేది కూడా ఆ దైవమే. కావున, భక్తుడు భగవంతుని యందు అఖండమైన, అపారమైన విశ్వాసం కలిగి ఉండాలి. ఇది మూడోదశ జ్ఞానమైన "సాఖ్య". గజాసురుడు ఈ మూడో దశ జ్ఞానాన్ని సైతం ఆర్జించగలిగాడు.

నాలుగో దశ జ్ఞానమైన "వివేక ఖ్యాతి" గజాసురుడిలో పరమేశ్వరుడి పట్ల అనంతమైన విశ్వాసాన్ని నింపింది. ఇలా అనంతమైన, అపారమైన, అనిర్వచనీయమైన విశ్వాస పెంపుదలే నాలుగవ దశ. యోగం ద్వారానే ఇది సాధ్యం. అందుకు వేరే మార్గం లేదు. "నాన్యఃపంథా విద్యతేయనాయ" అంటుంది ఋగ్వేద మంత్రం 90.16 భగవంతుడిని కొలవడానికి ఒకే ఒక్క పద్ధతి ఉన్నది. అదే ఏకమనో విధానం. కేంద్రీకృత మనస్సు ద్వారా భగవంతుని గ్రహించవచ్చు. అలా గ్రహించగలిగిన వారిలో కోరుకున్న రూపంలో భగవంతుడు కొలువై ఉంటాడు. భగవంతుడు కొలువై ఉన్న మనస్సు ఆందోళనరహితంగా ఉంటుంది. ఆందోళనరహిత మనసు ఆనందభరితంగా ఉంటుంది. ఆనందం ఉత్సాహాన్నిస్తుంది.

ఉత్సాహం వ్యక్తులను కార్యోన్ముఖులను చేస్తుంది. కార్యోన్ముఖులైనవారు లక్ష్యసాధన దిశగా అడుగువేస్తారు. అంతిమంగా ఏర్పరుచుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. ఇది నాలుగో దశ జ్ఞానమైన 'వివేక ఖ్యాతి'. గజాసురుడిలో ఈ జ్ఞానాన్ని గ్రహించాడు గరళకంఠుడు.

ఐదవ దశ జ్ఞానం- 'మాధుర్యం'. ఈ జ్ఞానంపై గజాసురుడి అవగాహనను విశ్లేషిస్తున్నాడు పరమేశ్వరుడు. ఈ దశ జ్ఞానం అకళంకమైన ప్రేమకు సంబంధించినది. గజాసురుడి చిత్త అమోఘమైనది. అనేక వర్షముల తపస్సు అనంతరం తనలోని మలినాలన్ని ప్రక్షాళితం చేసుకొని స్వచ్ఛమైన చిత్తంతో ఉన్నాడు గజాసురుడు. హృదయమంతా పరమేశుడియందు భక్తి నింపుకొని నిత్యమూ ఆ దేవదేవుడి ధ్యానంలో నిమగ్నమవుతూ పరిశుద్ధ ప్రేమ మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాడు. నిరంతర ధ్యానఫలితంగా సంపూర్ణంగా బంధవిముక్తుడై అఖండమైన ఆనందాన్ని అనుభవిస్తున్నాడు.

సమస్త ఇడుములకు దూరంగా ఒక స్థితి ఉంటుంది. ఈ స్థితిపై అవగాహన కూడా ఉంటుంది. ఈ స్థితిని అర్థం చేసుకోగలిగితే, ఈ

స్థితిని అనుభవించగలిగితే, ఈ స్థితిని ఆస్వాదించగలిగితే ఆత్మ స్వేచ్ఛను పొందిన భావన కలుగుతుంది. లౌకికస్థితి చిత్తంతో ఉన్నవారు భోగలాలసకు లొంగుతారు. ఇంతకుమించిన ఉన్నత స్థితికి గనక మనసును తీసుకెళ్ళగలిగితే ఆ భగవంతుడి ఉనికి అర్థమవుతూ ఉంటుంది. సాధారణంగా జీవుల చర్యలకు, కదలికలకు మనసే కారణం. లౌకిక జీవన విధానంలో మనసు ఆడించినట్టుగా జీవి ఆడతాడు. కానీ ఉన్నత ధ్యానస్థితిలో మనస్సును ఆధీనం చేసుకోవచ్చు. మనస్సుపై ఆధిపత్యం సాధించవచ్చు. మనస్సును ప్రాపంచిక స్థితిగతులను నుంచి నిగ్రహించవచ్చు. లౌకిక భోగలాలస అంతమైన పిదప, లౌకిక అనుభావాలు దహనమైన అనంతరం ఉన్నత స్థితిని సాధించవచ్చు. అప్పటి వరకు ఆ ఉన్నత స్థితికి సంబంధించి కనీస అవగాహన కూడా ఉండదు. మనం శీఘ్రంగా గాఢ నిద్రలో మునిగి గురక పెడుతున్నప్పుడు సూర్యుడు ఉదయిస్తున్న కనీస అవగాహన ఉండదు. ఒకవేళ ఆ అవగాహన మనకు

ఉన్నట్టైతే మనం సంపూర్ణ నిద్రలోలేమని అర్థం. సూర్యోదయం అవుతుందన్న అర్థావగాహనతో ఉన్నట్టు. అలాగే, ఎప్పుడైతే మనసు ఈ స్థితులపై అవగాహన పెంచుకుంటుందో, అవగాహన కలిగి ఉంటుందో అప్పుడు ఈ లౌకిక జీవనం పట్ల విరక్తి భావం కలిగి

ఉన్నత స్థితిని చేరుకునే అవకాశాలు ఉన్నాయి. ఇదంతా యోగసాధన ద్వారానే సాధ్యం. ఈ స్థితిలో సత్వ, రజో, తమో గుణాలు పటాపంచెలు అవుతాయి. ఇది ఆరవ జ్ఞాన దశ. గజాసురుడు  ఈ దశ జ్ఞానాన్ని సైతం కలిగి ఉన్నాడని మహేశ్వరుడు అర్థం చేసుకున్నాడు.

ఇప్పుడు గజాసురుడి ఏడవ దశ జ్ఞానంపై అధ్యయనం చేస్తున్నాడు మహాదేవుడు. ఆత్మావగాహనకు సంబంధించిన దశ ఇది. ఇక్కడ ఆత్మ తనేంటో అర్థం చేసుకుంటుంది. ఆత్మసాక్షాత్కారం జరుగుతుంది. బంధాల నుంచి విముక్తి లభిస్తుంది. "యోగ జ్ఞాను స్థానాత్ అశుద్దక్ సయే జ్ఞానదీప్తి: వివేకఖ్యాతే:". యోగ సాధన ద్వారా మనసు ఎప్పుడైతే సంపూర్ణంగా ప్రక్షాళితమవుతుందో... అప్పుడు అది స్వయంగా స్వేచ్ఛామార్గాన పయనించడం మొదలుపెడుతుంది.

ఈ సూత్రంలో " అవివేక ఖ్యాతే" అన్న పదం వాడడం జరిగింది. సరైన వివేచన మరియు వివేకం ఉదయించే వరకు సాధన కొనసాగించాలి. ఈ దిశగా సంపూర్ణ అవగాహన పెంపొందే  వరకు సాధనను ఉపసంహరించరాదు. భౌతిక, మానసిక, ఆంతర్య, బాహ్య శక్తులపై విజయం సాధించడంతో ఈ దశ జ్ఞానం పెంపొందుతుంది.

తన భక్తితో గజాసురుడు సంపూర్ణ జ్ఞానాన్ని పెంపొందించుకున్నందుకు మహాదేవుడు అమితంగా ప్రసన్నుడయ్యాడు. అంతర్గత మార్పుల మూలాన బహిర్గత ఆకారంలో తదనుగుణ మార్పులు చోటుచేసుకుంటాయి. చిత్తంలో మార్పు రావడం మూలాన ప్రవర్తనలో కూడా మార్పులు సంభవిస్తాయి. గజాసురుడు మహోన్నత చిత్తస్థాయిని సాధించాడు గాన వరములకు అర్హుడయ్యాడు. ఇప్పుడు అతని భౌతిక విముక్తికి సమయం ఆసన్నమయ్యింది. శ్రీమహావిష్ణువు నందీశ్వరుడితో సహా వీధి నాటకాల వాడి అవతారం ఎత్తాడు. వీరిరువురు శివుని అన్వేషించి బయలుదేరినారు. పరమేశ్వరుడు గజాసురుడి రాజ్యంలో ఉన్నట్టు వారికి లీలగా తెలియవచ్చింది. గజాసురుడు సంపూర్ణంగా బంధవిముక్తుడు కాబోతున్నదుకు, భౌతిక శరీరం నుంచి విడివిడబోతున్నందుకు శ్రీహరి మిక్కిలి సంతోషించాడు. గజాసురుడు ఆత్మను ఆవిష్కరించుకున్నాడు. ఆత్మజ్ఞానాన్ని సంపాదించాడు. "ఎండకు ఎండనిది, వానకు తడవనిది, నిప్పుకు దహించుకుపోనిది, ఖడ్గాలచే ఖండితం కానిది, చిత్తభ్రమలు లేనిది, ఎటువంటి మార్పును గురికానిది ఆత్మ" అన్న జ్ఞానాన్ని ఆర్జించాడు.

ఆర్జించిన ఈ జ్ఞానం మూలాన అంతర్గతంగా మరియు బహిర్గతంగా మార్పుచెందాడు గజాసురుడు.  కేవలం పరమేశ్వరుడితోనే బంధాన్ని ఏర్పరుచుకున్నాడు. మిగిలిన బంధాలన్నింటిని తెంచుకున్నాడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను జయించాడు. ప్రతీ చోట, ప్రతీ సమయంలో అణువణువునా, అడుగడుగునా క్షణక్షణం పరమేశ్వర ఉపస్థితిని ఆస్వాదిస్తున్నాడు గజాసురుడు. అప్పుడు జగన్నాటక సూత్రధారియైన శ్రీమహావిష్ణువు గజాసురుడి ఎదుట చిన్న నాటకాన్ని ప్రదర్శించాడు. శ్రీహరి నందీశ్వరుని గంగిరెద్దుగా, భృంగిని సన్నాయి వాయిద్యాకారుడిగా మార్చాడు. శ్రీహరి సన్నాయినాదానికి తగ్గట్టుగా గంగిరెద్దు నాట్యం చేస్తున్నది. ఈ ప్రదర్శనను తిలకిస్తూ ఆనందడోలికలో ఊగుతున్నాడు గజాసురుడు. ఇలా మహదానంద స్థాయికి చేరుకున్న గజాసురుడి శరీరంలో ఉష్ణం తగ్గుముఖం పట్టసాగింది.

ఈ ప్రదర్శనకు ఉర్రూతలూగిన గజాసురుడు వీధి నాటకావేషధారి రూపంలో ఉన్న శ్రీమహావిష్ణువును ఏమైనా కోరుకోమనెను. "నేనడిగింది కాదనకుండా ఇస్తారో?" అని గజాసురుడిని ప్రశ్నించాడు శ్రీహరి.

"తప్పకుండా! ఇందులో సందేహం అక్కర్లేదు. ఏం కావాలో కోరుకొనుము. తప్పక ఇస్తాను" అని గజాసురుడు వాగ్దానం చేశాడు.

"గజాసుర! పరమశివుడి ద్వారపాలకుడైన "నందీశ్వరుడు" జీవితంలో ఎటువంటి వాంఛ లేనివాడు, కలగనివాడు. మనమున ఎటువంటి కోరికా జనించనివాడు. అట్టివాడు తన దైవం కోసం అన్వేషిస్తున్నాడు. దయచేసి అతనికి తన దైవాన్ని చూపిస్తే మీ నుంచి మేము సెలవు తీసుకుంటాం" అని గజాసురుడితో అన్నాడు విష్ణుమూర్తి.

గజాసురుడు నిర్భాంతపోయాడు! పరమేశ్వరుడి ఉనికి వారికెలా తెలిసిందో అవగతం గాకున్నది. "ఈ విపరీతమైన కోరికను ఒక సామాన్యుడు అడుగుజాలడు. శ్రీమహావిష్ణువునకు తప్పితే మరొకరికి మహాదేవుడి జాడ తెలిసే అవకాశమే లేదు. కావున సన్నాయి వాయిద్యకారుడు నిస్సందేహముగా ఆ వైకుంఠనాథుడే అయ్యి ఉండవలెను. ఇందులో రెండవ అభిప్రాయమునకు తావు లేదు" అనుకొంటూ ఆలోచనా నిమగ్నుడయ్యాడు గజాసురుడు. నిరంతరం సృష్టి నిర్వహణలో తలమునకలయ్యే పరమశివుడు ఇక తన గర్భకుహరంలో ఉండజాలడు అన్న మర్మాన్ని అర్థం చేసుకున్నాడు గజాసురుడు. తన గర్భాన్ని చీలిస్తేగాని లోకేశ్వరుడిని చూపెట్టే అవకాశం లేదు. ఇలా చింతాగ్రస్తుడై నందీశ్వరుని వంక చూసాడు. గజాసురునకు నందీశ్వరుడు మంచి మిత్రుడు. సంపూర్ణ వాంఛారహితుడు. బ్రహ్మదేవుడు ఒసగిన వరం ప్రకారం నందీశ్వరుడు ఇప్పుడు తన

గర్భాన్ని చీల్చబోతున్నట్టు గ్రహించాడు గజాసురుడు. ఇప్పుడు తన మరణం తథ్యం అని అర్థం చేసుకున్నాడు. మహాదేవుడిని తన గర్భం నుంచి విముక్తుడిని చేయాలని నిశ్చయించుకొన్నాడు.

"మహాదేవా! ఈ దేహానికి విషయవాంఛలయందు అనురాగము ఉండరాదని నీకు తెలుసు. విషయవాంఛలను గూర్చి సదామననము చేయుటచే వానియందనురాగము అధికమైనది. అది కామముగా, చివరకు క్రోధముగా మారినది. క్రోధము వలన అవివేకము కలిగినది. దీని వలన జ్ఞాపకశక్తి నశించి, ఫలితంగా బుద్ధి కోల్పోయి అధోగతి పాలయ్యాను. అధోగతి పాలైన నాకు మరణమే శరణ్యము. ఈ శరీరము నశించి పోవాల్సిందే! మృతకళేబరము యొక్క గర్భంలో దేవదేవుడు బందీయై ఉండరాదు. నీ ఆశీర్బలం మూలాన పంచజ్ఞానేంద్రియాలు, పంచకర్మేంద్రియాలు పరిశుద్ధమైనాయి. కాకపోతే నా చివరి కోరికగా ఈ గజశిరస్సును ఈ విశ్వంలో గౌరవప్రదం చేయుము. ఆధ్యాత్మికతకు ప్రతీకలు గజశిరము మరియు తొండము. నేను మరణించిన పిదప నీ అనంతమైన శక్తితో ప్రకాశమానంగా తేజస్సును వెదజల్లే నా చర్మాన్ని వస్త్రంగా ధరించుము" అని పరమేశుని అర్థించాడు గజాసురుడు.

గజాసురుడు కోరికను సహృదయంతో మన్నించాడు పరమేశ్వరుడు. జీవితకాలంలో నిత్యమూ శివారాధనే చేస్తూ గడిపాడు. గజాసురుడి శిరమునకు తగిన గౌరవమీయ అంగీకరించాడు మహాదేవుడు. తన గర్భకుహరం నుండి ఉమానాథుడిని తీసుకెళ్ళమని విష్ణువును కోరాడు గజాసురుడు. శ్రీహరి ఆజ్ఞానుసారం నందీశ్వరుడు తన శృంగములతో గజాసురుడి ఉదరాన్ని అతి నైపుణ్యంగా చీల్చి చంపాడు. అసురుని గర్భం నుంచి విముక్తుడై శ్రీమహావిష్ణువును కొనాయాడాడు మహేశ్వరుడు.

'ప్రవర్య కర్మ' అనగా శిరో ప్రతిరోపణము చేయుటకు మిక్కిలి నైపుణ్యంతో కూడిన పద్ధతి గజాసురుడి శిరమును ప్రతిరోపణార్థం శరీరము నుంచి తొలగించాడు శివుడు. ఆతని ఆత్మకు విముక్తి ప్రసాదిస్తూ ఇకపై తాను కృతివాసుడిగా ఖ్యాతిగాంచుతాడని వరమిచ్చాడు. గజాసురుడి శిరమును తీసుకొని భృంగి, నందీశ్వరులతో సహా కైలాసానికేగాడు పరమేశ్వరుడు.

# 20. గణేశ పర్వము

మంచుకు నిలయమైన కైలాస హిమపర్వత శిఖరంపై ఉన్న శివసామ్రాజ్యం లో సదాశివనగరం. అది ఇంద్రుని స్వర్గం కన్నా మిన్న. కుబేరుని అలకాపురి కన్నా, బ్రహ్మాది నిర్జరులకయినా అభేద్యమై, నిజంగానే దేవలోకానికన్నా అతి శోభాయమానంగా ఉంది. పధ్నాలుగు లోకాల్లో నిరుపమానాకృతితో విలసిల్లుతోంది. అనంతమైన బహుదివ్య భోగ సంపదలతో అతిశయించి చతుర్ముఖ బ్రహ్మసౌధం వడువున వెలిగిపోతోంది. జలరాశినుంచి నుండి భోగవతీనగరం వెలువడినట్లుగా, చుట్టూ బంగారు ప్రాకారాలు ఎత్తున ఉండటం చేత అతి మనోహరంగా ఉన్నాయి. లెక్కలేని కోట్ల బురుజులతోనూ, ధ్వజస్తంభాలతోనూ, ప్రకాశిస్తున్న భవనాలతో, ప్రతిచోటా అతి సున్నితమైన "పాహి పాహి" అన్న ప్రతిధ్వని.

ఆ సదాశివనగరంబులో మేరు పర్వత నైరుతి మూలసౌధంబు శివపార్వతుల నిలయం. అది ఎన్నో రత్నరాశులకు ఆలవాలామై, అంతుపట్టని రంగురంగుల నక్షత్ర కాంతుల వెలుగులు, తారాజువ్వలలాగా ఆకాశములో మిణుగురులు, ఎటు చూసినా అందమైన వెలుగు దివ్వెలు, పరిఖగా చుట్టుకొని అలరే భూరికాంతితో ప్రకాశించే బంగారు భవంతి కన్నుల పండుగగా కావస్తోంది. ప్రకృతి ఒడిలో ఆశ్చర్యపర్చే సేదతీర్చే పచ్చదనం అంతకు మించి పరిశుభ్రత. అనునిత్యం సువాసనలను వెదజల్లు తున్న అందమైన నందన ఉద్యానవనం. చుట్టూ సరళ చెట్లూ, సువాసనలు విరజిమ్మే మల్లెలు, విరజాజులు, మాలతీలు, తెల్లని లిల్లీలు, నందివర్ధనాలు, ఎర్ర గులాబీలు, మందారాలు, చేమంతులు, కొండగోగులూ, ఖర్జూరాలూ, జంబీరాలూ, కొండ మల్లెలూ, మొగలి పొదలూ, అరటులూ మొదలైన ఎన్నో రకాల చెట్లున్నాయి. అసాధారణ వ్యవస్థ. అతీంద్రియ "త్రిక శక్తి" "శివోహం శివోహం" అని శ్రేష్ఠమైన, అద్భుతమైన, మహాశక్తుల ప్రతిధ్వని. అది శివపార్వతుల పవిత్రతకు నిలయం.

ఆ మనోహరంగా ఉన్న కైలాసములో పార్వతీ దేవి గజాసురుడి చెరనుండి విముక్తుడైన శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, వెంటనే తగు సింగారంతో అలంకరించుకొని తన ప్రాణనాథుని పులహారాలతో స్వాగతానికై తగు ఏర్పాట్లు చేయనారంభించింది. ఆమె చూపు అందమైన, బలమైన, మరియు పూర్తి పరాక్రమమైన బాల గణేశుని వైపునకు మరలినది.
వెంటనే బాల గణేశుడు తలను కొద్దిగా ముందుకు వంచి, రెండు చేతులు జోడించి పార్వతీ భక్తితో నమస్కరించాడు.

పార్వతీ దేవి చాలా ఆప్యాయంగా బాల గణేశుని కౌగిలించుకొని, "ఓ నా ప్రియ కుమారా! గణేశా! నీ చిట్టిపొట్టి నడకలూ, జిలిబిలి పలుకులూ! ఈ అమ్మ ఒడిలోన ఒదిగిన చిన్నారిమూర్తి, నీ కనులలో వెలిగే జ్యోతుల్లో నా కన్నఎన్నెన్నో స్వప్నాలు. నీ బోసి చిరునవ్వులు పలికేవి వేద మంత్రాలు. ఇంతలో ఔరౌర ఎన్నెన్ని విద్యలో... ఎన్నెన్ని వింతలో... ఈరేడు లోకాలు ఏలేవో, ఒక వంక వరనీల కబరీ భరమ్ము, ఒక వంక ఘన జటాజూట భరితమ్ము, ఒక వంక మణి మయోజ్వల కుండలాలు, ఒక వంక భయద పన్నగ భూషణాలు, ఒక కంట కారుణ్య అవలోకనాలు, ఒక కంట విస్ఫులింగ గచ్ఛటాలు, ఒక వంక రమణీయ కాంచనాంబరము, ఒక వంక నిర్వికార దిగంబరము, ఒక పదమ్మున ప్రణయ నాట్య విన్యాసమ్ము, ఒక పదమ్మున ప్రళయ తాండవ విజృంభణము, విశ్వ శ్రేయార్థకము, సృష్టి పరమార్థమ్ము, శక్తి శివ శక్తుల సంగమ స్వరూపమ్ము, సర్వ రక్షాకరము, దుష్ట పీడా హరము, అనశ్వరము, శుభకరా! అమేయ ప్రభావా ! భవా ! భవ్య కారుణ్య భావా ! భవానీ ప్రియా ! చిన్మయానంద హృదయా అద్వయా! దివ్య పంచాక్షరీ వేద మంత్రాలయా! అవ్యయా! ప్రకృతీ పురుషులై శక్తియున్ నీవు ఆధార చక్రాన విహరించి, సంరక్తితో సృష్టి గావించి, పాలించవే సూర్య చంద్రాగ్నులే నీదు నేత్రాలుగా! నాల్గు వేదాలు నీ శంఖు నాదాలుగా ! భూమి నీ పాద పీఠమ్ముగా! గంగయే నీ తేజమే నీకు నీరాజనమ్ముగా! వాయువే వింజామరమ్ముగా! నభము ఛత్రమ్ముగా! పంచ భూతాలు సతతమ్ము సేవించగా! సప్తపాదోనిధుల్, సుప్త శైలేంద్రముల్, సర్వ లోకాలు తీర్థాలు, నీ కుక్షిలో సదా ప్రక్షిప్తమై యుండవే ! విశ్వరూపా ! జగద్- గీత కీర్తీ! లసత్ భూత వర్తీ ! సదానందమూర్తీ ! ఓ గణేశాయ!!"

పార్వతీ దేవి ఆశీర్వదించుతూ, "శుభకరము నీకు! నీ సద్గురువుని నేనే! "ఓం నమఃశివాయ" పరమపావనమైన పంచాక్షరి మంత్రం. ఈ తారకమంత్రాన్ని మించిన మంత్రం మరొకటి లేదు... సద్గురువుని గా పంచాక్షరి మంత్రోపదేశం చేస్తున్నాను. 'ఓం నమశ్శివాయ' అనే అయిదక్షరాల మంత్రాన్ని శివ పంచాక్షరి అంటారు. ఈ పంచాక్షరి మనిషి వెన్నెముకపైనుండే చక్రాలను నిర్దేశించే నియమాలను సూచిస్తుంది. 'న' అన్నమయ కోశాన్ని, 'మ' ప్రాణ మయ కోశాన్ని, 'శి' మనోమయ కోశాన్ని, 'వ' విజ్ఞానమయ కోశాన్ని,'య' ఆనందమయ కోశాన్ని, 'ఓం' శబ్దం పాంచభౌతిక శరీరం లోని ఆత్మనూ సూచిస్తాయి. ఈ పంచాక్షరీ జపం వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక ప్రగతికి దారితీస్తుంది. దేహమే దేవాలయమని, జ్ఞానమే దైవమనీ తెలుసుకుని, పరమేశ్వరుడు కొలువుండే మనో మందిరాన్ని నిర్మలంగా , సుగంధభరితంగా ఉంచుకుని ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నత సోపానాలని అధిరోహించేందుకు ఉద్యుక్తుడువి కావలి" అని ఆప్యాయతతో బాల గణేశుని హృదయానికి హత్తుకుని ముద్దాడి "ఓం నమ: శివాయ సిద్ధం నమ:" మంత్రోపదేశంతో శక్తిపాతం అనుగ్రహించింది. స్పర్శతో కుండలినీ శక్తిని జాగృతం చేయడానికి ముందు దేహ శుద్ధి, నాడీత్ర శుద్ధి, మనో శుద్ధి, బుద్ధి శుద్ధి చేసి నిద్రాణంగా ఉన్న కుండలినీ శక్తిని ఊర్ధ్వ ముఖంగా పయనింప చేసి, షట్చక్రాల్లోని ఒక్కొక్క చక్రాన్నీ దాటుతూ తల మాడు భాగాన ఉండే సహస్రార చక్రాన్ని చేరింది. ఈ స్థితినే అష్టాంగ యోగలోని అత్యున్నత దశ అయిన "సమాధి స్థితి". ఇందులో ఒక అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందుతూ కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలను జయించాడు బాల గణేశుడు.

సన్నగా పొడవుగా మందపాటి పోచలు నిటారుగా వున్న కుశదర్భను, సుగంధాన్నీ వెదజల్లుతున్న స్వచ్ఛమైన తేనెలో ముంచి దాన్ని బాల గణేశుని జిహ్వపై తాకుతూ, "ఓ వేదమాత విశారదా! నాకుమరుని జిహ్వ పై తాండవించు చతుర్వేదములై!" తలచిందే తడవుగా ఋగ్వేద మాత,

యజుర్వేద మాత, సామవేద మాత, అధర్వణవేద మాత బాల గణేశుని జిహ్వాపై శ్రుతి, అనుశ్రవం, త్రయి, సమమ్నాయము, నిగమము, ఆమ్నాయము, స్వాధ్యాయం, ఆగమం, నిగమంగా వరితోపాటు బ్రాహ్మణాలు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు, ఆరు వేదాంగాలు 1) శిక్ష 2) వ్యాకరణము 3) ఛందస్సు 4) నిరుక్తము 5) జ్యోతిష్యము 6) కల్పముమరియు ఆయుర్వేదం ఉపవేదంగా కొలువు తీరాయి.

బాల గణేశుడు తేజోవంతమైన ఆత్మ జ్ఞానముతో తల్లి పాదాలకు నమస్కరించి, ముకిళిత హస్తాలతో ఆమెని ప్రార్థించాడు.

"సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణీ నమోస్తుతే!!
సర్వ జ్ఞాన మయీ సర్వ రాజ్యదా సర్వ ముక్తిదా ।
సుప్రభా సర్వదా సర్వా సర్వ లోక వ శంకరీ ॥
సుభగా సుందరీ సిద్దా సిద్దాంబా సిద్ద మాతృక ।
సిద్ద మాతా సిద్ద విద్యా, సిద్దేశీ సిద్ద రూపిణీ ॥

అంబా శాంభవి చంద్రమౌళి రబలాపర్ణా ఉపాపార్వతి
కాళీహైమవతీ శివా త్రినయనీ కాత్యాయనీ భైరవీ
సావిత్రీ నవయౌవనా శుభకరీ సామ్రాజ్య లక్ష్మీ ప్రదా
చిద్రూపీ వరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ!

వృద్దిర్వృద్దా విష ఘ్నీచ దృష్టి ర్వృష్టి ప్రదాయినీ ।
విశ్వారాధ్యా విశ్వమాతా, విశ్వ దాత్రీ వినాయకా ॥
విశ్వశక్తి ర్విశ్వ సారా, విశ్వా విశ్వ విభావరీ ।
వేదాంత వేదినీ వేద్యా, విత్ వేద త్యాత్మికా ॥

శుచిష్మతి శర్మ కరీ, శుద్ధి దా శుద్ధి రూపిణీ ।
శివా శింకరీ శుద్ధా, శివా రాధ్యా శివాత్మికా ॥
బహు రూపా భగవతీ, బ్రహ్మజ్ఞా బ్రహ్మ చారిణీ ।
సర్వ మంత్ర మయం సర్వ విద్యా మాన ఫల ప్రదమ్ ॥
మహాక విత్తం పుంసాం మహా సిద్ధి ప్రదాయకమ్ ।
సుసిద్ద మస్మదా దీనాం, స్తోత్రంతే సముదీ రితమ్ ॥ ।
నమస్తే నమస్తే నమోనమ: మహామాతా!

ఓమాతా! జగజ్జననీ! పార్వతీ దేవి! సకల వేదస్వరూపిణి, గురుమూర్తి, దక్షిణామూర్తి రూపిణి , దేవీకామేశ్వరి శ్రీచక్రపీఠాధిపతి పూజ్య గురుదేవుల పాద పద్మాలకు శరణాగతి. అత్యంత దయామయీ! గంధర్వులకు సంగీతం ప్రసాదించిందితివి. యక్షులకు సమసైశ్వర్యాలను కటాక్షించితివి. దేవతలకు దివ్య శక్తులను అనుగ్రహించితివి. రాక్షసులకు బలసంపన్నతను కలుగజేసితివి. మానవులకు బుద్ధి, విద్యా, భోగ భాగ్యాలను ఒనగుర్చితివి. అమ్మ నీ చతుర్భుజ కుడివైపున ఒకచేత చక్రాన్ని, ఒకచేత గదను ధరించితివి. ఎడమవైపున ఒకచేత శంఖాన్ని వేరొకచేత పద్మాన్ని ధరించితివి. సమస్త లోకాల్లోన్ని భక్తులంతా చుట్టూ నిలిచి ప్రస్తుతులు చేస్తుండగా మందహాసంతో కమలాసనయై కనిపించుచున్నావు. సిరిని కోరేవారికి లక్ష్మీదేవిగా, విద్యలు కోరేవారికి సరస్వతీ దేవిగా సిద్దులుకోరేవారికి సిద్ధిదాత్రి దేవిగా అన్నిరుపాలు నీవై వారికోర్కెలు తీర్చుచున్నావు. నిర్మల మనస్కులై నిన్ను ఆరధించువారికి ప్రాప్తించని దేది ఈ ప్రపంచంలోనే లేదు. సంపూర్ణ విశ్వాసంతో నిన్ను కొలిచేవారికి అష్ట సిద్దులు, నవనిధులు, అఖండ కీర్తి, భోగ భాగ్యాలు హస్తగతమౌతున్నవి.

శ్రీ మాత అగ్ని గుండం మధ్య ప్రతిష్టిత మై యున్నావు . అమ్మ, నిన్ను అగ్ని ఏమీ చేయలేదు. అగ్ని సమాన పవిత్రురాలు, ఉజ్వల తేజస్కు రాలు. మనం బొట్టు పెట్టుకొనే చోట మూడో కన్ను ఉంటుందని అందరికి తెలిసిన విషయమే. అది జ్ఞాన, తేజస్సు, జ్వాల లప్రతీక గా యున్నావు. లోపలే జ్వలిస్తూ యున్నావు.ఈ జ్వాల ఎవరిలో బాగా ఉజ్వలం గా ఉంటుందో వారు నీకు దగ్గర వారవుతార. అంటే నీ కృప వారి పై చాలా ఎక్కువన్న మాట. దేవీ, నీ కృప, నాలోని అంతర్జ్వాల ఒక దాని పై ఒకటి ఆధారపడి ఉంటాయి. దేవి, నీ కృప వల్ల నా జ్ఞాన జ్వాలజ్వలిస్తుంది. ఈ జ్ఞాన కాంతి వల్లే నీ సాక్షాత్కారం లభిస్తుంది. అమ్మ, నీ సంయోగం, నీ ఇచ్చ మీద ఆధార పడి ఉంటుంది. నీ జ్వాలా వలయాల మధ్య ఉ ంటుంది కనుక నీ వద్దకు ఎవరు వెళ్ళ లేరు. ఆ పరంజ్యోతి సాక్షాత్కారం ఉంటే జ్వాల వలయంలోకి ప్రవేశించే అధికార యోగ్యత లభిస్తుంది ఇది సాధన వల్లనే సాధ్యం.

సృష్టిలో కరగనిది, తరగనిది, మరెందులోనూ కనిపించనిది, భూమి కన్నా విశాలమయినది, చందమామ కన్నా చల్లనయినది, సూర్యుని కన్నా ప్రకాశవంతమయినది, ఆప్యాయత అనురాగాల గొప్ప నిధి, అదే తల్లి ప్రేమ.. దీనిని ఏ సిరితో అయినా కొనగలమా."
పార్వతీదేవి బాలగణేశుని జ్ఞాన సంపత్తి చూసి మిక్కిలి సంతోషించి, "ఓ నా ప్రియ కుమారా! గణేశా! నా యొక్క దివ్యదృష్టి మహారంగస్థలమునకు ఆధారభూతబగు స్థలంగాను, సర్వ లోకములను నాట్యశాల నిర్మాణమునకై శంఖుస్థాపన చేయు స్థలంగానూ లేక లోకములను రంగులరాట్నమునకు ఆధారమైనటువంటి కర్రగానూ ఉన్నది.

ఏది నీ ప్రాణమునకు ఆధారమై ఉన్నదో అది వృత్తి. ఏది నీ శ్వాసకు కేంద్రమై ఉన్నదో అది నీ కేంద్రం. ఏది నీ కేంద్రంకు ఆధారమై ఉన్నదో అది జీవితం. ఏది నీ జీవితమునకు ఆధారమై ఉన్నదో అది బిందువు. ఏది నీ బిందువుకు ఆధారమై ఉన్నదో అది మూలం. ఏది నీ మూలానికి ఆధారమై ఉన్నదో అది 'ఆది'. ఏది నీ ఆదికి ఆధారమై ఉన్నదో అది 'పరా'. ఏది నీ పరా కు ఆధారమై ఉన్నదో అది 'మూలాది'. ఏది నీ మూలాదికి ఆధారమై ఉన్నదో అది 'త్వంమసి'. త్వంమసి అంటే సత్యస్వరూపం.

వృత్తి ఇప్పుడు నీవు జీవిస్తున్న జీవితం. తల్లి నీకు చెడు చేస్తే నీ మనసు వికటిస్తుంది. తండ్రి నీకు చెడు చేస్తే నీ శరీరం వికటిస్తుంది. తోబుట్టువులు నీకు చెడు చేస్తే బుద్ధి వికటిస్తుంది. రక్తసంబంధీకులు, బంధువులు నీకు చెడు చేస్తే నీ చిత్తం వికటిస్తుంది. స్నేహితులు నీకు చెడు చేస్తే నీ అహంకారం వికటిస్తుంది. ప్రపంచం నీకు చెడు చేస్తే నీ హృదయం వికటిస్తుంది. ఈ యావత్ ప్రకృతి నీకు చెడు చేస్తే నీ ఆత్మ వికటిస్తుంది. ఏది నీకు మంచి చేయట్లేదో వాటి మీద నీకు విరక్తి కలుగుతుంది. ఏది నీకు మంచి చేస్తుందో దాని మీద నీకు ఆసక్తి కలుగుతుంది.

రాగం, ద్వేషం, అజ్ఞానం ఈ మూడింటిని జయిస్తే నీ జీవితం ఫలిస్తుంది. శాశ్వతమైన తత్త్వం. శాశ్వతమైన దాని కోసం త్యాగివయ్యే తత్త్వం. ఈ రెండు తత్త్వాలు భగవంతునికి ఇష్టమైనవి. భగవంతునితో బంధం రెండురకాలు. మొదటిది, మాతృ ప్రేమ స్వరూపం... అంటే నీలో భగవంతుడు ఐక్యం అవ్వడం. రెండవది, చైతన్య ప్రేమస్వరూపం... అంటే నీవు భగవంతునిలో ఐక్యం అవ్వడం. భగవంతునితో బంధమును గుర్తుంచుకో ఇంకా దేనినీ గుర్తుంచుకోకు. నీ దేహములో, మనస్సులో, హృదయంలో, నీ ఆత్మలో పరమాత్మ యొక్క బంధాన్ని నింపు నీవే పరమాత్మగా వెలుగుతావు. ఇలా పరమాత్మ యొక్క బంధాన్ని వ్యాప్తి చేయడాన్ని ప్రేమ అంటారు.

ప్రాథమికంగా, క్రియ అంటే 'అంతర్గత చర్య' అని అర్థం. నీవు ఈ అంతర్గత చర్య చేసినప్పుడు నీ శరీరం, మనస్సు రెండూ అందులోకి రావు. ఎందుకంటే ఇవి రెండు, అంటే నీశరీరం, మనస్సు నీకు బాహ్యమైనవే. నీ శక్తితో ఓ అంతర్గత చర్య చేసే ప్రావీణ్యం నీలో ఉంటే అప్పుడు అది ఒక క్రియ అవుతుంది. క్రియ యోగా ఆధ్యాత్మిక పథంలో చాలా శక్తివంతమైన మార్గము. ఆత్మ సాక్షాత్కారానికి అది చాలా కచ్చితమైనది. అది ఎంతో కృషిని కోరుకుంటుంది. క్రమశిక్షణ, ఖచ్చితత్వం అవసరం అవుతాయి. క్రియయోగకు అవసరమైనటువంటి శరీరం, మేధస్సు లేక మానసిక స్థిరత్వం క్రమశిక్షణ, నిమగ్నత, నమ్మకం ఉండాలి. ఈ మార్గంలో నీవు కోరుకునేది కేవలం ఆత్మ జ్ఞానం మాత్రమే కాదు జీవిత విధానాలు కుడా తెసుకోవాలి. క్రియా పథంలో ఉన్నవారి వాళ్ళ శక్తుల మీద వాళ్ళకు ఆ పట్టు ఉంటుంది. వాళ్ళు జీవితాన్ని విచ్ఛిన్నం చేసి మళ్ళీ సృజించగలరు. వారి శక్తిపరంగా ఏది కావాలంటే అది చేయగలరు.

విశ్వ చైతన్యశక్తి అనేది విశ్వమంతా వ్యాపించి ఉన్న శక్తి . విశ్వ కేంద్రం నుండి విశ్వానికి లభిస్తున్న శక్తి. ఈ విశ్వ చైతన్యశక్తి నీ శరీరములో ప్రవేశిస్తే చెడు ప్రాణ శక్తిని తొలగి దివ్యమైన మంచి ప్రాణ శక్తి లభిస్తుంది. మనం దేవాలయాలకు వెళ్ళినప్పుడు గోపురముపై కలశాన్ని గమనించవచ్చు. నేరుగా ఆ కలశం క్రిందనే గర్భాలయములో విగ్రహం ఏర్పాటుచేసివుంటారు. ఎందుకు అలా ఉంటుందంటే కలశం ఒక తరంగ గ్రాహకం (యాంటెన్నా) లాగ పనిచేసి విశ్వ చైతన్యశక్తిని గ్రహిస్తుంది. మానవుడు విగ్రహం వద్దకు పోయినప్పుడు నమస్కరించి తనకు తెలియకుండానే తలవంచి కళ్ళు మూసుకొంటాడు. అక్కడ అర్థం ఏమిటంటే నిజమైన దేవుడు అక్కడ లేడు అని, మానవుడులోనే ఉన్న దేవుడిని చూడడానికి కళ్ళు మూసుకొని ప్రయత్నిస్తున్నాడు. అదేవిధంగా మానవ శరీర నిర్మాణముతో గూడ దేవాలయానికి పోలిక వుంది. మానవ శిరస్సు గోపురము అయితే తలపై ఉన్నా బ్రహ్మరంధ్రము కలశం. మానవ హృదయం పవిత్ర గర్భాలయం. అందులో ఉన్న ఆత్మ విగ్రహం.అయితే ఆ జీవాత్మ ను పరమాత్మ గా మారడానికి ధ్యానం ఒక్కటే మంచి మార్గం. ధ్యానంలో విశ్వ చైతన్యశక్తి ప్రసరించి ఆ ఆత్మకు దివ్యత్వాన్ని ఇస్తుంది. అదే విధంగా మానవ శరీరమంతా చైతన్యశక్తి ప్రవహించి శరీరములో గల అడ్డంకులు తొలగించి ఆ స్థానంలో ప్రవేశిస్తుంది. క్యాన్సర్ లేదా మరేదైనా వ్యాధుల కారణంగా అడ్డంకులు అనగా చెడు ప్రాణశక్తి ఉన్న ప్రాంతములో చైతన్యశక్తి ప్రవేశించి వాటిని తొలగిస్తుంది. అందువల్ల ధ్యానం చేస్తే ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు తొలగిపోతాయి.

మొండివాడు రాజు కున్నా బలవంతుడు! మొండివాడి కన్నా మౌనంగా ఉండేవాడు మరింత శక్తివంతుడు. మౌనాన్ని నమ్ముకున్నవాడికి ఎలాంటి సమస్య ఉండదు. మౌనం మాత్రం ఎన్ని సార్లయినా ప్రయోగించడానికి అవకాశం ఉన్న శక్తివంతమైన ఆయుధం. మానవాళి దగ్గర ఉన్న అత్యంత శక్తివంతమైన మరొక్క ఆయుధం ... ముసి ముసి నవ్వు, చిరు నవ్వు, వెటకారపు నవ్వు, వెకిలి నవ్వు, వికటాట్టహాసపు నవ్వు అలా నవ్వులలో చాలా రకాలు. ఇవి చాలా శక్తివంతమైన ఆయుధాలు.

ఒక పరమాణువు విశ్వాన్నంతటినీ సృష్టిస్తే ఆ సృష్టిలోని చరాచరములన్నీ పరమాణువులతోనే తయారుగాబడివుంటాయి. ఆ మొట్టమొదటి పరమాణువు యొక్క మూలధర్మాలే అన్ని చరాచరముల అణువులలోనూ నిబిడీకృతమై వుంటాయి. మానవునికి నీటికి గల అనుబంధం గురించి చూద్దాం. శాస్త్రాల్లో చెప్పిందేమిటంటే, అనేక రకాల బహు-కణ జీవుల ఉత్పత్తికి మూల కారణం ఏక-కణ జీవులని; మానవుని ఆవిర్భావానికి ముందు దశలను పరిశీలిస్తూ పోతే, అవి నీటి నుంచి పుట్టిన ఏకకణ జీవుల దగ్గరకు దారితీస్తుంది. అందువలనే, ఇప్పటికీ, మనిషి శరీరంలో 72

శాతం నీటితో నిండివున్నది. కొన్ని నీటి చుక్కలకు మంచి మాటలు, ప్రార్ధనలు, సంగీతాన్ని వినిపిస్తేనే ఆ నీటి చుక్కలలో అణువుల సమాహార ఆకృతి ఎంతో అందంగా ఏర్పడితే, 72 శాతం నీటితో నిండిన మనిషి, తనకు తానుగా మంచి మాటలనే మాట్లాడుతూ, ఎప్పుడూ నిజమే చెబుతూ, చక్కటి సున్నితమైన సంగీతాన్ని వింటూ, తనలో తాను చక్కటి మంచి ప్రార్ధనలు చేసుకుంటే, ఆ నీటి చుక్కల స్ఫటికాల్లో అణువుల సమాహారం ఆకృతి అతి అందంగా, ముత్యాలు పేర్చినట్లుగా కనిపిస్తాయి. ఆ మనిషి యొక్క మానసిక, భౌతిక శరీర స్థితి ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. అలాకాకుండా తీవ్రమైన మాటలను, తీవ్ర సంగీత శబ్దాలను వినిపించిన నీటి చుక్కల స్ఫటికాల్లో అణువుల సమాహార ఆకృతి అందవిహీనంగా, చిందరవందరగా కనిపిస్తుంది. ఆ మనిషి యొక్క మానసిక, భౌతిక శరీరస్థితి అనారోగ్యంగా తయారవుతుంది. దీనినే, వైద్య భాషలో, “అన్నీ రుగ్మతలకు మూలకారణం మనస్సు” అని అంటారు.

పురుష సూక్తంలో “అధ్భ్యస్సంభూత పృధివ్యరసాచ్చ” అని చెప్పబడింది. అంటే నారాయణుడు నీళ్లనుండి పుట్టెను; నీటినుండి పృధివి పుట్టెను అని అర్థం. విష్ణు సహస్ర నామాల్లో ఒకటైన “నారాయణహ: “అనే నామము కూడా మనిషికి నీటికి గల సంబంధాన్ని తెలియచేస్తుంది. నారము ం అయనొ నారాయణొ నారములు అనగా జీవులు; అయనము అంటే, స్థానం. ప్రళయకాలమునందున జీవులు ఆశ్రయించుటకు ఒక స్థానం కావలసివున్నందున అట్టి స్థానమును, నీటినే తన స్థానముగా చేసుకొని, నీటియందు తేలుచున్న నారాయణుడు కల్పించును అని తెలియచేస్తుంది. భూమిపై ఉన్న జీవులకి నీటితో అవినాభావ సంబంధం వున్నది. మన ఋషులు గొప్ప పరిశోధకులు, శాస్త్రవేత్తలు. నీటి యొక్క గొప్పతనం గురించి తెలుకున్నవారు గనుక, దైనందిన జీవనంలో మానవుడు నీటిని వాడేటప్పుడు, నీటిని పవిత్రంగా భావించాలి అని నిర్దేశించారు. “యత్ భావం, తత్ భవతి” అని పెద్దలు చెప్పారు. నీటిని వాడేటప్పుడు, మన భావన పవిత్రంగా ఉన్నట్లైతే, దాని ఫలితం మనం కోరుకున్నట్లే ఉంటుంది. అందుకే స్నానం చేసేటప్పుడు, సంధ్యావందనం, మరియు పూజ చేసేటప్పుడు, భోజనం చేసేటప్పుడు ముఖ్యంగా నీటిని ప్రార్థనా సహితంగా వాడబడుతుంది. వేద ఋషులు చెప్పినవాటికి, ఇప్పటి ఆధునిక శాస్త్రజ్ఞులు చెబుతున్నవాటికి సమపోలికలు కనిపిస్తుంటాయి. డాక్టర్ ఎమోటో పరిశోధనలు నీరు, ఆహారంపై చేసిన శబ్ద తరంగాల పరిశోధనలు నీటిపై ఎటువంటి ప్రభావం చూపుతాయో అనేది భౌతిక, రసాయినిక శాస్త్రాలకు సంబంధించినవి. కానీ, మంచి/చెడు మాటలు, సరళమైన/మొరటైన సంగీతం, నృత్యం నీరు, ఆహారంపై ఎటువంటి ప్రభావం చూపుతాయి అని చెప్పేది భౌతిక/రసాయినిక శాస్త్రాలకు సంబంధించినది కాదు. ఇది ఆధ్యాత్మిక తత్త్వ శాస్త్రానికి సంబంధించినది. ఈ తత్త్వ రహస్యాలను మన ఋషులు వేదముల ద్వారా ఎన్నడో మన జాతికి అందించారు.

ప్రతి పరిశోధకుడు, శాస్త్రవేత్త తను ఎంచుకున్న రంగంలో అన్వేషణలను చేస్తున్నప్పుడు, ఆయా శాస్త్ర పరిశోధనలు చాలా లోతుగా చేయబడినప్పుడు, పరిశోధనా విషయానికి అతీతమైన అనేక కొత్త విషయాలు తెలుస్తుంటాయి. ఇవి ఆధ్యాత్మిక విషయానికి లేదా విశ్వ చైతన్యశక్తి యొక్క విభూతులకు సంబంధించి అయివుంటాయి. అట్టి మహాశక్తిని ప్రసాదించే మహామంత్ర సృష్టి కర్త మహాఋషి విశ్వామిత్ర. ఇదే ఋగ్వేద మహామంత్రం 111.62.10. “గాయతాం త్రాయతే ఇతి గాయత్రీ” అనగా జపించేవారిని తరింపజేస్తుంది. తల్లిని మించిన దైవం లేదు, గాయత్రిని మించిన మంత్రం లేదు. గాయత్రీ మంత్రం ఇహ లోకంలో పాపాలను తొలగించి సంపూర్ణంగా రక్షించడమే కాకుండా, మరు జన్మ లేకుండా చేసి మోక్షాన్ని ప్రసాదిస్తుంది. “సంధ్యాదేవీం, సావిత్రీం, వర గాయత్రీం, సరస్వతీం భజేహం” ప్రాతఃకాలము, మధ్యాహ్నము, సాయంకాలము- గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ రూపములలో సంధ్యాదేవిని ధ్యానిస్తారని, వీటినే జన్మ, మధ్యమ, అస్తమయ జీవిత కాలములు. సమస్త జీవులకు తేజస్సును, మనస్సును, బుద్ధిని ప్రేరేపించేది, మంచి మార్గాన నడిపించేది, సర్వలోకాలను సృష్టించేది, జ్ఞాన స్వరూపమైనది ‘గాయత్రి’. వేదమాత గాయత్రి కరుణామయి. పరమశాంత స్వరూపిణి. అడిగిన వారికి లేదనకుండా అన్నీ ఇచ్చే దయాసాగరి.

అందుకే గాయత్రీ మాతను “ఓం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీ ధియోయోన: ప్రచోదయాత్” అంటూ స్తుతిస్తారు. ఏ మహాతేజం ఈ లోకమంతా వ్యాపించి సర్వాధిపత్యం వహిస్తుందో, ఏ తేజోపుంజం సర్వ చరాచర జీవజాలాన్ని నడుపుతూ కర్మఫలాలను అనుభవింపజేస్తుందో ఆమే గాయత్రి. ఆ తల్లి దివ్యతేజస్సుతో బ్రహ్మాది దేవతలు సైతం ప్రభాభాసమయ్యారు. అత్యంత మహిమాన్వోపేతమైన గాయత్రీమాత కరుణకు పాత్రులం కావడానికి గాయత్రీ మంత్రోపాసన ముఖ్య భూమికను పోషిస్తోంది. ఈ గాయత్రీ మంత్రం సూర్యపరంగా, శక్తిపరంగా, శివపరంగా, పరబ్రహ్మపరంగా, తేజోమయుడైన పురుషోత్తముని పరంగా ధ్యానింపబడుతోంది. నేటినుండి ఇదే గణేశ గాయత్రిగా ఈ సర్వ సృష్టిలో ప్రసిద్ధి అవుతుంది. ఈ గణేశ గాయత్రి మంత్రం లోని ప్రతి అక్షరం బీజాక్షరము. ఇది ప్రాణములను రక్షించే మంత్రం. ఈ మంత్రంలో ఇరువది నాలుగు అక్షరములతో పాటు ఇరువది నాలుగు దేవతామూర్తుల శక్తి అంతర్గతంగా ఉంది. ఈ మంత్రం జపిస్తే సకల దేవతలను స్తుతించినట్లే! మనోధైర్యం అత్యంత శక్తివంతమైన ఆయుధం. మనోధైర్యం అనునిత్యం నీలో ఉండటానికి ఒక దివ్య మహామంత్రం ఉపదేశిస్తున్నాను.

ఓం
భూర్భువస్సువ:
తత్స వితుర్వరేణ్యం
భర్గో ‘గణేశస్య’ ధీమహి ।
ధియో యో న: ప్రచోదయాత్ ॥

ఈ మంత్రం పఠించటం వలన జన్మజన్మ పాపాలు నశించిపోతాయి. ఈ మంత్రాన్ని ఏకధాటిగా చదవకుండా మంత్రాన్ని నాలుగు చోట్ల ఆపి చదవాలి. ఈ మంత్రములో "ఓం" అనేది "ప్రణవము", "భూర్భువస్సువః" లోని భూ, భువః, సువః అనేవి "వ్యాహృతులు". వ్యాహృతులు అనేవి దివ్యశక్తిని కలిగిన పదాలు. ఇవి మూడు లోకాలను సూచిస్తాయి. "తత్" నుంచి మిగిలిన భాగాము "సావిత్రి". ఓం - పరమేశ్వరుడు సర్వరక్షకుడు. భూః - సత్ స్వరూపుడు (ఉనికి కలవాడు). భువః - చిత్ స్వరూపుడు (జ్ఞాన రూపుడు). స్వః - ఆనంద స్వరూపుడు (దుఃఖరహితుడు). తత్ - అట్టి సచ్చినానంద లక్షణయుక్తమైన పరమేస్వరుడు.సవితుః - ఈ సృష్టి కర్త. వరేణ్యం - సుఖ స్వరూపుడగుటచే జీవులందరి చేత ఆరాధింపబడేవాడు. భర్గః - శుద్ధ స్వరూపుడు (పాప రహితుడు). దేవస్యః - అట్టి అనేక దివ్య గుణములు కలిగిన దేవుని యొక్క దివ్యస్వరూపము. గణేశస్య - హృదయాంతరాల్లో (ఆత్మలో ఏకమై) యః - ఆ పరమేశ్వరుడు. నః ధ్యః - మా బుద్దులను. ప్రచోదయాత్ - సత్కర్మలయందు ప్రేరేపించి అభ్యుదయ శ్రేయములు పొంద సమర్థం చేయుగాక. నాతోపాటు వల్లించు" అని అ మహాదేవి ఉపదేశించినది.

బాలగణేశుడు ఆ దివ్య మహామంత్రం అమ్మతోపాటు వల్లించాడు. శత్రు దుర్భేద్యమైన, చాలా శక్తివంతమైన విజయ శూల దండాయుధం ప్రత్యక్షమైంది. అది ఇంద్రుని వజ్రాయుధంలా మెరిసిపోతోంది. ఇంద్రుని విజయధనువుతో సమానమై ఉంది. పాంచజన్యశంఖ సౌందర్యాన్ని పోలిఉంది. కౌమోదకి గద లాగ ఉరుము మెరుపులను కలిగి ఉంది. సుదర్శనం లాగ కుడివైపు పైనుంచి వరుసగా చక్ర, పరశు, కుంట, దండ, అంకుశ, అగ్ని, నిస్త్రింశ, శక్తి కాగా ఎడమవైపు పైనుంచి క్రమంగా పాంచజన్య, శార్ఙ్గ, పాశ, సీర, వజ్ర, గధ, ముసల, త్రిశూల ఆయుధాలుగా అవగతమౌతుంది. నందక ఖడ్గం లాగ ప్రకాశవంతమై ఉంది. వైజయంతి కంఠహారభూషణం లాగ ముత్యం, పగడం, పచ్చ, నీలం, అనే మూలకాలని తెలియజేస్తోంది.

పార్వతీ దేవి విజయ శూల దండాన్ని ఇస్తూ, "ఓ వరగుణస్తోమ భూషణ! జనిభయస్థాన తారణ! జగదవస్థాన కారణ! నిఖిల దుష్కర్మ కర్శన! నిగమ సద్ధర్మ దర్శన! జయ జయ గణేశా! శ్రమ నీ ఆయుధం అయితే, విజయం నీ బానిస అవుతుంది! ఈ మంత్రాన్ని పఠించు, ఓ శక్తివంతమైన రక్షణ కవచం ఏర్పడుతుంది.

త్రైలోక్యరక్షణార్థాయ, శరణం భవమే దుర్గే
జయా త్వం విజయా చైవ, సంగ్రామే చ జయప్రదా
మమా పి విజయం దేహి, వరదా త్వం చ సాంప్రతం
వింధ్యే చైవ నగశ్రేష్ఠే, తవ స్థానం హి శాశ్వతం
కాళి కాళి మహాకాళి, సీధుమాంసపశుప్రియే
దస్యుభి ర్వా నిరుద్ధానాం, త్వం గతిః పరమా నృణాం
జలప్రతరణే చైవ, కాంతారే ష్వటవీషు చ
యే స్మరంతి మహాదేవి, న చ సీదంతి తే నరాః
త్వం కీర్తి శ్శ్రీర్ ధృతి స్సిద్ధిః హ్రీ ర్వి ద్యా సంతతి ర్మతిః

ఈ మంత్రంతోపాటు మంత్ర పుష్పాన్ని తప్పకుండా వల్లించి ఆ పుష్పాలను భగవంతునికి సమర్పించి, నమస్కరించి ఆ పూలను శిరస్సు మీద వేసుకుంటే నాభికి పైభాగంలోని హృదయ కమలం నుండి దానికి పైభాగాన అగ్నిశిఖలా పసుపురంగులో వడ్లగింజ మొనలా దేవదేవుడు అణురూపంలో ఉన్న దైవశక్తి మనస్సులోకి ప్రవేశిస్తుంది. వెంటనే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా మంత్రశాస్త్రంలోని షట్చక్రం శక్తివంతమై, కాలచక్రం, పురుషచక్రం, ప్రకృతిచక్రం, మహచ్చక్రం, అహంకార చక్రం జగచ్చక్రం అను ఆరుచక్రాలు ప్రకటితమై పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం, సమ్మోహన శక్తివంతమై రక్షణ కవచంగా ఏర్పడి సర్వపీడా నివారణకు, సర్వఫలప్రదాలకూ ఉపయోగపడుతుంది. కాని ఒక ముఖ్య విషయం ..యుద్ధభూమిలో ఏ కారణం చేతనైనా ఈ మంత్ర జపం ఆగితే....శత్రు ఆయుధాలు ఓటమి పాలుచేస్తాయి. తస్మాత్ జాగ్రత్త! ఋగ్వేదంలోని దశమ మండలంలో పురుష సూక్తము 10,11 లో ప్రస్తావించబడినట్లు.....

తస్మా ద్యజ్ఞాత్ సర్వహుతః
ఋచః సామాని జజ్ఞిరే ।
ఛందాగంసి జజ్ఞిరే
తస్మాత్ యజుస్తస్మా దజాయత ॥ 10
తస్మా దశ్వా అజాయన్త యే కే చోభయా దతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్ తస్మా జ్ఞాతా అజావయః ॥ 11

కావున, ఓ నా ప్రియ కుమారా! నీవుఈ విషయంలో తగు జాగ్రత్త వహించవలెను. నీవు గెలవాల్సింది రెండింటిని మొదటది అధర్మము, రెండవది అధైర్యము. నీ జీవితంలోఎప్పుడూ నువ్వు గెలుపును కోల్పోవద్దు. నీ జీవితంలో ఎప్పుడూ నువ్వు కీర్తిని కోల్పోవద్దు. నీ జీవితానికి ఏది విలువను ఇస్తుందో దానిని కోల్పోవద్దు. నీ జీవితానికి విలువనిచ్చే అవకాశాన్ని కూడా కోల్పోవద్దు. నీ కోరికను స్థాపించునది నీవే. నీ చిత్తాన్ని స్థాపించునది సమాజం. నీ విద్యను స్థాపించునది ప్రపంచం. నీ బంధమును స్థాపించునది ప్రకృతి. నీ మార్పును స్థాపించునది కాలం. నీ అనుభవమును స్థాపించునది విధి. నీ స్వప్నాలను స్థాపించునది మాయ. నీ శరీరం బలహీనతను నమ్ముతుంది. నీ మనస్సు నిస్సహాయతను

నమ్ముతుంది. నీ హృదయం రోగమును నమ్ముతుంది. నీ ఆత్మ దుఃఖంను నమ్ముతుంది. బలహీనత వచ్చేదాక శరీరమునకు యదార్థం అర్ధం కాదు. నిస్సహాయత వచ్చేదాక నీ మనస్సుకు ప్రపంచం అర్థం కాదు. రోగము వచ్చేదాక నీ హృదయానికి వాస్తవం అర్థం కాదు. దుఃఖం వచ్చేదాక నీ ఆత్మకు సత్యం అర్థం కాదు. అన్నీ పోయేదాక మనిషికి ఏమీ అర్థం కాదు. బలహీనతను త్యాగం చేయి నీ శరీరం బలపడుతుంది. నిస్సహాయతను త్యాగం చేయి - నీ మనస్సు బలపడుతుంది. రోగమును త్యాగం చేయి నీ హృదయం బలపడుతుంది. దుఃఖంను త్యాగం చేయి నీ ఆత్మ బలపడుతుంది. అహాన్ని త్యాగం చేయి నీ జీవితం బలపడుతుంది".

బాల గణేశుడు మోకాళ్ళపై కూర్చొని అమ్మ దీవించి బహుకరించిన దివ్య విజయ సూల దండాన్ని అందుకున్నాడు. తక్షణమే ఆతని శరీరం వింత శక్తి ప్రవాహంతో వజ్రకాయం అయ్యింది. విజయదండ కృష్ణమేఘాలలో ఉరుములుగా విద్యుత్ శక్తి విడుదల చేస్తూ, రంగుల రవళీ భరితమైన ఇంద్రధనస్సుగా ఒక అర్ధవృత్తాకారంలో ప్రకాశిస్తూ కనిపిస్తుంది.

అమ్మ ఆతని నుదిటిపై విభూదితో మూడు అడ్డ రేఖలు, నడుమ కుంకుబొట్టు దిద్దుతూ, "దీనిని 'త్రిపుండ్ర' అని పిలుస్తారు. ఇది మూడో నేత్రం శక్తివంతమైన స్థానం. కనుబొమ్మల నడుమ కేంద్రం ఆజ్ఞాచక్ర స్థానం. ప్రాణశక్తికి కారణమైన నరాలకు కేంద్రస్థానము కనుబొమ్మల మధ్యనుండే ఆజ్ఞాచక్రము. కుంకుమ బొట్టును పెట్టుకోవడం వల్ల ఆజ్ఞాచక్రాన్ని పూజించినట్లే. మానసిక ప్రవృత్తులను నశింపజేసేదే ఆజ్ఞాచక్రము.

మన శరీరంలో జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాల లోపాలు మిగిలిన అవయవాలకు ఒక్కొక్క అధిదేవత ఉన్నారు. వారిలో లలాట అధిదేవత బ్రహ్మ. పరమ ప్రమాణములైన వేదాలు బ్రహ్మ ముఖకమలం నుండి వెలువడ్డాయి. అందుకే బొట్టు పెట్టుకోవడానికి బ్రహ్మస్థానమైన లలాటం స్థానమైంది. ద్వాదశ పుండ్రాలను పెట్టుకోక పోయినా, కనీసం బొట్టు అయినా పెట్టుకోవాలి. అప్పుడు దేవుని పూజించినట్లే అవుతుంది. చతుర్ముఖ బ్రహ్మ రంగు ఎరుపు. అందుకే బ్రహ్మస్థానమైన నొసటిపై ఎరుపురంగు వ్యాప్తిలోకి వచ్చింది.

ఇందులో నిగూఢార్థముంది. మనలోని జీవుడు జ్యోతిస్వరూపుడు. ఆ జీవుడు జాగ్రదావస్థలో భ్రూమధ్యంలోని ఆజ్ఞాచక్రంలో సంచరిస్తుంటాడు. మన నొసటిపై పెట్టుకున్న కుంకుమబొట్టుపైన సూర్యకాంతి ప్రసరిస్తే, కనుబొమ్మల మధ్య నుండే ఇడా, పింగళ నాడులు సూర్యశక్తిని గ్రహించి శరీరాన్ని ఉత్తేజపరుస్తాయి. ప్రాణశక్తికి కారణమైన నరాలకు కేంద్రస్థానము కనుబొమ్మల మధ్య నుండే ఆజ్ఞాచక్రము. కుంకుమ బొట్టును పెట్టుకోవడం వల్ల ఆజ్ఞాచక్రాన్ని పూజించినట్లే. మానసిక ప్రవృత్తులను నశింపజేసేదే ఆజ్ఞాచక్రము. ఎరుపురంగు శక్తికి ప్రాతినిధ్యం వహిస్తుంది. మానవులందరిలో ఉండే ఈ శక్తివంతమైన కేంద్రం దివ్యమైన అంతర్వాహినిని నియంత్రిస్తుంది. ఉద్దీప్తం చేస్తుంది. ఈ పేరుకు అర్థం ఆజ్ఞాపించడం. సాధారణ యోగసాధకులు మిగతా ఆలోచనలన్నింటినీ అదిమిపెట్టేందుకు తమ దృష్టినంతటినీ దీనిపై? కేంద్రీకరిస్తారు. ఈ అంతర్గత మూడోనేత్రంపై? పూర్తి దృష్టినంతటినీ కేంద్రీ కరించి సమాధి అవస్థలో ఉన్నప్పుడు, శారీరపరంగా ఉండే నేత్రాలు మాత్రము సహజంగా, కొద్దిగా పైకి కదులుతుంటాయి. సాధకులె?న యోగులందరూ తమ ధ్యానం లో సర్వ శక్తులనూ ఈ ఆజ్ఞాచక్రంపె?నే కేంద్రీకరిస్తారు. తద్వారా విజ్ఞానాన్ని, దివ్యత్వాన్ని, శక్తినీ సముపార్జిస్తారు. శరీర ఆకృతులకు అతీతంగా అవగాహన చేసుకోగల ఆధ్యాత్మిక దృష్టిని అలవరుచుకునే ప్రక్రియను అనుక్షణం గుర్తు చేసేదే ఈ నుదుటిబొట్టు. విశ్వంలోని వివిధ అంశాల మనుగడని తెలియజెప్పే 36 తత్త్వాల్ని 'పరబిందు' అని పిలువబడే ఒక జగద్విదితమైన బొట్టు. ఎదుటివారి దృష్టిని ఆకర్షించడంలో వారి చూపుల్ని మరల్చుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంతటి ఆకర్షణశక్తి బొట్టుకు ఉంది.

ఋషులు, సాధువులు నుదుటన తిలకం దిద్దుకుంటారు. సున్నం, చందనం లేదా విభూతి రేఖల నడుమ ఎర్రగా ప్రకాశించే కుంకుమరేఖలతో ఎంతో తేజోవంతంగా కనిపిస్తూ ఉంటారు. ఈ తిలకధా రణ వారు ఏ దైవాన్ని ఉపాసించేవారో సూచిస్తుంది. విష్ణుభగవానుడిని కొలిచే భక్తులు 'తిలకాన్ని నిలువుగా పెట్టుకుంటారు. శివభక్తులు పవిత్రమైన విభూదితో మూడు అడ్డరేఖలు ధరించి, నడుమ కుంకుబొట్టు పెడతారు.

అక్షర నిర్మాణానికి మౌలికంగా ఎనిమిది అంశాలుంటాయి. అడ్డగీత, నిలువుగీత, వృత్తరేఖ, చుక్క, అథోరేఖ, ఊర్ధ్వరేఖ, ఎడమకు గీత, గాడికి గీత అనేవి. ఈ ఎనిమిది అంశాల సమ్మిశ్రిమం ఓంకారం. స్థూలం నుండి సూక్ష్మాంశకు పురోగమించటమే లక్ష్యం. అదే వ్యక్తియందలి జీవాంశ ప్రాధాన్యతకు, పదార్థమునందలి పరమాణు ప్రాధాన్యతకు సూచకము. అట్లే ఓంకారం స్థూలాంశతో ఆరంభమయి సూక్ష్మాంశ అయిన చుక్కతో ముగుస్తుంది.

నుదుట బొట్టుపెట్టుకునేందుకు పసుపుతో చేసిన కుంకుమ శ్రేష్టమైనది. పసుపు మన శరీరంపై అమితమైన ప్రభావాన్ని చూపుతుంది. రక్తాన్ని శుభ్రపరిచి శరీరకాంతిని ఇనుమడింపజేస్తుంది. కురుపులను, గాయాలను మాన్పుతుంది. కుష్ఠురోగాన్ని కూడా రూపుమాపే శక్తి పసుపుకు ఉంది. కఫాన్ని అరికడుతుంది.

సాధారణంగా కుంకుమను ఏ వేలితోనైనా నుదుటన రాసుకోవచ్చు. అయితే ఒక్కొక్క వేలితో పెట్టుకుంటే ఒక్కొక్క ఫలితం కలుగుతుంది. ఉంగరపు వేలితో కుంకుమను పెట్టుకుంటే మానసికంగా ఎంతో ప్రశాంతత, శాంతి లభిస్తుంది. నడివేలితో ధరిస్తే మానవుని ఆయువు వృద్ధి చెందుతుంది. బొటన వేలితో పెట్టుకుంటే అనూహ్యమైన శక్తి పెరుగుతుంది. చూపుడు వేలితో ధరిస్తే చెడు అలవాట్లు అన్నీ సమసిపోయి, భక్తి కార్యక్రమాల్లో మనసు కేంద్రీకృతమవుతుంది. పాపాల నుంచి విముక్తి కలుగుతుంది. ఇలా ఈ విధంగా కుంకుమను ధరించడంలో ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. ఇలా నుదుట బొట్టు పెట్టుకోవడంలో లెక్కలేనన్ని పద్దతులు, విధానాలు ఉన్నాయి. "విభూతిర్భూతి హేతుత్వాద్భసితం తత్త్వ భాస్యత్" అంటే అష్ట ఐశ్వర్యాలుగా చెప్పే అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకమ్యం, ఈశత్వం, వశిత్వం. ఈ ఎనిమిదీ అష్టసిద్ధుల్ని నీకు ప్రసాదిస్తున్నాను. అవి

1. అణిమ అంటే అణురూప ప్రాణులందు పరమాణు రూపముగా నుండుట (సూక్ష్మరూపము)
2. మహిమ అంటే విరాడ్రూపముగా నుండుట (పెద్ద రూపమును పొందుట)
3. గరిమ అంటే బ్రహ్మాండాదులకంటే బరువుగానుండుట
4. లఘిమ అంటే దూదివలే తేలికయైవుండుట
5. ప్రాప్తి అంటే వలయు వస్తువులు లభింపచేసికొనుట
6. ప్రాకామ్యము అంటే ఆకాశసంచారము
7. ఈశత్వము అంటే సమస్తమునకు అధికారియైవుండుట
8. వశిత్వము అంటే సమస్త భూతజాలమును వశపరచుకొనుట

సర్వ భయ నివారణ సర్వ జయముగణేశా!
హానిహి కుతో భవేత్తస్య సర్వత్ర విజయీ భవేత్ నిర్జరా!!

అని ఆ మహాదేవి ఆశీర్వదించినది బాలగణేశుని. ఉన్నట్లుండి బాలగణేశుని శరీరం ఆరడుగుల ఆజానబాహుడుగా పెరిగినది. గణేశుడు తన భక్తితో రెండు చేతులు జోడించి పార్వతీదేవిని నమస్కరిస్తూ, "అమ్మలగన్న అమ్మ, మా అమ్మ! సకల జీవులకు ఆహారం అందించిన శాకాంబరీ దేవి! ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు కలిగితే జనులు ధన్యులవుతారు. విద్వాంసులవుతారు. సకల సంపన్నులవుతారు. పాహిమాం! పాహిమాం! పాహిమాం! పాహి!

ఏమి నీ ఆజ్ఞ..?" అని అతి నమ్రతగా అడిగాడు.

ఆ జగన్మాత చిరునవ్వుతో, "గణేశా! ఈ సౌధంబు భద్రత నీ బాధ్యత. నేను చెప్పే వరకు ఎవ్వరినీ అనుమతించ వద్దు" అని సెలవిచ్చింది.

బాలగణేశుడు అందుకు సంతోషముగా, భక్తి భావనతో, మిక్కిలి శ్రద్ధతో, మనస్ఫూర్తిగా ఆ జగజ్జనని ముందు మోకరిల్లి సాష్టాంగ నమస్కారం చేస్తూ...

"ఈ విశ్వమంతా ఆవరించి ఉన్న జగజ్జననీ!
సహృదయం, ఔన్నత్యం, నేర్పు ఉన్నట్టి జగజ్జననీ!
కర్తవ్యం దైవమాహ్నికమ్
మాతృభ్యో మాతృకార్యాణి కృత్వా పరమయన్త్రిత:
గురూణాం గురుకార్యాణి కాలే కాలేన్వవైక్షత
మాతస్సమస్తజగతాం మధుకైటభారే:
వక్షోవిహారిణి మనోహరదివ్యమూర్తే।
ఉత్తిష్ఠ సాత్విక రూపే లలితే
ఉత్తిష్ఠ తామస రూపే చండస్త్ర.
ఉత్తిష్ఠ స్వాభావిక జ్ఞాన శక్తి
శ్రీస్వామిని శ్రితజనప్రియదానశీలే
ఉత్తిష్ఠోత్తిష్ఠ శ్రీ చక్ర సంచారిణి!
జగన్మాత ఉత్తిష్ఠ త్రైలోక్యం మంగళం
ఉత్తిష్ఠోత్తిష్ఠ పర్వత రాజ పుత్రి సాధ్వీని!
సేవాపరాః అక్షోసు పన దివసేసు
శివసురేశకృశానుధర్మమమ భవనస్స
తస్స చిత్తాచారం ఇత్వా తథా అధిష్టాసి
తతియాభిసమయో అహూతి!

ఒక విధికి కట్టుబడిన కుమారుడిగా నా బాధ్యతలను నిర్వహిస్తాను.

"జగన్మాత వెనువెంటనే చెంతనున్న యోగినిలతో, "బాలగణేశుడు నా బిడ్డ. ఒక తల్లి తన బిడ్డని ఎంతో ప్రేమతో తన ఆశలన్ని రంగరించి పెంచుతుంది. తన బిడ్డ సక్రమంగా మంచి మార్గంలో నడవాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. పది మంది మేలు కోరేవాడు కావాలని, ఎవరికీ తన వలన కష్టం కలిగించని వాడై ఉండాలని ఆశపడుతుంది. తన బిడ్డ ఏదైనా చిక్కుల్లో పడితే ఆ తల్లి మనసు అల్లాడిపోతుంది. ఎలా ఏం చేస్తే బిడ్డ ముఖంలో నవ్వులు చూడగలను అని తపిస్తుంది. అదే తన బిడ్డ ఎవరికైనా హాని కలిగించాడని తెలిస్తే ఆ తల్లి ఎంతో క్షోభ పడుతుంది. తన బిడ్డని తానే దండించడానికైనా వెనుకాడదు. కాని తన బిడ్డను వేరే మరెవరైనా దండిస్తే భరించలేదు. అదే కదా మరి తల్లి ప్రేమ.

బాలగణేశుడు, ఈ క్షణం నుండి సదాశివనగరంబులోని మేరుపర్వత నైరుతి మూలసౌధంబు రక్షకుడు. దేవ, అసుర, దానవ, రాక్షస,

నాగ, యక్ష, రాక్షస, కిన్నెర, కింపురుష, వానర, గరుడ, గాంధర్వ మహర్షులు, ఋషులు, సాధువులు, సిద్ధులు, నంది, భృంగి, శివగణాలు మరియు సూర్య, చంద్ర, అగ్ని, వాయు, జల, ఆకాశ రూపాల్లో ఎవరైనా తమ ఇష్ట ప్రకారం గణేశునిపై ఎటువంటి ప్రభావాన్ని చూపకుడదు. ఇది నా ఆజ్ఞ. ఉల్లంఘిస్తే గణేశుని చేతులో వారి పతనం తథ్యం!" అని ఆజ్ఞాపించి చింతారహితంగా స్నానమాచరించ లోపలకు సాగింది.

బాలగణేశుడు గణేశగాయత్రి మంత్రాన్ని మనస్ఫూర్తిగా జపిస్తూ, దివ్య విజయశూల దండ చేతపట్టుకొని విధుల నిర్వహణకై సౌధంబు ప్రధాన ద్వారం వద్ద ద్వారపాలకుడిగా కాపలాకయసాగాడు.

ఒక్కసారి దివ్య విజయశూల దండకు నమస్కారం చేసాడు. అప్పుడు అతని చేతిలోని దివ్య విజయశూల దండ ఒక జ్యోతి ఆకారంలో గణేశుని అంటిపెట్టుకొని ఉంది. ఒక్కసారి గాలిలో గిరగిరా తిప్పాడు, అది గిరగిరా తిరిగే చక్రంలా కనిపిస్తుంది. ఎత్తుతే ధగధగ మెరిసే కౌమోదకి గద; నందక ఖడ్గం; శార్జ్ఞము ఇంద్రుని విజయధనువుతో సమానమైనదిగా కనిపిస్తుంది. అది సాత్విక తామస రాజస గుణాలకు  సంబంధించిన చక్రంఅహంకార తత్త్వాత్మకం, గద బుద్ధితత్త్వాత్మకం, ఖడ్గంజ్ఞానతత్త్వాత్మకంమై ఆకాశం, గాలి, అగ్ని, భూమి, నీరు అనే మూలకాలని తెలియజేస్తాయి పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం, సమ్మోహనంగా కనిపిస్తుంది.

జగన్మాతను ఒక్కసారి మనస్ఫూర్తిగా ధ్యానించి అణిమ మంత్రం జపించి సూక్ష్మరూప ధారియై సౌధంబు అణువణువు శోధించి అంతా సవ్యంగా ఉన్నదని తృప్తి చెంది మరల యధారూపముతో సౌధంబు ప్రధాన ద్వారం వద్ద దివ్య విజయశూల దండ చేతపట్టుకొని ద్వారపాలకుడిగా గణేశగాయత్రి జపిస్తూ కపలాకయసాగాడు.

అంతా నిశ్శబ్దం. చీమ చిటుక్కుమన్నా వినిపించేంత ఘోర నిశ్శబ్దం! తుపాను ముందు ప్రశాంతతలా వుంది. మరోమాటలో చెప్పాలంటే అంతా మౌనం.

బాలగణేశుడు "ఏమిటో ఈ స్తబ్దత? ఎందుకో ఈ నిశ్శబ్దం?"  అని ఆలోచించే తరుణంలో, చిన్నగా ఓ ధ్వని వినిపిస్తోంది. ఏమిటని కలయజూస్తే, ఒక చిట్టి మూషికము సౌధంబులోకి ప్రవేశించటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

గణేశుడు దాని వంక చూసాడు. అది ఒక చిన్న క్షీరదము. ఎలుకలలో చిన్నది. సహజంగా చిన్న  ఉడుత రూపంలో కొద్ది పెద్ద పొట్ట కలిగి ఉంది. బలమైన పళ్ళు కలిగి, చెక్కకు సైతం రంధ్రం చేయగలదిగా ఉంది.

"హే! మూషికా! కదలొద్దు" అని ఆజ్ఞాపించాడు గణేశుడు. మూషికం ఒక్కసారి ఉలిక్కిపడి గణేశుడు వంక అమాయకంగా చూస్తోంది.

"నీకెంత ధైర్యం! నేనుండగానే సౌధంబులోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తావా?" అని ముషికాన్ని ప్రశ్నించాడు గణేశుడు.

సహజంగానే సామాజిక జీవియైన మూషికం బెదరకుండా తనదైన ధోరణిలో వివరించసాగింది. వెనుకటి రెండు కాళ్ళ మీద నిలబడి వినయపూర్వకంగా వందనాలు సమర్పించి... "మహాశియా! నేను అమ్మ పార్వతిదేవిని జూడటానికి లోనకు వెళ్ళుతున్నాను. నాకు రోజూ ఈ సమయానికి ఏదో ఒకటి తినటానికి పెడుతుంది అమ్మ" అంది మూషికం.

"నీవు ఎక్కడ నుంచి వచ్చావు?" అని మూషికాన్ని విచారించాడు గణేశుడు.

"మహాశయా! నేను పొదలచాటు నుంచి వచ్చాను" అని సమాధానం ఇచ్చింది మూషికం.

"అమ్మ పార్వతి నీకు ఏమి ఆహారం ఇస్తుంది?" అని ప్రశ్నించాడు గణేశుడు.

"మహాశయా! ఎటువంటి వాతావరణంలోనైనా జీవించగల సమర్థత  నాకుంది  గాన ఏమి పెట్టినా తినేస్తాను. గింజలు మరియు మోదకం పెడుతుంది" అన్నది.

భలేముద్దుగా, బొద్దుగా ఉన్న మూషికాన్ని తేరపారా చూసాడు గణేశుడు.  అధికంగా కృష్ణవర్ణంలో, కొద్దిగా దూసరవర్ణంలో చూడముచ్చటగా ఉన్నది. ఆ మూషికాన్ని ఆప్యాయతతో తడిమి.. అది అనింద్యుడనే  గంధర్వుడని, నిందపడనివాడని, వాసుదేవ ఋషి కోపాగ్నికి గురై ప్రస్తుత రూపం దాల్చినట్లు గ్రహించాడు గణేశుడు.

"వాసుదేవ మహర్షి నిన్ను ఎందుకు శపించవలసి వచ్చింది? శపించటానికి దారితీసిన పరిణామాలేంటి నాకు వివరించు"  అని మూషికాన్ని అడిగాడు గణేశుడు.

"వాస్తవంగా నేను ఒక గానగంధర్వుడను. ఒకనాడు భక్తిపారవశ్యములో అజ్ఞానంలో వాసుదేవ మహర్షిని పొరపాటుగా తొక్కను. వారి ఘోరమైన తపస్సుకు భంగం కలిగింది. క్రోధంతో మూషికంగా మారిపొమ్మని శపించాడు.

"నేను యజమాని అతడు పనివాడు" అనే ముద్రలు వేసుకోవడంవల్ల అహంకారం మొదలవుతుంది, అనుమానం పుడుతుంది, ఆనందం అంతమవుతుంది. ఆటలో, కార్యలయమో, వ్యాపారమో... ఎక్కడైనా సరే, ఏ విభాగమైన సరే, అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. అందరూ చక్కగా పనిచేయాలంటే ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండాలి. అప్పుడే, అక్కడ సంతోషం, ప్రశాంతత  ఉంటాయి. అదే సమన్వయపూర్వకమైన వ్యవస్థ. మామూలు మనిషి నిద్రకు, చైతన్యవంతుడైన వ్యక్తి నిద్రకు చాలా తేడా ఉంటుంది. మామూలు మనిషికి నిద్రలో తన గురించి ఏమీ తెలియదు. తన శరీరాన్ని మనస్సును మరిచిపోతాడు. చైతన్యం గల వ్యక్తి సదా జాగృతిలో ఉంటాడు గనుక శరీర స్పృహ, మానసిక అనుభూతి ఉంటుంది.

రూపాంతరం చెందమని శపించాడు. కరుణించమని మహర్షిని పరిపరి విధములు ప్రార్థించగా దయార్ద్రహృదయుడై ఓ వరాన్ని ఒసగాడు. తొండముతో కూడిన భగవంతుడికి వాహనంగా ఉంటానని ఆ వరం. ఆ భగవానుడికి దేవతలు సైతం ప్రార్థనలు ఒసగుతారని కూడా

చెప్పాడు. వామదేవ ఋషి ఆజ్ఞానుసారం కైలాసంలో నిత్యమూ శివసాన్నిధ్యంలో ఉంటూ తల్లి పార్వతిని ఎల్లప్పుడూ సంతోషపెడుతూ ఉన్నాను" అని గణేశుడికి వివరించింది మూషికం.

"నీవు అదృష్టవంతుడివి ! తొండము కలిగిన భగవంతుడికి వాహనంగా ఉంటావని వరము పొందావు. అమ్మ పార్వతి సమక్షంలో ఉంటావు. అమ్మ పెట్టిన ఆహారాన్ని భుజిస్తావు. కానీ, నీవిప్పుడు లోనికి వెళ్ళడానికి వీల్లేదు. ఎవరినీ లోనికి అనుమతించరాదని అమ్మ ఆజ్ఞ. ఆమె ఆజ్ఞకు బద్ధుడనై ఉన్నాను. మనం మళ్ళీ కలుద్దాం. ఇప్పుడు తిరిగి వెళ్ళి తర్వాత రా" అని గణేశుడు మూషికానికి సూచించాడు. మూషికం తిరిగి పొదల చాటుకు వెళ్ళిపోయింది.

మూషికం యొక్క విజ్ఞానానికి, తెలివికి కడు సంతోషించాడు గణేశుడు. ప్రపంచమంతా నిద్రిస్తున్న సమయాన మూషికం మెలకువగా ఉండి తనకు కావల్సిన ఆహారాన్ని సేకరించి కుహరంలో నిల్వ ఉంచుతుంది. భూమి లోపల కుహరంలో ఒంటరిగా జీవించే సూక్ష్మజీవి. తొండపు శిరస్సు కలిగిన భగవంతుడు వాహనం కావలెనని ఆరాటపడుతున్నది. భూమి లోపల కేవలం అంధకారం ఉంటుంది. జ్ఞానప్రకాశంతో తన అంతరాత్మను వెలిగించుకుంటూ ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మూషికంలో అమితంగా మెచ్చుకోవాల్సిన లక్షణమిదని గ్రహించి మిక్కిలి ఆనందపడ్డాడు గణేశుడు.

నందీశ్వరుడు మరియు భృంగిలతో మహాదేవుడు కైలాసం వైపునకు అడుగులు వేస్తుండగా చూసి తన ప్రార్థనను ఒసగింది మూషికం. కైలాస ద్వారంలోకి ప్రవేశించబోతున్న మహేశుడిని ఎలా నిరోధించాలో తెలియక సందిగ్ధంలో ఉన్నాడు నందీశ్వరుడు. స్వగృహంలోకి ప్రవేశించకుండా ద్వారాల వద్దనే ఆగిపొమ్మని పార్వతి సూచనను నందీశ్వరుడి ద్వారా తెలుసుకొని అవాక్కయ్యాడు శివుడు. ఇది తను ససేమిరా ఇష్టపడలేదు. కైలాసంలోకి ప్రవేశించ ప్రయత్నిస్తుండెను.

ద్వారాల వద్ద కాపలా కాస్తున్న గణేశుడు ఈశ్వరుడి దారిని అడ్డగించాడు. వచ్చినది మహేశ్వరుడని, కైలాసాధిపతియని, విశ్వానికే ఈశుడని, అమ్మ పార్వతి ప్రాణేశ్వరుడని మూషికం సైగలు చేసిననూ వినిపించుకునే స్థితిలో లేడు గణేశుడు. ఆ పరమేశ్వరుడు కైలాసంలోకి అడుగిడడానికి ఎంతమాత్రమూ ఒప్పుకోలేదు గణేశుడు.

శివుడు ఆగ్రహోదగ్రుడైనాడు. క్రోధావేశితుడైనాడు. "నీవు ఎవరవు ఓ కుటిల బాలకా? కైలాసంలోకి ప్రవేశించకుండా నన్ను అడ్డుకోడానికి నీవెవరవు? ఈ కైలాసానికే అధిపతినైన నన్ను అడ్డగించే అధికారం ఎవరికీ లేదు" అని గణేశుడితో అన్నాడు శివుడు. ఇలా వివరించి మళ్ళీ లోనికి ప్రవేశించ ప్రయత్నించాడు ఈశ్వరుడు.

"మహాదేవా! మీరెవరైనా కావొచ్చు గాక ఈ కైలాసానికి అధిపతియే కావచ్చు గాక! ఈ విశ్వానికే ఈశ్వరుడే కావొచ్చు! ఈ కైలాసంలోకి అడుగిడే అధికారం ఉండొచ్చు గాక! నన్ను ఇక్కడ ద్వారపాలకుడిగా అమ్మ పార్వతి నియమించింది. ఎవరు వచ్చిననూ లోనికి అనుమతించకపోవడం నా విద్యుక్త ధర్మం. నా ధర్మాన్ని నేను వీడలేను. తల్లి పార్వతి ఆజ్ఞకు బద్ధుడను. కావున, మీరిప్పుడు లోనికి ప్రవేశించడానికి వీలులేదు. అమ్మ ఇప్పుడు స్నానం చేస్తున్నది. అమ్మ స్నానం పూర్తి చేసుకొని వచ్చేవరకు నిరీక్షించి ఆపై ఆమె అనుమతి బడిసి లోనికి ప్రవేశించవచ్చు" అని వినయంగా శివుడికి వివరించాడు గణేశుడు.

గణేశుడి వివరణకు ఒడలంతా అగ్నికంపితమైన శివుడు అతన్ని పక్కకు నెట్టి పారేసి లోనికి ప్రవేశించప్రయత్నించగా గణేశుడు అడ్డుకున్నాడు. "మహాశయా ! ఇది నా ధర్మము. దయచేసి నన్ను నా కర్తవ్య నిర్వహణ నుంచి నిరోధించకండి" అని గణేశుడు తీవ్రశృతిలో శివుడికి చెప్పాడు.

పరమశివుడు మళ్ళీ కోపోద్రిక్తుడై గణేశుడిపై అరిచాడు..."నీ కర్తవ్యమేమైనా కావొచ్చుగాక! లోనికి ప్రవేశించకుండా నన్ను నిరోధించలేవు. ఈ కైలాసానికి అధిపతినైన నాకు లోనికి ప్రవేశించడానికి ఎవరి అనుమతీ అవసరం లేదు" అంటూ బలాత్కారంగా లోనకు ప్రవేశించసాగాడు పరమేశ్వరుడు.

"మహాశయా! అమ్మ విధించిన నియమాన్ని గౌరవించాలని నేను మిమ్ములను కోరుతున్నాను. మీరెవరైనా, ఏ స్థాయిలో ఉన్నా నియమోల్లంఘన చేయడం సముచితం కాదు" అని గణేశుడు చెప్పాడు.

గణేశుడికి దేహశుద్ధి చేయడానికి పరమేశుడు చేయి ఎత్తాడు. మూషికము ఆందోళనలో ఉన్నది, భయపడుతున్నది, భీతిల్లుతున్నది. తన కుహరంలోకి వెళ్ళి తొంగి చూస్తున్నది. మహాదేవుడి ఈ చర్య గణేశుడిని కవ్వించింది. గణేశ గాయత్రి మంత్రం పఠిస్తూ తన ఆయుధాన్ని దారికి అడ్డంగా పెట్టాడు గణేశుడు. కోపాగ్ని మస్తిష్కానికి వ్యాపించిన శివుడు తనను తాను నిగ్రహించుకొని బాలుడి సంగతేంటో కనుక్కోనమని తన ప్రమథ గణాలను ఆజ్ఞాపించాడు.

శివసైన్యం ముందుకు వచ్చి గణేశుడి ఎదుట నిల్చొని...చూడు బాలకా! మేము ఆ పరమశివుడి సేవకులం. నీవెవరో తెలుసుకొని నిన్ను ఇక్కడి నుంచి ఎత్తిపారేయడానికి వచ్చాం. ఇది శివసన్నిధి. నువ్వు ఇక్కడి నుంచి తప్పుకుంటే సముచితంగా ఉంటుంది" అని హెచ్చరించారు.

వారి మాటలను లెక్క చేయక నిర్భయుడై నిలబడ్డాడు గణేశుడు. శివాజ్ఞానుసారం శివసైన్యమంతా పళ్ళు కొరుకుతూ వివిధ రకాల ఆయుధాలు ధరించి గణేశుడిపై దాడికి పూనుకున్నారు. నందీశ్వరుడు తన శృంగములతో గణేశుడిపై దాడికి దిగాడు. గణేశుడు తన ఆయుధంతో నందీశ్వరుడి ప్రయత్నాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాడు. గణేశుడి సమయస్ఫూర్తి నందీశ్వరుడు స్పృహ తప్పి పడిపోయాడు. గణేశుడి ఈ ప్రణాళికాపూరిత దాడిని చూసి ఆ బాలుడిని తన బల్లెంతో గాయపర్చాలని అనుకున్నాడు భృంగి. కానీ భృంగి ప్రయత్నాన్ని కూడా సమర్థవంతంగా

ఎదుర్కొన్నాడు గణేశుడు. తన ఆయుధంతో భృంగి శిరముపై బలంగా బాది నిస్పృహుడిని గావించాడు గణేశుడు.

నందీశ్వరుడిని, భృంగీశ్వరుడిని స్పృహతప్పేలా గాయపర్చిన గణేశుడిని చూసి తన సైన్యాన్నంతటినీ ఆ బాలుడిపైకి ఉసిగొల్పాడు శివుడు. పాశుపత, కాళముఖ, మహావ్రతి, దిగంబర, మైని, మర్పుపత మరియు వృషధ్వజ సైన్యాలు గణేశుడిపై దాడికి దిగాయి. పరమేశ్వరుడికి సహాయంగా వారంతా కైలాస పర్వతానికి చేరుకున్నారు. దిక్కులు పిక్కటిల్లేలా శబ్దాలు జనిస్తున్నాయి. లిప్తపాటులో వీరభద్రుడు అవతరించాడు. గణేశుడి దుశ్చర్యకు ఆతనిని శిక్షించమని వీరభద్రుడిని ఆజ్ఞాపించాడు శివుడు. పరమేశ్వరుడు తన సైన్యాన్ని దీవించి వారిని గణేశుడిపైకి ఉసిగొల్పాడు. సమస్త సైన్యాలు కైలాస పర్వతం చుట్టూ తమ తమ స్థానాలు తీసుకొని గణేశుడిపై విజృంభణకు సిద్ధమయ్యాయి. గణేశుడిని శిక్షించడానికి దెయ్యాలు, భూతాలు మరియు మరద్గణాల వంటి భారీ సైన్యాలతో ముందడుగేశాడు వీరభద్రుడు.

ఆ సమస్త భారీ సైన్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ తన ఆయుధంతో సంసిద్ధంగా ఉన్నాడు గణేశుడు. నిర్హేతుకంగా తనపై దాడికి దిగుతున్న సైన్యాలు పైకి తన ఆయుధాన్ని ఒక్క ఉదుటన విసిరాడు గణేశుడు. ఆ ఆయుధమే దివ్యాస్త్ర మయ్యింది. ఆ దివ్యాస్త్రం ద్విగుణీకృతమై, త్రిగుణీకృతమై, చతుర్గుణీకృతమై, బహుగుణీకృతమై వీరభద్రుడి సైన్యాన్ని సమర్థవంతంగా తుదముట్టిస్తోంది. వీరంతా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి నలుదిక్కులా పారిపోసాగిరి. ఈ ఓటమి వీరభద్రుడిని అమితంగా కవ్వించింది. మరింత దుమారం రేపాలని, గణేశుడిని భయభ్రాంతుడిని చేయాలని ప్రణాళిక రచించాడు వీరభద్రుడు. విషాన్ని చిమ్ముతున్న కాలసర్పాలను, పాశుపత సైన్యం యొక్క క్రూర సింహాలను, మరియు మహాజలర్పుపత సైన్యం యొక్క క్రూర ఉష్ట్రాలను గణేశుడి పైకి ఉసిగొల్పాలని నిర్ణయించుకున్నాడు వీరభద్రుడు. ఈ క్రూర జంతువులతో పాటు వృషభధ్వజుడి సైన్యం కూడా యుద్ధంలో భాగస్వామ్యమయ్యింది. ముక్తం, అముక్తం, మంత్ర ముక్తా మరియు యంత్రముక్తం అను నాలుగు విభాగాల ఆయుధాలతో ఈ సైన్యం పోరాటానికి దిగింది.

మరో పక్క, నీతి ప్రకాశిక ఈ ఆయుధాలను మూడు భాగాలుగా విభజించింది - ముక్తం, అముక్తం, మరియు మంత్రముక్తం, ముక్తము అనగా విసరడం, అముక్తము అనగా విసరకపోవడం, మంత్రముక్తం అనగ మంత్రపఠనంతో విసరడం. ధనుర్బాణాలు ముక్త విభాగానికి చెందిన ముఖ్య ఆయుధాలు. వీరభద్రుడు సారంగ అనే పాశుపతుడు కోదండమనే, కాలముఖుడు కార్ముకం అనే శక్తివంతమైన బాణాలను విదిల్చారు. ఈ శక్తివంతమైన ఆయుధాలు అమితమైన వేగంతో నలుదిక్కులా బహుదూరం దూసుకెళ్లగలవు. వారి అద్భుతమైన, అనన్యసామాన్యమైన రథాలు ఆకాశానికి ఎగిసాయి. వారు వారి అమ్ములపొదిలోని బాణాలతో అస్త్రవర్షం కురిపిస్తున్నారు. ఈ అస్త్రాలు సూర్యకాంతి సమ ప్రకాశమానంగా, మేఘుగర్జన చేస్తూ నలుదిశలా వ్యాపిస్తున్నాయి.

ఆ క్షణమే గణేశుడి విజయాస్త్రం నుండి మహాశక్తివంతమైన, భయంకరమైన యోగినులు అవతరించారు. వీరంతా సహస్ర సంఖ్యలలో గుణితమవుతూ తమ శక్తినంతా క్రోడీకరించుకుని వైరి వర్గంపై విరుచుకు పడ్డారు. ఇరు పక్షాల మధ్య యుద్ధం మహాభీకరంగా జరుగుతోంది. జగదీశ్వరీ శక్తిని ఆవాహణ చేస్తూ వృషభధ్వజుడిపై ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించాడు గణేశుడు. ఫలితంగా వృషభధ్వజుడి మంత్రయుక్త అస్త్ర నిర్వీర్యమవడమే గాక ఆతడు నిశ్చయిడయ్యాడు.

ఆతని ఇద్దరు అంగరక్షకులైన అగ్నిహోత్రుడు మరియు ఆగ్నేయుడు సైతం ఆగ్నేయాస్త్ర ధాటికి తట్టుకోలేక బండన భూమి నుండి పలాయనం చిత్తగించాడు. గణేశుడు ఇప్పుడు మరో శక్తివంతమైన అస్త్రాన్ని వదిలాడు. ఇది శతఘ్నిలా పరిణామం చెంది మేఘుగర్జనలు చేస్తూ మహావ్రతిని తీవ్రంగా గాయపరిచింది. మహావ్రతి యొక్క మంత్రముక్త అస్త్రం నిర్వీర్యమవడమే గాక కోలుకోలేని రీతిలో దయారహితంగా అతనని గాయపరచగా యుద్ధభూమి నుండి పారిపోయాడు.

గణేశుడు ఇప్పుడు గణేశ గాయత్రి మంత్రం పఠిస్తూ విశ్వఘాతి అనే మహాశక్తివంతమైన అస్త్రాన్ని ప్రయోగించాడు. ఈ అస్త్రము ముక్త మరియు అముక్త విభాగ అస్త్రాలన్నింటినీ సర్వనాశనం చేసింది. పాశుపత, కాలముఖ, మహాజలర్పూపత సర్పాలను, క్రూర వరాహాలను, వ్యాఘ్రాలను, సింహాలను మరియు ఉష్ట్రాలను శక్తిహీనం చేసింది.

విశ్వఘాతి అస్త్ర ప్రయోగంతో ఆకాశాన చిమ్మని చీకట్లు కమ్ముకున్నాయి. కైలాసం సైతం కంపించిపోయింది. అస్త్రవర్షానికి అనేక యోధులు, సైనికులు నేలకూలారు. ఈ అస్త్రం యుద్ధ భూమిలో తట్టుకోలేని స్థాయిలో ఉష్ణాన్ని పెంచేసింది. ఈ ఉష్ణానికి అందరూ మలమల మాడిపోయారు. విషం చిమ్ముతున్న సర్పాలు, క్రూర మృగాలు, అశ్వాలు, ఉష్ట్రాలు, వ్యాఘ్రాలు, గజాలు, వరాహాలు మొదలయిన యుద్ధ జంతువులన్నీ మాడిమసైపోయాయి. కైలాస పర్వతాన సంపూర్ణ నిశబ్దం అలుముకుంది. గుర్తుపట్టలేని స్థాయిలో యోధులు కాలిపోయారు. ఎక్కడ చూసినా దారుణ మరణకాండ యొక్క ఆనవాళ్లే కానవస్తున్నాయి. అంతటా మృత కళేబరాలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. వర్ణనాతీతంగా, మహాభీకరంగా కైలాసాన యుద్ధం జరుగుతోంది.

మూషికం ఆశ్చర్యంగా, ఆందోళనగా అంతా గమనిస్తోంది. కైలాసంలో ఉగ్రపవనాలు వీయసాగాయి. చూడడానికి భయంకరంగా మారింది కైలాసం. శవాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఆ శవాలను చూస్తుంటే అది రుద్రసైన్యమా లేక ఏదైనా అసుర సైన్యమా అని సందేహం వస్తుంది.

ఇంతకు ముందెన్నడూ కైలాసంలో ఇటువంటి విపరీత సంఘటన చోటు చేసుకోలేదు. పరమేశ్వరుడి సహాయంగా వచ్చిన సైన్యాలన్నీ గణేశుడి చేతిలో చిత్తుగా ఓటమిపాలై నిస్సహాయంగా ఉండిపోయాయి. మహావీరులుగా ఖ్యాతిగాంచిన వీరభద్రుడు, పాశుపతుడు, కాలముఖుడు, మహావ్రతుడు, దిగంబరుడు, మైనుడు, మరియు వృషభధ్వజుడు ఓటమిపాలై అమితంగా చింతించసాగిరి. గణేశుడికి సహాయంగా రెండు శక్తి

రూపాలు అవతరించాయి. ఒక శక్తి భీకర రూపం దాల్చి ప్రవేశం ద్వారం వద్ద నిలుచొని, నోటిని వెడెల్పుగా తెరచి వైరి సైన్యాన్ని మ్రింగసాగింది. మరో శక్తి మహాభయంకర రూపం దాల్చి గణేశుడి శత్రుపక్షాలను దునుమాడసాగింది.

గణేశుడు ఏకోన్ముఖంగా యుద్ధంలో గెలిచాడు. దేవతలు, రుద్రసైన్యం నిస్సహాయంగా శివుని దరిచేరి నిల్చున్నారు. వారి దీనావస్థను తిలకించిన పరమేశుడు గణేశుడితో యుద్ధానికి పూనుకున్నాడు. ఇరువురు వారి వారి ఆయుధాలను సిద్ధం చేసుకున్నారు. పంచముఖులు, దశహస్తములు కలిగిన శివుడు సైతం గణేశుడిని ఎదుర్కొనలేకపోతున్నాడు. గణేశుడిని సర్వవేళలా కాపాడుతూ ఉంది మహాశక్తి.

శివగణేశుల విపరీత యుద్ధాన్ని చూసి దానిని ఆపా శ్రీమహావిష్ణువును, బ్రహ్మదేవుడిని, ఇంద్రుడిని, దేవతలను కలసి అమితంగా వేడుకున్నాడు దేవర్షి నారదుడు. బ్రహ్మను వీక్షించి గణేశుడు ఆ విధాతకు ఆత్మ ప్రదక్షిణ గావించాడు. గణేశుడి ఆరాధనకు ఉప్పొంగిపోయాడు బ్రహ్మదేవుడు. శివుడికి నచ్చజెప్ప ప్రయత్నించాడు ఆ సృష్టికర్త కమలాసనుడు. ఏం చెప్పినా, ఎంత చెప్పినా వినే స్థితిలో లేడు శివుడు.

గణేశుడు ఇప్పుడు బ్రహ్మకు సమర్పించినట్లే శ్రీమహావిష్ణువును చూసి ఆ జగదేకరక్షకుడికి అంజలి ఘటించాడు. శ్రీమహావిష్ణువు గణేశుడి కడకు వచ్చి "పరమేశ్వరుడిని కైలాసం లోపలికి అనుమతించాల్సింది. వాస్తవానికి నీవు నీ తల్లియైన పార్వతి దేవికి నీ విజ్ఞప్తిని అంగీకరించాల్సిందిగా ప్రార్థన ఒసగావు. కైలాసంలోకి అడుగిడే సంపూర్ణ హక్కు, స్వేచ్ఛ పరమేశునికి ఉందనే అతి సామాన్య విషయాన్ని నీవెందుకు అర్థం చేసుకోలేక పోతున్నావు" అని చెప్పాడు.

"వైకుంఠనాథా ! తల్లి పార్వతి ప్రార్థనను ఆలకించి పరమేశ్వరుని వెనకకు రప్పించడంలో ఆమెకు సహాయం చేశానన్న మాట వాస్తవమే. అమ్మ పార్వతి ద్వారపాలకుడిని నియమించిన సంగతి కూడా వాస్తవమే. కైలాసానికి కాపలాగా ఉండమని ఆమె బాధ్యతను అప్పగించింది. ఆమె అనుమతి లేనిదే ఎవరూ లోనికి అడుగు పెట్టడానికి వీలులేదు. ఆమె స్నానం చేస్తున్నది. పరమేశ్వరునకు ఈ విషయాన్ని నేను చెప్పడం జరిగింది. అమ్మ స్నానాన్ని ముగించుకుని వచ్చేంత వరకు నిరీక్షించమని కూడా వినయంగానే చెప్పాను. ధర్మానికి కట్టుబడి అప్పగించిన బాధ్యతను నిబద్ధతో నిర్వహిస్తున్నందుకు గాను ప్రశ్నించాల్సిందిబోయి నాపైనే ఆగ్రహాన్ని వెళ్లగక్కుతున్నాడు మహాదేవుడు. బలాత్కారంగా కైలాసంలోకి అడుగిడే ప్రయత్నం చేస్తున్నాడు. సమస్త దేవతలకే అధిపతియైన, విశ్వానికే అధిపతియైన మహాదేవుడంతటివాడు నియమోల్లంఘన చేయుట తగునా! ఈ కారణం చేతనే నేను ప్రతిఘటించాల్సి వస్తోంది" అని విష్ణుమూర్తికి వివరించాడు గణేశుడు.

గణేశుడు చెప్పిన కారణాలు ధర్మబద్ధంగా ఉన్నాయి. విష్ణుమూర్తి ఇప్పుడు సందిగ్ధంలో పడ్డాడు. కానీ కైలాసానికే అధిపతియైన పరమేశ్వరుడికి అడ్డు ఏలా! కైలాసంలోకి అడిగిడే సర్వహక్కులు కలవాడు శివుడు. స్వస్థానానికి వెళ్లడానికి అనుమతి బడియాలన్నది అర్థంగాకున్నది. రాసకేళిలో తనను కాదని మధ్యలో వదిలేసి భక్తుని కడకు వెళ్లినందుకుగాను పార్వతి కోపించి ఈ విధంగా చేసినదేమో!

అందుకే గణేశుని ద్వారపాలకుడిగా నియమించి శివుడి ప్రవేశాన్ని అడ్డగించమన్నదేమో! పరమేశ్వరుడు కూడా ఓ ప్రత్యేక ఉద్దేశాన్ని నెరవేర్చడానికి గణేశుడితో తలపడ నిర్ణయించుకొన్నాడు. గణేశుడితో పోరాడి అతని శిరము స్థానముల గజాసురుడి శిరమును ప్రతిరోపణము చేయ నిశ్చయించుకున్నాడు.

ఈ వినాశనాన్ని చూస్తూ ప్రేక్షకుడిగా ఉండి పోకూడదని అనుకున్నాడు శ్రీమహావిష్ణువు. ఒక తడువు విష్ణుమూర్తి ఆలోచనామగ్నుడై శివుని, తన ఆలోచనకు అంగీకార సూచకంగా శివుడు తలూపెను.

ఉమాపతి నుండి అనుమతిబడిసి లక్ష్మీపతి మాయామేఘాలను సృష్టించి తన అసహనాన్ని వెలిబుచ్చుతూ గణేశుడితో ఇలా అన్నాడు... "పరమేశ్వరుడికే వ్యతిరేకంగా ప్రవర్తించి కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు నీవు. నీ దుశ్చర్య సమర్థనీయం కాదు. నీ దురాలోచనతో, విపరీతమైన బుద్ధితో ఇంతటి ఘోరవినాశాన్ని గావించావు. కర్తవ్యాలు, హక్కుల గురించి మర్చిపో ఇప్పుడు నీవు శిక్షార్హుడవు" ఇలా గణేశుడికి చెబుతూ ఆతని ఆయుధాన్ని చీల్చ ప్రయత్నించసుదర్శన చక్రాన్ని వదిలాడు విష్ణుమూర్తి.

వైకుంఠనాథుడి పలుకులకు సహనం కోల్పోయిన గణేశుడు తన శక్తివంతమైన ఆయుధాన్ని చేబూనీ గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ విష్ణుమూర్తి పై సంధించాడు. లక్ష్మీనాథుడు గాయపడినట్లు నేలమీద పడ్డాడు. చేయగలగింది ఏమీలేక సుదర్శనచక్రం విష్ణుమూర్తి దక్షిణహస్తానికి తిరిగి చేరుకుంది. విష్ణుమూర్తి వెంటనే తేరుకుని భీకర గర్జన చేస్తూ యుద్ధానికి ఉపక్రమించాడు. ఈ సారి విష్ణుమూర్తి యుద్ధం చేయుటకు తన వామహస్తాన ధరించిన కౌమోదకి గదను ఉపయోగించ నిర్ణయించుకున్నాడు.

గణేశుడు మరియు విష్ణుమూర్తి వారి వారి ఆయుధాలతో భయంకరంగా తలడుతున్నారు. వీరి పోరునకు నలుదిక్కుల నుండి శబ్దాలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఇద్దరు సమబలుల మధ్య యుద్ధాన్ని చకితులవుతూ వీక్షిస్తున్నారు సమస్త దేవతలు మరియు గంధర్వులు.

ఇరువురు కూడాను మహాభీకరంగా తలపడుతున్నారు. ఏ ఒక్కరు కూడా తగ్గడంలేదు. నువ్వా,నేనా అన్నట్టు పోరు సాగుతోంది.

శ్రీ మహావిష్ణువు నీరసించినట్టు నటించి సుదర్శనచక్రాన్ని గణేశుడిపైకి మళ్లీ ప్రయోగించాడు. ఈ సుదర్శనచక్రం మేఘగర్జనవోలే శబ్దాలు చేస్తూ అగ్గిని రాజేస్తూ గణేశుడి ఆయుధాన్ని ఢీకొంది. అప్పటి వరకు తాను పఠిస్తున్న గాయత్రి మంత్ర ఉచ్ఛారణ కూడా ఆపాడు గణేశుడు.

గణేశుడి ఆయుధం గింగురులు తిరుగుతూ మహాదేవుడి పాదాల వద్ద పడింది. ఇదే అదునుగా పరమశివుడు నిరాయుధుడైన గణేశుడి శిరమును తన త్రిశూలంతో ఖడించాడు. శివుడి త్రిశూలఘాటికి గణేశుడి తల శరీరం నుండి తెగపడింది. ఆ వెంటనే గణేశుడి శిరరహిత శరీరం నేలకూలింది.

ఈ దారుణ మారణకాండను చూసి మూషికం స్తంభించిపోయింది. కళ్లవెంట నీరు ప్రవహించసాగింది. ఆ మరుక్షణమే కైలాసంలో ఉ

రుముల, మెరుపుల గర్జనలు ప్రతిధ్వనించసాగాయి. అనంతరం భీకరవృష్టి కురువసాగింది.

అప్పుడే నందీశ్వరుడు స్పృహలోకి వచ్చాడు. భృంగి కూడా యథాస్థితికి వచ్చాడు. ఇద్దరూ పరస్పరం తమ ముఖాలను చూసుకుని అనంతరం రక్తమడుగులో కొట్టుమిట్టాడుతున్న శిరరహిత గణేశుడి శరీరాన్ని చూసి అచ్చెరువొందారు. నిశ్చేష్టులయ్యారు.

ఈ దుర్వార్తను పార్వతికి చేరవేశాడు నందీశ్వరుడు. క్షణం సైతం ఆలస్యం చేయకుండా లిప్తపాటు ఆదరబాదరగా పరుగెత్తుకునివచ్చి శిరరహితంగా రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతున్న తన తనయుడి వ్యథను, దీనావస్థను చూసి నిశ్చేష్టురాలై గుండలవిసేలా విలపించసాగింది. మరుక్షణం భయకరంగా కోపాద్రిక్తురాలై తన శరీరం నుండి శత,సహస్ర శక్తులను విడుదల చేయసాగింది పార్వతి.

శోకార్తి ఉప్పొంగ క్రోధాగ్ని రగలంగా హృదయవికారంగా ఏడుస్తూ.... "ఓ మహాశక్తులారా ! నా ముద్దల తనయుడి మరణానికి తోడ్పాటునందించిన సమస్త దేవతలను మరియు సైన్యాలను మ్రింగేయండి అని ఆక్రోషించింది పార్వతి.

కరాళీ, కుబ్జక, ఖంజస, లంబశీర్ష మొదలైన శక్తులు పార్వతి ఆజ్ఞానుసారం దేవతలను పట్టి నిర్దాక్షిణ్యంగా వారిని మ్రింగసాగెను.

ఈ దుష్పరిణామాన్ని గమనిస్తున్న బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మరియు నారదాది మహర్షులు పార్వతిని వేడుకొన మెదలుపెట్టారు. ఆమెను సాష్టాంగ నమస్కారాలు చేస్తూ స్తుతించసాగారు "ఓ విశ్వమాత !నీకోపాగ్నిని చల్లార్చుకొనుము. మా యందు దయజూపుము. నీవు మహోన్నత శక్తిస్వరూపిణివి.ఈ సృష్టికి మూలాధారానివి. నీ క్రోధాగ్ని జ్వాలతో లోకాలు తగలబడుతున్నాయి. నీ చల్లని కరుణ కురిపించి లోకాలు శాంతిసౌఖ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లేలా దీవించు మాత!" అని ప్రార్థించసాగిరి.

వారందరి దివ్యప్రార్థనకు చల్లబడిన పార్వతి ఈ విధంగా పలుకసాగింది. "నా దివ్య సుపుత్రుడు పునర్జీవి అయితే దేవతలలో ప్రధాన స్థానం కట్టబెట్టాలి. ప్రధాన పూజార్హుడు కావాలి. అప్పుడే మరింత వినాశనం జరగకుండా ఆగుతుంది. విశ్వశాంతి నెలకొంటుంది. ఏ కార్యం చేపట్టినా. ఎవరు చేపట్టినా, అది నిర్విఘ్నంగా సాగడానికి, విజయం సాధించడానికి ప్రతీ ఒక్కరు గణేశుని ఆరాధించేలా చేయండి".

"పార్వతి ! నీ కోపాగ్నిని చల్లార్చుకొనుము. దిగులు చెందకుము. గజాసురుడి శిరస్సును అమర్చి గణేశుని పునర్జీవుని చేస్తాను. నీవు కోరినట్లే దేవగణాలకు అధిపతిని చేసి ప్రధాన పూజార్హతను ప్రసాదిస్తాను" అని చెప్పాడు శివుడు.

"గజాసురుడి శిరస్సే ఎందుకు?" అని శివుని ప్రశ్నించింది పార్వతి.

"పార్వతి ! గజాసురుడు నా ప్రియభక్తుడు. నిత్యమూ నన్ను పూజిస్తూ ఆరాధిస్తూనే ఉండేవాడు. తన మనసును నాయందే నిలిపాడు. పైగా గజశిరస్సు మరియు తొండము మహోన్నత ఆధ్యాత్మికతకు ప్రతీకలు. సముచిత గౌరవానికి అర్హుడు గజాసురుడు. కావున ఆ గజాననుడైన గజాసురుడి శిరస్సును గణేశుని శరీరానికి అమర్చుతాను. ఎవ్వరైతే గజాననుడిని పూజించి కార్యాలను ఆరంభిస్తారో వారు అందులో విజయం సాధిస్తారు. కార్యనిర్వహణలో ఎటువంటి విఘ్నాలు రావు. ఇది ఆ విధాత లిఖితం. పైగా కైలాసంలో జంతుశిరములు కొత్తేమి కాదు, వృషభ శిరస్సుతో నందీశ్వరుడున్నాడు. తనను తాను భ్రమరంగా మార్చుకున్న భృంగి ఉన్నాడు, అలాగే మేషశిరస్సుతో దక్షుడు ఉన్నాడు. కావున గణేశుడి శరీరానికి గజశిరస్సును అమర్చనివ్వుము" అని పార్వతిని ఊరడించాడు శివుడు.

పరమేశ్వరుడు శస్త్రచికిత్సా నిపుణుడని పార్వతికి తెలుసు. ఆగదవేదం, గజాయుర్వేద మరియు గోవైద్యక చికిత్సా పద్ధతులలో ఆందెవేసిన చెయ్యి. ప్రతిరోపణ ప్రక్రియలో దిట్ట. ఇదివరకు దక్షుడి శరీరంపై మేషశిరమును అమర్చిన అనుభవం శివునికి ఉన్నది. శిరము యొక్క నాడులు మరియు శరీరము యొక్క నాడులను కనిపెట్టి నాడీసంధానం చేయగలిగితే ప్రతిరోపణ ప్రక్రియ విజయవంతమవుతుంది. సరైన నాడులను, సరితూగే నాడులను కనిపెట్టడం అంత సామాన్యమైన కార్యం కాదు. ఇది అతి సంక్లిష్టమైనది. ఎక్కడ ఏ మాత్రం పొరపాటు జరిగినా ప్రతిరోపణ ప్రక్రియ విఫలమవుతుంది. పైగా ప్రతిరోపణము సంపూర్ణమయ్యే వరకు శిరస్సులో మరియు శరీరంలో రక్తప్రసరణ సజావుగా జరిగేట్టు చూడాలి. రక్తం గడ్డకడితే వివిధ అంగాలు క్రియాశీలత్వాన్ని కోల్పోతాయి. కావున ప్రతిరోపణము చేయునపుడు అధికోష్ట వాతావరణాన్ని అమర్చాలి. ఈ ప్రతిరోపణము ప్రక్రియలో దుర్వపోచలు లేదా దర్భపోచలు లేదా కుశపోచలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి.

పరమశివుడి, మారుతుల మరియు శ్రీమహాశక్తి యొక్క శక్తులు ఈ దివ్యదర్భలో నిండి ఉంటాయి. "భూమి పై వ్యాపిస్తుంది, ఆకాశం నుండి ఉద్యానవన శోభను ఇనుమడింపజేస్తూ పక్షులు అటూ ఇటూ ఎగురుతున్నాయి, కుహుకుహు రావాలు చేస్తున్నాయి. అలాగే నందనవనంలో ఉన్న జలపాతం ఓంకార శబ్దాలు గావిస్తూ ప్రవహిస్తోంది. ఆకాశాన వెలిసిన హరివిల్లు ఉద్యానవన శోభను బహుగుణీకృతం చేస్తోంది. అంతటి ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ పార్వతి తన్మయత్వంతో ఉప్పొంగిపోతోంది.

ఉద్యానవన సౌందర్యాన్ని తనివితీరా తిలకిస్తున్న పార్వతి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తన్మయత్వంతో హృదయం ఉప్పొంగిపోతున్న పార్వతి పరమేశ్వరుని గాంచి... "ఓ ప్రభూ! అక్కడ చూడండి. ఆ వృక్షాలు ఎంతటి హరిత సౌందర్యాన్ని వెదజల్లుతున్నాయి. వాటి సౌందర్యం తిలకించ రెండు కళ్ళూసరిపోకున్నవి. దేన్ని కూడా తీసి పారేసేలా లేదు. ప్రతీ ఒక్క మొక్క , ప్రతీ ఒక్క పుష్పం సమసౌందర్యంతో విరాజిల్లుతున్నాయి. ఇంతటి అమిత సుందరమైన ఉద్యానవనంలో ప్రత్యేకించి చెప్పుకోదగింది ఏమైనా ఉన్నదా?" అని అడిగింది.

"ప్రియా! ఇప్పుడు నీవు ఏ వృక్ష ఛాయలోనైతే నిలుచున్నావో అది ప్రత్యేకమైనది. ఇదియే కల్పవృక్షము" అని మహాదేవుడు వివరించాడు.

"ఈ కల్పవృక్షంలో చెప్పుకునేంతగా ప్రత్యేకత ఏమున్నది?" అని పార్వతి శివుని మళ్ళీ ప్రశ్నించింది. "దేవేంద్రుడు తన సామ్రాజ్యాన్ని కోల్పోయినపుడు తిరిగి పొందుటకు శ్రీమహావిష్ణువును ఆశ్రయించాడు. కోల్పోయిన స్వర్గ సామ్రాజ్యాన్ని తిరిగి పొందాలంటే ముందు ఇంద్రాది దేవతలు అమరత్వాన్ని పొందాలి అనీ అందుకు సముద్ర మథనం చేసి అమృతాన్ని సాధించాలని ఇంద్రునకు సూచించాడు వైకుంఠాధిపతి. ఈ

సముద్ర మథన సమయంలో ఉద్భవించిందే కల్పవృక్షము. దీనితో పాటు ఉద్భవించింది కామధేనువు. కోరిన కోర్కెలను తీర్చే దివ్య వృక్షము- "కల్పవృక్షం". అన్ని అవసరాలను తీర్చేది కామధేనువు. కపాలి, పింగళ, భీమ, విరూపాక్ష, విలోహిత, శాస్త్ర అజపాద, అహిర్బుధ్న్య, శంషు, చండ మరియు భావ అను ఏకాదశ రుద్రులు నా జాటజూటముల నుంచి ఆవిర్భవించినప్పుడు కామధేనువు ప్రిసినిగా అవతరించింది. సృష్టి రహస్యం ఎంతో గొప్పది! ఓ అద్భుతమైన, అనన్యసామాన్యమైన పుష్పము వంటిది సృష్టి. ఉత్తమమైనదాన్ని ఒకరు ఎంచుకోలేరు. ఉత్తమమైనదే ఒకరిని ఎంచుకుంటుంది. కావున వారు ప్రిసిని అను ఉత్తమ రూపాన్ని ఎంచుకున్నారు. వారి సంగమం మారుతాల సృష్టికి దారితీసింది. ఈ మారుతాలు సృష్టిలో అణువణువునా నిండి నిబిడీకృతమై ఉన్నాయి. మానవ శరీరంలో ప్రతీ కణంలోనూ మారుతాలు ఉంటాయి. వాటి ఆయుప్రమాణం అతి సూక్ష్మమైందే అయినా ప్రతినిత్యమూ అవి జనిస్తూనే ఉంటాయి. ఇది అద్భుతం" అని పరమేశ్వరుడు వివరించాడు.

ఋగ్వేద సూక్తం 1-15, 17-26 మంత్రములను జ్ఞప్తికి తెచ్చుకుంది పార్వతి. ఈ కల్పవృక్షాన్ని కల్పపద్మ అనీ, కల్పద్రుమ అనీ అంటారు. కల్పవృక్షపు పత్రాలను వివిధ రకాల రుగ్మతలను నయం చేయడానికి వాడుతారు. అంతేగాక దీని పత్రాల నుంచి మారుతాలు ఉ ద్భవిస్తాయి. ఈ మారుతాలు ఔషధ విలువలు కలిగి ఉంటాయి.

"ప్రియ పార్వతి! నీకేమైనా కోరిక ఉంటే వ్యక్తపరుచుము. ఆ వృక్షము కోరికలను ఎలా నెరవేరుస్తుందో చూద్దువు గానీ!" అని పార్వతికి చెప్పాడు శివుడు.

పార్వతిలో ఆసక్తి పెరిగింది. కొద్దిక్షణాలపాటు ధ్యానం చేసి అనంతరం పరమేశ్వరుడితో సహా ప్రదక్షిణలు గావించి ఇలా అన్నది..."ఓ దివ్య మాత! నీవు సర్వాంతర్యామివి. నీవు సర్వశక్తిమంతురాలవు. అందుకొనుము నా ప్రణామములు. శాంతము, స్వచ్ఛత, జ్ఞానం, శక్తి, ఓర్పు, గౌరవం, విజయము, ఆనందము మరియు వృద్ధి వంటి నవ దివ్యగుణాలు కలిగినటువంటి అందమైన కుమార్తెను వరంగా పార్వతి కోరుకున్న మరుక్షణమే అందమైన ఓ కుమార్తెను వరంగా ప్రసాదించింది కల్పవృక్షము. శ్వేత మంచు వర్ణంలో, పద్మపుష్పాలను వస్త్రాలుగా ధరించి మధురమైన అధరములతో సూర్య సమానమైన నేత్రాల యొక్క దివ్యకాంతితో అతి సుందరంగా కానవస్తున్నది ఆ నవజాత. ఆమె నూపురములు ఆహ్లాదకర సంగీత ధ్వనులను పుట్టిస్తున్నాయి. అంతటి సౌందర్యవతియైన కుమార్తెను చూస్తూ కడు ఉప్పొంగిపోతోంది పార్వతి. పరమానందంతో, పరమాశ్చర్యంతో శివుని వంక చూసింది ఆమె.

"పార్వతి! నీవు కోరింది నవదుర్గ అవతారాలను. నీ మానస కుమార్తె ఇదిగో ఇక్కడున్నది. ఈ క్షణాన్ని ఆస్వాదించు. ఈ ప్రస్తుత క్షణమే నీ జీవితం. జీవితం ఓ ప్రవాహం. జీవితం ఓ ప్రయాణం. ఇప్పటి క్షణాలు, అనుభవాలు రేపు జ్ఞాపకాలుగా మారుతాయి. జీవితంలో మంచిని, చెడుని ఆస్వాదించు, భరించు, ఆనందించు. జీవితం ఒక్కసారే లభిస్తుంది. అది ఓ అద్భుతమైన, అనన్యసామాన్యమైన వరం. నీ కళ్ళ ముందు ఓ అద్భుతం ఉన్నది. ఈ అశోకసుందరికి ఆరణ్యాని అని నామకరణం చేద్దామా?" అని పార్వతికి జీవితపు విలువను తెలియజేశాడు పరమశివుడు.

"ఆరణ్యాని' అను నామాన్ని విని మిక్కిలి సంతోషించింది పార్వతి. అప్రయత్నంగానే ఋగ్వేదం దశమ మండలం యొక్క **146** మంత్రాన్ని ఉచ్చరించి ఆరణ్యానిని వనదేవతగా కొలిచింది పార్వతి.

ఆరణ్యారణ్యాయసౌ యా ప్రేవ నాస్యసి
కథాగ్రమం న ప్రచసి నత్వ భీరవ విందతి
ఆంజన ఘంధిం సురభిం బవాన్నామ కృషీవలామ్
ప్రాహమ్మృఘాణాం మాతరామరాణ్యానిమసాంసిమమ్

అరణ్యం అనగా అడవి. వేదాలలో మూడవ భాగం అరణ్యాకాలు. అడవులలో నివసించే సన్యాసులు, ఋషులు ఈ అరణ్యాకాలను రచించారు. ఫలాలు, పుష్పాలు మొదలైనవన్నీ అడవుల నుంచి లభిస్తాయి. సకల చరాచర జీవరాశులు అడవులపై ఆధారపడి బ్రతుకుతాయి. ఇలా సమస్త జీవరాశుల మనుగడకు తోడ్పడుతుంది గాన అడవిని తల్లిలా కొలుస్తారు. ఇంత అటవీ సంపదకు మూలం ధరణి గాన భూమిని కూడా తల్లిలా కొలుస్తారు. తరులు, గిరులు, విరులు, నదులు, సెలయేళ్ళు, సరస్సులు, ఔషధమొక్కలు, గుహలు మొదలైనవన్నీ కలగలిస్తేనే అరణ్యం. ఇవన్నీ స్త్రీశక్తిని కలిగి ఉంటాయి. స్త్రీశక్తికి సూచకాలు ఇవన్నీను.

అత్యంత సౌందర్యవతియైన పార్వతి ఆరణ్యాని యొక్క నీలి నేత్రాల్లోకి చూస్తూ ఆమెను ఆప్యాయంగా గుండెకు హత్తుకొని మృదువుగా ముద్దాడి..." ఆరణ్యాని! నీవు అరణ్యా దేవతగా ఖ్యాతి గాంచుతావు. ఉన్నతోన్నతమైన జీవనానికి మరియు సారతకు ప్రతీకగా నిలుస్తావు" అని చెప్పింది.

అప్పుడే నందీశ్వరుడు ఆదరబాదరాగా దూసుకువచ్చి, అభివందనాలు చేసి..."జగజ్జననీ! మీ సామ్రాజ్యం ప్రమాదంలో ఉన్నది. అంధకాసురుడు తన భారీ సైన్యంతో దాడి చేశాడు. మీకోసం అన్వేషిస్తూ పరమ శివుడినే తూలనాడాడు. కనీస విచక్షణ లేకుండా మాట్లాడాడు. ఆ అసురుడికి ఏమీ తెలియదు, కానీ అంతా తెలిసినట్టు భ్రమలో ఉంటాడు. ఆ మూర్ఖుడిని, ఆ వాచాలుడిని వెంటనే వధించాలి. ఆతడు ఏ క్షణంలోనైనా ఇక్కడికి రావచ్చు" అని పార్వతికి సమాచారం అందించాడు నందీశ్వరుడు.

అంధకాసురుడి దాడితో కోపోద్రిక్తుడైన పరమేశ్వరుడు... "రక్షణ సేనాగణం అంతా ఏం చేస్తున్నది?" అని అరిచాడు. నందీశ్వరుడు శివపార్వతుల పాదాలపై పడి ఒక్కసారిగా గుండెలు పగిలేలా ఏడుస్తూ..."మహాదేవా! మేము సర్వవిధాలా ఆ దానవుడిని నిరోధించ ప్రయత్నించాము.

కానీ ఆతడిని ఎదుర్కొనడం మాకందరికీ శక్తికి మించిన కార్యం అయ్యింది. ఆతడిని అడ్డుకోలేకపోయాం. అమ్మకిప్పుడు ఇది సముచితమైన స్థలం కాదు. అమ్మ ఇక్కడ ఉండటం సైతం క్షేమదాయకం కాదు" అని శివునకు సూచించాడు.

" పార్వతి! ఈ సృష్టి రహస్యం అంతుచిక్కనిది. భవిష్యత్తును ఊహించేలా చేస్తుంది, గతాన్ని సరిదిద్దదు. గతంలో జరిగిన పొరపాట్లను అనుభవాలుగా మలచుకొని ముందుకెళ్ళడం మినహా చేయదగింది ఏమీ లేదు. బడబాగ్ని అనంతరం వచ్చే ఉషోదయం నూతనంగా ఉంటుంది. అటువంటి నూతన ఉషోదయాన్ని అందరూ స్వాగతిస్తారు, ఆనందిస్తారు, ఆస్వాదిస్తారు. స్వేదజనితుడు అంధకాసురుడు. ఈ ఆపత్సమయంలో రక్షణార్థం మనం ప్రియ పుత్రికయైన ఆరణ్యాని దివ్య కల్పవృక్షం ఆధీనంలో ఉంచుదాం" అని పరివేదనాభరితమైన హృదయంతో శివుడు చెప్పాడు.

పార్వతి నిరాశ చెందింది. తన ప్రియ పుత్రికను వదల మనసొప్పక... "స్వామి! మహాదేవ! నా జీవితం తలక్రిందులైంది. ప్రభూ! మీ కోరిక మేరకు స్వేదావిర్భూతుడైన అంధకాసురునకు జన్మనిచ్చాను. అతడు అంధుడిగా జనించాడు. అంధకుడికి తల్లి ప్రేమా, ఆప్యాతలు కావాలి. చూడండి! ఇప్పుడేమైందో నా పుత్రుడు నన్ను కోరుకుంటున్నాడు. ఇటువంటి సంక్లిష్ట సమయంలో ఆరణ్యానిని కల్పవృక్షం యొక్క రక్షణలో ఎలా ఉంచమంటారు? నా గుండెల్లో రగులుతున్న శోకాన్ని మీకు తెలుసు. నా పగిలిన హృదయాన్ని అతికించి నాకు మనశ్శాంతిని ప్రసాదించండి. ఇంతకన్నా నన్నేంచేయమంటారో చెప్పండి ప్రభూ!" అని శివుని ప్రశ్నిస్తూ తన ఆవేదనను వ్యక్తపరిచింది పార్వతి.

"ప్రాణేశ్వరి! జీవితం అన్నది అంతుచిక్కని ఓ మర్మమన్నది వాస్తవం. ఇది నిజం. ఈ మర్మాలను అవగతం చేసుకోవడం సాధారణ విషయం కాదు. ఈ విశ్వంలో అవగాహనను మించి తర్కం ఉన్నది. ఈ క్లిష్ట సందిగ్ధ సందర్భాన మన కుమార్తె ఆరణ్యానిని కల్పవృక్షం యొక్క రక్షణలో ఉంచడం తప్ప వేరే మార్గం లేదు. ఆరణ్యానిని ఆశీర్వదించు. నీ చల్లని ఆశీస్సులే మన పుత్రికకు సర్వజగద్రక్ష. తనకు ధైర్యాన్ని ఇవ్వు. తనకు ఆత్మ విశ్వాసాన్ని కలిగించు. నీ నిష్కళంక ప్రేమతో ఆరణ్యానిని దీవించు" అని పార్వతికి చెప్పాడు శివుడు.

దివ్య కల్పవృక్షానికి ప్రార్థన ఒసగుతూ పార్వతి ఇలా అన్నది. "నాకు ఇంతటి సౌందర్యరాశియైన ఆరణ్యానిని పుత్రికగా ప్రసాదించినందుకు కృతజ్ఞతలు. తనను నేను ఎంతగా ప్రేమిస్తానో నీకు తెలుసు. అంతటి సుకుమారిని నేను నీకప్పగిస్తున్నాను. విజ్ఞాన, వినయ, విధేయతలు అలరారగ నా పుత్రికను పెంచుము. తనను వనదేవతగా రూపుదిద్దండి. జీవితంలో ప్రతిదశలోనూ తనకు రక్షణగా ఉండుము. ప్రతి దశలోనూ మార్గదర్శిగా ఉండుము. ప్రతి సందర్భంలోనూ. ప్రతి క్షణం నన్ను గుర్తుంచుకునేలా పెంచుము. నాపై ఇంతటి కరుణావృష్టిని కురిపించిన నీకు ధన్యవాదాలు". ఇలా చెప్పి ఆరణ్యానిని కల్పవృక్షానికి అప్పగించి నందివాహనంపై పరమేశ్వరునితో సహా వెళ్ళిపోయింది పార్వతి.

ఆరణ్యాన్ని అవతరణకు పూర్వం నుండియే గంధర్వ, యక్ష, కిన్నెర, కింపురుష, రాక్షస, నాగ, సుపర్ణ, విద్యాధర, వాలిఖిల్య, పిశాచ, దేవ, దానవ, అసుర మరియు మానవుల వివిధ రూపాలను సృష్టించడంలో బ్రహ్మదేవుడు తీరిక లేకుండా ఉన్నాడు. ఇంతటి భారీ సృష్టికార్య నిర్వహణను గావిస్తూ అలసిన బ్రహ్మదేవుడు అప్రయత్నంగా ఆవులించాడు. ఈ ఆవులింత అనితర సాధ్యమైన మగశిశువునకు జన్మనిచ్చింది. ఈ శిశువు సిందూర వర్ణంలో ప్రకాశిస్తున్నాడు. గాన సరస్వతి ఆతనికి "సిందూరుడు" అని నామకరణం చేసింది. సిందూరునకు అదృశ్య శక్తులను మరియు అనుకున్న చోటికి అనుకున్నదే తడవు ప్రయాణించగల శక్తులను ప్రసాదించి ఆశీర్వదించాడు బ్రహ్మదేవుడు.

సిందూరనకు అమరత్వాన్ని ప్రసాదించింది సరస్వతి దేవి. తన భాగస్వామియైన సరస్వతి ఆంతర్యాన్ని గ్రహించిన బ్రహ్మదేవుడు ఈ విధంగా పలికాడు... "ప్రియా! సముద్రం నుంచి చిన్న నీటిబొట్లు ఎగిసే నీటిని "మంచు" అంటారు. ఈ మంచు బిందువులు ఆకాశానికి ఎగిసి మేఘాలుగా మారతాయి. ఈ మేఘాలు వర్షాన్ని కురిపిస్తాయి. నీటి బిందువు యొక్క ఉనికి పరిమితమైనది. కానీ, ఎప్పుడైతే ఈ వర్షపు నీటి బిందువు సరస్సులోని, సెలయేళ్ళలోని, నదులలోని నీటితో ఏకమైనప్పుడు దాని పరిధి అపరితమైపోతుంది. సుదీర్ఘ ప్రవాహం అనంతరం ఈ నీరు సముద్రంలో కలుస్తుంది. అంటే మళ్ళీ తన అసలుసిసలైన స్థానంలో, అనగా సముద్రంలో విలీనమవుతుంది. అలాగే చిత్తబిందువులు ఏకమైతే మహాసముద్రం వంటి అపరిమితమైన పరమాత్మునిలో కలుస్తాయి. సారూప్యత ఉన్నవే ఏకమవుతాయి. భక్తుడు చేయాల్సింది ఒక్కటే. అదే భగవదారాధన. ఇలా తనను ఆత్మసమర్పణగా ఆరాధించిన వారిని ఎల్లవేళలా కరుణిస్తాడు, ఆశీర్వదిస్తాడు భగవంతుడు. వారికి సర్వకాల సర్వావస్థలయందు రక్షణగా నిలుస్తాడు. వారిని పవిత్రుల్ని చేస్తాడు.

నిర్గుణం అన్నది ఓ నిష్కళంక శక్తి. ఈ సృష్టిలో ఈ శక్తి నిర్విరామంగా అస్థిత్వంలో ఉంటూనే ఉంటుంది. ఎల్లప్పుడూ కార్యోన్ముఖంగా ఉంటుంది. పరమాత్ముడు అంతటా ఉంటాడు. ఆయన సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడు, నిర్గుణుడు, నిరాకారుడు, నిర్వికల్పుడు, అజరామరుడు, అమృతమయుడు, అనంతుడు. సృష్టిలో అణువణువునా కొలువై ఉన్నాడు. చిన్న చీమలో ఉన్నాడు. పర్వత సమానమైన ఐరావతంలోనూ ఉన్నాడు. ప్రతీదానికి కారకుడు. కర్త, కర్మ, క్రియ సర్వమూ ఆ పరమాత్ముడే. శ్రద్ధతో కూడిన భక్తి, విజ్ఞానంతో కూడిన జ్ఞానం, త్యాగంతో కూడిన వైరాగ్యం, సంలీన మనసుతో కూడిన సత్సంగం ఆధ్యాత్మిక జీవితానికి నాలుగు స్తంభాల వంటివి. దివ్యకాంతిని, తరగని ఆనందాన్ని ప్రసాదిస్తుంది భక్తి. సకల వరప్రదాతయైన గణేశుడు వివిధ ఆరాధనా పద్ధతులను, విశ్వాసాలను మరియు గణేశగీతను విరాట్ స్వరూపంలో సిందూరునకు వివరిస్తుంటాడు. భక్తులు ఎవరైతే శ్రద్ధాభక్తులతో ఫలాపేక్ష రాహిత్యంతో తనను కొలుస్తారో వారు నిర్గుణ బ్రహ్మను సుగుణ స్వరూపంగా దర్శించవచ్చు. ఇలా సుగుణ స్వరూపం దాల్చిన బ్రహ్మ శాశ్వతత్వాన్ని సంతరించుకొంటాడు" బ్రహ్మదేవుని ఈ వివరణ విని కడు ప్రసన్నురాలైంది సరస్వతి.

నందనవనంలో కల్పవృక్షం పెంపకంలో అల్లారుముద్దుగా పెరగసాగింది ఆరణ్యాని. సేవిత శివాని సైతం ఆరణ్యానిని సుకుమారంగా

చూసుకొంది. ఆరణ్యాని ప్రతీ ఒక్కటి వృక్షాల నుంచి, పుష్పాల నుంచి, ఫలాల నుంచి, పత్రాల నుంచి, వేర్ల నుంచి, మొక్కల నుంచి నేర్చుకున్నది. అడవే తనను తల్లీతండ్రీయై పెంచింది.

వసంత పంచమి పర్వదినాన ఆరణ్యాని పద్మపుష్పభూషితురాలై సరస్వతీ దేవి ఆలయానికి చేరుకున్నది.

ఆలయం వెలుపల కొందరు అందమైన యువతులు జానపద నృత్యాలు చేస్తున్నది గమనించింది ఆరణ్యాని. ప్రతీ ఒక్క యువతి వర్ణభరితవస్త్రాలను, తళుకులీనుతున్న ఆభరణాలను ధరించి ఉన్నది. ఆ యువతులందరూ కోలాహలంగా కోలాటం ఆడుతున్నారు.

అక్కడికి ఆర్యాణి వచ్చింది గమనించారు ఆ పడతులు. ఆమెను కూడా వారితో కలిసి కోలాటం ఆడమని అర్థించారు. వారందరి కోరిక మేరకు కోలాటం ఆడ సిద్ధపడింది ఆరణ్యాని. అందరినీ ఆశ్చర్యగొలిపే రీతిలో లయబద్ధంగా కోలాటం ఆడసాగింది. ఆమె ఆటకు ప్రకృతి సైతం పులకించిపోయింది. ఆమె అలా కోలాటం ఆడుతుండగా వృక్షాలు, మొక్కలు, పుష్పాలు కూడా లయకు తగునట్లు ఆడసాగాయి ఊగసాగాయి.

ఒక అంతరిక్షం నుంచి మరో అంతరిక్షానికి ప్రయాణిస్తున్న సిందూరుడికి ఆరణ్యాని కోలాట నృత్యం చూసే అవకాశం లభిస్తుంది. ఆమె అందానికి ముగ్ధుడయ్యాడు సిందూరుడు.

ఆరణ్యాని తన నాట్యాన్ని కొనసాగిస్తుండగా సిందూరుడు అక్కడికి చేరుకున్నాడు. సింధూరుడిని గాంచింది ఆమె. సింధూరుడిని ఎగాదిగా చూస్తూ అతను బ్రహ్మపుత్రునిని గ్రహించింది. సిందూరుడు తన శక్తులను తలచుకుంటూ అమితగర్వంతో ప్రవర్తించేవాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పోలిస్తే, తాను ఎందులోను తక్కువ కాదనే అహంకారాన్ని పెంచుకొన్నాడు. గణనాథుడి చేతుల్లో సిందూరుడి అహంకారం దహనం కాగలదని బ్రహ్మదేవుడు శపించాడు.

సిందూరుడు కూడా ఆరణ్యానిని నఖశిఖపర్యంతం వీక్షించాడు. ఆమె శివపార్వతుల కుమార్తెయని, కల్పవృక్షం యొక్క ఛాయలో పెరిగిందని, అనంతరం వనదేవతగా మారిందని తెలుసుకున్నాడు సిందూరుడు.

ఆ సమయంలో వారిద్దరిలోనీ రతీకామదేవులు ఆవహించారు. ఈ ఇద్దరి యువహృదయాల్లో వారు ప్రేమ భావనలను, లైంగిక వాంఛలను పుట్టించారు.

ఈ ఆకర్షణ నుంచి వెంటనే తెరుకున్న ఆరణ్యాని అక్కడి నుంచి వెళ్ళిపోవాలనుకుంది. అమితమైన ప్రేమభావనలు ఉప్పొంగ సిందూరుడు ఆమెను సమీపించి... "ఓ ప్రియ పార్వతిపుత్రీ! నాలోని భావాలను వ్యక్తపరిచే అవకాశం ఇవ్వుము. నీ సౌందర్యం మహాదివ్యంగా ఉన్నది" అని ఆమెను ప్రశంసల వర్షంలో తడిపాడు.

అందుకు ఆరణ్యాని..."ఓ సరస్వతీ పుత్ర చూసే కన్నును బట్టి అందం ఉంటుంది. మీలో జనించిన ప్రేమభావనలు మీతో ఇలా మాట్లాడిస్తున్నాయి. అసలు ప్రేమపై మీ నిర్వచనం ఏంటో తెలపండి?" అని స్పందించింది.

ఆరణ్యాని తనతో ముచ్చటిస్తున్నందుకు సిందూరుడు సంతోషపడుతూ... "ప్రేమ అన్నది ఓ శక్తివంతమైన సున్నిత భావం. నా నిర్వచనం ప్రకారం ప్రేమ అన్నది ఓ అందమైన అనుభూతి. ప్రేమలో మన ఆనందం కన్నా అవతలి వారి ఆనందమే ముఖ్యం. ఈ రకంగా ప్రేమించడం, ప్రేమించబడడం మనిషిని ఓ సంపూర్ణుడిగా తీర్చిదిద్దుతుంది" అని చెప్పాడు.

"కానీ నా అభిప్రాయం ప్రకారం ప్రేమ ఎంతో విలువైనది. ఇద్దరు వ్యక్తుల మధ్య బలమైన బంధం ప్రేమ. నిజమైన ప్రేమ ఇద్దరి మధ్య సఖ్యత, అవగాహన, మరికొన్ని సార్లు ఈర్ష్య నుంచి పుడుతుంది. అందరినీ ఆనందంగా ఉంచే భావనే ప్రేమ. ఎన్ని స్వర్ణరాశులను వెచ్చించినా లభ్యం కానిది. ప్రేమ అన్నది కేవలం ఇద్దరు యువతీయువకుల మధ్య ఉండే భావన మాత్రమే కాదు. తల్లిదండ్రులకు సంతానం మీద ఉండే భావనను, సోదరసోదరీమణుల మధ్య ఉండే భావనను కూడా ప్రేమ అనే అంటారు. ఏ ఇరువురి మధ్యనైనా ప్రేమ ఉందంటే వారిలో పరస్పరం విశ్వాసం, గౌరవం కూడా ఉండాలి. ఒకరికోసం ఒకరనట్టుగా మెలగాలి" అని ఆరణ్యాని ప్రేమకు సంబంధించి తన నిర్వచనాన్ని చెప్పింది

"ఇంతకీ ఎలా ప్రేమించాలి, ఎలా ప్రేమించబడాలి?" అని ఆరణ్యాని ప్రశ్నించాడు సిందూరుడు.

"ప్రేమ అన్నది ఆ భగవంతుడిని చేరుకోడానికి ద్వారం వంటిది. ప్రేమిస్తున్నప్పుడు, ప్రేమించబడుతున్నప్పుడు మన ఆలోచనల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆలోచనలు మరింత స్వచ్ఛంగా, స్పష్టంగా, పారదర్శకంగా మరియు అర్థవంతంగా మారుతాయి. ప్రపంచం మనకు క్రొత్తగా కనిపిస్తుంది" అని సమాధానం ఇచ్చింది ఆరణ్యాని.

ఆమె సమాధానంతో ఏకీభవించాడు సిందూరుడు. "శరీరాలు వేరే అయినా ఆత్మ ఒకటే అన్న భావనే ప్రేమ"అని సిందూరుడు వ్యక్తపరిచాడు.

"ఆత్మైక సౌందర్యమే ప్రేమ. ప్రేమ ఎంత చిగురిస్తే అంతఃసౌందర్యం అంత ప్రకాశవంతమవుతుంది" అని సమ్మతించింది ఆరణ్యాని.

"ఓ ఆరణ్యాని! నిజమైన ప్రేమ ఆత్మ యొక్క అంతరంతరాలలో పుడుతుంది. నాలో కూడా అలాగే పుట్టింది. నీ పట్ల నాలో అమితమైన, అనంతమైన ప్రేమ చిగురించింది. నేను నిన్ను పరిణయమాడతాను. నాలో ఊపిరి ఉన్నంత వరకు నా శ్వాసగా నిన్ను చూసుకుంటాను" అని తన వివాహ ప్రతిపాదనను ఆరణ్యాని ముందుంచాడు సిందూరుడు.

"ముందుగా మిమ్మల్ని మీరు ప్రేమించుకుంటారా?" అని సింధూరుడిని ప్రశ్నించింది ఆరణ్యాని.

"కచ్చితంగా! నా మీద నాకు అనంతమైన ప్రేమ ఉన్నది" అని స్పందించాడు సిందూరుడు.

“మీరు సగుణులని ఎలా చెప్పగలరు?” అని మళ్ళీ ప్రశ్నించింది ఆరణ్యాని.

“శ్రీ మహాగణాధిపతి విరాట్రూపుడై నాకు గణేశగీత బోధిస్తాడని నా పితృదేవులైన బ్రహ్మ చెప్పాడు. ఆ గణేశుడి వద్ద నేను అర్చనా విధానాలను, ముఖ్యమైన ఆచారాలను, విశ్వాసాలను, అలాగే సగుణ, నిర్గుణ బ్రహ్మ మధ్య తారతమ్యాన్ని తెలుసుకోబోతాను” అని చెప్పాడు సింధూరుడు.

“మీరు భగవంతుడి సేవకు సిద్ధమేనా?” అని నవ్వుతూ సిందూరుడి కళ్ళలోకి చూస్తూ ప్రశ్నించింది.

“తప్పకుండా! నీకోసం ఏం చేయడానికైనా సిద్ధమే. కానీ, అంతకుముందు మన వివాహానికి నీకు సమ్మతియేనా స్పష్టం చేయుము” అని తన సంసిద్ధతను తెలుపుతూ అడిగాడు సిందూరుడు.



F40 http://sivkishen.wikia.com/wiki/File:Aranyani_and_Sind_Sindhura.jpg

“మన వివాహానికి నా తల్లిదండ్రుల అంగీకారం కావాలి” అని జవాబిచ్చింది  ఆరణ్యాని.

“తప్పకుండా! ఇది వివేకవంతుల లక్షణం. నీ తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలనుకోవడం నీ సంస్కారానికి సంకేతం. క్షణికమైన భావోద్వేగాలకు లోనుకాకుండా ఆలోచనాత్మకంగా నీవు తీసుకున్న ఈ నిర్ణయం నీ మానసిక పరిణతికి నిదర్శనం” అని ఆరణ్యాని నిర్ణయాన్ని ప్రశంసించాడు  సిందూరుడు..

వీరిద్దరి మధ్య జరుగుతున్న సంవాదాన్ని వింటోంది సేవిత శివాని. వారిరువురి నిర్ణయాలను విని అమితానందభరితురాలైంది. ఆరణ్యాని నందనవనం నుంచి వెళ్తున్నది గమనించి ఆమెను అనుసరించింది సేవిత శివాని.

ఆరణ్యానితో సంభాషణలో పడి తన సోదరియైన  సేవిత శివానిని గమనించలేదు సిందూరుడు. ఆరణ్యానిని తన జీవిత భాగస్వామిగా పొందగోర బలంగా నిర్ణయించుకున్నాడు సిందూరుడు.

ఇదంతా గమనిస్తున్న తారకాసురుడు సంతృప్తిగా లేడు. పార్వతి గర్భబాహ్యాన పుట్టిన గణేశుడి శక్తిని చూస్తూ విస్మయం చెందుతున్నాడు. గణేశుడిపై ఈర్ష్యను పెంచుకొని ఆ విఘ్ననాథుడిని సంహరించ ఆలోచనలో ఉన్నాడు. తారకాసురుడి మనసులో భయం, ఆందోళన, ఈర్ష్య, ద్వేషం వంటి ప్రతికూల భావనలు విలయతాండవమొనరిస్తున్నాయి. గణేశుడిని సంహరించ వ్యూహం రచించాడు. బ్రహ్మ తనకు ఒసగిన వరములు దుర్వినియోగించే అలవాటు తారకాసురుడికి మొదటి నుంచీ ఉంది.

సిందూరుడు అరుణవర్ణంలో మెరుస్తుంది చూసి అతని శక్తులను పొగడ మొదలుపెట్టాడు తారకాసురుడు. "ఓ సింధూర! గజశిర గజాననుడు కపట మనస్కుడు. ఎవ్వరినైననూ సంహరించ వెనకాడడు. అటువంటి వాడిని నీ అసామాన్య శక్తులతో సంహరించి ఆరణ్యానిని శాశ్వతంగా సొంతం చేసుకో. ఆ గణేశుడిని వధించడంలో నీకు సహకరించడానికి ముందుకొస్తాను" అని సిందూరుడిని కవ్వించ ప్రయత్నం చేయసాగాడు తారకాసురుడు.

తారకాసురుడి మాయమాటలలో పడని సిందూరుడు ఆతనిని పక్కకు నెట్టివేసి..."ఇక్కడి నుంచి తక్షణమే వెళ్ళిపో. నా వ్యక్తిగత సమస్యను నేను పరిష్కరించుకోగలను. గజాననుడిని సంహరించడానికి కాదు నేనున్నది" అని గట్టిగానే స్పందించి అక్కడి నుంచి నిష్క్రమించాడు సిందూరుడు.

నందీశ్వరుడు మరియు భృంగి కల్పవృక్షాన్ని సందర్శించి, గణేశుడి జన్మవృత్తాంతాన్ని వివరించి, ఆతని పునర్జన్మ వేడుకలలో ఆరణ్యానితో సహా పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు.

తనకు, సింధూరునకు మధ్య జరిగిన వృత్తాంతాన్ని కల్పవృక్షమునకు మరియు సేవిత శివానికి వివరించి వారితో పాటు నంది వాహనంపై కైలాసానికి పయనమయ్యింది ఆరణ్యాని.

శివపార్వతులు తమ కుమార్తెను సహృదయంగా ఆహ్వానించారు. తమ కుమార్తెను అల్లారుముద్దుగా పెంచి పోషించి వనదేవతగా మరల్చినందుకు కల్పవృక్షానికి మరియు సేవిత శివానికి కృతజ్ఞతలు తెలిపింది పార్వతి.

ఆరణ్యానికి, సిందూరునకు మధ్య జరిగిన వృత్తాంతాన్ని వివరించి వారి అంగీకారాన్ని అర్థించింది కల్పవృక్షం. సమ్మతి కోసం పరమేశ్వరుని వంక చూసింది పార్వతి. ఆరణ్యాని నిర్ణయానికి సంతోషించాడు పరమశివుడు.

ఆ క్షణాన అక్కడికి గణేశుడు విచ్చేశాడు. ఆరణ్యాని తన సోదరియని శివుని ద్వారా తెలుసుకొని ఆమెకు పాదాభివందనం గావించాడు. తన సోదరుడైన గణేశుడికి అంకుశాన్ని బహుకరిస్తూ " సోదరా గణేశ ! దీనిని ఎల్లప్పుడు దక్షిణ హస్తాన ధరించి ధర్మ మార్గానికి అడ్డొచ్చే విపత్కారాలను తొలగించాలి " అని చెప్పింది.

అంకుశాన్ని గ్రహించి సోదరికి ధన్యవాదాలు తెలిపాడు గణేశుడు. అనంతరం తల్లి పార్వతి బిల్వపత్రాన్ని తీసుకొని గణేశడి శరీరాన్నంతా ఆ పత్రంతో తడిమి సకల శక్తివంతుడు, సకలసద్గుణవంతుడిగా వెలసిల్లాలని ఆశీర్వదించింది.

"గణేశ ! నీవు దేవతలందరికీ అధిపతివి. సమస్త సృష్టిలో నీవుంటావు. నీవు వినాశం లేనివాడవు. ప్రధాన పూజార్హుడవు. నీవు సింధూర వర్ణంలో వెలుగొందుతావు. భక్తులందరూ నిన్ను సిందూరంతో పూజిస్తారు. షోడశ ఉపచారాలతో నీవు పూజలందుకొంటావు. విఘ్నాలను తొలగించే విఘ్ననాథుడిగా ఖ్యాతి గాంచుతావు" అని గణేశుడిని దీవించింది పార్వతి.

తల్లి ఆశీర్వాదాన్ని మించిన అపూర్వ వరం మరొకటి లేదు. పరమశివుడు గణేశుడిని దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకొని పుత్రోత్సాహంతో పొంగిపోయాడు. తన జటజూటముల నుండి గంగాజలాన్ని తీసుకొని గణేశుడిపై చిలకరించాడు. తల్లిదండ్రులైన పార్వతీపరమేశ్వరుల పాదపద్మములకు నమస్కరించాడు గణేశుడు. తాను సేవిస్తున్న ప్రతీ గంగాజలపు బొట్టుతో అత్యంత ప్రకాశమానుడు మరియు శక్తివంతుడు అవుతున్నాడు గణేశుడు. అనంతమైన శక్తులతో విరాజిల్లుతున్నాడు. కోటి సూర్య సమాన శక్తిని ఆర్జించాడు.

గణేశుడు తన ఆకారాన్ని మూషికంతో సహా ఆకాశమంతా విస్తరిస్తున్నాడు. నీలిగగనాన శ్వేతమేఘాలు నావల వలె కదులుతూ ఉండగా సూర్యకాంతి దాగుడుమూతలు ఆడుతోంది. మూషికంపై ప్రయాణిస్తున్న స్వర్ణవర్ణ గణేశుడిని చూశాడు సిందూరుడు. సగుణ బ్రహ్మ స్థాయికి చేరుకోవడానికి గణేశుడి ఉపదేశం తీసుకుంటానని ఆరణ్యానికి ఇచ్చిన మాటను జ్ఞప్తికి తెచ్చుకున్నాడు.

"మీరు పార్వతీతనయులా ?" అని గణేశుడిని చూస్తూ విచారించాడు సిందూరుడు.

" అవును. ఆమె ధూళి నుంచి జనించినవాడను. ఇందులో నీకేమైన అభ్యంతరమా? " అని స్పందించాడు గణేశుడు.

" అదేమి లేదు విఘ్ననాథా ! మీ దీవెనెలు పొంది అర్చనా పద్ధతులను, విధులను, ఆచారాలను తెలుసుకోవాలని ఆశిస్తున్నాను" అని భక్తిపూర్వకంగా చెప్పాడు సిందూరుడు.

"శివుడిచే తల నరకబడి గజశిముతో పునర్జీవించిన ఈ గజశిరుడి వద్ద నీవు ఏమి నేర్చుకోగలవు?" అని గణేశుడు వివరించాడు

"విఘ్ననాథా! మీకు తగిలించిన గజాసురుడి శిరము అనాహత విజ్ఞాన భాండాగారము" అని సిందూరుడు స్పష్టం చేశాడు.

"కావచ్చుగాక! తల నరికి వేయబడ్డప్పుడే ఆ విజ్ఞానం కూడా అంతరించిపోయుంది. పైగా ఈ వెడల్పు మూతిగల నాకు నానారకాల రుచికర పదార్థాలను తిని ఆస్వాదించడం తప్ప ఇంకేమి తెలుసు! తిన్నది జీర్ణించుకోవడం తప్పితే ఈ ఉదరానికి ఏం తెలుసు! ఈ తొండానికి కూకటివేళ్ళతో సహా వృక్షాలను పెకిలించి వేయడం తప్పితే మరేమి తెలుసు! ఈ విశాలమైన కర్ణములు ఆలోచనలను గానీ, శాంతిమంత్రములను గానీ సమీకరించలేవు. నాకు చిన్న మూషిక వాహనం తప్పితే అధమపక్షం ఓ రథం కూడా లేదు. ఆయుధంగా నా వద్ద పాశాంకుశాలు మాత్రమే ఉన్నాయి. త్రిమూర్తి సమాన బలశాలులను నేను ఎలా ఎదుర్కొనగలను. ఇటువంటివాడు నీకు పూజా పద్ధతులను, విశ్వాసాలను మరియు ఆచారాలను ఎలా బోధించగలడు? " అని అన్నాడు గణేశుడు.

"విఘ్నదేవా! నీ లీలలు అమోఘం. వాటిని అర్థం చేసుకోవడం నా వంటి సామాన్యుడి తరము కాదు. నీవు నిర్గుణుడవు. నీవు నిరాకార దివ్యత్వానివి. ఈ విశ్వమంతా అణుసముదాయం మరియు వివిధ శక్తుల సమాహారం. శక్తివంతమైన నిర్వాహకుడు కరువైతే ఈ విశ్వమే

నిర్వీర్యమవుతుంది. ఈ సర్వాణువులకు, సర్వశక్తులకు అధిపతివి నీవు. ప్రతీది శక్తి నుంచే ఉద్భవిస్తుంది. స్వచ్ఛమైన శక్తి ప్రతి నిత్యమూ ఈ విశ్వంలో కార్యనిర్వహణలో నిమగ్నమవుతూనే ఉంటుంది. నీవు గజాననేతివి! గజముఖ దైవానివి. విజ్ఞానము, సులభతర జీవనము గజము యొక్క ముఖ్య లక్షణాలు. శక్తి, స్థిరత్వం మరియు రక్షణకు సూచికగా నిలుస్తుంది గజము. విశాలమైన గజశిరము గొప్ప విజ్ఞానానికి, సృజనాత్మకతకు మరియు సమస్యా పరిష్కారమునకు ప్రతీక. నీ చిన్న నేత్ర ములు కేంద్రీకృత మనస్సునకు నిదర్శనం. మితభాషణకు ప్రతీక నీ వక్త్రం (నోరు). విశాలమైన కర్ణములు శ్రద్ధకు సూచికలు. మంచి, చెడుకి మధ్య భేదాన్ని తెలిపేది నీ తొండము. జీవితంలో మంచిని, చెడుని సర్వాన్ని జీర్ణించుకోగల శక్తికి సూచిక లంబోదరము. నీవు బుద్ధిప్రియుడవు! నీవు. జ్ఞాన ప్రదాతవు! నీవు గణాలకు అధిపతివి, గణాధిపతివి! నీవు విఘ్నేశ్వరుడవు! సకల అవరోధాలను నివారించువాడవు. పాశాంకుశాలు నిగ్రహానికి మరియు చైతన్యానికి ప్రతీకలు. నీ వాహనమైన మూషికము అజ్ఞాన పొరలను తొలగించి గణపతిని సూచించే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. యోగ సాధనకు,ఆధ్యాత్మిక జీవనానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవాలని నా మనసు ఆరాటపడుతున్నది. అలాగే వేదసారం తెలుసుకోవాలని కూడా మనసు ఉవ్విళ్ళూరుతున్నది" అని తన అభీష్టాన్ని గణేశుడి వద్ద వ్యక్తపరిచాడు సిందూరుడు.

సిందూరుడి సమాధానం పట్ల ప్రసన్నుడైన గణేశుడు గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ విరాట్ రూపాన్ని ధరించాడు. అసంఖ్యాక రూపాలతో, నేత్రాలతో, ముఖాలతో, హస్తాలతో కూడుకున్నది ఈ విరాట్ రూపం. సృష్టిలోని సమస్త జీవరాశులు ఆయనలో భాగం. శాంతి భీకర స్వరూపాలు రెండూ కలిగి ఉన్నాడు. గద, పాశం, అంకుశం వంటి ఆయుధాలను ధరించి ఉన్నాడు. ఆయన శిరస్సు ఆకాశాన్ని కప్పేసింది. ఆయన రెండు పాదాలు భూమిని కప్పేశాయి. ఆయన ఉదరం విశ్వంలోని శూన్యాన్నంతా కప్పేసింది. ఈ మహోన్నత విరాట్ రూపాన్ని చూడ ధైర్యం చాలక సాధారణ రూపాన్ని తిరిగి ధరించమని గణేశుడిని వేడుకొన్నాడు సిందూరుడు

తారకాసురుడు ఏమీ వినలేకపోతున్నాడు, కనలేకపోతున్నాడు. అసలు ఏం జరుగుతోందో తారకాసురుడికి ఏ మాత్రం బోధపడుట లేదు.

గణేశుడు అమితమైన ఆప్యాయతాభరితుడై ప్రేమగా..."ఓ సిందూర! బ్రహ్మపుత్రుడిగా నీవు వరాల యొక్క మాధుర్యాన్ని రుచి చూశావు. నా సోదరియైన ఆరణ్యాని ప్రేమకోసం, ఆమెకిచ్చిన మాటకోసం సగుణ బ్రహ్మ గురించి తెలుకోవాలని అమితంగా తపిస్తున్నావు. ఇప్పుడు నేను నీకు ఆ గీతను బోధిస్తాను. యోగమాధుర్యాన్ని కలిగి ఉంటుంది ఈ గీత" అని చెప్పాడు.

సిందూరుడు గణేశుని సాధారణ రూపంలో చూశాడు. ఇది సిందూరుడిని ఆనందింపజేసింది. తనలో భక్తిభావముప్పొంగ సిందూరుడు ముకుళిత హస్తాలతో గణేశుడికి తనను తాను సమర్పించుకొని ఈ విధంగా ప్రార్థించసాగాడు...

గణేశవచనం శృత్వా ప్రణతా భక్తి భావతా:!

పప్రచ్ఛాష్టం పున: శాంత జ్ఞాన బ్రూహి గజానన!!"

"ఓ సిందూర! శ్రద్ధగా వినుము!గణేశ గీత దశ యోగాలను గురించి వివరిస్తుంది. కర్మయోగము, హఠయోగము, జపయోగము, నాదయోగము, భక్తియోగము, రాజయోగము, జ్ఞానయోగము, ఆధ్యాత్మయోగము, కుండలినియోగము మరియు మంత్రయోగము అనునవి దశయోగములు.

"కర్మయోగి యొక్క అర్హతలేమిటో దయచేసి వివరించండి" అని గణేశుడిని వేడుకున్నాడు సిందూరుడు.

"సిందూర ! ఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా కార్యాలను నిర్వహించడమే కర్మయోగము. ఇది మనోమాలిన్యాలను నిర్మూలిస్తుంది. హృదయాన్ని శుద్ధి చేస్తుంది. అన్ని జీవులలోనూ భగవంతుడిని దర్శించాలని చెబుతుంది. తమ దగ్గర ఉన్నది నలుగురికీ పంచమని చెబుతుంది. ఋషులకు, సాధువులకు, సన్యాసులకు, దీనజనులకు, తల్లిదండ్రులకు, మాతృభూమికి, మానవాళికి సేవ చేయాలి. స్వార్థపూరిత ఆలోచనలను నిర్మూలించాలి. అంతరంగాన్ని ఎల్లప్పుడూ విశ్లేషించుకుంటూ ఉండాలి. అహాన్ని పారద్రోలాలి. నిమిత్త భావాన్ని సంపాదించుకోవాలి. ఆ భగవంతుడు సృష్టించిన పరికరాన్ననే భావనలో ఉండాలి. ప్రతీచర్యను, వాటి ఫలాలను భగవంతుడికే సమర్పించాలి. సుఖదు:ఖాలలోనూ, లాభనష్టాలలోనూ, విజయవైఫల్యాలోనూ సమదృష్టి కలిగి ఉండాలి, మానసిక సమతౌల్యం కలిగి ఉండాలి. జీవితంలో ఎదురయ్యే ప్రతీ అనుభవాన్ని స్వీకరించే గుణం కలిగి ఉండాలి. ఆత్మభావం మరియు నారాయణ భావంతో అందరికీ సేవ చేయాలి. నీ కర్తవ్యాన్ని నీవు నిర్వహించు. అందరితోను ప్రేమగా, ఉ దారంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించు. స్వార్థాన్ని సంహరించు. ఇంద్రియ నిగ్రహాన్ని అలవర్చుకోవాలి. స్వీయసంయమనాన్ని, సహనాన్ని, జాలి, దయ, కరుణ వంటి లక్షణాలను పెంపొందించుకోవాలి.

సంచిత కర్మ, ప్రారబ్ధ కర్మ మరియు ఆగామి (క్రియామాన) అను మూడు కర్మలు కలవు.

గత జన్మలలో చేసిన కర్మల సమాహారమే సంచిత కర్మ. ప్రస్తుత జన్మ పుట్టుకకు కారణం ప్రారబ్ధ కర్మ. ప్రస్తుత జన్మ యొక్క చర్యలు ఆగామి కర్మ. బ్రహ్మజ్ఞానంతో సంచిత కర్మను నశింపజేయవచ్చు. ప్రారబ్ధ కర్మను ఆస్వాదించాలి. ఆగామి కర్మకు బంధన శక్తి ఏమీ ఉండదు.

కార్యంతో బంధాన్ని పెంచుకోకండి. ఏ క్షణంలోనైనా విరమించడానికి సిద్ధంగా ఉండాలి. ఏ విత్తనం నాటితే ఆ ఫలమే వస్తుంది. మంచితనం ఆనందాన్నిస్తుంది. దుష్టత్వం బాధను కలిగిస్తుంది. నీ జీవితానికి నీవే అధిపతివి. నీ చర్యలు అలవాట్లుగా రూపుదిద్దుకుంటాయి. అలవాట్లు వ్యక్తిత్వాన్ని రూపొందిస్తాయి. నీ వ్యక్తిత్వం నిన్ను లక్ష్యసాధకుడిని చేస్తుంది. నీ అదృష్టానికి నీవే కారకుడవు. కామాన్ని త్యజించు. ఆలోచనా విధానాన్ని మార్చుకో. నీవు ఏదైనా సాధించగలవు.

'హఠ' అనగా లక్ష్యాన్ని ఛేదించేవరకు చేసే నిరంతర సాధన. 'హ' మరియు 'ఠ' అనగా సూర్యచంద్రుల సంధానం, ప్రాణపాన వాయువుల సంధానం. హఠయోగ సాధన మూలాధార చక్రంలో నిద్రాణంగా ఉండే కుండలిని శక్తిని జాగృతపరుస్తుంది. సుషుమ్న అన్ని చక్రాల గుండా అధిరోహిస్తుంది. కుండలిని చక్రాల గుండా ప్రయాణం చేసి సహస్రారలో పరమేశ్వరుడిలో విలీనం అవుతుంది.

దేహోశ్చతుర్విధః ప్రోక్తస్త్వం పదమ్ బ్రహ్మభిన్నతాః।
సోహం దేహి చతుర్థా తత్పదం బ్రహ్మ సదైకతాఃజపః॥

ఆ భగవంతుని కనుగొనే సులువైన మార్గం 'యోగము'. జపము మూడు విధాలు:- మానసిక జపము, ఉపాంశు జపము మరియు వైఖరి జపము. వైఖరి జపము కన్ననూ మానసిక జపము శక్తివంతమైనది, శ్రేష్టమైనది. ఆ భగవంతుడిని కనుగొనడానికి అత్యంత సులువైన, సులభమైన వేగవంతమైన, నిశ్చయార్థకమైన మార్గం జపయోగం. భగవన్నామాన్ని గానీ, మంత్రాన్ని గానీ పదేపదే ఉచ్చరిచడాన్ని 'జపం' అని అంటారు. ఆదరబాదరాగా, హడావుడిగా జపము చేయరాదు.

భావపూర్వకంగా, కేంద్రీకృత మనసుతో, ఏకమనస్కులై జపాన్ని ఒనర్చాలి. దోషాలు లేకుండా మంత్రాన్ని ఉచ్చరించాలి. అతిశీఘ్రంగా, అతిమందంగా జపం చేయకూడదు.

మానసిక మలినాలను తొలగిస్తుంది జపము. పాపాలను పటాపంచెలు చేస్తుంది. భగవంతుడి దరికి భక్తుడిని చేర్చుతుంది. ప్రతీ ఒక్క నామం అసంఖ్యాక శక్తులతో కూడుకున్నది. ఏ రకంగానైతే అగ్నికి దహన గుణం ఉంటుందో ఆ రకంగానే జపం సైతం పాపాలను, కోరికలను దహించి వేస్తుంది. మధుర ఫలాల కన్ననూ మధురమైంది, పవిత్రమైన వాటికన్ననూ పవిత్రమైనది, స్వచ్ఛమైన వాటి కన్ననూ స్వచ్ఛమైంది జపము.

"ఓం నమః శివాయ" అను పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తే మనసులో శివుడు ప్రతిష్ఠితమవుతాడు. 'ఓం నమో నారాయణ' అని జపిస్తే నారాయణుడు కొలువై ఉంటాడు.

"గణనాథా! నాదయోగం అంటే ఏమిటి?" అని విచారించాడు సిందూరుడు.

" సిందూరా! శబ్దము మనసుని సులువుగా నిగ్రహపరుస్తుంది. మధురమైన శబ్దాలను స్వీకరించడంలో నిమగ్నమైన మనసు ఇంద్రియ వాంఛల వెంట పరుగెత్తదు. శ్వాస ప్రక్రియతో అనుసంధానం చేస్తూ జపము లేదా సోహము చేయాలి. ప్రాణాయామాన్ని ఒకటి, రెండు మాసాలు సాధన చేయండి. అలా చేస్తుండగా దశ ధ్వనులను (అనాహత ధ్వనులు) అతి స్పష్టంగా వింటూ ఆత్మ ధ్వనిని ఆస్వాదించండి. ఈ ధ్వనిని అనుభవిస్తున్న తరుణంలో, ఆస్వాదిస్తున్న తరుణంలో బాహ్యశబ్దాలు చెవిని సోకవు. సమస్త ప్రాపంచిక ఆలోచనలను త్యజించండి. తీవ్రమైన వాంఛలను దహించండి. ఇంద్రియాలను జయించండి. యమాన్ని (స్వీయ సంయమనం), సదాచారాన్ని సాధన చేయండి. ఆత్మధ్వని మీద మనసును కేంద్రీకృతం చేయండి. మనసు శబ్దంలో లీనమవుతుంది. ఈ ప్రక్రియలో నైపుణ్యం సాధిస్తున్నా  కొద్దీ దశల వారీగా పరబ్రహ్మకు చేరువవుతారు. పాలునీళ్ళలా శబ్దం మరియు మనసు కలగలసిపోతాయి. బ్రహ్మములో ఏకమవుతుంది మనసు. శాశ్వతమైన ఆనందాన్ని అనుభవిస్తుంది మనసు.

"రూపం తదేవ జ్ఞాతవ్యమాసద్వేదేషు కాత్యతే
సా శక్తిరియమాఖ్యాత బ్రహ్మరూప హ్యసన్మయి॥

"ఓ గజానన ! భక్తియోగం గురించి అవగాహన కల్పించవలసిందిగా నా మనవి" అని అడిగాడు సిందూరుడు.

"సిందూరా! భగవంతుడంటే ప్రేమ. ప్రేమంటే భగవంతుడు. భగవంతుడి పట్ల అత్యున్నత ప్రేమ భావనే భక్తి. ఆ జగదీశ్వరుడి చేత ప్రేమించబడడానికి ఆయనను ప్రేమిస్తున్నాము. భక్తుడికి కేవలం భగవంతుడే కావాలి. ఇక్కడ స్వార్థానికి తావు లేదు. ఈ పృథ్విపై మహోన్నతమైన శక్తి-భక్తి. స్వచ్ఛమైన హృదయాలలోనే ఈ శక్తి భావం జనిస్తుంది. ఈ భావమే భక్తులకు ఎల్లప్పుడు రక్షణగా ఉంటుంది. ఈ భావమే హృదయాన్ని పరిశుద్ధం చేస్తుంది. భక్తి విత్తనం లాంటిది. విశ్వాసం వేర్ల లాంటిది. సాధుజన సేవ వర్షం వంటిది. భగవంతుడితో ఐక్యత ఫలం వంటిది.

భక్తి రెండు విధములు - ఒకటి అపరభక్తి , రెండు పరభక్తి.  అధమ స్థాయి భక్తి - అపరభక్తి. మహోన్నత స్థాయి భక్తి- పరభక్తి. ఘంటికలను మ్రోగించడం, దీపాలను చూపించడం వంటివి అపరభక్తి క్రిందకు వస్తాయి. పర భక్తిలో సంప్రదాయక పూజా విధానం ఉండదు. ఈ ప్రక్రియలో పరమాత్ముడిలో లీనమవుతాడు భక్తుడు. ఉన్నతమైన ప్రేమలో భక్తులు తమనుతాము మరిచిపోతారు. మనసంతా కేవలం భగవంతుడే నిండి ఉంటాడు. పరభక్తి మరియు జ్ఞానం ఒక్కటే. అంతిమంగా విజ్ఞానంగా రూపొందుతుంది భక్తి. విజ్ఞానము, భక్తి ఇప్పుడు ఒక్కటవుతాయి. ఉద్యానవనంలో వృక్షం వలె, పుష్పం వలె హృదయవనంలో భక్తి వికసిస్తుంది, చిగురిస్తుంది. దైవాన్ని కనుగొనాలంటే విశ్వాసం ఉండాలి. ఈ విశ్వాసమే అద్భుతాలను సృష్టిస్తుంది. ఈ విశ్వాసమే పర్వతాలను సైతం కదిలిస్తుంది. ఈ విశ్వాసమే భక్తుడిని భగవంతుని యొక్క హృదయాంతరాళలోకి తీసుకెళ్తుంది. జపము, కీర్తనము, ప్రార్థన, సాధుజన సేవ, ఆధ్యాత్మిక పుస్తకాల పఠనం అన్నీ కూడా భక్తి పెంపుదలకు మాధ్యమాలు.

దుష్ట సాంగత్యం భక్తికి శత్రువు వంటిది. కావున దుష్ట సాంగత్యాన్ని విడనాడాలి. సాధు సజ్జన సాంగత్యం ఉత్తమం.

శాంతభావము, దాస్యభావము, వాత్సల్య భావము, సఖ్య భావము, మాధుర్య భావము అనునవి ఉత్తమమైన పంచ మహాభావాలు. అలాగే శ్రవణం, కీర్తనం, స్మరణం పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అనునవి నవవిధ భక్తి మార్గాలు.

ఉన్నతమైన భక్తిని, ఏకాగ్రతను అలవర్చుకోవడానికి అద్భుతంగా దోహదపడేది మానసిక పూజ. మానసికంగా భగవంతుడికి పుష్పాలు, ధూపం, దీపం, నైవేద్యం మొదలైనవి సమర్పించాలి. గృహాన్నే గుడిగా భావించి ప్రతీనిత్యం సత్కర్మలనే ఒనర్చాలి. ప్రతీకర్మను దైవసమర్పణగా

చేయాలి. అహర్నిశలు దైవనామాన్నే స్మరించాలి. ఎల్లప్పుడూ దైవచింతనతోనే ఉండాలి. ఆ భగవంతుడిని పూజించడానికి ఇదే సులువైన మార్గం. ప్రతీ చోటా దైవం యొక్క అస్థిత్వాన్ని అనుభూతి చెందాలి. హృదయాంతరాళలో సైతం కొలువై ఉంటాడు జగదీశ్వరుడు. శరీరంలో ఊపిరిగా, నేత్రాలలో కాంతిగా, గొంతులో దాక్కుగా ప్రతీనిత్యమూ అందరిలోనూ మమేకమై ఉంటాడు. ప్రతి ఒక్కరి ముఖంలోనూ ఆ దైవాన్ని దర్శించగలగాలి.

పంచానం బ్రహ్మణాం యచ్చ బింబం మాయామయం స్మృతం!

బ్రహ్మ తదేవ విజ్ఞేయా: సర్వాధి: సర్వభావతా: !! అని భక్తి యోగం గురించి చెప్పి ముగించాడు గణేశుడు.

"ఓ గజకర్ణ! దయచేసి రాజ యోగము గురించి వివరించ ప్రార్థన" అని సిందూరుడు వినయపూర్వకంగా అడిగాడు.

"సిందూర! రాజయోగము అత్యున్నతమైన శాస్త్రం. చిత్తభ్రమలను, ఆలోచనలను నిగ్రహపర్చడం దీని లక్ష్యం. హఠయోగం పరిసమాప్తి అయినచోట రాజయోగం మొదలవుతుంది. హఠయోగి తన సాధనను తన శరీరముతో, ప్రాణంతో ఆరంభిస్తాడు. ఆసనాలు, ప్రాణాయామం ద్వారా శ్వాసను పునరుద్ధరించి మనసుపై నిగ్రహాన్ని సాధిస్తాడు

యమ,నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన మరియు సమాధి అనునవి రాజయోగం యొక్క అష్టవిభాగాలు. యమ మళ్ళీ అహింస, సత్యం, అస్తేయ, బ్రహ్మచర్య మరియు అపరిగ్రహ అను పంచ ఉపభాగాలుగా విభజించబడింది. నియమ అను భాగం శౌచ, సంతోష, తపస్సు, స్వాధ్యాయ మరియు ఈశ్వరప్రణిధన అను ఉపభాగాలుగా విభజింపబడింది. అహింస అనునది హింసారహిత సానుకూల ప్రేమ. ఈ లక్షణం మనిషిలోని పాశవిక గుణాలను దహించి సంకల్ప శక్తిని పెంపొందిస్తుంది.

యమ-నియమ రహితంగా ధ్యాన సాధన సత్ఫలితాలను ఇవ్వదు. యమ- నియమ సాధన ద్వారా ముందుగా మనసును పరిశుద్ధం చేసుకోవాలి. అనంతరం ధ్యాన సాధన మొదలుపెట్టాలి.

నిజమైన రాజయోగం ఏకాగ్రతతో మొదలవుతుంది. ఏకాగ్రత ధ్యానంలో విలీనమవుతుంది. ధ్యానం సమాధిలో అంతమవుతుంది. శ్వాస పునరుద్ధరణ, బ్రహ్మచర్య దీక్ష, సాత్విక ఆహారం, మౌనం, సత్సంగం ప్రశాంత చిత్తం మొదలైనవి ఏకాగ్రత పెంపుదలకు ఉపకరిస్తాయి.

మీ అవసరాలను తగ్గించుకోండి. అప్పుడు యోగంలో ఉన్నతి ఉంటుంది. వైరాగ్యం మనసును నిర్మలం చేస్తుంది. మనసును ఆలోచనలతో కలగాపులగం చేయవద్దు. అతిగా మాట్లాడవద్దు.అతిగా నడవవద్దు. అతిగా తినొద్దు. అతిగా నిద్రించొద్దు. అతిగా ఒత్తిడి తీసుకోవద్దు. ధ్యానసమయంలో మనసుతో పోరాడవద్దు. ఎటువంటి హింసాత్మక సాధనలకు పూనుకోవద్దు. దుష్ట ఆలోచనలు జనిస్తే వాటిని అణిచే ప్రయత్నం చేసి శక్తిని కోల్పోవద్దు. అలా చేస్తే మనసు అలసిపోతుంది. ఎంత ఎక్కువగా అణిచే ప్రయత్నం చేస్తే అంతకన్నా ద్విగుణీకృత తీవ్రతతో జనిస్తాయి. అటువంటి ఆలోచనలకు సాక్షీభూతులు కండి. వాటంతట అవే మనసులో నుంచి వెళ్ళిపోతాయి. దుష్ట ఆలోచనల స్థానంలో దివ్యమైన ఆలోచనలను నింపాలి. క్రమం తప్పకుండా ప్రతీ రోజూ ధ్యానం చేయండి. మనసు అలసినప్పుడు బలవంతంగా ధ్యానం చేయకూడదు.

సత్వ, రజో మరియు తమో గుణములు కలిగి ఉంటుంది గాన మనసు అనేక స్థితులలోకి వెళ్తుంటుంది. క్షిప్తము (సంచారం), విక్షిప్తము (సమీకరణం), మూఢం (అజ్ఞానం), ఏకాగ్రత (ఏకబిందు ధ్యానం) మరియు నిరోధము (అడ్డంకి) అనునవి ఐదు మానసిక స్థితులు. ఆలోచనలను నియంత్రిస్తూ సాధకుడు గొప్ప సిద్ధులను సాధిస్తాడు. అనంతరం మహానిపుణుడు అవుతాడు. అసంప్రజ్ఞత సమాధి లేదా కైవల్యాన్ని పొందుతాడు. సిద్ధుల వెనక పరిగెత్తవద్దు. సిద్ధులు లక్ష్యవికారాలు. అవి పతనానికి దారి తీస్తాయి.

సమాధి రెండు రకములు - ఒకటి, సవికల్పము. రెండు, నిర్వికల్పము. సవికల్ప సమాధిని సంప్రజ్ఞత లేదా సబీజ సమాధి అని కూడా అంటారు. నిర్వికల్ప సమాధిని అ సంప్రజ్ఞత లేదా నిర్బీజ సమాధి అని కూడా అంటారు. సవికల్పంలో సంతృప్తి  ఉంటుంది. ఇందులో సంస్కారాలు ఇంకా జీవించే ఉంటాయి. సవిత్కారం, నిర్వితార్కం, సవిచారం, నిర్విచారం, సస్మిత మరియు సానంద అనునవి సవికల్ప సమాధి యొక్క వివిధ రూపాలు. నిర్వికల్ప సమాధిలో తృప్తి ఉండదు. భక్తుడికి భావసమాధి లభిస్తుంది. జ్ఞానికి బాధసమాధి లభిస్తుంది. రాజయోగికి నిరోధి సమాధి లభిస్తుంది.

ఏతద్యోగాత్మకం జ్ఞానం గణేశం కలితం

మయా నిత్యం యుంజంత యోగిన నైవ మోహం ప్రగచ్ఛత॥

అని భక్తి యోగ వివరణను ముగించాడు గణేశుడు.

"ఓ వక్రతుండ! జ్ఞాన యోగానికి సంబంధించిన వివరణ ఇవ్వండి" అని సిందూరుడు వినయంగా వేడుకున్నాడు.

"సిందూర! శ్రద్ధగా వినుము. శరీరానికి మనసుకు అతీతమైనది ఆత్మ. ఈ ఆత్మ అజరామరమైనది, అనంతమైనది. దానికి ఆదియు, అంతము  లేదు. ఈ ఆత్మ సచ్చిదానందమయం. 'సత్' అనగా సత్యమైనది, అనగా అస్థిత్వంలో ఉన్నదని అర్థం. గతంలోను, వర్తమానంలోను, భవిష్యత్తులోను అస్థిత్వంలో ఉండెను, ఉన్నది మరియు ఉంటుంది. ఆలోచనారహితంగా ఉంటుంది గాన ఆత్మ 'చిత్' స్వరూపము. చివరగా నిత్యమూ ఆనందమయంగా ఉంటుంది గాన ఆత్మ 'ఆనంద' స్వరూపము. శరీరము నశించి పోతుంది కానీ అంతరంగ నివాసియైన ఆత్మ నశించదు. అది అమరమైనది. కావున మన ఆత్మీయులు మరణించినప్పుడు శోకింపరాదు. వారికి ముక్తి లభించిందని తెలుసుకోవాలి. ప్రతీ ఒక్కరు ఆత్మస్వరూపులు. ఆత్మ ఎండకు ఎండదు, నీటిలో తడవదు, అగ్నికి దహనం కాదు, ఖడ్గం చేత ఖండింతమవదు. ఆత్మ సూక్ష్మమైంది, సర్వవ్యాపితమైంది. శరీరము క్షేత్రం వంటిది. క్షేత్రంలో  ఉండువాడు క్షేత్రజ్ఞుడు. కావున, క్షేత్రజ్ఞుడు ఉండు వరకే ఈ భౌతిక ప్రపంచంలో శారీరకంగా జీవుల ఉనికి ఉండేది. ఒక్కసారి క్షేత్రాన్ని విడిచి క్షేత్రజ్ఞుడు వెళ్ళాడంటే శరీరం నిష్ప్రయోజనకరం అవుతుంది. తర్కానికి, కారణానికి,

మానసిక విశ్లేషణకు మరియు శాస్త్రానికి అతీతుడు అంతరంగ నివాసితుడు. ఆతడిని కేవలం ధ్యానం ద్వారా కనుగొనవచ్చు.

బ్రహ్మమునకు ప్రతీక ఓంకారం. కావున 'ఓంకారం'ను ఉచ్చరిస్తూ చేసే ధ్యానంతో ఆత్మస్వరూపము అవగతమవుతుంది.

చిత్తరూప స్వయంబుద్ధిసిద్ధిర్మోహమయీ స్మృత!
నానా బ్రహ్మ విభేదేన తద్వ్యాం కృదతి తత్పతి: ॥

"ఓ పద్మార్క ! ఆధ్యాత్మిక యోగం గురించి తెలుసుకోవాలని కుతూహలంగా ఉన్నది" అని తన జిజ్ఞాసను గణేశుడికి వ్యక్తీకరించాడు సిందూరుడు.

"సిందూర! ప్రపంచానికి వాస్తవిక, స్వతంత్ర్య లేదు. కాకపోతే బ్రహ్మ అస్థిత్వంలో ఉన్నాడు గనక ప్రపంచం కూడా అస్థిత్వంలో ఉన్నట్టు అనిపిస్తుంది. దీని ఆవిర్భావానికి పూర్వం ఎవరూ లేరు, వినాశనానంతరం కూడా ఎవరూ ఉండరు. పూర్వోత్తర సమయాల్లో లేనిది మధ్యలో ఉండే ఆస్కారమే లేదు. సమస్త బాధలకు, శోకాలకు కారణం ఇంద్రియ సౌఖ్యం లేకపోవడమే. ఇంద్రియ సౌఖ్యాన్ని త్యజించిన వారు శాశ్వతమైన ఆత్మానందాన్ని ఆస్వాదిస్తారు. కోరికలను ఖండించినవాడు ప్రశాంతచిత్తుడై జీవించగలడు. కోపాన్ని, కోరికలను దహించివేయాలి. ఆలోచనలను నియంత్రించాలి. ఆత్మను గ్రహించాలి. అప్పుడే అనంతమైన ఆనందాన్ని అనుభవించవచ్చు. శీతోష్ణాలను, సుఖదు:ఖాలను, విజయవైఫల్యాలను గౌరవావమానాలను సమంగా చూసే పరిణితిని పెంచుకోవాలి. అప్పుడు మనసు సమతుల్యంగా ఉంటుంది. సమతుల్యతను సాధించిన మనసు నిర్మలంగా ఉంటుంది. నిర్మలంగా ఉన్న మనసు నిర్మాణాత్మక, శ్రేయోదాయక ఆలోచనలను చేస్తుంది. ఆలోచనలను బట్టే క్రియలు ఉంటాయి. క్రియలను బట్టి అలవాట్లు పెంపొందుతాయి. అలవాట్లను బట్టి వ్యక్తిత్వం రూపొందుతుంది. వ్యక్తిత్వాన్ని బట్టి సఖ్యత పెరుగుతుంది. సఖ్యతను బట్టి మాటకు విలువవస్తుంది. విలువను ఆర్జించిన మాట మంత్రమై ప్రతిధ్వనిస్తుంది. మంత్రశక్తిని పునికిపుచ్చుకున్న మాట సర్వులను హేతుబద్దంగా ఆలోచింపజేస్తుంది. ఈ రకంగా విజ్ఞాన కిరణాలు ప్రపంచమంతా ప్రసరితమవుతాయి. అప్పుడు అందరిలోనూ, అన్నింటిలోనూ భగవంతుడే కనిపిస్తాడు. ప్రపంచంలో ప్రతీ ఒక్కరు ఇలా ఆలోచించి ఆత్మైక పరిణితి సాధిస్తే ఈర్ష్యద్వేషాలుండవు, కోపతాపాలుండవు, కల్లాకపటాలు ఉండవు. అంతటా సాదు సజ్జనులే ఉంటారు. అంతటా ధ్యానంలో ఓంకారం ప్రతిధ్వనిస్తుంది. ప్రతీ ఒక్కరు ఆయురారోగ్యలతో విలసిల్లుతారు. శాంతిసౌభాగ్యాలతో జీవనం గడుపుతారు. ఇదంతా కేవలం ఆత్మగ్రహణం వల్లనే సాధ్యపడుతుంది. ఆత్మగ్రహణమంటే భగవద్గ్రహణం, భగవద్గ్రహణం అంటేనే ఆత్మగ్రహణం. భగవంతుడే ఆత్మ, ఆత్మే భగవంతుడు.

గణేశగీతసారం చయ:పతిశ్వతి భవాత:!
శ్రోష్యతి శ్రద్ధా నాశ్చేర్ద్బహ్మ భూతాసమో భవేత్!!

" ఓ గజనన ! కుండలిని యోగం గురించి వివరణ ఇవ్వండి" అని అడిగాడు సిందూరుడు.

"సిందూర ! కుండలిని యోగం అంటే లయ యోగం. కుండలిని అంటే మనలో నిద్రాణమై ఉన్న విశ్వశక్తి. 'కుండల' అంటే చుట్టుకొని ఉండడం. చుట్టుకొని ఉన్న సర్పం వలె ఉంటుంది కుండలిని. మనలో ఉన్న మహోన్నతమైన శక్తులను జాగృత పరుస్తుంది కుండలిని యోగం. ఆధ్యాత్మిక షట్చక్రాలకు అనుసంధానమై నిద్రాణంగా ఉండే ఈ కుండలినిని చైతన్యపరచడంలో ఆసనాలు, ముద్రలు, బంధాలు, ప్రాణాయామం దోహదపడతాయి.

కుండలిని శక్తి మూలధార, స్వాధిష్టాన, మణిపూర, అనాహత, విశుద్ద మరియు ఆజ్ఞాచక్రాల గుండా ప్రయాణించి చివరకు సహస్రార చక్రంలోకి వెళ్తుంది

నేతి, ధౌతి, నౌలి, భస్త్రి, కపాలభాతి మరియు త్రాతక అనునవి షట్క్రియలు లేదా షష్టాంగ యోగక్రియలు. మూలబంధం, జలంధర బంధం, ఉద్దియాన బంధం మరియు మహాబంధం అనునవి ముఖ్యబంధాలు. మహాముద్ర,యోనిముద్ర, శాంభవి ముద్ర, ఖేచరిముద్ర, శక్తిచాలని ముద్ర మరియు విపరీత కారణి ముద్ర అనునవి ముఖ్యముద్రలు. సర్వాంగాసనం, శీర్షాసనం, పశ్చిమోత్థానాసనం అనునవి ముఖ్య ఆసనాలు.

కుండలిని యోగంలో మొదటి చర్య నాడీ శుద్దీకరణ. గుదము మరియు ప్రత్యుత్పత్తి అంగం చివరన ఉండేది 'కాండము'. ఇది అండాకారంలో ఉంటుంది. భౌతిక శరీరానికిది కేంద్రస్థానం. యోగ నాడులన్నీ 'కాండము' నుంచి ఉద్భవిస్తాయి. నాడులు ప్రాణవాయువులను మోసుకెళ్తాయి. శరీరంలో 72,000 నాడులుంటాయి. వీటన్నింటిలోకి ఇడ, పింగళ మరియు సుషుమ్న అనే త్రినాడులు అతి ముఖ్యమైనవి. కుండలిని జాగృతమైనప్పుడు వెన్నుపూసలో ఉండే సుషుమ్న నాడి గుండా ప్రయాణిస్తుంది. మూలాధార చక్రం నుంచి బ్రహ్మరంధ్రం (సహస్రారం) వరకు వ్యాపించి ఉంటుంది సుషుమ్న. ద్వినాసికా రంధ్రాల నుంచి సుషుమ్న నాడి ప్రవహించినప్పుడు అద్భుతమైన ఏకాగ్రత మరియు ధ్యాన పరిణితి పెంపొందుతాయి.

ధ్యానం మరియు ఏకాగ్రత ద్వారా పింగళ నాడుల నుంచి ప్రవహించే శ్వాసను మార్చవచ్చు. హృదయ పరిశుద్దత ఉన్నవారిలో కుండలిని శక్తి జాగృతి సత్ఫలితాలను ఇస్తుంది. ఇంద్రియలోలులు, అహంకార పూరితులు, మదోన్మత్తులు, అసత్యవంతులు, గురుద్రోహులు, దుష్టసాంగత్యం గలవారు కుండలిని యోగలో ఎన్నడూ విజయం సాధించలేరు.

అనిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రకామ్య, వసిత్వం, ఇషత్వం అనునవి అష్టసిద్దులు. దూరదర్శనం, దూరశ్రవణం, మనోజయం, కామరూపం, పరకాయప్రవేశం, ఇచ్ఛామృత్యు అనునవి ద్వితీయ శ్రేణి సిద్దులు.

క్రమంగా నిర్వికల్ప సమాధి స్థితిని చేరుకుంటాడు యోగి. ఇటువంటి యోగిలో అంతరంగ భావ విస్ఫోటనం జరుగుతుంది. మనసులో

నిజమైన జ్ఞానం మెరుపులా మెరుస్తుంది. భక్తి నిష్కళంకత్వం, గురుకృప మరియు మంత్రోచ్చారణ కుండలిని శక్తిని జాగృతపరుస్తుంది.

"ఇహ భుక్త్వాఖిలాన్భోగానంతే యోగమయో భవేత్.

దర్శనాత్తస్యలోకానాంసర్వపాపంలయంవ్రజేత్" అని కుండలిని యోగ వివరణను ముగించాడు గణేశుడు.

"గణేశదేవా! మంత్ర యోగము గురించి తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది" అని మనసులో మాటను గణేశుడికి చెప్పాడు సిందూరుడు.

"సిందూర !మంత్ర యోగము గురించి కూడా తప్పక వివరిస్తాను. శ్రద్ధగా వినుము. అసలైన శాస్త్రం అంటే మంత్రయోగము. 'మనావత్ త్రాయతే ఇతి మంత్ర' :- ఏదైతే మననం చేత జననమరణాల చక్రం నుంచి విముక్తుల్ని చేస్తుందో దాన్ని మంత్రము అంటారు. ప్రతీ ఒక్క మంత్రాన్ని ఎవరో ఒక ఋషి ఈ ప్రపంచానికి అందించాడు. మంత్రం దివ్యమైంది. ప్రతీ మంత్రానికి అధిదైవం ఉంటాడు, ఉంటుంది. మంత్రమనేది ఓ దివ్యశక్తి. మంత్రోచ్చారణ తనువు, మనసులో శక్తిని పెంపొందిస్తుంది. భౌతిక, మనోమాలిన్యాలను ప్రక్షాళన చేస్తుంది. నిద్రాణమై ఉన్న చైతన్యాన్ని జాగృతపరుస్తుంది. అంతిమంగా సాధకుడికి మంత్రసిద్ధిని, స్వేచ్ఛను, ప్రశాంతతను, అమరత్వాన్ని మరియు శాశ్వతమైన ఆనందాన్ని ప్రసాదిస్తుంది.

నిరంతర మంత్రోచ్చారణతో సాధకుడిలో సద్గుణాలు అలవడుతాయి, సూర్యమంత్రోచ్చారణ దీర్ఘాయువును, ఆరోగ్యాన్ని, తేజస్సును, జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. వ్యాధులను నిర్మూలిస్తుంది. శత్రువులను తుదముట్టిస్తుంది. శరీరంలో మనసులో సానుకూల ప్రకంపనలను సృష్టిస్తుంది.

సరస్వతీ మంత్రోచ్చారణ జ్ఞాన, విజ్ఞానాలను, బుద్ధిని ప్రసాదిస్తుంది. శ్రీమహాలక్ష్మి మంత్రోచ్చారణ దారిద్ర్యాన్ని పారద్రోలి సంపదను ప్రసాదిస్తుంది.

శ్రీమహామృత్యుంజయ మంత్రోచ్చారణ అకాల మరణం నుంచి రక్షిస్తుంది. దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుంది.

పంచదశాక్షర, షోడశాక్షర మంత్రములు సంపదను, శక్తిని, స్వేచ్ఛను ప్రసాదిస్తాయి. ఇష్టకామ్యాలను నెరవేరుస్తాయి.

ఓంకారాన్ని, గాయత్రి మంత్రాన్ని, పంచాక్షరీ మంత్రాన్ని, నారయణ మంత్రాన్ని, గణేశ గాయత్రి మంత్రాన్ని నిరంతరం జపించడం వలన మంత్రసిద్ధి కలుగుతుంది. ఓం, సోహం, శివోహం, అహం బ్రహ్మోస్మి అనునవి మోక్షమంత్రాలు. ఆత్మగ్రహణకు ఈ మంత్రాలు తోడ్పడతాయి.

మంత్రాల చేత దీర్ఘకాలిక వ్యాధులను నిర్మూలించవచ్చు. సర్ప, వృశ్చిక విషాల నుంచి ఉపశమనాన్ని కలిగించవచ్చు. కిరణాలన్నింటిని దివ్య శక్తితో నింపవచ్చు. అతినీలలోహిత కిరణాల కన్ననూ శక్తివంతమైనవి మంత్ర కిరణాలు.

మంత్రసిద్ధిని దుర్వినియోగం చేసుకొనరాదు. దాన్ని లోకకళ్యాణార్థమే ఉపయోగించాలి. మంత్ర యోగులు నిస్వార్థంగా ఉండాలి. ప్రతిఫలాపేక్ష లేకుండా ఉండాలి.

గణేశుడు సిందూరుడిని గణేశ గాయత్రి మంత్రాన్ని ఉపదేశించి ఆశీర్వదించాడు. సిందూరుడు నిస్వార్థ మంత్రయోగి కావాలని దీవించాడు గణేశుడు.

గణేశుడు ఇలా దీవించగా సిందూరుడు తన మనోభీష్టాన్ని ఈ విధంగా వివరిస్తున్నాడు..."గణేశ! మీ నుంచి గణేశ గీతను విన్న తర్వాత నాకు ఈ ప్రాపంచిక సౌఖ్యాలపై ఆసక్తి నశించినది. నన్ను సిందూరవర్ణంగా నీ శరీరానికి పులుముకొనుము. నా ఈ నిర్ణయంతో ఆరణ్యాని కూడా ప్రసన్నురాలవుతుంది. తన పట్ల నా నిజమైన ప్రేమను అర్థం చేసుకుంటుంది."

"తప్పకుండా సిందూర! సిందూరాన్ని నుదుటి బొట్టుగా ధరించే వారు భయరహిత జీవితాన్ని గడుపుతారు. వారికి శత్రువులనే వారు ఉండరు. అంత: శత్రువులు నశించిపోతారు. విజ్ఞానం వెల్లివిరుస్తుంది. బుద్ధి వికసిస్తుంది. ఆత్మచైతన్యం పెంపొందుతుంది. ఆత్మశుద్ధి జరుగుతుంది. వివాహితలు పాపిటన ధరించిన నిత్యసౌభాగ్యవతులై దీర్ఘాయుష్షుతో జీవించగలరు. సిందూరాన్ని ధరించిన వారి దరికి దుష్టశక్తులు రావు" అని సిందూరుడిని ఆశీర్వదించాడు గణేశుడు.

సిందూరుడు అదృశ్యమై గణేశ శరీరంలోకి శోషణం చెందింది చూసి నిర్ఘాంతపోయాడు తారకాసురుడు. గణేశుడు సిందూర వర్ణంలో సూర్యుడి వలె ప్రకాశిస్తున్నది గమనించాడు. గణేశుడి తొండం నుంచి అంతరిక్షం ఏర్పడి ఓ చక్రంలా భ్రమిస్తున్నది తన తొలి ప్రణాళిక విఫలం కావడంతో నిరాశపడి గణేశుడిపై దాడి చేయ కాళకుడిని కవ్వించడానికి తక్షణమే బయల్దేరాడు.

"కాళక! నీవు శక్తివంతమైన కృష్ణబిలానివి. గజాననుడి వక్రతుండం యొక్క అంతరిక్ష భారాన్ని నీవు ఎలా మోయగలవు? నీలో అనేక చీకటి మేఘాలు దుమ్ముతో, ధూళితో, తీవ్రమైన విషవాయువులతో, కలుషిత నీటితో, నక్షత్రరహితంగా ఉన్నాయి. నీ ముందు నిలబడే శక్తి ఆతనికి లేదు. ఆతడిని నీవు ఇప్పటిదిప్పుడే మ్రింగకపోతే నీ అస్థిత్వం అంతరించిపోతుంది. నీ శక్తి అంతరించిపోతుంది. చీకటి పదార్థము, మరణాత్మక విషవాయువులు మరియు కలుషిత జలం నిన్ను అంగీకరించవు. నీవు ఓ నిర్వీర్య నక్షత్రంలా అంతరించిపోతావు. సిందూరుడిలా లిప్తపాటులో కనుమరుగై పోతావు. ఇది ఆలోచించు. ఆ గజాననుడిని సంహరించు. ఒక్కసారిగా ఆతన్ని మ్రింగివేయుము. నీ భ్రమణగతి అత్యంత వేగవంతమైనది. గణేశుడిపై దాడి చేయడానికి ఇది సరైన సమయం. ఇప్పుడు నీ సుడిగుండాన్ని అపరిమిత ప్రతికూల పీడనంతో నింపు. నీ భ్రమణగతిని మరింత వేగవంతం చేసుకొనుము. గణేశుడిలో బాహ్యపీడనం కన్నను అంతఃపీడనం చాలా తక్కువ. ఈ పీడన వ్యత్యాసంలో నీవు ఎలాంటి సౌరభారాన్నైనా పెకిలించి వేయగలవు. కావున, ఆతనిని మ్రింగి వేయుము" అని కాళకుడిని కవ్వించాడు తారకాసురుడు.

తారకసురుడి పథకం ప్రకారమే కాళకుడు ఉగ్రరూపం. దాల్చి తనలో ఇమిడివున్న మరణాంతక విషవాయువులను విడుదల చేసి అగ్నిపూరిత సుడిగుండాలను సృష్టిస్తున్నాడు. కాళకుడు అత్యంత శక్తివంతుడిగా రూపొందాడు. అతని వెనక దాగి సమస్తమూ గమనిస్తున్నాడు తారకాసురుడు.

ఒక అంతరిక్షం మరొక అంతరిక్షాన్ని ఆకర్షిస్తుందని గణేశుడికి తెలుసు. రెండు అంతరిక్షాలు ఎంత సమీపంగా ఉంటే గురుత్వాకర్షణ అంత బలంగా ఉంటుంది. గతి అంతగా మందగిస్తుంది. ఇక్కడ రెండు అంతరిక్షాలు విశాలంగా వ్యాప్తి చెందుతుంటాయి. వ్యాప్తి చెందుతున్నా కొద్ది రెండింటి మధ్య చీలికలు ఎక్కువవుతుంటాయి.

తనను బ్రహ్మదేవుడు అష్టసిద్ధులతో దీవించినది జ్ఞప్తికి తెచ్చుకున్నాడు గణేశుడు. వశిత్వం అనే ప్రక్రియతో సమస్త అంతరిక్షాన్ని ఏకం చేసి పరిభ్రమించేలా చేశాడు. మహిమ సిద్ధిని ఉపయోగించి దేహపరిమాణాన్ని పెంచాడు. కాళకుడి మూలాన సౌరవ్యవస్థ నిర్వీర్యాన్ని అడ్డుకోవాలని నిర్ణయించుకున్నాడు గణేశుడు. కాళకుడిని మ్రింగి తారకాసురుడిని శిక్షించాలని కూడా నిశ్చయించుకున్నాడు.

అనంతకోటి సూర్యులను, ఆ సూర్యులలో భారీ కృష్ణబిళాలను చూసి భయకంపితుడయ్యాడు తారకాసురుడు. అనేక సౌరవ్యవస్థలతో కూడిన నక్షత్ర మండలాలను చూసి నిర్ఘాంతపోయాడు. మహాకాయుడి అనంతమైన శక్తిని ఊహించలేకపోయాడు. కాళకుడిని గణేశుడికి సమీపంలో సంచరించేలా కవ్వించాడు తారకాసురుడు.

గణేశుడు గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ అనిమా సిద్ధిని ఉపయోగించుకొని సూక్ష్మరూపాన్ని ధరించి అనంతమైన వేగంతో కాంతిని వెదజల్లుతూ దూసుకెళ్తూ కాళకుడి గురుత్వశక్తిని నిర్వీర్యం చేశాడు. కాళకుడు కృష్ణవర్ణంలో ఉండి సమస్త కాంతిని శోషణం చేసుకుంటాడు. కాంతి ఏ మాత్రమూ ప్రతిబింబితం అవ్వదు. కావున, కాళకుడికి సమీపంగా వచ్చిన గణేశుడు మరియు మూషికం నిశ్చలితులై కృష్ణబిళంలోకి ప్రవేశించారు. కృష్ణబిళంలో నుంచి మంటలు ఎగుస్తున్నాయి. ఈ మంటలను నిరోధించడానికి నీటిని ప్రవహింపజేయాల్సి వచ్చింది గణేశుడికి. గణేశుడిప్పుడు కాళకుడిలో ఉన్నాడు. కాళకుడిలో అసంఖ్యాకమైన అగ్నిపర్వతాలను కనుగొన్నాడు గణేశుడు. ఈ అగ్నిపర్వతాలు సైతం నిప్పును చిమ్ముతూ మరణాంతకమైన విషపూరిత వాయువును మరియు కలుషిత జలాన్ని వెదజల్లుతున్నాయి. ఈ ప్రవాహం ఆగిపోతే అది ఘనీభవించి కఠినమైన శిలగా మారుతుందని గణేశుడికి అవగతమే.

గణేశుడు గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ కృష్ణబిళంలో లోపలకు దూసుకెళ్తున్నాడు. అక్కడ అసంఖ్యాక మంచు అగ్ని పర్వతాలను చూశాడు. అవి ఎంతో ఉత్తేజంగా శక్తిని నింపుకొని ఉన్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. కృష్ణబిళంలో ధూమకేతు, సప్తజిహ్వ, హుతాశ మరియు రోహితాశ్వ అను రూపాలలో అగ్నిని చూశాడు గణేశుడు. ఈ మంటలను ఆర్పడానికి జలప్రయోగం చేసిన అనంతరం అందులో నుంచి విడుదలవుతున్న జ్వాలను ఆకాశం వైపు వెళ్ళేలా చేశాడు. నక్షత్రాలతో, అంతరిక్షాలతో కూడుకున్న నలభై లక్షల సౌర వస్తువులను కనుగొన్నాడు గణేశుడు. మూషికం అగ్నిని చూసి ఈ విధంగా ప్రార్థించింది.

"అగ్నిమీళే పురోహితం యజ్ఞాయ దేవమృత్విజమ్
హోతారం రత్నధాతమం"

దేవతలలో ప్రథముడైన, ఉన్నతుడైన అగ్నికి నమస్కారము.

లోకకళ్యాణదాయునకు, సమస్త నివేదనల స్వీకర్తకు అభివాదములు.

"మహతేసతో విచరంత్యార్చమో దివి స్పృశంతి మహవ:"అని గణేశుడు ప్రార్థించాడు.

వేదమంత్ర పఠనం, శ్రవణం, మననం మనసును, శరీరాన్ని, ఆత్మను చైతన్యవంతం చేస్తాయని మూషికానికి తెలిసింది. కావునే, అది అగ్నిని ప్రార్థించింది.

అగ్నివలన ఏర్పడే అగ్నివలయాలు భూకంపాలకు, అగ్నిపర్వత విస్ఫోటనాలకు దారితీస్తాయి. ఈ అగ్ని లేదా ఈ చర్య ఆకాశగంగ అను నూతన శక్తిగా ఆవిర్భవిస్తుంది. ఇలా విడుదలైన శక్తి భూమిని సారవంతం చేస్తుంది. భూమిలో నీటి నిల్వలను పెంచుతుంది. ఈ నీరు వ్యవసాయానికి ఉపయోగపడుతుంది. అలాగే జీవజాల ఆవిర్భావానికి సైతం నీరు అవసరం. భూమిలో వాయువులను ఖనిజాలను పెంపొందించడంలో కూడా నీరు ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.

గణేశుడిని వైశేషిక స్వస్తికగా అవతరించమని ప్రార్థించింది మూషికం.

"ఇత: ఇదం ఇతి యత: దిస్యం లింగం" అని ఉచ్చరించాడు గణేశుడు. లఘిమ శక్తిని విడుదల చేస్తూ వివిధ అణుకదలికల ద్వారా వైశేషిక 'స్వస్తిక'ను విడుదల చేశాడు. అతిపెద్ద కాంతిగా మారింది 'స్వస్తిక'. కాళకుడి భారీకాయాన్ని పట్టి ఉంచే గురుత్వ బంధాన్ని చీల్చే, పేల్చే శక్తిని విడుదల చేసింది 'స్వస్తిక'. మూషికానికి ఇప్పుడు స్వస్తికలోని అణువు యొక్క చైతన్యశక్తి స్పష్టంగా అవగతమయ్యింది. అగ్నిపర్వతాల విస్ఫోటనం వలన అనేక వాయువులు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. ఈ వాయువులు రెండు చర్యలను జరుపుతున్నాయి. సానుకూలమైన వాతావరణాన్ని పెంపొందించి సంక్లిష్టమైన జీవజాలాన్ని ఉత్పన్నం చేస్తోంది అగ్ని. అగ్ని పర్వతాలు చిమ్ముతున్న ఆవిరి ఘనీభవించి సముద్రాలుగా మారుతుంది. తద్వారా ఏర్పడిన వెచ్చదనం మూలంగా జీవజాలం భూగ్రహం మీద ఆవిర్భవిస్తుంది. స్వస్తిక అగ్నిని ఎగువకు ఎగిసేలా చేస్తుంది. గాలిని వీచేలా చేస్తుంది, అణువును కదిలిస్తుంది. లిప్తపాటు కన్ననూ అత్యంత తక్కువ సమయంలోనే ఉపాణు పదార్థాలను సృష్టిస్తుంది.

కాళకుడిలో ఉండే కలుషిత జలం చల్లబడి శక్తిని విడుదల చేయడంలో అతి సరళమైన ఉదజని అనే అణువు రూపొందింది. దీంతో పాటు అనేక భారీ అణువులు సైతం ఏర్పడ్డాయి. ఈ అణువులు పరస్పరం అభిఘాతం చెంది ఏకీభవన ప్రక్రియను మొదలుపెడతాయి. ఏకీభవన ప్రక్రియ అంతమై తీరాలి. నక్షత్రాలు విస్ఫోటనం చెంది అసంఖ్యాక అణువులను విశ్వంలోకి విడుదల చేస్తాయి. ఈ అణువులే సృష్టికి మూలాధారాలు ఆ అణువుల వలనే గ్రహాలు, నక్షత్రాలు, ఉల్కలు, మరికొన్ని అంతరిక్ష ఘనీభవ పదార్థాలు ఏర్పడుతాయి.



F41 http://sivkishen.wikia.com/wiki/File:Victory_of_Ganesha.jpg

గణేశుడు గణేశ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ వక్రతుండాన్ని లేపి అత్యంత వేగంతో సాంద్ర తరంగానలను విడుదల చేసి కాళకుడు అనే కృష్ణబిళం నుంచి అగ్ని ఆకాశాన్ని, నక్షత్రాలను మరియు ఆకాశ గంగను వేరు చేసి ఆకాశంలోకి విసిరాడు. ఈ రకంగా కాళకుడిని నిర్వీర్యం చేశాడు. కాళకుడిని నిశ్చలతుల్ని చేసి ఆతనిపై 'అనిమా సిద్ధి'ని ప్రయోగించగా ఆతడు సూక్ష్మరూపిగా మారాడు. మరోసారి వక్రతుండాన్ని లేపి మరణాంతక విషపూరిత వాయువులను మరియు కలుషిత నీటిని స్వీకరించగా గణేశుడిో ఉదరం ఉబ్బింది. తన ఉదరంలో నిరంతరాయంగా భ్రమిస్తున్న మరణాంతక విషవాయువులను మరియు కలుషిత జలాన్ని జఠరాగ్నితో దహించివేశాడు గణేశుడు. దీంతో కాళకుడి శక్తి అంతరించిపోయింది.

ఇలా ఈ విషవాయువులను, కలుషితజలాన్ని తన ఉదరంలో నిర్బంధించడం మూలాన ఉదరం ఉబ్బగా 'లంబోదరుడు' అనే నామంతో గణేశుడిని పిలవసాగింది మూషికం.

తారకాసురుడు పలాయనం చిత్తగించడానికి ప్రయత్నిస్తున్నాడు. అది గమనించిన గణేశుడు ఆ అసురుని నిర్బందించాడు.

"నీవు పరమేశ్వర్బంధి కుమారుడివి కావు. పార్వతీదేవి గర్భబాహ్యాన జనించిన వాడవు. పార్వతి ఇంకను కన్యనే. బ్రహ్మ ఒసగిన వరం ప్రకారం నా మరణం శివపుత్రుడి చేతుల్లోనే జరగాలి. నన్ను చంపే అర్హత నీకు లేదు" అంటూ తన సైన్యంతో పాటు భీకర గర్జనలు చేస్తూ గణేశుడిపై దాడికి దిగాడు తారకసురుడు.

"బ్రహ్మ ఒసిగిన వరాన్ని సాకుగా తీసుకొని నీవు తప్పించుకోలేవు. నీవు మరణం నుంచి తప్పించుకోవచ్చేమోగానీ నా నిర్దయ శిక్ష నుంచి తప్పించుకోలేవు" అని నవ్వుతూ తారకాసురుడికి చెప్పాడు గణేశుడు. గణేశుడు, తారకాసురుల మధ్య భీకర పోరు కొనసాగుతుంది గణేశుడి ధాటికి అసురసైన్యం తట్టుకోలేక చెల్లాచెదరురైపోయింది. గొప్ప వీరులుగా ఖ్యాతి గాంచిన వారు సైతం అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని పారిపోయారు. తోడెవరూ లేక తారకాసురుడు ఒంటరివాడయ్యాడు. తాను కూడా తప్పించుకోడానికి విశ్వప్రయత్నాలు చేయగా గణేశుడు తన పాశంతో ఆతనిని బంధించి గిరగిరా గాలిలో తిప్పి నేలకేసికొట్టగా ఒంట్లో నరం నరం, కణం కణం దెబ్బతిని, నిర్వీర్యమై చలనరహితుడిగా పడి ఉన్నాడు తారకాసురుడు.

# 21. కైలాస శిఖర పర్వము

అదితెల్లవారు జామున  రెండుగంటల సమయం. బ్రహ్మమూహూర్తం  ఆరంబమైనది. బ్రహ్మమూహూర్తం ముందుగానే దేవహుతి నిద్రనుండి మేల్కొని కనులు తెరుస్తూనే తమ అరచేతులను చూచుకొని

"కరాగ్రే వసతే లక్ష్మి, కరమధ్యే సరస్వతి, కరమూలేతు గౌరీం తాం ప్రభాతే కర దర్శనం" అనే శ్లోకాన్ని మననం చేసికొని ముగ్గురు దేవేరిలను కుడి అరచేతిలో ఆవాహన జేసికొని కనులకద్దకొని

"సముద్ర వసనే దేవి పర్వతస్థనమండలే, విష్ణుపత్ని నమస్తుభ్యం, పాద స్పర్శం క్షమస్వమే" యను శ్లోకాన్ని మననం చేసుకొని భూమికి నమస్కరించిన తర్వాత పాదాలు భూమిపై మోపి భర్త వంక చూసింది.

ఆసమయంలో కర్దమ ప్రజాపతి పవిత్ర నదులను స్మరిస్తూ,  బ్రహ్మమనస్సు నుంచి ఉధ్భవించిన పరమపవిత్రమైన కైలాస మానస సరోవరంలో ప్రాతఃకాల స్నానని సిద్దమౌతున్నాడు.  దేవహుతి భర్తననుసరించినది. ప్రశాంతత, మనోనిగ్రహం, ఏకాగ్రత తో తలపైనుండి స్నానము ఆరంభించింది.

బ్రహ్మమూహూర్తం ముందుగానే స్నానం చేసి సూర్యోదయం వరకు జప, తపాది అనుష్ఠానములు చేయువారు నిష్ఠాగరిష్ఠులగు, సనాతన సదాచార సంపన్నులగుదుర లన్న విషయం దేవహుతి కి తెలుసు.

స్నానానంతరం సంప్రదాయదుస్తులు ధరించిధరించి మూఖాలంకరణ చేసికొని తిలకము, త్రిచూర్ణము, చందనము, మరేదయినను నుదుట ధరించి, ఆజ్ఞా చక్ర స్థానమగు భృకుటియందు పసుపుతో తయారు చేసిన కుంకుమ అలకరించుకొని, ముత్యాలమాల, పద్మాక్షమాల, సువర్ణమాల, కుశగ్రంధి మాలలు ధరించి దైవ ప్రార్థన చేయ సిద్దమయంది.

కర్దమ పరజాపతి స్నానానంతరం ఉతికి ఆరవేసిన పొడి వస్త్రములు ధరించి విభూది, తిలకము, త్రిచూర్ణము, చందనము, మరేదయినను నుదుట ధరించి మనసు భగవంతుని ఆరాధనలో లగ్నమగుటకు జింకచర్మ ఆసనంపై శుచిగా తూర్పుముఖముగా కూర్చొని మానవ జన్మనిచ్చినందులకు కృతజ్ఞతగా జన్మరాహిత్యము కొరకు దైవప్రార్థన చేయ సాగాడు.

దేవహుతి," ఓ పతిదేవా! ఈ పరమపవిత్రమైన కైలాస మానస సరోవరం గురించి తెలుసుకోవాలని ఉత్సహికంగా ఉన్నది" అని భర్తవంక చూస్తూ అడిగింది.



F42 http://sivkishen.wikia.com/wiki/File:Lake_Mansarova.jpg

కర్దమ ప్రజాపతి, "ఓ ప్రియ దేవహూతీ! *గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతినర్మదా, సింధు, కావేరి జలే స్మిన్ సన్నిధిం కురు...* . మానస సరోవరాన్ని తాకినా, స్నానామాచారించినా ,ఆ సరోవర జలాన్ని తాగిన వారికి శివలోక ప్రాప్తి కలుగుతుందని పురాణ వచనం.

మానస సరోవర పరిక్రమ మరో గొప్ప సాధన. మానస సరోవరంలో స్నానమాచరించి, పితృదేవతలకు తర్పణాలు వదలడం, సరోవరతీరంలో హోమం చేయడంవల్ల పితృ దేవతలకు ఉత్తమగతులు సంప్రాప్తిస్తాయి. ఈ సరస్సులోని నీటికి అద్భుత చికిత్సా గుణాలున్నాయని పెద్దలు చెబుతారు. అదేవిధంగా మానస సరోవరం దగ్గర దొరికే కొన్ని రాళ్ళు, 'ఓం' ఆకారంలో ఉంటుండటం విశేషం." అని విశదపరచాడు.

'ఓ మహారాణి సతరూపకు గారాల పట్టీ దేవహూతీ! శ్రద్ధగా విను. కైలాస పర్వత పాదపీఠంలో ఆగ్నేయం మూలమున సముద్ర మట్టానికి దాదాపు 15.060 అడుగులు ఎత్తులో 30.65°ఉత్తర అక్షాంశం 81.45°తూర్పు రేఖాంశంపై ఉన్నది. ఈ మానస సరోవరం మరో అద్భుతం. ఇది 410 km2 వైశాల్యం, 300 అడుగుల లోతు కలిగినది. ఈ సరస్సు స్వచ్ఛతకు నిలువుటద్దం. ప్రపంచంలో కెల్లా ఈ సరోవర జలం స్వచ్ఛమైనది, అత్యుత్త మైనదిగా ప్రతీక. స్వచ్ఛమైన ఈ సరోవరంలో తెల్లని హంసలు.అదనపు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అపురూప ప్రకృతి స్వరూపం. సమస్త లోకాలలో మానస సరోవరం వంటి పవిత్ర సరోవరం మరొకటి లేదన్నది వాస్తవం. ఈసరోవరం బ్రహ్మదేవుని మనస్సు నుంచి ఉద్భవించింది. అందుకే దీనిని గతంలో 'బ్రహ్మసరం' అని పిలిచేవారు. ఈ సరోవరాన్ని బ్రహ్మదేవుడు ఆదిదంపతులకోసం సృష్టించాడని పురాణ కథనం. ఈ మానస సరోవరం శక్తి పీఠాలలో ఒకటని కూడ చెప్పబడుతోంది.

మానస సరోవరానికి పది కిలోమీటర్ల దూరంలో 'రాక్షసతాల్' ఉంది. ఈ సరోవరాలకు గణిత శాస్త్రంలో దీనికి ఓ ప్రత్యేక అర్థం ఉంది. .మానస సరోవరం స్త్రీశక్తి. రాక్షసతాల్ పురుష శక్తి కి మూలము. దీని విశిష్టత వర్ణనాతీతం. కైలాస పర్వతం పైకప్పు మంచు కప్పిన విలువైన కంఠాభరణముగా కనిపిస్తుంది. దీని వైశ్యాలము 16,66 చదరపు మైళ్లు. నీటిని ఉత్పత్తి చేసే మంచు పర్వతం రాళ్ళమయం. దీని ఘన పరిమాణము 281.7 ఘనపు మైళ్ళు. గణిత శాస్త్రం ప్రకారం గంటకు 1 ఎకరాల (43,560 చదరపు అడుగుల) 1 అడుగు లోతు భూమి యొక్క విస్తీర్ణంలో విడుదలై 325.851 గాల్లన్ల లేదా 1,233 ఘన మీటర్ల పరిమాణము కైలాస మంచు పర్వతం నుంచిగానీ, కురిసే వర్షాల వల్లగానీ, ప్రవహించే అనేక నీటి ప్రవాహాల కలయిక వల్ల పెద్ద ప్రవాహంగా నీటి ఉత్పత్తి ధారవహకంగా విడుదల అవుతోంది. ఇది మానస సరోవరం ఎన్నో పవిత్రనదులకు పుట్టినిల్లు. అనేక నాగరికతలు, సాంప్రదాయాలు, వృత్తులు, జాతులతో అభివృద్ధిచెందడానికి అనుకూలమైన వాతావరణ పరిస్థితుల్ని సమకూరుస్తూ, సస్యశ్యామలం చేస్తూ, పారుతున్న ప్రశాంత, నిర్మల, గంభీర నీరదాలు. గంగా, బ్రహ్మపుత్ర, సట్లెజ్, ఇండస్, కార్నాలి, యార్గంగ్ త్సాంగ్పు వంటి అనేక మహానదులు. ఈ ప్రపంచానికి కైలాసం తండ్రిగా, మానస సరోవరం తల్లిగా ఉందని విశ్వాసం.

ఈ సరోవరం చెంతనే గంగను దివి నుంచి భువికి తెప్పించడానికి భగీరథుడు తీవ్రమైన తపస్సు చేశాడు.ఇక్కడ సతీదేవి కుడిహస్తం పడిందని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి. 51 శక్తిపీఠాలలో మానస సరోవరం కూడ ఒకటి.

మానససరోవరం నుంచి కైలాస పర్వతాన్ని చూడవచ్చు. కైలాసం మీదుగా సరస్సులోకి ఒక జ్యోతి ప్రవేశించటం ఇక్కడికి వచ్చిన చాలా మందికి అనుభవమే. మానస సరోవరానికి సమీపంలో కొలువుతీరిన ముక్తినాథ్ వద్ద 108 జలపాతాలు ప్రత్యేక్ష ఆకర్షణగా నిలుస్తాయి. దారి వెంబడి అందమైన హిమగిరులు, స్వచ్ఛమైన జలపాతాలు కనువిందు చేస్తూ ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అడుగుడుగునా అద్భుతమైన అనుభూతులు. మానస సరోవరం నుంచే కైలాస పర్వతం పరిక్రమ ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతం నుంచి భక్తులు పర్వతాలను అధిరోహించాల్సిందే. అది చేయలేనివారు గుర్రాల మీద కైలాస పర్వతానికి చేరుకోవాలి. కాలినడక చేస్తున్నంత సేపూ, పక్కగా బ్రహ్మపుత్రానది దర్శనమిస్తుంది. కైలాస యాత్రలో భక్తులకు అటు ఆధ్యాత్మికానందంతోపాటు, మానసికానందం కూడా సొంతమవుతుంది. అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలు; భక్తుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఓ పక్క విపరీతమైన చలి, ఇంకోపక్క అద్భుత ప్రకృతి సౌందర్యం వీక్షిస్తున్నామన్న భావన, ఇంకోపక్క సాక్షాత్తు ఆ మహాదేవుని ఆవాస స్థలం చూశామన్న ఆత్మసంతృప్తి మనల్ని అవ్యక్తమైన ఆనందానికి గురిచేస్తాయి.

మానస సరోవర ప్రాంతంలో ఎన్నో ఔషధ విలువలు ఉన్న మొక్కలు మనకు కనిపిస్తాయి. సౌగంధికా వన వర్ణనలో చెప్పబడిన 48 రకాల చెట్లు, పూలు, 11 రకాల పక్షులు, 13 రకాల జంతువులు, మున్నగువాని ఆస్వాదించు. ఈ వన సుంగందము అమోఘం. ఇవి 1. మందార - మందారచెట్లు 2. పారిజాత - పారిజాతవృక్షములు 3. సరళ - తెల్లతెగడచెట్లు 4. తమాల - కానుగచెట్లు 5. సాల - మద్దిచెట్లు 6. తాల - తాడిచెట్లు 7. తక్కోల - తక్కోలచెట్లు 8. కోవిదార - ఎర్రకాంచనచెట్లు 9. శిరీష - శిరీషపూలచెట్లు 10. అర్జున - తెల్లమద్దిచెట్లు 11. చూత - తియ్యమామిడిచెట్లు 12. కదంబ - కడిమిచెట్లు 13. నీప - మంకెన, కడిమి చెట్లు 14. నాగ - నాగమల్లి, సర్పగంధి చెట్లు 15. పున్నాగ - సురపొన్న చెట్లు 16. చంపక - సంపెంగ చెట్లు 17. పాటల - కలిగొట్టు చెట్లు 18. అశోక - అశోకవృక్షములు 19. వకుళ - పొగడచెట్లు 20. కుంద - మొల్ల 21. కురవక - ఎర్రగోరింటచెట్లు 22. కనకామ్ర - కనకాంబరముచెట్లు 23. శతపత్ర - తామర 24. కింశుక - మోదుగచెట్లు 25. ఏలా - ఏలక్కాయ చెట్లు 26. లవంగ - లవంగచెట్లు 27. మాలతీ - జాజి 28. మధూక - ఇప్పచెట్లు 29. మల్లికా - మల్లెచెట్లు 30. పనస - పనసచెట్లు 31. మాధవీ - మాదీఫలచెట్లు 32. 32. పూలగురివింద 33. కుటజ - కొండమల్లి 34. ఉదుంబర - అత్తి 35. మేడిచెట్టు36. అశ్వత్థ - రావిచెట్టు 37. ప్లక్ష - జువ్విచెట్లు 38. వట - మర్రిచెట్లు 39. హింగుళ - ఇంగువచెట్లు 40. భూర్జ - బూజపత్ర్త, కాగితపుచెట్లు 41. పూగ - పోకచెట్లు 42. జంబూ - నేరేడుచెట్లు 43. ఖర్జూర - ఖర్జూర, రాజపూగచెట్లు 44. ప్రియాళు - మోరటిచెట్లు 45. నారికేళ - కొబ్బరిచెట్లు 46. ఇంగుద - అందుగచెట్లు 47. వేణు - గారివెదురు 48. కీచక - బొంగువెదురుచెట్లు. అందమైన వివిధ రంగుల పక్షులు. ఇవి 1. కలకంఠ - కోకిలలు 2. కాలకంఠ - నెమళ్ళు 3. కలవింక - పావురములు 4. రాజకీర - రామచిలుకలు 5. మత్తమధుకర - మదించిన తుమ్మెదలు 6.కలహంస-

రాయంచ 7. కారండవ - కొక్కిరాలు 8. సారస బెగ్గురుపక్షులు 9. చక్ర - చక్రవాకపక్షులు 10. బక - కొంగలు 11. జలకుక్కుట నీటికోళ్ళు. మహదానందభరిత జంతువులు. ఇవి 1. సింహా - సింహములు 2. తరక్షు - సివంగి 3. శల్య - ముళ్ళపందులు 4. గవయ - అడవిదున్నలు 5. శరభ - శరభమృగములు 6. శాఖామృగ - కోతులు 7. వరాహా - అడవిపందులు 8. వ్యాఘ్ర - పెద్దపులులు 9.-కుర్కుర - కుక్కలు 10. రురు - నల్లచారల దుప్పులు 11. మహిష - అడవిదున్నలు, ఎనుబోతులు 12. వృక - తోడేళ్ళు 13. సారంగ - లేళ్ళు.

శ్రద్ధగా విను. ఈ పవిత్ర మానస సరోవర ప్రకృతి ఎలా "శివోహం శివోహం" అన్న శ్రేష్ఠమైన, అద్భుతమైన, ప్రతిధ్వని అజ్ఞాన తిమిరాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించే దివ్వెలు వెల్లివిరిసిన వేదాంత శాస్త్ర సాక్ష్యం. అఖండమయిన ఆచార, విచార, ఉపదేశ, ఆధ్యాత్మ, తత్వజ్ఞానముల విచారముల భాండాగారమే."

దేవహూతి భక్తి తో శివుడికి ప్రార్థన చేసింది.

ఓం నమః శివాయ
హరహరమహాదేవ శంభో శంకర!!
మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందార ముఖ్య బహుపుష్ప సుపూజితాయ
తస్మై మ కారాయ నమః శివాయ!!!

దేవహూతి ఒక్కసారి కైలాస పర్వతం పైన ఆకాశాన్నిచూసి, దేవహూతి అమిత ఆనందభరితురాలై, "ఓ పతిదేవా! ఈ అమితాసక్తికరమైన విశ్వం గురించి, మరియు సమస్త విశ్వవానికి కేంద్రకంగా నిలిచి ఉన్న విశ్వ శక్తి గురించితెలుసుకోవాలని ఔత్సాహికముంగా ఉన్నది." అని భర్తవంక చూస్తూ కోరింది.

'ఓ బ్రహ్మావర్త' చక్రవర్తి స్వయంభువ మనువకు గారాల కుమార్తె దేవహూతీ! విను. ఋగ్వేదంలోని 10.121 మంత్రము బ్రహ్మాండం గురించి వివరిస్తుంది. ఋగ్వేదంలోని 3-023-04 మంత్రము కైలాస పర్వతాన్ని విశ్వపిడి మరియు ప్రపంచ స్తంభంగా మరియు ప్రపంచ వృక్షంగా విశ్వవానికి కేంద్రకంగా నిలిచి ఉన్న విశ్వశక్తి ని మేరు, సుమేరు, సుషుమ్న, హేమాద్రి, దేవ పర్వత, గాన పర్వత, రజతాద్రి మరియు రత్నసాను అనునవి కైలాస పర్వతానికి పర్యాయ పదాల అభివర్ణించాయి వేదాలు.

"ఓ దక్షప్రజాపతి సామ్రాజ్ఞి ప్రసూతికి అక్కదేవహూతీ! కైలాస పర్వతం ఒక అద్భుత చతుర్ముఖ త్రిభుజాకారం మొత్తం శతసూక్ష్మ త్రిభూజాకారాలతో మహాజటిలంగా నిర్మించబడి ఉన్నదని ఇటీవల కాలంలో రష్యన్లు ఒనర్చిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

కైలాస పర్వతం సమస్త ప్రపంచానికి కేంద్రకంగా Google Maps మరియు NASA చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అతి నిగూఢమైన శిఖరాలను ఉపగ్రహ చిత్రాలు సైతం బంధించలేకపోయాయి.చైనాలో విశ్వజనీనమైన దశసుందర మహాపర్వతాలలో ఇది ప్రముఖమైనదని ప్రపంచ ప్రజలు భావన. ఈజిప్టులో సమచతుర్ముఖ త్రిభజాకార పర్వతాలను పోలి ఉంటుంది కైలాస పర్వతం. మంచుతో కప్పబడిన దీని శిఖరము దేదీప్యమానంగా మెరుస్తూ కనువిందు చేస్తోంది. ఇది సర్వోత్కృష్టమైన బ్రహ్మోన్నత సూక్ష్మ ఆయస్కాంత శక్తులను కలిగి ఉంటుంది.

"ఓ ప్రజాపతి రుచి భార్య అకుటికి చెల్లెలా! ఋగ్వేదము ఒక అద్భుత ఖగోళ శాస్త్ర పరిజ్ఞానము. మేధస్సుకు అర్థంకాని ఎన్నో సృష్టి విజ్ఞాన రహస్యాలు తెలుపబడిన విజ్ఞాన భాండాగారము. ఈ భువన భువనాంతరాళలో విశ్వశక్తి యొక్క అస్థిత్వం ఉన్నది అని తెలిపేదిఋగ్వేద మంత్రం 3.23.4 .ఈ విశ్వశక్తి నక్షత్రాలు, నక్షత్రమండలాలు, గ్రహాలు సమస్త అణువుల మధ్య బంధనశక్తిగా నిలుస్తుంది. కైలాస పర్వతంలో మాదిరిగానే మానవశరీరంలో ప్రకటాప్రకటిత అజరామర శక్తులు రెండూ ఉన్నాయి. పృథ్వికి సూర్యచంద్రుల మాదిరిగా మనిషికి నేత్రాలు ఉన్నాయి. నాసికా రంధ్రాలలో ఒకటి ప్రాణవాయువును స్వీకరిస్తుంది. మరొకటి అపానవాయువు వదిలిపెడుతుంది. ఈ చర్యలు అసంకల్పితంగా జరుగుతూ విశ్వశక్తికి తులనాత్మకంగా ఉన్నాయి. ఋగ్వేద సూక్తం 10.129 విశ్వం గురించి ప్రార్థన అందిస్తుంది. ఋగ్వేద సూక్తం 1.164. 1 ఈ విశ్వం మొత్తం మరియు గ్రహాలన్నీ అండాకార కక్ష్యలలో నిరంతరం పరిభ్రమించుచున్నవి అని ఘోషించుచున్నది. అలాగే గ్రహాలన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. సూర్యుడే జగత్తులోని అన్ని గ్రహాలను నడిపించుచున్నాడు, సూర్య భగవానుడు ఉదయం వేళ బ్రహ్మ రూపంగాను, మధ్యాహ్నం ఈశ్వరుని గాను, సాయంత్రం విష్ణు రూపుడిగా ఉంటాడు. త్రిసంధ్యలలో మనం సూర్య దేవునిని ప్రార్థిస్తే త్రిమూర్తులకు పూజలు చేసినంత ఫలితం ఉంటుంది.

విశ్వంలో దాదాపు 100 లక్ష కోట్ల పాలపుంతలు ఉన్నాయి. ఇవి ప్రధానంగా మూడు రకాలు: వర్తులాకార, సర్పిలాకార మరియు అనాకార. భూమికి సమీపంగా అంటే 180.000 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న అతిపెద్ద పాలపుంత ఓ ఆకాశవీధి.. భూమిపై నుండి రాత్రివేళ, ఒక వేకాంతిపట్టీగా దర్శనం ఇస్తుంది. ఇందులో కనీసం ఓ కోటి నక్షత్ర కుటుంబాలూ వున్నాయి, అంతర నక్షత్ర యానకం ఐన వాయువు మరియు అంతరిక్ష ధూళి మరియు చీకటి పదార్థం గలవు. ఈ పాలపుంత మానవాళికొరకు ప్రాముఖ్యతను కలిగి వున్నది, కారణం మనం నివశిస్తున్న భూమి ఈ పాలపుంతలో వుండడమే. సూర్యుడు కూడా స్వయంగా ఒక అపసవ్య దిశలో తన చుట్టూ తాను తిరుగుతూనే ఈ పాలపుంతలో పరిభ్రమి స్తున్నాడు. సూర్యుడు మరియు మొత్తం సౌర వ్యవస్థ కక్ష్యలు పాలపుంత కేంద్రం చుట్టూ గంటకు 828,000 కిలోమీటర్ల వేగంతో తిరుగుతూ ఉంటుంది.

కైలాస పర్వతం  సమస్త ప్రపంచానికి కేంద్రకంగా Google Maps మరియు  NASA  చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అతి నిగూఢమైన శిఖరాలను ఉపగ్రహ చిత్రాలు సైతం బంధించలేకపోయాయి.చైనాలో విశ్వజనీనమైన దశసుందర మహాపర్వతాలలో ఇది ప్రముఖమైనదని ప్రపంచ ప్రజలు భావన. ఈజిప్టులో సమచతుర్ముఖ త్రిభజాకార పర్వతాలను పోలి ఉంటుంది కైలాస పర్వతం. మంచుతో కప్పబడిన దీని శిఖరము దేదీప్యమానంగా మెరుస్తూ కనువిందు చేస్తోంది. ఇది సర్వోత్కృష్టమైన బ్రహ్మోన్నత సూక్ష్మ ఆయస్కాంత శక్తులను కలిగి ఉంటుంది.




F43 http://sivkishen.wikia.com/wiki/File:The_Universe.jpg

‘ ‘ఓ ప్రజాపతి రుచి భార్య అకుటికి చెల్లెలా! ఋగ్వేదము ఒక అద్భుత ఖగోళ శాస్త్ర పరిజ్ఞానము. మేధస్సుకు అర్థంకాని ఎన్నో సృష్టి విజ్ఞాన రహస్యాలు తెలుపబడిన విజ్ఞాన భాండాగారము. ఈ భువన భువనాంతరాళలో విశ్వశక్తి యొక్క అస్థిత్వం ఉన్నది అని తెలిపేదిఋగ్వేద మంత్రం **3.23.4** .ఈ విశ్వశక్తి నక్షత్రాలు, నక్షత్రమండలాలు, గ్రహాలు సమస్త అణువుల మధ్య బంధనశక్తిగా నిలుస్తుంది. కైలాస పర్వతంలో మాదిరిగానే మానవశరీరంలో ప్రకటాప్రకటిత అజరామర శక్తులు రెండూ ఉన్నాయి. పృధ్వికి సూర్యచంద్రుల మాదిరిగా మనిషికి నేత్రాలు ఉన్నాయి. నాసికా రంధ్రాలలో ఒకటి ప్రాణవాయువును స్వీకరిస్తుంది. మరొకటి అపానవాయువు వదిలిపెడుతుంది. ఈ చర్యలు అసంకల్పితంగా జరుగుతూ విశ్వశక్తికి తులనాత్మకంగా ఉన్నాయి. ఋగ్వేద సూక్తం **10.129** విశ్వం గురించి ప్రార్థన అందిస్తుంది. ఋగ్వేద సూక్తం **1.164. 1** ఈ విశ్వం మొత్తం మరియు గ్రహాలన్నీ అండాకార కక్ష్యలలో నిరంతరం పరిభ్రమించుచున్నవి అని ఘోషించుచున్నది. అలాగే గ్రహాలన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. సూర్యుడే జగత్తులోని అన్ని గ్రహాలను నడిపించుచున్నాడు, సూర్య భగవానుడు ఉదయం వేళ బ్రహ్మ రూపంగాను, మధ్యాహ్నం ఈశ్వరుని గాను, సాయంత్రం విష్ణు రూపుడిగా ఉంటాడు. త్రిసంధ్యలలో మనం సూర్య దేవునిని ప్రార్థిస్తే త్రిమూర్తులకు పూజలు చేసినంత ఫలితం ఉంటుంది.

విశ్వంలో దాదాపు **100** లక్ష కోట్ల పాలపుంతలు ఉన్నాయి. ఇవి ప్రధానంగా మూడు రకాలు: వర్తులాకార, సర్పిలాకార మరియు అనాకార. భూమికి సమీపంగా అంటే **180.000** కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న అతిపెద్ద పాలపుంత ఓ ఆకాశవీధి.. భూమిపై నుండి రాత్రివేళ, ఒక వేకాంతిపట్టీగా దర్శనం ఇస్తుంది. ఇందులో కనీసం ఓ కోటి నక్షత్ర కుటుంబాలూ వున్నాయి, అంతర నక్షత్ర యానకం ఐన వాయువు మరియు అంతరిక్ష ధూళి మరియు చీకటి పదార్థం గలవు. ఈ పాలపుంత మానవాళికొరకు ప్రాముఖ్యతను కలిగి వున్నది, కారణం మనం నివశిస్తున్న భూమి ఈ పాలపుంతలో వుండడమే. సూర్యుడు కూడా స్వయంగా ఒక అపసవ్య దిశలో తన చుట్టూ తాను తిరుగుతూనే ఈ పాలపుంతలో పరిభ్రమి స్తున్నాడు. సూర్యుడు మరియు మొత్తం సౌర వ్యవస్థ కక్ష్యలు పాలపుంత కేంద్రం చుట్టూ గంటకు **828,000** కిలోమీటర్ల వేగంతో తిరుగుతూ ఉంటాయి. ఆకాశంలో మనకు కనిపించే కోటానుకోట్ల నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు మొదలయిన అంతరిక్ష పదార్థాల సముదాయమునే విశ్వము అంటాం. విశ్వం లోని ప్రతీ అణువు కణాలతోను, కొన్ని శక్తులతోను ఏర్పడింది. అంతరిక్షం, కాలం, అన్ని రూపాల పదార్థం, బలం, మరియు గతి, మరియు భౌతిక నియమాలు, స్థిరాంకాలు వీటిని నియంత్రిస్తూ వుంటాయి. విశ్వం అనే పదానికి 'జగత్తు', 'ప్రపంచం' మరియు 'ప్రకృతి' అనే అర్థాలూ వున్నాయి. గురుత్వాకర్షణ శక్తి, విద్యుదయస్కాంత శక్తి, కేంద్రక శక్తి, అనంత శక్తి మరియు ఇతరములు. విశ్వంలో గల బలాలు. అంతరిక్షం, కాలం, పాలపుంతలు, నిహారికలు, కాలబిలములు, క్వాజార్లు, సౌర మండలములు మరియు ఇతరములు విశ్వంలో గల పదార్థాలు. పదార్థానికి మూలకణాలు అయిన పరమాణువులు. వీటిని పట్టివుంచేవి విశ్వంలోని శక్తులు".

"ఓ ప్రియవ్రత చక్రవర్తికి ముద్దుల సోదరి దేవహుతీ! విను. ఈవిశ్వంలోని పదార్థం అంతా కలిపితే, వాయుపదార్థం**4** శాతం మాత్రమే ఉంది. మరి మిగిలిన ఈ **96** శాతం పదార్థంలో **70** శాతం శక్తి రూపంలోనూ, **26** శాతం పదార్థ రూపంలోనూ ఉంది. ఈ అగోచర శక్తిని "కృష్ణ శక్తి" అన్నారు. అగోచర పదార్థాన్ని "కృష్ణ పదార్థం" అన్నారు. ఇవి విద్యుదయస్కాంత శక్తిని ప్రసరించవు గనుక అవి మన కంటికి ఏ విధంగానూ కనిపించవు. వాటి గురుత్వాకర్షణ శక్తి ద్వారా మాత్రమే మనం వాటిని గుర్తించగలం. క్వార్కులు, లేవుటానులు పరమాణు నిర్మాణంలో పాల్గొంటాయి. బాసనులు ప్రాథమిక శక్తులకు అనుబంధంగా ఉంటూ వాటినుండి శక్తిని ఇతర ప్రాథమిక కణాలకు చేరవేస్తూ ఉంటాయి. అంటే పదార్థం శక్తిగా, శక్తి పదార్థంగా మారడానికి ఈ బాసనులు తోడ్పడతాయన్నమాట. బలమైన శక్తితో ఇచ్చిపుచ్చుకునేవి గ్లువోనులు. ఇవి ఎనిమిది రకాలు. విద్యుదయస్కాంత శక్తితో ఇచ్చిపుచ్చుకునేవి కాంతి అణువులు. గురుత్వాకర్షణ శక్తిని మోసుకుపోయేవి గ్రావిట్రానులు. పరమాణు భాగాలైన ధనాత్మక ప్రోటానులు, తటస్థాత్మిక న్యూట్రాను పదార్థాల వంటివన్నీ ఈ ప్రాథమిక కణాల కలయికతో ఏర్పడినవే. ఈ మొత్తం ప్రాథమిక కణాలను ఒకదానితో ఒకటి కలిపి ఉంచే ఒక విశ్వ శక్తి ఉంది."

"ఓ ఉత్తనపద చక్రవర్తికి గారాల సోదరిదేవహుతీ! విను. సాధారణంగా ఏ పాలపుంతలోనైనా కోటానుకోట్ల నక్షత్రాలు ఉంటాయి. ప్రతీ నక్షత్రానికి ఒక సౌరకుటుంబం ఉంటుంది. ప్రతీ సౌరకుటుంబంలో ఒక భూగ్రహం ఉంటుంది. ప్రతీ భూగ్రహం నడిబొడ్డున కైలాస పర్వతం ఉంటుంది.. **ఏనుగు వంటి చిదాకాశ మేరు పర్వతానికి ఒక చిన్న చీమలా** ప్రతిరూపంగా ఉంటుంది. ఈ కైలాస పర్వతం నీటిని ఉత్పత్తి చేసే మంచు పర్వత రాళ్ళమయం. ఇదిసౌరశక్తిని చిలికే అయస్కాంత ఆకర్షణ స్థూల రూప కవ్వముగా ఆకర్షణ విశ్వసౌరశక్తి ద్వారా ఈ భూగోళం తన చుట్టూ తను తిరగటంవల్ల వచ్చేవి పగలు, రాత్రి ప్రసాదిస్తుంది. ఈ కైలాస పర్వతం విశ్వసౌరశక్తితో నెలవుండి, లక్షలాది కోట్లు గాలన్ల నీటిని ఉత్పత్తితో నిరంతరము పారుతున్న ప్రశాంత, నిర్మల, గంభీర మహానదులతో కోటాని కోట్ల జీవాలమనుగడకు, అనేక నాగరికతలు, సాంప్రదాయాలు, వృత్తులు, జాతులతో అభివృద్ధిచెందడానికి వాయు,అగ్ని,, జలం ఇస్తూ, అనుకూల మైన వాతావరణ పరిస్థితుల్ని సమ కూరుస్తూ, భూగ్రహన్ని సస్యశ్యామలం చేస్తోంది."

"ఓ పతిదేవా! ఈ ఖగోళ శాస్త్ర పరిజ్ఞానము అద్భుతము! ఒక్కసారిగా వాళజ్ఞాన తిమిరాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించి చైతన్యవంతం చేస్తోంది. కైలాస పర్వతం విశ్వ కేంద్రమని విసదీకరిస్తున్న భూ శ్లోకాలు గురించి కూడా తెలుసుకోవాలని ఔత్సాహికముంగా ఉన్నది." అని భర్తవంక చూస్తూ కోరింది.

భూమి సూర్యుని చుట్టూ గంటకు 67,000 మైళ్ళ వేగంతో తిరుగుతోంది, చిదాకశ మేరు పర్వత కైలాస పర్వతం ఇరుసు యొక్క నిరంతర అయస్కాంత ఆకర్షణ శక్తి 5.981024 కే.జిల బరువుగల భూమిని గిర్రున తిరిగే బొంగరంలాగా పడమరన నుండి తూర్పుకు గంటకు 1000 మైళ్ళ వేగంతో అపసవ్యంగా తిరగటానికి విశ్వశక్తిని ప్రసాదిస్తుంది. ఇలాగ తిరగటంవల్ల వచ్చేవి పగలు, రాత్రి, ఈ భూగోళం తన చుట్టూ తను తిరగడానికి పట్టే సమయం కంటే అది సూర్యుని చుట్టూ ఒకసారి భ్రమించడానికి పట్టే సమయం సుమారు 366.26 రెట్లు. ఈ సమయాన్ని సంవత్సరం అంటారు, ఇది 365.26 రోజులకి సమానం. భూమి యొక్క కక్ష్య తిరుగుతూ 23.4ళీ లంబంగా గ్రహ మార్గం వైపు వంగి ఉంటుంది. దీనివల్ల భూ గ్రహంపై కాలాలు ఏర్పడతాయి, ఇవి సంవత్సరం పొడుగునా మారుతూ ఉంటాయి.దీనివల్ల భూ గ్రహంపై కాలాలు ఏర్పడు తున్నాయి, ఇవి సంవత్సరం పొడుగునా మారుతూ ఉంటాయి అన్న వాస్తవాన్ని ఋగ్వేదము భూసూక్తము 5.84.1 నిర్ధారిస్తోంది,

భూమికి ఉపగ్రహమైన చంద్రుడు, సూర్యుని నుంచీ వెలుగు పొందుతూ చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. తన మాతృగ్రహం భూమి చుట్టూ తిరుగుచున్నాడు. ఖగోళశాస్త్రం ప్రకారం అమావాస్య నాడు సూర్యచంద్రులు కలిసి ఉంటారు. సూర్యుని యొక్క కాంతిలో మిళితమైపోవడం వల్ల ఆరోజు చంద్రుడు కనబడడు. పగలు సూర్యుడు కనిపిస్తాడు. కాని రాత్రి కనబడడు. సూర్యచంద్రులు తమ స్వస్వరూపములను వదలి ఒకదానిలోనొకటి ఐక్యమై అదృశ్యమైపోయే అర్ధరాత్రి సమయం లింగోద్భవ కాలం. అది కూడా చతుర్దశి వెళ్ళిపోతూ అమావాస్య మొదలయ్యే క్షణాలలో. అంటే లయం కాబోయే క్షణాలలో కొద్దిగా ఒక సన్నని చంద్రరేఖ ఉంటుంది. దీనిని సూచిస్తూనే పరమశివుడు సన్నని చంద్రరేఖను శిరస్సున ధరిస్తాడు. "కిశోర చంద్రశేఖరే ... " అని కదా శివతాండవస్తోత్ర ప్రస్తుతి.

అలాగే భూమి కూడా తన పితృగ్రహం ఐన స్వయంప్రకాశకమైన సూర్యుని చుట్టూ తిరుగుచున్నది .(ఋగ్వేదం 10.189.1). నిజానికి సూర్యుడు ఉదయించడు, అస్తమించడు.(ఐతరేయ బ్రాహ్మణం 14.6). బ్రహ్మాండం మధ్యలో భూగోళం ఆకాశంలో నిలిచి ఉన్నది అని సూర్యసిద్ధాంతంలో ఉంది (సూర్యసిద్ధాంతం 12.32). భూమ్యాకర్షణ శక్తి వల్ల భూమిని అంటిపెట్టుకుని ఉన్న వాయువులతో నిండి ఉన్న పొర. భూమిని ఆవరించి ఉన్న ఈ పొరలో సుమరుగా 78.08- నత్రజని, 20.95- ఆమ్లజని, 0.93- ఆర్గాన్, 0.038- కార్బన్ డై ఆక్సైడ్ , అటూఇటుగా ఒక శాతం నీటి ఆవిరి మరియు అతిస్వల్ప పరిమాణాలలో ఇతర వాయువులు ఉన్నాయి. ఈ వాయువుల కలయికను సాధారణంగా గాలి అని పిలుస్తారు. భూమిపైన ఉన్న జీవరాసులను అతినీలలోహిత కిరణాల బారినుండి కాపాడటానికి మరియూ పగలు/రాత్రుల ఉష్ణోగ్రతలను విపరీతమైన హెచ్చుతగ్గులకు లోనవకుండా చూడాటానికి ఈ వాతావరణం ఎంతయినా అవసరం. మరి ఇలాంటి భూమి పరిరక్షణ కైలాస పర్వత విశ్వశక్తి చేస్తోంది.

ఋగ్వేద శ్లోకం 1-164-11 కల్ప గణిత శాస్త్రానికి సంబంధించినది. అందులో నందిస్వారని నందిశ్వరుని నాలుగు కొమ్ములు, మూడు పాదాలను, రెండు తలలు మరియు ఏడు చేతుల మొత్తం ఈనాలుగు యుగాల కల్ప వయస్సు 4.320.000.000 సంవత్సరాలగా పేర్కొంది. దీనిలో 1/10 కలియుగం వయస్సు. కలియుగం యొక్క రెండు సార్లు ద్వాపర యుగం వయస్సు. కలియుగం యొక్క మూడుసార్లు త్రేతా యుగం వయస్సు.కలియుగం యొక్కనాలుగు సార్లు సత్య యుగం వయస్సు."

దేవహుతి సంతోషంగా భర్తవంక చూస్తూ, "ఓ నా ప్రాణనాధా! మేరు పర్వతం గురుంచి తెలుసుకోవాలని ఆసక్తిగాఉన్నది. దయచేసి వివరించండి." అని అడిగింది.

కర్దమ ప్రజాపతి తన భార్య ఆసక్తిగా చూస్తూ, సంతోషంగా ఇలా తన వివవరణ ప్రారంభించాడు,"ఓ మహర్షి భృగువునకు అత్తయ్య దేవహుతీ! జాగ్రతగా విను. కర్దమ ప్రజాపతి తన భార్య ఆసక్తిగా చూస్తూ, సంతోషంగా ఇలా తన వివవరణ ప్రారంభించాడు, "నా ప్రియమైన భార్యామణీ! జాగ్రతగా విను. మేరు పర్వతం విశ్వానికి నడిబొడ్డున వున్న ఓ ఘనమైన గురుత్వాకర్షక వర్తుల విధానం,

ఈ పర్వతం నిరంతర సౌరశక్తిని చిలికే అయస్కాంత ఆకర్షణ స్థూల రూప కవ్వము. ఇది ఆకర్షణ శక్తి ద్వారా మొత్తం ఆకాశంలో పరిభ్రమిస్తూ ఉంటుంది.విశ్వాన్నినిరంతరం ఆకర్షణ శక్తితో గిర్రున పరిభ్రమణంచేసే సౌరశక్తిని ప్రసాదిస్తుంది. విశ్వం మధ్యన నెలవుండి 84,000 యోజనాల ఎత్తుంది.ఈ మేరు పర్వతం లక్ష యోజనాల పొడవు. ఈ పర్వతం పైభాగములో ముప్పై రెండు వేల యోజనాలు వైశాల్యం, పదహారువేలు యోజనాలు కింద వైశాల్యం. కింద వైశాల్యం తక్కువ, పైన వైశాల్యం ఎక్కువ. పదహారు వేల యోజనాలతో లోపల కూడా ఉంది. అంత విస్తీర్ణముతో పదహారు వేల యోజనాల లోతు వెడల్పుతో అంతర్భూమిలో ఉంది. ఉత్తర భాగములో మూడు పర్వతాలు ఉన్నాయి. ఇవి నీలః శ్వేతః శృఙ్గవ. ఒక్కో పర్వతం ఒక్కో వర్షానికి(రమ్యకహిరణ్మయకురూణాం) సరిహద్దు. ఇవి తూర్పు దిక్కు వైశాల్యం ఉండి విస్తరించాయి. ఉప్పు సముద్రానికి ఆ పక్కా ఎపక్కా వ్యాపించాయి. ఒక్కో పర్వతం తన పూర్వ పర్వతం కంటే పది రెట్లు ఎక్కువ విస్తీర్ణం. పూర్వభాగములో, ఇంకో మూడు పర్వతాలు ఉన్నాయి. మాల్యవత్ గంధమాధనం అవానలం అనే పర్వతాలు పేరు పొందాయి. ఇవి కేతుమాల భద్రాశ్వ వర్షానికి హద్దులు. మరియొక నాలుగు పర్వతాలు. పదివేల యోజనాల ఎత్తూ వెడల్పు ఉన్నవై మేరు పర్వతానికి ఉన్నాయి. మన్దరో మేరుమన్దరః సుపార్శ్వః కుముద. ఈ నాలుగు పర్వతములలో ఒక్కో పర్వతానికి గుర్తుగా ఒక్కో మహా వృక్షములు ఉన్నాయి. మామిడిత్ర జంబూ కదంబం న్యగ్రోధ (మఱ్ఱి). ఈ నాలుగు మహావృక్షాలూ పర్వతానికి జండాలులా ఉన్నాయి. పదకొండు వేల యోజనాల ఎత్తుతో, ఒక్కో కొమ్మ వైశాల్యం వంద యోజనాలు. అలాగే ఈ నాలుగు చెట్లూ నాలుగు నదులతో బాటు నాలుగు ఉద్యాన వనాలున్నాయి. అవి నందనం చైత్రరథం వైభ్రాజకం సర్వతోభద్రం!

"ఓ అత్రి మహర్షికి అత్తయ్య దేవహూతీ! విను.ఈ ఉద్యానవనములలో దేవతలతో చుట్టబడి దేవతా స్త్రీలూ వారి భర్తలూ వినోదములతో కాలం గడుపుతారు మందర పర్వతం మీద ఉన్న చెట్టు పేరు మామిడి. పదకొండు వందల యోజనాల ఎత్తులో ఉంటుంది. అంత ఎత్తుకు తగ్గట్టుగా ఒక్కో పండూ ఒక్కో పర్వత శిఖరములా ఉంటుంది. అవి ఎంతో తీయగా ఉంటాయి. ఆ మామిడి పళ్ళ రసం పర్వత ప్రాంతములో ప్రవహించింది, అలా ప్రవహించి ఎరుపు రంగు నీరులా మారి అరుణోద అనే పేరు వచ్చింది. మందర గిరి శిఖరం నుంచి ఈ నది పడి తూర్పు దిక్కుగా ప్రవహించి ఇలావృతాన్ని తడిపేస్తుంది. ఇలా చుట్టూ ఉన్న పర్వతాలతో మేరుపర్వతం అగ్ని జ్వాలలతో ఆవరించి ఉన్నట్లుగా ప్రకాశిస్తూ ఉంటుంది. మేరుపర్వతంపైన శిఖరాగ్ర బిందువు వద్దనుండంవల్ల ఒకరికొకరు కలిసిపోయి ఉంటారు విష్ణువు ఆదిత్యులలో అనన్యుడు. శివుడు మారుతుల్లో అనన్యుడు. స్థూల రూపం. అది బంగారు పర్వతం.

సప్త ద్వీపాలు ఏడు. అవి జంబూ, ప్లక్ష, శాల్మల, కుశ, క్రౌంచ, శాక, పుష్కరము. జంబూద్వీపము పద్మకర్ణికలాగా భాసిస్తుంది. జంబూద్వీపానికి నడుమ "మేరు పర్వతం' ఉంది. మేరు పర్వతం నకు నలువైపులా నవ వర్షములు అను భారతవర్షము, కింపురుషవర్షము, హరివర్షము, కేతు మూల వర్షము, భద్రాశ్వవర్షము, ఇలావృత వర్షము, రమ్యకవర్షము, హిరణ్మయ వర్షము మరియు కురువర్షము ఉన్నాయి. జంబుద్వీపము అంటే తూర్పు, పడమరలలో సముద్రాలు రెండు చొచ్చుకుని ఉన్నాయి. అందు రత్ననిధులైన అరుకుల పర్వతములు ఉన్నాయి. అవి హిమవంతం, హేమకూటం, నిషిధం, నీలం, మేరువు, శృంగవంతం. నీల నిషిధముల నడుమ ఉన్న వర్తులాకార సువర్ణమయ ప్రదేశం మేరువు అని పిలువబడుతుంది. దీని వైశాల్యం తొంభైవేల యోజనములు.

మేరువుకు తూర్పున వేయి యోజనముల మాల్యవంతం అనే పర్వతమున్నది. నీలపర్వతం, నిషిధపర్వతం మధ్యన పడమట ఎంత పొడవు ఉన్నదో అంత పొడవున తూర్పుగా గంధమాధన పర్వతం ఉన్నది. మేరువుకు ఉత్తరముగా శ్వేతపర్వతం ఉన్నది. తూర్పున అనంతపర్వతం, దక్షిణమున పీత (పసుపు వర్ణం)పర్వతం, పడమట కృష్ణపర్వతం ఉంది. మేరువు మీద తూర్పున శ్వేతపర్వతాన్ని చూస్తూ అమరావతి నగరం ఉ ంది. అష్ట దిక్కుల అందు దిక్పాలకులు ఉన్నారు. ఆ పర్వతములు కదంబ, జంబూ, పిప్పల, వట వృక్షములతో శోభిల్లుతూంటాయి. దీనికి కేసరాలవంటి పర్వతాలు సితాంభం, కుముద్వంతం, మాల్యవంతం మొదలుగునవి ఉన్నాయి.

మేరువుకు తూర్పున ఉప్పుసముద్రం నడుమ జలములో విష్ణుతేజస్సుతో వెలిగే విష్ణులోకం ఉంది. మేరువుకు తూర్పున ఉన్న క్షీరాబ్ధి మధ్యలో విశ్ణువు లక్ష్మీ సమేతుడై ఉండి హస్తదర్శనం మాత్రమే ఇస్తాడు. మేరువుకు తూర్పున పాలకడలి నడుమ శ్వేతద్వీపమందు విష్ణువు శిరస్సు చేత పంచకాల పూజలు అందుకుంటాడు. మేరువుకు పడమట ఘృత సముద్రముకు నడుమ ఉన్న గోవర్ధన గిరిలో దివ్యధేనువులు ఉంటాయి. అక్కడ విష్ణువు కామరూపుడై ప్రకాశిస్తుంటాడు. ఈ మేరువుకు పైభాగాన **14** వేల యోజనాల బ్రహ్మనివాసస్థానం ఉంది. దీనికి **8** మూలలా అష్టదిక్పాలక పురాలున్నాయి. విష్ణుపాదోద్భవగంగ, ఈ బ్రహ్మ పురానికి నలువైపులా పడుతోంది. ఒకపాయ గంగ అలకనంద పర్వత శిఖరం మీదుగా భారతవర్షంలోకి ప్రవేశించి **7** భాగాలై సముద్రాన్ని చేరుతుంది.

ఇళావృతం తొమ్మిదివేల యోజనాల వైశాల్యం కలిగినది. ఈ ద్వీపము లక్షయోజనముల పొడవు, వెడల్పు కలిగిన నవవర్షములతో నలుచదరముగా ఉన్నది. లవణసముద్రము ఈ ద్వీపమునకు చుట్టూ ఉంది. పాల సముద్రం చేత ఆవరింప బడిన శాకాద్వీపం, నేతి సముద్రంతో ఆవరింప బడిన కుశ ద్వీపం, మీగడ సముద్రంతో ఆవరింప బడిన క్రౌంచ ద్వీపం, సురా సముద్రంతో ఆవరింపబడిన శాల్మల ద్వీపం, దానిని ఆవరించిన గోమేధం ఉన్నది. పుష్కర ద్వీపము నడుమన మానసోత్తర పర్వతం ఉన్నది. మేరువుకు అది తూర్పున ఉన్నది. ఆగ్నేయమున అగ్ని రాజధాని ప్రభావతీ నగరం , దక్షిణమున సంయమనీపురం, నైరుతి మూల విరూపాక్షుని విక్రాంత పురం ఉన్నది, పడమట వరుణ రాజధాని సుఖప్రభ, వాయవ్య మూల వాయవ్య రాజధాని శివ, ఉత్తరమున సోముని రాజధాని విభావరి, ఈశాన్యమున శివుని పురి శర్మదాపురి ఉన్నది. మేరువుకు తూర్పుగా భద్రాశ్వ, పశ్చిమాన కేతుమూల వర్షాలున్నాయి. వీటిమధ్యన ఇళావృత వర్షం ఉన్నది. ఈ మేరువు పద్మసమానముగా భావిస్తే దీనికి కేసరాలవంటి పర్వతాలు సితాంభం, కుముద్వంతం, మాల్యవంతం మొదలుగునవి ఉన్నాయి. దేవతా లోకాలన్నీ ఇక్కడే ఉన్నాయి. ఇక్కడ త్రిమూర్తులంటారు బ్రహ్మ (రాజస), విష్ణు (సత్వ), శివ (తామస). వీరి సతీమణులు వీరి ప్రతిబింబాలు! భర్తలు క్రియాకారులైతే భార్యలు వారి క్రియాశక్తులు. ఈ త్రిమూర్తులు మేరుపర్వతంపైన శిఖరాగ్ర బిందువు వద్దనుండంవల్ల ఒకరికొకరు కలిసిపోయి ఉంటారు. ఈ మేరువుకు పైభాగాన **14** వేల యోజనాల బ్రహ్మనివాసస్థానం ఉంది. దీనికి **8** మూలలా అష్టదిక్పాలక పురాలున్నాయి. విష్ణుపాదోద్భవగంగ, ఈ బ్రహ్మ పురానికి నలువైపులా పడుతోంది. రకరకాలైన రాజసమూర్తులైన ఇంద్రాది దేవతలు, సర్పదేవతలు (నాగులు), సత్వమూర్తులైన సూర్యదేవతలు (ఆదిత్యులు), తామసమూర్తులైన వాయుదేవతలు (మారుతులు) నివశిస్తుంటారు. విష్ణువు ఆదిత్యులలో అనన్యుడు. శివుడు మారుతుల్లో అనన్యుడు" అని విసదీకరించాడు.."

దేవహూతి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి, "నాకు అత్యంత ప్రియమైన నాదా!! మిక్కిలి ఉపయోగపడే మేరు పర్వత జ్ఞానాన్ని ఔత్సహికముంగా, ఒక పద్ధతి ప్రకారం వివరించినందుకు ధన్యవాదములు! చాలా కాలం నుండి త్రిగుణ స్వరూపమైన భూకైలాస గురుంచి అర్థం చేసుకోవాలని ఒక బలమైన కోరిక ఉన్నది. దయతో కైలాస రహస్య భేదన బోధించి నా అంతరాత్మకు జ్ఞానానందం కల్గించండి." అని కోరింది.

"ఓ మహర్షి పులస్త్యుడునకు అత్తయ్య దేవహూతీ! ఆలకించుమా. కైలాస పర్వతం పశ్చిమ దిశగా నీలాకాశంలా ఆగరళకంఠుని గుర్తు. ఋగ్వేదం స్తోత్రం 9.63.5 రుద్రుని యోగా ఇంద్రుడుగా, సర్వత్రిక శక్తి వంతమైన మరుత్తులు తండ్రిగా ప్రార్థన అందిస్తుంది.


ఋగ్వేదంలో రుద్రుని పుత్రులైన మరుత్తులు బృహస్పతి, ఇంకా ఇంద్రుని లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు. రుద్ర సంతానం అయిన మరుత్తులు ఏదో రకంగా విఘ్నాలు కలిగించగలరు. అలాగే విఘ్నాలను తొలగించగలరు. మరుత్తుల వల్ల హాని కలిగే అవకాశం ఉంది. ఈ గణానికి కనుక ఆగ్రహం వస్తే గొడ్డలి, వజ్రాయుధం, ఈటె, ధనుర్బాణాలతో హింసిస్తారు. ఈ రుద్ర సోదరులు శక్తి అపారం. అడవులను నేలమట్టం చేయగలరు. పర్వతాలను పెకిలించగలరు. మరుత్తులు విఘ్నాలు మాత్రమే కల్పిస్తారా, చెడు మాత్రమే చేస్తారా అంటే కాదు. ఈ దేవతలు క్రూరులే కాదు, దయామయులు కూడా. రుద్ర సోదరుల్లో అనేక సద్గుణాలు ఉన్నాయి. మరుద్దేవతలను సానుకూలం చేసుకుంటే గొప్ప శక్తిసంపదలను ఇస్తారు. విఘ్నాలను నివారిస్తారు. శత్రువులను చిన్నాభిన్నం చేస్తారు. భక్తుల క్షేమం, శ్రేయస్సు కోరుకుంటారు. ఎల్లవేళలా ఆదుకుంటారు. రుద్ర సోదరులు తమను నమ్మినవారిని కంటికి రెప్పలా కాపలా ఉంటారు. తల్లి బిడ్డను సంరక్షించినట్లు నిరంతరం భక్తులను కాపాడతారు. వారికి ఎలాంటి ఇబ్బందీ రాకుండా చూసుకుంటారు. చిత్రం ఏమిటంటే, ఈ రుద్ర సంతానంలో సోదరులంతా సమానమే, పెద్ద, చిన్న, అన్న, తమ్ముడు అనే తేడా లేదు. వీరి జన్మస్థలం, నివాస స్థలం ఒకటే. వీరు స్వర్ణ కాంతితో మెరిసిపోతుంటారు. వీరు అతి సూక్ష్మజీవులు. సూక్ష్మంగా, కంటితో చూడ వీలులేని ఏకకణం లేదా కణ-సమూహ జీవాలు. ఇవి రోగనిరోధక లేదా రోగకారక జీవులు. మరుద్దేవతలను రుద్రులు అని కూడా అంటారు. మొత్తం విశ్వంలో పదకొండు మంది (11) ఏకాదశ రుద్రులు ఉన్నారు. వారు మహాదేవ, శివ, మహారుద్ర, శంకర, నీలలోహిత, ఈశానరుద్ర, విజయరుద్ర, భీమరుద్ర, దేవదేవ, భావోద్భవ మరియు ఆదిత్యాత్మక శ్రీరుద్ర. రుద్రులు వేలకొలది సహస్ర సంఖ్యలో ఉన్నారు, అంటే గణానికి ముగ్గురు చొప్పున ఏకాదశ రుద్రులకు (11 x 3x 10000000 - 330000000) 33 కోట్ల రుద్రగణాలు ఉన్నాయని, వాళ్ళే పంచభూతాలను, దేహ, ప్రాణ, మనస్సు లను ఆవరించి ఉంటారని వేదం చెప్తున్నది.


సూక్ష్మశరీరాది సముదాయంతో చేసే ప్రయాణం 'ధ్యానం' అన్న అద్భుతమైన వరం. "ధ్యానం ద్వారానే సర్వలోకాలూ తిరగలుగుతాతాం! ధ్యానం ద్వారానే సర్వలోకవాసులనూ కలుసుకోగలుగుతాం! ధ్యానం ద్వారానే సర్వలోక రహస్యాలనూ తెలుసుకోగలుగుతాం! ధ్యానం ద్వారానే సర్వలోక ఆనందాలూ పొందగలుగుతాం! అని మరి మరి చాటి చెప్తోంది ఈ కైలాస పర్వతం దక్షిణ ముఖం.

కైలాస పర్వతం ఉత్తర ముఖం శివునికి ఆరంభం లేదు, అంతం లేదు. రంగు, రుచి వాసన వంటిగుణాలేవీ లేవు, నిర్గుణమైంది, ఆదియోగిలా, ఆది గురువులా దర్శనమిస్తుంది ఈ చరాచర ఈ ప్రకృతిని ఎలా సృష్టించబడిందో, నడిపిస్తోందో చెప్తోంది. సాధారణంగా ఏకముఖినుండి ప్రారంభిస్తే 16ముఖాలవరకు ఉన్న రుద్రాక్షలు లభిస్తాయి. వివిధ రుద్రాక్షలకు వివిధ దేవతా స్వరూపాలతో సంబంధం ఉంటుంది. ఏకముఖి శివ స్వరూపం అయితే ద్విముఖి-అర్ధనారీశ్వరుని, త్రిముఖి-అగ్ని, చతుర్ముఖి-బ్రహ్మ, పంచముఖి-కాలాగ్నిరుద్రుని, షణ్ముఖి-కార్తికేయుని, సప్తముఖి-మన్మధుని, అష్టముఖి-రుద్రభైరవుని, నవముఖి-కపిలముని, దశముఖి-విష్ణుని రూపాలు అయితే, ఏకాదశ ముఖి-సాక్షాత్తు రుద్రుని స్వరూ పము కాగా, ద్వాదశముఖి ద్వాదశాదిత్యుల స్వరూపం. ఇందులో నవముఖి రుద్రాక్ష దొరకడం చాలా కష్టం. దీనిలో విద్యా, జ్ఞాన, క్రియా మొదలైన నవ శక్తులు ఉండటంవల్ల ధరించిన వాళ్ళకి సకల శుభాలు కలుగుతాయి..ఋగ్వేద భూ శ్లోకాలు 5.84.1,3,4,5,6 భూమికి సంబంధించిన విజ్ఞానాన్ని విసదీకరిస్తున్న వేద విజ్ఞానం. కష్టం. దీనిలో విద్యా, జ్ఞాన, క్రియా మొదలైన నవ శక్తులు ఉండటంవల్ల ధరించిన వాళ్ళకి సకల శుభాలు కలుగుతాయి.

ఒక నీటి అణువు లోఒక ప్రాణవాయువు (ఆక్సిజన్) మరియు రెండు ఉదజని అణువులు ఉంటాయి. వేదాల్లో యజ్ఞమువల వర్షము, వర్షమువలన నీరు లభిస్తుంది అని వివరిచబడింది. ఎత్తుగా ఉన్న పర్వతాల దగ్గర వాతావరణ ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది. శీతాకాలంలో ఈ ఉష్ణోగ్రత బాగా పడిపోవడం వల్ల గాల్లో ఉన్న తేమ మంచు బిందువులు కింద పడతాయి. అవన్నీ పేరుకుపోయి కొండల మధ్య ఉన్న లోయల్ని బావుల్లో నీళ్లు నింపినట్టుగా మంచు బిందువులతో నిండుతాయి. అక్కడ ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల సెంటిగ్రేడుకన్నా తక్కువ ఉ ండడం వల్ల, పీడనం కూడా తక్కువగా ఉండి మంచు బిందువులు ఘనీభవిస్తాయి. ఇలా నెలల తరబడి కొండల మధ్య పేరుకుపోయిన మంచు బిందువులు ఒక దిమ్మలాగా బల్లపరుపుగా కొండల మధ్య ఉన్న లోతట్టు ప్రాంతాలను ఆక్రమిస్తాయి. ఇటువంటి మంచు దిమ్మలు విశాలమైన గాజు పలకలాగా కనిపిస్తాయి. ఇలాంటి మంచుతో కూడుకున్న విశాలమైన ఘనీభవించిన మంచు మైదాన ప్రాంతాలనే గ్లేషియర్‌హిమనీ నది అంటారు.


వేసవి రాగానే ఉష్ణోగ్రత పెరగడం వల్ల ఈ మంచు కరిగి స్వచ్ఛమైన నీరులాగా పర్వతాల కిందివైపునకు ప్రవహిస్తుంది. మంచు కొన్ని వాయువులు మరియు ద్రవ పదార్థాల యొక్క ఘన రూపం. చలివల్ల నీటి ఆవిరితో కూడిన గాలి పర్వతంపై ఉండే చెట్ల ఆకులను, పూలను, పచ్చని గడ్డిపరకలను తాకి వాటిపై ఘనీభవిస్తుంది. అవే మెరిసే మంచు బిందువులు. ఉష్ణశక్తితో వెలువడిన వేడి క్రమేణా వాతావరణం పైపొరల్లోకి చేరుకోవడంతో పర్వత పొరల్లో ఉండే ఉష్ణోగ్రత తగ్గుతూ వస్తుంది. అప్పుడు పర్వతంపై ఉన్న గాలిలోని నీటి ఆవిరి చల్లబడి ఘనీభవించి చిన్న నీటి బిందువులు ఏర్పడతాయి. అవి దుమ్ము, ధూళి వంటి అతి చిన్న కణాలను ఆవరించి గాలిలో మంచు ఏర్పడుతుంది. ఒక మంచు పలక వదులపర్వతం నుండి జారిపోవడం ప్రారంభించినపుడు హిమసంపాతం జరుగుతుంది. ఒక పెద్ద పలకలో పేరుకున్న చిన్న మొత్తంలో కదిలే మంచు కారణంగా ఈ విధమైన హిమసంపాతం ఏర్పడుతుంది. ఇవి అత్యంత పెద్దవి మరియు ప్రమాదకరమైనవి. ఒక హిమానీనదం అసమతులంగా ఉన్న స్తరంపై నుండి ప్రవహించినపుడు దాని పదార్థంలో ఏర్పడిన పగుళ్ళు లేదా లోతైన అగాధాలు హిమానీనద గర్తాలుగా పిలువబడతాయి. అవి పైకి కనబడేవిధంగా లేదా దాగి ఉండవచ్చు. హిమానీనదం యొక్క క్రింది భాగంలోని గర్తాలు పైకి కనబడతాయి.హిమ-రేఖ పైన ఉన్నవి తరచూ వాటిపై ఏర్పడిన మంచు పరిమాణం క్రింద కప్పబడి ఉంటాయి.














44 http://sivkishen.wikia.com/wiki/File:Kailash_Center_of_the_Universe.jpg

ై పర్వతంపై కురిసిన హిమం ఉపరితలంపై త్వరగా కరిగి క్రిందకు ద్రవంగా మారుతుంది".మంచు కొన్ని వాయువులు మరియు ద్రవ పదార్థాల యొక్క ఘన రూపం. చలివల్ల నీటి ఆవిరితో కూడిన గాలి పర్వతంపై ఉండే చెట్ల ఆకులను, పూలను, పచ్చని గడ్డిపరకలను తాకి వాటిపై ఘనీభవిస్తుంది. అవే మెరిసే మంచు బిందువులు ఉష్ణశక్తితో వెలువడిన వేడి క్రమేణా వాతావరణం పైపొరల్లోకి చేరుకోవడంతో పర్వత పొరల్లో ఉండే ఉష్ణోగ్రత తగ్గుతూ వస్తుంది. అప్పుడు పర్వతంపై ఉన్న గాలిలోని నీటి (విరి చల్లబడి ఘనీభవించి చిన్న నీటి బిందువులు ఏర్పడతాయి. అవి దుమ్ము, ధూళి వంటి అతి చిన్న కణాలను ఆవరించి గాలిలో మంచు ఏర్పడుతుంది. ఒక మంచు పలక వదులై పర్వతం నుండి జారిపోవడం ప్రారంభించి నపుడు హిమసంపాతం జరుగుఅతుంది. ఒక పెద్ద పలకలో పేరుకున్న చిన్న మొత్తంలో కదిలే మంచు కారణంగా ఈ విధమైన హిమసంపాతం ఏర్పడుతుంది. ఇవి అత్యంత పెద్దవి మరియు ప్రమాదకరమైనవి. ఒక హిమానీనదం అసమతులంగా ఉన్న స్తరంపై నుండి ప్రవహించినపుడు దాని పదార్థంలో ఏర్పడిన పగుళ్ళు లేదా లోతైన అగాధాలు హిమానీనద గర్తాలుగా పిలువబడతాయి. అవి పైకి కనబడేవిధంగా లేదా దాగి ఉండవచ్చు. హిమానీనదం యొక్క క్రింది భాగంలోని గర్తాలు పైకి కనబడతాయి. హిమ-రేఖ పైన ఉన్నవి తరచూ వాటిపై ఏర్పడిన మంచు పరిమాణం క్రింద కప్పబడి ఉంటాయి.పర్వతంపై కురిసిన హిమం ఉపరితలంపై త్వరగా కరిగి క్రిందకు ద్రవంగా మారుతుంది. "

"ఓ మహర్షి పులస్త్యుడునకు అత్తయ్య దేవహూతీ! వినుఆరు ప్రధాన హిమ పర్వత శ్రేణుల గుండెల్లో కైలాసం ఆకాశంలోనికి దూసుకెళ్ళే ఒక గొప్ప నల్లరాయి శిలా పర్వతం. ఇది **21.778**అడుగులు లేదా **4.12** మైళ్ళు ఎత్తుగల శిఖరం. ఒక వైపు భుజము **8,08** మైళ్ళ. ఇది ఒక చతుర్భుజ త్రిభుజాకారం (అంటే పిరమిడు). దేని దిగువన కూడా అలాగే చతుర్భుజ త్రిభుజాకారం ఉంది. పైది పురుష శక్తి. దిగువది స్త్రీశక్తి. గణిత శాస్త్రంలో దీనికి ఓ ప్రత్యేక అర్థం ఉంది. ఒక సమబాహు బహుభుజి మూలల నుంచి సమానదూరంలో ఓ కూచ్యాగ్రాన్ని చేరేలా నిర్మించబడిన ఘనరూపమే పిరమిడు. ఒక నిర్దేశిత ప్రాంతంలో భూఉపరితలంపై చొచ్చుకొని వచ్చిన, శిఖరము కలిగిన ఒక భూస్వరూపం. దీని పార్శ్వతలాలు ఎపుడూ త్రికోణాకారంలోనే ఉంటాయి. దీని బయటి తలములు త్రిభుజాకారంగా ఉండి చతుర్భుజ ఆకారాన్ని కలిగి ఉంటుంది, దీనిపై చివర ఒక బిందువుతో అంతమగును. ప్రపంచ వింతల్లో ఒకటిగా పేరుపొందింది. దీని విశిష్టత వర్ణనాతీతం. కైలాస పర్వతం పైకప్పు మంచు కప్పిన విలువైన కంఠాభరణముగా కనిపిస్తుంది. కైలాస విశ్వశక్తి భూ వాతావరణం లో అనుక్షణం గాలినిశుద్ధి చేసి మొదటి **5** కిలోమీటర్ల పరిధిలో పవిత్రంగాఉంచుతుంది.

కైలాస పర్వతం వైశ్యాలము **16,66** చదరపు మైళ్లు. దీని ఘన పరిమాణము **281.7** ఘనపు మైళ్ళు. కైలాస పర్వతం యొక్క గ్రానైట్ రాళ్ల ఘన పరిమాణము **23,341,818,222.4672** ఘన మీటర్ల పరిమాణము లేదా **63022909200,66144** ఘనపు మెట్రిక్ టన్నులు. గణిత శాస్త్రం ప్రకారం గంటకు **1** ఎకరాల (**43,560** చదరపు అడుగుల) **1** అడుగు లోతు భూమి యొక్క విస్తీర్ణంలో విడుదలై **325.851** గాలన్ల లేదా **1,233** ఘన మీటర్ల పరిమాణము. అంటే కైలాస పర్వతం పై చతుర్భుజ త్రిభుజాకారం గంటకు **7605954809609.1595872** (**7.60** లక్షల కోట్లు) గాలన్ల నీటిని ఉత్పత్తి చేసే మంచు పర్వతం రాళ్ళమయం. దిగువ చతుర్భుజ త్రిభుజాకారం కూడా గంటకు **7605954809609.1595872** (**7.60** లక్షల కోట్లు) గాలన్ల నీటిని ఉత్పత్తి చేసే మంచు పర్వతం రాళ్ళమయం. మొత్తం గంటకు **15.20** లక్షల కోట్ల గాలన్ల నీటి ఉత్పత్తి ధారవహకంగా విడుదల అవుతోంది. కైలాస మంచు పర్వతం నుంచిగానీ, కురిసే వర్షాల వల్లగానీ, ప్రవహించే అనేక నీటి ప్రవాహాల కలయిక వల్ల పెద్ద ప్రవాహంగా మారి ప్రవహించే దానిని 'నది' అని అటాం. సాధారణంగా నదులు పర్వత ప్రాంతాల్లో పుట్టి, వేల కిలోమీటర్లు ప్రయాణించి సముద్రంలో కలిసిపోతూవుంటాయి. ఇలా అనేక పాయలు కలిసి నదులుగా ఏర్పడతాయి. అలా హిమాలయ పర్వతాల నుంచి గంగా, యమునతో పాటు ఎన్నో నదులు ఏర్పడ్డాయి. అనేక నాగరికతలు, సాంప్రదాయాలు, వృత్తులు, జాతులతో అభివృద్ధిచెందడానికి అనుకూలమైన వాతావరణ పరిస్థితుల్ని సమకూరుస్తూ, సస్యశ్యామలం చేస్తూ, పారుతున్న ప్రశాంత, నిర్మల, గంభీర నీరదాలు ఈ మహానదులు!

"ఓ పతిదేవా! సృష్టికర్త బ్రహ్మ నివశించేది బ్రహ్మలోకం, విష్ణువు ఆవాసం వైకుంఠం, శివుడు ఉండేది కైలాసం. మరి ఆ కైలాసం ఎక్కడ ఉంది? భూమ్మీదే కైలాసం ఉందా? సజీవంగా కైలాసానికి వెళ్లగలమా? మానవ శరీరంతోనే త్రినేత్రుని దర్శన భాగ్యం కలుగుతుందా? భూమిపై ఈశ్వరుని ఉనికి నిజమేనా? లయకారుడి నివాస స్థలాన్ని మనం దర్శించగలమా ?" అని భర్తవంక చూస్తూ అడిగింది దేవహూతి.

'ఓ దక్షప్రజాపతి సామ్రాజ్ఞి ప్రసూతికి అక్క దేవహూతి! విను. ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం లభిస్తుంది. బ్రహ్మ లోకానికి, వైకుంఠానికి ప్రాణం ఉండగా వెళ్లడం సాధ్యకాదుకాని..కైలాసానికి మాత్రం మానవశరీరంతోనే వెళ్లిరావచ్చు. శివుని కైలాసం ఉన్నది మరెక్కడో కాదు భూమ్మీదే టిబెట్లో ఉన్న హిమాలయా పర్వతాల్లో మంచు కొండల్లో వెండివెన్నెల అతీంద్రియ మహాశక్తులు అంతుపట్టని వెలుగు దివ్వెలు సముద్ర మట్టానికి **21,778** అడుగుల (**6,638** మీటర్లు) ఎత్తులో కరకురం పర్వత శ్రేణి, నాగపర్వతాల మధ్యలో ఉందీ కైలాస పర్వతం. దీనిని 'క్యాంగ్‌రింపోచి' అని పిలుస్తారు. ఇది టిబెట్ భూభాగంలో ఉన్న కైలాస పర్వతం $31^{0}4'0''$ ఉత్తర అక్షాంశం, $81^{0}.18'45''$ తూర్పు రేఖాంశంపై ఉన్నది" అని వివరిస్తూ మందహాసంతో చూసాడు కర్దమ ప్రజాపతి.

దేవహూతి, "రేఖాంశాలు- అక్షాంశలు అంటే..?" అని ప్రశ్నించింది

కర్దమ ప్రజాపతి, "ఓ దేవహూతి ! భూగోళ శాస్త్రము ప్రకారం భూమి **24**గంటలలో **360** డిగ్రీల దూరాన్ని తిరుగుతున్నది. అంటే ఒక గంటకు**15** డిగ్రీలు అన్నమాట. ఏ ప్రదేశంలోనైనా సమయమును లేక్కించడానికి సరియైన సమయాలు, సూర్యోదయం, సూర్యాస్తమయం, మద్యాహ్నం. ఈ సమయాలలో సూర్య కిరణాల యొక్క నీడను ఆధారంగా చేసుకొని సమయాన్ని లెక్కిస్తారు. కాలాన్ని లెక్కించడానికి రేఖలను

ఊహించారు. వాటినే రేఖాంశం, అక్షాంశం అన్నారు. అసలు ఈ భూమీద ఒక వస్తువునుగానీ, వ్యక్తినిగానీ గుర్తించాలీ అంటే రేఖాంశం, అక్షాంశం - ఈ రెండూ కీలకం. శివుడు ఉండేది కైలాసం. మరి ఆ కైలాసం భూమిపై ఎక్కడ ఉంది అని స్పష్టంగా గుర్తించడానికి ఆ ప్రదేశపు రేఖాంశంతో పాటు, అక్షాంశం కూడా తెలియాలి. రేఖాంశాలు భూమి చుట్టూ ఉత్తర, దక్షిణ ధృవాలను కలుపుతూ ఉంటాయి. రేఖంశాలను ఆధారంగా చేసుకొని మనం సమయంను లెక్కిస్తాము. ఈ రేఖలు ఏదైనా ప్రదేశం భూమధ్యరేఖ ఎంత దూరంలో ఉన్నది అన్న విషయం తో పాటు, ఆ ప్రదేశం ఉత్తరార్థ గోళంలో ఉన్నదా, లేక దక్షిణార్థ గోళంలో ఉన్నదా అన్న విషయాన్ని సూచిస్తాయి. వీటినే 'సమాంతర' రేఖలు అంటారు. భూగోళాన్ని తూర్పు, పడమర భాగాలుగా విడగొట్టే ఊహాజనితమైన గీతలను అక్షాంశాలని పిలుస్తారు. ఈ రేఖలు ఏదైనా ప్రదేశం అంతర్జాతీయ రేఖాంశానికి ఎంత దూరంలో ఉన్నది అన్న విషయం తో పాటు, ఆ ప్రదేశం తూరపు దిక్కున ఉన్నదా, లేక పడమటి దిక్కున ఉన్నదా అన్నవిషయాన్ని సూచిస్తాయి. వీటినే 'మధ్యాహ్న' రేఖలు అంటారు" అని విశదపరచాడు.

దేవహూతి," "అంటే శివుడికి కైలాసాలు ఒకటికన్నా ఎక్కువగా ఉన్నాయన్నమాట."అన్నది

కర్దమ ప్రజాపతి, "ఔను. నా సాధారణ పరిజ్ఞాన ప్రకారం భూమి పై హిమాలయాలకు అన్ని వైపులా కైలాస పర్వతాలు నెలకొని ఉన్నాయి. హిమాలయ పర్వత శ్రేణులు విస్తరించిన ప్రాంతం అంతా దేవ భూమే! దేవతల భూమిగా, దేవ భారత దేశ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో హిమాలయాలకు ఉన్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఇక్కడ గాలే శివుడు! నీరే శివుడు! అగ్నే శివుడు! ప్రతి అణువూ శివుడే! క్రిమిమూలకం శివుడే! శివుడే సర్వ శక్తి రూపం! ఒక అద్భుతమైన వాతావరణం. మౌనంగా ఉన్నా గాలిలో ఈశ్వరుడి పేరు ప్రతిధ్వనించే ప్రాంతం. అడుగుడుగునా శివానంద లహరులు పొంగి ప్రవహించే మహోల్లాసకరమైన హిమగిరులు. గంగమ్మ ఉత్తుంగ తరంగమై దివి నుంచి భువికి జాలువారిన అద్భుత క్షేత్రాలు. అఖిలాండకోటి బ్రహ్మాండానికి సార్వభౌముడు.. సాక్షాత్తు ఆదిదేవుడు కొలువుదీరిన మహోన్నత గిరులు ఆ ధవళగిరులు.. ఈ బ్రహ్మాండమంతా వ్యాపించి ఉన్న ఆ పరమాత్మ సాక్షాత్తు సాకారంగా హిమలింగ రూపంలో దర్శనమిచ్చే సప్త కైలాసాలు ఉన్నాయి. అవి, మొదటిది కైలాస పర్వత శిఖరం ఇది టిబెట్‌లో ఉంది. రెండవది కిన్నెర కైలాస్.. హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నౌర్ జిల్లాలో ఉన్న గొప్ప పర్వతం ఇది., ఇక మూడవది అష్టపాద పర్వత శిఖరం. ఇది కుడా టిబెట్‌లో ఉంది. ఓం పర్వత శిఖరం ఇది నాలుగో కైలాసం. ఐదవది ఆది కైలాస్ శిఖరం. దీన్ని చోటా కైలాస్ అని కూడా పిలుస్తారు. ఇది ఉత్తరాఖండ్‌లోని పితోర్‌గండ్ జిల్లాలో ఉంది. ఆరవది శ్రీఖండ్ కైలాస శిఖరం. హిమాచల్ ప్రదేశ్‌లో రాంపూర్ జిల్లాలో ఉంది. ఇదే రాష్ట్రంలో చంబా జిల్లాలో మణి మహేశ్ కైలాస శిఖరం ఏడవది. ఈ శిఖరాలని వెళ్లే ప్రతిభక్తునికి ఒక విచిత్రమైన అనుభూతి కలుగుతుంది. ఏదో ఒక రూపంలో ఉమాశంకరుల దర్శనం కలుగుతుంది.

"ఓ పవిత్రమైన దేవహూతి! కైలాస పర్వతం చిదానంద రూపం! త్రినేత్రాభిరామం! సదా లోక రక్షం! పరం వేదసారం! సదాకారమేకం! సదానందరూపం! సదా భక్తపాలం హృదా భావయామి!" అని శివ స్తుతి చేసి, ఇలా వివరించసాగాడు, "రెండు విరుద్ధమైన కంటికి కనిపించని వాయువులు ఉదజని మరియు ప్రాణ వాయువు కలిసి కంటికి కనిపించే నీరు ఏర్పడినట్లుగా, దృశ్య జగత్ యావత్తు నిరాకార నిర్గుణ శివం నుండి ఏర్పడినది. ఈ సకల చరాచర జగత్ యావత్తూ మాయనుండి ఉద్భవించుచున్నది. సూర్యునియందు తేజస్సు ఇమిడియున్న చందమున, శివ మునందు మాయాశక్తి అంతర్భూతమైయున్నది లయకారుడు శివుడు ఈ కైలాస పర్వత శిఖర భాగాన నివశిస్తాడు. పార్వతీ సమేతుడై నిరంతర ధ్యాన స్థితిలో ఉంటాడు. విష్ణు పురాణం ప్రకారం కైలాస పర్వత శిఖరం మామూలు పర్వతం కాదు. కైలాసం విశ్వ శక్తిని నిరంతరం చిలికే కవ్వం! హిమాలయాల్లో ఏ పర్వతానికి లేని విశిష్టతలు ఇక్కడ చాలా కనిపిస్తాయి. విష్ణు పురాణం ప్రకారం కైలాస అంటే "స్ఫటికం" అని అర్థం. విలువైన 'హిమ పర్వతం'. ఇది ప్రపంచపు పునాది, ఇది తామర పువ్వు ఆకృతిగల ఆరు పర్వత ప్రాంతాల మధ్యలో ఉంది. యోగ సంస్కృతిలో శివుణ్ణి దైవంలా చూడం, అతన్ని ఆదియోగిలా, ఆది గురువులా, శివుని నివాసంగా, శాశ్వత ఆనందానికి నిలయంగా భావించబడుతుంది. ఆరు పర్వత ప్రాంతాల మధ్య ఉండటంతో కైలాస పర్వతాన్ని అపసవ్య దిశతో చుడతారు. దీని చుట్టుకొలత 52 కిలోమీటర్లు. ఇప్పటివరకు బాహ్య కక్ష లో తిరిగిన వారు తప్ప అంతర్గత కక్ష లోకి వెళ్లిన వారు లేరు. యోగ శాస్త్రంలో కైలాస పర్వతం ను సహస్ర చక్రంగా పేర్కొన్నారు. కైలాసం నుంచి మొదలయ్యే నాలుగు నదులు ప్రపంచపు నాలుగు భాగాలకి ప్రవహించి ప్రపంచాన్ని నాలుగు భాగాలుగా విభజిస్తున్నాయి. కైలాస పర్వత నాలుగు ముఖాలు స్ఫటిక, బంగారం, రుబి, నీలం రాయులతోరూపొందినట్లు విష్ణు పురాణం చెబుతుంది.

అందుకే ఇది నలువైపులా నాలుగు వర్ణాల్లో గోచరిస్తుంది. అంతేకాదు కైలాస పర్వతానికి నాలుగు రూపాలు ఉన్నాయి. ఒకవైపు సింహంగా, ఇంకోవైపు గుర్రంగా, మూడోవైపు ఏనుగుగా, నాలుగోవైపు నెమలిగా కనిపిస్తుంది. ఇందులో గుర్రం హయగ్రీవ రూపంకాగా, సింహం పార్వతి దేవి వాహనం, ఏనుగు విఘ్నేశ్వరుని ప్రతీక అయితే నెమలి కుమార స్వామి వాహనం.ఇవన్నీ ఈశ్వర స్వరూపానికి ప్రతీకలుగా పురాణాలు చెబుతాయి.

ప్రతీ కైలాస శిఖరం పిరమిడ్ వంటి నిర్మాణ ఆకృతితో ఉంటుంది. దీని బయటి తలములు త్రిభుజాకారంగా ఉండి, పై చివర ఒక బిందువుతో అంతమగును. దీని భూమి త్రిభు చతుర్భుజ, లేదా ఏదైనా బహుభుజి ఆకారాన్ని కలిగి ఉంటుంది. ప్రతీ కైలాస పర్వతం నలువైపులా నాలుగు రూపాల్లో ఉంటుంది. నాలుగు రంగుల్లో ఇది దర్శనమిస్తుంది. కైలాస పర్వతం ఒక్కొక్క సమయంలో ఒక్కో రంగులో దర్శనమిస్తుంది. ఇదంతా సాక్షాత్తు ఆ మహాదేవుని లీలావిశేషంగా చెబుతారు. వెండికొండగా, బంగారు పర్వతంగా, ఇలా రకరకాల ఆకారాలలో ఇది కనిపిస్తుంది. మంచుపూర్తిగా కప్పుకున్నప్పుడు పౌర్ణమి రాత్రి వెండికొండలా మిలమిల మెరిసే కైలాస దర్శనం అత్యద్భుతం, అమోఘం. ఈ ప్రకృతి వింతను చూసి తీరాల్సిందే. ఒక్కసారి కైలాస పర్వత శిఖరం వెళ్లి వస్తే మానసికంగా మనిషిలో కలిగే మార్పు మాత్రం తిరుగులేనిది.

భూమి పై కైలాస పర్వతం ఒక మహా మార్మిక గ్రంధాలయం. కైలాస పర్వతం మేథస్సుకు అర్థంకాని ఎన్నో సృష్టి విజ్ఞాన రహస్యాలు తెలుపబడిన విజ్ఞాన భాండాగారము. కైలాస పర్వతం  అజ్ఞాన తిమిరాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించే దివ్వెలు వెల్లివిరిసిన వేదాంత శాస్త్ర సాక్ష్యం. అఖండమయిన ఆచార, విచార, ఉపదేశ, ఆధ్యాత్మ, తత్వజ్ఞానముల విచారముల భాండాగారమే.


ప్రపంచంలో ఎవరూ అధిరోహించని పర్వతాల్లో కైలాస పర్వతం కూడా ఒకటి. దీన్ని అధిరోహించడం ఇప్పటికీ ఎవరి వల్ల సాధ్యంకాలేదు. దీన్ని ఎవరూ ముట్టుకునేందుకు కూడా సాహసించలేదు. కొంతమంది సాధువులు సాహసించినా వారు కొంత దూరంలోనే అదృశ్యమయ్యారని చెబుతారు. ఈ పర్వతాన్ని పూజించే అన్ని మతాల ప్రకారం దీని వాలులలో కాలుపెట్టడం మహాపాపం. ఈ హిమసానువులలోకి అడుగుపెట్టి ఇక్కడి మహాదేవుణ్ని దర్శించగలగాలంటే ధనం.. ధైర్యం మాత్రం ఉంటే సరిపోవేమో.. అంతకుమించి దైవబలం ఉండాల్సిందే. ఎంతో వ్యయప్రయాసలతో సాగే ఈ యాత్రను సాగించాలని మానవుడు సంకల్పించినా దైవబలం లేకుంటే, ఆ మహాదేవుడి అనుగ్రహం లేకపోతే ఒక్కఅడుగు కూడా ముందుకు సాగదు. నిర్గుణ స్వరూపుడు.. సమస్త గుణాలు, సర్వరూపాలు తానే అయి ఈ బ్రహ్మాండమంతా వ్యాపించి ఉన్న ఆ పరమాత్మ సాక్షాత్తు సాకారంగా హిమలింగ రూపంలో దర్శనమిచ్చేదే ఈ భూకైలాసం!'

'కర్దమ ప్రజాపతి, "ఓ దేవహూతి! శివుడికి రెండో కైలాసం హిమాచలంలోనే ఉంది. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాకు సరిగ్గా 235 కిలోమీటర్ల దూరంలో కిన్నౌర్ జిల్లా ఉంది.. కిన్నౌర్ జిల్లా హిమాలయ పర్వత సానువుల్లో $31^{0}.31'14''$ఉత్తర అక్షాంశం $78^{0}.21'49''$ తూర్పు రేఖాంశంపై ఉన్నది. నిజంగా అందాల కోన.. మూడు హిమాలయ పర్వతాలు పక్కపక్కనే పేర్చినట్లు ఉంటాయి. ఒక అద్భుతమైన వాతావరణం.. మౌనంగా ఉన్నా, గాలిలో ఈశ్వరుడి పేరు ప్రతిధ్వనించే ప్రాంతం. జఒ-స్కర్, గ్రేటర్ హిమాలయ, దౌలంధర్ శ్రేణులు సట్లెజ్, స్పిటి, బాస్పా వంటి జీవనదులకు పుట్టినిళ్లు వీటి మధ్యలోనే అన్నింటికంటే అత్యంత ఎత్తుగా కిన్నెర కైలాస్ పర్వతం కొలువుదీరి ఉంది. సట్లెజ్ నదీతీరంలో అందమైన జలపాతాల నడుమ సముద్ర మట్టానికి దాదాపు 18వేల అడుగుల ఎత్తులో ఉన్న కిన్నెర కైలాసంలో త్రివర్ణాలలో కనిపిస్తూ. ఉన్న సహజసిద్ధంగా ఏర్పడిన తొంభై అడుగుల ఎతైన శివలింగం ఆవిర్భవించి ఉంది ఈ కొండపైనే. ఇది అలాంటిలాంటి శివలింగం కాదు.. మనం సాధారణంగా చూసే మాదిరిలో దీని ఆకారం ఉండదు.. కిన్నెర కైలాసంలో నిటారుగా నిలుచుని ఉన్న రాతినే శివలింగంగా భక్తులు భావిస్తారు.. కేవలం రాయిని శివలింగంగా ఎందుకు భావించారు.? అదే ఇక్కడి ప్రత్యేకత.. ఇది కేవలం రాయి కాదు.. ఇందులో జీవశక్తి ఉందని ఇక్కడ ఉపాసించే సిద్ధుల దృఢమైన అభిప్రాయం. ఎందుకంటే ఈ శివలింగం రోజులో మూడు కాలాల్లో మూడు రంగుల్లో కనిపిస్తుంది. నిర్దిష్ట సమయానికి శివలింగం రంగు మారుతుంది. అత్యంత ఎతైన ప్రాంతంలో ఉన్న ఈ శివలింగం ఉదయం భానుడి లేలేత కిరణాల స్పర్శతో  మిలమిలా మెరిసిపోతుంది.. వెండి రాశి పోతపోసుకున్నట్లుగా తెల్లగా ఈ శివలింగం దర్శనమిస్తుంది. మధ్యాహ్నానికి సూర్యుడు నడినెత్తిమీదకు వచ్చేసరికి పసిడి వన్నెలోకి మారిపోతుంది.. ఇదే మహాలింగం సాయంత్రం అయ్యేవేళకు నీలిరంగులో ధగధగలాడుతుంది.. ప్రపంచంలో అతి గొప్ప పరిణామ క్రమం ఇది. శివలింగం ఉన్న ప్రాంతంలో మాత్రమే ఈ రంగులు మారుతున్నాయి. ముక్కంటి మాత్రమే ఈ విధంగా యోగులకు, సిద్ధులకు మాత్రమే కాదు.. సామాన్యులకు కూడా సాక్షాత్కరించే అతి గొప్ప శివలింగం.. ఇక్కడి శివలింగం వరకు వెళ్లి స్పృశించి వచ్చే అవకాశం ఉంది. కొన్ని వేళల్లో కిన్నెర కైలాసాన్ని చూస్తే కైలాసం కు, దీనికి అస్సలు తేడా కనిపించదు"


దేవహూతి భర్తవంక చూస్తూ, "ఒకే ప్రాంతంలో.. ఒకే చోట.. నిశ్చలంగా ఉన్న శివలింగం ఏ విధంగా రంగులు మారుతోంది.. ఇదెలా సాధ్యపడుతోంది? శివలింగం రంగులు మారటం ఏమిటి? శివుడి మహత్యమా? మాయా? నిజంగా ఈశ్వరుడి లీలలు అక్కడ కనిపిస్తున్నాయా? ఇందులో రహస్యం దాగున్నదా? . కైలాసాన్ని మరిపించే ఈ కిన్నెర కైలాసం మర్మం ఏమిటి?" అని అడిగింది.

కర్దమ ప్రజాపతి, "ఓ దేవహూతి! మూడు వర్ణాల్లో కనిపించేందుకు ఇక్కడ ఉపాసకులు ఆసక్తికరమైన కథనాలను వినిపిస్తారు. ఉదయం వెండి రంగులో  శివలింగం కనిపిస్తుంది. సూర్యుని కిరణాలు శివుడి తలపె ఉన్న జాబిల్లిని తాకుతాయి.  జాబిల్లి నుంచి వెలువడే వెన్నెలే ఈ తెలుపు రంగుకు కారణం. ఈ వెన్నెలకు భూతనాథుడి ఒంటిపై ఉండే విభూతి తోడై అద్భుతంగా విరాజిల్లుతుందని శివభక్తులు చెప్తారు. మధ్యాహ్నానికి కిన్నెర శివలింగం పసిడి వన్నెలోకి మారిపోతుంది. శివుడు ధరించిన పులిచర్మం, పట్టపగలు తనపై నేరుగా పడే సూర్యుడి కిరణాలకు బంగారు రంగులో మెరిసిపోతుంది.. ఈ రంగు చుట్టూ ఉన్న మేఘాలపై ప్రసరించి మరింత అద్భుత దృశ్యం ఆవిష్కారమవుతుంది. సాయంకాలానికి ఈశ్వరుడి లయవిన్యాసం విశ్వరూపం దాలుస్తుంది. ఆయన కంఠంలో ఉన్న గరళం ఒక్కసారిగా చైతన్యవంతం అవుతుంది. గరళం నుంచివెలువడే సెగలు ఒక్కసారిగా శివలింగాన్ని నీలివర్ణంలోకి మార్చేస్తాయి. ఇదొక అద్భుత సన్నివేశం.. అపురూప ప్రకృతి స్వరూపం. వీటికి స్థానిక కథనాలు చాలానే ఉన్నాయి. రుద్రుడు హిమాలయాలను సృష్టించినప్పుడు ఆయన తన గణాలకోసం ప్రత్యేక స్థానాలను ఏర్పాటు చేశాడు.. అందులో కిన్నెరుల కోసం ఏర్పాటు చేసిన ఆవాస స్థలమే కిన్నెర కైలాసం.. ఇక్కడ కిన్నెరులు తనను ఆరాధించటం కోసం స్వయంభువుగా లింగరూపుడై అవతరించాడని ఇక్కడికి వచ్చే భక్తుల విశ్వాసం. ఈ పర్వతాన్ని చూడటానికి వేయి కన్నులున్నా సరిపోవు.. కిన్నెర కైలాస పర్వత ప్రకృతి వింతను చూసి తీరాల్సిందే.." అని వివరించాడు.

జ్ఞానాన్ని ఓ నిర్దిష్టమైన శక్తి రూపం కైలాస పర్వతం. ఈ కైలాస పర్వత తూర్పున ఉన్న పార్వతి పర్వతమే"  ఓం పర్వతము".  ఇది పశ్చిమ నేపాల్  దర్చుల జిల్లా  భారతదేశం లోపితోర్ జిల్లా, ఉత్తరాఖండ్ హిమాలయ పర్వత శ్రేణి లో $30^{0}.11'56''$ ఉత్తర అక్షాంశం $81^{0}.08'52''$ తూర్పు రేఖాంశంపై ఉన్నది. కైలాష్ మానసరోవర్ యాత్ర మార్గమధ్యంలోనాభి దంగ్  వద్ద పాస్ లీపు లెఖ్ దిగువ చివరి శిబిరం నుండి  ఓం పర్వతము చూడవచ్చు. దీని ఆకృతి  కైలాస పర్వతము వలే స్పష్టంగా పోలి ఉంటుంది.




F45http://sivkishen.wikia.com/wiki/File:Kailsh_and_Kinnau_Kailash.jpg




F46 http://sivkishen.wikia.com/wiki/File:Rest_of_Five_Kailsh.jpg

ఓం పర్వత సమీపంలోఉన్న పార్వతి సరస్సు లేదా జాంగ్ లింగ్ కాంగ్ సరస్సు మానసరోవర్ వంటి పవిత్రమైనది. ఈ నల్లరాతి శిలా పర్వతము పై ఓం మంచు నిక్షేపాల తో సహజంగా ఏర్పడుతుంది. ఈ పర్వత ప్రకృతి అద్భుతం ప్రసిద్ధి చెందింది .పురాణాల ప్రకారం హిమాలయ పర్వతాలలో ఎనిమిది ఇటువంటి ఓం చిహ్నాలు ఉన్నాయి మరియు ప్రస్తుతం ప్రపంచము కుతెలిసిన ఇదే! ఈ జొన్లిన్గ్కాంగ్ సరస్సు సమీపంలోఅందమైన ఒక చిన్న దేవాలయం ఉంది. దీన్ని చోట కైలాష్ అంటారు. ఇది ఆది కైలాష్ గా ప్రసిద్ధి చెందింది. ఇది **$30^{0}$.0'20''**ఉత్తర అక్షాంశం, **$80^{0}$.0'25''**తూర్పు రేఖాంశంపై ఉన్నది. ఇక్కడ చాలా అందమైన పరావతి తల్ అనే సరస్సు ఉంది. ఓం పర్వత శిఖరం సందర్శించటానికి భారతదేశం-నేపాల్ సరిహద్దు లో ఉన్న కాళి నది కైలాష్ మార్గం వెంట కాలినడక చేసుకుంటూ వెళ్ళాలి. ఇది నేపాల్, టిబెట్ మరియు భారతదేశం సమావేశం సరిహద్దు. తమే బ్రహ్మ పర్వత్ సమీపంలో ఉన్న సిన్ల పాస్ వద్ద చోటా కైలాష్ - కైలాస పర్వతం ప్రతిరూపము.

ఆది కైలాష్ హిమాలయ పర్వతశ్రేణుల్లో ఒక పురాతన పవిత్ర స్థలం. ఉత్తరాఖండ్ లో ధార్చుల అందమైన పట్టణం. ఈ ప్రాంతం సమీపంలో సమీపంలో ఓం పర్వత్, ఆది కైలాష్, మానస సరస్సు, ఇండియా-నేపాల్, ఇండియా-సైనో బార్డర్ దగ్గర గా వుంది. ఈ శివ నివాసం చేరుకోవడానికి సాధారణంగా కుటి నుండి జాంగ్ లింగ్ కాంగ్ వరకు **14** కి.మీ కాలినడకన సుదీర్ఘ ప్రయాణం చేయాలి.

ఆదిగుంజివరకు మార్గం ఒకటే. ఆది కైలాష్ చేరుకోవడానికి కుటి నది వంతెన దాటాలి. ఆది ఒక మందపాటి మంచు దుప్పటి కింద 4 కి.మీ కఠినమైన ప్రయాణం. ఓం పర్వతము దీనిని చిన్న కైలాసమని, పిలుస్తుంటారు...ఈ పర్వత గొప్పదనమేమిటంటే, ఈ పర్వతంపై పేరుకున్న మంచు ఓంకార రూపాన్ని సంతరించుకోవడమే... ఈ పర్వతాన్ని ఈశ్వరుని ప్రతి రూపంగా భావిస్తుంటారు. ఆరవ కైలాసంగా ప్రసిద్ధి చెందిన మహేష్ కైలాస్ పర్వతం **$32^{0}$.40'17"** ఉత్తర అక్షాంశం, **$76^{0}$.66'92"** తూర్పు రేఖాంశంపై ఉన్నది. ఏడవ కైలాసంగా శ్రీకాండ్ కైలాస్ పర్వతం **$31^{0}$.39'58"** ఉత్తర అక్షాంశం, **$77^{0}$.38'12"** తూర్పు రేఖాంశంపై ఉన్నది.

ఈ నల్లరాతి శిలా పర్వతము పై "ఓం" సృష్టిశబ్ద రూపము మంచు నిక్షేపాల తో సహజంగా ఏర్పడుతుంది. సృష్టికి ప్రారంభంలో "ఓం" అనునటువంటి ప్రణవమే ముందు ఆవిర్భవించింది. ఓం ధ్వని పరబ్రహ్మము. 'ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరం- మామ్ అనుస్మరన్' అంటే బ్రహ్మ, ఇది వేదం. ఇది సృష్టి శబ్ద రూపము. ఓంకారంలో ఉన్న 'అ', 'ఉ' మరియూ 'మ్' అనే అక్షరాలు ఒక్కోటి విడి విడి అర్థాన్ని ఇవ్వగలవు. ఈ పర్వత ప్రకృతి అద్భుతం ప్రసిద్ధి చెందింది. పురాణాల ప్రకారం హిమాలయ పర్వతాలలో ఎనిమిది ఇటువంటి ఓం చిహ్నాలు ఉన్నాయి మరియు ప్రస్తుతం ప్రపంచము కుతెలిసిన ఇదే!

భగవంతుడు ఓంకారము మరియు 'అథ' అని పలికిన తరువాత ప్రపంచాన్ని సృష్టించడం ఆరంభించాడని చెప్ప బడుతుంది. కాబట్టే మనం తలపెట్టే ఏ పని ఆరంభము లోనయినా ఓంకార నాదము శుభ సూచకంగా పరిగణించ బడుతుంది. ఓంకారనాదము చేసినప్పుడు వచ్చే శబ్దము గంట యొక్క ప్రతిధ్వనిని పోలి ఉండాలి. అది మనసుని శాంతింపచేసి పరిపూర్ణమైన సూక్ష్మమైన శబ్దంతో సంధింప జేస్తుంది. మానవులు దాని అర్థంపైన ధ్యానం చేసి ఆత్మానుభవాన్ని పొందుతారు. అసలు శబ్దానికీ, జీవ సృష్టికీ సంబంధం ఏమిటి అని సూక్ష్మంగా పరిశీలిస్తే శబ్దం వాయు ప్రకంపనలద్వారా తెలుస్తుంటుంది. శరీరంలో అనేకరకాల శబ్దాలు కలుగుతున్నప్పటికీ, అవి పైకి వినపడవు. ఇవన్నీ సూక్ష్మ శబ్దానికి చెందినవే; ఇవన్నీ వాయువులనే కలుగుతుంటాయి. శరీరంలోవున్న వాయువుని 'ఐదు'గా విభజించారు. అవి:- ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన వాయువులు. రెండవదైన స్థూలశబ్దం విషయానికి వస్తే ఇది బాహ్యంలో వినిపించే శబ్దం. మాటల శబ్దం; ఉరుముల శబ్దం, మొదలైనవి. సృష్టిలో ప్రతి జీవి శబ్దం చేస్తుంది. పక్షులు, జంతువుల అరుపులు; చెట్లు, నదులు, సముద్రజలాల శబ్దాలు మనం వింటూ ఎంతో ఆహ్లాదం పొందుతుంటాం. సంగీత శాస్త్రజ్ఞానంలేని పసివాని దగ్గరనుండ, పెద్దవాళ్ళవరకూ చక్కటి సంగీత శబ్దానికి లయబద్ధంగా అందరూ కదులుతూ, ఆనందాన్ని పొందుతుంటాం. ఆఖరకు ప్రపంచాన్ని కళ్ళతో చూడలేని గ్రుడ్డివాళ్ళుకూడా శబ్దంద్వారా విషయాల్ని గ్రహిస్తుంటారు. శబ్దరహితమైన ప్రపంచమే లేదు. సృష్టికి మూలమైన శబ్దం లయకారకుడైన శివుని నృత్యంనుంచే ఓంకార శబ్దంతో మొదలయింది. ఈ సృష్టి అంతా నాద బ్రహ్మమయం. సర్వము అక్షరాత్మకము, వైఖరి శబ్ద బ్రహ్మమయము. శబ్దమే బ్రహ్మము. నాదమే బ్రహ్మము. అక్షరములు అచ్చులు, హల్లులు పరమ శివుని చే అనుగ్రహింప బడినవి. ఒక్కో వర్ణము ఒక్కో దేవతను, తత్వమును సూచించును. కావున అక్షరములన్నియు మంత్రము లగుచున్నవి. అందుకే ఆ సర్వమంగళ మాతృకావర్ణ రూపిణి అయినది. సర్వ వర్ణములలో మొట్ట మొదటి అక్షరము అయిన "అకారము" శివుడు, ప్రకాశము. అంత్యాక్షరమైన "హకారము" శక్తి, విమర్శము. వీని సామరస్యమే "అహం". అచ్చులు శక్తి రూపములు. హల్లులు శివ రూపములు. ప్రతి శబ్దమునకు ఒక్కో అర్థము కలదని, శక్తి, ఈశ్వర తత్వముల కలయక నుండి ధ్వని పుట్టు చున్నదని మంత్ర శాస్త్రములు చెప్పుచున్నవి.
భగవంతుడు ఓంకారము మరియు 'అథ' అని పలికిన తరువాత ప్రపంచాన్ని సృష్టించడం ఆరంభించాడని చెప్ప బడుతుంది. కాబట్టే మనం తలపెట్టే ఏ పని ఆరంభము లోనయినా ఓంకార నాదము శుభ సూచకంగా పరిగణించ బడుతుంది.

ఓంకారనాదము చేసినప్పుడు వచ్చే శబ్దము గంట యొక్క ప్రతిధ్వనిని పోలి ఉండాలి. అది మనసుని శాంతింపచేసి పరిపూర్ణమైన సూక్ష్మమైన శబ్దంతో సంధింప జేస్తుంది. మానవులు దాని అర్థంపైన ధ్యానం చేసి ఆత్మానుభవాన్ని పొందుతారు.

అసలు శబ్దానికీ, జీవ సృష్టికీ సంబంధం ఏమిటి అని సూక్ష్మంగా పరిశీలిస్తే శబ్దం వాయు ప్రకంపనలద్వారా తెలుస్తుంటుంది. శరీరంలో అనేకరకాల శబ్దాలు కలుగుతున్నప్పటికీ, అవి పైకి వినపడవు. ఇవన్నీ సూక్ష్మ శబ్దానికి చెందినవే; ఇవన్నీ వాయువులనే కలుగుతుంటాయి. శరీరంలోవున్న వాయువుని 'ఐదు'గా విభజించారు. అవి:- ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన వాయువులు.ప్రాణవాయువు అంటే అప్రయత్నం లేదా అసంకల్పిత శ్వాస ప్రక్రియద్వారా లోపలికి తీసుకునే గాలి.

అన్ని ప్రాణుల్లోకెల్లా మనిషికి మాట్లాడే శక్తి, ఒక భాష వున్నాయి. మనస్సులో ఎన్ని భావాలున్నా, వాటిని చెప్పటానికి ఒక భాషవున్నా, ఆ భాషను ఉపయోగించి, ఆ భావాలను చెప్పాలంటే శబ్దం లేదా మాటకావాలి. ఆ శబ్దానికి ఈ ఉదానవాయువు ఎంతో ఉపయోగపడుతుంది.

వ్యానవాయువు ఇది శరీరమంతటా వ్యాపించివుండి చెమటని బయటకు పంపుతుంది. అయితే, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప ఈ వాయువులు చేసే శబ్దాలు శరీరంలోపల సూక్ష్మశబ్దాలుగానే వుంటూ, బాహ్యంలోకి వచ్చినప్పుడు శబ్దాలను వినిపిస్తుంటాయి.

రెండవదైన స్థూలశబ్దం విషయానికి వస్తే ఇది బాహ్యంలో వినిపించే శబ్దం. మాటల శబ్దం; ఉరుముల శబ్దం, మొదలైనవి. సృష్టిలో ప్రతి జీవి శబ్దం చేస్తుంది. పక్షులు, జంతువుల అరుపులు; చెట్లు, నదులు, సముద్రజలాల శబ్దాలు మనం వింటూ ఎంతో ఆహ్లాదం పొందుతుంటాం. సంగీత శాస్త్రజ్ఞానంలేని పసివాని దగ్గరనుండ, పెద్దవాళ్ళవరకూ చక్కటి సంగీత శబ్దానికి లయబద్ధంగా అందరూ కదులుతూ, ఆనందాన్ని పొందుతుంటాం. ఆఖరకు ప్రపంచాన్ని కళ్ళతో చూడలేని గ్రుడ్డివాళ్ళుకూడా శబ్దంద్వారా విషయాల్ని గ్రహిస్తుంటారు. శబ్దరహితమైన ప్రపంచమే లేదు.సృష్టికి మూలమైన శబ్దం లయకారకుడైన శివుని నృత్యంనుంచే ఓంకార శబ్దంతో మొదలయింది. ఈ సృష్టి అంతా నాద బ్రహ్మమయం. సర్వము అక్షరాత్మకము, వైఖరి శబ్ద బ్రహ్మమయము. శబ్దమే బ్రహ్మము. నాదమే!

"ఓం" అనేది ఒక అక్షరం, ఒక పదం, ఒక వాక్యం. ఓం కారము నుండి సకల వర్ణములు ఉత్పన్నము లైనవని వేదములు చెప్పుచున్నవి. ఈ విధముగా ఓంకారము జీవనగమ్యం, సాధన, ప్రపంచము దాని వెనుక ఉన్న సత్యము భౌతికము అభౌతికము సాకార-నిర్వికారములు అన్నింటిని తెలియబరుస్తుంది. రెండవదైన స్థూలశబ్దం విషయానికి వస్తే ఇది బాహ్యంలో వినిపించే శబ్దం. మాటల శబ్దం; ఉరుముల శబ్దం, మొదలైనవి. సృష్టిలో ప్రతి జీవి శబ్దం చేస్తుంది. పక్షులు, జంతువుల అరుపులు; చెట్లు, నదులు, సముద్రజలాల శబ్దాలు మనం వింటూ ఎంతో ఆహ్లాదం పొందుతుంటాం. సంగీత శాస్త్రజ్ఞానంలేని పసివాని దగ్గరనుండ, పెద్దవాళ్ళవరకూ చక్కటి సంగీత శబ్దానికి లయబద్ధంగా అందరూ కదులుతూ, ఆనందాన్ని పొందుతుంటాం. ఆఖరకు ప్రపంచాన్ని కళ్ళతో చూడలేని గ్రుడ్డివాళ్ళుకూడా శబ్దంద్వారా విషయాల్ని గ్రహిస్తుంటారు. శబ్దరహితమైన ప్రపంచమే లేదు. సృష్టికి మూలమైన శబ్దం లయకారకుడైన శివుని నృత్యంనుంచే ఓంకార శబ్దంతో మొదలయింది. ఈ సృష్టి అంతా నాద బ్రహ్మమయం. సర్వము అక్షరాత్మకము, వైఖరి శబ్ద బ్రహ్మమయము. శబ్దమే బ్రహ్మము. నాదమే బ్రహ్మము. అక్షరములు అచ్చులు, హల్లులు పరమ శివుని చే అనుగ్రహింప బడినవి. ఒక్కో వర్ణము ఒక్కో దేవతను, తత్వమును సూచించును. కావున అక్షరములన్నియు మంత్రము లగుచున్నవి. అందుకే ఆ సర్వమంగళ మాతృకావర్ణ రూపిణి అయినది. సర్వ వర్ణములలో మొట్ట మొదటి అక్షరము అయిన "అకారము" శివుడు, ప్రకాశము. అంత్యాక్షరమైన "హకారము" శక్తి, విమర్శము. వీని సామరస్యమే "అహం". అచ్చులు శక్తి రూపములు. హల్లులు శివ రూపములు. ప్రతి శబ్దమునకు ఒక్కో అర్థము కలదని, శక్తి ఈశ్వర తత్వముల కలయక నుండి ధ్వని పుట్టు చున్నదని మంత్ర శాస్త్రములు చెప్పుచున్నవి. అకారాది హకారాంతము వరకు గల ఏబది వర్ణములు మాతృకా వర్ణములు. అకారాది, క్షకారాంతములు అంటే అ నుంచి క్ష వరకు గల వర్ణములను మాతృకలు అని అందురు. అ.. క్ష కలయకే అక్షరములు. సనత్కుమార సంహితలో వర్ణములకు రంగులు చెప్ప బడినవి. అకారాదులు ధూమ్ర వర్ణములు, కకారాదులు సింధూర వర్ణములు, డకారము మొదలు ఫ కారము వరకు ...గౌర వర్ణములు, వ కారము మొదలు అయిదు అరుణ వర్ణములు, ల కారాదులు బంగారు వన్నె గలవి, హ కార, క్ష కారములు... మెరుపుతో సాటియైనవని చెప్ప బడినది. ఈ విధముగా దేవి అక్షర రూపిణి, మాతృకా వర్ణ రూపిణి అయి, శబ్ద బ్రహ్మ స్వరూపిణిగా, శబ్దాతీతగా పిలువ బడుచున్నది. ఈ మాతృకా వర్ణములే శ్రీ చక్ర స్వరూపములు. శ్రీచక్రమునందలి ద్వితీయ భూపురమునందు, బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేన్ద్రి, చాముండా, మహాలక్ష్మి. అనే అష్ట మాతృకలు కలవు. ఈ అష్ట మాతృకలను ఉపాసించిన వానికి సకల విద్యలు వచ్చును అని వామకేశ్వర తంత్రము చెప్పు చున్నది.

ఈ కైలాస విశ్వశక్తి ప్రవాహానికి కారణం శక్తివంతమైన ఏకాదశ రుద్రులైన మరుతాల శివ తాండవ విన్యాసం. ఇవి వివిధ తీవ్రతలతో వివిధ భంగిమల్లో దూది పింజల్లాగా, మేఘాల్లాగా తరంగ స్వభావాన్ని కూడా ప్రదర్శిస్తాయి. దీనివల్ల కైలాస కుదురుతో ఒక శక్తివంతమైన చిలికే కవ్వమథనం యొక్క యాంత్రిక చలనము వలన భూమి యొక్క లోపలి అంతర భాగం ఏకాదశ రుద్రులైన అగ్ని మరుతాలాకర్షణ, వికర్షణ శక్తితో చుట్టుముట్టి యున్న పదార్థాలు విచ్ఛిత్తి చెంది, ఆవిరి రూపం ధరించి సూర్యాగ్నితరంగాలతో విశ్వకాంతిగా ఏర్పడి భూఅంతర్భాగాన్ని గంటకు 1012 మైళ్ళ వేగంతో సవ్యంగాసూర్యుడు ఏడు గుర్రాల రథమును ఎక్కి తూర్పు నుండి పడమరకు ప్రయాణించినట్లు, భూఅంతర భాగం తూర్పు నుండి పడమరకు పరిభ్రమణం ఓంకారనాదంతో కూడిన విశ్వకాంతి స్థిర తరంగాల నిరంతర పరిభ్రమణం చేస్తోంది.శుక్ర గ్రహం భ్రమణం భూభ్రమణానికి వ్యతిరేకదిశలో ఉన్నందున అక్కడ పశ్చిమాన సూర్యోదయం, తూర్పున సూర్యాస్తమయం ఉంటాయి. ఈ కైలాస విశ్వశక్తి భూమి అంతర్భాగ ఒత్తిడి 360 వరకు ఉంచుతూ, రుద్రుని అమిత శక్తివంతమైన పుత్రులు మరుతాల ద్వారా శీతోష్ణ స్థితి నియంత్రణ, ఒక గాఢమైన దావాగ్నిలో 12140.33 డిగ్రీలు ఈ లేదా **6726.85** డిగ్రీలు నిరంతరం అంతర పరిభ్రమణం ఓంకారనాదంతో కూడిన విశ్వకాంతి స్థిర తరంగాల నిరంతర ప్రవాహం కొనసాగిస్తోంది అన్నశాస్త్రీయ వాస్తవాన్ని అత్యంత వైజ్ఞానిక క్రమంలో లెక్కగట్టి సూర్య సిద్ధాంతం, బ్రహ్మసిద్ధాంతం, పంచఖగోళశాస్త్ర సిద్ధాంత గ్రంథాలలో మరియూ ఋగ్వేద 10 మండలము 92 సూక్తాలలో అనువర్తించబడింది.

యజ్ఞస్య వో రథ్యం విశ్పతిం విశాం హోతారమ్ అక్తోర్ అతిథిం విభావసుమ్ ।
శోచఞ్ ఛుష్కాసు హరిణీషు జర్భురద్ వృషా కేతుర్ యజతో ద్యామ్ అశాయత ॥ **10-092-01**
స్తోమం వో అద్య రుద్రాయ శిక్వసే క్షయద్వీరాయ నమసా దిదిష్టన ।
యేభి: శివ: స్వవాఏవయావభిర్ దివ: సిషక్తి స్వయశా నికామభి: ॥ **10-092-09**
తే హి ద్యావాపృథివీ భూరిరేతసా నరాశంసశ్ చతురఙ్గో యమో ?దితి: ।
దేవస్ త్వష్టా ద్రవిణోదా ఋభుక్షణః ప్ర రోదసీ మరుతో విష్ణుర్ అర్హిరే॥ **10-092-11**
విశామ్ ఆసామ్ అభయానామ్ అధిక్షితం గీర్భిర్ ఉ స్వయశసం గృణీమసి ।
గ్నాభిర్ విశ్వాభిర్ అదితిమ్ అనర్వణమ్ అక్తోర్ యువానం నృమణా అధా పతిమ్॥ **10-092-14**
రేభద్ అత్ర జనుషా పూర్వో అఙ్గిరా గ్రావాణ ఊర్ధ్వా అభి చక్షుర్ అధ్వరమ్ ।
యేభిర్ విహాయా అభవద్ విచక్షణ: పాథ: సుమేకం స్వధితిర్ వనన్వతి॥ **10-092-15**

భూమికి, చంద్రునికి మధ్య దూరం, చంద్రుని వ్యాసానికి 108 రెట్లు ఉందని. భూమికి,సూర్యునికి మధ్య దూరం, సూర్యుని వ్యాసానికి 108 రెట్లు ఉందని. సూర్యుని యొక్క వ్యాసం భూమి వ్యాసానికి 108 రెట్లు అనీ నిర్ధారించారు. ఈ వేదగణన ఆధునిక సాంకేతిక విశ్వగణనలో లభించిన భూమికీ, చంద్రునికీ,భూమికీ సూర్యునికీ ఉన్న దూరంలో దాదాపు సరిపోయింది.

ఆయుర్వేదం మనిషి శరీరంలో 108 మర్మ స్థానాలను గుర్తించింది.108 అనే మర్మాల గొలుసులో 107 గ్రంధులు శరీరంలో ఉంటాయని ఆయుర్వేదం చెబుతుంది. ఇవి జీవచైతన్యం మానవ శరీరంలో మిళితమయ్యే కేంద్ర స్థానాలు, ఈ మర్మస్థానాల ద్వారా ప్రాణశక్తి జీవిని చైతన్యపరుస్తుంది. అలాగే పవిత్రమైన శ్రీ చక్రయంత్రంలో 54 స్త్రీ, 54 పురుష అంతర్భాగాలు ఉంటాయి. వీటి మొత్తం 108. సంస్కృత భాషలో 54 అక్షరాలు ఉంటాయి. వీటిని శివ, శక్తి తత్వాలైన స్త్రీ పురుష రూపాలుంటాయి. అనగా 54-2-108 "నాట్యాశాస్త్రం" లో చేతులు, కాళ్ళూ కలిపి చేసే నాట్యభంగిమల మొత్తం సంఖ్యను 108 గా గుర్తించారు. వీనిని "కరణ" ములంటారు..స్థానాలు, ఈ మర్మస్థానాల ద్వారా ప్రాణశక్తి జీవిని చైతన్యపరుస్తుంది.

ఈ కైలాస విశ్వశక్తి గురుత్వాకర్షణ గతిశక్తి వల్ల భూమిని అంటిపెట్టుకుని ఉన్న వాయువులతో నిండి ఉన్న పొరలో సుమరుగా 78.08 శాతం నత్రజని, 20.95 శాతం ఆమ్లజని, 0.93 శాతం ఆర్గాన్, 0.038 శాతం కార్బన్ డై ఆక్సైడ్, అటూఇటుగా ఒక శాతంసుమరుగా 78.08 శాతం నత్రజని, 20.95 శాతం ఆమ్లజని, 0.93 శాతం ఆర్గాన్, 0.038 శాతం కార్బన్ డై ఆక్సైడ్, అటూఇటుగా ఒక శాతం నీటి ఆవిరి మరియు అతిస్వల్ప పరిమాణాలలో ఇతర వాయువులు ఉన్నాయి. ఈ వాయువుల కలయికను సాధారణంగా గాలి అని పిలుస్తారు. భూమిపైన ఉన్న జీవరాసులను అతినీలలోహిత కిరణాల బారినుండి కాపాడటానికి మరియూ పగలు మరియూరాత్రుల ఉష్ణోగ్రతలను విపరీతమైన హెచ్చుతగ్గులకు లోనవకుండా చూడాటానికి ఈ వాతావరణం ఎంతయినా అవసరం. మరి ఇలాంటి భూమి పరిరక్షణ కైలాస పర్వత విశ్వశక్తి చేస్తోంది".

దేవహూతి సంతోషంగా భర్తవంక చూస్తూ "ఓ నా ప్రాణనాధా! శివ శక్తి తరంగాల విశిష్టత గురించి తెలుసుకోవాలని ఉన్నది." అని అడిగింది

కర్దమ ప్రజాపతి, "ఓ ప్రియ దేవహూతి! ఏకాగ్రతతో విను. ఒక వ్యక్తి దృఢ సంకల్పంతో, ఎలాంటి సంశయం లేకుండా ధ్యానించినట్లయితే ఇక ఆ ఆరాధనకు తిరుగులేదు. అదే తపస్సు. అలా కఠోర దీక్షలో నిమగ్నమైనప్పుడు అద్భుతవలయాకార చక్రం ఏర్పడుతుంది. ఏకాగ్ర చిత్తంతో తపస్సు చేసినప్పుడు మెదడులో పీనియల్ గ్రంధినుండి అపురూపమైన, మహాద్భుతమైన దివ్య కిరణాలు ప్రసరిస్తాయి. ఈ కిరణాలు విశ్వంలో తిరుగుతున్న విద్యుదయస్కాంత శక్తిని కదిలించివేస్తుంది. ఆ కిరణాలు మేఘాలను మించి అంతరిక్షంలోనికి దూసుకువెళ్ళి విశ్వశక్తుల వైపు దూసుకుపోతుంది. భూమి గురుత్వాకర్షణకన్నా కొన్ని లక్షల కోట్ల రెట్లు ఎక్కువగా, అత్యంత వేగంగా ఎంతటి వస్తువులనైనా తనకేసి లాక్కొనే గురుత్వ మహాశక్తి రోదసిలో అనంతం. దీనికి నిలయంగా వివిధ గ్రహాలు, ఉపగ్రహాలు, గ్రహశకలాలు, నక్షత్రాలు, తారామండలాలు, రాశికూటాలు, పిల్ల విశ్వాలు వంటి మహాద్రవ్యరాశితో కూడిన ఖగోళ వస్తువులు జగత్తులో మన లెక్కలకు అందవు. పరమాణు నక్షత్రాలు, నవ్యోజ్వల తారలు, కాలబిలాలు కాంతిని సైతంతమలోకి లాగేసుకుంటాయి. నక్షత్రాలు మృతస్థితికి చేరుకొన్న దశలో కాలబిలాలుగా పరిణామం చెందుతాయి. అటువంటి రెండు (జంట) భారీ కాలబిలాలు కలగలిసిపోయి ఒక మహాకాలబిలంగా మారే సందర్భాలు కోకొల్లలు. ఆ జంట కాలబిలాల మహా సంఘర్షణనే గురుత్వ తరంగాలు ! ఇవే శివ శక్తి తరంగాలు !

ఒక వ్యక్తి దృఢ సంకల్పంతో, ఎలాంటి సంశయం లేకుండా ధ్యానించినట్లయితే ఇక ఆ ఆరాధనకు తిరుగులేదు. అదే తపస్సు, ఆ దీక్ష, ధ్యానంతో, వారి నుదుటినుండి మహాజ్జ్వలమైన కాంతి కిరణాలు వెలువడి, అవి అంతే ప్రకాశవంతంగా, మనోహరంగా ప్రసరిస్తాయి. ఈ చరాచర సృష్టిలోని లోకాలన్నింటినీ పట్టి ఉంచుతున్న మహా విశ్వశక్తి గురుత్వాకర్షణ అలాంటి శక్తిని మహర్షులు తపసుస్సుతో సాధించే శక్తి ! అదే శివ శక్తి ! ఈ తపశ్శక్తితో విశ్వంలోని విద్యుదయాస్కాంత శక్తులు సైతం కల్లోలమౌతాయి.

"ఓ నా ప్రాణనాధా!కాంతి శాస్త్రం.....శక్తి తరంగాల విశిష్టత గురించి తెలుసుకోవాలని ఉన్నది." అని భర్తవంక చూస్తూ అడిగింది దేవహూతి

' 'ఓ ప్రియ దేవహూతి! సూర్యుని చుట్టూ తిరిగే భూమి, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శనికి, భూమి ఛాయా గ్రహాలైన రాహువు కేతు గ్రహాల నుంచి వివిధ దిశలలో కిరణాలు ప్రసరిస్తాయి. కిరణాల కోణాలు ప్రతి నిమిషానికి మారుతూ ఉంటాయి. ఇటు పైన సౌలభ్యం కొరకు "కాంతి" అంటే విద్యుదయాస్కాంత వికిరణం అని అన్వయించుకుందాం. కంటికి కనబడే కాంతికి "వెలుగు" అని పేరు పెడదాం. పదార్థాలన్నీ కాంతిని ఇంతో, కొంతో పీల్చుకుంటాయి. కొన్ని కొన్ని పదార్థాలు గామా నుండి రేడియో వరకూ ఉన్న ఏడు రకాల కాంతులలో కొన్నింటిని ఎక్కువగా పీల్చుకుంటాయి. కంటికి కనిపించే కాంతి పట్టాలోనే ఇంద్ర ధనస్సులోని సప్త వర్ణాలు ఇమిడి ఉన్నాయి,

సూర్యుడు ఎక్కుగా "కళ్ళకి కనిపించే కాంతి కిరణాలు "విరజిమ్ముతాడు. ఆకాశంలో మరొక రకం సభోమూర్తులు కేవలం x-కిరణాలని విరజిమ్ముతాయి. అవి మన కళ్లకి కనబడవు. వాటిని చూడాలంటే మనకి x-రే కళ్లేనా ఉండాలి లేకపోతే x-రే టెలిస్కోపు అనే మరొక రకం దూరదర్శినిని అయినా వాడాలి. నిజానికి ఒక నభోమూర్తి ప్రకాశిస్తున్నప్పుడు అది వెలార్చే శక్తి ఒక్క వెలుగు రూపంలోనే కాకుండా అనేక ఇతర రూపాలలో బహిర్గతం అవుతూ ఉంటుంది. వేడి రూపంలో ఉన్న శక్తి, వెలుగు రూపంలో ఉన్న శక్తి కాకుండా ఇంకా అనేక అదృశ్య రూపాలలో శక్తి ఉంటుంది. దీనికి కారణం సూర్యరష్మితో ఉండేవి, మన కంటికి కనపడనివి అయిన అత్యూద కిరణాలు (ulraviolet rays).

వీణ వాయించి సప్తస్వరాలు పుట్టించినప్పుడు ప్రతి స్వరానికి వీణ తీగ కంపించే జోరుకీ సంబంధం ఉంటుందని మనందరికీ తెలుసు. తీగ కంపించినప్పుడు పుట్టే శబ్దానికి రెండు లక్షణాలు ఉంటాయి. ఒకటి, జోరు (frequency), ఇదే స్వరాన్ని నిర్ణయిస్తుంది. రెండవది బిగ్గతనం (loudness).తీగని ఎక్కువగా పైకి లాగితే దాని డోలన పరిమితి (amplitude) పెరుగుతుంది, మనకి శబ్దం బిగ్గరగా వినిపిస్తుంది.. తీగ పొడవు

తీగ ప్రకంపించే జోరుని (అంటే స్వరాన్ని) నిర్ణయిస్తుంది.

శబ్దతరంగాలకి, విద్యుదయస్కాంత తరంగాలకీ (electromagnetic spectrum) మౌలికమైన తేడాలు ఉన్నప్పటికీ, అన్ని తరంగాలకీ డోలన పరిమితి (amplitude), జోరు, లేదా, తరచుదనం (frequency) అనే రెండు లక్షణాలు ఉంటాయి. తరంగాలని వర్ణించేటప్పుడు మరొక భావం వాడతారు, తరంగ దైర్ఘ్యం (wavelength). ఒక అల శిఖ (crest) నుండి పక్కనున్న శిఖకి కాని, గర్త (trough) నుండి పక్కనున్న గర్తకి కాని ఉన్న దూరమే తరంగ దైర్ఘ్యం.

వాతావరణ పీడనంలో తటాలున సంభవించే మార్పుల వల్ల ఆకాశంలోని మేఘాలు కదులుతాయి వాటిలోని మంచుముక్కలు అప్పుడు, నీరు కొంత చెల్లాచెదురై వాటి మధ్య ఘర్షణ జరిగి మేఘాలకు విద్యుదావేశం కలుగుతుంది మేఘలపై రుణ విద్యుదావేశం (negative electric charge) వస్తే, భూమిపై వస్తువులకు ధన విద్యుదావేశం (positive electric charge) సంక్రమిస్తుంది. జరిగితే ఒక సారిగా తీవ్రమైన విద్యుత్ వీటి మధ్య అనుసంధానం ఉత్సర్గం (electric discharge) వెలువడుతుంది ఈ ఎలక్ట్రిక్ అదే ప్రకాశవంతమైన మెరుపు వల్ల విద్యుత్ స్పార్క్ అయస్కాంత తరంగాలు ఏర్పడుతాయి.

విద్యుదయస్కాంత కిరణాలని కాని, కాంతి కిరణాలని కాని తరంగాలుగా ఊహించుకుంటే ఆ తరంగాలకి ఉన్న జోరు ఆ కిరణాల రంగుని నిశ్చయిస్తుంది. కనుక ఒక కిరణం యొక్క తరంగ దైర్ఘ్యం చెప్పినా, జోరు (లేదా తరచుదనం) చెప్పినా, దాని రంగు చెప్పినా ఒక్కటే. సూర్యరశ్మి ఏడు రంగులుగా విడిపోతుంది. ఈ సప్తవర్ణాల మాలకి ఇటూ, అటూ - మన కంటికి కనిపించకుండా - ఇంకా చాల పెద్ద వర్ణమాల ఉంది. మన కంటికి కనిపించేవి, చక్షుష దూరదర్శినులకి (optical telescopes) కనిపంచేవి అతి కొద్ది. అవే తేజోమేఘాలు (nebulae), నక్షత్ర గోళాలు, వాటితో నిండిన క్షీరసాగరాలు, మొదలైనవి. ఇవే బిలియన్ల కొద్దీ ఉన్నాయి.కాని ఇదే విశ్వంలో మనకి "కనపడని" (కంటికి, ఇప్పటి వరకు మనం నిర్మించిన పరికరాలకి కూడా "కనపడని") కృష్ణ పదార్థ (dark matter) అనేది ఒకటి, కృష్ణ శక్తి (dark energy) అనేది మరొకటి ఉన్నాయి. విద్యుదయస్కాంత కిరణ తరంగాలు ఏడు రకాలు. అవి 1) రేడియో తరంగాలు, 2) మైక్రో తరంగాలు, 3) పరారుణ కిరణాలు, 4) దృశ్య కాంతి, 5)అతినీలలోహిత కిరణాలు 6) x-రే కిరణాలు, 7) గామా కిరణాలు.

కాని దృశ్య కాంతిని తప్ప మిగతా వాటిని మనం చూడలేం. ఏడు రకాల విద్యుదయస్కాంత తరంగాలను వాటి తరంగదైర్ఘ్యం పెరిగే క్రమంలో లేదా పౌనఃపున్యం తగ్గే క్రమంలో వరుసగా అమరిస్తే - ఆ అమరికను విద్యుదయస్కాంత వర్ణపటం అంటారు. విద్యుదయస్కాంత వర్ణపటంలోని వివిధ వికిరణాల ధర్మాలు, ఉపయోగాలు వాటిని ఉపయోగించి పనిచేసే వస్తువులు, ఆ వస్తువులు పనిచేసే సూత్రాలు లాంటి అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. పపంచం మొత్తం వికిరణాలతో నిండి ఉంది. ఏ ఒక్కరూ వీటి ప్రభావం నుంచి తప్పించుకోలేరు. మనం ఉపయోగించే టీవీ, మొబైల్, మైక్రోవేవ్ ఓవెన్, ఇతర పరికరాలు, నక్షత్రాలు శక్తిని విద్యుదయస్కాంత తరంగాల రూపంలో విడుదల చేస్తున్నాయి. రాడార్, శాటిలైట్, మొబైల్ కమ్యూనికేషన్స్, టీవీ, రేడియో ప్రసారాలు, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జీపీఎస్) తదితర నిత్యావసర ప్రక్రియల్లో విద్యుదయస్కాంత తరంగాల వినియోగం తప్పనిసరి. సాధారణంగా విద్యుదయస్కాంత వికిరణాలు వాటి తరంగదైర్ఘ్యం ప్రకారం రేడియో తరంగాలు, మైక్రో తరంగాలు, టెరా హెర్ట్జ్ వికిరణాలు, పరారుణ వికిరణాలు, దృగ్గోచర వర్ణపటం (దృశ్య కాంతి), అతినీలలోహిత కిరణాలు, x-కిరణాలు మరియు గామా కిరణాలుగా వర్గీకరింప బడతాయి.

కైలాస పర్వత విశ్వశక్తి రత్నాల మధ్య ఉన్న అతీంద్రియ కిరణ రహస్యము గురించి తెలుసుకో... ముందుగా రత్న శాస్త్రరహస్యము గురించి తెలుసుకో....శివ శక్తి తరంగాల ప్రత్యేకత గురించి తెలుసుకో... జ్యోతిష్యంలో ఉండే నవగ్రహాలకు, నవరత్నాలకు మధ్య దగ్గర సంబంధం ఉంది నవరత్నాలలో కూడా అంతర్లీనంగా కాంతిని వెదజల్లే తత్వం ఉంటుంది. వజ్రం, వైఢూర్యం, గోమేధికం, పుష్యరాగం, నీలం, మరకతం, మాణిక్యం, విద్రుమం, ముత్యం చాలా ప్రసిదద్ధమైన నవ రత్నాలు, వాటి వర్ణ విన్యాసం వల్ల, పారదర్శిక స్వభావం వల్ల, అపురూత వల్ల వీటికి విలువ ఏర్పడుతుంది. సౌర శక్తి సూర్యిడి కిరణాల నుండి వెలువడే శక్తి. .ఈ సౌర శక్తి నుశ్రీనంచి వచ్చే సౌర కిరణాలు, రత్నాలు వెలువరించే కాంతి కిరణాలు పరస్పరం పరావర్తనం, వక్రీభవనం చెంది మన శరీరంపైన వాటి ప్రభావాన్ని పడకుండా కాపాడుతాయి. కెంపు... సూర్యుడు, ముత్యం, చంద్రుడు, పగడం. కుజుడు, మరకతం. బుధుడు, పుష్యరాగం. గురువు, వజ్రం. శుక్రుడు, నీలం, శని, గోమేధికం.. రాహువు, వైడూర్యం. కేతువు నుండి వెలువడే సౌర శక్తి వల్ల శరీరంలో సమతుల్యత కలుగుతుంది.కైలాస పర్వతం స్వయంభువుగా అవతరించింది. మంచుకొండల్లో.. వెండి వెన్నెల అతీంద్రియ మహాశక్తులు, అంతు పట్టని వెలుగు దివ్వెలు, సముద్ర మట్టానికి 22,028 అడుగుల ఎత్తైన మహొన్నతమైన ఆధ్యాత్మిక శిఖరం ! ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానానికి అందని అసాధారణ వ్యవస్థ ! ఈ విశ్వంలో కైలాసం విశ్వ కేంద్రం ఈ విశ్వ కేంద్రం నుండి విశ్వానికి లభిస్తున్న చైతన్య శక్తి ! విశ్వమంతా వ్యాపించి వున్న శక్తి అని ఋగ్వేద సంకేతార్థాలతో, శాస్త్రీయ ఆధారాల సువివరణతో రహస్య భేదన చేయటం జరిగింది ! కైలాస పర్వతం యొక్క ఏటవాలు భాగాన్ని కల్ప వృక్షం అపాదించుకున్న రీతిలో కనిపిస్తుంది యొక్క దక్షిణ భాగం నీలమణి పర్వతం., తూర్పు భాగం స్ఫటికం, పశ్చిమ భాగం కెంపు మరియు ఉత్తర భాగం స్వర్ణంగా చెప్పబడింది. కైలాస అంటే "విలువైన హిమ రత్నం "ఈ కైలాస పర్వతము నుండి ఉద్భవించే దివ్య కిరణాలు అత్యంత శక్తి వంతమైన నివారణ శక్తి కలిగి ఉంటాయి..ఈ దివ్య కిరణాలు ఇంద్రధనస్సు లోను, గ్రహాల్లోను, జాతి రాత్నాల్లోను సారూప్యత కలిగి ఉంటాయని ఋగ్వేదము నిర్దేసించినది.

**ఉప త్వాగ్నే దివే దోషావస్తర్ ధియా వయమ్- । నమో భరన్త ఏమసి ॥ 07-001-1**

దివేదివే - అంటే ప్రతి రంగులో ప్రత్యేకమైన స్పందనలు, కంపనలు, విద్యుదైఐస్కాంత తరంగ దైర్గ్యములు కలిగి ఉంటాయి. ఉప త్వాగ్నే

అంటే సప్త వర్ణములనుండి సప్తస్వరాలు, సప్త దాతువులు, సప్త మరుత్తులు, సప్త ద్వీపాలు మొదలగు విశ్వ సృష్టి మవులిక అంశాలన్నీ ఏర్పడ్డాయి.విశ్వంలో కల సౌర శక్తిలో కల రంగులకు సంక్షిప్త రూపాలని ఋగ్వేదము నిర్దేసించినది. ఏమసి అంటే స్తూల దృష్టికి గోచరము కాని ఈవిశ్వ కేంద్రం నుండి విశ్వానికి లభిస్తున్న చైతన్య శక్తి ! ధియా వయమ్ విశ్వమంతా వ్యాపించి వున్న దివ్య కిరణాల శక్తి ! దోషావస్తర్ ఈ కైలాస దిసల నుండి ఉద్భవించే దివ్య కిరణాలు అత్యంత శక్తి వంతమైన నివారణ శక్తి కలిగి ఉంటాయి. ఈ దివ్య కిరణాలు ఇంద్రధనస్సు లోను, గ్రహాల్లోను జాతి రాత్నాల్లోను సారూప్యత కలిగిఉంటాయి. నిత్య జీవితంలో కొన్ని నియమాలు పాటించి శాస్త్రీయ పద్ధతులలో ఏరంగు లోపము వల్ల విపరీత పరిస్థితి ఏర్పడిందో అరంగు కల జాతి రత్నము ధరించుట వల్ల, అందులోని అంతరిక్ష సంబంధమైన దివ్య శక్తి ఆ మనిషికి అందించబడుతుంది. ఆ రంగుకు ప్రతి నిధి అయిన గ్రహాము యొక్క ప్రభావము తగ్గుతుంది.

ఋగ్వేద బుక్కులో **అగ్నిమ్ ఈళే పురోహితం యజ్ఞస్య దేవమ్ ఋత్విజమ్ । హూతారం రత్న ధాతమమ్ ॥ 01-001-1**

పర్వతము నుండి ఉద్భవించే దివ్య కిరణాలు అత్యంత శక్తి వంతమైన నివారణ శక్తి కలిగి ఉంటాయి..ఈ దివ్య కిరణాలు ఇంద్రధనస్సు లోను, గ్రహాల్లోను, జాతి రాత్నాల్లోను సారూప్యత కలిగి ఉంటాయని ఋగ్వేదము నిర్దేసించినది.రత్నధాతమం అంటే ధర్మ, జ్ఞానరత్నాలతో, హూతారం అంటే సౌర వ్యవస్థ యొక్క కేంద్రంగా ఉన్న కైలాస పర్వత విశ్వ శక్తి అగ్నిమ్ ఆక్సీకరణ చర్య, మనుష్యుల స్థితి గతులు, భవిష్యత్తు, వ్యవహారాలపై ప్రభావం ఎంతో ఉంది. యజ్ఞస్య దేవమ్ అంటే ఈ విశ్వమంతా రంగుల రంగేలిలో ఏర్పడ్డదే ।

జాతి నవరత్నాలు ధరించుట వల్ల, అందులోని అంతరిక్ష సంబంధమైన దివ్య శక్తి ఆ మనిషికి అందించబడుతుంది. ఆ రంగుకు ప్రతి నిధి అయిన గ్రహాము యొక్క ప్రభావము తగ్గుతుంది.

జాతి నవరత్నాలుఅంటే కెంపు, వజ్రం, నీలం, పుష్యరాగం, పచ్చ, ముత్యం, పగడం, గోమేధికం, వైఢూర్యాలు. ఇవి అంతరిక్ష అతీంద్రియ కిరణ జాలాన్ని కలిగి ఉంటాయి. వాటిలో బహిరంగముగా ప్రసరించే రంగులనే కాక, అంతర్గతముగా దివ్య కిరణాలూ కలిగి ఉంటాయి. వాటి శక్తి అనంతము, అద్భుతము సర్వ వ్యాపకత్వ లక్షణ శరీరములోని అన్ని మర్మ సందుల్లోకి ప్రవేశించి నివారణ జరుగుతుంది

సూర్యగ్రహానికి కెంపు చాలా ప్రీతి. పంచమహా భూతాలలో అగ్ని తత్వము గల రత్నము కెంపు. సూర్యుడు, పురుష గ్రహాము.

చంద్రుడు స్త్రీ గ్రహాము, చంద్రుడు జలగ్రహామై తెల్లని వర్ణము గలవాడగుట వలన జలము వల్ల పుట్టి సమాన వర్ణచ్చాయలు గల ముత్యములు చంద్ర సంభంధములై యున్న విచంద్రగ్రహానికి ముత్యము చాలా ప్రీతి.

కుజుడు (అంగారకుడు) పురుష గ్రహాము, అంగారకుడు రక్త వర్ణము కలిగి అగ్ని తత్వం గల ముదురు ఎరుపురంగు కలిగి నునుపుగా ఉండి ప్రకాశవంతమైన పగడాలు కుజగ్రహానికి చాలా ప్రీతి. బుధ గ్రహము పీత వర్ణము గల స్త్రీ గ్రహాము. మకరత (పచ్చ) రత్నాలు బుధగ్రహానికి చాలా ప్రీతికరమైనవి.

గురువు పురుష గ్రహాము. కర్ణేంద్రియ ప్రధానమైన ఆకాశతత్వాధిపతి బృహస్పతి, ఆకాశము శబ్దలక్షణము కలది ఈ పుష్యరాగం కూడా పై లక్షణము కలిగియుండును అందువలన గురు గ్రహానికి విశేషమైన ప్రతీతి (గురు) గ్రహమునకు సంభంధించిన పుష్యరాగ రత్నాలు బృహస్పతి గలవి.

. నవగ్రహములలో అగ్ని తత్వ గ్రహము శుక్రుడు స్త్రీ గ్రహాము, ఆకాశములో శుక్రగ్రహం దేదీప్య మానంగా ప్రకాశిస్తూ ఉంటుంది వజ్రంకూడా ప్రకాశిస్తూ మరియే రత్నమునకు లేనటువంటి కాంతి ప్రభలతో వెలుగొందుతూ ఉన్నందున వజ్రానికి శుక్రగ్రహము ఆదిపత్యము వహించుచున్నాడు

నీలాకాశంలో నీలి రంగు వెలుగొందే శని గ్రహానికి నీలరత్న మంటే ప్రీతి.

భూగోళము యొక్క కుడి ఎడమ భాగాలే రాహువు కేతువు ఛాయా గ్రాహకులు, రాహుగ్రహాని కదిదేవత గోమాతగా వేదములందు తెలుపబడినది అట్టి గోమాత యొక్క మూత్రము వంటి రంగు విశేషమైన ప్రీతి కల్గిన గోమేధికరము రాహుకు. వైడూర్య రత్నలు కేతు గ్రహానికి ప్రీతి. అని ఆయుర్వేద గ్రందాల్లో, జ్యోతిష్య రత్న శాస్త్రాల సంప్రదాయంలో నవరత్నాల వివరణ కలదు.

అన్ని జాతి నవరత్నాలు కైలాస పర్వతము అయితే వలే స్వచ్ఛమైనవి కావాలి. ధరించే వారికీ, రత్నానికి మద్య శాస్త్రాలకు అందని కాంతి వలయబందము ఒకటి ఉందనేది సత్యము ! అదే విధంగా మానవ జీవితాలకు కూడా దగ్గర సంభంధం ఉన్నది. జీవితంలో కలిగే కష్టసుఖాలు, వ్యాధిబాధలు, దుఃఖసంతోషాలకు, గ్రహాలు మూల కారణమని జోతిష్యశాస్త్రం చెబుతుంది


ఈ మానవజీవితంలో కలిగే వ్యతిరేక ఫలితాల నుండి తప్పుకొని పూర్తి శుభఫలితాలు పొందడానికి గ్రహశాంతులతో బాటుగా రత్నములను ధరించే విధానాలు కుడా జ్యోతిశాస్త్ర పరమైనవే!

ఇదే కైలాస పర్వత విశ్వశక్తికి రత్నాల మద్య ఉన్న అతీంద్రియ కిరణ రహస్యము అని ఋగ్వేదము నిర్దేసించినది!

'ఓ ప్రియ దేవహూతి! ఈ తప్పశ్శక్తి.... శివ శక్తి తరంగాల విశిష్టతతో గణేశుడు కంటికి కనపడని మహాకాలబిలంకది పతిఅయిన కాళకుడిని మ్రింగి తారకాసురుడిని శిక్షించాడు.ఈ తప్పశ్శక్తి మహిమ ఇంత అంత అని చెప్పలేము. విశ్వామిత్రుడు పుట్టుకతో క్షత్రియుడు. మహారాజయిన గాధికి కుమారుడై కుశవంశంలో కౌశికుడుగా రాజ్యభోగాలు అనుభవించి పెరిగి పెద్ద వాడయ్యాడు. చాలా కాలం రాజ్యాపాలన చేశాడు. ఎన్ని ఓటములు ఎదురైనా వాటినే విజయాలుగా మా ర్చుకొని సప్తర్షులలో ఒకనిగా నిలిచాడు విశ్వామిత్రుడు. విశ్వామిత్రుడు పట్టుదల, దీక్ష, తపోనిష్టా గరిష్టుడు. దీక్షతో సాధించలేనిది లేదని లోకానికి చెప్పేందుకే ఈయన చరిత్ర సాక్ష్యం. విశ్వామిత్రుడి ఘోర తపస్సుకు మెచ్చి, శివుడు ప్రత్యక్షమై

ధనుర్వేదం లోని సర్వ రహస్యాలు సాంగోపాంగంగా బోధించాడు. మనస్సు లగ్నం చేసి అనేక మార్లు తపస్సు చేసి బ్రహ్మని మెప్పించి రాజర్షి పదవిలోంచి బ్రహ్మర్షి స్థానం పొంది లోకపూజ్యుడయ్యాడు. సప్తర్షులలో అగ్రగణ్యుడయ్యాడు. ఋషిశ్రేష్ఠులందరి చేత వందనీయుడయ్యాడు.






F47 http://sivkishen.wikia.com/wiki/File:Power_of_Tapas.JPG

విశ్వామిత్రుడు కేవలం పరాక్రమవంతుడైన రాజు, తపస్సంపన్నుడైన మహర్షి మాత్రమే కాదు. హరిశ్చంద్రుడి సత్యవ్రతాన్ని పరీక్షించినదీ, రామలక్ష్మణులకు అస్త్రశస్త్రవిద్యలు నేర్పించినదీ విశ్వామిత్రుడే. ఎవరు ఘోర తపస్సు చేస్తున్నా తన దేవేంద్రుని పదవి ఎక్కడ పోతుందోనని ఇంద్రునికి తగని భయం. అందుకే ఒకసారి విశ్వామిత్రుడు తపస్సు చేస్తుండగా ఆ తపస్సును భగ్నం చేసేందుకు ఇంద్రుడు మేనకను పంపించాడు. మేనక వల్ల విశ్వామిత్రునికి శకుంతల అనే కుమార్తె కలిగింది. శకుంతల, దుష్యంతులకుమారుడు భరతుడు. విశ్వామిత్రుడి మనుమడు భరతుడి పేరుమీదగానే భరతఖండం, భారతదేశం అనే పేర్లు వచ్చాయి. సృష్టికి ప్రతిసృష్టి చేసిన విశ్వామిత్రుని గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే!

. విశ్వామిత్రుడు తన తపశ్శక్తి చేత సమాధి నిష్ఠాగరిష్ఠత చేత అనేక మంత్రార్థాలు కొత్త కొత్త మంత్రాల దర్శనం కూడా పొందాడు. యిన్ని మంత్రాల ద్రష్ట విశ్వామిత్రుడు ఒక్కడే. అందుకే ఆయనవి మంత్రద్రష్టా ఋషి అంటారు. ఋగ్వేదంలో పది మండలాలలో మూడవమండలమును వైశ్వామిత్ర మండలం అంటారు. యిందులో 62 సూక్తులు వున్నాయి. ఈ మంత్రాలన్నీ విశ్వామిత్రుడు చేసినవే. ఈ తృతీయ మండలంలో ఇంద్ర, అదితి, అగ్నిపూజ, ఉష, అశ్వనీ, ఋభు, మొదలుగువారి స్తోత్రాలున్నాయి. మళ్ళీ అనేక విజ్ఞాన వధ్యాత్మిక విషయాలు కూడా ఉన్నాయి. గోమాత వర్ణన ప్రాశస్త్యాలు వున్నాయి. ఈ వైశామిత్ర మండలములో బ్రహ్మ గాయత్రీ మహామంత్రానీ చూచి ప్రజలకి, లోకానికి చూపించాడు. ఆయన వల్లనే గాయత్రీ మహామంత్రం పైకి తృతీయ మండలంలో 62వ సూక్తిలో 10వ మంత్రం గాయత్రీ మహామంత్రంగా విఖ్యాతిగాంచింది. విశ్వామిత్రుడు లేకపోతే ఈ గాయత్రీ మహామంత్రం మనకి లభ్యమయ్యేది కాదు. ఈ మహామంత్రం వేదమంత్రాలకి మూలం . అన్ని మంత్రాలకీ బీజం. ఈ మంత్రానికున్న శక్తి అపారమైంది. విశ్వామిత్ర మహర్షి తపస్సంపన్నుడు. ఆయనకి గాయత్రీ మాత అనుగ్రహం వల్లనే ప్రతిసృష్టి చేయగలిగిన అపరబ్రహ్మ కాగలిగాడు.

వేదాలోన్ని వైజ్ఞానికంగా నిర్ధరించనడిన కాలం, కాంతి, తరంగాల నిరంతర ప్రవాహం, పంచభూత సూత్రాలు, అణువు, పరమాణువు, కణాల భరిత విశ్వ శక్తి, అంతరిక్షం, గురుత్వాకర్షణ శక్తి జ్ఞానం నిగూఢమైన రహస్య స్తోత్రాలను అర్థం చేసుకోని, వాటినిభేదన చేయ డానికి సంస్కృత భాషలోవున్న ఆరు వేదాంగాలైన శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిష్యము మరియు కల్పమును బాగా అభ్యసించి ఉండాలి. ఇవి నేర్చుకొవటం అంత సులభం కాదు. అందుకే ఆధునిక కలి యుగంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు, భాషాశాస్త్రజ్ఞులు, పురాతత్వ శాస్త్రవేత్తలు, ఖగోళ శాస్త్రజ్ఞులు. చరిత్రకారులు అంతగా ఉత్సాహము చూపలేరు. ఇంక సామాన్యులకు గురించి చెప్పేదేముంది. శాస్త్రీయ, న్యాయ, నైతిక సూత్రాల పట్ల, ఆధ్యాత్మిక, తాత్విక, సాంప్రదాయ జీవన మార్గం పట్ల అవగాహన, ప్రగాఢ గౌరవం, విశ్వాసం తీసుకుని రావటం చాలా కష్టం.

దేవహుతి సంతోషంగా భర్తవంక చూస్తూ, “ఓ నా ప్రాణనాధా! నిజం.ఆధునిక కలియుగంలో సంస్కృత భాష అంతగా ఉపయోగంలో ఉ ండదు. సంస్కృత భాషలోవున్న వేదాలను ఋషులు భగవంతుని నుండి విని గానం చేశారు. వేదాలను ఉచ్ఛరించడంలో స్వరానికి చాలా ప్రాముఖ్యత వుంది. అందుకే వీటిని శ్రుతులు అని కూడా అంటారు. అత్యంత మౌలిక ప్రమాణం మైన వేదంలోని ఋక్కులు, యజస్సులు, సామలు అధ్యయనము చేయవలెనంటే బహుకష్టము. ఋగ్వేదంలోనిలోని మంత్రభాగం. స్తోత్రాలు, ఆవాహనలను అర్ధం చేసుకొలంటే కుడా అంతే కష్టము . అన్ని సంప్రదాయాలలోను, దేవుని కొలిచే విధానాలు వేరువేరు గా ఉన్నాయి కాని మూలము, అర్ధము, పరమార్ధము, ఒక్కటే కదా! ఈ విశ్వములో రకరకాల మనుషులు, మనిషి మనిషి కి తేడా, మనసు మనసుకి తేడా ఉంటుంది. నాకు తెలసి జగన్మాత ఆవిర్భావాన్ని గురించి సప్తశతి రెండవ అధ్యాయంలో ఆమె అవతార గాధ అనేక సంకేతార్ధాలలో కానవస్తుంది. దేవదానవుల యుద్ధం నూరేళ్ళపాటు సాగింది. ఆ యుద్ధంలో దేవతలు పరాజితులయ్యారు. నిలువ నీడలేని వారు త్రిమూర్తుల నాశ్రయించారు. త్రిమూర్తుల నుండి వెలువడిన తేజశ్శక్తి, అగ్ని పర్వతంలా విజృంభించి, సమస్త విశ్వాన్ని ఆక్రమించింది. ఆ చిచ్ఛక్తి మాతృరూపం అనంత చలనము సూచించు జీవచైతన్యం. ఆమె త్రిలోచన; సూర్యచంద్రాగ్నులు ఆమె త్రినేత్రాలు; ఒక కన్ను విశ్వ జీవనాధారం. మరొకటి విశ్వసౌందర్య పత్రిక. ఆమె కనుబొమలు ఉదయ సంధ్య సంకేతాలు. త్రిశక్త్యాత్మికా, ;విశ్వస్వరూపిణీ, జగజ్జననీ ఆమెయే. దుర్గా, కాళీ, మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతి ఆమెయే. ఆమెయే బాల,లలితా, రాజరాజేశ్వరీ, త్రిపుర సుందరి. మహాశివుడు తన త్రిశూలంతో మరొక త్రిశూలాన్ని నిర్మించి ఆమెకిచ్చాడు. త్రిశూలం దైహిక, మానసిక,పాపంచిక ప్రవృత్తులను అణిచి, ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించు కేతం. విష్ణువు తన ధర్మచక్రం నుండి మరొక చక్రాన్ని సృష్టించి ఇచ్చాడు. జగత్తు యొక్క అనిర్బాధిత చలనానికి ప్రతీక చక్రం. ప్రజాపతి బ్రహ్మ అక్షరమాలనిచ్చాడు. శ్రీ మాత అకారాది క్షకారాంతవైఖరీ వాగ్స్వరూపిణీ అయింది. జగచ్చక్షువైన సూర్యుడు తన ప్రకాశాన్ని ఆమెకు సమర్పించాడు. సముద్రుడు కమలహారాన్ని, కుబేరుడు పానపాత్రను అర్పించాడు

.సముద్రుడు కమలహారాన్ని, కుబేరుడు పానపాత్రను అర్పించాడు. ఆ కానుకలన్నింటినీ స్వీకరించిన లోకమాత నవ్వింది. ఆ నవ్వు దానవ సమూహాన్ని కంపితం చేసింది. అమె దరహాస వదన దర్శనంతో దేవతా సమూహం అనందోత్సాహంతో నృత్యం చేస్తూ మహామాత తేజఃపుంజాలు లోకమంతటినీ కాంతిమంతం కనిపించాయి. దేవతలు ముగ్ధులై లోకమాత నవలోకించి 'హే జగజ్జననీ' అంటూ కేలుమోడ్చారు. వాత్సల్యపూర్ణమైన ఆమె ప్రసన్నవదనం నిరాశా నిస్పృహలను పటాపంచలు చేసింది. త్రిమూర్తుల దివ్యశక్తులను పుణికి పుచ్చుకొని ఆవిర్భవించిన అఖిలాండ కోటి బ్రహ్మాండనాయికైన జగన్మాత సృష్టి, స్థితి, లయల కొరకు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను తన ఆధీనం చేసుకుంటూ షోడశాక్షరీ మంత్రానికి అధిష్టాన దేవతగా, శ్రీ చక్ర నీరాజనాలందుకునే ఏకాదశ శక్తుల సంగ్రహంగా, అపరాజితగా కొలువులందుకునే తల్లి. రక్షాశక్తి, మంత్రశక్తి, ప్రాణశక్తి, కళాశక్తి, విశ్వశక్తి, విద్యాశక్తి, వైభవశక్తి, సంహారశక్తి, ఆదిపరాశక్తి, ధార్మిక శక్తి, విజయశక్తులు దేవిలో నిండి నిబిడస్త్రకృతమై ఇంద్రాది దేవతలచే ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి స్వరూపిణిగా, త్రిగుణాత్మికగా స్తుతింపబడింది. శక్తి స్వరూపిణి అయిన పార్వతిదేవీ! నిన్ను తెలుసుకుంటే ఈ జగత్తు, ఈ సంసారం అదృశ్యమైపోతుంది. తెలుసుకోకపోతే రజ్జు సర్పభ్రాంతిలాగా ఏడిపిస్తూ ఉంటుంది. చిదేకస్వరూపిణీ! అఖండానంద రూపిణీ! వేదతాత్పర్యభూమికా! పంచకోశా తిక్తా! అవస్త్రాత్రయసాక్షిణీ! త్వంపదలక్ష్యార్థా! ప్రత్యగాత్మ స్వరూపిణీ! ప్రణవరూపా! హ్రీంకారమూర్తీ! నానామంత్రాత్మికా! కృపాసింధూ! నమోనమః ” దేవహుతి గద్గద స్వరాలతో చేసిన స్తుతులకు మహాదేవి సంతృప్తి చెందింది.” ఆనందోత్సాహంతో మత్తకోకిల కంఠాన్ని సవరించి...

“విశ్వమాతా! జగద్ధాత్రీ! విశాలాక్షీ, విరాగిణీప్రగల్భా, పరమోదారా! పరమోదా మనోమయా!!”

”నమోదేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమ: !నమ: ప్రకృత్యై భద్రాయై నియతా: ప్రణతా: స్మతామ్””!”

అంటూ మంత్రం ప్రస్తుతింపసాగింది.

లలితాదేవి చిరునవ్వులు చిందిస్తూ దేవహుతిని ఆధ్యాత్మిక తత్త్వంలోకి మేలుకొల్పుతూ, ఆమే హృదయపద్మాలకు వికాసం కల్పిస్తూ, “అఖండ సౌభాగ్యవతి గా వర్తిల్లు” అన్న వాత్సల్యపూర్ణమైన ఆశీర్వచనం తరువాత ఆ జగన్మాత కర్దమ ప్రజాపతి తో,

“ఓ యోగీశ్వర! నీ మనో తపన చాల ఉచితమైనదే! నిశ్చల స్దితిలో వున్న ఏవస్తువైనా మార్పుకి గురైతే తప్ప నిశ్చలస్దితిలోనే ఉంటుంది. అదే విధంగా చలనంలో వున్న ఏ వస్తువైనా, మరే కారణం చేతనైనా మార్పు చేయబడితే తప్ప అదేవేగంతో అదేదిశలో ప్రయాణిస్తూనే ఉంటుంది. ఆధునిక కలి యుగంలో మనస్సు ఆరాటంతో ఒక శక్తివంతమైన అధికారానికై ఆశిస్తే... అది కోరికల సమరక్షేత్రంగా మారి... భావోద్వేగాలకు లోనై... భౌతిక, భావోద్వేగ, మానసిక మరియు శక్తి చర్యలను దిగజార్చుతూ, బలహీనపరుస్తూ స్వీయ విధ్వంసానికి ఉ త్సాహముత.దారితీస్తుంది.అయితేమహోత్తములైన సద్గురువుల మంచి ప్రవచనాలను వినడం ద్వారా, పుణ్యక్షేత్రాలను దర్శించడం ద్వారా, సత్సాంగత్యంద్వారా, గొప్ప సాహితీవేత్తల సత్ గ్రంథ పఠన ద్వారా సమసిపోతుంది. జీవితం సామరస్యంగా, ప్రలోభరహితంగా సన్మార్గంలో సుఖమయంగా సాగుతుంది.

“ఓ దేవహుతి! ఆధునిక కలి యుగంలో సాహిత్య సేవలో, నీవు ఒకఅద్భుతమైన రచనాశైలిగా మూర్తీభవించి గొప్ప సాహితీవేత్తకు కావలసిన శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, యతి, ప్రాస, ఛందస్సు, గద్యం మరియు పద్యం వ్రాయు విధివిధానాలు అతిక్షుణ్ణంగా ఉ త్సాహముతో అధ్యయనం చేయడానికి సామరస్యంగా భాసిల్లుతావు!”

“ఓ యోగీశ్వర! అందుకే నీవు ఆధునిక కలి యుగంలో సాహిత్య సేవలో, శుద్ధ చైతన్యముగా మూర్తీభవించి భారతీయ వేదాంతం, సనాత ధర్మ సంప్రదాయాలకు పరిపూర్ణ సత్యానికి ఆధారమైన జ్ఞానంతో, ఆధునికతకు యథార్థ విచారణ ద్వారా రూపమిచ్చి భౌతిక విజ్ఞానానికి

శాస్త్రవేత్తలను మరింత పవిత్రం గావించే రీతిలో ధర్మాలకు ఆధారమై, ఆలోచనకు రూపమై, ఆచరణకు ప్రతీకమై సభ్యతకు సారమై, సార్వజనీన తత్త్వానికి దృఢత్వ బంధమై ఆపాత మధురమైన వేదనిత్యనూతనంగా భాసిల్లుతావు!"




F48 http://sivkishen.wikia.com/wiki/File:Shanti_Mantra.jpg

అందుకే ఆధునిక కలి యుగంలో శ్రీశివకిషన్ కలియుగ విశ్వామిత్రులు. ఆదిశక్తి అపూర్వ ప్రేరణతో, దైవిక ఆశీస్సులతో, ఆదరణతో, కైలాసనాథుని ఉత్తేజముతో శాస్త్రీయ హేతుబద్ధత కలిగిన లిఖితబద్ధంచేసిన "శివ సామ్రాజ్యం" అన్న మహా గ్రంథం పవిత్ర యజ్ఞసమాన క్రతువు "అమూల్య హిమాభరణం"! ఒక వివరణాత్మక పరిశోధన తర్వాత,కైలాసనాథుని గాథలవాస్తవాలన్ని అత్యంత వైజ్ఞానిక క్రమంలో వివరించిన శైలి, తీరు అత్యంత ప్రశంసనీయంగా ఉన్నాయి. ధరణీ మండలాన్ని పరిభ్రమింపజేస్తున్న రహస్య విశ్వశక్తి గురించిన వివరాలను శాస్త్రీయ లెక్కగట్టి, భారతీయ విజ్ఞానం సంస్కృతి మరియు వారసత్వంతోపొందుపరిచిన తీరు నన్ను అమితంగా ఆకట్టుకున్నది. ఈ వేద విజ్ఞాన అమూల్య సాహితీ అమృత భాండాగారం! శ్రీశివకిషన్ రసబ్రహ్మ. కళాబ్రహ్మ! వారిని ఎంత కొనియాడినా తక్కువే! దైవిక ఆశీస్సులతో, వారు అఖండ యసస్సు తో యుగయుగాల్లో వర్తిల్లుతారు! **శివకిషన్** నామం సత్యం, శివం, సుందరం! ఇదే "విష్ణు రూపాయ నమశ్శివాయ""! శివ నామంతో బలపడిన ప్రాణశక్తి! జ్ఞానశక్తి! విష్ణు వే కిషన్ నామంతో బలపడిన జీవిత శక్తి! ఆకర్షణశక్తి! నీ మనో వాంఛా ఫల సిద్ధిరస్తు! " అన్న వాత్సల్యపూర్ణమైన ఆశీర్వచనం తరువాత అదృశ్యమైనది.

దేవహూతి భక్తిపారవశ్యానికి కర్దమ ముని ముగ్ధుడైపోయాడు. అతను దేవహూతి స్వచ్ఛమైన హృదయాన్ని ఆమె పెదాలపై ఉండే చిరు నవ్వు లో చూసాడు ఆమె మనస్సు యొక్క ప్రతిబింబాన్ని బహిరంగ పరుస్తున్న ముఖంపైన కనిపించే ప్రశాంతతలో చూసాడు. కష్టాలలో ఆదరించే ఆమె వ్యక్తిత్వాన్ని స్పష్టంగా ప్రకటిస్తున్న ఆమె కాటుక కళ్ళులో చూసాడు. ఆమె నడుస్తున్నపుడు వచ్చే సన్నటి శబ్దాలలో తను మీటుతున్న మానసవీణ మధుగీతంలొ వినిపిస్తున్న సాగర మధనం, అమృత మధురం. సంగమ సరిగమ స్వరిపారిజాతం ఆమె తరగని సౌందర్యమని చెప్పకనే చెప్పుతున్నాయి. ఆమె ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉన్న ప్రవర్తనలోని హుందాతనం ఆమె జీవన విధానం. మానవత్వం, విజ్ఞానం. సున్నితత్వం. సమయస్ఫూర్తి ఆమె అందానికి అసలైన కారణాలని ప్రకటిస్తున్నాయి. దేవహూతిది నిజమైన అందం. అది పసివాడి నవ్వుల్లో, పసివాడిని పువ్వుల్లో, ఆకాశాన ఎగిరే పక్షుల్లో, కొండల్లో,, లోయల్లో, పర్వతాల్లో వినిపించే శాశ్వతమైన ఆనందమయ సంసార సంగీతం! ఆ అందం పంచ భూతాత్మకమైన ప్రకృతి పాడే సుమధుర గీతం విరిసిన సుమసుగంధాలుదశదిశంతాల్లో అరవిందమై కురుస్తున్న "జ్ఞానమకరందమే" దేవహూతిది. ఆమె తన భార్య అయినందుకు పరమానందంతో పరవశించి పోయాడు కర్దమ ముని.

కైలాస పర్వతశిఖరం మహోతేజోవంతంగా విరాజిల్లుతోంది. దేవహూతి సంతోషంగా భర్తవంక చూస్తూ,

"ఓ నా ప్రాణనాధా!"**విష్ణు రూపాయ నమశ్శివాయ"** ఆదివ్యతేజస్సు అజ్ఞాన తిమిరాలను పటాపంచలు చేస్తున్న కాంతిపుంజమే ఈపర్వతం పైన ఆకాశంలో ప్రకాశిస్తోంది. ఈ దివ్యకిరణాల శక్తి మేఘాలను మించి అంతరిక్షంలోనికి దూసుకువెళ్ళి విశ్వంలో తిరుగుతున్న విద్యుదయస్కాంత శక్తిని కదిలించివేస్తుంది. '

పరమశాంత స్వరూపాలతో ప్రత్యక్షమైన శివ, కిషన్ లను వీక్షించిన కర్దమ ప్రజాపతి ఆనందముతో మైమరచి లోతైన భక్తిపారవశ్యములో తన భార్య దేవహూతితో పాటు పాదాలపై బడి కీర్తించసాగాడు, " 'హే మహేశ్వరా!"హే హ్రీంకారమూర్తీ!"హే విష్ణు
దేవా! అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకా!నమోనమః! 'మీకు సవినయంగా ప్రణమిల్లుతున్నాము. మీకు మా వందనాలు!.మీ దర్శనం అపూర్వమైన ఆనందం! అద్భుతమైన మాధుర్యం! మీ మహోతేజోవంత పవిత్ర దివ్యరూపాలే సత్యం, శివం, సుందరం! మీరే మా ప్రాణశక్తి! మీరే మా జ్ఞానశక్తి! మీరే మా ఆకర్షణశక్తి! మీరే మా ధార్మిక శక్తి! మీరే మా కళాశక్తి! మీరే మా విద్యా శక్తి! మీరే మా జీవన శక్తి! నమోనమః!" అంటూ కేలుమోడ్చారు.

శివ, కిషన్ లు పరమానందంతో పరవశించి తమ వాత్సల్యపూర్ణమైన ఆశీర్వచనం తరువాత "ఓయోగిశ్వరా! "ఓ దేవహూతి! ఈ సృష్టిలో అద్భుతమైన మీ భక్తి, దీక్ష, తపస్సు. భావోద్వేగాలకు అతీతంగా, నిష్ఠాగరిష్ఠత పవిత్రం గావించే రీతిలో ధర్మాలకు ఆధారమైన మీఆలోచనలు

సాటి లేనివి! లోకపూజ్యమైనవి! శ్రేష్ఠులందరి చేత వందనీయులు! మీ దివ్యచరిత్ర వినినంతనే పాప పరిహారమై, భూతం భవ్యం భవిష్య చసర్వం వేదాత్ ప్రసిధ్యతి అన్నట్లు భూత, వర్తమాన, భవిష్యత్తనే కాలానికి రూపకల్పన చేసే మహా గ్రంథం "శివ సామ్రాజ్యంలో మీ జీవన దార్శనికతకు అద్దంపడుతూ, మీ ఆలోచనకు రూపమై, మీ ఆచరణకు ప్రతీకమై సభ్యతకు సారమై, మీ సార్వజనీన తత్త్వానికి దృఢత్వ బంధమై ఆపాత మధురమైన మీ దివ్యచరిత్ర నిత్యనూతనంగా భాసిల్లునున్నది. ఆధునిక యుగంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, మేధావులకు, ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాజానికి ఉపయోగపడే వేద విజ్ఞాన శోభితమైన అంశాలను అందించి, విశ్వ వాజ్ఞయానికి ప్రాణంమై, విశ్వచింతనకు ప్రత్యక్ష రూపమై మానవ జీవితానికి అర్థం-పరమార్థం ఆవిష్కరించబడి అడుగడుగునా దారి చూపిస్తుంది. మానవజాతి జీవనాడిలా ప్రపంచ పురోగతిని నైతిక విలువలతో పెంపొందించే ధర్మాలకు పరిపూర్ణ సత్యానికి ఆధారమైన జ్ఞానం. యథార్థ విచారణ ద్వారా మానవజాతి తెలుసుకునే ఈ సత్యదర్శన "శివ సామ్రాజ్యం" మహా గ్రంథం లో నిత్యనూతనంగా భాసిల్లునున్నవి."అని భవిష్య రూపకల్పన చేసే అదృశ్యమైనారు.

హరహరమహాదేవ శంభో శంకర!!
మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమధనాధ మహేశ్వరాయ
మందార ముఖ్య బహుపుష్ప సుపూజితాయ
తస్మై మ కారాయ నమ: శివాయ!!!

కర్దమ ప్రజాపతి, దేవహూతి పరమానందంతో పరవశించి సవినయంగా వందనాలుచేసారు. దేవహూతి సంతోషంగా భర్తవంక చూస్తూ, "ఓ నా ప్రాణనాధా! "శివసామ్రాజ్యం"లో ఉన్నా వారి విశిష్టత గురించి తెలుసుకోవాలని ఉన్నది." అని అడిగింది

కర్దమ ప్రజాపతి, "ఓ ప్రియ దేవహూతి! ఏకాగ్రతతో విను."శివసామ్రాజ్యం"శివపార్వతుల సన్నిధానం ఈ కైలాస పర్వత శిఖరాగ్రంలోనే వుంది. విశ్వ కేంద్రంగా, భూమ్యాకాశాలను కలిపే పవిత్ర పర్వతంగా విలసిల్లుతోంది. ఋగ్వేదంలోని **3.23.4, 9.63.5** మంత్రములు కైలాస పర్వతాన్ని విశ్వపీఠిగా విశ్వ స్తంభంగా, సృష్టికి నడిబొడ్డుగా పేర్కొన్నాయి. వైవిధ్యభరిత వేదాల ఆవిర్భావానికి మూలం.విశ్వకాంతితో ముడిపడి ఉన్నది విశ్వ(జనీన) సూత్రం. గురుత్వాకర్షణ శక్తి ఈ విశ్వాన్ని సమగ్రంగా, సక్రమంగా ఉంచినదని కోటానుకోట్ల సంవత్సరముల క్రితం ఋగ్వేదం ఉద్ఘోషించింది.ఈ దివ్య భౌగోళిక ప్రదేశముభౌతిక, మానసిక స్థితులను ఉద్ధరించు శక్తి కేంద్రము. ఇక్కడకు ఏ జీవి శరీరము తో చేరలేదు. ఈ అతి నిగూఢమైన శిఖరాలను ఉపగ్రహ చిత్రాలు సైతం బంధించలేవు..

ఈ కైలాస శిఖరాగ్రంలో పరమశివుడు తన అర్ధాంగియైన పార్వతి సహా నిత్యం ధ్యానం చేస్తూ ఈ సుదివ్య పర్వతంపై కొలువు దీరి ఉన్నాడు. బ్రహ్మాండ, పద్మపురాణాలలో తెలుపబడిన బ్రహ్మపుత్రిక శ్యామల శివపార్వతుల సంతాన సృష్టి రహస్యాము అతి కీలకమైనది. శివుడి ప్రేమలో మునిగి, తారకాసురడి మూలాన సంభోగజీవితానికి దూరమై పుత్రప్రాప్తి కోసం అమితంగా పరితపిస్తుందని పార్వతిని శపిస్తుందిశ్యామల. ఆమే సేవిత శివాని. ఈ శాప పర్యవసానం కారణంగానే పార్వతి గర్భబాహ్యాన సంతానానికి జన్మనివ్వాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. భర్త యొక్క సహజ అనురాగానికి దూరమవ్వాల్సి వచ్చింది. పార్వతి ప్రథమ కుమారుడు స్వేదజనితుడు అంధకాసురుడు. తన తల్లిని గుర్తించలేక ఆమెతోనే లైంగిక ఐక్యాన్ని వాంఛిస్తాడు. శివుడు మహిషాసురుడిని వధించిన త్రిశూలంతోనే గాయపర్చి పిదప కరుణిస్తాడు. అతనే భ్రుంగిశ్వరుడు,శివగణములకు అధిపతి. దేవీ భాగవతం, దేవీ గీత, శివ పురాణం, పద్మ పురాణం, గణేశ పురాణం, లింగ పురాణం, బ్రహ్మాండ పురాణం, అగ్ని పురాణం, వాయు పురణం, శ్రీ మద్భాగవతంలో తెలుపబడిన వారి శరీర ధూళి జనితుడైన ద్వితీయ పుత్రుడు గణేశుడు. అతనే గణేశగీత బోధనాచార్యుడు.ఈ గణేశగీత వేదశాస్త్రాలనయోగ విషయాలను అందరికీ అందుబాటులో ఉండేలా విలసిల్లుతోంది. వారి చిత్తజనితుడైన కనిష్ట పుత్రుడు షణ్ముఖుడు

భయంకర దానవుడైన తారకాసురుని సంహరించిన శివసేనాధిపతి. ఋగ్వేదం 10.146 లో తెలుపబడిన అరణ్యాయని వారి ఏకైక మానస పుత్రిక అరణ్య దేవతయై ఆయుర్వేదాన్ని వృద్ధి చేసి అందరికీ అందుబాటులో ఉండేలా పొందుపరిచింది. వీరితో పాటు దేవతలు, గంధర్వులు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, రాక్షసులు, నాగులు, సుపర్ణులు, వానరులు, వాసులు, రుద్రులు, మారుతాలు, ఆదిత్యులు, అసురులు, దానవులు, దైత్యులు, కాలకేయులు, వాలఖిల్యులు, విద్యాధరులు, నివతకవచులు, నందీశ్వరుడు, సేవిత శివాని కూడా ఉన్నారు.




F49 http://sivkishen.wikia.com/wiki/File:Kailash_Shikara.jpg

కాళకుడిని జయించిన అనంతరం ఒక గ్రహం నుంచి మరో గ్రహానికి, ఒక స్థితి నుంచి మరోస్థితికి మారడానికి అంతరిక్షంలో ఆకాశగంగకు రక్షిత మార్గాన్ని గణేశుడు ఏర్పరిచినందుకుగాను మహాదేవుడి జటాజూటంలో మహదానందంగా నాట్యం చేస్తోంది గంగ. ఆమె లయాత్మక నాట్యం శివుడిని ప్రసన్నుడిని చేసింది.

ఆరణ్యానిని గాంచి పరమేశ్వరుడు చిరునవ్వు చిందించాడు. సిందూరుడి పట్ల ఆరణ్యానికి ఉన్న ప్రేమను అర్థం చేసుకున్నది పార్వతి. గణేశుడి వంక చూస్తూ ఉంది ఆరణ్యాని. సిందూరుడి కోసం ఆమె హృదయం తపిస్తున్నది. గణేశుడు ఆరణ్యానిని చూసి "సిందూరుడి కోసమా నీ తపన?" అని అడిగాడు. ఔనన్నట్టు తలూపింది ఆరణ్యాని.

"ప్రియ సోదరి! సిందూరుడు నిన్ను తప్పక వివాహమాడతాడు" అని ఆప్యాయంగా చెప్పాడు గణేశుడు. ఆరణ్యాని ఆశ్చర్యపోయింది. గణేశుడి మాటకు తికమకపడింది. వృక్షాలు, పొదలు, పత్రాలు, ఫలాలు, మూలాలు, పర్వతశ్రేణులు, గుహలు, సెలయేళ్ళు, కాసారాలు, పక్షులు, జంతువులు మొదలైనవి చింతిస్తున్నాయి. అలాగే గంధర్వులు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, రాక్షసులు, నాగులు, సుపర్ణులు, వానరులు, విద్యాధరులు, వాలిఖిల్యులు, పిశాచాలు, దేవతలు, రుద్రులు, దానవులు, అసురులు, కాళకేయులు మరియు నివతకవచులు సైతం మౌనంగా వారంతా మౌనంగా అంతరంగంలో చింతిస్తూ..."గణేశుడు శివపుత్రుడుగాన పునర్జీవుని చేశారు. మరి మా స్వజనుల, సంతానం సంగతేంటి? ఎందుకిలా?" అని అనుకొంటున్నారు.

వారి బాధను, శోకాన్ని అర్థం చేసుకున్న ఆరణ్యాని..."పరమేశునకు జయము జయము! గణేశునకు జయము జయము!విఘ్ననాయకునకు జయము జయము! ఏకదంతునకు జయము జయము! శివతనయునకు జయము జయము! వరప్రదాతకు జయము జయము! యుద్ధంలో అసువులు బాసిన వారిని పునర్జీవులను చేయ ప్రార్థన" అని వేడుకొంది.

గణేశుడు క్షణం పాటు ఆలోచనామగ్నుడైనాడు. యుద్ధంలో తీవ్రప్రాణం నష్టం జరిగిన సంగతి గణేశుడు గ్రహించాడు.

మూషికం చెబుతున్నది గణేశుడు వింటున్నాడు... "నీ వద్ద ఒక్క చిరునవ్వు ఉంటే దాన్ని నీ ఆత్మీయులకు పంచి పెట్టు. జీవితం అందమైన కావ్యం లాంటిది. పఠిస్తున్నా కొద్దీ పఠించ ఆసక్తి పెరుగుతుంది. గడచిన కాలంలో ఒక్క క్షణం కూడా తిరిగిరాదు. కావున ఈర్ష్యాద్వేషాలను, కోపతాపాలను, అసూయాకామాలను, ఘర్షణలను మాని ప్రతీ ఒక్కరితో ప్రేమగా నడుచుకోవాలి. ప్రతీ ఒక్కరితో మధురంగా మాట్లాడాలి. ప్రతీ ఒక్కరితో సఖ్యతగా ఉండాలి. ఆనందాన్ని వెదజల్లాలి. స్నేహభావనను పెంపొందించాలి.

ఆప్యాయతను కురిపించాలి. కావున, గణేశ! యుద్ధంలో గాయపడిన వారిని, విగతజీవులైన వారిని అందరినీ పునర్జీవింపజేసి ఆయురారోగ్యాలను ప్రసాదించు. ఈ చిన్ని జీవి ప్రార్థనను మన్నించు" అని విన్నవించింది మూషికం.

అంతరంగంలో మననం చేసుకుంటూ పార్వతీపరమేశ్వరులకు ప్రార్థన ఒసిగాడు గణేశుడు. పంచభూతాలకు సైతం ప్రార్థన ఒసిగాడు. యుద్ధంలో గాయపడిన వారిని, మరణించిన వారిని పునారారోగ్యవంతులను చేయాలని, పునర్జీవులను చేయాలని సంకల్పించాడు. యుద్ధంలో అనేక మంది శిరములు ఛిద్రమైపోయాయి, చేతులు విరిగాయి, వెన్నుపూసలు విరిగాయి, పళ్ళు పగిలాయి, మోకాళ్ళు, భుజాలు చిత్తుచిత్తయ్యాయి. అనేక మంది విషసర్పాల కాటుకు బలయ్యారు. అనేక మంది క్రూర జంతువుల బారినపడి అంగవికలురయ్యారు. ప్రాణాలు సైతం కోల్పోయారు. గుర్తుపట్టలేని స్థాయిలో కాలిబూడిదయ్యారు. అనేక మంది మంటలకు మలమల మాడిపోయారు. అనేక మంది అస్త్రాల ధాటికి చితికిపోయారు. జంతువులు, వృక్షాలు మరియు పక్షులు సైతం ఈ యుద్ధానికి బలి అయ్యాయి. నందీశ్వర, రుద్ర మరియు అసుర సైన్యాలు కూడా ప్రాణాలు కోల్పోయాయి. అనేక మంది బూడిద మట్టిలో కలిసింది అనేక మృతకళేబరాలలోని స్రావకాలు వృక్షమూలాలకు ఎరువుగా, ద్రవపోషకాలుగా మారాయి. ప్రాణనష్టం అతి భారీ సంఖ్యలో జరిగింది. అత్యంత తీవ్రంగా జరిగింది. అయిననూ వారందరినీ పునారారోగ్యవంతులను చేయాలని, పునర్జీవితులను చేయాలని నిశ్చయించుకొన్నాడు గణేశుడు. బ్రహ్మ యొక్క ఆశీస్సులు తీసుకొన్నాడు గణేశుడు. గణేశుడి సంకల్పానికి కడు సంతోషించాడు విధాత. సృష్టిని పునరుద్ధరించాలనే గణేశుడి దివ్య తలంపును స్వాగతించాడు శ్రీమహావిష్ణువు. గణేశుడి కరుణాహృదయానికి ప్రసన్నుడయాడు పరమశివుడు. తల్లిపార్వతి ఒక పాత్రలో గంగాజలాన్ని తీసుకొని, దానిలో గణేశుడి శరీరం నుంచి వచ్చిన సిందూరాన్ని తీసుకొని కలిపింది. ఈ మిశ్రమానికి తిలతైలం మరియు మూలికాపిష్టమైన ఉద్భిజను కలిపింది. ఇది మారుతాలకు అమృతమయ్యింది.

ఒక్కసారిగా, సిందూరుడు అరుణవర్ణంలో పునర్జీవితుడై అద్భుతంగా ప్రకాశించసాగాడు. విజ్ఞాన భరితుడైన పుత్రుడిని చూసి అమితానంద పడ్డాడు బ్రహ్మదేవుడు. తన సోదరుడు పునర్జీవితుడైనందుకుగాను సేవిత శివాని సైతం ఎంతో ఆనందించింది. సిందూరుడిని అతి సమీపం నుంచి గమనించిన పార్వతి ఆరణ్యానికి ఆతడు సరైన భాగస్వామి అని గ్రహించి అంగీకార సూచకంగా శివుడిని చూస్తూ తలూపింది. ఈ ముచ్చటైన జంట తనకు సైతం సమ్మతమేనన్నట్లు అంగీకార సూచకంగా చిరునవ్వు చిందించాడు పరమేశ్వరుడు.

సిందూరుడు గణేశుడి చరణాలను స్పృశిస్తూ... "ఓ గజానన! నీవు రక్షకుడవు! అందరిపై నీ కరుణావృష్టిని కురిపించు! అందరినీ పునర్జీవితులను గావింపుము" అంటూ వినయంగా అర్థించాడు.

సోదరి ఆరణ్యానిని ఆప్యాయంగా చూసాడు గణేశుడు. ఆమె కూడా సోదరునికి ఆప్యాయంగా హత్తుకుపోయింది.

గణేశుడి శరీరం నుంచి ప్రవహిస్తున్న గంగాజలం ఇప్పుడు ధనాత్మకంగా ఆవేశతమై ఉన్నది. క్షీరము, తేనె, దధి, నారికేళ జలం, ఔషధ పత్రాలు, గంధపు పిష్టము, కుంకుమలను మిళితం చేసేసరికి ఆ జలశక్తి ద్విగుణీకృతం, త్రిగుణీకృతం అయ్యింది. మంత్రోచ్చారణతో ఆ శక్తి బహుగుణీకృతమయ్యింది. ఈ మిశ్రిత జలంలో విద్యుచ్ఛక్తి రూపంలో సజీవ శక్తి ప్రవహిస్తున్నది. కైలాసంలోని అనేక ఖనిజాలు, వాయువులు గంగాజలంలో కలిశాయి. ఈ సమ్మిశ్రమం జీవాన్ని నింపేలా దివ్య గంగాజలానికి అవకాశం ఇస్తున్నది. అ దివ్యగంగాజల మిశ్రమం యుద్ధభూమిపై ప్రవహిస్తోంది.

"అప్స్వంతర్మృతమప్సు భేషజం" అని గంగను అర్థించాడు గణేశుడు. ఈ దివ్య గంగా జలం జీవామృతంగా పనిచేయుగాక! ఈ దివ్య గంగాజలం దేహాలను పరిశుద్ధం చేయుగాక! అదివ్యగంగాజలం సమస్త వ్యాధులను శమించుగాక! ఈ దివ్య గంగాజలం సదారోగ్యాన్ని, ఆనందాన్ని మరియు సంతృప్తిని ప్రసాదించుగాక! ఈ గంగాజలం సర్వులను శక్తివంతులను చేయుగాక! ఈ గంగాజలం అందరిలోనూ ఔషధ స్వీకరణ సామర్థ్యాన్ని పెంచుగాక! గంగాదేవి జీవుల ప్రథమ అనంతరం అగ్నిని ప్రార్థించాడు.

ప్రాణాధారం. ప్రతిజీవి శరీరంలోనూ సగం కంటే అధికం నీరే ఉంటుంది. ప్రతీఒక్క క్షణంలోనూ, కణజాలంలోనూ అధిక మొత్తంలో ఉండేది నీరే. సమస్త జీవక్రియలు, జీవప్రక్రియలు జలం మీదనే ఆధారపడతాయి. రక్తానికి, శోషరసానికి మూలం-జలం. హృదయక్రియాశీలతకు మూలం-జలం చర్మ సౌందర్యానికి మూలం-జలం. శరీరం ఉష్ణ నియంత్రణ సాధనం-జలం. జలం లేనిదే జీవం లేదు. జీవం లేనిదే సృష్టే లేదు.

పూలతో, పళ్ళతో, ధూపదీప నైవేద్యాలతో గంగాదేవికి పూజలు సలుపుతున్నాడు గణేశుడు. హారతి ఇస్తూ గంగకు ప్రార్ధన ఒసగుతున్నాడు.నందీశ్వరుడు, భృంగి, యోగినులందరు భక్తిభావముప్పొంగ "ఇదం ఆచమనీయం" అంటూ ఆచమనం చేస్తున్నారు. అందరూ గణేశుడిని నిరంతరాయంగా కీర్తిస్తూ, ఆ విఘ్నేశ్వరుడి పాదాలకు నమస్కరిస్తూ..."నమస్తుభ్యం గణేశ! జయ మహా గణేశ్వరా!" అంటూ ప్రార్ధిస్తున్నారు.

తల్లి పార్వతి నమస్కారము చేసి అంగన్యాసం చేయనారంభించింది.

హ్రాం-అంగుష్ఠాభ్యాం నమః
హ్రీం-తర్జనీభ్యాం నమః
హ్రూం-మధ్యమాభ్యాం నమః
హ్రైం-అనామికాభ్యాం నమః
హ్రౌం-కనిష్ఠికా భ్యాంనమః
హ్రాం-హృదయాయనమః
హ్రీం-శిరసే స్వాహా
హ్రూం-శిఖాయైవౌషట్

హ్రైం-నేత్రత్రయాయవౌషట్
భూర్భువస్సువరోం-ఇతి దిగ్బంధః

అంగన్యాసం చేయడం వలన దివ్యత్వం వెల్లివిరిసి బీజాక్షరాలను ఇలా ఉచ్చరించనారంభించారు.

"ఓం హ్రాం హ్రీం హ్రూం య ర ల వ శ ష స హ లం క్షం"

ఈ ప్రక్రియలో సమస్త వృక్షసామ్రాజ్యం, పక్షిసామ్రాజ్యం మరియు జంతుసామ్రాజ్యమే గాకనంది గణాలు, రుద్రగణాలు మరియు అసురగణాలు పునర్జీవితులయ్యారు. వీరభద్ర, పాశుపత, కాళముఖ, మహావ్రతి, దిగంబర, మైని, మహాపాశుపత్ మరియు వృషభధ్వజ సేనలు కూడా పునర్జీవితులయ్యాయి. వారందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

వారందరూ గణేశుడిని మనస్సులలో ప్రేమభావముప్పొంగ, భక్తిభావముప్పొంగ హృదయానందభరితంగా ప్రార్థించారు.

"మీరంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లిదురు గాక!
మీ దేహాలు పరిపుష్టంగా ఉండుగాక!
మీ అందరి మనస్సులు నిత్యం ఆహ్లాదంగా ఉండుగాక!
మీలో జీవశక్తి దృఢమౌగాక!
మీరంతా నిత్యశక్తివలురుగా ఉందురుగాక!

మీరందరిలో ప్రాణాపాన వాయువులు సమతుల్యంగా ఉండుగాక!" అని గణేశుడు అందరినీ ఆశీర్వదించాడు.

తళుకులీనుతున్న అరుణవర్ణ వస్త్రాలంకృతుడై, స్వర్ణాభరణ భూషితుడై ఉన్నాడు ఏకదంతుడు.

"అగజానన పద్మార్కం, గజాననం అహర్నిషం,
అనేకదంతం భక్తానాం, ఏకదంతం ఉపాస్మహే"
అంటూ శ్రీ గణేశుడిని దీవించాడు శ్రీమహావిష్ణువు.
"ఏకదంతం మహాకాయం, తప్తకాంచన సన్నిభం
లంబోదరం విశాలాక్షం, వందేహం గణనాయకం"
అంటూ దీవించాడు బ్రహ్మదేవుడు.
"వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా"అని దీవించాడు పరమేశ్వరుడు.

'విఘ్ననాయకా! అందుకొనుము మా అభివాదములు. వక్రతుండము మరియు మహాకాయము కలిగినవాడవు. కోటి సూర్యుల సమానంగా ప్రకాశించెడివాడవు. దేవతలకు అధిపతియైన నీకు జయము, జయము. సమస్తవిఘ్నాలను తొలగించెడి వాడవు. సర్వవేళలా రక్షణగా ఉండేవాడవు. సకల కార్యాలు దిగ్విజయంగా పూర్తిచేసే శక్తినిచ్చేవాడవు. ఆకాశగంగకు అధినాయకుడవు. ఈ అంతరిక్షం, పాలపుంత చతుర్భుజ వక్రతుండము వంటిది. శతసహస్ర కాంతి సంవత్సరముల వ్యాసం, సహస్ర కాంతి సంవత్సరముల మందం, కోటి సూర్యుల తేజస్సు కలిగిన మహాకాయుడివి నీవు. నీ చతుర్భుజాలు ద్వాదశ ఖండితముల వ్యత్యాసం కలిగి ఉంటాయి. నీ ప్రసన్నవదనం క్షీరసముద్రం వలె ఉంటుంది.

సౌరవ్యవస్థకు దాదాపు 22.5 - 25 కోట్ల సంవత్సరాలు పడుతుంది, ఒక ప్రదక్షిణము పూర్తి చేయడానికి. నీ మహాకాయం కాంతి కిరణాలు, వేడి మరియు సూర్యశక్తి వంటి మూడు అగ్నులను కలిగి ఉన్నది. ప్రతీ క్షీరసముద్రంలో (పాలపుంతలో) చతుఃసహస్ర నిఖర్వ నక్షత్ర మండలాలు ఉన్నాయి. దీని మొత్తం పరిధి త్రినియుతాలకు సమానం. ప్రతిఒక్క సౌరవ్యవస్థలో ఒక భూమి మరియు ఇతర గ్రహాలుంటాయి. ప్రతీ గ్రహంలోనూ జీవంతోపాటు చంద్రుడు కూడా  ఉంటాడు.

పాలపుంతలో మరియు సౌరవ్యవస్థలో ప్రతిపదార్థం సప్తర్షి మండలం చుట్టూ భ్రమిస్తుంటుంది. గజాసుర తొండం వలె వీటి ఆకారం ఉంటుంది. ఇది అసంఖ్యాక నక్షత్రాలను మరియు కేంద్రస్థానంలో భారీ కృష్ణబిలాన్ని కలిగి ఉంటుంది. పాలపుంత చక్రం వెడల్పుగా ఉండి అంతర్నక్షత్ర పదార్థాలను మరియు నక్షత్ర సమూహాలను కలిగి ఉంటుంది.

చతుర్భుజం అనగా పాలపుంత యొక్క నాలుగు భుజములు ఈ పాలపుంత నలుదిశలా నాలుగు నక్షత్ర మండలాలను కలిగి ఉంటుంది.

గణేశుడి చతుర్భుజాలు చాతుర్వర్గ జీవాలను ఏర్పరుచుతాయి. జలచరాలు ప్రథమవర్గం. భూచరాలు ద్వితీయ వర్గం. జంతుజాతులు తృతీయవర్గం మరియు వృక్షజాతులు చతుర్థ వర్గం. చతుర్వేదాలకు మూలానివి నీవు. విశ్వానికి నేత్రం వంటివాడవు నీవు- గజాననుడవు. నీవు మహోన్నతుడవు. నీవు అజరామరుడవు. ఆత్మ అనునది భగవత్ చైతన్యం. ప్రతీ ఒక్క జీవిలోనూ ఈ చైతన్యం ఉంటుంది. భగవచ్ఛక్తి జీవులను ఉనికిలోకి తెస్తుంది. వారిని పోషిస్తుంది. పదార్థమయాలు శరీరాలు. కావున ఈ శరీరాలు కాలంతో నశిస్తాయి. కానీ ఆత్మ మాత్రం శాశ్వతమైంది. ఆ భగవంతుడే నిత్యుడు, సత్యుడు! ఇది విశ్వజనీన వాస్తవం" అని నందీశ్వరుడు వివరించాడు.

ఆరణ్యానిని పరిణమాయమాడమని సిందూరుడి వద్ద ప్రతిపాదించాడు గణేశుడు. వారిపురి వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు పార్వతీపరమేశ్వరులు. వివాహానికి వచ్చిన అతిథులు, పెద్దలందరూ నూతన దంపతులను ఆయురారోగ్యఐశ్వర్యానందాలతో, సత్సంతానంతో, ఈశ్వరకృపతో వర్ధిల్లమని ఆశీర్వదించారు. ఆరణ్యాని పాపిట సిందూరాన్ని దిద్దుతున్నాడు సిందూరుడు. స్త్రీని దుష్టశక్తుల నుంచి సర్వదా రక్షిస్తుంది ఈ సిందూరం. అలాగే స్త్రీని వాత, పిత్త మరియు కఫ సంబంధిత రుగ్మతల నుంచి కాపాడుతుంది. "ఇది గణేశుడి బహుమానం" అని చెప్పింది పార్వతి.

"ఆరణ్యాని! ఇకపై నీవు భూమిపై వనదేవతగా వర్ధిల్లెదవు గాక! అరణ్యాలు పవిత్రమైనవి. ప్రాణాధారమైనవి. సారవంతమైనవి. అపరిమిత ఔషధ లక్షణాలు కలిగినవి. అరణ్యాలు భూదేవిని మరింత శక్తివంతం  చేస్తాయి" అని ఆశీర్వదించారు లక్ష్మీనారాయణులు.

శ్రీమన్నారాయణుడికి, శ్రీదేవి మరియు భూదేవిలకు పాదాభివందనం గావించారు నూతన దంపతులు. "దండకారణ్యంలో శ్రీరాముని అవతారంలో అరణ్యవాసం చేస్తున్నప్పుడు వనదేవతగా మా ఉపస్థితిని అనుభూతిని చెంది ఆనందపరవశురాలవు అవుతావు. ద్వాపరయుగంలో రాధాకృష్ణుల ప్రేమకు, సరససల్లాపాలకు సాక్ష్యంగా నిలుస్తావు. సకల మానవులకు మరియు ఇతర జీవజాలానికి ఆధారంగా నిలుస్తావు. అనేక వృక్షాలకు ఆలవాలం అవుతావు. మఱ్ఱివృక్షము త్రిమూర్తులను సూచిస్తుంది. బిల్వవృక్షము పవిత్రమైనది. పరమశివునకు ఆరాధ్యమైనది. అశ్వత్థవృక్షం లేదా బోధివృక్షము జ్ఞానానికి ప్రతీకలు. అరటివృక్షాలకు కాసిన అరటిపండ్లు మాకు నివేదనగా ఇవ్వబడతాయి. భాంగవృక్షం సంపదను, సౌభాగ్యాన్ని కలుగజేస్తుంది. ఈ వృక్షం యొక్క పత్రాలను మహాశివరాత్రి పర్వదినాన మహాప్రసాదంగా స్వీకరిస్తారు భక్తులు. తులసి మొక్క అతి పవిత్రంగా కొలవబడి నిత్యపూజలు అందుకుంటుందినిత్యఆరోగ్యదాయినిగా వర్ధిల్లుతుంది. నారికేళవృక్షము కల్పవృక్షంగా ప్రసిద్ధి చెందుతుంది. నారికేళానికి ఉండే మూడు నల్లని గుర్తులు మహేశ్వరుడి త్రినేత్రాలకు సూచికగా నిలుస్తాయి. ప్రేమను, సౌభాగ్యాన్ని, సారతను సూచించే ఆమ్రవృక్షం యొక్క పత్రాలను పర్వదినాలలో మరియు శుభకార్యాలలో తోరణాలుగా మరియు ఇతర అవసరాలకు వాడతారు. నింబవృక్షం దుర్గామాతకు, కాళీమాతకు నిదర్శనంగా నిలుస్తుంది. చందనవృక్షాలు అతి పవిత్రంగా భాసిల్లి దాని నుంచి తీసిన పిష్టము పూజాదికాలలో వాడబడుతుంది. ఈ గంధపు పిష్టముతోనే పార్వతి వినాయకుడి రూపాన్ని  చేసి ప్రాణం పోసింది" అని లక్ష్మీనారాయణులు వివరించారు.

ఈ నూతన దంపతులు ప్రకృతికి సంకేతంగా ప్రథమ దంపతులని, నిత్యమూ భూమిపై ప్రకృతిని కాపాడుతుంటారని, భూమిపై సకల జీవుల ఆనందానికి, ఆరోగ్యానికి, సౌభాగ్యానికి కారణభూతులవుతారని దీవించారు పార్వతీపరమేశ్వరులు. ప్రతీ వివాహిత పాపిట ప్రకాశిస్తుంటాడు సిందూరుడు. స్త్రీ పాపిట సిందూరం ఆమెలోని భావోద్వేగాలను నియంత్రిస్తూ మహోన్నత ఆనందానుభూతులను నింపుతుంది. స్త్రీలో ప్రతికూల వాంఛలను మరియు ఆమెపై ప్రతికూల శక్తులను దునుమాడుతుంది సిందూరం.

"శివసామ్రాజ్యంలో వాస్తవంగా మరిచిపోలేని, మరుపురాని ఘట్టాలు గణేశుడి పునర్జననం, ఆరణ్యాని మరియు సిందూరుల వివాహం, శివగణేశుల యుద్ధంలో అసువులు బాసిన వారికి పునర్జీవన ప్రసాదం -ఇవన్నీ నిజంగా అత్యద్భుతమైన, ఆనందదాయకమైన ఘట్టాలు, శుభసూచకాలు" అని సరస్వతీబ్రహ్మలు వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

" ప్రియ భక్తులారా! శివారాధకులారా! గణేశ చతుర్థికి విశ్వజనీన ప్రాముఖ్యత ఉన్నది. దీని గురించి నందీశ్వరుడు వివరిస్తాడు. భూలోకంలో జీవ మరియు నిర్జీవ రాశుల సంక్షేమం కొరకు పార్వతి శ్రమను, ఆమె పడిన తాపత్రయాన్ని దయచేసి శ్రద్ధగా అర్థం చేసుకోండి" అని అక్కడ కోట్లాదిగా గుమిగూడిన వారిని ఉద్దేశిస్తూ శివుడు పలికాడు.

ఈ వివాహ శుభకార్యానికి వచ్చిన వారందరిలోనూ గణేశ చతుర్థికి సంబంధించి విశ్వజనీన ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్న కుతూహలం ఉన్నది."ధర్మో రక్షతి రక్షితః" - ధర్మాన్ని రక్షించిన వారిని ధర్మం రక్షిస్తుంది. పర్యావరణాన్ని సమతుల్యం చేస్తూ జీవ , నిర్జీవ పదార్థాలను రక్షించాలి. అవి సహజ వ్యవస్థలుగా పని చేయాల్సిన అవసరం ఉన్నది. సమస్త వ్యవస్థలు సహజంగా, సమతుల్యంగా పనిచేస్తే వర్షాలు సకాలంలో కురుస్తాయి.

నదులు గంభీరంగా ప్రవహిస్తాయి. సముద్ర ఉత్పాతాలు సంభవించవు. అంతటా స్వచ్ఛమైన గాలి వీస్తుంది. గాలి, నీరు కాలుష్యరహితంగా ఉండాలి. అప్పుడు మానవాళి వ్యాధిరహితంగా మనుగడ సాగిస్తుంది. భూకంపాలు సంభవించవు. ఈ ప్రకృతి అందరిదీ. సమస్త జీవుల జీవనం ఈ ప్రకృతి మీదే ఆధారపడి ఉంది. కర్మసద్ధాంతం ప్రకారం వారంతా జననమరణ చక్రానికి లోనవుతుంటారు. అంతటి ఈ ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన గురుతర బాధ్యత మనుషులపై ఉన్నది. మానవ ప్రమేయం ప్రకృతి సమతుల్యతను నిర్వీర్యం చేసే ప్రమాదం కూడా లేకపోలేదు.

మానవులతో పాటు సమస్త జీవరాశులకు ఆవాసం- భూగోళం. కేవలం అర్ధపావు భాగం భూమి మాత్రమే మానవజీవనానికి అనుకూలంగా, ఉపయుక్తంగా ఉన్నది. సప్తదశ శాతం భూగోళం జలాన్ని కలిగి ఉన్నది. ఈ జలం మధ్యలో ఖండాలు, ద్వీపాలు అమరితమై ఉన్నాయి.ఈ వివాహ శుభకార్యానికి వచ్చిన వారందరిలోనూ గణేశ చతుర్ధికి సంబంధించి విశ్వజనీన ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్న కుతూహలం ఉన్నది.

"ధర్మో రక్షతి రక్షిత:" - ధర్మాన్ని రక్షించిన వారిని ధర్మం రక్షిస్తుంది. పర్యావరణాన్ని సమతుల్యం చేస్తూ జీవ , నిర్జీవ పదార్థాలను రక్షించాలి. అవి సహజ వ్యవస్థలుగా పని చేయాల్సిన అవసరం ఉన్నది. సమస్త వ్యవస్థలు సహజంగా, సమతుల్యంగా పనిచేస్తే వర్షాలు సకాలంలో కురుస్తాయి. నదులు గంభీరంగా ప్రవహిస్తాయి. సముద్ర ఉత్పాతాలు సంభవించవు. అంతటా స్వచ్ఛమైన గాలి వీస్తుంది. గాలి, నీరు కాలుష్యరహితంగా ఉండాలి. అప్పుడు మానవాళి వ్యాధిరహితంగా మనుగడ సాగిస్తుంది. భూకంపాలు సంభవించవు. ఈ ప్రకృతి అందరిదీ. సమస్త జీవుల జీవనం ఈ ప్రకృతి మీదే ఆధారపడి ఉంది. కర్మసద్ధాంతం ప్రకారం వారంతా జననమరణ చక్రానికి లోనవుతుంటారు. అంతటి ఈ ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన గురుతర బాధ్యత మనుషులపై ఉన్నది. మానవ ప్రమేయం ప్రకృతి సమతుల్యతను నిర్వీర్యం చేసే ప్రమాదం కూడా లేకపోలేదు.

మానవులతో పాటు సమస్త జీవరాశులకు ఆవాసం- భూగోళం. కేవలం అర్ధపావు భాగం భూమి మాత్రమే మానవజీవనానికి అనుకూలంగా, ఉపయుక్తంగా ఉన్నది. సప్తదశ శాతం భూగోళం జలాన్ని కలిగి ఉన్నది. ఈ జలం మధ్యలో ఖండాలు, ద్వీపాలు అమరితమై ఉన్నాయి.

సముద్రపు నీటితో పోలిస్తే భూమిపై శుద్ధ నీటి శాతం అతి స్వల్పం. సముద్రాలు సగటున రెండు మైళ్ళ లోతు చొప్పున 71% భూ ఉపరితలాన్ని ఆక్రమిస్తే, ఓ 2% దేశీయ జలాలు ఆక్రమిస్తున్నాయి. భూమిపై జీవనానికి శుద్ధోదకం అతి తక్కువగా కాసారాల్లో లభిస్తుంది. గాలిలో, నీటిలో ప్రాణవాయువు గాఢత సమస్త జీవులపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుంది. 78% నత్రజని, 21% ప్రాణవాయువులతో పాటు సూక్ష్మస్థాయిలో ఆవిరి, అపానవాయువు మరియు ఇతం వాయువుల కూర్పుతో ఉంటుంది వాతావరణం.

భూ వాతావరణానికి నిర్దుష్ట పరిధి లేదు. వాతావరణాన్ని కనుగొనడంలో సముద్ర ప్రవాహాలు సైతం ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అధిక మొత్తంలో నీరు నదీ వ్యవస్థల ద్వారా లోతట్టు ప్రాంతాలకు ప్రవహిస్తుంది మరియు సాధారణంగా సముద్రంలోకి వెనుదిరుగుతుంది లేదా కాసారాల్లో నిల్వ ఉండిపోతుంది. భూమిపై జీవాన్ని నిలపడంలో అత్యంత ముఖ్యపాత్ర పోషిస్తుంది ఈఉష్ణమండలావరణం పైన, సాధారణంగా వాతావరణం స్తరితావరణంగా, మధ్యమావరణంగా మరియు ఉష్ణావరణంగా విభజించబడుతుంది. ప్రతీ ఒక పొరలోనూ ఉష్ణాన్ని బట్టి, ఎత్తును బట్టి వ్యత్యాసం ఉంటుంది. వీటి ఆవల, బాహ్యావరణం ఆయస్కాంతావరణంగా మారుతుంది. ఈ ఆయస్కాంతావరణంలో భూమి యొక్క ఆయస్కాంత క్షేత్రాలు సౌరపవనాలతో అంతశ్చర్యిమవుతాయి.

అక్షాంశం పెరుగుతున్నా కొద్దీ భూమికి చేరువ అవుతున్న సౌరశక్తి శాతం తగ్గుతుంది. అధిక అక్షాంశాల వద్ద, చిన్నకోణాల వద్ద సూర్యకాంతి ఉపరితలాన్ని మరియు అది వాతావరణం యొక్క మందమైన పొరల ద్వారా వెళుతుంది.

జలాయమైననది భూమి. మూడొంతులు సముద్రాలతోనే ఉంటుంది. మిగిలిన ఒక్క వంతు భూమిలో సగం ఎడారి(14%), ఎత్తైన పర్వతాలు(27%), ఇతర తక్కువ అనుకూల ప్రాంతాలున్నాయి. భూమి యొక్క శిలాపదార్ధం విరూపకారక పలకలుగా విభజించబడింది. గ్రహం యొక్క సమస్త ఉపరితలంలో వ్యాపించి ఉంటాయి ఈ పలకలు. ఈ పలకలు నిత్యచలితాలు. ఒకదానికొకటి అనుసంధానమవుతూ కదులుతాయి. సముద్రపు శిలావరణం యొక్క సాపేక్ష సాంద్రత మరియు దుర్భలావరణం యొక్క సాపేక్ష బలహీనత కారణంగా విరూప కారక పలకలు చలితమవగలుగుతున్నాయి. అంతర్గత పలకలతో అనుసంధానమై ఉన్న శక్తులు-చోదక శక్తులు. పలకల యొక్క కదలికను తెలుపుతాయి ఈ చోదక శక్తులు. నెట్టే లేదా లాగే శక్తులు ఈ శక్తులు. వాటి సరిహద్దుల వద్ద భౌతిక మరియు రసాయనిక మార్పులను చేస్తాయి ఈ ప్రతిచర్యిత శక్తులు. పలకలు ప్రక్కలకు, పైకి మరియు క్రిందకు కదులుతాయి. ఈ పలకలు ఢీకొన్న చోట భూమి పైకి ఎగిసి భారీ పర్వత శ్రేణులను సృష్టిస్తుంది. కొన్ని ప్రదేశాలలో ఒక పలక మరో పలక క్రిందకు వచ్చి లోతైన లోయలను మరియు కందకాలను ఏర్పరుస్తుంది. అతి లోతైనవి సముద్ర మట్టం నుంచి 16 మైళ్ళు క్రిందకు ఉంటాయి.

భూమి యొక్క భ్రమణ అక్షం దాని కక్ష్య ఆవరణం నుంచి దూరంగా లంబంగా 23.4 ఖండితములు వంగితే ఒక ఉష్ణ సంవత్సర కాలంలో గ్రహ ఉపరితలంపై ఋతు మార్పులు చోటుచేసుకొంటాయి. భూమి యొక్క అక్షపు వంపు కారణంగా సంవత్సర కాలం భూమిని చేరే సూర్యకిరణాల సాంద్రతలో మార్పులుంటాయి. ఇది వాతావరణంలో ఋతుమార్పును తీసుకొస్తుంది. భూ ఉపరితలం యొక్క అధిక భాగం ఆయన రేఖాంతర ఉత్పాతాల వంటి తీవ్ర వాతావరణ మార్పునకు గురి అవుతుంది. సూర్యునకు, స్థిర నక్షత్రాలకు సాపేక్షితంగా ఉంటుంది భూభ్రమణ కాలం. సూర్యచంద్రులు మున్నగు అంతరిక్ష పదార్థములతో గురుత్వంగా అంతశ్చర్యితమవుతుంది భూమి.

చంద్రుడు భూమికున్న ఒకేఒక్క ఉపగ్రహం. (సూర్యుని తర్వాత ఆకాశంలోని ఇతర గ్రహాల కంటే భూమికి చంద్రుడు అతి ముఖ్యమైనవాడు. భూమి తన చుట్టూ తాను తిరగడం వలన చంద్రుడు కూడా తూర్పు నుండి పశ్చిమ వైపు వెళ్తున్నట్లుగా కనిపిస్తాడు. రవి మరియు ఇతర

గ్రహాలలాగే చంద్రుడు కూడా స్థిర నక్షత్రాల మార్గంలో ఒక పరిపూర్ణమైన భ్రమణం చేయడానికి 27రోజుల 7గంటల 43నిమిషాలు, అంటే 27.3217 రోజులు పడుతుంది. దీన్నే నక్షత్రమాసం అని అంటారు.నక్షత్ర మాసం అంటే భూమి నుండి గమనిస్తున్న వారికి చంద్రుడు ఒక నక్షత్రంలో ప్రయాణం ప్రారంభించి మళ్ళీ అదే నక్షత్రానికి చేరి, ఒక వృత్తాన్ని పూర్తి చేయడం అని అర్థం. ఇది 27.3217 సౌరదినాలకు సమానం. ఈ విశ్వంలో అనేక గ్రహాలున్నాయి. నక్షత్రాల మరియు గ్రహాల కూర్పు ఏకరకంగా ఉంటుంది. సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమిస్తుంటుంది. భూమి చుట్టూ చంద్రుడు పరిభ్రమిస్తుంటాడు. సూర్యచంద్రులు మరియు భూమి యొక్క ఆత్మభ్రమణం కారణంగా గురుత్వశక్తులు అధికమై సంద్రంలో పీడనాలు ఏర్పడటం చేత కెరటాలు ఉవ్వెత్తున ఎగుస్తుంటాయి, పడుతుంటాయి.

చంద్రుడు స్వయంగా కాంతిని ఆవిర్భవింపజేసుకోలేడు. భూమిపై ప్రతిబింబితమైన సూర్యకాంతి చంద్రుడిపై పరావర్తనం చెందడం చేత చంద్రుడు రాత్రి సమయాన ప్రకాశమానంగా కనిపిస్తాడు. భూమితో పాటు ఏకకాలంలో భ్రమణంలో ఉంటాడు చంద్రుడు. చంద్రుడి యొక్క ప్రకాశమాన ముఖం ఎల్లప్పుడు సూర్యుడిని చూస్తుంటుంది. దక్షిణదిశ కాంతివంతంగా ఉంటే చంద్రుని కన్నా సూర్యుడు ముందుంటాడు. వామదిశ కాంతివంతంగా ఉంటే సూర్యుని కన్నా చంద్రుడు ముందుంటాడు. చంద్రునికి స్వీయ అక్షంలో భ్రమించడానికి ఎంత సమయం పడుతుందో భూమి చుట్టూ ఒక ప్రదక్షిణ చేయడానికి కూడా అంతే సమయం పడుతుంది. సూర్యుని చుట్టూ పరిభ్రమించేటప్పుడు, భూమి స్వీయ అక్షంలో 366.26 పర్యాయములు అధికంగా భ్రమించడం చేత 365.26 సౌరదినాలు లేదా ఒక నక్షత్ర సంవత్సరం ఏర్పడుతుంది.

సాధారణంగా చాంద్రమానం అంటే ఒక అమావాస్య నుండి మరో అమావాస్యకు మధ్య ఉండే 29.53 సౌరదినాలని అర్థం.ఇది నాక్షత్ర మాసం కన్నా పెద్దది. భూమికి, చంద్రుడికి మధ్య గురుత్వాకర్షణ శక్తి కారణంగా సంద్రంలో ఆటుపోట్లు ఏర్పడతాయి.

భూమికి, చంద్రుడికి మధ్య గురుత్వాకర్షణ శక్తి మరిన్ని ఆసక్తికరమైన ఫలితాలను దారితీస్తుంది. సంద్రంలో అలల ఆటుపోట్లు తెలిసిందే. భూమి యొక్క గురుత్వం కన్ననూ చంద్రుడి గురుత్వం బలహీనమైనది. ద్రవ్యరాశికి సంబంధించినది గురుత్వం. ద్రవ్యరాశి ఎక్కువవుంటే గురుత్వం బలంగా ఉంటుంది. భూఉపరితలం రెండు చిన్న ఉబ్బులను కలిగి ఉంటుంది. ఒక ఉబ్బు చంద్రుడికి అభిముఖం ఉంటే మరో ఉబ్బువిముఖంగా ఉంటుంది. భూమికి సమీపంగా ఉన్న దిశన చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి అధికంగా ఉంటుంది. అలాగే భూమికి దూరంగా ఉన్న దిశన ఈ శక్తి బలహీనంగా ఉంటుంది. దీని ప్రభావం నేల మీద కన్ననూ సంద్రంలో బలంగా ఉంటుంది. చంద్రుడి కన్ననూ భూమి స్వీయ కక్ష్యలో వేగంగా భ్రమించడం కారణంగా నీళ్ళు పెల్లుబుకుతాయి. ఈ రకంగా రోజుకు సంద్రంలో రెండు ఆటుపోట్లు ఏర్పడతాయి. వాతావరణ రహితంగా, ఆయస్కాంత క్షేత్ర రహితంగా చంద్రుని యొక్క ఉపరితలం నేరుగా సౌర పవనాలను స్వీకరిస్తుంది. చంద్రుడు భూమిని ఢీకొన్నప్పుడు ఖండాంతర స్థాయిలో భూకంపాలు, అగ్నిపర్వతాల నుంచి మంటలు పెల్లుబుకడం, మంచుకొండలు విరిగిపడడం వంటి ప్రళయాలు సంభవిస్తాయి. చేరువవుతున్నా కొద్దీ చంద్రుడి యొక్క ద్రవ్యరాశి స్వల్పంగా వాతావరణాన్ని చీల్చే ప్రయత్నం చేస్తుంది. భూ ఉపరితలంలోకి విరుచుకుపడే భారీ చంద్ర శిలలు భూమిపై సకల జీవాలను నిర్మూలిస్తాయి..

చంద్రుడి గురుత్వం కారణంగా సంద్రంలో అలల ఆటుపోట్ల సంభవిస్తాయి. ఈ ఆటుపోట్లు కారణంగా సముద్రగర్భంలో భూకంపాలు ఏర్పడతాయి. నూతన పలకలు ఏర్పడిన చోట కూడా భూకంపాలు సంభవించే అవకాశాలు సంపూర్ణంగా ఉంటాయి. భూమి ఒత్తిడి నుంచి విముక్తి పొందడాన్ని భూకంపాలు అంటారు. భూకంపాలు పరస్పరం వ్యతిరేకంగా చలితమయ్యేటప్పుడు శిలావరణంపై ఒత్తిడి అధికమవుతుంది. ఇలా ఈ ఒత్తిడి శృతిమించినప్పుడు శిలావరణంలో చీలికలు ఏర్పడుతాయి. భూకంపాల ద్వారా తరచుగా భూమి కొత్త రూపును సంతరించుకుంటుంది. పలకల కదలికల ద్వారా సంభవించే భూకంపాలను 'అంతర్పలకల భూకంపాలు' అని అంటారు. భూకంపం వలన భూమి కంపించి తీవ్రమైన ప్రాణ మరియు పదార్థ నష్టాన్ని చేకూరుస్తుంది. భూ ఉపరితలం దిగువన విరూప కారక పలకల యొక్క భారీ శిలలు యొక్క బీభత్సమైన కదలిక మూలంగా భూకంపం సంభవిస్తుంది. ఈ పలకల యొక్క కదలికభూమి యొక్క ఒత్తిడిని ఉపశమిపంజేస్తుంది. రాత్రి చివరి జామున కానీ లేదా తెల్లవారుజామున కానీ అశ్విని, మృగశిర, పునర్వసు, హస్త, చిత్త, స్వాతి లేదా ఉత్తరఫల్గుని నక్షత్ర సమయంలో ఉత్తరం నుంచి సంభవించే భూకంపాలు వాయు సమూహానికి చెందినవి. అలాగే ప్రత్యేకమైన నక్షత్ర సమూహాల ఆధ్వర్యంలో దక్షిణం, తూర్పు పడమర నుంచి కూడా అగ్ని మరియు జల సమూహాల చేత కూడ భూకంపాలు సంభవిస్తాయి.

వాయు సమూహ భూకంపం గృహాలు, ఆలయాలు, ఆశ్రమాలు, భవంతులు మున్నగు వాటి మహావినాశనానికి దారి తీస్తుంది. జల సమూహ భూకంపాలు సముద్రాలలో భారీ కంపనాన్ని పుట్టించి తీర ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తాయి.

చంద్రుని యొక్క శుక్లపక్ష మరియు కృష్ణపక్ష దశలు కాలవృక్షాన్ని ఈ కాలచక్రం మూలానే సృష్టి మనుగడ సాగిస్తుంది. నక్షత్రవీధిలో గ్రహాలు కదలుతున్నట్టు అనిపిస్తుంది. వేర్వేరు గతులతో గ్రహాలు కదలుతాయి. నక్షత్ర వీధి చుట్టూ ఒక్క ప్రదక్షిణ పూర్తి చేయడానికి గ్రహాలు ఈ క్రింద సూచించినంత సమయం తీసుకుంటాయి. చంద్రుడు - 2.5 రోజులు,. సుర్యుడు - ఒక మాసం.

భూమి స్వీయ అక్షంలో భ్రమిస్తూ దాదాపు 24 గంటలలో పడమర నుంచి తూర్పు దిశలో $23.5^0$ కోణంలో వంగుతుంది. మరియు సూర్యుని చుట్టూ 365 రోజులు పరిభ్రమిస్తుంది.

తిధి అనేది సూర్యునికి, చంద్రునికి మధ్యలో ఉండే దూరం. పాడ్యమి నుంచి పౌర్ణమి వరకు శుక్లపక్షం, తిరిగి పాడ్యమి నుండి అమావాస్య వరకు కృష్ణపక్షం. ఒక్కొక్క తిథి నిడివి 12 ఖండితములు. మొత్తం ముప్పై తిధులకు 360 ఖండితములు అవుతుంది. ఆకాశంలో సూర్యునికి, చంద్రునికి మధ్య దూరాన్ని ప్రత్యక్షంగా గమనించి ఆ రోజు తిధిని చెప్పవచ్చు.

ప్రతీ అమావాస్య మరుసటి రోజు నుంచి కొత్త మాసం ఆరంభమవుతుంది. చాంద్రమానాన్ని అనుసరించి మాసాలకు నామకరణం చేయడం జరిగింది. ప్రతి నెలలోనూ పౌర్ణమినాడు వచ్చే నక్షత్రం ఆధారంగా ఆ మాసానికి పేరు పెట్టడం మాసాల ప్రత్యేకం.

చిత్త నక్షత్రం పూర్ణిమ నాడు ఉన్న మాసం- చైత్రమాసం.
విశాఖ నక్షత్రం పూర్ణిమనాడు ఉంటే అది వైశాఖమాసం.
జ్యేష్ఠ నక్షత్రం పూర్ణిమనాడు ఉంటే అది జ్యేష్ఠమాసం.
పూర్వాషాఢ, ఉత్తరషాఢ నక్షత్రాలు పూర్ణిమా నాడుంటే అది ఆషాడ మాసం.
శ్రవణం పూర్ణిమ నాడుంటే అది శ్రావణమాసం.
పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర పూర్ణిమ నాడుంటే అది భాద్రపద మాసం.
అశ్విని నక్షత్రం పూర్ణిమ నాడుంటే అది ఆశ్వీయుజమాసం.
కృత్తిక నక్షత్రం పౌర్ణమి నాడుంటే అది కార్తీక మాసం.
మృగశిర నక్షత్రం  పౌర్ణమి నాడుంటే అది మార్గశిర మాసం.
పుష్యమీ నక్షత్రం  పౌర్ణమి నాడుంటే అది పుష్యమాసం.
మఖ నక్షత్రం  పౌర్ణమి నాడుంటే అది మాఘమాసం.
పూర్వఫల్గుణి, ఉత్తర ఫల్గుణి నక్షత్రాలు పౌర్ణిమ నాడుంటే అది ఫాల్గుణ మాసం

మేషం, వృషభం, మిధునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనస్సు, మకరం, కుంభం మరియు మీనం అనునవి ద్వాదశ రాశులు. పాడ్యమి, ద్వితీయ, తృతీయ, చదుర్థి, పంచమి, షష్టి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి మరియు చివరిది అమావాస్య అనునవి కృష్ణపక్ష తిథులు. పక్షాంతిమ తిథి పౌర్ణమి అయితే ఇవన్నీ శుక్లపక్ష తిథులవుతాయి.

సూర్యచంద్రుల ఆయస్కాంత శక్తుల కారణంగా భూమిపై సముద్ర తరంగాల ఆవిర్భావం జరుగుతుంది. సూర్యుడు, చంద్రుడు మరియు భూమి వరుసలో ఉన్నట్లైతే భారీ ఎత్తున కొత్త నీరు ఆవిర్భవిస్తుంది

.వృద్ధి చెందే చంద్రుడి ప్రభావం శుక్ల చతుర్థి నాడు అత్యధికంగా ఉంటుంది. ఈ సమయంలో చంద్రుడి కోణ వ్యాసం **0.54** డిగ్రీల మరియు సూర్యుడి కోణ వ్యాసం **0.53** డిగ్రీలు ఉంటుంది. భాద్రపద శుక్ల చతుర్థినాడు భూమి **180** డిగ్రీల వద్ద ఉండగా విషువత్తు సంభవిస్తుంది. ఫలితంగా సమస్త జల సామ్రాజ్యంపై అవాంఛిత గురుత్వం విడుదల కారణంగా తూర్పున ఉండే జీవాలపై తీవ్రమైన ప్రభావం ఉంటుంది. ఇది సముద్రంలోని పలకలలో కుదుపులను పుట్టించి భూకంపాలకు భారీ వర్షాలకు, విషపూరితమైన సౌరవాయువులు విడుదలకు దారితీసి గందరగోళ పరిస్థితులకు దారి ఏర్పరుస్తుంది మరియు రోగాలను వ్యాప్తి చేస్తుంది.

చాంద్రమన కృష్ణపక్ష చతుర్దశినాడు సూర్యుడు కుంభరాశిలో ఉండగా శివరాత్రి వస్తుంది. ప్రతి నెల మాసశివరాత్రి వస్తుంది. చలికాలంలో ఫాల్గుణ మాసం, ఉత్తరాయణంలో కృష్ణపక్ష చతుర్దశినాడు మహాశివరాత్రి వస్తుంది. ఈ సమయంలో భూమి యొక్క అక్షపు వంపు సూర్యుని అక్షానికి సరిగ్గా **60** డిగ్రీలు ఉంటుంది. మనోకారకుడైన చంద్రుడు పౌర్ణమి మరుసటి దినం నుంచి ప్రతి రోజు **116**వ వంతు శక్తి మాత్రమే కలిగి ఉంటాడు చంద్రుడు. ఈ శివరాత్రి రోజున మనస్సును నియంత్రించవచ్చు మరియు దానిని జయించవచ్చు. భాద్రపద మాసం, దక్షిణాయనం, వర్షాకాలం శుక్లపక్ష చతుర్థిని వినాయక చవితిగా కొలుస్తారు. ఈ రోజున భూమి యొక్క అక్షపు వంపు సూర్యుడి అక్షానికి సరిగా **180** డిగ్రీల ఉంటుంది. ఈ రోజు సూర్యుడు మరియు నక్షత్రాల నుంచి ఆవిష్కృతమయ్యే కిరణాలను నియంత్రణ కష్టతరమవుతుంది. ఉరుములు, మెరుపులతో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సముద్రాల్లో అలలపోటు తీవ్రతరమవుతుంది. చంద్రుడు గురుత్వాన్ని కోల్పోవడంతో విద్యుత్ స్థిరీకరణ జరిగి భూకంపాలు వస్తాయి. భూమి యొక్క ఘనీచవ ఉపరితలం కూడా సాగుతుంది. అజరామరమైన వాస్తవం పరమ శివుడు. ఆ మహాదేవుడు కాలానికి అతీతుడు. వృద్ధి చంద్రుడిని శిరమున ధరిస్తాడు గాన పరమేశ్వరుడు చంద్రశేఖరుడిగా కూడా ప్రసిద్ధిగాంచాడు. భూమి యొక్క అక్షపు వంపు సూర్యుడి అక్షానికి **60** డిగ్రీల మరియు **180** డిగ్రీలు ఉన్నప్పుడు చంద్రుడి యొక్క గురుత్వాకర్షణ శక్తి బలహీనమవుతుందనడానికి చంద్రశేఖరావతారం సూచిక.భాద్రపదమాసం, శుక్లపక్షం, దక్షిణాయనం చతుర్థి నుండి అనంత చతుర్దశి వరకు మరియు ఫాల్గుణ మాసం, కృష్ణపక్షం, ఉత్తరాయణం చతుర్దశినాడు విడుదలయ్యే విషపూరిత చంద్రకిరణాల నుంచి మనుషుల జాగ్రత్తగా ఉండాలి.

ఈ సమయంలో నక్షత్రాల మరియు సూర్యుడి నుంచి ప్రసరించే కాంతిని నియంత్రించే స్థితిలో వృద్ధి చంద్రుడు ఉండడు. మారుతాలు అన్నీ ఒక ఉత్తుంగ కెరట సమాన ఉద్ధృతిలో భూమిపై దూసుకువచ్చి వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. గణేశ చతుర్థినాడు ఈ కిరణాలు భూమి యొక్క తూర్పుభాగాన ప్రసరించి, అక్కడి ఆయస్కాంతావరణాన్ని ఛిద్రం చేసి పగటి సమయాన్ని కుదించి రాత్రి సమయాన్ని పెంచుతాయి. భూమిపై జీవించే సాధారణ జనులు దీనిని అర్థం చేసుకోవడం కష్టతరం కాబట్టి పండుగల రూపంలో కొన్ని ఆచారవ్యవహారాలను నిర్దేశించుకొని తదనుగణంగా భాద్రపద శుక్ల చతుర్దశినాడు గణేశుడికి పత్రపూజను ఆనవాయితీగా చేస్తుంటారు.

అలాగే ఫాల్గుణ కృష్ణ చతుర్దశి శివరాత్రి పర్వదినాన శివుడికి బిల్వపత్రాలలో పూజ చేయడం కూడా సంప్రదాయంగా పాటిస్తారు భూలోక వాసులు. ఇంతటి అమోఘమైన, సంక్లిష్టమైన శాస్త్రీయతను అర్థం చేసుకోవడం సాధారణ జనులకు కష్టతరం కాబట్టి గణేశ చతుర్థినాడు చంద్రుడిని చూడకుండా ఉండడాన్ని ఓ నియమంగా లేదా ఓ ఆచారంగా ఏర్పరుచుకొని తదనుగుణంగా పాటిస్తున్నారు భూజనులు. ఆరోగ్యమే మహాభాగ్యం!

ప్రకృతి సర్వదా ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంటుంది. చతుర్థి మరియు చతుర్దశులను వినాయక చతుర్థి మరియు మహాశివరాత్రి పండుగలుగా మార్చుకొని పర్యావరణాన్ని సంరంక్షించండి.

తల్లి పార్వతి సర్వజనులకు ఆయురారోగ్యసంపదలను ప్రసాదించి అందరి క్షేమాన్ని కాంక్షిస్తుంది. అందరిపట్ల దయార్థ్ర హృదయం కలిగియున్నది గాన 21 పత్రాలతో, ఫలాలతో మరియు పుష్పాలతో అష్టోత్తర శత నామాలతో గణేశ చతుర్థి వేడుకను జరపాలని నిర్ణయించుకొంది. ఇది ఈ గణేశ పూజ అందరి ఆరోగ్యం మరియు అందరి క్షేమం కొరకు!" అని నందీశ్వరుడు మహాశివరాత్రి మరియు గణేశ చతుర్థిలప్రాముఖ్యతను సవివరంగా చెప్పాడు.

ఈ వివరణకు అమితానంద పడింది పార్వతి. తాను కూడా ఈ విధంగా చెప్పనారంభించింది... "మహారుద్రుడి దివ్య తనయులారా! భాద్రపద మాసంలో సంభవించే ఉత్పాతాలు మరియు ప్రకృతి వైపరీత్యాలు గురించి మీకు సంపూర్ణంగా అవగతమే. శుక్ల చతుర్థి నుంచి అనంత చతర్దశి వరకు వైపరీత్యాల తీవ్రత అధికంగా ఉంటుంది. మార్పు వాయు ప్రవాహాల మరియు సముద్ర ప్రవహాలు అతి శీఘ్రగతిన వైపరీత్యాలను సృష్టించి అంటువ్యాధులకు ఊతమిస్తాయి. వాయుజనిత మరియు జలజనిత మారుత సమూహాలు అంటువ్యాధులను ప్రబలించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సముద్ర మరియు తీర ప్రాంతాలలో వాతావరణం వెచ్చబడి మారుతాలను శీఘ్రగతిన బహుగుణీకృతమయ్యేలా చేస్తుంది. చలిజ్వరం, విషజ్వరం, బొదకాలు, కాలేయవ్యాధి, జలుబు, శిశు పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులతో పాటు జలుబు, దగ్గు, తుమ్ములు, కఫం, చర్మవ్యాధులు, విరేచనాల వంటి వ్యాధులు కోరలు చాచి తమ భీకర రూపాలను ప్రదర్శిస్తూ కరాళనాట్యం చేస్తాయి.

ఇటువంటి వ్యాధుల కారణంగా మనుషులపై శారీరకంగా, మానసికంగా తీవ్ర పరిణామాలుంటాయి. వినాశకర పర్యవసానాలు సంప్రాప్తిస్తాయి. వృక్ష మరియు జంతుజాతులు కూడా ఈ తీవ్ర విపత్కారాలకు బలి అవుతాయి. త్రాగుజలాలు కలుషితం అవుతాయి. జలచరాలు కూడా అంతరించిపోతాయి.

మారుతులారా! మీరంతా నా దివ్య పుత్రులు. ఆరణ్యానికి సంరక్షకులుగా ఉండాలి మీరు. వృక్ష, జంతు, పక్షి మరియు మానవ జాతులను కాపాడానికి మీ అవసరం ఎంతో ఉన్నది. జీవులకు మరియు నిర్జీవ పదార్థములకు మీ అవసరం ఎంతగానో ఉన్నది. మీ సంరక్షణలో చెట్లు చిగురిస్తాయి, పుష్పాలు వికసిస్తాయి, కాయలు కాస్తాయి మరియు ఫలాలు పండుతాయి. అనంతమైనసౌందర్యం వెల్లివిరుస్తుంది. సమస్త ప్రకృతి పులకించిపోతుంది. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో, జీవులకు పోషకాలను అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తారు మీరు. ప్రకృతిలో ఔషధ విలువలను కాపాడతారు మీరు. 2,75,000 వృక్షజాతులలో వసించి వృక్షాలలో ఆహారోత్పత్తికి కారణం అవుతారు మీరు. ఆహార మరియు ఔషధ విలువలను భుజిస్తూ జీవిస్తాయి జంతువులు. అంతేకాకుండా ఈ వృక్షాలు ప్రాణవాయువును విడుదల చేసి అపాన వాయువులను స్వీకరిస్తాయి. ఈ రకంగా జీవమనుగడకు మూలమవుతారు మీరు.ఔషధ మొక్కలలో ఉన్నట్టే మీలో సైతం వ్యాధినిరోధక మరియు వ్యాధి చికిత్సా లక్షణాలుంటాయి. సమస్త జీవుల ఆరోగ్య ప్రదాతలవుతారు మీరు. తులసి, అశ్వత్థ, అపరము, ఆర్క, అర్జున, బదరి, బిల్వ, బృహతి, చూత, దాడిమి, దేవదారు, దూర్వార, దత్తూర, గంధకి, జాజి, జంబీర, కరవీర, సామి, మాచి, మరువక, సింధువేర మరియు విష్ణుక్రాంత అను 21 పత్రాలు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలు కలిగిన పత్రాలను సంరక్షించాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది.

అలాగే ఔషధ విలువలు కలిగిన అళిప్రియ, హేమకమలం, నీలకమలం, రుద్రపుష్పం, మందారం, చామంతి, బంతి, మల్లి, గంధరాజం, ఎర్రిక, రజనీగంధం, పారిజాతం, పాతాళం, కనకాంబరం, ఆర్క, భారతి, జంబు, కరవీర, సింధువేర, విష్ణుక్రాంత మరియు శంఖపుష్పి అను 21 పుష్పాలనూ సంరంక్షించాలి.

ఆ విధంగానే ఆమ్ర, కపిత్థ, జంబు, బెరిక, దాడిమ, ద్రాక్ష, కదలి, కర్కటి, కౌసుంభ, లవణీయం, సపోట, ముజాఫలం, సీతాఫలం, స్వాదుఫలం, కాళిందకం, ఖర్బూజ, దబ్బనిమ్మ, ద్రాక్ష, అగ్నిక్రిత, బదామి, అంజీర మరియు మంజిష్ట అను ఔషధ ఫలాలను సైతం మీరు సంరక్షించాలి.

గణేశ చతుర్థినాడు ఔషధ గుణాలు నిండుగా ఉండే ఈ ఏకవింశతి పత్రాలను ఏకవింశతి పుష్పాలను మరియు ఏకవింశతి ఫలాలను గణేశ పూజకు వినియోగిస్తారు. ఇవి ఉన్న చోట మీరంతా వ్యాధులను ప్రబలించడానికి వీలులేదు" అని మారుతాలను నిర్దేశించింది పార్వతి.

గణేశుడి ఎదురుగా కూర్చొని అమ్మ పార్వతి నిర్దేశించినట్టు యోగినులు నామోచ్చారణ చేయడం ఆరంభించారు. యోగిని జయ ఉచ్చరిస్తుంటే మిగిలిన యోగినులు పార్వతికి ఒక్కో పత్రాన్ని అందజేస్తుండగా ఆమె ఆ పత్రాలను గణేశుడికి సమర్పిస్తున్నది.

సుముఖాయనమ: మాచీపత్రం పూజమామి. (మాచిపత్రం)

గణాధిపాయ నమ: బృహతీపత్రం పూజమామి. (వాకుడు)

ఉమాపుత్రాయ నమ: బిల్వపత్రం పూజమామి. (మారేడు)

గజాననామ నమ: దూర్వారపత్రం పూజమామి. (గరికలు)

హరసూనవే నమ: దత్తూరపత్రం పూజమామి. (ఉమ్మెత్త)

లంబోదరాయ నమ: బదరీపత్రం పూజమామి. (రేగు)

గుహాగ్రజాయనమ: గండకిపత్రం పూజమామి. (ఏనుగు చెవి ఆకు)

గజకర్ణాయ నమ: తులసిపత్రం పూజమామి. (తులసి)

ఏకదంతాయ నమః చూతపత్రం పూజమామి. (మామిడి)
వికటాయ నమః కరవీరపత్రం పూజమామి. (గన్నేరు)
భిన్నదంతాయ నమః విష్ణుక్రాంతపత్రం పూజయామి. (విష్ణుకాంత)
వటవే నమః దాడిమీపత్రం పూజమామి. (దానిమ్మ)
సర్వేశ్వరాయ నమః దాడియే పత్రం పూజమామి. (దేవదారు)
ఫాలచంద్రాయ నమః మరువక పత్రం పూజమామి. (మరువం)
హేరంభాయనమః సింధువార పత్రం పూజమామి. (వావిలి)
శూర్పకర్ణాయ నమః జాజీ పత్రం పూజమామి. (జాజి)
సురాగ్రజాయ నమః అపామార పత్రం పూజయామి (ఉత్తరేణి)
ఇభవక్త్రాయ నమః శమీ పత్రం పూజమామి. (జమ్మి)
వినాయకాయ నమః అశ్వత పత్రం పూజమామి. (రావి)
సురసేవితాయ నమః అర్జున పత్రం పూజయామి. (మద్ది)
కపిలాయనమః అర్క పత్రం పూజయామి( జిల్లేడు)
శ్రీ గణేశాయ నమః ఏకవింశతి పత్రాణి పూజయామి.
శ్రీ గణేశ్వరానుగ్రహ సిద్ద్యర్థం పత్రాన్ సమర్పయామి.

తల్లి పార్వతి నిర్దేశానుసారం విఘ్నేశ్వరుడికి ఏకవింశతి పుష్పాలను సమర్పిస్తున్నారు యోగినులు.
ఓం శ్రీ గణేశాయనమః పాదౌ పూజయామి - అళిప్రియ హేమకమల పుష్పం సమర్పయామి.
ఓం ఏకదంతాయి నమః గుల్ఫౌ పూజయామి- నీలకమలే రుద్రపుష్పం సమర్పయామి.
ఓం విఘ్నరాజాయనమః జంఘే పూజ (పిక్కలు) బంతి పుష్పం సమర్పయామి.
ఓం అఖువాహనాయనమః ఊరూ పూజయామి (తొడలు) ఎర్రిక రజనీ గంధ పుష్పం సమర్పయామి.
ఓం హేరంబాయనమః కటిం పూజయామి (మొల) పారిజాత పుష్పం సమర్పయామి.
ఓం లంబోదరాయనమః ఉదరం పూజయామి (కడుపు) పాతాళ పుష్పం సమర్పయామి.
ఓం గణనాథాయ నమః నాభిం పూజయామి (బొడ్డు) కనకాంబర పుష్పం సమర్పయామి.
ఓం గణేశ్వరాయనమః హృదయం పూజయామి (వృక్షము) ఆర్క పుష్పం సమర్పయామి.
ఓం స్థూల కంఠాయ నమః కంఠం పూజయామి (కంఠము)భారతీ పుష్పం సమర్పయామి.
ఓం స్కంధాగ్రజాయనమః స్కందౌ పూజయామి (భుజములు) స్కంధౌ పుష్పం సమర్పయామి.
ఓం పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి (చేతులు) జంబు పుష్పం సమర్పయామి.
ఓం గజవక్త్రాయనమః వక్త్ర పూజయామి (నోరు) కరవీర పుష్పం సమర్పయామి.
ఓం విఘ్నహంత్రే నమః నేత్రం పూజయామి (కండ్లు) సింధవీర పుష్పం సమర్పయామి.
ఓం శూర్పకర్ణాయ నమః కర్ణౌ పూజయామి (చెవులు) శంఖ పుష్పి పుష్పం సమర్పయామి.
ఓం ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి (నుదురు)విష్ణుకాంత పుష్పం సమర్పయామి.
ఓం సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి (శిరస్సు) మల్లి గంధరాజ పుష్పం సమర్పయామి.
ఓం ఓం విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి (సర్వాంగాలు) సర్వపుష్పాణి పుష్పం సమర్పయామి.
ఈ తడువు పార్వతి మరయు యోగినులు నామోచ్చారణ చేస్తూ గణేశుడికి ఫలనివేదన గావిస్తున్నారు.

ఫల నైవేద్యం సమర్పయామి" అని ఆరంభించింది పార్వతి.
ఓం సుముఖాయ నమః ఆమ్ర ఫలం సమర్పయామి.
ఓం ఏకదంతాయ నమః కపిత ఫలం సమర్పయామి.
ఓం కపిలాయ నమః బెరిక ఫలం సమర్పయామి.
ఓం గజకర్ణికాయ నమః దాడియే ఫలం సమర్పయామి.
ఓం లంబోదరాయనమః ద్రాక్ష ఫలం సమర్పయామి.
ఓం వికటాయనమః కదలి ఫలం సమర్పయామి.
ఓం విఘ్నరాజాయ నమః కర్కటి ఫలం సమర్పయామి.
ఓం గణాధ్యక్షాయ నమః మురజా ఫల ఫలం సమర్పయామి

ఓం ఫాల చంద్రాయనమ: - సపోట ఫలం సమర్పయామి.

ఓం గజాననాయ నమ: సీతాఫల ఫలం సమర్పయామి.

ఓం వక్రతుండాయ నమ: స్వాదుఫల ఫలం సమర్పయామి.

ఓం శూర్ప కర్ణాయ నమ: కాళిందక ఫలం సమర్పయామి

.ఓం స్కందపూర్వజాయనమ: దబ్బ ఫలం సమర్పయామి.

ఓం సిద్ధివినాయక స్వామినే నమ: నింబ ఫలం సమర్పయామి.

ఓం మిత్రాయ నమ: అమలక ఫలం సమర్పయామి.

ఓం రవయే నమ: జంబు ఫలం సమర్పయామి.

ఓం సూర్యాయ నమ: జంబీర ఫలం సమర్పయామి.

ఓం భానవే నమ: అహిగర్భ ఫలం సమర్పయామి.

ఓం గణాధిపాయ నమ: కౌసుంబ ఫలం సమర్పయామి.

ఓం భాస్కరాయ నమ: మంజిష్ట ఫలం సమర్పయామి.

ఓం ధూమకేతవే నమ: లవణీయం ఫలం సమర్పయామి.

ఓం ఖగాయ నమ: ఖర్జూర ఫలం సమర్పయామి.

ఓం పూష్ణే నమ: నళిత ఫలం సమర్పయామి.

ఓం హిరణ్యగర్భాయ నమ: ఎల ఫలం సమర్పయామి.

ఓం మరీచయే నమ: ద్రాక్ష ఫలం సమర్పయామి.

ఓం ఆదిత్యాయే నమ: అగ్నిక్రిత ఫలం సమర్పయామి.

ఓం సవిత్రే నమ: బాదామి ఫలం సమర్పయామి.

ఓం ఆర్కాయ నమ: అంజీర ఫలం సమర్పయామి.

ఓం హేరంచాయ నమ: ఖర్బూజ ఫలం సమర్పయామి.

ఆరణ్యాని ఇప్పుడు పార్వతికి ఇలా చెప్పసాగింది.. "మట్టిలో ఉండే ఖనిజాలను మరియు నీటిని పీల్చుకుంటాయి వేర్లు. చెట్టును బలంగా నిలబెట్టడంలో వేర్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. భవిష్యత్ ఉపయోగం కోసం ఆహారాన్ని నిల్వ ఉంచుకుంటాయి వేర్లు.

వృక్షం యొక్క శాఖలు అనేక చర్యలను చేస్తాయి. ఈ శాఖలు నీటిని, పోషకాలను మరియు ఇతర ఉపయోగకర పదార్థాలను చెట్టు యొక్క మూలమూలలకు ప్రసరింపజేస్తాయి. వృక్షం యొక్క హరిత పత్రాలు సూర్యకాంతిని గ్రహించి స్వీయ ఆహారోత్పత్తిని చేసుకొంటాయి.

అనేక వృక్షాలలో పుష్పాలు ప్రత్యుత్పత్తి భాగాలుగా పనిచేస్తాయి. పుప్పొడి మరియు సూక్ష్మ అండములను కలిగి ఉంటాయి పుష్పాలు. వీటిని ..... అని అంటారు. పుష్పము యొక్క పరాగ సంపర్కం మరియు అండం యొక్క ఫలదీకరణ అనంతరం అండం ఫలంగా రూపాంతరం చెందుతుంది.రోగకారకాలను అణచడంలో ఇవన్నీ మహాప్రభావవంతంగా పనిచేస్తాయి. మట్టి, శాఖలు, మట్టిముద్ద, మూలాలు రోగాలను అధిగమించడంలో ఔషధాలుగా పనిచేస్తాయి" అని చెప్పింది ఆరణ్యాని.

'మట్టి గణపతిని పూజించాల్సిన అవసరాన్ని, వైశిష్ట్యాన్ని వివరిస్తాను శ్రద్ధగా వినండి" అని తన వివరణను కొనసాగించింది ఆరణ్యాని. విస్తృత స్థాయిలో సూక్ష్మ ఖనిజాలను కలిగి ఉంటుంది మట్టిముద్ద. పైగా ఇది మంచి ఆరోగ్యానికి అవసరం కూడా. పెద్ద సరస్సులలో మరియు నీటి మడుగులలో అధికమొత్తంలో మట్టి నిల్వలుంటాయి.

మట్టితో అనేక రకములైన పాత్రలను మరియు అలంకార వస్తువులను రూపొందిస్తారు. మట్టి పాత్రలలో చేసిన వంటలు ఖనిజభరితమై ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. భీకర రోగాలను సైతం తగ్గుముఖం పట్టిస్తాయి. చర్మ సంబంధిత రోగాలను సైతం నయం చేయడానికి మట్టిని వినియోగించవచ్చు. ఇందులో ఉండే ఔషధ గుణాలు చర్మాన్ని సంరక్షిస్తూ కాంతివంతం చేస్తాయి.

ఔషధ ఉత్పత్తులలో సైతం ఇంచుక మట్టిని కలపవచ్చు. రక్త ఉదర సంబంధిత వ్యాధుల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది. మట్టిగణపతులను పూజించడం వలన పర్యావరణం సైతం పరిరక్షింపబడుతుంది. నీటిలో అతి తేలికగా కరుగుతాయి మట్టి గణపతులు. వాస్తవానికి మట్టివిగ్రహం మానవ శరీరానికి సూచిక. మానవ శరీరం పంచభూతాలలో కూడుకొన్నట్టే మట్టి విగ్రహాలలో సైతం పంచభూతాల కలగలసి ఉంటాయి. పుట్టిన ప్రతీజీవి గిట్టినప్పుడు మట్టిలో కలిసినట్టే మట్టితో రూపాన్ని సంతరించుకొన్న వినాయకుడు చివరకు మట్టిలోనే కలిసిపోతాడు. జననమరణ చక్రాన్ని సూచిస్తుంది మట్టి విగ్రహం.

.మహాశివరాత్రి పర్వదినాన సంప్రదాయ రీతిలో శాస్త్రీయంగా శివపార్వతుల కళ్యాణం ఒనరించడం ఓ ఆనవాయితి. ఈ మహాపర్వదినాన శివుడిని సామాన్యంగా **21** దివ్య పత్రాలతో, **21**దివ్యపుష్పాలతో మరియు **21** దివ్య ఫలాలతో పూజిస్తుంటారు. వాతము, పిత్తము, కఫము అను త్రిదోషాలను అనునిత్యం సమతుల్యంగా ఉంచుతాయి ఈ ఫల, పుష్ప, పత్రాలు. శుక్ర, మజ్జ, అస్థి, మేధ, మాంస, రక్త మరియు రస అనునవి

ˇరీరానికి ఆధారం అస్థి. శరీరానికి ఒక ఆకృతిని ఇవ్వడంలో తోడ్పడుతుంది. శరీర కదలికలలో కూడా ముఖ్యపాత్ర పోషిస్తుంది. సునాయాస కదలికలకు దివ్యంగా ఉపయుక్తం అయ్యేది మేధ ధాతువు. అలాగే చర్మ సంరక్షణలో కూడా అతి ముఖ్యంగా పని చేస్తుంది మేధధాతువు. అస్థి మరియు మేధధాతువునకు శక్తిని చేకూరుస్తాయి మారుతాలు.

రక్తము అతిముఖ్యమైన ద్రవ బంధన కణజాలం. శరీరంలో ప్రతీ ఒక్క కణానికి ప్రాణవాయువును మోసుకెళ్ళే మాధ్యమం. అలాగే కణాలలో జరిగే ప్రతిచర్యల ఫలితంగా ఏర్పడే అపానవాయువును విసర్జించే మాధ్యమం. అరుణరుధిర కణాలు, శ్వేత రుధిర కణాలు మొదలైన కణాల కూర్పుతో ఉంటుంది రక్తధాతువు. ప్రాణవాయువుతో పాటు పోషకాలను సైతం శరీరంలో ప్రతీ ఒక్క కణానికి చేరుస్తుంది. రక్త ప్రసరణను ప్రేరేపించడంలో మారుతాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి.

ప్రతీ ఒక్క ధాతువు కోట్లాది కణాలను కలిగి ఉంటుంది. ప్రతీ ఒక్క ధాతువు అసంఖ్యాక మారుతాలను సైతం కలిగి ఉంటుంది. శరీర సమతుల్యతను కాపాడడంలో అటు కణాలు, ఇటు మారుతాలు ప్రతినిత్యమూ క్రియాశీలకంగా ఉంటాయి. శరీరంలో జీవక్రియల ద్వారా ఉద్భవించే ధాతువులను ఉపధాతువులంటారు.

శుక్రధాతువుల వలన ఏర్పడేది ఓజస్సు. ఈ ఓజశ్శక్తి శరీరం యొక్క రోగనిరోధక సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది, సంరక్షిస్తుంది. రోగనిరోధక సామర్థ్యాన్ని సంరక్షించడంలో ఓజశక్తికి తోడ్పడతాయి మారుతాలు.

శరీరంలో అత్యంత అద్భుతమైన, మహాశక్తివంతమైన వ్యవస్థ - నాడీవ్యవస్థ. జీర్ణవ్యవస్థ, శ్వాసవ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, మూత్ర వ్యవస్థ - ఇలా ప్రతీ ఒక్క వ్యవస్థ పనితీరుకు, పనితనానికి మూలం నాడీవ్యవస్థ. సమస్త శరీర సమతుల్యతకు ఆధారం నాడీవ్యవస్థ. దేహంలో చోటుచేసుకునే ప్రతీ చిన్న మార్పుని సైతం గ్రహించి, స్వీకరించి, విశ్లేషించి తదనుగుణంగా పునసమతుల్యతను కాపాడడంలో చురుకైన పాత్ర పోషిస్తుంది నాడీవ్యవస్థ. ఈ వ్యవస్థకు తమ అమూల్యమైన తోడ్పాటునందిస్తాయి మారుతాలు."

అర్చనలో ఉపయోగించే ఏకవింశతి పత్రాల వైశిష్ట్యాన్ని వివరించమని సేవిత శివానిని నిర్దేశించింది పార్వతి. సేవిత శివాని పార్వతికి వందనం గావిస్తూ..."పూజలో ఉపయోగించే పత్రాలలో నిండుగా ఔషధ విలువలు ఉంటాయన్న విషయం అందరికీ విదితమే. సాధారణంగా ఆరాధనలో తులసి, అశ్వత్థ, అపామార్గ, ఆర్క, అర్జున, బదరీ, బిల్వ, బృహతీ, చూత, దాడిమి, దత్తూర, దేవదారు, దుర్వార, జాజి, జంబీర, కరవీర, మాచి, మరువక, శమి, సింధువార మరియు విష్ణుక్రాంత పత్రాలను వాడుతారు.

దైవపూజలో వాడే మొదటి పత్రము - తులసి.తులసి-సురసా-గౌరీ-భూతఘ్నీ-బహుమంజరీ అనునవి తులసి పేర్లు.. తులసి కారముగ, చేదుగ, మనోహరంగా ఉంటుంది. ఉష్ణకారి, తాపము, పిత్తము జేస్తుంది. అగ్నిదీపనమునుజేస్తుంది. కుష్ఠువు, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషము, పార్శ్వపీడ, కఫము, వాతములను హరిస్తుంది. తులసి యొక్క సువాసనలు పరిసరాలలోకిప్రసరించినంతనే చుట్టూ ఉన్న ప్రదేశం పరిశుద్ధమవుతుంది. కలుషిత గాలిని ప్రక్షాళనం చేసి మానవాళిని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్య భూమిక వహిస్తుంది తులసి. సర్వరోగ నివారిణిగా ప్రఖ్యాతి చెందింది ఈ మూలిక. హృదయ, కాలేయ, శ్వాస, మూత్రపిండ సంబంధిత వ్యాధులను అతిప్రభావశీలంగా రూపుమాపి దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుంది.

దైవానికి సమర్పించే పత్రాలలో రెండవది అశ్వత్థ పత్రం. పిప్పల, శ్యమల, క్షీరవృక్షం, గజాశనం, హరివాసం, చలదళం, మంగళ్యం, బోధిపాదపం, రావి అనునవి అశ్వత్థ వృక్షం యొక్క పేర్లు. రావి జీర్ణమును పెంచుతుంది చలువజేస్తుంది. పిత్తము, శ్లేష్మము, వ్రణము, రక్తదోషము, యోనిదోషము, రజోదోషము, తాపము, పిత్తకఫములను పోగొడుతుంది. బాగా పండిన రావిపండ్లను హృదయమునకు మేలుజేస్తాయి. చలువజేస్తాయి. పిత్తరక్తము, విషపీడ, తాపము, వాంతి, అరుచిని పోగొడుతుంది.

దైవపూజలో సమర్పించే మూడవ పత్రం - అపామార్గపత్రం. ఉత్తరేణి, శిఖరీ, కిణిహీ, ఖరమంజరీ, అధశ్శల్యం, శైఖరికం, ప్రత్యక్పుష్పీ, మయూరకం అనునవి అపామార్గం పేర్లు. ఉత్తరేణి వేగము, ఉష్ణము కలదిగ ఉంటుంది. అగ్నిదీపమునుజేస్తుంది. కఫవాతము, దద్రుకుష్ఠువు, ప్రతీ ఒక్క ధాతువు కోట్లాది కణాలను కలిగి ఉంటుంది. ప్రతీ ఒక్క ధాతువు అసంఖ్యాక మారుతాలను సైతం కలిగి ఉంటుంది. శరీర సవ సిధ్మము, మూలరోగము, దురద, శూల, ఉదరరోగము, అరుచిని పోగొడుతుంది. ఉత్తరేణి విత్తు రసపాకములయందు అతికష్టముచే జీర్ణమగును.ఈ విత్తులు మధురముగా, శీతలముగా ఉంటాయి. మలమును బంధిస్తాయి. కాకజేస్తాయి. వాతమునుజేస్తాయి. రక్తపిత్తము, కాసము, శూల, పుంస్త్వములను బోగొడుతుంది. శరీరమునకు పుష్టినిస్తుంది. ఈ విత్తుల పాయసము రతిప్రీతిని హెచ్చిస్తుంది. ముక్కు వ్యాధులను నశింపజేయు శక్తిగలవి.

దైవపూజలో సమర్పించే నాల్గవ పత్రం అర్కపత్రం. జిల్లెడు, సూర్యహ్వయం, క్షీర, సదాపుష్పం, వికీరణం అనునవి అర్క పత్రం యొక్క ఇతర నామాలు. జిల్లేడు శంఖవాతము, కుష్ఠువు, దురద, విషము, వ్రణములు, ప్లీహము, మూలశంక, యకృత్తు, శ్లేష్మము, ఉదరరోగము, నులిపురుగులను పోగొడుతుంది. అర్కక్షీరం కాకజేస్తుంది. ఉప్పగవుంటుంది. కఫము, శిరోవాతములను బోగోడుతుంది. జిల్లేడు పూలు వెగటుగ నుంటాయి. గుల్మము, కఫము, మూలము, శూల కాసము, రక్తక్షయములను పోగొడుతుంది. పుంస్త్వమును నశింపజేస్తుంది. తెల్లజిల్లేడు కారముగ చేదుగ నుంటుంది. కాక జేస్తుంది. మలమును శోధిస్తుంది. మూత్ర కృచ్ఛ్రము,ఒకింత శోష, వ్రణములను పోగొడుతుంది. జిల్లేడు పాల దంతరోగములకు పెట్టింది పేరు.

దైవపూజలో సమర్పించే ఐదవ పత్రం - అర్జున పత్రం. కకుభం, నదీ, మంజుం, శరద్రుమం, మద్ది అనునవి ఇతర నామాలు మద్ది శీతముగనుంటుంది.  ఎముకలు విరుగుట, గాయము, క్షయము, విషము, రక్తదోషములను పోగోడుతుంది. అలాగే తాపము, వాపు, మూలము అగ్నిదీపనమును,జీర్ణమును కలుగజేస్తుంది. హృదయమునకు మేలుజేస్తుంది. లేతమారేడు జిగటగా, చేదుగా ఉంటుంది. వాతమును,కఫమును పోగొడుతుంది. ముదిరిన మారేడుకాయ వీర్యమును వృద్ధిజేస్తుంది. గురుత్వము జేస్తుంది. త్రిదోషములను వృద్ధి చేస్తుంది. జీర్ణము కాకుండా ఉంటుంది. దుర్గంధ వాతమును కలుగజేస్తుంది. మారేడుపండు తాపమును, విష్ణంభమును, అగ్నిమాంద్యమును కలుగజేస్తుంది. మధురముగనుంటుంది. మారేడుగుజ్జు గ్రహణీరోగము, కఫము, వాతము, ఆమరొగము, శూతములను హిరింపజేస్తుంది. మారేడువేరు మధురముగా ఉంటుంది. త్రిదోష ప్రకోపము, వాంతి, శూల, మూత్రకృచ్ఛ్రము, వాతము, కఫము, పిత్తములను పోగొడుతుంది. మారేడాకులు మలమును బంధిస్తాయి. వాతమును నశింపజేస్తాయి. శరీరమందలి ధాతువులను పుష్టినిస్తుంది.

'దైవపూజలో సమర్పించే ఎనిమిదవ పత్రం-బదరీ పత్రం. కంటారికా, కంటకినీ, కంటకాఈ, నిదిగ్ధికా, దుస్పర్శా,ధావనీ, క్షుద్రా, వానఘ్రీ, దుప్ప్రధర్శిణీ, వాకుడు అనునవి బదరీ పత్రం యొక్క ఇతర నామాలు. వాకుడు వేగముగలదై ఉంటుంది. చేదుగా, కారముగానుంటుంది. అగ్నీదీపనమును చేస్తుంది. చులకనగనుంటుంది. తాపమునాస్తుంది. కాకజేస్తుంది. జీర్ణం చేస్తుంది. శ్వాసము, కాసము, జ్వరము, కఫము, వాతము, పీనస, పార్శ్వపీడ, మూత్రకృచ్ఛ్రము, హృద్రోగము అనువానిని హరింజేస్తుంది. దీని పండును నమిలి ద్రవమును పుక్కిట పట్టిన పండ్ల సలుపులు పోవును. వారుడు కాయకూర వగరుగా, కారముగా,ఉప్పగా ఉంటుంది. త్రిదోషములు, శ్వాసము,క్షయము, శ్లేష్మము, వాతము, గుల్మము, ఆర్శస్సు, ప్లీహము, పిత్తము, పొత్తికడుపునొప్పి, ఉదర రోగములను పోగొడుతుంది. విరేచనమును చేస్తుంది. మిక్కిలి కాకజేస్తుంది. జీర్ణముజేస్తుంది, అగ్నిదీప్తిని పుటిస్తుంది. వాకుడు పపండు రుచిగా, కారముగా, చేదుగా ఉంటుంది. కఫము జేస్తుంది, శోష, ఎక్కిళ్ళ, జ్వము, వాంతి, వాపు, మూలము,గుల్మము, శూలలను పోగొడుతుంది. లేత వాకుడుకాయ సమస్తమైన జ్వరములు, క్షయము, వాతము, కుష్ఠువు, మూత్రకృచ్ఛ్రము, శ్వాసములను పోగొడుతుంది. ముఖరోగమునకు హితకరముగానుంటుంది. పథ్యకమైనది, దీని కాయల కూర దగ్గు రోగులకు మేలు చేస్తుంది

దైవపూజలో సమర్పించే తొమ్మిదవ పత్రం-చూతి పత్రం. ఆమ్రము, రసాలం, మామిడి, సహకారం, అతిసౌరభం, మాకందం, పికబందు, కామవల్లభ, సారామ్లకం, సారఫలం, సారపాదపం అనునవి చూతీం యొక్క ఇతర నామాలు. మామిడి మలబంధనమును చేస్తుంది. ప్రమేహము, రక్తదోషం, కము, పిత్రము, వ్రణములను హరింపజేస్తుంది. లేతమామిడి కాయలు పులుసుగనుంటాయి, తాపమునిస్తాయి. త్రిదోషప్రకోపము, రక్తదోషములను హరిస్తాయి. పండిన మామిడిపండ్లు మధురముగ ఉంటాయి. శుక్రమును వృద్ధిజేస్తాయి. జిగటగ నుండి హృదయమునకు మేలుజేస్తాయి. బలమునిస్తాయి, గురుత్వమును చేస్తాయి. వాతమును పోగొడుతాయి. రుచిని, దేహకాంతిని కలుగజేస్తాయి. శీతలముగనుంటాయి. పిత్తమును నిరోధిస్తాయి. మామిడిపండ్ల రసము వేగముకలదిగ, జిగటగ ఉంటుంది. తియ్యమామిడి వాతపిత్త శ్లేష్మ ప్రకోపమును పోగొడుతుంది. వెగుటుగ, తియ్యగ ఉంటుంది. శుక్రమును వృద్ధిజేస్తుంది. పక్వమైన తియ్యనిమామిడి పండ్లు ఆయువుమాంసము, శుక్రము, బలములను వృద్ధిజేయును. మామిడివరుగు వగరుగ పుల్లగనుండును.  దోషములను ఛేదిస్తుంది. కఫవాతములను పోగొడుతుంది. మామిడిపువ్వు కఫమును పోగొడుతుంది. రుచిని పుట్టిస్తుంది, పిత్తమును వృద్ధిజేస్తుంది.

దైవపూజలో వాడే పదవ పత్రం-దాడిమ పత్రం. దానిమ్మ, రక్తకుసుమా, దంతబీజా, శుతప్రియ, మధురామ్లఫలం, రక్తబీజకం, రక్తపూరకం అనునవి ఇతర నామాలు. దానిమ్మ జఠరాగ్నిని ప్రకాశింపజేస్తుంది. మనోహరముగా ఉంటుంది. రుచిని పుట్టిస్తుంది. ఒకింత పిత్తమును చేస్తుంది. కొంచెము వగరురసముతో కూడి ఉంటుంది. మలమును బంధిస్తుంది. దానిమ్మ పుల్లనిది, తియ్యనిది అని రెండువిధములుగా ఉంటుంది. తియ్యని దానిమ్మ త్రిదోషములను హరింపజేస్తుంది. పుల్లని దానిమ్మ వాతకఫలములను పోగొడుతుంది. ఎండిపగిలిన పుల్లనిదానిమ్మ కఫవాతములను హరింపజేస్తుంది.

దైవపూజలో వాడే పదకొండవ పత్రం-దత్తూర పత్రం. ఉమ్మెత్తం, కితవం, ధూరం, దేవతా, మదనం, శఠం, ఉన్మత్తం, మాతులం, తూరీ, తరకం,కనకాహ్వాయం అనునవి ఇతర నాయాలు. ఉమ్మెత్త పత్రం శరీరవర్ణము, అగ్నీదీపనము, వాంతిని కలుగజేస్తుంది. జ్వరము, వాపు,ఆమవాతము, ఎక్కిళ్ళు, దురద, కఫము, వాతములను పోగొడుతుంది. తాపము, ఉష్ణమునుజేస్తుంది. దంతములు, చర్మమునకు హితముగనుటుంది. ఆయురారోగ్యములను వృద్ధిజేస్తుంది. కుష్ఠువు, నేత్రనోగము, శిరోరోగము, వాపు, ఆంత్రవృద్ధి, శ్వాసము, కాసము, క్రిములు, ఆయరోగము, పాండువు, హృద్రోగము,చర్మమునందలి పీడ, మదములను హిరిస్తుంది.

దైవపూజలో వాడే పదమూడవ పత్రం-జాజి పత్రం. జాతీ, ప్రియంవద, రాజ్ఞీ, మాలతీ, సుమనా అనునబి జాజినామాలు. పీతా, పీతపుష్పా, కాంచనపుష్పికా అనునవి స్వర్ణజాజి పేర్లు. జాజి అఘువుగా ఉంటుంది. కాకజేస్తుంది. శిరోరోగము, నేత్రరిగము, దంతరోగము, వ్రణములు, రక్తదోషములను హరిస్తుంది. విరిగినముకలను ఒకటిగజేస్తుంది. వీర్యమును వృద్ధిజేస్తుంది. కంఠస్వరమునకు హితముజుస్తుంది. ఆయురారోగ్యములను వృద్ధిజేస్తుంది. అగ్నీదీపనముజేస్తుంది. బలమునిస్తుంది. కఫము, వాతము, వ్రణములు, అచిరోగము, మేదస్సు, మేహము, రక్తరోగము, వాతయుక్తరక్తము, క్లేదము, కుష్ఠువు, ఆమవాతము, పాగకలు, కణుతులు, వాపు, అర్శస్సు, వ్రడిసెగ్గడ్డలు, గండమాల, క్రిమిరోగములను హరిస్తుంది.

దైవపూజలో వాడే పధ్నాల్గవ పత్రము-జంబీర పత్రము. నిమ్మకాయ, దంతశఠం, జంబీరకం, జంభలం, అనునవి ఇతర నామాలు. నిమ్మకాయ పుల్లగా ఉంటుంది. అగ్నిదీపనమును జేస్తుంది. లఘువుగా ఉంటుంది. రక్తపిత్తమునుజేస్తుంది, కంఠము, నాలుక, హృదయములను

బాగుగా శోధిస్తుంది. దాని గుజ్జు పుష్టినిస్తుంది. శీతలముగా ఉంటుంది. గురుత్వమును జేస్తుంది. పిత్తము, వాతములను పోగొడుతుంది. మలమును బంధిస్తుంది, శూలగుల్మము, ఉదరరోగములనుహరిస్తుంది. కృములు, శ్లేష్మము, వాతములను పోగొడుతుంది. గర్భమును కలుగజేస్తుంది.

దైవపూజలో వాడే పదిహేనవ పత్రము-కరవీర పత్రము. గన్నేరు, అశ్వహా, శ్వేతపుష్పం, శతపుష్పకం అనునవి ఇతర నామాలు.గన్నేరు నేత్రరోగము, వాపు, కుష్ఠువు, వ్రణములను పోగొడుతుంది. ఒకింత ఉష్ణముజేస్తుంది. నులిపురుగులను, దురదను హరింప చేస్తుంది. భక్షించిన విషతుల్యముగనుంటుంది.

దైవపూజలో వాడే పదహారవ పత్రము-మరవక పత్రము. మరువు, మరునకం, తీక్ష్ణం, ఖరపుష్పం, ఫణింజకం అనునవిమరువకము యొక్క ఇతర నామాలు. మరువము విశేషముగ అగ్నిదీపనము చేస్తుంది. మనోహరమైనది. శీఘ్రముగ కాకజేస్తుంది. పిత్తమునుజేస్తుంది. లఘువుగనుంటుంది. తేలు మొదలైన వాని విషము, శ్లేష్మము, వాతము, కుష్ఠువు, క్రిములును హరిస్తుంది. దీని రసం మూత్రపిండాలకు శక్తినిస్తుంది.

దైవపూజలో వాడే పదహేడవ పత్రము-శమీ పత్రము. జమ్మి, తుంగా, శంకుఫలా, పవిత్రా, కేశహృత్ఫలా అనునవి శమి నామాలు. లక్ష్మీ, శివా, అధిమతీ, భూశమీ, శంకరాహ్వాయా అనునవి చిన్న జమ్మి నామాలు. జమ్మి శీతల ముగ, లఘువుగ ఉంటుంది. శ్వాసము, కుష్ఠువు, అర్శస్సు, కఫములను పోగొడుతుంది. వేగముకలది. దానిపండ్లు పిత్తమును జేస్తాయి. రూక్షగనుంటాయి. బుద్ధిని వృద్ధిచేస్తాయి. వెంట్రుకలు నశింపజేస్తాయి.

దైవపూజలో వాడే పద్దెనిమిదవ పత్రము - వావిలి నిర్గుండీ, శ్వేతకుసుమం, సిందుకం అనునవి ఇతర వనకం, అనిలమంజరీ అనునవి నల్ల వావిలి నామాలు. వావిలి, నల్లవావిలి ప్రజ్ఞనిస్తాయి. చేదుగ, వగరుగ, కారముగ ఉంటాయి. వెంట్రుకలకు, నేత్రములకు హితముగ ఉంటాయి. శూల, వాపు, ఆమవాతము, ప్లీహము, విషము, గుల్మము, జ్వరము, మేదోరోగము, క్షయము, గృధ్రసి, పీనస, కాసము, శ్వాసము, కంఠరోగము, క్రిములు, కుష్ఠువు, అరుచి, శ్లేషము, వ్రణములను హరిస్తుంది. వీటి ఆకు అగ్నిదీపనమును చేస్తుంది. ఉష్ణముగనుంటుంది. వాతము, శ్లేష్మములను పోగొడుతుంది. శరీరమును తేలికజేస్తుంది.

దైవపూజలో వాడే పందొమ్మిదవ పత్రము- విష్ణుక్రాంతము. విష్ణుక్రాంతా, నీలపుష్పీ, జయావశ్యా, వరాజితా అనునవి ఇతర నామాలు. విష్ణుక్రాంతము కారముగనుంటుంది. బుద్ధిని వృద్ధిజేస్తుంది. నులిపురుగుల, వ్రణములు, కఫములను పోగొడుతుంది. దాని శాకము విషదోషము, తాపము, పిత్త వాతములను పోగొడుతుంది. గురుత్వము జేస్తుంది. ఆయురారోగ్యములను వృద్ధి చేస్తుంది.

దైవ పూజలో వాడే ఇరవైయవ పత్రము దుర్వార పత్రము గరిక, దుర్వా, శస్యా, శీతకం, గోలోమి, శతపర్వికా అనునవి ఇతర నామాలు. శ్వేతదండా భార్గవీ, దుర్మతాపహా అనునవి తెల్లగరిక పేరు. గండదూర్వా మత్స్యగంధా, మత్స్యాక్షీ శకులాదనీ అనునవి పోతుగరిక పేర్లు. గరిక, తెల్లగరిక శీతలంగా ఉంటాయి. విసర్పరోగము, రక్తదోషము, దప్పిక, పిత్తము, కఫము, తాపములను పోగోడుతుంది. పోతుగరిక చల్లగా ఉంటుంది. లోహమును ద్రవింపజేస్తుంది. మలమును బంధిస్తుంది. లఘువగనుంటుంది. తాపము, దప్పిక, కఫము, రక్తము, రక్తదోషము, కుష్ఠువు, పిత్తజ్వరము, కుష్ఠువు, పిత్తజ్వరములను పోగొడుతుంది.

దైవపూజలో వాడే ఇరవై ఒకటవ పత్రము జంబు పత్రము మహాజంబు, పెద్ద నేరేడు, రాజజంబు, మహాస్కంధా, బృహత్ఫలా అనునవి ఇతర నామాలు. క్షుద్రజంబు, వీరపత్రా, మేఘాభా, కామవల్లభా అనునవి పిన్ననేరేడు పేర్లు. నాదేయా, జాంబవం అనునవి నేలనేరేడు పేర్లు. కాకజంబూ, కాకఫలా, రాజవల్లభా అనునవి కాకినేరేడు పేర్లు. పెద్దనేరేడు మధురముగా ఉంటుంది. ఒకింతఉష్ణమును జేస్తుంది. వగరుగనుంటుంది. కంఠమునకు మేలుజేస్తుంది. మలమును బంధింస్తుంది. శ్వాస, శోష, బడలిక, ముఖరోగము, అతిసారము, కఫము, కాసములను హరిస్తుంది. గురుత్వమును జేస్తుంది. పిన్ననేరేడు మలబంధనము చేస్తుంది. రూక్షగా ఉంటుంది. కఫము, పిత్తము, వ్రణము`క్తదోషములను హరిస్తుంది. విశేషముగా తాపమును హరిస్తుంది. నేలనేరేడు కాకినేరేడు ప్రత్యేకముగా శుక్రమును వృద్ధి చేస్తాయి.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడానికి వృక్షజాతులలో ఉన్న ఔషధ గుణాల వైశిష్ట్యాన్ని విశదపరచడానికి, పర్యావరణ సమతుల్యతను సంరక్షించడానికి వినాయక చవితి పేర వినాయకుడి జన్మదినోత్సవాలు సంప్రదాయంగా జరుపుకోవడం జరుగుతుంది!

గణేశుడికి స్నానోపచారాన్ని ముందుండి నిర్వహించుము!" అని గంగను కోరింది పార్వతి.

స్వర్ణ పాత్రలోని నీటిని గణేశుడిపై దర్భతో చిలకరించింది గంగ. ఎనభై ఎనిమిది వేల మునులు గణేశుడికి అర్చన ఒసగారు. గణేశుడికి **21** పోచ లదర్భను సమర్పించాడు కశ్యపుడు. అందుకు ప్రసన్నుడైన గణేశుడు ఇకపై తనను దర్భతో కొలచినవారుతన అనుగ్రహానికి పాత్రులు కాగలరని ప్రకటించాడు.

సంస్కృతీ, సంప్రదాయాలకు పునాదులు-పండుగలు. ప్రకృతి కూర్పును అర్థం చేసుకోడానికి అవకాశం-పండుగలు. ప్రకృతిలో వచ్చే మార్పులను మానవాళికి తెలియ చేసే అద్భుత సమయాలు-పండుగలు. మనుషుల మధ్య ప్రేమాభిమానాలు పెంపొందించుకోడానికి కడు చక్కని సందర్భాలు-పండుగలు. జీవితాలలో నూతనోత్సాహాన్ని నింపే మాధ్యమాలు -పండుగలు. మనుషుల మనుసులను సానుకూల ఆలోచనలతో నింపే చల్లని వెన్నెల కిరణాలు-పండుగలు. ప్రకృతి గురించిన, భగవంతుని గురించిన అవగాహనను మానవాళిలో పూయించే నందనవనాలు-పండుగలు. భక్తుడిని భగవంతుడిని దరిచేర్చే నర్మగర్భ సంద్రాలు - పండుగలు. ప్రతీ పండుగకు ఓ విశిష్టత ఉంటుంది. ప్రతీ పండగలోనూ ఏదో వైవిధ్యం ఉంటుంది. అందునా మహాశివరాత్రి మరియు వినాయక చవితి కడు ప్రశస్తమైనవి. సమస్త మానవాళికి ఆయురారోగ్యసంపత్కీర్తులను ఒసగుతాయి ఈ పండుగలు " అని ఆశీర్వదించింది పార్వతి.

దేవతలందరూ, సమస్త విశ్వమానవాళి ఈ పండుగలను ప్రతీ వర్షం సంప్రదాయ బద్ధంగా జరుపుకోసాగిరి. పదిహేను వర్షముల అనంతరం తారకాసురుడు తన సోదరలు సింహముఖుడు మరియు సురపద్మడితో సహా దేవతలపై విజృంభించనారంభించారు. ఇంద్రలోకాన్ని స్వాధీనం చేసుకొని దేవేంద్రుడు మరియు ఆతని భార్యను చెరసాలలో బంధించమని సురపద్మడి కుమారుడైన బానుకోపనుడిని ఆదేశించాడు తారకాసురుడు. అసురసైన్యమంతా స్వర్గలోకంపై దాడి చేసింది. ఇంద్రుడిని నిస్సింహాసనాయుతుడిని చేసి స్వర్గలోకంతో సహా భూ: భువ మహ:, జన, తపో మరియు సత్యలోకాలలో ఉండే ఋషులను, మునులను, సాధువులను, సజ్జనులను, భక్తులను దేవతలు మొదలైన వారిని తీవ్రంగా వేధించసాగింది, పీడించసాగింది అసుర సైన్యం.

అసురుల రాక్షసత్వాన్ని భరించలేని దేవేంద్రుడు మరియు ఆతని భార్య స్వర్గలోకం నుంచి తప్పించుకొని రామచిలకల రూపంలో షియాళిలో వాసము చేయసాగిరి. ఇంద్రుడి కుమారుడైన జయంతుని మహేంద్రపురికి తీసుకొచ్చి చెరసాలలో బంధించారు అసురులు. పక్షుల రూపాలలో ఉన్న ఇంద్రుడు మరియు భార్య స్వీయ రక్షణార్థం మరియు స్వర్గలోక కైవసార్థం పరమశివుడినికి ప్రార్థనలు ఒసగిసాగిరి. ఈ లోపు, శివుని ఆజ్ఞానుసారం అగస్త్య మహాముని ఆకాశగంగ నీరు కలిగిన కమండలాన్ని చేత ధరించి దక్షిణ దిక్కుకు పయనమవ్వసాగెను. మార్గమధ్యంలో మహామునిని పక్కదారి పట్టించడానికి పర్వతరూపాన్ని దాల్చాడు క్రౌంచనాసురుడు. అసురుడి మాయను పసిగట్టిన అగస్త్యుడ్యు కార్తికేయుడి చేతులలో హతమయ్యేవరకు పర్వత రూపంలోని మిగిలిపొమ్మని శపించి తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. వింధ్యపర్వతాన్ని దాటాడు. అగస్త్యుడు దీర్ఘాలోచ చేస్తూ అలా నడుస్తూ ఉండగా ఓ కాకము యొక్క ఆకతాయి చేష్టలకు కమండలము చేతిలో నుంచి జారి పడింది. అందులోని నీళ్ళన్నీ నేలపాలయ్యాయి. కోపించిన అగస్త్యుడు కాకము యొక్క శిరముపై కొట్టగా గణేశుడు ప్రత్యక్షమయ్యాడు

గణేశుడి కృపచేత నీరు ఒలికిన ప్రదేశం కావేరీ నదిగా మారింది. ఈ నది పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహించసాగింది. మహాదేవుడి కృపార్థం ఇంద్రుడు మరియు ఆయన భార్య తపస్సు ఒనరుస్తున్న ఉద్యానవనం పక్కనుంచి సైతం ప్రవహించసాగింది. కాలం గడుస్తున్నా కొద్దీ అసురుల ఆగడాలు శృతిమించాయి. దేవతలు బ్రహ్మ, విష్ణు మరియు ఇంద్రుడి నేతృత్వంలో కైలాసానికేగారు.


ఈ విషమ పరిస్థితిలో, ఆత్మగ్రహణకు చతుర్మార్గాలైన యమ, నియమ, యోగ మరియు సమాధి గురించి తెలుసుకోడానికి కైలాసానికి ఏగుదెంచారు సనక, సనత్ కుమారులు, సంతాన మరియు సానంద మహర్షులు. ఆ మహాదేవుడు వీరికి మొదటి మూడు మార్గాల గురించి సవివరంగా తెలిపాడు. చివరిదైన సమాధి స్థితిని ప్రాయోగికంగా ప్రదర్శించ పూనుకొన్నాడు. మహామౌన స్థితి ఈ సమాధి స్థితి. పరమేశ్వరుడు సంపూర్ణంగా వారికి తెలుపసాగాడు. ఈ స్థితిలో ఆత్మగ్రహణ సాధ్యమని వారికి తెలుపసాగాడు.

బ్రహ్మ, విష్ణువు మరియు ఇంద్రుడి నేతృత్వంలో దేవతలందరూ కైలాసానికి వడివడిగా చేరకోగా నందీశ్వరుడు వారందరినీ అడ్డగించి పరమశివుడిని కలుసుకోడానికి అది సముచిత సమయం కాదని వినయంగా వివరించాడు. నందీశ్వరుడి మాటతో నిరాశ చెందిన వారందరూ సందిగ్ధంలో పడ్డారు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో, ఎలా అదిగమించాలో వారికి ఏ మాత్రం బోధపడడం లేదు. పరమేశ్వరుడి కృప లేనిదే చేయదగింది ఏమీ లేదని వారికి తెలుసు. అటు అసురులను ఎదుర్కొనే శక్తి లేక, ఇటు పరమేశ్వరుడి ధ్యానాన్ని భంగపర్చే ధైర్యం లేక సతమతమవుతున్నారు.

తారకాసురుడి అతి ఆగడాలను ఇకనైనా నిరోధించాలని బలంగా నిర్ణయించుకొన్నాడు మహాదేవుడు. దేవతలందరినీ కాపాడ తన అసలు రూపమైన షణ్ముఖ రూపాన్ని ధరించాడు శివుడు. ప్రతీ ఒక్క ముఖంలో దివ్యాగ్ని ప్రజ్వరిల్లుతోంది. ఈదివ్యాగ్నులను పవిత్రమైన గంగానదిలో కలపమని అగ్ని మరియు వాయువులను ఆదేశించాడు శివుడు. దివ్యాగ్నులను గంగ శరవణ సరస్సునకు తీసుకెళ్తుంది. శివుడి ఆజ్ఞకు బద్ధులై అగ్ని మరియు వాయువు దివ్యాగ్నులను మోసుకెళ్ళసాగారు. ఆ దివ్యాగ్నుల ఉష్ణధాటికి అగ్నిసైతం తట్టుకోలేకపోతున్నాడు. ఇలా అవస్థ పడుతూ, ప్రయాస పడుతూ అంతిమంగా ఆ దివ్యాగ్నులను గంగకు అప్పగించారు. గంగ కూడా ఈ దివ్యాగ్నులను తట్టుకునే దివశక్తిరాహిత్యంగా ఉన్నది గాన ఆ దివ్యాగ్నులను 'సర' అనే చెట్ల పొదలలో పడవేసింది. ఫలితంగా పంచభూతాలు ఏకీకృతమై శివుని యొక్క ఈ తేజస్సును, ఈ శక్తిని ప్రపంచంలో నిల్వ ఉంచాయి. పంచభూతాలను ఏకీకృతం చేసిన సంపన్న శక్తి శివుడి యొక్క దివ్యశక్తితో నిండి ఉన్నది.

మహాదేవుడి దివ్యతేజస్సును తట్టుకునే సామర్థ్యం కలిగింది కేవలం పార్వతి మాత్రమే. షట్‌దివ్యాగ్నుల నుంచి ఆరుగురు అసామాన్య సౌందర్యవంతులైన శిశువులు ఉద్భవించారు. ప్రతి ఒక్క శిశువు పద్మంలో కేరింతలు కొడుతుండగా కృత్తిక యొక్క దేవిలు (భార్యలు) వారిని నిద్ర పుచ్చడానికి జోలపాటలు పాడుతున్నారు. సర్వజగద్రక్షకుడి ఈ అవతారాన్ని కనులారా వీక్షించడానికి, తనివితీరా ఆస్వాదించడానికి ఆరాటముప్పొంగ వడివడిగా రాసాగారు దేవతలు. అమితాప్యాయత ఉప్పొంగ మాతృత్వ హృదయంతో శిశువులను తన అక్కున చేర్చుకొని వారిని "స్కంద" అని పిలిచింది. ఆరుగురు శిశువులు వేర్వేరు దేహాలతో కాక ఒకే దేహానికి షట్ శిరములతో ద్వాదశ హస్తాలతో ఉన్నారు.

ఈ షట్‌శిరములు జ్ఞాన, వైరాగ్య, బల, కీర్తి శ్రీ మరియు ఐశ్వర్యం అను షట్ కిరణాలా షట్గుణాలకు సూచికగా నిలుస్తున్నాయి. కార్తికేయ, గాంగేయ, శక, విశాఖ, అతిబల మరియు మహాబల అను షట్‌శిరములతో అవతరించాడు షణ్ముఖుడు. కార్తికేయ, సుబ్రమణ్యం, మురుగ, షణ్ముగం అనునవి ఇతర నామాలు. దుష్టులను శిక్షించడానికి, శిష్టులను రక్షించడానికి అవతారమెత్తినవాడు షణ్ముఖుడు. తమ కష్టాలను కడతేర్చడానికి అవతరించిన ఈ జగద్రక్షకుడిని నోరారా కొనియాడారు దేవతలు. దేవతలకు అతి ముఖ్యుడైనాడు షణ్ముఖుడు. తారకాసురుడిని వధించి సైన్యాన్ని కూడగట్టుకొని నాయకత్వం వహించసాగాడు.




F 50 http://sivkishen.wikia.com/wiki/File:Ganesha_Puja.jpg

శాంతిని పునరుద్దరించడానకి షణ్ముఖుడికి మరియు ఇతర అనేక శక్తివంతమైన ఆయుధాలను ప్రసాదించాడు శివుడు. తారకాసురుడిని తుదముట్టించడానికి షణ్ముఖుడి అధ్వర్యంలో కావల్సిన ఏర్పాట్లన్నీ చేశారు వీరబాహు మరియు ఆతని అష్టసోదరులు. దేవతలందరూ జయజయధ్వానాలు చేస్తుండగా అసురులను సంహరించ తన సైన్యంతో దక్షిణ దిక్కునకు పయనమయ్యాడు షణ్ముఖుడు.

తారకాసురుడి మరణవార్తను ఆతని సోదరులైన సురపద్ముడికి మరియు సింహముఖుడికి చేరవేసాడు తారకాసురుడి తనయుడైన అసురేంద్రుడు. ఈ విషాదవార్త తెలిసిన సురపద్ముడి తనయుడు బానుకోపనాసురుడు కట్టలు తెంచుకున్న క్రోధంతో, ఉక్రోషంతో దేవతలపై దండెత్తాడు. తన రహస్య అస్త్రంతో దేవతలను మరియు దేవతల యొక్క సైన్యాన్ని హతమార్చాడు బానుకోపనుడు.

దేవతల వధవార్తను తెలుసుకున్న పరమేశ్వరుడు అసురులపైకి మోహనాస్త్రాన్ని సంధించాడు. ఈ అస్త్రం యొక్క ధాటికి బానుకోపనుడితో సహా దానవులందరూ చెల్లాచెదురైపోగా హతమైన దేవతలందరూ నిద్రలో నుంచి లేచినట్టు లేచారు. బానుకోపనుడు విశ్వాసం సన్నగిల్లి, నమ్మకం సడలి సమరభూమి నుంచి మాయమై తన తండ్రియైన సురపద్ముడిని శరణుజొచ్చాడు. తనయుడి దీనావస్థను గమనించిన, గ్రహించిన సురపద్ముడు ఆగ్రహోదగ్రుడై దేవతలపై దండెత్తాడు. సురపద్ముడిని అన్ని విధాలా సమర్ధంగా ఎదుర్కొన్నాడు షణ్ముఖుడు. అంతిమంగా కార్తికేయుడి ఆయుధానికి బలై తనువు చాలించారు సురపద్ముడు, ఆతని కుమారుడైన బానుకోపనుడు.

సమస్త అసురుల సంహారంతో దేవతలలో ఆనందం వెల్లివిరిసింది. శాంతి పునరుద్ధరించబడింది. శివపార్వతుల సమక్షంలో ఇంద్రుడి ప్రియపుత్రికయైన అమృతవల్లి అంగరంగ వైభోగంగా వివాహమాడాడు షణ్ముఖుడు. ఈ వివాహానికి దేవతలందరూ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఋషులు శాంతిమంత్రాలను ఈ విధంగా గానం చేశారు.

ఓం పూర్ణమద: పూర్ణమిదం
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్యపూర్ణ మాదాయ
పూర్ణామేవా వశిష్యతే
ఓం శాంతి: శాంతి: శాంతి:

ఓం అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మ అమృతంగమయ
ఓం శాంతి: శాంతి: శాంతి:

ఓం సహనవవతు సహనౌభువక్తు సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు మావిద్విషానహై
ఓం శాంతి: శాంతి: శాంతి:

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు
సర్వేషాం శాంతిర్భవతు
సర్వేషాం పూర్ణంభవతు
సర్వేషాం మంగళంభవతు
ఓం శాంతి: శాంతి: శాంతి:

:

## అనులేఖనాలు

ఈ కృతి ఒక అసాధారణ వేద శాస్త్రీయ పరిశోధనకై అనేక విషయాలపై అనులేఖనాలు మరియు గ్రంథసూచికలు వాడటం జరిగింది. వాటిలో వేదాలు, పౌరాణిక కథలు మరియు అస్తిత్వాలు, సంప్రదాయ ప్రామాణికమైన పాత గ్రంథములను, చరిత్ర పుస్తకాలు, రచయితల పుస్తకాలు, మ్యాగజైన్స్, విజ్ఞా సర్వస్వాలు పత్రికలు, సమీక్షలు, అనేక వికీపీడియా వ్యాసాలు, ఎనర్జీ, మేటర్, అంతరిక్ష శాస్త్రం, రేఖాశాస్త్రం, భూమాపన శాస్త్రం, పురాతన శిల్పవస్తుశాఖ, సూక్ష్మజీవులు, పిండోత్పత్తి, గైనకాలజీ, ఆలయం ఆర్కిటెక్చర్, కంపనం మరియు ప్రతిధ్వనిల విషయాలను అనుసరించటం జరిగింది. ఇందులో ఎక్కువగా ఉపయోగించిన అనులేఖనాలు మరయు గ్రంథ సూచికల జాబితా క్రింది ఇవ్వటం. ఇందులో వాడిన పేర్లు, పాత్రలు, వ్యక్తులు ఏ పోలికలతో చనిపోయిన గానీ, లేదా అసలు ఉనికిలో గాని, ప్రదేశాలు, సంఘటనలు ఎవరికీ సంబంధించినవి కావు. ఎవరినీ అవమానంచడానికి, హానికలిగించడానికి లేదా ఏ వ్యక్తి దేశం లేదా చనిపోయిన కించపరచడానికి ఉద్దేశ్యము లేదు. ఈ కృతి కల్పన యొక్క ఏ భాగం వివాదాలు తలెత్తే బాధ్యత రచయితది. ఈ కృతి కల్పన కేవలం విద్యా, విజ్ఞానము మరియు వినోద ప్రయోజనాల కోసం మాత్రమే సృష్టించబడింది. ఇందులో ప్రచురించిన కథ వస్తువు గానీ, చిత్రములుగానీ, మరి ఇతర విషయ సూచీలుగానీ ప్రచురణకర్తకు గానీ, లేదా ఎడిటర్‌కు గానీ రచయితకు గానీ, ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీల బాధ్యతలు లేవు.

**- శివకిషన్ గ్రంథకర్త**


1. The Writer's Guide to Character Traits: Includes Profiles of Human Behaviors and Personality Types (Paperback) by Linda N. Edelstein (Goodreads Author)
2. A Concise Dictionary of Indian Philosophy: Sanskrit Terms Defined in English by Grimes, John A
3. The Religion of the Agamas by Nagalingam, Pathmarajah
4. The Hindu Temple by Mitchell, Georg
5. Rock-Cut Temple Styles by Rajan, K.V. Soundara
6. An encyclopaedia of Hindu architecture by Acharya, Prasanna Kumar
7. Agamas and South Indian Vaisnavism by Venkatadriagaram Varadachari
8. Vastu-Silpa Kosha Encyclopaedia of Hindu Temple architecture and Vastu by S.K. Ramachandara Rao
9. Space and Cosmology in the Hindu Temple by Subhash Kak
10. Immunology by Male et al.
11. Medical Microbiology by Murray et al.
12. "Are Viruses Alive?" by Rice G
13. Probiotics and Prebiotics: Scientific Aspects by Tannock GW
14. Gynaecology: The Metaethics of Radical Feminism by Daly, Mary
15. Perilous Chastity: Women and Illness in Pre-Enlightenment Art and Medicine, by Laurinda S. Dixon
16. Human Embryology by Larsen, William J.
17. Developmental Biology by Gilbert, Scott F.
18. Langman's Medical Embryology by Sadler, T.W., and Jan Langma
19. The Rati-Ratna-Pradidipika- A South Indian Treatise on the Kamasastra by Swami Sivapriyananda
20. The Kama Sutra Of Vatsayana, A Translation by Sir Richard Burton
21. "Earth—NASA Science" by Netting, Ruth
22. Space Odyssey: The First Forty Years of Space Exploration by Bernier, Serge
23. Hindu cosmology- Hindu Rigveda (2000 BC) Hindu World by Sushil Mittal, Gene Thursby
24. "Upanishads: Gateways of Knowledge" by M. P. Pandit,
25. Hinduism and Science by Singh, T D;
26. The Aitereya Brahmanam of the Rigveda by Haug, Martin
27. Lost Discoveries: The Ancient Roots of Modern Science by Teresi, Dick
28. Birth and Early Development of Indian Astronomy' by Kak, Subhash C.
29. The Challenger Expedition" by Rice, A.L.
30. Ocean Acidification by Gattuso, J.-P.; Hansson, L
31. "Oceanography: An Invitation to Marine Science" by Tom Garrison

32. Plate tectonics and crustal evolution by Condie, K.C
33. “Plates vs Plumes: A Geological Controversy.” by Foulger, Gillian R
34. Vedic Metaphysics by Swami Bharati Krishna Tirtha
35. Revealing the art of Natyasastra by Narayanan Chittoor Namboodiripad
36. Bharat ka Sangeet Siddhant. by Brahaspati, Dr. K. C. Dev.
37. Natyasastra by Ghosh, Manomohan
38. “Glimpses of Natyashastra” by Dr. Asawari Bhat
39. Siva sutras: The Yoga of Supreme Identity By Vasugupta, Jaideva Singh
40. Œakti, the Power in Tantra by Tigunait, Rajmani
41. Kailash Im Innnern des Mandala by Dieter Glogowski.
42. Circling the Sacred Mountain: A Spiritual Adventure Through the Himalayas by Robert Thurman
43. Pilgrimage to holy Mount Kailash by Bruno Baumann.
44. Kailash Tibets heiliger Berg (Tibet’s Holy Mountain) by Bruno Baumann
45. Tibet’s Sacred Mountain: The Extraordinary Pilgrimage to Mount Kailas by Russell Johnson, Kerry Moran.
46. The Way of the White Clouds by Lama Anagarika Govinda
47. Tibet in Pictures b by Li Gotami Govinda
48. To A Mountain in Tibet by Colin Thuberon
49. Sacred Landscape And Pilgrimage in Tibet: In Search of the Lost Kingdom of Bon by Gesha Gelek Jinpa, Charles Ramble, and Carroll Dunham.
50. Himalaya: The Secret Of The Golden Tara by Dieter Glogowski.
51. Trekking in Tibet: A Traveler’s Guide by Gary McCue
52. The Mount Kailash Trek by Sian Pritchard-Jones and Bob Gibbons
53. Kailash and Manasarovar: A Quest Beyond the Himalaya by Deb Mukharji
54. Sumeru Parvat by12 Year Of Kailash Mansaro by
Swami Bikash Giri H H Vishnu Kant Shastri Anshuman Singh Gularia
55. Kailash Mansarovar : A Divine Exploration by Swarn Anurag
56. Sacred Places : Sites of Spiritual Pilgrimage From Stoneheng by Philip Carr-Gomm
57. Hindu Goddesses: Vision of the Divine Feminine in the Hindu Religious Traditions by David Kinsley
58. Researches Into the Nature and Affinity of Ancient and Hindu Mythology by Vans Kennedy; Hindu Mythology, Vedic and Puranic by William J. Wilkins;
59. Œiva, the Erotic Ascetic by Wendy Doniger O’Flaherty
60. Mythology of the Hindus by Charles Coleman
61. Sacred Places of Goddess: 108 Destinations by Karen Tate
62. Hindu Goddesses by David Kinsley
63. The Ten Great Cosmic Powers: Dasa Mahavidyas by Shankarnarayanan,
64. The Myths and Gods of India by Daniélou, Alain
65. Devi Mahatmaya –The Glory of Goddess by Dr. Manoj K Thakur
66. Devi Tales of the Goddess in Our Time by Mrinal Pande
67. Devi Mahatmayam- The Glory of Goddess (Shakti Darsan-1) by TR Ramachandran
68. The Triumph of the Goddess by C Mackenzie Brown
69. The Devî Gîtâ: The Song of the Goddess by Brown, Charles Mackenzie
70. Devi The Mother –Goddess An Introduction by Devdutt Pattanaik
71. 7 Secrets of Shiva by Devdutt Pattanaik
72. Devi Bhagavatam Retold by Ramesh Menon
73. The Mother As I saw Her by Pro NJ Dey
74. Shri Lalitha Sahasranama Gita Press
75. The Creator of the Universe Ma Shakti by Pro Srikant Prasoon
76. Devi’s Grace: Maa Mookambika Devi by Karen Ramesh and Vishal Desai
77. Parvati: Goddess of Love by Harsha Dehejia
78. Shiva Parvati by Anant Pai
79. Parvati by T.Kesahav Bhatta
80. Siva, the siva purana retold by Ramesh Menon
81. The Siva Purana 4 Volumes by J L Shastri

82. Ganeúapurâna: Introduction, translation, notes and index by Bailey, Greg
83. Ganesh: Studies of an Asian God by Courtright, Paul B
84. Ganapati: Song of the Self by Grimes, John A.
85. Gaòeúa: Unravelling An Enigma by Krishan, Yuvraj
86. Ganesha Purana by Sharma, Ram Karan
87. The GaGeúa PurâGa by R. C. Hazra
88. Understanding Gaòapati: Insights into the Dynamics of a Cult by Thapan, Anita Raina
89. Lord Siva and His Worship by Sri Swami Sivananda
90. The Secret of the Nagas the second book in Shiva Trilogy by Amish T
91. The Oath of the Vayuputras (Shiva Trilogy) by Amish T
92. Principal Upanisads by Prof. S. Radhakrishnan
93. Puranic Encyclopaedia: A Comprehensive Dictionary With Special Reference to the Epic and Puranic Literature by Mani, Vettam
94. Encyclopaedia of Hinduism edited by Nagendra Kumar Singh
95. GaGeœa's Rise To Prominence by Rocher, Ludo
96. Ganapati: Song of the Self by John A. Grimes
97. GaGeúa PurâGa by Sri Balvinayak maharaj lalsare
98. The Cultural Heritage of India, Hazra, R.C.
99. Glimpses of Indian Heritage by Raman Varadara
100. The Vishnu Purana: A system of Hindu mythology and tradition by Wilson, H. H.
101. Padma Purana by Vinay
102. Vayu Purana - Part - 2 by J.L. Shastri, G.P. Bhatt and G.V. Tagare
103. The Skanda-Purana: v. 55 (Ancient Indian Tradition & Mythology) by G. P. Bhatt and Ganesh Vasudeo Tagare
104. The Holy Puranas: Brahma, Padma, Vishnu, Shiva, Bhagavata, Narada Vol. 1 by Bibek Debroy and Dipavali Debroy
105. The Holy Vedas: Rig Veda, Yajur Veda, Sama Veda and Atharva Veda by Bibek Debroy
106. Great Epics of India : Veda - 4 Vols by Bibek Debroy
107. Ramayana by C. Rajagopalachari
108. Mahabharata by C. Rajagopalachari
109. The Mahabharata Secret by Christopher C. Doyle
110. The Ramayana by Valmiki and Arshia Sattar
111. The Indian Epics Retold: The Ramayana, The Mahabharata, Gods Demons and Others by R. K. Narayan
112. Mahabharata by R K Narayan
113. Mahabharata of Krishna-Dwaipayana Vyasa (Complete) by Krishna-Dwaipayana Vyasa, Darryl Morris, Neetesh Gupta and Kisari Mohan Ganguli
114. Mahabharata: Special Issue - Vol. 1, 2 & 3 (Amar Chitra Katha) by Anant Pai
115. Jaya by Devdutt Pattanaik
116. Maha-bharata The Epic of Ancient India Condensed into English Verse by Romesh C. Dutt C.I.E. and Romesh Chunder Dutt
117. Bhagavad-Gita as it is by A.C.Bhaktivedanta Svami and A.C. Prabhupada
118. The Esoteric Sciences: v. 2 by Hans J. Petermann
119. In the Realm of Gods and Kings by Andrew Topsfield
120. The Rig-Veda and Vedic Religion : With Readings from the Vedas by Clayton, Albert Charle

**Online Scholarly Journals/ Periodicals/ Magazines/ Reviews in (Weblog) Blogs**

http://decodehindumythology.blogspot.in/2011/12/heaven-at-north-pole.html
http://devoteesvaishnava.blogspot.in/2011/05/brahma-purana2.html
http://janeadamsart.wordpress.com/tag/kailas/
http://www.hinduwebsite.com/hinduism/parvathi.asp
http://www.britannica.com/EBchecked/topic/310141/Kali
http://www.ancient.eu.com/Kali/

http://sivapurana.blogspot.in/
http://ganapatya.wordpress.com/tag/ganesha-gita/
http://www.saivism.net/sects/ganapatya.asp
http://microbes.org/microbiology-science
http://microcell.ufl.edu/
http://topics.nytimes.com/top/news/science/topics/microbiology/index.html
http://media.med.sc.edu/microbiology2007/
http://www.micro.biol.ethz.ch/
http://www.truthinscience.org.uk/tis2/index.php/evidence-for-evolution-mainmenu-65/49-haeckels-embryos.html
http://science.jrank.org/pages/2452/Embryology.html
http://play.raaga.com/marathi/song/album/Nadham-AD001056/Sangeetha-Sastra-271946
http://en.wikipedia.org/wiki/Outline_of_cell_biology
http://www.stuffmomnevertoldyou.com/blog/gallery/sex-science-pictures/
http://health.howstuffworks.com/pregnancy-and-parenting/pregnancy/conception/human-reproduction.htm
http://www.bharatadesam.com/literature/vatsyayana_kamasutras/vatsyayana_kamasutra_3.php
http://earthsky.org/
http://vedicvidyalay.org/content/glimpses-vedic-metaphysic

## చిత్రముల అనుమతులు


1. అద్భుతము పర్వము

F1 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=The_Mother_Goddess_F1.jpg 22
F2 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Ekadasa_Rudras_F2.jpg 26
F3 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Omkara_F-3.jpg 29
F4 http://en.wikipedia.org/wiki/Adi_Parashakti#mediaviewer/File:Adi_Shakti,_the_Supreme_Spirit_without_attributes.jpg 33
F5 http://sivkishen.wikia.com/wiki/File:The_Cosmic_Lord.JPG 37

2. దాక్షాయణి పర్వము

F6 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20141105183849&file=Feminie_Energy.JPG 43
F7 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?file=Tarakasura.jpg 44
F8 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20150218082348&file=Incornation_of_Pravati_as_Sati.JPG 46
F9 http://sivkishen.wikia.com/wiki/File:Gagana_Mandalam.JPG 53

3. సతి పర్వము

F10 http://sivkishen.wikia.com/wiki/Special:NewFiles?until=20140909230824&file=Sati.JPG 63

4. కరుణాసాగరుని పర్వము

F11 http://sivkishen.wikia.com/wiki/File:Prasuti_in_tears.jpg 69
F12 http://sivkishen.wikia.com/wiki/File:Shivs_Lingas.JPG 75
F13 http://sivkishen.wikia.com/wiki/File:Dance_of_Apsaras.JPG 83
F14 **http://sivkishen.wikia.com/wiki/File:Sri_Rudram.jpg** 84
**F15.** http://sivkishen.wikia.com/wiki/File:Astapad.JPG 103

5. కనకాచల పర్వము

**F16.** http://sivkishen.wikia.com/wiki/File:Kanakachala_Temple.jpg 113
**F17** http://sivkishen.wikia.com/wiki/File:Wondrous_Fruits.JPG 116

6. అఖండ విజయ పర్వము

F18 http://sivkishen.wikia.com/wiki/File:Mahisasura.jpg 119
F19 http://sivkishen.wikia.com/wiki/File:Biological_Weapons.JPG 123
F20 http://sivkishen.wikia.com/wiki/File:Asuras.JPG 129

7. విముక్తి పర్వము

F21 http://sivkishen.wikia.com/wiki/File:Awakening_Mahashasura.jpg 139
F22 http://sivkishen.wikia.com/wiki/File:Nava_Durga.JPG 142

8. శివాని పర్వము

F23 http://sivkishen.wikia.com/wiki/File:Syamala_Became_Sivani_F17.jpg 145

9. దివ్యాత్ముల పర్వము

F24 http://sivkishen.wikia.com/wiki/File:KIng_himavan_and_Mainavati_F_18.jpg 148
F25 http://sivkishen.wikia.com/wiki/File:The_Diviners.jpg 154

10. ఆగమశాస్త్ర పర్వము

F26 http://sivkishen.wikia.com/wiki/File:Agama_Rahasya.jpg 165

11. మారుత గణాల పర్వము

F 27 http://sivkishen.wikia.com/wiki/File:Marutas.JPG 177

12. శ్రీ చక్ర పర్వము

F28 http://sivkishen.wikia.com/wiki/File:Energy_in_a_Temple.jpg 221

13. పూజా ఆచారాల పర్వము

F29 Combined http://sivkishen.wikia.com/wiki/File:Bala_Ji_Temple_Layout.jpg
and http://sivkishen.wikia.com/wiki/File:Shri_Bala_Ji.JPG 232
F 30 http://sivkishen.wikia.com/wiki/File:Jewellery.jpg 239

14. కన్యాపూజా పర్వము
F31 http://sivkishen.wikia.com/wiki/File:Devi_Kanya_Kumari.JPG 261
15. దివ్య నృత్య పర్వము
F32 http://sivkishen.wikia.com/wiki/File:Dancing_Lord.JPG 269
F33 http://sivkishen.wikia.com/wiki/File:Musical_Notes.jpg 273
F34 http://sivkishen.wikia.com/wiki/File:Classicals_Dances.jpg 275
16. గర్భంలో సమర పర్వము
F35 http://sivkishen.wikia.com/wiki/File:Artha_nariswara.jpg 288
17. కళ్యాణ వైభవ పర్వము
F36 http://sivkishen.wikia.com/wiki/File:Parvati_fell_in_Love_with_Shiva.jpg 313
F37 http://sivkishen.wikia.com/wiki/File:Parvati_Kalyan.jpg 322
18. భ్రుంగీశ్వర పర్వము
F38 http://sivkishen.wikia.com/wiki/File:Andhaka_as_Brungi.jpg 338
19. హిరణ్యగర్భ పర్వము
F39 http://sivkishen.wikia.com/wiki/File:Parvati_performing_Hiranyagarbha.jpg 345
20. గణేశ పర్వము
F 40 http://sivkishen.wikia.com/wiki/File:Aranyani_and_Sind_Sindhura.jpg 368
F41 http://sivkishen.wikia.com/wiki/File:Victory_of_Ganesha.jpg 376
21. కైలాస శిఖర పర్వము
F42 http://sivkishen.wikia.com/wiki/File:Lake_Mansarova.jpg 377
F43 http://sivkishen.wikia.com/wiki/File:The_Universe.jpg 380
F44 http://sivkishen.wikia.com/wiki/File:Kailash_Center_of_the_Universe.jpg 385
F45http://sivkishen.wikia.com/wiki/File:Kailsh_and_Kinnau_Kailash.jpg 389
F46 http://sivkishen.wikia.com/wiki/File:Rest_of_Five_Kailsh.jpg 390
F47 http://sivkishen.wikia.com/wiki/File:Power_of_Tapas.JPG 396
F48 http://sivkishen.wikia.com/wiki/File:Shanti_Mantra.jpg 398
F49 http://sivkishen.wikia.com/wiki/File:Kailash_Shikara.jpg 400
F 50 http://sivkishen.wikia.com/wiki/File:Ganesha_Puja.jpg 414

# శివసామ్రాజ్య మహాగ్రంథాన్ని ప్రశంసించిన మహానీయుల పాదాపద్మములకు నమస్కరిస్తూ...



శివకిషన్ - గ్రంథకర్త



Pujya Sri Sri Sri Swami Dayananda Saraswati ji



Sri Sri Sri Jagadguru Jayendra Saraswathi Swamigal



Sri Sri Sri Bharati Tirtha Mahaswami ji



Holi Highness Swami Satyamitranand Giri



Parama Pujya Sri Sri Sri Ganapathy Sachchidananda Swamiji



HH Sri Datta Vijayananda Teertha Swamiji



Her Excellency Smt. Sumitra Mahajan



Her Excellency Dr. Najma A. Heptulla



HH Sri Keshari Nath Tripathi Governor of West Bengal




HH Sri Shri Ram Naik Governor of UP



HH Sri Padmanabha Balakrishna Acharya Governor of Assam



HH Sri K Rosaiah Governor of Tamilnadu



Padma Vibhushan Sri Amitabh Bachchan




Jnanpith Awardee Dr. C. Narayana Reddy



Sri Maheish Girri MP East Delhi



Sri Joginder Singh IPS (Retd.) Ex CBI Director


అగ్ని
జలం
వాయువు
విశ్వ మిత్ర శివకిషన్ సమర్పించు
శివసామ్రాజ్యము
వేద విజ్ఞాన భాండాగారము